శ్రీ

P.C.L
14.7.50

వర్ణనరత్నాకరము

3-4 భాగములు.

శ్రీమదభినవాంధ్రభోజ పీఠికాపురమహారాజ
సూర్యారావ్ప్రభుపోషితుఁడగు

దాసరి లక్ష్మణస్వామిచే

సమకూర్పఁబడి
పండితులచేఁ బరిష్కరింపఁబడినది.

మొదటికూర్పు 1000.

పిఠాపురము.
శ్రీ విద్వజ్జన మనోరంజనీ ముద్రాక్షరశాల.
1930.

[కాపీరైటు రిజిష్టర్డు] [వెల రు 3-8-0 లు.

అంకితము.

శ్రీమదభినవభోజుండు ♦ మామకప్రి
భుండు పీఠపురీంద్రుండు ♦ పుణ్యాత్ముఁడు
నయిన వేంకటసూర్యరా♦యాధిపతికి
నంకిత మొనర్తు నీకృతి ♦ నధికభక్తి.

నే దీనపోషకు♦నిఁ దలంచి శతకంబు
తెలుఁగు తొలుతఁ దా ర♦చించినాఁడఁ
దాల్మి బుధులు మెచ్చఁ ♦ దనరు విజయవిలా
సమ్ము నాటకముగాఁ ♦ జల్పినాఁడ
సర్వవర్ణనములు ♦ సమకూర్చి వర్ణన
రత్నాకరమునాఁగ ♦ వ్రాసినాఁడ
రిపుహంతృ భర్తృహ♦రిప్రబోధంబు నం
చితరూపకమ్ముగాఁ ♦ జేసినాఁడ
లలితభక్తి కీర్త♦నల నొప్పు కృతులు సూ
క్ష్మగతిఁ గూర్చినాఁడ ♦ స్వామియగు ప్ర
ణుత పిఠాపురీశు ♦ నతిభక్తిఁ గొల్చువాఁ
డను, సుకవిహితుఁడ, సు♦జనసఖుండ.

శ్రీ

వర్ణనరత్నాకరము

3-4 భాగములు

గ్రంథకర్త:

దాసరి లక్ష్మణస్వామి,

పిఠాపురము, (తూర్పుగోదావరిజిల్లా.)

1927.

రాజపోషకులు

రాజా వత్సవాయి వేంకట సూర్యనారాయణజగపతిరాజు బహద్దరు
జమీందారుగారు, శ్రీ తునిరాజావారు.

చింతలపాటి సూర్యనారాయణరాజు బహద్దరుగారు,
ప్రొప్రైటర్, కోటవురట్ల.

కొత్తపూడి జగన్నాథరాజుగారు, మొఖాసాదార్లు,
అన్నవరరాజుపేట.

వత్సవాయి వేంకట లక్ష్మీనృసింహరాజుగారు,
మొఖాసాదార్లు, భీమవరపుకోట.

వత్సవాయి వేంకట సూర్యనారాయణజగపతిరాజుబహద్దరుగారు, తుని.

మీర్జా నల్లపరాజు వేంకటసూర్యనారాయణ శ్రీహరిరాజుగారు, తుని.

చింతలపాటి సుదర్శనరాజుగారు, ప్రొప్రైటర్, ఏటికొప్పాక.

కంకిపాటి అప్పలరాజుగారు, బెంచికోర్టు ప్రెసిడెంటు, ఏటికొప్పాక,

కోటగిరిజగన్నాథరాయనింగారు, గంపలగూడెముజమీందారుగారు.

సూరానేని వేంకట పురుషోత్తమ జగన్నాథ గోపాలరావుబహద్దరు
జమీందారుగారు, ఆఫ్ నార్త్ ఎస్టేటు, మైలవరము.

వెల్లంకి శ్రీనివాస జగన్నాథరావుగారు, తిరువూరు.

వెల్లంకి జగన్నాథరావుగారు, తిరువూరు.

వెల్లంకి రాధా వేంకట కృష్ణారావుగారు, తిరువూరు.

వెల్లంకి సత్యనారాయణరావుగారు, తిరువూరు.

వెల్లంకి పార్థసారథిరావుగారు, తిరువూరు.

రావు వేంకట రామారాయనింగారు, కొత్తపల్లి.

రావు వేంకట ప్రకాశరావుగారు, కొత్తపల్లి.

రావు వేంకట నరసింహారావుగారు, కొత్తపల్లి.

రావు వేంకట తిరుపతిరావుగారు, కొత్తపల్లి.

రాజపోషకులు

శ్రీ చెలికాని అప్పారావుగారు, బొబ్బిలి.

శ్రీ చెలికాని వేంకటరాజగోపాలనరసింహారాయనింగారు, ఆర్యావట్ట

శ్రీ చెలికాని బుచ్చివెంకటరావుగారు, ఆర్యవట్టము.

శ్రీ చెలికాని సూర్యనారాయణమూర్తిగారు, ఆర్యవట్టము.

శ్రీ రావు వెంకట్రావుగారు, కరప.

శ్రీ చెలికాని పెదబుచ్చివెంకట్రాయనింగారు, వేళంగి.

శ్రీ గజరావు సీతారామస్వామిగారు, చేబ్రోలు.

శ్రీ దామెర సీతారామస్వామిగారిపుత్రులు శ్రీ సీతారామస్వామి

శ్రీ చెలికాని అప్పారావుగారు, గోరస. [పిఠాపురము

శ్రీ చెలికాని వేంకట పార్థసారధిరావుగారు, [illegible]

శ్రీ మోతే గంగరాజు జమీందారుగారు, ఏలూరు.

శ్రీ మెర్ల వీరన్నగారు, ప్రొప్రైటర్, వేళంగి.

శ్రీ మెర్ల రామన్నగారు, ,, వేళంగి.

శ్రీ మెర్ల సత్యనారాయణగారు ,, వేళంగి.

శ్రీ మెర్ల వెంకట సుబ్బారావుగారు ,, వేళంగి.

శ్రీ గుడివాడ సుబ్బారావుగారు, ప్రొప్రైటర్, పెద్దాపురము.

శ్రీ ముప్పన సోమరాజుగారు, ,, పెద్దాపురము.

శ్రీ పెపల సుబ్బారాయుడుగారు, మున్సిపల్ కౌన్సిలర్, పెద్దాపురము

శ్రీ పెన్మెత్స సుబ్బరాజుగారు, గ్రామమునసబు, కొత్తలంక.

శ్రీ [illegible]కుర్తి వేంకట సూర్యప్రకాశరావుగారు, ల్యాండ్ లార్డ్సు,
పనసపాడు.

శ్రీ సాగి అప్పలనరసింహరాజుగారు, ప్రొప్రైటర్, తంగేడు.

శ్రీ కుంటముక్కల వేంకటనరసింహముగారు, ల్యాండ్ లార్డ్సు,
దొంతమూరు.

ఓమ్ !

అభినందనము.

ఒక నవీనగ్రంథమును దొలుదొలుత ముద్రింపించి ప్రకటింపఁ దలఁచినప్పుడు తన్ముఖమున నెవ్వరిచేనైన నొక కొన్నివిషయములు "పీఠిక" యనియో, "ఉపోద్ఘాత" మనియో, "తొలిపలు"కనియో పేరు పెట్టించి వ్రాయించుచుండుట కొంతకాలమునుండి యొక సాంప్రదాయముగా వచ్చుచుండుటచేఁ దత్సాంప్రదాయమునను సరించి, ఈవా వర్ణనరత్నాకరమును సంకలనమొనర్చిన దాసరి లక్ష్మణకవి గారు నాయెడలఁగల భక్తిగౌరవములచే నన్నీగ్రంథమునకుఁ బీఠిక వ్రాయఁ గోరెను. పీఠికాదుల పరమప్రయోజనము గ్రంథమునందలి విషయ సంగ్రహమును, గ్రంథప్రాశస్త్యమును, పాఠకమహాశయులకుఁ బరిచయముచేసి నివేదించుటయే కాదా?

ఈ వర్ణనరత్నాకరము ప్రథమ ద్వితీయభాగములు 1928 వ సంవత్సరమున ముద్రింపఁబడి యొకసంపుటముగాఁ బ్రకటితములై యున్నవి. ఆసంపుటమునందు మొదట నొక పర్యాప్తమైనపీఠికయును బలువురు గొప్పవిద్వాంసులిచ్చిన యభిప్రాయములును విపులముగఁ బ్రకటింపఁబడియే యున్నవి. పండితులు, కవులు, కవితాప్రియులు, భాషాభిమానులు, భాషాపోషకులు మొదలగు పెక్కుఱు తెలుఁగు నాఁటివా రాసంపుటమును మిక్కిలి యాదరముతోఁ దిలకించినారు. దానియందలి వర్ణనములను జదివి యానందాతిశయమునఁ బులకించినారు. దానియందలి గుణాగుణముల నెంతయు నన్వేషించినారు.

చాని గుణవిశేషమును బరమోపయోగమును బహుముఖముల నుద్ఘోషించినారు. దానిని దా మెల్లరు నాదరించితి మన్నారు; అట్టి యత్యావశ్యకగ్రంథము తమకు లభించుటచేఁ దరించితి మన్నారు! ఇంక నేనిప్పుడు క్రొత్తగాఁ జెప్పవలసిన దేమియున్నది? ఆంధ్రదేశ వివిధభాగస్థులు నపరిచితులు నభిజ్ఞులు నగు మహామతు లెందఱో నిష్పక్షపాతబుద్ధితో నీగ్రంథమునుగుఱించి వెల్లడించిన యభిప్రాయ విశేషములకంటెను ఈగ్రంథము గ్రంథాలయములయందుంచఁదగినదని చెన్నపురాంధ్రపఠనీయగ్రంథనిర్ణాయకసభవా రనుమతించి యాదరించుటకంటెను, నన్ను గురువుగా భావించుకొనుచు వాతో విశేష పరిచయము గలిగియున్న యేతద్గ్రంథకర్త సమకూర్చిన యీగ్రంథమునుగుఱించి నేను వ్రాయు పీఠికాదు లధికప్రయోజనకరములు కావుగదా?

పైని పేర్కొనఁబడిన వర్ణనరత్నాకరము తృతీయచతుర్థ భాగములే యీసంపుటము. ఇదియును బ్రథమసంపుటమువలెనే సర్వజనామోదమును బడయుటయు నేతద్గ్రంథకర్త భగవదనుగ్రహమునఁ జిరాయురారోగ్యాదులు గలిగియుండి మఱియు నిట్టియుద్గ్రంథములు రచించుచుండుటయు మదీయాభీప్సితములు.

కవితావిలాసము
పిఠాపురము
19—5—1930.

ఓలేటి వేంకటరామశాస్త్రి.
(రామకృష్ణకవులు)

I. C. V.
15.1.50

విన్నపము.

ఇతఃపూర్వము నేను "వర్ణనరత్నాకరము" (1, 2 భాగములుగ కలది) ముద్రింపించి, ఆంధ్రమహాశయులసమ్ముఖమున సమర్పించి కృతార్థతను జెందియుంటిని. మఱియు నిప్పుడీ 3, 4 భాగములుగల గ్రంథమునందు ప్రకీర్ణకాంతర్గతంబుగఁ గొందఱ ప్రోత్సాహమున చమత్కారచాటుపద్యములను, సమస్యాపూరణంబులను, ప్రహ్లాద చరిత్ర, వామనచరిత్ర, గజేంద్రమోక్షము మున్నగుముఖ్యకథలనుండి కొన్ని పద్యరాజములను, రాజనీతి, లోకనీతి, వ్యవహారపద్ధతి, ఆచార పద్ధతి, కవితాప్రశంస మొదలగు రసవత్తరవిషయముల నన్నింటిని సంధానించి, ఆంధ్రలోకమున కర్పింపఁ గలిగినందుల కెంతయు సంతసించుచున్నాను. ఇందును నాయపరిశీలనమున నెవ్వియేని సేకరింపఁ దగినవి మిగిలియుండవని నేఁ జెప్పఁజాలను.

మఱియు నస్మత్పోషకులగు శ్రీ శ్రీ శ్రీ పీఠికాపురమహారాజా వారి పరిపూర్ణానుగ్రహమువలననే, నే నీగ్రంథమును సాంతముగా వెలువరింపఁగలిగితినని చెప్పుట సత్యేతరము కాఁజాలదు.

ఈగ్రంథసర్వస్వమున, నా కాదిని నాదేశ మొనరించి యభినందనముఁ బ్రసాదించిన నస్మద్గురువరేణ్యులును, శ్రీపీఠికాపురసంస్థాన విద్వత్కవులును, శతావధానులును అగు శ్రీ ఓలేటి వేంకటరామ శాస్త్రిగారికిని, గ్రంథపరిశోధనమునఁ గడుంగడు సహాయపడి యామోదముం గూర్చిన బ్రహ్మశ్రీ పన్నాల మల్లికార్జునశాస్త్రిగారికిని, అమూల్యమగు తమ కాలమును కొంత వినియోగపఱచి, ముద్రణాది

స్ఖాలిత్యములు లేకుండఁ బరిశీలించి వలయుచోట్ల సముచితరీతిసవరించి నాయీగ్రంథాభరణమునకు వన్నె పెట్టిన విమర్శ కాగ్రేసరులును, శ్రీ విద్వజ్జన మనోరంజనీ ముద్రాశాలాధికారులును అగు శ్రీ నడకుదుటి వీరరాజుపంతులుగారికిని, ప్రథమ ద్వితీయ భాగములకుఁ బీఠిక వ్రాసి ప్రోత్సాహ మొసఁగిన సహృదయులును, శ్రీసూర్యరాయాంధ్రనిఘంటుకార్యస్థాన ప్రధానపండితులును (మేనేజరు) అగు శ్రీ శ్రీపాద లక్ష్మీపతిశాస్త్రిగారికిని, పత్రికాముఖమునఁ దగుసాహాయ్య మొనరించి నాయుద్యమమున కెంతయుఁ దోడ్పడిన ఆంధ్రపత్రికాధిపతులు శ్రీ దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారు, సమదర్శనీపత్రికాధిపతులు పిఁజల సుబ్రహ్మణ్యశెట్టిగారు, ఆంధ్రప్రచారిణీగ్రంథనిలయాధికారులు వేంకటపార్వతీశ్వరకవులు మున్నగు ప్రముఖులకును, భాషాసేవకుఁడనగు నాయందలి వాత్సల్యమున ధనాభిప్రాయాదు లొసంగి నా కత్యంతోత్సాహ మొనఁగూర్చిన మహామహులందఱకును వినయపూర్వకవినతు లొనరించుచు నా యల్పజ్ఞతవలనఁ గలిగిన తప్పుల మన్నించి యొప్పుల గ్రహింప విబుధుల వేఁడుకొనుచున్నాఁడను.

పీఠికాపురము.
ది 28—5—30

ఇట్లు
దాసరి లక్ష్మణస్వామి.

సుభాషితగ్రంథప్రశంస.

ఆంధ్రగీర్వాణములలోఁ బరస్సహస్రాబ్దములనుండి సంధాన (సంకలిత) గ్రంథములు గలవు. ప్రాచీనకాలమునుండి యిట్టిగ్రంథములు సంధానింపఁబడుట వానిప్రాముఖ్యమునకు, వానియెడఁగల రసికాభిలాషమునకు నుజ్జ్వలోదాహరణము. ఇట్టి సుభాషితరత్నభాండారములు రెండువిధములు. 1 „భర్తృహరిసుభాషిత త్రిశతి" మున్నగు గ్రంథములవలె నొకకవియే వివిధవిషయములపైఁ జెప్పిన సుభాషితసుధాత్మకములగు మధుకోశములు. 2 „సుభాషితహారావళి" మొదలగువానివలె వివిధవిషయములపై బహుకవీశ్వరులు చెప్పిన సూక్తులు గలగ్రంథములు. లక్ష్మణస్వామిగారి „వర్ణనరత్నాకర" మీవిధము.

సంధానగ్రంథము నాంగ్లమున ‘ఏన్థోలజీ’ (Anthology) అనియందురు. ఈపదము పుష్పాపచయమను నర్థము నొసఁగు నొక "గ్రీక్" భాషాధాతువునుండి పుట్టినది. ఇట్టి మహాగ్రంథసంధానమతిమాత్రకాలవ్యయప్రయాససాధ్యమనియుఁ దత్ఫల మస్తోకమనియుఁ బండితేతరులకు దురవగాహముగా నుండును. ‘గ్రీక్’, ‘లాటిన్’ ‘ఇంగ్లీషు’ మొదలగు నైరోపీయభాషలలో ననేకసుభాషితగ్రంథములు గలవు. „గ్రీక్" భాషలోని సుభాషితగ్రంథమొకటి క్రీ. పూ. ప్రథమశతాబ్దిలోఁ గూర్పఁబడినది.

సముపలబ్ధగీర్వాణసుభాషితరత్నకోశములలోఁ ‘గవీన్ద్రవచనసముచ్చయము’ ప్రాచీనతమము. దీనిసంధానకాలము క్రీ. శ. 1200 కుఁ బరముకాఁజాలదని దానిం బ్రచురించిన ‘తామస్’ పండితుఁడు వ్రాసియున్నాఁడు. ఈగ్రంథపీఠికలోఁ బ్రాచీనకవిపుంగవసంకలితములగు నిరువదిమూఁడు సుభాషితగ్రంథములు పేర్కొనఁబడినవి. వటుదాససూనుఁడగు శ్రీధరదాసుఁడు క్రీ. శ. 12 వశతాబ్దిలో „సదుక్తికర్ణామృతము" ను సంకలనము చేసెను. ఇందు కొంతభాగము కలకత్తాలోఁ బ్రకటింపఁ బడెను. మహామహోపాధ్యాయ పండిత రామావతారశర్మపాండేయ (M A.) మహోదయు లీగ్రంథముం బూర్తిగాఁ బ్రచురింపఁ బోవుచు, గీర్వాణవిద్వల్లోకదౌర్భాగ్యముచేఁ

గీర్తిమూర్తిని ధరించిరి. ఇందు 446 కవుల సూక్తులు గలవు.

శార్ఙ్గధరుని 'శార్ఙ్గధరపద్ధతి' (క్రీ.శ. 14 వశ.) యందు 264 కవులసుభాషితములు గలవు. వల్లభదేవుని 'సుభాషితావళి' (క్రీ. శ. 15 వశ.)లో 350 కవితల్లజులకావ్యభూషణములనుండి శ్లోకరత్నములు సంగ్రహింపఁబడినవి. ఇంకను ముద్రితసంస్కృతసుభాషితగ్రంథములలోఁ బ్రధానములు, హారిహారసుభాషితము, సుభాషితరత్నసందోహము, సుభాషితరత్నాకరము, సుభాషితరత్నభాండాగారము; అముద్రితములు బరశ్శతము లనవచ్చును.

మహారాష్ట్రప్రాకృతములోఁ బ్రథమసంధానగ్రంథమగు 'హాల' సంకలిత "గాథాసప్తశతి" క్రీ శ. ప్రథమశతాబ్దిలో సంకలనము చేయఁబడెను. [Vide 'Modern Review' Oct. 1919 Page 407] రెండవది జైనజయవల్లభసంకలితమగు "వజ్జాలగ్గము" బౌద్ధగ్రంథమగు "సుత్తనిపాతము" పాళీభాషలోని సుప్రాచీనసంధానగ్రంథములలో నొకటి.

ద్రావిడభాషలో "పురనునురు" అనుసుభాషితగ్రంథము రమారమి 18 శతాబ్దములక్రిందటఁ గూర్పఁబడినట్లు తెలియుచున్నది. [Vide 'Triveni' Vol. I. No 2 for March & April 1928; Page 128; footnote.]

ఆంధ్రమున క్రీ. శ. 15 వశతాబ్దిలో మడికిసింగన "సకలనీతిసమ్మతము"ను సుభాషితగ్రంథముం గూర్చెను.

పూర్వోక్తగ్రంథములకంటె 'వర్ణనరత్నాకరము' లో ననేకవిశేషములు గలవు. ఉద్ధృతపద్యముల కాకరములు (Location)—ఆశ్వాసపద్యసంఖ్యలు—గలవు. కవికాలక్రమానుసారసంకలనమానుషంగికకవితావిమర్శకులకుఁ గవితాపరిణామవిచారకులకుఁ గరం బుపకారకము. అనన్యసామాన్యమగు లక్ష్మణకవి భగీరథప్రయత్న మత్యంతాభినంద్యము.

ఈయుణ్ణి వేంకట వీర రాఘవాచార్యులు,
(ఆంధ్రగీర్వాణసాహిత్యపరిషదధ్యక్షులు, విజయనగరము.)

శ్రీ

వర్ణనరత్నాకరము

పండితాభిప్రాయములు.

M. R. Ry.

C. Ramalinga Reddy Garu,

Vice Chancellor, Andhra University,

BEZWADA.

My Dear Sir,

Many thanks for the copy of your valuable book "Varnana Ratnakara" which you were good enough to present to me. It is an admirable compilation which will give people a fairly good idea of the range and beauty of Telugu poetry.

మ. రా. రా. శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారు,

వైస్ ఛాన్సిలర్, ఆంధ్రవిశ్వవిద్యాలయము

బెజవాడ.

అయ్యా!

మీరు దయచేసి నాకుఁ బంపిన 'వర్ణనరత్నాకరము'ను మీ యమూల్యగ్రంథ మందినది;

పెక్కువందనములు.

ఆంధ్రకవిత్వముయొక్క విస్తీర్ణతయెట్టిదో సౌందర్యమెట్టిదో చాల వఱకు లోకమునకుఁ దెలియఁజేయఁగలుగునదియు మెచ్చుకొనఁదగినదియు నగు కూర్పు మీ గ్రంథము.

ఆంధ్రపత్రికాధిపతులు మ. రా. శ్రీ దేశోద్ధారక
కాశీనాధుని నాగేశ్వరరావుపంతులుగారు, చెన్నపట్టణము

మహారాజశ్రీ దాసరి లక్ష్మణకవిగా రాంధ్రలోకమునకు చిరపరిచితులు. వారు రచియించిన నాటకాదిగ్రంథములు వారిరచనాసామర్థ్యమును తెలుపుచున్నవి. వారు చిరకాలమునుండియును చాల పరిశ్రమచేసి ఆంధ్రగ్రంథములనుచదివి పరిశీలించి "వర్ణనరత్నాకరము" అను గ్రంథమును సిద్ధముచేసిరి. ఆగ్రంథమునందు మహాకవులు రచియించిన కావ్యాదిగ్రంథములనుండి కాలానుక్రమణముగ వివిధ వర్ణనలను పరిశోధించి ప్రత్యేకశీర్షికలక్రిందను చేర్చిరి. ఈగ్రంథావలోకనమువలన నాంధ్రవాఙ్మయమంతయును మనోగోచరమయిసహజానందము గలుగఁగలదు. వీరేరితీసిన పద్యములన్నియును రత్నములవలె ప్రకాశించుచు మనోహరముగ నున్నవి. ఈగ్రంథము బహుగ్రంథముల సంపుటిగ నున్నది. గ్రంథమును కలిగియున్నవారందఱును మహాకవుల సాంగత్యలాభమును బొందఁగలరు.

మహామహోపాధ్యాయ బ్రహ్మశ్రీ వేదము వేంకటరాయశాస్త్రులుగారు
చెన్నపట్టణము.

సరస్వతీలోకమున ఎన్నివిధముల విలసించునో కని ఎప్పటికప్పటి కాశ్చర్యానందము లనుభవింపవలయునేగాని అన్నివిధములును ఊహకు ఎవరికిని ముందుగా అందవు. అట్టివిశేషములలో శ్రీ దాసరిలక్ష్మణస్వామిగారి మహోద్యమమొకటి. వీరికిముందు వీరివలెనే బహుగ్రంథగతవిషయములను ఏకత్ర సంకలించి లోకులకొసంగినవారు సర్వవిషయములను సంపూర్ణముగా పరామర్శించినవారు గారు. వీరు అట్లు ఏకదేశమాత్రప్రదర్శనముచే తనియక ఈభాషయందు వర్ణనలు ఎన్ని

విధముల నెలకొనియున్నవి. అన్నిటికిని సమగ్రముగా సకలగ్రంథముల నుండియు వాఙ్మయమును ఉద్ధరించి ఒక్కధర్మహట్టమున నిలిపినారు. ముద్రితాముద్రితములగు పరశ్శతగ్రంథములనుండియు వర్ణనలను కూర్చినారు. ఇన్నిగ్రంథముల యుపలబ్ధికి ఏనియుండు తాటియాకుప్రాతలలోఁ గూడ నున్నవానిని సయుక్తము ఇంత బాల్యములోనే చదివి రసమెఱిఁగి సమకూర్చుట నాకు ఆశ్చర్యకరముగా నున్నది. ఈయుద్యమము యొక్క ప్రయోజనము కష్టమెఱుఁగినవారికి తెలియును. ఇట్టిగ్రంథ మొకటి నాకు చిరకాలమునకు మున్ను దొరకియుండిన మదీయనైషధవ్యాఖ్యకు ఆముక్తమాల్యదావ్యాఖ్యకును మిక్కిలి సాయమయి యుండెను. దీని యందు కవులకాలక్రమమునుగూడ పాటించినారు. అది కిరము పోషణీయము. ఇది గ్రంథకోశములందును పండితులకేమి విద్యార్థులకేమి కవులకేమి ఎల్లవారికిని భాషాదేవతయొక్క పండిన పెరటికల్పకముగా నుండునని చెప్పనక్కఱలేదు.

ఆంధ్రసాహిత్యపరిషత్కార్యనిర్వాహకులును
శ్రీసూర్యరాయాంధ్రనిఘంటుసంపాదకులును రిటైర్డుడిప్యూటి కలెక్టరుగారును నగు మహారాజశ్రీ జయంతి రామయ్యపంతులుగారు,
ముక్త్యేశ్వరము.

దాసరి లక్ష్మణస్వామిసంకలితమగు "వర్ణనరత్నాకర" మను గ్రంథ మచ్చుటచ్చుటఁ జూచినాఁడను. ఇందనేకములు రసవంతములగు పద్యములు గలవు. దీనివలన నాంధ్రకవిత్వము కాలక్రమమున నెట్లు మాఱినదో తెలిసికొనుట కవకాశము కలుగునని నాయభిప్రాయము. ఉద్యమము మంచిది.

మ. రా. శ్రీ చిలుకూరి నారాయణశాస్త్ర
అనంతపుర దత్తమండలకళాశాలయు
కర్ణాటకభాషాధ్యాపక

మహారాజశ్రీ దాసరి లక్ష్మణస్వామిగారి
రత్నాకరము " అనేపుస్తకమును చూచినాను.
విషయమునుగురించిన పద్యములనన్నిటిని ఆరయ
ించి ఒకచోటికిచేర్చి ఉంచినారు. ఇట్టిగ్రంథములు
తెనుగులోకూడా కొన్ని ఉన్నవికాని, అవి అంత
యోవసముచేత ఉపకారకములు కావు. శ్రీ ల
గ్రంథమునసేకసంవత్సరములనుంచీ, ఎంతో శ్రమ
గొప్ప ఉపకారము చేసినారు. ఈపనిలో
జనులకు బోధపడదు. ఇట్టి ఉద్గ్రంథము లింక
బయలుదేరవలసిఉన్నవి. ఇట్టి గొప్పపనులకు
లక్ష్మణస్వామిగారు మార్గదర్శకులయినారు. వా
లు కృతజ్ఞులుకాగలరని నాఅభిప్రాయము. వా
ఆంధ్రసారస్వతమునకు వన్నెతెత్తురుగాక అని

మ. రా. శ్రీ ఆంధ్రవాల్మీకి వావిలికొలను సుబ్బా

మదీయగ్రంథప్రకటనమున నాకిహపరల
ము గలిగించి యభినవభోజుఁడని విఖ్యాతిగడించి
రాజులవారి కాశ్రితుండును, నాకుఁ బరమమి
పద్మనాభశాస్త్రులవారిచే సాహిత్యాన్నప్రాశన
దాసరి లక్ష్మణస్వామిచే గ్రథితంబైనవర్ణనరత్నా

గ్రొన్నయుంకువలు సంపాదింప సాహిత్యమకరాలయంబున దేవులాడు వారికిని సాహిత్యరసాస్వాదనతత్పరులకు నుపకారంబగుట యీప్రయత్న మత్యంతశ్లాఘ్యము.

ఉదాహృతపద్యముల కాకరములు వ్రాయుట యత్యంతావశ్యకము. ఈ గ్రంథము కేవలాత్యంతప్రయాసకృతమనుటనిస్సంశయము. దీనికై దీర్ఘకాలము శ్రమించి యముద్రితగ్రంథములను సేకరించి పఠించి పద్యరత్నములేఱిన వీరియోగ్యత, ఓపిక, సాహిత్యపటిమయు శ్లాఘ్యము. ఇది బాలకవులకేగాక ప్రౌఢకవులకును భావమార్గప్రదర్శనంబునను సూచనలయందును మిక్కిలి తోడుపడఁగలదు. వినోదసరసమునకును దగియున్నది గావున నిది సమస్తజనులకు నాదరణీయమగు.

బ్రహ్మశ్రీ చెళ్లపిళ్ల వేంకటశాస్త్రిగారు, శతావధానులు
(తిరుపతివేంకటకవులు) కడియము.

శ్రీయుత దాసరి లక్ష్మణస్వామిగారు తాము ప్రయత్నపూర్వకముగ బహుగ్రంథములనుండి సంగ్రహించి, రచించి, ముద్రింపించుచున్న వర్ణనరత్నాకరగ్రంథము నాకుఁజూపిరి. స్థాలీపులాకన్యాయమునఁ జదివిచూచితిని. ఈపుస్తకము తెలుఁగుబాసలోఁ బాండిత్యము సంపాదించుకోఁగోరు భావివిద్యార్థులకుఁ, గవులకు, విమర్శకులకు నత్యంతోపకారకంబని ఇదివఱకు నభిప్రాయములొసఁగిన పండితులయభిప్రాయములయందలి సంగతులతో నేనుగూడ నేకీభవించుచున్నాను.

మహోపన్యాసకులును, విమర్శకులు నగు
బ్రహ్మశ్రీ కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రిగారు, కాకినాడ.

శ్రీయుత దాసరిలక్ష్మణస్వామిగారు విరచించిన “వర్ణనరత్నా

కర" మను గ్రంథరాజము నక్కడక్కడ వినియున్నాను. ఇది యాంధ్ర సారస్వతమున కమూల్యాలంకారముగ నుండుననుటకు నేవిధమగు సందియము లేదు. ఇయ్యది కవులకు, విమర్శకులకు, చరిత్రప్రియులకు, భాషాభిమానులకు మిగుల సాహాయ్యకారిగా నుండుటయేగాక పామర జనులకుఁ గూడ నానందదాయకమ్మును, వివేకప్రదమ్మును నై యలరారుచుండును. ఈయుద్గ్రంథమును విరచించుటకై గ్రంథకర్తగారు తీసికొనినశ్రమ కడుంగడు శ్లాఘనీయము. సారస్వతవిషయములగు సర్వవిశేషములునుగల యిట్టి యుద్గ్రంథములిదివఱ కాంధ్రమున లేవు. నేఁటికాకొఱఁత తీఱినదని చెప్పుట కెంతయు సంతసముగనున్నది.

కవిసార్వభౌమ బ్రహ్మశ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు

రాజమండ్రి.

వర్ణకరత్నాకరము. ఇది శ్రీ దాసరిలక్ష్మణస్వామి సంకలితము. ఇందు నన్నయ మొదలుకొని వీరేశలింగకవిపర్యంతము నగుకవులు రచియించిన 300 గ్రంథములనుండి సుమారు 1500 వర్ణనాంశములు చేర్పఁబడినవి. అందుఁ జివర బంధగర్భచిత్రాదికవిత్వములోనగు కొన్ని కవితాచమత్కారములును చేర్కొనంబడినవి. ఈగ్రంథ మొక్కఁటిని చేనిడికొన్నఁ గవులగ్రంథములన్నియుం జదివిన ఫలంబు గలుగకమానదు. కవులకును గవితాప్రియులకు నిది కల్పవృక్షము. ఇంతకుమున్నిట్టికార్యమునకుం గడఁగినవారు కొందఱు గలిగిరిగాని వారు వీరివలెఁ గృతకృత్యులు కాఁజాలకపోయిరి. ఈకృషికి 15 సంవత్సరములు పట్టినట్లు తెలియుచున్నది. అంతపని యీసంకలనమందున్నదని గ్రంథమే చెప్పుచున్నది. సమగ్రవర్ణనాంశములతో నలరారు నీగ్రంథము సర్వజనాదరణీయంబగునని నాయభిప్రాయము.

చాటుపద్యమణిమంజరీత్యాదిగ్రంథప్రకాశకులు ఉభయభాషాకోవిదులు
నగు మ. రా. శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు, చెన్నపురి.

అయ్యా సంస్కృతమునఁ బద్యరత్నభాండాగారమువలె తెలుఁగున మీరుసంధానించుచున్న వర్ణనరత్నాకరము ప్రచారముఁగాంచఁగలదు. కవులకు, విమర్శకులకు, విద్యార్థులకు నిది కరము సాహాయ్యకారిము. కవికాలము, కావ్యాశ్వాసపద్య చేష్టట యత్యావశ్యకమే. ఇది యొంతో పరిశ్రమచేసినఁగాని కానిపని. అసామాన్యమయిన మీ పరిశ్రమ నభినందించుచున్నాఁడను.

ప్రబంధమణిభూషణాద్యనేకసద్గ్రంథసంపాదకులు
విస్మృతకవిగ్రంథప్రకాశకులు విమర్శకాగ్రేసరులు నగు
మ. రా. శ్రీ మానవల్లి రామకృష్ణకవిగారు, M.A. చెన్నపట్టణము.

శ్రీమద్దాసరి లక్ష్మణస్వామిగారిచే రచింపఁబడిన వర్ణనరత్నాకరము నచ్చటచ్చటఁ జూచినాఁడను. ఇందుదాహరింపఁబడిన పద్యములకు మూలగ్రంథముల నామములను విషయసూచికను దిలకింపఁగా వీరు బహుకాలము బహుగ్రంథములఁ జాలఁబూనికతోఁ బరీక్షించి మంచిమంచిప్రకరణములలోని యుత్కృష్టపద్యములనే యేరియున్నారని తెలియుచున్నది. నేటికాలపుస్థితిననుసరించి బహుగ్రంథములు సాంతముగఁ జదివి నానాకవుల నానావిషయముల మనోభావముల వ్యక్తులెఱుంగఁజాలని వారికి నిక్కముగా నిట్టిగ్రంథములు నిధిప్రాయములు. ఇందు దేశకాలస్థితులననుసరించి కవికాలనిర్ణయములును బద్యములు గ్రహింపఁబడిన ప్రకరణములును జూపఁబడియె. భాషయందు గ్రంథకర్తగారికిఁగల యాదరణమును నేతద్భాషాసేవయుఁ దప్పక యెల్లరు మెచ్చుకొనుదురని నమ్ముచున్నాను.

విజ్ఞానచంద్రికాగ్రంథమండలీ ప్రతిష్ఠాపకులు
మ. రా. శ్రీ కొమర్రాజు వెంకటలక్ష్మణరావుగారు, చెన్నపట్నం

శ్రీయుత దాసరి లక్ష్మణకవిగారాంధ్రులయుపయోగా
ఆంధ్రవాఙ్మయమునంతను పరిశోధించి వ్రాయుచున్న "వర్ణనర
కరము" అనుగ్రంథమును చూచి చాల సంతసించితిని. ఇట్టిపని
టకు నెంతయు సహృదయతయుఁ బాండిత్యమును ఓపికయుఁ 7
యును. ఇయ్యది కవిత్వముచెప్పఁదలఁచినవారికిఁ గల్పవృక్షము
దనుటకు సందేహము లేదు. వాఙ్మయచరిత్రయు, ఆంధ్రకవిత్వాభి
వృద్ధియైనదియుఁ దెలిసికొనఁగోరువారికిని ఈగ్రంథము ఎక్కు
నుపయోగించుననుటకు సందేహము లేదు.

రావుసాహెబ్ గిడుగు వెంకటరామమూర్తిపంతులు 7
బి. ఏ. పర్లాకిమిడి.

మీరు ప్రకటించు "వర్ణనరత్నాకరము" చూచినాను.
సుభాషితరత్నభాండాగారము వలెనే అనేకవిధములుగ ఆంధ్రు
ఉపయోగం కాగలదని నానమ్మకం. ఇందులో అముద్రితగ్రంథ
నుండికూడా పద్యములెత్తి ప్రకటించినారు. తాళపత్రగ్రంథ
సులభముగాదొరకనివారికి ఈపద్యములు చదవగానే ఆగ్రంథ
గురించి కొంతవరకు తెలుసుకొనుటకు అవకాశము కలుగుత
ఆంధ్రసారస్వతములో ఉన్న వర్ణనరత్నము లన్నిటిని సంగ్రహి
ఆంధ్రులకు మీరందజేసిరి ఈపని ఎంతకష్టమైనదో అనేకగ్రంథ
పరిశీలిస్తూఉన్నవారికి బోధపడుతుంది. మీపరిశ్రమవల్ల ఆం
కెంతో మేలుకలుగవచ్చునని నానమ్మకం.

ఆంధ్రభారతీతీర్థప్రధానులు మ. రా. శ్రీ బుఱ్ఱా శేషగిరి రావుగారు, ఎం. ఏ. విజయనగరము.

మహారాజశ్రీ దాసరి లక్ష్మణస్వామిగారు సమకూర్చిన "వర్ణన రత్నాకరము" అనే తెలుగుగ్రంథములో కొన్ని భాగములు నాకు వినిపించి నాయభిప్రాయము కోరినారు. ఆంధ్రకావ్యమహోదధినుండి వెలికినజాతిరత్నములీవర్ణనలు. ఇవి పలువిధములై ఆంధ్రకవితా చరిత్ర పరిణామమును సూచించును. ఈవర్ణనలు గల యసలుకావ్యములు శృంగారప్రధానములగు ప్రబంధములు. ఈప్రబంధములు పాడినపాటనే పాడుచుండుటచేత నేమో మనుచరిత్ర వసుచరిత్ర కళాపూర్ణోదయములవంటివిఖ్యాతిము ప్రచారములోనుంచి మిగిలినవాటిని ప్రాముఖ్యనిడవలయునని కొందఱుమహనీయు లందురుగాని ఆంధ్రదేశమందలి దేవాలయకట్టడములవలె ఈకావ్యములుకూడ ఏకపక్కిగా నున్నప్పటికిని సమాదరణీయములును, హృదయాకర్షకములును అగు చిత్రకల్పనలతో భాషాశిల్పనైపుణ్యమునందు ప్రత్యేకతను చూపుచున్నవి. ఈసంగతి ఈకూర్పులో విశదము కాగలదు. పలువురుపండితు లిదివఱకే చెప్పియున్న ట్లీగ్రంథము కవులకు, విద్యార్థులకు, విమర్శకులకు సాహిత్యపరులకును అత్యంతోపయోగకరము కాగలదు. ఈసంఘటన ప్రయత్నము చాల ప్రశంసనీయము.

జాతీయ సుప్రసిద్ధాంధ్రకవులు
మ. రా. శ్రీ. వేంకటపార్వతీశ్వరకవులు, కాకినాడ.

మనోజ్ఞచిత్రంబులనెల్ల నొక్కయద్దమునఁ బ్రతిబింబింపఁజేసినట్లు మధురరసంబులనెల్ల నొక్కరసాయనంబున సమ్మేళనంబుగావించునట్లు బహుముఖంబులఁ బ్రవహించుచున్న యాంధ్రకవితాసరస్వతుల

కేకముఖంబుగావించిన యీ "వర్ణనరత్నాకరము" మహాత్ములగు నాంధ్రమహాకవులనందఱ నొక్కచోఁ బ్రదర్శించు దివ్యజ్ఞానదీపమువలె నియ్యాంధ్రలోకమున వెలయఁజాలియున్నదని చెప్పుట యతిశయోక్తి కాదని భావించుచున్నాము.

అతిప్రయత్నమున నిట్టిసంఘటనముంగావించిన శ్రీ దాసరి లక్ష్మణస్వామిగా రాంధ్రులకృతజ్ఞత కెంతయుఁ బాత్రులైయున్నారు. చిన్నతనమునుండియు నిట్టి భాషావిషయికసత్కార్యములయందే పాటు పడుచున్న వీరికిఁ బరమేశ్వరుఁ డాయురారోగ్యభాగ్యములొసంగుఁగాక

అనేక నాటకాదిగ్రంథకర్తలు సుప్రసిద్ధవక్తలు నగు
మ.రా.శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహముగారు, రాజమండ్రి.

పీఠికాపురవాసులగు శ్రీ దాసరి లక్ష్మణస్వామిగారిచేత సమకూర్పఁబడిన "వర్ణనరత్నాకర" మను గ్రంథమునఁ గొన్నిపద్యములు విని దాని యేర్పాటునంతయు గ్రంథకర్తగారివలన నాకర్ణించి మిక్కిలి సంతసించితిని. అనేక నూతనాలంకారములతో విరాజిల్లుచున్న యాంధ్రసారస్వతమున కిట్టిమహాగ్రంథము లేకపోవుట గొప్పలోపము. అనేక ముద్రితాముద్రితగ్రంథములను పరిశోధించి చిరకాలము శ్రమపడి యాంధ్రవాఙ్మయమునంగల యాలోపముఁ దీర్చినందుకు లక్ష్మణస్వామిగారి కాంధ్రులు కృతజ్ఞులయి యుండవలెను. ఈమహాగ్రంథ మెవ్వని యొద్దనుండునో యాతఁడు సకలాంధ్రకవులమధ్యమున గూర్చుండి వారితో ముచ్చటించినట్లే యానందపారావారమున దేలుచుండును. సకలపుష్పలతాభిరతమైనయుద్యానవనమట్లు సర్వరత్నగ్రథితమైనహారమట్లు సకలవస్తుసంపూర్ణమైన యంగడియట్లు పాఠకుల కీగ్రంథము మహామోదప్రదమై యమూల్యమై మనోరథపూరకమై విరాజిల్లుఁగాక.

మ. రా. శ్రీ శేషాద్రిరమణకవులు, శతావధానులు,
నందిగామ, కృష్ణాజిల్లా.

శ్రీయుత దాసరిలక్ష్మణస్వామిగారుకూర్చిన వర్ణనరత్నాకరము పఠనార్హమనుటలో సంశయము లేదు. మహాకవుల యమూల్యభావములు సుస్వరూపమునొందునవకాశము వర్ణనావసరములయందె తటస్థించును. కాన ప్రబంధసముద్రములో వర్ణనపద్యములు రత్నములె. అట్టిరత్నముల నుద్ధరించి యాంధ్రభాషాసేవకులకు, బంచి యొసంగ సాహసించి కృతార్థులైన యీలక్ష్మణస్వామిగారు ఆంధ్రలోకమున శాశ్వతకీర్తిఁ గడించిరి.

ముద్రితాముద్రితగ్రంథములనుండి వర్ణనాంశములయందుగల రసవత్తరములగుపద్యములనేరి కవికాలాదికముల నిరూపించి సంకలితం బొనరించుటలో గ్రంథకర్తగారు మిగుల శ్రమపడి యాంధ్రమహాజన కృతజ్ఞతాపాత్రులైరి. భగవంతుఁ డీగ్రంథకర్తగారికిఁ జిరాయుర్భాగ్యములఁ బ్రసాదించి యుత్తమగ్రంథముల రచింప ననుగ్రహించుఁగాక.

శ్రీ విజయనగరంమహారాజావారి ఆగ్నేయపాఠశాలా ప్రధానసంస్కృతోపాధ్యాయులగు మేడేపల్లి వేంకటరమణాచార్యులుగారు.

శ్రీయుత దాసరి లక్ష్మణస్వామిగారిచే సంకలితమయిన వర్ణనరత్నాకరమును నే నచ్చటచ్చట జదివియున్నాను. ఇట్టిగ్రంథ మొకటి లేదనుకొరత నీయాంధ్రలోకమున నీగ్రంథకర్తగారు పూర్తి చేసినందులకు మిగుల సంతసిల్లుచున్నాను. ఈగ్రంథము కవనము చెప్పువారికి నితరాంధ్రపండితులకు మిక్కిలి యుపయోగకరమని తలంచుచున్నాను. గ్రంథసంకలన మత్యద్భుతముగా నున్నది. ఇది లోకమునకు మహోపకారము జేయును.

శ్రీ పీఠికాపురసంస్థానపండితులు వ్యాఖ్యాతలు నగు
బ్రహ్మశ్రీ పురాణపండ మల్లయ్యశాస్త్రులుగారు.

మ. రా. శ్రీ వాసరి లక్ష్మణస్వామిగారు తెలుఁగుగ్రంథము లన్నిటినుండి యేర్చి కూర్చిన 'వర్ణనరత్నాకరము' ను పొత్తమును నేనక్కడక్కడఁ జూచితిని. సంస్కృతభాషయందు మున్నిట్టికావ్యమును బద్యరత్నభాండాగారమనుదానిని జాలంగాలముక్రిందటనేఁ జూచితిని. అప్పటినుండియు దెనుఁగున నిట్టికావ్యముండు నేని మిక్కిలి యుపకరించునుగదాయని తలఁచుచుంటిని. చిరకాలమునకు నేనట్టికావ్యమును జూడగల్గినందులకు మిక్కిలి సంతసించుచున్నాను. ఈగ్రంథమును మిక్కిలి జాగ్రత్తగాఁ జూచినచో నించుమించుగా నాంధ్రగ్రంథముల రచియించిన మహాకవులందఱయాశయములు గ్రహింపవచ్చునని నాయభిప్రాయము. ఇందు శృంగారాదిరసములన్నియు ప్రసాదాదిగుణములన్నియు మొదలగు కావ్యలక్షణములెల్ల నుండఁబోలునని తలంచెదను. ఇన్నిమహాగ్రంథములను సంపాదించి చక్కఁగఁ బరిశీలించి ప్రశస్యములగు వర్ణనములఁ గూర్చి విభజించి వ్రాయుట మిక్కిలి శ్రమాకరమని నిస్సంశయముగాఁ దోఁచును. ఇట్లు మిక్కిలి శ్రమపడి యిట్టి మధురతరగ్రంథము నాంధ్రలోకమునకుఁ గల్గఁజేసిన వీరు మిక్కిలి శ్లాఘ్యులని నాయభిప్రాయము.

మహారాజశ్రీ కూచి నరసింహముపంతులుగారు బి. ఏ.,
ఎల్. టి. హెడ్‌మాస్టరు పిఠాపురం హైస్కూలు.

వాసరిలక్ష్మణస్వామిగారిచే సంకలితమైన "వర్ణనరత్నాకరము" లో కొన్నిపద్యములు చదివినాను, మిగుల మనోహరముగా నున్నవి. ఇది విశేషవివేచనాప్రయాస సాధ్యమైనపని. ఈగ్రంథము సమస్తభాగ

పదార్థము లోకమునకుఁ సమకూర్చిపెట్టినయాపణమువలె విద్యాభిలాషు
లగు పెద్దలకుఁ బిన్నలకుఁగూడ మిక్కిలి యుపయుక్తమై నాతిశ్రమ
ముతో వారికిఁ జిత్రవిచిత్రభావభాషానందముల విందిడుననుటకు
సందేహము లేదు. ... ...

ఆంధ్రగీర్వాణభాషావిశారదులు, కవితల్లజులు నగు
మ.రా.శ్రీ శ్రీ విక్రమదేవవర్మగారు, విశాఖపట్టణము.

గీ. ఆంధ్రసాహిత్యముకురమ్ము ♦ నాంధ్రకవిత
యనెడి పైఁడివన్నెలఁ గనుఁ♦గొనఁ గనమ్ముఁ
గవులకును రసికులకును ♦ గల్పకమ్ముఁ
బ్రథితవర్ణనరత్నాక♦రమ్ము సుమ్ము.

మ.రా.శ్రీ రాజా మంత్రిప్రెగడ భుజంగరావు బహద్దరు
జమీందారుగారు, అష్టావధానులు, ఏలూరు.

చ. ఒకనికి నారికేళములు ♦ నొక్కనికిం గదళీఫలంబు మఱిం
కొకనికి ద్రాక్ష యిష్టము♦యొంటుట నందఱికిన్ ఘనంపు టు
త్సుకత ఘటించు వర్ణనల♦తో ఫలతోయముతో సుధార్ణవ
ప్రకటితకీర్తిసంపద వి♦రాజిలు నీకృతిరాజమెంతయున్.

మత్తేభవృత్తమాలిక:

ఘనమౌ నన్నయభట్టసత్కవిలస♦ద్గానంబుతో నెఱ్ఱనా
ర్యనితాంతోన్నతవాక్యవీచికలతో ♦ రంజిల్లు నామంత్రి తి
క్కనరమ్యాన్వయసద్గభీరరచనా♦కాండంబుతో నల్ల పో
తనవక్రోదితపద్యరత్నములతో ♦ నాభాస్కరస్వప్రసా
వనపాదంబులతోడ ధూర్జటిమహా♦భక్తిధ్వని వ్యాప్తితోఁ

డను శ్రీనాథనవీనశయ్యను జోకాం♦టంబై విరాజిల్లు సో
మనిరాకందగునుబ్బుతో విమలుఁడౌ ♦ మూర్తిప్రతిష్ఠుండు రా
మనియాశ్లేషవిశేషపోషణముతోఁ ♦ బాలొప్పెందు తిమ్మన్నదా
రిని పెద్దన్నవచఃప్రవాహములతో ♦ శ్రీరామలింగప్రథా
నినవీనామృతకల్పనేష్ఠజయడిం♦డీరంబుతో వీరభ
ద్రునిసత్త్వప్రభతోడ రుద్రునిమహా♦యూత్ప్రప్రయోగంబుతో
డ నృసింహోజ్జ్వలదూరదర్శనపటు♦త్వంబుతో రంగనా
ధనృపాలామలశబ్దశబ్దములతోఁ ♦ దమ్మయ్యపూర్ణార్థగుం
భనతో సూరనసత్పథప్రచురశో♦భాయుక్తసంచారతన్
విలుతింగాంచుచు లోకజాలమున వ్యా♦ప్తింగాంచి యీనవ్యవ
ర్ణనరత్నాకర మెల్లకాలము బుధా♦నందంబుఁ జేకూర్చుతన్.

మ. అల రత్నాకర మేమియిచ్చు వలవే♦యన్ వల్లెవేయంగ ని
మ్ములరత్నాకర మిద్దియిచ్చు నమృతం♦బుం బద్యరత్నంబులం
బలుభంగంబులకాలయంబది; విప♦ద్భంగంబుఁ గావించు ను
జ్జ్వలరత్నాకరమిద్ది; దీనఁదరియిం♦పంజాలు లోకంబొగిన్.

దాట్ల సీతారామరాజుగారు, జొన్నవలస.

ఉ. ఎన్నిక కెక్కుపద్యము ల♦నేకము గూరిచి వర్ణనాబ్ధివి
ద్వన్నికరంబు గన్గొని సె♦బాసనునన్నొనరించి తెంతయే
నిన్నును మెచ్చఁగా వలదె ♦ నీబుణ మీఁగఁగ లేరు పాఠకుల్
సన్నుతిఁగాంచు నీయశ మ♦జస్రము దాసరిలక్ష్మణాహ్వయా.

క. పురుషార్థంబులు నాలుగు
కరతలధాత్రియుఁబోలె ♦ ఘటియిల్లును నీ
వరవర్ణనరత్నాకర
మురుతరభక్తిన్ బఠించు ♦ యోగ్యుల కెల్లన్.

మ. రా. శ్రీ పప్పు మల్లికార్జునరావుగారు, బి. ఏ.
డిప్యూటీతహశ్శీల్‌దార్, పిఠాపురము.

శ్రీయుత దాసరిలక్ష్మణస్వామిగారిచే సమకూర్పఁబడిన “వర్ణనరత్నాకరము”ను తిలకించినాఁడ. అయ్యది భాషాయోష కొక యమూల్యభూషణం బగుటకు సందియము లేదు. పూర్వకవు లందఱు సభ చేసియుండి యొక్కొక్కవిషయము పోటాపోటిగ వర్ణించుచున్నట్లు చదువరుల కీగ్రంథరాజము చదువుపట్ల స్ఫురింపఁజేయును. ఇది క్రొత్తవారికి నాంధ్రగ్రంథములయెడ నభిరుచి జనింపఁజేయుచుఁ గవులకును, వ్యాఖ్యాతలకును, బరమప్రయోజనకారిగ నుండుననుట నిర్వివాదాంశము. మఱియు వర్ణనలు కాలక్రమము ననుసరించియే యుదాహరింపఁబడుటచే మన పూర్వు లొక్కొకవిషయ మెట్లు పెంపు చేసి క్రమముగా వర్ణించినదియుఁ దెలిసికొనుట కవకాశము గలుగుచున్నది. ఇట్లు వ్రాయుట చాల దుర్ఘటమగువిషయ మనుటలో భిన్నాభిప్రాయ ముండదు. ఎన్నియోరోజులు శ్రమపడి ఎన్నియో గ్రంథములు పరిశీలించి హృద్యమగువర్ణనలయందు నభిరుచి కలిగియుండి వాని నొక్కచోఁ బ్రదర్శింపఁగలిగిన యీగ్రంథకర్తగా రాంధ్రపాఠకలోకమునకు మహోపకారముఁ గావించి వారి కృతజ్ఞతకు శాశ్వతముగాఁ బాత్రులై యున్నారు.

పూర్వగ్రంథాభిమానము సడలుచున్నయీకాలములో సారవంతము గాని స్వతంత్రకల్పనాగ్రంథములకంటెఁ బాటుపడి రచించెడి యిట్టిగ్రంథములే భాషకు పెక్కుమడుంగు లుపకారము చేయునని నాయభిప్రాయము. ఇట్టి వింకను విరచించుటకు దేవుఁ డీగ్రంథకర్తగారి కాయురారోగ్యైశ్వర్యాభివృద్ధు లొసంగుఁగాత.

మ. రా. శ్రీ సురభి తులసీదాసు నాయఁడుగారు, బి.ఎ.బి.ఎల్.
డిస్ట్రిక్టు మునసబ్, ఏలూరు.

మ. రా. శ్రీ దాసరి లక్ష్మణస్వామిగారిచే ప్రకటింపఁబడుచున్న "వర్ణనరత్నాకరము" అను మహాగ్రంథము ఆంధ్రసారస్వతాభివృద్ధికి అత్యంతోపయోగముగా నుండును. ఆంధ్రభాషయందిట్టి గ్రంథ మిదివఱకు ప్రకటింపఁబడియుండలేదు. ఆంగ్లభాషయందును ఆంగ్లకవుల పాండితీగరిమను దెల్పు గ్రంథములు (anthologies) న్నను వర్ణనరత్నాకరమువంటి గ్రంథములు ప్రకటింపఁబడియుండలేదు. ముద్రితములును అముద్రితములు నైన అనేకప్రబంధములనుండి తొల్లింటికవిపుంగవుల పద్యరాజములను ఆయావర్ణనస్థానములందుఁ బొందుపఱుపఁబడినవి. ఆంధ్రకవితాకల్పవృక్షమని చెప్పదగు నీవర్ణనరత్నాకరము కవిపుంగవులకును, కవిత్వేచ్ఛగలవారికిని భాషాభిరుచిగలవారికిని మహోపయోగమను టతిశయోక్తి కాజాలదు. గ్రంథకర్తగారు యేండ్లును పూండ్లును పరిశ్రమగావించియుండిననేగాని యీమహాగ్రంథము నాంధ్రలోకమునకందఁ జేయుటకు సాధ్యమైయుండెడిదికాదు. ఆంధ్రులును ఆంధ్రభాషాభిమానులును గ్రంథకర్తగారియెడల కృతజ్ఞులై యుండకతీరదు. వర్ణనరత్నాకరము ఆంధ్రభాషాజ్ఞానజ్యోతియై ఆచంద్రతారకము విరాజిల్లుగాక! ఈరత్నాకరమును సకలసద్గుణరత్నాకరుండును ఆంధ్రభోజుండును నగు శ్రీపీఠికాపురాధీశ్వరునకుఁ గృతియిచ్చుటెంతయు సమంజసము.

కవిభూషణ, కవిరాజ, శ్రీరాజా వత్సవాయ వెంకట
నీలాద్రిరాజుగారు, తుని.

ఉ. వ్యాకరణం బలంకరణ♦వైభవమున్ రసభావపోషణ
స్వీకరణంబు వర్ణనవి♦శేషచమత్కరణం బనంగ నా
నాకవికావ్యలోకమున ♦ నాలుగుసారములందు నిందు సు
స్వీకృత మయ్యె వర్ణనవి♦శేషచమత్కరణం బశేషమున్.

శ్రీమదుయ్యూరుసంస్థానాధిపతులు
శ్రీరాజా వేంకటాద్రియప్పారావుబహద్దరుగారు,

మహారాజశ్రీ దాసరి లక్ష్మణస్వామిగారి 'వర్ణనరత్నాకర' మును జూచితిని. ఈగ్రంథము పండితులకుఁ బామరులకుఁగూడ నుపయోగించునది. ఈకవిగారిగ్రంథము లిదివరకు కొన్ని జూచియుంటిని. ఈ గ్రంథముమాత్రము బహుకష్టముతోఁ బరిశోధించినశ్రద్ధయొక్క పర్యవసానము. మహాజను లీపుస్తకముఁ బరిశీలింపనప్పుడు అనేకగ్రంథముల నుండి సారముతీసి తమముందు దేటతెల్లముగాఁ బెట్టిన యీగ్రంథ నిర్మాత పరిశ్రమమును దలంతురుగాక.

బ్రహ్మశ్రీ కేతవరపు వేంకటశాస్త్రిగారు, విశాఖపట్టణము

శ్రీయుత దాసరి లక్ష్మణస్వామిగారు కూర్చిన వర్ణనరత్నాకర మను గ్రంథమును జదివితిని. ఆంధ్రప్రబంధములనెడి మహాగహనంబునఁ బరిభ్రమించి మిక్కిలి పరిశ్రమించి మణిఖనిప్రదేశములవంటి యుత్తమవర్ణనములఁ బరిశీలించి యుత్తమజాతిపద్యరత్నంబులను సంపాదించి యొకమాలగా గూర్చి యాంధ్రభాషామతల్లి కంఠసీమ నలంకరించి తదీయకాంతిసంతతులచే నాంధ్రభాషామతల్లికే కాక తత్పుత్రులగు నాంధ్రమహాజనులకుఁగూడ వింతవన్నెఁ గల్గించిన శ్రీలక్ష్మణస్వామిగారి పరిశ్రమకరంబు శ్లాఘనీయంబు. ఆంధ్రభాషాగ్రంథములఁ జదువనోపిక లేనివారికి మనపూర్వకవుల యుత్తమవర్ణనామృతరససారమును రుచి చూపించినందుల కాంధ్రు లెంతయుఁ గృతజ్ఞత చూపవలయును. పెక్కుగ్రంథములసారమును సులభముగా చవిచూచుట కింతకంటె సులభసాధనము మనయాంధ్రమున నిప్పటికి లేదు. ఈగ్రంథ మాంధ్రులకు నాంధ్రభాషకును మిగుల నావశ్యకము.

ఎర్నగూడెము, గౌరీపట్టణము వగైరా ఎస్టేట్ల జమీందారుగారు
మ.రా.శ్రీ కావ్యనిధి చెలికాని లచ్చారావుగారు, చిత్రాడ.

దాసరి లక్ష్మణస్వామిచే వ్రాయఁబడిన "వర్ణనరత్నాకరము" నూత్నగ్రంథకర్తలకు శబ్దరత్నాకరముబోలె తనరారుచున్నది. మఱియు నిందు సుప్రసిద్ధపూర్వకవిప్రణీతంబులగు అమూల్యగ్రంథరాజంబుల నుండి సముత్కృష్టవర్ణనాసమంజసములగు పద్యరత్నంబులు స్వీకరించుటంజేసి యమ్మహామహుల యమృతవచనంబు లొక్కయెడ విరాజిల్లుచు గంటికద్దముగట్టినట్లు "ఆంధ్రకవులచరిత్రము" బోలె నీపూజనీయుల నెల్లర నొక్క సభామంటపము నలంకరింపఁజేసినట్లు ఎంతయు నొప్పారుచున్నది.

ఇయ్యది పాఠశాలలయందును, గ్రంథాలయంబులయందును ప్రవేశము గావించిన ఆంధ్రలోకమున కెంతయు నుపయోగకరముగా నుండును.

సుప్రసిద్ధవిమర్శకులు సకలజనమనోరంజనాది
మనోహరప్రబంధసంధానచతురులు నగు
మ.రా.శ్రీ నడకుదుటి వీరరాజుపంతులుగారు, పిఠాపురము.

శ్రీయుత దాసరి లక్ష్మణకవివర్య సంకలితంబగు 'వర్ణనరత్నాకర' గ్రంథమును జాలవఱకుఁ బరీక్షించితిని. ఈయన దీనివిషయమునఁ గైకొనిన పరిశ్రమము మిగుల సంస్తవనీయము, ఆశ్చర్యదాయకము. అపారమైన యభిలాషముతోఁ గడుంగడు శ్రద్ధతో నిట్టిసత్కార్యమునకుఁ బూనిన యిక్కవికి నాంధ్రులందఱును మిక్కిలియు నప్పుపడి యుందురని చెప్పఁదగును. శర్కర, తైలము, పిష్టము—వీనిని వేఱుగ ననుభవించుటకంటె వాని నోపికమెయి నొకఖాద్యముగ నొనరించి యుపయోగించుటవలన నతిశయమైనరుచి యొదవునట్లు, యీయాగ్రం

ధ భాగముల నప్పుడప్పుడు చదువుటవలనఁ గలిగెడు నామోదముకంటె నందందలి రసవత్తరవర్ణనముల నెల్ల నేర్చికూర్చిన యీగ్రంథరాజము తన్నుఁజదువు భాషాభిలాషికి—భాషాభిలాషి కేయన నేల?—విద్యార్థికి కవికి, పండితునకు—అందఱకును గల్పతరువుంబోలె నతిశయానంద ముం గూర్చుననుట యతిశయోక్తి గానేరదు. ఈగ్రంథమునందలి వర్ణనములలోని పద్యములన్నియు, నాయాగ్రంథములలోనివర్ణనములలో మేలైనవియే యగుటం జేసి పాఠకులకు నిసుమంతయు విసువు జనింపనేరదు. ఏతద్వర్ణనసంగ్రహకార్యమునందు నీతఁడు చేసినవ్యవసాయము మఱి యేయితరశాస్త్రాభ్యసనమునం దుపయోగించియుండినను గొప్ప పండితుఁడను పదవిం గైకొనియుండును. కాని యప్పాండిత్యమును గడియించుటవలనఁ గలుగు నల్పకాలస్థాయియగు యశముకంటె నీ సంకలితగ్రంథమువలనఁ బొడము సమజ్ఞయే యాచంద్రార్కముగ నుండునని నిశ్చయముగఁ జెప్పవచ్చును.

ఈగ్రంథమువలన నాంధ్రలోకమున కింకొకగొప్ప మేలుగలదు. అది యేదియన, ఏకవియైన, దేనింగూర్చియైన, నేదియే నొకపద్దెమును రచియింపవలయునను తలంపుఁగొనుచో, నిందులేని క్రొత్తభావమునకై యాకవి యన్వేషించునట్లు చేయుచు, వినూత్నభావములుగలపద్యము లాయాకవులచే రచియింపఁబడునట్లు చేయుచు, నాంధ్రభాషాదేవిని నవనవాలంకారకలితను జేయున ట్టిగ్రంథ మొనర్పఁగలదని హృదయానందపూర్వకముగఁ జెప్పుచున్నాను.

శ్రీ గంపలగూడెము కుమారజమీందారుగారు

శ్రీరాజా కోటగిరి వేంకటకృష్ణారావుబహద్దరుగారు.

అధికశ్రమంజేసి శ్రీయుత దాసరి లక్ష్మణస్వామిగారు సమకూర్చుచున్న "వర్ణనరత్నాకరము" యొక్క ప్రాశస్త్యము వర్ణనాతీతము.

ఈయుత్కృష్టగ్రంథరాజ మాంధ్రభాషాయోషామణికి నూత్నవిభూషణము. విమర్శకుల కీగ్రంథము కడుంగడుం దోడ్పడఁగలదు. ఆంధ్రలోకము లక్ష్మణకవి కెంతయుఁ గృతజ్ఞత చూపింపవలసియున్నది.

శ్రీ పిఠాపురం హైస్కూలుపండితులు
బ్రహ్మశ్రీ పెండ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రిగారు.

శ్రీయుతులగు దాసరి లక్ష్మణస్వామిగారిచేఁ గూర్పఁబడిన "వర్ణనరత్నాకరము"ను స్థాలీపులాకన్యాయముగఁ జదివితిని. ఆంధ్ర మహాకవుల యుల్లికజిగిబిగువులు, ముద్దుపల్కులు, పదగుంభనములు, నొక్కచోఁ గూర్చిన పేరిపరిశ్రమమతిశ్లాఘనీయము. వర్ణనరత్నాకరముఁ జదివినచో వర్ణనవిషయమునఁ జనువరుల కన్యగ్రంథపఠనమనవసరమనియు వర్ణనరత్నాకరముఁ జదువనిచో నన్యగ్రంథపఠనపరిశ్రమము వ్యర్థపనియుఁ దలఁతును.

భవిష్యత్తున నీగ్రంథరాజ మాంధ్రవిశ్వవిద్యాలయపాఠ్యగ్రంథములలో నగ్రగణ్యముగుగాత మనియు లక్ష్మణస్వామిగారి కిట్టి యధికమగు పరిశోధనాశక్తి యలవడుఁగాకయనియు దేవదేవుని వేఁడుచున్నాను.

కల్పలతాధిపతులు సుప్రసిద్ధులు నగు మహారాజశ్రీ
ఆచంట వేంకటరాయసాంఖ్యాయనశర్మగారు, పార్వతీపురము.

వివిధరత్నములకు వివిధప్రదేశము లుత్పత్తిస్థానములు. అవి యన్నియు లభించుచోటు రత్నాకరము. కావ్యశరీరమునకు వర్ణనములు రత్నములు. ఆంధ్రసారస్వతమునఁగల ప్రబంధరాజము లనేకముల నుండి వివిధవర్ణనములను రత్నములను సంగ్రహించి వర్ణనరత్నాకరమున సులభసాధ్యములఁ గావించినగ్రంథకర్త యెంతయుఁ బ్రశంసనీయుఁడు. సంగ్రహించిన రత్నములన్నియు నమూల్యములగుటచేత నీవర్ణనరత్నాకరమునకు విలువ యింతయని చెప్ప నెవరితరము? కావలెనన్నంతే

నే రత్నాలంకారసుల నలవడఁజేయు నీవర్ణనరత్నాకరము హస్తగతమగు టవలన నాంధ్రలోకము ధన్యమగుచున్నది. గ్రంథసంపాదకులగు శ్రీయుతులు లక్ష్మణస్వామిగారి ఋణము నాంధ్రు లెన్నటికిని దీర్పఁజాలరు.

బ్రహ్మశ్రీ పేరి పేరయ్యశాస్త్రులుగారు,
సంస్కృతోపాధ్యాయులు, మల్లాది సత్యలింగం హైస్కూలు, కాకినాడ.

అనేకగ్రంథసముద్ధృతపద్యపూరితంబగు నీ 'వర్ణనరత్నాకర'మను గ్రంథము మాధుర్యాదిగుణములుగలిగి యనేక పుష్పసముద్ధృతమకరంద పూరితంబగు మధుకోశంబుంబోలె సర్వజనానందకమగుచున్నది.

ఆంధ్రగీర్వాణ విద్యాలయాధ్యక్షులగు మ.రా.శ్రీ తల్లాప్రగడ సూర్యనారాయణరావుగారు, గోదావరీతీరము, కొవ్వూరు.

శ్రీయుత దాసరి లక్ష్మణస్వామిగారిచే సమకూర్పఁబడిన వర్ణనరత్నాకరము గ్రంథమును అందలిపథకమును గాంచితిని. గ్రంథములు చదువుటయే కష్టము. చదివినవానిలో సమానస్కంధములగు భాగములను స్మరించుట మఱియొకకష్టము. వానినేర్చి కూర్చుట యింకను గష్టము. వినినన్నింటిని ఆంధ్రవాఙ్మయమునఁగల పూర్వగ్రంథము లన్నింటినో పరిశోధించి అందందుఁగల వర్ణనలను విడఁదీసి ప్రోవులు ప్రోవులుగా నొక్కచోటఁ గనుబఱచిన లక్ష్మణస్వామిగారి ప్రయత్నమెంతయు సంస్తవనీయము. మిగిలినవారిమాట యటుండ విమర్శకులకు నీ గ్రంథమువలనఁగలుగులాభ మపారము. వీరి మహోద్యమమునకు ఆంధ్రలోకము కృతజ్ఞులు. ఇంకను ఆంధ్రవాఙ్మయమున కిట్టిమహోపకారము సేయ లక్ష్మణస్వామిగారికి ఆయురారోగ్యములు కలుగుగాక.

శ్రీ పీఠికాపురసంస్థాన విద్వత్కవులు శతావధానులు
బ్రహ్మశ్రీ ఓలేటి వేంకటరామశాస్త్రులుగారు,
(రామకృష్ణకవులు)

క. నిర్ణిద్రదీక్షతో సం
పూర్ణముఁ గావించి లోకమునకిచ్చిన నీ
వర్ణనరత్నాకర మా
కర్ణించితిఁ బరమకౌతుకం బుప్పొంగన్.

గీ. చెప్పితిమి హేలగా నిట్లు సేయుమనుచు
నదియె గురుపదముగ హృదయమున నిల్పి
శ్రమమునకు నోర్చి వర్ణనక్రమములరసి
తుదకుఁ బూర్తిచేసితివి సంతోషమయ్యె.

గీ. ప్రస్తుతిం గన్నయాంధ్రప్రబంధజాల
మెల్ల శోధించి విసువొక యింతలేక
దానఁ గలవర్ణనమ్ములు తత్తదుచిత
ఫణితి నేర్చి కూర్చుట పయిపయినఁ గలదె?

గీ. ఆంధ్రకావ్యప్రపంచంబునందుఁ గల్గు
వర్ణనములెల్ల నరయంగవలయునన్న
నరయఁగావచ్చు నీదు రత్నాకరమునఁ
గరతల సమర్పితామలకంబుపగిది.

గీ. తెనుఁగుబాసను బెంపునొందింపఁజేయ
వలయు పనులెన్నొయున్నవి వానిలోన
నొకటి గావించి నీవు ధన్యుండవైతి
సూక్ష్మబుద్ధివి దాసరి లక్ష్మణకవి,

గ్రంథాదిపట్టిక.

గ్రంథములనామములు.	గ్రంథకర్తలనామములు.	శతాబ్ది
అంగశృంగారము	ముడుంబనరసింహాచార్యస్వామి	19
అచ్చ తెలుఁగు రామాయణము	కూచిమంచి తిమ్మకవి [ర్యులు	17
అచలాత్మజాపరిణయము	తిరుమలబుక్కపట్టణ వేంకటాచా	18
అనిరుద్ధచరిత్రము	కనుపర్తి అబ్బయామాత్యుఁడు	18
అధ్యాత్మరామాయణము	కాణాద పెద్దనసోమయాజి	17
అప్పకవీయము	కాకునూరి అప్పకవి	17
అభాగ్యోపాఖ్యానము	కందుకూరి వీరేశలింగకవి	20
అష్టమహిషీకల్యాణము	తాళ్లపాక తిరువేంగళనాథుఁడు	16
అహల్యాసంక్రందనీయము	సముఖ వేంకటకృష్ణప్పనాయఁ	18
ఆనందసుందరీచాతుర్యవిలాస	బసవరాజు నాగేంద్రకవి [డు	18
ఆముక్తమాల్యద [ము	కృష్ణదేవరాయలు	15
ఇందుమతీపరిణయము	కుమారధూర్జటి	16
ఇందుమతీపరిణయము	మతుకుమల్లి నృసింహకవి	19
ఉత్తరహరివంశము	నాచన సోమనాథుఁడు	14
ఉత్తరహరిశ్చంద్రోపాఖ్యానము	తక్కెళ్లపాటి లింగన	18
ఉత్తరరామాయణము	కంకంటి పాపరాజు	18
ఉద్భటారాధ్యచరిత్రము	తెనాలి రామకృష్ణకవి	16
ఉషాకల్యాణము	కైప మాయనకవి	18
ఒడయనంబివిలాసము	అజ్జరపు పేరయకవి	18
ఓఘవతీపరిణయము	అక్కినేపల్లి నృసింహకవి	18
కకుత్స్థవిజయము	మట్లి అనంతభూపాలుఁడు	16
కళావిలాసము	నన్నెచోడదేవకవి	12
కళాపూర్ణోదయము	పింగళి సూరన్న	16

కవికర్ణరసాయనము	సంకుసాల నృసింహకవి	16
కవిరాజమనోరంజనము	కనుపర్తి అబ్బయామాత్యుఁడు	18
కవిజనరంజనము	అడిదము సూరకవి	18
కవిచకోరచంద్రోదయము	అల్లమరాజు రామకృష్ణకవి	19
కవిజనచకోరచంద్రోదయము	నారపరాజు కాంతకవి	19
కార్తికమాహాత్మ్యము	కుందుర్తి వేంకటాచలకవి	18
కార్తికమాసమాహాత్మ్యము	మండపాక కామేశ్వరకవి	19
కాళహస్తిమాహాత్మ్యము	ధూర్జటికవి	16
కాళిందీపరిణయము	శొంఠి భద్రాద్రిరామకవి	19
కావ్యాలంకారచూడామణి	విన్నకోట పెద్దన	14
కాశీఖండము	శ్రీనాథకవి	14
కిరాతార్జునీయము	గోపాలునిసింగయ్య	18
కుచేలోపాఖ్యానము	గట్టుప్రభువు	18
కుబ్జాకృష్ణవిలాసము	అక్కినప్రెగడ హరిదాసు	18
కుమారనృసింహము	కొక్కొండ వేంకటరత్నశర్మ	19
కుమారసంభవము	నన్నెచోడ దేవకవి [కుఁడు	12
కువలయాశ్వచరిత్రము	సవరము చిననారాయణనాయ	16
కృష్ణకర్ణామృతము	వెల్లపూడి వెంగనామాత్యుఁడు	19
కృష్ణకళ్యాణము	అల్లమరాజు సుబ్రహ్మణ్యకవి	19
కృష్ణభూపాలీయము	చంద్రికవి	19
కృష్ణరాయవిజయము	కుమారధూర్జటి	16
కృష్ణజన్మఖండము	గోపీనాథ వేంకటకవి [ధాని	19
కృష్ణార్జునసంవాదము	వెలిచెరుకుల వేంకటరామప్రి	19
కృష్ణార్జునచరిత్రము	మంత్రిప్రెగడసూర్యప్రకాశకవి	19
కృష్ణామాహాత్మ్యము	తాతంభట్లగురుమూర్తిశాస్త్రి	19
కృష్ణాభ్యుదయము	మండపాక పార్వతీశ్వరకవి	19
కేయూరబాహుచరిత్రము	మంచనకవి	13

కాకోర్కకము	ఎఱ్ఱనకవి	16
కౌసల్యాపరిణయము	శ్రీపాద వేంకటాచలకవి	19
క్రీడాభిరామము	వల్లభరాయకవి	15
గణోదయము	చిలకమర్తి నారాయణకవి	19
గయోపాఖ్యానము	రామనామాత్యుఁడు	18
గాధేయోపాఖ్యానము	అనంతనార్యుఁడు	18
గంగాగౌరీవిలాసము	వీరనార్యుఁడు	17
ఘటికాచలమాహాత్మ్యము	తెనాలి రామకృష్ణకవి	16
చంద్రభానుచరిత్రము	తరిగొప్పుల మల్లనమంత్రి	16
చంద్రరేఖావిలాపము	కూచిమంచి జగ్గకవి	16
చంద్రదేవోపాఖ్యానము	ధూళిపాళ కృష్ణకవి	...
చంద్రాంగదచరిత్రము	పైడిమర్తి వేంకటపతి	17
చంద్రికాపరిణయము	సురభిమాధవరాయప్రభువు	18
చంపూరామాయణము	ఋగ్వేదకవి వేంకటాచలకవి	17
చమత్కారమంజరి	సింహాద్రి వెంకటాచార్యుఁడు	17
చమత్కారరత్నావళి	సత్యవోలు సోమసుందరకవి	20
చారుచర్య	మంత్రి యప్పన్న	13
చారుచంద్రోదయము	చెన్నమరాజు చెన్నమరాజు	16
చిత్రభారతము	చరిగొండ ధర్మన్న	16
చిత్రవతీపరిణయము	కుప్పిలి సీతారామకవి	...
చిత్రసీమ	శొంఠి భద్రాద్రిరామకవి	19
చెన్నపురీవిలాసము	మతుకుమల్లి నృసింహకవి	19
చెన్నబసవపురాణము	అత్తనూరి పాపయకవి	18
చౌడేశ్వరీవిలాసము	నన్నయభట్టు	11
జానకీరాఘవము	బేతపూడి కృష్ణయ్య	18
జాహ్నవీమాహాత్మ్యము	ఏనుఁగు లక్ష్మణకవి	18
జైమినిభారతము	పిల్లలమర్రి పినవీరభద్రకవి	14

తపతీసంవరణోపాఖ్యానము	అద్దంకి గంగాధరకవి	16
తారకబ్రహ్మరాజము	చింతగుంట రాఘామాధవకవి	16
తారాశశాంకవిజయము	శేషము వేంకటపతి	18
తాలాంకనందనీపరిణయము	మరింగంటి సింగరాచార్యులు	17
దశకుమారచరిత్రము	కేతనకవి	13
దశరథరాజనందనచరిత్రము	మరింగంటి సింగరాచార్యులు	17
దశావతారచరిత్రము	ధరణిదేవుల నాగయామాత్యు[డు	18
ద్వాత్రింశత్సాలభంజికాకథలు	కొవలె గోపరాజు	17
దిలీపచరిత్రము	కొటికలపూడి కృష్ణకవి	18
ద్రౌపదీపరిణయము	తిరుమలరాజ సూరపరాజకవి	18
ధనాభిరామము	నూతనకవి సూరన	17
ధరాత్మజాపరిణయము	కొత్తలంక మృత్యుంజయకవి	19
ధర్మఖండము	ఈమరుపల్లి భవానిశంకరుడు	18
ధర్మాంగదచరిత్రము	దాసరాజు	...
ధీరజనమనోవిరాజితము	తెనాలి రామలింగకవి	17
నయనోల్లాసము	దేవులపల్లి వేంకటకృష్ణకవి	19
నరసభూపాలీయము	మూర్తికవి	16
నరసభూపాలరాజీయము	సోమశేఖరకవి	19
నలచరిత్రము	సిరిప్రగడధర్మయామాత్యుడు	17
నలచరిత్రము (ద్విపద)	చక్రపురి రాఘవాచారి	17
నాగరఖండము	తురగా రాజకవి, అయ్యంకిబా[లసరస్వతి	16
నాగ్నజితీపరిణయము	వల్లూరి నరసింహకవి	18
నాచికేతోపాఖ్యానము	మిక్కిలి మల్లికార్జునుడు	17
నారసింహపురాణము	హరిభట్టు	17
నాసికేతూపాఖ్యానము	దుగ్గుపల్లి దుగ్గయ్య	15
నారాయణాచలమాహాత్మ్యము	అల్లమరాజు రంగధామకవి	18
నిరంకుశోపాఖ్యానము	కందుకూరి రుద్రకవి	16

నిర్వచనోత్తరరామాయణము	తిక్కన	13
నిర్వచనవిచిత్రరామాయణము	వేల్పూరి వేంకటకవి	19
నీతిసారము	ప్రతాపరుద్రకవి	12
నీతిశాస్త్రముక్తావళి	బద్దెనకవి	11
నీలకుంతలావిలాసము	తులగాన నీలకంఠకవి	...
నీలకుంతలీవిలాసము	మాప్రూరి పట్టియ్య	...
నీలాసుందరీపరిణయము	కూచిమంచి తిమ్మకవి	17
నృసింహపురాణము	ఎఱ్ఱాప్రెగడ	13
నృసింహవిలాసము	పైడిపాటి వేంకటనృసింహకవి	17
పంచతంత్రము	బైచరాజు వేంకటనాథుఁడు	15
పంచతంత్రము	దూబగుంట నారాయణకవి	15
పండితారాధ్యచరిత్రము	పాలకురికి సోమనాథుఁడు	15
పట్టాభిరామాయణము	ఘట్టు వేంకటరామకృష్ణకవి	18
పద్మపురాణము	మడికి సింగన్న	15
పద్మినీపరిణయము	ఉన్నవ యోగానందసూరి	...
పరమయోగివిలాసము	తిమ్మనృపాలుఁడు	16
పర్వతపురాణము	శేషనాథార్యుఁడు	18
పల్నాటివీరచరిత్రము	శ్రీనాథకవి	14
పాండురంగమాహాత్మ్యము	తెనాలి రామకృష్ణకవి	16
పాంచాలీపరిణయము	కాకమాని మూర్తికవి	17
పారిజాతాపహరణము	నంది తిమ్మన్న	15
పార్వతీపరిణయము	కోటి రఘునాథతొండమాన్	18
ప్రద్యుమ్నచరిత్రము [విలాసము	పొన్నాడ పెద్దిరాజు	...
ప్రబంధరాజవేంకటేశ్వరవిజయము	గణపవరపు వేంకటకవి	17
ప్రబంధరాజశిరోభూషణప్రకృష్టబలరామచరిత్రము	గుడారు వేంకటదాసకవి	18
ప్రబోధచంద్రోదయము	నందిమల్లయ్య, ఘంటసింగన్న	15

ప్రభావతీప్రద్యుమ్నము	పింగళి సూరన్న	16
ప్రభులింగలీల	పిడుపర్తి బసవప్ప	...
ప్రభులింగలీల (ద్విపద)	పిడుపర్తి సోమనాథుఁడు	16
బలరామక్షేత్రమాహాత్మ్యము	మండపాక కామేశ్వరశర్మ	19
బసవపురాణము (ద్విపద)	పాలకురికి సోమనాథుఁడు	12
బసవపురాణము	పిడుపర్తి సోమనాథుఁడు	16
బహుళాశ్వచరిత్రము	దామెరల వేంగళభూపాలుఁడు	16
బిల్వేశ్వరీయము	కొక్కొండ వేంకటరత్నశర్మ	19
బిల్హణీయము	చిత్రకవి సింగరార్యుఁడు	18
బృందావనవిహారము	దామరాజు లక్ష్మీనారాయణ	19
బ్రహ్మోత్తరఖండము	శ్రీధరమల్లె వేంకటరామకవి	19
భద్రాపరిణయము	అల్లమరాజు సుబ్రహ్మణ్యకవి	19
భరతాభ్యుదయము	మాడభూషి వేంకటాచార్యుఁడు	19
భర్తృహరిసుభాషితము	ఏలకూచి బాలసరస్వతి	16
భర్తృహరిసుభాషితము	పుష్పగిరి తిమ్మన్న	18
భర్తృహరిసుభాషితము	ఏనుఁగు లక్ష్మణకవి	18
భల్లాణచరిత్రము	పోచిరాజు వీరన్న	18
భాగవతము	బమ్మెర పోతనామాత్యుఁడు	14
భానుమతీపరిణయము	రెంటూరి రంగరాజు	16
భారతము	నన్నయభట్టాదులు	11
భారతము	అథర్వణాచార్యులు	13
భార్గవపురాణము	కాంతూరి వేంకటదాసకవి	18
భీమేశ్వరపురాణము	శ్రీనాథకవి	14
భోజరాజీయము	అనంతామాత్యుఁడు	15
భోజసుతాపరిణయము	కోటీశ్వరకవి	18
మత్స్యపురాణము	హరిభట్టు	17
మదననాయకవిలాసము	చదువుల సోమలింగయ్య	18
మనుచరిత్రము	అల్లసాని పెద్దన	16

మల్హణచరిత్ర	ఎడపాటి ఎఱ్ఱనకవి	...
మహాలక్ష్మీపరిణయము	వద్దిపర్తి కోనంరాజు	...
ముగ్ధాశృంగారము	ముడుంబనరసింహాచార్యస్వామి	19
మహేంద్రవిజయము	దేవులపల్లి సుబ్బరాయకవి	19
మార్కండేయపురాణము	మారన	13
మిత్రవిందాపరిణయము	కుందుర్తి వేంకటాచలకవి	17
మిత్రవిందాపరిణయము	రావు జనార్దనరంగారావుగారు	19
ముకుందవిలాసము	కాణాద పెద్దనసోమయాజి	17
మూర్తిత్రయోపాఖ్యానము	దంతులూరి బాపరాజు	18
మైరావణచరిత్రము	మాడయకవి	19
యతిరాజవిజయము	దేవులపల్లి సుబ్బరాయకవి	19
యయాతిచరిత్రము	పొన్నికంటి తెలగనార్యుడు	16
యాజ్ఞవల్క్యచరిత్రము	గట్టుప్రభువు	18
యాదవరాఘవపాండవీయము	నెల్లూరి వీరరాఘవకవి	18
యామినీపూర్ణతిలకావిలాసము	చెళ్లపిళ్ల నరసకవి	18
రంగరాయచరిత్రము	దిట్టకవి నారాయణకవి	18
రంగనాథరామాయణము (ద్వి)	రంగనాథుడు	13
రంగనాథరామాయణము ,,	కాచభూపతి, విఠ్ఠలరాజు	13
రంభానలకూబరవిలాసము	బండి వెంకటస్వామినాయనికవి	19
రఘురామచరిత్రము	కృష్ణగిరి కృష్ణకవి	19
రసికజనమనోభిరామము	కూచిమంచి తిమ్మకవి	17
రసికజనమనోరంజనము	కందుకూరి వీరేశలింగకవి	20
రాఘవపాండవీయము	పింగళి సూరన్న	16
రాఘవపాండవయాదవీయము	అయ్యగారి వీరభద్రకవి	19
రాజశేఖరచరిత్రము	మాదయగారి మల్లన	16
రాజవాహనవిజయము	కాకమాని మూర్తికవి	17
రాజశేఖరవిలాసము	కూచిమంచి తిమ్మకవి	17
రాధామాధవసంవాదము	వెలిదండ్ల వేంకటపతి	18

రాధాకృష్ణసంవాదము	మండపాక పార్వతీశ్వరకవి	19
రాధామాధవవిలాసము	సత్యవోలు సోమసుందరకవి	20
రాధికాసాంత్వనము	ముద్దుపళని	18
రామచంద్రోపాఖ్యానము	వారణాసి వేంకటకవి	19
రామచంద్రోపాఖ్యానము	మిక్కిలి మల్లికార్జునుఁడు	19
రామవిలాసము	ఏనుఁగు లక్ష్మణకవి	18
రామరాయవిలాసము	దేవులపల్లి సుబ్బరాయకవి	19
రామాయణము	భాస్కరాదులు	14
రామాయణము	మొల్ల	16
రామాయణము	గోపీనాథ వేంకటకవి	19
రామాభ్యుదయము	అయ్యలరాజు రామభద్రకవి	16
రామేశ్వరమాహాత్మ్యము	ఏనుఁగు లక్ష్మణకవి	18
రావువంశముక్తావళి	దేవులపల్లి వేంకటకృష్ణకవి	19
రుక్మాంగదచరిత్రము	ప్రౌఢకవి మల్లనార్యుఁడు [డు	14
రుక్మిణీకళ్యాణము	జన్నాడ వేంకటరంగాచార్యుఁ	19
రుక్మిణీపరిణయము	కూచిమంచి తిమ్మకవి	17
రుక్మిణీపరిణయము	సత్యవోలు భగవత్కవి [రులు	18
రెట్టమతశాస్త్రము	అయ్యలరాజు, అయ్యలభాస్కర	18
లంకావిజయము	పిండిప్రోలు లక్ష్మణకవి	18
లక్షణాపరిణయము	కుప్పిలి సీతారామకవి	...
లక్ష్మీవిలాసము	రాయసము వేంకటపతి	16
లక్ష్మీనారాయణపరిణయము	శివపల్లి సర్వోత్తమకవి	18
వరాహపురాణము	నందిమల్లయ్య, ఘంటసింగన్న	15
వరాహపురాణము	హరిభట్టు	17
వల్లీపల్లవోల్లాసము	మాడభూషి నృసింహాచార్యులు	19
వసుచరిత్రము	రామరాజభూషణుఁడు	16
వాల్మీకిచరిత్రము	రఘునాథభూపాలుఁడు	17
వాసవదత్తాపరిణయము	వక్కలంక వీరభద్రకవి	18

వాసవదత్తాపరిణయము	ఎట్టిమిల్లి లక్ష్మీనారాయణ	19
విక్రమసేనము	చిమ్మపూడి యమరేశ్వరుఁడు	13
విక్రమార్కచరిత్రము	జక్కనకవి	14
విజయసేనము	తిక్కనసోమయాజి (?)	13
విజయవిలాసము	చేమకూర వేంకటకవి	17
విజయనందనవిలాసము	మంగళగిరి ఆనందకవి	18
విజ్ఞానేశ్వరము	కేతన	13
విజ్ఞానప్రదీపిక	చెన్న వీరయ	19
విప్రనారాయణచరిత్రము	చదలువాడమల్లయకవి	16
విశ్వకర్మపురాణము	వీపూరి వేంకటాచార్యుఁడు	...
విశ్వగుణాదర్శము	తిరుమలబుక్కపట్టనచినతాతా	19
విష్ణుపురాణము	వెన్నెలకంటిసూరన్న [చార్యుడు	15
విష్ణుమాయావిలాసము	రోసనూరి వేంకటపతి	17
వీథినాటకము	శ్రీనాథకవి	14
వీరభద్రవిజయము	బమ్మెరపోతనామాత్యుఁడు	14
వేంకటాచలమాహాత్మ్యము	దామెర చినవేంకటరాయకవి	18
వేంకటాచలమాహాత్మ్యము	తరిగొండ వెంకమాంబ	18
వేంకటేశ్వరవిలాసము	చెళ్లపిళ్ల నరసకవి	19
వేదాంతరసాయనము	మంళగిరి ఆనందకవి	18
వైజయంతీవిలాసము	సారంగు తమ్మయ్య	16
వైశ్యపురాణము	శ్రీగురు భాస్కరాచార్యులు	18
శంకరవిజయము	ఆలూరి కుప్పనకవి	19
శాంతనువిలాసము	అల్లమరాజు రామకృష్ణకవి.	19
శంతనూపాఖ్యానము	శొంఠిభద్రాద్రిరామశాస్త్రి	19
శకుంతలాపరిణయము	పిల్లలమఱ్ఱి పినవీరభద్రకవి	14
శకుంతలాపరిణయము	రేవణూరి వేంకటార్యుఁడు	18
శకుంతలాపరిణయము	కృష్ణకవి	18
శకుంతలాపరిణయము	పెద్దాడ నాగయామాత్యుఁడు	18

శకుంతలాపరిణయము	పక్కి వేంకటనరసయ్య
శతకంఠరామాయణము	లింగకవి, గంగకవి
శశిరేఖాపరిణయము	అప్పప్పకవి
శివజ్ఞానదీపిక	పెదపాటి సోమనకవి
శివరాత్రిమాహాత్మ్యము	శ్రీనాథకవి
శివరాత్రిమాహాత్మ్యము	లోకేరావు సోమనాథార్యుఁడు
శివయోగసారము	అనియూది గణపతిదేవుఁడు
శివలీలావిలాసము	కూచిమంచి తిమ్మకవి
శిశుపాలవధ	గోపీనాథ వేంకటకవి
శుకసప్తతి	పాలవేకరి కదరీపతినాయకుఁడు
శుద్ధాంధ్రోత్తరరామాయణము	కందుకూరి వీరేశలింగకవి
శుద్ధాంధ్రభారతసంగ్రహము	కందుకూరి వీరేశలింగకవి
శుద్ధాంధ్రనిరోష్ఠ్యనిర్వ॥ నైష॥	కందుకూరి వీరేశలింగకవి
శుద్ధాంధ్రనిరోష్ఠ్యనిర్వచనకుశ	మచ్చ వేంకటకవి
శృంగారనైషధము [చరిత్రము	శ్రీనాథకవి
శృంగారరసమంజరి	గుడిపాటి కోదండకవి
శృంగారరసాలవాలము	వెణుతుర్ల వడ్డికవి
శేషధర్మము	వెణుతురుపల్లి విశ్వనాథకవి
శేషధర్మములు	అల్లమరాజు సుబ్రహ్మణ్యకవి
శ్రీరంగమాహాత్మ్యము	భైరవకవి
శ్రీరంగమాహాత్మ్యము	కట్టావరద రాజేంద్రకవి
శ్రీరంగమాహాత్మ్యము	నల్లాన నృసింహాచార్యుఁడు
శ్రీరామస్తవరాజము	ముమ్మిడి మల్లనామార్యుఁడు
షట్చక్రవర్తిచరిత్రము	మల్లారెడ్డి
సంవరణచరిత్రము	తెనాలి రామకృష్ణకవి
సకలకథాసారసంగ్రహము	అయ్యలరాజు రామభద్రుఁడు
సత్యభామాపరిణయము	జటుమట్టి నరసింహకవి
సత్యభామాసాంత్వనము	కామేశ్వరకవి

సమీరకుమారవిజయము	పుష్పగిరితిమ్మన్న	18
సర్వపురమాహాత్మ్యము	కూచిమంచితిమ్మకవి	17
సర్వకామదాపరిణయము	శిష్టుకృష్ణమూర్తి	18
సానందోపాఖ్యానము	బాంధవకోటిశివరామకవి	16
సారంగధరచరిత్రము	చేమకూరవేంకటకవి	17
సారంగధరచరిత్రము (ద్విపద)	కూచిమంచితిమ్మకవి	17
సారంగధరచరిత్రము (ద్విపద)	బాణాలశంభుదాసు	18
సావిత్రీపరిణయము	దంతుర్తి దత్తాత్రేయకవి	19
సింహాచలమాహాత్మ్యము	కూచిమంచితిమ్మకవి	17
సీతారామాంజనేయసంవాద[ము	పరశురామపంతులగురుమూర్తి	18
సీమంతినీకళ్యాణము	పెనుమళ్లసోమకవి	17
సుదక్షిణాపరిణయము	తెనాలి అన్నయకవి	16
సునందాపరిణయము	చింతకుంట కోదండరామకవి	18
సుబ్రహ్మణ్యవిజయము	త్యాగరాజమొదలి	19
సుభద్రాపరిణయము	కూచిమంచిజగ్గకవి	17
సుమనోమనోభిరంజనము	ఓగిరాల జగన్నాథకవి	19
సురాభాండేశ్వరము	గట్టుప్రభువు	18
సూర్యతనయాపరిణయము	తక్కెళ్ళపాటి లింగన	18
సోమదేవరాజీయము	కూచిమంచిజగ్గకవి	17
సౌగంధికప్రసూనసంగ్రహము	అప్పప్పకవి	19
హంసవింశతి	అయ్యలరాజు నారాయణామా(త్యుడు	18
హరవిలాసము	శ్రీనాథకవి	14
హరివంశము	ఎఱ్ఱాప్రెగడ	13
హరిశ్చంద్రోపాఖ్యానము	శంకరకవి	16
హరిశ్చంద్రోపాఖ్యానము (ద్వి)	గౌరన	15
హరిశ్చంద్రనలోపాఖ్యానము	రామరాజభూషణుడు	16

వర్ణనానుక్రమణిక.

	పుట.
అంగదుఁడు	65
అంగారకలోకము	117
అగస్త్యాశ్రమము	211
అగస్త్యస్తుతి	11
అగస్త్యుఁడు	83
అగ్గిపుల్ల-మంత్రిపరోపకారి	577
అగ్నిదేవుఁడు	47
అగ్నిస్తుతి	8
అతిథిసత్కారము	382
అదితియొనరించినసూర్యస్తుతి	6
అద్వైతమతము	454
అధ్యాపకవర్ణనము	503
అనాగతమన్వంతరములు	223
అనావృష్టి-అన్నదానము	242, 334
అన్యాపదేశము	548
అపేయంబులు, నభోజ్యంబులు	413
అప్రతిష్ఠనరకము	121
అప్సరసలు	95
అబ్రహాము	65
అభయదానమహిమ	341
అమితభోజనము	321
అమృతము	329
అయోధ్య	176
అరిషడ్వర్గములు	294
అర్ఘ్యప్రదానము	358
అర్జునుఁడు	56
అర్ధనారీశ్వరుఁడు	30
అర్భకాసనము	433
అర్థార్థులు	496
అలకాపురము	169
అల్లమప్రభువు	65
అల్లమప్రభువిటవేషము	66
అవధూత	422
అశ్వమేధము	389
అశ్వమేధపర్వము	307
అశ్వలక్షణాదులు	463
అష్టదళపద్మబంధము	506
అష్టదిక్పతులు, వారిపురములు	45
అష్టమీవ్రతము	372
అష్టవిధవివాహములు	257
అష్టశక్తులు	45
అష్టాదశపురాణములు	302
అష్టాక్షరీమంత్రము	362
అసత్యము	229

	పుట.
అసిపత్రవననరకము	121
అహల్య	98
అహల్యాదూతికలు	533
అహల్యాసంక్రందనులు	534
అహింసాస్వరూపము	448
అహోబలశైలము	207
అక్షౌహిణీసంఖ్య	215
ఆంగ్లేయులు	599
ఆంజనేయస్వరూపము	70
ఆంధ్రకవిస్తుతి	15
ఆఁకలి	320
ఆకాశగంగ	195
ఆగిరిపల్లి	162
ఆచార్యసేవ	384
ఆచారపద్ధతి	415
ఆత్మబుద్ధి	454
ఆత్మశక్తి	454
ఆదివారవ్రతము	368
ఆదిశేషుఁడు	76
ఆధ్యాత్మికాదులు	447
ఆఁబోతు, ఆవుదూడ	319,318
ఆయుర్వృద్ధిక్షయకారణములు	242
ఆరణ్యపర్వము	306
ఆరామప్రతిష్ఠ	343
ఆర్షవివాహము	258
ఆలింగనములు	281

	పుట.
ఆశ	453
ఆశౌచము, తచ్ఛుద్ధి	417
ఆశ్రమధర్మములు	398
ఆశ్రమవాసపర్వము	307
ఆశ్వయుజశుద్ధనవమి	376
ఆశ్వాసపూర్ణనియతశైలబంధచిత్రకందము	507
ఇంద్రసభ	153
ఇంద్రుఁడు	45
ఇంద్రోత్సవఫలము	379
ఇహపరలోకతారతమ్యము	115
ఈడిగగృహము	315
ఈడిగవాఁడు	315
ఈడిగస్త్రీ	315
ఈశానలోకము	119
ఈశానుఁడు	48
ఈశ్వరవర్ణనము	26
ఈశ్వరసభ	151
ఈశ్వరుఁడు హాలాహలము మ్రింగుట	487
ఉచ్చైశ్శ్రవము	327
ఉచ్ఛిష్టము	412
ఉజ్జయిని	169
ఉజ్ఝాయికుంభకము	435
ఉత్తరాయణదక్షిణాయనములు	489

	పుట
ఉత్తానకూర్మాసనము	431
ఉద్వాహము	410
ఉద్యోగపర్వము	306
ఉద్యోగి	300
ఉపనయనపద్ధతి	398
ఉపవాసములు	382
ఉపహారాదులు	386
ఉలుమువిషయము	461
ఉలూఖలబంధనము	475
ఊర్ధ్వపుండ్రధారణము	439
ఊర్వశి	97
ఊర్వశీపురూరవులు	531
ఋణము, ఋణపత్రిము	322
ఋతుమతి	279
ఋషిశుశ్రూష	384
ఋషిశ్రేష్ఠులు	78
ఋష్యమూకము	210
ఎడ్వర్డుపట్టాభిషేకము	600
ఎలుక, ఎలుకచెప్పుట 455,	497
ఏకాదశీవ్రతము	369
ఏకప్రాసనీసములు	512
ఏకాక్షరకందము	507
ఏకాక్షరనామకందము	507
ఏత్వములకందము	509
ఏలూరు	161
ఏసుక్రీస్తుస్తుతి	539

	పుట.
ఐరావతము	325
ఓంకారేశ్వరమాహాత్మ్యము	183
ఔరసాదిపుత్రభేదాదులు	263
కంచి	166
కంసుఁడు	63
కణ్వుఁడు	84
కన్యాదానము	338
కపాలాసనము	432
కపిలగోలక్షణాదులు	366
కబంధుఁడు	77
కర్ణపర్వము	306
కర్మము	445
కర్కోటకుఁడు	75
కలహంసతీర్థాదిమాహాత్మ్యము	183
కలియుగము	216
కలిరాజు	74
కలిరాజభటులు	75
కలిమిలేములు	399
కల్పవృక్షము	324
కళలు	276
కవిత్రయస్తుతి	16
కవిత్వప్రశంస	498
కాకి, కాకినాడ 319,	158
కాకినాడదీపస్తంభము (లైట్ హౌస్)	318
కామదహనాసనము	433

	పుట.		పుట.
కామధేనువు	325	కుబేరుఁడు	68
కామము	294	కులాచారధర్మము	405
కాముఁడు	72	కుశలవులు	59
కాయసిద్ధి	444	కూర్మాసనము	431
కార్తవీర్యార్జునుఁడు	51	కృతత్రేతాద్వాపరయుగములు	221
కార్తికమాసవ్రతము	376	కృతయుగము	222
కాలపరిమాణము	213	కృష్ణబలరాముల బాల్యక్రీడలు	471
కాలము	213	కృష్ణలీలలు	471
కాళహస్తి	167	కృష్ణసభ	153
కాళింది	103	కృష్ణుఁడు	42
కాళీయమర్దనము	477	కృష్ణుఁడు—గోపికలు	482
కావ్యాభిలాష	1	కృష్ణుఁడు చల్దులారగించుట	474
కావేరి	191	కేదారగౌరీవ్రతము	377
కాశికిదక్షారామకుఁగల సామ్యము	185	కేదారలింగేశతీర్థము	184
కాశీతీర్థమహిమ	180	కైకాదశరథులు	533
కాశీపురము	171	కైలాసము	113
కాశీవిశ్వేశ్వరస్తుతి	3	కోటిలింగేశ్వరస్తుతి	5
కుంభకర్ణుఁడు	61	కోరుకొండ	208
కుంభఘోణము	168	కోలాటము	320
కుక్కుటేశ్వరస్తుతి	4	కౌమోదకి	328
కాగితపుబుట్ట-దుర్మార్గగామి	577	కౌస్తుభమణి	327
కుక్కుటాసనము	432	క్రోధము	294
కుచేలుఁడు	48	క్రోధుఁడు	72
కుబ్జ	101	ఖడ్గబంధము	505
కుబేరసభ	156	ఖాండవదహనము	4[illegible]5
		ఖేచరీముద్ర	484

	పుట.
గంగాప్రభావము	197
గజేంద్రమోక్షము	541
గయ	175
గయుఁడు	59
గరగదానము	339
గరుడస్తంభప్రతిష్ఠ	346
గర్భాధానపద్ధతి	283
గర్భోత్పత్తిక్రమము	287
గాంధర్వవివాహము	258
గాయత్రి	359
గాయత్రీస్వరూపము	359
గాలిపడగ—ధనగర్వము గలవాఁడు	577
గిరులు	200
గుడ్డికొంగ—కుకవి	577
గురువారము	381
గుళ్లకందము	509
గృహదానము	339
గృహస్థాశ్రమము	399
గేహాదినిర్మాణము	345
గోదానము	336
గోదావరి	191
గోప్రభావము	366
గోపికావస్త్రాపహరణము	480
గోముఖాసనము	432
గోమూత్రికాబంధము	506

	పుట.
గోలోకము	367
గోవర్ధనోద్ధారణము	479
గోశకునలక్షణములు	459
గౌతముఁడు	84
గ్రహాచారము	451
గ్రహణము	403
గ్రహములు	458
ఘటికాచలము	206
చందనచర్చాపద్ధతి	253
చంద్రనుతి	100
చంద్రలోకము	116
చంద్రుఁడు	308
చక్రము	327
చక్రములు	438
చతుష్షష్టికళలు	277
చమత్కారచాటుపద్యములు	561
చలి	321
చాతుర్వర్ణ్యధర్మములు	403
చాపబంధము	505
చింత	410
చిత్రకూటము	209
చిత్రబంధవిచిత్రకందము	506
చిత్రాంగి	105
చుంబనములు	281
చెంచులక్ష్మీనృసింహామూర్తులు	524

పుట.
చెప్పులజోడు—స్నేహముగాను పరోపకారి 577
చైత్రమాసవ్రతము 374
చోళదేశవర్ణనము 490
చోరసంగ్రహణీయవస్తువులు 316
ఛత్రిబంధము 505
జగన్నాథము 164
జగన్నాథుఁడు 37
జడభరతుఁడు 59
జనకచక్రవర్తి 52
జపము 442
జమదగ్ని 84
జయంతివ్రతము జాంబవతి 378,103
జార్జిచక్రవర్తి 600
జాతకర్మాదులు 397
జోర్డానది 193
జోలలు 521
జ్యేష్ఠమాసవ్రతము 374
జ్యేష్ఠాదేవి 93
జ్యోతిషవర్ణనము 492
టిట్టిభాసనము 433
టెలిగ్రాంతీగె-దేశవార్తలు తెలుపువాఁడు 577
తటాకనిర్మాణము 344
తపము 442
తప్తకుంభనరకము 122

పుట.
తమోనరకము 121
తలకట్లకందము 509
తలవరులు 316
తలిదండ్రులు 301
తక్షకస్తుతి 13
తక్షకుఁడు 76
తాటక-తార్క్ష్యకవర్ణన 106, 502
తారకమంత్రము 363
తారకయోగము 429
తారకాసురుఁడు 62
తిక్కనస్తుతి 17
తిరుమలయాత్ర 186
తిలదానము 339
తిలోత్తమ 98
తీర్థసేవ 185
తీర్థయాత్రాదిగర్హణము 189
తురగజాతిపురుషలక్షణము 276
తులసీమాహాత్మ్యము 441
తృప్తి-తృష్ణ 302, 296
తెలుఁగుభాష 498
తోఁకబుట్ట—లంచముగాను కూటసాక్షి 577
త్రివిష్టపేశ్వరమాహాత్మ్యము 183
త్రేతాయుగము 222
దండకావనము 212
దంతధావనపద్ధతి 251

	పుట		పుట
దంతక్షతములు	280	దేవదేవిదాసరిసానివేషము	104
దత్తాత్రేయస్తుతి	9	దేవపితృసమారాధనము	385
దమము	412	దేవాలయప్రతిష్ఠ	342
దమయంతి	100	దైవపౌరుషంబుల తెఱఁగు	450
దర్భ	442	దైవవివాహము	257
దశమీవ్రతము	373	దొంగసన్న్యాసి	425
దశరథుఁడు	53	దొంగసాక్షి	323
దశావస్థలు	406	ద్రోణపర్వము	306
దక్షారామము	158	ద్రోణుఁడు	58
దానపద్ధతి	332	ద్రౌపదీవస్త్రాపహరణము	482
దానపాత్రులు	333	ద్వ్యక్షరికందము	508
దారిద్ర్యము	239	ద్వారకాపురము	381
దాహము	321	ద్వాదశీవ్రతము	371
దుర్జనపద్ధతి	229	ద్వాదశీస్నానము	381
దుర్జనసజ్జనతారతమ్యము	235	ధననిరసనము	237
దుర్జనసజ్జనమైత్రి	232	ధనప్రాముఖ్యము	235
దుర్యోధనుఁడు	56	ధనురాసనము	482
దుర్వ్యసనములు	296	ధనుష్కోటి, సేతువు	198
దుష్టస్త్రీ	278	ధన్వంతరి	69
దుష్యంతుఁడు	53	ధర్మము	338
దుశ్శకునములు	247	ధర్మరాజు	55
దూర్వాసుఁడు	82	ధారణాయోగము	429
ద్యూతనిరసనము	298	ధూపదీపనైవేద్యాదులు	385
దేవతాలక్షణములు	310	ధ్రువపదవర్ణనము	119
దేవదానవపము	212	ధైర్యము	411
దేవదేవీమధురవాణులు	103	ధౌతికర్మము	445

	పుట.
ధ్యానము	444
ధ్యానయోగము	429
నందకము 328 నక్షత్రములు	280
నదీస్తుతి 13 నన్నయభట్టస్తుతి	16
నరకాసురుడు	63
నరకచతుర్దశి	375
నరకభేదములు	120
నరకలోకవర్ణనము 122 నర్మద	192
నలుడు 50 నవగ్రహస్తుతి	301
నవమీవ్రతము	373
నవరత్నములు 329 నస్యము	574
నక్షత్రదానమహిమాతిశయ [ము	340
నక్షత్రరాసులు	216
నాగాస్త్రము 331 నాడులు	436
నారదుడు	87
నారాయణకవచము	549
నికృంతననరకము	121
నిత్యసంతోషము 301, నిద్ర	321
నిద్రబొందజాలనిమనుజులు	331
నియమము 455 నియోగులు	573
నిర్గుణము 445 నిరృతిలోకము	118
నివ్వాభులు	522
నిక్షేపమహత్త్వము	345
నూజవీడు	161
నేత్రరోగము—తచ్చికిత్స	494
నైమిశము 210 నైరృతి	48
నౌబత్తు	319

	పుట.
పంక్తిదూషకులు	413
పంచభూతములు	448
పంచముద్రలు	434
పంచాక్షరీమంత్రము	361
పంపాసరోవరము 195 పగ	410
పతివ్రతామాహాత్మ్యము	293
పద్మనాయకకులము	308
పద్మనాయకులు	309
పద్మాసనము	430
పరవశత్వలక్షణము	278
పరశురాముడు	38
పరస్త్రీగమనము	289
పరాన్నభుక్తదోషము	413
పర్ణశాల	317
పర్వసంగ్రహము	306
పర్వతునియోగివేషము	71
పరోపకారము 452 పలివెల	163
పశ్చిమస్థానము	433
పక్షిశకునలక్షణములు	459
పాంచజన్యము	327
పాంచరాత్రమతము	379
పాండవులు	54
పాండవులకార్యసాధకత్వము	323
పాండవులమారువేషములు	54
పాతాళగంగ 196 పాతాళము	119
పాత్రాదిశుద్ధి	414
పాత్రాపాత్రనిర్ణయము	342

	పుట		పుట
పాపకార్యములు	132	పైశాచవివాహము	259
పాపాత్ములు	139	పొగాకు	573
పారిజాతము 328 పార్వతి	93	ప్రశ్న, 409 ప్రణవము	434
పాశుపతాస్త్రము	331	ప్రతాపవాక్యములు	406
పాషండులు 435 పితృకర్మ	392	ప్రత్యాహారము 436 ప్రయాగ	176
పితృభక్తి 392 పీఠికాపురము	156	ప్రహ్లాదచరిత్ర 538 ప్రహ్లాదుడు	66
పుణ్యకార్యములు	130	ప్రాజాపత్యాసురపివాహములు	258
పుణ్యనదులు	190	ప్రాణాయామము	436
పుణ్యలోకము	129	ప్రాతస్స్నానాదులు	254
పుణ్యలోకభోగములు	130	ప్రాయశ్చిత్తపద్ధతి	418
పుణ్యక్షేత్రములు	179	ఫాల్గునమాసవ్రతము	376
పుణ్యాత్ములు	134	బంధకవిత్వము	504
పుత్త్రగర్హణము	314	బంధనామములు	282
పుత్త్రుడు	313	బదరీవనము 212 బలరాముడు	41
పురాణపఠనము	302	బలిచక్రవర్తి	51
పురాణలక్షణములు	302	బహుపత్నీకుడు	283
పురాణశ్రవణము	302	బాహ్యాభ్యంతరతీర్థములు	189
పురుషవశ్యౌషధములు	279	బిల్వపంచమీవ్రతము	373
పురుషులబూటకపుశపథములు	282	బిల్హణకవి 68, 527 బుధలోకము	117
పురుకుత్సుడు	50	బృహస్పతిలోకము	117
పురూరవుడు	50	బొట్టు-ముఖచిహ్నము	439
పుష్పధారణపద్ధతి	252	బొబ్బిలి 162 బ్రహ్మచారి	422
పుష్పమాలికాబంధము	506	బ్రహ్మఘాతుకులు	316
పుష్పగుచ్ఛబంధము	506	బ్రహ్మప్రతిష్ఠ	343
పుష్పబంధము 507 పూతన	106	బ్రహ్మయజ్ఞము	360
పూర్వతానము	433	బ్రహ్మచర్యాశ్రమము	398
పెనుగొండ	208	బ్రహ్మరాక్షసాశ్రమము	317

పుట

బ్రహ్మ 17 బ్రహ్మవిజ్ఞానములు 424
బ్రహ్మవిష్ణుమహేశ్వరలోకములు 116
బ్రహ్మవిష్ణుమహేశ్వరస్తుతి 2
బ్రహ్మహత్యాస్వరూపము 317
బ్రహ్మసభ 149
బ్రాహ్మవివాహము 257
బ్రాహ్మణధర్మము 403
బ్రాహ్మణప్రభావము 364
బ్రాహ్మణేతరసంకరదోషము 365
బ్రాహ్మణపూజాఫలము 365
బ్రాహ్మణవిత్తాపహరణము 365
భద్ర 102 భరతుడు 58
భాగవతులు 347
భాద్రపదశుక్లచతుర్థి 375
భారతమాహాత్మ్యము 303
భార్యలేనిబ్రతుకు 292
భార్యాభర్తలధర్మములు 291
భార్యావియోగము 293
భీమరథి 193 భీమేశ్వరస్తుతి 5
భీమేశ్వరుడు 37
భీష్ముడు 57 భువనములు 115
భూగోళము 468 భూచరీముద్ర 434
భూదానము 337 భూలోకము 469
భూషణధారణపద్ధతి 252
భైరవుడు 36 భోజరాజు 52
భోజననియమములు 255

పుట.

భ్రమరగీతలు 548
మాచు 322 మంత్రములు 361
మంత్రయోగము 430
మంత్రిలక్షణములు 310, 560
మందరగిరి 203, 460
మందోదరి 106 మంథర 107
మణికర్ణిక 160 మదము 29[illegible]
మధురాపురము 10[illegible]
మనసాళమహాముని [illegible]
మనస్సు 438 మనుజపశుత్వ 2[illegible]
మనోవాక్కాయకర్మలు 46[illegible]
మన్మథస్తుతి 301 మయసభ 15[illegible]
మరణచిహ్నములు 45[illegible]
మహారౌరవవర్ణనము 1[illegible]
మహిషాసురుడు 64
మహేంద్రస్తుతి 9
మహాపాతకములు 24[illegible]
మాంసభక్షణము 44[illegible]
మాఘస్నానము 3[illegible]
మాణిక్యము గుణవంతుడు 5[illegible]7
మాతృభక్తి 392 మాత్సర్యము [illegible]
మాయాప్రభావము 4[illegible]
మాధవుడు [illegible]
మార్కండేయులు [illegible]7
మిత్రవింద 102 మిత్రవిరహము [illegible]
మీమాంసకవర్ణనము [illegible]
ముక్తపదగ్రస్తము 510

పుట.

ముని, 423 మునికన్యకలు 427
ముసలిమగండు-పడుచు పెండ్లము 292
మూర్ఖసహవాసము 233
మూర్ఖపద్ధతి 231 మూర్ఛ 411
మూషకము 319 మృద్భక్షణము 474
మేఘవిషయము, మేఘుడు 460,461
మేనకావిశ్వామిత్రులు 98, 531
మేనరికము 262 మేరుగిరి 202
మేలుకొలుపులు 521
మోహము 296 మోహిని 94
మోహుడు 73
మోక్షసాధనములు 346
యజ్ఞము 386 యజ్ఞశాల 388
యజ్ఞోపవీతధారణము 441
యతిధర్మములు 401
యమళార్జునభంజనము 475
యమనియమములు 436
యమకింకరులు 122
యమసభ 155 యముడు 47
యక్షప్రశ్నములు 536
యాగభాగానర్హులు 388
యాచకుడు 298
యాజ్ఞవల్క్యస్తుతి 12
యామినీపూర్ణతిలకా, బిల్హణులు 101, 527
యోగపద్ధతి 427

పుట.

యోగాసనలక్షణములు 430
యోగి 423 యోగిని 426
యోగిధర్మములు 402
రంభ, రతీదేవి 96
రాజకన్యకాగురుడు 299
రాజదర్శనార్థులు 560
రాజనీతి 550 రాజశ్రేష్ఠులు 49
రాజపరదేశగమనము 559
రాజమహేంద్రనగరము 160
రాజయోగము 470
రాజసూయము 280
రాజసేవకులు 557
రాజసేవాధర్మములు 557
రాధాకృష్ణులు 529
రామకృష్ణపట్టాభిషేకము 4-4
రామనామము 356 రామసభ 152
రామపట్టాభిషేకము 483
రామాయణపఠనము 307
రామానుజమతము 491
రాముడు 40 రామేశ్వరస్తుతి 10
రామేశ్వరుడు 36
రామేశ్వరయాత్ర 188
రావణుడు-సన్న్యాసివేషము 60
రాక్షసవివాహము 258
రుద్రాక్షధారణము 440
రైవతకాచలము 207
రోగి 494 రోదనము 407

	పుట.
రౌద్రవాక్యములు	407
రౌరవవర్ణనము	120
లంకాదహనము	484
లంకాపురము 170 లయము	444
లక్ష్యములు 435 లక్ష్మిదాసి	104
లక్ష్మీకటాక్షోర్హులు	240
లక్ష్మీకటాక్షానర్హులు	241
లక్ష్మీనారాయణులు	526
లీలావతి 99 లోభము	295
వటపత్రశాయి	33
వయోలక్షణము	278
వరదరాజస్వామి	35
వరిచేనుకోత	462
వరుణలోకము	118
వరుణసభ 155 వరుణుఁడు	48
వరూధినీప్రవరాఖ్యులు	523
వల్మీకము 318 వసిష్ఠుఁడు	81
వస్త్రధారణపద్ధతి	252
వానప్రస్థాశ్రమము	400
వాణీలక్ష్మీపార్వతీస్తుతి	2
వామనచరిత్రము 543 వాలి	61
వాల్మీకి 80 వాల్మీకిస్తుతి	16
వాసుకి 75 వాసుకిస్తుతి	12
వాస్తులక్షణాదులు	464
వింధ్యగిరి 203 విద్యాదానము	339
విఘ్నేశ్వరపూజ	367
విచిత్రవివాహము	572

	పుట.
విత్తనములు చల్లుట	451
విప్రకుమారుఁడు	496
విప్రనారాయణుఁడు	67
విభూతిధారణము	440
విమానము 329 విరాడ్రూపము	70
విరక్తస్త్రీలక్షణము	278
విరాధుఁడు 62 విరాటపర్వము	306
వివాహపద్ధతులు	258
వివాహమాడఁదగుకన్యలు	262
వివాహమాడఁదగనికన్యలు	262
వివిధదానములు	339
వివిధవ్రతములు	384
విశ్వకర్మ	311
విశ్వకర్మస్తుతి	17
విశ్వకర్మచారిత్రము	312
విశ్వ॥త్రిమూర్త్యాత్మకత్వము	313
విశ్వకర్మవలనపంచభూతాద్యుత్పత్తి	312
విశ్వబ్రాహ్మణులు	313
విశాలాక్షి	311
విశ్వామిత్రుఁడు	80
విష్ణుని మూర్తిచతుష్టయము	39
విష్ణుపట్టాభిషేకము	483
విష్ణుప్రతిష్ఠ	343
విష్ణుప్రసాదము	352
విష్ణుపాదతీర్థము	352
విష్ణుపూజ	349

	పుట.
విష్ణుభక్తపూజ	350
విష్ణునామసంకీర్తనాంకములు	351
విష్ణుభక్తి 347 విష్ణుకథలు	350
విష్ణువర్ణనము	20
విష్ణువర్ధనుఁడు	66
విష్ణుసభ 150 వీరభద్రుఁడు	38
వీరభద్రాచలము	205
వీరమహేశ్వరాచార్యవరులు	190
వీరముష్టివారు	314
వృత్తులు 405 వృద్ధముని	426
వృద్ధబ్రాహ్మణుఁడు	426
వృద్ధవేశ్యలు	107
వృషభేంద్రుఁడు	77
వృషజాతిపురుషలక్షణములు	276
వృషోత్సర్జనహోమము	346
వృక్షపుష్పఫలలక్షణములు	460
వృక్షారోపణము	344
వేంకటగిరి	167
వేంకటాచలము	204
వేంకటేశ్వరస్తుతి	2
వేంకటేశ్వరుఁడు	34
వేటనిరసనము	297
వేణుగానము	476
వేదవ్యాసుఁడు 79, స్తుతి	15
వేదములు 331 వేదోత్పత్తి	497
వేదాంతము 454 వేత్రము	328
వేశ్యాగర్హణము	269

	పుట.
వేశ్యాప్రాముఖ్యము	269
వేశ్యాధర్మములు	267
వేశ్యామాతృధర్మములు	269
వైకుంఠము	110
వైఖానసఋషి	86
వైఖానసులు	496
వైద్యవర్ణనము	493
వైదికులు	573
వైయాకరణవర్ణనము	503
వైరాగ్యము	454
వైశంపాయనుఁడు	85
వైశ్యధర్మము	404
వైశాఖమాసవ్రతము	374
వైష్ణవలక్షణములు	310
వ్రేపల్లె 165 వ్యాసస్తుతి	15
శంకరాచార్యులు	310
శంఖచక్రాంకితములు	368
శకుంతలాదుష్యంతులు 99,	532
శత్రుతుల్యులు	299
శనిత్రయోదశీవ్రతము	371
శనివారవ్రతము	367
శనైశ్చరలోకము	117
శమంతకమణి 327 శమము	412
శరణాగతరక్షణము	341
శల్యపర్వము	306
శశజాతిపురుషలక్షణములు	276
శాండిల్యమౌని	86

	పుట.
శాంతివ్రతము	378
శాంభవిముద్ర	434
శార్ఙపాణి, శార్ఙము	33, 327
శివకవచము	550
శివకథాశ్రవణము	355
శివనామసంకీర్తనము	356
శివపూజ 354 శివభక్తి	352
శివభక్తుఁడు	353
శివరాత్రివ్రతము	376
శివవిష్ణుప్రతిష్ఠలు	343
శివాలయము	496
శుభశకునములు	244
శూద్రధర్మము	404
శేషశయ్య	77
శోభనగీతము	522
శ్రావణమాసవ్రతము	374
శ్రావణశుద్ధదశమి	375
శ్రీకారము 1 శ్రీరంగము	177
శ్రీరంగశాయి	31
శ్రీవిలుబుత్తూరు	168
శ్రీశైలము	206
శ్రీశైలయాత్ర	187
శ్రోత్రియుఁడు	425
శ్లేష్మాదిరోగములు	495
షట్చక్రవర్తులు	49
షడక్షరి 362 షణ్ముఖిముద్ర	434
షోడశకళాస్థానములు	277

	పుట.
సంఖ్యాశ్లోకము	215
సంచారకులు	438
సంతానప్రతములు	379
సంతానస్నానము	325
సంధ్యావందనము	358
సంస్కృతకవిస్తుతి	15
సగరుఁడు 51 సజ్జనపద్ధతి	227
సజ్జనసాంగత్యము	233
సత్యలోకము	114
సత్యము 224 సత్యభామ	102
సత్త్వరజస్తమోగుణములు	413
సనత్కుమారుఁడు	85
సన్న్యాసాశ్రమము	400
సప్తమీవ్రతము	373
సప్తస్థలు 79 సమాధి	445
సమస్యలు 580 సరమ	105
సరస్వతి 90 సర్పపురము	158
సర్వతోభద్రశ్లోకము	509
సర్వలఘుసీసము	510
సహగమనము	293
సాంఖ్యయోగము	429
సాముద్రికము	455
సారథిగధరుఁడు	67
సాలగ్రామమహిమ	442
స్కాందపురాణము	307
స్థానబలము	453
సింహాచలము	205

	పుట.		పుట.
సింహాసనము	432	స్త్రీవశ్యౌషధములు	279
సిద్ధాసనము	431	స్త్రీహితోపదేశము	495
సిద్ధుఁడు 423 సుగ్రీవుఁడు	62	స్వస్తికాసనము	430
సీత్కారీకుంభకము	435	స్వప్నఫలములు	456
సుందోపసుందులు	59	స్వయంకృతాపరాధి	299
సుఖదుఃఖములు	299	స్వర్గమండలిదోషములు	115
సుభద్రార్జునులు535 సుదంత	103	స్వర్గలోకము	108
సురాపాననిరసనము	298	హఠయోగి	428
సువర్ణదానము	338	హనుమత్కుండము	184
సూతధర్మములు	560	హస్తినాపురము (ఢిల్లీ)	165
సూతస్తుతి 12 సూతుఁడు	65	హాస్యము	410
సూర్యభేదనకుంభకము	434	హిందూస్థానీసంస్కృతం తెనుఁగు	
సూర్యనమస్కారము	360	పద్యశ్లోకములు	580
సూర్యుఁడు	308	హిమగిరి201 హిరణ్యకశిపుఁడు	63
సూర్యలోకము	116	హిరణ్యకశ్యపువరములు	536
సేనాపతిధర్మములు	560	హిరణ్యాక్షుఁడు	64
సోమరాజుపల్లి	162	హుక్కా—సరతానందకారి	578
సోమవారవ్రతము	368	హేమకూటము	209
స్త్రీకళాస్థానములు	277	క్షత్రియధర్మము	403
స్త్రీపురుషకళాస్థానములు	277	క్షమ	409
స్త్రీపురుషజాతులలక్షణాదులు	273	క్షామము	243
స్త్రీలవలపు నెఱుఁగుట	273	క్షీరసాగరమధనము	486

O.C.L
15.7.50

శ్రీ
పరమేశ్వరాయనమః

వర్ణనరత్నాకరము

తృతీయభాగము

శ్రీకారము

శ్రీకారము శుభకర మగు
శ్రీకారము సకలకార్య • సిద్ధి నొసంగున్
శ్రీకారము గీర్తిద మగు
శ్రీకారముఁ గృతుల నాదిఁ • జేకూర్పఁ దగున్. 1

(చాటుధార.)

శుభదేవతాత్రయంబును
శుభఖచరత్రయముఁ గలిగి • శుభవాచక మై
యభినుతిఁ గాంచినకతమున
శుభములు శ్రీకారమునను • జొప్పడు టరుదే. 2

సుమనోమనోభిరంజనము అశ్వా 1 పద్య 1.

కావ్యాభిలాష

ధరణిఁ దొమ్మిది లిబ్బులు • దాఁచుకొన్న
వానికైనను ధనకాంక్ష • పోనియట్లు
కృతులు పదివేలు గైకొన్నఁ • గీర్తికాముఁ
డైనవానికిఁ జనదు కా • వ్యాభిలాష. 3

ఘటికాచలమాహాత్మ్యము పీఠిక పద్య 19.

బ్రహ్మవిష్ణుమహేశ్వరస్తుతి

సీ. తతశుద్ధసత్త్వప్ర♦ధానవిగ్రహుల ని,ర్మల రజస్సత్త్వత♦మోగుణముల
స్వనుధర్మశృంగార♦వైరాగ్యవేషుల, విశ్వోద్భవస్థితి ♦ విలయకరులఁ
దప్తకాంచననీర♦ధరచంద్రవర్ణుల, శుభకమండలుచక్ర♦శూలధరుల
ఘనసత్యవైకుంఠ ♦ కైలాసవాసుల, వరహంసఖగవృష ♦ వాహనులను
గీ. షడ్గుణైశ్వర్యయుతుల భా♦షావధూప్రసన్నమంగళదేవతా♦సర్వమంగ
ళాధిపతుల సాక్షాత్పర♦మాత్మమయుల, బ్రహ్మవిష్ణుమహేశులఁ ♦ బ్రస్తుతింతు.

సీతారామాంజనేయసంవాదము, పీఠిక, పద్య, 3.

ఉ. చల్లనిపుట్టినిండ్లుగల♦చాన యురంబున మేన మోమునం
దెల్లపుడున్ వసించి కడు♦నింపులు గుల్కఁగఁ జేరి మీఱు న
త్ఫుల్లమనోజ్ఞతన్ బ్రకట♦మూర్తియు నై సగమై విలీన మై
తెల్లమి నుండు మూర్తుల ను♦దీర్ణతతో నుతియింతు మువ్వురన్.

కిరాతార్జునీయము, ఆ 1 ప 3.

వాణీలక్ష్మీపార్వతీస్తుతి

శా. బ్రహ్మాండంబు సృజింపఁ బెంప సమయిం♦పం జాలుసామర్థ్యముల్
బ్రహ్మోపేంద్రనగేంద్రచాపులకు సం♦పాదించుచున్ వారికిన్
బ్రహ్మైక్యకవివేకమిచ్చుచును సం♦భావించుచుం బ్రోచు నా
బ్రాహ్మీమంగళదేవతాగిరిజలం ♦ బ్రార్థింతు నశ్రాంతమున్.

సీతారామాంజనేయసంవాదము, పీఠిక ప 4.

వేంకటేశ్వరస్తుతి

సీ. అలమేలుమంగామ♦నోజ్ఞభృంగ పరాకు, యహరహర్దానవ♦హర పరాకు
శ్రీతిరుపతిమహా♦సింహాసన పరాకు, దివిజాధినాథవై♦భవ పరాకు
సకలభక్తజనర♦క్షణవిచక్షణ పరా,కజరవందితపదాం♦బుజ పరాకు
కమనీయసందీప్త♦గరుడవాహ పరాకు, శతకోటిమన్మథా♦కృతి పరాకు
గీ దేవర పరాకు తిరుమలా♦ధిప పరాకు, మాయురే స్వామిచాగుభ♦ళా యటంచు
మాగధులు చేరి సముఖంబు♦వేగ విప్ప. నలువుమీఱంగ నిజవాహ♦నంబు డిగ్గి.

ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము, పద్య 79.

సీ. బహుచిత్రచరిత్రప్ర◆భావాయ భావాయ, కల్పితాఖిలలోక◆కారణాయ
ధీజనస్తుతవాసు◆దేవాయ దేవాయ, నందితాశ్రితనంద◆నందనాయ
నళినలోచన జగ◆న్నాథాయ నాథాయ, దాసకామితఫల◆దాయకాయ
సన్మునీంద్రసుహృన్ని◆శాంతాయ శాంతాయ, పరమపావనభక్త◆పాలనాయ
గీ. శంఖచక్రధరాయ తా◆ర్క్ష్యధ్వజాయ, శేషశైలవిహారాయ◆శ్రీధరాయ
దివ్యశ్రీవేంకటేశాయ◆తే నమోస్తు, టంచు వినుతించి మతియుని◆ట్లంచుఁ బొగడె.
వేంకటేశ్వరవిలాసము, ఆ 3 ప 134.

సీ. అచ్యుతాహ్వయమున◆నమరితివే కాని, నిజముగా నాపేరు◆నీకుఁ దగునె
యపరఁ బద్మాలయే◆ష్టుఁడ వనిపరఁగితే, కాని నీ కా పేరు◆కలుగఁ దగునె
రహిని శ్రీలేఖవ◆ర మహాహితుఁడవని, తనరితివే కాని◆తగునె నీకుఁ
బరగ నాగేశవి◆పక్షుఁడ వనియొప్పి, తివె కాని యాపేరుఁ◆దెలియఁ దగునె
గీ. తవిలి రాత్రిచరాంతకుం◆డవను చిహ్న, తనరితివె కాని యాపేరు◆తగునె నీకు
నౌర నీ కవి యోచింప◆వగుట పెద్ద, మత్తరిపుహర్త యలిమేలు◆మంగభర్త. 9
సీ. మహాదేవమిత్ర శుం◆భద్భక్తవనచైత్ర, జలజాతదళనేత్ర◆జలదగాత్ర
యరిచయభీమ ని◆ర్జరనాథనుతనామ, సుందరజితకామ◆సుగుణధామ
కౌస్తుభవక్ష స◆త్ఫుల్లపుండరీకాక్ష, నరకేభహర్యక్ష◆మురవిపక్ష
యలివేలుమంగచి◆త్తాంభోజమదభృంగ, కరుణాయుతాపాంగ◆చరణగంగ
గీ. మహితనవనీతచోర దు◆ర్మదవిదూర, పంచపాండవపక్షక◆ర్బగవిశిక్ష (?)
యమరచాతకవారిద◆యంబుజపద, కల్మషాత్మపిచాశ వేం◆కటగిరీశ. 10
కవిజనచకోరచంద్రోదయము, ఆ 2 ప 88, 89.

కాశీవిశ్వేశ్వరస్తుతి

ద్వి. జయ భక్తమందార◆సజ్జనోద్ధార, జయ సద్గుణాధార◆సంసారదూర
జయ సత్కృపాలోల◆శాతత్రిశూల, జయ హుతాశననేత్ర◆జలజాక్షమిత్ర
జయ మేరుకోదండ◆జయ విష్ణుకాండ, జయ నిర్జితానంగ◆శశిధవళాంగ
చారుకోమలహాస◆చతురవిలాస, గౌరీమనోల్లాస◆కాశీనివాస.
హరిశ్చంద్రోపాఖ్యానము. గౌర. భా 2.

సీ. క్షీరాబ్ధిసంభవ◆క్ష్వేళానలోగ్రకీ, లావళీనీలకం◆ఠాజిరాయ
పవనాశనాధీశ◆పర్యంకకంకణ, తాస్త్రమిత్రరిపు◆రాసురాయ

హాళీందుచంద్రికా♦జాలస్ఫురద్దేహ, నిమ్నగాకైరవేం♦దీవరాయ
పాపనాచారస♦ద్భక్తలోకానిక,మానసాంభోజాత♦మధుకరాయ
గీ. వసుమతీధరకన్యకా♦వర్తులస్త, నాగ్రికాశ్మీరసురభిదో♦రంతరాయ
మందిరాయితకైలాస♦కందరాయ, హస్తిచర్మాంబరాయ తు♦భ్యంనమోస్తు.

హరిశ్చంద్రోపాఖ్యానము, ఆ 4 ప 22

సీ. పదియారు పండ్రెండు♦పరియులు చక్రియు, లిట్టట్టుఁ గదేసి♦ యట్టితేరు
మేనులుతొమ్మిది♦ పూనినసారథి, నపరిమితంబులై♦నట్టిహరులు
మూఁడగ్రములతోడఁ♦ గూడినచాపంబు, వేయితెఱంగుల♦ వెలయుసారి
దళవిధాకృతులచేఁ♦ దనరినబాణంబు, త్రిప్రకారంబులఁ♦ దివురుదృష్టి
గీ. యిట్టి పరికర మెల్లఁ జే♦పట్టినింగిఁ, బఱచుగురియగుఱగపిళ్ళఁ♦ బడ నడంచి
జయముఁ గొన్నట్టి విన్నన్న♦ శక్య మగునె, కాశికావిశ్వనాథ వి♦క్రమనసాం

బలరామక్షేత్రమాహాత్మ్యము, ఆ 2.

కుక్కుటేశ్వరస్తుతి

సీ. చిన్నిచెన్నెలతేఁడు♦ చెన్నైన సికపువ్వు, పసమించు పులితోలు♦పట్టుసా
చిలువలరేకిమీఁడు♦ బలుమానికపుఁదాళి, వాటంపుఁ దెలిగిబ్బ♦ వారువంబు
గఱికిపూజలమెచ్చు♦ గారాబుకొమరుండు, వలిగొండకూఁతురు♦ వలపుటిం
తేజేతుటుములెల్లఁ♦ జేరి కొల్చెడు బంట్లు, మనువెండిగుబ్బలి♦ యునికిపట్టు
గీ. నగుచుఁజెలువొందభువనంబు♦లనుదినంబు,రమణఁజాలించునిన్ను నేఁ♦బ్రస్తుతింతు
బుధనుతవిలాస పీఠికా♦పురనివాస, కుముదహితకోటిసంకాశ♦ కుక్కుటేశ. 1

సీ. బృందారకామంద♦ మందారవీతాఘ, బృందారవిందాక్ష♦వందనీయ
పాటీరవర్ణేందు♦ కోటీర గౌరీశ,ధూటీరతాదిత్య♦ కోటితేజ
శోణీరథాంభోధి♦ తూణీరగంగాప్రి,వేణీరవామోద♦ పాణిహారిణ
పీహారవాగ్భూమి♦నీహారహారాని, లాహార వర్యాభ♦వాహనార్య
గీ. శర్వ సర్వజ్ఞ దుర్వహ♦ఖర్వగర్వ
సర్వపూర్వామరోదగ్ర♦ శార్వరహర
సారసుకుమార సంతతో♦దారవీర
చారుతరకుక్కుటాకార♦ జయ సుధీర.

రుక్మిణీపరిణయము, కూ, తి. పీఠిక, ప 19, 20.

భీమేశ్వరస్తుతి

గీ. విశ్వనకు శాశ్వతునకు వి♦శ్వేశ్వరునకు, విశ్వరూపాత్మకునకును మ♦హేశ్వరునకు
శ్రీస్వయంభూమహాసుధా♦స్నిగ్ధలింగ, భీమనాథేశ్వరునకు న♦ర్పింతు మనము.

గీ. భీమ భీమేశ్వరేశ్వర♦భీమనాథ, భవభవారణ్యపావక♦ భవ్యమూర్తి
భర్గ ఫాలాక్షభసితాంగ♦ ఫణివిభూష, శిఖిశిఖాభాసమానభ♦జింతు నిన్ను. 14

గీ. శర్వ సర్వేశ్వరేశ్వరు♦ సర్వవంద్యు, శర్వు సర్వప్రదాయకు♦ సర్వధాత
శర్వు సర్వంసహామహీ♦చక్రధరుని, శర్వు వర్ణింతు దేవతా♦సార్వభౌము. 15

శా. వేదాతీతుని వేదవేద్యుని శివున్♦ వేదాంతవేద్యున్ భవున్
వేదాంతోపనిషద్రహస్యముఁ జతు♦ర్వేదీవిహారాలయున్
వేదాంగాదిపురాణముఖ్యవిలస♦ద్విద్యాగమప్రక్రియా
వేది న్నిన్ను భజింతు నెమ్మనమునన్♦ విశ్వేశ భీమేశ్వరా. 16

క. కామేశ్వరు నీశ్వరునిం, గామితఫలదానకల్ప♦కముఁ గామరిపున్
గామాతీతుని దేవ, గ్రామణి నిను నాశ్రయింతు♦ గౌరీరమణా. 17

క. ఆనందజ్యోతిని బర,మానందానందమూర్తి♦ నవ్యయునిఁ ద్రిలో
కానందామృతదాయి మ,హానందుని వృషభవాహు♦నభివర్ణింతున్. 18

సీ. ఓ మహాలింగంబ♦ యో మహాదేవుండ, యో మహాత్ముఁడ దేవ♦ యో మహేశ
యో మహాసంవత్సర♦యోగదీక్షాదక్ష, యో మహాపాపేంధ♦నౌఘదహన
నీమూర్తిసంస్మృతి♦ నీనామసంస్మృతి, నీకథాశ్రవణంబు♦ నిఖిలదురిత
యూథాంధకారసూ♦ర్యోదయం బఖిల క,ల్యాణనికాయసం♦ప్రాప్తిహేతు
గీ. వంబికాకుచకుంభద్వ♦యాంగరాగ, పరిమళాసారవాసిత♦ బాహుమధ్య
దక్షిణాపథకాశికాం♦తర్విహార, గిరిశ శ్రీభీమనాథ ర♦క్షింపు మమ్ము. 19

క. ఈసప్తమునిస్తోత్రము, వ్రాసినఁ జదివినను వినిన♦ వర్ణించినఁ గై
లాసపతిదక్షవాటిని, వానుఁడు జనులకు నభీష్ట♦వరము లొసంగున్. 20

భీమేశ్వరపురాణము, ఆ 5 ప 132, 139.

కోటిలింగేశ్వరస్తుతి

సీ వేవేలకోటుల♦ వేఁడివెల్గులప్రభల్, నించువాఁడు ప్రభల♦ మించువాఁడు
వలగొను భక్తుల♦ తలఁపులు చేకూర్చి, యేలువాఁ డఘముల♦ దోలువాఁడు

సకలంబుఁ గొలుపఁగాచ్చి ♦ సత్త్వనిచయులఁ బాలించువాఁ డఖలులఁ దూలించువాఁడ
విరతివేడుకలఁ ద ♦ నంతటనే ప్రకాశించువాఁ, డానతుల్ ♦ గాంచువాఁడు
గీ. మొదలు దనరచ్చి వెలయు శ్రీ ♦ యెల్లమంద, నగనగాసీక మందిరుఁ ♦ డైనవాఁడు
కోటిలింగేశ్వరుఁడు గడుఁ ♦ గూర్మి వెలయ, సరసకవితాపటుత్వము ♦ సంఘఁ గాత

ఓఘవతీపరిణయము, ఆ 1 ప 12.

సృష్టికై బ్రహ్మయొనరించిన సూర్యస్తుతి

గీ. యోగిజనములెవ్వనిఁ బరం ♦ జ్యోతి గాఁగ, దలఁతు రఖిలమయాత్ముఁడై వెలుఁగు నెవ్వఁ
డరయ సకలంబు నెవ్వని ♦ యందుఁ గలుగు, నట్టిగభస్తికి మ్రొక్కెద నేస ♦ మగ్రభక్తి
ఉ. ఏమహితాత్ముఁ డొప్పెడును ♦ నెంతయు వెల్గుచు నుండు ఋగ్యజు
స్సామమయైకమూర్తి యగు ♦ సంపద నే నిగమాత్ముఁ డర్థమా
త్రామయసూక్ష్మత న్వెలుఁగుఁ ♦ దద్దయు నే త్రిగుణాత్ముఁ డోంకృతి
శ్రీమయలీల సంతతముఁ ♦ జెల్వగు నా రవి కేను మ్రొక్కెదన్. 23
క. శ్రుతిరూపుఁడుఁ గ్రతురూపుఁడు, నతులబ్రహ్మైకరూపుఁ ♦ డాత్మవిదారా
ధితరూపుఁ డాద్యుఁ డవ్యయుఁ, డతితేజుండగు దినేశు ♦ నభినందింతున్. 24
క. అపరిమితమైన నీయుగ్రపువేఁడిమిఁ బ్రాణులెల్ల ♦ గ్రాఁగెడు దేజం
బుపసంహరింపు సృష్టికి, విపరీతము పుట్టకుండ ♦ విశ్వమయాత్మా. 25

మార్కండేయపురాణము, ఆ 7 ప 81, 84.

అదితియొనరించిన సూర్యస్తుతి

క. పరమంబై సూక్ష్మంబై, పరిపూర్ణంబై సుషుమ్నఁ ♦ బ్రభవంబై సు
స్థిరమైన బ్రహ్మతేజము, ధరియించిన నీకు మ్రొక్కె ♦ దను నే ద్యుమణీ. 26
క. జగముల నుపకారంబుగఁ, దగుతతి నుదయించుచున్న ♦ తాపకవిలస
న్నిగమమయతీవ్రమూర్తికి, గగనమణికి మ్రొక్కెద న్ప్ర ♦ కాశితభక్తిన్. 27
క. ఘనవర్షము రసమో, చనముం జేయుచును సకల ♦ జగమున కాప్యా
యనకరమగురూపముగల, ఘనాత్ముఁడగు నీకు వినుతిఁ ♦ గావింతు రవీ 28
గీ. బ్రహ్మ కేశవ రుద్రరూ ♦ పములు నీవ, యింద్ర పావక యమ జల ♦ ధీశ పవన
ధనదరూపము నీవ చం ♦ ద్రధర మేది, నీధ్ర భూవార్ధిరూపము ♦ లీవె తరణి. 29
క. యాగములను సతతాంత, ర్యాగములను నిను భజింతు ♦ రవనిసుపర్వుల్
యోగులు త్రిదివాక్షయసుఖ, భోగంబులకై సమస్త ♦ భువనస్తుత్యా. 30

మార్కండేయపురాణము, ఆ 7 ప 92, 98.

విశ్వకర్మ యొనరించిన సూర్యస్తుతి

చ. కనదరుణాంబుజాతనవ♦కాంతి నుదంచితభూరిచారుకాం
చనరుచిఁ దప్తతామ్రవిల♦సద్ద్యుతి నాత్మలసత్ప్రవాళదీ
ప్తి నిజతనూద్గతాంశుతతి ♦ దిక్కులఁ బర్వ వెలుంగనొప్పు నీ
దినమణికి న్నభోమణికి ♦ దేవశిరోమణి కేను మ్రొక్కెదన్. 31

చ. ఘననిబిడాంధకారరిపు♦ఖండనచండమయూఖరాజిచే
ననుదినము న్బ్రభాతముల♦యందమృతాంశు మరీచి వేఁడి గా
వనజము లుల్లసిల్లఁగఁ దొ♦వల్ మొగుడన్ బ్రథమాద్రిఁ బొల్చు నీ
దినమణికి న్నభోమణికి ♦ దేవశిరోమణి సేవ మ్రొక్కెదన్. 32

చ. దినకరయుష్మదీయతను♦తేజము ద్రచ్చెద భక్తి నీకు వం
దన మొనరించుచు న్బహువి♦ధంబుల నిన్ను నుతించుచు న్దయ
న్నను శుభదృష్టిఁ జూడుము స♦నాతనకారుణికాగ్రగణ్య య
త్యనుపమపుణ్యసర్వనిగ♦మాత్మక నన్ను ననుగ్రహింపుమీ. 33

మార్కండేయపురాణము, ఆ 7 ప 122, 126.

బ్రాహ్మణగణ మొనరించిన సూర్యస్తుతి

సీ. ఆదిత్యు సూర్యుని♦నర్యముఁ బూషు న్వ,భాను దివాకరు♦భాను సవితృ
నక్షరుఁ బరము సి♦తాసితవర్ణుని, భాస్కరు దుష్ప్రేక్ష్యుఁ ♦ బంకజాప్తు
రవిఁ బ్రళయాంతకు ♦ రక్తపీతుని దీప, దీధితి సవితయ్క్య ♦ దీర్ఘరూపు
యజ్ఞాగ్నిహోత్ర వే♦దావస్థితుని యోగి, నిత్యు ననంతుని ♦ నిగమవేద్యు

గీ. సాద్యు మిత్రుని సఖిలలో♦కైకరక్షు, వ్యక్తగుణయుక్తుఁ బరమద♦యానురక్తు
శాంతు నిన్నుఁ బ్రభాకర ♦ శరణు వేఁడి, సంతతము నినుఁ గొల్తుమ♦నంతభక్తి.

క. సుర దనుజ ఖచర కిన్నర, గరుడోరగ సిద్ధ తార♦కాగ్రహములయం
దరయంగ నధికతేజ, స్స్ఫురితుండగు దేవు శరణుఁ ♦ జొచ్చెద మర్థిన్. 35

గీ. గగనమునుండి నిజమయూ♦ఖములఁ జేసి, యవనితలమును దిశలను♦నంతరిక్ష
మును వెలింగించుచును వ్యా♦ప్తమూర్తిఁ దాల్చి, పరగు దేవుని గొలుతుమ♦శరణు వేఁడి.

ఆ. అరయ బ్రహ్మ యన మ♦హాదేవుఁ డనవిష్ణుఁ,డనఁ బ్రజాపతి యన♦ననిలుఁ డనఁగ
నంబరం బనంగ ♦ నమరుఁ దానే దేవుఁ, డట్టి భానుఁ గొల్తు ♦ మర్థితోడ. 36

మార్కండేయపురాణము, ఆ 7 ప 156, 159.

అగ్నిస్తుతి

శా. భూతాధారుఁడ వై మహాధ్వరకళా◆పూజ్యుండ వై యాగమ
వ్రాతస్తుత్యుఁడ వై సురార్చితుఁడ వై ◆ బ్రహ్మణ్యదేవుండ వై
శ్రౌతస్మార్తశుభక్రియాధిపతి వై ◆ శాంతాంతరంగోజ్జ్వల
జ్యోతీరూపుఁడ వై వెలుంగునిను సం◆స్తోత్రిం బొనర్తున్ శిఖీ.

క. దేవతలకు నీవ ముఖము, దేవతలకు నీవ బ్రతుకుఁ ◆ దెరువు హుతవహ
దేవతల కెల్ల నాత్మవు, నీవ సకలదేవతలును ◆ నీప్రాణంబుల్.

శా. నీయం దెప్పుడు వేల్చుహవ్యములచే ◆ న్నేతృప్తులై వర్షము
ల్జేయ న్మేదిని నోషధుల్గలుగుఁ ద◆త్సేవ జ్జనశ్రేణి దీ
ర్ఘాయుర్వృద్ధి వహించి యధ్వరము ల◆త్యుత్ప్రీతిఁ గావింపఁ గా
వా యజ్ఞంబులఁ దృప్తిఁ బొందుదురు నా◆కాధీశ్వరు ల్పావకా.

క. జలముల నీవ సృజించితి, జలముల యగ్ని యగు నీకు ◆ జనన మొనర్చె
న్జలములు నీచేఁ బక్వ,మ్ములగుచుఁ బ్రాణులకుఁ జేయుఁ◆బుష్టి హుతవహా.

మార్కండేయపురాణము, అ 7 ప 50, 53.

సీ. పావకశిఖి సర్వ◆భక్షణపవనాప్త, విజయ ధనంజయ◆వీతిహోత్ర
సప్తార్చి హవ్యవాహ◆జ్వలనధూమధ్వజ, స్వాహామనోహర ◆ లోహితాశ్వ
శుక్లమేషారూఢ ◆ శుద్ధజటాబద్ధ, గౌరవర్ణారుణ◆కమలనయన
తపనయక్షేశ్వర◆దహనదిక్పతివహ్ని, యాశుశుక్షణికామి◆తార్థఫలద
గీ. దేవవదనద్విమస్తక ◆ త్రిదశవంద్య, సకలజీవాత్మకస్థ వి◆శ్వప్రకాశ
రూఢచారిత్ర విశ్వాన◆రనిసుపుత్ర, యతిపవిత్ర నమస్కార ◆ మగ్నిహోత్ర

గీ. నీవలనఁ దృప్తిఁ గాంతురు ◆ నిర్జరులును, తనియ యజ్ఞఫలం బిచ్చు◆దాతవీవు
నీవె కనుపట్టువేల్ప వీ◆నిఖిలమునకు, ఘనుఁడ నినుఁబోలు దైవంబు◆గలదె జగతి

ఆ. గంగమొదలునదులు ◆ కడలిలోపలఁ బడ్డ, నీరు పెల్లుపొంగి ◆ నింగి ముట్టి
వెల్లి విరియకుండ ◆ విలయ మొందింతువు, పానశక్తి నీదె ◆ బడబవహ్ని.

యాజ్ఞవల్క్యచరిత్రము, అ 2.

సీ. నిఖిలాగమస్తోత్ర◆నిరుపమతేజఃప్రచార మేషారూఢ◆గౌరవర్ణ
లోహితాంబక జటా◆వాహ చతుశ్శృంగ, సప్తజిహ్వ త్రిపాద◆సరసిజాప్త

ఖండలకుముదాప్త♦మండలస్థితహరి, దంబరనేత్ర వి♦లంబచరిత
జగదంతరాత్మక♦సజ్జనపూజిత, సకలభువననమ♦స్కారవిభవ
గీ. యమితసత్సంగ గుణనిర్మ♦లాంతరంగ, వర్ణితవర్ణానుషంగ శ్రీ♦పావనాంగ
భక్తచిత్తాబ్జభృంగ వి♦పక్షభంగ, వరదయాపాంగపాప తి♦మిరపతంగ. 45
చ. దివిజులు నీముఖంబునసె♦ తృప్తి వహింతురు వేద మెప్డు ని
న్నవని(బరాత్పరుండవను♦ నాహవనీయమును దక్షిణాగ్నిసం
భవమగునీదు మేనను శు♦భప్రదపావనరూప యోకృతూ
త్సవకలనప్రమోదముని♦సన్నుతభావుకచిత్తసంయుతా. 46
ఆ. యజ్ఞకర్త వీవు♦ యజ్ఞేశ్వరుఁడ వీవు, యజ్ఞభోక్త వీవు♦యజ్ఞపురుష
యజ్ఞ యజ్ఞఫలద♦యజ్ఞనియంత్రిత, యజ్ఞపాలదేవ♦ యగ్నిదేవ. 47

ఓషువతీపరిణయము, ఆ 3 ప 202, 204

మహేంద్రస్తుతి

సీ. బల వృత్ర నముచి జం♦భ పులోమముఖదైత్య,వనవహ్ని హేతి యె♦వ్వాని హేతి
చిత్రసంగరజయ♦శ్రీకరగ్రహణ ని,ర్వహణనిహస్త మె♦వ్వానిహస్త
మనఘకర్మాయాత♦ ఘనతరైశ్వర్యని,ర్వ్యగ్రపుణ్యాలోక మె♦వ్వానిలోక
మసమానకారుణ్యా♦రసవర్షిలోచన, వనజనికాయ మె♦వ్వానికాయ
గీ. మమర వనమధ్యకేళిసౌ♦ధాంతరాళ, పర్ణ్యతరసంప్రచరణ మె♦వ్వానిచరణ
మట్టి లోకైకవందితు♦ నప్రమేయు, నిన్ను వర్ణింపఁగా నేర్తు♦నే సురేంద్ర.
శా. వంశారణ్యముఁ గాల్చు పావకుగతిన్♦ వర్షిష్ఠుఁ వై విద్విష
ద్వంశారణ్యము నిగ్రహించు భవదు♦ద్దామప్రతాపాగ్ని శి
ఖాఁశుస్ఫూర్తులు సంశ్రితావళికి నీ♦యాకారరేఖల్ త్రియ
స్త్రింశత్కోటిసుపర్వనాథుఁడవు కీ♦ర్తింప న్నినున్ శక్యమే. 49
గీ. తగఁ బరాగము గప్పిన♦ తమ్మిరేకులను,మాడ్కి హరిచందనాలిప్త♦ మగుచువేయి
గములతో నొప్పు నీయుదగ్రప్రదీప్త, తనువుఁ గీర్తింప నేర్తు నే♦ యనిమిషేంద్ర.

నిరంకుశోపాఖ్యానము, ఆ 4 ప 117, 119.

దత్తాత్రేయస్తుతి

సీ. నిజగర్భగతజగ♦న్నిచయ మారయులీల, నంతర్ముఖాపాంగుఁ♦ డైనవాని
నలినజాండాపృత్తి♦ నాభివీథికి నేర్పు, రీతి నక్షసరంబుఁ♦ దిప్పువాని

శ్రితులాత్మయందనిల్పుటఁ దెల్పుతెఱఁగున, నవరుద్ధనిశ్వాసుఁ డైనవానిఁ
దనపూనినధరిత్రికి నలోలత ఘటించు, పగిది జటిలవృత్తిఁ బరగువానిఁ

గీ. బ్రాక్తనస్వీయదాసోదరత్వ మెఱుఁగఁ, జేయుగతి యోగకట్టికఁ జెలఁగువాని
యోగముద్రికనూదితామ్యతచరిత్రుఁ, డైనవాని దత్తాత్రేయమౌనిఁ గొలుతు

మ. యతిలీలాయుతదత్తచిత్తుఁ డగుపద్మాక్షుండు విశ్వావన
స్థితికిన్ రాజనొనర్చి యాత్మభుజహేతిన్ సర్వసౌభాగ్యయో
గ్యత లెల్లం గరుణించు నాఁగఁ గృతవీర్యాత్మజునీతి న్నరా
హితచక్రేశ్వరవృత్తిగా మనుచు దత్తాత్రేయుఁ గీర్తించెదన్. 52

మ. కమలాకాంతున కెంత సత్కృపయొ లోకశ్రేణిపై బ్రహ్మశ
క్రమహేశాదుల నమ్మ కీజగము యోగక్షేమముం గాంచునె
య్యాముసం దాసె చరించు నెల్లెడల దత్తాత్రేయయోగీంద్రవే
షమునన్ దీనులఁ బ్రోచుచున్ ఖలులయుచ్ఛ్రాయంబు వారించుచున్. 53

సీ. ఈముని మునివేళ్ళ నెనయునక్షసరంబు, పద్మాక్షవిస్ఫూర్తిఁ బరిఢవిల్లె
నీయతి యతిపుణ్యధృతిఁ గాంచుకుండిక, తీర్థపదఖ్యాతిఁ దేజరిల్లె
నీయమి యమితసత్కృపఁ గన్నయాజినంబు, నీలవర్ణనిరూఢి నివ్వటిల్లె
నీశమి శమితాఘవృత్తినూనినదండ, మురుతరానంతశైఖరిఁ దనర్చెఁ

గీ. దన పరికరంబు లెల్ల నిట్టనుపమాచ్యుతప్రభావంబులై మించఁ దా ధరిత్రి
నరుఁడయోగీశ్వరేశ్వరుండగుటయనఁగఁ, బొలుచుధన్యుదత్తాత్రేయుఁ బొగడఁదరమె.

మ. అనుమోహం బరతూచలాత్మఘటితోద్యత్కుండలిస్ఫూర్తిచే
ఘనపంకాబ్ధిసుఖంబి నిత్యతరయోగశ్రీని తాంతోపగూ
హనరోమాంచసముంచితాంగుఁడగు దత్తాత్రేయనారాయణుం
డనవద్యామృతపారము న్విబుధలోకాధీనముం జేయఁడే. 54

చంద్రభానుచరిత్రము, ఆ 1 ప 46, 50.

రామేశ్వరస్తుతి

సీ రామనాథాయ పురచ్ఛిదే శంభవే, పరమేశ్వరాయ తుభ్యం నమోస్తు
పర్వతీశస్య కాంతతయే నమోస్తుతే, నాగేంద్రముఖగుహానందనాయ
రవిశశివహ్నినేత్రాయ కపర్దినే, దేవాయ సోమాయ తే నమోస్తు
శమదార్ద్రవాయ మార్కండేయభవభిదే, విభవే నమస్తే కవిస్తుతాయ

గీ. సాక్షిణే నమ ఉగ్రాయ ♦ శంకరాయ, నీలకంఠాయ భీమాయ ♦ నిర్మలాయ
శూలినే సకలజ్ఞాయ ♦ సుస్థిరాయ, మదనవీర్యహరాయ న♦మశ్శివాయ. 55

ఆ. దేశకాలభేద ♦ దిగభిన్నమేవస్తు, వద్వితీయ మగుచు ♦ నమరు నెద్ది
అట్టి భేదవిరహి♦తాత్మ నీశ్వరు రామ, నాథు నభవు లోక♦నాథుఁ గొల్తు. 56

సీ. జన్మజరామృత్యు♦సలిలపరిపూరంబు, సంతాపబడబాగ్ని ♦ సంకులంబు
దారపుత్రక్షేత్ర ♦ ధనవీచినికరంబు, దుష్టరోగవ్యాళ ♦ దుస్సహంబు
కామాదిపరిపంథి♦గణఘోరమకరంబు, విషయస్పృహాఫేన♦విలసనంబు
బహుళదారుణవిప♦త్పారీణవారంబు, మజ్జదజాండకుం♦భవ్రజంబు

గీ. భవదుదారపదాంభోజ♦భక్తిపార, మనఁగఁ దగు భవజలరాశి♦యందు మునుఁగు
చున్న నన్నుద్ధరింపు మ♦త్యూర్జితాంగ, వృషభరాజతురంగ రా♦మేశలింగ.

ఉ. పాపము లాచరించియును ♦ బాయక మర్త్యుఁడు రామనాథు ని
న్నోపికఁ జేరి భక్తిభర♦ముల్లసిలం బ్రణమిల్లెనేని త
త్పాపసమూహ మంబురుహ♦బాంధవబంధురదీప్తిపుంజని
ర్వాపితఘోరసంతమస♦రాశిగతిన్ లయ మొందు గొబ్బునన్. 58

క. రామేశ నిన్నుఁ జూచిప్రణామముఁ గావించి కొలుచు ♦ నరుఁ డుగ్రబాధా
ధామమగు మాతృగర్భగుహామధ్యము మగుడఁ జొరక ♦ యమృతముఁ జెందున్. 59

సీ. రామేశ మేశని♦రంతరపూజిత, జితపురాసురసురా♦ర్చితసుచరణ
రణభయంకరకర ♦ ప్రవిలసత్సారంగ, రంగద్గవేంద్రతు♦రంగరాజ
రాజశేఖర ఖరా♦రాతిదోషవిదార, దారసంత్యక్తశ♦రీరభాగ
భాగమనీరుద్ధ♦బహుసూర్యసూర్యజ, దినకరకరటికృ♦త్తికృతవసన

గీ. సనకముఖమునిరంజన ♦ జననరహిత, హితసదాచారచారణ♦స్తుతవిహార
హారదహిపాలపాలనా♦యత్తచిత్త, చిత్తభవభూతివిలసిత♦సితనిజాంగ. 60

రామేశ్వరమాహాత్మ్యము, ఆ 4 ప. 12 118.

అగస్త్యస్తుతి

. ఏవారిరాశిలో♦నించువిల్తునితల్లి, కలుము లీనెడు వాలు♦గంటి పుట్టె
వేల్పులవేలుపు ♦ వెన్నుఁ డేమునీటఁ, బడగసానుపుమీఁదఁ ♦ బవ్వళించె
లచ్చికన్నియ యాడు♦నచ్చనగుండ్లనాఁ, గొండదేవార్ధిలో♦నుండు నొకటి
వేఁడిమంటలచేఁదు♦వి త్తైనమోధిలోఁ, బొడమి యీశ్వరకంఠ♦భూష యయ్యె

గీ. నట్టియాచుక్కమగవాని యయ్యనొయ్యఁ, గొంటివా పోశనం బొక్క గ్రుక్క నీవు
నీ ప్రభావంబు లోకఁ డు వర్ణింపఁగలఁడె, పరమపుణ్యా యగస్త్యతాపసవరేణ్య.

రామాభ్యుదయము, ఆ 5 ప 121.

యాజ్ఞవల్క్యస్తుతి

సీ. సంయమితిలక నీ సరసవాక్యంబులు, పరికింప వేదాంత భాషణములు
పరమఋషీంద్ర నీ కరుణాకటాక్షంబు, లఖిలంబులకు జీవనౌషధములు
ధరణీసురేంద్ర నీ యురుతరక్రోధము, ల్దావపావకశిఖాధారణములు
సజ్జనశ్రేష్ఠ నీ సభ్యనైష్ఠికములు, సకలపురాణానుసమ్మతములు
ఆ. దినము నీ వొసంగు దీవనల్ నృపతుల, భూరిసంపదలకుఁ గారణములు
నిన్ను సన్నుతింప నే నెట్లు నేర్తును, యాజ్ఞవల్క్యమునికులాగ్రగణ్య. 62

యాజ్ఞవల్క్యచరిత్రము, ఆ 2.

సూతస్తుతి

క. హస్తామలకీభూత సమస్తపురాణార్థజాత మాధవచరణ
న్యస్తహృదయాంబుజాత నిరస్తాఘవ్రాత రోమహర్షణజాతా. 63

సుమనోమనోభిరంజనము, ఆ 1 ప 47.

వాసుకిస్తుతి

చ. అరివితపోవిభూతి నమరారులబాధలు వొందకుండఁగా
సురగణుల నెల్లఁ గాచినమహోరగనాయకుఁ డానమత్సురా
సురమకుటాగ్రరత్నరుచిశోభితపాదున కద్రినందనే
శ్వరునకు భూషణం బయినవాసుకి మాకుఁ బ్రసన్నుఁ డయ్యెడున్. 64

భారతము, ఆది. ఆ 1 ప 105.

సీ. పాలయల్క నొకనేళఁ బలుకనిపార్వతి, వెఱపించి కూర్తువు విశ్వనాథుఁ
బావనబ్రహ్మకపాలమాలికల జోడు, వొక్కకనాఁడు హార మగుచుఁ
బడగమానికపుఁ జెక్కడపుఁ గీల్కంకణం, బగుదు వొక్కకయెడ హస్తమునకుఁ
గన్నెఁదగిలెకు కమ్మతావులు వెలయింతు వొక్కకచాయ నింపుగాఁగ

గీ. వెన్నిధంగులఁ జూడఁ గ♦శ్యేశ్వరునకు, నీవెకా కెవ్వ రున్నారు♦నిక్క లావు
లట్టి నిన్నుఁ బ్రశంసింప♦నలవి యగునె, ప్రణుతగుణగణ్య వాసుకి♦ఫణివరేణ్య.

దశావతారచరిత్రము, ఆ 2.

తక్షకస్తుతి

ఉ. గోత్రమహామహీధరని♦కుంజములన్ విపినంబులం గురు
క్షేత్రమునం బ్రకామగతి♦ఖేలన నొప్పి నహాశ్వసేనుఁ డై
ధాత్రిఁ బరిభ్రమించుబల♦దర్పపరాక్రమదక్షుఁ డీక్షణ
శ్రోత్రవిభుండు తక్షకుఁడు♦శూరుఁడు మాకుఁ బ్రసన్నుఁ డయ్యెడున్. 66

భారతము, ఆ 1 ప 107.

నదీస్తుతి

క. పావనగుణానుభావము, భావనగావింప నెట్టి♦పరమనదులు నీ
కావేరికి సదృశంబులు, గావేరికి నైనఁ బొగడ♦గా వెరవగునే. 67

లయ. ఈనది ప్రవాహయుగ♦లీనిభవిభాసితభు, జానియతరంగిసద♦నూనపరిరంభం
బీనది భజన్నిఖిల ♦ మానవమనఃకలుష, తానిరసనాతిపటు♦తానుతజలౌఘం
బీనది సమస్తతటి♦నీనికరదుష్కరత, రానుపమచిద్విభవ♦దానమహనీయం
బీనది పవిత్రతర♦మీనది శుభైకనిధి యీనది విముక్తికి ని♦దానము గణింపన్.

ఉత్సాహ. అమితరంగధామలక్ష్మి ♦ నరయఁ బృథుతమణినికా
యములఁ బూజ సేయఁ దాల్చి♦నట్టి నేత్రభుజసహ
స్రములు గాని జలరుహములు ♦ జలరుహములు గావు భం
గములు భంగములును గావు ♦ గణన సేయ నీనదిన్. 69

మానిని బంగరుచేలయుఁ బద్మనిభాక్షులు ♦ బాహుచతుష్కము భవ్యవిభో
గ్రాంగితశంఖసు♦దర్శనశార్ఙ్గగ♦దాముఖచిహ్నము తత్త్వము నీ
లాంగము నీనది యాకర సృజించు ని♦జాశ్రితదేహికి నంతికన
ద్రంగళయానుఁ దిరంబుగ జూచి క♦రంబిది వో చతురత్వ మనన్. 70

కళాపూర్ణోదయము, ఆ 2 పద్య 137-140.

శా. తానై సైరింపక పర్ణయుండఁగ భవ♦ద్గర్భమ్మునం దాల్చి తే
జోఽసహ్యున్ శరజన్ముఁ గాంచి యలనీ♦హారక్షమాభృత్కుమా

రీసాపత్న్యముఁ గన్న మోహపుఁ బురం ♦ ధ్రీరత్నమా దీవకా
వే సర్వజ్ఞుఁడు నిన్ను నేల దలపై ♦ నెక్కించుకో జాహ్నవీ. 71

క. పెల్లుసెగఁ జల్లువిసమా, గ్రెల్లనిచోర కుతికమోవఁ ♦ దిని బ్రతుకుటనీ
చల్లఁదనమ్మనఁ గాదే, క[illegible]లవతీమతల్లి ♦ గంగాతల్లీ. 72

క. పువ్వారుఁబోఁడివై సరి, యొవ్వారన భీష్ముఁ గాంచి ♦ యింపొందితివీ
వవ్వాని యెఱుఁగుదువె మా, యవ్వా పోషింపఁ బాడి యగు ♦ నను సకున్. 73

క. తల నీ గంగాతీర్థము, చిలికినవాఁ డీశ్వరుండు ♦ చేరెఁడు లోఁ గోఁ
గలిగినఁ దరఁగలఁ దేలం, గలిగినఁ దన్మహిమ లెన్నఁ ♦ గాఁ దర మగునే. 74

క. మునుకలు గంగానదిలో, నొనరించుటకన్న భాగ్య ♦ మున్నదె? యనుచున్
మునుకలు గంగాదిగి పరి,జనములు కైలాగొసంగ ♦ స్నానోన్ముఖుఁడై. 75

విజయవిలాసము, ఆ 1 ప 114, 120.

సీ. కృపయును మేధయుఁ ♦ గీర్తియు సిద్ధియు, శ్రద్ధయు బుద్ధియు ♦ క్షమయు నీవ
సంధ్యయు రాత్రియు ♦ శశియందుగల్గు కాం,తియుఁ బావకునియందు ♦ దేజమీవ
రవియందు ప్రభయు స♦రస్వతి గాయత్రి, సావిత్రి స్వాహయు ♦ స్వధయు నీవ
లక్ష్మియు గౌరియు ♦ లజ్జయుఁ దుష్టియు, శాంతియు భూతియు ♦ దాంతి నీవ
గీ. నీవ యాన్వీక్షకీదండ ♦ నీతు లనఁగ, యజ్ఞవిద్యయు నాత్మవి ♦ ద్యయును నీవ
మఱి త్రయీవార్తలును మహా ♦ మతియు నీవ, సర్వమును నీవ సురమాన్య ♦ జహ్నుకన్య.

జాహ్నవీమాహాత్మ్యము, ఆ 4 ప 16౨.

సీ. అఖిలలోకేశ్వరి ♦ కాదిశక్తికి జగ,జ్జననికి మాయకు ♦ శంభుపత్ని
కామ్నాయవేద్యకు ♦ నపవర్గధాత్రికి, పరమకల్యాణికి ♦ పావనికిని
జలజోద్భవస్థాన ♦ సౌధాధిరోహిణి, శ్రేణికి శుభవిత్త ♦ సేవధికిని
భరతఖండక్షమా ♦ భరణముక్తాహార, వల్లికి భవదుఃఖ ♦ వనధితరికి
గీ. కపిలమునివరదృగనల ♦ తప్తసగర, తనయసురపదసౌఖ్యసం ♦ ధాయినికిని,
గామితార్థైకవితరణ ♦ కల్పలతకు, నీకుఁ బ్రణతి భగీరథ ♦ నృపకుమారి. 77

జాహ్నవీమాహాత్మ్యము, ఆ 4 ప 166.

శా. గంగాసంగమ మిచ్చగించునె మదిన్ ♦ గావేరి దేనేరిగా
న్నంగీకారమొనర్చునే యమునతో ♦ నానందమున్ బొందునే
రంగత్తుంగతరంగహస్తముల నా ♦ రత్నాకరేంద్రుండు నీ
యంగంబంటి సుఖించునేని గుణభ♦ద్రా తుంగభద్రానదీ! 78

పాండురంగమాహాత్మ్యము, ఆ 1 ప 139.

స్రగ్ధర. నీరన్ధ్రేరాజ్ఞభృంగే నిరుపమకరుణో న్నిద్రభద్రాంతరంగే
తీరప్రోద్యత్కుడుంగే త్రిదివజమునికృతో దీర్ణవాగ్వ్యప్రసంగే
ధీరవ్రాతానుషంగే ధృతపవనముఖో ద్దీర్ణరంగత్తరంగే
పారావారాంగసంగే భవభయచకితం పాహిగంగే శుభాంగే, 79

వాసవదత్తాపరిణయము, ఆ 4 పద్య 49.

సంస్కృతకవిస్తుతి

శా. లోకాలోకపరీతభూచరమహో లోకోపకారంబుగా
శ్రీకల్యాణకరోరుకావ్యచయముల్ సిద్ధంబుఁ గావించి సు
శ్లోకుల్ పుణ్యమతుల్ జగద్గురువులై శోభిల్లుచున్నట్టి వా
ల్మీకిన్ వ్యాసమయూరబాణకవికాళిదాసులం గొల్చెదన్. 8

సీతారామాంజనేయసంవాదము, పీఠిక. ప 9.

ఆంధ్రకవిస్తుతి

ఉ. నన్నయభట్టు నాంధ్రకవినాథుని దిక్కనసోమయాజినిం
బన్నగ సోమసత్కవిని భాస్కరబమ్మెరపోతరాజులన్
మున్ను ప్రసిద్ధిఁ గాంచుకవిముఖ్యుల నందఱ నెమ్మనంబులో
నెన్ని నమస్కరించెద నభీష్టఫలాప్తిదనర్చునట్లుగాన్. 81

సీతారామాంజనేయసంవాదము, పీఠిక, ప 12.

వ్యాసస్తుతి

మ. వివిధామ్నాయలతాలవాలధిషణా విఖ్యాతవిజ్ఞానదీ
పవిభాలోకితలోకవర్తనుఁ గృపా పారంగతున్ సాంఖ్యయో
గవిదు న్భారతసంహితావిరచనా కల్పున్ దపోనిత్యు సా
త్యవతేయుం గృతకృత్యుఁ గొల్చెద ము నీంద్రస్తుత్యు నత్యుత్తమున్. 82

మార్కండేయపురాణము, ఆ 1 ప 7.

క. వినుతింతు నవఘుఁ గవితా, జనకు రఘుస్వామి పుణ్య చరితాంబుధిఖే
లనపరుఁ బ్రాచేతసుహృ, ద్వనరుహాసన్నిహితశివుని వల్మీకభవున్. 83

క. పంచమవేదగ్రథనవి,రించను బహార్షిగణవ • రేణ్యుం ద్రిదశా
ర్భ్యంచితు నిశ్చలసత్కరు,ణాంచదపాంగునిఁ బరాశ • రాత్మజుఁ దలఁతున్. 83
రామేశ్వరమాహాత్మ్యము, ఆ 1 ప 9, 10.

మ. నవచిత్రధ్వనిజాతిరీతులఁ బద • న్యాసంబులన్ జూపఁగాఁ
గవితానర్తకిఁ బంచమశ్రుతిసభం • గౌశల్య మేపారఁ దాం
డవితం గా నొనరించి మించి భరతా • మ్నాయాధికౌన్నత్యమున్
స్తవనీయంబుగఁ జేయువ్యాసముని డెం • దంబందు భావించెదన్. 84
సుమనోమనోభిరంజనము, ఆ 1 ప 10.

వాల్మీకిస్తుతి

మ. కవిలోకాద్యునిహృద్యపద్యకవితా • కల్పుం ద్రిలోకీజన
శ్రవణానందనరామకీర్తనకథా • సందర్భదక్షున్ మునీ
ప్రవరున్ భవ్యతపఃప్రభావవిభవ • ప్రఖ్యాతు వాల్మీకిఁ ద
త్త్వవిదున్ నిర్మలసత్త్వ సంతతము స • ద్భక్తిం బ్రశంసించెదన్. 85
మార్కండేయపురాణము, ఆ 1 ప 8.

మ. తొలుతన్ వాక్కులహంసిసర్వసుమనః • స్తోమస్తుతాస్తోకది
వ్యలసద్రామకథాసుధాలహరికా • సారంబులం దేలఁగాఁ
దులనాతీతకసత్కవిత్వకలనా • స్తోరణ్యోపేతంబుగా
మెలఁగంజేసిన యాదిసత్కవిని వా • ల్మీకిం బ్రశంసించెదన్. 86
సుమనోమనోభిరంజనము, ఆ 1 ప 9.

కవిత్రయస్తుతి

క. భారతముఁ దెలుఁగుజేసిన,ధీరాత్ము న్నన్నయార్యుఁ • దిక్కనమఖి నం
భోరుహభవనిభు నెఱ్ఱను,ధీరత్నము నాత్మలో నుతింతు న్భక్తిన్. 87
రామేశ్వరమాహాత్మ్యము ఆ 1 ప 12.

నన్నయభట్టస్తుతి

ఉ. సారకథాసుధారసము • జస్రము నాగళపూరితంబుగా
నారఁగఁ గ్రోలుచు న్జనులు • హర్షరసాంబుధిఁ దేలునట్లుగా

భారతసంహితన్మను ద్రి♦పర్వము లెవ్వఁడొనర్చె నట్టి వి
ద్యారమణీయు నాంధ్రకవి♦తాగురు నన్నయభట్టుఁ గొల్చెదన్. 88

మార్కండేయపురాణము, ఆ 1 ప 9.

తిక్కనస్తుతి

చ. ఉభయకవిత్వతత్త్వవిభ♦వోజ్జ్వలు సంవిహితాధ్వరక్రియా
ప్రభు బుధబంధుభూరిగుణ♦బంధురు భారతసంహితాకథా
విభుఁ బరతత్త్వబోధను న♦వీనపరాశరసూను సంతత
త్రిభువనకీర్తనీయయశుఁ ♦ దిక్కకవీంద్రునిఁ గొల్తు నర్థితోన్. 89

మార్కండేయపురాణము, ఆ 1 ప 10.

విశ్వకర్మస్తుతి

క. వేయివిధంబుల నినుఁ బ్రా,ర్థేయములై పిలిచినాము ♦ తీరని ప్రేమన్
మాయించఁబోకు మా యెడ(?), మాయయ్యా విశ్వకర్మ♦ మమ్ముఁ బ్రోవఁగదే.

క. జగముల్ కల్పనఁ జేసిన, భగవంతుఁడ ! సర్వమూర్తి ♦ పాలన ! దేవా
యుగముల నన్నియుఁ గడపిన, మగవాఁడవు విశ్వకర్మ♦ మమ్ముఁ బ్రోవఁగదే. 91

గీ. దీనరక్షణ సర్వేశ ♦ దివ్యరూప, అంతకుఁబ్రభువ యవ్యక్త♦ యమలతేజ
విశ్వభర విశ్వకారణ ♦ విశ్వకర్త, విశ్వపర విశ్వరక్షణ ♦ విశ్వకర్మ. 92

సనారీవిశ్వేశ్వరసంవాదము, ఆ 1 ప 192, 193, 206.

బ్రహ్మవర్ణనము

ఉ. తారతుషారహారహిమ♦ధామసితాంబుజశారదాభ్రమం
దారనిభోజ్జ్వలం బగుచుఁ ♦ దద్దయు వేగ మరాళవాహుఁడై
భూరిగుణాకరుం డమృత♦భుక్పతివంద్యుఁడు ధాత వచ్చె వి
(స్ఫా)రుఁడు భారతీవిభుఁడు ♦ పార్వతినాథునిఁ గొల్వ భక్తితోన్.(?) 93

వీరభద్రవిజయము, ఆ 1 ప 7.

సీ. తాతలతాత నెం♦త్తమ్మినెయ్యపుఁబట్టి, వేలుపుపెద్ద వా♦ణివెలఁదిమగఁడు
తపసులమొనగాఁడు ♦ తపములజట్టికాఁ, డెల్లవిద్యలనెల♦వెలుఁగుజాణ
ముక్కంటిసారథి ♦ ముల్లోకములఁజేత, నంటకచేయు వి♦న్ననువుకాఁడు
ఉంచాళిరాయంచఁ ♦ బలసియాడెడురౌతు, కైలాటకపుమునిఁ ♦ గన్నతండ్రి

గీ. జగతి నేరికిఁ దన ప్రాలు ♦ మిగులరాని, బిరుదు లేకరి నేర్పులఁ ♦ బొగడుపొండ
నాల్గు మొగముల దేవుఁడు ♦ న్నతి దలిర్ప, నచటికేతెంచె మటంతయు వినయ ♦ ముగఁ బ్రమొక్కి.
శ్రీరంగమాహాత్మ్యము, ఆ 3 ప 485.

సీ. వాగీశ్వరీవక్త్ర ♦ వనజసారంగంబు, కలహంభోజనమానిఁ ♦ గన్నతండ్రి
సప్తలోకీచరా ♦ చరకల్పనాచణుఁ, డామ్నాయరత్న ♦ రత్నాకరుండు
కలశాబ్ధిశాయిపొ ♦ క్కిలితమ్మిపసికందు, తోయజాతాస్త్రుని ♦ తోడఁబుట్టు
పాలును నీరు నే ♦ ర్పఱచుతత్తడిరౌతు, కడుపు బంగారుబొ ♦ క్కసమువాఁడు
గీ. నలు మొగంబులవాఁడు వే ♦ ల్పులకుఁ దేఁడు, బ్రిదుకు బ్రొద్దుజనులకును ♦ నుదురుటూళ్ళ
కవిలెను లిఖించు నేత్ర్పన ♦ కరణికంబు, గరిమ నొప్పారుధాత జ ♦ గద్విధాత.
ఘటికాచలమాహాత్మ్యము, ప 22.

సీ. ఆకారమునఁ జతు ♦ రామ్నాయములు ప్రెూయ, వందిబృందమ్ము భా ♦ వములఁ బొగడ
పాణిస్థితంబైన ♦ వీణయు నొసపరి, పాటల భాషావ ♦ ధూటి గొలువ
స్తుతులు నారదవసి ♦ ష్ఠులు వెంటరా పారి, వజ్జల దేవతా ♦ ప్రభులు రాఁగ
గరుడగంధర్వకిం ♦ పురుషనానానృత్త, గీతవాద్యములు ది ♦ గ్వితతి నిండ
గీ. మూర్తిమంతంబు లాయాగ ♦ ములు బురాణ, ములును ధర్మంబులును గొల ♦ వలభజింప
హంసవాహనుఁడై సరో ♦ జాసనుండు, దక్షుఁ డలరంగ ధాత ప్ర ♦ త్యక్షమయ్యె.
శ్రీరంగమాహాత్మ్యము, క. వ. ఆ 1.

సీ. వెన్నుపొక్కిటిదమ్మిఁ ♦ గన్నవేలుపుఱేఁడు, తెలిపుల్గువయ్యాళి ♦ నలరువాఁడు
బయకారిజడదారి ♦ పాపనిగనువాఁడు, పల్కుచిల్కలకొల్కి ♦ ప్రాలివాఁడు
చౌవంచతూపుల ♦ సైదోడు గలవాఁడు, పాఁపమిన్కు రేఁబొద్దు ♦ మోమువాఁడు
మదుటఁ గన్దలవాని ♦ నుదుటఁ గాచినవాఁడు, జగములఁ గలిగించు ♦ చతురులాఁడు
గీ. తూఱ్పువొరవేఁడివేలుపు ♦ మంతరౌతు, శేయినడకరి సంద్రంపు ♦ ఱేఁడు గాడ్పు
లిబ్బిదొరగిబ్బనెక్కుడు ♦ గబ్బిమగఁడు, కొలువదనరుచునుండుమ ♦ నలువ యెపుడు.
భోజనుతా పరిణయము, ఆ 1 ప 25.

సీ. శ్వేతకేతుఁడు జోక ♦ సేసి తెచ్చినపదా, ర్వాన్నెయంచహుమాయి ♦ పడిగ నెక్కి
తనువెంట వచ్చు సా ♦ విత్రీముఖస్త్రీల, ప్రణయభావలమీఁది ♦ బాళి మాని
ప్రాఁబల్కుతుదలతోఁ ♦ బ్రణుతించుసంయమి, ప్రవరులనుతిఁ బెడ ♦ చెవులఁ బెట్టి
సృష్టిక్రమముఁ దెల్పఁ ♦ జేరికై నడచు బ్రహ్మలదిక్కు గని ఘోట ♦ లాడ మఱచి

గీ. గునుకు శరయష్టనఁ బఱతెంచు కొడుకు వీణ, వినెదుర క్రియుఁ బూనక వేల్పుఁ జెలువ
లాడఁ బాడంగ నెడయాక యాక్షణమున, దశముఖునకగ్రజుఁడు పరిత్యక్తుఁ డయ్యె.
ఉత్తరరామాయణము, ఆ 2 ప 178.

సీ. వెలిదమ్మిరేకుపొత్తుల చిన్ని పాపఁడు, నలుమోముదమ్ముల వెలయు సామి
తపసుబంగారురేకల వారువము జోడు, ఒరిఁదుకు పొద్దుల లెక్క వ్రాఁతకాఁడు
కడుపుబంగారు బొక్కసము నేసిన దొర, జీవసూత్రముల సృష్టించు జాణ
కెందమ్మి గద్దియె కెక్కిన వేలుపులపెద్ద, పలుకుఁబూబోణికిఁ బ్రాణపదము
గీ దినముఁ బోరదు గాయకుఁ గనిన గేస్తు, కలిమిజవరాలు నోముకఁ గన్నబిడ్డ
కంతుగాఁ దలితోఁడు లోకముల ఱేఁడు, నలువగోలు వున్న కనకమంటపముఁ జేరి.
దశావతారచరిత్ర.

చ. దురితవిదూరు సత్కరచతుష్కు సమార్థచతుష్కు నుజ్జ్వలాం
బరమణి పావకోపమవిభా పరిపూర్ణుని వేదశాస్త్రవి
స్ఫురణము మూర్తి గైకొనిన పోలిక నెల్లుచునున్న వానిఁ బం
కరుహవరాసనస్థుని వికారవిదూరుని సర్వతోముఖున్. 99

క. సావిత్రియు గాయత్రీ, సేవియు వాగ్వనితయున్ శ్రుతి ప్రోక్తముగా
సేవింప సిద్ధయక్షసు, రావలి గొలువంగ మున్న యజుఁ గని రంతన్. 100
వేంకటాచలమాహాత్మ్యము, దా. చి. వేం. ఆ 2.

సీ. కాంచిరచ్చటఁ దప్తకనకాభదేహుండు, లోకవంద్యుండు ఫుల్లలోచనుండు
మహనీయదండకమండలుహస్తుండు, బాలభానుప్రభాభాసితుండు
నతిశయదివ్యపద్మాసనాసీనుండు, పరమతాపసజనపరివృతుండు
నిర్మలసత్కర్మనిష్ఠాగరిష్ఠుండు, పరమామృతధ్యానపరవశుండు
గీ. నగుచు నామ్నాయధర్మశాస్త్రాదులందు, వింతమీఱంగ మూర్తి భవించి మెలఁగఁ
జేరి సావిత్రి గాయత్రి భారతియును, గొలువఁ గాఁ గొల్వునందున్న జలజభవుఁడు.
వేంకటాచలమాహాత్మ్యము, ఆ 2.

సీ. గరుడవాహను నాభికాసారసంభూత, పానీయజాత మెవ్వాని మాత
వదనతాఖిలబుధపరికరదేవశ్రేణి, వాణి సుశ్రోణి యెవ్వాని రాణి
సకలచరాచర జంతుసంతతిరూంప, పరసృష్టిజాల మెవ్వాని లీల
దివ్యాంగసహితమూర్తి షడ్ఘనవేదముల పిండు లెవ్వాని మోముల నుండు
గీ. నట్టి చతురాననుండు పరాత్మభవుఁడు, సకలలోకేశుఁ డజుఁడు ప్రశాంతమూర్తి
కనకగర్భుఁడు పరమేష్ఠి వినుతబుధుఁడు, ప్రకటగుణధుర్యుఁడగు పరబ్రహ్మ దనరు.
నరసభూపాలీయము, ఆ 1.

విష్ణువర్ణనము

సీ. పద్మనివాసిని ◆ పట్టపుదేవియు, నలినాసనుఁడు ప్రియ ◆ నందనుండు
విహగాధినాథుండు ◆ మహనీయవాహనం, బహికులాధీశుఁ డిం◆పారుశయన
మతిలోకసుందరం◆బద్భుతోజ్జ్వలహేతి, ఘనపాంచజన్యము◆ గ్రాలుపుఁ జంద
మింద్రాదిసురలు స◆మిద్ధసేవకకోటి, సిద్ధమునీంద్రు లా◆శ్రితగణంబు
గీ. ధర్మసంస్థాపనలు వినో◆దంపుఁబనులు, కృతులునుతులిట్టియతులితో◆న్నతులఁ జెల్వు
మీఱ బ్రహ్మాండకోటిఁ బా◆లించుచుండు, నార్తరక్షాపరుండు నా◆రాయణుండు.

సీ. భూరిరజోగుణ◆స్ఫురణ బ్రహ్మ యనఁ దనా, భువనప్రపంచంబుఁ ◆ బొడవుఁ జేయు
మహనీయసత్త్వస◆మాధివిష్ణుం డనాఁ, బొదలించు జగములఁ ◆ బోలుపు దెలుప
గాఢతమోగుణ◆కలన నీశుం డనా, నొక్కట నిఖిలంబు ◆ నుడిచి యడఁచుఁ
గలితగుణత్రయో◆జ్జ్వలపరాత్ముం డనా, నెగడి విశ్వమునకు ◆ మిగిలి వెలుఁగుఁ
ఆ. గేవలుండె నిఖిల◆దేవచూడామణి, యఖిలదేవతామ◆యైకమూర్తి
సకలదేవశరణ◆చరణాంబుజుండు, లక్ష్మీశ్వరుండు జగద◆ధీశ్వరుండు. 104

చ. సిరి గరుడుండు చారుతుల◆సీదళదామము కౌస్తుభంబు వి
స్ఫురదురుశంఖచక్రములుఁ ◆ బొక్కిటితమ్మియుఁ బచ్చపట్టు మిం
పురిలెడుమాడ్కియు న్గరుణ◆నూనినయుల్లము నైన మూర్తి యే
నరువది గాఁగ నాఁ డొకఁ డ◆నాథుఁ డశాశ్వతసౌఖ్యసిద్ధికిన్. 105

సీ. నాలుగుమొగముల◆వాలఁ బొక్కిటితమ్మి, సృజియించి జగములు◆ సేయఁ బనిచె
నింపారు తెలిసీటి◆యే రంఘ్రితలమునఁ, గలిగించి సురితము◆ల్గడుగఁ బనిచెఁ
జదలు గానఁగరాని ◆ చదువులు మనమునఁ, బొడమించి తగవులు◆ నడుపఁ బనిచె
గతపంపుఁ గెంపులు ◆ కడకంటిచాయల, బుత్తెంచి దివిజులఁ ◆ బ్రోవఁ బనిచె
గీ. దలఁపులకుఁ జేరఁగరా◆ని తెలివిపులకును, నిక్కమానపలుకులకు◆ నెడమ దాన(డు.
యటుగాఁ దమకుఁ దనంతుఁ దవ్యయుఁ దచింత్యుఁ, దనఘుఁ డజుఁ డంచితశ్లోకుఁ డచ్యుతుండు

నృసింహపురాణము, ఆ 1 వ 63-69.

సీ. సనకాదిమునియోగి◆సంఘంబు లుభయపా,ర్శ్వములందు భయభక్తి◆ సంస్తుతింపఁ
దుంబురునారదా◆దులు వీణియలు గూర్చి, సంకీర్తనంబులు ◆ సలుపుచుండ
గంభీరరవమున ◆ సంభోజభవశివుల్, సందడు లెడగల్ల ◆ జడియుచుండ
శంఖాదికాప్సరో◆రామాసమూహంబు, లభినయంబులర నాట్యంబు సలుప

గీ. వ్యాసశౌనకముఖభాగ♦వతులతోడ, సిద్ధగంధర్వకిన్నర♦శ్రేణి గొల్వ
గరుడవాహన మెక్కి యిం♦దిరయుఁ దాను, వాదినారాయణుండు ప్ర♦త్యక్షమయ్యె.
రుక్మాంగదచరిత్రము, ఆ 5 ప 164.

సీ. శ్రీవత్సకౌస్తుభ♦చిహ్నితోరస్థలుం, దతులితపుండరీ♦కాయతాక్షుఁ
దిందీవరశ్యామ♦సుందరగాత్రుండు, హాటకరుచిరపీ♦తాంబరుండు
మకరకుండలకాంతి♦గండస్థలుండును, సురరత్నఘనకిరీ♦టోజ్జ్వలుండు
సురుచిరకటకనూ♦పురహారభూషితుం, డనుపమరూపయౌ♦వనవిలాసుఁ
గీ. దంచితస్మితకలితము♦ఖాంబుజుండు, శంఖచక్రగదాభయ♦చారుహస్తుఁ
డతిజవోన్నతి గరుడవా♦హనము నెక్కి, యంబుజోదరుఁ డపుడు ప్ర♦త్యక్షమయ్యె.
పద్మపురాణము, ఉ. ఆ 6 ప 109.

ఉ. నీరదనీలకాయమును♦నీరజపత్రనిభాయతాక్షులున్
శ్రీరమణీయవక్షమును♦జెన్నగుకౌస్తుభరత్నకాంతులున్
హారకిరీటకుండలన♦యంచితదీప్తులు శంఖచక్రవి
స్ఫారవిరాజహస్తములు♦నద్భుతమై హరి దోఁచె ముందటన్ (?) 107
పద్మపురాణము, ఉ. ఆ 7 ప 19

సీ. అడుగునఁ బ్రభవించు♦నాకాశగంగతోఁ, గటి నందమగుపీత♦పటముతోడ
భూతప్రపంచంబుఁ♦బుట్టించు శిశువుతోఁ, దనరారు నాభిప♦ద్మంబుతోడఁ
బదునాల్గుజగములు♦ధరియించు కుక్షితో, సిరికి నాస్పదమైన♦యురముతోడఁ
గన్నులఁ దేలుకాడు♦కరుణారసంబుతో, నుపనిషన్నానన♦సూక్తితోడ
ఆ. వైనతేయు నెక్కి♦వరభూషణప్రభా, జాల మెసఁగ శంఖ♦చక్రకలిత
హస్తుఁ డగుచు నభయ♦హస్తంబుతోఁ బొడ, చూపి నిలిచె దనుజ♦సూదనుండు.
సీ. ఉభయపార్శ్వంబుల♦నొగిఁ జంద్రబింబంబు, సూర్యమండలమును♦శోభితముగ
నొక దొడ్డ చక్కట♦నొక యింద్రధనువును, నొక శేషంబున♦నిం పెలర్ప
నిడుపారి కడలపై♦నెఱిఁ జుట్టిపెచ్చిన, సౌదామినీపము♦చ్చయము దనరఁ
దనరువనీలాంబు♦దం బుర్వి కేతెంచె, ననఁ దోఁచె నవశంఖ♦చక్రధరుండు
గీ. కౌస్తుభంబును వనమాలి♦కయును మెఱయఁ, బీతవస్త్రంబుతోఁ బురు♦హూతనీల
కాంతిఁ దనరొప్పు నత్యంత♦కరుణ నంబు, జాక్షుఁ డాదంకతులకుఁ బ్ర♦త్యక్షమయ్యె.
భోజరాజీయము, ఆ 4 ప 188, 343.

సీ. దివ్యవిగ్రహకాంతి♦దిగ్విలాసినులకుఁ, గర్ణోత్పలశ్రీలు♦గడలు కొలుప
మహితనానాకల్ప♦మణిదీప్తులంబర, స్థలిఁ జిత్రరచనలు♦సంఘటింప

నభినవాంశుకరుచు♦లొప్పగా నచట హరి, ప్రాయోగశయనుఁడై♦యధిక నింప
శంఖచక్రాంశుపుం♦జము జగత్ప్రభుఁడి, బాలాతపంబుల♦ పసలు మాప
గీ. సితవిశాలాయతేక్షణ♦శ్రీలు కుముద, వారిరుహవికాసనకును♦వన్నె వెలయఁ
గరుణ మూర్తీభవించె న♦ల్ప్రకటితనగ, నెలమిఁ బ్రత్యక్షమయ్యె ల♦క్ష్మీశ్వరుండు.

శ్రీరంగమాహాత్మ్యము, భైర. ఆ 2 ప 429.

సీ. శరదిందుచకచక♦ప్రభయుజిత్తగిన వాల్గన్నుల్య, దొడ్డకెందమ్మికను♦న్దోయివాని
నతిక్రమగల్లభా♦గాభోగఘాటాఢ్యు, మకరాంకరత్నక♦ర్ణికలవానిఁ
గాంబవోద్యచ్ఛ్రీవి♦డంబివృత్తశిరోధి, సిరిపొల్చు మచ్చపే♦రురమువాని
నతనాభియుతవళి♦త్రితయశాతోదరు, జానులంబిచతుర్భు♦జములవానిఁ
గీ. గరివరకరోరురుచిరజం♦ఘురమణీయు, సమతబొందినపదపల్ల♦వములవాని
హైమవసనుఁ గిరీటహా♦రాంగదాది, కలితు శంఖరథాంగాఢ్యు♦లలరువాని. 111

ఆముక్తమాల్యద, ఆ 3 ప 84.

సీ. నీలమేఘముడాలు♦ డీలుసేయఁగఁజాలు, మెఱుఁగుచామనిఛాయ♦మేనితోడఁ
నరవిందములకచ్చు♦ లడఁగించుజిగిహెచ్చు, నాయతంబగుకన్ను♦దోయితోడఁ
బులుగురాయనిచట్టు♦ పలవన్నెనొరపట్టు, హొంబట్టుజిలుగుగెం♦టెంబుతోడఁ
నుదయార్కబింబంబు♦ నొఱపువిడంబంబు, దొరలంగినాడు కౌ♦స్తుభముతోడ
గీ. జయజయధ్వనిమాళినరం♦జలులు సేర్చు, శర్వశతధృతిశతమన్యు♦శమనశరధి
పాలకైలబిలాదిదే♦వాళితోడ, నెదుటఁ బ్రత్యక్షమయ్యె ల♦క్ష్మీశ్వరుండు. 112

మనుచరిత్రము, ఆ 6 పద్య 101.

సీ. దివ్యవిగ్రహకాంతి ♦ దిగ్వధూటితతికి, హరినీలపల్లరు ♦ లభినయింపఁ
బేరురంబునయందు ♦ బెడఁగైనకౌస్తుభం, బెల్లచోఁగలయనీ♦రెండగాయఁ
బింజించికట్టిన ♦ బిగుపుపచ్చనిపట్టు, తొలుకారుమెఱుఁగులఁ♦గుఱఁగలింప
నిడుదహస్తములఁ బూ♦నినశంఖచక్రంబు, లినచంద్రదీప్తుల♦నీనికొనఁగ
గీ. శిరమునమకుటంబు నింగిఁజొ♦త్తించు గొలుప, గల్లములఁగుండలద్యుతి♦గ్రెల్లుగొనఁగ
గలికితెలిసోగకన్నులఁ ♦ గరుణచిలుక, జనవరుని మ్రోల శౌరి సా♦క్షాత్కరించె.

కవికర్ణరసాయనము, ఆ 6 ప 190.

సీ. శయనాసనాంశుక♦చ్ఛత్రపాదుకంబులు, దానయై ఫణిపుంగ♦వుఁడు గొలువ
ధ్వజము వాహనము వీ♦వనయు నాతిగఁ బెక్కు, రూపమై గరుడుఁడా♦రూఢిఁ గొలువ
వలువవిద్యాధిదే♦వతయైనవేత్రంబు, పూని సూత్రవతీవి♦భుండు గొలువ
నారదశుకవ్యాసపా♦రాశరులు గాచఁ; కుముదాదినిత్యసం♦ఘములు గొలువ

గీ. భువనములదుష్టనిగ్రహం♦బునకుఁ దాన, పొలుపడియున్న యాయుధ♦పంచకంబు
జయజయధ్వనులెసఁగంగఁ♦జాతుపురువ, భావమునఁగొల్వ నావిశ్వ♦భర్త వెలయు.

మధురగతిరగడ

కెందమ్ములనడఁ♦కించుపదంబులు, నిందువైభవము♦ నేలునఖంబులు
గరమరుదగుచో♦క్కపుఁజిఱుఁదొడలును, గరికరవిభవము♦ గాదనుతొడలును
బదియార్వన్నియ♦ బంగరువలువును, పొదలెడితళుకుల♦ మేఖలచెలువును
భువనజనకుఁగమ♦ పొక్కిలివిరియును, దనిలియురంబునఁ♦ దనరెడుసిరియును
నరయజీవమయ♦ మగుకౌస్తుభమును, నెరయవైజయం♦తీసౌరభమును
బ్రకృతిమయతఁజొ♦ప్పడుశ్రీవత్సము, వికసిల్లఁగఁబ♦ర్వెడుఘనవత్సము
నహంక్రియాత్మక♦మగుశంఖంబును, మహనీయమనో♦మయచక్రంబును
దనర నొకవిచి♦త్రపుపోయగమును, ననుపుపఱచుమహ♦స్తాంబుజయుగమును
నురగతల్పమూన♦ నూఁదినకరమును, బరఁగినజానువ్ర♦పై నొకకరమును
నవ్యమకరమం♦డలనువిలాసము, భవ్యకపోల♦ ప్రకటితహాసము
పవడమునుగణిం♦పనివెమ్మోవియు, నవచంపకనిభ♦నాసికఠీవియుఁ
దెలిదమ్ములనగు♦తీరుదళయుగములు, పొలుపలరెడుకను♦ బొమలచెలువములు
కనుఁగొననింపగు♦ కస్తురినామము, నమరుమానమగు♦ నలకస్తోమముఁ
గలకలనగుచ♦క్కనివదనంబును, ధళధళమమర♦త్నకిరీటంబును
ననుకృతజలధర♦మగువర్ణంబును, నినకోటులసిగి♦రియెడుతేజంబును
గలుగుదివ్యమం♦గళవిగ్రహమున, వలరుభక్తని♦త్యానుగ్రహమునఁ
బరఁగురమావిభుఁ♦బరమపదేశ్వరు, నిరవద్యాత్మకు♦ నిత్యు నిరీశ్వరు
నజు నచ్యుతు హరి♦ నఘసంహారుని, త్రిజగన్నాథుని♦ ద్రిగుణవిదూరుని
నఖిలశేషిఁగరు♦ణైకపరాయణు, నిఖిలవేదవ♦ర్ణితు నారాయణుఁ
గొలిచి నిత్యము♦క్తులు ప్రమదంబున, నలరుదురక్కడ♦ నతివిభవంబున. 115

కళాపూర్ణోదయము, ఆ 8 పద్య 230, 231.

సీ. శ్రీవత్సమనుమచ్చ♦ చెలఁగునెమ్మేనితో, గౌస్తుభమణిపతా♦కంబుతోడ
మకరకుండలభాస♦మానకర్ణములతో, దంబైన మణికిరీ♦టంబుతోడ
శంఖచక్రాదిరా♦జద్భుజాగ్రములతో, దయ లీను నేత్రప♦ద్మములతోడ
నొసపరిపలువాటు♦పసిఁడిదువ్వలువతోఁ, గమల గాపున్నవ♦క్షంబుతోడ

గీ. హారమంజీరకటకకే♦యూరకంక, ణాంగదంబులతో మంద♦హాసవదన
చంద్రబింబంబుతో గుణ♦సాగరుండు. హరిసుబోధునియెదురఁ బ్ర♦త్యక్షమయ్యె.
శ్రీరంగమాహాత్మ్యము, క. వ. ఆ 2

సీ. నలుపుగాఁ బలుకుగురా♦బలుకుబ్బానిదువారి, దోఁటివాఁ డభయంబు♦ చేలువాఁడు
చెలువుగా నలువుగా♦దలువగాయెనటంచు, మెచ్చువాఁ డన్నింట♦ హెచ్చువాఁడు
నీటుగాఁ గరమమా♦నికఫుమాటున మాటు, మచ్చువాఁ డిడుమాని♦రచ్చువాఁడు
వెలయఁగాఁ జెలిమి చేఁ♦గలిమి చేడియ యొక్క, పరమువాడు చిరియం♦బరమువాఁడు(డు
గీ. పాడుగుమడుగుమగాంచిన♦ మడుగువాఁడు, పిడుగుపడుగు నరిపునొంచుఁ నడుగువాఁ
చెడుగులుడుగునట్లుగనమ్ము♦దోడుగువాఁడు, బడుగువడుగురూపున బలి♦వడుగువాఁడు.

సీ. శరశాఖులజనించు♦ వరపుష్పతరుణవ, త్రిములువా శంఖచ♦క్రములు దనర
గొనబుమై నిండఁ బ♦ర్వినకౌస్తుభచ్ఛాయ, వదువున శబరంజ♦వలువ జెలఁగ
బహిరీక్షితాంతఃక♦పారనస్థిమితస్రై, వాలంబు రూపిక్క ♦శ్రీవత్స మమర
మర మెక్కుసిరితోడ♦ నొరయుకశిర మెక్కు, మహీయనహరినీల♦మకుటమొనర
గీ. నల్గుబిలుకాఁడులవలీద♦శౌర్యధములఁ బూన్చి విజచిహ్నములు వాఁగ♦పోలయుగెల్
నవ్యతుణిమయమకరకుం♦డలము లెసఁగ, నింపుచేడుక సాక్షాత్క♦రించె మదిని.
చంద్రాంగదచరిత్రము, ఆ 1 ప 70, 71.

సీ. పదివేలసూర్యబిం♦బము లొక్కచో వైన, కరణి నుత్కృష్టప్ర♦కాశ మెసఁగ
శృంగారరసము మూ♦ర్తిధరించినలీల, ఘనలీల సౌందర్యాం♦గము చెలంగ
నిండుషోడశకళ♦లేకోత్తరాభివృద్ధి చెపంగెనన మోము♦ తెలివిమీఱ
సౌదామినీలతాం♦చ్ఛవిని చ్ఛలంబైన, వదువున జాళువా♦వలువ మెఱయఁ
గీ. పాంచజన్యసుదర్శన♦ప్రముఖదివ్య, సాధనంబులు మరకత♦స్తంభవిజయు(య్యె
బాహువులఁ బూనిపతగేంద్ర♦వాహుఁడగుచు, నాదినారాయణుండు ప్ర♦త్యక్షమయ్యె
కవిరాజమనోరంజనము, ఆ 2.

సీ. తోఁచూపు నిలుకడ♦యై చూచువారిలో, నుండువాఁ డనురుఁ♦ గొండువాఁడు
నెమ్మదిలోఁ దన్ను♦ నమ్మి కొల్చినవారి, నేలువాఁ డంబుధిఁ♦ దేలువాఁడు
వేడుకఁ దొలుదొల్లి♦ మేదలలోపఁ గ్రిం,డించువాఁ డఘములఁ♦ద్రుంచువాఁడు
సంచరింపుచు నీచప్ర♦పంచమెల్లప్పుడుఁ, గాచువాఁ డమరులఁ♦గాచువాఁడు
గీ. చిక్కుటెక్కులతేజమై♦ చెక్కువాఁడు, మీఱి పెనుబాపపాన్పునఁ♦ జేరువాఁడు
చుట్టువాలును నంకన♦బట్టువాఁడు, గొప్ప బంగారుదుప్పటిఁ♦ గప్పువాఁడు. 170
లక్ష్మీనారాయణపరిణయము, ఆ 3.

సీ. వనజమోహనమునఁ జే♦రినభాస్కరుఁడో నాఁగ, శయకుశేశయమునఁ♦జక్రమమరఁ
గరికరంబునసితాం♦బురుహంబు దగులీల, నొకకేల నంబుజం♦బొప్ప మీఱ
నంజనాచలముపై ♦ నరుణాతపము మించు, రహిమీనఁ గనకాంబ♦రము దనర్పఁ
దొలివేల్పు రాపత్రి♦మలచెక్కుడపుగండ, పెండెంబు డాకాల♦దండిఁ జూప
గీ. శార్ఙ్గతూణగదాఖడ్గ♦సహితమహిత, గారుడస్కంధమెక్కి బం♦గరపుగట్టు
తుదను గనుపట్టు నీలతో♦యద మనంగ, శాత్రవజిగీషనరుదెంచెఁ♦జక్రధరుఁడు.

ఉత్తరరామాయణము, ఆ 2 ప 42.

సీ. తొడలపై నిడి యొత్తె ♦ నడుగుదంటవలంతి, జఘనంబుఁ దాఁకించు ♦ నరసలీలఁ
మదుశ్రీ దెన్మని మోము ♦ మలఁచి చూడనిలీలఁ, గుచయుగపై చేసాచు♦కోడిగంబు
వనితకన్యకకిన్క♦వక్షంబు డిగ్గిరియు, త్రిగిలచేవలగొను ♦ దంటతనము
విపరకుమని తాళ ♦ వృంతవుత్రినవల్చి, యందఱ నవ్వించు ♦ నడిగింపు
గీ. నొకరొకరెఱుంగనటుల గా♦ఢోపగూహ, చుంబనంబులసొక్కించు♦సొగసువగలు
వెలయు దక్షిణనాయక ♦ విలసనమున, శేషశయ్యాశయానుఁడై♦శ్రీవిభుండు. 123

సీ. తనమొత్తుకుఁ గినుకఁగై♦కోనక ఱచ్చివిడిర్చి, వదనఖం బంటిన♦ఫాలతలము
వనరాశినందన ♦ వలచి మూర్ద్ధాడఁగాఁ, దాంబూలముంటిన ♦ తసుకుఁగన్ను
లరవిందసుందిర ♦ యామాలముగఁ బిల్చి, మొదటిరక్తిమువిఱచు♦ముద్దుమోవి
కెమ్మోవి నొక్క జం♦కించియిందిరమీటఁ, గొనగోరుసోఁకిన ♦ మినుకుఁజెక్కు
గీ. చిటులఁకస్తూరితిలకంబు♦జిరుచెమటయు, గళగినుతతాంతకాంతశ్రుఁ♦గార
జాటుశ్రీహరిముఖజల♦జము నవాప్తి, మఱలవలివత్తుకలట్లన♦మ్మానివరులఁ (లక్ష్మి
గీ. భువనమోహనశృంగార♦పూర్ణమగుచు, వెలయు హరిదివ్యమంగళ♦విగ్రహమున
మగ్నమై చిత్తమానంద♦మయతఁ గాంచె, విషయవిక్షేపములులేమి♦ఋషివరులకు.

దశావతారచరిత్ర, ఆ 3,

సీ. గజకుని గొట్టి శ♦స్త్రములు గట్టకయున్నఁ, దనకు లే దాయెనే ♦ కనకపటము
వెస నుదామ్ముడొసంగు ♦ విరులుదాల్పకయున్న, వక్షస్థలిని లేదె ♦ వైజయంతి
కుబ్జచేఁ గలపంబుఁ ♦ గొనకున్న నిందరా, కుచకుంభఘుసృణంబు ♦ కొదవెతనకుఁ
నంధకారాతిఁ♦ల్లపహరింపకయున్న, నరయమే మును రా మఁ♦డనుచుఁదన్ను
గీ. కరివరదుఁ డయ్యుఁ జెల్లునే♦కరివధింప, భువనపతియయ్యుఁ జెల్లునే♦చోరవలెనె
హరికి నివియు వినోదంబు♦లయ్యెనేమొ, యనుచుఁదోపచ్చునక్రూరుఁ♦డనఁగ శౌరి.

దశావతారచరిత్ర, ఆ 9.

సీ. శ్రీకమలాలయా♦శ్రీమంతినీమణి, నాయకుం డఖిలాఘ♦దాయకుండు
హారకిరీటకే♦యూరకుండలముఖ్య, భూషణుం డాశ్రిత♦పోషణుండు
శంఖచక్రగదాసి♦శార్ఙ్గాదిసాధన, భూషితుం డసులనం♦భాషితుండు
ఘనవనమాలికా♦కౌస్తుభగ్రైవేయ, కంధరుం డురుదయా♦బంధురుండు
గీ. భాసురుండు సురక్షిత♦దాసవృందు, శ్రీధరుండు బలోద్ధృత♦భూధరుండు
సాధుజనమునిదేవతా♦సకలభక్త, రంజనపరాయణుండు నా♦రాయణుండు. 12

నరసభూపాలీయము, ఆ 1.

ఈశ్వరవర్ణనము

సీ. తలమీఁదియేటికిఁ♦దరఁగలతో మించు, తరఁగలు పొరిఁబొరిఁ♦దార్కొనంగ
సడలిననిడుదకెం♦జడలను దుదురుఁబం, డిన నాఁచుఁదీఁగలఁ♦బెనఁగొనంగ
నఱచందురునికొత్త♦మెఱుఁగులునంచ లె, క్కలయబ్బ తెలుపులఁ♦గలయఁబడఁగ
పతితత్రోవ్నలపునఁ♦బగువల్లకలువపు వ్వలనిండుజిగియును♦జెలిమిసేయ
గీ. నంగమునభూతిపొలుపున♦నంబుమూర్తి, మిగులఁ జెలువెక్కె మొగిచిన♦మీఁదికంటి
కెప్పవద్మరేణువులంట♦నొప్పు మిగిలె, నభవునకు గంగసలిలాభి♦షవాలీల. 12

హరివంశము, ఉత్తర. ఆ 7 పే 172.

సీ. తలమీఁదిచదలేటి♦దరిమీలఁ దినఁ జేసు, కొంగలు చెలఁగికొం♦గొంగు రనఁగ
మెడదమ్ముశ్రనుకల♦నిడు పేరులాండ్రొంటి, బొరిఁబొరిఁదాఁకిబొ♦బ్బాణుగురనఁగ
గట్టినపులితోలు♦కడకొంగుసోఁకి యాఁ, బోఁతు తత్తడి చిట్లు♦బుట్లు మనఁగ
గడియంపుఁబాములు♦కకపాలతో నన్న, భూతిమైఁ జిలికిన♦బుస్సు రనఁగ
గీ. దమ్మిపూజాలిపునుకకం♦చమ్ము సాఁచి, దిట్టతనమున బిచ్చము♦దేహి యనుచు
వాడవాడల భిక్షించు♦వాఁడుగాని, యిట్టి దివ్యాన్నములు మెచ్చ♦నే శివుండు

హరవిలాసము, ఆ 5 ప 16.

సీ. పైనొప్పఁ బెట్టిన♦భద్రవంతావళి, తోలుతో మొలఁబులి♦తోలుతోడ
కమనీయమైనవే♦గండుకంఠముతోడఁ, బోలుపార నెరపూఁత♦భూతితోడ(?
ఘనతరంబగునాగ♦కంకణంబులతోడఁ, దవరారుఁ శూలాయు♦ధంబుతోడఁ
బటుజటావలిలోని♦బాలచందురుతోడ, దయతోడ నభయహ♦స్తంబుతోడ
ఆ. లీల నంది నెక్కి♦లేనవ్వు దొలకాడ, వడఁతి కభయ మియ్యఁ♦బల్లవించి
భక్తబాంధవుండు♦భవుఁడు ప్రత్యక్షమై, శైలరాజపుత్రి♦పాలి నిలిచె.

వీరభద్రవిజయము, ఆ 2 పే 28.

సీ. గిరిబాలికాధవుండు ముం♦గిటి పెన్నిధానంబు, కృత్తివాసుండు తం♦గేటిజున్ను
గోరాజగమనుండు♦గుజ్జుమామిడిపండు, కుసుమాస్త్రహరుఁడు ముం♦గొంగుపసిఁడి
శీతాంశుధరుఁ డఱ♦చేతిమాణిక్యంబు, కద్రూజకటకుండు ♦ గాదెకొలుచు
కరటిదానవవైరి ♦ పెరటికల్పద్రుమం, బసమనేత్రుఁడు సిద్ధ♦రసము చెలమ
గీ. విషగళుఁడు గాదెఁ గట్టిన♦వేల్పుటావు, హాటకాచలధన్వి సి♦ద్ధాంజనంబు
పురహరుఁడు పెట్టెలోమన్న ♦ పరుసవేది, ప్రమథభర్త చింతామణి♦భక్తులకును.

శకుంతలాపరిణయము, ఆ 4.

సీ. వనరాశిఁ బొడమువాఁ♦డనితలపువ్వుతో, జడలఁగట్టిన గంగ♦మడుపుతోడ
మినుకు లీనెడుకన్ను ♦ వినుకరిసొమ్ముతోఁ, బూసినమదనని♦భూతితోడ
చెలఁగి అంకెలువైచు ♦ వెలిగిబ్బమూఁపుతో, డావంక నొరపౌ మే♦దారితోడ
రెంటదాఁప్రుడుగాము♦చప్పిదుప్పలువతో, చేరూపుపుణికెఁ ♦ పేరుతోడ
గీ. మంట విడిచిన మిక్కిలి ♦ కంటితోడ, సంకుపన్నియ నెమ్మేని♦చాయతోడ
ప్రమథవర్గంబుపాలిఁటి♦భాగ్యరాశి, యక్షునకు మేలుహరుఁడు ప్ర♦త్యక్షమయ్యె.

శ్రీరంగమాహాత్మ్యము, క. వ. ఆ 4

సీ. అతులసౌదామినీ ♦ లతలకెంజిగిమంజు, లతల మీఱెడు జటా♦వితతివాని
సకలంకహరిణాంక ♦ శకలకోటీరంబు, దండమిన్నేటిపూ♦దండవాని
వనజాప్తచంద్రపా♦వకనివాసైకపా, త్రములైన విషమనే♦త్రములవాని
లలితకుండలితకుం♦డలి ఫణామణిరాజి, జిగి ధరించినగళ ♦ యుగ్మమువాని
గీ. సదృశానందమయసుధా♦రసము మిసిమి, పసుపులను నుద్గమించిన♦పసిమిచాయ
కన్నుఁజెలువు నవ్వువెన్నెల, కలిమిచెలువుఁజూపుముఖచంద్రబింబంబు♦సొగసువాని.

సీమంతినీకళ్యాణము, ఆ 2.

సీ. రాకేందునీకాశ♦రమ్యనేత్రమువాని, రమణీయఫణిభూష♦ణములవాని
కందర్పశతకోటి♦సుందరాకృతివాని, డమరుత్రిశూలఖ♦డ్గములవాని
సకమలదరహాస♦సరసాననమువాని, భసితాంగరాగవి♦భ్రమమువాని
సింధురాజీసమం♦చితకిశోరమువానిఁ, గరుణాకటాక్షవీ♦క్షణమువాని(?)
గీ. ప్రథితభువనాద్భుతోరువై♦భవమువాని, ఘనతరానందహృదయపం♦కజమువాని
సకలలోకాధిపతియైన ♦ సాంబశివునిఁ, గనియె మునివాళి కన్నులఁ♦గఱవుదీర

శివలీలావిలాసము, ఆ 1 ప 45.

సీ. కంకణఫణు లొప్పు♦కరమెత్తి వృషభంబు, నడలింప శశిరేఖ ♦ బెదరుచుండఁ
జెదరెడుశశిరేఖ ♦ వదలిరా పెడపేరు, లొగి నాని వేదముల్ ♦ మగుడఁ[illegible]

జడుపుచో గానఁ♦సంబు మిక్కుటమైన, ఖట్వాంగ మప్పుడె♦క్కటి జిగుర్పఁ
జివురెక్క చెలరేఁగ♦జిఁకను గనునట్టి, పడతి నేర్పగునామ♦భాగ మమర(?)
గీ. వివిధదిక్కుల బ్రహ్మా♦విబుధు లలర, రాగ దైత్యులు గోరువ♦రంబు లొసఁగఁ
బొసఁగఁ జనుదెంచె శివుఁడు పూ♦ర్ణస్ఫూర్తితోడఁ, దోడనే తెంచు ప్రమథసం♦స్తోమ మమర.

ఒడయనంబివిలాసము, ఆ 2 పే 25.

సీ చలువలు వెదచల్లు♦ తలపూవుగుత్తితో, జడలలో మించుమి♦న్నడముతోడ
తెలుపైనరంగులు♦ తులకించుమేనితో, సామేన నిడుకొన్న♦చానతోడ
కనలుజాయలమాఁడు♦ మొనలకైదువుతోడఁ, గట్టిన ముప్పొన్న♦కాసెతోడ
బలువైనడాకాలి♦ పావపెండెముతోడఁ, బొలుపారుపలువుల♦బూతితోడ
గీ. చక్కనగు సెమ్మ చిఱుగంట♦పరులతోడ, నొడలు పేనికతోలుప♦చ్చడముతోడ
చేతఁ బట్టిన ముద్దుల♦జింకతోడ, చెలయు ముక్కంటిఁ గాంచి రా♦వేల్పు లెల్ల.

లక్ష్మీనారాయణపరిణయము, ఆ 3 పే 70.

సీ. మొలకచుక్కలరాజు♦ మొల్లపువ్వునుబోలి, మించినలీల సి♦రించినాఁడు
పాదలఁ గెంజాయల♦ పులిరక్కమునితోలు, కటిమీద దిండుగాఁ♦గట్టినాఁడు
విశదరత్నప్రభల్♦వెదజల్లు శేషాహి, గొడుగుపావాలుగాఁ♦ దొడిగినాఁడు
వడకుగుబ్బలిరాచ♦పట్టిని పామేన, నునిచినగతినుండ♦నిచ్చినాఁడు(?)
గీ కలికిమాపులఁబచ్చన♦ల్కానిఁజూచి, భూతిగా నెరిపూఁతను♦బూసినాఁడు
అట్టి దేవుండు సకల క♦ళ్యాణమూర్తి, యాశిలాదునియెదుటఁ బ్ర♦త్యక్షమయ్యె.

పర్వతపురాణము, ఆ 2 పే 18.

సీ. ముడిచినాఁ డేవేల్పు♦ మున్నీటి వడువీథి, సింగారపుఁదోఁట♦ చిన్నిపువ్వు
కట్టినాఁ డేవేల్పు♦ కటిమీద దిండుగా, పది తెరంగుల వన్నె♦పచ్చడంబు
అలఁదినా డేవేల్పు♦ యంగరాగము మేన, కలికివాసన దశ♦గతులు దవగ(?)
కైసేయు నేవేల్పు♦ కమ్మతెమ్మెర లంటు, కడిగినమాణిక్య♦కంకణములు(?)
గీ. సకలలోకంబులనుజేయఁ♦జాల సొబగు, మించి మెరయును నేదేవు♦మేనితోడ
అట్టిదేవుండు కరుణాను♦ధాంబురాసి, యచలవల్లభు నెదుటఁ బ్ర♦త్యక్షమయ్యె.

పర్వతపురాణము, ఆ 2.

సీ అరుణజటాధారి♦ యయ్యె భక్తులకుజ్జ్వలహేమమకుటము♦ల్గలుగఁ జేయు
నాశాంబరుండయ్యె♦నాశ్రితశ్రేణికిఁ, బట్టాంబరంబులు♦ కట్టనిచ్చు
భసితలేపనుఁడయ్యెఁ♦బాదసేవకులకు, ఘనసారసారచం♦దనములొసఁగు
వృషభవాహనుఁడయ్యెఁ♦ వినమజ్జనులకెల్లఁ, గరితురగాందోళి♦కలు ఘటించు

గీ. గరళధరుఁ డయ్యు ♦ నాత్మీయ ♦ శరణ దీన,జనుల నందఱ నమృతభో ♦ జనులఁ జేయు
శంకరునికన్న నమితవాం ♦ ఛాప్రదాత, యైనదేవుండు భువనంబు ♦ లందుఁ గలఁడె.
మారిత్రియోపాఖ్యానము, ఆ 5.

సీ. బలు కొంజడలతోడఁ ♦ దెలిగన్నెఱులవన్నె, గల క్రొన్నెలవతంస ♦ కంబుతోడ
వలుఁదశూలముతోడ ♦ నలినుబ్బు నలమబ్బు, వెలిదొబ్బు గరళభృ ♦ ద్గళముతోడ
గిబ్బతత్తడితోడ ♦ గిరిరాజు హరిరాజుఁ, గరిరాజు నగు మేని ♦ కాంతితోడ
బునుకకంఠముతోడ ♦ ననతూపు లనయేవు, గనవోపు దొరబూది ♦ మినుకుతోడఁ
గీ. బ్రమథతతితోడఁ బార్వతీప్రమదతోడఁ, గరిముఖాదికుమారవ ♦ ర్గంబుతోడ
శివుఁడు మంథానగిరితుంగ ♦ శృంగవీథిఁ, జెలువుమీఱంగ స్వారివేం ♦ చేయునపుడు.
ఉత్తరరామాయణము, ఆ 1 ప 260.

సీ. నందికేశ్వరునెక్కి ♦ నజనసొంపారంగ, నాగభూషణములు ♦ నవ్యముగను
వ్యాఘ్రాజినాంశుక ♦ వ్యక్తి సొంపారంగఁ, బాణిపద్మంబులఁ ♦ బరగువరము
నభయంబుశూలంబు ♦ నద్భుతడమరును, విలసిల్ల శృంగార ♦ విభవ మెసఁగఁ
జంద్రికళాజాతి ♦ సౌందర్య మొప్పార, నమితతేజస్స్ఫూర్తి ♦ నపహసింప
గీ. దివ్యవిభ్రమకాంతులు ♦ దేజరిల్ల, నిఖిల భూషణ లాంఛన ♦ వియుతుఁ డగుచుఁ
బ్రమథతతిగొల్వ నెంతయుఁ ♦ బ్రమద మెసగఁ,హరుఁడు గిరిజకుఁ బ్రత్యక్ష ♦ మయ్యె నంత.
వైశ్యపురాణము, ఆ 4.

సీ శ్రీపార్వతీపరి ♦ ష్కృతశరీరముతోడ, నవసుధాధవళవ ♦ ర్ణంబుతోడఁ
గుండలీకృతమహా ♦ కుండలీంద్రులతోడ, డమరుత్రిశూలహ ♦ స్తములతోడ
మందాకినీవిని ♦ ర్మలకపర్దముతోడ, రమ్యమా వ్యాఘ్రచ ♦ ర్మంబుతోడఁ
జంద్రపాండురవృష ♦ భేంద్రయానముతోడఁ, గరవిరాజన్మృగాం ♦ కంబుతోడ
గీ. నారదాదులు సామగా ♦ నములు చదువఁ, బ్రమథగణములు సేవింప ♦ భద్రయశుఁడు
సకలసురచక్రవర్తి శ్రీసాంబ ♦ మూర్తి, సౌమతేయునకపుడు సా ♦ క్షాత్కరించె.
బ్రహ్మోత్తరఖండము, ఆ 4.

సీ. అనురాగరసమూ ♦ ర్తనఁగ కుప్పొంగెనాఁ, దలగంగఘుమఘుమధ్వనులు బెరుగ
మకుటస్థవజ్రసా ♦ మాన్యంబు దోఁచ నాఁ, దలఁ జంద్రకళ తళ ♦ త్తళల నీనఁ
గరుణార్ద్రరీతరం ♦ గములట్లు హర్షక, టాక్షేక్షలొండొంటి ♦ ననగి పెనఁగ
హృదయస్థవాత్సల్య ♦ మెల్లఁ దెల్పెడులీల, ముసిముసినగవు కెం ♦ మోవి వెనయ

గీ. డంబు మీఱంగ నల జగ♦దంబతోడఁ, బాకశాసనముఖ్యసు♦పర్వసర్వ
సతులు దేవర్షితతులస♦న్నుతులు గొనుచుఁ, గంటఁబడె నాకు గలనను♦గంటి వేల్పు.

రాఘవపాండవయాదవీయము, ఆ 1.

సీ. జడముడిపోలఁ గాదు♦ జాహ్నవీనదితోడ, మేనగమునమున్న ♦ మెలఁతతోడ
బిక్కలఁ బ్రబలించు♦ ప్రమథవర్గముతోడ, జయవెట్టు దేవతా♦సమితితోడఁ
బొగడెడు బ్రహ్మల♦పుడుక పేరులతోడ, నటన మిన్నందిన ♦ నందితోడ
గాలిచే వల్లనఁ♦గదలు సామ్ములతోడఁ, బులితోలు పట్టు ది♦వ్వలువతోడఁ
గీ. బొలుపు మిగిలిన వలపుఁ బో♦భూతితోడ, మహిమ దగుకొత్తురుద్రాక్ష♦మణులతోడ
గ్రమ్మనాదలఁ జంద్రిఖం♦డమ్ముతోడ, నమరిన మహేశ్వరుండు ప్ర♦త్యక్షమయ్యె.

శృంగారమల్హణచరిత్ర, ఆ 8.

అర్ధనారీశ్వరుఁడు

సీ. పులితోలు రెంటెంబు♦ వలిపట్టు రెంటెంబు, కటిమండలంబున♦ గరిమఁ దనర
భసితాంగరాగంబు♦ బహుగంధయోగంబు, బాహుమధ్యంబునఁ♦ బరిఢవింప
శీతాంశునవకాంతి ♦ చేఁబంతి పూబంతి, యుత్తమాంగంబున♦ నొప్పుఁ జూపఁ
గండపెండేరంబు ♦ కలితమంజీరంబు, పాదపద్మములందుఁ ♦ బ్రబలి నటింప
గీ. నర్ధనారీశ్వరస్వామి♦యై తనర్చు, దక్షపురిభీమలింగంబు♦దయ దొసంగ
నర్థిఁ గలనాఁకుఁ బ్రత్యక్ష♦మైనఁ జూచి, మోదమిగురొత్తఁ బాదాబ్జ♦ములకుఁ బ్రొక్కి

రుక్మాంగదచరిత్రము, ఆ 1 ప 29.

సీ. విన్నలపైఁ బాఱు♦ వెల్లమిత్తపుజల్లి, చలువలబచ్చు డొం♦గలువకచ్చు
పుటియలచొక్కీల ♦ పాలుపైనతడపాలు, పన్నగవిసరము♦ బన్నసరము
బలుకులబూది కో♦మ్మలపులుజవ్వాది, వేలిమి మెకము వి♦సాళకుకము
చాఱలరెంటెంబు ♦ పన్నంపు రెంటెంబు, భాలువండులనాలు♦ పసిఁడి నాలు(
గీ. జమునిశిరము నుమణినూపు♦రము నుమెఱయు, మురుపు గలిగిన తోడుగు వా♦వురము
కరుణ నయనాంబుజంబులఁ ♦ గడలుకొనఁగ, నెదుటఁ గనుపట్టె నర్ధనా♦రీశ్వరుఁడు

వరాహపురాణము, నం. మ. ఆ 9 ప 86

సీ. గడితంబుఁ బూవన్నె♦ పాదలచుప్పటియును, పసనిన బంగారు ♦ పట్టుచేల
రుచిరాభినవమైన ♦ రుద్రాక్షమాలికల్, మురువైన యొంగు మంజి♦ముత్యాలసరు
భువనాభిరామమౌ♦ భూత్యంగరాగంబు, సారకాశ్మీరప♦టీరచర్చ
భూరిలోభాకీర్ణ♦భుజగభూషణములు, మణిమయతపనీయ♦మండనములు

గీ. పాండురారుణవర్ణ♦విభ్రాజరూప, గాత్రమునఁ గల్గి శృంగార♦గరిమ వలను
నర్ధనారీశ్వరేశ్వరుం♦డభవుఁడింక, మౌళి భక్తాళినవనంబు♦కొనుపుచుండు. 143

శివలీలావిలాసము, ఆ 2 ప 150.

సీ. శార్దూలచర్మంబు ♦ మార్దవచేలంబు, భూతియుఁ గస్తూరి ♦ బోలుపుమిగులఁ
బాములహారముల్ ♦ పద్మాక్షిఖండంబు, సీమంతరేఖయుఁ ♦ జెలువుదనర
మిన్నేటినటనయు ♦ మేలిమిశానయు, ఫణికుండలము దంత♦పత్రికయును(?)
నూప్మస్తనంబు వి♦జృంభితకుచమును, మహనీయసౌందర్య♦మహిమ లరర

గీ. నర్ధనారీశ్వరాకృతి♦యమరఁదాల్చి, వరగశూలాంకుశాభయ♦వరదహస్త
సరసిజాతుం డగుచు మించి ♦ నదమలమతిఁ, జారు తేజోమయుం డైన♦శంకరుండు.

వైశ్యపురాణము, ఆ 2.

శ్రీరంగశాయి

సీ. దక్షిణహస్తోప♦ధానవిధానుఁడై, పలవ్రిక్కగా నొత్తి♦గిలినవాని
నాజానుదీర్ఘత్వ♦మఖిలవేద్యంబుగా, నెడమబాహువుసాఁగ♦విడిచవాని
వామకుంచితోత్కుంచి♦తాగ్రజానుకముతై, యుండనంఘ్రులు సాఁచి♦యున్నవాని
నాకస్మికస్మిత♦వ్యాకోచలోచన, యుగకోణములఁ గృప♦యొలుకువాని

గీ. జలధిని శ్శేషభూషణ♦శ్రమహిమాచ, లాగ్రవిశ్రాంతనవమేఘ♦మనఁగ శోభ
శయనశయుఁడైనకోమల♦శ్యామలాంగు, రంగపతిఁ గాంచె భారతీ♦రమణుఁ డపుడు.

కవికర్ణరసాయనము, పీఠిక, ప 40

సీ. ఒసపరిపసమించు♦పసిఁడిదుప్పటివాని, శుభమైన యురమునకౌ♦స్తుభమువాని
జెలిదమ్మి రేకులఁ ♦ దెగడుకన్నులవానిఁ, గమ్మకస్తురితిల♦కంబువానిఁ
దొలుకులుకుగిలుకుఁబా♦వలఁ జరించెడువానిఁ, జలువతావుల సెజ్జ♦సలదువాని
నింద్రనీలపుడాలు♦గేలువర్ణమువానిఁ, సిరిమురుల్ గొలుపు మై♦చెలువువాని

గీ. మకరకుండలదీప్తిడం♦బరమువాని, డంబు నెఱపెడు మణికిరీ♦టంబువాని
రంగనాయకుఁ గాంచి సా♦ష్టాంగనతులు, సలిపితన్మూర్తిమంతయుఁ గలయఁ జూచి.

ఉ. తమి యమరంగ నొక్కొకటిఁ ♦ దక్కఁగ నేలెడు నార మద్విలో
కమలత నీకిరీటముగ ♦ గస్తురినామము నద్వ్యమోము హా
రములును వైజయంతియు న♦వక్షలరత్నము శంఖచక్రము
శ్యములును బొడ్డుఁదామరయుఁ ♦ గంకణకాంచిపదాంగదాదులున్. 15(

కళాపూర్ణోదయము, ఆ 2 పద్య 142, 143.

సీ. అమ్ఘ్రాన వనమాలి♦కాగతభృంగమో, శ్రీవత్సమో విభ♦జింపరాదు
జఘనసీమ సువర్ణ♦శాటీద్యుతియొ నాభి, నలినపరాగమో ♦ తెలియరాదు
పదమున దేవతా♦పగవీచియో నఖ, రేందుమరీచియో ♦ యెఱుఁగరాదు
తనువున నర్చనా ♦ దత్తసూనంబులో, పాఁపమేపారలో యే♦ర్పఱుపరాదు
గీ. కాంచితేమనోజకించిదాకుంచితాంఘ్రి, యోగమిలారములోత్తఁగా♦నొత్తిగిల్లి
కటినొకకరంబుసాఁచియొ♦క్కటికలాడ, నమరఁబవళించియున్నరం♦గప్రభుఁడు.

చంద్రభానుచరిత్రము, ఆ 2 ప 118.

సీ. నికటాత్తశశిభాను♦లోకటనహనత్రిమా, కరముల శంఖచ♦క్రములు మెఱయ
శ్రీకాంతవక్షస్స♦లీకౌస్తుభంబున, బంగారుపత్రిమవాఁ♦బత్రిఫలింప
ఛత్రాయమాణశే♦షఫణామణిప్రభ, దినవాథదీప్తులఁ ♦ బొనుగు వఱుప
వాయుభక్షులు మునీ♦శ్వరులు నూరలు నంఘ్రి, సరసిజమ్ములపైని♦శిరసు లొగ్గ
గీ వాసవానల యమ దైత్య♦వరుణ వాయు, నైశ్రవణ శర్వగీర్వాణ♦వరులుగొలువఁ
గమణఁ బ్రత్యక్షమయ్యె భ♦క్తప్రజాంత, రంగవాఁఛాప్రదాయిశ్రీ♦రంగశాయి.

వైజయంతీవిలాసము, అ 4 ప 118.

సీ. తలగడగా నిడి ♦ తలమూఁదివలచెంపఁ, గుడిహస్త మెత్తుగా ♦ నిడినవాని
మేలిచేఁదోడవ్రులు♦ మెఱుఁగుదాపలుమించు, వెఱకేలుకటిఁజాఁచి♦మెఱయువాని
సిరి మేనిపొందునఁ ♦ జిత్తంబు సొగయింప, సరమోడ్పుఁగన్నుల♦నమరువాని
వాకుంచితోన్నతం♦బగువామపదమున, బిరుదునూపురము శో♦భిల్లువాని
గీ. మొలకనగవులఁదెలివొందు♦మోమువాని, మెఱుపుగలమేఘరుచిఁబొల్చు♦మేనివాని
నురగశయ్యపై నొఱకిలి♦యున్నవాని, సకలశుభదాయి శ్రీరంగ♦శాయిఁగనియె.

శ్రీరంగమహాత్మ్యము, భై. ర. అ 1 ప 80.

సీ. పఱుపుగాఁ బఱచిన ♦ ఫణిరాజభోగంబు, నవరత్నసింహాస♦నంబుగాఁగ
నలఘూపధానంబు♦ నాజానుదీర్ఘంబు, లగు చేతులరిశంఖ♦యుగముఁ దాల్ప(?)
యభినవోన్మేషణ♦హృద్యంబైన త్రొలుచూపు, జాయమానదయార♦సంబుఁ గురియఁ
బవళించిలేచుని♦బ్బరమునఁ జెనగొన్న, హారము నేవాని♦తీరుపరుప
గీ. జారినకిరీట మహివైరి♦చక్రదిద్ద, దివ్యమంగళపాంకో♦ద్వృత్తి మెఱయఁ
జంద్రపుష్కరిణీసర♦స్సరిసభూమిఁ, జంద్రునకు రంగశాయి సా♦క్షాత్కరించె. 154

శ్రీరంగమాహాత్మ్యము, క. వ ఆ 4.

సీ. ఆమృతాంశుమూర్తిపై ♦ నంకంబు పొంకంబు, బెరగుపన్నగశయ్య♦నొరగువాని
జాచియుఁ జాపని♦చరణపద్మంబులు, కమ్ర లేదోడలపై♦నమరువాని

ముఖచంద్రమండల♦సఖచంద్రిక యనంగ, సెలవుల చిఱునవ్వు♦చిలుకువాని
తలగడచాఁచిన♦దక్షిణహస్తము, నభయదానాభిన♦యంబువాని
గీ. వలుదమణులయనర్ఘకుం♦డలకిరీట, తారహారాంగదప్రభా♦తతులవాని
దివ్యమంగళవిగ్రహు♦భవ్యతేజు, రంగనాయకుఁ గోర్కె లూ♦రంగఁ గనిరి.
శ్రీరంగమాహాత్మ్యము, క. వ. ఆ 9.

వటపత్రశాయి

సీ. కోమలాంఘ్రి మట్టియాకునఁ బవ్వళించి చూ,పట్టెడు బాలరూ♦పంబుతోడఁ
బాణియుగ్మంబునఁ ♦ బదిలంబుగాఁ బట్టి, మొగమునఁ నిడు పదాం♦బుజముతోడఁ
జరణాంగుళీపాన♦జాతలాలాభిషి,క్తంబైన చిన్నిహా♦రంబుతోడఁ
బూని చూడ్కులకు బ్ర♦హ్మానందసౌఖ్యంబు, గులుకు నెయ్యపుముద్దు♦జిలువుతోడ
గీ. నతని మనమున నతి రత♦ధ్యానమహిమఁ, దిరము గాఁబాదుకొన్న యా♦దేవరూపు
వెలిఁ బ్రకాశింపఁ జేయుచు ♦ విష్ణుదేవుఁ,డధిక కారుణ్యలీలఁ బ్ర♦త్యక్షమయ్యె.
కళాపూర్ణోదయము, ఆ 8 ప 161.

శార్ఙ్గపాణి

సీ. నునుగాడ్పుదూదినిం♦డినయట్టిచల్లని, పానుపుపై లీలఁ ♦ బవ్వళించి
పటువులై వామంబట్టి♦బలువులోయనవొప్పు, రమచన్నుదోయిఁ బా♦దములు చేర్చి
చెలువుదీపింపంగ ♦ శిరముక్రిందటనొక్క, కేలుదలాడగాఁ ♦ గేలుకొలిపి
బంగారుపలువచే♦ రంగారుకటిమీఁదఁ, జక్కఁగా నొక్క హ♦స్తంబుఁ జాఁచి
గీ. యాన్యకరయుగ్మమునఁ బాంచ♦జన్యమును, దర్శనంబును దాల్చియు♦దర్పమున
నచటి జనముల చూడ్కి ధ♦న్యముగఁ జేయు, శార్ఙ్గపాణిని గొల్చెను♦త్సవమెలర్ప.
కళాపూర్ణోదయము, ఆ 2 ప 148.

సీ. కటిభాగపర్యంత ♦ ఘటితదీర్ఘసువృత్త, విశ్రితభుజములచే ♦ వెలయువాని
యుపధానమైదాని ♦ నుపమింపసరిలేక, మెఱయు హస్తంబుచే ♦ వరలువాని
శంఖచక్రాంకితా♦సంఖ్యతేజోవృత, కరపద్మయుగళంబు ♦ గలుగువాని
గురువార్ధిజాకుచ♦కుంభప్రసాదిత, పదయుగ్మమునను బెం♦పొదవువాని
గీ. దివ్యపీతాంబరముఁ దాల్చి♦దివ్యభూష,ణములు ధరియించి సచ్ఛంద♦నములు పూని
నిర్మలముఖారవిందుఁడై ♦ నెగడువానిఁ, బుండరీకాక్షుఁడై కీర్తి♦నుండువాని. 158

గీ. లలితవిస్తారవక్షస్స్థ◆లంబువాని, బ్రహ్మరుద్రాది సేవ్యుఁడై ◆ పరఁగువానిఁ
గోటిసూర్యప్రకాశుఁడై ◆ గుల్కువాని, శార్ఙ్గపాణిసమాఖ్యనె◆సంగువాని. 159
భార్గవపురాణము, ఆ 3.

వేంకటేశ్వరుఁడు

సీ. మృదుపదాంబుజములు మెఱుఁగుటందెలు పైఁడి దుప్పటియును మొలనుప్పిడియును
మణిమేఖలయు బొడ్డు◆మానికంబును వైజ,యంతియు నురమున ◆ నలరు సిరియు
వరదహస్తము కటి◆వర్తిలు కేలు శం,ఖము చక్రమును దాల్చు◆కరయుగంబు
తారహారంబులు ◆ చారుకంఠంబు ని,ద్దపుఁజెక్కులును నవ్వు◆దసుమ పసలు
గీ. మకరకుండలములు నుదు◆రురలఁ దెగడు, కన్నులును నోష్ఠనాసయుఁ◆గలికిబొమలు
ముత్తియపునామమును రత్న◆ముకుటవరము, నెసఁగఁగను బట్టు శ్రీవేంక◆టేశుఁ జూచి.
కళాపూర్ణోదయము, ఆ 2 ప 125.

సీ. పొడుపుగుబ్బలిమీఁదఁ◆బొడుచు భానునిలీలఁ, గలకిరీటము తలఁ◆గలుగువాని
నలచందురునివెన్నఁ◆జఱచు నెన్నుదుటిపై, ముత్యాలతిరుమణి◆మురువువాని
మొసలివామింటుల ◆ మిసమిసల్ దీపించు, నొసపరికుండల◆యుగమువాని
పెలవులతుదకెక్కు◆చిఱునవ్వుడాల్ పెక్కు, తళుకులేఁజెక్కులఁ◆గులుకువాని
గీ. కలువతామరకొలముల◆వలువఁజేయు, చూపులను జలివేఁడియుఁ ◆ జూపువాని
విమలలావణ్యజలనిధి◆వేలఁ బొడము, పగడ మన నొప్పు నాతెఱ◆సొగసువాని
సీ. తలనిల్లుగట్టువ్ర◆తంబుల రాయని, తోమనిపళ్లెల◆ సేమగాని
చేకెడుబియ్యాల◆యోరెముల్ దినువాని, కోణంగిసేసల◆నాణెగానిఁ
గానుకలకుబడ్డి ◆ కాసులుగొనుజాని, ముక్కోటితీర్థపు◆టెక్కులాని
అడుగడ్డుకప్పముక్కు◆లందెడిదేవునిఁ, గూఁకటిబూడిద ◆ గుత్తవానిఁ
గీ. శుక్రవారపుసేవల◆సొగసువాని, మానినులఁ గోరి వలపించు ◆ మాయలానిఁ
దిండిముండయగారిని ◆ దిగళిగురునిఁ, గాంచి సేవించి సంతోష◆కలితు లగుచు.
ఘటికాచలమాహాత్మ్యము, ఆ 2 ప 40-44.

సీ. ఇలఁ జూపువలచేయి◆వెలిదమ్మికముదోయిఁ, జెలఁగువానిఁ బయోధి◆మెలఁగువాని
దట్టిఁ జేర్చినవంకి ◆ గట్టుమీఁదటి బొంకిఁ, దనరువానిఁ బురారి◆నెనరువాని
నెడమపెందొడఁ జేలు◆నెడఁ జేరిచినయాలు, నెసఁగువాని శుభంబు◆లొసఁగువాని
నిండుబంగరుపట్టు◆కొండవంచినమెట్టు, వెలయువాని శుకాత్మ◆నొలయువాని

గీ. చికిలిజిగిచుట్టుకత్తి జే◆జేలుబత్తి, సెలపువాని సురారుల◆బలపువాని
వేంకటస్వామిఁ గనుఁగొని◆వినయవినమి, తాంగపైఁ ఖరి మెఱయ సా◆ష్టాంగ మెఱఁగి.
చంద్రభానుచరిత్రము, ఆ 5 ప 57.

సీ. సద్భక్తి రెండవ◆చక్రవర్తి యొసంగు, దంభైనవరకిరీ◆టము ధరించి
రవివంశజుండైన◆ రాఘవుఁ డిచ్చిన, గణుతింపరాని భూ◆షణముఁ దాల్చి
తనకు ముత్తాతయౌ◆ ధర్మజుఁ డిడినట్టి, ఘనమైనయొడ్డాణ◆మును బ్రపరచి
బహుయుగాంతరము భూ◆పాలు గర్పించిన, యనరేంద్రమణులు వ◆క్షమునఁ దాల్చి
గీ. రూప గాంభీర్య సద్గుణ◆రూఢమహిమ, నిమ్మహాదైవశ్రీవేంక◆టేశుఁ జూచి
శరణు శరణని మ్రొక్కి సా◆ష్టాంగముగను, నిడుచు నక్కృష్ణవర్ధనుఁ◆డెలమితోడ.
వైశ్యపురాణము, ఆ 6.

సీ. వలరాజుగాన్పు చి◆ల్వలరాజు పాన్పుగ, ల్వలరాజు తోఁబుట్టు◆గలుగువాఁడు(?)
కడలేనికష్ట మె◆క్కడలేని బల్మి ని, క్కడబోని చెల్మి సం◆గరమువాఁడు
కరివెన్నుఁ బాయని◆నక్కరిఁ గన్న మాయతో, లక్కరిఁ గన్న మాయమ్మ◆చక్కరికెవాఁడు
కరమున్న రూపు వ◆త్కరమున్న చూపు మె, క్కరమున్న బాపు చి◆క్కులుఁగువాఁడు
గీ. మేలువాఁడు జగత్త్రయ◆మేలువాఁడు, నోమువాఁడు వరం బిచ్చు◆నోమువాఁడు
వన్నెవాఁడు దలంచు ము◆న్నెవ్వనాఁడు, యాశ్వయుండగు శ్రీవేంక◆టేశ్వరుండు.
వేంకటేశ్వరవిలాసము, ఆ 1 ప 24.

మాధవుఁడు

సీ. శంఖచక్రములు హ◆స్తముల శోభిల్లంగఁ, బీతాంబరచ్ఛాయ◆ భాతిమీఱ
మణికుండలకిరీట◆ మౌక్తికహారముల్, కడునొప్ప మేను మే◆ఘమును నవ్వ
వనమాలయురమునఁ◆ దనరఁ జక్కఁదనంబు, కోటిమదనులెట్లు◆ సాటియనఁగ
వామాంకమున లక్ష్మి◆ ప్రేమతో నుండంగఁ, గోటిసూర్యప్రభల్◆ కొమరుమిగుల
గీ నిత్యముక్తులు బ్రహ్మాది◆నిర్జరులును, నారదాదులు నప్సర◆స్స్వరసాత్తు
లలరి సేవింపఁ బ్రత్యక్ష◆మయ్యె మాధ, వుండు భూవిశ్వులు భజింపు◆చుండనపుడు.
భార్గవపురాణము, ఆ 7.

వరదరాజస్వామి

సీ. తనశంఖరుచికి నా◆తనిమనస్సు తోడ్పడ, యంబు ప్రత్యుత్థాన◆ మాచరింపఁ
దనచక్రమునకు నా◆తని దివ్యతేజంబు, గురుభావమున నెదు◆ర్కొలుపు సేయఁ

దనర్పుపొలతి కాం♦తనిభక్తి నెనరు పెం పెనఁగఁ గౌఁగిటఁ జేర్చి♦ దాస్యకొసఁగఁ
దనకౌస్తుభమున కాం♦తవిశుద్ధచిత్ప్రకాశము మైత్రి సెలవుము ♦ సరస మాడ
గీ. వరదరాజదేవుఁడు భక్త♦వత్సలుండు, మిగులఁ గనుపట్టె నతఁడు స♦ద్విగదధీశుఁ
గని పులకితాంగుఁడగుచును ♦ వినుతిజేసి, పాడుచు భజించె నెంతయు♦ భక్తిమీఱ.

కళాపూర్ణోదయము, ఆ 2 ప 132.

రామేశ్వరుఁడు

సీ. ఆదికనాదిరై ♦ యాచంటపురిలోన, లలిఁ బరబ్రహ్మమై ♦ వెలసినాఁడు
పరశురామాదిశుం♦భద్బ్రాహ్మణోత్తముల్, దయఁబూజఁజేయఁగాఁ♦దనరినాఁడు
ప్రేమతో దశరథ♦రామభద్రుండంత, నెతిఁ బ్రతిష్ఠ యొనర్ప ♦ వెలిచినాఁడు
ఒడయనంబి తానర్చ♦చున్నపూజకు మెచ్చి, పరమనాచికిచంటఁ♦బలికినాఁడు
గీ. జలజజాతామరాచ్యుత♦స్తవవినోద, సకల నిగమాంతమార్గసం♦చారభూరి
విశదఘనదివ్యమంగళ♦విగ్రహుండు, శాశ్వతైశ్వర్యధుర్య రా♦మేశ్వరుండు. 167
సీ. ఏదేవదేవుని ♦ యిల్లాలు ప్రాలేయ, శైలసంభవపార్వ♦తీలతాంగి
ఏమహాదేవుని ♦ ధామంబు పారిష, దాధారమగురజ♦తాచలంబు
ఏసదాశివసూను ♦ లింద్రాదివందితుల్, వీరభద్రకుమార♦విఘ్నపతులు
ఏచంద్రమౌళిస♦మిద్ధభవ్యగుణంబు, లఖిల వేదాంతర♦హస్యకృతులు
గీ. అతఁడు బ్రహ్మాండభాండభా♦సిత సమస్త, జంతురక్షాకటాక్ష♦చక్షణుండు
పరమ నాచీకుచోద్భవ♦ప్రాభవుండు, శాశ్వతైశ్వర్యధుర్య రా♦మేశ్వరుండు.

ఒడయనంబివిలాసము, ఆ 1.

భైరవుఁడు

గీ. హస్తములు రెంట నందంద♦ యదిమి యదిమి, తాటిపండారగించెడు♦ చీటకమున
నత్యయంబున బ్రహ్మాండ♦మాస్వదించు, భైరవుం డిచ్చుఁగాత శో♦భనము మనకు.
మ. క్షయకాలంబున సింధుసాగర రసా♦స్వాదాతిరేకంబునన్
నయనాబ్జంబులు ఘూర్ణితంబులుగ సం♦ధ్యాకాలరాత్రీకర
ద్వయతాళామగతిప్రకారమున న♦వ్వారి న్మహోన్మత్తముం
బ్రియమేపారఁగ నాడు భైరవుఁడు గ♦ల్పించున్మహైశ్వర్యముల్. 170

కాశీఖండము, ఆ 5 ప 81, 82.

సీ. పగడంపుఁజిగురుజొం♦పముసొంపువిహరింపు, కడునొప్పకుఱుచకెం♦జడలవాఁడు
విదియచందురుతోడ ♦ వీడుఁబోఁడాడెడు, రమణీయదంష్ట్రాంకు♦రములవాఁడు
సీధుపానక్రీడఁ ♦ జెంగల్వపూచాయ, దొంగలించెడుకన్ను♦దోయివాఁడు
క్రొత్తనీలాలరం♦గునకు నించుకమించి, మెఱుఁగారు నల్లని♦మేనివాఁడు
గీ. పృథివి కవతంసమణియైన ♦ బిట్రగుంటఁ, దానకంబుగ నవతార♦మైనవాఁడు
భైరవస్వామి సకలసం♦పదలనొసఁగి, మనుచుఁ జిల్లరవెన్నయా♦మాత్యవరుని.

శకుంతలాపరిణయము, ఆ 1.

భీమేశ్వరుఁడు

సీ గజచర్మమెన్నఁడో♦కాని నిచ్చలు గట్టు, పసిఁడికమ్ములపట్టు♦పచ్చడంబుఁ
భసితమెన్నఁడో కాని♦ప్రతిదినంబునలందు, మలయజంబురంగ♦మదము గూర్చి
నిడుదపాములరాజు ♦ తొడవు లెన్నఁడో కాని, తారహారములు ని♦త్యము ధరించు
నృకరంకరుండమా♦లిక లెన్నఁడో కాని, ధరియించుకల్హార♦దామ మెపుడు
గీ కాటనడుచక్కి నెన్నఁడో♦కానియుండు, దక్షవాటినుపర్ణసౌ♦ధములమీఁద
నెన్నఁడో పిశాచులను గాని♦యిందుముఖుల, నెల్లకాలంబుఁదిలఁచు భీ♦మేశ్వరుండు.

సీ. ఒకవేళ ధరియించు ♦ యువనాశ్వుఁ డిచ్చిన, కట్టాణిముత్యాల♦కంఠమాల
మాంధాతృఁ డిచ్చిన ♦ మాణిక్యఖచితకే, యూరంబు ధరియించు♦నొక్కవేళ
నిక్ష్వాకుఁ డిచ్చిన♦హీరాంకురదంబుల, యంగదంబు ధరించు ♦ నొక్కవేళ
శిబిచక్రవర్తి యి♦చ్చినపవిత్రాళంబుల, యొడ్డాణము ధరించు ♦ నొక్కవేళ(?)
గీ. వేడ్కఁ ధరియించు నొక్కొక్క♦వేళయందు, భరతదుష్యంతరంతిదే♦భాగనహుష
నల భగీరథ నృగమహీ♦నాథదత్త, హేమమణిభూషణములు భీ♦మేశ్వరుండు.

భీమేశ్వరపురాణము, ఆ 1 ప 115, 116.

జగన్నాథుఁడు

సీ సకలదేశాయాత♦సర్వజనవ్రాత, సంకులనిజపురి♦సదనమువాని
సకలజనైకభా♦జనభోజనాభిలా,ష్యమహాప్రసాదాతి♦శయమువాని
సపరార్ధ్యమాంతరి♦క్షపదనితాంతస్ఫు,రద్విమానాగ్రిచ♦క్రంబువాని
శర్కరాంక్షీరాజ్య♦సహితనానావిధ, భక్ష్యోపభోగ్యాను♦భవమువాని

గీ. బహుళజలమధ్యమునఁ బెనుఁ◆బాఁపపాన్పు,పై రజస్సక్తి గైకొని◆పవ్వళించు
లీల నఖిలలోకములు గ◆ల్పించువినయ,ధుర్య నారాయణాఖ్యస◆ముద్ధమూర్తి. 18

మార్కండేయపురాణము, ఆ 1 ప 158-161.

రాముఁడు

మ. అమలాంభోజదళాక్షుఁ డక్షతఘన◆శ్యామాంగుఁ డాజానుదీ
ర్ఘమహాబాహుఁడు సంహతోరుకటినో◆రస్కుండు సింహోదువి
క్రముఁడుం డుద్ధతశౌర్యధైర్యకలనా◆కల్పుండు కళ్యాణధీ
రమణీయుండు వెలింగె రాముఁడు గుణా◆రాముండు భూమండలిన్. 185

ఉ. శైశవకేళియందె తన◆సత్త్వము లోకము ప్రస్తుతింపఁగాఁ
గౌశికుఁ డస్త్రకోటి యొసఁ◆గంగఁ బ్రసిద్ధత నొంది తన్మఖ
క్లేశకరున్ సుబాహుఁడను◆కిల్బిషరాత్రిచరున్ ససైన్యుఁ గీ
నాశుని కేర్చి పేర్చి జన◆నాథతనూజుఁ డజేయుఁడై యనిన్. 186

హరివంశము, ఆ 4.

సీ. కన్నెకయ్యమునంద◆నుటితవాకపురీక, నాటకఁ దాటకఁ◆గీటణంచెఁ
దూలకూఁకటినాడ◆లీలఁ గౌశికయాగ, భంజనోత్సాహు సు◆బాహుఁ జంపెఁ
దల యొగగట్టున◆త్రైతి దేవదైత్యదు,స్తరము ధూర్జటిధను◆ర్వరము విఱిచె
నలవోక దొరసి హే◆లాజితాఖిలనృప,స్తోము భార్గవరాము◆దూలఁ దోలె
గీ. దండకావనమార్గసం◆శతనిరోధు, రచితసుజనాపరాధు వి◆రాధు నఱికె
దళితసకలామరునిఁ జతు◆ర్దశసహస్ర,దితిజముఖురుని ఖరుని వ◆ధించెఁ గడిమి.

శ్రీరంగమాహాత్మ్యము, ఖైర. ఆ 2 ప 356.

సీ. కూఁకటిముడికిసై◆కతులు గూడవివాఁడె, బెదరక తాటక◆బీఁచ మణఁచె
గాధేయుఁ డొనరించు◆క్రతువును రక్షింపఁ, బెక్కండ్రు దైత్యుల◆నుక్కణంచె
నవనిపై విలసిల్లు◆నఖిలరాజన్యులు, వేఱ్ఱిలఁజూపగలేని◆విల్లు విఱిచె
ఘోరాటవులలోనఁ◆గుఱిమ్మరునప్పుడు, ఖరదూషణాది రా◆క్షసులఁ జంపెఁ
గీ. బాదరజమున నొకరాయిఁ◆బడఁతిఁ జేసె, లీల మాయామృగంబును◆గూలనేసె
రాజమాత్రుండె మేదినీరక్షకుండు, రామభూపాలుఁ డాదినా◆రాయణుండు.

మొల్లరామాయణము, సుంద. ప 64.

సీ. సిగకు నందక వెన్క◆జిరలాడుకురులతో, లాగియూ ఘట్టికు◆ల్లాయిదనరఁ
జిన్నారినొసటికోఁ◆జెమటంయూడిగములు, వలిపెంపుచల్వపా◆వడలదుడుప

నునుసెవందయురంబు♦నను జీరసరిపెణల్, మిన్నజన్నిదముతో♦ మేలగొనఁగ
బెడఁగుచెంగావిచ♦ల్లడముపై బిగియించి, కట్టిన క్రొంబట్టు♦దట్టిదనర
గీ. సంజకెంజాయదగు నీల♦జలదమనఁగ, మెఱుఁగుటెఱమట్టిజిగిదొట్టి♦ మేను మెఱయ
జికిలినాసాకరంబునఁ♦ జెలువుగులుకఁ, గరడి వెలువడివచ్చు రా♦ఘవునిఁ గాంచి.

దశావతారచరిత్ర, ఆ 6.

సీ. అన్నదాస్యమెతన♦కెన్న భాగ్యము గాఁగ, నున్న సౌమిత్రితో♦నున్నవాని
క్షీరాబ్ధిఫేనవి♦ శేషాభచామర, వీజ్యమానాంగుఁడై ♦ వెలయువానిఁ
బూర్ణేందుసంకాశ♦భూరిసితాతప,త్రచ్ఛాయ చేతను ♦ దనరువాని
భవపద్మభవశచీ♦ధవముఖ్యదేవతా, సేవ్యమానుం డౌచుఁ♦ జెలఁగువాని
గీ. నిజశరీరంబు జగము గా♦ నెగడువానిఁ, బరుని కన్నను బరుఁ డౌచుఁ♦ బరగువాని
నక్షర మనంత మవ్యక్త♦మనఁగ నుండు, వాని జగదుదయాదులఁ♦ బూనువాని.

భార్గవపురాణము, ఆ 4.

సీ. మంజులగతి రత్న♦మంజీరములు పాద,కంజంబులను ఘల్లు♦ఘల్లు మనఁగఁ
బట్టుదట్టీలాగు♦పైనున్న కటిసూత్ర, కనక కాంతి జిగాల్జి♦గాలనంగ
మండిత నవరత్న♦ కుండలోపేతమౌ, గండదీప్తి ధగాల్ధ♦గాలనంగ
మోమునందు బులాకి♦ ముత్తియంపుగరంబు, మేలిడాలు ధళాల్ధ♦ళాలనంగ
గీ. శిరమునందుఁ గిరీటంబు♦ చెన్ను మిగుల, వేణికుచ్చులఁ బిరుదులఁ♦ వెలయుచుండఁ
గాకపక్షవిలాసంబు♦ గ్రందుకొనఁగ, రాముఁ డరుదెంచె సహజాభి♦రాముఁ డగుచు. 191

సరసభూపాలరాజీయము, ఆ 1 బాల.

బలరాముఁడు

క. కమలాప్తుఁడు దేవకిస,ప్తమగర్భముఁ జేరి పిదపఁ♦ దనయోగముచే
విమలంబౌ రోహిణిగ,ర్భమునఁ బ్రవేశించిపుట్టె♦ బలరామాఖ్యన్. 192
గీ. గర్భసంకర్షణమునను సం♦కర్షణాఖ్యఁ, గలిగె బలరామునకు నంతఁ♦ గంసభీతి
రోహిణీకాంత నందుని♦ గేహమున వ,సించి పోషింపఁ బెరుగుచు♦ సీరపాణి.
మ. హరియుం దామను గొల్లగుబ్బెతల గే♦హంబుల్ ప్రవేశింపుచున్
బెరుగుం బాలును గొల్లలాడుమను గో♦పీవృత్తవక్షోజముల్
కరజాగ్రంబులఁ జీరుచున్ గదిసినం♦ గౌగిళ్లఁ జొక్కించుచున్
గర మర్థిన్ విహరించుకేరిసఖసం♦ఘుంబుల్ బ్రశంసింపఁగన్. 194

దశావతారచరిత్ర, ఆ 9.

కృష్ణుఁడు

చ. నునుపగుపచ్చపట్టునఁ గ♦నుంగొన నొప్పఁగ దిండు కట్టి నూ
తనమగు బర్హిబర్హకృత♦దామము నెట్టెము జుట్టి కమ్రికా
ననతరుపుష్పమాలికఁ♦నర్చి నురస్స్థలి నుద్వహించి యిం
పొనరఁగ వేణునాదస♦ముత్సుకుఁడై హరి యొప్పె నెల్లెడన్. 19

హరివంశము, ఆ 6.

సీ. మహనీయమణిమయ ♦ మంజీరములు పూని, పసిఁడితోఁగలిపచ్చ♦పట్టు గట్టి
కమనీయహస్తకం♦కణముద్రికలు దొడ్గి, లలినొప్పుకుండల♦ములు ధరించి
కౌస్తుభవనమాలి♦కాకంఠభూషణ, కమ్రహారములు వ♦క్షమునఁ దాల్చి
కొమరొంద నెఱికప్పు ♦ కొప్పుపై, బర్హిదా,మము చుట్టువేనలి♦మలఁచి తుఱిమి
గీ. మెఱయు మలయజపంకంబు♦మేన నలఁది, తిలక మొప్పారఁ గస్తూరి♦దీర్చి పెట్టి
మదనశతకోటిలావణ్య ♦ మహిమ నొప్పె,నపుడు కృష్ణుఁడు శృంగార♦మున ధరించి

పద్మపురాణము, ఆ 8 ప 201.

సీ. వసుదేవచిరభాగ్య♦వాసనాసారంబు, దేవకీకృతపుణ్య♦జీవనంబు
నందయశోదాజ♦ననసంచితఫలంబు, బలదేవసుకృత సం♦బంధసీమ
రమ్యబృందావనా♦రామకేళికంబు, కంసాదిఖలతమః♦ఖరమరీచి
రుక్మిణీముఖవధూ♦రూపసరోహంస, శుకవాక్యమాణిక్య ♦ సూత్రసరణి
గీ. యానగర మేలుమేలున♦ ♦ యానఁగరము,భూజనమునకు బహుసౌఖ్య♦భాజనము గ
మదనశతమూర్తి వల్లవీ♦మానవస్తు, చౌర్యవిస్ఫూర్తి యదువంశ ♦ చక్రవర్తి. 19

ఉ. గొల్లమిటారి గుబ్బెతల ♦ కోర్కులపంట తదీయమానముల్
గొల్లలుబెట్టుదంట మురు♦సూరిమిఁ గాంచినమేటి రాధికా
పల్లవపాణిభాగ్యపరి♦పాకము నందునిముద్దు నిందిరా
వల్లభుఁడైనశౌరి చెలు♦వంబు లవంబు గణింప శక్యమే. 19

చ. సిరికివరుండు భాగ్యమునఁ ♦ జెల్వమునన్ మరుఁగన్నమేటి ధీ
సరణివిరించికిన్ గురుడు ♦ శౌర్యమునం బురభేది నోటమిం
బరిచినయట్టిజోదు సిత♦భానునివియ్యము సత్కళాప్తిను
స్థిరకృపశౌరి యీమరి ను♦తింపఁగ శక్యమె తద్గుణావళుల్. 199

సీ. ఎల్లలోకనికాయ ♦ మేలువాఁ డజుగన్న,మేలువాఁ డభవుసా♦మేలువాఁడు
మేనిదువ్వలువగో♦మిమ్మంచువాఁ డమరుల,మించువాఁ డసురబో♦మ్మించువాఁడు

నలదమ్మిసూడుదో♦డాలువాఁ డహినొంపు, డాలువాఁ డసితంబు♦ డాలువాఁడు
నిజభక్తకోటిమ♦న్నింపువాఁ డళివేణి, నింపువాఁ డట్టిలో♦ నింపువాఁడు(?)
గీ. నామధారివిదారి గ♦దారిధారి, యదుకులోద్ధారి దారిద♦యావిహారి
సీరిసహచారి యర్యాళి♦ సిరిమురారి, జేరి యీశౌరి సేవ్య సౌ♦వ్వారివశము. 200

ముకుందవిలాసము, ఆ 1 ప 132-213.

సీ. ఒకకాంతయొరఁగిన♦ సికమీఁదిదుడిపువ్వుఁ, దెత్తుల వొరయఁ జా♦యెతులఁజొప్పి
పన్నిటిచినుకులఁ♦ బదనైన నికరంపుఁ, గస్తూరి వరతిల♦కంబుఁ దీర్చి
గంబూరమించి క♦దంబంబు చేసిన, పలుచని కుంకుమ♦ కలప మలఁది
చెక్కుటద్దములపైఁ♦ జికిలివెన్నెలసోన, లొలికెడు కట్లాణి♦యొంట్లు దాల్చి
గీ. మెఱుఁగుఁజంద్రికగోణము♦చెఱఁగుడాలు, వలిపెపతివాటుపువ్వుటి♦వెలికిఁగ్రమ్మ
మినుకు వకెంపుఁబావల♦మెట్టియొక్క, యతివకై దండయొసఁగనొ♦య్యారమెసఁగ.

చంద్రభానుచరిత్రము, ఆ 1 ప 89

సీ. మారుతాసురుఁదున్మించె♦ మద్దులఁబెకలించెఁ, గిరిసివత్సకుఁజంపెఁ♦దునిమెబకుని
నఘదానవునిఁ గూల్చె♦ నలరి కాళియునొంచె, దవశిఖిమ్రింగెగో♦త్రమ్ము ధరించె
శంఖచూడునిఁ దేర్చె♦సాధించె వృషదైత్యుఁ, గేశి నణంచెము♦గించె వ్యోము
జాణూరుఁ డెగటార్చెఁ♦జక్కాడెఁ గంసునిఁ, దపిలియొయ్యనఁ గాల♦యవనుఁజిదిమె
గీ. నల జరాసంధముఖ్యులౌ♦ఖలులఁ దఱిమె, ద్వారకయనంగ నొకరాజ♦ధానినిలిపె
బాంధవులకెల్ల నిత్యశు♦భంబు లొసఁగె, మనుజమాత్రుండె దేవకీ♦తనయుఁడరయ.

రుక్మిణీపరిణయము, కూ. తి. ఆ 1 ప 123.

సీ. తొడలు తలాడగా♦నిడి రుక్మిణి భజింపఁ, బదము లొత్తుచు సత్య♦భామకొలువ
నురటిచేకొని భద్ర♦శుశ్రూషఁ గావింప, విరిచామరము మిత్ర♦విందయిడఁగఁ
గాళింది వేడ్కతోఁ♦ గాళంజిఁ దాల్పఁ జాంబవతితమ్ములపాకు♦మడిచియొసఁగఁ
గొమరు కావలి కేలఁ♦గొని నాగ్నజితి యుండ, జలములగిండిలక్షణవహింపఁ
గీ. గ్రొమ్మెఱుంగులతోడి కా♦ర్మొగులు వోలె, నొప్పు కృష్ణుని చేరువ♦నొప్పహంసి
నిండునెలరీతిఁ ద్వారకా♦నివ్వతనభంబు, పొలుపుఁ జెలిపెడి సత్తమ్మి♦కొలని కెలన.

భర్తృహరిసుభాషితము, ఆ 2 ప 15.

సీ. శ్రీకారసమితి యీ♦చెలువపువీనులకులోఁ, బడి ప్రబంధంబులఁ♦ బడియెనొక్కొ
కరులహస్తంబులీ♦ఘనుని బాహులఁగాంచి, యోడుటచాంచల్య♦మొందెనొక్కొ
యనఁటులీహరితొడ♦లనుబోలఁజాలక, కఱకుచర్మమునిండఁ♦ గప్పెనొక్కొ
చిగురాకులీశౌరి♦ శ్రీపాదతులలేక, తలఁగి నానాఁటడా♦ల్దరిగెనొక్కొ

గీ. కానిచో వీని కిటుల నిఁ◆ష్కారణముగ, గ్రంథములబద్ధమైయుంట ◆ గనలుచుంట
జలజపౌరల పాలఁబడుట కోమలకేళిడుట, సహజవృత్తిగ మఱియేల ◆ సంభవించు.

కుబ్జాకృష్ణవిలాసము, ఆ 1 ప 13.

సీ. కమ్మతావులపీను ◆ కస్తూరితిలకంబు, మోముచందురువందు ◆ ముద్దుగుల్కఁ
గోటిసూర్యప్రభన్ ◆ నీటుమీఱెడుతేజ,గల కౌస్తుభంబు వ◆క్షమునఁ గ్రాల
నమృతబిందుచ్ఛలీల ◆ నలరుచుండెడుగాంణి, ముత్తెంబు నాసాగ్ర◆మునను బ్రేల
దరమధ్యమునయుండి ◆ ధారగాఁబడురీతి, నలముత్తెములసరు◆లమరుత మెఱయఁ
గీ. కరజలజముల రత్నకం◆కణము లలరఁ, దమవుసెన్నెడ రక్తచం◆దనము దనర
మురళిఁ బాడుచు నాడెడు ◆ పుణ్యశీలు, భక్తపరిపాలు వేణుగో◆పాలుఁ గంటి.

రాధామాధవవిలాసము, ఆ 1 ప 4.

సీ. శ్రీరుక్మిణీమనః◆స్సారసమిత్రుండు, మిత్రుండు మన్మథ◆శాత్రవునకు
లసదూనసౌందర్య ◆ హావిశేషుధర్ముండు, ధర్ముండు ఖలకంస◆ధరణిపతికిఁ
జరణకంజాతదా◆సజనతుష్టిమారుండు, మారుండు దానవ◆వారమునకుఁ
బరిధానభాసి◆భాసితచంద్రుండు, చంద్రుండు వృజినాంబు◆జాతములకు
గీ. నిజపదసరోజభజమాన◆రజతధరణి, ధరశరణపద్మభవపురం◆దరముఖాఖి
లామరస్రాతమానస◆కామితఫల,దాయకుం డొప్పు యదువంశ◆నాయకుండు.

సుమనోమనోభిరంజనము, అ 1 ప 73.

చ. అలరుమెఱుంగు రంగు గల◆హాటకశాటికమౌళి ఫాళికా
సిఖ నవపింఛకంబు తుల◆సీదళదామముఁ గల్గినట్టి మే
ఘలలితమూర్తి మానికముఁ ◆ గంబముఁ బోని భుజద్వయంబుచే
వలమి రమావధూటిఁ దెలు◆వందఁ గలం గనుపించె వింపుగన్. 208
ఉ. నెమ్మది యామునాంతరవ◆నిన్ వసియించుచుఁ గావిమోవిపం
దిమ్ముగ వంశిఁగీల్కొలిపి ◆ తద్వివరమ్ముల వంగుళీతతిం
గ్రమ్మరుచుఁ జిమ్మరుచున్ శ్రుతిను◆శిమ్మగ గానముఁ దానమానముల్
గుమ్మని మ్రోయఁ జేయురసి◆కుం గనుగొంటిరె కంటి కింపుగన్. 209

కృష్ణకర్ణామృతము, ఆ 2 ప 7, 14.

సీ. తనయుశస్ఫురణంబు ◆ తనయుశస్ఫురణంబు,వలె శారదంతప్ర◆వర్తిగాఁగఁ
దనచంద్రికాసంబు ◆ తనచంద్రకాశమ,ట్లతిపుణ్యజనసంఘ ◆ హారిగాఁగఁ
దనధర్మభరణంబు ◆ తనధర్మభరణంబుఁ,బోలె సన్మార్గణా◆పాలిగాఁగఁ
దనబంధురాగంబు ◆ తనబంధురాగంబు, కరణి గోపానంద ◆ కరము గాఁగఁ

గీ. తనకు దానవిచక్షణ♦త్వంబు దెలియ, భూరిబుధమోదకర దాన♦వారియగుచు
నతనిగుణములతో పాటి♦యతనిగుణము, లనఁగఁ దగియుండు వను దేవ♦హాత్ముఁ డుఁడు.

సీ. వాని సౌందర్యంబు ♦ వర్ణింపఁగా నేల, నాత్మసంభవ నామ♦ మందియుండ
ముఖపద్మకాంతివి ♦ మొనవిచెప్పఁగ నేల, విధుఁడను పేరట ♦ వెలయుచుండఁ
జికురబృందము పొరుఁ ♦ బ్రకటింపఁగా నేల, జనులెల్లఁ గేశవుం♦ డనుచుఁ బల్క
వాని సెన్నఁడుమును ♦ వాక్రువ్వఁగా నేల, హరిమధ్యమాఖ్యమునఁ ♦ బరఁగియుండఁ
గీ. బుండరీకాక్షుఁడనుటక♦తండె యుచితుఁ, డర్హుఁ డాతఁడె పురుషోత్తమాహ్వయమున
కతఁడె తగియుండు భూమీశ్వ♦రాంకితమున, కిలఁగలఁడె వండు వానికిఁ♦ గులయొకండు.

కాళిందీపరిణయము, ఆ 1 ప 76, 78.

అష్టదిక్పతులు—వారిపురములు

సీ. అమరావతీపురం ♦ బమరవిభుం డేలు, నర్చిష్మతీపురం♦ బనలుఁ డేలు
శ్రాద్ధదేవుం డేలు ♦ సంయమినీపురం, బసురనాయకుఁడు పు♦ణ్యావతి నేలు
నమలావతీపురం♦ బంబునాయకుఁ డేలు, వాయు వేలును గంధ♦వతిపురంబు
నలకాపురంబు య♦క్షాధీశ్వరుం డేలు, నైశాని యేలుఁ జ♦న్ద్రార్ధమాళి
గీ. యానిరి దిక్పాలపురములం ♦ దనవినురుఁడు, రెండవపురంబు నీక్షించి♦ ప్రీతినుండె
నపుడు వర్ణింపఁ దొడఁగిర♦య్యగ్నిలోక, మహిమ సంపద గోవిం♦ద♦మాన్యహితులు.

కాశీఖండము, ఆ 3 ప 204.

అష్టశక్తులు

గీ. సరసిజాలయ సావిత్రి♦సర్వభద్ర, విమల పద్మ మహాదేవి ♦ విలసదీశ
జాహ్నవి యనంగ నెనమండ్రు♦శక్తు లెపుడు, జామరంబులు వీతురు♦ చక్రిమ్రోల.

మహాలక్ష్మీపరిణయము, ఆ 1 పే 25.

ఇంద్రుఁడు

చ. కనియె నతండు దివ్యగణి♦కాజన నేత్రచకోరికానురం
జనహసచంద్రికాలపన♦చంద్రునిఁ జారుపులోమజాఘన
స్తనపరిరంభసంభ్రమన♦శస్ఫుటకుంకుమపంకపౌరభాం
జనలసకాంతిరుంద్రవి భు♦జాబలసాంద్రుని నిర్జరేంద్రునిన్. 914

విక్రమార్కచరిత్రము, ఆ 2 ప 84.

సీ. అతిమోహనాకారుఁ ♦ డై చెలంగెడువాని, నభినవశృంగారుఁ ♦ డైనవానిఁ
గడిమిమై మూఁడులో ♦ కముల నేలెడువాని, నొడలెల్లఁ గన్నులై ♦ వెలయువాని
బొలుపారఁగేల దం ♦ భోళి యొప్పెడువాని, నత్యంతమై భవ్యుఁ ♦ డైనవానిఁ
గేయూరకంకణాం ♦ కితబాహువులవాని, నిమ్మైనమణికిరీ ♦ టమ్మువాని
ఆ. గరుడ సిద్ధ సాధ్య ♦ గంధర్వ కిన్నర, భుజగపతులు గొలువఁ ♦ బొలుపు మిగిలి
తేజరిల్లువాని ♦ దేవేంద్రుఁ బొడఁగాంచి, నెమ్మదమున నంగ ♦ సంభవుండు. 215

వీరభద్రవిజయము, ఆ 2 పే 4.

సీ. మహిమతో ముడిచిన ♦ మందారసుమసౌర, భమ్ము తుమ్మెదల రా ♦ రమ్మనంగ
దివ్యభూషణరత్న ♦ దీప్తులు తోరమై, సకలదిక్కులఁ బ్రతి ♦ చ్ఛాయ లెసఁగఁ
గరపంకజంబునఁ ♦ గ్రాలెడిదంభోళి, మెఱుఁగులు కడు మిఱు ♦ మిట్లు గొనఁగ
గంధర్వకిన్నర ♦ గానవాదంబులు, చెవుల కానందంబు ♦ సేయుచుండ
గీ. దివ్యదుందుభిరవములు ♦ దిక్కు లెల్లఁ, బిక్కటిల్ల దిగీశులు ♦ బెరసి కొలువ
నభ్రమాతంగపతి నెక్కి ♦ యమరలోక, నాయకుఁడు వచ్చె వ్యాగకా ♦ నగరమునకు.

విష్ణుపురాణము, ఆ 8 ప 79.

సీ. శతవాజిమేధసం ♦ స్ఫూర్తపూతమగు మస్తకంబుపై మణికిరీ ♦ టంబు దనర
ప్రతివీరహతజనా ♦ భయదానకరమైన, కరమున శతకోటి ♦ కరము మెఱయ
సుమనోమనఃకాంక్షి ♦ తములైన దశశత, కరుణాకటాక్షవీ ♦ క్షణము లమరఁ
పౌలోమికాకుచ ♦ స్ఫాలనస్నిగ్ధమౌ, నురమున రతనంపు ♦ సరులు మెఱయ
గీ. మెఱుకనగుముద్దుమొగమునఁ ♦ దిలకమమరఁ, బైనవలెవాటుబంగరు ♦ పని మెఱుంగు
వలువచెంగులు జీరాడ ♦ వన్నెమీఱ, సుందరాకృతినుండు పు ♦ రందరుండు. 217

వేంకటేశ్వరవిలాసము, ఆ 2 ప 17.

సీ. వృత్రగర్వస్ఫూర్తి ♦ విదళించినయతండు, పాకసామజమదో ♦ త్పాటనహరి
పరమహీభృత్తుల ♦ భంజించుజిష్ణుఁడు, తఱియైనశరవృష్టి ♦ గురియుఘనుఁడు
మఘశతయాజియౌ ♦ మహితసుధర్ముండు, భువనైకభారంబుఁ ♦ బూనువృషుఁడు
కరమునశతకోటిఁ ♦ గలస్వస్థజీవనుఁ, డమరభోగిమలతో ♦ నలరుభోగి
గీ. శచికుచంబులమకరికా ♦ సముదయంబు, వ్రాయు లేఖర్షభుండన ♦ నద్యహృద్య
మాఘ్యవిచికిలరుచిరస ♦ మాఖ్యఁగాంచు, దేవతాసార్వభౌముండు ♦ తేజరిల్లు. 218

అహల్యాసంక్రందనీయము, ఆ 1.

అగ్ని దేవుఁడు

క. శిఖలయ్యెడును వెలుఁగఁగ, సుఖతరమగునజము నెక్కి • శోభిల్లుచుఁ ద
న్నఖిలమునులు నుతిసేయఁగ, నఖిలేశ్వరుఁ గొల్వ వచ్చె • ననలుఁడు ప్రీతిన్.
వీరభద్రవిజయము, ఆ 1 పే 7.

ఉ. దేవమునీశ్వరుల్ పొగడఁ • దేజము దిక్కులఁ బిక్కటిల్ల
వావిధమార్గు లోకులఁ గ • నంజడ మేషహయాధిరూఢుఁడై
కేవలభక్తియుక్తిఁ గడుఁ • గేరుచు స్వాహనుఁగూడి వేడుకం
బావకుఁ డేఁగుదెంచె విభ • వంబుల పేటికిఁ జక్రిపీఁటికిన్. 220
మహాలక్ష్మీపరిణయము, ఆ 4 పే 111.

యముఁడు

మ. కనిరొం గోమలనీలమేఘనిలస • త్కాలాంజనాకార ఘో
రనిశాతోత్కటదంష్ట్రి నుజ్జ్వలచల • ద్రక్తాక్షుఁ బ్రత్యగ్రకాం
చనవర్ణాంబరు నంత్యకాలదహన • జ్వాలాప్రచండున్ జగ
జ్జనసంత్రాసకు నొక్కదివ్యుఁ బటుపా • శప్రౌఢహస్తోద్ధతున్. 221
అర. ఆ 7 ప 226.

క. చండప్రచండహస్తులు, దండితగతిఁ దన్నుఁ గొలువ • మదమహిషారూ
ఢుండై వచ్చెఁ గృతాంతుఁడు, ఖండితఖండాలదనుజ • గణములు గొలువన్.
వీరభద్రవిజయము, ఆ 1 పే 7.

క. కనుఁగొనిరి నప్పురంధ్రి, జనమణికృతజంతువివిధ • శుభసంచయమునున్
వినుతాచారక్రమమున్, ఘనకల్మషదమును మహిష • గమనున్ శమనున్. 223
శ్రీరంగమాహాత్మ్యము, ఆ 4 ప 790.

ఉ. చండతరోరుకింకరులు • సందడిఁ గొల్వఁగ దేవసంయముల్
దండల నేఁగుదేర వని • తాయుతుఁడై నభమంటి సైరిభో
ద్దండహయంబు నెక్కి నిజ • దండము కేల వెలుంగుచుండఁగా
దండధరుండు వచ్చె మధు • దండను వీఁటికి మోతుపాటికిన్. 224
మహాలక్ష్మీపరిణయము, ఆ 4 పే 111.

నైరృతి

క. మిక్కిలి విభవము మెఱయఁగఁ, గ్రక్కున మానవుని నెక్కి ♦ కడు వేడుకతోఁ
జక్కని నైరృతి వచ్చెను, చుక్కలరాయునిధరించు ♦ శుభగునిఁ గొలువన్. 225

వీరభద్రవిజయము, ఆ 1 పే 7.

వరుణుఁడు

క వానరము నెక్కి వరుణుఁడు, కానుక లెన్నేనిఁగొనుచుఁ ♦ గాంతలుగొలువన్
దానరుగుదెంచె రాజిక, మీనధ్వజహరునిఁ గొలువ ♦ మించినభక్తిన్. 226

వీరభద్రవిజయము, ఆ 1 పే 7.

కుబేరుఁడు

ఉ. మంగళదివ్యసంపదలు ♦ మానుగ నన్నియుఁ గొంచుఁ గిన్నరుల్
ముంగలఁ బేర్మితో నడువ ♦ మోదముఁ బొంది తురంగవాహుఁడై
సంగతి సిద్ధులు న్నరులు ♦ సంయములున్ దను గౌరవింపఁగా
పంగడికానిఁ గొల్వ నతి ♦ సంపద నేఁగెఁ గుబేరుఁ డాఢ్యుఁడై. 227

వీరభద్రవిజయము, ఆ 1 పే 7.

చ కపికులు దేరుబల్మిసిమి ♦ కాంచనరత్నమయూఖముల్ దిశా
వలయముఁ బర్వ నచ్చరలు ♦ వైభవలీల నటింపఁ గిన్నరుల్
బలసి రథంబుచుట్టునన ♦ భక్తినిఁ గొల్వ సరోజబాంధవుం
డిల కరుదెంచెనో యన ధ ♦ నేశుఁడు రాఁగ వియన్నిరీక్షుఁడై. 228

నిర్వచనవిచిత్రరామాయణము, ఆ 3 పే 100.

ఉ. అచ్చరలాడ మాగధులు ♦ హాయని సన్నుతి సేయఁ గిన్నరుల్
చెచ్చెరఁ గొల్వగాఁ మునులు ♦ సిద్ధులు యక్షులు వోడరా పిరుల్
హెచ్చినవేడ్కఁ బుష్పకము ♦ నెక్కి విలాసవతీసమేతుఁడై
వచ్చె నిధీశ్వరుండు విభ ♦ వంబుల పేటికిఁ జక్రిపీఁటికిన్. 229

మహాలక్ష్మీపరిణయము, ఆ 4. పే 111.

ఈశానుఁడు

క. గణనాథులు కొల్వఁగ గో,గణపతివాహనుఁడు భుజగ ♦ కంకణుఁ గొలుకన్.
గణుతింపరానివేడుక, ఫణిధరుఁ డీశానుఁ డరిగె ♦ భవ్యాత్మకుఁడై. 230

వీరభద్రవిజయము, ఆ 1 పే 7.

రాజశ్రేష్ఠులు

సీ. ఇక్ష్వాకు మాంధాతృ ♦ ఋతుపర్ణ యువనాశ్వ, సగర శంతను హరి♦శ్చంద్ర నహుష
రామలక్ష్మణ భగీ♦రథ శశబిందు భా, ర్గవ నిమి సంయాతి ♦ కార్తవీర్య
నల నృగ దుష్యంత ♦ నాభాగ ముచికుంద, పురుకుత్స వైదేహ ♦ పూరు భరత
రఘు దిలీప సుహోత్ర ♦ రంతి పురూరవో, జ్యామఘ తృణబిందు ♦ సోమదత్త
ఆ. భీష్మ ధర్మపుత్త్ర♦భీమ బీభత్సపాం, చాల కేక విరట ♦ సత్యసేన
ముఖ్యనృపుల చరిత♦ములు విన్నఁ జేర్కొన్న, మహితశుభము లొదవు♦మానవులకు

విష్ణుపురాణము, ఆ 6 ప 409.

షట్చక్రవర్తులు

హరిశ్చంద్రుఁడు

సీ. ఎవ్వని మాహాత్మ్య ♦ మెప్పుడు వేదముల్, చెలఁగి సుస్తోత్రము♦ల్సేయుచుండు
నెవ్వని శాసనం ♦ బేడుదీవులరాజు, లకు శిరోభూషణ ♦ లక్ష్మి నొందు
నెవ్వనిక్రతుమ♦హేంద్రాదిసురలకుఁ, బెట్టనికోటులై ♦ పెంపుఁ దాల్చు
నెవ్వని సత్కీర్తి ♦ యీ యజాండం బెంత, యంతయుఁ దానయై ♦ యతిశయిల్లు
గీ. నట్టి మహితగుణాభర♦ణాభిరామ, మూర్తి ప్రత్యర్థి నృపసమ♦వర్తి పగను
పూజ్యసామ్రాజ్యవైభవ♦స్ఫూర్తి నిత్య, సత్యవర్తి హరిశ్చంద్ర♦చక్రవర్తి. 232

మార్కండేయపురాణము, ఆ 1 ప 188.

సీ. నిత్యసత్యవ్రత♦స్తుత్యచారిత్రుఁడై, గౌరీశునానాథు ♦ కరుణవడసె
సమదశాత్రవలోక ♦ జయరమాకాంతుఁడై, రాజసూయమహాధ్వ♦రం బొనర్చె
ధారాధరత్యాగ ♦ ధౌరేయుఁడై వనీ, పకులదారిద్ర్యంబుఁ ♦ బాయఁ జేసె
భుజగనాయకతుల్య ♦ భూరిదోర్దండుఁడై, వసుమతీభరము స♦ర్వమువహించె
గీ. నవనిలోఁ బదునాల్గు మ♦హాయుగములు, పూజ్యసామ్రాజ్యపదవిని ♦ భూతి నెగడె
సకలకకుబంతరాళప్ర♦శస్తకీర్తి, చంద్రమూర్తి హరిశ్చంద్ర ♦ చక్రవర్తి. 233

హరిశ్చంద్రోపాఖ్యానము, శంక. ఆ 1 ప 109.

నలుఁడు

సీ. సౌకర్యరక్షిత ♦ సర్వభూవలయుండై, హరికి సమానాధి♦కరణ మగుచు
స్థిరతరవీర్యసం♦చితమహాసేనుండై, యురగకంకణుని పె♦న్నుద్ది యగుచు
భాసురగురునీతి ♦ పాలనాసక్తుండై, సుత్రామునకు సహ♦శ్రోత యగుచు
జనతానిరుద్ధ శా♦శ్వతభూతిశాలియై, కుసుమాస్త్రునకుఁ బ్రతి♦కోటి యగుచుఁ
గీ. బొగడికకు నెక్కి నిశ్చల♦ బుద్ధి మహిమఁ, బూని తనదానమెప్పుడు ♦ బుధులపాలె
చేయుచున్నాఁడు ధరణిఁ జ♦ర్చింప సార్వభౌమమాత్రుండె నలమహీ♦పాలమౌళి.

షట్చక్రవర్తిచరిత్రము, ఆ 4 ప 3.

పురుకుత్సుఁడు

సీ. తనదానమునను బ్ర♦త్యర్థుల యర్థుల, బ్రియజీవనము లుద్ధ♦రించినాఁడు
తనయిష్టమునను గో♦త్రజుల గోత్రజులను, ఘనతరాజ్యసమృద్ధిఁ ♦ దనిపినాఁడు
తనపురంబునను బ♦ద్మను బద్మనాభుని, నీడితస్థితి నిర్వ♦హించినాఁడు
తనధర్మమున రసా♦తలముఁ దద్రసాతలమునను సమాఖ్య♦నిలిపినాఁడు
గీ. తనభుజాపీఠి నహికూర్మ ♦ దంతిదంష్ట్రి, ధరములకు నూఱటగ ధాత్రిఁ♦దాల్చినాఁడు
సత్యవాచాగరిష్ఠుండు ♦ చక్రవర్తి, మాత్రుఁడే యెంచఁ బురుకుత్స ♦ మహివిభుండు.

షట్చక్రవర్తిచరిత్రము, ఆ 6 ప 8.

పురూరవుఁడు

గీ. ఎలమి ముత్తాతగతిని వా♦హినుల మెఱసి, తాతకైవడి సన్మార్గ♦నీతి నడచి
తండ్రిచొప్పున గూఢక♦ర్తనము సేర్చి, మీఱె నైశ్వర్యంబు మెఱయఁబు♦రూరవుండు.
సీ. తతభేరిభూరిభాం♦కృతులు పర్వకమున్న, పటుకేతుకోటిచా♦పడకమున్న
బహురజఃపాళి య♦భ్రమునఁ గప్పకమున్న, కరిఘటాఘీంకృతుల్ ♦ గాకమున్న
సైంధవహేష లా♦శలు గప్పకయమున్న, రథచక్రఘోషముల్ ♦ రాకమున్న
చటులభటాట్టహా♦సములు పుట్టకమున్న, శరవృష్టి ప్రబలి ముం♦చకయెమున్న
గీ. హితవు గల్గి నవద్వీప♦క్ష్మాపతులు, కట్నము లొసంగి పాదయు♦గ్మంబుఁ గొలువ
దానగాంభీర్యమహిమలఁ ♦ దనరి సార్వ, భౌముఁ డన మించె నమ్మహీ♦పాలమౌళి.

షట్చక్రవర్తిచరిత్రము, ఆ 6 ప 39. 40.

సగరుఁడు

సీ. తనదానధారాళి♦ధారకు సత్కీర్తి, జాలంబు లతుల స♦స్యములు గాఁగఁ
దనసముజ్జ్వలితప్ర♦తాపానలార్చికిఁ, బరభూపతులు శల♦భములు గాఁగఁ
దనజగత్పరిపూర్ణ♦ఘనగుణవల్లికి, నక్షత్రములు ప్రసూ♦నములు గాఁగఁ
దనరూపచంద్రిక♦కునుఁ గామినీలోచ,నములు చకోరసం♦ఘములు గాఁగ
గీ. వినుతిఁ గాంచె నవద్వయ♦ద్వీపభూప, కనకకోటీరమాణిక్య♦కలితదీప్తి
నికరబాలాతపసదావి♦నిద్రితాంఘ్రి, పద్మయుగపాళి తన్మహీ♦పాలమౌళి. 238

షట్చక్రవర్తిచరిత్రము, అ 7 ప 3.

కార్తవీర్యార్జునుఁడు

సీ. నిరతంబుఁ గొల్వఁడే♦దురితంబు లణఁగించు, దాసేవ్యితత్యాగి♦దత్తయోగి
భుజసీమ నిల్పఁడే♦నిజధామసంరక్షి,తాబ్ధిచతుష్కాంత♦నవనికాంతఁ
జెఱసాలఁ బెట్టఁడే♦మొఱసాలఁ బెట్టంగఁ, బ్రథనజయోత్కంఠుఁ♦బంక్తికంఠు
ధృతితృప్తుఁజేయఁడే♦యతితప్తుఁడై వేఁడు, సకలదాహోహాదు♦జాతవేదు
గీ. సకట సామాన్యుఁడే యణి♦మాదిసిద్ధి,సిద్ధికీర్తిఁ భువనప్ర♦సిద్ధకీర్తి
స్నిగ్ధసద్గుణరత్న ప్ర♦సిద్ధమూర్తి, శత్రుసమవర్తి యర్జున♦చక్రవర్తి. 239

దశావతారచరిత్ర, ఆ 5 ప 202.

బలిచక్రవర్తి

ఆ. అతనిసుతుఁడు బలి మ♦హాగ్నికల్పుఁడు శుచి, సత్యసంధుఁ డధిక♦సత్త్వధనుఁడు
విష్ణుభక్తుఁ డఖిల♦విదుఁడు సర్వేంద్రియ,జిత్తు దానరతుఁడు♦శిష్టనుతుఁడు. 240

పద్మపురాణము, ఆ 7 ప 139.

సీ. ఘనగదాదండంబుఁ♦గైకొని యిందిరా,కాంతుఁడు వాకిలిఁ♦గాఁచియుండఁ
దనకు లోఁగాని యు♦ద్ధతులయుద్ధతిమాన్చి, పనిపట్లఁ జక్రంబు♦పంపుసేయ
నేకార్యమునకైన♦లోకపాలాదిక, లనిశంబు దనుబుద్ధి♦యడిగికొనఁగ
లలితరూపవిలాస♦లావణ్యవతులైన, కన్యకామణులాడి♦కములు సల్ప

గీ. స్వర్గలోకంబుకంటెను ♦ శతసహస్రగుణము లెక్కుడుగాఁ గల్గి ♦ ప్రణుతికెక్కు
సుతలమున నేఁడు నున్నవాఁ ♦ డతులకీర్తి, చక్రిసుతవర్తి బలిదైత్య ♦ చక్రవర్తి. 241

దశావతారచరిత్ర, ఆ 4.

సీ. త్రైలోక్యవర్ణితౌ ♦ దార్యశౌర్యాదితో, జ్జ్వలకీర్తి బలిదైత్య ♦ చక్రవర్తి
ఖలజనానీకని ♦ గ్రహవిగ్రహోత్యుగ్రి, సమవర్తి బలిదైత్య ♦ చక్రవర్తి
జగదీశ్వరార్పణే ♦ చ్ఛాప్రకల్పితయజ్ఞ, శతపూర్తి బలిదైత్య ♦ చక్రవర్తి
యవలోకమాత్రనే ♦ త్రానందకరనిరంజనమూర్తి బలిదైత్య ♦ చక్రవర్తి
గీ. స్వకరచక్రపరిచ్ఛిన్న ♦ సకలశత్రు, చక్రవిస్ఫూర్తి బలిదైత్య ♦ చక్రవర్తి
యస్మహాత్మునిఁ దొడరనీ ♦ కలవి యగునె, గ్రైనఁ బోవలతేరిఁ బొ ♦ మ్మసురనాథ.

ఉత్తరరామాయణము, ఆ 4 ప 14.

ఉ. భాగవతాగ్రగణ్యుఁడు కృ ♦ పాపరిపూర్ణుఁడు సత్యభాషణుం
డాగమవేది యజ్ఞపరుఁ ♦ డాహవదోహలుఁ డుజ్జ్వలాత్ముఁ డ
భ్యాగతపూజనుఁడు సక ♦ లార్థిజనాభిమతార్థసంతత
త్యాగపరాయణుండు బలి ♦ దానవుఁ డొప్పు నజేయసత్త్వుఁడై. 243

జాహ్నవీమాహాత్మ్యము, ఆ 2 ప 8.

జనకచక్రవర్తి

సీ. యమనియమాసనా ♦ ద్యష్టాంగవిధముల, స్థిరమైన రాజయో ♦ గీశ్వరుండు
వేదవేదాంతాది ♦ వివిధశాస్త్రార్థముల్, కడదాఁక నెఱిఁగిన ♦ గరకలాఁడు
పరమధర్మార్థక ♦ పథము తేర్పాటుగా, భూమి యేలెడి నృప ♦ పుంగవుండు
మౌనుల కెల్ల స ♦ మ్యగ్జ్ఞానపద్ధతుల్, దెలిపిన పరమోప ♦ దేశికుండు
గీ. పాద మొకకోటి మహదుగ్ర ♦ పావకమున, చరణ మొక్కొటి కర్పూర ♦ చందనమున
నిలిపి సుఖదుఃఖములు సమం ♦ బులుగ నడుచు, జీవసదృశుండు జనకధా ♦ త్రీవిభుఁడు.

యాజ్ఞవల్క్యచరిత్రము, ఆ 2 పే 10.

భోజరాజు

క. భోజుఁడు ప్రసన్నవదనాంభోజుఁడు నిఖిలార్థికల్ప ♦ భూజుఁడు విలస
త్తేజుఁడు సంస్కృతసుకవిసమాజుఁడు రూపాదిజితశ ♦ మాజుఁడు జగతిన్. 244

సీ. భూపకన్యకల ♦ రాచబిడ్డల కెల్లఁ, దిలకమై పుట్టినఁ ♦ జెలువుఁ డితఁడె
కర్ణాదిదాతల ♦ కథ లెల్ల నణఁచి, పేరుఁ గాంచిన దాన ♦ శూరుఁ డితఁడె
సాంగంబులగు చతు ♦ ష్షష్టివిద్యలకును, దానతానకమగు ♦ ధన్యుఁ డితఁడె
తనమోముఁ జూచినఁ ♦ జనుల కెల్లఁ గవిత్వ, సరణిఁ జేకుఱఁ జేయు ♦ చతురుఁ డితఁడె
గీ. నిఖిలరాజన్యమకుటమ ♦ ణిప్రభావి, భాసితాంఘ్రిపద్ముండగు ♦ భోజుఁ డితఁడె
యనుచుఁ గొనియాడుపౌరుల ♦ హర్షభాష, లంబునిధిఘోషమునకంటె ♦ నతిశయిల్లె.

భోజరాజీయము, ఆ 2 ప 52, 94.

దుష్యంతుఁడు

సీ. ఏరాజు భేరికా ♦ భూరినిర్ఘోషంబు, ఘోషంబుపరఁ జేయుఁ ♦ గుటిలన్నృపుల
కేరాజగుణశాలి ♦ భూరిప్రతాపంబు, తాపంబుఁ గూర్చు న ♦ ధర్మరతుల
కేమేటినిజభుజా ♦ న్నతచంద్రహాసంబు, హాసంబుఁ గావించు ♦ నళినిధార
కేధన్యవితరణ ♦ సాధుసంకల్పంబు, కల్పంబునకు వెలి ♦ గాంతి నెఱపు
గీ. నతఁడు కేవలన్నృపుఁడె క్రూ ♦ రాట్టహాస, చకిత చకితాహితాహిత ♦ స్వర్ణపూర్ణ
విశ్వవిశ్వంభరాభరా ♦ విధురవరభు, జాగ్రజాగ్రద్బలుండు దు ♦ ష్యంతవిభుఁడు. 247

శకుంతలాపరిణయము, కృష్ణ. ఆ 1.

దశరథుఁడు

సీ. గోరథంబుల నెక్కి ♦ కులగురుఁ డాదియౌ, తాపసోత్తములు నం ♦ దంద నడువ
భద్రేభములమీఁద ♦ భరతశత్రుఘ్నులు, సరిగాఁగ నుభయపా ♦ ర్శ్వముల నడువఁ
గౌసల్యమొదలైన ♦ గరితలు ముచ్చట, న్నాగంపు పల్లకీ ♦ ల్ముందు నడువ
వెనుక డెబ్బదిరెండు ♦ నియోగములవారు, నాప్తులు నృపులు నం ♦ దంద నడువఁ
గీ. జిమటుపనిగీసములకప్పఁ ♦ జెంపకురులు, నెదను గస్తూరిపట్టెలు ♦ నుదుటితిలక
మలర వెలువడె దశరథుఁ ♦ డౌర ముసలి, సొగసను దువారకామినుల ♦ యుల్లనిగఁగ.

దశావతారచరిత్ర, ఆ 7.

సీ. సుపశాత్రవానేక ♦ తమకతోరకుఠారుఁ, డరిమేఘపటలికా ♦ హానిలుండు
ప్రత్యర్థికరిఘట ♦ పంచాననోగ్రుండు, పృథుపరారణ్యకృ ♦ పీటభవుఁడు
ప్రతివీరకేసరి ♦ ప్రతతిగంధర్వుండు, పటువైరివార్నిధి ♦ బాడబంబు
సాహసవిమతస ♦ ర్పాహితుండికమూర్తి, భీకరాహితగోత్ర ♦ భిదురపాణి

గీ. భూరికరుణాసముద్రుం డు ♦ దారశౌర్య, ధైర్యగాంభీర్యచాతుర్య♦కార్యకార
ణానురాగప్రభావైక♦మానధనుఁడు, ధర్మమార్గవిధేయుండు ♦ దశరథుండు. 249

సత్యభామాపరిణయము, అ 2.

పాండవులు

సీ. అబ్ధివేలాపరీ♦తాఖిలోర్వీభార,ధౌరేయభూజాదో♦ర్ధామదారు
లతిశాస్త్రనిస్త్రింశ♦శతధారధారాభి,హతశత్రురాజప♦ర్వతకలాపు
లకలంకకీర్తి మౌ♦క్తికవరస్రగ్భూషి, తాశావధూకర్ణి♦కాభిరాము
లశ్రాంతవిశ్రాణ♦నాసారపుషితవి,శ్వంభరామర్త్యభూ♦జపరికాండు
గీ. లసదృశప్రాజ్యసామ్రాజ్య♦హాసితశక్రు, లసమబాణోపమానవ♦ర్యాంగసౌకు
మార్యతారుణ్యలావణ్య♦మాననీయు, లింపెసఁగుచుండ్రు పాండవు♦లేవు రెలమి.

క. పంచామరతరులో, హరి, పంచాయుధములొ, గిరీశు ♦ పంచాస్యములో
యంచున్ సకలజనంబులు, నెంచన్ బాండవులు వెలసి ♦ రేవురు ఘనులై. 251

చ. ఒరిమయు భక్తియు న్వినయ ♦ నోర్పు గనంబడఁ, బెద్దపిన్నయం
తరువు లెఱింగి, మాట జవ♦దాఁటక, చెయ్వుల వేఱులేక, యొం
డొరులమనమ్ములో మెలఁగు♦చుండిరి పాండుకుమారు, లెంత నే
ర్పరు! లిల నన్నదమ్ములన♦రాగము వారలదేసుమీ యనన్. 252

విజయవిలాసము, ఆ 1 ప 90, 91.

పాండవులమాఱువేషములు

సీ. కాషాయదండంబుఁ♦గైకొని యమసూతి, కంకుభట్టనునామ♦కంబుఁ దాల్చె
నడబాలతనమున ♦ నధముఁడై పావని, వలలుండనాఁగ న♦వ్వులన నిలిచె
నటవేషమున నింద్ర♦నందనుఁ డొకయేఁడు, పేడితనంబునఁ ♦ బెంపుఁ దొఱఁగె
హయశిక్షకుండయి ♦ యాలగాపరియునై, మాద్రేయు లుండిరి ♦ మహిమఁ దొలఁగి
గీ. కృష్ణ సౌభాగ్యరేఖను♦తప్పి యయ్యు, నిలిచె సైరంధ్రియనుపేర♦నీచవృత్తి
బలపరాక్రమవంతులౌ♦పతులఁ గలిగి, బ్రతుకరా వారు మగుడంగఁ ♦ బతినాథ.

పంచతంత్రము, సంధి. ప 301.

ధర్మరాజు

ఉ. ఆపురమేలు, మేలు! బళి! ♦ యందుఁ బ్రజల్ జయ వెట్టుచుండ, నా
జ్ఞాపరిపాలనవ్రతుఁడు ♦ శాంతిదయాభరణుండు సత్యభా
షాపరతత్త్వకోవిదుఁడు ♦ సాధుజనాదరణుండు దానవి
ద్యాపరతంత్రమానసుఁడు ♦ ధర్మతనూజుఁ డుదగ్రతేజుఁడై. 254

శా. దేవబ్రాహ్మణభక్తిప్రోవు, ప్రియస♦త్కృత్వంపుఁగాణాచి, వి
ద్యావైదుష్యముదిక్కు, ధర్మమునకుం ♦ దార్కాణ, మర్యాదకున్
ఠావౌచిత్యము జీవగఱ్ఱ, హితశి♦ష్టవ్రాతసంతోషణ
శ్రీవజ్రాంగి యజాతశత్రుఁడు మహీ♦భృన్మాత్రుఁడే చూడఁగన్. 255

సీ. అవలఁ బోయినవెన్క ♦ నాడుటెన్నఁడులేదు, మొగముముందఱనంటు♦మొదలెలేదు
మనవిచెప్పినఁ జేయ♦కునికి యెన్నఁడు లేదు, కొదువగా నడుపుట ♦ మొదలెలేదు
చనవిచ్చి చౌకచే♦సినది యెన్నఁడు లేదు, పదరి హెచ్చించుట ♦ మొదలె లేదు
మెచ్చినచోఁ గొంచె ♦ మిచ్చుటెన్నఁడులేదు, మొకమిచ్చకపుమెచ్చు♦మొదలెలేదు
గీ. మఱియుఁ దొల్లిటిరాజుల♦మహిమ లెన్న, నితఁడెపో సార్వభౌముఁడ♦ప్రతిముఁడనఁగఁ
బ్రజలఁ బాలించె సకలది♦గ్భాసమాన, కీర్తివిసరుండు పాండవా♦గ్రేసరుండు. 256

సీ. ఎంతలెస్సఁగనున్న ♦ నంతవేడుకె కాని, ప్రజలకల్మి కసూయ ♦ పడుటలేదు
తనుఁ గొల్చువలె నంద♦ఱనుప్రియంబె కాని, మానిసి వెగటించు♦కైనలేదు
నిచ్చ వేఁడిన నర్థి♦కిచ్చుచిత్తమె కాని, మునుపింతయిచ్చితి♦ననుటలేదు
రేవగల్ ధర్మమా♦ర్జించుదృష్టియె కాని, నాయంబుదప్పిన ♦ నడకలేదు
గీ. కలఁడె యిటువంటి రాజు లో♦కమున నెందు, జలధివలయితవసుమతీ♦చక్రమెల్ల
నేలవలె శాశ్వతముగాఁగ ♦ నీఘనుండె, యేలవలె నన్యులన నాన్ప♦పాలుఁ డలరె.

ఉ. కోప మొకింత లేదు, బుధ♦కోటికిఁ గొంగుపసిండి సత్యమా
రూపము, తారతమ్యము లె♦ఱుంగు, స్వతంత్రుఁడు, నూతనప్రియా
లోపములేనినిశ్చలుఁ డి♦టుల్ కృతలక్షణుఁడై చెలంగఁగా
ద్వాపరలక్షణుండనఁగ♦వచ్చునొకో యల ధర్మనందనున్. 258

విజయవిలాసము, ఆ 1.

అర్జునుఁడు

౨

ఉ. అన్నలపట్లఁ దమ్ములయెడ♦న్ హితమునన్ సముఁడంచు నెన్నఁగా
నెన్నికఁ గన్నవాఁడె, యొక♦రెక్కుడలేక కృపాలకోటిలో
వన్నెయు వాసియుం గలిగి♦వర్తిలు పౌరుషశాలి, పార్థివుల్
తన్ను నుతింపఁగాఁ దనదు♦ధార్మికుఁ డగ్రజుఁ డొప్పు నెంతయున్. 259

చ. అతని నుతింప శక్యమె? శ♦మంతునితమ్ముఁడు సోమవంశమ్మునన్
బతగకులాధిపధ్వజుని♦ ప్రాణసఖుండు కృపారసమ్మునన్
క్షితిధరకన్యకాధిపతి♦కిన్ బ్రతిజోదు సమిజ్జయమ్మునం
దతని కతండె సాటి చతు♦రబ్ధిపరీతమహీతలమ్మునన్. 260

గీ. పాఱఁజూచినఁ బరసేన♦పాఱఁజూచు, వింటికొరఁగిన రిపురాజి♦వింటికొరఁగు,
వేయునేటికి? నలపాండ♦వేయుసాటి, వీరుఁ డిల లేఁడు ప్రతిరథు♦వీరుఁడొకఁడె.

విజయవిలాసము, ఆ 1 ప 92 94.

సీ. ఇంద్రాదిజయకాంక్ష♦నెసఁగ సత్యానసురుండయి తద్దయు♦ గండు మిగిలెఁ
గాపథశాసన♦జ్ఞత్వంబునకయి సుదర్శనసాధన♦త్వమున మీఱె
గోపాలశ్లాఘముల్ (?)♦ గొనుటకై వంశవిభూషణత్వంబునఁ♦ బొలుపుఁ గాంచెఁ
గృష్ణావసతను విఁ♦కిక్కలిగఁ బేరొందుటఁ, గృష్ణాహ్వయంబున♦నింపెసంగె

గీ. గానఁ గృష్ణార్జునుల నెంచఁ♦గా ధరిత్రి, నీతఁడే, యాతఁడాతడే♦ యీతఁడంచుఁ
బలుకు ప్రజమాట నిక్కమై♦ పరగఁగ్రీడి, వెలయుచుండును సరిలేని♦వేడ్కతోడ.

సీ. అతనిధర్మగుణంబు♦ నుతియింపఁ దగునని, భావింపమార్గణ♦ప్రతతిసాక్షి
యతనిబలమ్ము సం♦స్తుతియింపఁ దగునని, యాడఁగా వామాబ♦లాళిసాక్షి
యతనినూత్నకలా♦ప్రాధిక్యమెంచఁగా, నగునసంగఁ బరసఁ♦ఖ్యాళిసాక్షి
యతనిఖేరత్వంబు ♦ నుతియింపఁ దగునని, తలఁచఁగా మహిళశ♦బ్దంబెసాక్షి

గీ. యనుచుఁ దనుమూఁడులోకముల్♦వినుతిసేయ, వెలఁదిచూపులతేఁట్లకు♦విందుసేయు
నలమథూపులు గలయట్టి♦యందకాఁడు, నంగ నాగొంతికొమరుండు ♦ రంగుమీఱు.

కవిజనచకోరచంద్రోదయము, ఆ 1 ప 94-96.

దుర్యోధనుఁడు

మ. కొలిచినభృత్యకోటి నన♦కాలర నొప్పెడు మిత్రు లట్లు ని
త్రుల మతి బంధువర్గముల♦తో సరిగాఁ గను బంధుజాలమున్

వెలయఁ గృతాధిపత్యమున ♦ విశ్రుతమై తను బోలె సాదరం
బలరఁగ తన్మయుండగుచు ♦ నారయు నెన్నఁ సంతతంబుగన్. 263

గీ. అలరుధర్మార్థకామంబు♦లను త్రివర్గ మతఁడు సమభక్తి విభజించి ♦ యరయుచట్టి
గుణవిశేషత సఖ్యంబుఁ ♦ గోరిచేసి, నట్టు లన్యోన్యమునుగూడి ♦ యలరు నధిప.

ఉ. సామము దానవర్జముగ ♦ సల్పుట లేదల భూరిదానమున్
దామతి సత్క్రియావిరహి♦తంబుగఁ జేయఁడు సద్గుణాంచితం
బౌ మహనీయసత్క్రియయు ♦ నగ్ర మెఱుంగక సేయఁ డెన్నఁడో
సామి సుయోధనుం డతని ♦ జాగ్రతయే మని విన్నవించెదన్. 265

మ. ధనకాంక్షన్మతి కోపకారణమునన్ ♦ దండింపఁ డెవ్వారినిన్
దనరాజ్యోచితనీతిమార్గమున శా♦స్త్రజ్ఞుండు బోధించిన
ట్లెనయంబున్మతి నూనుఁడేనియుఁ బరుఁ♦డౌ నేనియుం దుర్ణయం
బున వర్తించినదండనంబు సలుపున్ ♦ భూమీశ నిర్లోభతన్. 266

సీ. పరరాజులకు మది ♦ భయమంది యెంతయుఁ, బరభేదనప్రౌఢిఁ ♦ బగఁగు గూఢ
చారుల సకలదే♦శములందు నియమించి, పనులకుఁ దాభయా♦పనుట గాన
రాకుండునట్టని♦జాకారమున నుండి, పరరాజు లోపలి♦వారి నెల్ల
వశులఁగాఁ జేసి య♦వ్వారిలో వారి యొండొరువుల భేదింప ♦ నొనరఁ జేసి

ఆ. చారు లంపు పనులు ♦ సఫలంబు లొనరించి, వచ్చినపుడె వలయు♦వస్తు విచ్చి
మెచ్చి జనులు తన్ను ♦ మేలుమేలు కృతజ్ఞుఁడనఁ బొగడ్త మెలఁగు♦నయ్యెపుడు.

కిరాతార్జునీయము ఆ 1 ప 36-40.

భీష్ముఁడు

చ. ఇరువదియొక్కమాఱు ధర♦ణీశులఁ గొట్టినయట్టిమేటి స
ద్గురుఁడని జామదగ్న్యునకుఁ ♦ గొంక కెదిర్చియు నంబకై శదున్
దురమునఁ బాఱఁదోలి తన♦దోర్బల మాగురుఁ డాత్మలోన న
చ్చెరుపడి యెంచునట్లుగను ♦ జేసినభీష్ముని గెల్వ శక్యమే. 268

మ. అదిగా కాతని కెంచిచూచిన నిజా♦త్మాయత్తపంచత్వమం
చైచెద లజ్జించుమ శక్తి లేక జముఁడు ♦ న్నెంతే పరాభూతుఁడై

మది భీతిల్లుచు నట్టిభీష్ముఁ డని భీ ♦ మంబైనవిల్ జిహ్వమున్
గదియ న్నీతిఁ దొలంగ కేరు నిలువం ♦ గా నోపువా రీ ధరన్. 269

కిరాతార్జునీయము, ఆ 1 ప 168, 169.

ద్రోణుఁడు

చ. రణమున నుగ్రసాయక పరం♦పరలన్ మిణుఁగుర్లు గ్రక్కుచున్
గణఁకను జంచలోజ్జ్వలశి♦ఖల్ ఘనజిహ్వాలయట్లు గాఁగఁ దాఁ
గణఁగి జగంబు మ్రింగు బలు ♦ కాంక్షను మండు యుగాంతవహ్నినాఁ
దొణఁగి మహోద్ధతిన్ నడుచు ♦ ద్రోణుని నైనను నోర్వ శక్యమే. 270

మ. పరమాస్త్రోపనిషణ్ణధైర్యరిపుభూ♦పాలుండు శూరుండు స
ద్గురుభావాశ్రితజామదగ్న్యుఁడు లస♦త్కోదండుఁ డా ద్రోణునిన్
బరఁగం జూచి యసంస్తుతంబగు భయ♦ప్రాప్తిన్ వెసం బొందుచున్
బరువెత్తున్ స్మృతి మృత్యువేని యతనిన్ ♦ మర్దింపఁగా వచ్చునే. 271

కిరాతార్జునీయము, ఆ 1 ప 170, 171.

భరతుఁడు

సీ. ఇందీవరచ్ఛాయ ♦ నిందించురుచిమించు, సుందరంబగుమేని ♦ సొబగువాని
శతపత్త్రసత్పత్త్ర ♦ జైత్రంబులై మీఱు, వాలుఁగన్నులమేలు ♦ డాలువాని
నాజానులంబబాహా ♦ రాజాధిరాజోరు, బాహావిలాసవై♦భవమువాని
సంపూర్ణపూర్ణిమా ♦ చరదిందుసౌందర్యనాయకా చిఱునవ్వు ♦ మోమువాని
గీ. దంబుమీఱు జటామకు♦టంబువాని, సతతవల్లితచీరవ♦స్త్రములవాని
రంజితకవాటదోరంత♦రంబువాని, భరతు శ్రీరామసద్భక్తి ♦ నిరతుఁ గాంచె. 272

నరసభూపాలరాజీయము, ఆ 5.

భరతుఁడు

(దుష్యంతపుత్త్రుఁడు)

సీ. సరసాస్ఫటీమేటి ♦ శరభసాంఘవకోటి, పరభయంకరధాటిఁ ♦ బరిభవించుఁ
గుంచితోరుకపోణి ♦ నొంచిదక్షిణపాణి, బంచాననశ్రేణిఁ ♦ గొంచెపఱచు

వారణంబులఁ గిట్టి ♦ పేరిఁ బొండముఁ బట్టి, భూరుహమ్ములఁ గట్టి ♦ కేరుచుండుఁ
జండవైఖరి మీఱి ♦ కొండలోయలఁ దూఱి, గండకమ్ముల జేరి ♦ బెండువఱుచు
గీ. రుహతరక్షుసృగాలశా ♦ ర్దూలకోల, ముఖముఖరదుష్టసత్త్వస ♦ మూహమూహ
మోహరింపఁగఁ దెగవారి ♦ సాహసమున, డిందుపఱుచు శకుంతలా ♦ నందనుండు. 273

శకుంతలాపరిణయము, కృష్ణ. ఆ 3 ప 89.

జడభరతుఁడు

సీ. ఏయాశ్రయంబున ♦ నిందిరాధీశ్వరుఁ, డచ్చటివారల ♦ నాదరించి
ప్రత్యక్షమున నుండుఁ ♦ బాయక యెప్పుడు, నట్టిరమ్యంబైన ♦ యాశ్రమమున
నిలిచి సాలగ్రామ ♦ ములు గలగండకీ, నది యొందు నెంతయుఁ ♦ గదిసి యుండు
నచ్చోట నేకాకి ♦ యగుచును భరతుండు, బహువిధనవపుష్ప ♦ పల్లవముల
గీ. నతులతులసీదళంబుల ♦ నంబువులను, గందమూలాదిఫలములఁ ♦ గంజములను
ఘనత నర్పించి నిచ్చలుఁ ♦ దనివిలేక, సేవసేయుచు నుండె నా ♦ శ్రీపు హరిని. 274

భాగవతము, స్కం. 5 ఆ 1 ప 97.

గయుఁడు

సీ. ధర్మమార్గంబున ♦ ధారుణీజనులను, బ్రేమతోఁ బోషణ ♦ ప్రేషణోప
లాలనశాసన ♦ లక్షణాదులచేతఁ, బోషించుచును యజ్ఞ ♦ ములను యజ్ఞ
పురుషు నీశ్వరుఁ జిత్త ♦ మున నిల్పి సేవించి, స్వాంతమందున్న యీ ♦ శ్వరునిఁ గాంచి
యఖిలజీవతతికి ♦ నానంద మొసఁగుచు, నిరభిమానత మెయి ♦ ధరణి నేలె
ఆ. సత్యమందు మిగులు ♦ సత్సేవయందును, ధర్మమందు యజ్ఞ ♦ కర్మమందు
గయుఁడు వసుధలోనఁ ♦ గంజాక్షుఁడే కాని, మానవుండు గాఁడు ♦ మానవేంద్ర. 275

భాగవతము, స్కం. 5 ఆ 2 ప 9.

కుశలవులు

క. సీతకు నుదయించిరి ప్రద్యోతనశశినిభులు దోష ♦ దూరులు సుగుణో
పేతులు కాకుత్స్థాన్వయపూతులు కుశలవులు కవల ♦ పుత్త్రులు వరుసన్. 276

పద్మపురాణము, ఆ 9 ప 21.

సుందోపసుందులు

చ. మునిజనకోటిఁ బట్టుకొని ♦ మోములు రాయుచు యాగశాలలం
దనలము వెట్టి కాల్చుచు జ ♦ నాశ్రయధర్మము లెల్ల మాన్చి యు

య్యనిమిషసిద్ధసాధ్యఫణి ♦ యక్షసురాహితరాజసంతతిన్
గనుఁగొని పాఱఁద్రోలుచును ♦ గర్వము దిక్కుల దుస్సహంబుగన్. 277

పద్మపురాణము, ఉత్తర. ఆ 2 ప 4.

రావణుఁడు

సీ. కనకాంబరముకటి ♦ తక్కల్పమై విలసిల్ల, మేచకాభ్రముభంగి ♦ మేను మెఱయ
రమణీయతరలిప్త ♦ రక్తచందనచర్చ, కలితసంధ్యారాగ ♦ కాంతిఁ దనర
భ్రుకుటిరేఖాభీల ♦ భూరిఫాలము లొప్ప, దంష్ట్రాకరాళాస్య ♦ దశక మెసఁగఁ
గుండలమణిరుచుల్ ♦ గండభిత్తుల నిండ, మణిముద్రికలు వ్రేళ్ళ ♦ ఘృణుల నీన

గీ. సభ్రగజదంతకులిశవ్ర ♦ ణాంకములను, దనరు బాహుల రత్నాంగ ♦ దంబు లమర
వారికడ నిద్రవోవు రా ♦ వణునిఁ గాంచె, సమరలోకవిద్రావణు ♦ ననిలసుతుఁడు.

భాస్కరరామాయణము, సుం. ప 106.

సీ. కైలాసశిఖరంబు ♦ కందుకం బెవ్వని, కండూతినిజభుజా ♦ దండములకుఁ
గృత్తాత్మశిరములు ♦ నెత్తమ్ము లెవ్వని, నీలకంఠార్చనా ♦ నియమములకు
శతమఖాంతఃపుర ♦ స్మితము లుగ్గెవ్వని, యుగ్రాసిపుత్రికా ♦ భ్యుదయమునకుఁ
గనకగర్భాండంబు ♦ కరఁగెడు నుయిద యెవ్వనిరోషశిఖిశిఖా ♦ వైభవమున

గీ. కతఁడు సర్వారదిగ్విజ ♦ యప్రయాణ, సరళమార్గాంతరాంతర ♦ సన్నివేశ
భువనవలయీకృతాఖిల ♦ భువనకుండు, రావణుఁడు వొల్చువిశ్వవి ♦ ద్రావణుండు.

కవికర్ణరసాయనము, ఆ 2 ప 113.

రావణుని సన్న్యాసివేషము

సీ. కరమున రుద్రాక్ష ♦ కటకముల్ చెవులను, మండితరుద్రాక్ష ♦ కుండలములు
శిరమున భద్రాక్ష ♦ వరకిరీటం బెద, భూరిఫ్రాక్షాళి ♦ హారసమితి
కటిఁగృష్ణమృగచర్మ ♦ పటమును వ్రేల్లను, దర్భపవిత్రసం ♦ తతులు హస్త
మునఁ దీర్ఘకుండిక ♦ యును గక్షమునఁ జూల, సజ్జ పాలగ్రాసు ♦ చయము మెఱయఁ

గీ. బేటికయుఁ బంచగడ్డముల్ ♦ బెరిగిచెలఁగి, చేత దండముఁ గొని శివ ♦ శివ యటంచు
సౌమ్యగతి వచ్చె నొక ముని ♦ స్వామి యగుచు, రావణుండు సమిజ్జైత్ర ♦ రావణుండు.

నరసభూపాలరాజీయము, ఆ 3.

కుంభకర్ణుడు

సీ. శ్వాసమారుతవేగ♦వశమున ముక్కుగోళ్ళ, వెలికి లోనికి జంతు♦వితతి వాఱఁ
బోరి గుఱ్ఱుపెట్టుచోఁ♦ బాగరించురవమున, గహ్వరవివరంబు♦ గలయఁ జెలఁగ
ఘుటఘుటాయితదంతి♦ కోటిఘట్టనఁ గల్గు, వదనవిక్రియఁ గాపు♦వారు బెదర
గీర్వాణసంగర♦క్రీడలు వాక్రుచ్చు, కలవరింతలభూత♦గణము గలఁగ
గీ. భూరిపూత్కృతు లురగేంద్ర♦ బుద్ధిఁ జేయ, నుగ్రగతి నిద్రపోవుచు♦నుండఁ గాంచి
రద్భుతాకార సమరాట్టు♦హాసదళిత, ఘోరదిక్కుంభికర్ణు న♦క్కుంభకర్ణు. 281

భాస్కరరామాయణము, యుద్ధ. ప 355.

సీ. గుర్వాజ్ఞఁ గడతేర్చ♦ గర్వోద్ధతిని లేచి, వినువీథి నరికట్టు♦ వింధ్యుఁ డొకఁడు
సురదానవులు పున♦శ్శరధిని మథనేచ్ఛ, రహిఁ దెచ్చువరమంద♦రాగ మొకఁడు
యశ్రాంతవారివా♦సాయాసమున లేచి, నాశాంత చరితమై♦నాక మొకఁడు
వైరివైరికిఁ దోడు♦పడఁగ నేతెంచిన, సర్వధరాధర♦స్వామి యొకఁడు
గీ. గాకయుండిన నీరూప♦ గరిమ గలదె, యనుచుఁ గపినాథు లెల్లనం♦దంద బర్వఁ
జారుమణికుండలాకార♦ శాతకుంభ, కర్ణుఁడైనట్టి యక్కుంభ♦కర్ణుఁ డరిగె. 282

నరసభూపాలరాజీయము, ఆ 5.

వాలి

సీ. మహితాహిగుణవేష్ట♦ మానోరుమంథాన, మహీధరోన్మథితోర్మి♦ మాలివాలి
మాయావిముఖదైత్య♦ మాయావనక్షోభ, కేళిభీషణదావ♦ కేళి వాలి
పదఘట్టనోద్భగ్న♦పాదపాదపశిలో, జ్జ్వలశృంగశతసప్త♦శైలి వాలి
వజ్రిధ్వజోత్తాల♦వాలవిక్షేపణో, త్పాతితనక్షత్ర♦పాళి వాలి
ఆ. యట్టివాలిఁ దొడరి♦ యమృతంబుఁ ద్రావిన, వారికైనఁ బ్రదుక♦వచ్చునోటు
గాదుకూడదతని♦ కయ్యంబు వలెనన్న, నిపుడె దక్షిణాబ్ధి♦ కేఁగుమనిన. 28

ఉత్తరరామాయణము, ఆ 3 ప 275.

సీ. భోగిభోగాయత♦భూరిభుజోత్క్షిప్త, వరవసుధాభృద్ధ♦ వాలివాలి
విపులవాసుకిగుణా♦వేష్టితక్ష్మాధర, వైశాఖమథితార్ణ♦ వాలివాలి
గక్షావటాస్థల♦గ ముకుళీకృతపంక్తి, వదనప్రమథితాన♦ వాలివాలి
చారువిక్రమకళా♦జవనిర్దళీకృత, తాళగోత్రాసంభ♦ వాలివాలి

ఆ. యట్టివారిలోపల ♦ నట్టివీరవరేణ్యు,లైన నిల్వఁజాల ♦ రైన గోత్ర
యేమి చెప్పదు వాని ♦ భీమపరాక్రమ, ధామచరితములను ♦ రామచంద్ర. 284
నరసభూపాలరాజీయము, ఆ ౬.

సుగ్రీవుఁడు

సీ. హిమధామకరకుంద ♦ సుమదామశరబృంద, సమధామమై జన్ని ♦ దము పొసంగ
వినుఁగెంపునగఁజాలు ♦ నునుఁగెంపు తెగడాలు, మొనయింపుకుండలం ♦ బులు వెలుంగ
శుచిరత్న వరనీల ♦ రుచినూత్న హరినీల, సుచిరత్నహారగో ♦ చులు సెలంగఁ
దులకించుతోలుకారు ♦ బలుమించుఁ బలుమాలు,నలయించుమేనికాం ♦ తులురహింపఁ

గీ. బసిఁడిముంజియు హొంబట్టుఁ ♦ బంచ పేము, కంకణంబులు నరుణము ♦ ఖంబుదీర్ఘ
వాలమును గల్గునొక మహా ♦ వానరుండు, వచ్చి పొడగన్న రఘువంశ ♦ వర్యుఁ డలరి.
ఉత్తరరామాయణము, ఆ ప 99.

విరాధుఁడు

చ. అటఁ జని కాంచె రామవిభుఁ ♦ డద్రిశరీరసనాథు దేవతా
పటలవిరోధ భూరిరవ ♦ పాటితకర్ణదిశేభనాథు వి
స్ఫుటమునిమార్గరోధు ఘన ♦ శూలవిలగ్నలులాయకుంజరో
త్కటమృగనాథు నిష్కరుణ ♦ ఖండితసాధు విరాధు సర్వ్యేడన్. 286
నరసభూపాలరాజీయము, ఆ 3.

తారకాసురుఁడు

సీ. ఆలంబులో నింద్రు ♦ నాలంబుఁ గావించి, వహ్నికిఁ దనకోప ♦ వహ్నిఁ జూపి
యంతకునకు దాను ♦ నంతకమూర్తియై, యసురకు నసురయై ♦ యలవు మెరసి
నీరధీశ్వరు పెంపు ♦ నీరుగా నలయించి, గాలిబలంబెల్ల ♦ గాలిచేసి
సెరయంగఁ దననాథు ♦ నిర్ధనుగావించి, హరునిబలంబెల్ల ♦ హతముఁ జేసి

గీ. యసురగంధర్వయక్షరా ♦ క్షసపిశాచ, గరుడపన్నగమానవ ♦ గ్రహమునీంద్ర
చయము లెల్లను బలుమాఱు ♦ చంపి శౌర్య,భాసురుండగు నత్తార ♦ కాసురుండు.
వీరభద్రవిజయము, ఆ 2 పే 23.

నరకాసురుఁడు

మ. జలధివాఃప్రితమునైనఁ గ్రోలఁగఁ గులక్ష్మాభృత్సమూహంబునై
న లురఃస్థూలముగాఁ గదల్ప భువిరైనన్ లోపడం ద్రొక్కఁగాఁ
బ్రిళనోదగ్రకృశానునైనఁ గబళింపంజాలు నాఖిలదో
ర్బలనిష్ణాతుఁ డభీతుఁ డాతతభయోత్పాదిప్రభావుం డిలన్. 288

హరివంశము, ఉత్త. ఆ 4.

క. ధరణీదేవితనూజుఁడు నరకాఖ్యుఁడు భూరిబలుఁడు ♦ నక్తంచరుఁడు
ద్ధురుఁడై ప్రాగ్జ్యోతిషమను, పుర మేలుచు నుండె నిఖిల♦భోగాస్పదమై. 289

సీ. అతఁడు మహోగ్రుఁడై ♦ యఖిలరాజన్యులు, నమితులై తనశాస♦నమున మెలఁగ
నమితబలంబుతో ♦ నమరేంద్రు సాధించి, సురలోకమంతయుఁ ♦ జూఱవుచ్చి
సొంపెద దేవతా♦సుదతులఁ జెఱపట్టి, యఖిలవస్తువులను ♦ నపహరించి
యమరేంద్రుహాయమును ♦ నైరావతంబును, గొనిపోయి తనయింట♦నునిచి కల్ప

గీ. తరువులన్నియుఁ దెప్పించి ♦ తనవిహారవనములోపల నాటించి ♦ వజ్రిమాది
రైనసాధనములు దాన♦పూని యెందు, నఖిలవిక్రముఁడై పేర్చి ♦ యంతఁబోక. 290

ఆ. అఖిలదేవమాత♦యైనయయ్యదితికుండలములంటఁ బట్టి ♦ బలిమిఁ గొనియెఁ
ధనదు పురము మీఁదఁ ♦ జని శంఖపద్మాది, నిధుల కెల్లఁ దాన ♦ యధిపుఁడయ్యె.

పద్మపురాణము, ఆ 10 ప 76, 78.

కంసుఁడు

సీ. జలరుహాక్షుండు వి♦శాలవక్షుం డురుశ్యామలదేహుఁ డా♦జానుబాహుఁ
డమితబలోద్ధతుఁ ♦ డతిబాణకౌశలుఁ, డతికార్యధుర్యశౌ♦ర్యాన్వితుండు
హరిహరాదులకేని ♦ నలవివడనివాఁడు, జనపాలనఖ్యాతిఁ ♦ గొనినవాఁడు
వాసవసుహృత్కే♦శ్వరులమించిన భోగ, భాగ్యాతిశయములఁ ♦ బరఁగువాఁడు

గీ. పుణ్యరహితుండుదుష్కృతి♦భూషణుండు, గపటవేషుండనుమతర♦కతినవ్యాగయుఁ
డమితచతురంగసేనాస♦మన్వితుండు, నైన యాకంసుఁ డుగ్రసేనా♦త్మజుండు.292

చిత్రవతీపరిణయము, ఆ 1 పే 10.

హిరణ్యకశ్యపుఁడు

సీ. కులపర్వతంబులు ♦ కుదురులుకదలి సంధులు వాసి తటములు ♦ దునిసిపడఁగ
జలరాసు లేడును♦గలఁగుండుగొని యెడ, గడ్డల దోరంపుఁ♦గడలు వోడవ

దిక్పాలములు గూల ♦ దిగ్గజంబులు గట్లు, పట్టులు విడిచి వి♦భ్రాంతిఁగూల
దర్వీకరాధిప♦తలల చుట్టలు వీడి, పడగ లొండొంటితోఁ ♦ దొడరి క్రుగ్గ
తే. నాదికూర్మంబునకు భీతి ♦ యగ్గలింప, సప్తపాతాళములు డిగ్గ♦జారి యుడుగ
నూర్ధ్వభువనములుత్క్రంప♦ మొందనుర్వి, రెండుచెఱఁగులఁబట్టియుం♦డొండయూఁచె.

హరివంశము, ఉత్త. 239. ఆ 9.

సీ. కనలుబింకపుఁగింకఁ ♦ గలుగువేఁడిమి యొల్ల, శొక్రొటిరై రొమ్ముడ♦లొత్తెనఁగ
గలుకుఁబల్లదమునఁ ♦ గల్గుపోఁడిమి యొల్ల, నచ్చమై తెగఁబాడ♦వయ్యె ననఁగ
గటికమై తనరారు ♦ గర్వంబునకుఁ గల, చేగ యొల్లను దూపు♦చెందె ననఁగ
వెగ్గలంబై పేల్చు ♦ వీరంబునకుఁ గల, పసిగ యొల్లను మేను ♦ వడసె ననఁగ
ఆ. బ్రళయకాలదహనుఁ ♦ బాటించుదొరయనఁ, జండదండధరుని ♦ సఖుడనంగఁ
దేజరిల్లె నైజ♦తీవ్రమానమని హిరణ్యకశిపుఁ డపశ♦రణ్యరిపుఁడు. 294

నృసింహపురాణము, ఆ 2 ప 8.

హిరణ్యాక్షుఁడు

సీ. అంగుష్ఠమునదల్చె ♦ నా కిరీటముదాఁకి, పటపటబ్రహ్మాండ ♦ భాండ మదరు
నట్టిచేతులుసాచె ♦ నాపూర్వపశ్చిమ, చంద్రదినేంద్రులు ♦ చంకనిఱుకు
వడిగాఁగ నాలుగై ♦ దడుగులు నడిచె నా, ధారుణీతలము పా♦తాళమంటు
నొకయింత ఘనముగా ♦ నోడ లంబ్బఁజేసెనా, హరిదంతరములెల్ల ♦ నవియఁబాఱు
గీ. నడిచెది నిట్టూర్పుగాడ్పుల ♦ గ్రహగణంబు,లాకసమూలకుఁ జిక్కన♦త్యుగ్రదృష్టి
నిగుడుచోనెల్ల నిగురులై ♦ రాగయునట్లుహాసమొనరింపవిధిగుండె♦లవియుచుండు
వానియాద్ధత్య మెన్న నె♦వ్వారితరము. 295

దశావతారచరిత్ర. ఆ 3.

మహిషాసురుఁడు

సీ. ఆఁకలీలనంతకు ♦ నతిదీనుఁ గావించి, బలిమిఁగోణాధిపు ♦ భంగపెట్టి
పరిగొనివరుణునిఁ ♦ బరిభూతి నొందించి, కడిమిమైఁ బవనుని ♦ గాసిచేసి
మత్తిల్లి విత్తేశు ♦ మానం బడంగించి, గండున నీశానుఁ ♦ గష్టపఱిచి
యావిరంచస్వేశు ♦ హీనదశకుఁ దెచ్చి, యలుకమై సాధ్యపురఁ ♦ దలఁగఁద్రోచి

గీ. యష్టపురంబులు వడిఁ దాన ♦ యాక్రమించి, గరుడసిద్ధవిద్యాధర ♦ ఖచరనాగ
వరులనుద్వృత్తిసతతంబుఁ ♦ బఱపిపనులు, గొనుచునున్నాఁడుమహిషుండు ♦ క్రొవ్వుమిగిలి.
మార్కండేయపురాణము, ఆ 6 ప 71.

అంగదుఁడు

సీ. కడకాలఁగొనిమత్త ♦ గజముల బలిమిచే, వినువీథిఁ దాఁకంగ ♦ విసరి విసరి
వాలాగ్రమున దైత్య ♦ జాలంబులను జుట్టి, వెస మహాపథముపై ♦ వ్రేసి వ్రేసి
రంగదుత్తుంగతు ♦ రంగంబులను గని, ముంజేత నిలఁబడ ♦ మోది మోది
పరపదాతులఁ డాసి ♦ గురుతరబలమున, క్ష్మాతలి డాకాలఁ ♦ జమిరి చమిరి
గీ. వడి రథంబుల రథముల ♦ వైచివైచి, మతిమహాకాయుశతమాయు ♦ మహితకాయు
ఘోరదైతేయులనుబట్టి ♦ గుదియఁ గొట్టి, యలరెఁ జామీకరాంగదుఁ ♦ డంగదుండు.
నరసభూపాలరాజీయము, ఆ 5.

అబ్రహాము

సీ. గంభీరతాధరి ♦ తాంభోనిదానంబు, సాంద్రకృపామృత ♦ సారసరసి
సదమలజ్ఞానల ♦ తుణలతావాలంబు, భూరిసద్గుణరత్న ♦ భూషణంబు
కమనీయతరయశః ♦ కర్పూరపేటిక, నిఖిలార్థినీపవ ♦ నీఘనంబు
చిరసత్యనయశేము ♦ షీసమాశ్రయభూమి, సన్మార్గహితవృత్తి ♦ జన్మసీమ
తే. యితఁడని యభిజ్ఞులు నుతింప ♦ నింపెసంగె, బహుదినంబులు సర్వేశ ♦ భవ్యనామ
మంత్రపఠనానుమోదశుం ♦ భన్నిజాంత,రంగుఁ డబ్రాముఁ డవనీసు ♦ రాగ్రగణ్య. 298
వేదాంతరసాయనము, ఆ 2 ప 57.

అల్లమప్రభువు

సీ. పరమపావనమైన ♦ భస్మత్రిపుండ్రంబు, ఫాలభాగంబునఁ ♦ బ్రజ్వరిల్లఁ
గరపాదనఖరరే ♦ ఖలు రాజయోగసం, భరితసామ్రాజ్య వే ♦ ష్పలు మెఱుంగ
ఘోరమాయాసతి ♦ కోలాహలోద్రేక, బిరుదువాక్యంబులు ♦ పరిఢవింప
యాజానుబాహుల ♦ నలరారునిజదివ్య, దేహంబు కాలచం ♦ ద్రికలఁ నీన

గీ. సిద్ధులన్నియుఁ గోరి ప్ర♦సిద్ధులయిన, సిద్ధు లనురక్తిఁ దోడుతఁ ♦ జేరి కొలువ
యంబరంబుననుండి తా ♦ నరుగుదెంచె, పల్లకీయెక్కి యల్లమప్రభుగురుండు. 299

ప్రభులింగలీల, ఆ 1.

అల్లమప్రభువిటవేషము

సీ. బంగారుమొలనూలి♦పైఁ గ్రాలఁగా వ్రేలు, ముంగులమొలకట్టి ♦ రంగుమీఱ
పసిఁడికమ్ములగాఁగ♦బడుదుపారంబు నెన్నడుటిపై నొకకొంగు♦ గదియఁ జుట్టి
చలువఁబట్టినయంచు ♦ వలిపెంపుముప్పటి, తులసి యుల్లమి వలె ♦ వాటువైచి
పాదనఖప్రభల్ ♦ పర్విన యచ్చోటి, మేదిని యెఱ్ఱనై ♦ మెఱుఁగులీనఁ
గీ. గాలిపెండెంబు వ్రేలనుం♦గరము లమరఁ, జెవుల ముత్యాలపోకట్లు♦ చెలఁగియుండఁ
గోరి యేతెంచె విటవేష♦ధారి యగుచు, బ్రజ్ఞమించినయల్లమ♦ప్రభువరుండు. 300

ప్రభులింగలీల, ఆ 1.

ప్రహ్లాదుఁడు

శా. ఆదైత్యేంద్రుఁడు పీనవక్షు నవప♦ద్మాక్షుం బిశంగాంబరా
చ్ఛాదున్ నిర్మలసాధువాదఘనసం♦సారాదివిచ్ఛేదు సం
శ్రీదున్ భక్తిలతాతిరోహితహరి ♦ శ్రీపాదు నిక్షేపుఁ బ్ర
హ్లాదున్ బోధకళావినోదుఁ గనియెన్ ♦ హర్షంబుతో ముందటన్. 301

భాగవతము, స్కం 8 ప 642.

సీ. తనయందు నఖిలభూ♦తములందు నొకభంగి, సమహితత్వంబున ♦ జరగువాఁడు
పెద్దలఁ బొడఁగన్న ♦ భృత్యునికైవడిఁ, జేరి నమస్కృతుల్ ♦ సేయువాఁడు
కన్నుదోయికి నన్య♦కాంత లడ్డంబైన, మాతృభావము సేసి ♦ మరలువాఁడు
తల్లిదండ్రులభంగి ♦ ధర్మవత్సలతను, దీనులఁ గావఁ జిం♦తించువాఁడు
గీ. సఖులయెడ సోదరస్థితిఁ ♦ జరపువాఁడు, దైవతములంచు గురువులఁ♦దలఁచువాఁడు
లీలలందును బొంకులు ♦ లేనివాఁడు, లలితమర్యాదుఁ డైనప్ర♦హ్లాదుఁ డధిప. 302

భాగవతము, స్కం 7 ప 115.

విష్ణువర్ధనుఁడు

ఉ. ధూర్జటిపాదభక్తుఁ డరి♦దుర్గవిభేదనశౌర్యశాలి న్యా
యార్జితవైభవుండు విబు♦ధావనకల్పకుఁ డార్యసమ్మతుం

దుర్జనవంశవర్ధనుఁ డ♦హర్పతితేజుఁడు విష్ణువర్ధనుం
డూర్జితసర్వసంపదల♦ నొప్పును రాజమహేంద్రనాథుఁడై. 303

వైశ్యపురాణము, ఆ 6.

సారంగధరుఁడు

సీ. సికపువ్వు చెత్తుఁబా♦వికి వెంటఁబడు తేఁటుల,ఝుంకృతి మాగధ♦స్తవము గాఁగ
గడిఁదిరాయకుమార♦ గండపెండేరంపు, రవళి కంచుకిలోక♦రవము గాఁగ
తలమట్టిపచ్చదృఙ్ఖాళిఝళ్యప్రభ, లినవంక వేయు చా♦మరలుగాఁగ
నలుదెసల్మిఱుమిట్లు♦ గొలుపు దేహచ్ఛాయ, తలఁగఁద్రోయఁగరాని♦ బలముగాఁగ
గీ. రాజసంబునఁ గన్యాంత♦రములు గడచి, యరిగె నపుడు జగన్మోహ♦నాంగవిజిత
రాజరాజకుమారసా♦రంగధరుఁడు, రాజరాజకుమారసా♦రంగధరుఁడు. 304

సీ. కలనైనఁ బరకాంతఁ♦ దలయెత్తి చూడఁడు, పనుచువారలఁగూడి♦ నడువఁబోఁడు
మిగుల నిబ్బితి కాఁడు♦ మొగమోటగలవాఁడు, పలికిబొంకఁడు పరు♦భాషి కాఁడు
నేర్చినవారిని♦ నెఱగనివారిని, దనవారిగాఁ జూచు♦ వినయపరుఁడు
కినిసియెవ్వరిని నొ♦చ్చినమాటబలుకఁడు, కపట మెఱుంగఁడు♦ గర్వి గాఁడు
గీ. పేరమానిసి సాధూప♦కారి గోల,నిర్మలుం డట్టివానికి♦ నింద మోఁపిఁ
జేసెఁగా విధి కటకటా♦ దోసకారి, దయ్యమున కేడ సత్యంబు♦ దలఁచి చూడ.

సారంగధరచరిత్రము, ఆ 2 ప 35, 263.

విప్రనారాయణుఁడు

సీ. ప్రతిమాసవపనము♦డితమైన మస్తంబు, పెడతలఁ నూలాడు♦ పిల్లసిగయుఁ
దులసి నెత్తమ్మిపూ♦సలగొప్పపేరులు, విపులగ్రంథములైన♦ వ్రేలుఁజెవులు
నడుఁబీఁటిగలనిల్వు♦నామంబుపట్టెలు, శోభితంబగు తిరు♦చూర్ణరేఖ
పొన్నాలితాళ్ళిటఁ గీ♦లొత్తిన్న కౌపీనంబు, వితతంపునీర్కావి♦వేష్టవలును
గీ. గలిగి పద్మాసనస్థుఁడై♦ కన్ను మోడ్చి, భగవదారాధనైకత♦త్పరతనున్న
శ్రీమదష్టాక్షరీమంత్ర♦చింతనాపరాయణుండైన విప్రనా♦రాయణుండు. 306

వైజయంతీవిలాసము, ఆ 2 ప 5.

ఆ. మానసమునఁ జక్రిఁ♦ బూని తన్మంత్రము,చేఁ జలింప నధర♦సీమఁ బుప్ప
ఱతలకొఱకు మావు♦ల జలంబుఁ దోడుచు, నిశ్చలాత్ముఁ డగుచు♦ నెగడువాని.

సీ. నెలరవిభంగి ప♦న్నెండుమూర్తులఁ దాల్చి, ధవళోర్ధ్వపుండ్ర వి♦ధంబుఁ బూనె
నన మేన పుండ్రము♦ల్దనరఁ దనమఘుంబులను రవి తనుకాంతు♦లను వసింపఁ
దగఁజేసెనన హరి♦ ద్రాచూర్ణరేఖలు, డంబుగానుండఁద♦రంబుఁ దపముఁ
జెన్నుగా నొనరించి ♦ శ్రీతులసీసరో,జాక్షమాలలఁ దాల్చె♦నన గళంబు
గీ. నందు దోమాలికలు పొలు♦పొందఁ ద్రిభువనములు నిండిన హరికీర్తి ♦ దనునుభక్తి
ధవళసూత్రత్రయాకృతిఁ ♦ దా వహించె, ననఁగ యజ్ఞోపవీతాంకుఁ♦డైనవాని. 308
భార్గవపురాణము, ఆ 5 పే 121.

కుచేలుఁడు

గీ. తనకుచేలత్వమట యథా♦ర్థంబు గాఁగఁ, జింపిధోవతికొంగునఁ ♦ జేరెఁడంత
ముడిచితెచ్చినయటుకులు♦పిడికెఁడంటె,మనుతఁ గృష్ణుండుమెసవెడి♦సమయమునను.
సీ. చినిగి మాసికలు వే♦సినకోక బంగారు, చెఱఁగుల చెంగావి ♦ చీరయయ్యెఁ
జెవులకుఁ జాలని ♦ చిఱుతలక్కాకులు, కట్టాణిముత్యాల♦కమ్మ లయ్యెఁ
బుస్తెమాత్రమెకాని ♦ పోఁడిమెఱుంగని, గళమున హారముల్ ♦ నెలవుకొనియె
నొకటి రెండోగా♦జులున్న కరంబుల, నవరత్నమయకంక♦ణములు వొదవె
గీ. నల కుచేలునిసతికి దు♦స్సలకుమతియుఁ,జాడఁజాడఁగ మైగ్రమ్మ♦సొమ్ములకును
కొదవ లేదయ్యె ప్రబలుసం♦పదలవలన, రుక్మిణీనాథు దివ్యకా♦రుణ్యమునను. 310
దశావతారచరిత్రము, ఆ 9 పే 318.

బిల్హణకవి

శా. ఆవాచాలత యాకవిత్వసురసం♦బా ప్రౌఢి యారూఢి యా
భావం బాపదశబ్దగౌరవము లా ♦ పాండిత్య మా శాస్త్రబో
ధావిర్భావక మాసుధారసవచో♦వ్యాపార మాప్రజ్ఞ యిం
కేవిద్వద్బిలభేదికైనఁ గలదే ♦ యెంతేనిఁ జింతింపఁగన్. 311
సీ. ధరణివస్త్రములలో ♦ ధవళాంబరము మేలు, ఋతువులలో సుమా♦న్వితము మేలు
సుమములలో శర♦చ్ఛోభిమల్లిక మేలు, విలుకాండ్రలో రతి♦విభుఁడు మేలు
ఘనసౌరభములలోఁ ♦ గస్తూరి మేలగుఁ, గలయస్త్రములఁ గార్ము♦కంబు మేలు
తనయవాక్యములలోనఁ ♦ దర్కవాక్యము మేలు,సాహసములలో ♦ శ్యామ మేలు

తే. పరగుపదవులలో విష్ణు♦పదవి మేలు, దశలయందున యౌవన ♦ దశయు మేలు
మహితగీతులలోఁ బంచ♦మలయ మేలు, కవులలోనెల్ల బిల్హణ♦కవియె మేలు. 312

చ. మృగములలోన సింహ మవ♦నీంద్రులలో రఘురామమూర్తి ప
న్నగములలోన శేషుఁడు న♦గమ్ములలోపల నందనమ్ము దే
వగణములోన శంకరుఁడు ♦ వార్ధులలోనఁ బయోబ్ధి యెట్లనో
మిగులఁ గవీంద్రసంతతిని ♦ మేటియ బిల్హణుఁ డెట్లు చూచినన్. 313

బిల్హణీయము, ఆ 1 ప 77–79.

సీ. వివిధాంబరములందు ♦ ధవళాంశుకవితాన, మఖిలర్తువుల వసం♦తాగమంబు
నెల్లపుష్పములందు ♦ మల్లికాకుసుమంబు, ధానుష్కచయమందు ♦ దర్పకుండు
సౌరభావళులందు ♦ సారంగనాభంబు, నస్త్రింబులందు శ♦రాసనంబు
సుందరోక్తివిలాస♦మందు దర్కరసంబు, పిచ్ఛయ తమంబులవల♦పించుచాపు
గీ. మొనయఁ బ్రాయములందు జ♦వ్వనము ముక్తి, మార్గములయందు శాంకర♦మతము మధుర
గీతములయందు పంచమ♦గీతిరీతి, కవులయందును బిల్హణ♦కవిఘనుండు. 314

సీ. చిత్తగింపుము దేవ♦సింధుజవిద్యావతీపురం బీతని♦కాపురంబు
లక్షణనాటకా♦లంకారకావ్యశా,స్త్రాగమాభయకవి♦త్వాతిచతుర,
శృంగారవిద్యావి♦శేషశేషాహి, బిల్హణచోరభుక్కుండుఁ ♦ డనెడిపేరు
లలరెడివాఁడు మే♦లలరుఁ బ్రాయమువాఁడు, తగుగుణంబుల మెచ్చఁ♦దగినవాఁడు
గీ. పరమపావనుఁ డఖిలప్ర♦పంచసార, మరసి తావకపురము వి♦ద్యాధిదైవ
తావిహారస్థలంబని ♦ దలఁచి తనకు,టుంబసహితంబుగా నివా♦సంబుఁ జేసె. 315

యామినీపూర్ణతిలకావిలాసము, ఆ 2.

ధన్వంతరి

సీ. తోలుకారు మెఱుఁగుచా♦యల మేనిజిగివాఁడు, ప్రవిమలాజానుబా♦హువులవాఁడు
కెందామరల కాంతిఁ♦ గేరుకన్నులవాఁడు, కలితవిశాలవ♦క్షంబువాఁడు
నవరత్నమయభూష♦ణములు దాల్చినవాఁడు, రమణీయపీతాంబ♦రంబువాఁడు
పద్మనాభాంశసం♦భవమూర్తి యైనవాఁ, డఖిలవైద్యకళాధుర్యుఁ ♦ డైనవాఁడు
ఆ. యాగభాగభోక్త ♦ యాయుఃప్రమాణజ్ఞుఁ డమృతకుంభకలిత♦హస్తుఁ డగుచు
నమర లోకవైద్యుఁ♦డైన ధన్వంతరి, యనెడు పురుషుఁ డబ్ధి♦యందుఁ బుట్టె. 316

లక్ష్మీనారాయణపరిణయము, ఆ 4.

సీ. పదియునాఱేడుల ♦ ప్రాయంబుఁ గలవాఁడు, కమనీయతర కంబు♦కంధరుండు
కలితమాణిక్యకుం♦డలకిరీటాంగద,హారకేయూర భూ♦షాన్వితుండు
దివిజేంద్రకరితుండ♦దీర్ఘదోర్దండుండు, స్వర్ణపీతాంబర ♦ ప్రసన్నుతుండు
కోమలజలధర♦శ్యామలవర్ణుండు, సింహసంహననుండు ♦ శ్రీధరాంశ
ఆ. భవుఁడు యాగభోక్త ♦ దివిజేంద్రవైద్యుండు,నమృతపూర్ణకుంభ♦హస్తుఁ డగుచు
గడలి వెడలి వచ్చె ♦ ఘనుఁడు ధన్వంతరి, సురసురారితతులు ♦ చోద్యమంద. 31

మహాలక్ష్మీపరిణయము, ఆ 2 పే 54.

ఆంజనేయస్వరూపము

సీ. బాలభానుప్రభా♦పటలంబుకైవడి, నుగ్రలోచనముల ♦ యొప్పు మిగుల
ఘనతరనీలమే♦ఘంబుచందంబునఁ, జటులవిస్ఫుటతను♦చ్ఛాయ దనర
జండదిగ్వేదండ ♦ తుండంబులట్టుల, నురుభయంకరబాహు♦యుగ్మ మమర
నిరుపమాయతలస♦ద్వరుణపాశముమాడ్కి, వరుసనుద్దీపిత ♦ వాల మెసఁగ
గీ. మృత్యుదేవతకత్తుల♦రీతి మెఱసి, నిశితఘనదంష్ట్రపఙ్క్తులు ♦ నీటు గొనఁగ
ధైర్యభర్మాద్రిమారుత ♦ తనయుఁ డపుడు,పెరిఁగె నతులత్రిగణములు ♦ పేర్మిగాఁగ

మైరావణచరిత్రము, ఆ పద్య 105.

విరాడ్రూపము

సీ. బలిముఖ్యులైనపు♦ణ్యులకు శేషాదిభు,జంగవర్యులకు నా♦శ్రయము లగుచుఁ
గరమొప్పు క్రిందిలో♦కములైదురెండును, బ్రవ్యక్తముగఁ బర♦బ్రహ్మమునకుఁ
బాదమూలపదాగ్ర♦పార్ష్ణిగుల్ఫంబులు, చారుజంఘలును జా♦నూరుయుగము
సప్తాంబుధిద్వీప♦సంయుతంబైనట్టి, ఘనమహోభాగంబు ♦ కటితలంబు
గీ. సిద్ధచారణగుహ్యకాం♦చితవిమాన, శోభితబిలప్రదేశంబు ♦ నాభితలము
తారకాగ్రహశక్రాది ♦ దైవతప్రజాకలితమైనయట్టి స్వ♦ర్లోక మురము. 319
క. మహదాదిలోకములు త,న్మహితసభాననలలాటు ♦ మస్తకలీలా
సహితములు బహువిశేషని,వహము భుజాగ్రములు లయ్యె ♦ వర్ణించినచో. 320
క. శ్రవణంబులు దిక్కులు త,చ్ఛ్రవణేంద్రియ మరసిచూడ ♦ శబ్దము నాసా
వివరంబు లశ్వినీతను,భవు లాననవహ్నిజంబు ♦ పావకుఁ డయ్యెన్. 321

సీ. రవిసుధాకరులు నే♦త్రములు నిమేషంబు, నున్మేషమును రాత్రి♦యును దినంబు
భారతి రసన సం♦భాషణంబులు శ్రుతుల్, దంష్ట్రికరంబులు ♦ దండధరుఁడు
దంతముల్ పుత్త్రమి♦త్రస్నేహబంధముల్, చతురమాయావిశే♦షంబు నగవు
లలితాధరయుగంబు ♦ లజ్జయు లోభంబు, నఖిలనాడీనివ♦హంబు నదులు
గీ. భూరుహంబులు రోమము♦ల్వారిదములు, శిరసిజంబులు ప్రాయ ము♦చ్ఛిన్నమైన
యట్టికాలంబు శల్యంబు ♦ లద్రిగణము, జఠర మద్దేవునకు సర్వ♦సాగరములు. 322

ఉ. ధీపటిమం ద్రిమూర్తిమయ♦దేవుని యద్భుతమైన యీవిధా
ద్రూపము నెవ్వరేని నెపు♦డున్మదిలోనఁ దలంతు రట్టి ని
ష్పాపరులమ్మహాత్ముని వి♦శాలదయాపరిపూర్ణదృష్టిచేఁ
బ్రాపితసర్వవాంఛితఫ♦లాన్వితులై సుఖియింతు రెప్పుడున్. 323

మూర్తిత్రయోపాఖ్యానము, అ 2.

సీ. ఇనచంద్రులక్షులు ♦ హృత్తే సువిశ్వంబు, తగసర్వదేవత♦ల్తనువునందు
సరసిజభవుఁడాత్మ♦కరపద్మములు రత్న,హాటకగిరులు ము♦ఖాంబుజములు
మహనీయములగు నా♦మ్నాయసమూహముల్, భుజపఙ్క్తి నాచతు♦ర్భుజుండు శౌరి
భూర్భువస్స్వర్ముఖ్య♦భువనపరంపరా,జనుహేతుశక్తి కే♦శములు నిట్లు
గీ. విశ్వకర్మవలననె యీ♦విశ్వ మొదవె, విశ్వకర్మయె తద్విరా♦డ్విగ్రహంబు
విశ్వకర్మయె వేదాంత♦వేద్యమూర్తి, విశ్వకర్మసమానుండు ♦ వేల్పుఁగలఁడె. 324

నాగరఖండము, ఆ 2 ప 35.

పర్వతునియోగివేషము

సీ. గట్టిగా సవరించి ♦ చుట్టికట్టినయట్టి, పులితోలుడా చంకఁ ♦ బొదివిపట్టి
కుదురుగా ముదురుజే♦గురుకావివల్వ మె,త్తలమాటు వలచంకఁ ♦ బాళిఁ జేసి
పోకపొత్తులపొత్తుఁ ♦ బొదలిః పుస్తక,బంఢారమదినెత్తి ♦ పైని బెట్టి
సభువులేకోకక్కునం♦దలముపాళీపు బ్రహ్మ,నాళంపురుషార్థిపైఁ ♦ బాళిఁ బట్టి
గీ. బడుగునడకల నుపచార♦బట్టొకండు, వెంటఁజనుదేర హరిభక్తి♦వివశుఁ డగుచు
గట్టుతెగి శాంతిరసమెల్ల ♦ నుట్టిపడఁగ, నేఁగె నందందఁ బర్వత♦యోగివరుఁడు.

వేంకటేశ్వరవిలాసము, ఆ 2 ప 34.

కాముఁడు

సీ. రతిదేవి నెమ్మోము ♦ రాకాపుఁ జన్నులు, గడకన్నులకు నింపు ♦ గడలుకొలుప
గుడుసు వైన పూవింటఁ ♦ గూడి కమ్మనితూపు, కటకాముఖపుఁ గేలఁ ♦ గరము మెఱయ
గటిమండలంబుపైఁ ♦ గనకంపుఁ జెఱఁగుల, జిలుఁగుఁబచ్చని పట్టుఁ ♦ జేల మమర
నాలీక పాద వి♦న్యాసంబు శృంగార, వీరాద్భుతములకు ♦ విందు సేయఁ
గీ. జిన్నిచిగురాకుఁ జేకోలఁ ♦ జేతఁబట్టి, పేరుటామని రాచిల్క ♦ తేరు నడుప
నుక్కడీఁడయియేతెంచె ♦ నుక్కు మిగిలి, కలికి గారాబుఁ జెలికాఁడు ♦ కలికిమరుఁడు.

ఉ. చీకటితప్పుఁగం బరుల ♦ చేడియలన్ రమియింప దూతికా
లోకము మాటు తీపులకు ♦ లోఁబడి భీ త్యభిమాన లజ్జలన్
బోకడఁ బెట్టి పాఱిన మొంక ♦ పోఁకకుఁ గైకొన కుండు సాహసుల్
పైకొని చేర త న్నభయ ♦ పార్శ్వములందును భక్తిఁ గొల్చి రాన్. 329

గీ. బుద్ధదేవ పరిస్పర్ధఁ ♦ బోలెఁ దాల్చె, లోకజిద్భావ మెవ్వాఁడు ♦ లోకమెఱుఁ
గీశ్వరుని మీఁదఁ దగిలిన ♦ యీర్ష్యఁబోలె, నతనుఁడై యేలె నెవ్వఁడీ ♦ యఖిలజగము.

శృంగారనైషధము, అ 7 పద్య 41-43.

క్రోధుఁడు

సీ. కట్టెఱ్ఱసెరల దీ♦ర్ఘవిలోచనంబుల, కడల నగ్నిస్ఫులిం♦గంబు లురుల
జృంభించి మిగులంగఁ ♦ జేపురించినమేనఁ, బ్రస్వేద జలముఁ గం♦పంబుఁ బొడమఁ
గుటిల మై చిమ్మచీ♦కటి సంఘటించుచు, నిటల భాగమున భ్రూ♦కుటి నటింప
నత్యంత గాఢ దం♦తాగ్ర పీడనమునఁ, దొట్టి వాతెఱ నెత్తు♦రుట్టిపడఁగఁ
గీ. గటము లద్రువంగ మీసాలు ♦ గత్తిరిల్లఁ, గంఠ కుహరంబునందు హుం♦కారమెసఁగ
నింగి నేలయుఁ దాటింప ♦ సంగలించు, పగిది నేతెంచెఁ గ్రోధంబు ♦ గగన వీథి.

శృంగారనైషధము, ఆ 7 పద్య 46-50.

(స్రగ్ధ. ఆకో) కాకోగ్రశ ఘోషం ♦ బయి వికటకరో ♦ దట్టహా సార్భటంబై
వక్ర భ్రూవల్లరీ సం ♦ వలన భయద మై ♦ స్ఫార నిశ్వాస ధారా
చక్రం బై రక్త రూ క్షే ♦ క్షణ మయి విగత ♦ క్షాంతి యై నిర్దయం బై
యాక్రోశం బభ్రోషిభిన్ ♦ హత తతి నమృతా ♦ హారులన్ ధిక్కరించెన్. 330

గీ. మండునఁట దానుహృదయమ♦ర్మములఁదవిలి, కన్నుఁగవనంధకారఁబు♦గప్పునెట్లు
రాగమొసరించునఁట తావి♦రక్తియెట్లు, తనప్రభావంబు గోధంబు ♦ తానెఱుంగు.

మ. భ్రుకుటీకాల భుజంగరాజ తరుణీ♦ఫూత్కార శంకావహా
ధిక నిశ్వాస సమీరణ ధ్వనులు సం♦శ్లిష్టార్ద్ర దంతావళీ
శకలీభూత నిజాధరోష్ఠ రుధిర♦స్నాన ప్రతిద్వంద్వి ర
క్తకటాక్షుల్ దన పారిపార్శ్వకులుగా ♦ దర్పంపుఁ బెం పేర్పడన్. 332

శృంగారనైషధము, ఆ 7 పద్య 46.

మోహుఁడు

మ. తనయుం బట్టపు రాణివాస మగు మి♦థ్యాదృష్టిచేఁ సేతఁ గీ
ల్కొన హత్తించి విరించి ముఖ్య దివిష♦త్కోటి న్విడంబించుచున్
ఘన మార్గంబున నేఁగుదెంచెను మహా♦కాయంబు మోహంబు మో
హన విద్యాగమ సంప్రదాయ ఘటనా♦వ్యాపార మేపారఁగన్. 333

గీ. బాలు రాత్మకుటుంబ జం♦బాల మగ్ను, లనధిగత శాస్త్రు లుద్ధతు♦లలస మతులు
దన్ను సేవింప మోహంబు ♦ దప్పఁద్రోవ, నల్లనల్లన సురలు డా♦యంగ వచ్చె. 334

సీ. జ్ఞాన ప్రదీపికా♦ఝంఝా సమీరంబు, కామ లోభ క్రోధ♦కారణంబు
సంసార కపటేంద్ర♦జాల విద్యా పింఛ, మామ్నాయ పద కంట♦కాయితంబు
శూన్య వాదారణ్య♦శుండాల కలభంబు, కుమత సిద్ధాంత వి♦భ్రమ గృహంబు
బహుళ ఘుట్టకుటీ ప్ర♦భాత తిగ్మమరీచి, యంధపరంపరా ♦ వ్యాప్తసరణి

గీ. కన్నులకు నిద్ర మదికి జో♦కన్న ధృతికి, పనమి చెవులకు నెద్ది భా♦వించి చూడ
నమ్మహామోహుఁ డెదురుగా ♦ నరుగుదేర, బ్రమసి చూచిరివాసవా♦ద్యమరవరులు.

శృంగారనైషధము, ఆ 7 పద్య 57-59.

లోభుఁడు

గీ. హస్తములు విస్తరించుచు ♦ నఱపలుకుచుఁ, గంఠ గద్గదికావ్యక్త♦కాకు వికృతి
రాలువడఁ బండ్లిగిల్చుచుఁ♦జీలుపాటుఁ, బ్రకట దైన్యంబుఁదోఁప లో♦భంబువచ్చె.

సీ. కడుపు మండించు నాఁ♦కటి చిచ్చు సెగ బాఁకి, గవరనై యున్న క♦ష్టపలవారు
భోగించువారలఁ ♦ బుల్కు-పుల్కునఁ జూచి, మెల్లన గ్రుక్కిళ్లు ♦ మ్రింగువారు
కుక్షింభరిత్వంబు♦కొలఁది కగ్గలముగాఁ, గూడెంతవెట్టినఁ ♦ గుడుచువారు
ప్రాణగొడ్డము లైన ♦ పరమసాహసులఁ, బరులసొమ్ముల కాస♦పడెడువారు

గీ. పాముసకు బలి వెట్టని ♦ ప్రతినవారు, ఈఁగ కెన్నఁడు నే నిలి ♦ యిడనివారు
ధనము గాఁపున్న దయ్యాలఁ ♦ దలఁచువారు, బలసి లోభంబు నిరువంకఁ గొలుచువారు

మ. కమియం బాపము లొండు రెండు వరుసన్ ♦ గల్పింపఁగాఁ జాలుకా
మముఁ గ్రోధంబును నిచ్చ మెచ్చక యహం ♦ భావంబుతో నుండుఁ బం
చ మహాపాతక సంగ్రహైక ఘటనా ♦ చాతుర్య ధుర్యంబు లో
భము లోభింబు గదా గుణద్విరద రా ♦ ట్పంచాస్య మూహింపఁగన్. 338

సీ. ఇన్ని యింద్రియములు ♦ నెవ్వానికి గ్రహంబు, లయి విశేషంబు జి ♦ హ్వాంచలంబు
సంప్రార్థనా దీన ♦ చాటూక్తి యెవ్వాని, కాజన్మ సంసిద్ధ ♦ మైన మతము
పాత్ర హస్తములపైఁ ♦ జడు దాన జలవృష్టి, వారించు నెవ్వాఁ డ ♦ వగ్రహమయి
అన్య విత్తాపేక్ష ♦ యాత్మ విత్తాపరిత్యాగ మెవ్వని యంత ♦ రంగగుణము
గీ. జార చోరాది ధూర్త వి ♦ హార భూమి, దైన్య కార్పణ్య జలరాశి ♦ ధవళకరుఁడు
కలిమహారాజు నెచ్చెలి ♦ కాఁడు లోభుఁ, డతఁడు సురలకు జోహారు ♦ వనుచు మ్రొక్కు.

శృంగారనైషధము, ఆ 7 పద్య 52—55.

కలిరాజు

ఆ. గగనమండలమునఁ ♦ గాలాయసపు దేర, మాలకాకిపడగ ♦ మూలియాడ
ద్వాపరంబు వాసుఁ ♦ దన్మధ్యవర్తియై, వచ్చువాని నీల ♦ వర్ణదేహు. 340

సీ. కటికపురై పెరిఁగిన ♦ కుఱువెంట్రుకలతోడఁ, బట్టయొాఁదలఁ గావి ♦ పాగ యమర
నిగిడి పూరెట్టి బా ♦ హుగ గత్తిరించిన, గడ్డంబు కొనలొమ్ము ♦ గమ్ములింప
బండికందెనతోడఁ ♦ బ్రతివచ్చునై చాయ, నీలిపచ్చడముతో ♦ మేలవింప
నవరక్తచందన ♦ ద్రవకల్పితంబైన, నూత్న త్రిపుండ్రంబు ♦ నొసల నొప్పఁ
గీ. గోఱమీసలు మిడిగ్రుడ్లు ♦ కుఱుచపాదవు డొప్పచెవులును గొగ్గి ♦ పండ్లునుగలిగి
యున్న మద్రీపుఁడై వచ్చు ♦ చున్నవానిఁ, గలిమహారాజుఁ గనిరి ది ♦ క్పాలవరులు.

చ. పొలుపగు జంబుకాశ్వములఁ ♦ బూన్చిన కాకపతాకనిల్పి వి
ట్టులమగు నెల్లుతోలు పయి ♦ డంబుగఁ గట్టి మహోష్ట్రశల్యక
ల్పలలితచక్రములన్ నిలిపి ♦ సారథిపన్నిక బల్రథంబుపైఁ
గలివిభుఁ డేఁగుదెంచెఁ గనఁ ♦ గా నొక దుర్జనమంత్రియుక్తుఁడై. 342

మహాలక్ష్మీపరిణయము, ఆ 2 ప 50.

కలిరాజభటులు

సీ. పాతకంబులు నీలి ♦ పట్టుబొందడములు, పగలింటి నిద్రలు ♦ పచ్చడములు
పర దూషణంబులు ♦ ప్రాలంబహారంబు, లన్యకాంతాసక్తి ♦ యంగరాగ
మీర్ష్యాపరత్వంబు ♦ హేలా వతంసంబు, బుధ జన ద్వేషంబు ♦ పుష్పదండ
మిథ్యా ప్రలాపంబు ♦ మృగనాభితిలకంబు, బహులాశనత్వంబు ♦ పరికరంబు
గీ. పరులఁ జూపుటు వాకొల్పఁ ♦ బ్రసభలీల, రాసభాంగ రుహ ప్రధూ ♦ మ్రప్రకార
బర్బరాకార దేహు లఁ ♦ బరము నిండి, సరస వచ్చిరి కలిరాజు ♦ సైన్యభటులు.
సీ. కుండబొజ్జల క్రిందఁ ♦ దిండుగా బిగియించి, గడితంపుమడుఁగులు ♦ గట్టినారు
బూజువట్టిన దేహ ♦ ములపైఁ దళంబుగా, మలయజపంకంబు ♦ లలఁదినారు
నునుబట్టతలలపైఁ ♦ గనకంపుజెలుఁగులఁ, బట్టుచీరెలు మాయఁ ♦ జుట్టినారు
కరము వ్రేలుడు లైన ♦ కర్ణపాశంబులఁ, దోరంపుఁబోఁగులు ♦ దొడిగినారు
గీ. వెలయ మృగనాభినీర్బొట్టు ♦ పెట్టినారు, పసిఁడిబెత్తాలు చేతులఁ ♦ బట్టినారు
చండముద్రాధరులు సభా ♦ మండలంబుఁ, బూరటిల్లంగఁ గలిరాజుఁ ♦ బొగడినారు.

శృంగారనైషధము, ఆ 7 ప 61-62.

కర్కోటకుఁడు

ఉ. కోటి భుజంగపుంగవులు ♦ గొల్వఁగ వందిజనంబు ముందటం
జాటువు లుగ్గడింప ఫణ ♦ సంభృత రత్న దిశా విభాసియై
వీటిజనంబు లెల్లఁ దను ♦ విస్మయ మొంది కనుంగొనంగఁగ
ర్కోటకుఁ డేఁగుదెంచె మద ♦ ఘూర్ణిత పాటల నేత్ర పద్ముఁడై. 345

శృంగారనైషధము, ఆ 4 పద్య 126.

వాసుకి

మ. ప్రమథాధీశ భుజాంతర స్థల ఘన ♦ ప్రాలంబహారం బద
భ్రమనోజ్ఞాకృతి వచ్చె వాసుకి ఫణా ♦ పర్యంత మాణిక్య మం
జు మయూఖాంబర పుంజ మంజుల నభ ♦ స్కుండై భుజంగాంగనా
సముదాయం బిరువంకఁ బాడఁగ యశ ♦ స్సంగీతగాథావళుల్. 346

శృంగారనైషధము, ఆ 4 పద్య 127

ఉ. కోటులకొద్ది పన్నగులు ♦ కొల్వ రసాస్థలినుండి కుండలీ
పాటలగంధు లెల్ల మురి♦పంపుసడంకల నేగుదేరఁగా
మేటిఫణాసహస్రమణి ♦ మేదురకాంతులు నిండఁగా నిరా
ఘాటత వచ్చె వాసుకి జ♦గత్ప్రభుపీఠికి మోకువాటికిన్. 347

మహాలక్ష్మీపరిణయము, ఆ 4 పే 112.

తక్షకుఁడు

సీ. ఆరసాతలమునం ♦ దత్యంత రమ్యంబు, మణిదీపకోటి స♦మన్వితంబు
భర్గమిత్రమహేంద్ర♦భవనసంకాశంబు, ఫణిఫణారత్నవి♦భ్రాజితంబు
వజ్రముక్తాఫల ♦ వైడూర్యరాజిత, ప్రాసాదసాహస్ర ♦ భాసురంబు
దపనీయతోరణ♦ద్వారకవాటంబు, చంద్రకాంతోపల♦స్థలయుతంబు
గీ. మంజులంబైన నొక దివ్య♦మందిరమున, సంచితంబైన రత్నసిం♦హాసనమునఁ
బన్నగేంద్రులు గొల్వఁగూ♦ర్చున్నఘనునిఁ, దక్షకునిఁ గాంచెఁ జంద్రాంగ♦దప్రభుండు.

బ్రహ్మోత్తరఖండము, ఆ 3.

ఆదిశేషుఁడు

సీ. తనమహాసవనిరం♦తరసమ్యగాసక్తి, కుండలీంద్రత్వంబు ♦ కుదురుపఱుపఁ
దనశ్రీవహన సము♦ద్భాసితోత్సాహంబు, చక్రిభావమున కౌ♦జ్జ్వల్య మొసఁగఁ
దనభోగినీభోగ♦జనితానుభావలీల, భుజంగపుంగవో♦ల్లాస మెసఁగఁ
దనమహాబలసము♦ద్యద్విగ్రహ ప్రవృద్ధి యహీనభావంబుఁ ♦ దేటపఱుప
గీ. సోమరుచియు ననంతప♦ద్మాప్తి భోగి, ముఖ్యతయు భూమిభరణస♦ముత్సుకత్వ
మలరఁ జెలువొందు నెవ్వఁ డు♦దారఫణితి, నట్టి శేషాహి వచ్చె న♦య్యవసరమున.

దశావతారచరిత్రము, అ 2.

చ. సలలితకుందచందన ని♦శాకరహారపటీర హీరకా
మలఘనసారవారరుచి♦మండితమై నిజభోగమొప్పఁగా
వెలికి సహస్రజిహ్వికల ♦ వేదశిఖోరువచోవిశేషముల్
పలుకుచుఁ బద్మలోచనుని ♦ పజ్జ ననంతుఁడు పొల్చు నేమకన్. 350

మహాలక్ష్మీపరిణయము, ఆ 1 పే 24.

శేషశయ్య

సీ. సాంద్రశరచ్చంద్ర ♦ చంద్రికాకర్పూర, నీహారహారాభ♦దేహ మమర
నిందిందిరేందీవ♦రేందిరా నీలద్యుతిఁ, గరమొప్పు మేచక ♦ కంఠసమితి
యరుణాంశుబింబభా♦సురపద్మరాగ విన్యస్తసహస్రశిరో ♦ మస్తకంబు
విస్తృతాననోద్గత ♦ విషధూమరేఖల, లీలఁ జూపట్టిన ♦ నాలుకలును
గీ. గలితసాయంతనజ్వల♦జ్జ్వలనకుండ,ముల విడంబించు వేఁడిచూ♦పులును గలిగి
భూరికలధౌత గిరినిభా♦కార మమరఁ, బరఁగు భోగీంద్రభోగత♦ల్పంబునందు. 351

భాగవతము, స్కం 10 ఉత్తర పద్య 1307.

కబంధుఁడు

చ. ఉరమునయందుఁ గన్నులుఁ బృ♦హదుదరదేశమునందు నోరు ప్ర
స్ఫురితభుజద్వయంబుఁ గుల♦భూమి ధరోన్నత భావముం గరం
బరుదుగ నగ్ర మైనవికృ♦తాకృతితోడి నశేషసత్త్వఘ
స్మరుఁ డగుచున్నవానిఁ బటు♦సత్త్వుఁ గబంధునిఁ గాంచి రచ్చటన్. 352

భారతము, ఆర. అ 6 పద్య 357.

వృషభేంద్రుఁడు

సీ. ఖురపుటాహతి రేఁగు ♦ ధరణీపరాగంబు, పంకేరుహాప్త బిం♦బంబుఁ బొదువ
విపులవాలాటోప ♦ విక్షేపజాతవా,తాహతి వారిదా♦హములు విరియఁ
గులుచతిన్నని వాఁడి♦కొమ్ములఁ జిమ్మిన, బ్రహ్మాండభాండక♦ర్పరము వగుల
నలవోకవలె ఖణి♦ల్లని అంకె వైచిన, రోదసీకుహరంబు ♦ భేదిలంగ
గీ. గళవలద్ఘర్మఘంటికా♦ఘణఘణప్ర,ఘోషమున దిక్తటంబు లా♦కులత నొంద
లీల నడతెంచు కలధౌత♦శైలమనఁగ, నుక్కుమిగిలిన వృషభేంద్రు♦నెక్కి వెడలె.

భాగవతము, స్కం 10 ఉత్తర పద్య 402.

సీ. కులుచలై మొలవంక ♦ గుబ్బకొమ్ములరెంటి, తుదలయందును పైఁడి♦తొడవులసర
అంకెవేసినసూగి ♦ యోంకారములు వల్క, గంటలపేరుల ♦ గళము మొరయఁ
జటురత్నమయమైన ♦ బంగారుపల్లంబు,పైని జెబ్బులితోలు♦భాసిలంగఁ
ఫాలలోచనునాజ్ఞఁ బరుపడి చనుదేర, నందియశ్ ఘల్లుఘు♦ల్లనుచు బ్రోయ

గీ. నాత్మపుత్రపౌత్రులను రాజ♦హారహీర, కలశపాథోధిరాణ్మల్లి♦కలను గెలువ
నుబ్బుచునువచ్చి శివుఁబ్రోల♦నొసరనిల్చె, రూఢిమెఱయఁగధర్మస్వ♦రూపుఁడప్డు.

ఒడయనంబివిలాసము, ఆ 1.

సీ. ముగురువేల్పులకాది♦మూలమై చెన్నొందు, పరశివతత్త్వసా♦మ్రాజ్య మనఁగఁ
త్రిభువనసంచార♦దీప్తమై వెలుఁగొందు, చంద్రమండలసుధా♦సార మనఁగఁ
వటపత్రశాయియై ♦ నటియించు శ్రీవిష్ణు, రమణీయక్షీరవా♦రాశి యనఁగ
సాంబశివుండు ను♦త్సాహంబుతో నున్న, గొప్పైన కైలాస♦కుధర మనఁగ
గీ. ధవళకళకళదశదిశ ♦ దళితముగను, మంజుముక్తానికుంజముల్ ♦ రంజితముగ
ఘనఘనాక్రాంతమూపురా♦గ్రంబు గదురఁ, గేరుచును వచ్చె నా నంది♦కేశ్వరుఁడు.

సీ. మోముపట్టాంచిత♦ముక్త ఝల్లరులతో, నసియాడశృంగముల్ ♦ విసరుచుండు
విసరుకొన్నంతలో ♦ వీఁక నొండొంటితోఁ, దాఁకి ఘంటాధ్వాన♦తతులు చెలఁగ
చెలఁగి అంకెలువేయఁ ♦ గలఁగి సింహంబులు, పర్వతగుహాలకు ♦ బాఱఁజూచుఁ
బాఱఁజూచి త్రిలోక♦భయదంబుగాఁ దోఁచుఁ, దోఁచి నృత్యము సేయఁ♦ దొణఁగుచుండు.
గీ. దొణఁగి యాసాంబమూర్తిని ♦ దువ్వఁ బిలుచుఁ, బిలిచి రేపోయటంచును♦ బెదరి మఱు
మఱలి దనయంగములతీటు♦ మాన్ప నెమరు, నెమరు వేయుచు బసవన్న♦ నిండుసభను.

బృందావనవిహారము.

ఋషిశ్రేష్ఠులు

సీ. వ్యాసభరద్వాజ ♦ వాల్మీకి గౌతమ, కాశ్యప జాబాలి ♦ కణ్వ పులహ
యాజ్ఞవల్క్యాత్రి రై♦భ్యాంగిరో భృగు పరా, శరధౌమ్య గాలవ ♦ శంఖలిఖిత
హారితసంవర్త్తక ♦ హయశిర శ్శౌనక, భద్ర కక్షీవద్వి♦భాండకోగ్ర
బక దాల్భ్య కౌశికా♦పస్తంబ మాండవ్య, మంకణ రోమశ ♦ మందపాల
గీ. కఠకలాప రోహిత కామ♦కాయనాది, మునులు చిరతపోనిర్మల♦మూర్తు లాధు[illegible]
లరుగుదెంచి కాంచిరి పర♦మాత్మ నభవు, నాదిదేవు నచ్యుతుఁ గృష్ణు♦నధికభ[illegible]

హరివంశము, ఉత్తర ఆ 5.

సీ. మౌద్గల్య మాతంగ ♦ మౌంజాయన మరీచి, మైత్రేయ మాండవ్య ♦ మందపాల
కపిల కశ్యప కౌత్స ♦ కామంద కణ్వాత్రి, కౌశిక కౌండిన్య ♦ కలహభోజ

శాత్యాయన వ్యాస ♦ వాల్మీకి పరతంతు, వాలఖిల్య వసిష్ఠ ♦ వామదేవ
శరభంగ శుకశక్తి ♦ శార్ఙ్గ శారద్వత, శౌనక శాండిల్య ♦ శాలిహోత్ర

గీ. జడభరత జహ్ను జాబాలి ♦ జామదగ్న్య, ఫలహ పిప్పల పర్వత ♦ పుండరీక
గార్గ్య గౌతమ గాలవ ♦ గణక ముఖ్యులైన యోగిసంయమీశ్వరు ♦ లర్థిఁ గొలువ.

విక్రమార్కచరిత్రము, ఆ 2 ప 25.

సీ. శాండిల్య మౌద్గల్య ♦ మాండవ్య కశ్యప, వ్యాసాత్రి కౌండిన్య ♦ వాలఖిల్య
హారీత పిప్పల రైభ్య ♦ వరతంతు గాలవ, బక దాల్భ్య గౌతమ ♦ శుక వసిష్ఠ
కౌశిక చ్యవన మా♦ర్కండేయ నారద, జమదగ్ని భృగు పరా♦శర శలాక
కణ్వ జాబాలి సాం♦ఖ్యాయన వాల్మీకి, కపిల భరద్వాజ ♦ కలశజన్మ

గీ. శృంగి తృణబిందు భరత మ♦తంగ శక్తి, గర్గ శ్రీవత్స మునివరుల్ ♦ఘనత మెఱయ
వర సభాసీనులై విను♦వారలకును, విమలవాగ్భంగిఁ గర్ణామృ♦తములుగాఁగ. 359

రుక్మాంగదచరిత్రము, ఆ 1 పద్య 51.

సప్తర్షులు.

గీ. కశ్యపాత్రి విశ్వామిత్ర ♦ గౌతములును, విను భరద్వాజ జమదగ్ను♦లును వసిష్ఠుఁ
డును జగంబుల నెల్లఁ బే♦ర్కొనిన ఋషులు, వారి సప్తర్షి గణ మండ్రు♦ కౌరవేంద్ర.

భారతము, ఆ 2 పద్య 208.

వేదవ్యాసుఁడు

శా. వేదజ్ఞుండు త్రిలోకవేది ధృత సం♦విత్సం ప్రమోదుండు ని
ర్వేదుం డప్రతిమప్రభావుఁడు తపో♦విద్యానవద్యాత్మకృ
త్యోద్దీప్తుం డవికీర్ణధర్ముఁడు సము♦ద్వ్యక్తుండు యుక్తుండు శ్రీ
వేదవ్యాసమునీశ్వరుండు కరుణన్ ♦ విచ్చేసె నచ్చోటికిన్. 361

హరివంశము, ఉత్తర ఆ 9.

సీ. ప్రావృట్పయోధర♦పటలంబు కైవడి, మెఱుఁగారు నల్లని ♦ మేనివాఁడు
చండదీధితికర♦సాదృశ్యమగు చలజ్జాంబునదాగ్ర్యదం♦డంబువాఁడు
చిగురాకుజొంపంబు♦ చెలువునఁ గనుపట్టు పాటలపటుజటా ♦ పటలివాఁడు
కటకీయమానచీ♦కటుల నుల్లంఘించు, నవ్యకృష్ణ[illegible]♦[illegible]ంబువాఁడు

గీ. భవ్యపదవర్ణసత్క్రియా♦ప్రౌఢి మెఱయ, ఋగ్యజుస్సామవేదముల్ ♦ రూఢిఁ జదువు
శిష్యజనములు దాను వేఁ♦చేసె బాదరాయణమునీంద్రుఁ డా బ్రహ్మ♦రాతికడకు.
యాజ్ఞవల్క్యచరిత్రము, ఆ 1.

వాల్మీకి

సీ. తరుణాబ్జబంధుబిం♦బరతరాంశుల నీను, లలితజటాపటు♦లము బిగించి
శరదిందుకౌముదీ♦స్ఫురితకృష్ణాజినం, బును జరమాంగంబు♦నను ధరించి
యుదయాతపచ్ఛాయ♦నొందు పెంపలరారు, చతురత కటిశాటి ♦ సంఘటించి
నీలాంబుదప్రభా♦జాలమై తళ్కొత్త, సలలితంబగు కమం♦డలముఁ బూని
గీ. కలుషసమదయాదందశూ♦కముల పెంపు, ఖండన మొనర్చు దండమ♦ఖండలీలఁ
గొని పురారికి సాపత్న్య♦మున నటించు నలువ యనఁ బోలు నమ్ముని♦నాయకుండు.
నిర్వచనవిచిత్రరామాయణము, ఆ 2.

విశ్వామిత్రుఁడు

సీ. పంచాక్షరీమంత్ర ♦ పరమోపనిషదర్థ, వాసనాసురభి యె♦వ్వాని బుద్ధి
శ్రుతిపారపూత వా♦క్పతిముఖస్తుతులచే, వఱలె నెవ్వఁడు నవ♦స్వర్గసృష్టి
బాహుజుండయ్యుఁ ద♦పశ్శక్తి నెవ్వాఁడు, బ్రహ్మర్షియై యెక్కె ♦ బ్రహ్మరథము
బందెమోడి దివంబు ♦ పంచి యిప్పించె నిశ్శంక నెవ్వఁడు హరి♦శ్చంద్రునకును
గీ. నమ్మహాత్ముండు సకలలో♦కైకవినుతుఁ, డౌర్వశేయునితోడి మం♦త్రాటకాఁడు
నిష్ఠతోడుత శాశ్వత♦నియమవృత్తిఁ, దపమునకు నుండె నంబికా♦ధవునిఁ గూర్చి.
శకుంతలాపరిణయము, ఆ 2.

సీ. కరుణారసము వెలి♦కుతికెనో యన వ్రాలి, బల్లవస్ఫుటజటా♦పటల మమర
జాబిల్లి పూఁదేనె ♦ జాఱెనో యన మేన, నతనుభూతిప్రభా ♦ వితతి మెఱయ
రహిఁ గంటిలో వహ్ని ♦ రాఁజుచున్నది యన, నొసల మేలిమిబొట్టు♦పసలు మసలఁ
దొలఁకిన గాంగబిం♦దుపరంపరో యన, నలుతను స్ఫటికహా♦రాళి బెళుకఁ
గీ. గలికివన్నియ పులితోలు ♦ కటిని గట్టి, యీశ్వరుఁడువోలె గాధేయుఁ ♦ డేఁగుదేర
నెదురుగా నేఁగి భయభక్తి ♦ లెసఁగ నృపతి, యార్ద్రి దండప్రణామంబు♦లాచరించె.
షట్చక్రవర్తిచరిత్ర, ఆ 2 పద్య 21.

సీ. తపము పెంపునఁ దోఁచు♦ దహనకీలములతో, జటిలంబులగుపల్ల♦జడలవాని
భసితాంగరాగసం♦పదల సొంపదలింపఁ, దగు వలీవలితగా♦త్రంబువాని
మైఁబుట్టుపుట్టకో♦మఁ జీమలెగఁబ్రాఁకి, పూర్వ నేర్పడనిలో♦మములవాని
వ్యాఘ్రాజినోత్తరీ♦యము మేనిచాయగా, బలుమొగంబులఁ దొట్రు♦పఱచువానిఁ
గీ. కందమూలాదికాశన♦ కాయశోష, ణోద్యదష్టాంగసంతత ♦ యోగభాగ
పావనబ్రహ్మఋషిభావ♦భావనాప్తి, తీతదీక్షావిధేయు గా♦ధేయుఁ గాంచె. 366

శకుంతలాపరిణయము, కృష్ణ. ఆ 2 ప 109.

సీ. రవిధారుణీస్థలి♦రాఁ గారణంబేమి, యని లోకు లాశ్చర్య ♦ మందుచుండ
ననలుండు నరరూప♦మును దాల్చివచ్చిన, భంగి యేమని ద్వార♦పాలు రరయ
ముక్కంటి నరరూప♦మును దాల్చివచ్చిన, హేతువేమని పౌరు♦లెల్లఁ జూడ
నలువ దా మోఁడు మో♦ములు వీడివచ్చిన, పనియేమియని రాజ♦ భటులు జూడ
గీ. దళితరవిదీప్తితో శుచి♦త్వంబుతోఁ జటాపటలితోఁ బ్రభావదా♦ర్ఢ్యంబుతోడ
వచ్చె సాకేతపట్టణ ♦ వరవరిష్ఠ, రాజవీథిని యల గాధి♦ రాజసుతుఁడు. 367

నరసభూపాలరాజీయము, బాల. ఆ 1.

శా. విశ్వామిత్రుఁ డమిత్రభీకరభుజా♦వీర్యం బవార్యంబుగా
విశ్వం బేలి వసిష్ఠమౌనిపతితో ♦ విద్వేషియై యంతటన్
శశ్వద్బ్రహ్మ ఋషిత్వముం గనియె సా♦క్షాద్బ్రహ్మదేవాగ్రణీ.
విశ్వేశాదులు దన్నుతింపఁగ జగ♦ద్విఖ్యాతశీలంబునన్.

సీ. ధరణి యేకాతప♦త్రంబుగాఁ బాలించె, బ్రహ్మఋషీశ్వర ♦ పదవిఁ గాంచె
మేనకాధరసుధా♦పానంబునకుఁ జొక్కె, రంభను దిట్టె జ♦ట్రాయిగాఁగ
నలుకశక్త్యాదిపు♦త్రుల మన్నిఁగొనిపించెఁ, ఋశువగుద్విజపుత్రు ♦ బ్రతుకఁజేసె
గురుశాపహతుఁ ద్రిశం♦కుని దివంబున నిల్పెఁ, బీడించెఁ దత్పుత్రుఁ♦ బెక్కుగతుల
గీ. వేదమాతను గాయత్రి ♦ వెలయఁజేసె, వివిధశస్త్రాస్త్రములు లెఱింగె ♦ విశదముగను
వినవిచిత్రము గాధిపు♦త్రుని చరిత్ర, మనఘగుణగణ్య దశరథ♦ జనవరేణ్య. 369

దశావతారచరిత్ర, ఆ 7.

వసిష్ఠుఁడు

చ. కనియె శ్రుతిస్మృతిప్రకర♦ గాఢతరార్థవరిష్ఠదివ్యబో
ధనపదవీమహత్వసము♦దగ్రగరిష్ఠుఁ దపోవిశేషసం

జనితనితాంతపుణ్యగుణ♦సంచయుఁ డుగ్రతపిష్ఠుఁ శేముషీ
జనితహితప్రభావముని♦సంఘవరిష్ఠు వసిష్ఠు నయ్యెడన్. 370

చ. పరమవివేకసాగరుఁడు♦పంకజసంభవసన్నిభుండు ధూ
మరహితవహ్నితుల్యుఁ డసమా♦నతపోనిధి విష్ణుభక్తిత
త్పరుఁ డఘసంఘదూరుఁడు కృ♦పారసచిత్తుఁడు దివ్యబోధను
స్థిరుఁ డగు నవ్వసిష్ఠుఁ డరు♦దెంచె దిలీపనృపాలుపాలికిన్. 371

పద్మపురాణము, ఆ 4, ప 188.

సీ. మానసాబ్జవిరాజ♦మానపన్నగహారుఁ, బల్లవోపమజటా♦పటలధారు
భూతిత్రిపుండ్రవి♦స్ఫురితకోమలఫాలు, వక్షోసదృక్షరుద్రా♦క్షజాలుఁ
బుండరీకాజిన♦ఖండరక్యకిరీటు, శతదశభానుభా♦స్వచ్ఛరీయ
లాలితస్ఫటికాక్ష♦మాలికాంచితహస్తు, భాసురన్యస్తప♦ద్మాసనస్థు
గీ. యోగగతినిష్ఠు విపులత♦పోగరిష్ఠుఁ, దాపసశ్రేష్ఠు నిఖిలవి♦ద్యాపటిష్ఠు
మాన్యశ్రేష్ఠు నృపులప♦చోవరిష్ఠు, నావసిష్ఠుని వీక్షించె♦ నవనివిభుఁడు. 372

షట్చక్రవర్తిచరిత్ర, ఆ 2 పద్య 123.

సీ. ఉదయించురవిఋంపు♦నదలించుజిగినొంపు, జడలతోఁ బలితంపు♦టొడలితోడ
సరసీజములగేరు♦కరసీమఁ జెలఁగుదం,డంబును నూర్ధ్వపుం♦డ్రంబుతోడఁ
బంగారు గడితంపు♦రంగారురత్నకుం,డలముతోఁ ఘనకమం♦డలముతోడఁ
దెలిజందెములఁగూడి♦కలజెందుసతుమా,లికలతోఁ దివ్యము♦ద్రికలతోడ
గీ. భూతితోడను మిగులసం♦ప్రీతితోడ, దంబుమీఱిన కృష్ణాజి♦నంబుతోడ
మౌనిపుంగవు లిరువంక♦ మసలి గొలువఁ, జెలఁగి నిష్ఠాగరిష్ఠు వ♦సిష్ఠు వచ్చె. 373

కవిచకోరచంద్రోదయము, ఆ 4.

దూర్వాసుఁడు

సీ. అనుభావశక్తిఁ బ్ర♦హ్మముల నొకపూరి, పుడకకుఁ గైకోని♦ పోతరీఁడు
మునికోపనాశిత్వ♦మునఁ దపోవిత్తజా,లముఁ గూడఁబెట్టెడు♦ లాగాఁడు
శాంగధరంబునకు దా♦నవపత్న్యభావముల, గుక్కిలఁ జేసిన♦ కోడిగీఁడు
మాతృపత్నీకులరత్న♦ మానసగాంగతపస్య, మునుమునఁ బుట్టిన♦ ముద్దులాఁడు

గీ. సకలకళ్యాణకరుఁడు సా♦క్షాదనంగ, హరుఁడు నిర్మలతత్త్వవి♦జ్ఞానవిచార
ణావిలాసుఁడు దూర్వాసుఁ♦డావసుంధ, రాధిపతికి వరంబు లీ♦నరుగుదెంచె. 374

వరాహపురాణము, నం. మ. ఆ 2 ప 180.

సీ. నిండు కెంజాయ నీ♦రెండ లీనెడు జటా, మకుటబాలార్కబిం♦బంబు వెలుఁగ
భసితలేపనచాయ♦ పాండురాగేందుబిం, బమునఁ గృష్ణాజినాం♦కము ఘటిల్లఁ
బంచాక్షరీమంత్ర♦ పఠనసంఖ్యావృత్తి, మహితరుద్రాక్ష♦మాల యమరఁ
గలితపుణ్యోపేత♦ గంగానదీజలో, జ్జ్వలదివ్యమణికమం♦డలువు మెఱయఁ

గీ. గన్నులయుగాంబుజంబుల♦ గరిమఁ జెలఁగ, డంబు గనుపట్టుబూచిగ♦డ్డంబు దనర
శిష్యగణములు వెనువెంటఁ♦ జేరి కొలువ, నపుడు దూర్వాసుఁ డెదురయ్యె♦ నమరగతికి.

లక్ష్మీనారాయణపరిణయము, ఆ ౩.

క. భూసురుఁ డత్యుగ్రతపో, భాసురుఁ డభవాంశభవుఁడు♦ పటుకోపిజనా
గ్రేసరుఁ డఖిలజగత్త్రా, సుఁడు దూర్వాసుఁ డత్రి♦తనయుఁడు పేర్మిన్ 375

మహాలక్ష్మీపరిణయము, ఆ 2.

అగస్త్యుఁడు

సీ. పంచాక్షరీమంత్ర♦పారాయణమునను, నెవ్వానిమానసం♦బేడగడయు
దర్పోద్ధతు లగువా♦తాపిల్వలులకును, వధశిలాస్థాన మె♦వ్వానికుక్షి
యాదినెవ్వానిది♦వ్యావతారమునకుఁ, బూర్ణాంబుకుంభంబు♦ పుట్టినిల్లు
మెఱసిలోపాముద్ర♦మెఱుఁగుఁబాలిండ్లపైఁ, బవళించు నెవ్వాని♦ భవ్యమూర్తి

గీ. కసరి యెవ్వానికంఠహుం♦కారరవము, కొండచిలువలకులములోఁ♦గూర్చె నహుషు
నట్టి పరమమహాతేజు♦ నలఘుతేజు, వెదకి రానందవనములో♦ విబుధమునులు.

కాశీఖండము, ఆ 2 ప 40.

సీ. ఎవ్వాఁడు వింధ్యాద్రి♦నిక్కఁకు లింకించె, గంభీరహుంకార♦గర్జనమున
బరిణవపంచాక్షరో♦పనిషత్ప్రపంచంబు, లెవ్వాఁడు శివునిచే♦ నెఱిఁగికొనియె
గడసిల్లుఘరయుద్ధ♦గాఢవైన నెవ్వాఁడు, త్రాసుపైఁ గ్లైవం♦దమునవంచె
నంబోను లేడింట♦ నాపోశనం బెత్తి, కలిగించె నెవ్వాఁడు♦ క్రమ్మఱంగ

గీ. భీమనాథేశ్వరుఁడు గౌరిఁ♦ బెండ్లియాడి, దక్షిణాముఖకల్యాణ♦దర్శనమున
వత్సరము వత్సరంబు నె♦వ్వానిఁ జూచు, నతఁడు గగనాగ్రమాణిక్య♦ మరుగుదెంచె.

భీమేశ్వరపురాణము, ఆ 2 పద్య 77,

సీ. సరిగా జగత్సృప్రపం♦చముతోడ నొకవంకఁ
దూనికవచ్చిన ♦ దొడ్డకపిలె
చెరిమ కెట్టింపలో♦పాముద్రమోముదా
,మరతావిఁ గ్రోలుచుఁ ♦ దిరుగుతేఁటి
వానకాలంబుచే ♦ వండువట్టినజలం
బెల్లఁ దేర్పఁగఁజాలు ♦ చిల్లగింజ
పరిపూర్ణకుంభగ♦ర్భంబనుశుక్తిలో
మొనసినకట్టాణి ♦ ముత్తియంబు
గీ. సింధురామాశుగము రోద♦సీకటాహ
కుహరపాటనపటుకూట ♦ కోటికోటి
వింధ్యనగబలిదైత్యత్రి♦విక్రమాంఘ్రి
ఋషికులాగ్రేసరుఁ డగస్త్యుఁ♦డేఁగుదెంచి. 378

వరాహపురాణము, నం. మ. ఆ 3 ప 89.

జమదగ్ని

క. జమదగ్నిమునియుసకలా
,గమనిగమపురాణశాస్త్ర♦కలనాచణుఁడై
శమదమయమనియమాదిమ
సమధికగుణశాలియగుచు ♦ సన్నుతికెక్కెన్. 379

దశావతారచరిత్ర, ఆ 5.

గౌతముఁడు

క. కృతయుగమున గౌతముఁ డను, నతిపావనమూర్తి మునివ♦రాగ్రణి వసిష్ఠ
ప్రతిమానతేజుఁ డిలఁ,బ్రతిహతదోషుండు వేద♦పారగుఁ డొప్పున్. 380

పద్మపురాణము, ఉత్త. ఆ 3 ప 3.

కణ్వుఁడు

సీ. పరమార్థతత్త్వాను♦భవము వక్కాణించు, సమధికబ్రహ్మవ♦ర్చసమువాని
కైవల్యవాంఛాను♦కలనంబు వివరించు, వ్యాఘ్రాజినోత్తరీ♦యంబువాని

వెలిచూడ్కి లోలక్ష్య◆ములఁ దిబాహిరముగా, మునుకొన్న శాంభవీ◆ముద్రవాని
వేదములే మూర్తిభ◆వించు మేదలపించు, సముచితాధ్యాయనఘో◆షంబువాని
తే. హుతిహుతాశనతేజుఁడై ◆ యొప్పువాని, హరిచరణభక్తిపుంభావ◆మైనవాని
నాశ్రమాభిముఖంబుగా ◆ నరుగుదెంచు, తాతఁ గొన్యపుఁబోడ గాంచెఁ◆దలిరుఁబోఁడి.

శకుంతలాపరిణయము, కృష్ణ. ఆ 3 ప 73.

సూతుఁడు

ఉ. ఆతతి నేఁగుదెంచె సక◆లాగమశాస్త్రపురాణసత్కథా
స్వీతుఁడు తత్త్వవిస్తృతసు◆ నిర్జితదుర్జయమానకేతుఁడు
ద్యోతతపోబలప్రణుత ◆ యోగసమేతుఁ డఘాంధకారఖ
ద్యోతుఁ డరిప్రజాద్రిపురు◆హూతుఁడు సూతుఁడు సద్వినీతుఁడై. 382

నాగరఖండము, ఆ 1 ప 73.

క. సూతున్ వివిధకథారథ, సూతున్ నిజకీర్తిహసిత ◆ శుభ్రాంశుసుధా
సూతున్ ధీజితపంకజ, సూతున్ విద్యాసమేతుఁ ◆ జూచి కడంకన్. 383

షట్చక్రవర్తిచరిత్రము, ఆ 1 ప 13.

వైశంపాయనుఁడు

సీ. గాలవ జాబాలి◆పైలముఖ్యులకును, నిరుపమాధ్యయనంబు ◆ నేర్పువానిఁ
బంచేంద్రియంబుల◆ప్పసమును బంధించి, యోగనిద్రావస్థ ◆ నుండువాని
మహితనారాయణ◆మంత్రసముచ్చార, ణానురాగంబుల ◆ నలరువాని
మొదలివేల్పుచతుర్థ◆మూర్తి నొక్కనిఁ దక్క, నొండు దైవము నొల్ల◆కుండువాని
ఆ. బాదరాయణునకుఁ ◆ బరికింపఁ బ్రియశిష్యుఁ, డైనవాని భ్రమల ◆ నణఁచువాని
గాంతులేనివాని ◆ ఘనుని వైశంపాయ, నాఖ్యుఁ గని ప్రణామ◆మాచరించి. 384

యాజ్ఞవల్క్యచరిత్రము, ఆ 1.

సనత్కుమారుఁడు

సీ. తరుచైనమాలూర ◆ తరువాటికాంతర, సైకతవేదికా◆స్థలులయందు
గంగానదీతటై◆కాంతరమ్యముల, జిత్రసింహాసనా◆సీనుఁ డగుచు

సమధిక ప్రజ్ఞవి ♦ శాలభాషాపుణ్య, గోష్ఠీవినోదంబు ♦ గొనలుసాగ
శివపురాణాగమ ♦ సింధువీచికలలో, లాలితోత్సవలీల ♦ కేళి సలుపు

గీ. సకలమునివర శ్రేణికా ♦ సహితుఁ డగుచుఁ, మహిమ దీపింప వైధాత ♦ మానినయుగ
మృదులభాషలసంతోష ♦ హృదయుఁ డగుచు, వివిధవేదాంతసూక్తులు ♦ విస్తరింప

సీ. మైత్రాయణీయంబు ♦ మండూకశుక్లేయు, సౌరమణీయాది ♦ శాఖలందు
వార్తాంతవేయంబు ♦ వైనేయశౌనకీ, శాపాయనీయాది ♦ శాఖలందు
కాపాలవారాహ ♦ గార్గ్యాసురాణీయ, జగరకాత్యాయనీ ♦ శాఖలందు
వైదేయముద్గల ♦ వారాసురాణీయ, శాటీయభాష్కల ♦ శాఖలందు

గీ. తమసశాఖాదిశ్రుతిప్ర ♦ ధానపరన, బరగువేదాంతసూక్తులు ♦ పన్యసింప
ఖండనాఖండనోద్దండ ♦ గరిమ మెఱసి, వేదభాష్యంబు సెప్పుచు ♦ విధిసుతుండు.

పర్వతపురాణము, ఆ 1.

వైఖానసఋషి

ఉ. భూతలనాకుఁ డిద్ధపరి ♦ పూర్ణయశోనిధిఁ గాంచె వృద్ధహా
నీతుని సత్తపోధనప ♦ రీతుని నూర్ధ్వజలౌఘపూతు వి
ఖ్యాతకులప్రసూతుని న ♦ గాధకృపారసికాంతరంగసం
స్ఫీతునిఁ జిత్తభూవిపద ♦ భీతుని సజ్జనతావినీతునిన్. 387

ఆ. ఊఁతకోలకట్టి ♦ యొడలితో లెమ్ముల, నంటి వరము తెల్ల ♦ నంగకములఁ
గానఁబడఁగఁ దొంటి ♦ గతిఁ దప్పి ముదిసిమై, వదలి పతితుఁడైన ♦ వాని విప్రు.

పద్మపురాణము, ఉత్త. ఆ 1 ప 119, 120.

శాండిల్యమహాముని

సీ. స్ఫుటజటాకుటిల ♦ స్ఫారపన్నగశ్రేణి, యొడఁబోలె వలభూతి ♦ యొడల నొప్ప
హృదయసారసవీథి ♦ యొడఁబోలె నళినాక్షు, సంభృతికంధరా ♦ స్థలి నెసంగ
మహిత ♦ ద్యోదితా ♦ మ్నాయాళియొడఁబోలె, నలఘుజటారేఖ ♦ తలఁజెలంగ
[illegible] ♦ [illegible] యొడఁబోలె, సత్ప్రాటకస్ఫూర్తి ♦ చక్షులూనె

గనుమ నెమ్మది నద్భుతం♦బడర నఖిల, జనములు నుతింప నరుదెంచె♦సమ్మదంబు
నూని సుకలానిరస్తోదు♦జ్ఞానిసుగుణ, మణినికరఖని శాండిల్య♦మౌని యపుడు.

చంద్రికాపరిణయము, ఆ 1 ప 124.

మనవాళ మహాముని

సీ. కనకాంచలోల్లస♦త్కౌశేయవస్త్రము, ల్పరిధానసంవ్యాన♦సరళినొంద
రత్నకుండలకాంతి♦రమ్యకపోలుఁడై, మణికిరీటాంచిత♦మస్తకుఁడయి
తారహారములుర♦స్స్థలిఁ గ్రాలుచుండఁగా, మణిసూత్రసన్నద్ధ♦మధ్యుఁడగుచుఁ
బద్మాక్షమాలికా♦సద్మహస్తుండయి, పద్మాక్షకలితప్రా♦త్ప్రద్యుమ్నుఁడగుచు
గీ. సామహామనవాళమ♦హామునిమణి, కనులఁ గరుణారసంబెల్లఁ♦గరమునొల్క
రామరాయమహారాజ♦రాజమణికి, స్వప్నమున నంతలోన సా♦క్షాత్కరించె. 389

వాసవదత్తాపరిణయము, వే. వీ. యా. ల. పే 19.

మార్కండేయులు

సీ. తనయశంబునకు నా♦♦ధారమై విలసిల్లు, ధవళయజ్ఞోపవీ♦తములతోడ
తనతపోధన్యత్వ♦మునకు సార్థకమయ్యె, రవిబింబరుచిశరీ♦రప్రభాళి
తనమృత్యుగర్వని♦ర్దళనప్రభావంబు, గనిపట్టు ననిన యు♦గంబులందుఁ
దనసాంగవేదశా♦స్త్రజ్ఞత నెఱిఁగించు, వితతవిద్యార్థివా♦గ్విభవములను
గీ. అంగమున భూతిపూర్ణరు♦ద్రాక్షదామములు శివధ్యానమాత్మలో♦నిలిపి నివుఁ
గప్పుకొని దనరారెడు♦నిప్పువోలె, నంతు వచ్చె మృకండుని♦నందనుండు. 390

నిర్వచనవిచిత్రరామాయణము, ఆ 1.

నారదుఁడు

శా. త్రైలోక్యాతిథియై విశృంఖలవిచి♦త్రప్రీతి నెల్లప్పుడుం
గేళిం గ్రుమ్మరు యోగసిద్ధుఁ డఖిల♦క్షేమంకరప్రజ్ఞుఁడున్
మాలన్మూర్తివికాసనిర్జితశర♦న్మేఘుం డమోఘార్థవా
గ్జాలుం డబ్జజసూతియైన ముని వే♦డ్కన్ వచ్చె నచ్చోటికిన్. 391
సీ. మందారతరుపుష్ప♦మంజరీమండిత, మస్తకమై యొప్పు♦మహితవీణ
పచరించి త్రిస్థాన♦బంధురశ్రుతిభేదములతోడ షడ్జంబు♦మొదలుగాఁగ

సప్తస్వరంబులు ♦ సారణావధినభివ్యక్తయై మూర్ఛ♦లతిశయిల్ల
వాయించి మధురది♦వ్యధ్వని మెఱయఁ జిత్రప్రబంధోజ్జ్వల♦తానరచనఁ
గీ. బూర్వభువనరక్షణములా♦భోగములుగ, నద్భుతావతారంబు లిం♦పారఁ బాడి ॥
యఖిలలోకశరణ్యు దే♦వాదిదేవు, విష్ణు నలరించె సభ్యులు♦ వేడ్కఁ బొగడ.

హరివంశము, ఆ ౯.

సీ. మహనీయకాంచన ♦ మౌంజీసమేతమై, జిగిఁ జెల్వు మగుమృగా♦జినముతోడఁ
బరిలిప్తపాండుర♦భసితరజోధూళి, తములైన బ్రహ్మసూ♦త్రములు వెలయఁ
గరనఖచంద్రికా♦కలితమై నిర్మలస్ఫటికాక్షమాలిక♦ప్రజ్వరిల్లఁ
బుణ్యతీర్థోదక ♦ పూర్ణమై దీప్తిమండలిఁ బొల్చు మణికమం♦డలువు వెలుఁగఁ
ఆ. బల్లజడలసొంపు♦ బాలార్కరుచి పెంపుఁ, గడవ రామచంద్రు ♦ కడకు వచ్చె
రమ్యకాంతిజితశ♦రన్నీరదుండు వీణావిశారదుండు ♦ నారదుండు. ॥

భాస్కరరామాయణము, యుద్ధ. ప 607.

సీ. ప్రబలమైనజటాభ♦రంబుపైఁ జుట్టిన, కాషాయవస్త్రప్ర♦కాశదనర
వక్షస్థలమున శ్రీ♦వందనర్చ్యవనజాక్షు, మాలికాదీప్తిసా♦మగ్రినిగుడఁ
గటిమండలమునసం♦గతమైన కృష్ణాజినోత్తరీయకము చె♦న్నలరుచుండ
నంసస్థలమున నా♦రాయణసంకీర్తనము మ్రోయుమహతిగా♦నము దలిర్ప
గీ. దండము సకలతీర్థక♦మండలువును, లాలితస్ఫూర్తిఁ దగుజప♦మాలికయును
హస్తమున మీఱఁగాఁగల♦హరిప్రియుండు, వచ్చె నారదమునిసమ♦వర్తికడకు. ॥

రుక్మాంగదచరిత్రము. ఆ 1 ప 156.

సీ. అంతరాంతరముల ♦ నాకాశచరకోటి, మోడ్పుఁజేతులు మస్త♦ముల ఘటింపఁ
దనుకాంతి చంద్రికా♦ధవళచయ్యను బేర్మి, నాదిత్యదీప్తుల ♦ నతకరింపఁ
జడలేఱు వీచిహ♦స్తముల నిర్మలవారి, నంఘ్రులకర్ఘ్యపా♦ద్యంబు లొసఁగ
నావహాసంవహా♦ద్యనిల ఘట్టనముల, శతతంత్రిమూర్ఛనా♦స్వరము లీన
గీ. గహన సంసార ఘోరసా♦గరము దాఁటి, పరమయోగీశ్వరుఁడు మోక్ష♦పదము వోలె
బహుళతరమైన యాకాశ♦పథము దాఁటి, నాకభువనంబు సొత్తెంచె ♦ నారదుండు

శృంగారనైషధము, ఆ 3 పద్య 6.

సీ. శారదచంద్రికా ♦ సాంగరుచితోడ, జడముడి కెంపుచేఁ ♦ జఱచి నవ్వ
శరదంబుదాశ్లేష ♦ సౌదామనీలతా, శోభఁ గాంచనకటి ♦ సూత్ర మలర

లలితపూర్ణేందుమం♦డలకలంకముగతి, మృదుమృగాజినరుచి ♦ మించుఁ జూపఁ
గల్పశాఖాగ్రసం♦గతపుష్పగుచ్ఛంబు, లీలఁ గేలను నక్ష♦మాల యమర
భూరిపుణ్యనదీతోయ ♦ పూరణమునఁ, దగు కమండలు వొక్క హ♦స్తమునఁ దనర
వెల్లజన్నిదముజుత శో♦భిల్ల వచ్చె, నారదుండను వివేకవి♦శారదుండు. 398

భాగవతము, స్కం. 10 ప 654.

సీ. స్వర్గాపవర్గసుఖ ♦ సమవరించిన విద్యలకు నాఁగ మహతియం♦సమునఁ దనర
నమితతపోనిధా♦నముఁ గాము భుజగనా, యసఁగు నా యోగప♦ట్టిక యెసంగఁ
దను కాంతి వెడఁదహ ♦స్తమున వ్రాలిన నిశా, నేతనా స్ఫటికకుం♦డిక చెలంగఁ
గంజవిభ్రాంతిఁ జెం♦గట డాయు తేంట్లు నా, వలకేల నలినాక్ష♦వలయ మమర
గీ. నారదుఁడు గానఁ బెనఁగొన్న ♦ నవ్యచంచ, లాలతలకైవడి జటాక♦లాప మెసఁగ
నపుడు దివినుండి యుట్టిప♦డ్డట్లు వచ్చె, దివిజసంయమి హరిసభా ♦ భవనమునకు.

చంద్రభానుచరిత్రము, ఆ 1 ప 114.

సీ. వాతపోతకసమా♦ఘాతపింగళజటా, ఝాటసౌదామనీ♦సముదయంబు
రమణీయతరరసా♦రమణీమణీరమ, ణానుభవాశ్రుప♦యఃకణములు
గతిఘనద్వల్లకీ♦కాండసంఘటితాభి, రామ కోమలకృష్ణ♦నామగర్జ
భండనాఖండిత ♦ తాండవోచితచామ, రాంకమిళద్బలా♦కావళియును
గీ. మెండుకొని మింట దుగ్ధాబ్ధి♦దండమండి, నీరదముపోలెఁ జనుదెంచె ♦ నారదుండు
బహుళతనుకాంతినిర్జిత♦పారదుండు, సకలవేదాంతవిద్యావి♦శారదుండు 340

చమత్కారమంజరి, ఆ 3 ప 4.

సీ. హంసపీఠికయందు ♦ ననువొందువల్లకీ, తంత్రులువల్లికా♦తతులుగాఁగ
సుందరముఖపద్మ♦మందస్మితచ్ఛవి, సొంపారు పువ్వుల ♦ గుంపుగాఁగ
రాజిల్లుతులసీప♦యోజాక్షమాలికల్, ఫలశలాటులతోడి ♦ గెలలుగాఁగ
హరినామసంకీర్త♦నాలాపనినదంబు, శుకశారికాపిక♦స్ఫూర్తిగాఁగ
గీ. భసితలిప్తాంగరుచిసిత♦ప్రభలు నిగుడ, గహ్వరీభాగవిహరణ♦గతివిలాస
జంగమాకారకల్పభూ♦జంబుభాతి, నాకమునునుండి వచ్చెసె ♦నారదుండు. 341

అనిరుద్ధచరిత్రము, ఆ 4 ప 7.

సీ. సొగసుగాఁ దనరు ప♦న్నగశాయిగీతంబు, నగశాయిగీతంబు ♦ నగడుపఱుపఁ
గరవిపంచీతంత్రి♦కలరవోల్లాసంబు, కలరవోల్లాసంబు ♦ గారవింప

బడుగు నెమ్మి యిఁగ్రమ్మ ♦ బసుమంపురుచికదం, బసుమంపురుచికదం ♦ బములఁ బెనఁగ
బదపదంబున నొప్ప ♦ మృదుపరాగమ్ములు, మృదుపరాగమ్ముల ♦ మెలఁగి వెలుఁగ
గీ. ఫాలమున నూర్ధ్వపుండ్రంబు ♦ పరిఢవిల్లఁ, జిత్తము మురారిచింతనా ♦ యత్తము గను
నిల్వ గాంధర్వసర్వస్వ ♦ నిధి కళావిశారదుం డచ్చటికి వచ్చె ♦ నారదుండు. 342

అచలాత్మజాపరిణయము, ఆ 1.

సీ. నును వెండి రేకునఁ ♦ దనరారు తగటు నా, నొసలఁ ద్రిపుండ్రంబు ♦ మిసిమి మీఱఁ
జంద్రబింబస్థలిఁ ♦ ఘనము కైవడి నురఃస్థలిఁ బద్మబీజంబు ♦ సరులు వెలుఁగ
వజ్రసౌధము మీఁది ♦ స్వర్ణకుంభ మనంగ, దలఁ గెంపుజడచుట్టు ♦ చెలువు నింప
హారకంఠగతహాలా ♦ హలకాంతి రీతి నం, సంబులఁ గృష్ణాజి ♦ నంబు మెఱయ
గీ. సరససరిగమపదనిస ♦ స్వరనికరము, కరముఁ గరమున వీణ వ ♦ ల్కంగ వచ్చె
నక్రసేనజనాభ్యలోక ♦ నోరుమైత్రి, గొమరు గాంచె నారదుఁ డను ♦ నమరమౌని. 343

రాఘవపాండవయాదవీయము, ఆ 2.

చ. అతులనవాంబుదచ్ఛవిమ్ర ♦ గా జినబద్ధవలగ్నుఁడై సము
ద్యతకపిశోరువాంజియుతుఁ ♦ డై శశితోఁ దులదూఁగు మేనితో
వితతసువర్ణసూత్రపరి ♦ వీతవినీలవిశాలచేలుఁడై
చతురత నొప్పు సిరిక్రియ ♦ సంయమి గన్గొన నయ్యె నయ్యెడన్. 344

శిశుపాలవధ, ఆ 1 వ 66.

సీ. కెంపు పెంపు వహించి ♦ సొంపారు జడలు బం, ధురశైరికాదిధా ♦ తువులు గాఁగ
మహితాంగుళీధూత ♦ మహతీరుతులు మాఱు, తధ్మాతకీచక ♦ ధ్వనులు గాఁగ
మందహాసాంకూర ♦ మంజులాచ్ఛచ్ఛాయ, లభ్రగంగాప్రవా ♦ హములు గాఁగఁ
గటిభాగవేష్టిత ♦ ఘనమృగాజినరుచుల్, బహువర్ణవిపినసం ♦ పదలు గాఁగ
గీ. నగని జరియింపవచ్చె శ్రీ ♦ తాద్రి యనఁగ, నిజకళాజితశారద ♦ నీరదుండు
సరసవాచావశీకృత ♦ శారదుండు, నారదుఁడు చనుదెంచె వి ♦ శారదుండు. 345

నృసింహవిలాసము, ఆ 3.

సరస్వతి

*ఉ. శారద నీరదేందుఘన ♦ సారపటీరమరాళమల్లికా
హారతుషారఫేనరజ ♦ తాచలకాశఫణీశకుందమం
దారసుధాపయోధిసిత ♦ తామరసామరవాహినీశుభా
కారత నొప్పు నిన్ను మదిఁ ♦ గానఁగ నెన్నఁడు గల్గు భారతీ. 346

*ఉ. అంబ నవాంబుజోజ్జ్వలక♦రాంబుజశారదచంద్రచంద్రికా
డంబరచారుమూర్తి ప్రక♦టస్ఫుటభూషణరత్నదీపికా
చుంబితదిగ్విభాగ శ్రుతి♦సూక్తివివిక్తనిజప్రభావభా
వాంబరవీథివిశ్రుతవి♦హారిణి నన్ గృపఁజూడుభారతీ. 347

భాగవతము, స్కం. 1 ప 8, 9.

ఆ. మౌక్తికాక్షసూత్ర♦మాణిక్యవల్లకీ,కలితపాణిఁ బద్మ♦గర్భురాణి
వాక్యరాజకీర♦వరనీలవేణికా, కలితయైన వాణి ♦ గారవించి. 348

శ్రీరంగమహత్త్వము, శైక. ఆ 5 ప 1250.

సీ. వివిధఋగ్యజుపాఠి ♦ వేదఘోషంబుచే, నలుమోమునుండు నే♦యలుగఁబోఁడి
యనవద్యతర్కవే♦దాంతాదిమూర్తిచేఁ, గనుపట్టు నేదళ♦త్కంజనేత్రి
లాలితనాటకా♦లంకారశబ్దశా,స్త్రాకృతిఁ గాంచు నే♦యబ్జవదన
సంగీతభరతశా♦స్త్రవిశేషరీతిచే, భాసిల్లుచుండు నే♦పల్లవోష్ఠి
గీ. యట్టిభారతి విమలద♦యావలోక,నయసుధామయవర్ష దా♦నంబుచేత
మామకోదారకావ్యని♦ర్మాణవేళ, సరసచాతుర్యమహిమ యొ♦సంగుఁగాత. 349

సీమంతినీకళ్యాణము, ఆ 1 ప 3.

చ. బలుతెలిపుల్గువాహనము ♦ బంగరుపీఁటయు మిన్కుటందెలున్
జిలుకతుటారిబోఁటియును ♦ జిందపువన్నియమేనుబొత్తముం
జెలువపునల్లదమ్మివిరి ♦ సింగపుగద్దెయుఁ గల్గి యొప్పునా
ప్పలుకులచాన జానలరు ♦ పల్కులొసంగెడుఁగాత నిచ్చలున్. 350

లక్ష్మి

మ. హరికిం బట్టపుదేవి పున్నెములప్రో♦వర్థంపుఁబెన్నిక్క చం
దురుతోఁబుట్టువు భారతీగిరిసుతల్ ♦ దోనాడుపూఁబోఁడి తా
మరలం దుండెడుముద్దరాలు జగముల్ ♦ మన్నించునిల్లాలు భా
సురతన్ లేములు వాపుతల్లి సిరి యి♦మ్మున్ నిత్యకళ్యాణముల్. 351

భాగవతము, స్కం. 1 ప 11.

*. ఈ రెండుపద్యములు వ్రాతప్రతులందుఁ గానంబడవు. ప్రక్షిప్తములు గాఁ దోఁచెడిని. 2 వ పద్యము భారతమునందలి యారణ్యపర్వములోని చతుర్థాశ్వాసంబున నత్రిగౌతమసంవాదఘట్టము తుదినున్నది.

సీ. తామరకనువోయి ♦ సామిపట్టపురాణి, క్రొన్ననవిలుకాని ♦ గన్నతల్లి
ముజ్జగమ్ములవారి ♦ మొదలియేలికసాని, వాడెంపుఁజక్కఁదనాలకుప్ప
ముక్కికొల్చినవారి ♦ ముంగొంగురత్నంబు, నెత్తమ్మిమేడల ♦ నిలుచుమగువ
తొలుతలేములుబాఱఁద్రోలెడు జవరాలు, కలుములొసంగెడు ♦ నలరుబోఁడి
గీ. పట్టుకొరపట్టితో నాడు ♦ కలువకంటి, పలుకుఁబోటింతిపనుల్ గొని ♦ వెలయుగరిత
యిట్టిసిరిముద్దియను ముద్దుపట్టిగాఁగఁ, గనుటకంటెను భాగ్యంబు ♦ గలదె చూడ.

సీ. సిరి దరిద్రునిఁబట్టి ♦ శ్రీమంతుగాఁజేయు, సిరి రోగినారోగ్య ♦ సిద్ధుఁజేయు
సిరి లోభి నతిదాన♦శీలునిగాఁజేయు, సిరి దుష్టచిత్తు విశిష్టుఁ జేయు
సిరి కురూపుని మనో♦హరమూర్తిగాఁ జేయు, సిరి దుర్బలునిబల ♦ స్థితునిఁజేయు
సిరి మూఢు నతిశేము♦షీసమన్వితుఁ జేయు, సిరి పాతకుని పుణ్య♦పరునిఁజేయు
గీ. సిరి నిరాయుష్యుఁ జిరకాల ♦ జీవిఁ జేయు, సిరి మహాకీర్తిఁగారుణ్య♦సిద్ధుఁజేయు
సిరి గలుగువారి కిష్టార్థ♦సిద్ధిగాన, సిరి పొలంతుక నాపాలఁ ♦ జెలఁగవలయు. 353

క. సిరి యెవనియింట నుండును, హరియును దాఁ బాయకుండు ♦ నాతనియింటన్
సిరియును హరియును గలిగిన, పురుషుం డిహపరసుఖములఁ ♦ బొందుట యరుదే.

లక్ష్మీనారాయణపరిణయము, ఆ 2.

చ. అలుసలవిల్తుతల్లి చర♦ణాశ్రితపోషణకల్పవల్లి ని
ర్మలగుణరత్నరత్నముల♦రాసులుగల్లి నిజార్చనాకుతూ
హలితసురేమతల్లి కడు ♦ నక్కుటికంబుల పాలవెల్లి వే
డ్కలఁదగుతల్లి తల్లి మద♦గారమునందు వసించుఁ గావుతన్. 355

రాఘవపాండవయాదవీయము, ఆ 1 పే 1.

సీ. మకరందచరదళీ ♦ నికరఝంకారమై, యలరారు నాకమ♦లాకరమున
నాజవంజవసాగ♦రాంతర్నిమగ్నచింతాన్వితజనముల ♦ నరసికరుణ
నుద్ధరింపఁదలంచి ♦ శుద్ధజాంబూనద, పద్మరాజమ్మున ♦ ఫాల్గునమున
నుత్తరర్క్షమ్మున ♦ నొప్పైనపౌర్ణమీ, శుక్రవారమ్మున ♦ శక్రముఖులు
గీ. వినుతిసేయంగ లోకైక ♦ వినుతయైన, సుందరాంగి మహాలక్ష్మి♦శుభము లొసఁగ
కలితతనుకల్పవల్లి లో♦కములతల్లి, యవతరించెను వాల్గుబా♦హువులతోడ. 356

భార్గవపురాణము, ఆ 4 పే 105.

పార్వతి

ఉ. అమ్మలఁగన్న యమ్మ ముగు♦రమ్మలమూలపుటమ్మ చాలఁ బె
ద్దమ్మ సురారులమ్మకడు♦పాఱడిపుచ్చినయమ్మ దన్ను లో
నమ్మినవేల్పుటమ్మలమ♦నమ్ముల నుండెడియమ్మ దుర్గ మా
యమ్మ కృపాబ్ధి యిచ్చుత మ♦హత్త్వకవిత్వపటుత్వసంపదల్. 357

భాగవతము, స్కం. 1 ప 10.

సీ. మగనికి సగ మిచ్చి♦ సగముఁ దాఁ గొనియెనాఁ, దుఱుమునజాబిల్లి♦తునక వెలఁగ
సంచితభాగ్యాభ♦కాంశపుంజంబునాఁ, గరుణారసంబు క♦న్గవలఁ దొలఁగ
సాంగమై నవ్వట్టు♦ శాంతరసంబునాఁ, బూసిన గందంపుఁ♦ బూఁతఁ దనర
బుసికిఁ గోర్కు లొసంగ♦ నిది వేళ యనురీతి, రతనంపుటందియల్♦రవళిఁజూపఁ
గీ. దనదు సౌందర్య మిల దృష్టి♦దాఁకకుండ, దండిమై నెత్తు సొన్నంపుఁ♦గుండ లనఁగ
ముత్తెసరిమిన్న చన్గవ♦మురువుఁ జూప, నమ్మహాదేవి జటికిఁ బ్ర♦త్యక్షమయ్యె. 358

చంద్రాంగదచరిత్రము, ఆ 3 ప 139.

సీ. రాకేందుబింబవి♦భ్రాజితాస్యముతోడ, ధవళాంబుజాతనే♦త్రములతోడఁ
గటిభాగశోభిత♦కనకాంబరముతోడ, డమరుత్రిశూలఖ♦డ్గములతోడఁ
గళవిలాజన్మణి♦గ్రైవేయములతోడఁ, జంద్రావతంసమ♦స్తకముతోడ
సౌదామినీపుంజ♦ సన్నిభప్రభతోడ, మహితలావణ్యవి♦గ్రహముతోడ
గీ. హీరమంజీరకటకకే♦యూరముఖ్య, భూరిభూషణరాజివి♦స్ఫూర్తి లోలయ
నిర్భరకృపాప్తితోడ వి♦దర్భపతికి, నంబికాదేవి యపుడు ప్ర♦త్యక్షమయ్యె. 359

బ్రహ్మోత్తరఖండము, ఆ 3 పే 89.

జ్యేష్ఠాదేవి

చ. తరమి సురాసురుల్ కడలిఁ♦ద్రచ్చఁగఁద్రచ్చఁగ రక్తమాలికాం
బరములు దాల్చి నల్లనగు♦మై యొసఁగన్ జనియించి జ్యేష్ఠనా
గరిత నిలింపవల్లభులఁ♦ గన్గొని నవ్వుచుఁ దా వసించున
య్యిరవులు చేయుకృత్యములు♦ నేర్పడఁ జెప్పుఁ డటంచుఁ బల్కినన్. 360

మహాలక్ష్మీపరిణయము, ఆ 2 పే 49.

సీ. అతుల నిబ్బరముగ ♦ నడుగు నయ్యెలనాఁగ, గనుఁగొని విబుధు లి♦ట్లనిరి తెలియఁ
బహుశాస్త్రతంబులు ♦ పలుకుచుండెడువాండ్రు, నిచ్చెద మన్నర్థ ♦ మీనివాండ్రు
కాదంబరీపాన ♦ గరిమగల్గినవాండ్రు, వాదులాడి మెలంగు ♦ జూదగాండ్రు
చరణముల్ గడుగక ♦ జపము జేసెడువాండ్రు, సంజలందునునిద్ర ♦ సలుపువాండ్రు
గీ. కామలోభాదిగుణములు ♦ గలుగువాండ్రు, చెలఁగిదోసంబులే ప్రొద్దు ♦ సేయువాండ్రు
చెడి కులాచారధర్మము ♦ ల్విడుచువాండ్రు, నీకు నమ్మినబంటులో ♦ నీరజాక్షి. 30
మహాలక్ష్మీపరిణయము, ఆ 2 ప 49.

మోహిని

సీ. పాలిండ్లపైమన్న ♦ పయ్యెద జాఱించు, జాఱించి మెల్లన ♦ చక్కనొత్తుఁ
దళుక్కుదళుక్కనుగండ ♦ ఫలకంబులొలయించు, నొలయించి కెంగేల ♦ నుజ్జగించుఁ
గడు మెఱుంగులువాఱు ♦ కడకన్ను లల్లార్చు, నల్లార్చి ఱెప్పల ♦ నందగొలుపు
నవరసదరహాస ♦ చంద్రికఁ జిలికించుఁ, జిలికించి కెమ్మోవిఁ ♦ జిక్కుపఱచు
గీ. దళితధమ్మిల్లకుసుమగం ♦ ధమ్ము నెఱపుఁ, గంకణాదిరుణంకృతుల్ ♦ గడలుకొలుపు
నొడలికాంతులు పట్టులే ♦ కులుకఁ బాఱు, సన్నవలిదంపుఁబయ్యెద ♦ సోకళింప.
భాగవతము, స్కం. 8 ప 301.

సీ. నిగిడెడు మెఱుచాయ ♦ గగనభాగము డాయఁ, గొగరు తేఁటులు కొప్పు ♦ పూలఁ బ్రోయఁ
గులుకుగుబ్బలజాడ ♦ కులుకుకొనసియాడ, బంగారుపైఁటచె ♦ ఱంగు జాఱ
నొయ్యారి యాఱాగ ♦ యుయ్యెలలో నూఁగఁ, దమిలేచి బాలేందు ♦ ధరుఁడు చూ
పోయినప్రాణ మ ♦ ప్పుడు తోనచనుదెంచి, యొడలున గాంచిన ♦ ట్లుత్సహించి
గీ. కలికి నొకొంత మజ్జ యి ♦ కలుచకంటి, పలుకు ముందర నేఁ గంటిఁ ♦ బచ్చవింటి
భోయ కడగండ్లు విడ నుంటి ♦ పూవుఁబోఁడల, నొంటిగా నేలుకొనని లఁ ♦ గంటి మంటి
విష్ణుమాయావిలాసము, ఆ 3 ప 60.

సీ. ధారుణీస్థలిఁ దోమ ♦ నూపుమాలముఁ గాంచ, నింత సిగ్గేల మో ♦ మెత్తు మనుచుఁ
బయ్యెదఁ దొలఁగ గు ♦ బ్బలు చూడఁ బల్లంటుఁ, గెమ్మోవినొక్కఁ జం ♦ కించుకొనుచు
భుజమూల మీక్షింపఁ ♦ బొదలుసిగ్గున నీకు, వడ్డించ నని కేలు ♦ వంచికొనుచుఁ
గను ఱెప్ప లెత్తి గ ♦ న్గొని మెచ్చి తలయూఁచి, యమృతపానముసాలు ♦ నాయటంచు
గీ. దివ్యసరసంపుమాటలఁ ♦ దేనె లొలికి, యమృతరసము కదంబింప ♦ నమరపతికి
మొదట వడ్డించి వడ్డించుఁ ♦ ద్రిదశతతికి, మోహినీకాంత జగదేక ♦ మోహనముగ.

చ. మఱఁది యటంచు బావ యని♦మామ యటంచును నల్లుఁ డంచు సం
దఱకును నన్ని వావు లిడి♦తచ్చనలన్ మటుమాయసుద్దులన్
మఱిపెములన్ విలాసముల♦మోహము లెంచి నిశాటచిత్తముల్
గఱచె లతాంగి యంగనలు♦గాఱి మనోధనపశ్యతోహరల్. 365

గీ. సుదతి వడ్డించునపుడు ప♦య్యెదయు కింత,తొలఁగ గుబ్బలు సూచుచ♦బ్బలియుఁ జక్క-
రింప లేఁడయ్యెఁ దాఁ బల్క-♦రింపఁ దెలిసి, యట్టిపయ్యెదఁ గప్పనో♦యనుభయమున

దశావతారచరిత్ర, ఆ 2.

సీ. వలుదగుబ్బలు సూపి ♦ వలపించుఁ గొందఱఁ, జేసన్నఁ గొందఱ♦నాస కొల్పుఁ
జెక్కుల తళుకులఁ ♦ జొక్కించుఁ గొందఱి, కనుగిల్పి కొందఱఁ♦గాకు సేయు
వాతెఱజిగి చూపి ♦ వాకట్టుఁ గొందఱి, మాటలఁ గొందఱి ♦ మరులు కొల్పు
జింకచూపులచేతఁ ♦ జిక్కించుఁ గొందఱఁ, జేష్టలఁ గొందఱఁ ♦ జిక్క వఱమఁ

గీ. గలికినగవునఁ గొందఱి ♦ వలలఁ బెట్టు, కతుకాంతులఁ గొందఱఁ ♦ గరఁగఁ జేయు
సురల కమృతంబు వడ్డించు♦వోఁ గడంగి, యసురపంక్తుల వంచించు♦నవసరమున.

సీ. తాతరో నీవింత ♦ తత్తరపడకుమీ, పడిమాఱెదను వేగ♦కడఁకతోడ
మనుమఁడరో నిన్నుఁ ♦ దినుమని యిదె పరిసా,పాటు వెట్టెద నుల్క-♦పాటు వలదు
బావరో వేగిర♦పడకుమీ లెస్సఁగా, వడ్డింతు నిదిగో నీ♦తెడ్డుకొలఁది
మఱఁదిరో తాళుమీ ♦ మాననీయంబుగా, గట్టిగాఁ జేకొద్దిఁ♦బెట్టుదాన

గీ. ననుచు వావులు కల్పించి♦యా మురారి, జాణతనములతో భవి♦ష్యత్కృతములు
పలుకుచును రక్కసులనోడఁ♦బఱచి యమృత,రసము వడ్డించె దేవతా♦విసరములకు

లక్ష్మీనారాయణపరిణయము, ఆ 4.

అప్సరసలు

సీ. విధివత్సమాపిత♦వివిధయజ్ఞఫలంబు, లుంకువలైన యే♦ణాంకముఖులు
పటుసంగరాంగణ♦ప్రాణదానంబులు, రోవెలలైన మె♦ఱుంగుఁబోండ్లు
నిరుపమతమతపః ♦ పరమపుణ్యంబులు, కట్టడైన శృం♦గారవతులు
కల్పోక్తతీవ్రవ్రతై♦కవ్రతాచరణముల్, మూల్యంబులైన యం♦బుజవదనలు

గీ. పట్టుఁగొమ్మలు రమణీయభావములకు, జన్మభూములు తారుణ్య♦సంపదలకుఁ
బ్రాప్యదేశంబు లతులాభి♦లాష్యములకు, వచ్చి రచ్చర లనిమిష♦స్వామికడకు.

కవికర్ణరసాయనము, ఆ 6 ప 45.

సీ. పలుకువాల్మగలయాఁ♦కలిఁ దీర్చు చలువ ఱేఁ, మగువలఁ గనిపించు♦మంత్రసాని
తెలినిండుపండువె♦న్నెలసోన లేచాన, లుదయించుటకు ముందు ♦ యుష్మనీరు
పుత్తడిపాలదిండి♦నెత్తు రేనవలాలఁ, గన్న బాలెంతకుఁ ♦ గాపుబొట్టు
చుట్టల్గుదోరపట్టి ♦ పట్టంపురాణి యే, మానినీమణులకు ♦ మాఱుదల్లి
గీ. పేరుగలయట్టి జన్నంపుఁ♦బైరుబాఁప, వెట్టిజవరాండ్ర కిరుగోరు ♦ వెట్టుకాఁపు
లట్టి యచ్చరజాతిలో ♦ మొట్టమొదలి, పేరుఁగలదాన మేనక ♦ పేరుదాన. 370

చంద్రాంగదచరిత్రము, ఆ 3 ప 101.

సీ. రంభ ఘృతాచి యూ♦ర్వశి మణిప్రభ చిత్ర,రేఖ మేనక శశి♦రేఖ హరిణి
హేమ స్వయంప్రభ♦హితమోహ మోహిని, పుంజకస్థల రత్న♦పుంజ సరస
ధాన్యమాలిని తిలో♦త్తమ వరూధిని మంజు,ఘోష సౌగంధిని ♦ కుంద తార
మణిమాలిక సుమంబు♦మంజరి మణిభద్ర, మణిక విద్యున్మాలి ♦ మదమయూర
గీ. దివ్యమూర్తి సువర్ణదే♦దీప్యమాన, రుచిర మకరంద సుమదామ ♦ విచికిలాంగి
యనఁ దనరు నప్సరస్త్రీల♦కన్న మిన్న, చెన్నలరు వారసఖుల హే♦చ్చెన్నఁ గలఁడు

హంసవింశతి, ఆ 5 ప 118.

రతీదేవి

సీ. తరితీపుఁజూపు బి♦త్తరిసోగనునుజూఁపు, లలులకు బయలువిం♦దులు ఘటింప
మృదుభుజాయుగళంపు ♦ మిసమిసల్ రాయంచ, తెగలకు రిత్తపం♦డుగ రచింపఁ
గలికితీయనిముద్దు♦పలుకులు చిలుకల, కూరకూరకయ నో♦రూరఁ జేయ
జిగిగుల్కు చికిలితే♦నగవుతేటచకో,రములఁ బట్టి పట్టి బం♦తులకుఁ జొనుప
గీ. నడుగడుగుకెంజిగురుటాకు ♦ కడుపుకూటి,బంటుగములకురవళిసం♦బళములొసఁగ
నిండు మురువున నొకతె కై♦వండెఁ బూని, పతికడకు వచ్చినిలిచెనా♦రతివధూటి.

చంద్రాంగదచరిత్రము, ఆ 3 ప 53.

రంభ

సీ. మోవిపైఁ గనిపించు♦ములువాఁడిపలునొక్కు, లాగిఁజిన్ని కెంపుల♦సొగసుఁజూపఁ
జెక్కులపైజాతి♦చెదరు కుంతలములు, మకరికాపత్రసం♦పదవహింప
జిగిగుబ్బచన్నులఁ ♦ జిటులుగందపుసరుల్, జిలుఁగుఁబయ్యెదలోనఁ ♦ జెంగలింప
నలువొందు నునుమేని ♦ నవనఖాంకురములు, బాలేందురేఖల ♦ పస హసింపఁ
గీ. జాఱుఁగొప్పున ముడిచిన ♦ జాజివిరుల,తావి తనతోడియచ్చర♦తలిరుఁబోఁడ్ల
కైశ్యకల్పప్రమానసా♦కాంక్ష్యపడఁగ, రంభ చనుదెంచె దేవతా♦రాజసభకు. 373

నిరంకుశోపాఖ్యానము, ఆ 4 ప 39.

సీ. నునుమట్టి యపురీవ ♦ పనిపట్టుకనపట్టు, పట్టువన్నెట్టు సం♦భ్రమించుఁ జూపు
నిండుచందురుకావి ♦ నెరికొచే రంగారు, కడవన్నెబంగారు ♦ కాసె యొసఁగ
వలిచుట్టి పూదండ ♦ వెలిచుట్టు గననొప్ప, కప్పుచిప్పిలుసాము♦కొప్పు దనర
ఝుళఝుళంఝుళనాద♦హాళిహాళితంబైన, బిరుదువజ్రపుజల్లి♦ పెండె మెఱయ
గీ. మాటికిని మ్రోలజయడిండి♦మంబు మెఱయ, రయము భయమును నయమును బ్రియము నెఱుగ
నమరవల్లభుకొలువున♦కరుగుదెంచె, రంభ సన్నుతనాట్యసం♦రంభ యగుచు. 374

వాల్మీకిచరిత్రము, ఆ 3.

సీ. మగరాలబిళ్లలు ♦ నిగనిగఁదగినట్టి, వాలుకీల్జడ మొల♦నూలుఁ జొనిపి
రైకపావడనిగ్గు♦ పోకుండఁ గలచుట్టు, కండెకొరావింత♦గాను చాల్చి
నిదిరించు చురులేప♦రొదసేయు గతిఁ గాళ్ళ, గలగలమనఁగ గ♦జ్జెలను గట్టి
కేరాజుపోల్కెఁ గ♦త్రించు సంచపు జేబు, బొట్టును నొసలికిఁ ♦ బొందుపఱచి
గీ. దొరవమూపులఁ జీఱునవ్వు♦లూరుగుఁ బొట్లు, తప్పు మొక్కలు మైమనఁ♦ గప్పువగలు
తెచ్చుకోల్గాంతులును మోర♦ త్రిప్పడమ్ము, లలరఁ గేళిక కరుదెంచె♦ నల్లరంభ 375

పార్వతీపరిణయము, ఆ 5.

ఊర్వశి

సీ. పసునాల్గుజాతుల♦ త్రిదశాంగనలయందుఁ, బేరుబెంపును గల♦ నీరజాక్షి
నీరజనాభుని ♦ యూరుకాండంబున, నుద్భవంబందిన ♦ యుజ్జ్వలాంగి
యంభోనిధానంబు ♦ నాపోశనముఁ గొన్న, కలశసంభవుఁ గన్న♦ కంబుకంఠి
వసుధయందుఁ బురూరు♦వశ్చక్రవర్తికిఁ, బ్రాణవల్లభయైన ♦ పద్మనయన
గీ. కట్టితోడిపూసిక్కై సేసి ♦ కౌతుకమునఁ, గొస దిగఁగ నీలిపట్టుఁబుట్ట♦ ముసుఁగు వెట్టి
గాజు లెగద్రోసి చప్పుడు ♦ గాకయుండ, వచ్చె నూర్వశి మజ్జనా♦వాసమునకు.

హరవిలాసము, ఆ 7 ప 119.

సీ. రంభకునాట్యసం♦రంభంబు దిటవని, కానిగర్వంబు శ♦క్యంబు గాదు
మంజుఘోషకులాస్య♦మహిమపాఠముగాని, తాళమానముపట్టఁ ♦ దాళ దెప్పుడు
చిత్రరేఖయది వి♦చిత్రనృత్యముగాని, ప్రౌఢినుద్దండించు ♦ భరతరీతి
మేనకనటనము ♦ మెఱుపుజూపెడుఁగాని, యభినయంబునకు గో♦రంతజంకు
గీ. నర్తనము మించు గర్వమిం♦తయును లేదు, తాళమున కొచ్చు భరతంబు♦ దారివిడువ
దభినయంబు ఘనంబెంచ♦ ద్రిభువనముల, నూర్వశీకాంతకుమ సాటి♦ యువిద గలదె.

షట్చక్రవర్తిచరిత్ర, ఆ 6 పద్య 130.

సీ. చరణమంజీరపుం♦జరవప్రమాణంబు, భద్రేభగతివిలం♦బనము దెలుప
కచరాజినడుమునఁ♦ గనిపించుజవజవల్, కుచకుంభభారంబు ♦ గుట్టు దెలుప
సవికారవచనవీ♦క్షాదివిలాసంబు, లుత్తమనాయికా♦ వృత్తిఁ దెలుప
పటుజగంధభ్రాంతిఁ♦ దనువు వెన్కకు తేఁటు, లొగిఁ బద్మినీజాతి♦ యగుట దెలుపఁ
గీ. బుసుమనికరంబు మీఁదను♦ బుష్పశరుఁడు, తెగి ప్రయోగంబు సేయమూ♦ర్తీభవించి
వచ్చు మోహనమంత్రదే♦వత యనంగఁ, జనియె నూర్వశి సురరాజ♦సన్నిధికిని. 378

కవిరాజమనోరంజనము, ఆ 4.

మేనక

సీ. కమనీయసురసభా♦గారమధ్యమునకు, దీపించుమాణిక్య♦దీప మనఁగ
రంభాదిదేవతా♦రంభోరువుల కెల్లఁ, జారుమూర్ధావతం♦సం బనంగ
జగములు గెలువంగ ♦ సానఁబట్టించిన, రతిరాజునవఖడ్గ♦ లతిక యనఁగ
యతులమానసములు♦ధృతుల నాకర్షించు, వరవశ్యమంత్రదే♦వత యనంగఁ
గీ. బంచెసూడిన హరియైనఁ ♦ బద్మభవుఁడైన హరుఁడైన మోహర♦సాబ్ధిఁ ద్రోచి
యీఁదులాడింప నోపెడు ♦ నిగురుఁబోఁడి, మేనకాసతిఁ జూచిస♦న్మౌనమొసఁగి.

శకుంతలాపరిణయము, ఆ 2.

తిలోత్తమ

క. అలకలతావికి నలికుల, కలకలములియంగవీణ ♦ గదలించుచుఁ దాఁ
గిలికికనుఁగొనలకొలుకుల, నులుకులు దలకొనఁగ లలిఁ ది♦లోత్తమ యొప్పెన్. 380

పద్మపురాణము, ఉత్తర. ఆ 2 ప 16.

అహల్య

గీ. పుష్పలత సెండినాకులు ♦ పొదివినట్లు, బెరసి కర్కశవల్కలాం♦బరముఁ గట్టి
క్రొత్తగా గర్లుగట్టినఁ ♦ గొమరుమిగులు, నంగభవబాణతుల్య న♦హల్యఁ గనియె.

పద్మపురాణము, ఉ. ఆ 3 ప 11.

సీ. జలమధ్యసందీప్త♦సవితృదీధితిమాడ్కి, నతిదురాధర్షయై ♦ యమరుదాని
భూరిహిమావృత ♦ పూర్ణచంద్రికవోలె, నశ్రుధారామగ్న♦యైనదానిఁ
ప్రథితధూమావృత ♦ పావకశిఖభంగి, నుడుపాంశు కలితయై ♦ యున్నదాని
శ్యామమేఘచ్ఛన్న ♦ చారుతటిల్లత, కైవడి జడచేతఁ ♦ గ్రాలుదాని

గీ. బ్రహ్మనిర్మితశుభమూర్తిఁ ♦ బరఁగుదాని, విపులశాపభరంబున ♦ వ్రేఁగుదాని
నఖిలలోకభూతాదృశ్య♦యైనదాని, సంతికాత్తమాంగల్య స♦హల్యఁ గనియె. 382
భాస్కరరామాయణము, బాల. ప 515.

విశాలాక్షి

సీ. పసిఁడికమ్మలతోడి ♦ కుసుమపూవన్నియ, నిద్దంపుఁబుట్టంబు ♦ నెఱిఁ గట్టి
యింద్రనీలములతో ♦ నెడకట్టి గ్రుచ్చిన, రమణీయతారహా♦రము ధరించి
పారిజాతకతరు♦ప్రసవగర్భిణియైన, కబరిపైఁ జెంగల్వ♦ కచ్చు నిలిపి
ఫాలభాగంబునఁ ♦ బన్నీట మెదిచిన, కమ్మకస్తూరితిల♦కమ్ము దీర్చి
గీ. వలుఁదచన్నుల జిలుగుఁగం♦చుళికఁ దొడిగి, కటిభరంబున వజ్రాల♦ కసురుఁ దాల్చి
యరసి యాఁకొన్నవారికి♦నమృతభిక్షఁ, గరుణ నిడు శ్రీవిశాలాక్షి ♦ కాశియందు.
కాశీఖండము, ఆ 7 ప 5.

శకుంతల

సీ. సురకన్య కాఁబోలు ♦ సురకన్య యయ్యెనే, కీవిపై నెప్పలా♦డించు టెట్లు
పుత్తడి కాఁబోలుఁ ♦ బుత్తడి యయ్యెనే, హంసీగతుల నడ♦యాడు టెట్లు
వనలక్ష్మి కాఁబోలు ♦ వనలక్ష్మి యయ్యెనే, కటివల్కలంబులు ♦ గట్టు టెట్లు
రతిదేవి కాఁబోలు ♦ రతిదేవి యయ్యెనే, వలరాజుఁ బెడఁబాసి ♦ వచ్చు టెట్లు
గీ. కన్నుఁగవ మూయుచుంటను సుర♦కన్య కాదుఁ, నడచియాడెడుఁ గానఁ బు♦త్తడియుఁ గాదు
లలిఁ దపశ్చిహ్నమున వన♦లక్ష్మి కాదు, ప్రసవశరముక్తయైనది♦ రతియుఁ గాదు. 384
శకుంతలాపరిణయము, ఆ 2.

లీలావతి

సీ. కురులు నున్నఁగ దువ్వి ♦ కొప్పు వెట్టెనె కాని, తోరంపువిరిసరుల్ ♦ దుఱుమఁబోదు
పాలుపొందఁ గుంకుమ ♦ బొట్టు వెట్టెనె కాని, ముద్దుగాఁ దిలకంబు ♦ దిద్దబోదు
పాటిగా నెమ్మేనఁ ♦ బసుపు పూయునె కాని, యందమౌ కలపము ♦ లందఁబోదు
పతికి సేమము కోరి ♦ వ్రతము సేయునె కాని, శృంగారవని విహ♦రింపఁబోదు
ఆ. కంటె తాళిబొట్టు ♦ కమ్మలు కడియంబు, లొక్క వన్నెచీర ♦ యొకటి రెండు
వీడియములె కాని ♦ విభవముల్ గలిగియు, వల్లకుండు దైత్య♦వరపురంధ్రి. 385
దశావతారచరిత్ర, ఆ 4.

సత్యభామ

సీ. మాత్సర్యనూనమేఘ ♦ మాలికాపగమప్రకాశితహిమధామ ♦ కళ యనంగ
విరహానిశీథినీ ♦ విరమసంప్రాపితో, న్నిర్మలామోదప♦ద్మిని యనంగఁ
గోత్రభిదంతావళీ ♦ క్షోభవిభ్రమ ప్రసన్నసంజాతనైర్మల్య ♦ సరసి యనఁగ
సంతాపనైదాఘ ♦ సమయనిర్గతకోర, కితనవమాలతీ ♦ లతిక యనఁగఁ
గీ. గాంతిఁ జెన్నారి వికసిత♦స్వాంతయగుచుఁ, గలఁకయంతయు దిగఁద్రోచి♦ చెలువమెసఁగ
జేరవచ్చిన ప్రియభామ ♦ గారవించి, యున్న యత్తఱి మురవైరి ♦ సన్నిధికిని. 389
పారిజాతాపహరణము, ఆ 2 ప 15.

చ. గమకపు కొరగొప్పు సిరి♦గంధపుబొట్టును ముక్కుఁగమ్మ ము
త్తెము మెడగంధమున్ పసిఁడి ♦ తీవెలచీరయు వీడెమున్ విలా
సము తులకించు కుందనపు ♦ సందిటి తాయెతు లొప్ప సత్యభా
మమరెడు ప్రౌఢ వచ్చె నర♦యున్ మొఱయింపుచు గిల్కుమట్టియల్. 390
చమత్కారమంజరి, ఆ 1 ప 54.

మిత్రవింద

సీ. నీలంబులైన పెన్నెరులజొంపము నుచిత సువర్ణవర్ణయు♦క్తముగఁ జేసి
కంసారిచేపట్టు ♦ గలిగి ముక్తాఫలంబైన చన్గవఁ జంద్ర♦మలరఁ గూర్చి
యల పుష్యరాగంబు♦లగు పాదనఖముల, వరకర్బురాప్తితో♦వఱల నిల్పి
పద్మరాగంబులౌ♦పాదతలంబులఁ, దగినకళ్యాణప♦త్రములఁ బోదివి
గీ. జంభవిధ్వంసి మణిమయ♦ స్తంభజనిత, తిమిరవిమాపద్విహాసితచం♦ద్రికఁ దొలంగ
నప్పు డేతెంచె మిత్రవిం♦దాఖ్యనీల, వేణి లీలానమితశార్ఙ్గ♦పాణి యగుచు. 391
చమత్కారమంజరి, ఆ 1 ప 56.

భద్ర

సీ. జాలుకొప్పునమున్న ♦ సంపఁగు లిరులలోఁ, గదిసినఖద్యోత♦గణముఁ బోల
నుదుటఁ జన్నారఁ బుటఁ♦బుదుకునీలపుఁదాళి, గిరులపై జలదాళి♦క్రియ నెసంగ
సన్నవల్లెము మేన♦జాలువా యనఁ జిలేఁ, జిగురాకుపై మంచు♦వగల మించఁ
గనఁగ భ్రూమధ్యస్థ ♦ కస్తూరిరేఖ సింగిణి ఘటించినకోల ♦ గేలి సేయఁ

గీ. జేతిచిల్కకు మాటలు ♦ చెప్పుకొనుచు, గల్లుగల్లన నిజపాదు♦కారవములు
కుంజరంబులఁ జప్పట్లు ♦ గొట్టునపుడు, తోడ నేతెంచె భద్రాఖ్య♦తోయజాక్షి.

చమత్కారమంజరి, ఆ 1 ప 55.

కాళింది

క. చొక్కపునడతోఁ దళుకుం, బుక్కాఘుమఘుమలుతట్టు ♦ పునుఁగుబుగులునల్
దిక్కులు నిండఁగ నెంతేయుఁ, జక్కనికాళిందియనెడు ♦ జవ్వని వచ్చెన్. 400

చమత్కారమంజరి, ఆ 1 ప 56.

జాంబవతి

మ. చెలువై జాంబవతీవధూటి చనుదెం♦చెన్ వేడ్కతో నప్పు డు
జ్జ్వలమంజీరయుగంబుమంజుతరఘో♦షం బొంటు గోపాలుఁ డ
త్యలఘుప్రీతివహింపనున్న తగభ♦ద్రశ్రీవరంబౌటచే
నలకాశేయము చక్రియుత్సుకనిజ♦స్వాంతుండు గాకుండునే. 401

చమత్కారమంజరి, ఆ 1 ప 57.

సుదంత

ఉ. ముక్కఱముత్తెమున్ మిగుల ♦ మోహపుఁజొక్కనుగూడి వక్త్రిమన్
రిక్కలఱేఁడుఁగాంచి సవ♦రించి సనామపుముద్దుఁగుఱ్ఱుకున్
జొక్కపుబాహులన్ బసిఁడి ♦ సోఁగులఁ గట్టిసలాలిలీలతో
నక్కున ప్రేలు తాళి చెలు♦వారఁగ వచ్చె సుదంత యంతటన్. 402

చమత్కారమంజరి, ఆ 1 ప 58.

సీ. సంగీతసాహిత్య ♦ సత్కళాభూతికి, శారద యొక్కంతె ♦ సాటివచ్చు
భవ్యసౌందర్యవై♦భవమున శా పురం,దరురాణి యినుమంత ♦ పురుడు వచ్చు
నవిరతపావన♦త్వవిలాసమునకు నిర్ఝరధుని గోరంత ♦ సవతు వచ్చు
తావకపదభక్తి ♦ తత్పరత్వమునకు, హిమగిరిసుత కొంత ♦ యీఁడు వచ్చు
గీ. ననుచు జగతీజనంబులు ♦ వినుతిఁ జేయ, సకలసద్గుణసంచయ ♦ సహితయై ర
మాకళాపరిభాసియై ♦ మహితరీతి, నలరుచుండు జనార్దన ♦ యాల సుదంత. 403

సుమనోమనోభిరంజనము, ఆ 2 ప 25.

దేవదేవీమధురవాణులు

సీ. వలరాజుశృంగార♦వనములోఁ గ్రొమ్మావి, కందర్పమాయల ♦ మందుఁ గ్రోవి
చిత్తజున్మూఁడువిట♦శ్రేణి కిచ్చినయీవి, మదనసామ్రాజ్యసం♦పదలదీవి

కమలాలనూజరా♦గరసంపునడబావి, జలజాస్త్రతెక్కెపు ♦ సన్నకోవి
ప్రసూనకేతనువల♦పులయేటినడుదీవి, శంబరారాతియా♦ర్జవపుఠీవి

గీ. దానిసౌందర్యమునకేవి♦ ధాతృసృష్టి, సరిసమం బీడు జో డెన్న♦సతులు గలరె
పచ్చవిల్కానితో నల్గి♦వచ్చి రంగ, భూమసతినున్న రతిదేవి ♦ దేవదేవి. 404

గీ. ఆతరుణియక్క జగమున్న నృత్త♦గీతవాద్య, కళల పెన్నిక్క చలరాజు ♦ కంచుపక్క
ధరనహో ప్రతిదానిసౌం♦దర్యమునకు, మహితశృంగారరసవేణి ♦ మధురవాణి. 405

సీ. ముఖమజ్జన మొనర్చి ♦ నఖరేఖరేఖగాఁ, గమ్మకస్తూరినా♦మమ్ముఁ దీర్చి
నునుపుగాఁ దట్టుపు♦న్గున దువ్వి పువ్వుదం,డలతోడఁ గోరకొ♦ప్పూలు ఘటించి
సొమ్ములసొమ్ములౌ ♦ నెమ్మేనులకు వింత, యందంబుగాఁ దాని♦గంద మలఁది
పావడరంగుపై ♦ పైపన్నియలు గుల్క, వలిపెంపుమడుఁగుఁజ♦ల్వలు ధరించి

గీ. కప్పురపుఁబావిచిలుకు బా♦గాలొసంగ, నడపకత్తెలు తెలనాకు ♦ మడుపులొసఁగ
నందియలు మ్రోయ నాస్థాని ♦ కరుగుదెంచి, రింతు లలకంతుపట్టంపు♦దంతులనఁగ
వైజయంతీవిలాసము, ఆ 1 ప 102, 103, 153.

దేవదేవి దాసరిసానివేషము

సీ. నడిముక్కుమీఁద స♦న్నపునామంబు, నడుమ మంజిడికావి ♦ నిడుద రేక
యలఁతివీనులవిచ్చు♦టాకులదుద్దులు, సిక వేసిముడిచిన ♦ చిన్నితుఱుముఁ
జనుదోయినిబిడయఁ♦ట్టినచట్టుపయ్యెద, క్రొత్తదోమినవంత ♦ కోరకములు
త్రికముపై నెగఁగట్టు ♦ దిగఁగట్టు దువ్వల్వ, నేలపైఁ జీరాడు ♦ ప్రేలుఁగచ్చ

గీ. కంఠపార్శ్వంబున సగంబు ♦ గానిపించు, తులసితామరపూసల ♦ పలుదసరులు
పూని నిక్కంపుదాసరి ♦ సానివోలె, విప్రనారాయణారామ ♦ వీథిఁ జొచ్చె.
వైజయంతీవిలాసము, ఆ 2 ప 54.

లక్ష్మీదాసి

సీ. ఏయింతిమేల్బంతి ♦ స్త్రీయవిద్యాప్రౌఢి, నచ్చరలనె యోచ్చు♦నట్టి దయ్యె
నెన్నాతిమిన్న దా♦నెంతేని గలిమిని, గనియును గరువంబుఁ ♦ గాంచ దయ్యె
నేయన్నుగన్నాకు ♦ గేయులౌ శ్రీవైష్ణ,వులనెకాళన్యులఁ ♦ గలయ దయ్యె
నేపొత్తితలకట్టు ♦ శ్రీపరాశరభట్టు, సద్గురుశుశ్రూష ♦ సాధ్వి యయ్యె

గీ. సద్గిరహా సత్యభామ మా♦న్యగుణభామ, యుల్లమునను బరిసన్న క♦యోపపన్న
శ్రేష్ఠశేషాద్రినురక్త ♦ నృసింహభక్త, లక్ష్మిదాసియనంబడు ♦ లలిత వినుమ. 408

సీ. ఆటపాటలచేత ♦ నభినయంబులచేత, నార్జించెఁ బ్రభుసభ♦లందు ధనము
సద్భక్తి సత్పాత్ర♦జనులకే యెల్లప్డు, స్వాపతేయం బిచ్చి ♦ పడసె యశము
విష్ణురూపులటంచు ♦ వైష్ణవులనె పొందెఁ, దన పేరు సార్థక♦త నొనగన నన
వైష్ణవధర్మసం♦భరణరతుఁ డార్యధుర్యసాక్షాల్లక్ష్మి ♦ మూర్తి యనఁగ
ఆ. శుద్ధసత్త్వప్రధానయై ♦ శోభిలునది, యిద్దియేయని సాధువు♦లెల్లఁ బొగడ
నగరమండనయను పేరు ♦ దగఁగఁ దనకె, తనరుఁ గోలకొండపురిలక్ష్మి♦దాసివాసి.

కుమారనృసింహము, ఆ 3.

చిత్రాంగి

ద్విపద. అప్పుడు చిత్రాంగి ♦ యబ్బురం బొదవ, గుప్పున లేచి యొ♦క్కొవత్తరమున
చిత్తరించుపసాలి ♦ బెళుకువాల్చూపు, లొత్తమాల్ తొగలని♦మ్మగఁ బ్రముదరింప
పెన్నంటుగీల్గంటు ♦ వ్రేగునఁ దద్ద, సన్నంపు లేఁగౌను ♦ జవజవలాడ
కట్టాణిముత్యాల ♦ కమ్మలడాలు, దట్టించి చెక్కుటద్దములఁ జెంబాడ
మేల్పూఁతకలపంపు ♦ మేలిసెత్తావు, లేపొంది దిశల నె♦ల్లెడ గుబాళింప
గాటంపువలియూర్పు ♦ కమ్మఁదెమ్మెరలు, మేటితుమ్మెదలనా♦మోతలకుఁ బిలువఁ
జిలుగుపైఠాణికం♦చెల పిక్కటిల్లి, కులుకుసిబ్బెపుగబ్బి♦గుబ్బ లుప్పొంగ
బలితంపుఁ జెంగావి ♦ పావడరుచులు, వలిపెక్రొందగటుచ్చు ♦ వల్వపైఁ బొదల
మంజులాలంకార ♦ మణిగణకిరణ, పుంజము ల్కడల వి♦ప్పుగఁ గప్పుకొనఁగ
ఘంటలమొలనూలి ♦ ఘణఘణధ్వనుల, నంటి జంటగిలుకు ♦ టందియల్ మొరయ
ముకుపైనపులకుమంజి ♦ ముత్యంపుసరులు, పరిపరిగతుల గు♦బ్బలపై నటింప
కొలిమించుతొలుకరి ♦ క్రొమ్మెఱుం గనఁగఁ, జెఱకువిల్తునివాఁడి♦ చేకత్తి యనఁగఁ
దొగలసంగడికాని ♦ తునియ యనంగఁ, బొగడొందు జంత్రపు ♦ బొమ్మ యనంగఁ
లలితంపునవపుష్ప♦లతికయో యనఁగ, జిలిబిలివలపులఁ ♦ జిక్కు యక్కొమరుఁ
... ... 410

సారంగధరచరిత్రము, ఆ 1.

సరమ

సీ. రాజరాజనగను ♦ రంజిల్లు దివసప్రభావుండు మా పెద్ద ♦ బావగారు
విపులతపశ్శక్తి ♦ వెలయు విశ్రవసుండు, మహనీయమూర్తి మా ♦ మామగారు
మాలివిక్రమకళా♦శాలితనూజయౌ, యల్ల కైకసియు మా ♦ యత్తగారు
మూడులోకంబులఁ ♦ బీడించు మన్నయుప్పొంక్తికంధరుఁడిరు♦బావగారు

గీ. జానకీనాథ పదభక్తి • సంగతుండు, భీషితాఘచయుండు వి•భీషణుండు
వల్లభుండు మహాకపి•వల్లభుండు, సరమ యంపురు నాపేరు • తరుచరేంద్ర. 411

నరసభూపాలరాజీయము, ఆ 5.

తాటక

చ. ముందటఁ దీవ్రకోపకద్ధపడి • మోమునఁ గోపము పిచ్చలింప నం
దంద దిశల్ చెలంగ వెస • నార్చుచు శూలము కేలఁ గ్రాల మి
న్నందిన తన్నుఁ జూచి వెఱఁ•గందె మునీంద్రులు పాఱుచుండఁగా
సుందునిభార్య తాటక య•సూయ దలిర్పఁగ వచ్చెఁ జెచ్చెరన్. 412

పద్మపురాణము, ఆ 3 ప 64.

చ. చనిచని కాంచె రామనృప•చంద్రుఁడు దీర్ఘకరాళదంష్ట్రిసం
జనితపయోదగర్జితని•శాతవిభీతకఠోరనాటకన్
తనుజవసత్త్వసాహసవి•తానహతప్రమదోగ్రఘోటకన్
దనుజనితాంతబాహుబల•దర్పసమంచితయైన తాటకన్. 413

నిర్వచనవిచిత్రరామాయణము, ఆ 1 పే 16.

ఉ. తాటక ఘోరఘోరదురి•తాటక యానజితోగ్రవేగవ
ద్ఘోటక సత్కపాలయుగ • కుండలనాటక నాంత్రమేఖలా
కేటక భూరిసారజిత • ఖేటక బాణనికృత్తభూమిభృ
త్కూటక నేత్రకూపయుగ • ఘోరలలాటికఁ గాంచి రయ్యెడన్. 414

నరసభూపాలరాజీయము, బాలం ఆ 1.

పూతన

సీ. దారుణలాంగూల • దండదంతంబులు, నగగహ్వరముఁ బోలు • నాసికయును
గండశైలాకృతి • గలకుచయుగమును, విరిసి తూలెడిపల్ల • వెంట్రుకలును
జీకటినూతులఁ • జెనయు నేత్రంబులు, బెనుదిబ్బఁ బోలెడి • పెద్దపిఱుఁదుఁ
దాఁగుకట్టులఁ బోలు • చరణోరుహస్తంబు, లింకినమడువుతో • నెనయుకడుపుఁ
గీ. గలిగి షట్క్రోశదీర్ఘ మై•కనిసిచూడ, భయద మగుదానిఘనక ళే•బరముఁ జూచి
గోపగోపీజనంబులు • గుంపుగూడి, బెగడు చెందిరి మనముల • బెదరు గదిరి. 415

భాగవతము, స్కం. 10 పూర్వ పద్య 230.

మండోదరి

సీ. ఘనమేఘనాదాది • తనయులఁ దలపోసి, కాటుకకన్నీరు • గారుదానిఁ
జిరంబు జీరిన • సారసంబన వాడి, విన్ననై మోమ్మము • చెన్ను దాని

రాముని గెలువనిమ్మీ ♦ రాజు శక్యమె యందుఁ, జెలులతోఁ బలుమాఱుఁ ♦ దెలుపుగాని
హృదయతాపము వేఁడి ♦ నొదవుచుండుటఁ గంది, విరిసినముత్యాల ♦ సరులు దాని
గీ. రుధిరసింహాసనమునఁ గూ♦ర్చున్నదాని, శ్రోణితంబునఁ బెనఁగొన్న ♦ వేశిదాని
విన్ననైయున్న తొడవుల ♦ వన్నెదాని, దేవవిద్వేషిపట్టంపు ♦ దేవిఁ గనియె. 416

నరసభూపాలరాజీయము, ఆ 5.

మంథర

సీ. శ్రీరామచంద్రుని ♦ చిరరాయపట్టంబు, గట్టఁగా దశరథ♦క్ష్మావిభుండు
సమకట్టి పురమెల్లఁ ♦ జాఁ శృంగారింపఁ, బనిచినఁ గట్టి సం♦భ్రమముఁ జూచి
దురితాత్మురాలు మం♦థర సహింపఁగలేక, గునుగుపర్వున గూను ♦ గునియ నేఁగి
యిఁక నేఁటినిదురలే ♦ వేయని కైకను, దొడదట్టి లేపి యో♦పడఁతి వినవె
గీ. రాము పట్టము గట్టఁగా ♦ రాజు పూనె, భరతుఁ డింకిట రఘురాము♦బంటు వాఁడు
నీవు కౌసల్యదాసివి ♦ నే నిఁకేల, వెఱఁది తొత్తుకు బడితొత్తు ♦ గలదెయొండు. 417
గీ. అటులఁ గాకని రాముప♦ట్టాభిషేక,విఘ్న మొనరింపఁగా నొక ♦ వింతయుపను
గలదు అద్దాని నీకుఁగా♦ వలసె నేని, చెప్పెద నటంచుఁ జెవిలోనఁ ♦ జెప్పెసనిచె.

దశావతారచరిత్ర, ఆ 7.

వృద్ధవేశ్యలు

సీ. అక్కలమ్మలపేర్ల ♦ నెక్కు లక్కజముగఁ, జారుచన్నులపైని ♦ జీరసరచి
తొలినాఁడు ముద్దుబి♦డ్డలు దాల్చి పారవై, చినుసుమంబులు కొప్పు♦లను ధరించి
వ్రేలాడుకుచయుగ్మ ♦ మోలిపై కెత్తిగు,త్తములుగా రైక లిం♦పమరఁ జేసి
కురుమాపు మాసిన ♦ కోకజిడ్డులు సాకు, నెలవుకుచ్చిలిలోన ♦ నిగుడఁ గట్టి
గీ. యాకులును కాచు పోక పొ♦గాకు నున్న, మేకముగఁ జేసి పుక్కిళ్ళ ♦ నిరవుపరచి
పాపలబిరుందరాగసం♦పదలు డాయ, సాగి గత్తరి వృద్ధవే♦శ్యాచయంబు. 419
మ. వినవే పన్యోద యోరసేయుగదె కా♦వేరీ విటుం గన్న స
య్యన నూరిళ్లకు దోసిలొగ్గకువె మీ♦నాక్షీ భుజంగాళి కో
యనరాగులుక్కులు శెల్కు లందవలెఁబ♦ద్మాస్యా బియ్యుంజూచి వా
రనిమోహాంబుధిలోఁ బొరల్పనగు శ్రీ♦రంగీ మెఱుంగారఁగన్. 420
ఉ. నేవయసప్పు డుండుటకు ♦ నేర్చితిఁ బైకపుమందు బచ్చలున్
వావిరి కొల్లఁజేసితి జ♦వం బొకపల్లి విలంబమానసం
భావితగండయుగ్మకుచ♦భాసుర నాచు విహీనదంతనై

దేవునితోడు పెన్నెఱల ♦ తేజము వెల్వెలఁ బాఱునాటనుం
డీవలగానిసేతకు వ♦హించినవాసిడఁ దెవ్వఁడక్కటా. 421

సీ. మును కళింగుని గళిం♦గుని జేసి సాల్వభూ, వరుని సాల్వంబుగఁ ♦ బరిహసించి
తగ ధార్తరాష్ట్రుని♦ ధార్తరాష్ట్రఖ్యాతిఁ, బరికించి యధికసం♦భ్రమ మలర్చి
పటుసైంధవుని సైంధ♦వముగాఁగఁ జాటించి, కోసలేశుమనంబుఁ ♦ గోస పఱచి
శకవంగపతికబ్బ ♦ శకవంగఁ గాఁ జేసి, మోహనాకారుల ♦ మోహపఱచి
గీ. రంభ నూరులఁ గేడించి ♦ రహిఁ బరగుఘ్న, తాచిమేనెల్లఁ గరగింపఁ ♦ దలఁచి యక్షి
లోత్తమకు నల్వ రప్పించి ♦ యొనరునట్టి, దాన నిపుడెన్నఁ గొఱమాలు♦ దానసైః
సత్యభామాపరిణయము, ఆ 3.

స్వర్గలోకము

సీ. స్వాధ్యాయసంగీత ♦ సాహిత్యవర్తన, మాననీయము లగు ♦ మండపములుఁ
గోకిల శుక భృంగ♦కులనాదముల నభి,రామంబు లైనయా♦రామములును
హంస సారస రవా♦త్యంతమనోజ్ఞంబు, లై సొంపు మిగులుప♦ద్మాకరములుఁ
జారుమయూర కే♦కాయతకలితంబు, లగుచు నొప్పారు క్రీ♦డాచలములు
గీ. వీనులకుఁ జూడ్కులకు నింపు♦ వెల్లిగొల్ప, నేర్పు గలిగినవిభవంబు♦ నెఱియ మెఱయఁ
గరము విలసిల్లు చునికి నా♦కంబు వేడ్క, నయ్యెడకుఁ గాపువచ్చిన♦యట్టు లుండె
భారతము, ఆ 2 పద్య 318.

మ. కనియెం బుణ్యజనౌకమున్ విగతరో♦గస్వప్నపీడాన్నభా
దసనంశోకముఁ బుష్పపల్లవఫలో♦ద్దామద్రుమానీకమున్
స్వనితోద్ధూతపతాకముం బ్రవిచర♦ద్దైవ్యమానికానీకమున్
ఘనగంగాసలిలైకమున్ మఘవయు♦క్తశ్రీకమున్ నాకమున్. 422
భాగవతము, స్కం, 6 పద్య 444.

ఉ. నాకముఁ గాంచె నట్టియెడ ♦ నందనమందచరన్నితంబినీ
లోకము సంయమీంద్రధృతి ♦ లోపకలోలవిలాసమేనకా
లోకము వాసవేభమద♦లోలుపచంచలచంచరీకమున్
స్వీకృతసత్తపఃఫలవి♦శేషవిపాకముఁ బుణ్యలోకమున్. 423
విక్రమార్కచరిత్రము, ఆ 2 ప 82.

సీ. వదనవక్రుటువహారి♦ వాణంబుగలమేటి, బండికం డ్లేయూరి ♦ పారిబంట్లు
లెక్కించాచూలి నే♦లినచానమొదలైన, పడఁతుక లేయూరి ♦ పడుపుఁగొమ్మ..

లెడ కాంచీపురమువాని ♦ కుడియెడముగుండమిమ్మ, తేనియ రేయేయూరి ♦ తేటచెలమ
జేజేలకోరికల్ ♦ చేఁపెడినచ్చయూ, మనిగిడ్డి గోయేయూరి ♦ మందపసర
గీ. మిచ్చమానిక మేయూరి ♦ రచ్చబాయి, పెట్టెబుఁగుమ్రాఁకు లేయూరి ♦ పెరటిచెట్టు
లట్టి సురపురియేలుచు ♦ నమరపతి మహోన్నతైశ్వర్యధుర్యుఁడై ♦ యొక్కనాఁడు.
చంద్రభానుచరిత్రము, ఆ 2 ప 66.

శా. కాంచె న్మునివరుండు ముందట నభో ♦ గంగాతరంగచ్ఛటా
చంచచ్చంచలచంచరీకచయపం ♦ చారంబు భూసంచయా
కించిద్బంధురగంధబాంధవమరు ♦ త్కేళీగవాక్షావళీ
ప్రాంచత్సౌధచరప్రియాన్వితసుప ♦ ర్వానీకమున్ నాకమున్. 427

సీ. వివిధధనాధ్వరో ♦ త్సవపుణ్యపరిపాక, ఫలభోగదేశమే ♦ పట్టణంబు
తావలంబై యొప్పు ♦ నేవీఁడు కల్పపాదపకామధేనుచిం ♦ తామణులకు
భువనత్రయాధిప ♦ త్యవిభూతినొప్పు సుత్రామునకేప్రోలు ♦ రాజధాని
గరుడగంధర్వకి ♦ న్నరసిద్ధచారణాహీంద్రాదిసేవితం ♦ బేపురంబు
గీ. సకలసౌభాగ్యలక్ష్మిపరి ♦ శక్తినగరి, యగుచు నేపుటభేదనం ♦ బమరుచుండు
నట్టి యమరావతిని గాంచి ♦ యంతరంగమునఁ బ్రమోదంబునొందెన ♦ మ్మునివరుండు.
కవిరాజమనోరంజనము, ఆ 1.

సీ. నందనారామంబు ♦ నకు నాలవాలంబు, రమణీయతరసుధా ♦ రసము చెలము
యైరావతమునకు ♦ నంచితావాసంబు, వినుతచింతారత్న ♦ మునకు ధరణి
యుచ్చైశ్శ్రవంబున ♦ కున్నతమందురమని జన్మభూముల ♦ కును ఘనభూమి
కామధేనువునకుఁ ♦ గసవునించినగాఁడి, నవాప్సరస్త్రీల ♦ నాట్యశాల
గీ. గరుడగంధర్వసిద్ధకి ♦ న్నరసుపర్వ, యక్షరక్షోహిదైత్య వి ♦ ద్యాధరులకు
రచ్చపట్టు శచీజాని ♦ రాజధాని, యై పొలుపుమీఱు నమరావ ♦ తీపురంబు. 429
షట్చక్రవర్తిచరిత్రము, ఆ 1 ప 42.

సీ. వేదోక్తపద్ధతి ♦ వెలయంగయాగంబు, లలవరించినసోమ ♦ యాజులకును
బగఱకు వెన్నిచ్చి ♦ పరవక సంగరక్షోణిఁ గూలిన మహా ♦ శూరులకును
నన్నదానాంబుదా ♦ నావనీదానకన్యాదానములు సేయు ♦ ననఘులకును
న్యాయంబుఁ దప్పక ♦ యఖిలభూప్రజలను, రక్షింప నేర్చిన ♦ రాజులకును
గీ. పారలౌకికఫలమైన ♦ యపారమహిమ, నాహవశతైకయోగ్యమై ♦ యలరు త్రిదివ
మాహవశతంబు గావించి ♦ యాక్రమించె, నమరవరజేత పూర్వదే ♦ వాధినేత. 430
దశావతారచరిత్ర, ఆ 3.

ఉ. కోరినకోర్కు లిచ్చునట ♦ గోవును జెట్టును ఱాయి పేలిబం
గారట నేలయెల్లఁ ద్రిజ♦గంబుల నప్పుర మగ్రగణ్యమై
పేరిమిగాంచి మించునట ♦ వేయువిధంబులఁ జాగరూకుఁడై
యారసి ప్రోచు నాథుఁడట ♦ యచ్చటివారలభాగ్య మెట్టిదో. 481

ఉ. పాయనిజవ్వనంబుఁగల ♦ ప్రాయము సోనలఁ దీర్చి యెవ్వరుం
జేయని వాఁడితూపులును ♦ జింగిరిమాంగిరిగాఁగ నెవ్వరున్
నేయని వల్వ లప్పులను ♦ నిప్పుల వండనివంటకంబులున్
మాయని కన్ను లన్నగరి ♦ పోఁడుము లెంతయు వింతలై తగున్. 482

మ. తనకే మున్నుగ మ్రొక్కు నూర్వసి వధూ♦త్తంసం బటం చొక్కఁడుం
దనకే కల్పఫలం బొసంగెఁ దొలుదొ♦ల్తన్ రంభ యం చొక్కఁడుం
దనకే మేనక మేనమున్నలఁదె గం♦ధం బంచు వేఱొక్కఁడుం
దనియుం గర్మసురాళిలో నచట ధ♦న్యంమన్యభావంబునన్. 483

సీ. స్వాశ్రితావనము సే♦యక యన్యులను బ్రోచు, భూపతుల్ సొరరాని ♦ భువన మెద్ది
యుపకారవిముఖులై ♦ యపకారము లొనర్చు, మూర్ఖులు సొరరాని ♦ భువన మెద్ది
పరగుణస్తుతికిఁ బొ♦ల్పడక నిందలు సేయు, ముష్కరుల్ సొరరాని ♦ భువన మెద్ది
స్వమతవిమూఢులై ♦ పరమతాశ్రయులైన, యవగుణుల్ సొరరాని ♦ భువన మెద్ది
గీ. త్యాగభోగంబులకుఁ గాక ♦ ధనముఁ గూర్చి, పాసఁగు లుబ్ధులు సొరరాని ♦ భువన మెద్ది
యద్ది దనకుద్దిగనక ని♦త్యానపాయి, మోదభవనము శ్రీస్వర్గ ♦ భువన మొప్పు. 484
మహేంద్రవిజయము, ఆ 3 ప 9, 18.

వైకుంఠము

సీ. నారాయణునిదివ్య♦నామసంకీర్తనం, బనిశంబుఁ జేయు మ♦హాత్ములకును
బద్మాక్షు శ్రీపాద ♦ పద్మంబు లత్యంత, భక్తిమైఁ బూజించు ♦ ప్రాజ్ఞులకును
విశ్వరూపునిమూర్తి ♦ విభవంబు నేకాగ్ర, బుద్ధిభావించు స♦త్పురుషులకును
లక్ష్మీశ్వరుని సము♦ల్లాసహేతువులగు, వ్రతములు సల్పు స♦ద్వర్తనులకు
గీ. భవము దీఱినయంది వచ్చి ♦ భవ్యసుఖము, లనుభవింపంగఁ దగు నెల♦వగుటఁ జేసి
యఖిలవస్తుసంపదలకు ♦ నాకరంబు, గుణవిధావిభాసురము వై♦కుంఠపురము. 485
నృసింహపురాణము, ఆ 1 ప 45.

సీ. సూర్యచంద్రానల♦స్ఫురణలఁ జొరనీక, నిజదీధితిస్ఫూర్తి ♦ నివ్వటిల్ల
దివ్యమణిప్రభా♦దీపిత సౌధవి,మానగోపురహర్మ్య ♦ మండపములఁ

ద్రిసవగుచ్ఛస్వచ్ఛ ♦ భరితకామితఫల, సంతానపాదప♦సముదయములుఁ
గాంచనదండసం♦గతమారుతోద్ధూత, తరళవిచిత్రకే♦తనచయములు 436
గీ. వికచకైరవదళదర♦విందగతమ,రందరసపానమోదితేం♦దిందిరప్ర
భూతమంజులనినదప్ర♦బుద్ధరాజ, హంసశోభితవరకమ♦లాకరములు
సీ. వల నొప్పఁగా నదై♦వం కేశవాత్పర,మ్మని, పల్కు రాజకీ♦రావళియును
మహిమ జగద్విష్ణు♦మయ మఖిల మ్మని, చదివెడుశారికా♦సముదయంబు
దీపారఁగా జితం♦తే పుండరీకాక్ష, యని లీలఁ బాడుపి♦కావళియును
లలిమీఱఁగా మంగ♦ళం మధుసూదన, యనుచుఁ బల్కెడు మయూ♦రావళియును
గీ. దవిలి శ్రావ్యషట్స్వరధే♦త్యాదిశబ్ద, కలితముగ మ్రోయు మధుపని♦కాయములును
గలిగి యఖిలైకదివ్యమం♦గళవిలాస, మహిమఁ జెన్నొందు వైకుంఠ ♦ మందిరంబు.
భాగవతము, స్కం. 2 పద్య 227, 228.
సీ. రవిచంద్రతారక ♦ ప్రభలు వర్తిల్లక, దివము రాత్రియు లేక ♦ దేజరిల్లు
హరచతుర్ముఖ సురేం♦ద్రాదుల కైనను, నప్రవిష్టద్వార♦మై వెలుంగు
నెట్టికేలకు నందు ♦ నేఁగినవారలు, మగిడిరా రెన్నఁడు ♦ మాననీయ
హరిపదాబ్జధ్యాత♦లగు మహాయోగీంద్ర, విప్రాలయంబులు ♦ వెలయుఁ బెక్కు
గీ. లఖిలభోగాఢ్యమై నిత్య♦మై వెలుంగు,నట్టి వైకుంఠనిలయవి♦ఖ్యాతిఁ బొగడ
వేదవిదులకు బ్రహ్మకు ♦ వేదములకు, నమరవరులకు నాకును ♦ నలవి యగునె. 438
గీ. త్రవ్వి చూచినకాని ర♦త్నములెకాని, యన్యమగుఱాలు వొడగాన ♦ మప్పురముఁ
దగువు లెల్లను సంతాన ♦ తరులెకాని, మందునకునైన నొండొక ♦ ప్రాను లేదు.
సీ. వెలయ నమోవిష్ణ♦వే ప్రభవిష్ణవే,యని చెలంగెడు శుకా♦ధ్యయనములును
గోరినమోనమో ♦ నారాయణాయని, రాజిల్లు కలకంఠ ♦ కూజితములు
కెరలిహరేకృష్ణ♦కృష్ణ మాధవయని, ఘోరున నెలుఁగించు ♦ శారికలును
ననిశంబుఁ బ్రణవార్థ ♦ మభ్యసించుచు సామ,గానంబు సేయుభృం♦గములయులివు
ఆ. గలిగి సకలకాల ♦ ఫలపుష్పఫలితమై, కల్పవృక్షసమితిఁ ♦ గరము మిగిలి
హరివిహారయోగ్య♦మై సంతతశ్రీల, నొప్పు నప్పురంబు ♦ నుపవనములు. 440
పద్మపురాణము, ఆ 5 ప 132, 148.
సీ. ఘటమంచుఁ బటమంచుఁ ♦ గారయము త్రుటఁబెంచు,దుష్టతార్కికులకు♦దూరమగుచు
శ్రుతియంచుస్మృతులంచు♦శుష్కకర్మములెంచు,మీమాంసకులకప్ర♦మేయమగుచు
ఝరియించు ఖరయంచు ♦ జనులపీనుల నొంచు, శబ్దైకరతుల క♦సాధ్య మగుచు
వృషయంచు నిషయంచు♦విషయోక్తిఁగలహించు,నద్వైతపరులక♦సాధ్యమగుచుఁ

గీ. కృష్ణవిష్ణోహృషీకేశ♦కేశవ యను, భక్తన కొకప్పుడును దుర్ల♦భంబు గాక
పరఁగుఁ బ్రకృతివికారదు♦స్పర్శతరము, గురుతరానందధురము వై♦కుంఠపురము.

కళాపూర్ణోదయము, ఆ 8 పద్య 220.

సీ. నునుగాలి దూదిపా♦నుపు లెన్నియో కాని, యందఱు శయనీకృ♦తాహిపతులు
సురలోకవాహిని♦ర్ఘరము లెన్నియొ కాని, యందఱు దివ్యతీ♦ర్థాంబుపదులు
నీటఁజనించుమా♦నికము లెన్నియొ కాని, యందఱు కౌస్తుభ♦హారయుతులు
చలివేఁడివెలుఁగుల♦ సాము లెందఱొ కాని, యందఱు నిందుశేఁ♦జాప్తదృశులు
గీ. ఖగకులాధీశు లెందఱు ♦ కలరొ గాని, యందఱును బుల్గుగాఁ బెక్కి♦యముల వారు
వారువోసినకీర్తి నుఁ♦జ్ఞారు ధీరు, లన్నగరియందుఁ గాపురం♦బున్నవారు. 442

ఘటికాచలమాహాత్మ్యము, ప 25.

సీ. పదియాఱువన్నెల♦ బంగారమే కాని, యితరలోహంబు లిం♦దెందు లేవు
నవనీయముగమించు♦ నవరత్నములె కాని, యితరోపలంబు లిం♦దెందు లేవు
కామితార్థము లిచ్చు♦ కల్పంబులే కాని, యితరభూరుహము లిం♦దెందు లేవు
శ్రుతివచోరచనమిం♦చువిహంగములె కాని, యితరఖగంబు లిం♦దెందు లేవు
గీ. సరసిరుహనాథ సారూప్య♦ధరులె కాని, యితరులైనట్టి వార లిం♦దెందు లేరు
తరమె యెంచ గుణాకుంఠ♦తరము ముక్తి,గురుకుచాకంఠసరము వై♦కుంఠపురము.

దశావతారచరిత్ర, ఆ 3.

సీ. కమలాక్ష గోవింద ♦ కమలేశ యని పల్కు, కమనీయతరశారి ♦ కాశుకములు
నారాయణ ముకుంద ♦ శౌరే హరే యంచు, చెలరేగిపల్కు కో♦కిలకులంబు
చక్రపాణిగదాపి ♦ శార్ఙ్గపాణీయని, సారెసారెఁ బల్కు మ♦యూరచయము
నారాయణాత్పరం ♦ నాస్తిదైవ మటంచు, లలిని బల్కెడి మరా♦ళవ్రజంబు
గీ. గలిగి కిసలయసమగుచ్ఛ ♦ ఫలమధుప్రవాహములఁ బూర్ణమైయుండి ♦ వరలుకనక
వృక్షసంఘాంచితారామ ♦ విసరమొప్పు,నారమాధీశపురరాజ ♦ మందుఁగనఁగ. 444

భార్గవపురాణము, ఆ 1.

సీ. పదియునాఱేఁడులు ♦ ప్రాయంబునఁ జెలంగి, కమనీయతనువిలా♦సముల మీఱి
పద్మాక్షుకైంకర్య ♦ పారవశ్యామోద, భోగులై తనరారు ♦ పురుషవరులు
పరమయోవిహితయౌ ♦ వనరూపముల నొప్పి, పొలుపొందుశృంగార♦ములఁ జెలంగి
భార్గవీమృదుపాద ♦ పల్లవార్చాభక్తి,పూర్ణలై చెన్నారు ♦ పుణ్యసతులుఁ
గీ. గలిగి పగయు వగయుఁ ♦ గలుషంబు ముదిమియు, నెగులు తెగులు లేక ♦ నిత్యభూతి
నలరి మోక్షలక్ష్మి ♦ కాధారభూతమై, యతులమై వెలుంగు ♦ నప్పురంబు. 445

మహాలక్ష్మీపరిణయము, ఆ 1 పే 18.

కైలాసము

సీ. రసరసాయనసుధా ♦ రసనిర్ఝరంబులై, క్రమ్మంగ నలరారు ♦ కల్పతరులఁ
బరుసవేదులఁ బొంది ♦ హరికాంతిశిఖిఁ గ్రాఁగి, కనకంబులగు నచ్చ ♦ స్ఫాటికశిలల
సురుచిరావధిత్రుణ ♦ జ్యోతిప్రభాలీల, మాయించి వెలిఁగెడు ♦ మణిగణముల
బహులచింతామణి ♦ ప్రాసాదవృతభూమి, బాంబరబానసా ♦ నాంగశాగ
గీ. మాలికాంగలతానంద ♦ మందిరముల, ప్రమాఁ బండులు సేతులకు ♦ మరఁగియాడు
సిద్ధవిద్యాధరామర ♦ స్త్రీవిలాస, భాసితంబగు కైలాసు ♦ పర్వతంబు. 446
కుమారసంభవము, ఆ 6 ప 979.

సీ. ఈకొండసెలయేలు ♦ లీశ్వరువృషభంబు, గోడాడుకూలము ♦ ల్గూడిరొమ్ము
నీగిరికుంజంబు ♦ లిందుశేఖరుదేవి, మెచ్చుపూఁబొదరిండ్లు ♦ మెఱయ మెఱయు
సీయద్రినెత్తంబు ♦ లీశతాండవరంగ, భూములై యసమాన ♦ భూతిఁ దనరు
నీపర్వతముతోఁట ♦ లిభదైత్యదమనుపూ, జకు భృంగి కోయు పు ♦ ష్పములు పూచు
గీ. నీనగంబుకేవలు ప్రమ ♦ థేశ్వరులకు, రుద్రకన్యాసహస్రంబు ♦ రుచిరకేళి
నలర నెలవులై యొంతయు ♦ నమరు ననిన, బొగడఁదగదె యీరాజత ♦ భూధరంబు.
గీ. తలలు దటిగిపూజించిన ♦ దర్పలీల, నెసఁగు వీరుఁడునీశైల ♦ మెత్తఁబోయి
బాహులిఱుకంగఁ దాల్మిని ♦ బానికూనె, దీనిగౌరవంబునకెద్ది ♦ మానమరయ. 448
హరివంశము, ఉత్తర. ఆ 6.

ఉ. భాసురలీలఁ గాంచిరి సు ♦ పర్వులు భక్తజనైకమానసో
ల్లాసముఁ గిన్నరీజనవి ♦ లాసము నిత్యవిభూతిమంగళా
వాసము సిద్ధగుహ్యకని ♦ వాసము రాజితభూవికాసికై
లాసముఁ గాంతినిర్జితకు ♦ లక్షితిభృత్సుమహాద్విలాసమున్. 449
సీ. ధాతువిచిత్రితో ♦ దాత్తరత్నప్రభా, సంగతోజ్జ్వలతుంగ ♦ శృంగములును
గిన్నరగంధర్వ ♦ కింపురుషాప్సరో, జననికరాకీర్ణ ♦ సానువులును
మానితనిఖిలవై ♦ మానికమిథునస, ద్విహారకైకశుభప్ర ♦ దేశములును
గమనీయనవమల్లి ♦ కాసుమనోవల్లి, కామతల్లీలస ♦ త్కందరములు
గీ. నమరసిద్ధాంగనాశోభి ♦ తాశ్రమములు, విబుధజనయోగ్యసంపన్ని ♦ వేశములును
గలిగి బహువిధపుణ్యభో ♦ గముల నొప్పు, వినుతసుకృతములకుదండ ♦ వెండికొండ.
శా. ఆవిద్యాధరభర్త గాంచె హరనీ ♦ హారామృతావాసమున్
శ్రీవిభ్రాజితమున్ నిరస్తగిరిజా ♦ సేవాగతాయాసమున్

దేవానీకవికాసమున్ శుభమహా♦దేవాంఘ్రిసంవాసమున్
భూవిఖ్యాతవిలాసముం ద్రిభువనీ♦పూతంబుఁ గైలాసమున్. 451

భాగవతము, స్కం. 4, 6 పద్య 133, 134, 485.

సీ. గంధర్వకామినీ ♦ గానంబు విని తల, లెత్తియూఁచెడుభుజ♦గేంద్రములును
భుజగఫణారత్న♦ముల దీధితులఁ బ్రకా, శించుతమస్సమా♦శ్లిష్టగుహలు
గుహలప్రతిధ్వనుల్ ♦ ఘుమఘుమయనఁ బాలు, నిర్మలోదకముల ♦ నిర్ఝరములు
నిర్ఝరతటముల ♦ నిరుపాధికసమాధి, యోగనిద్రారతి ♦ నుండుమునులు
గీ. మునులతపములు నిర్విఘ్న♦ముగ ఫలింప, భక్తిరక్షించుకొనివచ్చు♦ ప్రమథగణము
ప్రమథగణభామినీయుత ♦ పార్వతీవి,లాసములు గల్గి దనరు కై♦లాసనగము. 452

కాళహస్తిమాహాత్మ్యము, ఆ 4 ప 152.

సత్యలోకము

ఆ. అనఘ యింద్రలోక♦మునకంటె మీఁద నిశ్శోకమగుచు బ్రహ్మ♦లోక మమరు
నది యనన్యదీప్తి♦సదనమై తనదైన, వెలుఁగునను జగంబు ♦ వెలుఁగఁ జేయు. 453
చ. మనువులు ధాతలున్ మునులు ♦ మానుగ నుండుదు రందు లోభముం
గినుకయుఁ దాపముం బగయుఁ ♦ గిల్బిషమున్ ఘనదుఃఖవైకృతం
బును జనియింప వీభువన♦ముల్ దెగునప్పుడు నాశ మొందద
ద్వినుతపదంబు దానియెడ ♦ వేడుక సేయుదు రింద్రముఖ్యులున్. 454

భారతము, ఆర. ఆ 6 పద్య 132, 133.

సీ. ఉపసృష్టిక్రమమెల్ల ♦ నొప్పించి బహుమాన,మంది వచ్చినకర్ద♦మాదిబుధుల
జనులకర్మశరీర ♦ సంఖ్య లెల్ల దినాంత,కము వేసి లిఖియించు ♦ కరణికులను
దమతమయాధిప♦త్యములు దీర హజార,మందుఁ గాఁపున్న యిం♦ద్రాదిసురుల
వినికివేళయటంచు ♦ వీణలతంత్రులు, సారించు తుంబురు ♦ నారదులను
గీ. దానవరుసలు పెంచు గం♦ధర్వగాయ,కులను జతగూడునట్టువ♦కులము వారిఁ
గాసెగట్టువియచ్చర♦కంబుకంధ,రలను జూచుచుఁ గక్ష్యాంత♦రములు గడచి. 455

దశావతారచరిత్ర.

ప. ఏప్రోలువాణీవ♦శేధితాశోకంబు, శోకంబు మోదంబు ♦ సుడియ దెందు
ఏపురిరవికోటి ♦ ఘృణియుతాభోగంబు, భోగంబు మోక్షంబు ♦ పాసఁగు నెందు
ఏపురంబంబర ♦ శ్రీపరమాకల్పు, మాకల్పము వసింతు ♦ రార్యు లెందు
ఏపూఃక్మ్రశిల్లి యహీ♦నతరానంద, రానంద దఘుకర్మ♦రతుల కెందు

గీ. సంతతవసంతసరసర♦సాలసాల, ఫలరసాస్వాదలోలకీరాది♦పత్త్రిజాల
గరిత యగు నుద్యానంబు ని♦త్యకల్మషంబు, నగుచు నవ్వీడు శోభిల్లు♦కలయ నెపుడు.
అహల్యాసంక్రందనము, ఆ 1.

సత్యలోకమునఁగలనాట్యశాల

సీ. తోరంపుసాంబ్రాణి♦ధూపధూమము గట్టు, పగడాయబాబాల♦గౌరుచిర్వ
బంధురమురజాది♦ధింధిమిధ్వానంబు, బహుళగర్జావిజృం♦భణము సేయ
వేలుపుమిన్నల♦వివిధభూషణకాంతి, శక్రచాపస్ఫూర్తి♦సవదరింపఁ
దిరువులఁగట్టువి♦త్తపులమైపేరాలు, గ్రొక్కారుమెఱుఁగుల♦కోపుఁజూపఁ
గీ. బుష్పవర్షంబు వడగండ్ల♦పోలుపుఁ దెలుప, సారమృదుగీతి కామృతా♦సారమెసఁగ
వర్షవేళను బోలు న♦వ్వనజభవుని, నాట్యశాలను దరిసె దా♦నవవిభుండు. 457
దశావతారచరిత్ర.

స్వర్గమందలిదోషములు

గీ. ఇందుఁ జేసినపుణ్యంబు♦లెల్ల నందుఁ, గుడుచుఁ గానిమర్త్యునకందుఁ♦గడఁగి పుణ్య
మాచరింపంగఁ గాదు పు♦ణ్యావసాన, మగుడు భూమిక త్రోతురు♦ మగుడ నతని.
క. కడు మరఁగిన సౌఖ్యంబులు, విడుచుటఁ జిత్తంబు దుఃఖవివ♦శముగ మహిం
బడుఁ జూవె పుణ్యలోకం, బెడలిన మనుజుండు దేజ♦మేది యబలుఁడై. 459
భారతము, ఆర. ఆ 6 పద్య 135, 136.

ఇహపరలోకతారతమ్యము

క. ఇది కర్మభూమి భోగాస్పద మాలోకమ్ము ధర్మ♦పరులకు సులభం
బది సత్యశౌచసౌజన్యదయాదులు లేనివారి♦కప్రాప్య మగున్. 460
క. ఈలోకము దుఃఖబహుళ, మాలోకము భూరిసుఖని♦రంతర మం దే
జాలియును లేక యొండొరు,లోలిన్ సన్నగఁ బొందియుండు♦దురు జను లనఘా. 461
గీ. హస్తిపుర కాంతరము గల♦దరసి చూడ, వాసప్రహాశయాసాసన♦వసనగంధ
మాల్యతౌర్యత్రికారామ♦మానినీజనాదిసుఖసాధనములకు♦నందు నిండు. 462
భారతము, శాంతి. ఆ 4 పద్య 110, 111, 112.

భువనములు

గీ. పాల మున్నతి భూర్భువ♦స్స్వర్మహర్జ, నసుతపస్సత్యములు ఖేచ♦రైన్ని మతల
వితల సుతల తలాతల♦ధృతి రసాతలము మహాతల బలిసద♦నము లెఱుంగు. 463
హంసవింశతి, ఆ 5 ప 91.

♦ బ్రహ్మవిష్ణుమహేశ్వరలోకములు ♦

క. ముందటిది బ్రహ్మలోకము, సందర్శింపుము త్రినేత్ర♦శర్మ! ధరిత్రీ
బృందారక! యిది పరమా,నందస్థానంబు ద్రుహిణు♦నకు నెల వగుటన్. 464

గీ. ఉర్వి కెనిమిది కోటుల ♦ యోజనముల, పొడవునందుండు నీధాతృ♦భువన మనఘ
యీప్రమాణంబునన యుండు ♦ నిందుమీఁద, విష్ణులోకంబు సతతవ♦ర్ధిష్ణు వగుచు

గీ. సంశితాచారపర! దాని ♦ సంస్తుతింప, మాకశా దచ్యుతునకుఁ దా♦మరసభవున
కైన శంభున కైనను ♦ నహివిభునకు,నైన గీష్పతి కైనను ♦ నలవిగాదు. 465

కాశీఖండము, ఆ 4 ప 288, 292.

♦ సూర్యలోకవర్ణనము ♦

సీ. సిద్ధాంతసంశుద్ధి ♦ సిద్ధసంఘాతంబు, విధ్యుక్తపరిపాటి ♦ విబుధకోటి
చాటుధారాప్రౌఢిఁ ♦ జారణవ్యూహంబు, కిన్నరవ్రాతంబు ♦ గీతసరణి
ఖచరసంఘము విశ్వం♦ఖలచరోపై చిత్రి, యాతుధానశ్రేణి ♦ యధికభక్తి
గరుడలోకము నమ♦స్కారవాక్యంబున, నేకాగ్రమతి దంద ♦ శూకసమితి

గీ. ప్రతిదినంబును బ్రాతరా♦రంభవేళ, నిర్ణిబంధననిరుపాధి ♦ నిరవగాధ
నిర్నిరోధనిరాఘాట ♦ నిరుపమాన, భక్తిసంభజియింతు రీ♦ పద్మబంధు. 466

సీ. సంచారలోలుఁడో ♦ జగదుపక్రియకునై, సముధికస్థైర్యంబు ♦ జరుపుఁ గాని
జనులదృష్టికి వెక్క♦సంబై విభాసిల్లు, లోకఁ జైతన్యంబు ♦ నీనుఁ గాని
సంతాపహేతువో ♦ సంయమిశ్రేణికి, నిర్వాణలీల యీ ♦ నేర్చుఁ గాని
ఖరరుచిత్వముఁ బూనుఁ ♦ గాలక్రమంబున, శీతలామృతమువ♦ర్షించుఁ గాని

గీ. ప్రాగవస్థాభ్యధికతరో♦పర్యవస్థ, నతిశయిల్లుచు భువనంబు ♦ లఖిలములును
వార కత్యంతసత్కృపా♦వైభవమున, ననఘ! రక్షించుచుండు నీ♦యబ్జినీసుహృదుఁడు

కాశీఖండము, ఆ 3 ప 174, 175.

♦ చంద్రలోకము ♦

సీ. ఆవేశమార్గంబు ♦ లఖిలేంద్రియములకు,శృంగారరససము♦జ్జీవనములు
శంబరాంతకభుజా ♦ జయకీర్తిమహిమలు, కోకదంపతికి దృ♦క్కాలశిఖలు
బ్రహ్మాండపురవీథి ♦ రత్నతోరణములు, యామినీకర్పూర♦హారలతలు
నీరజాధ్వాంభోజి ♦ నీబిసాంకురములు, కుముదకాననముల ♦ కూర్మిచెలులు

గీ. [illegible]కళంకాట్టహాసంబు ♦ సర్వశేఖ, కైటభారాతినవనాభి ♦ కమలశోభ
చంద్రికలు గాయమున్నవి ♦ సాంద్రలీల, భువనమిదియొద్ది పనమభా♦ [illegible].

మ. మధురాపట్టణాని ప్రముఖ్య! శివశర్మా! వేదశాస్త్రాగమాం
బుధిచంద్రోదయ! చంద్రలోకమిది యీప్రోలేలుచుండుం గళా
నిధి యాత్మీయమయూఖకందళశిఖానిష్ఠ్యూతధారాసుధా
విధులన్ భానుగభస్తితప్తమగు నీవిశ్వంబు రక్షించుచున్. 469

కాశీఖండము, ఆ 4 ప 169, 171.

—— అంగారకలోకము ——

గీ. ప్రాంచముద్రమహాస్థానపదమునందుఁ, గంబళాశ్వతరశేషోప కంఠభూమి
నిష్ఠ నంగారకేశుఁ బ్రతిష్ఠసేసి, కాంచె నీలోకమేలఁ నంగారకుండు. 470

కాశీఖండము, ఆ 4 ప 245.

—— బుధలోకము ——

సీ. ప్రతిబింబమో కాని రజనివల్లభుని కద్వ్యాహారమో కాని యమృతరుచికి
వినిమయంబో కాని విధున కన్యాదేశమో కాని యత్రినేత్రోద్భవునకు
వీప్సనో కాని భూవిలుకానిసఖునకు, నామ్రేడితమొ కాని యబ్ధిజునకు
నభిన్నాంతరమొ కాని యరవిందవైరికి, సారూప్యమో కాని చందురునకు
గీ. భ్రమికయాడ్చినవాఁడు భర్గునికిరీట, కోటి కాభరణంబైన కువలయాప్తు
మిగులఁ జక్కనికొడుకఁడు మింటినడుమ, గ్రహములందితఁ డెవ్వండు గణములార.

కాశీఖండము, ఆ 4 ప 191.

—— బృహస్పతిలోకము ——

క. అదె వీక్షింపు బృహస్పతిపదము ధరామరవరేణ్య బహువిధశుభసం
పదలకు నాస్పద మీతఁడు, చదివినవాఁ డర్థశబ్దశాస్త్ర మఖిలమున్. 472

కాశీఖండము, ఆ 4 ప 247.

... ...

—— శనైశ్చరలోకము ——

ఉ. పాండురపద్మలోచనుని పార్శ్వగులార! మహాత్ములార! మా
ర్తాండసమానులార! యిదె ప్రాంతమునందు సముజ్జ్వలప్రభా
మండలమధ్యవర్తియు సమగ్రవిలాససమన్వితంబునై
రెండవనాగలోకమన దృష్టికి నింపొనరించె నెంతయున్. 473
గీ. సంశితవ్రత! యిది శనైశ్చరునిలోక, మితఁడు గ్రహములలో నెల్ల నతిబలిష్ఠుఁ
డమ్మహాత్ముని శుభచరిత్రమ్ము వినుము, విశదముగఁ జెప్పెదము నీకు విస్తరించి.

కాశీఖండము, ఆ 4 ప 258, 259.

నిర్ఋతిలోకము

గీ. తీర్థములయందు విధి మీఱఁడి♦ తెగినపుణ్యులనఘ! యీలోకమునందు♦ నాత్మహత్య
మొక్క కాశీపురంబునఁ ♦ దక్క నొండు, తీర్థములయందుఁ బాపంబు♦ దెచ్చుసంగ్ర
సీ. వింధ్యాద్రినడుమ ని♦ర్వింధ్యాతటంబునఁ, గానలో నొక్క పం♦క్కణము గలదు
పింగాక్షుఁ డనియెడు ♦ పేరివాఁ డావెంటఁ, బల్లె యేలెడు భిల్ల♦పరివృఢుండు
గ్రూరకర్మపరాఙ్ము♦ఖుం డక్కిరాతుండు, వ్యాఘ్రాదిదుష్టస♦త్త్వములఁ దక్క
దండించఁ డితరస♦త్త్వముల నేణాదుల, సాక్షేమమార్గంబు ♦ నంద బ్రతుకు
గీ. విశ్వసించిన నీరు ద్రా♦వినను నిద్రఁబోయినను జాలుకొన్నను ♦ బొర్లుచున్నఁ
దెవులువడ్డను గుంటైన ♦ చిట్టచెడినఁ, జంపఁ డనుకంప నెట్టిహిం♦స్రంబు నైన
సీ. ఫలమూలములఁ గామ♦పక్వాశనంబుల, దధిపయఃశ్రేష్ఠాజ్య♦తక్రములను
శిశిరాంబువులఁ దృప్తి♦సేయుసంబడమిచ్చుఁ, బాదరక్షలు నాత♦పత్త్రములును
ద్వాళిచ్చుంతములు వ♦స్త్రములు గోవణములు, నొసఁగురోగార్తుల♦నుపచరించుఁ
దస్కరబాధనొం♦దకయుండ నెడరైన, యటవీస్థలంబున ♦ ననుపుఁ బెట్టుఁ
గీ. తీర్థములు పోవువారికి ♦ దివసదివస, మటు విశేషించి కాశికి ♦ నరుగునట్టి
పుణ్యులకుఁ జేయుసత్కార♦ములు నెరవుగఁ, బింగళాక్షుండు శబరరా♦ట్పుంగవుండు.
గీ. సంతతంబును నాశీర్వ♦దింతురతనిఁ, దీర్థముల కేఁగువారు సం♦తృప్తి నొంది
యగ్నిహోత్రాంతములను జ♦పాంతములను, భోజనాంతములను దృప్తి♦పూర్వకముగ.
క. దక్షతనిట్లీ ఘమునఁ బింగాక్షుఁడు సంతతము తీర్థ♦యాత్రాపరులన్
రక్షింప నటవి నగరస, దృక్షంబై యుండెఁ గొన్ని♦దినములు పేర్మిన్. 478

కాశీఖండము, ఆ 4 ప 58, 63.

వరుణలోకము

గీ. వరుణదేవునిలోకంబు ♦ ధరణిదేవ, యిందు నుండెడు పుణ్యాత్ము ♦ లెవ్వ రనిన
వాపీకూపతటాకాప♦వారిపద్మ, వాటికోద్యానకల్పనా♦వ్యాప్తిపరులు. 480
సీ. తరుణేందుమౌళిపై ♦ ధారాంబుకుంభంబు, నియమవ్రతంబుగా ♦ నిలిపినారు
తనియఁ దియ్యనిపంచ♦దారపానకములు, భూసురోత్తములకుఁ ♦ బోసినారు
చల్లఁగా నెడమవోఁ ♦ జలిపందిరులు వెట్టి, యధ్వనీనుల దప్పి ♦ యార్చినారు
దీర్ఘయాత్రాపరా♦ధీనమానసులకు, నుదకుంభ్యపానట్లు ♦ లొసఁగినారు
గీ. వెల్లిలో నేయుపాయంబు♦ వెంటనైన, మునుఁగకుండంగ జంతువు ♦ మనిచినారు
గారవంబున వరుణలో♦కమునందు, నిండువేడుక సుఖియించు♦చుండువారు! 481

గీ. పుణ్యతటినుల కవతార♦భూములందు, శిలలసోపానపఙ్క్తులు ♦ చేర్చి నాఁడు
జనులసంకిళ్లు విడిపించి ♦ పనిచినారు, వరుణలోకంబునందున్న♦వారలనఘ! 486

కాశీఖండము, ఆ 4 ప 65, 67.

ఈశానలోకము

గీ. అలకయావలమహోదయ♦మన్పురంబు, బ్రాహ్మణోత్తమ! యీశాను ♦ రాజధాని
యందు నుందు రజైకపా♦దాదులైన, పదియు నొక్కండ్రు రుద్రులు♦పారిషదులు.
సీ. ఫాలభాగములనం♦బకము లందఁజికిని, నవతంసశశిరేఖ♦లందఁజికిని
డమరుఖట్వాంగఖే♦టకము లందఁజికిని, హస్తిచర్మపటంబు ♦ లందఁజికిని
శ్యామకంఠప్రదే♦శమ్ము లందఁజికిని, నొపవాహ్యవృషంబు ♦ లందఁజికిని
బవమానభుక్కలా♦పంబు లందఁజికిని, నాపాండుదేహంబు ♦ లందఁజికిని
గీ. నందఁజికి నగ్నితాపత♦ప్తారకూటు, పాటలచ్ఛాయఘనజటా♦బంధనములు
జేటుగొనఁజూడు మీశాను ♦ దిక్కునందు, బ్రాహ్మణోత్తమ! రుద్రులు♦పారిషదులు!

కాశీఖండము, ఆ 4 ప 164, 165.

ధ్రువపదవర్ణనము

సీ. త్రైలోక్యమంటప♦స్తంభసంభారంబు, గగనలక్ష్మీకంఠ ♦ కనకభూష
బ్రహ్మాండకేతకీ ♦ పాదపప్రసవంబు, గంగాతరంగిణీ ♦ క్రౌంచఖగము
బలిదైత్యమథనాంఘ్రి ♦ పంకేజనఖరంబు, దారకావళితులా ♦ దండయష్టి
ధాతృలోకద్వార ♦ దంతకవాటంబు, గ్రహమండలీపశు♦గ్రామవేది
గీ. తారకాశింశుమారకా♦కారుఁడైన, యాదినారాయణునితోఁక ♦ యలఁతివిప్ప
దప్పకీక్షింపు ధరణిబృం♦దారకేంద్ర, వివిధకల్పపరంపరా♦ధ్రువుని ధ్రువుని 489

కాశీఖండము, ఆ 4 ప 277.

పాతాళము

సీ. అయుతయోజనసువ♦ర్ణాశ్వత్థగహనఖే, లత్పన్నగము క్షిత♦లంబు సొచ్చి
ఫలితకాంచనశమీ♦పాదపచ్ఛాయావి, లాసవాసము సుత♦లంబు గడచి
శాతకుంభరసాల♦సాలచిత్రానేక, తరుసంకులము మహా♦తలము దాఁటి
మరకతమాణిక్య ♦ మయచందనద్రుకాం, తారాంతరము రసా♦తలము వెడలి
గీ. కనియె భోగవతీతీర ♦ వనవిహార, హాటకేశ్వరభవనడో♦లాధిరూఢ
గూఢపాతకన్యకాగాన♦గుంభమాన, తాళకోలాహలమ్ము పా♦తాళతలము. 490

జైమినిభారతము, అ 7 పద్య 70.

చ. విలసదనంతరత్నరుచి♦విస్ఫురితి భూరిగనాంతరాళమై
బలవదహీనభోగిచయ♦ భాసురపద్ధతి నాకలోకమై
సలలితచక్రిచారుతర♦ సంశ్రయరూఢిసుధాంబురాశియై
బలినిజసద్మమై వెలసి♦ప్రస్తుతి కెక్కె రసాతలం బొగిన్. 491
షట్చక్రవర్తిచరిత్ర, ఆ 6 పద్య 16.

నరకభేదములు

సీ. రౌరవం బనఁగ ధ♦రాస్థలిక్రింద మ, హారౌరవం బన♦నవుల దాని
కావల విను కంట♦కావనం బన నుండుఁ, గ్రమవృత్తిఁ బేర్చుదుః♦ఖములు గలిగి
యగ్నికుండంబు నా♦నట పంచకష్టంబు, నాఁ గలవి ట్లున్న♦ నరకతలము
లైదందు పాపక్రి♦యాతారతమ్యంబు, లూహించి యంతకుం♦ డునుపఁ బనుచుఁ
గీ. దగినయెడలఁ బాపాత్ములఁ♦దద్భటాళి, దహనకర్తనబంధన♦ తాడనములఁ
బఱుప వారలఁగుక్కలు♦గఱచుఁ గ్రిములు,దొలుచుఁ గ్రద్దలునొప్పించుఁ♦ మండనిహతి
ఉ. అమ్మెయిఁ బాపముల్ వోలియు♦ నంతకు దుఃఖము లంది కీటజ
న్మమ్ములఁ బక్షియోనులఁ గ్ర♦మంబునఁ బొంది మృగత్వమానుష
త్వమ్ములఁ బోలెఁ బొందుదురు♦వారిను మెంతయుఁ గ్రాఁగి కల్మష
త్వమ్ము దొలంగుమాడ్కి నవ♦తామరసప్రతిమానలోచనా. 493
భారతము, ఆ 5 పద్య 170, 172.

గీ. రౌరవం బనఁగను మహా♦రౌరవ మనఁ, గాలసూత్రంబు గుంభిపా♦కం బనంగ
నంధతామిస్రమనఁగ సం♦హార మనఁగ, నారకంబులు మఱియు నె♦న్నంగఁగలవు.
కాశీఖండము, ఆ 3 ప 155.

సీ. రౌరవంబును మహా♦రౌరవంబును నసి,పత్రవనము కాల♦సూత్రకూప
మంధతామిస్రలా♦లాంబు సేవనములు, కంటకంబు నధోము♦ఖంబు కూట
శాల్మలియునువిశ♦సనమయఃపాత్రభం,జనము తప్తాగ్నిసే♦చనము తైల
భాండమజ్జనమగ్ని♦ కుండగోపనశిలా,భక్షణంబులు క్రిమి♦ భక్షణంబు
గీ. రాక్షసకరాళమును విక♦రాళమును వి,ధుంతుదము కుంభిపాకంబు♦ ధూమగర్త
మనఁగ నిరువదియొక్కటి♦నైనయట్టి, ఘోరనారకబీభత్స♦ కూపములను. 495
శ్రీరంగమాహాత్మ్యము, క. వ. ఆ 8.

—♦ రౌరవవర్ణనము ♦—

సీ. ద్విసహస్రయోజన♦ విస్తారమును జాను, దఘ్నంబునైన గ♦ర్తమునసుండి
యనలకణంబులు♦ గనగనఁ గనలంగ, దారుణంబైన యా♦రౌరవంబు

నడుమఁ గింకరులచే ♦ విడువంగఁబడి వడి,నొఱలుచు నలుగడఁ♦బఱవఁజరణ
యుగము నీఱగుచును ♦ మగుడంగ మొలచుచు, నుండ హాహాకృతు♦లుడుగక దర
ఆ. ఘోరదుఃఖ మొక యహోరాత్రమమ్మెయి♦ననుభవించి యంత♦నచట వాయు
వేయియోజనముల ♦ వెడలుపుగలవహ్ని,యందు జిట్టువైతు♦రతని నెత్తి.

మార్కండేయపురాణము, ఆ 2 ప 48.

—♦ మహారౌరవవర్ణనము ♦—

సీ. విను చతుః, పంచయో♦జనవిస్తృతమ్మును, దామ్రమయమునైన ♦ దారుణాగ్ని
తప్తమై విద్యుదు♦ద్దామప్రభాజాల, దేదీప్యమానమై ♦ తేటిచూడ
రాక యత్యంతభై♦రవమగుచుండు మహారౌరవంబందు ♦ యమునిభటులు
కాళ్లుసేతులుపట్టి ♦ కట్టివైచినఁ బడి, వృకములు బకములు ♦ వృశ్చిక ఘుశ
గీ. కములుఁ గాకు లులూకముల్ ♦ గ్రద్దలుం దిన్నఁగఱచుచుండను దహ్యమానులై ♦ యతులదుఃఖ
మనుభవించి వెడలుదురు ♦ హాయనాయు, తార్జితంబైన దురితంబు♦లడఁచి నరులు.

—♦ త మో న ర క ము ♦—

మ. అతిఘోరంబు తమోభిధాననరకం♦బందుండి దుష్కర్ములు
గ్రతమశ్శీతనిరుద్ధులై యొఱలుచున్ ♦ గంపించుచున్ క్షుత్తృషా
హతి వాపోవుచు శైశిరానిలవిభి♦న్నాస్థ్యస్యదేహోత్థశో
ణితమద్యంబులు త్రావుచున్ నిరయవ♦హ్నిం గాంతు రేణస్థితిన్.

—♦ నికృంతననరకము ♦—

చ. అరుదు నికృంతనాఖ్యనిర♦యంబది యందుఁ గులాలచక్రముల్
దిరుగుచునుండు వానిపయిఁ♦దెచ్చి యఘాత్ములఁ బెట్టి కాలకిం
కరు లాగిఁ గాలపాశములఁ ♦ గాళులనుండి శిరంబు దాఁక భీ 499
కరముగఁ ద్రెంచుచుందురు ♦ ఖండము లెప్పటిరూపు దాల్పఁగన్.

—♦ అప్రతిష్ఠనరకము ♦—

గీ. అప్రతిష్ఠాఖ్యనరకంబు♦నందు దుష్టనరునిఁ ద్రిప్పుదు రాగిరాటు♦నములఁ గట్టి
పెక్కువేలేండ్లు సెత్తురుల్ ♦ గ్రక్కుచోచ్చ,సములఁ బ్రేవులునురలివ♦ క్త్రిములఁ బ్రేల.

—♦ అసిపత్త్రవననరకము ♦—

సీ. అసిపత్త్రవననిర♦యంబు సహస్రయో,జనవిస్తరము పటు♦జ్వలనమయము
దానిమధ్యమున శీ♦తలమును ననసీరూపు, దలఫలకలితంబు ♦ బలవ దుగ్రి

సారమేయాయుత♦స్వనసంయుతమున్నై, పెనుపొంది యొక మహా♦వనము వోలె మఱి
బాష్పళాబహిరగ్నిఁ♦ బడి తనువులు గ్రాఁగి, వనము దాయఁగఁ జని♦యనిలహతిని
గీ. రాలు నాకులతాఁకున♦ వ్రస్సి యొడళ్లు,లవనిఁ గూలంగఁ గుక్కలు♦ కఱిసికఱచె
బహువిధంబుల నలుగుల♦ పడుదు రింకఁ, దప్తకుంభంబు దారుణ♦త్వంబు వినుము.

——♦ తప్తకుంభనరకము ♦——

క. ఉడుకఁగ యనలము మండఁగ, నుడుకుచు నూనియలు నిండి♦యున్న కడవలన్
వడెదుమ్మర్మ్ములఁ గింకరు, లిడుదురు దలక్రిందుగాఁగ♦ నెత్తి యఱవఁగన్.
చ. తలలును నెమ్ములున్ బగుల♦ దండడిశోణితమజ్జతోయముల్
గలయఁగఁ జర్మమాంసములు♦ గ్రక్కున ముద్దలుగట్టఁ జీరి గ్ర
ద్దలు వడిఁబీఁకఁ గింకరులు♦ దత్త్వల్లఁ ద్రిప్పఁగఁ బ్రాణవాయువుల్
వెలువడకుండఁ బాపులను♦ వేఁతురు దారుణతైలవహ్నులన్.

మార్కండేయపురాణము, ఆ 2 ప 65—71.

——♦ యమకింకరులు ♦——

క. కింకరుల ధర్మరాజవశంకరుల దురంతదురిత♦ సమధికజననా
శంకరుల సకలలోకభయంకరులం గనియె నింద్రి♦యాకులుఁ డగుచున్.
క. ఘాతుకుల దండదండిత, పాతకుల మహోగ్రకర్మ♦భరనిష్కరుణా
జాతకులఁ బ్రేతనాయక, దూతకసంతతుల నతఁడు♦ దూరమునందున్.
మ. కనియెన్ బ్రాహ్మణుఁ డంత్యకాలమున వీఁ♦కన్ రోమనిష్ఠ్యూతులన్
ఘనపీనోష్ఠవికారవక్త్రవిలస♦ద్దర్వ్యేక్షణోపేతులన్
జనసంత్రాసకరోద్ధతాయతసుపా♦శశ్రేణికాహేతులన్ 50౯
హననవ్యాప్తివిభీతులన్ మువుర నా♦త్మానేతలన్ దూతలన్.

భాగవతము, స్కం॰ 6 పద్య 68, 70.

నరకలోకవర్ణనము

సీ. ఎఱ్ఱఁగాఁ గాఁగిన♦ యినుపకంబములతోఁ, గట్టినగమగమఁ♦ గమరువారిఁ
గ్రాఁగినవెడఁదమం♦గలములఁ బొరఁటిన, పెల్లవఁ బెరపెరఁ♦ బ్రేలువారిఁ
గండపలుతిగఁ జెక్కు♦ గండ్లును గొఱవులఁ, జూఁడినఁ జూఱచుఱ♦ బ్రుసుక్కువారి
గుదియలఁ బైకొని♦ గుండెలు కుళ్ళంగ, మోఁదిన ముఱముఱ♦ములుగువారి

గీ. ముడియకట్టులక్రియఁ గట్టు♦వడినవారి, నోలిఁ దలక్రిందుగా వ్రేలు♦చున్నవారిఁ
జూపి దుర్వర్తనములకుఁ ♦ జొరకు మనుచుఁ, జిత్రగుప్తుండు బుద్ధులు♦ చెప్పవచ్చె.
దశకుమారచరిత్రము, ఆ 3 పద్య 16.

కవిరాజ. ఒక్కనిచేత నిమంత్రితుఁడై మతి♦యొక్కని శ్రాద్ధమునందు మదిన్
మ్రొక్కక పోయి భుజించినవిప్రునిఁ♦జూడు ఖగంబులు చీరెడుఁ బెం
పెక్కిన సాధుజనంబులమర్మము ♦ లెప్పుడు దూఱగ వాడుఖలున్
దొక్కి ఖగంబులు ముక్కున నంగము ♦ దూటులు పుచ్చుచునున్న వొగిన్.

సీ. కొండీనివాలుక ♦ రెండుగాఁ జీఱెడు, నల ఖగంబులఁ జూడు ♦ మవనినాథ
పూయమూత్రపురీష ♦ పూర్ణ గర్తంబున, మునుఁగుచున్నాఁడదో♦ముఖత నొంది
జననీజనకగురు ♦ జనుల కవజ్ఞఁ జేసిన దుర్మదాంధుండు ♦ వినుము దేవ
తాతిథిపితృవహ్ని ♦ భూతపక్షివ్రజా,భ్యాగతభృత్యజ♦నావళులకు

గీ. నిడక యన్నంబు మును దాన ♦ గుడిచినట్టి, పాపకర్ముండు పర్వత♦ ప్రతిమతనుఁడు
సూచిసూక్ష్మముఖుండునై ♦ క్షుత్పిపీడ,నొంది చీముబంకయు జాను♦ చున్నవాఁడు.

గీ. ఒక్కబంతిన విప్రున ♦ కొరునకై, విమనుగతిఁ గూడిడినతండు ♦ విస్తగుడు చు
యాత్రికసతోనవచ్చిన ♦యతనికన్న,మిడక భుజియించిశ్లేష్మంబుఁ♦గుడుచు నితఁడు

ఉ. ఎంగిలితోడ గోవును మ♦హీసురవహ్నుల నంటినట్టియా
వెంగలికేలుకుండశిఖి ♦ పేముఁ గాల్చెద రట్ల కైరవా
ప్తుం గమలాప్తుఁ జుక్కలను ♦ బోలఁగఁ జూచినవారికన్నులం
దింగలమిడ్డవారదె న♦రేశ్వర కర్మఫలంబు దప్పునే.

మ. జననిం దండ్రి సహోదరుం జెలియలిన్ ♦ జ్ఞాతిన్ గురున్ వృద్ధు వి
ప్రుని గోవున్ శిఖి నల్కఁదన్నినయతి ♦ క్రూరాత్ముపాదంబులన్
ఘనతీవ్రానలతప్తశృంఖలనొగిన్ ♦ గాఢంబుగాఁ గట్టి ప
ట్టినవాఁడుం దొడబంటినిప్పుకలలో ♦ డిందున్ మహీవల్లభా. 511

సీ. ఛాగమాంసము పాయ♦సము పులగంబును, నాదిగా దేవయో♦గ్యాన్నచయము
దగినసంస్కృతిచేయ ♦ కొగి భుజించినవాని, నవనిపైఁ బడవై చి ♦ యంగకంబు
నదె మునిపండ్లఁజీఁ♦కెద రంతకునిభటుల్, దేవతాగమగురు♦ద్విజుల నింద
సేయ వినినవారి ♦ చెవుల నూములు గాల్చి, యొండొండఁ గూర్కెను♦ చున్నవారు

గీ. క్రోధలోభాత్ములై నచ్చు♦కొట్టుమును సు,తాలయంబును బ్రపయును ♦ గూలఁద్రోచి
యతని తత్త్వోత్సవము లోభ♦మైనసకల, సుకృతవిక్రయ మొనరించెద♦రూనుమధిప

క. మున్నొకని కిచ్చి యొకనికిఁ, గన్నియ మఱి యిచ్చినట్టి ♦ కష్టుఁడు శస్త్ర
చ్ఛిన్నాంగుండై తేలుచు, నున్నాఁడదె క్షారనది న♦నూనార్తిమెయిన్.

సీ. తెగి మాతృపితృగురు♦ద్విజులకు నెదురుగా, నాచరించినతుచ్ఛ♦నట్లు కాక
నుఱు నాటఁ బొడుచు నా♦ముక్కులఁ దేవులు, గఱువున నాలిని ♦ గన్నప్రియల
విడిచి తా నొక్కఁడు ♦ కడుపుఁ బ్రోచికొనిన, ఖలుని పండ్లన్నియు♦ నులిచి యొడలు
దఱిగి కండలు నోరఁ ♦ దుఱుతిగద రదె భీతి, శరణంబుఁ జొచ్చిన♦ వరుని లంద

గీ. మగ్నితోఁ గొని యొప్పించి♦నట్టి యధము, నధికదారుణతరఘటీ♦యంత్రపీడ
నలచుచున్నవా రింతయు ♦ యమునిభటులు, చూచితే పాపఫలముల♦సొంపు లధిప

క. ఇల్లడగొని యూఁచికొనిన, బల్లిదు లదె యిటియఁగట్టఁ♦బడి కీటకముల్
పెల్లుగఁ దెల్లుఁగాములు, తల్లడపెట్టంగ నొఱలె♦దరు వోరెండన్.

తరల. తనువు లెంతయు వ్రస్స నెత్తురు ♦ ధారలై తొరఁగంగ ని
య్యనుపముండులబూనవు ల్వాప♦ నెక్కఁద్రొవఁగఁ జీలువా
గ్మనుజనాథ పరాంగనాకుచ♦మండలీపరిరంభణం
బును దివాసురతంబుచేసిన ♦ భూరిపాపపరాయణుల్.

క. మనుజేశ్వర విను శ్రాద్ధంబునఁ దమలోఁదారు గలసి ♦ భోజన మొనరిం
చినభూసురు లొండొరుల వదన లాలలు రక్తములను ♦ ద్రావుట కంటే.

క. చెలులును నతిథియు నిజభృత్యులు చూడఁగ నురుచిరాన్న♦ మొక్కఁడు వడిని
మ్ములఁ గుడిచిననరుఁ డిదె నిప్పులు మ్రింగెడు వృకనికాయ♦ములు వీవు దినన్.

చ. అసఘ కృతఘ్నుఁడైనమను♦జాధముఁ డోలినతప్తకుంభవే
దనలఁ గరంభవాలుకల♦ తాపములన్ బహుయంత్రపీడనం
బున నసిపత్త్రఖండనస♦ముద్ఘయాతనఁ, గాలమాత్రకృం
తనకృతతీవ్రదుఃఖమునఁ ♦ దక్కఁడు నిష్కృతి వీని కెన్నఁడో.

చ. వినుము పసిండి ముచ్చిలుట ♦ విప్రునిఁ జంపుట కల్లు ద్రావు టే
పున గురుపత్నిఁ గెందుట ప్ర♦ఘాతతరాఘము లెందు వీనిఁ జే
సిననరుఁడుండుఁ జుట్టుఁ బెను♦చిచ్చిడి పెక్కుసహస్రవర్షముల్
ఘనముగఁ గాల్పఁ బుట్టుభువిఁ ♦ గ్రమ్మఱఁ గుష్ఠమహాక్షయాంగుఁడై. 519

గీ. చచ్చి మఱియును నరకాగ్ని ♦ వెచ్చు మగుడఁ, బుట్టు కుయకుష్ఠబాధలఁ ♦ బొందు మాన
వేంద్ర కల్పంబు తుదిదాఁక ♦ నిట్లు తిరుగుచుండుఁ బాతకి యైనయా♦తండు వినుము.

మార్కండేయపురాణము, ఆ 2 ప 92, 108

సీ. అన్నవిక్రయులు దే♦వాధికారులు సురా,పానవర్తనులు గో♦బ్రాహ్మణాంగ
నాహంత లన్యకాం♦తాపరాయణులు వి,శ్వాసఘాతుకు లనా♦చారనిరతు
లనృతవాక్యులు సజ్జ♦నాపవాదులు గురు,ద్రోహులు పిశునతా♦ద్యూతరతులు
గృహదాహకులు విష్ణు♦కీర్తనద్వేషులు, శివదూషకులు కుల♦శ్రీవిగూహ
ఆ. లంటుఁగాని సతుల ♦ ననురక్తిఁ బొందిన, ఖలులు బాలవృద్ధ♦గణము లుండ
భుక్తిఁగొన్న దుష్ప్ర♦భులు నేఁగుదెంతురు, ప్రతిదినంబు నాదు ♦ భవనమునకు.
సీ. కూటసాక్షులు హీన♦కులసేవకులు వృష,లీపతు లన్యధ♦నాపహరణు
లన్వయచ్యుతులు ర♦ణావనివిముఖులు, చౌర్యవర్తనులు పా♦షండమతులు
సుకృతవిక్రయులు భూ♦సురగురుద్వేషులు, శరణాగతావన♦విరహితులును
మిత్రఘాతుకులు స్వా♦మిద్రోహు లాశ్రిత,జనవిసర్జనులు వి♦షప్రయోగు
గీ. లాదిగాఁ గల్గు పాపాత్ము♦లనుదినంబు, మనుజలోకంబునందుండి ♦ మత్పురమున
కన్నిత్రోవల నప్పుడ♦ప్పుడ్యుగముల, సంఖ్య లేకెంతు రదుగని ♦ సందడులను.
ధర్మాంగదచరిత్రము, ఆ 1 ప 163–164.

సీ. పాదంబు లిరుచేతఁ ♦ బట్టి గుంజుండు జ,ర్జరితంబుగా వీనిఁ♦జట్టుతాళ
మెడ మెట్టి గోర్గాండ్రి ♦ మెటికిపుచ్చుండు వీని, గ్రుడ్లుచెక్కులనెత్తు♦రులు స్రవింపఁ
గడికండలుగ వీని ♦ కంఠంబు ద్రెవ్వుండు, గరసానఁ బట్టిన ♦ ఖడ్గధారఁ
బలుత్రాళ్ల బంధించి ♦ తలక్రిందుగా వ్రేలఁ, గట్టుండు వీని వృ♦క్షంబుకొమ్మ
గీ. నంపమునఁ వీని కంఠంబుఁ ♦ ద్రెంపివిడుఁడు,మడమతాఁపులవీనిమ♦ర్మములనొంపుఁ
డెఱ్ఱఁగా నగ్నిఁ గాఁగిన♦యినుపయిసుకఁ, గులికిపోయుఁడువీనిము♦క్కునను జెవుల.
గీ. పరకళత్రంబుకుచకుంభపాళియందు, నఖముఁ దివిచిన పాపాత్ము♦నఖమునంతు
నెఱ్ఱఁగా నగ్నిఁగాచిన ♦ యినుపసూది, నుగ్రదృష్టిని జొన్పుఁ డ♦త్యాగ్రహమున.
కాశీఖండము, ఆ 3 ప 152, 153.

క. ఎడతెగక ముజ్జగంబుల, కడపల నయ్యామ్యదిశను ♦ గదలక నిలుచుం
గడుఘోరములుగ నరకము, లడరంగా నంతరాళ ♦ మందుల నధిపా.
క. పరపుత్త్రికళత్రంబులఁ, బరికింపక యపహసించు ♦ పాపాత్ముఁడు దు
ష్కరపాశబద్ధుఁడై యమ, పురుషులచే నధికబాధఁ ♦ బొందుచు నుండున్.
క. పరకాంత నెవ్వఁడేనిం, బురుషుం డుండఁగ మొఱఁగి ♦ పొందిన యతనిం
కదు లతనిఁ బట్టి వడిఁ ద,త్తఱమునఁ బడ వైతు రంధ♦తామిస్రమునన్. 527
సీ. తల్లిదండ్రులకును ♦ ధరణీసురులకును, నహితంబు సేసిన ♦ యట్టివాఁడు
కాలసూత్రం బను ♦ కడుఁదీవ్రనరకంబునందును గుందుండ ♦ యయుతవర్షా

నాయతశాస్త్రాదు ♦ లందుల నూర్ధ్వఁడా, మీఁదఁ గ్రిందను వహ్ని ♦ మిగుల మండ
నత్యంతతీక్ష్ణపా ♦ షాణములచేతను, బాధితుం డగుచుండుఁ ♦ బాయ కెపుడుఁ

ఆ. బరువు పెట్టుచున్నఁ ♦ బడియున్న నిల్చినఁ, గదల కున్నఁ జాల ♦ నొదిఁగియున్న
బాధఁ బొందుచుండుఁ ♦ బశురోమముల లెక్క, వరుస నవురమేయ ♦ వత్సరములు.

క. దండింపఁ దగనివారల, దండించిన విప్రవరుల ♦ తనువులు ముట్టం
దండించిన దుర్మతులం, దండింతురు కాలసూత్ర ♦ నరకములందున్. 539

ఆ. మఱియు నట్టిదుష్ట ♦ మానవుఁ గింకరుల్, విఱిచి చెఱకుఁగోల ♦ విఱిచినట్లు
బాధపెట్టుచుండఁ ♦ బడి మూర్ఛఁ జెందుచు, మొఱలుపెట్టుచుండు ♦ భూపవర్య.

క. తనకలిమి నెవ్వఁడేనిం, దనబాంధవవరులఁ గూడి ♦ తగఁ గుడువక తా
నును వాయసంబు భక్షిం, చినమాడ్కి నుదిన్నవాని ♦ శీఘ్రము మె యచటన్.

క. క్రిమిభోజన మనియెడి నరకమునం బడి క్రిములెకాఁడు ♦ గాఁ గుడుచుచుఁ దాఁ
గ్రిమి యగుచు లక్షపరిమాణముఁ గల క్రిమికుండమందు ♦ నాటుకయుండున్.

ఆ. సర్వజంతుజాల ♦ సంగమ మొందెడు, వానిఁ బట్టి కట్టి ♦ వజ్రదంష్ట్రి
కములు గలుగునట్టి ♦ ఘనతరశాల్మలీ, తరువులందుఁ జేర్చి ♦ దంతు రెపుడు.

ఆ. పార్థివేంద్ర నరుఁడు ♦ పాషండధర్మునఁ, డగుచు ధర్మమార్గ ♦ మడఁచెనేని
వాఁడు నకరమందు ♦ వైతరణీనది, నడుమ నెపుడుఁ బొరలి ♦ పడుచు నుండు.

క. శునకములఁ బెంచి యెవ్వం, డనయంబును వేఁట సలిపి ♦ యాత్మార్థముగా
వనమృగములఁ జంపునో యా, మనుజాధము నస్త్రములను ♦ మర్దింతు రొగిన్.

ఆ. ద్రవ్యలోభమునను ♦ దంభార్థమై పశు, తతులను జంపి జన్న ♦ ములను జేయు
వానిఁ బట్టి యముని ♦ వారలు గోయుచు, నుందు రెపుడు మిగుల ♦ సందడించు.

సీ. లంచంబుఁ గొనిసాక్షి ♦ వంచించి యనృతంబు, పలికెడు పాపాత్ముఁ ♦ బట్టి కట్టి
యంత నూనక యీడ్చి ♦ యమనరకమునందు, శతయోజనోన్నత ♦ శైలశిఖర
మునఁ బట్క్రిందుగా ♦ ననిచి యధోముఖంబుగఁ బడద్రొబ్బిన ♦ బొబ్బలిడుచుఁ
గల్లోలములు లేని ♦ కమలాకరము వోలెఁ, జటులమై యున్న పా ♦ షాణమందు

గీ. వడినయంతన దేహంబు ♦ పగిలి పెక్కు, తునకలై పాసియదిగూడి ♦ కొనుచు నుండ
నుండి యాతలతను బొందు ♦ చుండుఁ గాని, చావు లేకుండు నా దుష్ట ♦ జంతు వనఘ.

ఆ. సోమయాజిభార్యఁ ♦ గామించి పొందిన, వానిఁ గపటమద్య ♦ పానసోమ
పాన మనుదినంబుఁ ♦ బానంబు సేయు విట్క్షత్రియులను బట్టి ♦ సంభ్రమమున.

ఆ. బొమ్మఁ ద్రొక్కి మోము ♦ ఱొమ్మకట్టుగ మోఁది, యనలముఖమునందు ♦ నగ్ని సగ్గ
మునను గాఁచి వక్త్రమున నిండఁగా నుక్కు, సీసపోతు లేచ ♦ నిష్ఠురముగ.

తే. ఎనయ దొడ్డిలోన ♦ నిండ్లలో నైనను, బశుపతంగహరిణ♦పంక్తి నెల్లఁ
బట్టి హింస సేయు ♦ పాపాత్ము లవిషవహ్ని, ధూమశిఖల ద్రొబ్బ♦దురు నృపాల.
క. తనయింటికివచ్చినమనుజుని నతిథిం గ్రోధదృష్టిఁ ♦ జూచినవానిం
గనుఁగవల వజ్రదంష్ట్రిలఁ, దనరినయాకంకగృధ్ర♦తతి భక్షించున్. 541
మ. ధనవంతుం డగుమానవుండు గడఁకన్ ♦ ధర్మోపకారంబులన్
ఘనతం జేయక యుండెనేని యమలో♦కంబందు సూచీముఖం
బనునాదుర్గతిఁ బట్టి త్రోచి యిది గా♦నై యుష్ణభూతం బటుం
చును పాశంబులఁ బట్టి కట్టి వడితో ♦ నొప్పింతు రత్యుగ్రులై.
ఆ. నరవరేణ్య యిట్టి ♦ నరకముల్ యమలోక,మందుఁ గలవు మఱి స♦హస్రసంఖ్య
లందు శమనగూత ♦ లనిశంబు బాధింతు, రవని ధర్మదూరు♦లైననరుల.
భాగవతము, స్కం. 5 పద్య 188—160.

సీ. బలుఅంపములదేహ♦ములు ద్రెవ్వఁగోసి యా,మరకర్దములఁ ♦ బదియఁద్రోచి
పటుకుఠారములచేఁ ♦ బరమొండెములుచేసి, తలగాన రానేలఁ ♦ ద్రవ్వఁ బాఁతి
వాఁడికొఱ్ఱుల నాటు♦వైచి మేడెములోనఁ బులులమ్ముంటఁగట్టి ♦ పారలఁద్రోచి
క్రొవ్వాఁడి యినుపము♦క్కులకాకములచేతఁ, బొడిపించియుచ్చులు♦మెడలఁబెట్టి
గీ. వ్రేలఁగట్టి దంచనముల♦ వ్రేసి తప్త, తైలకుండంబులోఁ ద్రోచి♦దారుణాస్త్ర
శస్త్రనిహతుల నొంపించి ♦ జంతుతతుల, బాధసేయుదు గాలుని♦భటచయంబు.
విష్ణుపురాణము, ఆ 8 ప 869.

సీ. ఉక్కుకోఱలకుక్క♦లొక్కింతమర్మముల్, పట్టితెయ్యఁగ నెంచిల్ ♦ పెట్టువారి
గొప్పనిప్పులతేటఁ♦గాల్చి కోసీయక, పాదిని యమ్ముల నేయఁ♦బొరలువారి
నెత్తురుచీమునిం♦డినకూపముల వ్రాలి, పురుగు లంగముఁ దొల్వఁ ♦ బొగులువారి
గత్తులఁగోసిన ♦ కాయముల్ క్షారవా,హినులముంపఁగబెట్టు ♦ వనవువారి
గీ. బిట్టుగాలినపెనములఁ ♦ బెట్టి వేఁప, మిట్టిపడి యట్టె మూర్ఛిల్లు♦నట్టివారిఁ
దప్తతైలకటాహపా♦తమున శోక, తప్తులగువారిఁ జూచె న♦ద్దశముఖుండు.
సీ. పశుపాతులుఁ గూటు♦సాక్షులు నన్నతో♦క్తిపరులు రౌరవబాధ ♦ పడెడువిధము
కులహంతలును భ్రూణ♦గోఘ్నులుచ్ఛ్వాసని,రోధకంబునఁ బడి♦రోఁజువిధము
బ్రహ్మహంతయు సురా♦పాని స్వర్ణస్తేయి, సూకరంబునఁ బడి♦స్రుక్కువిధము
స్వగురుతల్పఁగుఁడును ♦ స్వసృగామిన్నృపహంత, తప్తకుంభికఁ బడి♦తలఁకువిధము
గీ. కూఁతునుం గోడలిని బట్టు♦కొన్న చెడుగు, లుసమహాజ్వాలవాల్లిలిబి♦ట్టొఱలువిధము
దగనిమగువలఁ గవయుపా♦తకులు లవన,యాతనలఁ గూలువిధమతఁ♦డచటఁ జూచె

సీ. శ్రుతికి వేదంబు సె♦ప్పెడిమాలవేదనిందకుఁడు విమోహపా♦తంబుఁ గనుటి
నతిథుల వృద్ధుల ♦ నరయ కన్నముఁ దిన్న, పాపకర్ముఁడు కృమి♦భక్షి యగుటఁ
గ్రతువు సేయఁగనాస♦కతన నసద్గ్రాహి, యగునాఁ డధోముఖి♦యై యొలుట
బ్రాహ్మణుండయ్యు జే♦కము లాడుదుర్జాతి, యంధకూపంబున♦నపడుఁ డగుటఁ
గీ. బర్వగామియు గృహదాహి ♦ బంధురోధి, వైతరణిఁ గూలి కాలుట ♦ వనమునటిక
వైభినదురాత్ముఁడసిపత్త్రి♦వనిఁదొరఁగుటఁ, జూచిదశకంధరుఁడుదల♦లూఁచి మఱచెను.

ఉత్తరరామాయణము, ఆ 3 ప 421, 22, 23.

ఉ. ఒక్కెడ బెబ్బులుల్ గవియ ♦ నొక్కెడ సింగములున్ జరింపఁగా
నొక్కెడ నేనుఁగుల్ దఱుమ ♦ నొక్కెడ ఘీకరసూకరాళిపైఁ
ద్రొక్కఁ గురాఁగ నంతఁ దమ♦దోసము తమ్ము నెముంచెనంచు నే
దిక్కునులేక యేడ్చెదరు ♦ దీనత నచ్చటఁ బాపవర్తనుల్
మ. ఒకచో నిప్పులకుప్ప లొక్కతటి ముం♦డ్లొక్కొక్కచో ఘూమ మొ
క్కొకచక్కిన్నిబిడాంధకారపటలం ♦ బొక్కొక్కచో శైవలం
బొకవంకన్ వడగండ్లవానలొకచో ♦ నుష్ణాంబు లొక్కొక్కచో
నొకచో ఘోరసమీరముల్ దఱచుగా ♦ నుండున్ దకేయస్థలిన్.
సీ. సారమేయోలూక ♦ జంబుకశబ్దంబు, లొక్కొక్కచోటుల ♦ నుప్పతిల్లి
గంటకాంగారక ♦ కరకాదివర్షంబు, లొక్కొక్కవంకల ♦ నుప్పతిల్ల
సంతప్తకర్దమ♦సైకతగ్రావంబు, లొక్కొక్కత్రోవల ♦ నుప్పతిల్ల
వాతశీతాతప♦వహ్నిసమూహంబు, లొక్కొక్కదిక్కుల ♦ నుప్పతిల్ల
గీ. నొక్కచక్కినిఁ జీకటు ♦ లొక్కత్రోవఁ, జటులవృశ్చికపన్నగ ♦ సముదయంబు
లొక్కతటి నాచు పెంచులు ♦ నుప్పతిల్లఁ, బాపవర్తను లరిగెడి ♦ పద్ధతులను.
ఉ. కొందఱు ముక్కుగట్టుచును ♦ గొందఱఁ జేతుల సూలువోసియున్
గొందఱఁ గంఠపాశములఁ ♦ గొందఱ నుగ్రగదాకశాహతిన్
గొందఱ ముష్టిఘట్టనలఁ ♦ గొందఱశూలములందుఁ గ్రుచ్చుచున్
గొందలమందఁజేయుదురు ♦ క్రూరులు కాలునిమాత లచ్చటన్. 551

శివధర్మము, ఆ 3.

సీ. పరసతిపై దృష్టి ♦ పఱపినకన్నుల, నెఱ్ఱఁగ్రాఁగినయట్టి ♦ యినుము బోయఁ
డితరాంగనలయిండ్ల ♦ కేఁగినపదముల, నాటుఁడు కొవ్వాడి ♦ వారసములు
పొంకసి యొండులసొమ్ము ♦ ముచ్చిలుచేతులఁ, జొనుపుదు రూపలు♦ మనిపివిలిపి
యన్యకాంతల నన్ను♦లానినయురమున, నెత్తుఁడు కరఁగిన ♦ యినుపముద్దఁ

గీ. జేరి కొండెంబు నొరులకుఁ ♦ జెప్పినట్టి, జిహ్వఁ గత్తుల నింతింత ♦ చీఱి విడుఁడు
మించి యన్యాయవిత్తమా ♦ ర్జించినట్టి, కుటిలదేహంబు ఱంపానఁ ♦ గోయుదు రపుడు.
గీ. ఇతరకాంతలఁ దనతోడ ♦ నిచ్చగించి, యుపరిసురతంబు సలుపఁగ ♦ నొడ్డుకొన్న
యల్లజోటులఁ గ్రాఁగిన ♦ యట్టిలోహ, పాత్రి నెత్తుఁడుః కడుఁ గ్రాఁగి ♦ భస్మముగను
ఉ. పట్టుఁడు కారులం దవుడ ♦ పండులు డుల్లఁగ వ్రేసి సంపెటన్
గొట్టుఁడు కర్పటం బవియ ♦ గ్రుద్దుల ద్రొబ్బుఁడు బిల్లఁగోలలన్
గుట్టుఁడు గొంతు గోలముకు ♦ గోళ్ళను మొత్తుఁడు తప్తలోహముల్
చట్టునఁ జీటి పొట్టనిడి ♦ చర్మముఁ దీయుఁడు తిత్తిదోఁపుఁడున్. 554

శృంగారమల్హణచరిత్ర, ఆ 3.

పుణ్యలోకము

క. ఈలోకమునకు మీఁదై, చాలఁగ వెలుఁగొందు చుండు ♦ స్వర్లోకము సా
నాలంకారయుతము దివ్యాలోకము దేవయాన ♦ మది మునినాథా! 555
చ. అమలతపోనివాసులు మ ♦ హాధ్వరశీలురు సత్యసంధు లు
త్తములు జితేంద్రియుల్ సములు ♦ దానపరుల్ రణశూరు లందు హ
ర్షమున వసింతు రచ్చరలు ♦ సాధ్యులు దేవమునుల్ మరుద్వసు
ప్రముఖులు వేఱువేఱ తగు ♦ పట్టుల నుండుదు రంద యిమ్ములన్. 556

భారతము, ఆర. ఆ 6 పద్య 129, 130.

సీ. తల్లిదండ్రులకు ని ♦ ద్దపుభక్తిరవణిల్ల, శుశ్రూష చేసిన ♦ శుద్ధమతులు
పతులకు నిర్వ్యాజ ♦ పరమతాత్పర్యతఁ, బరిచర్య సలిపిన ♦ పద్మముఖులు
సజ్జనావళికి ని ♦ ష్కారణంబున నుపకార మొనర్చిన ♦ ధీరగుణులు
దటిదప్పకుండ సం ♦ ధ్యాజపహోమతంత్రంబులు నెఱపిన ♦ ధర్మవిధులు
గీ. బ్రహ్మరతులు తపస్వులు ♦ భవ్యతీర్థ, సేవకులు నుసద్వ్రతులు ని ♦ స్స్పృహులు మొదలు
గాఁగ నొప్పెడు తత్పుణ్య ♦ కర్మపరులు, వీరె చూడుఁడు సుఖమున్న ♦ వార లిందు.
క. నుతిచేసి యిష్టధనములు, క్షితిసురులకు నొసఁగినట్టి ♦ శిష్టులు సుండీ !
యతులహిరణ్మయహర్మ్యస్థితులగుచుఁ జరించువారు ♦ చిరశుభలీలన్ ! 558
గీ. ఉభయముఖు లగుగోవుల ♦ నొండనొండెఁ, గపిలలగు ధేనువులఁ బుణ్య ♦ కాలతిథుల
దానమొనరించినట్టి స ♦ త్యప్రతిజ్ఞు, లీమహార్హపీఠంబుల ♦ నెసఁగువారు. 559

కాశీఖండము, ఆ 2 ప 11–13.

సీ. నవరత్నమయభూష♦ణములఁ బూనినవారి, దివ్యయానము లెక్కి♦ తిరుగువారి
వికచమందారమా♦లికలు చుట్టినవారిఁ, దెలిగొడుగులనీడ♦ వెలయువారి
మృగమదశ్రీగంధ♦మిళితాంగులగువారి, వీణాదిగానముల్ ♦ వినెడువారి
నచ్చరల్ గొలువఁ గొ♦ల్వై చెల్వుగనువారి, మేలిమచ్చులమీఁద ♦ మెలఁగువారిఁ
గీ. జంద్రుసౌమ్యంబు తపనుతే♦జంబు మరుని, చెలువ మింద్రునిభోగంబు ♦ శివునివిభవ
మూని భద్రాసనస్థులై ♦ యున్నవారి, ధార్మికులఁ జూచె నొకవంక ♦ దశముఖుండు

ఉత్తరరామాయణము, ఆ 3 ప 326.

పుణ్యలోకభోగములు

సీ. ఎల్లపుష్పంబులు♦ నెక్కాలమును వద్ద, విలసిల్లుఁ గల్పక ♦ వృక్షజనిత
మనులేప మాహార ♦ మమృత మంబరములు, నిత్యామలినములు ♦ నిరుపమాన
భంగి దీప్తంబు లా♦భరణముల్ వాన ర,మించుచు నన్యోన్య ♦ మిత్రభావ
మొప్పంగ మేనుల ♦ యొప్పును మనముల, మార్దవంబును గుణ♦మాన్యతలును
గీ. గలిగి పురుషులుఁ గాంతలుఁ ♦ గామహర్ష, లీల లెసఁగఁ గ్రోధాదులు♦ లేకరుజయు
జరయు నెఱుఁగక నలిఁ జరిం♦తురు దివంబు,నందు సంతతనిర్భరా♦నంద మొంద.

భారతము, ఆ 5 పద్య 217.

పుణ్యకార్యములు

సీ. ధర్మంబుభయమున ♦ దారిద్ర్యసంబాధ,మున రోగమును బాప♦ములుఁ దొఱఁగఁ
జేతకు నైనఁ జే♦సినదేవకార్యాగ్ర, పశుహింసనమ్మను ♦ బరమతపము
శుశ్రూషయునుగల్గి ♦ శ్రుతము సంపాదించి, యప్రతిగ్రాహకుఁ♦ డైన మద్య
మాంసపరస్త్రీస♦మాగమవైముఖ్య,మున నాశ్రమస్థులఁ ♦ దనరులంబు
గీ. వారి భరియించినను హేమ♦వస్త్ర మంది,రాన్నపానంబు లొసఁగిన ♦ నాశ్రయంబు
దీనులకు నిచ్చినను హింస♦మానినను స,ముంచితస్వర్గలక్ష్మి సి♦ద్ధించు నండ్రు. 562

సీ. రచ్చకొట్టంబు నా♦రామంబుఁ గూపంబుఁ, బ్రపయుఁ గావించుట ♦ భయభరార్త
కోటిఁ గాచుట కన్య♦గోవువాహనము దా,సుని దాసి నిచ్చుట ♦ దనకుఁ గీడు
సేసినసైచుట ♦ చెలులఁజుట్టంబులఁ, బ్రోచుట పెక్కండ్ర♦పొందెఁ గార్య
మునఁ బరాక్రమమున ♦ ధనమునఁ దా నల,జడిపాటు దుష్కర్మ ♦ సరణిఁ బొరయ
తే. కునికి నాకలోక♦మునకు నిచ్చెన లగు, నెక్కలమునఁ బుట్టి♦ రేని బహుసు
తులఁ గలి ప్రశాన్వి♦తుఁడు వేయునెలలపై, బ్రదికినతఁడుఁ గండ్రు♦ త్రిదశపదము

చ. జనులకుఁ గీడు సేయక యజస్రము ధర్మరతిం జరించి స
జ్జనగురుపూజనంబులును ♦ సత్యహితోక్తులు దీనపోషణం
బును నతిథిప్రియత్వమును ♦ భూరిదయార్ద్రితయుం గలట్టివా
రనిమిషలోకగాము లని♦యాత్మ నెఱుంగుము మేనకాత్మజా. 564

భారతము, అను ఆ 2, 5, ప 63, 64, 219.

సీ. క్షమఁ గ్రోధ మకృతసం♦కల్పతఁ గామంబు, చిరనిద్ర సత్త్వసం♦సేవనమున
గాఢధైర్యమున రా♦గద్వేషములు భయ,మప్రమాదమున మో♦హంబు శ్రమము
వినివర్తనాభ్యాస♦మున రోగములు నుపద్రవములు హితము మి♦తంబుఁ గాల
యోజితంబును నగు♦భోజనంబున జీవ, సందర్శనమున ని♦శ్వాస మఖిల
గీ. విషయములు నంతవిరసతా♦వేక్షణమున, నిత్యసంతోషమున లోభ♦నిరతి కృపన
ధర్మ ముచితకృతావేక్ష♦ధర్మమునఁ బుఁ, ద్రోవ నేర్పుట ముక్తికిఁ ♦ ద్రోవ యాదిప.

శాంతి. ఆ 5 పద్య 370.

సీ. కావున ముక్తికిఁ ♦ గారణం బగుదాని, నేర్పడఁ జెప్పెద ♦ నెఱిఁగికొనుము
దానంబు శమమును ♦ దమమును బ్రహ్మచర్యంబును వ్రతపరి♦రక్షణంబు
దయయును బరధన♦పారవర్జనమును, నియమయమేంద్రియా♦నిగ్రహములు
జననీజనకగురు♦జనపూజలును దేవ,తాతిథిపితృసేవ♦నార్చనములు
గీ. సత్యమును శౌచమును శుభ♦సంవిధాన, నిరతియును నైష్ఠ్యమును గ్రాహ్య♦నిగమసమ్మ
గలిమి పుణ్యవృత్తిం బిది ♦ గలుగు నరుఁడు, మొనయు నీనినూఁతఁ గఁగొని♦ మోక్షమునకు

ఆశ్వ. ఆ 1 పద్య 192.

మ. గురుదేవర్షిపితృప్రపూజనము స♦ద్గోష్ఠిప్రియత్వంబు సం
స్థిరసత్యోక్తి సమస్తభూతదయ మై♦త్రీసాధుసాంగత్యముల్
పరలోకాభ్యుదయక్రియారతి శ్రుతి♦ప్రామాణ్యసందర్శనం
బరయన్ స్వర్గముఁ బాసి పుట్టినమను♦ష్యశ్రేణిసంజ్ఞల్ నృపా. 567

మార్కండేయపురాణము, ఆ 2 ప 121.

సీ. తనశక్తికొలఁది స♦త్కర్మముల్ ఫలవాంఛ, మానికృష్ణార్పణ♦మతి సలుపుట
ప్రతిషిద్ధకర్మంబు ♦ పరిహరించుట విష్ణుభక్తిపైఁ గ్రమమునఁ ♦ బాదుకొనుట
తద్భక్తిఁ లపుణ్య♦తముల సంసర్గంబు, దుర్జను లున్నట్టి ♦ త్రోవఁ జనమి
విష్ణుసన్నిధ కళా♦విఖ్యాతవివిధ దివ్యక్షేత్రతీర్థయా♦త్రాచరణము.
గీ. బ్రహ్మచర్యంబుఁ దపము వై♦రాగ్యగుణము, వలయు వైకుంఠమునుగోరు♦వారికెల్ల
నీనిలోపలఁ గొన్ని గా♦వింపఁ గనిన, నృపుఁ జనవు చేసెఁ గ్రమమున♦విష్ణుపదము.

కళాపూర్ణోదయము, ఆ 2 పద్య 107.

సీ. యజ్ఞానినిత్యక♦ర్మాచారవిధియును, దానంబు సత్యంబు ♦ దమము శమము
దేవతాభజనంబు ♦ తీర్థజలస్నాన, మాత్మశుద్ధియు నింద్రి♦యముల గెలుచు
టనృతంబు విడుచుట ♦ హర్షంబు నొందుట, చేరి సజ్జననిందఁ ♦ జేయకుంట
గోవిప్రభక్తిసం♦భావితుండగుచుంట, సర్వసమత్వంబు ♦ జరుపుచుంట
గీ. తఱచుగను వేదశాస్త్రాదవను♦శాస్త్రకథలు వినుట, క్రోధభయములణంగంగఁ గుదియఁదిగుచు
టప్రయాససంప్రాప్తవ్య♦మందుకొనుట, కణఁకతో విను సుజ్ఞాన ♦ కారణములు 508
మత్స్యపురాణము, ఆ 1 ప 152.

సీ. అత్యాహితాక్రాంతుఁ ♦ డభయంబు వేఁడినఁ, గరుణార్ద్రచిత్తుండై ♦ కాచినదియు
నత్యంతదూరప్ర♦యాణఖిన్నుండైన, పథికునాయాసంబు ♦ వాపినదియు
మునుపు జీర్ణత్వము♦జెందిన దేవభూదేవ, నిలయము ల్మగుడంగ ♦ నిలిపినదియు
బలిమిచేఁ గలిమికై ♦ బంధభవత్కాంది, శీఘనను విముక్తి ♦ జేసినదియుఁ
గీ. దస్యురాదులచేత వి♦ధ్వస్తమైన, దీనునిధనంబు మగుడ సా♦ధించి తెచ్చి
యిచ్చినదియును మొదలుగా ♦ నెన్నఁదగిన, సుకృతములు విశ్రుతంబులు ♦ సుందరాంగి 509
క. సత్యంబగు నప్రియము న, సత్యంబగు ప్రియముఁ బలుకఁ ♦ జనదని విబుధుల్
సత్యంబు ప్రియముఁ బలుకుట, యత్యంతవిశేషధర్మ ♦ మందురు తన్వీ. 510
ఆ. సాధురక్షణంబు ♦ సమదర్శనంబును, సర్వభూతజాత♦సదయవృత్తి
వితరణంబు ననఁగ ♦ వివిధపుణ్యంబుల, నుత్తమోత్తమంబు ♦ లుత్పలాక్షి. 511
సీమంతినీకళ్యాణము, ఆ 2.
క. కృతయుగమున జ్ఞానము సం, తతతపములు త్రేతయందు ♦ ద్వాపరవేళన్
గ్రతువులు గలిని బురాణ, శ్రుతిపఠనము లిహపరైక♦సుఖము లొసంగున్. 512
శివధర్మము, ఆ 3.

పాపకార్యములు

గీ. కల్లు ద్రావుట గురుపత్ని ♦ గవయుటయును, విప్రుఁ జంపుట బ్రహ్మస్వ♦ [illegible]
ముచ్చిలుటయును నివి గల♦క్రూరజనులఁ, బ్రీతిఁ బొందుటయును మహా♦పాతకములు
సీ. ఆదిత్యునుదయాస్త♦మయకాలముల నిద్రఁ, బొందుటయును బాత్ర♦భూతుఁ డేఁగి
కసుగుచెంచినఁ బూజ ♦ యాచరింపమియును, బరదారగమనంబు ♦ గురుల కొసఁగు
సేఁతయు గ్రామంబు ♦ సెఱచుటయును వేదవిక్రయంబును రస♦విక్రయంబు
భృత్యుఁ గ్రోధమియు న♦సత్యోపచారంబు, గహనదాహమునన్యా♦ ధర్మకృతి సేఁత

గీ. దనదుకర్మంబు విడుచుట ♦ యును వృథాపశుప్రహరణంబు మేదినీ ♦ సురులకలిమిఁ
గొనుటయును శరణార్థిఁ జే ♦ కొనమి విప్రవధయుఁ బాపంబులందురు ♦ బుధజనములు.
భారతము, శాంతి. ఆ 1 పద్య 168, 293.

చ. పరుసనిపల్కులం బరులఁ ♦ బల్కుట మర్మమునాటనాడుటల్
నరులకు నెగ్గుసేత కృప ♦ ణత్వ మశౌచము దేవదూషణం
బొరులధనంబుగొంట కృప ♦ నొందమి యల్క కృతఘ్నభావమి
నిరయముఁ బాసిపోయి ధర ♦ ణిం బ్రభవించినవారిచిహ్నముల్. 575
మార్కండేయపురాణము, ఆ 2 ప 120.

ఆ. అన్యదేవసేవ ♦ యన్యకాంతాసక్తి, పరధనాపహృతియుఁ ♦ బ్రాణిహింస
నలి నభక్ష్యభక్ష ♦ ణమున గమ్యాగమనములు నరుల కివియు ♦ నరకగతులు. 576
సీ. అవియు నెల్లెంటేని ♦ యఖిలేశు హరిఁబూజ, సేయక యొరుఁబూజ ♦ సేయుటయును
దనభార్యయుండంగ ♦ మనమున నొరుకాంతఁ, గోరుటయును లోభ ♦ గుణము గదిరి
లలిఁ బ్రతిగ్రహములు ♦ పలుమారుఁ గొనుటయు, నవనిలోఁ బరధనా ♦ హరణమయ్యెఁ
క్రతుకర్మములఁ గాక ♦ కణఁగి యేజీవికి, నెగ్గుసేయుట ప్రాణ ♦ హింస యయ్యె
ఆ. నుల్లి దెలికపిండి ♦ ముల్లంగియును నేతి, బీఱ మునగకాయ ♦ బిల్వఫలము
వఱలుతుంబి తెల్ల ♦ వంకాయ మధుమాంసములు నభక్ష్యకములు ♦ ముదిత వినుము.
పద్మపురాణము, ఆ 11 ప 34-35.

సీ. బహివద్ద్విజునక ♦ ల్పపుఁబాచితంబిడి, పసిఁడికై తావాని ♦ బంతిఁ గుడిచి
కలసి వణిక్పురో ♦ ధలతోడఁ బుణ్యాహ, ముల బియ్యములకునై ♦ మొత్తులాడి
శశిరవిగ్రహజప ♦ స్నానాదికములెల్ల, దొరలవాకిండ్లకే ♦ దొద్దయిచ్చి
పచ్చిట్టితోల్బబ్బె ♦ చుచ్చాలమెట్లంది, కొనఁ దాన యూరెల్లఁ ♦ గుత్తపట్టి
గీ. దర్భపోటులఁ దినిలేవి ♦ తలులమైత్రి, నంటి పితృశేషము భుజించి ♦ యదియు నెడల
నక్కవాడలనరకూళ్లు ♦ మెక్కి మీఁద, వీని శేఖరమొకతులా ♦ త్రివ్యజ్యముఁగొని. 578
ఆముక్తమాల్యద, ఆ 7 ప 5.

గీ. విహితధర్మంబుసేయక ♦ విడుచుటయును, మానక విహితధర్మంబుఁ ♦ బూనుటయును
ననఁగ రెండు నధర్మంబు ♦ లరసిచూడ, నవియె పాతకకర్మంబు ♦ లరసిచూడ. 579
గీ. బ్రాహ్మణులహింసయును సురా ♦ పానరతియు, స్వర్ణచౌర్యంబు గురుదార ♦ సంగమంబు
తత్సమాగమమును బ్రశ ♦ స్తంబులైన, యైదునుమహోగ్రదురితంబు ♦ లనఁగబరఁగు.
ఉ. ద్యూతము కైతవంబు పర ♦ దూషణముం గటుభాషణంబు ని
ష్ఠురపరాపకారమును ♦ నీర్ష్య యహంకృతియు సూచకత్వమున్

భూతదయావిహీనతయుఁ ♦ బుణ్యముఁగాదను నాస్తికత్వమున్
ఘాతకమూలముల్ వికచ♦పంకజపత్రవిశాలలోచనా.

క. పరవనితాజనితాశయుఁ, బరకాంచనవంచనంబు ♦ పరికించినచోఁ
బరమోత్తరపాతకములు, పరిపూర్ణశశాంకనిభవి♦భాసురవదనా.

సీ. తలిదండ్రు లధిక వా♦ర్ధకవికారముల నొ,చ్చిన ననాదరమును ♦ జేయుటయును
నాచార్యునొద్ద వి♦ద్యాభ్యాస మొనరించి, మించి యాయన ధిక్క♦రించుటయును
దను నేలినట్టిభూ,ధవుని మంత్రియు విభే,దించి వంచనముగా♦వించుటయును
ననిమిత్తముగ నుత్త♦మాచారవతియైన, సతిఁ బరిత్యాగంబు ♦ సలుపుటయును

గీ. దనవులందునఁ బక్షపా♦తంబు కలిమి, కలిమి వేళల నిడ లేని ♦ గడుసుఁదనము
కూటసాక్షిత్వమునునైన ♦ క్రూరవృత్తి, తరళలోచన యధికపా♦తకము లందు్రు.

గీ. అతిథి నాఁకటనలసి మ♦ధ్యాహ్నవేళ,యందుఁ దనయింటి కేతేర ♦ నన్న మిడక
యాదరింపక పరుషంబు ♦ లాడినట్టి, కిల్బిష మశేషపాతకా♦గ్రేసరంబు.

గీ. విప్రనిందయు గురునింద ♦ వేదనింద, యనఘసాధ్వీవినిందయు ♦ నాదిగాఁగఁ
గలవు కలవాణి మనుజలో♦కంబునందు, నెన్నఁగారాని దురితంబు♦ లెన్నియైన.

సీమంతినీకళ్యాణము, ఆ 2.

పుణ్యాత్ములు

సీ. ఇట్లు మాతలి యము♦రేంద్రుని నడిగిన, ధర్మార్థకామముల్ ♦ ధర్మచరిత
వర్తనఁ జెల్లించు♦వారు వామాత్ములు, గోరఁగాఁ దగురూప ♦ గుణసమృద్ధి
[illegible]యు వర్జిత♦ కాము లయ్యెడువారు, విద్యాధనైశ్వర్య ♦ విమదు[illegible]
[illegible] [illegible]వారు ♦ విజితేంద్రియులు నిజ,దారతృప్తులుఁ దపో♦ధనము గాఁగ

గీ. [illegible] గృహస్థసముల స♦త్యవ్రతులును, బరమశౌచులు బహుకా[illegible]♦పరలలేని
[illegible] సన్న్యాససం♦శోభితములును, దనకు నభివంద్యు లగుట[illegible]♦ [illegible]

భారతము, అను ఆ 3 పద్య 328.

సీ. [illegible] మియులేని ♦ జాతిసురార్భకుఁ, జేపట్టియుపనీతుఁ ♦ జేసినతఁడు
ధనహీనుఁడైన యు♦త్తమవంశసంభవుఁ, జిరకృపామతిఁ బెండ్లిఁ♦జేసినతఁడు
[illegible] ♦ విప్రవర్యునకు సత్,క్షేత్రంబు దానంబు ♦ జేసినతఁడు
[illegible]లకు నేఁగు ♦ దీనమానవులకు, నేమైన సంబళం ♦ బిచ్చినతఁడు

గీ. [illegible] ప్రాణిఁ బ్ర♦సన్నబుద్ధి, [illegible] సంరక్ష ♦ సలిపినతఁడు
[illegible]వ్రతములు ♦ సలిపినతఁడు, వనజహితపుత్త్రు నిపురం♦బునకు రాఁడు

సీ. సాధ్వసంబున రిపుల్ ♦ శరణంబు వేఁడిన, నభయదానం బిచ్చు ♦ నట్టివారు
ఘర్మకాలమున గో♦గణమున కుదకంబు, చేఁగిపోయించిన ♦ శిష్టజనులు
దేవసద్మములు భూ♦దేవసద్మంబులు, జీర్ణత్వ ముడిపిన ♦ సిద్ధమతులు
తల్లిదండ్రుల నిరం♦తరము జరావేళ, నరసిపోషించిన ♦ యార్యహితులు
గీ. నృపతికడనుండి యార్తర♦నిగ్రహంబు, శాంతము నొందఁజేసిన♦సదయహృదయు
లంబురుహమిత్రపుత్రుని ♦ యామ్యదిక్కు, స్వప్నమున నైనఁ గనుఁగొంట♦సందియంబు.
క. గొడుగులును బాదరక్షలు, జడపాత్రలు వేసవులను ♦ సద్ద్విజతతికిన్
గడుభక్తి దాన మొసఁగినఁ, బుడమిజనుల్ రారు నీదు♦పురమున కనఘా.
క. అనలముఖంబునఁ బతితోఁ, జనినవధూమణులు సర్వ ♦ సంగత్యాగం
బొనరించిన సంయములును, గన రెన్నఁడు నీపురంబుఁ ♦ గంజాప్తసుతా. 589
సీ. ప్రజ త్రేఁగుత్రోవఁ జ♦ప్పరము శీతలముగాఁ, గట్టించి యుదకంబు♦వెట్టినతఁడు
పులికిలోఁబడి చలిం♦పుచునున్నచోట బెబ్బులిఁ దోలి ధేనువుఁ ♦ బ్రోచునతఁడు
దుర్భిక్షవేళలం♦దునఁ బట్టెఁ డన్నంబు, గృపఁ బెట్టి యతిథి ర♦క్షించునతఁడు
కుంఠితంబైనచో ♦ గురుబుద్ధి మైకొని, ధృతివిచారంబు హ♦త్తించినతఁడు
గీ. నగ్నిభయమైనతఱి నాల♦యంబు సొచ్చి, ద్రవ్యములతోడఁ బ్రాణుల♦దహనమునకుఁ
జిక్కకుండఁగఁ దెచ్చిన ♦ చిరయశుండు, చూడఁ డెన్నండు నీమోము♦సూర్యపుత్ర
సీ. పసులకై కుయిపోయి ♦ పరులశస్త్రములచే, ననిలోన సమసిన ♦ యట్టివాఁడు
పరుసదోఁచఁగ నడ్డ ♦ పడి దురాత్ముల బిట్టు, దెఱలించి వారిచేఁ ♦ దెగినవాఁడు
ద్విజులబాధింపఁగ ♦ వెఱవకుండనివారి, బందికారులచేతఁ ♦ బడినవాఁడు
చెఱఁబట్టుకొనిపోవ ♦ నుఱికి భూప్రజఁ గాచి, రిపులచేఁ గడసిన ♦ విపులయశుఁడు
గీ. దళము విఱిగినచోటను ♦ ధవుని పిలుఁద, నిలిచి శత్రుల కెదురేఁగి♦నృపతి మెచ్చఁ
బోరి రణవీథిఁ దునిసిన ♦ పుణ్యయుతుఁడు, దినకరాత్మజ నీపురం♦బునకు రాఁడు
శా. ఆచంద్రార్కముగా మహాకృతులు నె♦య్యంబారఁగా నంది యీ
క్ష్మాచక్రంబున నిత్యకీర్తులఁ బ్రశ♦స్తంబొందు దాతల్ కళా
ప్రాచుర్యస్థితి శంకరాచ్యుతకథా♦భంగుల్ ప్రబంధంబులన్
వాచాప్రౌఢి నొనర్చు సత్కవులు ని♦న్వర్జింతు రెక్కాలమున్. 592
సీ. కలకాలమును బరాం♦గనలఁ జెల్లెండ్రఁగా, నాత్మలో భావించు♦నార్యహితులు
పరులయర్థములు స్వ♦ప్నంబులోనైనను, నంటఁగా నొల్లని ♦ యమలమతులు
మఱచి తప్పియును ధ♦ర్మంబునందు దొలంగి, యనృతంబు లాడని♦ఘనవివేకు
లఖిలజీవులయందు ♦ ననుదినంబును గృపారసభావ మెడలని ♦ యసమసుకృతు

గీ. లాశ్రితుల బంధువర్గంబు♦నతిథిజనుల, నరసి సంరక్ష యొనరించు ♦ నఘవిదూరు
లాత్మశుద్ధిఁ దనర్చు మ♦హానుభావు, లర్కనందన నీపురి ♦ కరుగుదేరు. 593

కవిరాజ. పనసలు నిమ్మలు మాదిఫలంబులు ♦ బాటలముల్ వకుళంబులు గాం
చనములు నారికెళంబులు నీడలు ♦ జంపకముల్ సురపొన్నలు జం
దనములు దాల రసాల తమాల క♦దంబ సురంగము లందముగా
వనములు వెట్టినధన్యులు నీదుని♦వాసముఁ గన్గొన రర్కసుతా. 594

సీ. నైవేద్యములు లేని ♦ దైవంబులకు నుపహారముల్ గల్పించు ♦ నతఁ డొకండు
పగవానిరాజ్యంబు♦పై దండుచన్నచోఁ, భూమిఁ గారింపని ♦ పుణ్యుఁ డొకఁడు
వ్యాధిచేఁ బలవించు♦వారి కౌషధ మిచ్చి, యారాట ముడిపిన ♦ యతఁ డొకండు
గోగణంబులలోన ♦ గోవు నొక్కటి నేర్చి, జన్నె చేసినధర్మ♦శాలి యొకఁడు
గీ. గ్రహణసంక్రాంతిముఖముఖ్య♦కాలములను, పితరులకుఁ బూజ గావించు♦నతఁ డొకండు
కన్నసొమ్మిందమనియిచ్చు ♦ ఘనుఁ డొకండు, కనఁడు నీవేలుపట్టణం♦బినతనూజ.

సీ. చెలమనీరున నదీ♦జలములం దైన స్నానంబు మాఘమునం దొ♦నర్చినతఁడు
సంతతంబును విశే♦షము పదార్థము నిజాచార్యసద్మమునకు ♦ జరిపినతఁడు
స్థితిఁ దప్పి యరుగుదెం♦చినభూవిభునిఁ దొంటి, స్థితి దృఢంబుగఁ బ్రతి♦ష్ఠించినతఁడు
కాశి గయా ప్రయా♦గల ముఖ్యయగునట్టి, మహిమ సుంకంబులు ♦ మాన్పినతఁడు
గీ. నమరనొక రేయి తగినప్ర♦యత్న మలర, నిజగృహంబున ధారుణీ♦నిర్జరునకు
శయన మర్పించినటువంటి ♦ సజ్జనుండు, చూడఁ డెన్నండు నీమోము♦సూర్యపుత్రి.

క. చెఱువులు గట్టినపుణ్యులు, దఱపక ధాన్యమ్ము లమ్మ ♦ ధన్యులు ప్రజలన్
చెఱవిడిపించిన సుకృతులు, నెఱి నర్కతనూజ రారు ♦ నీపురమునకున్. 597

మత్త. తాళవృంతములాతపత్రవి♦తానముల్ ధ్వజచామరాం
దోళికల్ రథదర్పణంబులు ♦ తూర్యతల్పచయంబు హే
గ్గాళియల్ బహువస్త్రభూషణ ♦ గంధముల్ హరికర్పణం
బోలిచేసినవారు నిన్నన ♦ నొల్లకుందురు రర్కజా. 598

రుక్మాంగదచరిత్రము, ఆ 2.

క. ధర్మంబు సేయు నేర్చిన, నిర్మలమతు లెల్ల విబుధ♦నికరము పొగడన్
ధర్మమయాంబరధరులై, శర్మస్థితిఁ జనుదు రెపుడు ♦ శమనుని పురికిన్. 599

ఉ. అన్నము పెట్టువారలకు♦ తాన్నముదించు జలంబు దప్పికిం
గన్నమహాత్ములు బ్రమయఁగఁ ♦ గాచిన యావులపాలు ద్రావుచున్

వెన్నయుఁ దేనెయున్ ఘృతము ♦ వెచ్చ మొనర్చు నరు ల్సుధారసం
బున్నతిఁ గ్రోలుచుం జనుదు ♦ రుగ్రకరాత్మజుఁ డుస్న చోటికిన్. 600

సీ. హయగజమందిర ♦ యానంబు లొసఁగెడి, నరులెల్ల మణివిమా ♦ నంబు లెక్కి
జయఫలపుష్పవృ ♦ క్షాజినభూదాన,కర్తలు ప్రమదంబు ♦ గడలుకొనఁగ
వస్త్రదాతలు హేమ ♦ వసనము ల్ధరియించి, దీపము ల్దివటీలు ♦ దేజరిల్ల
శాకప్రదులుపాయ ♦ సంబు భుజించుచు, గోత్యాగనిపుణులు ♦ కోర్కు లలర

ఆ. సర్వభూతకరుణ ♦ సల్పెడువారలు, విద్య సేర్పఁ జాలు ♦ విమలచుతులు
సకలదివిజపతులు ♦ సన్నుతు ల్సేయంగ, యమునిపురికిఁ జనుదు ♦ రవనినాథ. 601

గీ. అనుదినంబుఁ బురాణము ♦ ల్వినెడువారు, చదువువారలు పూర్ణిమా ♦ చంద్రధవళ
దివ్యయానంబు లెక్కియు ♦ దీప్యమానులగుచుఁ గైకొండ్రు వైవస్వ ♦ తాంకతలము

క. కలియుగమునను బురాణంబులు చదివిన విన్న జనులు ♦ పుత్త్రిలుపౌత్త్రిల్
వెలయఁగ నిహసౌఖ్యంబుల, బలసి తుదిం జేరువారు ♦ పరమపదంబున్. 603

క. తనకైన నొరులకొఱకైనను బుణ్యకథల్ వచించు ♦ నరుఁ డధికసుఖం
బునఁ బొందు దేవలోకము, మునిదివిజస్తుతులు దిశల ♦ మ్రోయుచు నుండన్. 604

ఉ. కొందఱు దేవత ల్వాగడఁ ♦ గొందఱు దివ్యవిమానయానులై
కొందఱు వారణోష్ట్రవృష ♦ ఘోటకబృందము నెక్కియాడుచున్
గొందఱు దివ్యవస్త్రసుమ ♦ నోమణిగంధము లొప్పఁ దాల్చియున్
బొందుదురాయమాలయ మ ♦ పూర్వసుఖంబునఁ బుణ్యవర్తనుల్. 605

ఆ. నిత్యదానపరులు ♦ నెమ్మితోఁ బాదోదకంబుఁ గొనుచు విప్ర ♦ గణము పూజ
సలుప నమరసిద్ధ ♦ సాధ్యులు నుతియింప, నాటుకొందు రెపుడు ♦ నాపురమున. 606

క. ఈరీతినిఁ బుణ్యాత్ములు, చేరుదు రంతకపురంబు ♦ సిద్ధం బెపుడున్
ధారుణి ధర్మమె చెలికాఁ, డారయ నిహపరము లొసఁగ ♦ నదియే చాలున్. 607

సీ. స్నానభోజనహోమ ♦ జపదేవపూజావ,సరముల మౌనంబు ♦ సలుపువారు
జననీజనకతీర్థ ♦ సారరతులగు, శివవిష్ణువుల భక్తి ♦ సేయువారు
వేదశాస్త్రంబులు ♦ వివిధపురాణేతిహాసంబు లర్థంబు ♦ లరయువారు
మనములఁ జెయ్యుల ♦ మాటల నొరులకుఁ, గొంచక హిత మాచ ♦ రించువారు

గీ. నఖిలజనములయెడ సము ♦ లైనవారు, పరధనాంగనలకు నాస ♦ పడనివారు
సత్యవాక్యంబువ్రతముగా ♦ జరపువారు, బ్రహ్మలోకంబుఁ గాంతురు ♦ బ్రాహ్మణేంద్ర.

శేషధర్మము, ఆ వి.

క. విజితేంద్రియులై మనుజులు, నిజముగ వర్ణాశ్రమములు ♦ నిలిపినవారల్
సుజనత్వంబున నెప్పుడు, సజలోకము నాశ్రయింతు ♦ రానందమునన్. 609

క. ఇష్టాపూర్తరతులును వి,శిష్టమతిం బంచయజ్ఞ ♦ సేవకులును ను
త్కృష్టదయాత్ములు నతివి,స్పష్టయమాలయముఁ జూడఁ ♦ జన రెన్నటికిన్. 610

సీ. విషయనివృత్తులు ♦ వేదవాదులు నగ్ని, పూజారతులు నాక ♦ మున వసింతు
రరులు దాఁకిన శూరు ♦ లై మృతులగువార, లర్కమండలభేదు ♦ లగుదు రెప్పుడు
భువననాథాంగనా ♦ భూసురార్థము గాఁగఁ, బ్రాణము విడిచిన ♦ భవ్యమతులు
బంధుల వృద్ధుల ♦ బాలురదారిద్ర్య,యుతుల రక్షించిన ♦ యుత్తములును

గీ. దివ్యలోకంబుఁ గాంతురు ♦ తివిరి గోవుఁ, బంకమున బ్రాహ్మణుని రోగ ♦ పంకమునను
మునుఁగకుండంగఁ గాచిన ♦ యనఘు లశ్వ,మేధలోకంబుఁ గాంతు ర ♦ మేయచరిత.

క. గోవుల నడుమక యొక్కొక, సేవించుచు నీరుపూరి ♦ చెచ్చెరనిడి సం
భావనచేసినపుణ్యులు, వారిరి గోలోకసన్ని ♦ వాసులు సుమ్మా. 612

ఆ. ప్రాణిసమితికెల్లఁ ♦ బ్రాణంబు లుదకంబు, లందయుండుఁ గాన ♦ నచటునచట
నుదకదాన మిడిన ♦ యుత్తములకుఁ బ్రాణ,దానఫలము లొందు ♦ ధర్మచరిత. 613

సీ. ఏపుణ్యుఁ డొనరించు ♦ కూపవాపీతటా,కంబుల నెంతజ ♦ లంబు నిల్చు
నెన్ని జీవులు ద్రావు ♦ నన్ని వేలేఁడులు, నమరలోక ప్రాప్తుఁ ♦ డగు నతండు
జలములు లేనిచోఁ ♦ జలిపంది రిడుపుణ్యు, లక్షయలోకము ♦ నందు రెపుడు
నశ్వత్థ బిల్వ వి ♦ ంబామలక కపిత్థ,వటతింత్రిణీ కామ్ర ♦ విటపితతులు

గీ. భువిఁ బ్రతిష్ఠలు చేసిన ♦ పుణ్యుఁ డెపుడు, నరకగోళంబుఁ జూడక ♦ నాక మొందు
మూలఫలపుష్పపత్రాదు ♦ లోలి నిచ్చు, తరువు లెల్లపుడును బుణ్య ♦ తమము లగుట.

క. జితరోషు లమరలోక, స్థితినుండి ధరిత్రిఁ బుట్టి ♦ శ్రీమంతులునై
పితృజనశుశ్రూషణజన, రతులై యమపురము దిక్కు ♦ రా రెన్నటికిన్. 615

ఆ. తండ్రికంటె నధిక ♦ తములుగా గురువులఁ, బూజసేయునట్టి ♦ పుణ్యమతులు
బ్రహ్మలోకమునను ♦ బ్రహ్మసన్నిధినుండ్రు, సకలవేదశాస్త్ర ♦ సమ్మతంబు. 616

పద్మపురాణము, ఆ 2 ప 65, 105.

సీ. పరదారపరధనా ♦ హరణవైముఖ్యంబు, వశవర్తిగావించు ♦ వారు దక్కఁ
బరగుణపరమాణు ♦ పర్వతకరణంబు, వ్రతముగాఁ బాటించు ♦ వారు దక్కఁ
బరుఁడైనఁ గొడుకైన ♦ మరియాద చెడ సమ,త్వమున శిక్షయొనర్చు ♦ వారు దక్కఁ
బరమసంపదలనా ♦ పద్వేళ సత్యంబు, వదలక భాషించు ♦ వారు దక్క

గీ. దూరమగుకోర్కెఁ గోరని♦వారు దక్కఁ, గ్రూరకర్మంబు లుడివోవు♦వారు దక్కఁ
బూనుపార్థపరతఁ గ్రాలు♦వారు దక్కఁ, దక్కువారెల్ల భవవహ్నిఁ♦దక్కువారు.
పాండురంగమాహాత్మ్యము, ఆ 4 ప 279.

సీ. బయలుసంరంభి లో♦పల నసంరంభియై, కార్యతంత్రంబులు ♦ గడపెనేని
సఫలప్రయత్నంబు ♦ విఫలప్రయత్నంబుఁ, దనకుఁ దుల్యంబుగాఁ ♦ దలఁచెనేని
ననివార్యమై కర్మ♦మునవచ్చు సుఖము వ, ర్జించిన యట్లుభో♦గించెనేని
సౌఖ్యంబు దుఃఖంబు ♦ సంప్రాప్తమైనచో, నుబ్బు గ్రుక్కులు లేక♦యుండెనేని
గీ. జీవపరమేశ్వరైక్యస♦చ్చిత్సుఖానుభూతి నిస్సంశయాత్ముఁడై ♦ పాలిచెనేని
నతఁడు ప్రారబ్ధమున వ్యవ♦హారియై, ముక్తిసామ్రాజ్యపట్టాభి♦షిక్తుఁ డగును. 618
కవిరాజమనోరంజనము, ఆ 1.

పాపాత్ములు

సీ. సత్రంబు పాలయుఁ ♦ జలిపందిరియు దచ్చి, కొట్టిను ద్రవ్యంబు ♦ గురుజనముల
నిందించు టాగమ♦నింద దదీయని, క్రయవిధి దద్విలే♦ఖనము గొండి
యము సంధిభేదన ♦ మన్యకర్మోపజీవన మక్షజ్ఞత ♦ నాస్తికాగ
వృత్తిమంత్రసుశాస్త్ర♦విధ్వంసనము సద్గ్రహోల నవాధను ♦ బాలవృద్ధ
గీ. దాపసిని భీతవంచనఁ ♦ దలరఁ జేయు, టతిథిపుత్త్రభృత్యులకు నా♦హారకలన
మాచరింపక కుడుచుట ♦ యార్యకోటి, నిరయహేతువులుగఁ జెప్పు ♦ నృపవరేణ్య.
సీ. విమలశస్త్రకేశముల్ ♦ విక్రయించుట శస్త్రములచేత కవ్యాజ♦నులను విప్ర
తతిని గోగణమును ♦ దఱిసిపోవుట యుపాధ్యాయు సభక్తిసం♦హైనభృత్య
విడుపుమార్గముఁ గ్రంప♦నడిచి కొయ్యలు ప్రాతి, చెఱచుట నరకంబు ♦ సేయునంద్రు
నేరమి లేకయు ♦ సెపు మిడి యర్థంబుఁ, గొను రాజుఁ బ్రజరత్న ♦ వినికి గలిగి
గీ. యాచరింపనివిభుఁడును ♦ నప్పవంబు, పలుకుబడి దప్పికొనియెడు ♦ పతియు గోవు
ముక్కుఁ గుట్టెడువాఁడుఁ ద♦న్మ్రప్పఘాతి, యగునతండు నధోగతి ♦ కరుగువాడు
క. కొలు చపహరించునన్నరుఁ, డెలుకయుఁ బందియును నైన ♦ యీదుర్జననం
బులఁ బొందు నంతఁ బాపము, వోలియక యాతనికిఁ గుక్క♦పుట్టువుఁ గల్గున్.
క. పరదారగమనదోషము, వరుసన వృకకంకగృధ్ర♦వలిముఖశతభు
క్తికతంబు లైనభవములఁ, బొరయించుం గృమియుఁగాఁగఁ ♦ బుట్టించు దుదిన్.
సీ. తనయ నొక్కని కిచ్చి ♦ మనసు మరలఁ బడి, యన్యున కిచ్చిన ♦ యట్టివాఁడు
కృమి యగు పేశకా♦ర్యము సేసి మఱి పైతృకంబు సేయక భోజ♦నంబు సేయు

నతఁడు కాకం బగు♦నన్నఁ దిట్టినఁ గ్రౌంచ, మై పుట్టు బ్రహ్మస్వ♦లాభిజాతఁ
గవసి శూద్రుఁడు నర♦కపుగుంటపు ర్వాగు, నంతకుకింకరు♦లంటఁ బట్టి
గీ. కట్టి కొనిపోయి కోసియుఁ♦ గాల్చియును గృతఘ్ను నుగ్రకంటకసము♦దయము మీఁద
గ్రందనదిమి యుమతియు దుః♦ఖములఁ బెట్టు, తెఱఁగులెన్ని యన్నింటను♦ బఱుతు రధిప.
క. ధనవాంఛ నిరాయుధుఁ జం,పిన గాడిద మొదలు గాఁగఁ ♦ బెక్కులు తిర్య
గ్జననంబులఁ బొందును శ,స్త్రనిహతిఁ దోడ్తోడ మరణ♦దశ వాటిల్లున్. 624
ఆ. ఆఁడుదానిఁ జంపి ♦ నతఁ డేకవింశతి, దూష్యనరకవాస♦దుఃఖ మొందు
నన్న దధిపరౌఘ్య♦తాపూపహరణముల్, మక్షికాదికీట ♦ మయత సేస్ఫ. 625
ఆ. ఫలము నినుము పెండిఁ ♦ బసిఁడి ముచ్చిలి కొన్నఁ, గ్రోఁతి వాయసంబు♦ గ్రువ్వ నీచ
క్రిమియు నగు సదంబ♦రము హరించిన శశ,జనన మొందు నరుఁడు ♦ మనుజనాథ.
గీ. నమ్మి యిల్లడ వెట్టిన ♦ సొమ్ము గొనిన, మీను లోనగు నీచపు♦యోనులందుఁ
బుట్టు గంధవస్తువులు గొ♦న్నట్టివాఁడు, వినుము మఱు పుట్టువునఁ జూంచు♦తనము నొందు.
గీ. వనిత లీ పాపములు సేసి ♦ వాని వాని, పత్నులై జనియింతురు ♦ పాపభీతిఁ
దెరువు దప్పక నడచిన ♦ నరులు సౌఖ్య, మందుదురు రెండులోకంబు♦లందు నధిప.
చ. పరుసనిపల్కు బొంకు లగు♦పల్కులు నన్యధనాభిలాషముం
బరవనితావిలోలతయు ♦ బాంధవసజ్జనవిప్రియంబు దు
శ్చరితులతోడి మైత్రియును ♦ సంతతధర్మరతాభ్యసూయయుం
గరినిభయాన ఘోరనర♦కంబున కేఁగెడివారి చిహ్నముల్. 629

భారతము, అను. ఆ 2, 4, 5, ప 61, 62, 261–268, 220.

సీ. పరనిందకుండును ♦ బరుష వాక్యుండును, యమలోకదుఃఖార్తు♦లగుదు రెపుడు
వారు చేసినతపో♦వ్రతతీర్థదానంబు, లన్నియు విఫలంబు♦లై నశించు
ధరఁ గృతఘ్నుఁడు సేయు♦ దానధర్మంబులు, నష్టంబులై వాఁడు♦నరకమునకుఁ
బోవుఁ దీర్ఘములాఁడు ♦ పుణ్యుండు నశేనవ్రజనుఁడును నింద్రియ♦సమితి నోర్చు
గీ. నతఁడు చూడంగ నొల్లఁ డ♦య్యమునిపురము, తీర్థసేవఁ గావించి వ♦ర్తించు నతఁడు
కడఁగి లోభంబునను బ్రతి♦గ్రహముఁ గొనిన, యతని తీర్థంబు నిష్ఫల♦మనిరి మునులు

మార్కండేయపురాణము.

సీ. విప్రాలయములందు ♦ విడిసుట్టు గానుండు, వానిచుంటలలోన ♦ వైవలేదు
విప్రు నిందించంగ ♦ వినువాని చెవులందు, కఱకునారసములు ♦ బఱపలేదు
విప్రుపై నలిగి యు♦ద్వృత్తిఁ దిట్టినవాని, జిహ్వ మంగలకత్తిఁ ♦ జీఱలేదు
విప్రసొమ్ము భుజించు ♦ వృజినాత్ము నుదరంబు, కఱకుటంపంబులఁ♦ దఱుల లేదు

గీ. విప్రతతిమీఁద నధికారవృత్తిఁ దిరుగు, నధము నసిపత్త్రవనధార♦యంత్రతల్ప
వాలు కాలుంభశిఖిరౌర♦వములఁ ద్రోచి, భీకరంబైన బాధలఁ♦బెట్టలేదు. 631

క. దేవాధికారులను భా, ర్యావర్జితులను సురాల♦యంబున సురతం
బావర్తించినహీనుల, పావకగుండములలేదు ♦ పడఁద్రోయంగన్. 632

చ. అనృతము లాడినట్టియధ♦మాధమునాలుకఁ గోసివేయఁ, లే
దని శరణన్నఁ గావని దు♦రాత్ముల నిప్పులయేటిలోపలన్
మునుఁగఁగఁ ద్రోయలేదు ఋణ♦ముంగొని పెట్టకపాయఁద్రోచుదు
ర్జనుఁ బురివెంట్లుచుట్టి పరు♦షంబునఁ గాల్పఁగలేదు వీథులన్. 633

క. రెట్టికిమిగులఁగ ఋణ మొ, సఁగ దగని మిట్టలమూనఁ గొన్నపాప♦హృదయుని క్రేలం
గట్టివడినినుపగుదియలఁ, బెట్టుఁబవఁగ మోఁదలేదు ♦ పేర్చినకినుకన్. 634

క. కొండీనిమేను గ్రాఁగుచు, నుండినతైలంబులోన ♦ నుడికింపఁగలే
దెండఁబడఁ దిగిచికండలు, ఖండింపఁగలేదు దేవ♦కనకాపహరున్. 635

క. గోవిప్రస్త్రీహత్యలు, గావించినఖలులబ్రహ్మ♦కల్పంబులు నా
నావిధనరకశతంబుల,లోవడిద్రోయంగలే ద♦లుక నిగుడంగన్. 636

క. వెందసుచుఁ బిల్చిమానవు,లం దునిమినపాపకర్ము♦లను బరదారా
నిందితులఁ దప్తవాలుక,లం బీడ్పఁగలేదు కన్ను♦లను జల మొలుకన్. 637

సీ. పరిధాన మంది భూ♦పతికార్యతతిఁ బోని, పేరునజ్జునిఁ బొట్టఁ♦జింపలేదు
పతిసొమ్ముఁదిని యన్య♦పతికి లోఁజేయిచ్చు, కలుషచిత్తునివన్నెఁ♦గడుఁగలేదు
బహుమానపాత్రుఁడై ♦ పతిభూమి నుహితభూ,పతికిచ్చుద్రోహిఁ గూ♦ల్పంగలేదు
పతినిల్చినట్టిచో ♦ బల్మినుండఁగనొంటి, వచ్చినఖలుఁ ద్రుంచి♦వైవలేదు
గీ. పతికి మాటాడి పతిమాట ♦ భక్తితోడఁ, జేయనొల్లని తులువని♦ర్జింపలేదు
ప్రజలతోఁ గూడి పతిసొమ్ము ♦ పరఁగఁబంచి, కుడుచునధములతలదెగఁ♦గొట్టలేదు.

క. భూవరుదుర్గమునకునై, చావక పగతురకు నిచ్చి ♦ సన్మానముతో
జీవించునధమునురమున, గ్రావం బెత్తంగలేదు ♦ కల్పాంతంబుల్. 639

క. పతికవసరమగుచోటను, పతిముందఱ నిలువలేక ♦ పాఱినభటులన్
చితిఁ గాల్పలేదు భస్మ, ప్రతతుఁ ద్రోయఁగలేదు ముళ్ళ♦రాసులమీఁదన్. 640

ఉ. చేసినధర్మముల్ హృదయ♦సీమల సిగ్గొకయింతలేక యు
ల్లాసముతోడఁ జెప్పుకొను ♦ లక్షణశూన్యులనోళ్లు గాలఁగా
సీసము వోయలేదు సర♦సీరుహనేత్రిలఁ బర్వరాత్రులం
డాసినహీనులం ఘృతఘు♦టంబుల ద్రొప్పఁగలేదు నిర్దయన్. 641

క. వెఱవక బ్రాహ్మణకాంతలఁ, జెఱవట్టిన క్రూరమతులఁ ♦ జిత్తజుకేళిం
జెఱిచిన దారుణకర్ములఁ, గొఱతల వేయంగలేదు ♦ గురుకార్యమునన్. 642

క. ధర్మంబు తప్పఁ జెప్పిన, దుర్మార్గుల నెరయఁ గట్టి ♦ త్రోయంగాలే
దర్మిలి సేయక శంబర, నిర్ముక్తంబైన కూప ♦ నివహములందున్. 643

చ. మగని మొఱంగి యన్యపురు ♦ మానవుతో రతిసల్పుచుండు న
మ్మగువ శరీరయష్టిఁ గల ♦ మాంసము చెండఁగలేదు సోదరుం
బగఁగొని రాజ్యలోభమునఁ ♦ బట్టి వధించిన దుష్టకర్మునిన్
భగభగమండు కుంటలకుఁ ♦ బట్టి కమర్పఁగలేదు పద్మజా. 644

క. జనపతిచే దుర్దానముఁ, గొని ధర్మవ్యయము సేయఁ ♦ గొలుపని లోభా
త్ముని గ్రిమికూపములోపల, నునుపంగాలేదు బాధ ♦ నొరలుచునుండన్. 645

సీ. అసిపత్త్రవనముల ♦ యందుఁ ద్రోయఁగలేదు, విలపింపఁ గన్యకా ♦ విక్రయులను
దారుయంత్రముల నం♦దందఁ ద్రిప్పఁగలేదు, దారుణక్రియగురు♦తల్పగులను
కూటశాల్మలులందుఁ ♦ గుదియఁ గట్టఁగలేదు, పాటిదప్పిన ధరా♦పాలకులను
కాలసూత్రముల వీఁ♦కఁ గుదింపఁగాలేదు, పటుశక్తి విశ్వాస♦ఘాతకులను

గీ. వహ్నికుండంబులను బడ♦వైవలేదు, తల్లడంబందఁగా గృహ♦దాహకులను
బెబ్బులులచేత వడిఁ గఱ♦పింపలేదు, గరళ మన్నంబులోనిడ్డ ♦ కష్టమతుల. 646

గీ. పంక్తిభేదంబొనర్చిన ♦ పాపినోర, నిప్పు లిడలేదు లేదవ♦నీసుపర్వఁ
దల్లిఁ జెల్లెలి గోవును ♦ దన్నినట్టి, క్రించు చరణంబు లలుకఖం♦డించివైవ. 647

చ. వదలక తీవ్రదాహమున ♦ వారికినైన పఱతెంచు చోటన
య్యుదకసమీపభూమి నురు♦లొడ్డి మృగంబులఁ బట్టి చంపుదు
ర్మదులను దప్పి నాఁకటను♦ మాడఁగ నెండలఁ గాళ్లు సేతులున్
గుదియఁగఁ గట్టి త్రోయనొకొ♦గూడ దదేమి త్రిలోకవందితా. 648

క. ఉపకారము మఱచినపా, పపునరుఁ దలక్రిందుగాఁగ ♦ బహుపాద్ధనపా
దపశాఖ వ్రేలఁగట్టఁగ, నిపుడేమియు దొరకకున్న ♦ దింద్రాదినుతా. 649

క. హరిపాదభక్తులై యీ, శ్వరనిందయు శంభుచరణ ♦ సంసేవకులై
హరినిందయుఁ గావించిన, దురితాత్ములలేదు దప్పి♦తోఁ గృశియింపన్. 650

క. ఫలవృక్షంబులు నఱకిన, ఖలులఁ దటాకములు వగులఁ♦గాఁ జేసినదు
ష్టులఁ గిరిశృంగంబుల నిడి, దొలువంగాలేదు దప్పి♦తోఁ గృశియింపన్. 651

క. ప్రభునొద్దనుండి సుజనుల, యభిమానముఁ గూలనాడి ♦ యధిపతియిడు న
య్యభిమతములు దప్పించిన, త్రిభువనకంటకుల లేమ ♦ తీర్తొలువంగన్. 652

ఉ. అన్నము వేదమున్ వెలకు ♦ నమ్మినయజ్ఞుల నోరఁ గ్రొత్తరా
సున్నము విత్తయుం బలిమిఁ ♦ జొన్పఁగ లేదరిగాసు విప్రుచేఁ
గొన్న వివేకశూన్యులను ♦ గొట్టులఁ బెట్టఁగలేదు గోష్ఠముల్
దున్నినదోషిమేను బలు ♦ కూటులు వుచ్చఁగలేదు ముప్పిరిన్. 653

గీ. ఆవులను బందెగొన దొడ్డి ♦ వాఁగి నీరు, గసవు నిడనిజనంబుఁగ ♦ ల్గానుగలను
జదుపఁగాలేదు లేదుకుం ♦ చమును దూము, బాటిసేయనివానిఁగుం ♦ పటులఁ గాల్పఁ.

క. అగ్రజుని పెండ్లిసేయక, వ్యగ్రతఁ దా మున్నుఁ బరిణ ♦ యము నొందినదు
ష్టాగ్రేసరు నీడ్వఁగలే, దాగ్రహ మొదవంగఁ గర్క ♦ శావలి మీఁదన్. 655

చ. ఒకనిమిషార్ధదుఃఖమున ♦ కోర్చి నిజేశునితోడఁ గూడి పా
యక యనలార్చులందెగి మ ♦ హావిభవంబున స్వర్గభోగ మొం
దక పతిఁ బాసి ప్రాణములు ♦ నమ్మి చరించువితంతుఁ బట్టి పా
వకనిబిడోగ్రకుండముల ♦ వైవఁగలేదు సహస్రవర్షముల్. 656

ఉ. దేవరతోటఁ బుష్పములు ♦ దెచ్చి శిరంబునఁ దాల్చుకొన్న పా
పావహుఁ గూటశాల్మలుల ♦ యందులఁ బ్రేకఁగఁ ద్రోయలేదు వ
రావలి నేలి విత్తము న ♦ హర్నిశమున్ హరియించుక్రూరులన్
వావిరి నంధకూపముల ♦ వైవఁగలేదు మహాగ్రహంబునన్. 657

సీ. పరభామ నభిలాష ♦ పడి నిరీక్షించిన, దుర్మార్గకనుదోయిఁ ♦ దొలువలేదు
పరకళత్రముచేయి ♦ వట్టినపాపాత్ముకరముఁ గాకులగాల్చఁ ♦ గఱపలేదు
పరసతివదనచుం ♦ బన మొనర్చినదుష్కృతాత్మవక్త్రమునఁ గొ ♦ ఱ్ఱుదమలేదు
పరునియిల్లాలిలోఁ ♦ బడఁ గౌఁగిలించిన, తులువదేహంబు తి ♦ త్తొలువలేదు

గీ. పరపయోరుహముఖికుచప్రాంతములను, నఖము డిగిచినఖలుని వ్రే ♦ ల్నఱుకలేదు
పరవధూమణిఁ బొందిన ♦ భాగ్యహీనుఁ, గోశ మసిధార మొదలంటఁ ♦ గోయలేదు

క. ఋతుమతియైయుండినకుల,సతిఁ గవయక వేఱె యొండు ♦ జలజాననతో
రతిసల్పిన భ్రూణఘ్నుఁ, బ్రతుఁ జెఱఁబడఁ ద్రోయలేదు ♦ వ్రక్కలు వాఱన్. 659

క. ధరణీసురవృత్తులు దమ,పరిధానము కొఱకు సడ్డ ♦ పాటొనరుచున
ద్దురితాత్ములఁ ద్రోయఁగలే,దిరువదియొకనరకముల న ♦ నేకాబ్దంబుల్. 660

చ. జనకునిఁ దల్లి నగ్రజుఁ బ్ర ♦ సన్నులఁ జేయక హీనవృత్తిఁ గ
న్గొనినమహాపరాధితల ♦ గొడ్డట వ్రక్కలువాపలేదు తే
దనవగతంబు వల్లభుని ♦ నప్రియభాషలఁ దూలనాడుదు
ర్వనితముఖంబుఁ గాల్చి కర ♦ వాలునమాంసము చెండి వేయఁగన్. 661

క. గురునిందాపరులఁ దినా, తురతపరాయణుల శునక ◆ సూకరగర్దా
పరుల నసిపత్త్రగహనాం, తరములఁబడఁద్రోయలేదు ◆ తామరసభవా. 662

ఉత్సాహ. నదులలోఁ దటాకముల వ◆నంబులందు దేవతా
సదనకూపగోష్ఠబిలస◆స్థలంబులందు దు
ర్మదమునన్ మలంబునిడిన◆మానుషాధముల భయం
బొదవఁ గదలఁ దలలమెదడు ◆ లొలుక నడువలే దొగిన్. 663

క. కాలినయమ్ములఁ జిల్లల, గోలలవిషయుక్తమైన ◆ గురుశరములచే
హాలముఁజేసినక్రూరులఁ, బ్రేలింపఁగలేద యిరుప◆పెనములమీఁదన్. 664

గీ. అశుచియైయుండి గోవిప్ర◆హవ్యవహుల, నంటుకొనుఖలుకరముల◆నట్లె సూర్య
చంద్రతారలఁ గనుగొన్న◆జడునికన్నులనలములఁ గాల్వలేదు భా◆షాధినాథ. 665

క. కలకాలఁదిశ్రాద్ధకాలం, బులఁ బిత్రుదేవతలభక్తిఁ ◆ బూజింపనిక
ర్మ్మలఁ గాలపాశమందునఁ, బొలియఁగ నుసుపంగలేదు ◆ భువనశరణ్యా. 666

క. అమవసల నేరుపూన్చిన, గుమతులఁ దద్వాసరమునఁ ◆ గ్రూరతఁ దరువుల్
సమయించినయవివేకులఁ, గమలోద్భవ ద్రోయలేదు ◆ గరళములందున్. 667

క. తనవెనుకభీతిఁ బొందిన, జనునిన్ రక్షింపలేక ◆ శాత్రవునకు న
ప్పనజేసినయధమాధముఁ, గనియులుగాఁ గోయలేదు ◆ కరపత్త్రములన్ 668

ఉ. శ్వానము కోడిఁ బేడి వ్యభి◆చారి నవామకు నూరబంది ము
ట్టైనసతిన్ సురాపుని ని◆జాన్వయదూరు నశౌచు సూతకున్
బీనుఁగు నెల్క గార్దభముఁ ◆ బిల్లిని నూసరి నంటినప్పుడే
స్నానము సేయఁడాఖలు న◆జస్రముఁ ద్రోయఁగలేదు నగ్నులన్. 669

రుక్మాంగదచరిత్రము, ఆ 2 ప 7, 45.

క. పట్టుదురు కొఱవులను వడిఁ, బెట్టుదు రసిపత్త్రికలను ◆ బెనుమంటలయం
దొట్టుదు రొడళ్లు నలియన్, మట్టుదు రప్పాపచిత్తు ◆ మత్తుం బెలుచన్. 670

ఉ. ముంతురు తప్తతోయముల ◆ మొత్తుదు రుగ్రగదాసిధారలం
ద్రెంతురు పొట్టప్రేవులు వ◆ధింతురు మీఁద నిభేంద్రపంక్తి ద్రొ
బ్బింతురు ఘోరభంగిఁ గఱ◆పింతురు పాములచేత బిట్టు ద్రొ
బ్బింతురు మీఁద గుండ్లు దిని◆పింతురు దేహముఁ గోసి కండలన్. 671

సీ. ఏకపక్షమునకైన◆నిందిరారమణుని, బలుకంగ లేనిదు◆ర్భాషితులను
గలలోనవైన శ్రీ◆కాంతునిసత్పాద, కమలముల్ సూడని◆కర్మరతుల

నప్పుడు నైనఁ గృష్ణప్రశంసకుఁ జెవిఁ, దార్చనేరని దుష్క♦థాప్రవణుల
యాత్రోత్సవంబుల ♦ నైన నీశునిగుడి, త్రోవఁ ద్రొక్కఁగలేని ♦ దుష్పదులను

ఆ. బరమభాగవతుల ♦ పాదధూళి సమస్తతీర్థసార మనుచుఁ ♦ దెలియలేని
వారి వారి వారి ♦ వారిఁ జేరినవారిఁ, దొలుతఁగట్టి తెండు ♦ దూతలార. 672

ఆ. ఎల్లపాపములకు ♦ నిల్లైన యింటిలో, బద్ధతృష్ణులగుచు ♦ బుద్ధిదలఁగి
పరమహంసకులము ♦ గురిదప్పి వర్తించు, ధూర్తజనులఁదెండు ♦ దూతలార. 673

ఆ. అరయఁ దనదు జిహ్వ ♦ హరిపేరు నుడువదు, చిత్తమతనిపాద♦చింతఁ జనదు
తలఁపఁ దమకు ముక్తి ♦ తంగేటిజు న్నొకో, సకలవిష్ణుభక్త♦లకును బోలె. 674
భాగవతము, స్కం 3, 6 ప 985, 86, 189, 90.

సీ. అగ్నిముఖంబున ♦ నలమివేల్వనివారు, హరిపూజసేయని ♦ యట్టివారు
నాత్మవిద్యాహీను ♦ లగువారుఁ గుహకులుఁ, బరపీడకులును బా♦పవ్యసనులు
బాలవృద్ధార్తవి♦ప్రస్త్రీలయందుల, దయలేనివారును ♦ దహనవిధులఁ
గూటసాక్షులుఁ గాల♦కూటదాయకులును, గ్రామయాజకులును ♦ గంటకులును

గీ. దల్లిదండ్రులఁ బత్నులఁ ♦ దనరుపత్రిజల, విడిచిపోయెడువారును ♦ వేదవిక్ర
యమున మెలఁగెడువారును ♦ నళినమొనన, కమ్మికొనియెడువారును♦నవనిమతియుఁ.
పద్మపురాణము, ఉత్తర. ఆ 4 ప 28, 78.

ఆ. వినుము పక్షపాత♦మునఁ గూటసాక్షులఁ, గూడి బుధుల కియ్య♦కోలుగాని
తగవు జెప్పి సూనృ♦తము దప్పి వర్తించు,వాఁడు గూలు రౌర♦వంబునందు. 676

ఆ. కులికఁ బిసికిఁ జంపి ♦ గురుప్రాణముంగొని, యావు నతికి భ్రూణ♦హత్యఁ జేసి
నట్టి నరులు రోధ♦మనునరకంబునఁ, బడుదు రవధిలేని ♦ పాపములను 677

గీ. మద్యపానము జేసిన ♦ మానవుండు, పసిఁడి దొంగిలువాఁడును ♦ బ్రహ్మహత్య
చేసినయతండు వీరితోఁ ♦ జెల్మికాఁడు, సూకరంబనునరకంబు ♦ సొత్తునరకు. 678

క. గురుతల్పగతులు ధరణీ, వరవైశ్యులఁజంపువారు ♦ వసుధేశధనా
హరులును సోదరిఁ బొందిన, నరులునుబో తప్తయంభ ♦ నరకనివాసుల్. 679

తరల. హితము భక్తియుఁ గల్గు మిత్రుల ♦ కెగ్గు చేసినవారలున్
సతుల నమ్మినవారలుం జెఱ♦సాలఁ గాచినవారు దు
ర్వ్రతపరాయణు లైనవారును ♦ వాజిపణ్యులుఁ జువ్వె సం
తతము భీకరతప్తలోహము♦నం జరింతురు దీనులై. 680

క. వేడుకతోడం గూఁతును, గోడలిఁ గామించువారు ♦ గురుజనములకున్
గీడొనరించినవారును, గూడి మహోజ్వాలయందుఁ ♦ గూలుదురుసుమీ. 681

ఆ. వేదవిక్రయులును ♦ వేదదూషకులు న,గమ్యగాములైన ♦ కష్టమతులు
పోయి లవణనరక♦మునఁ గూలియుండుదు, రధికపాపకర్మ♦లై మునీంద్ర. 682

గీ. దేవతారత్నగురుజన♦ద్విజసమాజ, దూషకులును మర్యాదలఁ♦ ద్రోచి నడచు
వారు బరధన మాసించు ♦ చోరకులు వి,లోహనరకాంతరమునఁ గూ♦లుదురు సుతావె.

క. దేవాతిథిఋషిపితృపూ,జావిరహితులైన దుష్ట♦జనములు క్రిమిభ
క్ష్యావేశమతులఁ గూలుదు,రావల గతిలేక క్రిమిశ♦మనునరకమునన్. 683

సీ. అపవిత్రదానంబు ♦ లందినవాఁడు న,యాజ్యయాజకుఁడు స్వ♦స్త్రాన్న మొదల
కీడక తా నొంటిమైఁ ♦ గుడిచినవాఁడు న,క్షత్రసూచకుఁడు దు♦ర్జనరతుండు
లవణంబు పాలు బె♦ల్లము నెయ్యి మాంసంబు, తిలలు తైలము చల్ల ♦ తేనె పెరుగు
విక్రయించినయట్టి ♦ విప్రుండు మార్జాల, కుక్కుటచ్ఛాగశ♦కులవరాహ

ఆ. సారమేయపక్షి ♦ జాలంబుఁ బెంచిన,వాఁడు కరుణలేని♦వాఁడు విప్ర
వరుఁ డధోముఖాఖ్య ♦ నరకంబులోపల,నుండు ఘోరమైన ♦ యునికితోడ. 684

సీ. కైవర్తకుఁడు నుం♦గముఁ జెప్పువాఁడును, విషము వెట్టినవాఁడు ♦ వెలఁదివలన
బ్రతికెడువాఁడును ♦ బర్వకారియుఁ బాప,సూచకుఁడును గ్రామ♦యాజకుండు
నిల్లుగాల్చినవాఁడు ♦ హితునిఁ జంపినవాఁడు, శకునజ్ఞుఁడును గ్రతు♦సమయములను
సోమ మమ్మినమహీ♦సురుఁడు దారుణరుధి,రాంభంబులోపల ♦ నవధిలేక

గీ. చెందుదు తేనె పెరలు రేఁ♦చినయతండు, తొంటిమర్యాదలుడిపిన♦దోషయుతుఁడు
గ్రామమునఁ గీడొనర్చిన ♦ పామరుండు, వైతరణిఁ గూలు మరుబహు♦వత్సరములు,

క. ఆచార్యనిందకులు వం,శాచారం బుడిగినట్టి ♦ యధమాధములున్
ఏచినపాకములు పన్నెడు, నీచులుఁ గూలుదురు కృష్ణ♦నిరయములోనన్. 686

క. వ్రతలోపం బొనరించిన, యతఁడు నిజాశ్రమము విడుచు♦నతఁడును బాక
చ్యుతిఁ జేసి కుడుచునాతఁడు, సతతముఁ గూలుదురు సూవె ♦ సందంశమునన్. 687

ఆ. పగలు నిద్ర పోవు ♦ బ్రహ్మచారియు దివా,స్ఖలితమతియు మిత్ర♦ఘాతుకుండు
నాశ్రితఘ్నుఁడైన ♦ యధమాధముండు శ్వ,భోజనమునఁ గూలి♦పోదు రనఘ. 688

విష్ణుపురాణము, ఆ 3 ప 111, 126.

సీ. క్షీరమ్ము లమ్మువా ♦ నీరుగల్పినవారు, దిపిరి సజ్జనుల నిం♦దించువారు
శంకరస్తుతికి న♦సహ్యమొందెడువారు, పరమసాధుల నొవ్వఁ ♦ బలుకువారు
పరకృతధర్మముల్ ♦ పరిహరించెడువారు, పరకామినులఁ బొంది ♦ దిరుగువారు
సద్గోష్ఠంబులు ♦ చెలఁగి యమ్మెడివారు, క్రమలేక సతులఁ గా♦రించువారు

గీ. ధాత్రి నిందలం బొందియుం♦దటను మీఁద, జండకరనందనోగ్రపి♦శాచభూరి
హస్తవిన్యస్తఘోరదం♦డాగ్రనిహత, మూర్తులై రౌరవంబున♦మునుఁగుఁగలరు. 689
సీ. ఆత్మజామాలయందు ♦ ననయంబు రతిసల్పి, కన్యకాంతలఁగూడు♦నట్టివారు
తనశాఖవారికిఁ ♦ దగునన్నపానాదు,లరయ కన్యల కిడు♦నట్టివారు
స్వకులంబుమాని పై♦తృకకర్మముల భుక్తి, యవనినొండ్లకుఁ బెట్టి♦నట్టివారు
శీలవంతులను దు♦శ్శీలవంతుల నొక్కఁటని మదిఁ దలఁచిన ♦ యట్టివారు
గీ. యెంత పుణ్యంబుఁజేసిన ♦ నిహమునందె, చెఱుదురో విత్తు లూసర♦క్షేత్రములను
బెట్టుచందాన నెంతయు♦నట్టుగాంతు, రఖిలజనులెల్ల నిందింప ♦ నంబుజాక్షి. 690
ఒడయనంబివిలాసము, ఆ 5.

గీ. కన్నుఁగవ సూదిగోరుల ♦ గసికగొట్టి, మలము మూత్రంబు ద్రావించి ♦ మంటిమాటి
కగ్నిఁ బడవైచి వేఁతురా ♦ యమునిభటులు, మద్యపానంబుచేసిన ♦ మానవులను.
సీ. ఋతుమతిఁబొందిన ♦ మతిహీనుఁ డెంతయు, రక్తకూపముల ని♦ర్మగ్నుఁడగును
శూద్రచండాలాది♦సతులఁ గూడినవాఁడు, శునకమాంసాశియై ♦ సొదలఁ జొచ్చు
విశ్వసించినవాని ♦ వెలఁదిఁ బొందినఁ దుల్యఁ, బృథుశిలాపాతన♦పీడ నొందుఁ
బణ్యభామాసక్తిఁ ♦ బరఁగినపాపుఁడు, ఋక్షుప్రహాదంబులో ♦ నెపుడునిలుచుఁ
గీ. బరులకాంతల బలిమినిఁ ♦ బట్టుకొన్న, వారిదుర్గతి లెక్కింప♦వశము గాదు
తన్నునేలినభూపతి ♦ తరుణిఁ గవయు, నీచుఁ డుండును గడలేని ♦ నిరయమునను.
గీ. ఒక్కయేఁడాది వీరితో ♦ నున్నవాఁడు, నరకమార్గంబు లాయాత♦నల్ఘించి
పుల్కసాదికదుర్జాతి ♦ బుట్టిపుట్టి, ఘోరదుఃఖంబుఁ గుడుచును ♦ గురువరేణ్య. 693
గీ. పక్తిభేది పృథక్పాకి♦ బ్రహ్మనింద, కుండనాదేశి శ్రుతులమ్మ♦ కొన్నవాఁడు
నయుతయుగములు కుంభిపా♦కమునునుండి, పుడమిసంకరజాతులఁ♦బుట్టుచుండు.
సీ. ఇచ్చెదననిపిల్చి ♦ హీనాత్ములై యర్థి,జనులకు లేదుపొ♦మ్మనెడివారు
హితవును ధర్మంబు ♦ నెఱిఁగించువారిఁ బూ,జింపక ద్వేషంబు♦ సేయువారు
గోవృషద్విజవధూ♦కులములయాహార,ములకు విఘ్నంబులు ♦ దలఁచువారు
తనువిశ్వసించిన ♦ జనములపట్లను, వంచనలోఁ గీడు ♦ గాంచువారు
గీ. బ్రహ్మహత్యాసమంబైన ♦ పాప మొంది, కఠినతరులైనకాలకిం♦కరులచేత
బ్రహ్మకల్పాంతరంబులో♦పదలఁ బడుచు, ఘోరనరకంబులందుండ్రు♦ కురువరేణ్య.
గీ. బ్రాహ్మణోపేక్షకారులుఁ ♦ బాపచింత, దెలుపువార లసత్యంబు♦బలుకువారు
మద్యశేషము లనూయచే ♦ వలయువారు, బ్రహ్మహత్యసమానలు♦ పార్థివేంద్ర. 696

క. ఎంగిలి దాఁకుచు నన్నము, వెంగలియై యొసఁగువరుని ♦ వెంటంబడి స
ర్వాంగంబులు యమకింకరు, లంగారంబులను వేఁతు ♦ రనవరతంబున్. 697

సీ. స్నానహోమునసైన లోభంబు♦చేతనైన, నలసియైనను బొత్తుల ♦ వారగించు
వాఁడు శ్లేష్మంపుముద్దలో ♦ శతయుగములు, పొరలికడపటుశునకమై♦ పుట్టుచుండు.

సీ. మణులుఁ గోకలుఁ గస్తూరి♦మలయజంబుఁ, గప్పురంబును హరియించు♦ముష్కులెల్ల
నేకవింశతియుగముల♦ నేకనరకముల వసించియుఁ గాకులై ♦ పుట్టుచుంద్రు. 699

గీ. కంచు సీసంబు రాగి యప♦హరించుకొన్న, యతఁడు వైశ్వానరజ్వాల♦యానెడినరక
మునను వేఁగుచు యుగముండి ♦ శునకయోని, జన్మశత మెత్తిమేకయై♦సంభవించు

గీ. శ్రాద్ధకృహవర్తి తచ్ఛాస్త్ర♦పారగుండు, శూద్రకాంతానురక్తుండు♦స్మృతుల నింద
యొనరవచియించువాఁడు న♦వనిసురులకుఁ గీడుగావించువాఁడుని♦ష్కృతులుదనరు.

గీ. అనృతవాదులకొండీల♦యన్యమంది,రాన్నభోక్తల మర్యాద ♦ నడచువారి
విశ్వసించినచోఁ ద్రుంచి♦వేయునట్టి, ఖలుల జిహ్వలు గోతురు♦కాలభటులు. 702

గీ. అగ్రహారంబు కానుక ♦ నడుగఁ దలఁచు, నతని కబ్బునుబ్రహ్మహ♦త్యాయుతంబు
లతిథిపూజలు వర్జించి ♦ యన్నమారగించువారికిఁ బాపంబు ♦ లెంచ నరిది. 703

గీ. భూసురక్షేత్రము హరించు♦బుద్ధి నివ్వఁ, డడ్డపెట్టును వానిని ♦ యమునిదూత
లినుపకోళ్లను బడవైచి ♦ యినుముగాఁగఁ, గుమ్మ మందురుసతతంబు♦గొడుకుడువ.

గీ. ఒకులువేసినతోఁటలో ♦ నున్నపూలు, దేవపూజావికల్పనఁ ♦ దెచ్చువారి
నగ్నిశిఖలందుఁ బడవైచి ♦ యమునిభటులు, వేఁతురంతయుంతుగ మెల్ల♦వెళ్లుదనుక.

గీ. జన్మనక్షత్రములయందు ♦ సంధ్యవేళ, వైధృతినిఁ జతుర్దశిఁ బితృ♦వాసరమునఁ
గాంతఁ గూడెడు మూర్ఖుమొ♦గంబు నిండఁ, పాపములఁ బోలుజలగలు♦బాధఁబెట్టు.

సీ. శక్తుఁడయ్యును దురా♦చారంబు మాన్పని, యతనితద్దోషార్థ♦మందియుండు
లేనిపాపము లెన్న♦మాఁవాధముజిహ్వ, యమభటుల్ చిదుముదు ♦ రనుదినంబు
కన్యతో రమియించు ♦ కలుషాత్మకునిఁ బట్టి, భక్షించు సతతంబుఁ♦బక్షివితతి
ప్రాణిసహితమును ♦ బూర్ణంబు సేయని, జను నొందుగసిపత్ర♦వనములోనఁ

గీ. దగవు దిద్దుమఁ బక్షపా♦తమునఁ బలుకు, జనుని నత్యుష్ణసైకత♦స్థలములందు
మిడుకువేఁతురు పదివేల ♦ యుగము లెల్ల, నంతకంతకుఁ గుంతీసు♦తాగ్రగణ్య. 707

సీ. తల్లిని దండ్రిని ♦ దైవంబు నతిథుల, నొగిఁ బూజ సేయక♦నుండువారు
లేపునుమాపును ♦ నోపినకైనడి, దినముఁ బురాణము ♦ ల్విననివారు
దేవతాభాషలు ♦ దిగఁద్రావి యన్యభాషలశాస్త్రముల్గాని ♦ చదువువారు
ధర్మశాస్త్రంబులు ♦ దప్పించువారలు, దెలిసియు వెంబడి ♦ నడచువారు

గీ. ఎంగిలిచే సోఁకఁబడక మె♦సంగువారు, గానవిద్యలపైఁ బ్రేమ ♦ గలుగువారు
విష్ణునామమంత్రియజపంబు ♦ విడుచువారు, నిరయమార్గానువర్తులు ♦ నిశ్చయంబు. 708
శేషధర్మము, ఆ 3.

బ్రహ్మసభ

చ. దళితవిరోధి యిట్టి దని ♦ తానితెఱంగు నెఱుంగక బ్రహ్మకుం
గోఁచెదెనొ తా నవాస్మకస ♦ గోచర మమ్మతరూప మీవియ
త్తల మనుకంబ మొక్కటియ ♦ తాల్పఁగ సుస్థిరమై నిజప్రభా
వలి వెలిఁగించు చుండు శశి ♦ వారిజమిత్రులమండలంబులన్. 709
భారతము, సభా ఆ 1 పద్య 79

సీ. మొగిఁ దమ్మ్ముఁ బడసిన♦మునులమూర్తులపిఠాతి,ధర్మశాస్త్రములు మూ♦ర్తములుదనర
మణిదీధితులపెంపు ♦ మాయించి సాలోక్య, ముక్తులు తనుతేజ♦ములు వెలుంగ
వాణివీణారుచి ♦ వారించి సామగా, నంబులుమతులఁ ది♦వ్యంబుఁ బెంప
మృగమదాదులతావి ♦ మగిడించి సుడిసి నిఃశ్వాసనాంబుజగంధ ♦ మతిశయిల్లఁ
గీ. జామరగ్రాహిణీకర♦ చారురత్న, రుచులు వెలుఁగఁజేయక పాశ♦రుచులు వోలయఁ
గనకమయపద్మకర్ణికా ♦ గ్రమున విశ్వ, కర్త సుఖలీలఁ బేరోల ♦ గమున నుండె.
కుమారసంభవము, ఆ 4 ప 353

సీ. అఖిలవిద్యారహ ♦ స్యముల శంకలు దీర్ప,సరస నుండెడు మునీ ♦ శ్వరులు వొగడ
స్వస్తికహస్తులై ♦ సమ్ముఖంబునఁ బరా, బరిగాఁగసర్వసు ♦ పర్వ లుండఁ
గరతలయుగళిప ♦ క్త్రిములు గప్పగవిన్న, పంబులకొలికుది ♦ కృతులు సేరఁ
బూర్వదేవతలు కిం ♦ కుర్వాణులై తన, కనుసన్నవలసిన ♦ పనులు సేయ
గీ. గరుడగంధర్వభుజగకి ♦ న్నరపిశాచ, భటులు చావడిముంగటి ♦ బట్టబయలఁ
జటులతరవృత్తిగోటుల ♦ సంఖ్య లెసఁగ, నబ్జగర్భుఁడు గొలువున్న ♦ యవసరమున
కాళహస్తిమాహాత్మ్యము ఆ 2 ప 4.

సీ. గానం నకార్యమి ♦ దానీంసుఖేన వి,శ్రూయతాం గంధర్వ ♦ సముదరోన
నాట్యప్రసంగాయ ♦ నహి సమయోచితం, ప్రాచల్యతామప్స ♦ రాంగణేన
పాపర్యతాంనైవ ♦ పరమార్థజిజ్ఞాస, యాద్యవేదాంతి స ♦ మాజకేన
పరచితాన్యోన్యజ ♦ ల్పైరలంస్థీయతాం, మౌనేసదేవతా ♦ మండలేన
గీ. భారతీరమణాధునా ♦ పరమపురుష ♦ భావనాపావనసుధాను ♦ భవవశేన
చిరమనుక్రీడతే యంమఁ ♦ దిరుగుచుండు, రజునిసభయందు వేత్రిహ♦స్తాగ్రసరులు
మూర్తిత్రయోపాఖ్యానము. ఆ 2

సీ. కపిలమార్కండేయ ♦ కణ్వాదిమునిశిఖా, మణులతో నొకమోము ♦ మాటలాడ
నిఁక జేయఁదగుసృష్టి ♦ యిది సేయుఁ డనియుప, బ్రహ్మల కొకమోము ♦ బయలుపలుక
భావగర్భము లాడు ♦ భాషావధూటితో, నొకమోము నగుచు న ♦ ర్మోక్తి నుడువ
నప్సరఃకమలాస్య ♦ లాడులాస్యములొక్క, మొగము నూచుట కాభి ♦ ముఖ్య మొంద
తే. సర్వతోముఖచాతుర్య ♦ ధూర్వహత్వ, మొంది డెందంబు చెలువొంద ♦ నున్న నబ్జ
రాగసింహాసనస్థుఁడై ♦ రాజసమునఁ, బెద్దకొలువున్న జేజేల ♦ పెద్దఁ గనిరి. 713

ఉత్తరరామాయణము. ఆ 5 ప 8

సీ. క్షణకళాఘటికాది ♦ కాలంబు సాకార, మై గడియారమం ♦ దండపల్కఁ
గ్రహతారకారాశి ♦ గణము లల్లనఁ జేరి, పంచాంగదినశుద్ధిఁ ♦ బల్కరించ
సకలదిగ్దేవతల్ ♦ సభికుల నెల్లను, జోటు లెఱింగి కా ♦ ర్యుండ నునుప
పంచభూతంబులు ♦ పరిణమిల్లి యేసృష్టి, నేమించునోయని ♦ మోముఁ జూడ
గీ. వేదములు వందిజనములై ♦ వినుతి సేయ, శాస్త్రములు వేత్రపాణులై ♦ సంచరింపఁ
జెలఁగి కొలువున్న త్రైలోక్య ♦ సృష్టికర్త, నగరివాఁకిట నిజవాహ ♦ నంబు డిగ్గి.

అహల్యాసంక్రందనము. ఆ 1

విష్ణుసభ

సీ. అతులితధర్మంబు ♦ నైశ్వర్యవైరాగ్య, ములును దచ్ఛక్తులు ♦ మొగిని నాల్గు
వేదచతుష్కంబు ♦ నాదిగా నాలుగు, పాదంబు లందును ♦ భక్తి నిలువ
సూర్యసోమాగ్నులు ♦ సొరిదివర్త్యంబులఁ, గమఠనాగాధిప ♦ గరుడముఖ్య
మాధారమై క్రాల ♦ నఖిలమంత్రములతో, సావిత్రికర్ణిక ♦ నావహిల్ల
గీ. సతతనతదివ్యమకుటకీ ♦ లితనవీన, రత్నరుచిజాలపరివృత ♦ రమ్య మగుచు
నఖిలయోగీంద్రహృద్ధ్యేయ ♦ మై వెలుంగు, నంబుజోదరుదివ్యసిం ♦ హాసనంబు. 715
సీ. అష్టమహాపీఠియం ♦ దష్టదళంబుల, విమలాదిశక్తులు ♦ వెలయుచుండు
సమశంద్రుడశేనుండు ♦ విమలయుత్కర్షిణి, ప్రజ్ఞాక్రియాయోగ ♦ ప్రహితసత్య
యీశానయను పేళ్ళ ♦ నెనిమిదిదిక్కుల, రమణతో వింజామ ♦ రంబు లిడుచు
నద్దేవు సేవింతు ♦ రంతఃపురాంగన, లేవురు విమలపూ ♦ ర్ణేందుముఖులు
గీ. కమలలాంఛనహస్తలై ♦ కమలనేత్రుఁ, గొలిచియుండుదు రెప్పుడు ♦ కొమరుమిగిలి
విహగనాయకశేషాహి ♦ విబుధవరులు, నిత్యముక్తులుగొలుతురు ♦ నియమమెసఁగ.
సీ. [illegible]బోదల ధిక్క ♦ రించుయానము లొప్ప, నలినాయతాక్షులు ♦ నాట్యమాడఁ
[illegible] ♦ [illegible]కంఠము లొప్ప, పర్వేందువదనలు ♦ పాటఁ బాడ

మణిబింబముల నెంచు ♦ మధురాధరములొప్పు, పువ్వారుబోండ్లుతాఁ ♦ బూలమీఁదఁ
జమరువాలములబిం ♦ కెము లూఁచ్చ కురులొప్పు, రమణీమణులు చామ ♦ రములువీవఁ
గీ. బసిఁడిబెత్తములు ధరించి ♦ కుసుమగంధు, లంత నంత ననంతప ♦ ద్మాసనాది
ప్రాణికోటులు మనవులు ♦ పన్యసింప, నిండుకొలువుండె దైతేయ ♦ ఖండనుండు. 717
మహాలక్ష్మీపరిణయము, ఆ 1 పే 24.

ఈశ్వరసభ

సీ. దశనసౌదామనుల్ ♦ దనర మోమలరించి, నీరజోదరుఁ దన్నుఁ ♦ జేరఁ బిలిచె
వచనామృతౌఘప్ర ♦ వాహాభిషిక్తుఁ గాఁ, జేయుచుఁ బరమేష్ఠి ♦ దాయఁ బిలిచెఁ
గరతలారుణదీప్తి ♦ కరరుహద్యుతులలోఁ, సంధిల్ల నింద్రుఁ జే ♦ సన్న నునిచె
దృఙ్మరీచులు వర్వ ♦ దిగధీశ్వరుల నోలి, మన్నించి కన్నుల ♦ సన్న నునిచె
గీ. నంత నందిమహాకాళు ♦ లఖిలసిద్ధ, సాధ్యదేవాసురేంద్రాది ♦ జనుల నెల్ల
వరుస నునిచిరి శివుఁడు దే ♦ వతల కెల్లఁ, గరుణఁ గొలువిచ్చి పేరోల ♦ గమున నుండె.
కుమారసంభవము, ఆ 6 ప 990.

సీ. తననిజరూప మిం ♦ తయునుని దెలియక, వాదంబు సేసెడు ♦ వేదరవముఁ
గరుణావలోకనా ♦ కాంక్షితులై యున్న, బ్రహ్మాదిసనకసం ♦ ప్రణుతిరవము
సారశివానంద ♦ సల్లాపముల నొప్పు, ప్రమథగణాలియా ♦ ర్భటురవంబు
డమరుమృదంగాది ♦ ధమధమధ్వనితోడి, పటుభృంగినాట్యవి ♦ స్ఫారరవము
గీ. మానుగాఁ జామరలు వీచు ♦ మాతృకాది, కామినీజనమహితకం ♦ కణరవంబు
మెండుఁ జెలఁగంగఁ గన్నుల ♦ పండువయ్యెఁ, గొండరాచూలిపెనిమిటి ♦ నిండుకొల్వు.
భాగవతము, స్కం. 6 పద్య 486.

సీ. కైలాసగిరిమీఁద ♦ గాలకంఠుఁడు దివ్య, హాటకరత్నసిం ♦ హాసనమున
నద్రిజ నుంచి మ ♦ హాప్రదోషంబున, సకలదేవర్షులు ♦ సన్నుతింప
వాణీమహాదేవి ♦ వీణమీటుచు నుండఁ, గమలసంభవుఁడు దా ♦ ళములు వైవ
దానవాంతకుఁడు మృ ♦ దంగవాద్యము సల్ప, శ్రీలక్ష్మి గానంబు ♦ సేయుచుండ
గీ. వాసవుఁడు వైణవోన్నన ♦ స్వరముఁ గూర్ప, గరుడగంధర్వయక్షకి ♦ న్నరపతంగ
సిద్ధవిద్యాధరాధిపుల్ చేరి కొలువ, హర్ష మిగురొత్తఁ దాండవం ♦ బాడుచుండు.
బ్రహ్మోత్తరఖండము, ఆ 3.

సీ. అమరకోటులవేత్ర ♦ హస్తుడౌ నందికేశ్వరుఁడు ముందర బరా ♦ బరులు సేయ
[illegible]

జగకిణకకిణ♦ఝుంఝుంతరికియని, రవణించి భృంగితాం♦డవమొనర్ప
జయజయభక్తవ♦త్సలశర్వయని సనకసనందనాదు ల♦గ్గలికఁబొగడ
గీ. గిరిజవామాంకతలమునఁ♦గరము మెఱయ, మానసీయప్రభాదీప్య♦మానరత్న
చిత్రసింహాసనమున నా♦సీనుఁడగుచు, హరుఁడు పేరోలగంబుండె♦ నమితమహిమ.
నాగరఖండము, ఆ 1 ప 96.

సీ. తొడమీఁదఁ గూర్చుండి♦తొడరియేనికమోము, కొడుకు సయ్యాన ముద్దు♦గురియుచుండ
వేమారు గౌరితా♦ వెనకయ్య వెనకయ్య,యగు కుమారుని ముద్దు♦లాడుచుండ
గారాము నెఱయంగ♦ సారెసారెకు వచ్చి, వీరభద్రుఁడు దండఁ♦జేరి యుండ
బిత్తరింపుమఁ జేరి♦ భృంగీశ్వరుఁడు మ్రోల, నందంద నట్టున♦ నాడుచుండ
గీ. నారదుఁడు వీణ మీటి గా♦నములు పాడ, వారలుగ నంది కడుబరా♦బరలు సేయఁ
బ్రమథవర్గంబు లొగి విన్న♦పములు సేయ, శివుఁ గొలువుండె నమ్మహా♦దేవుఁ డపుడు.
లక్ష్మీనారాయణపరిణయము, ఆ 3.

రామసభ

క. కొలువుండెఁ గలశజలనిధి, వెలిచిలువమెఱుంగుగద్దె♦ విష్ణుఁడుపోలెన్
ధళధళలుగుల్కు వజ్రపు, బెళుకుల విలసిల్లుసింహా♦పీఠము నందున్. 723
సీ. శృంగసంగతమైన♦బంగారుగట్టుచందమున సౌమిత్రి వే♦త్రము ధరింపఁ
జెంత జాబిల్లికిఁ♦జేయిచ్చెనో యన, భరతుండు ధవళాత♦పత్ర మూన
వామనాకృతిఁ జూపు♦వహి నానతాంగుఁడై, లవణారికార్యజా♦లంబుఁ దెలుప
స్వాభీష్టఫలసిద్ధు♦లందుకై పడి వాలి, యనుజుండు కానుక♦లందు కొనఁగ
గీ. నదప మంసంబుపై వ్రేల♦నంగదుండు, మట్టముగఁ జీల్చి తెలనాకు♦మడిచియొసఁగ
ననిలసూనుండు పైఁజాచు♦ వడుగులొత్తు, నుండువిభుకొల్వుకన్నుల♦పండువయ్యె.
సుదక్షిణాపరిణయము ఆ 1 పద్య 89, 90.

సీ. మణిసహస్రముల దో♦మణిసహస్రంబుల, డంబు మెచ్చని కిరీ♦టంబుఁ దాల్చి
మొగముచంద్రుని గెల్వ♦ మొనయుకీర్తియనంగఁ, దెలివిగాఁగ పురంపుఁ♦దిలకమూని
నిజగుణావలిలీల♦ నిర్మలశ్రీమించు, తళుకుముత్యాలచా♦కళి ధరించి
బలిమి కేళికిఁ బూను♦ బలుబిరుదములు నాఁ, గరముల వజ్రాల♦కటకము లిడి
గీ. పూసఁగఁ గుంకుమగంధంపుఁ♦బూఁత రత్న,హారములు గానగా ముత్తి♦యంపుటంగి
రహిఁ దొడిగి పెద్దపీతాంబ♦రంబు వెలయఁ, గొలువుసింగారమయ్యె ర♦ఘుప్రభుండు.
ఉత్తరరామాయణము, ఆ 5 ప 247.

కృష్ణసభ

సీ. విడియంబు రుక్మిణీ♦విమలాంగి యొసఁగంగఁ, జందనం బురమున ♦ సత్య పూయ
సురటి జాంబవతి వీ♦చుచు నుండఁ బూసరుల్, కాళింది సిగపైని ♦ గడలుకొలుప
నిల్వుటద్దముఁ బూని ♦ నెఱి సుదంత వసింప, మిత్రవింద కరంబు ♦ మేనఁ దాల్ప
భద్రపాదాబ్జముల్ ♦ భద్రంబుగా నొత్త, లక్షణ డాసి మే♦లంబు లాడఁ
గీ. దక్షిణ పదారువేలకాం♦తలును జుట్టుఁ, గొలువఁగొలువుండెఁ గృష్ణుఁడు♦లలిఁ సకల
మైనశృంగారమును మూర్తిఁ♦బూనినట్లు, నిండుపలితోడఁ గన్నుల ♦ పండువుగను

వేంకటాచలమాహాత్మ్యము.

సీ. బలభద్రముఖ్యులు ♦ భద్రపంచాననా,సనముల నుభయపా♦ర్శ్వములఁ జెలఁగఁ
గంకణనాదసం♦కలితశయాబ్జలై,రామామణులు చామ♦రములవీవ
నయనహస్తముఖాభి♦నయములు మీఱంగ, నచ్చరల్ రమ్యలా♦స్యముల సలుప
నఘకంసశకటాది ♦ హరణజయాంకముల్, వినుతింపుచును వంది♦జనము గొలువ
గీ. భువనమోహనకరమూర్తి ♦ భువనజాత, జాతశంకరముఖసుర♦జాతహృదయ
వర్తి యాదవకులచక్ర♦వర్తి భవ్య, తమసుధర్మను పేరోల♦గమున నుండె. 727

సుమనోమనోభిరంజనము, ఆ 2 ప 4.

ఇంద్రసభ

క. శతమఖుసభ శుభరత్నాం,చితకాంచితరచిత పటిమ♦చిత్రము లోక
త్రితయాఖిలలక్ష్మీసం,శ్రిత మలవియె దానిఁ బొగడ♦ శేషున కయినన్. 728
చ. అతులవిభూతితో మణిమ♦యాభరణద్యుతు లొప్పఁగా శత
క్రతుఁడు శచీసమేతుఁ డయి ♦ కాంచనచారువిమానమాలికా
గతదివిజోత్తముల్ గొలువఁ♦గాఁ గొలు వుండు వరాప్సరోంగనా
యతవిలసత్కటాక్షరుచి♦మార్చితసుందరవక్త్రచంద్రుఁడై. 729
సీ. వదలక యేలిన♦వానిప్రస్తవమునఁ, బోరిలో నిల్చిన ♦ వీరభటులుఁ
దమకులధర్మముల్ ♦ దప్పక సలిపిన, గృహమేధులును జగ♦న్మహితకీర్తిఁ
బరఁగినధన్యులుఁ ♦ బరహితవ్రతులైన, పురుషులు దుర్జరా♦మరణశోక
భయబుభుక్షార్తిసి♦పాసావ్యపేతులై, కొలుతురు సురరాజు♦నోలసియర్థి

ఆ. ధర్మకామములు స♦దక్షిణక్రతువులు, శ్రీవిలాసములు య♦శేషయజ్ఞ
వాహమంత్రతతులు ♦ వచ్చి సేవింతురు, మూర్తిమంతు లగుచు ♦ ముదముతోడ.
భారతము, సభా. ఆ 1 పద్య 61-65.

సీ. నిండుపున్నమనాఁడు ♦ గండరించినచంద్ర, మండలశ్రీలతో ♦ మారుమలయ
భద్రవిద్యోతాత♦పత్రంబు గ్రాలుచు, మిన్నేటితరఁగల ♦ మేలుకొలుపఁ
గలితదివ్యాంగనా♦కరతలచాతుర్య, చామీకరశ్రేణి ♦ జాడపఱుపఁ
చింతామణిస్ఫుటు ♦ కాంతరత్నానేక, ఘటితసింహాసనా♦గ్రంబునందు
గీ. నూరుపీఠంబుపై శచి♦యుండ నుండి, వరుసదిక్పాలకాదిదే♦వతలు గొలువ
సాటిసెప్పంగరానిరా♦జసముతోడ, నింద్రుఁ డొప్పారె వైభవ♦సాంద్రుఁ డగుచు.
భాగవతము, స్కం. 6 పద్య 260.

సీ. బహులక్షణానురూ♦పప్రభావంబులఁ, గనుపట్టు సుకవివా♦క్యములచేత
నరిదరకరమహీ♦మాధాయకంబులై, తనరెడు గురునిమం♦త్రములచేత
శాస్త్రాదికరణచ♦ర్చాభీతవిమతులై, కొలుచునూతనబుధ♦గోష్ఠిచేత
శ్రుతహితవర్ణవి♦స్ఫురణమాధురిఁ జాల, సొగయువిద్యాధర♦స్తుతులచేత
గీ. నలుసుపోవఁ బురందరుఁ♦ డూర్వశీశ, శ్రీప్రభాహారిణీఘృతా♦చీతిలోత్త
మాప్రధానాప్సరోవధూ♦మణులు గొలువ, నోనరి యొడ్డోలగంబయి♦యుండునపుడు.
చంద్రభానుచరిత్రము, ఆ 2 ప 70.

సీ. ఒకచోటఁ బ్రకటహా♦టకసముద్యద్దీప్తి, పుంజమాతపపరి♦స్ఫూర్తిచూప
నొకచోటఁ బద్మరా♦గోపలప్రభలు సం, ధ్యారాగవిభ్రమం♦బావహింప
నొకచోట వజ్రమౌ♦క్తికధాళధళ్యవి, నిర్మలరుచులు వె♦న్నెలలు గాయ
నొకచోట హరినీల♦నికరవిస్ఫుటనైల్య, కాంతులు చీకటుల్ ♦ గ్రమ్మఁజేయ
గీ. మిశ్రబహువిధమణిగణా♦మితమరీచి, జాలమొకచోటఁ గిమ్మీర♦లీలనింప
వైభవశ్రీసమున్నతి♦వర్ణనీయ, మగు సుధర్మాభిధానస♦భాంతరమున. 733
కవిరాజమనోరంజనము, ఆ 1.

సీ. శచిముద్దుమోముఁ జూ♦చుచు నాగకన్యాన, వీనగానము విను♦వింతహొయలు
వేల్పులమనవులు ♦ వినుచు నచ్చరమచ్చె, కంటులనటనంబుఁ♦ గాంచు మురువు
ధనదాదిహితమంత్రి♦ జనులతోఁ బల్కుచు, మునులవాదులకు న♦వ్వెనయు హొరువు
మ్రొక్కువారలకుఁ గేల్ ♦ మోడ్చు గురుఁడాన, తిచ్చుయుక్తులెఱుంగు♦ హెచ్చరికయు

గీ. దనరుఁ జెల్లు ననంగ సంతసమెసంగ, వైజయంతంబుపైఁ గొలువై జయంత
ముఖులు బర్హిర్ముఖులు చంద్రముఖులు గొల్వ, నిండుకొలువున్న దేవతానేతఁ గనిరి

ఉత్తరరామాయణము, ఆ 4 ప 278.

సీ. కనకాంగియపరంజి కాళాంజధరియింప, సొగసుగా మేనక సురటివిసర
శశిరేఖవలిపెంపు చల్వపావడ వైవ, రంభోర్వసులు చామరములు వీవ
తారాసరోజాక్షి తాలవృంతముఁ బూనఁ, గర్పూరతిలక బాగాలొసంగఁ
జిత్రరేఖపసిండిచే గిండిధరియింపఁ, గ్రతుశుల్కు మణిపాదుకలు వహింప
గీ. దాస్యమాలిని నిల్వుటద్దంబు చూప, మంజుఘోషాలివేణిసాంబ్రాణి వేయఁ
జంద్రకళచేరి పాదాంబుజంబు లొత్తఁ, బెద్దకొలువుండె దైతేయభిదురపాణి.

దశావతారచరిత్ర, ఆ 8.

—యమసభ—

క. ధర్మసభ లోకధర్మా, ధర్మవివేకాస్పదంబు తైజసము లస
ద్భర్మమణితతుల దానిన్, నిర్మించెను విశ్వకర్మ నిపుణత యొప్పన్. 788

భారతము, సభా. ఆ 1 పద్య 67.

సీ. కణ్వ గార్గేయ మార్కండేయ లోకవంక, సముచితస్మృతివినాదములు సలుపఁ
దమరుదెచ్చినప్రాణతతులముందట నుంచి, యొడనెడఁ గింకరుల్ హెచ్చరింప
నెవ్వరెవ్వరినొంతు మెందెందుఁబోదుమం, చాకృతుల్ గనియామయములు పలుకఁ
గవిలెలోనున్న ప్రకారానఁ బ్రజపాపపుణ్యముల్ చిత్రగుప్తుండు దెలుప
గీ. ధర్మపీఠంబునను గాలదండమృత్యు, సహితుఁడై నిండుకొలువుండి సకలలోక
వంద్యుఁడాతండు సుదమాని సచ్చరాఁకఁ, గాంచిరొయుసురేంద్రయుక్తి యద్భుతంబొసంగి.

ఉత్తరరామాయణము, ఆ 8 ప 816.

—వరుణసభ—

క. వరుణసభ సర్వలోకో, త్తర ముజ్జ్వలమణిమయము సితప్రభ మతిసుం
దర మం దుండును వరుణుఁడు, వరుణానీసహితుఁడై ధురీణం బగుమహిమన్.
సీ. అందు సుఖాసీనుఁడైనయవ్వరుణేంద్రు, నంబుధుల్ నాల్గును నధికభక్తిఁ
గాళింది నర్మద గంగ గోదావరి, విదిశ విపాశ కావేరి కృష్ణ
వేణి సరస్వతి పెన్న శైరావతి, యనఁగఁ బ్రసిద్ధంబు లయిననదులు
నదశీతెట్లాకని ఝగదీర్ఘికారలు, దిక్కులు నధకధాత్రీధరములు

ఆ. వసుమతియును దేహ♦వంతంబులై వచ్చి, మకరకూర్మశింశు♦మార సింహ
శరభసామజాది ♦ జలచరస్థలచర, తతులతోడ సంత♦తంబుఁ గొలుచు. 739

భారతము, సభా. ఆ 1 పద్య 69-71.

—♦ కుబేరసభ ♦—

క. ఘనరుచిర యింద్రసభతో, నెన యగుచు మహావిభూతి ♦ నెంతయు నొప్పుం
దన దివ్యశక్తి నాతం, డొనరఁగ నిర్మించె దాని ♦ నుత్తమ ముఖ్యలన్. 740

క. అందుఁ గుబేరుఁడు పరమానందంబున నుండు ధర్మ♦నందన విలస
న్మందార పారిజాతక, నందనమందానిలాభి ♦ నందితుఁ డగుచున్. 741

ఉ. దానికి నెయ్యుఁడై యమర ♦ వంద్యపదాంబుజుఁ డంబికాప్రియా
త్మానపమోఘరాగ్రిపరి♦పీడితకంతుఁడు భూషణీకృతా
హీనుఁ డశేషలోకగురుఁ ♦ డీశ్వరుఁ డెప్పుడు నంద యుండు నా
నానిశితాయుధాయుతస♦నాథమహాద్భుతభూతకోటితోన్. 742

భారతము, సభా. ఆ 1 పద్య 73-77.

—♦ మయసభ ♦—

క. సలిలములు లేనిచావున, వలువలు వెస నెగయఁ దిగిచి ♦ వారక తోయం
బులు గలచోటను జేలంబులు దడియఁగఁ బడియె నిజవి♦భుత్వము వఱుఁగన్. 743

భాగవతము, స్కం. 10 పద్య 824.

పీఠికాపురము

సీ. ఏకట్రిణముగ్రోల ♦ నేలేఱు ప్రవహించుఁ, బృథివికి ముత్యాల ♦ పేరు వోలె
మున్నూటయఱువది♦మూర్తిభేదములతో, విహరించు నేవీఁట ♦ వేల్పుపిండు
పీఠాంబచెలిమోగ ♦ పీఠిహుంకృతిమగ్న, ననచి కాపుండునే ♦ నగరికెలనఁ
గుంతీమహాదేవి ♦ కూర్మికేసల్లుఁడు, మాధవుం డేవీఁట ♦ మరగినాఁడు
గీ. పెద్దగవముల నేపుటు♦భేదనమున, నెలమి నిలుచుండు క్రీడావి♦హీనజఘనుఁ
డట్టి పీఠాపురముఁ జేర ♦ నరుగుదెంచె, బరమశైవుండు శ్రీపరా♦శరసుతుండు.
క. వాఁడకేళింపుమట్టు నె♦న్నడిమిచాను, దళములగుమును బోలె సం♦తతముఁ బాలు
వేణికాసారణములయందు ♦ విస్మయముగ, జగతి నెక్కుడివేలేటి♦సాటినదులు. 745
సీ. ఏఁటేఁట బరిపీట ♦ నిరుగారుచుఁ బండుఁ, బ్రాసంగువరిచేలఁ ♦ బసిఁడి వానఁ
బరిపాకమున వేయు ♦ పనస పండులతావి, యిందిరముఖస ♦ వింపు నేయు

వేఁబోఁకఁబోలుపాపు ♦ వింధ్యాద్రిపవనంబు, పోఁకపుష్పలతావిఁ ♦ బుక్కిలించు
వేశ్యనాటికలందు ♦ విహరించు వలరాజు, ననయంబుఁ జెఱకువి♦ల్లును ధరించు
గీ. నారదంబులవలపు పొ♦న్నలఁ బెనంగి, విచికిలామోదములతోడ ♦ వియ్యమందుఁ
బాటలీపుష్పకేతకీ ♦ పరిమళములు, పొదలవిలసిల్లుఁ బీఠికా♦పురమునందు. 746

భీమేశ్వరపురాణము, ఆ 2 పద్య 52-54.

సీ. పాదగయాక్షేత్ర ♦ పరమపవిత్రంబు, పురుహూతికాంబకుఁ ♦ బుట్టినిల్లు
యోగానదీజలా♦పూతతటాకానీక, మఖిలశక్తులకు వి♦హారభూమి
తోరంపులవణపా♦థోనిధితీరంబు, నిర్మలగౌతమీ♦నికటసీమ
కుంతిమాధవుదేవు ♦ గురుతరస్థానంబు, విలసితభీమమం♦డలతలంబు
గీ. సేతుకాశీప్రయాగాద్య♦శేష దివ్య, తీర్థరాజంబులందుఁ బ్ర♦తిష్ఠ గాంచి
సకలదోషాపనోదక♦శక్తి నలరు, పుణ్యసారంబు పీఠికా♦పురవరంబు. 747
సీ. చక్రవాళాహార్య♦జలధితుల్యోన్నత, ప్రాకారపరిఖావి♦రాజితంబు
సాంద్రముక్తాసౌధ♦ చంద్రశాలానేక, భర్మనిర్మితహర్మ్య ♦ శర్మదంబు
కరిసైంధవాందోళి ♦ కాధేనుధనధాన్య, వనదేవగృహసరో♦వర్ణితంబు
విమలచాతుర్వర్ణ్య ♦ విద్వత్కవిశ్రేష్ఠ, భటనటామాత్యవి♦స్ఫారితంబు
గీ. రాజమాహేంద్రవరదుర్గ ♦ రాజ్యభూరి, భారసంభరణాక్రాంత♦భాసమాన
రావు మాధవనృపహరి♦రక్షితంబు, భోగనికరంబు పీఠికా♦పురవరంబు. 748

రుక్మిణీపరిణయము, కూ. తి. ప 23-24.

సీ. ఎలమిచే శ్రీకుక్కు♦టేశ్వర శ్రీకుంతి, మాధవస్వామి లే♦మరనిచోటు
హితమూని రాజరా♦జేశ్వరీపురుహూతి, కాశక్తు లభివృద్ధి ♦ గఱపుతావు
గడఁగి యేలామహా♦కల్లోలిని సతంబు, నెసఁగి చుట్టును బ్రవ♦హించునెలవు
ప్రతినవట్టినరీతిఁ ♦ బాదగయాక్షేత్ర, మోపి పితౄణము♦ల్బాపునికి
గీ. మఱియు నెల్లెడ నాల్గుసీ♦మలకు నడుమఁ, దరిసి ముగ్గాలు నలువది♦దైవతములు
కృపను రాజేంద్రునకు జయం♦బిచ్చు చక్కి, విభవశుభవృద్ధికరము శ్రీ♦పీఠపురము.
శా. ఖ్యాతశ్రీఁ ద్రిజగత్ప్రభూతమహిమం♦బౌ కుక్కుటేశాకృతి
జ్యోతిర్లింగము చుట్టుఁ బావనముగ ♦ వ్యాఖ్యాతంబూ భాగమా
పాతాళంబుగనంచు నంచితమతిం ♦ బ్రాజ్ఞుల్ ప్రశంసింతు రా
పూతక్షేత్రము పీఠికానగర ము♦ప్పన్ యామ్యదిక్కాశియై. 750
సీ. దుర్భిక్షమహాద్యక్షు ♦ దుర్వారశరభంబు, వైరివారిదవార♦మారుతంబు
ఆపదంధతమసా♦హారణప్రభాతంబు, పాపమత్తేభేంద్ర ♦ సాకలంబు

విజ్ఞానచంద్రికా ♦ విలసనేంమూదయుం, బైశ్వర్యవనవసం♦తాగమంబు
ఘనపుణ్యసస్యరా♦శ్యమకాలవర్షంబు, ముక్తికన్యోద్వాహ ♦ ముఖ్యలగ్న
గీ. మచటి కరుదెంచు జనులక♦యత్నసిద్ధఫలము శ్రీకుంతిమాధవ♦స్వామి దివ్య
మందిరవిమానదేదీప్య♦మానవిపుల, ధామధామసుదర్శన ♦ దర్శనంబు. 751
రామరాయవిలాసము, ఆ 1 ప 64–66.

సర్పపురము

సీ. శ్రీసుదర్శనశంఖ ♦ చిహ్నాంకితముగాక, యెపుడు మిన్నకయున్న ♦ యిల్లు లేదు
బహుళోర్ధ్వపుండ్రసం♦పదలేక వృథయైన, ఫాలరేఖలతోటి ♦ ప్రజయు లేదు
వైష్ణవోత్తమభాగ♦వతసాత్త్వికులగోష్ఠి, వెలియైనవాటికా ♦ వేదిలేదు
నలిసేతురుండు భావ♦నారాయణస్వామిc, దప్పించి పరదైవ♦తంబు లేదు
గీ. పరమగీర్వాణయాగవై♦భవము నెలవు, నిఖిలకల్యాణగుణకేలి ♦ నిలయ మనఘ
దివ్యములు నూటయెనిమిది ♦ తిరుపతులకుc, బరమపదమైన శ్రీసర్ప♦పురమునందు.
భీమేశ్వరపురాణము, ఆ 2 పద్య 65, 66.

కాకినాడ

సీ. చంద్రశాలాగ్రవ ♦ సద్వధూచిత్రిక, రచనాముకురభూత♦రాజబింబ
పతిమృదుమధురగా ♦ నానుగుణమృదంగ, రావదభ్రితరంగ♦రవకదంబ
మవనీసుధాజగ్ధి ♦ నివహసకృత్ప్రాత, సవహోమధూమమ♦హాస్పదవృతశంబ
మురుసుధామయసౌధ ♦ యూథసమాలోక, నరజతాద్రిగవేషి ♦ హారికలంబ
గీ. మాత్రివిష్టపవాస్తవ్య ♦ నేత్రచిత్రి, దీపికాస్తంభజృంభణా♦దిగతభీక
కజ్జశాభ్యాశగచ్ఛద♦ఖిలసుపర్వ,గణము శ్రీకాకినాడ ప♦ట్టణము దనరు. 753
సుమనోమనోభిరంజనము, ఆ 1 ప 5.

దక్షారామము

సీ. కామ్యార్థఫలసమ♦త్కరకల్పతరువాటి, దళితపాతకకోటి ♦ దక్షవాటి
పరిణుతకల్యాణైక ♦ గుణమణివ్రజపేటి, ధాత్రీకటీశాటి ♦ దక్షవాటి
సమ్మనీందారిరామ ♦ సస్యమేఘస్ఫోటి, దమితరోగనిశాటి ♦ దక్షవాటి
రథవిమానాతప♦త్రపతాకగజఘోటి, తాపాద్రిశతకోటి ♦ దక్షవాటి
గీ. దర్పితాకాలతాకోటి ♦ దక్షవాటి, దనరు నిగమావిపురిచేటి ♦ దక్షవాటి
ద్వారసేవితకర్ణాటి ♦ దక్షవాటి, రక్షితేందుకిరీటి శ్రీ♦దక్షవాటి. 754
రుక్మాంగదచరిత్రము, ఆ 1 ప 28.

గీ. దక్షవాటికఁ బశ్చిమ♦ద్వారభూమిఁ, బ్రతివసించును సర్వాంగ♦రమ్య యగుచు
సేవకులపాలి సురశాఖి♦ పూవుఁబోఁడి, కోమలాఢ్యేందుధనుకొమ్మ♦ గోగులమ్మ.

గీ. దక్షపురమునను త్తర♦ ద్వారమందు, నూర్జితంబుగ నుండు మ♦హోజ్జ్వలాంగి
కామితార్థైకసంకల్ప♦ కల్పవల్లి, మహితసుగుణమతల్లి శ్రీ♦చుండతల్లి. 755

క. సారమతిదక్షవాటిక, తూరుపుగవనిన్ బ్రసిద్ధి♦తో వసియించున్
హేరాళక్రీడాసంచారిణి నూకాంబ భక్త♦ జనరక్షణకై. 756

క. మట్టయినయట్టి దక్షుని, పట్టణమున దక్షిణంబు♦ పార్శ్వపుఁ గవనిన్
నెట్టుకొని వెలసి నిలిచిన, ఘుట్టాంబికఁ గొల్వఁ గలుగుఁ♦ గామితఫలముల్. 757

గీ. పృథివిఁ బదునెనిమిదియోగ♦ పీఠశక్తి, గణములోన నెంచ సర్వశృం♦గారయగుచు
భీమనాథునిసన్నిధిఁ♦ బ్రేమ వెలయు, మాణికాదేవి సకల క♦ల్యాణమూర్తి. 758

ఉ. ఏదెసఁ జూచినన్ విబుధు♦ లేదెసఁ జూచిన మౌనిమండలం
బేదెసఁ జూచినన్ హరిద♦ధీశ్వరవర్గము వాసవాది యం
దేదెసఁ జూచిన న్నవమ♦హేశ్వరమూర్తులు శ్రీనికుంభకుం
భోదరతండు భృంగిరిటి♦హాహాహూకహాహులు దక్షవాటికన్. 759

సీ. అగ్రజుండైనను♦ నంత్యజుండైనను, బూఁబోఁడియైనను♦ బురుషుఁడైనఁ
బరమమూర్ఖుండైనఁ♦ బండితుండైనను, దారిద్ర్యగుండైన♦ ధనికుఁడైనఁ
బలవంతుఁడైనను♦ బలహీనుఁడైనను, బ్రాయంపువాఁడైనఁ♦ బంగువైన
నాస్తికుండైనను♦ ననృతవాదియునైనఁ బరఁగగార్దభమైనఁ♦ బందియైనఁ
గీ. గీటకంబైన బకమైనఁ♦ గ్రిమియునైనఁ, బాదపంబైనఁ దృణమైనఁ♦ బ్రాణరహిత
మై రహించి దక్షవనచతు♦ర్ద్వారసీమఁ, బొందుఁ గైవల్యకల్యాణ♦ భోగలక్ష్మి. 760

సీ. దక్షవాటీమహా♦స్థానంబులోఁ లేని, యమరులే స్థానంబు♦ నందు లేరు
దక్షవాటీమహా♦స్థానంబులోఁ లేని, యర్థమే స్థానంబు♦ నందు లేదు
దక్షవాటీమహా♦స్థానంబులోఁ లేని, యమృతమే స్థానంబు♦నందు లేదు
దక్షవాటీమహా♦స్థానంబులోఁ లేని, యజ్ఞమే స్థానంబు♦నందు లేదు
గీ. దక్షవాటిక సకల తీ♦ర్థముల కిరవు, దక్షవాటికసకలవి♦ద్యలకు గరిడి
దక్షవాటిక విభవంబు♦ తానకంబు, దక్షవాటిక శివునియం♦తఃపురంబు. 761

భీమేశ్వరపురాణము, ఆ 1, 6.

రాజమహేంద్రపురము

సీ. కమలాచలాగ్రమా • ర్కండేయశివశిర, శ్శశిచంద్రికాధౌత • సౌధపంక్తి
గోదావరీపుణ్య • కూలంకషాజల, స్ఫారితశ్రీమదరి • పాదయుగళి
జలదదఘ్నోన్నత • ప్రాకారపరివేష, గండూషితాజాండ • మండలంబు
గంధదంతావళీ • గ్రైవేయఘంటికా, ఠంకారముఖరఘం • టాపథంబు
గీ. రాజబింబాననానూత్న • రత్నపేటి, వీరరాహుత్తసుభటకం • ఠీరవాద్రి
వేమభూపాలరాజ్యాభి • వృద్ధికరము, సాంద్రవిభవంబు రాజమ • హేంద్రపురము. 762
భీమేశ్వరపురాణము, ఆ 1 ప 42.

సీ. ఉండు నేవీటు మా • ర్కండేయమునినాథ, సజ్జలింగ ప్రసంగ • శాసనుండు
ప్రవహించు నేవీటి • పశ్చిమప్రాకార, మొరసి గంగమ్మ సా • గరముకొమ్మ
యావిర్భవించినాఁ • డేవీటికోటలో, బలభేది మదనగో • పాలమూర్తి
పాలించు నేవీటి • ప్రాగుదక్కోణంబు, సుమబోటి శ్రీముల్ల • గౌరిశక్తి
ప్రబలధారాసురత్రాణ • భద్రజాతి, కరిఘటాహైన్యదుస్సాధ • కనకలోహ
గీ. గోపురద్వారకవాటప్ర • పిపిత మతి, సాంద్రవిభవంబు రాజమ • హేంద్రపురము.
కాశీఖండము, పద్య 58.

ఉ. రాజిలు వేగినాటి కప • రాజితమైనది రాజధాని శ్రీ
రాజమహేంద్రిపట్టణము • రాజనరేంద్రునిచేతఁ బాలితం
బై జగతీసతీగళము • నందును గౌతమితోడఁ దాలిబో
లై జిగిమించు వాఙ్ధవ ర • మాధిప వీర కవీశవంద్యమై. 764

ఉ. బంగరుగిండ్లొ యయ్యమృత • భావితకుంభములో యనంగ నొ
ప్పం గమలాఫలంబులవి • పాల్పుగఁ దత్పరిమాణకాంచనా
ప్తిం గననట్టివారుకని • పింప రటం చెటిఁగించు నెందు శ్రీ
సంగతి రాణ్మహేంద్రపురి • సంపదుదంచితలీల మించదే. 765

మ. తమ జాతు ల్వరికింప నేటి కిట ని • చ్చల్ సర్వవర్ణస్థులున్
సములై మించెద రంచుఁ దెల్పనో యనం • జానొందె నాబాలవృ
ద్ధముగా వందలు నాగ్నిహోత్రులుగనే • దైవారుచుం ద్రారచి
త్రము శ్రీరాజమహేంద్రపత్తనము సం • స్తవ్యంబు గాదేరికిన్. 766

ఉ. ఏనపతిం గనుంగొనిన • నిప్పురి నొప్పుగ నావకాయనా
[illegible] గాయదగు • పూఁగుచు నూని[illegible]లోన పిసలిస్

మావిడియుం గదాయటులె ♦ మాన్యమికౌనన మించి యచ్ఛమై
సేవిత మెల్లవారికగు ♦ సిద్ధరసాయనమాయనంగడున్. 767

ఉ. రాజమహేంద్రిపూర్వరము ♦ రమ్యమగుం బతకంబుగాఁగవి
భ్రాజితగౌతమీమణిస♦రంబునఁ దత్పురలక్ష్మిప్రౌఢయై
శ్రీజగతుల్ సుభాగ్యయుతుఁ ♦ జెందెడుచంద మెఱింగి కాంచెడున్
దా జలజాక్షియై యునికిఁ ♦ దామరసాక్షిని నుత్పలాక్షియై. 768

ఉ. అంగుగమాయలేఁడి మఱి ♦ యంగన యయ్యెనొనా మృగాక్షి చి
త్రాంగి సపత్నిపుత్రకునిఁ ♦ దామరసాంబకుఁ గోరి రామి సా
రంగధరుండు దన్ జెఱిచె ♦ నంచును దబ్బఱలాడి కేలుగా
ళ్ళం గొఱగాకయుండఁగ వె♦లార్చుట దండనుగొండదెల్పెడున్. 769

మ. ధర సారంగధరుం డదోషుఁడని త♦త్సాక్ష్యంబునుం దెల్ప వ
చ్చిగొనా నుత్తరదక్షిణంబుల నొగిన్ ♦ శ్రీయన్మృకండూద్భవే
శ్వరుఁడున్ శ్రీపతియౌ జనార్దనుఁడు ని♦శ్చల్ పొల్తు రెద్దానికా
పురమే రాజమహేంద్రనామమున నె♦ప్డుం జూడ నొప్పుం గడున్. 770

ఉ. ఐదువరాలు రూపఱమ♦హైదువరాలగు నంత నట్లుగా
నైదువరా లదెంతవఱ♦కైనను నైదువరాలుగానొగిన్
గాఁదగుఁ బెంపుగాననిల♦నాకము రాజమహేంద్రిపత్తనం
బేదయివాఱు నిత్యశుభ♦వృద్ధి సువిశ్రుతిగౌతమీతటిన్. 771

కుమారనృసింహము, ఆ 2.

ఏలూరు

సీ. బహురత్నవిరచిత ♦ ప్రాసాదములచేత, రమణీయమగు గోపు♦రములచేత
యిందిరాకరదివ్య ♦ మందిరంబులచేత, సుకరకపోతపా♦లికలచేత
తపనీయమయదేవ♦తాధామములచేత, పటువజ్రసోపాన ♦ పటలిచేత
భర్మశైలోన్నత ♦ ప్రాకారములచేత, దివిజేంద్రనీలవే♦దికలచేత
గీ. విమలపద్మాకరోద్యాన ♦ సమితిచేత, గంధగజవాజిధేనుసం♦ఘములచేత
ధరణిసురముఖ్యసజ్జనో♦త్తములచేత, భవ్యగతిఁబొల్చు నేలూరి ♦ పట్టణంబు. 772

శివలీలావిలాసము, ఆ 1 ప 63.

నూజవీడు

సీ. ద్విజరాజకేతన ♦ ద్విజరాజధరసిత, ద్విజవాహసన్నిభ ♦ ద్విజగణంబు
కార్తవీర్యార్జున ♦ కార్తికేయార్జున, కీర్తితక్షత్రియ ♦ వర్తనంబు

రాజీవరదచుహో ♦ రాశీవనిధిరాజ, రాజసమ్మితవణి ♦ గ్రాజితంబు
కర్షణాంచితబాహు ♦ దర్శితవైరి సంకర్షణామిత సత్వ♦కర్షకంబు
గీ. చటులవిక్రమపటురట♦ద్భటచయంబు, నటవిటశ్రేణిరంజిత ♦ నరచయంబు
మత్తవేదండతండంబు ♦ మహితచక్రి, తురగనికరంబు నూజివీ♦ట్పురవరంబు. 773

వల్లవీపల్లవోల్లాసము, ఆ 1 ప 12.

ఆగిరిపల్లి

సీ. మహనీయవిజ్ఞాన ♦ మహిమముగ్రవైష్ణవ, నిత్యసూరిశ్రేణి ♦ నివ్వటిల్లఁగ
దివ్యపద్మోత్పల ♦ దేదీప్యమానవా, రాహపుష్కరిణీశ♦రజ జెలంగ
వేదశాస్త్రపురాణ ♦ వేదాంతవిద్వన్న, స్మార్తమహానీశ్వర ♦ సమితి మెలఁగ
శుకపికారావసం♦శోభితానోకహా, సురుచిరక్రీడాద్రి ♦ సొంపు గనఁగ
గీ. విధిశివాదిసమస్తవి♦బుధవరేణ్య, సేవితాంబుజపదనార ♦ సింహమూర్తి
సంగతావాసమై శ్రీశ♦సదన మనఁగఁ, బరఁగు మేదిని నాగిరి ♦పల్లిపురము. 774

వల్లవీపల్లవోల్లాసము, ఆ 1 ప 36.

సోమరాజుపల్లి

సీ. లవణాబ్ధివేలాహే♦లాకాంచియగునంధ్ర, ధరణిమండలికి ము♦త్యాలజల్లి
సంగ్రామపార్థరా♦జన్యరాజ్యశ్రీకిఁ, బెంపుమీఱినజగ♦జంపువెల్లి
దాతలు సమదంచి♦తప్రసూనములుగాఁ, గామితార్థములిచ్చు ♦ కల్పవల్లి
యఱువదినాల్గువి♦ద్యలకు నపూర్వఘం, టాపథంబైన ప♦ట్టణమతల్లి
గీ. పంటనృపకౌస్తుభములకుఁ ♦ బాలవెల్లి, కదనజయలక్ష్మితోలుచూలు ♦ గన్నతల్లి
విపులభుజగర్వదర్పిత ♦ విమతరాజ, రాజిహృద్భల్లి ధరసోమ♦రాజుపల్లి. 775

శకుంతలాపరిణయము, ఆ 1.

బొబ్బిలి

సీ. శౌర్యవ్యాదివసియార్వ ♦ గుమిదొరగానిడ్డ, బలితంపులగ్గడిఁ♦పులబెడంగు
మొనలు గామలఁచితీ♦ర్చినవీలిశాసప్ర, గురిరాతిదంచిన ♦ గుళ్లసొబగు
నూటెక్కాకలదేరి ♦ జాసైనజిగుటటం, బలి గాచు పెనముల ♦ పదనుతీరు
యీఁగకాలంతైన ♦ దొత్తిపారనిగురి, నలవోనిగుండుకో♦పులయొయార

గీ. మారసాలకలితశీరనీర, పరిలసత్సకలికమతాహి భయదపరిఘ
యగుర బొబ్బిలికోటమాహాత్మ్యమరయ, నబ్బురము నింపదే యెంతకైన నహహ.

ఉ. బెబ్బులివీసమైన మెలిపెట్టి తెమల్పఁగవచ్చుఁగాని హా
నిబ్బరగండఁడైన ధరణీపతిరావుకులీనుఁడేలునా
బొబ్బిలికోటపై నడచి పోరగరాదు కిరీటికైన మా
యబ్బపదంబులాన నిజమాడెద హైదరుజంగుసాహెబూ. 777

రంగారాయచరిత్ర, ఆ 2 ప 21.

పలివెల

సీ. కుంభసంభవునాజ్ఞకును మీర కిందుండి, కర మర్థి కొప్పులింగంబునకును
రంభాదికామినీరమ్యవంశజులైన, కంజనేత్రలఁ దెచ్చి కానుకిచ్చెఁ
దత్కాంతలీనరాస్థలి నింద్రశేఖరుండంభ, గురుకుచకుంభలై కొప్పులింగ
మున కెంచ నాట్య మిమ్ముగ సల్పుచుందురు, ప్రతిదినంబున మహాప్రౌఢి మెఱయ

గీ. దక్షవాటీపురంబులోఁ దనరుచున్న, చంద్రముఖులట్లు పల్వెలస్థానమునను
భాసురేశ్వరమన్మథప్రబలగీతి, చాన లన నిల్చి రమరమానిను లనంగ. 778

చ. మొదలనుపద్మసూతి నవమోహినులా తెలగంటికొమ్మలన్
ముదమున దాగచించి సుమనోహరమూర్తి దక్షవాటి కా
సుదతులగానొసర్చి యట సొంపునఁ బల్వెలవారకాంతలన్
గదలకఁదా సృజించెఁ గరకౌశల మొప్పచునుండ మానినీ. 779

ఉ. శ్రీమహితప్రభావులు ప్రసిద్ధిగ నిందు వసించుమానవుల్
స్వామి సదాశివుండు గడు వర్ణనసేయఁగఁ గొప్పులింగమీ
భూమి సహస్తముసే శివుని పొల్పుపహించిన మోక్షలక్ష్మి సే
మమని చెప్పసేర్తు లట కేతుణ పల్వెలభోగసౌఖ్యముల్. 780

చ. జలజభవాండభాండమున సన్నుతికెక్కిన ముక్తులందువన్
వలసిననొక్కముల్ గలుగు వారిజలోచన కౌశికానదీ
జలములయందు గ్రుంకు లిడి సంతతమున్ భయభక్తిమీఱఁగాఁ
బలివెలకొప్పులింగమును బ్రార్థనఁజేసినవారి కెంతయున్. 781

ఉ. పంకజపత్రనేత్ర విను పల్వెలలోపల వేశ్యవాటిలో
ఱంకని యెవ్వఁడేఁ బలుకు రంగుగవారిని బట్టి [illegible]
శ్శంకను సౌరెమాతలును చంద్రకతారకతారకాలబా
[illegible] యున్. 782

చ. కుసుమసుగంధముల్ సొగసు ♦ గుల్కెడుచూపులు తీయమోవియున్
గసగసిప్రౌఢవాక్యములు ♦ గంధకరీంద్రసమానయానముల్
గొసరిపడంకుకొనులును ♦ గుత్తపుగుబ్బలు ముద్దుమోములున్
పొసఁగఁగఁగల్గుకామినులె ♦ పొందుగఁ బల్వెలపట్టణంబునన్. 783

ఒడయనంబివిలాసము, ఆ 6 పే 112.

జగన్నాథము

సీ. తతధూపధూమవి♦స్తారితాంభోధర, పటలోన్నతధ్వజ ♦ పటయుతంబు
హరినీలమరకత ♦ కురువిందవిద్రుమ, కృతమణిస్తంభసు♦శ్రీపదంబు
తప్తహాటకనిర్మి♦తద్వారబంధబం,ధురవజ్రకీలితా♦రరయుగంబు
సఖిలదిగ్దేశాగ♦తానేకమానవ, మహితసింహద్వార ♦ మంటపంబు
గీ. విశ్వకర్మతపోబలా ♦ విష్కృతంబు, సర్వగీర్వాణసంఘాత ♦ సన్నుతంబు
నగు జగన్నాథదేవు దే♦వాలయంబుఁ, గాంచియారాజుకృతనమ♦స్కారణుఁడగుచు

వాసవదత్తాపరిణయము, ఆ 4 పద్య 71.

సీ. తతసరిర్ఝరచర♦త్సితగరుద్వరగరు,ద్భవమరుత్పదసర♦ద్ద్విజవార
మతిలసద్వదనస♦న్మతిమిషత్పరిహాస,త్పతివసద్రతిహాస♦త్సుతనుజాత
మఖిలలద్దరదల♦త్సుభవలత్సుమగల,న్మధుమిళర్ఝరఫల♦న్మహిజజాల
మచలహృత్పికగహ♦ద్రుమబృహత్కుసుమభృ,త్కలువహృద్ధరణిభృ♦త్కలితసిద్ధ
గీ. మవ్యయానందగాయక♦శ్రావ్యగాన, భవ్యసౌధాగ్రనిర్మిత ♦ నవ్యకాంతి
దివ్యచంద్రశిలాగార ♦ దివ్యభూసు, సేవ్యమౌ జగన్నాథ♦సీమఁ గాంచి. 785

సర్వకామదాపరిణయము, ఆ 2.

సీ. నలినాక్షునాసతి ♦ బలవత్తరంబు త,న్ముఖతోనశిష్టాన్న ♦ భోజనము వ
ర్ణాశ్రమాచార ♦ విర్ణయుం బిందులే, దా నిగవంతుండు ♦ పాశ్రవంబు
తనర నన్నము బ్రహ్మ♦మను శ్రుతివాక్యార్థ, మనువరమాద్వైత ♦ మాదరాతి
రేకంబునస్ఫుటీక♦రించె నిచ్చట నిది, యా వేదమౌని ♦ వ్యాజ్యము హిను
గీ. మహాహ యిక్కోవ్వ పాశినివేది ♦ తాన్నము భువనేశ్వరక్షేత్రమందుఁ ద♦ వేశ్వరవిని
వేదితాన్నము మదిశంక ♦ విడిచి కుడువ, నప్పుఁ గుడిచిన సద్గతి♦నప్పు మది నుం.

బలరామక్షేత్రమాహాత్మ్యము, ఆ 2.

హస్తినాపురము

(ఢిల్లీ)

సీ. శ్రీరమణాంగుష్ఠ ♦ శిఖరేంద్రమథితావ,రణపయోధిజసుధా♦రస మనంగ
భువనరక్షక సదా♦శివ సిద్ధయోగీంద్ర, సంభృత సిద్ధగ♦సం బనంగ
భూరిమేఘాళి వి♦స్ఫుటపత్త్ర పుష్కరా,ళిందపూరిత మక♦రంద మనఁగ
ధరణీవధూమహీ♦ధర పయోధరభాగ, లక్షితక్షౌమ చే♦లం బనంగఁ
గీ. దనరు గంగాతరంగిణీ♦తటమునందు వెలయుఁ ద్రిభువనవిఖ్యాత ♦ విభవవిజిత
దేవతాపురభోగవ♦తీపుర క్షు,మాపనానాపురము హస్తి♦నాపురంబు. 787

దశావతారచరిత్రము.

మ. కేల దుర్వీన్ బలగర్వితాహితకచ♦గ్రాహోగ్రహోద్యద్భుజా
ర్గళరాజద్ద్విజరాజగోత్ర శిఖర♦ద్రాజన్యసౌజన్య పు
ష్కలసద్వస్తు సమస్తహస్తినగరా♦ఖ్య ప్రఖ్య రాజన్వతీ
తిలకం బంగకళింగవంగముఖ ది♦గ్దేశాధిపాశాస్యమై. 788
మ. స్ఫురదాకాశతరంగిణీ మధురవాః ♦ పూరమ్మొలం ద్రావఁగాఁ
గరమభ్రమ్మున కెత్తి హత్తిన మహా♦గంధేభరాజంబనన్
హరినీలద్యుతి తీవ్రవప్రవలయం♦బై యున్నత ద్వారగో
పురమై హస్తిపురంబు పేరనఁ బెం♦పుం గూర్చు నశ్రాంతమున్. 789
సీ. చూపట్టు నొకవీథి ♦ సుకుమారతరపద,క్రమణ మాతంగచం♦గములగములు
కనుపట్టు నొకవీథి ♦ ఘణఘణక్వణ రణ,ద్ఘంటికారవళితాం♦గములగములు
సనిపించు నొకవీథిఁ ♦ జక్రచంక్రమణాది, గమన దుర్గమ తురం♦గములగములు
మొనసూపు నొకవీథి ♦ ఘనభుజార్గళనిర,ర్గళ వాహినీపుంగ♦వములగములు
గీ. తివురు నొకవీథి బధిరిత♦దిగిభరాజ, కర్ణకోటరపాటన ♦ క్రమసమగ్ర
పటహ డిండిమ భేరికా♦పణవమర్దళప్రముఖ వాద్యవాద్య కో♦లాహలములు.

శకుంతలాపరిణయము, కృష్ణ. ఆ 1 ప 48.

వ్రేపల్లె

మ. యమునాతీరమునందు బృందదరి బా♦గొప్పల్లె రేపల్లె నాఁ
బరఁగున్ గొల్లలపల్లె తజ్జనులసౌ♦భాగ్యంబు వర్ణింపఁ మొ

ల్లమిగా నందఱు గొల్లలాడుచుఁదు పా♦లస్నాత తస్నేతయై
యమితానందుఁడు నందుఁ డందు దగు దే♦వాధీశభోగంబులన్. 791

సీ. తీరుగాఁ గైసేయు ♦ దేవులచందానఁ బొదుగులతోఁటి యా♦కదుపు లమరఁ
గనుగొనక మదించు ♦ గజములకైవడి, గొమ్ములవృషభము♦ల్ క్రుమ్ము మిగులఁ
జివ్వకు నటుగాలుఁ♦ద్రవ్వువీరులకిత, జలపోరిపెనఁగు కో♦డెలు చెలంగఁ
జెంగుపఁగాఁటు తు♦రంగములవితానఁ, జూరుకైన లేగలు ♦ సొంపు మిగుల
గీ. నడిచెను చతురంగబలములై ♦ యతిశయిల్లు, మొల్లమైయున్న రేపల్లె ♦ నల్లుకొన్న
ఫలితవనములు కోటలై ♦ పరిఘవిల్ల, నందుఁ జెలువొందు నందుఁ డా♦నంద మొంది.

రాధామాధవసంవాదము.

కంచి

సీ. మురువుగ నేర్తురు ♦ మూలకాపటికిగాఁ, జికురబంధములీగి ♦ జీరువాఱఁ
బొన్నపువ్వులఁబోలు ♦ పొక్కిళ్లుబయలుగాఁ, గట్టనేర్తురు చీర ♦ కటిభరమునఁ
దొడువంగ నేర్తురు ♦ నిడుద్రేలుఁ జెవులందు, నవతంసకంబుగా ♦ నల్లిపువ్వ
పచరింప నేర్తురు ♦ పదియాఱువన్నెల, పసిఁడిపాదంబులఁ ♦ బట్టుచేలఁ
గీ. బద్మ్యోదయము నిగ్గుఁ బాలిండ్లఁ ♦ బ్రాకనీక,తఱచు పూయుదు రొడల గం♦ధంబుఁ
బసుపు, బందికత్తెలం సురతప్ర♦పంచవేళఁ గంచియఖవత లసమాస్త్ర♦ఖడ్గలతలు.

కాశీఖండము, ఆ 3 ప 109.

క. నరుఁ డొక పుణ్యముఁ జేసినఁ, బరువడి నది కోటిగుణిత♦ఫలదం బగుటన్
ధరఁ బుణ్యకోటియనఁగాఁ, బరఁగుం గాంచీపురంబు ♦ ప్రతియే పురముల్. 794

సీ. ఘనతరసౌధాగ్ర ♦ కనకకుంభము లవి, కమలమిత్త్రనివృత్త్య ♦ కరణిఁ జూపఁ
బ్రాకావకీలిత ♦ బహురత్నదీధితు, లింద్రచాపంబుల ♦ నీనుచుండఁ
బ్రతిమందిరధ్వజ♦పటుశీతపవనంబు, సిద్ధదంపతులమై ♦ సేదఁ దేర్ప
గంధసింధురతురం♦గములసాహిణములు, శ్రీకాంతకే కాంత ♦ సీచుగాఁగ
గీ. నాపణంబులఁ బచరించు♦నట్టి సరకు,లగ్గపతివైభవంబుల ♦ నపహసింప
రమ్యమైయున్న కాంచీపు♦రంబుతోడ; నితరపురముల నుపమింప ♦ నెట్లువచ్చు.

విక్రమార్కచరిత్రము, ఆ 7 ప 117, 118.

సీ. ఏపట్టణము ముక్తి♦హేతు సప్తపురాంత,రభిగణనాతి వి♦ఖ్యాతశాలి
ఏపట్టణము ఖేల♦దేకామ్రవిభు శిర,స్సింధు మత్సరిసర♦శ్శ్రీవిభాసి
ఏపట్టణము సము♦దీర్ణ కామాక్షీ త,పఃపరిపాకసం♦పద్విధాయి
ఏపట్టణము సరి♦ద్రూపవాగ్దేవతా, సంశ్రయాంచితసదు♦స్తద్విజాళి

తే. బ్రహ్మయజ్ఞపహోమ ♦ పరిమళసహ్యజాత సాక్షాత్పరబ్రహ్మ ♦ సన్నిధాన
భాగ్యసౌభాగ్యయోగ్య మే ♦ పట్టణంబు, పుణ్యతరమైన యాకాంచి ♦ పురముఁ గనియె.
కళాపూర్ణోదయము, ఆ 2 పద్య 180.

సీ. వెలయ నేవీడు ని ♦ ర్మలధర్మమహిమచే, ధాత్రి సత్యవ్రత ♦ క్షేత్ర మనఁగఁ
బ్రవహించె నెందు వే ♦ దవతి పేరిట బ్రహ్మ; దేవునింతి సరస్వ ♦ తీస్రవంతి
కావించె నెచట ని ♦ ష్కామధీమహితుఁడై, హరిగుఱించి విరించి ♦ యధ్వరంబుఁ
జవిచూచె నెచ్చోట ♦ సవనాగ్నిహుత మహా, హుతి హవిస్సారమ ♦ బ్జోదరుఁడు
గీ. కటకమాత్రంబె యది విశం ♦ కటజలగ్రహాగ్రిణ విగ్రహోయస్త ♦ హస్తివరద
చిరదయావాల మోక్షల ♦ క్ష్మీవిశాల, కటితటీసూత్ర కళ్యాణ ♦ కాంచి కాంచి. 797

శా. ఆ కాంచీనగరీమణి న్వెలయు సా ♦ హో నారికేళంబు ల
స్తోకాసేకరసాలసాలపనసా ♦ శోకార్జునక్షీరరం
భాకమ్రక్రముకప్రియాళుబదరీ ♦ భల్లాతకప్రస్ఫుర
న్నాకక్ష్మారుహవాటిఁ గూటిజగదా ♦ నందంబుగా నెప్పుడున్. 798
వైజయంతీవిలాసము, ఆ 2 ప 65.

కాళహస్తి

సీ. సంసారఘోరదో ♦ చ్చాటువానలకీల, కలుషసంచయతామ్ర ♦ గంధకంబు
కామలతామూల ♦ కందకుద్దాలంబు, సంకల్పపాషాణ ♦ టంకముఖము
రాగశాలివనాంకు ♦ రకడంగరీయంబు, శంకాకళంకభు ♦ జంగనకులి
నవమనోగోరాజ ♦ నాసికారజ్జువు, కోపనేత్రుణాఖిశి ♦ ఖోపలంబు
గీ. దివ్యదేశికహంసోప ♦ దిష్టమార్గ, నిర్గుణధ్యానసంధాన ♦ నిరుపమాన
సౌఖ్యసంపన్నసాధక ♦ జననివాస, మమృతలింగాకరము కాళ ♦ హస్తిపురము. 799

మ. జనలోకోన్నత మైన తత్పురము తూ ♦ చా తప్పకుండంగ వ
ర్ణన సేయన్ వశమౌనె గీటమున కై ♦ నం జక్రికైనన్ మదాం
ధునకైనన్ బహుజీవహంతకయినన్ ♦ దుర్వాసనం బాసి మో
క్షునిధిం గొల్ల గొనంగవచ్చునఁట పై ♦ జూడన్ విలోకించినన్. 800
కాళహస్తిమాహాత్మ్యము, ఆ 1 ప 17, 20.

వేంకటగిరి

చ. నటితహరిజ్జయేందిరకు ♦ నాటకరంగ మనంతవైభవో
త్కటమగు కాలవాలము ప ♦ టస్ఫుటవిద్యల కాటపట్టు ను

ద్భటభటసింహకోటులకు ♦ భర్మమహీధరగహ్వరంబు వేం
కటగిరిపట్టణం బలరుఁ ♦ గాంతిజితామరరాజధానియై. 801

గీ. గాఢపుణ్యంబులకుఁ గాశి♦కాపురంబు, కలిత సౌభాగ్యముల కంచి♦కాపురంబు
కాంతిసంపదలకు ద్వార♦కాపురంబు, కాపురము సేయువారల ♦ కాపురంబు. 802

గీ. విప్రులునుయోధవరులుఋ♦త్విజులునచట, ననిశమును శాస్త్రజీవులై ♦ యలరుచుంద్రు
వారి ముంగిళ్లు సంతాన ♦ భూరుహములు, నాకపద మప్పురంబు సే♦న్నంగఁ దరమె.

శిశుపాలవధ, ఆ 1 పే 3.

కుంభఘోణము

గీ. తూరుపున నాలుగామడ♦మేర తామ్ర,మచట హేమాబ్జ వనిమించు♦నందుఁ గుంభ
ఘోణ మొప్పును గీర్వాణ♦కులము పొగడ, నాతటమునలక్ష్మిసర♦మతిశయిల్లు.

క. తనపేరిట ఘనతపమున, నొనరించిన మడుఁగుగాన♦నున్నది యిపుడున్
వనజనివాసిని యచ్చట, మునుకొని యది క్షేత్రములకు ♦ ముఖ్యము చంద్రా. 805

గీ. అచట నొకపూట స్నానంబు ♦ లాచరింపఁ, దనరు స్వర్గంబునాసర♦త్రియమునిల్చి
నరుఁడు పూనిక నంబుదా♦నంబుసేయఁ, బితరు లెల్లను ముక్తిసం♦ప్రీతిఁ గంద్రు.

శేషధర్మము, ఆ 4.

శ్రీవిలుబుత్తూరు

మ. లలితోద్యానపరంపరాపికశుకా♦లాపప్రతిధ్వానముల్
వలభీనీలహరిన్మణీపికశుక♦స్వానభ్రమంబూన్ప మి
న్నులతో రాయుసువర్ణసౌధముల నెం♦దుం జూడఁ జెన్నొంది శ్రీ
విలుబుత్తూరు పెలంగుఁ బాండ్యనగరో♦ర్వీరత్నసీమంతమై. 807

ఆముక్తమాల్యద, ఆ 1 ప 51.

మధురాపురము

చ. మధురమణీయకేళిఁ దన ♦ మంజుళవంజుళకుంజమంజరీ
మధురసధారలన్ రమణ ♦ మానితమానితమానినీమణీ
మధురవచోవిలాసముల ♦ మాసరమాసరమైకవాసమై
మధుర యనంగ నొక్క పురి♦మండితమామహిమండనంబునన్. 808

దశావతారచరిత్ర, ఆ 9.

ఉజ్జయిని

సీ. చెలువొందు నేపురి ♦ శృంగారమునఁ గాల, కంఠుఁ డెప్పుడు మహా♦కాలసంజ్ఞఁ
గోటిలింగంబులు ♦ కొమరారు నేపీట, సంధ్యాత్రయమహోప♦చారగరిమ
విలయాంబునిధిపూర♦ములయందు డిందక, పెనుపొందు నేపుట♦భేదనంబు
యుగయుగంబునయందు ♦ నొక్కొక్కదివ్యాభి,ధానంబు నేరాజ♦ధానిఁ బూను
గీ. నంబికాదేవి యేపట్ట♦ణంబునందు, శ్రీమహాకాళినా నుతి♦శ్రీవహించు
నట్టియుజ్జైని యోగపీ♦ఠాభిరామ,మైహికాముష్మికప్రదా♦నాద్యసీమ. 809
ఆ. ద్వారవతి యవంతి♦వారాణసి యయోధ్య, మథుర పుణ్యకోటి ♦ మాయ యనఁగ
నలఘుముక్తిదమ్ము♦లగుపట్టణములందు, నగ్రగణ్యయుజ్జ♦యనిపురంబు. 810

విక్రమార్కచరిత్రము, ఆ 2 పద్య 41, 42.

అలకాపురము

చ. అనుదినపద్మసంఖ్యలస♦దక్షయముఖ్యవిధానయుక్తమై
యనుపమనిర్జరీగణస♦మంచితగానవిశిష్టమై త్రిలో
చనమకుటేందుఖండరుచి ♦ సంచయధౌతసువర్ణహర్మ్యమై
ధనదునిపట్టణం బమరుఁ ♦ దద్దయు వస్తుసమృద్ధి నెప్పుడున్. 811

పద్మపురాణము, ఆ 3 ప 106.

సీ. ఏపట్టణమునకు ♦ నెలఁదోఁటనందనా,రామంబుచెలి చైత్ర♦రథవనంబు
క్రీడావిహారదీ♦ర్ఘిక యేపురమునకు, మధురామృతాంబువు ♦ మానసంబు
మాణిక్యముకురబిం♦బంబు కైలాసమే, నగరివారవధూజ♦నప్రతతికి
నేవీటిపొలిమేర ♦ యింతయం తనరాని, దవ్వనందున్న యు♦త్తరపుదిక్కు
గీ. పృథివిలోడవైన యప్పాటు♦భేదనంబు, రాజధానిగఁ ద్వారకా ♦ రాజమౌళి
రాజితంబైన కృపపెంపు♦ప్రాపుగాఁగ, రాజరాజు పేరను నేలె ♦ రాజసమున. 812

కాశీఖండము, ఆ 4 ప 162.

ద్వారకాపురము

సీ. త్రిదివంబుకంటె ను♦ద్దీపితంబై విశ్వ,కర్మమానససృష్టి♦కలన నగుట
యంభోధిపరిఘమై ♦ యలరార దేవతా,దులకు నసాధ్యంపు ♦ దుర్గ మగుట
తను నేలువాఁడు ని♦త్యస్థిరలక్ష్మితోఁ, బ్రాణేశుఁడై జగ♦ద్భర్త యగుట
హాటకోపశిఖిఁ గ్రాఁగి ♦ యడఁగినమద నుండు,తనయందుఁ దనుసిద్ధి ♦ ధన్యుఁడగుటఁ

తే. పుడమి కాంచి వేడ్క ♦ ధరణీతలంబున, నితరనగరములకు ♦ నెంచు లేక
యెల్లకలిమియు నమర ♦ మోదాత్త దీప్తమై, పొలుచు యాదవేంద్రు ♦ పురము నగరి.
హరివంశము, ఆ 4 ఉత్తర.

మ. ద్వారకయన్ పురీవరము ♦ దంచితకాంచనరత్నకీలిత
ద్వారకవాట మంజుకజ ♦ వాతనిరుద్ధనభశ్చరస్మరు
ద్వారకసద్ధ్వజ వ్రజమ ♦ ధఃకృతసౌరపురీసురీతిభృ
ద్వారకలంకబింబ మది ♦ వార్నిధిఁ జొప్పడి యొప్పు నెప్పుడున్. 814
చమత్కారమంజరి, ఆ 1 ప 19.

సీ. ఏదిశఁ జూచిన ♦ శ్రీవిష్ణుకల్యాణ, కల్యాణవైభవా ♦ కర్ణనములు
ఏవీధిఁ జూచిన ♦ ప్రాసాదశృంగార, శృంగారలీలాని ♦ రీక్షణములు
ఏవాడఁ జూచిన ♦ నావాసకల్పక, కల్పకసుమ రసా ♦ ఘ్రాణనములు
ఏవాటిఁ జూచిన ♦ నానారసారాల, సారాలసానిల ♦ స్పర్శనములు
గీ. ఎందుఁ జూచిన సంతతా ♦ నందజాత,నందజాతగుణాస్వాద ♦ నములు గలిగి
యారసకలేంద్రియప్రీతి ♦ నావహించు, కాఁపురంబున నా ద్వార ♦ కాపురంబు. 815
ముకుందవిలాసము, ఆ 1 ప 102.

ఉ. తారక తత్త్వవ్యాప్త్యవని ♦ తారక విప్రవృహాంతరస్థబృం
దారక పద్మలాసనృప ♦ దారక ఘోరభవార్ణవార్తిని
స్తారక సాధుయూథచర ♦ తారక నూత్నచిరత్నరత్నవ
ద్వారకమై పురాగ్ర్యమగు ♦ ద్వారక పశ్చిమవారిధిం దగున్. 816
బలరామక్షేత్రమాహాత్మ్యము, ఆ 1.

సీ. పసుపుందనపుగోడ ♦ లను విన్దఱుముమేడ, లనునందమగువాడ ♦ లను దనర్చి
తోరణాల్గ్రాలపగడాల ♦ తెగతళ్కుమొగరాల, వగగుల్కుమొగసాల ♦ లంగడముంచి
సిరిగాంచు నల్లిండ్ల ♦ దరినించు వాకిళ్ళ, నెతిమించులనగళ్లు ♦ నోలిపునెలిపి
బలుహాటకకవాట ♦ ములవాటమగుకోట, లనుదోఁటలను పేట ♦ లను జెలంగి
గీ. తొగలరాచట్టుమేల్ జిగా ♦ జిగిజిగిలెలఁ, దమ్మికెంపులయోరులఁ ♦ దగుగవనులఁ
గ్రొత్తముత్తెంపుఁజికిలిద్రు ♦ గ్గులఁ గలిమికిఁ, గాఁపురంబుగఁదగు ద్వార ♦ కాపురంబు.
శ్రీకృష్ణకల్యాణము, ఆ 3.

లంకాపురము

సీ. మహి మహిళాశిరో ♦ మణిరత్న రంజిత, నూపురం బల్ల లం ♦ కాపురంబు
[illegible] ♦ సద్మాళివిజితాల, కాపురం బల్ల లం ♦ కాపురంబు

వీరరావణలోక ♦ విజయలక్ష్మిబాలి,కాపురం బల్ల లేం♦ కాపురంబు
దప్తచామీకర♦సప్తసాలాశ్లిష్ట, గోపురం బల్ల లేం♦ కాపురంబు
గీ. నిశిచరాధిప భుజబలా♦నీతభాను, చంద్రదేవేంద్రపావక ♦ శమనదనుజ
వరుణవాయుకుబేరమా♦హేశ్వరముకు, గాంపురం బెన్ని చూడ లేం♦ కాపురంబు. 818
సీ. ఏవంకం గన లంక♦ నేణాంకరత్నాంక, మహిసమట్టంకిత ♦ మందిరమ్ము
లేదండం గనంజండ♦వేదండ రథకాండ, కోదండరథదమా♦కోటికోటు
లేచెంతం గనవింత ♦ లింపిందిరాక్రాంత, పారిజాతలతాంత ♦ పరిమళమ్ము
లేసీమగనరామ ♦ హేమాదిసురభామ, సత్కామినీమణి ♦ సంచయములు
గీ. వెలయ దేవేంద్రపురమును ♦ వెక్కిరించి, దివ్యకాబేరపురమును ♦ ధిక్కరించి
మెఱయు నవరత్నరత్నచా♦మీకరాంత, కుట్టిమంబు సురద్వేషి ♦ పట్టణంబు. 819
సరసభూపాలరాజీయము, ఆ 5.

కాశీపురము

సీ. దేవేంద్రభోగంబు ♦ సేవగింపండు గదా, కాశిలోపలం జావం♦ గలిగినతండు
ధననాయకత్వంబు ♦ ప్రస్తరింపండు గదా, కాశిలోపలం జావం ♦ గలిగినతండు
గంధర్వసౌఖ్యంబు ♦ కాంక్షసేయండు గదా, కాశిలోపలం జావం♦ గలిగినతండు
నాకలోకసుఖంబు ♦ నోకిలింపండు గదా, కాశిలోపలం జావం♦ గలిగినతండు
గీ. గరుడఖేచరయక్షురా♦క్షసభుజంగ, సిద్ధవిద్యాధరోల్లస♦చ్ఛ్రీవిభూతి
తోత్తువలెంజూడండ్లోకనాండు♦మూఁదమునవె, కాశిలోపలంజావంగం♦ గలిగినతండు.
ఉ. ఎంగిలిదిన్నపాపము మ♦హీసురహత్యయు నన్యకామినీ
సంగమదుష్కృతంబు పశు♦శాసనదోషము మాతృమస్తకం
బంగనం గొట్టినట్టి దుర♦ఘావళిం బాయును విశ్వధర్త్రపై
రంగగు కాశికాపుర♦వరంబున నిల్చుటం జేసి భూసురా! 821
ఉ. ప్రాణముతోడనుండి బహు♦భంగులం బుణ్యము లాచరించియుం
బోణిమిగాంగ మోక్షమును ♦ బొందుట దుర్లభ మగ్రజన్మ! వా
రాణసియందుం జచ్చినుక♦రంబుగం గాంచు సమస్తజంతువుల్
రాణ విరించికిం బడయ♦రానివృషధ్వజరూపసంపదల్. 822
క. విష మెక్కం దలయం మెసంగిన, విష మమృతంబై తనర్చు♦ విష [illegible] వి
ద్విషుండై యణంగుం గాశీ,విషయమునన్ దెగిన జంతు♦విసరం[illegible]. 823
చ. కరి కరితోలుం గప్పు నర♦గంబురగంబు ధరించు [illegible]
బిరవు [illegible] శాశ్వరంబుగని♦మొక్క వృ[illegible]బు [illegible] బు [illegible]

సురవర కాశిలో నధిక♦సుప్తి వహించిన తత్క్షణంబ యే
పురముల విభూతి పరి♦పూర్ణత నొందుఁ దలంచిచూచినన్. 824

శా. శ్రీవిశ్వేశ్వరుసాటిదైవము గా♦శీక్షేత్రముం బోలుపు
ణ్యావాసంబును జహ్నుకన్యసరిథ♦వ్యంబైనతీర్థంబు దే
జోవిఖ్యాతివిశాలనేత్రి కెనఁగాఁ ♦ జూపన్ మహాశక్తియున్
భావింపన్ సమకూరవె ట్లఖిలభూ♦భాగంబునన్ భూసురా. 825

సీ. కల్పవృక్షము లిందుఁ♦గలనోగణము లెల్లఁ, సిద్ధలింగము లిందు♦ విడిపిరాలు
కామధేనువు లిందుఁ♦గలగోగణము లెల్లఁ, పటుసుధాంబుధు లిందు ♦ పల్వలములు
గంగాకుమము లిందుఁ♦గలనిర్ఝరము లెల్ల, నమరు లిందుఁ జరించు ♦ నంత్యజనులు
ఖగకులాధిపు లిందుఁ♦గలమశకము లెల్ల, సంజీవిలత లిందు ♦ కుంజసమితి
గీ. పసుసవేదులునగునిందు♦వరుసగోచరంబులగుచున్నగండశై♦లంబు లెల్లఁ
గమలగర్భునకైనవీ♦ కాశిమహిమఁ, బ్రస్తుతింపంగవచ్చునా♦ ప్రాభవమున. 826

క. కాశీసంస్మరణంబును, కాశీదర్శనము గాశి♦కానివసనమున్
కాశీమరణము గలవరుఁ, డాశంభునిరూపుఁదాల్చు ♦ నాశ్చర్యమునన్. 827

రుక్మాంగదచరిత్రము, ఆ 5 ప 55, 62.

సీ. కాశికానగరంబు ♦ కడసీమమున నున్న, చండాలుఁ బోలగా ♦ ఖండలాదు
లావందవనములో ♦ ననశనస్థితి నున్కి, భువనసామ్రాజ్య వై♦భవముఁ బోలు
నవిముక్తకోష్ఠుఁ ♦ డయ్యెనేఁ బతితుండు, నశ్వమేధాధ్వరా♦హర్తదొరయు
వారణాసీసంభ♦వంబైన మశకంబు, నైరావణముతోడ ♦ నవఘళించు
గీ. నాటుకొని శ్రీమహాశ్మశా♦నమున నున్న, యణుకనగ్నాలవటుఁడైన ♦ నాగ్రహమున
గర్వితోద్ధతి సేతెంచు ♦ కాళరాత్రి, మృత్యుదేవతమునిపండ్లు ♦ మెఱుకఁజాలు. 828

గీ. ఎన్నికల్పంబులరిగిన ♦ నెడలిపోవ, దెంద రింద్రులు గడచిన ♦ నెలమిదప్ప
దెన్ని మన్వంతరంబులు ♦ చన్న నెపుడుఁ బసిమిదప్పదు కాశికా♦పట్టణంబు. 829

సీ. ధర్మంబు కాశికా♦స్థానమధ్యంబున, నాల్గుపాదంబుల ♦ నడచియాడు
నర్థంబు కాశీపు♦రాంగణంబునయందు, నానాప్రకారమై ♦ వీనుమిగులుఁ
గామంబుగాశికా♦కటకఘంటావీథి, గర్వించురాజలో♦కంబుకేవ
మోక్షసంపదలు గా♦శీక్షేత్రమునయందుఁ, బ్రవ్వితండంబులై ♦ నివ్వటిల్లుఁ
గీ. గాశి కల్యాణమునకాది♦ కారణంబు, కాశి యణిమాదిసిదుల ♦ కట్టుపట్టు
కాశి జనలోకసంకల్ప ♦ కల్పవల్లి, కలుషపిశితంబు మెసవు రా♦కాసికాశి. 830

కాశీఖండము, ఆ 2 ప 47-50.

క. చిరనిద్రయొందుచోటుల; నరయంగా దుఃఖహేతు♦వనంగాఁ బరగుం
బరమానందప్రదమా,చిరనిద్రయు కాశి నిట్టి♦ చిత్రము గలదే. 831

చ. చెలువగు కాశికామహిమ♦చిత్రము బెబ్బులి లేడి మ్రింగి యాఁ
కలిచెడ కెద్దుఁ బట్టెఁ బులి♦ కాటున నెద్దును నెద్దుపోటునన్
బులియు శరీరమున్ దొరఁగ♦ బోరన లేడొక లేడిఁ బట్టుటల్
పులిపులితోఁ గప్పటయుఁ♦ బొల్పగునెద్దొక యెద్దు నెక్కుటల్. 832

సీ. రూపమొక్కటి రెండు♦రూపులై చెలువొందు, మూఁడు మొనలపోటు♦ ముట్టఁబట్టు
బాహుచతుష్కంబుఁ♦ బంచాస్యములుఁ బూను,షణ్ముఖుపైఁ బ్రేమ♦ సలుపుచుండు
సప్తాశ్వచంద్రులీ♦క్షణములుగా నొప్పు, నెనిమిదిమూర్తుల♦ వినుతి కెక్కు
నవనిధీశసఖుం డ♦నంగఁ గీర్తి వహించుఁ, బదికొంగులైన యం♦బరము గట్టుఁ
గీ. బదునొకండువిధంబులఁ♦ బ్రణుతి కెక్కు, వెలయఁ బండ్రెండుగనుపుల♦ విల్లుపట్టు
గర్మపాశలవిత్రవి♦ఖ్యాతి మెఱయుఁ, గాశిలో మేను దొఱఁగిన♦ ఘనయశుండు. 833

విక్రమార్కచరిత్రము, ఆ 2 ప 190–192.

సీ. కైలాసగిరికిని♦ గాశికాపురి సాటి, గగనస్రవంతికి♦ గంగసాటి
విఘ్నేశునకు డుంఠి♦విఘ్నేశ్వరుఁడు సాటి, రహిఁ గుమారునకు భై♦రవుఁడు సాటి
ప్రమథవర్గములకుఁ♦ బాశుపతు ల్సాటి, సురలకు నిచటి భూ♦సురులు సాటి
యద్రిరాట్పుత్రికి♦ నన్నపూర్ణయె సాటి, హరునకు విశ్వనా♦యకుఁడు సాటి
గీ. యందు వృషభేశ్వరున కిందు♦ నంది సాటి, రుద్రకన్యల కీసుంద♦రులు సాటి
చాటుచున్నవి శ్రుతులు ము♦జ్జగములందు, నిందులకు సంశయము వల♦దిందువదన.

సీ. ఇచటి వాక్యము లెల్ల♦ నచలితప్రణవపం,చాక్షరీమంత్రంబు♦ లబ్జగంధి
యిచటి సంచారంబు♦లెల్ల మహాప్రద,క్షిణము లుత్ఫుల్ల పం♦కేరుహాక్షి
యిచటఁ బరుండుట♦ లెల్లను సాష్టాంగ, దండప్రణామముల్♦ తలిరుబోఁడి
యిచటి నిద్దుర లెల్ల♦ హితనిశ్చలజ్ఞాన, యోగసమాధులు♦ నాగయాన
గీ. యిచటి నరు లెల్లఁ బ్రమథులె♦ యిచటి పశువు, లెల్ల నిర్జరధేనువు♦ లిచటి తరువు
లెల్లఁ గల్పమహీజంబు♦ లెంచిచూడ, నిదియె భూలోకకైలాస♦ మిందువదన. 835

పట్చక్రవర్తిచరిత్ర, ఆ 3 పద్య 100, 101.

ద్విపద. మగిరాక్షి యిందుల♦మహిమ వర్ణింపఁ, బదినాలుమొగములు♦ ఫణియును జాలఁ
డిది వేదవిఖ్యాత♦మిది ముక్తిమార్గ, మిది స్వర్గసోపాన♦మిది సిద్ధసేవ్య
మిది దోషచయదూర♦మిదితీర్థసార, మిది భుక్తిముక్తిప♦మిది సత్యచరిత
మిది శంకరక్షేత్ర♦మిట్టి చిత్రంబు, కంటిమి నీకొఱకై నేసి♦ కన్నులు మూసి

చింత లొకొక్కటిఁ జేసి ◆ శివుఁ దలపోసి, యలసంతతోల్లాస◆ మందెడువాసి
గణియించు నీకాశి ◆ ఘనపుణ్యరాశి, వామాక్షి విప్రుని ◆ వధియించునతఁడు
కామాంధుఁడై తల్లిఁ ◆ గదిసినయతఁడు, నుడుగక సురఁ ద్రాగు◆ మందమానసుఁడు
వనితల శిశువుల ◆ వధియించునతఁడుఁ, గినుకమై ధేనువుఁ ◆ గెడపినయతఁడుఁ
గోడిఁడు వృషహాహ◆ కుఁడు గరదుండుఁ, జండాలుఁడఖిలదు◆ష్టుఁడు నుమానుఁడును
క్రిమిపశుమృగపక్షి◆కీటాదిజంతు, సముదాయమైన ని◆చ్చట మృతిఁ బొంది
మిన్నేటిజడలును ◆ మిక్కిలికన్నుఁ, గ్రొన్నెలపువ్వును ◆ గుత్తుకనలుపుఁ
జలితోలుకానయుఁ ◆ బునుకకంచంబు, వలుఁదశూలము నస్థి◆వసమాలికయును
గలయితఁడాతడై ◆ కమనీయరత్న, కలితమై తలఁచిన ◆ కడలసె పొలఁగు. 836

హరిశ్చంద్రోపాఖ్యానము, గౌరన. ఆ 2.

సీ. శ్రీకాశికాపురి◆ సింహాసనాసీను, మునివంద్యు విశ్వనా◆థుని భజించి
యమరేశచక్రమ◆ కుటమకుటితపదాబ్జ, నన్నపూర్ణను విశా◆లాక్షిఁ గొలిచి
యాఖువాహనునిలో◆కారాధ్య ఘను ఢుంఠి, విఘ్నేశదేవుని ◆ వినుతిఁ జేసి
కాలభుజంగమణి◆స్తంభగంభీరబాహుని భైరవస్వామిఁ◆ గని నుతించి
గీ. దండపాణిని బొగడి వం◆దన మొనర్చి, తొల్లి వలె నున్న లింగమూ◆ర్తులు ప్రణుతి
చేసి ఫలమైనట్టి ముక్తిమం◆టపముఁ గాంచి, మునిమఠంబులఁ జూచె న◆జ్జనపతియును. 837

వాసవదత్తాపరిణయము, ఆ 4 పద్య 57.

సీ. కాశిలో వసియించు◆కతన విశ్వేశుని, కతులితంబైన మా◆హాత్మ్య మబ్బెఁ
గాశిఁ దనియుట్ట◆కతన విశాలాక్షి, కావిశ్వనాథుఁ డ◆ర్ధాంగ మొసఁగెఁ
గాశిలోఁ బ్రవహించు◆కతన జాహ్నవికి వి, శ్వేశాంఘ్రిసంగతి ◆ సిద్ధమయ్యెఁ
గాశి తన్నుండి ప్ర◆కాశింపఁగా ధాత్రి, కఖిలసంభవహానబ◆లాప్తి గల్గెఁ
గీ. గాశి నిందించుకతమున ◆ వ్యాసునికి స, మస్తవేదపురాణ ప్ర◆శస్తనుతవ
చోప్రవాహంబు ◆ నివ్వటిల్లెఁ, గాశి కెన కాశియే కాక ◆ గలదె జగతి. 838

సీ. శ్వానమై కాశిలో ◆ సంచరింపఁగఁ గోరు, వా రింద్రపదమైనఁ ◆ గోరఁ జనరు
కాశిలోన ఖరత్వ◆మంతైనఁ గోరువారబ్జభవపదం బబ్బిన ◆ బాళిపడరు
కాశియందుఁ గ్రిమిత్వ◆మైనఁ గోరినవారు, గోరరు వైకుంఠ◆గోపనంబుఁ
కాశిలోఁ గీటమై◆యుండఁ గోరువారు కైలాసరక్షణవృత్తి ◆ కాసఁ గోనరు
గీ. కాశికపురుషులు డించిన ◆ కరివమతులు, భుజగములు భూషణములు గాఁ ◆ బూనుట్లుగా
... హాలములఁ దాఁ◆గోరిలతేరొ, దహనగోళముల్ కరములఁ◆ దాల్చరొక్కో.

సీ. తనుఁజూచెదపలెనందుఁ • దలఁచువారలఁబ్రోచు, దురితసంఘములెడఁ • ద్రోసికాశి
కైవల్యమాటలు • గా నిచ్చుఁ బాపాత్మ, తిలకులదనుచేరఁ • దీసికాశి
పొంగి తనందు మె • లంగువారికొసంగు, మోసరంబగువన్నె • వాసికాశి
తనువులు తనకొసం • గినవారిని భజించు, శివునిరూపములు రాఁ • జేసికాశి
గీ. యొరు ద్వీపాంతరంబుల • నుండియేని, దనుఁదలంచుచునుండెడు • జనులడాసి
కలుషములురోసి గళమెల్ల • నలుపుచేసి, వేడ్కఁజేయును డోలుపై • వేసికాశి.

శంకరవిజయము, ఆ 5.

సీ. ధారుణిఁగల్గుశ్రీ • గ్రజంబుకంటెం, వర్ణింప నొక్కింత • వాసికాశి
ద్వైపాయనుండాది • తాపసులకు నందరానిదివ్యజ్ఞాన • రాశికాశి
దీపించుఁదనయందు • దీర్ఘనిద్ర వహించు, జీవుల శివులఁగాఁ • జేసికాశి
తనుఁజూచుమర్త్యసం • తతి పాపదుర్మాంసఖండము త్రెంచఁగు రా • కాసికాశి
గీ. ప్రోచు నివసించునేజాతి • పురుషునైన, గరిమవిలసిల్ల ధర్మార్థ • కామమోక్ష
లక్షణంబులు గలిగించి • లాఘవమునఁ, బ్రస్తుతింపఁ దరంబె యి • ప్పగిది కాశి. 386
సీ. మణికర్ణికాతోయ • మజ్జనం బొనరించి, మరల జన్మించఁ డే • మనుజుఁడైన
భాగీరథీవారిఁ • దోఁగి సర్వాఘముల్, కడఁగంటఁజూడఁ డే • కష్టుఁడైన
ముక్తిమంటపమధ్య • మున శంభుజపియించి, దుర్గతికేఁగఁ డే • దోషియైనఁ
గాలభైరవుఁడుంతి • గణనాథు భజియించి, యముపొంతఁజొరఁడే దు • రాత్ముఁడైన
గీ. నన్నపూర్ణావిశాలాక్షి • నఖిలజననిఁ, గాంచి బాధలఁ బొరయఁ డే • కర్మియైనఁ
గాశికాతీర్థమహిమలు • గణుతిసేయఁ, దరమె ఫణివల్లభునకైన • ధాతకైన. 387

సురాభాండేశ్వరము, ప 18, 26.

గయ

సీ. పలువురఁ గొడుకులఁ • బడయంగ వలయు నం, దొక్కరుం డయినను • నొపి గయకు
నరుగునో యనియును • నశ్వమేధం బొప్పఁ, జేయునో యనియు న • శ్వేతమైన
యాఁబోతు విడుచునో • యనియును గోరుదు, రనపత్యులైనగృ • హస్థులట్టి
గయ కేఁగి యుభయప • క్షములు వసించినఁ, గడుఁబుణ్యు లుభయప • క్షములవారి
ఆ. నుద్ధరింతు రట్టి • యొగిఁ బిండ మిడినవా, రనఘ పితృదయను గృ • తార్థు లగుదు
రందు ఫల్గుతీర్థ • మాడినవారికిఁ, బరమసిద్ధితో శు • భంబు పెరుఁగు. 388

భారతము, ఆర. ఆ 2 ప 60.

చ. చని చని పుష్పితోన్నతర • సాలతటీకతటాకవిస్ఫుటా
జ్జనస...దవిం... • ...దంచగసేవితాంగనా

ఘనకుచకుంభమర్దనహా♦సత్ప్రియునాశ్రితధర్మహర్మ్యవర
మ్యనటదనేకకేకిగణ♦మా గయ గానఁగ నయ్యె ముందటన్. 889

సర్వకామదాపరిణయము, ఆ 2.

ప్రయాగ

సీ. మహిఁబుత్త్రకాముఁడై ♦ నహుషాఖ్యుఁ డీతీర్థ,మాడి సత్పుత్త్రు య♦యాతిఁగాంచె
ధనకాంక్షియైయక్షుఁ♦డనుపమంబైనయీ,నదిఁ గ్రుంకి నవనిధా♦నంబులొలి
మాయాబలంబును ♦ నాయతంబుగ నొందె, నారాయణుఁడు దొల్లి♦నరునిఁగూడి
యశనంబు గుడువక ♦ యైదువత్సరము లిం,చుండి మహాబల ♦ యుక్తుఁడయ్యెఁ
గీ. గశ్యపుఁడు దొల్లి యిందు శం♦కరునిఁగొల్చి, తపముఁగావించెనాంభర♦ద్వాజుఁ డిందు
రూఢి వర్తించి క్షేత్రజ్ఞ♦రూప మొందె, ననఘ యిన్నదిఁగొనియాడ♦నలవియగునె.

పద్మపురాణము, ఉత్త. ఆ 4 ప 162.

ఉ. వేగమ యేఁగి కాంచెఁ బృథి♦వీవరముఖ్యుఁ డశేషయోగిసం
యోగము లోకకల్మషవి♦యోగముఁ జాహ్నుతరంగమాలికా
భోగసముద్ధితాంబుకణ♦ఘూర్ణసమీరణపాలితాష్టది
గ్భాగము సన్మునీంద్రపరి♦కల్పితయాగము నాప్రయాగమున్. 891

భోజరాజీయము, ఆ 2 ప 17.

అయోధ్య

మ. సరయూతీరమునందు నొక్కపురరా♦జం బుగ్రభాస్వత్ప్రభా
పరయూథప్రతిరోధకస్వర్ణమయ♦ప్రాసాదహర్మ్యాంకమై
పరశాఖోత్కరదుర్నిరీక్షపరిఘా♦ప్రాకారనిశ్శంకమై
మెఱయున్ ధాత్రి నయోధ్యనాఁ బ్రకటమై ♦ మిత్రాన్వయాధారమై. 892

ఘటికాచలమాహాత్మ్యము, ఆ 1 ప 87.

సీ. ధర్మమయోన్నత ♦ ప్రాకారములతోడ, రజతకాంచనగోపు♦రములతోడ
వసుధామరక్షత్త్రి ♦ వైశ్యశూద్రులతోడ, గంధేభరథతురం♦గములతోడ
విటనటగాయక ♦ విద్యాధికులతోడఁ, బణ్యపుణ్యాంగనా♦ప్రతతితోడ
లవణాదివివిధప♦ణ్యసవస్తువులతోడఁ, గలమాదిధాన్యప్ర♦కరముతోడఁ
గీ. బుష్పతోఁటలతోడ సం♦పూర్ణకుముద, కమలకాసారములతోడ ♦ ఘనత కెక్కె
యేపురమీశి సశ్రీయయో♦ధ్యాపురంబుఁ, గాంచియత్యంతసంభ్రమా♦క్రాంతుఁ డగుచు.

యాజ్ఞవల్క్యచరిత్రము, ఆ 1.

శ్రీరంగము

సీ. ఏమ్యెడ లక్ష్మీసమేతుఁడై వసియించు, నాదినారాయణుం డవిరతంబు
నెవటిలోయస్పర్శ మింతగల్గినమాత్ర, నరులు పాపశ్రేణిఁ బరిహరింతు
రెచ్చోట నొకదినం బేని నిల్చినవారి, కపునర్నరత్వమహత్త్వ మొసవు
నెందు దపస్స్థితిఁ జెందిసిద్ధర్షులు, బహులతాగుల్మరూపములనుందు
గీ. రేనెలవునందు దళమాత్ర మైనఁ దునుమ, బ్రహ్మహత్యాసమంబగు పాప మొదవు
నేస్థలంబునఁ గీటాది హింసఁజేసి, పతన మొందుదు రతిపుణ్యభావులైన. 894
క. ఎందు వసింపను జేతన, బృందం బాధ్యాత్మికాది పీడావళులం
జెందక యాపద నలజడిఁ, బొందక యాఁకటఁ గృశించి పోవక యొలమిన్. 895
మ. వినవేచ్చం జెవిటైన మూఢుఁడయినన్ విద్వాంసుఁడౌ వెత్రియై
నను విజ్ఞానియగున్ ఖలుండు నతిశాంతస్వాంతుఁడౌ వక్రుఁడై
నను సౌమ్యాకృతిఁ దాల్చుఁ బాపరతుఁడైనన్ దోషనిర్ముక్తుఁడౌ
ఘనపుణ్యంబగు నేప్రదేశము చొరం గాఁగల్గుమాత్రంబునన్. 896

శ్రీరంగమహాత్త్వము, ఆ 1 ప 97-101.

సీ. నిలిచె నేరాజధానిఁ బయోరుహాసను, సజ్జపూల ననంతశయనమూర్తి
చెందె నేకటకంబునందు సంతతసర్వ, పరిపూర్తితోఁ దత్త్రిపాద్విభూతి
పుట్టి రేపట్టణంబునఁ దృణద్రుమలతా,మూర్తులై తన్నిత్యముక్తవరులు
ప్రవహించె నేవీటఁ బరిఖావిభూతి న,వ్విరజాస్రవంతి కావేరిపేర
గీ. వేదశృంగంబు నోంకారవిగ్రహంబు,నైన శ్రీరంగదివ్యవిమానరాజ
మెచట నివసించె నిల దాని వెన్నఁ దరమె, పుణ్యనికరంబు శ్రీరంగపురవరంబు.
సీ. ఆశించునెపుడు నత్యాసక్తి నమ్మహా,నటుఁడు నేనగరిఁ గోణంగి యగుట
వాంఛించు వాగ్వధూవరుఁ డతిప్రేమ నే,పట్టణంబున మూఁగఁ బాయఁవనపు
కాంక్షించు నిందుఁడుత్కంఠతో నేరాజ,ధానిలోపల నుపాదానపరత
కామించు దేవర్షిగణము లేపెనుఁబ్రోల,శ్వపచపక్షిమృగాదిజంతువృత్తి
గీ. విరజకావేరియైపుట్టి పరిఖగాఁగఁ, బరమపదవల్లభుఁడు రంగభర్తపేర
నాయకుఁడుగాఁగ వైకుంఠనగరితాన,యైన శ్రీరంగపురము శక్యంబె పొగడ.

వైజయంతీవిలాసము, ఆ 1 ప 41, 42.

ఉ. త్రోవనె దృష్టి నిల్పి తడిపోవతి మూఁపునఁ దాల్చి స్తోత్రపా
ఠావళితాస్యులై శయనయంబులఁ జెంబుల బూని యేఁగుసీ

కేవలపుణ్యమూర్తుల న♦కించనవృత్తుల రంగనాథస
ప్తావరణప్రదక్షిణప♦రాయణులం గనుఁగొంటె మన్మథా. 899

సీ. అగ్రహారముల మా♦న్యక్షేత్రములఁ బండు, గరిసెలు గొలుచు చర♦కాండ్రు నింప
సతతంబుఁ బైరుప♦చ్చలుఁ దోఁటదొడ్డులుఁ, గావలు లరసి ర♦క్షణ మొసర్పఁ
గీలార్లపెరుఁగునుం♦బాలు మందలనుండి, వడి ఱేపుమాపుఁగా♦వడులఁ దేరఁ
బైవెచ్చమునకుఁ ద♦ప్పక రూకపాలికల్, ప్రియశిష్యతతిసమ♦ర్పించి యొసఁగ
గీ. నతిథిసంతర్పణంబె ని♦త్యవ్రతంబు, గాఁగ వ్యాఖ్యానమునఁ బ్రొద్దుఁ♦గడపి గేహ
దేవతార్చనములవక ♦ భావశుద్ధిఁ, దనరునచటిగృహస్థులఁ♦గను మనంగ! 900

చంద్రభానుచరిత్రము, ఆ 2 ప 104-115.

రగడ. బ్రహ్మధ్యానపరాయణనానా♦భాగవతానందము శ్రీరంగము
కోరిహరుఁడు దెల్పఁగ వినుగౌరికిఁ♦ గోరిక లీడేరను శ్రీరంగము
యూరిమితసలోఁ జంద్రపుష్కరిణిఁ♦ గ్రుంకిన జయ మిచ్చును శ్రీరంగము
కల్పకచింతామణికరధేనూ♦త్కరములఁ గరమొప్పును శ్రీరంగము
కల్పాదినిమును ధాతకుఁ బూజా♦గారంబై దనరును శ్రీరంగము
దాసులవేషముఁ బూనిసురలను ♦ దలఁగఁద్రోయరానిది శ్రీరంగము
దాసోహంబను వైష్ణవకోటుల♦తానకమై మించును శ్రీరంగము
చూచినవారికి నపవర్గముమదిఁ♦ జూపఁగఁ జేయిచ్చును శ్రీరంగము
వాచంయములకు నేకాంగములకు ♦ వాసంబై తనరును శ్రీరంగము
యేఁటికిఁ బోవఁగఁ జపము లాడఁగా ♦ నిదిగో సేవింపుము శ్రీరంగము
యేఁటికి నొకనాఁడైన దలఁచినను ♦ నిహపరము లొసంగును శ్రీరంగము
కంటిమి కన్నుల కలువెల్లనుబో♦కామితము లొసంగెడు శ్రీరంగము
కంటిమి జన్మాంతరసుకృతంబుల ♦ కళ్యాణఫలంబగు శ్రీరంగము
అపగతకల్మషమగు శ్రీరంగము ♦ అపవర్గాంజనమగు శ్రీరంగము
జపసిద్ధిప్రదమగు శ్రీరంగము ♦ జటిలాస్పదమగు శ్రీరంగము
శ్రీరంగము సాచారనివాసము ♦ శ్రీరంగము దివ్యమహోల్లాసము
శ్రీరంగము హనుమత్పరిచర్యము ♦ శ్రీరంగము నుతసన్మునివర్యము
శ్రీరంగము సజ్జనగుణసేవధి ♦ శ్రీరంగము సద్గుణమణినీరధి
శ్రీరంగము శోభనవిభవారిణి ♦ శ్రీరంగము సేవకచింతామణి
శ్రీరంగము శ్రీరంగము శ్రీరంగము శ్రీరంగము. 901

శ్రీరంగమాహాత్మ్యము, క. వ. ఆ. 2.

ఉ. రంగము సర్వవిద్యలకు ♦ రంగము సద్గుణదుర్గుణాళికిన్
రంగము సాధురాజికిఁ గు♦రంగము భాగవతేంద్రమ్రుశికి సా
రంగము చక్రిపాణికి సు♦రంగము ముక్తికిఁ బూర్వరంబు శ్రీ
రంగము సహ్యజాంచితము♦రంగము శ్రీముఖమౌఁగదా కనన్. 902

కుమారన్పసింహము, ఆ 3.

సీ. సాగరసంవృత ♦ జగతీతలముభంగి, కావేరిచుట్టునుఁ ♦ గల్గుదానిఁ
సప్తావరణవృత ♦ జలజజాండమురీతి, నేడుకోటలతోడ ♦ నెనయుదానిఁ
గౌరవహితశోభి ♦ గగనమ్ముక్రియఁ జంద్ర, పుష్కరిణినిఁ గీర్తి♦బొందుదాని
దేవర్షియుతసిత♦ద్వీపమ్మువలె వైష్ణవశ్రేణిచేతను ♦ వఱలుదానిఁ
గీ. బ్రణవగోచరుఁడై జగ♦ద్భర్తయైన, రంగధాముఁడు తనయందు ♦ రంగుమీఱఁ
బ్రణవరూపమ్ముఁ దాల్చిన ♦ రంగసంజ్ఞ, ఘనవిమానము గలదానిఁ♦గాంచెనపుడు.

భార్గవపురాణము, ఆ 4.

పుణ్యక్షేత్రములు

గీ. ఉజ్జయిని కాశి మాయ సా♦యోధ్య కాంచి, మధురద్వారకయనెడిసా♦మములు గలిగి
పట్టణములేడు గీర్తిసం♦పద వహించు, మహితకైవల్యలక్ష్మికి ♦ మందిరములు. 904

కాశీఖండము, ఆ 3 ప 87.

గీ. పుణ్యతీర్థములైన త్రి♦పుష్కరములు, ద్వారవతి వారణాసి య♦వంతి మాయ
మధుర కాంచి యయోధ్యనా♦నధికపాపహరములై వార్తకెక్కిన♦పురవరములు.

ఘటికాచలమాహాత్మ్యము, ప 70 ఆ 1.

మ. మధురా ద్వారవతీ చిదంబరమహా♦మాయాకురుక్షేత్రముల్
మిథిలానంతి గయా ప్రయాగములు రా♦మేశాది పుణ్యస్థలుల్
నిధులున్ సూర్యసుతా సరస్వతులు వే♦ణీతుంగభద్రాదికశ్రీ
నిధిపుత్రీమణికర్ణికాదినదులున్ ♦ నిశ్శ్రేయసంస్థానముల్. 906

బ్రహ్మోత్తరఖండము, ఆ 1.

సీ. సమాలిక. మత్స్య కూర్మ వరాహ♦మాండన్యనరసింహ, రామపరశురామ♦రామవామ
న మహేంద్ర చక్రిగో♦నారద శంఖ పాండవ శార్ఙ్గిప క్ష్మా♦స్త్ర్యవిజయ జయ
కపిల వసిష్ఠ మా♦ర్కండేయ భృగు జహ్ను, వాయుముని బ్రహ్మ♦వరుణ విష్ణు
ధర్మపరాశర ♦ దామోదర కపింజల శుక గౌండిన్య గా♦ర్గ్య శిలాదక్ష
వసు కృష్ణ శాండిల్య♦వజ్రి కౌశిక ఘనంజయ ముక్తి దేవర్షి ♦ సర్వపాప

ఉ. సరస్వతీ మధ్య♦ల భరత పర్వత, పరమ కాశ్యప శేష♦పంచగోప
శైశ్య భరద్వాజ♦శైశ్య తుంబురు గౌతమ జటిలభార్గవ ♦ మాధవ గురు
శాక్రష్య పుణ్య గో♦పాల ముకుంద త్రివిక్రమ సౌర గో♦విందమోక్ష
కల్యాణచ్యుతామృత ♦ గోమద సురకృప, నారాయణ సుసు♦నాగ్దనహరి
వైకుంఠ కేశవ ♦ వాసుదేవ పతంజ్యరిజ రథ ధన్వంత♦రి కురుభోగ
పావనశ్రీధర ♦ పావన ప్రద్యుమ్న, పురుషోత్తమ పగమ ♦ పురుష సిద్ధ
పాతకనాశన ♦ పాపహరణోర్వ్యసు, విమతిభాస్కర నుధు♦కమల సోమ
ఆ. నామధేయములను ♦ భూమిలో సార్థత్రి, కోటితీర్థములను ♦ మేటి వనఁగ
దనరుసట్టి నూట♦యెనిమిది తీర్థాల, స్నానదానవిధులు ♦ సలిపె నంత. 907

హంసవింశతి, ఆ 4 పద్య 209.

కాశీతీర్థమహిమ

సీ. వసియింపవలయు యా♦వజ్జీవ మనురక్తి, పరతవారాణసీ♦పట్టణమునఁ
జక్రిపుష్కరిణి ని♦చ్చలుఁ దీర్థ మాడంగ,వలయు సంకల్పపూ♦ర్వకముగాఁగ
వర్పింపవలయు గం♦ధాక్షతంబులఁ బుష్ప, ఫలపత్రములఁ విశ్వ♦పతిను పేశు
నిలుపంగవలయును ♦ నెఱసు వాటిలకుండ, నాత్మధర్మస్వవ♦ర్ణాశ్రమముల
గీ. స్నానమహిమంబు భక్తితా♦త్పర్యగరిమ, వినఁగవలయుఁ బురాణార్థ♦విదులవలనఁ
దన యథాశక్తివలయును ♦ దాన మిడఁగఁ, గాశిఁ గైవల్య మన్నింటఁ♦ గానిలేదు.
సీ. చక్రవాళపరీత ♦ సర్వంసహాచక్రి, భాగంబులోఁ బుణ్య♦పదము గాశి
కాశికాపట్టణ ♦ క్రోశపంచకతీర్థ, సమితిలో సారంబు ♦ జహ్నుకన్య
జహ్నుకన్యాతీర్థ ♦ సముదాయమునయందు, గడుఁ బెద్దమణికర్ణి♦కాహ్రదంబు
మణికర్ణికాతీర్థ ♦ మజ్జనఫలముకం,టెను విశ్వనాథు ద♦ర్శన మధికము
గీ. విశ్వపతికంటెఁ గైవల్య♦విభునికంటెఁ, గాలకంఠునికంటె ము♦క్కంటికంటెఁ
దీర్థములు దైవములు లేవు ♦ త్రిభువనముల,సత్యమింకను సత్యంబు♦సంయమీంద్ర.

కాశీఖండము, ఆ 7 ప 112-124.

మణికర్ణికాప్రభావము

తగడ. శ్రీమత్కాశీపుటభేదనల♦క్ష్మీస్రుతి మణికర్ణిక మణికర్ణిక
యామవతీ వరచూడామణికిని ♦ హారకమలదీర్ఘిక మణికర్ణిక
పాదోదకపంచనదామహా♦ పావన తీర్థోత్తమ మణికర్ణిక

వేదపురాణాగమవిద్యాపణ ♦ వీథీమాణిక్యము మణికర్ణిక
పంచమహాపాతకతిమిరౌఘావి ♦ పాటనరవిమండలి మణికర్ణిక
కాంచనగర్భహిరణ్యకమండలు ♦ గండూషితజలధర మణికర్ణిక
పంచారించినకైవల్యశుభ ♦ పరిచయంబులకును ఖనిమణికర్ణిక
పంచక్రోశీముక్తిక్షేత్రా ♦ బ్జరుధూళీపూరము మణికర్ణిక
బిందుమాధవుండను నాకెంతయుం ♦ బ్రేమకళాపాత్రము మణికర్ణిక
మందాకిన్యంభోవేణీధర ♦ మధ్యనాభిచక్రము మణికర్ణిక
గరుడ ఖచర విద్యాధర కిన్నర ♦ గంధర్వ నిషేవిత మణికర్ణిక
డుంఠివినాయక మదజలమిళిత క ♦ టుపరివాహ పుష్కరాన మణికర్ణిక
కంఠేకాలకిరీటపిటంక ♦ గ్లౌరుచిముకుళితజల మణికర్ణిక
మాణికర్ణికం బనుతీర్థంబున ♦ మజ్జనమాడిన మానవోత్తముండు
భ్రూణహత్య మొదలైనయఘౌఘము ♦ పోడపడంగించును నిమిషమాత్రమునం
గాశీతీర్థము లెన్నియున్నియును ♦ గదలివచ్చి మధ్యాహ్నకాలమున
రానిగూడి శ్రీమణికర్ణికతీ ♦ ర్థంబు నాశ్రయించుం బ్రతిదినమ్మును
నొకయాగము కోటియాగసమమై ♦ యొసంగుఫలము నరునకు మణికర్ణిక
మధ్యాహ్నసమాగమమున నేనును ♦ మదనధ్వంసియునుం బరమేష్ఠియు
సాధ్య సిద్ధగంధర్వాదులతో ♦ సంసేవింతుము శ్రీమణికర్ణిక
వత్తుర మధ్యాహ్నస్నానమునకు ♦ వాసుకిశేషాదులు భుజగేశ్వరు
లుత్తరవాహినియగు గంగానది ♦ కుత్తమభూషణ మగు మణికర్ణిక
నిచ్చలుం బ్రాతఃకాలము మణిక ♦ ర్ణిక మణికర్ణిక మణికర్ణిక యని
యుచ్చరించు మానవుల హస్తముల ♦ కుసిరిక కాయలు మోక్షవైభవము
లొకదానము కోటిదానసమమై ♦ యొసంగు ఫలము నరునకు మణికర్ణిక
యొకపూర్తము కోటిపూర్తసమమై ♦ యొసంగు ఫలము నరునకు మణికర్ణిక
యొకధర్మము కోటిధర్మసమమై ♦ యొసంగు ఫలము నరునకు మణికర్ణిక
యుదయవేళ నెవ్వండు మణికర్ణిక ♦ యుదకంబునం గ్రుంకను మాత్రంబునం
ద్రిదశులు నమ్మానవునకు సంపా ♦ దింతురు సేసాంజలులు మహోత్సవముల
మణికర్ణి హరిశ్చంద్రతీర్థమున ♦ మానవుం డెవ్వండు పితృతర్పణములు
ప్రణిధానంబునం జేయునాతనికి ♦ భద్రపరంపర కత్తురు పితరులు
మణికర్ణిక ప్రాదతీర్థరాజతట ♦ మధ్యమున హరిశ్చంద్రేశ్వరుండను
గణనాథుని భజియించువారలకుం ♦ గామధేనువై యభిమతము లొసంగుం

మణికర్ణ్యంతరంబున గాయత్రీ ♦ మంత్రం బొకమా ఱుచ్చరించినను
గణనకుఁ బదివేలమార్లుగాయత్రీ ♦ గాయత్రి జపించిన ఫల మొసఁగును
నొకవంకను గంగాకేశవులను ♦ నొకవంక హరిశ్చంద్రమంటపిని
నకలుపమానస! మణికర్ణికతీ ♦ ర్థావధిసీమంబులుగా నెఱుఁగుము
యావజ్జీవం బగ్నిహోత్రవిధి ♦ యాచరించినట్టి ఫలము గలుగుఁ
బావనసందునపమణికర్ణిక నొక ♦ భవ్యాహుతివోసినమాత్రింబున
నుపమణికర్ణిక నాజ్యతిలాహుతి ♦ హోమవిధానము మానవవర్యున
కపరిమితంబై నిరతిశయంబై ♦ యక్షయ్యంబగుఫలము ఘటించును
జక్రిపుష్కరిణి యను నామమునఁ బ్ర♦శస్తివహించినయది మణికర్ణిక
చక్రినేమిచంక్రమమునఁ దిరిగెడు ♦ సంస్పృతికిని విడుగరమణికర్ణిక
శివుఁ గాశీపతి విశ్వనాయకుని ♦ సేవింపఁ దలం పెత్తిన యప్పుడు
ద్రవరూపంబుపరిత్యజించివని♦తారూపముఁ దాల్చును మణికర్ణిక
ప్రత్యక్షంబై పుణ్యపురంధ్రీ♦భావంబు భజించిన సమయంబున
నత్యంతమనోహరహావభా♦వాభిరామయగు శ్రీమణికర్ణిక
నాలుగుభుజములు వాలికకన్నులు ♦ నయనాన్వితమగు ఫాలభాగమును
బాలేందుకళామధ్యంబున సిత♦భసితంబు ధరించును మణికర్ణిక
కటకహారకేయూరమేఖలా ♦ కంకణాదిభూషణభూషితయై
కుటిలాలకములమీఁదఁ జిన్నిపువు ♦ గుత్తరించునచ్చుగ మణికర్ణిక
బహుకల్పాంతంబులు సరి గడచిన ♦ పండ్రెండేఁడుల చిన్నప్రాయమున
జహదజహత్వ్రీడంబగుచేత ♦ స్సంపుటము వహించును మణికర్ణిక
యొకచే నిందీవరమాలికయును ♦ నొకచే మాదీఫలముఫలంబును
బ్రకటితమగుదోర్ద్వయమున నంజలి ♦ బంధంబు వహించును మణికర్ణిక
పద్మసమానంబగునాననబిం♦బముచే నొప్పెడు నదిమణికర్ణిక
పద్మరాగమాణిక్యంబులనగు ♦ పలువరుసలుగలయది మణికర్ణిక
పడమరముఖమై వాసాశిఖరము♦పై నిష్కంపంబగుచూడ్కు లొసఁగ
నుడురాజకళాధరుని నల్లమున ♦ నుద్వీక్షించును శ్రీమణికర్ణిక
కన్నియ గేదఁగిపూరేకుఁ గబరి ♦ కాభరమునఁ దుఱుమును మణికర్ణిక
చిన్నిప్రాఁపచన్నులవలిపెపుకం♦చెల ధరియించును శ్రీమణికర్ణిక
మణికర్ణిక చింతామాణిక్యము ♦ మణికర్ణిక బృందారకధేనువు

మణికర్ణిక కల్పద్రుమవాటిక ♦ మణికర్ణిక సిద్ధరసస్యందము
శ్రీమణికర్ణిక యణిమాదిమహా♦సిద్ధికారణము సేవకకోటికి
శ్రీమణికర్ణిక నగ్నిబిందుముని ♦ సేవింపుము పుణ్యాత్ముఁడ వయ్యెదు. 910

కాశీఖండము, ఆ 6 ప 125.

కలహంసతీర్థాదిమాహాత్మ్యము

మ. కలశీసంభవ! యద్భుతం బొకటి యా♦కాశంబునన్ రెండు గా
కులు గాకాకృతిఁ గాకలీకలకళ♦ క్రూరప్రకారోద్ధతిన్
గలహం బాడి కొలంకులోనఁబడి లో♦కంబెల్ల వీక్షింపఁగాఁ
గలహంసత్వము నొందె నిట్టివి సుమీ♦కాశీప్రభావోన్నతుల్. 911

కాశీఖండము, ఆ 6 ప 188.

త్రివిష్టపేశ్వరమాహాత్మ్యము

గీ. అమ్మహాదేవు ప్రాసాద♦మాశ్రయించి, యుండుఁ బారావతంబులు ♦ రెండు సెమ్మి
నాలుమగఁడుగ గర్వగా♦ర్హస్థ్యగరిమ, సకలకాలంబుఁ గవఁగూడి ♦ సంచరించు.
సీ. పక్షాగ్రములవీచి ♦ ప్రాసాదవలభికా, పర్యంతములధూళి♦ పాఱఁ దుడుచుఁ
జలుపుయాతాయాత♦ములఁ బ్రదక్షిణములు, మాటిమాటికి గర్భ♦మంటపికకు
సోమసూత్రప్రణా♦ళీమార్గనిష్ఠ్యూత, తీర్థోదకంబులు ♦ దివుటఁ గ్రోలు
భక్షించు దేవాళీ ♦ బల్యర్థవిక్షిప్త, పిండశ్రీకములు సం♦ప్రీతి యొసఁగఁ
గీ. వినుఁ ద్రికాలంబు నర్చనా♦వేళలందు, శంఖకాహళపటహఝ♦ర్ఝరరవంబు
కాశినగరంబునఁ ద్రివిష్ట♦పేశునగరి, నవ్విహంగమరత్నంబు ♦ లనుదినంబు. 913

కాశీఖండము, ఆ 6 ప 291, 292.

ఓంకారేశ్వరమాహాత్మ్యము

సీ. ఆనందవిపినంబు ♦ నందాదిమబ్రహ్మ, దపమాచరించె న♦త్యంతనిష్ఠఁ
బర్యాయమున నేఁగఁ ♦ బదినాలుగు యుగంబు, లంతఁ బాతాళలో♦కాంతరమున
నుండి యుత్థితమయ్యె ♦ నొకదివ్యలింగంబు, బహుకోటిరవివిభా♦భాసితంబు
విధిమనోవీథి భా♦వించు నే తేజమ్మ, తేజంబు లింగమూ♦ర్తిత్వ మొందె
గీ. భూరిభువనాగ్రభాగవి♦స్ఫుటనవేళ, సంభవించినఘటఘట♦చ్ఛబ్దధారఁ
ప్రణవముతోడ సమాధియో♦గంబు విడిచి కన్ను లెనిమిదియును విచ్చెఁ♦ గమలభవుఁడు

సీ. ఆదిమతేజంబు ♦ నంధకారము ద్రోఁచెఁ, గైటభారాతియ ♦ కారరేఖ
నటఁ జూడఁ జూడఁ బ్ర ♦ త్యక్షమయ్యె నుకార, మంబుజాసనునిరూ ♦ పంబుఁ దాల్చి
తదనంతరంబ చం ♦ ద్రశిఖావతంసుచం, దంబుఁ గైకొని మకా ♦ రంబు మెఱసె
నంతశబ్దబ్రహ్మ ♦ మైననాదంబున, భువనహేతువు బిం ♦ దువును దోఁచెఁ మునుకార
గీ. నఖిలమునుగూడి యోంకార ♦ మయ్యెఁ బిదపఁ, గ్రమముతోఁ గుంభభవ! యకా ♦ ర
మును మకారంబునగువర్ణ ♦ ములును నాద, బిందువులు ధాతయగ్రంబు ♦ నందు నిలిచె.

కాశీఖండము, ఆ 6 ప 248, 249.

కేదారలింగేశతీర్థము

సీ. శిశిరభూధరకన్య ♦ చిఱుబంతిపసుపాడు, నెందు సాయంకాల ♦ మింపెలర్ప
నరుఁడెందు జలమును ♦ ద్ధరణంబు సేవించి, శంభులింగముఁ దాల్చు ♦ జఠరపిఠరి
వినుపీథిఁ బోరాడి ♦ వివశంబులై కూలి, హంసంబు లయ్యెవా ♦ యసము లెందుఁ
బ్రవహించు నెందు శ్రీ ♦ భాగీరథికిఁ బోటి, యమృతప్రవాహ్వయ ♦ యైనతటిని
గీ. యది విముక్తవధూకంఠ ♦ హారలతిక, దివ్యకేదారలింగేశ ♦ తీర్థభూమి
నదనదీపాపిపల్వల ♦ హ్రదసమగ్ర, ద్రాక్షపందిలి కాశికో ♦ ద్యానమునకు. 916

కాశీఖండము, ఆ 6 ప 304.

హనుమత్కుండము

మ. మనుజుండై వసుధన్ జనించియు హనూ ♦ మత్కుండతీర్థంబునన్
ఘనభక్తిం బితృకార్యమర్థి సలుపం ♦ గానొల్లఁ డెవ్వాఁడు కో
పనులై శోదురు వానిఁ జూచి పితరుల్ ♦ పాకారిముఖ్యామరుల్
మునులున్ సిద్ధులు గోప మూనుదురు త ♦ న్మూఢాత్ముపై నెంతయున్. 917
గీ. హనుమత్కుండసన్నిధి ♦ ననఘులార!, జపము హోమము దానంబు ♦ సలుపఁడేని
జనుని జీవిత మప్రయో ♦ జకము దుఃఖ, భాజనంబగు గడు విష్ట ♦ పద్వయమున. 918
క. హనుమత్కుండసన్నిధి, నేనరుఁడు తిలోదకంబు ♦ లిడు నియతుండై
వానిపితరు లాజ్యనదీ, పానము సేయుదురు నిజము ♦ పలికితి వత్సా. 919

రామేశ్వరమాహాత్మ్యము, ఆ 3 ప 85, 87.

కాశికి దక్షారామమునకుఁగలసామ్యము

సీ. జహ్నుకన్యాతీర ♦ సన్నివేశమునకు, దక్షిణాంభోరాశి ♦ తటము సాటి
కమనీయమణికర్ణి♦కాప్రవాహమునకు, సప్తగోదావర♦జలము సాటి
కటుకరక్షకుఁడైన ♦ కాలభైరవునకుఁ, బ్రకటపాతాళభై♦రవుఁడు సాటి
విశ్వాధిపతియైన ♦ విశ్వనాయకునకు, భీమనాథేశ్వర♦స్వామి సాటి
గీ. మోక్షవిభవంబునకు సాటి♦మోక్షలక్ష్మి, భోగమహిమంబునకు సాటి♦భోగమహిమ
వారణాశికి శ్రీదక్ష♦వాటమునకుఁ, దారతమ్యంబుఁ జర్చింప ♦ ధర్మ మగునె. 920

భీమేశ్వరపురాణము, ఆ 4 పద్య 40.

తీర్థసేవ

చ. వ్రతములు లేనివారు నుప♦వాసపరాఙ్ముఖు లైనవారు దు
ర్మతులు విహీనశౌచులుఁ గ్ర♦మంబునఁ దీర్థము లాడ నోప రా
శతగుణశాలి నీవఖిల♦ధర్మవిదుండవు గావునన్ శుభ
స్థితిఁ జని తీర్థసేవనము ♦ సేయుము నీకు నభీష్టసిద్ధిగన్. 921

భారతము, అర. ఆ 2 పద్య 275.

క. విను తీర్థసేవఁ గామంబును గ్రోధము మదము లోభ♦మును జేరని నె
మ్మనము గలిగి నడవవలయు, ననఘా! ఫలసిద్ధి దాన♦నగుఁ బురుషునికిన్. 922

భారతము, అను. ఆ 2 ప 90.

సీ. చెలువ! శ్రీగిరియందు♦శిఖరేశ్వరంబను, శిఖరంబుఁ జూచినఁ ♦ జేరు ముక్తి
కాంత! శ్రీశైలంబు♦కంటె వేగంబునఁ, గేదారమీఁజాలుఁ ♦ గేవలత్వ
మంతకంటెను వేగ♦మరవిందలోచనా!, యమృత మీనోపుఁ బ్ర♦యాగతీర్థ
మాప్రయాగముకంటె ♦ నతివేగమునఁ జేయు, నపవర్గమింతి! మ♦హాశ్మశాన
గీ. మలివ! యానందకానన♦ప్రాప్తికరము, లఖిలతీర్థంబులును సంది♦యంబులేదు
కాశికాతీర్థమాడక♦కదియరాదు, లక్షతీర్థంబులాడిన ♦ మోక్షలక్ష్మి. 923
సీ. పాడిదగ్గు కంఠంబుఁ ♦ బొరిపుచ్చకయమున్న, తలప్రకంపంబుఁబొంఁ♦దకయమున్న
బొనులు కన్నులమీఁదఁ ♦ బొదివి వ్రాలకమున్న, పారనేత్రములకడ్డ♦చొరకమున్న
శ్రుతిపురంబులశక్తి ♦ సురిఁగిపోవకమున్న, వళు లాననమునఁ బ♦ర్వకయమున్న
హృదయంబులో జాగ♦పదను దప్పకమున్న, గాత్రంబు శిథిలంబు ♦ గాకమున్న

గీ. పంక్తిఁ జేర్వాసి కదలుచు మా♦పకయయున్న, కాశికదకంటి సైగుసు ప్రు ♦ [illegible]
కాలునే చూ కుతతియుండ♦కదలవలయుఁ, దీర్ఘసేనకు దేహ వి♦స్థితను గాన! 92[illegible]
కాశీఖండము, ఆ 3 ప 78, 84.

సీ. ఇంద్రేశతీర్థంబు ♦ ఋషిసమాకీర్ణంబు, సిద్ధేశ్వరము సర్వ♦సిద్ధికరము
గోకర్ణతీర్థంబు ♦ యోగలక్ష్మీగాయి, కాశేశ్వరము భక్త♦కల్పతరువు
శశనాథతీర్థంబు ♦ శాంతిదాంతివిధాయి, వీరభద్రేశంబు ♦ విశ్వనుతము
[illegible]తీర్థంబు ♦ బ్రహ్మర్షి సేవ్య మైశ్వర్యదము కపా♦లేశ్వరంబు
గీ. కుక్కుటేశంబు కాశికిఁ ♦ గొంతవెలితి, సోమనాథేశ్వరము ముక్తి♦[illegible]
శ్రీమహేశ్వరతీర్థంబు ♦ శివుని మెచ్చు, త్రిభువనాభ్యర్చితం బుమా♦[illegible] 92[illegible]
భీమేశ్వరపురాణము, ఆ 3 పద్య 74.

తిరుమల యాత్ర

సీ. అనశనవ్రతముచే ♦ సతులకార్శ్యంబునఁ గనుపట్టునోరిబీ♦[illegible]
మ్రొక్కుఁదీర్చుటకునై ♦ మూఁకమూఁకలు గూడి, రోఁ తెంచుతలమోపు♦[illegible]
ప్రాణముల్ పిడికిటఁ ♦ బట్టుక యిట్టట్టు, దిమలని శిరసుకో♦డముఁ వారు
వైహికాయాసంబు ♦ దలఁపక దొర్లుచు, నడతెంచు పొరలుదం♦డముల వారు
గీ. నామటోపము మ్రొక్కువా♦రడుగునడుగు, దండములవారు మిగులుసఁ♦[illegible]
వదరి పన్నగసార్వభౌ♦మాచలేంద్రుఁ, గొలువఁ గోటానకోట్లు సే♦[illegible]
సీ. చేమాకుతాళము♦ ల్చెలఁగ రెండుచేతులఁ జేతుంచి యందఱు వెక్కి♦రించుకొనుచుఁ
[illegible]మూపమున కీ♦పపుఁగోలరాఁజహస్తము సాఁచి జేగంట ♦ [illegible]కొనుచుఁ
దలమోరగిలఁ గ్రుంకి ♦ తప్పెటగతికివ్రాయించి గంగడ్ల నా♦డించికొనుచు
దివవడిసాముల ♦ చెరసిగంటలు మ్రోయ, బోడచప్పరముల ♦ నాడికొనుచుఁ
గీ. ద్రోవఁగూర్చుండి బొంతలు♦ మోపులఁబఱచి, ముదురుటెండలకోరగా♦ముసుఁగుఁ [illegible]
పట్టెదండలు మురయించి ♦ పాడుకొనుచు, నలరుదాసర్లు వీక్షించి♦[illegible]
గీ. పంకజేక్షణు మురవైరి ♦ భక్తసులభు, వేంకటస్వామి వీక్షించు ♦ వేడ్క[illegible]
పద్మమునఁ దొంగిలింప సం♦భ్రమము మెఱసి, యామహీధరమెక్కెతి♦[illegible]
సీ. చెక్కుల మకరికా♦చిత్రము ల్గరఁగంగఁ, గలయ నూర్చుచు సారె♦నిలిచి నిలిచి
కటులఘారమున వె♦న్కకు వీఁగి యందంద, పతుల యంసము లూఁత♦ పట్టిపట్టి
[illegible]కులనీడలు చేర♦నరిగి సెచ్చెలి వీచు, సురటితెమ్మెరలకుఁ♦ జొక్కి చొక్కి
పాదాబ్జములు తొట్రు♦పడఁగ జానువులాఁడి, యెక్కుడుదగ మెట్టు♦ లెక్కియెక్కి

గీ. పలుఁగుబ్బలఁ జెమటలు ♦ వడియఁబయటఁ,లుబ్బనొత్తుచునున్నని ♦ యూర్చియూర్చి
యలఁతఁ దూలుచు వ్రాలుచు ♦ నలఘుహర్ష, జలధిఁ దేలుచుసోలుచు ♦ జలజముఖులు.

ఉ. మందలుగూడి యొక్కరతి ♦ మంజులవంజులకుంజమంజరీ
బృందమరందబిందులహ ♦ రీబహురీతిసగీతిసందడిం
దిందిరవందితుందిలను ♦ తిప్రతిభూజదళిందకందరా
మందసరఝ్ఝరీఘుమఘు ♦ మధ్వనిజాలము శేషశైలమున్. 930

చంద్రభానుచరిత్రము, ఆ 5 వ 41, 45-48.

శ్రీశైలయాత్ర

క. మనుజుఁడు కార్తికమాసంబున నిశ్చలతత్పరత్వ ♦ మున శ్రీనగముం
గనుఁగొనినమాత్రఁ గలుగును, ననఘునకును వాజపేయ ♦ యజ్ఞఫలంబుల్. 931

క. వేసరక మార్గశిరమను, మాసంబున శ్రీనగంబు ♦ మనుజుఁడు గనినం
జేసినదురితము తొలఁగును, భాసిల్లును పౌండరీక ♦ బహుమఖఫలముల్. 932

గీ. పుష్యమాసంబునందు నే ♦ పురుషుఁడైన, పర్వతంబున కేఁగిన ♦ పావనాంగుఁ
డగును పాతకనిర్ముక్తుఁ ♦ డగును పుణ్యుఁ, డతఁడు వొందును సాహస్రియజ్ఞఫలము.

క. కృతకృత్యుండగునరుఁడీ, క్షితిఫాల్గునమాసమునను ♦ శ్రీగిరికనఁగన్
హతకల్మషుఁడగు కలుగును, నతనికి సౌత్రామణీమ ♦ హాధ్వరఫలముల్. 934

క. మధుమాసంబున శ్రీగిరి, విధియుక్తముగాఁగఁజూచు ♦ విమలాత్మునకున్
బ్రిథితశుభంబులు జేకుఱు, నధికంబగు బహుసువర్ణ ♦ యజ్ఞఫలంబుల్. 935

క. వైశాఖమాసమున నా, శ్రీశైలముఁ జూచునతఁడు ♦ జితమోహాతముఁ
పాశుఁడగు లక్షగోవుల, పేశలమతులకు నొసంగు ♦ పెంపు వహించున్. 936

గీ. శ్రీనగంబున కెవ్వఁడీ ♦ జ్యేష్ఠమాసమున బ్రయాణంబుఁ జేయు నా ♦ పుణ్యునకును
వాంఛితార్థంబు కోటిసు ♦ వర్ణదానఫలము సిద్ధించు నధికశు ♦ భంబు లొందు. 937

క. జనులెవ్వరేని నియతంబునఁ జని యాషాఢమాస ♦ మున శ్రీనగముం
గనుఁగొనినఁ గోటిగోవుల, ననఘుల కర్పించుఫలము ♦ లప్పుడె కలుగున్. 938

క. వెండియు మనుజుఁడు శ్రావణ, కాండంబున శ్రీనగంబుఁ ♦ గనుఁగొనునంతన్
బండితులకు యోజనమునఁ, బండినచేనిచ్చు పుణ్య ♦ ఫలముం గలుగున్. 939

క. అతిభక్తి భాద్రపదమున, గతికోరికను మనుజుఁడు శ్రీ ♦ నగంబున కరుగన్
గుతుకమునఁ గోటిగోవుల, కృతమతులకు నిచ్చుకీర్తు ♦ కృపలములు గలుగున్. 940

క. అతిశయనియమవ్రతసంయుతుఁడై శ్రీనగము యాత్ర♦యుజమునఁ జూడన్
మతిమంతులకును వేయుర, నతిపల నర్పించుఫలము♦లప్పుడే గలుగున్. 941

పర్వతపురాణము, అ 3.

రామేశ్వరయాత్ర

క. రామస్థాపితలింగం, బేమానవుఁ డేకవార♦మీక్షించు నతం
డోమునులార శశాంకక, ళామణిసాయుజ్య మొందు♦గతకల్మషుఁడై. 942

చ. శ్రుతిమయు రామనాథుఁ దన♦చూడ్కుల కింపుగఁ జూడఁడేనరుం
డతఁడు జడుండు మూఢుఁ డత♦డంధుఁ డతండు కరాంఘ్రివర్జితుం
డతఁడు దరిద్రుఁ డాతఁడు రు♦జార్తుఁ డతండు ఖలుం డతండు త
త్సుతధనధాన్యమందిరప♦శుప్రకరంబు నశించు నెంతయున్. 943

గీ. క్రిమికులంబు శకుంతముల్♦కీటకములు, జనులు బృందారకులు తపో♦ధనులు మునులు
పుణ్యరామేశ్వరక్షేత్ర♦భూమియందు, సములు రామేశ్వరుని సుప్ర♦సాదకలన.

గీ. పుణ్యుఁడ నటంచు గర్వంబుఁ♦బూన వలదు, పాతకి నటంచు మనమున♦భయము వలదు
సొంపు దీపింప రామేశుఁ♦జూచిరేని, యెల్లజనులును సములని♦యెఱిఁగికొనుఁడు.

గీ. రామసేతువునకుఁ జని♦రామనాథ, శంకరునకుఁ బ్రియంబుగ♦సద్ద్విజునకు
గ్రామ మొకటిని నొసఁగిన♦భూమిపతికి, నఖిలభూచక్రదానపు♦ణ్యములభించు.

క. దళమును కుసుమము ఫలమును, జలమును శ్రీరామనాథ♦శంకరునకు ని
శ్చలభక్తి నొసఁగుజనముల, నలరామేశ్వరుఁడు బ్రోచు♦ననవరతంబున్. 947

గీ. భక్తితోడ మహాదేవు♦భవుని రామ, నాథు శరణంబు వేడిన♦నరులకెల్ల
శాంతమతులార లాభంబు♦జయము గల్గు, నరయ నిహపరలోకద్వ♦యంబునందు.

క. రామేశ్వర రామేశ్వర, రామేశ్వర యనుచు జనులు♦ప్రత్యాహమునన్
నేమంబుతోఁ బఠించిన, రామేటికిఁ బూర్వదినకృ♦తాఘము వాయున్. 949

సీ. రామనాథుని మంది♦రము దారువులఁ జేయు, మనుజుండు సురలోక♦మునఁ ద్రికోటి
కులయుతుఁడై నిల్చు♦కుదురుగా నిటుకఁగట్టినవాఁడు వైకుంఠ♦మున వసించు
శిలలచేఁ గట్టించు♦నలఘుపుణ్యుఁడు బ్రహ్మపట్టణంబున నెప్డు♦బాయకుండు
స్ఫటికాదిబహువిధో♦పలముల రామేశు, భవనంబు నిర్మించు♦పావనుండు

గీ. భానుమండలతులితవి♦మాన మెక్కి, సురవధూకరచారుచా♦మరమనోజ్ఞ
మారుతాంకురసంసేవ్య♦మానుఁ డగుచు, హరునిలోకంబునకుఁ జను♦సుగుణసాంద్రుఁడు.

రామేశ్వరమాహాత్మ్యము, అ 1.

తీర్థయాత్రాదిగర్హణము

గుడిగుండములఁ గొండ♦గుహలఁ గారడవులఁ, గూరనారలనిరా♦హారములను
బందుగుపర్వాలఁ ♦ బాడిని బంటను, నేర్పునేరంబుల ♦ నోర్పుఁబనుల
విప్పుల నీళ్లను ♦ చప్పడుప్పిళ్లను, దీర్ఘాఁ దినునాళ్ళఁ♦ద్రిప్పటలను
వడుగులఁబెండ్లిండ్ల ♦ వన్నెలవాసుల, వార్తలచదువుల ♦ వాదములను
విందుల వినుకూళ్ల ♦ వితరణగుణములఁ, బొందు పోరటలను ♦ పోణుములను
మోతు మబ్బు దయ్యె ♦ ముక్తికాంతామణి, నాథుఁజేరకున్న ♦ నరులకధిప. 951

శ్రీరామస్తవరాజము, ఆ 2.

బాహ్యాభ్యంతరతీర్థములు

క. తీర్థములు మానసములు ముక్తిప్రదములు,తరుణి! యివి మేలుబాహ్యతీ♦ర్థములకంటె
మానవుం డివి యేమతి ♦ మధురవాణి, బాహ్యతీర్థంబు లాడ ని♦ష్ఫలము నూనావె!

సీ. తీర్థంబు సత్యమిం♦ద్రియనిగ్రహము తీర్థ, మనసూయ తీర్థంబు ♦ వనరుహాక్షి!
తీర్థంబు దానంబు ♦ తీర్థంబు సంతోష, మనుకంప తీర్థంబు ♦ కనకగౌరి
బ్రహ్మచర్యంబు తీ♦ర్థంబు తీర్థము ధృతి, యమము తీర్థము విద్రు♦మాధరోష్ఠి
సమతతీర్థంబు వి♦జ్ఞానంబు తీర్థంబు, పుణ్యంబు తీర్థంబు ♦ పువ్వుఁబోఁడి

గీ. తీర్థములు మానసంబులు ♦ ధీవిశుద్ధి, యతిశయిల్లంగ నివి యాడ♦కాడిఁకట్టి
పంచజనులకుఁ గలహంస ♦ పక్షిగమన, బాహ్యతీర్థావలులు తీర్థ♦ఫలము నీవు. 953

చ. బిసరుహపత్త్రలోచన! కృ♦పీటములందు మునింగియాడవే
మొసళులు మీలు కర్కటక♦ముల్ గమఠంబులు వానికబ్బునే
యసదృశమైనతీర్థఫల ♦ మట్టివిధంబునుమీ తలంప మా
నసమగు తీర్థమాడని జ♦నంబులకుం బహుబాహ్యతీర్థముల్. 954

గీ. సుదతి! యేఁటికి నంతర్వి ♦ శుద్ధిలేని, బాహ్యసంశుద్ధి? బహుతీర్థ♦పరిచయమున
వేయుఁగడవలజలమున ♦ వెలిఁ గడిగిన, గలుగునే శుద్ధి వారుణీకలశమునకు! 955

గీ. రాగదోషమలాపహా♦రకమంబు, మానసంబైన తీర్థంబు ♦ మందగమన
యావిఁ బంకగజోక్ష్యపా♦యతమంబు, బాహ్యతీర్థంబుమెచ్చరు♦త్పలదళాక్షి! 95[illegible]

సీ. దర్శించినపుడ చి♦త్తము నిర్నిబంధనం,బగుఁ బ్రసాదగుణంబు ♦ నందునేనిఁ
గలుషంబుగాని దు♦ర్గంధంబుఁ బొరయని, సలిలంబు నెరవుగాఁ ♦ గలుగునేనిఁ

పావనక్షేత్రపు♦ణ్యావనీధరతపో,వనసన్నికర్షంబు ♦ దనరునేని
సంశితవ్రతులైన ♦ సంయమిశ్రేష్ఠుల, యధికపరిగ్రహం ♦ బబ్బునేని
గీ. దీర్ఘనది దక్కఁగలయది ♦ తీర్థ మగునె, ధవళలోచన! సలిలమా♦త్రమునఁ జేసి
ముదిత! దేహమునందంగ♦ములకుఁ బోలెఁ, దారతమ్యంబు గలదు తీ♦ర్థములకవని.

కాశీఖండము, ఆ 3 ప 69-76.

వీరమాహేశ్వరాచార్యవరులు

సీ. సిరియాలు నరికాలుఁ ♦ జేరమునబ్బటు, బాణుఁ గేశవరాజు ♦ బసవరాజు
కన్నప్ప జన్నయ్య ♦ కరయూరిచోడయ్య, కుమ్మరగుండయ్య ♦ నెమ్మినాథు
పండితారాధ్యుని ♦ భల్లాణు నజు నంది, మాహేశు మడివాలు ♦ మాచిరాజు
చేరమరాజయ్య ♦ చిఱుతొండనోహాళి, సాంఖ్యతొండనిసుర్య♦చౌడదేవు
ఆ. వెలయమతియుఁగల్గు ♦ వీరమాహేశ్వరా,చారవరుల వీర♦సత్యవ్రతుల
వీరసచ్చరితుల ♦ వీరవిక్రములను, పరగఁ దలఁతు మ్రొక్కి ♦ భక్తితోడ. 958

వీరభద్రవిజయము, ఆ 1 షే 2.

పుణ్యనదులు

సీ. కలుషపంకజకళి ♦ గౌతమి గౌతమి, సకలసజ్జనమాన్య ♦ జహ్నుకన్య
జంతుసంతతమన♦శ్శర్మద నర్మద, శమితతాపత్రయ♦దమన యమున
శ్రితసాధుజనలబ్ధ ♦ జీవిక దేవిక, సత్యసంవిద్యోగ ♦ చంద్రభాగ
సతతజన్మాచలా♦శనిభవనాశని, దూరీకృతక్షుద్ర ♦ తుంగభద్ర
గీ. బహులసౌభాగ్యదానసం♦పన్న పెన్న, భగ్నదుర్మోహపాశవి♦పాశ యనఁగ
భువిఁ బ్రసిద్ధికి నెక్కిన ♦ పుణ్యనదులు, హరికి లీలావిహారయో♦గ్యములు గావె. 959

శ్రీరంగమహాత్మ్యము, ఆ 1 ప 75.

సీ. శీతాంబువాహిని ♦ శీతమహావక్ర, చక్రపద్మావతి ♦ చంద్రమత్త
శతభద్రహంసహం♦సావతి వనమాల, పంచవర్ణసువర్ణ ♦ బ్రహ్మభాగ
కావేరి సురసశా♦ఖాపతిహారితోయ, యింద్రనది హిరణ్య ♦ కృష్ణతోయ
యరుణావతి సువప్ర♦యంగారవాహిని,క్షీరోదమణివప్ర ♦ శివసుదంతి
గీ. స్కంధవతి సోమవతి ధను♦ష్మతి వసుమతి, నాశవతి మణితల మహా♦నది పలాద
విమలపుణ్యోదవామోద ♦ విష్ణుపదియు, మొదలుగాఁగొన్ని పెదపెద♦నదులు గలవు.

వరాహపురాణము, సం. మ. ఆ 10 ప 154.

గోదావరి

సీ. త్ర్యంబకాచలశిఖా♦గ్రమునందు నుదయించి, పొదలి యార్యావర్త♦భూమి దాటి
మలఁగి దండకవనీ♦మధ్యభాగమున నా, ప్రస్రవణాచల♦ ప్రస్థ మెఱసి
పట్టిసశ్రీవర♦ భద్రేశు సేవించి, తీరసోమేశు మం♦దిరము డాసి
యేచి యనంతభో♦గేశ్వరస్థానంబు, రుద్రపాదములపైఁ♦ ద్రోవగాఁగ
గీ. కోటిపల్లీశు కోమలాం♦ఘ్రులకు మ్రొక్కి, కుండలాముఖతీర్థంబుఁ♦ గుస్తరించి
భీమమండలి డాపలఁ♦ బెట్టుకొనుచు, గౌతమీగంగ లవణాబ్ధిఁ♦ గౌఁగిలించె. 961

భీమేశ్వరపురాణము, ఆ 3 పద్య 21.

సీ. తటరూఢకుటువార♦ చటులాళి పటులాఖ్య, నటజాలగానము♦త్కటము గాఁగ
కమనీయవిమలాబ్జ♦ గమనాధ్వతమహంస, రమణీవిరావము♦త్క్రమము గాఁగ
లహరీచరహితాప్తి♦ సహసోద్ధబహుచక్ర, మహిళానినాదమా♦గ్రహము గాఁగ
నిరతోదకరతాగ్ర♦ సరరామతరుణప్ల,వరవప్రపంచము♦త్తరము గాఁగ
గీ. నళికిచూచుచు నిసుకఱ♦న్నెలఁ జరించు, మౌనిమాణవు లొప్ప వి♦ప్పైనదాని
గౌతమీనదిఁ గాంచితె♦ కమలముకుల; సదృశవక్షోరుహద్వయీ♦ సన్నతాంగి.

సర్వకామదాపరిణయము, ఆ 2.

కావేరి

సీ. ఎఱమేటిసడుఁదిన్నె♦ నేప్రొద్దుఁ జలిగొన్న, సికతాతలంబులఁ♦ జెలఁగి చెలఁగి
యేతరంగిణి నించు♦కించుక వికసించు, కొత్తమ్మితావులఁ♦ గొసరి కొసరి
యేనదీక్రీడల♦ నెసఁగు రాయంచల, కలకలంబుల కాత్మ♦ నలరి యలరి
యేసరిత్తటమున♦ నేచిన కల్పక, మేదురచ్ఛాయల♦ మెచ్చి మెచ్చి
గీ. నేఁడు నొకసాఁడుఁ బాయకు♦న్నాఁడు శౌరి, యతిమనోహరి నిశ్శ్రేయ♦సానుకారి
వివిధతాపనివారిభూ♦వినుతవారి, కలితకావేరి భవశరి♦ కలభవైరి. 963

ఉ. ఉన్నతరంగధామలలి♦తోభయపార్శ్వములం బ్రసన్నయై
యన్నది యుబ్బిపాఱుఁగలి♦తాయతకంకణమౌక్తికద్యుతి
చ్ఛన్నమృదుప్రవాహములు♦ సాఁచి చిరాగతుఁ బ్రాణనాయకుం
జెన్నుగ నిండుకౌఁగిటికిఁ♦ జేర్చి చెలంగు మృగాక్షికైవడిన్. 964

శ్రీరంగమహత్త్వము, ఆ 1 ప 87, 89.

శా. ఆవీణాధరుఁ డేఁగి కన్గొనియెఁ బు♦ణ్యఖ్యాతదర్పోల్లస
ద్దైవద్వీపవతీసముత్సరవివా♦దప్రౌఢిమానర్గళ

వ్యాళగల్తకీరభావభృల్లహరికా♦వర్గావృతవ్యోమముం
గావేరీతటినీలలామము నఘౌ♦ఘక్షాళనోద్దామమున్. 965

కళాపూర్ణోదయము, ఆ 2 పద్య 135.

మ. చిరకాలాగతప్రాణనాయకుని తాఁ♦ జేరోయి నాలింగనా
దరణన్ మెచ్చఁగఁ జేయు మానవతిచం♦దం బొప్పఁ గావేరి తా
నిరువాగై కవగూడి యున్నఁడును రం♦గేశున్ భజించెన్ దయా
పరుఁడై యచ్చోటు వాయకుండెను బర♦బ్రహ్మంబు రంగేశుఁడున్. 966

శ్రీరంగమాహాత్మ్యము, క. వ. ఆ 2.

సీ. కవులకు జీవన♦క్రమ మొసంగినయట్లె, యీసరస్వతినుతి♦యింపఁ దరమె
పరరాజహంసాళి♦ భంగంబు నొందించు, నీవాహినీలీల♦ లెన్నఁ దరమె
యనిమిషప్రతతికి♦ నమృతంబు లొనఁగూర్చు, నీసింధుమాలినూ♦హింపఁ దరమె
కాదంబవితతి నుత♦్కలికలఁ దేలించు, నీహ్రదినిమహత్త్వ♦ మెన్నఁ దరమె
గీ. మానసాయకతా మెంత♦ సుడులఁ బడిన, సాటిసేయంగఁదగునె య♦సహ్యగోత్ర
జాతలా నన్యనదులనీ♦సహ్యగోత్ర, జాతకు ననంతభువనవి♦ఖ్యాతకరయ. 967

చంద్రభానుచరిత్రము, ఆ 2 ప 100.

నర్మద

ఉ. నలినప్రోద్భవనూతి గన్గొనియె విం♦ధ్యక్షోణిభృత్కంధరా
బలవద్దండశిలాభిఘాతవిలుఠ♦త్పాథస్తరంగచ్ఛటా
స్ఖలనారంభవిజృంభమాణపటుఘుం♦కారస్ఫుటాంతర్మదన్
గలనాతత్పరభక్తలోకపరిర♦క్షాశర్మదన్ నర్మదన్. 968

కాశీఖండము, ఆ 1 ప 94.

పినాకిని

ఉ. నందిగిరీంద్రసంభవజ♦నప్రికరౌఘసమూహశైలపా
రందరవజ్రిదారతటి♦భంగ దభంగురభంగసంగతా
మందసరోజబృందగత♦మాధుకరామలగానశోభితా
నందితతీరభూసరిద♦ నీకిని గాంచెఁ బినాకినీనదిన్. 969

వైశ్యపురాణము, ఆ 6.

భీమరథి

శా. ఆభైమీనది విశ్వమున్ నిజకృపా♦టార్ద్రంబు గావించుచున్
శ్రీభామావిభుక్షేత్రమండలము డా♦సెన్ డాసినన్ వీచికే
ఖాభీలం బగుదాని పెంపు గని ము♦న్నందుండు ప్రాణుల్ మహా
క్షోభోద్విగ్నమనస్కులై పెలుచ నా♦క్రోశించుచున్ బెంపఱన్.

పాండురంగమాహాత్మ్యము, ఆ 5 ప 133.

జోర్డానది

సీ. అలిమండలీమనో♦హరవేణిభరముతో, శఫరీచలత్కటా♦క్షములతోడ
ధవళాంబుజాతవ♦క్త్రవికాసలక్ష్మితోఁ, గంబూజ్జ్వలగ్రీవ♦గరిమతోడ
పదచక్రవాకస♦మ్యగురోజపటిమతోఁ, దరలోర్మికావళి♦త్రయముతోడ
నతిగూఢతరజీవ♦నావర్తనాభితో, సురుచిరసైకత♦శ్రోణితోడ
గీ. ఘనవ్యకచ్ఛపస్ఫుదపదా♦గ్రములతోడఁ, గలితకలహంసయానవై♦ఖరులతోడ
నలరుజోర్డాభిధేయదీ♦వ్యన్నదీలలామఁ బొడఁ గాంచె నెదుట న♦ల్లాస మెసఁగ.

వేదాంతరసాయనము, ఆ 3 ప 8.

ధనుష్కోటి (సేతువు)

సీ. అంధతామిస్రమ♦హాఘోరవాదిదు,ర్గమజాతయాతనా♦ఖండనంబు
మహితాశ్వమేధాది♦బహుళాధ్వరక్రియా, తతపుణ్యవిభవసం♦ధాయకంబు
భువనాభినుతతులా♦పురుషప్రభృతిమహా,దానఫలోత్కర్ష♦దాయకంబు
బ్రహ్మహత్యాసురా♦పానహేమస్తేయ, గురుతల్పగమనాఘ♦కోటిహరము
గీ. బ్రహ్మచర్యోపవాసాది♦పరమనియమ, గమ్యబహువిధపుణ్యలో♦కప్రదంబు
కామితార్థైకవితరణ♦కల్పతరువు, ధీరులార ధనుష్కోటి♦తీర్థవరము. 972

ఉ. రావణు నాజిఁ ద్రుంచి రఘు♦రాముఁడు లంకకు సద్విభీషణున్
శ్రీవిలసిల్లఁగా నధిపుఁ♦జేసి సురాసురసిద్ధసాధ్యసం
ఘావృతుఁడై వెసన్ మరలి♦యంచితభూతిని గంధమాదన
గ్రామముఁ జేరె లోకములు♦రంజిల సేతుమహాపథంబునన్. 973

సీ. అంత రాముని జూచి♦ప్రాంజలియై సత్య,భాషణుండైన వి♦భీషణుండు
పలికె నో దేవ నీ♦భక్తుని విన్నప, మవధరింపుము వీర♦లైన యట్టి

మనుజేశులును సేతు♦మార్గంబువలనలం,కనువచ్చి పీడింపఁ♦గలరొగానఁ
జెలఁగి ధనుష్కోటి ♦ చేసెఁ జుభేదనం,బాచరింపుము కరు♦ణార్ద్రచిత్త
గీ. యనుచుఁ బ్రార్థింపఁ గాకుత్స్థుఁ♦డట్ల చేసె, నందువలనధనుష్కోటి♦యాయెఁదాని
దర్శనంబున జంతుసం♦తతికి ముక్తి, గలుగు నవగాహఫలమేమొ ♦ తెలియఁదరమె.
గీ. రామకరచాపకోటిని♦ర్దళితసేతు, రేఖ కైలాసమునకు వి♦రించిలోక
మునకు వైకుంఠపట్టణ♦ంబునకు స్వర్గ,మునకుఁ దెరువది తాపస♦ముఖ్యులారా. 975
రామేశ్వరమాహాత్మ్యము, అ 1.
సీ. కడఁగి సేతువుఁ జేర♦గానె ముక్తి లభించు, భవకేశవులయందు ♦ భక్తి పుట్టుఁ
ద్రివిధకర్మంబు సి♦ద్ధించు నచ్చోటున, నింతయుకంతయు సంశ♦యింపవలదు
మనుజుఁ డెవ్వఁడు జన్మ♦మధ్యంబునను సేతు,బంధంబుఁ బోడఁగాంచు♦ ధన్యుఁడతఁడు
ధన్యతనతఁడు మా♦తాపితృవంశకో,టిద్వయోపేతుఁడై♦ శివ [illegible]
గీ. బ్రహ్మపదమున నొక్క క♦ల్పమువసించు, ముక్తుఁడగుఁ దారలుపరాగ♦ములుగణింప
శక్యమగు సేతుదర్శన♦ జనితపుణ్య, మహిపతికి నైన లెక్కింపఁ♦దలని గాదు. 976
క. ధర సేతుస్నానముగల, గురుపుణ్యుఁడు సప్తకోటి ♦ కులములతోడన్
హరిభవనంబునకుం జని, సుచిరగతి ముక్తిఁ బొందు ♦ సువ్రతులారా. 977
గీ. మానవుఁడు సేతువును గంధ♦మాదనంబుఁ, బ్రీతి రామేశుఁ దలఁచు మ♦[illegible]
లక్షకోటులు గూడి క♦ల్పత్రయంబు, శంభుపదముననుండి మో♦[illegible]
గీ. సేతువున నవగాహంబు♦ సేయునాఁడు, పంచపాతకముక్తుఁడై ♦ పద్మనాభు
[illegible] పితృమాతృకులశత ♦ కోటితోడ, మూఁడుకల్పంబులు వసించి♦ముక్తిఁ [illegible]
సీ. గూర్చంబు సేయక ♦ నమరలోకాంగనా,సంగమసుఖవాంఛ ♦ సలుపువారు
జ్వలవాద్యులను దేవ♦తల నుపాసింపక, కుశలంబు మదిలోన♦ఁ గోరువారు
దిలమహీహేమతం♦డులధాన్యదానంబు, సేయక స్వర్గేచ్ఛ ♦ సేయువారు
సతతోపవాసని♦ష్ఠలఁ దాప మొందక, జలధేదిపురినుండఁ♦ దలఁచువారు
గీ. సేతుతీర్థాభిషేకంబు ♦ సేయవలయు, సేతుమజ్జనమునఁగుఁ ♦ జిత్తశుద్ధి
యనఘమతులార జపతపో♦యజ్ఞహోమ,దానములు సేతువున మో♦[illegible]
క. ఆరోగ్యము రూపంబును, దారిద్ర్యవిమోచనంబు ♦ ధనవృద్ధియునుం
గోరి మది సేతుజలముల, నాదూఢిమునుంగువారి♦కవి సిద్ధించున్. 981
గీ. శ్రద్ధచేనైన మనుజుఁ డ♦శ్రద్ధనైన, సేతుసలిలావగాహంబు ♦ సేయువాఁడు
[illegible] నుభయలో♦[illegible] బాధ లెఱుఁగక సౌఖ్యసం♦పదలఁ [illegible]
రామేశ్వరమాహాత్మ్యము, అ 1.

సీ. తనుఁ గనుంగొనినమా♦త్రింబున బ్రహ్మహ,త్యాను మేస్థలముత♦ద్దయు నడంచుఁ
దనపేరు నుడివినఁ♦ దనె సమస్తనదీన,దస్నానఫలములే♦ స్థల మొసంగుఁ
దనసీటఁ గ్రుంకినం♦ దనె యశ్వమేధాది, సవనపుణ్యంబులే♦ స్థలి యొసంగుఁ
దనయందు మెలఁగినఁ♦ దనె ముముక్షువుల కత్యలఘుకైవల్యమే♦ స్థలి యొసఁగు

గీ. నిసుక లెచ్చట శివరూప ♦ మెసఁగి ప్రబలు, నిలుచునీ ల్లెచ్చటను తీర్థ♦ములనఁ బొల్చు
నట్టి శ్రీరామసేతువు ♦ సరసి మోద, మందె నలశంకరాచార్యుఁ ♦ డాత్మలోన. 983

శంకరవిజయము, ఆ 2.

పంపాసరోవరము

సీ. కూల చంపక నారి♦ కేల సాల రసాల,తాలహింతాల కే♦ కోల్లలతికలు
తీర భూజారూఢ ♦ హారీత టిట్టిభ, కీర కోకిల కాక ♦ కేకికులము
సారస కలహంస ♦ చక్ర బక క్రౌంచ, కారండ వాలాప ♦ కలకలంబు
కైరవేందీవర ♦ కల్హార కువలయ, పుండరీకాంభోజ ♦ పుష్పతతులు

గీ. నింగి వహ్వాంగు రంగత్త♦రంగసంచ, యముల నిందిందిరలసిత♦ విచులవారి
మత్స్య కచ్ఛపోరగ శింశు ♦ మారచటుల, జలచరమ్ములకలఁకువల్ ♦ గలుగు దాని.

మ. ప్రవిలాసాంచితసద్గభీర విమలాం♦ భఃపూర సంసేవ్యమా
నవిహంగోత్కర సమ్మదావహముహుః♦ శ్రక్రత్తాభ్యంతరన్
సవిశేషోర్మితరంగసంకుల జల♦ శ్లాఘ్యప్రభావన్ సరః
ప్రవరంబుం గని రాఘవాత్మజులు పం♦పన్ బెంపు సొంపారఁగన్. 985

భాస్కరరామాయణము, అర. ఆ 2 ప 421, 422.

సీ. చక్రవాకనికోట ♦ చక్రతతి త్రిదఘోట, నక్రాదిలీలాట ♦ నందితంబు
శతపత్రికల్హార ♦ శతపత్రగధవార,సితపత్రసంచార ♦ చిత్రితంబుఁ
గమలచామరస్ఫీత ♦ కమలకైరవజాత, విమలవాస్సంఘాత ♦ విస్తృతంబు
శాల్మాల్యముల్లీగ ♦ సాలామ్లజంబీర, చేలాయుచిస్ఫార ♦ వేల్లితంబు

గీ. పుష్పసారపయఃపూర ♦ పూరితంబు, రాజహంసాదికవిరాజ♦ రాజితంబుఁ
జారుతరభృంగసంగీత ♦ సంగతంబు, భాసురంబు జెలంగె బం♦పాసరంబు. 986

నరసభూపాలరాజీయము, ఆ 3.

ఆకాశగంగ

సీ. అరుణాంశుమండలం ♦ బంధకారముఁ బోలె, దంభోళివసుమతీ♦ ధ్రములఁ బోలె
ఖరసాగ్రభాముండ ♦ కాద్రివేయులఁ బోలెఁ, గంఠీరవము గంధ♦ కరులఁ బోలె

జిహ్వాపథంబు వ్యా♦ధినికాయములఁ బోలె, మందువేసవి నింపు♦పసుపుఁ బోలె
జంఝూసమీరంబు ♦ జలధరంబులఁ బోలె, మానదంభంబు ధ♦ర్మంబుఁ బోలె
గీ. భక్తి సేవించువారిపా♦పము లడంచు, దురితతరుషండశతఖండ♦పరశుధార
మదనవైరిజటాటవీ♦మల్లికళిక, యభ్రగోధిపయోధంగ ♦ యమరగంగ. 987

కాశీఖండము, ఆ 5 ప 49.

సీ. బ్రహ్మకమండలూ♦ద్భవమైనజాలున, ఘోరమావత్కో జ ♦ హారలతిక
నందనందనపాద ♦ వాల్లీకమధుధార, భోగికంకణుతల ♦ పూవుదండ
కనకాద్రిశృంగని♦ర్గళితనిర్ఘరరేఖ, మున్నిటిరాయని ♦ ముద్దురాణి
నెలవైనవేల్పుచు♦న్ని నికేళాకూళి, సగరులు ముక్తికిఁ ♦ జనినత్రోవ
గీ. పద్మముఖులార యిదిసుమీ ♦ భక్తజనుల, కామితార్థంబు లొనఁగూర్చు♦కల్పవల్లి
ప్రస్ఫురితమీనశాబక♦పరికటితప్ర, వాళసన్యాసపాంగ యా♦కాశగంగ. 988

సీ. తనుఁ దలంచినఁ బాప♦మును వేగ పాపును, దను నుతించిన నాప♦దల నడంచుఁ
దనుఁ జేరవచ్చినం♦తనె కోర్కు లొనఁగూర్చుఁ, దనుఁజూచినల్లశో♦భనము లిచ్చుఁ
దనువర్ణనము సేయ ♦ నొనఁగూర్చు సంపదల్, తనుఁగంటు సమకొల్పు ♦ ఘనజయంబుఁ
దనవారిక ణసేవ ♦ నణఁగించు పాపముల్, తనుఁజొచ్చినను పుణ్య♦తములఁ జేయు
గీ. నెట్టికేలకు తనయందు ♦ నెవ్వరేని, మునిఁగినంతనె సాయుజ్య♦ముక్తి నొసఁగు
నిందుముఖులార యీవేల్పు♦టేటిమహిమ, నలువకైనను గొనియాడ♦నలవిగాదు.

లక్ష్మీనారాయణపరిణయము, ఆ 2.

సీ. వికచపద్మకుడుంగ♦విహరమాణరథాంగ, సహచరచక్రాంగ♦చటులభృంగ
గాహమానపతంగ ♦ కరతప్తమాతంగ, మదగంధిలతరంగ ♦ మయశుభాంగ
తీరజాతలవంగ ♦ నారంగ తరుసంగ, కలనినాదవిహంగ♦కలుషభంగ
బహుళశ్రీమోత్సంగ♦పథికహర్షణచంగ సురభిశీతకురంగ♦వరతురంగ
గీ. సురగశేయనపదాంగజా♦హృత్తమాంగ, జీవితోత్తుంగ జనసక్తి♦తిప్రసంగ (?)
కనకగిరిశృంగ నిర్గళ♦ద్ఘనమృదంగ, ఘనరవజలానుషంగ నా♦కాశగంగ. 990

దశావతారచరిత్ర, ఆ 7.

పాతాళగంగ

సీ. అనిమిషలోచనా ♦ యావర్తనతనాభి, పృథురథాంగస్తని♦ ఫేనహార
శృంగారసైకత ♦ శ్రీజఘనస్థలి, వికచపద్మానన ♦ విద్రుమోష్ఠి
కంబుకంధరి మధు♦కర నీలకుంతలి, యంభోజపుష్పర♦సాంగరాగ
మహనీయ కల్లోల♦మాలికాకరయుగ్మ, యభిరామ నవకం♦హంసయాన

గీ. తరణికైవడి యొప్పు పా•తకవిభంగ, నగతట్టోత్సంగ మరితప•న్నగవిహంగ
భవశిరస్సంగ సేవిత•పావనాంగ, తరళరంగత్తురంగ పా•తాళగంగ. 991

పర్వతపురాణము ఆ 3.

గంగాప్రభావము

గీ. త్రిపథగాసేవనమున సి•ద్ధించునట్టి, గతి జనములకు నియతక•ల్పితము లయ్యు
నధ్వరంబున బ్రహ్మచ•ర్యంబునఁ దపము, సంపరిత్యాగమును జేయఁ•జాల వనఘ

క. మే నించుక సోఁకిన గం,గానదితోయములు జనుల • కల్మషకోటిం
బోనడిచి పురందరలో,కానందముఁ బొందఁ జేయు • నాగమవేదీ. 993

క. మును పాపము లెన్ని యొన,ర్చినఁ బిదపను గంగ నాడఁ • జీకటిరవి దోఁ
చినవిరియుగతి విరియు న,య్యనఘుఁ డిలాతలము దొఱఁగి • యమరత నొందున్.

గీ. ఎన్నియేఁడులు మనుజుని • యెమ్ము గంగ, వారియం దుండునన్ని వే•ల్వత్సరములు
నాకలోకమహాసుఖ•శ్రీకి నాతఁ,డుత్తుఁడై యుండు నిర్మల•చిత్తవృత్తి. 995

సీ. అనఘ సోమములేని • యధ్వరంబును శశి, లేనిరాత్రియు రవి•లేనినభము
నాత్మధర్మములేని • రాజ్యంబును బువ్వు,సంపద లేనిభూ•జమును బోలె
హీనత నొందు గం•గానదిలేని దే,శంబు చాంద్రాయణ•శతము లైన
గంగాపయఃపాన•కణంబు గావింపు, నిర్మలత్వముఁ జేయ•నేర వన్ని

ఆ. యందుఁ బడినదూది•యట్లు గంగావ,గాహనమునఁ బాత•కంబు లఖిల
ఘాతములకు దుఃఖ•ములు వాపికొనుటకు, నేవిధములు గంగ•కీడు గావు. 996

క. శరణంబు లేనిజనులకుఁ, బరమశరణ మండ్రు బుధులు • భాగీరథి వి
డ్ఢనులకు నమృతము లట్టుల, నరులకు గంగాజలంబ•నఁగ సేవిందున్. 997

క. తలపై జాహ్నవివాలుక, యలికినొనిన ఫాలతటిఁ ద•దంతర్మృత్సం
కలితముఁ జేసినఁ బాపం,బులు దొలఁగు సుపర్ణుఁ గనిన • భుజగముల క్రియన్. 998

క. గంగాతరంగశీకర, సంగత మగుమారుతమున • సద్యస్స్పర్శం
బంగీకరించు నెవ్వఁడు, భంగపఱచు నతఁడు ఘోర•పాపచయంబున్. 999

గీ. ఇవల నేడుతరంబుల•నవల నేడు,తరములను బితృవర్గంబు • నరుఁడు గంగ
నాడి శుచిఁ జేయుఁ జూచిన•యంతమాత్రఁ,బాచు వాఙ్మనఃకాయజ•పాపతతుల

గీ. వినిన వేడుక సేసినఁ • గనినఁ జేత, నంటినను రెండుకులముల•యందుఁ గలుగు
పితృగణంబుల నెల్ల స•ద్గతికిఁ బుచ్చు,గంగ యొటు సేయునో యవ•గాహనమున

క. విను గంగ గంగ యనుకీ, ర్తనములతో నొందునీటఁ ♦ దగ మునిఁగినయ
జ్జనులు దురితములఁ బొఱఁగుదు, రని యార్యులు సెప్ప విందు ♦ నంచితచరితా. 1002
సీ. అనఘ చూడ సమర్థుఁ ♦ డగువాఁడు జాహ్నవిఁ, జూడక యున్నఁ బ ♦ శుప్రతిముఁడ
నంధసమానుండు ♦ నగు నింగురిఁ దాదిగా, సుగలు గోరెడు గంగ ♦ నరులు గోర
వలదె చేతులు నప ♦ వర్గ ముక్తిమణికా, లంబున గంగఁ ద ♦ లంచి రేని
రాజభయంబుఁ జో ♦ రభయంబుఁ బాపభ, యంబును భూతభ ♦ యంబు లోను
ఆ. గాఁగఁ గలుగు భయని ♦ కాయంబు గంగాప్ర, శంసనమునఁ బాయు ♦ శంభుఁ డగ్ని
నతులపుణ్య యైన యద్దేవి జవినుండి, రా ధరింపఁడే శి ♦ రస్స్థలమున. 1003
గీ. మూఁడుపథములఁ జని లోక ♦ ములకు మూఁటి, కుజ్జ్వలాలంకృతియుఁ బెంపు ♦ నొసఁగు న
యమలతరమూర్తి యగు దేవి ♦ నాశ్రయించు, వాఁడు కృతకృత్యుఁ డిదినిక్క ♦ వము కృతాత్మ.
క. జనులకు నిగ్రహుఁడు గ్రహముల, కినుఁడును బితరులకు నోష ♦ ధీశుఁడు పోలెన్
మనుజోత్తము కడు నెక్కుఁడు, వినుము నదుల కెల్ల జాహ్న ♦ వి మహత్త్వమునన్.
ఆ. సగరనృపతి పుత్త్ర ♦ చయము మునీంద్రశా, పమున భస్మమై య ♦ పారదురిత
కల్మషంబుఁ బొందఁ ♦ గా గంగ నిజజల, సేక మొసఁగి యనిచె ♦ నాకమునకు 1005
గీ. దేవతలఁ జిత్రతపమునఁ ♦ దెలచి గంగఁ, బ్రచురపౌరుషుఁ డగుభగీ ♦ రథుఁడు దా ము
పూర్వులైన సగరనృప ♦ పుత్త్రులకు ను, దాత్తగతికయి తెచ్చె ని ♦ ద్ధరణి కనఘ. 1006
ఆ. విష్ణుపదమువలన ♦ విధునివలన సూర్యు, వలన మేరురూప ♦ కలితుఁ డైన
విష్ణువలనఁ ద్రిపుర ♦ విజయమౌళి వలన, నుండి హిమనగమున ♦ నొలసె గంగ. 1007
క. విను తత్పరభావంబున, మనంబు నిశ్చలత నొంద ♦ మనుజుఁడు శరణం
బని యాశ్రయింప జాహ్నవి, సనాతనపదోపలబ్ధి ♦ సంపద నొసఁగున్. 1008
క. ఏ నెఱిఁగినంత సెప్పితిఁ, గాని యనంతమహిమంబు ♦ గంగాగుణసం
తానంబు శతానందముఖానిమిషప్రవరకార్త్య ♦ మనఘచరిత్రా. 1009
క. మేరువుమణులును వారిధి, వారికణంబులును నెన్న ♦ వచ్చు నగు గంగా
స్ఫారగుణంబులు దగుసంఖ్యారూఢంబులుగఁ జేత ♦ యతులవివేకా. 1010
ఆ. వేడ్క నీకు నేను ♦ వివరించినట్టి యీ, జాహ్నవీగుణములు ♦ సంతతంబు
మనసు వాక్కుఁ దనువు ♦ నానఁ గలసాధన, ముల భజింపు భక్తి ♦ పూర్వకముగ. 1011
గీ. అట్టులైన గంగాప్రసా ♦ దాతిశయము, వలన సిద్ధుండ వై త్రిభు ♦ వనములందు
నర్చనీయసంక్రీడన ♦ మవిహతముగ, సంచరించుమాహాత్మ్యంబు ♦ సంభవించు.
క. నిజధర్మనిరతుఁడై తను, భజించు సజ్జనుని చిత్త ♦ పద్మముఁ గృపఁ దా
భజియించి గంగ యతనిం, బ్రజనితచిరసౌఖ్యుఁ జేయుఁ ♦ బావనచరితా. 1013

క. అనిచెప్పి శాంతనవుఁ డిట్లను గంగాస్తోత్రసహిత♦మై పరగినయి
వ్వినుతేతిహాసముఁ బఠించిన వినినను రుజలు వాయుఁ♦ జెందవఘంబుల్. 1014
భారతము, అను. ఆ 2 పద్య 102-128.

క. ఒకమాటు గంగ నాడిన, యకుటిలమతి బ్రహ్మయంత♦యైనను బుణ్యా
త్మకుఁడై కాలునిపట్టున, మొకమాటును జూడఁ డొందు♦ నురుతరముక్తిన్. 1015
సీ. వ్రతదానజపములు♦ క్రతువులు పావన, ధర్మంబులును బుణ్య♦కర్మములును
గంగాజలాభిషే♦కమునకు సరిగావు, గంగ కేతీర్థము♦ల్గావుసాటి
పావనహరిపద♦ప్రభవమై హరుమౌళిఁ, గర మొప్పుచున్న గం♦గాజలంబు
నందుఁ గృతస్నానుఁ♦ డగుపుణ్యపురుషుండు, పాతకసంఘంబుఁ♦బాయు టరుదె
ఆ. నరుఁడు నూఱుయోజ♦నములనుండియు వేడ్క, గంగగంగయనుచుఁ♦గరముభక్తిఁ
దలఁచెనేని దురిత♦తతిఁ బాసి విష్ణులో♦కమును బొందు నరక♦గామి గాక. 1016
పద్మపురాణము, ఆ 2, 4 ప 100, 101.

ఉ. మేలుగ మానవుండు తల♦మీఁద నొకించుకయైన జాహ్నవీ
వాలుకఁ జల్లుకొన్న నని♦వారితభక్తిని గంగమట్టిచే
ఫాలమునందు బొట్టిడినఁ బాతకముల్ దొలఁగున్ భయంకర
వ్యాళతతు ల్విహంగమకు♦లాధిపుఁ జూచి తొలంగు కైవడిన్. 1017
సీ. గంగాతరంగ శీ♦కరసుసంగతపవ,మానంబు లెవ్వాని ♦ మేనిసోఁకు
నతఁడు భంగించు దు♦ర్గతిజాతయాతనా, హేతుభూతములైనఁ♦ పాతకముల
గంగానదీవిలో♦కనమాత్రవాఙ్మనః, కాయసంభవమైన ♦ కలుష మణఁగు
వినినవేడుకఁ జేసి♦నను గనుఁగొనినఁ జేనంటిన మునిఁగిన ♦ ననఘచరిత
గీ. తల్లివంకనుగల యేడు♦తరములందుఁ, దండ్రివంకనుగల యేడు♦తరములందుఁ
గలుగు పితరుల నెల్ల స♦ద్గతికిఁ బుచ్చు, సకలసంయమి జనమాన్య ♦ జహ్నుకన్య.
చ. అనఘచరిత్ర చూడఁగ స♦మర్థత గల్గియు జాహ్నవీనదిం
గనుఁగొనకున్నవాఁడు పశు♦కల్పుఁడు సందియ మేమి పంకజా
సనుఁడు పురాంతకుండు బల♦శాసనుఁడున్ మొదలైనదేవతల్
గొనకొని జాహ్నవిం గొలువఁ♦గోరుదు రాత్మ♦శుభాభిలాషులై. 1019
సీ. సకలదేవతలలో ♦ సంక్రందనుఁడువోలె, గ్రహములలో దివా,కరుఁడు వోలె
నచలసంఘములలో ♦ గనకాద్రియు వోలెఁ, దరువులలోఁ గల్ప♦తరువు వోలె
నుడుమండలంబున ♦ నోషధీశుఁడు వోలెఁ, గరులలో నింద్రుని ♦ గజము వోలె
నాశ్రమంబులలో గృహ♦స్థాశ్రమము వోలె, మణులలోఁ గౌస్తుభ♦మణియు వోలె

గీ. వాహములలోన నుచ్చైశ్శ్రవంబు వోలె, నగరములలోనఁ గాశికా♦నగరివోలె
భువనమునఁ గల్గు నదులలో ♦ భూరిమహిమ, గంగ యొక్కఁడు వేదోక్తకర్మనిరత.

క. ఒకయెడ గంగాజలకణ, మొకయెడఁ జాంద్రాయణంబు ♦ లోగినూఱును బొం
దికగాఁ దులనిడి చూచినఁ, బ్రకటితముగ గంగజలము ♦ బరువై హెచ్చున్. 1021

ఆ. ఒక్కఁ డోపి చేసె♦నుగ్రతపంబు వే,యొక్కఁ డరుఁడు గంగ ♦ నోలలాడె
నాతపస్వి చేర ♦ నమరేంద్రుపురము గం,గాభిషేకకర్త ♦ యమృత మొందె 1022

సీ. అనవరతాధ్యాప♦కునికన్న నెక్కుడు, జాహ్నవీస్మరణంబు ♦ సలుపువాఁడు
భాగీరథీతీర♦భాగంబున వసించు, దోమఁ బోలదు సురేం♦ద్రుని గజంబు
గంగచెంగట నొక్క♦గవ్వ విప్రుని కియ్య, నది మేరుగిరితుల్య♦మై ఫలించు

గీ. కోటిజన్మార్జితానంత♦కోటిదురిత, కూటభూధరవిపాటనా♦కుంఠకులిశ
ధారయగుజాహ్నవీదేవి ♦ భూరిమహిమ, నలువకైనను వచియింప ♦ నలవి యగునె.

జాహ్నవీమాహాత్మ్యము, ఆ 1 ప 23, 53

సీ. తొల్లి కశ్యపుఁ డిందు ♦ ధూర్జటిఁ గూర్చి త,పంబు చేసి యభీష్ట♦ఫలముఁ గాంచె
నిందుఁ మార్కండేయుఁ♦ డిందుశేఖరుఁ గూర్చి, కాలమృత్యుభయంబుఁ♦ గడచి నిలిచెఁ
బరశురాముఁడు దోష♦పరతఁ జేసిన రాజ,హననము దోషముఁ♦ బాపుకొనియె
నలుఁ డిందు నొకనెల ♦ నిలిచి తేజస్వియై, కలి గెల్చి ♦ సామ్రాజ్య♦కలితుఁ డయ్యె

గీ. నృగమహీపతి యియ్యేటి♦నీట మునిఁగి, విప్రశాపోత్థకీటత్వ♦వికృతిఁ బాసె
నిమ్మహానదిమాహాత్మ్య ♦ మెన్నఁ దరమె, ధాతకైనను మఱినాని♦తాతకైన. 1024

జాహ్నవీమాహాత్మ్యము, ఆ 4 ప 153.

గిరులు

క. వినుము మహేంద్రము మలయ,మ్మును సహ్యము ముక్తిమంత♦మును ఋక్షనగ
మ్మును వింధ్య పారియాత్రం,బును ననఁగా నేడు మిగులఁ♦బొలుచుఁ గులగిరుల్.

మార్కండేయపురాణము, ఆ 4 ప 173.

సీ. మందరశైలంబు ♦ మైనాకభూధరంబు, పాండురాచలము శ్రీ♦పర్వతంబు
గోమంతము చకోర♦కూటంబు సురసంబు, వైద్యుతాహార్యంబు ♦ వాతభవము
రైవతకంబు శా♦రదము జయంతంబు, కృష్ణమహేంద్రంబు ♦ ఋష్యకంబు
కోలాహలము చిత్ర♦కూటము త్రైకకుత్స్థలము మంగప్రస్థ ♦ ధరణిధరము

గీ. ననఁగ నివియుఁ బ్రసిద్ధంబులైన గిరులు, మఱియు నుపపర్వతంబులు ♦ దఱుచు గలవు
వీని యవకాశములయందె ♦ వెలయు నార్యజనపద మ్లేచ్ఛజనపద♦సంచములు.

హిమగిరి

సీ. హేమాద్రివిస్తార ♦ మెంత సప్తాబ్ధ్యండు, నిక్కలు నోరెల ♦ వచ్చు నట్టె
తారాచలము వ్రేఁకఁ ♦ దన మెంత వింశతి, బాహునిచే నెత్తు ♦ వడియె నట్టె
పెరిఁగిన వింధ్యాద్రి ♦ పెంపెంత కలశజుం, డెడగాల మెట్టిన ♦ నడఁగె నట్టె
నెగడు మంథరగిరి ♦ నిలుపెంత కఱభోగి, వీర్చినఁ జిట్టునఁ ♦ దిరిగె నట్టె
గీ. యనఁగ విస్తారమున వ్రేఁకఁ ♦ దనమునందుఁ, బెంపువందును నిలుపున ♦ బెఱనగముల
నుఱక తనలోన నవ్వుచు ♦ నున్నకరణి, వెలుఁగు శీతాద్రి ప్రాలేయ ♦ విమలరుచుల.
కుమారసంభవము, ఆ 3 వ 248.

సీ. ధారుణీపతికి ర ♦ త్నమహౌషధంబులు, చేఁపు పుట్టించిన ♦ క్రేఁపుఁగుఱ్ఱి
కఱకంఠునకుఁ గాళ్లు ♦ గడిగి గౌరీకన్య, దారవోసిన మహా ♦ దానపరుఁడు
వానికోటికి నెల్ల ♦ మన్నింపఁదగిన మే, నామానినికిఁ బ్రాణ ♦ నాయకుండు
తనకూఁతు సవతి మం ♦ దాకినీనదికి నా, ధారమై నిలిచిన ♦ తగవులాఁడు
గీ. సురధరిత్రీధరమునకు ♦ జోడుకోడె, వనధిసఖుఁడైన మైనాక ♦ మునకుఁ దండ్రి
కాంత కన్నులపండువు ♦ గాఁగఁ జూడు, మంచు నమ్మించుకొండ వ ♦ ర్ణించి మఱియు
క. ఈమహిమాచలవరుఁడు గు, హాముఖసంచారి మారు ♦ తారావములన్
దామించు నెపుడు ప్రాణా, యామంబును జేయుచున్న ♦ హఠయోగివలెన్. 1027
వరాహపురాణము, నం॥ము ఆ 10 ప 48, 49.

సీ. నిడుదపెన్నెఱిగుంపు ♦ జడగట్ట సగరు ము, మ్మనుమఁడు తపముఁగై ♦ కొనినచోటు
జరఠకచ్ఛపకులే ♦ శ్వరువెన్ను గానరా, జగతికి మిన్నేఱు ♦ దిగినచోటు
పుచ్ఛడీకతనంబు ♦ పోఁ బెట్టి గిరికన్య, పతిఁగోల్వ నాయాస ♦ పడినచోటు
వలరాచరాచవాఁ ♦ డలికాక్షు కనువెచ్చఁ, గరఁగిన యల కని ♦ కరపుఁజోటు
గీ. తపసియిల్లాండ్ర చెలువంబుఁ దలఁచి తలఁచి, మున్ను ముచ్చిచ్చు నవిరాళిఁ గొన్నచోటు
కనుపపులు వేల్పుఁబడవాలుఁ గన్నచోటు, హర్షమునఁ జూచి ప్రవరాఖ్యుఁ డాత్మలోన.
సీ. పసుపునిగ్గులు దేఱు ♦ పాపజన్నిద మొప్పఁ, బ్రమథాధిపతి యింటి ♦ పట్టెఱింగ
శచి కేఁత గఱపుచు ♦ జదలేట సురరాజు, జలకేళి సవరించు ♦ చెలు వెఱింగ
సదసుతోఁ జేపి చ ♦ న్నవిసి యోషధుల మన్, మొదవు కొండలకెల్లఁ ♦ బిదుక నెఱిఁగ
వేల్పుటింతులలోన ♦ విట్టువీఁగుచు మేన, నవరత్నరచనల ♦ రవణ మెఱిఁగ
గీ. బరిపరివిధంపు జన్నంపుఁ ♦ బరికరంపు, సొంపు సంపద నిఖిల ని ♦ లింపసభయు
నప్పటప్పటికిని జిహ్వా ♦ త్రుప్పు దుల్ల, నామె తెఱింగ నీతుషా ♦ రాద్రికతన. 1029
మనుచరిత్రము, ఆ 2 ప 9, 11.

సీ. పడమటి యుప్పుటి గట్టు♦ బ్బలిరాచకతలంతు గా, పట్టంపురాణిగా ♦ బరఁగుభామ
పతి నష్టదేహంబు ♦ సతియంటు నిజముగాఁ, బ్రబలు కన్నియకఁ గన్న ♦ భాగ్యశాలి
మజ్జనమాత్ర పవిత్ర♦ముగఁ జేయుతీర్థమ్ముఁ గొనసాగఁ జేసిన ♦ యనఘుమహిమ
భూమిధరాతి♦చే మొక్క వోవని, యాదిదైత్యుని గాంచి♦నట్టి మేటి
గీ. కారుకుసుల మొలపించిన♦యుత్తముండు, పల్లవనముల కెల్ల మే♦ల్బాగు గలుగు
సకలమాణిక్యరాశికి ♦ జననసీమ, యీనగస్వామి సద్గుణ♦స్థానభూమి. 1030
విజయవిలాసము, ఆ 1 ప 192.

సీ. రమణీయమగు నచి♦త్రమహత్త్వ మొక్కటి, వినుమీనగంబున ♦ ననఘ
పల్లవస్థలులెల్లఁ ♦ బరిపక్వముతె కాని, లేఁతలై మొనయుట♦లేదు
శాఖలక్ష్మమె కాని ♦ జలజాతవనములు, పొందుత్వ మొందు ♦
వివిధభూరుహములు ♦ విస్తీర్ణశాఖాభ్య, తంబులై యనవర♦తంబుఁ గలుగు
గీ. మొనసి నన లెత్తి చిగిరించి♦ పూఁచి కాఁచి, ఫలముగాఁ బండి యుండుట♦
బరిణతను జెంది యాపొందు♦ భావ మొంది, యాకు రాలెడు దినములు♦
కిరాతార్జునీయము, ఆ 2 ప 47.

సీ. సురసరిత్పరిసర♦స్ఫురదురస్సరపుగ, స్సరదుదుత్తరము♦త్తరువగంబు
దివిజనస్త్రనిలని♦స్వనక సన్మునిమనః, పనితనూతనఘనా♦సునఘనంబు
కలభకలితులచల♦చ్చలదలస్థలదల, ద్దలమిలజ్ఝలజల♦జ్ఝలజలంబు
ప్రవణవజ్జవనవ♦త్పవనవన్నవనవ, శ్రవణవత్స్వపనవి♦ప్లవపదంబు
గీ. గజగవయగండభేరుండ ♦ ఖడ్గచమర, శరభశార్దూలశంబర♦శల్యవృక వ
రాహ సింహ వలీముఖ♦ప్రముఖదుష్ట, సత్వముఖరంబుఁ గనియెఁ దు♦ష్యంతనృపుఁడు.
శకుంతలాపరిణయము కృష్ణ. ఆ 2 ప 106.

మేరుగిరి

చ. కనియె నతండు శంకరశి♦ఖాశశిరంజితచంద్రకాంతసం
జనితజలార్ద్రకల్పతరు♦జాలముఁ గిన్నరకన్యకాప్రమో
దకమణిశృంగసంగతల♦తావనజాలము దివ్యవాహినీ
వనజవనీతలద్రుహిణి ♦ వాహమరాళము మేరుశైలమున్. 1033

సీ. ఈకొండ మణికాంచ♦నాకారరుచిఁ గాంచెఁ, గొండ లెల్లను దనుఁ♦
నీకొండఁ గాఁపుండి♦ యింద్రాదిసురముఖ్యు, లెల్లభాగములను ♦ నెల్లకాలము
యీకొండ దండగా♦నీరేడు జగములు, సుప్రతిష్ఠితములై ♦ సొంపు మిగుల
నీకొండ కోదండ♦మైకాలకంఠుఁడు, కనకాసురులఁ ద్రుంచె ♦ నాపరమశివుఁడు

గీ. నిర్ఝరాపగ యీకొండ♦నిర్ఝరంబు, పద్మబాంధవుఁ డీకొండ♦పాలికాఁపు
కొండయల్లునికొండ యీ♦కొండశిఖర,మని సుమేరు ప్రభావంబు♦లభినుతించి. 1034
విక్రమార్కచరిత్రము, ఆ 2 ప 13, 15.

మందరగిరి

సీ. కిన్నరకిన్నరీ♦క్రీడావినోదాభి, రామానుమోదవి♦క్రామసీమ
హరిణీహరిణపోత♦కానీకనిసువన,వ్యాపారలీలావి♦వాసభూమి
మర్కటీమర్కటో♦న్మాదఖేలనకలా,కర్ణనాకంపశా♦ఖాకులంబు
కలభికాకలభఫీం♦కారప్రతిధ్వని,స్ఫురితగంభీరగ♦హ్వరసమృద్ధి
గీ. సిద్ధగంధర్వఖేచర♦స్త్రీసఖాగ్రి,ముఖరితాతోద్యవాద్యసం♦ఘాతగాన
పులకితాశేషతరులతా♦విలసితంబు, సానుబిభ్రాజమందార♦శైలభూమి. 1035
రుక్మాంగదచరిత్రము, ఆ 2 ప 161.

శా. కాంచెన్మందరశైలమున్ మృదుతటీ♦గండోపలశ్రేణికా
చంచన్నిర్ఝరవేణికాఘుమఘుమ♦స్ఫాయద్దిశాగోళమున్
బంచాస్యస్ఫుటకంఠకాళనినద♦ప్రధ్వస్తశుండాలమున్
సంచారాలసకిన్నరీకలతా♦సంఛన్నహింతాలమున్. 1036
హరవిలాసము, ఆ 6 ప 42.

వింధ్యగిరి

గీ. పద్మరాగనభోమణి♦ప్రభలు మెఱయఁ, జంద్రకాంతచంద్రద్యుతి♦జాల మెసఁగ
బహులతరవజ్రనక్షత్ర♦పంక్తి వెలుఁగ, నంబరస్పర్ధియై యొప్పు♦నద్రి యది. 1037
మార్కండేయపురాణము, ఆ ప 141.

చ. సకలధరాధురంధరభు♦జాభుజగేంద్రుఁ డతఁడు గాంచె హా
టకకటకకూటకోటినిక♦టప్రకటభ్రమరాంబు ప్రదిప్తతా
సకలకలప్రకాండకుహ♦నాగహనద్విపయూథనిగ్రహో
త్సుకజవనోత్పతద్ధరికి♦శోరవిశాలము వింధ్యశైలమున్. 1038
సీ. కరిణీకరోత్క్రోర్ణ♦ఝరిణీకసిక్తాభ్ర, చరిణీకుచోపరి♦చ్ఛన్నకాటి
జలజాతరాగాఢ్య♦పలజాతమయదరీ,స్థలజాతతపశ్శ్రీ♦సాంద్రసాక్షి
నటవాధిగతశిఖి♦స్ఫుటనాదహృదయసం,ఘటనా [illegible]
[illegible]

గీ. కిసలయఫలలసదసమ♦కుసుమవిసర, సరసతరతమవిహరణ♦పరసరస్ఫుత
నికరమధుకరకలరవ♦శుకకులముఖ, విహగముఖరమగుఖరి యవ♦న్విలంధ్యశిఖరి. 1039

కవిరాజమనోరంజనము, ఆ 5.

వేంకటాచలము

సీ. హరునిబాణంబున♦ కాధారమగుకొండ, తొలుమితోఁ గోర్కెలీ♦డేర్చుకొండ
తాపసప్రముఖుల♦ కాధారమగుకొండ, భక్తులపాపముల్ ♦ వాపుకొండ
పాఱి జతుర్వర్గముల♦ బూజఁ గాంచినకొండ, ప్రేమఁ బుణ్యంబుఁ గ♦ల్పించుకొండ
చెల్లనికాసు లా♦ర్జించుతక్కరికొండ, సారిది మోక్షపదంబుఁ ♦ జూపుకొండ
గీ. యవనిజనులకు మంచివాఁ♦డైనకొండ, యంబుజాక్షుని కాటప♦ట్టైనకొండ
గణుతఁ బాపాత్ములకు నెక్క♦రానికొండ, మింతతిరుమలకొండవ♦ర్ణించఁదరమె
చ. వరములకొండ భక్తిఁగను♦వారికి మోక్ష మొసంగుకొండ సు
స్థిరవిభవోన్నతుల్ ప్రజలఁ♦ జేయునిజంబుతలంచుకొండ వే
గిరఫల మిచ్చుకొండ సిరి♦కిన్ హరికి న్నెలవైనకొండ యా
తిరుమలకొండ యొన్నఁదగ♦దే ధరలోపల మించునేర్పునన్. 1041

విశ్వకర్మ[illegible], ఆ 1 పే 31.

సీ. సకలకళాపూర్ణ♦చక్రిమ్మనకు ధాత్రి, భువనత్రయాజ్ఞకుఁ♦బుట్టినిల్లు
భాసురనిగమాళి♦పాళికి దొరసాని, పరమసౌభాగ్యంబు ♦ పట్టుఁగొమ్మ
నిఖిలప్రపంచస♦న్నిధికి నిదానంబు, మానసంపదలకు ♦ మందసంబు
పావనక్షేత్రిక♦ల్పకలతాలవాలంబు, మహిమాతిశయముల ♦ మనువుఁ దల్లి
గీ. మహితగుణవిశ్వకర్మని♦ర్మాణధర్మ, సూత్రకౌశలమునకు దొ♦ల్యాలనంగ
వరధరణియందుసకలదై♦వతవితాన, ఘట్టణము వేంకటాచల♦పట్టణంబు. 1042

వేంకటేశ్వరవిలాసము, ఆ 1 ప 1.

సీ. ఆశైల మొకతటి♦ యచ్యుతాంఘ్రులకు నెల్ల, శ్రీనివాసాకృతిఁ♦ గాంచఁ బడియె
నందుచే శ్రీనివా♦సాద్రి యనఁ దగె, వైకుంఠవాసుఁ♦ డవ్వసుమతిఁ బ్ర
మానందపర్వత♦మందు విష్ణుక్రీడ, ప్రబలచుండౌట శ్రీ♦పర్వతమునఁగుట
శ్రీనివాసంబను ♦ స్థిరశబ్దయుతమాట, శ్రీనివాసాద్రినాఁ♦ జెలఁగు మండె
గీ. బహుళనామంబు లగ్గిరి♦వడసెఁ గల్ప, భేదముల విష్ణుకల్యాణ ♦ పృథుగుణంబు
లెన్ని గల వన్ని దానియం♦దున్నకతనఁ, బరమశోభనదంబయి ♦ గిరి వెలింగె. 1043

వేంకటాచలమాహాత్మ్యము, పే 45 ప 71.

సీ. కనకమయమ్ములై ♦ గగనంబు శిఖరంబు, లనుజెంది వనములఁ ♦ దనరుదాని
సకలమృగస్తోమ ♦ సదనమై నిక్షిప్త, మదనమై కీర్తిఁ బెం♦పొదవుదాని
సాష్టోత్తరశతస♦హస్రభాసురతీర్థ, భరితమై నిరతముఁ ♦ బ్రబలుదానిఁ
బంచయోజనములఁ ♦ బరపయి శతయోజ, నాయతంబౌచుఁ జె♦న్నలరుదాని
గీ. భుక్తిముక్తిప్రదంబును ♦ భూరిపాప, హరము ఫణిరాజరూపంబు ♦ నఖిలతీర్థ
పావనస్వామిపుష్కరి♦ణీవిరాజ, మానమై వేంకటాఖ్యను ♦ బూనుదాని. 1044

భార్గవపురాణము, ఆ 2.

సింహాచలము

సీ. ఈవరగిరి హిమ♦గ్రావసంఘాతసం, గతి తుషారాచల♦గణన మేల
ఈకనకాధరమౌళి ♦ సారకాంచననగ, తతి యుక్తి మేరువుఁ ♦ దలఁప నేల
ఈభూభృదుత్తంస♦మితచందనాలయ, సంతతి మలయ మెం♦చంగ నేల
ఈరమ్యశిఖరి వి♦స్ఫారలోకాలోక, చయసారి వలమాద్రి♦సంగ మేల
గీ. ననుచుఁ గొందఱనంగ నిం♦తనఁగ నేల, శర్వదేవమాతమండల♦సదన మయ్యె
నందు లోకకొండ కెంచేని♦యట్టిసింహ, శైల వల్లభు కనుఁగొంటె♦సాక్షి సాక్షి.

సర్వకామదాపరిణయము, ఆ 2.

సీ. పరిపంథిదర్పభూ♦ధరగరుత్పటలోగ్ర, హరిశతారంబు సిం♦హాచలంబు
వితతపాషండ దు♦ర్మతమహారణ్యదా, వాగ్నికీలంబు సిం♦హాచలంబు
ఘనజగత్త్రయఘోర♦కలుష నీహారమా, ర్తాండప్రభంబు సిం♦హాచలంబు
కాంచనకశిపుర♦క్షః క్రూరభుజగవి, హంగేశ్వరంబు సిం♦హాచలంబు
గీ. దాసకల్పంబు నిర్వాణ♦దాయకంబు, నద్రిరాజంబు భవ్య ది♦వ్యస్థలంబు
పరమకళ్యాణధామంబు ♦ పంకజాల, యాదివాసంబు చాయసిం♦హాచలంబు. 1046

మహాలక్ష్మీపరిణయము, ఆ 1 పే 10.

వీరభద్రాచలము

సీ. అంతఃప్రవాహమై ♦ యావిర్భవించె నే, ధరణీధరముపొంతఁ ♦ దల్లిబావి
సాజెఱ నేశైలంబు ♦ పాదమూలంబుగఁ, గల్లోలినితో వృద్ధ♦గంగవారి
యుంగయించె నేకొండ ♦ యుత్తరాశా రసా, తలకుక్షి సప్తగో♦దావరంబు
జనియించె నేశిలో♦చ్చయము దక్షిణమునఁ, బాపవాహిని చుప్పఁ ♦ ...ప్ర

గీ. పద్మగిరిశోభితంబు పుట్టునే పర్వతంబు, బలసియుండు నేయద్రికిఁ బంచలింగి
యట్టి వీరభద్రాఖ్యయ హాచలమున, కనుగుదెంచెను వింధ్యము దాపహారి. 101
కాశీఖండము, అ 3 ప 28.

ఘటికాచలము

సీ. సంచితాద్యఘసమిత్సమితికిఁ గార్చిచ్చు, హరివైభవస్వర్ణ మెఱయ మచ్చు
సకలసత్యపురాణ సారాంశముల హెచ్చు, కైవల్యరమఁబ్రీతి కలువవచ్చు
విష్ణుస్థలమణుల వెలచిచ్చు బెలుబచ్చు, శ్రీలతాంగివసించు మేలుమచ్చు
సాధుసమాగమ జ్ఞానవిద్యకునచ్చు, వివిధజనార్థముల్ వెరజుముచ్చు
గీ. సనకజనకాదిసురవర శయము మెచ్చు, విపులతరనవవిధభక్తి వెదుకవచ్చు
పుణ్యసోపానవితానంబు పూలకుచ్చు, వినుము దానిమహత్త్వ మెంతనఁగవచ్చు
ఘటికాచలమాహాత్మ్యము, ప 77 ఆ 1.

శ్రీశైలము

ఉ. శీలితయోగివైభవుఁడు సిద్ధుఁడు వేడుకమించఁ గాంచె శ్రీ
శైలము నీలలోహితల సన్మణిచిత్రిత సానువైభవో
త్తాలము సేవకేష్టఫల దానవిధాన నవీనదేవతా
సాలము నిత్యవర్ణగుణజాలము ముక్తిలతాలవాలమున్. 1018
కళాపూర్ణోదయము, ఆ 5 పద్య 117.

మ. పురుషార్థంబులు పాదముల్ శుభము తత్పుచ్ఛంబు తచ్ఛృంగముల్
గిరిశృంగంబులు గోమరాజి తనువుల్ క్రేపుల్ దిదృక్షాపరుల్
వరపుణ్యంబులు దుగ్ధధారలు చతుర్ద్వారస్థలింగంబు లు
ద్ధురవక్షోజము లీనఁగంబు నతులోఁ దున్ కామధేనుక్రియన్. 10
సీ. గోకర్ణగోకర్ణ గోకర్ణసేవ్యంబు, కౌశికకౌశిక కౌశికంబు
శ్రీధరశ్రీధర శ్రీధరావాసంబు, కామదకామద కామదంబు
నిర్వాణనిర్వాణ నిర్వాణనివహంబు, భైరవభైరవ భైరవంబు
గంధర్వగంధర్వ గంధర్వజయశాలి, శైలాదిశైలాది శైలయుతము
గీ. యంజనాద్రీశవాక్పవి త్ర్యానవద్య, సకలసంజీవనీయ సంస్తంభశుంభ
దాత్మపరకాయభోగని కాయశుద్ధి, ఫలదమహిమోన్నతంబు శ్రీపర్వతంబు. 10
పర్వతపురాణము, అ ...

అహోబలశైలము

ఉ. ఫుల్లసరోజగంధపరి♦పుష్టసురుచ్ఛిఖిలోల మప్సర
స్సల్లజగానసాదవిప♦శకృమసర్వశరీరిజాలమా
పల్లవహీనమానిజన♦పాల ముదగ్రశిలాటుగుచ్ఛశో
ల్లసదేలమై పెదయ♦హోబలశైలము మించు నెన్నికన్. 1052

నృసింహవిలాసము, ఆ 1.

సీ. గురుతరప్రాకార♦గోపురప్రాసాద,మణిరాగచుంబితా♦మర్త్యపదవి
విధుకాంతసోపాన♦వీథీలసత్పంక,జవ్రాతసురభికా♦సారపటలి
యక్షీణసౌభాగ్య♦లక్షణాంచన్మత్త,కాశినీపురుషశృం♦గారపేటి
వారాశితులితగం♦భీరశాతపస్ఫార, పరిఘాసమావృత♦ప్రాంతభూమి
గీ. హరిమదనాగతురగవి♦హారసీమ, యగుచుఁ దత్ప్రధానాచలా♦హ్వయమె పూని
పరగు వన్యాపలాశరు♦ట్ప్రబలచారు, పుష్పవల్లి యహోబిల♦పురమతల్లి. 1053

నృసింహవిలాసము, ఆ 1.

రైవతకాచలము

సీ. చమరీనికరవాల♦సమరీతి రతిఖేల, దమరీగళితవాల♦సమితిలీల
మతికాంత మణికూట♦తతికాంతి కృతఖేట, గతికాంతమచిరఘోట♦నగనాట
మబరీణఘనభవ్య♦శబరీఘటితనవ్య,కబరీభరితదివ్య♦కాల్యభావ్య
మసమానసురగాన♦రసమాన సుసమాన, లసమాన తరుసూన♦ రసదళీన
గీ. మలఘుతరశీతకరశిలా♦ఫలకఫలిత, కలితపరిసరశశికరా♦వళితలలిత
తతబిసాశయనానత♦త్రుటితటాక,జాలజాలపరాళి యీ♦శైలమౌళి. 1054

ముకుందవిలాసము, ఆ 1 ప 259.

సీ. అభ్రాపగాహాట♦కాబ్జపరాగసం,ఛాదితాఖిలరత్న♦సానుతలము
కిన్నరకన్యకా♦గీతరావామోద, కటకచరద్ద్విపా♦కర్ణ్యయంబు
మండితోన్మత్త వే♦దండతుండోద్గీర్ణ,శీకరధారాభి♦షిక్తభూమి
హర్యక్షమృగయావి♦హారలంపటకిరా,తాహృతఘోరగు♦హాంతరంబు
గీ. ఘనమునీంద్రోత్తమాశ్రమ♦వనరసాల,సాలకిసలయఫలరసా♦లోలబాల
శారికాకీరకోకిల♦చక్రవాల, మహనీసదంబు రైవత♦కాచలంబు 1055

రుక్మిణీపరిణయము, కూ. తి. ఆ 4 ప 20.

కోటకొండ

సీ. [illegible]కొండలు ♦ చిన్నవి పెద్దవి, యిండ్లుమిద్దెలు [illegible] ♦ [illegible]
[illegible] ♦ వారక యెన్నని, పూర్వాచరణముల ♦ [illegible]
[illegible]కొన్ని సుప్రహా ♦ [illegible]ములు నూత్నాచారములయట్లు [illegible] ♦ [illegible]
[illegible]ప్రకరంబులే ♦ సత్రంబులు వారముకోశ సంతతము ♦ [illegible]

గీ. [illegible]కల్పకారకి ♦ కాయమె ఘన, రాజమందిరముగ [illegible] ♦ [illegible]
[illegible]జనసమాజమే ♦ యైనచారు, కోవిదావాసమునగు [illegible] ♦ [illegible]

సీ. [illegible]ండద [illegible] ♦ [illegible]ండ [illegible], ముజ్జ[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]మున [illegible], గిరిగాలవారక [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]ముగల్గు, ధరరథాంగంబులం ♦ [illegible]
[illegible]కంబు ♦ భక్షించినం జాలు, విబుధుల కప్పుడు ♦ [illegible]

గీ. [illegible]మొందిన ♦ నందవమ్ము, వైజయంతిని [illegible] ♦ [illegible]
[illegible]ముకక్కి [illegible] ♦ [illegible]మునలక్ష్మి [illegible]నవచ్చును [illegible] ♦ [illegible]

కుమారసం[illegible], ఆ. 1.

పెనుగొండ

సీ. [illegible] ♦ నెలమియాలస్థాన, మల్లికార్జునుడు శ్రీ ♦ [illegible]
[illegible] ♦ గోపికాపతి దైత్యమర్దనుండైన జ ♦ నార్దనుండు
[illegible] ♦ [illegible]మునజెట్టి, కదలిరాయనికొ[illegible] ♦ [illegible]
[illegible] ♦ నేప్రాద్దు గరుణతో, విశ్వనాథుని దేవి ♦ వింధ్యవా[illegible]

గీ. [illegible] ♦ విమలహర[illegible]సంస్థాపితస్వర్ణ ♦ కుంభదీప్త
[illegible] ♦ గోళకంబు, ధరణిస్వర్గంబు పెనుగొండ ♦ పురవరంబు 1058

సీ. [illegible] ♦ [illegible]గమున మించి, శ్రీచిత్తరంగ వా ♦ [illegible]
[illegible] ♦ దక్షిణంబున [illegible]కాసారపురమేలు ♦ [illegible]
[illegible] ♦ [illegible]నను గౌరీశ్వరుండైన రా ♦ మేశ్వరుండు
[illegible] ♦ నుత్తరంబునను[illegible], యంబుజాక్షుండు జ ♦ నార్దనుండు

గీ. [illegible] ♦ [illegible], వైశ్యవంశపరాక్రమ ♦ [illegible]
[illegible] ♦ [illegible], కీర్తనీయంబు [illegible] ♦ [illegible]. 1059

వైశ్యపురాణము, ఆ. 1.

హేమకూటము

ఉ. శైలతఁ గాంచె నా సుగుణ♦లోలుఁడు చారుశిలాగళజ్ఝరీ
జాలతటీప్రవాళఘన♦సత్త్వవాటముఁ బార్శ్వతుంగభ
ద్రాలవహారివినోదవిర♦హజ్జలశీకరనిర్గతశ్రమో
ద్వేలవిహారప్రణామమతి♦దీపితకూటము హేమకూటమున్. 1060

విక్రమార్క-చరిత్ర, ఆ 2 ప 218.

ఉ. ఆలపతి గాంచెఁ జెంత ఘన♦హైమగుహాగృహవాసికిన్నరీ
మేళమణివల్లకీసమను♦కూలమనోహరగీత్యుపాంగదు
జ్జ్వలసురసాలజాలసుమ♦వల్లరికావిచరన్మిళిందని
ర్మలరవభగ్నపాంథజన♦మానసనాటము హేమకూటమున్. 1061

చంద్రికాపరిణయము, ఆ 1 ప 167.

చిత్రకూటము

ఉ. అంతఁ జని కాంచి రంత వసు♦ధాధిపు లారతిలోలకిన్నరీ
ఘాటితగుహాకుటీకనక♦కమ్రకవాటము సన్మణిప్రభా
పాటలదురశృంగజాటము స♦మావృతమాల్యవతీతరంగిణీ
తటతరువాటమున్ బహుళ♦తాపసకూటముఁ జిత్రకూటమున్. 1062

సీ. మహనీయతరసామ♦మంత్రస్వరంబులు, గంధర్వమంజుల♦గానతతులు
విలసితకిన్నరీ♦వీణారవంబులు, శారికోపన్యాస♦చతురతలును
రాజకీరాలాప♦రచనాకలాపముల్, కలహంసనిస్వన♦కలకలములు
కమనీయకోకిల♦కలనినాదములు రో,లంబఝుంకారకో♦లాహలములు

ఆ. గలుగుదాని వేద♦గంభీరఘోషముల్, గలయఁ జెలఁగుదాని♦గాలి నోలి
మొంతయు వేణురంధ్ర♦ములదానిఁ జేరఁగ, నేఁగుదెంచి యన్న♦గేంద్ర మెక్కి.

రామాయణము, అయో. ప 159, 160.

సీ. కల్లోలడోలాస♦ముల్లోలలీలాస,రాళమరాళవా♦చాలఖురము
లుంగ లవంగాను♦షంగిభృంగీజాత, సంగీతభంగీత♦రంగితంబు
వాంతపోతోద్ధూత♦వాసనాపశలస,న్మల్లికావల్లికా♦వేల్లనంబు
కిన్నరీఖేచరీ♦పన్నగీజనగీత, సుఖదనానాగార♦ముఖరశిఖర

సీ. పడె కవంగొంతె రాకామృ♦గాంకవదన, మదనవిశిఖాయమానా♦యతనవిలోల
సముదయాపారసౌరభో♦చ్ఛ్వసితదశదిశాచలంబగు చిత్రశా♦[illegible] 1064

రామాభ్యుదయము, ఆ 5 ప 62.

చ. అటఁ జని కాంచె రాముఁడు ప్రి♦యానుజులంగొని చిత్రకూటము
న్నటపటిచిత్రకూటముని♦గాయకకిన్నరకామినీలస
న్నటుల విచిత్రకూటము ని♦షాదనిరంతరబద్ధశరభ్ర
మిటతపచిత్రకూటమును ♦ దర్శనమోచితచిత్రకూటమున్. 1065

నరసభూపాలరాజీయము, అవతా. ఆ 2.

ఋశ్యమూకము

ఉ. నాకౌకసులఁ గనుంగొనిరి ♦ రత్నగుహాద్రమాణదివ్యసా
రీకముఁ బుష్పరేణుకప♦రిప్లుతకుంజలసన్మృగేశ్వరా
నీకము శృంగసంగత ♦ నిష్ఠురలోకము భర్మగండక
స్తోకము పానుజాలపరి♦శోభనదీకము ఋశ్యమూకమున్. 1066

పద్మపురాణము, ఆ 8 ప 184.

నైమిశము

చ. కురుపరకీర్తి నైమిశముఁ ♦ జూచినమాత్రన పాయుఁ బాప మ
చ్చెరువుగ నందు మాసము వ♦సించి యనంతఫలంబు లొందఁ గాం
తురు బహుతీర్థసేవనము♦తోడ సమానము నైమిశంబు నం
దురు నరుఁడొక్కనాఁడు శుచి♦యై యుపవాసము సేయఁ గాంచినన్. 1067

భారతము, ఆర. ఆ 2 ప 68.

సీ. ఆదినసోమయం♦బగునొక్కచక్రంబుఁ, గల్పించె బ్రహ్మజ♦గద్ధితముగ
నల్పించి యాబండి♦కలు ద్రొబ్బె సత్యలో,కంబుననుండి యా♦కమలగర్భుఁ
డది క్రొల్లి గిరివిష్ట♦పాంతరంబులు దాఁటి, క్రమముతో భూమిచ♦క్రమున ప్రాలి
వ్రాలి రసాతలస్థితి ♦ వచ్చివచ్చి ధరిత్రి, నిమ్నోన్నతులశీర్ణ ♦ నేమియయ్యె
గీ. నేమి శీర్ణతస♦స్థలంబు నెలవు, నైమిశంబయ్యె నదియ తా♦నైమిశంబు
తన్మహాపుణ్యవనమున ♦ ద్వాదశాబ్ద, సత్త్రయాగంబుఁ గావించె ♦ శౌనకుండు.

కాశీఖండము, ఆ 1 ప 77.

ఉ. అంచలు తీర్థతోయముల ♦ నాడవు పువ్వులజాడ నేఁగవ
భ్యంచితవృత్తిఁ దేఁటులు ఫ ♦ లాప్తిఁ జేయవు కీరముల్, చిగు
ళ్లంచుఁ దలంచ వించుకయు ♦ నాత్మఁ బికంబులు మౌను లీశుఁ బూ
జించినయంతఁ గాని దృఢ ♦ శీలత నవ్విపినాంతరంబునన్. 1069

గీ. అందుఁ జెలువొందు గోమతి ♦ యను స్రవంతి, దాని జలపూరములు గ్రోలి ♦ మౌనివరులు
నిర్జరత నొందియుండఁ జిం ♦ తింతు రమరు, లబ్ధిమథనంబు శ్రమమున ♦ కయ్యె ననుచు.

క. అమృతంబు లెపో సరిదు ద,కము లిష్టఫలౌఘకల్ప ♦ కంబు లెపో భూ
జములవ్వనమునఁ గలవిభ,వముఁ బొగడఁగ నేరికైన ♦ వాగ్గోచరమే. 1071

గీ. అందుఁ గులపతి శౌనకుఁ ♦ డనుమహర్షి, మొదలుగాఁ గల తాపస ♦ ముఖ్యు లధిక
తత్పరత్వంబు వెలయంగ ♦ ద్వాదశాబ్ద, సత్రయాగంబు సల్పిరి ♦ శాస్త్రవిధిని.
జాహ్నవీమాహాత్మ్యము, ఆ 1 ప 1-7.

సీ. కీరముల్ వేదాంత ♦ సారంబుఁ దెల్పఁగా, దివిరి యాచించు జ ♦ క్కవలకవలు
భ్రమరముల్ సాంఖ్యయో ♦ గము పఠింపఁగా, నిదమిత్థ మనును బ ♦ ర్హివ్రజంబు
శారికల్ తర్కప్ర ♦ సంగంబు సేయఁగా, భళిభళి యని మెచ్చుఁ ♦ బారువములు
కలకంఠములు సాంగ ♦ గానం బొనర్పఁగాఁ, దలలూచి కొనియాడుఁ ♦ జిలుకచాలు
గీ. బకము లుపనిషదర్థముల్ ♦ పలుకుచుండ, నౌర లెస్సా యనుచు రాజ ♦ హంసలనిన
నచటి మౌనులవేదశా ♦ స్త్రాదినిత్య, పాఠకోలాహలములు చె ♦ ప్పంగ వశమె. 1073
లక్ష్మీనారాయణపరిణయము, ఆ 1.

సీ. మాధవీమదనసం ♦ పత్స్వీకృతంబయి, శ్రీపతి మందిరా ♦ కృతి వహించె
కాత్యాయనీరుద్ర ♦ గణసేవితంబయి, శ్రీకంఠపర్వత ♦ శ్రీనిమించె
నారూఢనారద ♦ శారదావాసమై, చతురాననాలయ ♦ సరణిఁ గాంచె
నలనీలపనసాది ♦ కపితమై హితసరి,త్పతి సేతుబంధన ♦ స్థితి భరించె
గీ. శుకపికాళిమయూరసం ♦ తృప్తికటితోరు, గానతాండవవేణుని ♦ స్వానతతుల
సతులమగునాట్యరంగము ♦ ననుకరించెఁ, బ్రథితమునిధామ నైమిశా ♦ రణ్యసీమ.
లక్షణాపరిణయము, ఆ 1 పే 6.

అగస్త్యాశ్రమము

గీ. వృక్షశాఖాంచలంబులపై ♦ వ్రేలుచున్న, కోటిసంఖ్యలనీవార ♦ గోపణములు
విఘ్నసృగములఁ బట్టంగ ♦ వేసినట్టి, చీరతెరలను సంస్మృతిఁ ♦ జిగురుకొల్పు. 1075

సీ. ఎసఁగ లోపాముద్ర ♦ పదపద్మముల ముద్ర, సికతిలంబగు నేలఁ ♦ జెలువుమిగుల
శ్యామాకముష్టి మా♦హాత్మ్యంబు మృగములు, ఋషికన్యకలరాక♦ కెదురుచూడ
దేవార్చనాధూప ♦ దివ్యగంధములచే, హోమధూమము తావి ♦ యుద్దివడయ
వటుజనస్వాధ్యాయ ♦ వర్ణసందోహంబు, శారీశుకంబులు ♦ చర్చ సేయఁ
గీ. గాశికాపట్టణమునకుఁ ♦ గ్రోశమాత్ర, గగన గంగాప్రవాహమై ♦ కటికభూమి
బ్రహ్మలోకమునకు నను♦ప్రాసమైన, కలశజుని పర్ణశాల దృ♦గ్గతిరి వారు. 1076

కాశీఖండము, ఆ 2 ప 55, 56.

దేవదారువనము

సీ. కర్ణికామాణిక్య♦కనకపద్మినులతోఁ, గల్పవల్లీకుడుం♦గములతోడ
విమలచింతారత్న♦వేదికాస్థలులతో, సిద్ధరసాపగా♦శ్రేణితోడ
దివ్యలోకాప్సరః♦స్త్రీకదంబముతోడఁ, గామదుగ్ధేను సం♦ఘములతోడ
దివ్యౌషధీలతా♦దీపమాలికలతో, సకలర్తు సన్ని వే♦శంబుతోడ
గీ. మదనవైరికి గారాపు♦మామయైన, మంచుగుబ్బలి జోనిపీ♦నాంచలమున
దేవతాముని సేవ్యమై ♦ తేజరిల్లు, ధర్మసంజీవనము దేవ♦దారువనము. 1077

హరవిలాసము, ఆ 5 ప 27.

బదరీవనము

మ. కనుఁగొన్యేన్ బదరీవనంబు విలస♦త్కల్హార పాథోరుహాం
కనసచ్ఛ్రీక సరోవనంబు కృతమా♦ర్గవ్యూహనీడోద్భవా
ఛినవోల్లాసక జీవనంబు నుతిభృ♦ద్దేవావళీ సేవనం
బనివార్యస్వపథావనంబు గతతృ♦ష్ణార్యావనం బయ్యెడన్. 1078

సర్వకామదాపరిణయము, ఆ 2.

దండకావనము

సీ. మదలక్ప్రతిమల్ల♦ మల్లసంఘభిల్ల, భిల్లసన్నుతభల్ల ♦ భల్లతమము
పంకజాతవిశాల♦ శాలలలాజాల, జాలలాలితసాల♦ సాలకులము
ఘీఁకరయానగఘీఁక♦ ఘీకపూత్కోదార, దారకపరివార♦ వారణంబు
జ్వలితానలపిచణ్డ ♦ చణ్డదావశిఖణ్డ, ఖండకుండలికాండ♦ కాండకంబు
గీ. గండలసమానకుండల♦కంపమాన, మస్తకాండజసుముఖాది♦ మండలాగ్రి
ఖండనఖరాదిమహాసి ప♦కాండదండ, కావనంబనఁ దగు దండ♦ కావనంబు. 1079

దశావతారచరిత్ర, ఆ 7.

కాలము

క. ఉన్నట్లనుండఁ గాదరి, కిన్నరులను నావచేయు క్రియ వెసఁ దాఁ బో
కున్నట్లయుండి కాలం, బున్నరులకు వయసుఁ బుచ్చి మోసముఁ జెప్పున్.

చ. సగరు నలుం బురూరవుఁ ద్రిశంకుసుతున్ బురుకుత్సుఁ గార్తవీ
ర్యు గయుఁ బృథుం భగీరథు సుహోత్రు శిబిం భరతుం దిలీపునిన్
భృగుకులు యౌవనాశ్వ శశిబిందు నసంగుని నంబరీషుఁ బూ
రుఁ గురుని రంతి రాఘవు మరుత్తునిఁ గాలము గోలుపుచ్చదే. 1080

ఆముక్తమాల్యద, ఆ 2 ప 79-80.

కాలప్రమాణము

క. వినుము నిమేషంబులు పదు, నెనిమిది యగుఁ గాష్ఠ గాష్ఠ లిరువదియుం దో
డన పదియుం గళ యటువది, యును మున్నాలుఁ గళలై ముహూర్తమనఁదనున్.

గీ. మూఁడుపదులు ముహూర్తముల్ మోహదూర, యగు నహోరాత్రి యట్టివి యన్ని గూడ
మాస మవి రెండు ఋతువను మహితసంజ్ఞఁ, బరఁగు ఋతువులా రైన వత్సరము వత్స.

గీ. అందు మూఁడేసి ఋతువుల కయననామ, కంబు లగు నుత్తరాఖ్యమొకండు దక్షి
ణాభిధానమొకటి యగు ణాభిరామ, యవి యహస్సును రాత్రియు నఁగఁ బరగు

గీ. అనఘ యుత్తరదక్షిణాయనములన్న, హోత్రు లగ్నియు ధూమంబు నంద్రు మఱియు
వినుము శుక్లంబుఁ గృష్ణంబు ననుట గలుగు, సుగతి కగతికి హేతువు లగుటఁ జేసి.

క. నరుల నెలలు నేఁడులుఁ బితృ, సురులకు దినము లగు నండ్రు సూరులు వరుసం
బరగు కృతత్రేతాద్వా, పరకలియుగవత్సరముల భంగిఁ దెలిసెదన్. 1088

శాంతిపర్వము, ఆ 5 పద్య 37. 44.

సీ. భువిఁ దన కార్యాంశమున నంతమున నన్య, వస్తుయోగంబు నే యలుసలేక
ఘటపటాదిక జగత్కార్యంబునకు నిజ, సమవాయ కారణత్వమునఁ బరగి
జలదసూర్యమరీచి సంగతగగనస్థ, ముగు త్రసరేణుష డంశ మగుచు
బరమాణువయ్యెఁ దత్పరమాణువు దగ్గ, గలియెంత దడవుడ కాల మగును
గీ. సూక్ష్మకాలంబు వినుమది సూర్యమండ, లంబు ద్వాదశరాశ్యాత్మకం బనంగ
నలు సుజగమున నొకయేఁడు నడచిచనినఁ, గాలమెంతగునది యవ కాలమనఘ.

సీ. కైకొని బహువిధ కాలగత్యుపలక్షి, తములై యహోరాత్రతతులు జరగ
శతవత్సరంబులు జనులకుఁ బరమాయు, వై నీతిని బంక జాసనునకుఁ

బరఁగాయువగు శతా♦బ్దంబులందులసగ, మరిగినసదియప♦రార్ధ మండ్రు
గానపూర్వార్ధంబు ♦ గడచుటఁ జేసి ద్వితీయపరార్ధంబు ♦ దీని పేరు
గీ. గడఁగి పూర్వపరార్ధాది♦కాలమందు, బ్రహ్మకల్పాఖ్య నెంతయుఁ ♦ బరగునందు
బ్రహ్మముదయించుటం జేసి♦బ్రహ్మకల్ప, మనియు శబ్దాత్మక బ్రహ్మ♦మనియు ననఁగడే.
భాగవతము, స్కం. 3 పద్య 345, 359.

సీ. లఘువర్ణపాతకా♦లము నిమేషంబగు, నదియ మాత్రాసంజ్ఞ♦నతిశయిల్లు
బరగ నిమేషము♦ల్పదియు నెన్మిదయైనఁ, గాష్ఠముప్పదియవి ♦ కళ యనఁ దగుఁ
గళలు ముప్పదియైనఁ ♦ గలుగు క్షణంబన, నవియాఱు ఘటికాస♦మాఖ్యఁ గాంచుఁ
దమ్మగళము ముహూ♦ర్తంబని ముప్పది, యొక యహోరాత్రమై♦యొనరియుండు
గీ. నవిపదేనుగ నొకపక్ష♦మవియ రెండు, మాస మమ్మాసములు రెండు♦మలయ ఋతువు
మూఁడు ఋతువుల నయనంబు మొనసియుండు, నయనములు రెండు సౌరాబ్దమనఁగనుండు.
గీ. అట్టి సౌరాబ్ద మొకటైన ♦ నమరులకొక, దివస మావెంబడి నవచ్చు♦దివ్యవత్స
రములు పండ్రెండు వేలైన ♦ రసుణనదియ, దేవతాయుగసంజ్ఞయై♦ తేజరిల్లు. 1089
గీ. అమరయుగములు వేయింట ♦ నజునికొక్క, పగలు చను శర్వరియు నట్లు♦ పరగుచుండు
నట్టిదినములచే నైన♦యబ్దశతము, వనజసూతికిఁ బరమాయు♦వనఁగ నొప్పు. 1090
మూర్తిత్రయోపాఖ్యానము, ఆ 2.

సీ. లఘువుచ్చరించుకా♦లము నిమేషంబగు, నవి పదునెనిమిది♦యైనఁ గాష్ఠ
కాష్ఠలు ముప్పది♦కళ కళలన్నియు, క్షణమగుఁ బండ్రెండు♦క్షణము లొకము
హూర్తము త్రింశన్ము♦హూర్తంబు లొకయహో, రాత్రకం బయ్యహో♦రాత్రపంచ
దశకంబు పక్షంబు♦తద్ద్వితయంబు మా, సంబు మాసద్విత♦యంబు ఋతువు
గీ. అయనమగు మూఁడు ఋతువుల♦నవి యునుత్త, రాయణంబును దక్షిణా♦యనంబు
ననఁగ నవి రెండు వత్సరం♦బై తనర్చు, నది యహోరాత్రమై వేల్పు♦లమరులకును.
సీ. పదియేడులక్షల♦నైనిరువదియెని, మిది వేలవర్షము♦ల్ మొదలియుగము
సములు పండ్రెండుల♦క్షలతోడఁ దొంబది, యాఱు సహస్రంబు♦లయ్యెఁ ద్రేత
యష్టలక్షలమీఁదఁ ♦ నరువదినాలుగు, వేలేండ్లు ద్వాపర♦వేళ చెల్లె
మొగినాల్గులక్షల♦ముప్పదిరెండు వే, లబ్దముల్ కలియుగ♦మై తనర్చు
గీ. నోలి నాలుగుయుగములు ♦ నొక్క దివ్య, యుగము నాఁ జనునమ్మహా♦యుగము సంధ్య
వెలయ నలువదిమూఁడు ల♦క్షలు నిరువది, వేల హాయనములు గల్గి♦ విప్రముఖ్య. 1092
తే. నట్టియుగములు వేయి వో♦యిన పితామహ, హునకు నాలుగు జాముల♦దినము వాని
నిండు నన్నూటముప్పది♦రెండుకోట్లు, హాయనంబుల వరిల్లు♦నా దినంబు. 109

క. అంతియుగకాలము వాణీ,కాంతుని రాత్రియును దాని♦ఘుస్రము లామ
న్వంతరములు పదునాలుగు, సంతతమును జెల్లుచుండు♦సరియై యెందున్. 1094

క. ఒక్కొక్కమనువు డెబ్బది,యొక్కమహాయుగము లింత♦యును నేలుసుధా
భుక్కులము మనులు నింద్రులు, నక్కాలమునందు మనువు♦లట్ల మునీంద్రా. 1095

ఆ. మనువు మనువు మాని ♦ మనువు వచ్చినదాఁక, నంబురాసు లేక♦మై చెలంగు
నట్టిప్రళయకాల♦మూఁడియుగప్రమా♦ణాబ్దకాలమయ్యె ♦ ననఘచరిత. 1096

క. వినుము పితామహుదివసం,బును సృష్టియు రాత్రి ప్రళయ♦మును బాటిల్లున్
మునివర యిదినైమిత్తిక,మనుసంకల్పంబిట్లు చెల్లు ♦ ననవరతంబున్. 1097

క. ఇట్టి దినంబులు ముప్పది, నెట్టనఁ బద్మజున కొక్క♦నెల యట్టినెలల్
గట్టిగఁ బండ్రెండగుసమ,మట్టిసమలునూఱు బ్రహ్మ♦యాయుస్సుసుమీ. 1098

తే. అదిమహాకల్పమై చెల్లు ♦ నంబుజాత,భవుని ప్రథమపరార్ధంబు ♦ పద్మకల్ప
మగు ద్వితీయపరార్ధంబు ♦ దగు వరాహ, కల్ప మప్పాటు వర్తిల్లుఁ ♦ గాలగతులు

క. కల్పాదులఁ బరమేష్ఠియు, నల్పకృతసత్త్వయుక్తుఁ♦డై లోకంబుల్
కల్పించును నారాయణ, కల్పంబగుదివ్యమూర్తిఁ ♦ గైకొనిగరిమన్. 1099

విష్ణుపురాణము, ఆ 1 ప 63—73.

అక్షౌహిణీసంఖ్య

సీ. వరరథ మొక్కండు ♦ వారణ మొక్కండు, తురగముల్ మూఁడుకా♦ల్వురును నేవు
రనుసంఖ్య గలయది ♦ యగుఁ బత్తి యది త్రిగు,ణం బైనసేనాము♦ఖంబు దీని
త్రిగుణంబు గుల్మంబు ♦ దీనిముమ్మడుఁ గగు,గణము తద్గణము త్రి♦గుణిత మైన
వాహినియగుదాని ♦ వడిమూఁడుగుణియింపఁ,బృతననాఁబరఁగుఁద♦త్పృతనమూఁడు

ఆ. గుణిత మైనఁ జము వ♦గున్ మఱి దానిముమ్మడుఁ గనీకినీస♦మాఖ్య నొసరు
నదియుఁ బదిమడుంగు♦లైన నక్షౌహిణి,యౌ నిరంతరక్ర♦మానుసంఖ్య. 1100

భారతము, ఆది. ఆ 1 పద్య 80.

సంఖ్యానీకము

చ. శతములు వేలు లక్షలును ♦ శంఖశతంబులు నర్బు దార్బు దా
యుతములు గోటిశంఖుసులు ♦ నొప్పు సముద్రమహాసముద్రసం

హాతులును వేయిఖర్వములు ♦ నత్యపరార్థసహస్రబృందముల్
క్షితిపతియున్ మహాక్షితియుఁ ♦ జెప్పనసంఖ్యవనాటసైన్యముల్. 1101

భాస్కరరామాయణము, కిష్కిం. పద్య 587.

నక్షత్రరాసులు

సీ. అంగుళిక్రమమున ♦ నశ్విని భరణియుఁ, గృత్తిక రోహిణి ♦ మృగశిరార్ద్రి
పొసఁగఁ బునర్వసు ♦ పుష్య మాశ్లేషయు, మఘ పుబ్బ యుత్తర ♦ మఱియుహస్త
నరవిఁ జిత్రయు స్వాతి ♦ పరగ విశాఖానురాధలు జ్యేష్ఠయు ♦ రమణమూల
పూర్వోత్తరాషాఢ ♦ లుర్విని శ్రవణ ధనిష్ఠలు శతభిష ♦ ప్రోష్ఠపదలు
గీ. నుత్తరాభాద్రి రేవతు ♦ లొనర నెంచి, మేష వృషభ మిథున కర్కి ♦ మృగప కన్య
కాఘటాళిధనుర్మక ♦ కలశమీన, రాశిసంఖ్యలు వరుస నే ♦ ర్పడ గుణించి. 1102

హంసవింశతి, ఆ 4 పద్య 55.

కలియుగము

సీ. సత్యంబు నరులకు ♦ సంక్షిప్త మగు సత్య,హాని నాయువు గడు ♦ సరిగి పోవు
నాయువు తఱఁగిన ♦ నల్పంబు లగు విద్య,లల్పవిద్యల విమో ♦ హంబు మిగులు
మోహంబువలనఁ బై ♦ మునరు లోభంబు లో,భావేశమునఁ గామ ♦ మగ్గలించుఁ
గామంబు పెంపునఁ ♦ గడఁగుఁ గ్రోధంబు క్రో,ధంబువ వైరమెం ♦ తయును బెరుఁగు
ఆ. వైరమున నశేష ♦ వర్ణులు నన్యోన్య,పీడ సేయుచును వి ♦ భిన్నబుద్ధి 1103
నొక్కఁ డొకనిమేర ♦ నుండక వర్ణసం,కరము సేయఁ గలరు ♦ కలియుగమున.
క. జపనియమస్వాధ్యాయ, ప్రపంచములు విడువఁ గలరు ♦ బ్రాహ్మణులు జనా
ధిప శూద్రులు విపులతపః, కుపితులుగాఁ గలరు వినవె ♦ కలికాలమునన్. 1104
మ. వివిధవ్యాఘ్రమృగోరగాకులము లై ♦ విస్తీర్ణశూన్యాటవీ
నివహాఖిలము లై యరాజకము లై ♦ నిర్మూలధర్మంబు లై
ద్రవిడాభీరతురుష్కబర్బరపుళిం ♦ దవ్యాప్తి దుష్టంబు లై
భువిలో నెల్లెడఁ బాడగున్ జనపదం ♦ బుల్ దద్యుగాంతంబునన్.
క. క్షత్త్రియజాతులు శూద్రచరిత్రంబున శౌర్యమును సి ♦ రియుఁ దేజంబున్
మైత్త్రియును లేక చెదరి ధ,రిత్రీశ్వర శూన్య లై చ ♦ రించెదరు ధరన్. 1106
క. రసగంధద్రవ్యంబులు, రస చెడు సస్యంబు లల్ప ♦ ఫలము లగు మహిం
బసిపాఁడి దఱుఁగుఁ దరువులఁ, గుసుమఫలంబులును గరముఁ ♦ గొంచెంబు లగున్.

క. అరులు మిక్కిలిఁ గొని రాజులు, నరులకు నెంతయును భయ మొ♦సర్తురు ఘనకే
సరులు గడఁగి వాణిజ్యముఁ, గరిసమును జేయఁ గలరు ♦ కలికాలమునన్. 1108

సీ. పాషండదర్శన ♦ బహుళంబులై యుండు, వర్ణాశ్రమంబులు ♦ వసుమతీశ
తవిలి శిథిలంబుఁ ♦ దద్దయుఁ బ్రోతురు, పుణ్యఫలంబులు ♦ బొంకులనుచుఁ
గాలంబుతోఁ గూడఁ ♦ గల్గవు వానలు, చొట్టలై బీజముల్ ♦ పొలిసిపోవుఁ
గ్రయవిక్రయంబులఁ ♦ గపటంబు దఱచగుఁ, గడఁగియిల్లడసొమ్ము ♦ లడఁచికొంద్రు

ఆ. సాధుచరితులైన ♦ జనులు దుర్గతుల రోగముల఼ఁ దెగుదు రల్ప ♦ కాలముననె
పాపపరులు లగ్గుఁ ♦ బరమాయువును నరోగతయు సిరియుఁ బొందఁ ♦ గాంతు రెందు

క. ఊఱవగు నారుగపంటలు, గొఱియలపాఁడియును దఱచ ♦ గుం బురుషులకుం
దెఱవలచుట్టము లయ్యెద, రెఱచియ భజియింతు రర్థి ♦ నెల్లజనంబుల్. 1110

క. పితృదైవతకార్యంబుల, నితరేతరభోక్తలగుదు ♦ రెల్లయెడలఁ గా
త్సితదేశకాలపాత్రి, బ్రతతియు వర్తించు దైవ ♦ పైతృకవిధులన్. 1111

క. హేతుప్రత్యయవాదవిచేతసులై వేదనింద ♦ సేయుచును మఖ
వ్రాతంబులు వ్రతములుఁ బెడఁబాతురు దుర్మార్గకర్మ ♦ పరులై విప్రుల్. 1112

మ. వనితాదుర్బలదీనబంధుజనస ♦ ర్వస్వాపహారుల్ సుహృ
జ్జనమాతాపితృపుత్త్రహంతలు యదృ ♦ చ్ఛాకర్మశీలుర్ ధరన్
జనసంపూజితులై చరింతురు వినష్టశ్రీకులై విప్రు లా
జనులం జేరి పరిగ్రహించెద రవ ♦ జ్ఞాపూర్వదుర్వృత్తముల్ 1113

మ. ధరణీరక్షణ మాచరింపక నృపుల్ ♦ దర్పంబునం బశ్యతో
హరులై సాధుల దోఁచి చేకులుతదీ ♦ యస్త్రీధనక్షేత్రముల్
హరియింపం గలవారు దారుణతరం ♦ బై పెల్లు చెల్లుం బర
స్పరవైరంబు ధరాతలేంద్రులకు వి ♦ శ్వప్రాణినాశంబుగన్. 1114

క. సుతుఁ డవమానించు జనకుఁ, బతి నవమానించు భార్య ♦ పడఁతులుఁ బతులున్
మతి నొండొరువుల మెచ్చక, సతతముఁ జరియింతు రిష్ట ♦ సంచారములన్. 1115

క. నడవవు దేవపితృక్రియ, లుడుగును వేదార్థసమ్య ♦ గుపదేశంబుల్
గడఁగు మహామోహతమము, పుడమి సమస్తంబుఁ గుజన ♦ భూయిష్ఠ మగున్.

సీ. పదియాఱువర్షముల్ ♦ పరమాయు వయ్యెడు, ధరణీశ కలియుగాం ♦ తమున వినవె
యేడు నెన్మిదియును ♦ నేండ్లప్రాయంబునఁ, బ్రజ లుద్భవింతురు ♦ భామినులకు
ద్రవిణవిహీనులై ♦ దాతయొక్కఁడు లేక, యన్యోన్యతస్కరు ♦ లగుదు రెందు
నెటిఁగెడువారును ♦ నెంతయుఁ గ్రూరులై, చెనసి పాపంబు నే ♦ సెదరు నూనె

గీ. యజ్ఞవిక్రయ మొనరింతు♦రఖిలజనులు, వేదవిక్రయు లగుదురు ♦ విప్రవరులు
పణ్యయోనుల యగుదురు♦పద్మముఖులు, కష్టతరమైన యక్కలి♦కాలవేళ. 1117

తరళ. ఉక్కునశూద్రులత్యుగ్రులైకవిసి♦యొండొండ పెక్కండ్రనూనికఁ జంపుటయు
దిక్కెవ్వరును లేక ♦ దీను లై వసుమతీసురల్ నాలుగు♦దెసలఁ బాఱెదరు
ముక్కడిచోరులు♦ముట్టి నిశ్శేషముగ ధనావలిఁ గొని ♦ మొగి వధింపఁగ
స్రుక్కి కాకులయట్లు ♦ శూన్యు లై చెదరి, సొంపరి యడవులు ♦ సొత్తురు జనులు.

క. శ్రుతిధర్మంబులు శూద్రులు, ప్రతిభం జెప్పంగ వినుచు ♦ బ్రాహ్మణజాతుల్
ధృతి సెడి తత్సేవకు లై, యతినిందితకర్మకారు ♦ లయ్యెద రధిపా. 1119

మత్తకోకిల. దేవతాయతనంబులున్ జగ♦తీసురావసథంబులుం
బావనాశ్రమభూములుం జెడి ♦ పాడగున్ శుభవృత్తవ
ల్లీవనంబులు నాశ మొందుఁ గ♦లిప్రచారమునందు దుస్
స్త్రీవిహారము మద్యపానముఁ ♦ జెల్లుఁ బెల్లుగ నెల్లెడన్. 1120

క. గురుఁ గొనియాడఁడు శిష్యుఁడు, గురుఁడును శిష్యునెడ వంచ♦కుం డగు మదిఁ
గౌరవుల నొల్లరు బంధులు, పారిఁబోరిఁ గఱవులఁ గుఱ్ఱజలఁ♦బాడము భయముల్

గీ. ఇవ్విధంబున ధర్మంబు♦లెల్ల నపఁగ, తమునఁ బడ జను లెల్లను ♦ దల్లడిల్ల
బహువిధోత్పాతములు పుట్టుఁ ♦ బార్థివేంద్ర, కడఁగి తత్కలికాలసం♦క్షయమునందు.

క. క్రమమున రాష్ట్రములును నగరములును నాశంబు నొందు♦రక్షాచ్యుతు లై
భ్రమియింతురు జను లతి దుర్గమగిరిసరిదంతికములఁ ♦ గడు నాతురు లై.

భారతము, అర. ఆ 4 పద్య 288-308.

తే. ఆయుధీయులై బ్రాహ్మణు♦లాత్మవిధులు, విడిచి శూద్రులఁ గొల్తురు♦వినుము శూద్రు
లంచిత బ్రాహ్మణాచారు♦లై చరింతు, రిరుదెఱఁగువారు భుజియింతు♦రేకపంక్తి.

క. చోరులు నరపతు లగుదురు, చోరు లగుదు రవనిపతులు ♦ సుజనచరిత మె
వ్వారికి నపూజితము ధన, మేరూపునఁ బడయుటయ య♦భీష్ట మొకండున్. 1125

క. భృతి గానక భృత్యజనులు, పతి యొసఁగని సొమ్ములాస♦పడుదురు మనుజుల్
పతిసులదెస నొక్కింతయు, మతి రోయుట గలయుటకు స♦మస్తక్రియలన్. 1126

క. కూడమ్మికొండ్రు జనములు, వాడబులాగమము లమ్మి♦బ్రతుకుదు రెందుం
జేడియలమ్ముదు రచ్చోటు, గాడుపడిన కలియుగమునఁ ♦ గౌరవముఖ్యా. 1127

తే. పండ్లు తెలుపున నింద్రియ♦ప్రతతిఁ గెలుపుఁ, దలలబోడతనంబుఁ గా♦వులబెడంగు
గలుగు ధర్మంబు శూద్రుల♦తలన నిలుచు, శాక్యబౌద్ధాదిమతమత♦శ్లాను లెసఁగు.

క. క్రూరపుమృగములు గములగు, గోరాశియడంగిపోవుఁ ♦ గుజనులు వృద్ధిం
గూరుదురు సాధుజనులకు, దారుణదుర్దశలుపొందుఁ ♦ దఱుమగ నెందున్. 1129

క. కడపటిభూములు నడుమగు, నడుభూములు కడపలగు వి♦నమ్రస్థలుల్
కడగొంద్రుజనులుసెలుపం,బడుఁజేనులు చిత్రవృష్టిఁ ♦ బండవు మిట్టుల్. 1130

క. అడిగెడువారలు మునుమయి, పుడికెడువాఁ డొకఁడులేక ♦ పురుషాల్పతయై
పడఁతులు తఱుచై కులములు, సెడి యన్యులు ప్రబలి జగము♦శిథిలత నొందున్.

క. ఒడఁబాటులు సత్యములున్, గడునమ్మఁగఁబల్కుటలును ♦ గయికొనక వృథా
విడుతురు జనములు ఋణమి,చ్చెడికొనియెడిచోటఁ దగవు♦సెల్లకపోవున్. 1132

క. చదువక పెద్దలగోష్ఠికి, నొదవక ధర్మంబు తెలుఁగ♦కూరక మిగులన్
జదివినవారై యొఱుకలు, పదివేలు నటింతు రుర్విఁ ♦ బండితమానుల్.

చ. వినిమయయాజ్యయాజనము ♦ విప్రు లొనర్తురు యజ్ఞమున్ దపం
బు ననఘు జట్టియిత్తురు వి♦మూఢతఁ బాయుదు రగ్నిహోత్రముల్
గొనకొని బ్రహ్మవాదులయి ♦ కొందఱు మద్యముఁ గ్రోలి మాంసమున్
దిని ధనవాంఛమై జనులఁ ♦ డిప్పుదు రుగ్రపువంచనంబులన్. 1134

తే. కొడుకు తండ్రి నాజ్ఞాపించుఁ ♦ గోడ లత్త,నాదరింపక పనిగొను♦నతివ మొఱఁగి
మగఁడుఁ బతి డాగురించి భా♦మయుఁ దిరుగుదు,రుఱక గురుని శిష్యుఁడు నిష్ఠు♦
రోక్తి నడుచు.

హరివంశము, ఉత్త ఆ 9.

సీ. ధరణీశకలియుగో♦దయవేళ విపరీత,రీతి నిన్నియుఁ బ్రవ♦ర్తిలుచునుండుఁ
గల్ల నిజంబగుఁ ♦ గష్టుఁడు దుష్టుఁడై, నెగడు ననిత్యంబు ♦ నిత్య మగుచు
హేయ మహేయమై ♦ యెసఁగు ననాచార, మాచారమై చెల్లు♦నవనిసురులు
పతిచెడి శూద్రుల♦గతిఁ జరింతురు శూద్రు,లావిప్రధర్మంబు ♦ లాచరింతు

ఆ. రాలు మగని విడుచు ♦ నాచార్య నిందించు, శిష్యుఁ డఖిలదేవ♦సేవ్యుఁడైన
హరిభజింప నొల్ల♦ కన్యదైవంబుల, నెప్పుడుఁ గోరి కొల్తు♦రెల్లవారు. 1136

శ్రీరంగమహత్త్వము, భైర ఆ 4 ప 984.

క. అల్పప్రసాదములుఁ గడు, నల్పవివేకములు నాయు♦వల్పము మఱియు
న్నల్పపరిజ్ఞానంబులు, నల్పములగు వైభవములు♦నగు రాజులకున్. 1137

క. ఆవులఁ బడఁబొడుచుటయును, స్త్రీవధ లొనరించుటయును ♦ శిశువులహత్యల్
గావించుటయును నైజము,లై వెలయును జగమునందు ♦ నఖిలజనులకున్. 1138

క. అనవ్రుతము సత్యదమ్ము నిసుతుఁ, గనుఁగొని యిట్లనియెఁ గలియు♦గంబున ధర్మం
బానరంగ నేకపాదమ్మున నడచుటఁ జేసి ధర్మ♦ములు లేసుండున్. 1139

ఆ. అవనియందు వైది♦కాచారములుఁ దపో, యజ్ఞములును దేవ♦తార్చనాగ్ని 1140
హోత్రములు వివాహ♦యోగ్య సాంప్రత్యక్రియలుఁ దొలంగిపోవుఁ ♦ గలియుగమున.

సీ. కులహీనులకుఁ గన్య♦కల నిత్తు రధికులు, బలవంతుఁ డగువాఁడె♦యిలకుఁ గర్త
స్వామిహాసమాతృలు♦రక్షింతు లగుదురు, మనుజు లేవేల్పునై♦నను భజింతు
రాచరించినదె ప్రా♦యశ్చిత్తమగుఁ బల్కు,నని శాస్త్రములు చెప్పి♦నను నీతి
జ్ఞానంబుఁ గావించి ♦ తపములు విడుతురు, ధర్మమెలాగువ♦ర్తనము లైన

గీ. ధనముఁగలవాఁడె రాజుమహా♦ర్థ్యమునను, వాఁడె హీనుఁడు కల్లాడు♦వాఁడె పాపి
పాపవర్తనులగువారె ♦ భాగ్యవంతు, లెలమిఁగలవారె పూజ్యులు ♦ కలియుగమున.

క. కులసతుల విడిచి పురుషులు, కులహీనులయిండ్లఁ బోయి ♦ కూటికొఱకుఁ గ
న్నెలఁ బెండ్లియాడియుందురు, నిలువరసలుఁ బౌరుషములు♦ సెడలి మునీంద్రా.

ఆ. అర్థ మిచ్చెనేని ♦ యధమాధమునినైన, నాశ్రయింపఁ జూతుఁ ♦ రాజ్యగురులు
సూనృతంబుబలము♦శూరత్వమునులేదు, కల్లతనము గలదు ♦ కలియుగమున. 1143

సీ. కామతత్పరవృత్తిఁ♦గాఁగాని పనిపూని, వర్తింతు రెప్పుడు ♦ నాపిదప్పి
క్రోధించి మాత్మాప♦రాధంబునకునైనఁ గావింతు రెప్పుడు ♦ జీవహింస
లోభులై బహువిత్త♦లాభంబు లాసించి, హరియింతు రెప్పుడు♦పరధనంబు
మోహపాశంబున ♦ ముడివడ్డకతమునఁ, దిరుగుదు రెప్పుడు ♦ దెలివిమాలి

గీ. మదముచే ధిక్కరింతురు ♦ మాన్యజనుల, మచ్చరమెకాని తలఁపరు ♦ మంచితనము
దోసములకెల్లఁ దామె ని♦వాస మగుచు, హెచ్చుదురుధాత్రిఁగలివేళ♦నెల్లజనులు.

క. ఆలము విప్రులు చేయఁగ, పాలకులై రాజు లడఁగ ♦ నంత్యజులు జెపా
రాలాపం గష్టపుఁగలి, కాలంబున వర్తనములు ♦ గత్తరిఁగలయున్. 1145

చ. భువిని సమస్తధర్మముల♦పొల్పులు నీలుపుఁ దప్పి లంజలై
పడిన నడింతు ధర్మములు ♦ బ్రాహ్మణభూమ వైశ్యజాతిచే
మడిమఁ గొంచు నర్వము ♦ మందిరు శూద్రులు సత్యశౌచముల్
పాడవఁడగుం గలిం జెరసి♦పోవు మహత్త్వము దేవకోటికిన్. 1146

వరాహపురాణము, నం. మ. ఆ ? ప 124, 126.

సీ. ఆమ్నాయపథవిహీ♦నాచారములచేతఁ బ్రబలు నన్యోన్యవై♦రములచేత
పాప్యమవర్తను♦లైనరాజులచేత, సముత్పన్న దుర్వ్యసన♦ములచేత

ధర్మపత్ని నిరా♦దరకృత్యములచేతఁ, బ్రభవించు వేశ్యాభి♦రతులచేతఁ
బరధనపరదార♦హరణబుద్ధులచేత, నలమినఘోరమో♦హములచేత

గీ. జారిణాదులచేత దూ♦షకులచేతఁ, బ్రల్లదులచేత వంశపా♦పకులచేత
డాంబికులచేతఁ బచ్చిబం♦దగులచేతఁ, గల్లరులచేత దర్పించుఁ♦ గలియుగంబు.

క. సొరిది ననాచారంబుల, మురువగుచుం బ్రథమపాద♦మునఁ గలిమహిమం
బెరుఁగును వర్ణము గలిపిన, కరణిన్ వర్ణాశ్రమములు♦ కత్తరిగలయున్. 1149

జైమినిభారతము, ఆ 8 పద్య 212. 213.

సీ. పతిభక్తి యుడిగి సం♦తతము దమయిచ్ఛ,వచ్చిన తెరువుల♦ వ్యభిచరించి
పెక్కుబిడ్డలఁ గాంచి♦ పేదఱికముచేత, బడలుచు జీవనో♦పాయములకు
నెరవేమియును లేక♦ విచ్చలవిడి నీచ, కర్మంబులకుఁ జొచ్చి♦ గాసిపడుచుఁ
దల్లిదండ్రుల నన్న♦దమ్ముల నత్తమామల బంధుజనులఁ బు♦త్త్రులను విడిచి

గీ. యుండుదురు రెండుచేతుల♦నొక్కపరియ, మస్తకము గోఁకికొందురు♦మగువలెల్లఁ
గల్లలాడుచుఁ బరుషవా♦క్యములతోడ, నలిగియుందురు భాగ్యహీనలై♦ కలియుగమున.

సీ. తలఁచు వానలు లేవు♦ ధరణిఁ బంటలు పండ, రాజు లన్యాయవ♦ర్తనము లుడుగ
రర్చ్యసురులు వేద♦మొల్లరు దుర్భిక్ష,మగు నెల్లకాలంబు♦ తగవు వెడలి
వార్తావిహీనులై♦ వైశ్యులు శూద్రులు,నట్లు వర్తింపుదు♦రధమజాతి
నాశ్రయింపుదురు ధ♦నార్థులై యధికులు, కడు నీతి బాధయుఁ♦ గలిగియుండు

గీ. విప్రవరులకు శూద్రులు♦ వేదశాస్త్ర,ధర్మములు చెప్పుదురు తల్లి♦దండ్రులందు
భక్తిచెడి యత్తవారల♦ప్రాపుఁ గోరి, మెలఁగుదురు సర్వజనములు♦ కలియుగమున.

తే. కాంతకైదునాఱేండ్లకుఁ గలుగుసుతుఁడు,పదియుపండ్రెండు నేండ్లలో ముదిమి కెంచు
మనుజుఁ డిరువది యేండ్లలో♦ మరణమొందుఁ, దాపసోత్తమ కలియుగాం♦తిమమునందు.

విష్ణుపురాణము, ఆ 8 ప 296, 307.

కృతత్రేతాద్వాపరయుగములు

సీ. కృతయుగమున♦ నలుఁగు జతుష్పాదములై ధర్మంబు♦ జనవరేణ్య
త్రేత సత్యపదంబు♦ తెగి పదత్రయగామి, యగు క్షత్రియులతపం♦బప్పుడు తలఁచు
తరుతపోమహిమల♦ ధరణీజనులఁ బ్రోచు, రాముతారోగ్యభా♦గ్యములు గలుగు
వన్నెవేషముల్ పలుక♦ రచ్చటచ్చట నరుల్, బుధులు రాత్రిందినం♦బారయరంచు

గీ. ద్వాపరంబున సగపాలు ♦ ధర్మమేఁగు, నందు ద్విజరాజశుశ్రూష ♦ లాచరించి
వైశ్యులు తపం బొనర్తు ర ♦ వార్యనిష్ఠ, నదివిపర్యాసమైతోఁచ ♦ దయ్యుగమున 1153
ఉత్తరరామాయణము, ఆ 7 పద్య 199,

త్రేతాయుగము

సీ. త్రేతాయుగంబున ♦ ఖ్యాతిగా ధర్మంబు, మూడుపాదంబుల ♦ మోసియుండు
రాజీవనేత్రుండు ♦ రక్తవర్ణాకృతి, వేడుకతోఁ బ్రోచు ♦ విశ్వమెల్ల
జనులుతపోదాన ♦ సత్యము ల్వదలక, హరిభక్తితో నుందు ♦ రనుదినంబు
ధారుణీశ్వర విను ♦ ధర్మంబు ద్వాపర, యుగమందు యుగపాద ♦ మొప్పచుండు
గీ. మాధవుఁడు పీతవర్ణుఁడై ♦ మనుచునుండు, నవనిలోపల వర్ణాశ్రమంబు లెపుడు
రక్షణము సేయుచుందురు ♦ రాజు లరయ, జారచోరత్వములు లేవు ♦ జనులయందు.
విశ్వగుణాదర్శము, తిరు॥ బు॥

కృతయుగము

శా. ఆరామవ్రజచైత్యసద్మవనదే ♦ వాగారసౌమ్యంబు లై
భూరిబ్రహ్మతపస్విసంకులము లై ♦ పుణ్యాధ్వరారంభసం
భారోదారము లై నితాంతఫలిత ♦ భ్రాజిష్ణుసస్యంబు లై
యారూఢస్థితి నెల్లదేశములు నొ ♦ ప్పారుం బ్రకాశంబుగన్. 1155
క. సమయముతోడఁ గురియు వర్షములు గరము తేజ మెక్కి ♦ చరియించు నవ
క్రము లై గ్రహంబు లారోగ్యము సౌఖ్యము సమధికముగఁ ♦ గలుగు నరులకున్.
భారతము, ఆర. ఆ 4 పద్య 313, 314.
తే. కుటిల మన్నియు నముఁదమ్మ ♦ గూడి ప్రజలు, పెద్దసేయఁగనోక రాచ ♦ పేరుఁదాల్చ
బలియు రేలెద లరులఁ మా ♦ టులుగఁ ద్రుంచి, ధరణిఁదామయేలికలును ♦ దస్కరులంగ
సీ. తమలోనరాశిబా ♦ ధవులు చూఱలుగొన్నఁ, గలుము లెల్లనుబోయి ♦ నెలవువెడలి
బాంధవులును దారు ♦ బహుకుటుంబము ముద్దుసల్ల బాలుర నలి ♦ చట్ల మోచి
సీమ కూడును గాన ♦ కారటంబున భీతులయి పాఱెదరు కలిం ♦ గాంగవంగ
కాశ్మీరభూములు ♦ గౌశికి యనునేఱు, చలికొండయును బెలి ♦ మలఘు గరులు
గీ. సాగరోపవనంబులు ♦ సంశ్రయింపఁ, గలరు జనులు పాడునుబాడు ♦ గానియదియుఁ
గాకయూయుర్వియుండుమ ♦ తుకులుగాని, వారుఁ గాకుండుదురు ధరా ♦ వరులునప్పుడు.

ఉ. నారలు పట్టు లాకులు జ♦నంబులు తాపసు లట్లు కట్టుదుర్
చీరలు గాఁగఁ బల్లములు ♦ చిక్కనికొయ్యలఁ ద్రివ్వి విత్తుదుర్
గోరినయారటంబులుగఁ ♦ గొండలకాలువ లడ్డకట్టుదుర్
నీరికిఁ గాఁగ దీయరతి♦నీచత నొంది మనుష్యు లెయ్యెడన్. 1159

చ. మలినములై శరీరముల♦మంగళతం గులగోత్రచిహ్నముల్
దొలఁగఁగ నల్పసంతతుల♦తోఁ బరమాయువు ముప్పదేఁడులౌ
కొలఁదికివచ్చి లావులును ♦ గ్రొవ్వులుఁ బోవఁగ నింద్రియార్థసం
కలనము గొంచెమై మఱియుఁ ♦ గల్గు ననేకరుజావికారముల్.

హరివంశము, ఉత్తర ఆ 9.

తే. కలియుగము దీఱి కృతయుగ♦కాలమైన, ధర్మమార్గంబు నాల్గుపా♦దముల నడచు
ననిమిషులు భూమి కరుదెంచి♦మనుజకోటిఁ, గలిసి వర్తింతు రత్యంత♦గౌరవమున.

క. కలియుగదోషములడఁగదు, మలికి తపము లాచరించు♦చున్న నరేంద్రుల్
నతినాప్తసోమవంశజు, లెలమిన్ దొల్లింటియట్ల ♦ యేలుదు రవనిన్. 1162

విష్ణుపురాణము, ఆ 6 ప 405, 406.

సీ. కృతయుగంబున ధర్మ♦మతులితంబుగ నాల్గు, పాదంబులను గల్గు♦పాండుతనయ
హరి రుక్మవర్ణుఁడై ♦ కరుణతో జగములు, బ్రోచుచు నుండఁగా ♦ భూమిసురలు
వసుధాధినాథులు ♦ వైశ్యులు శూద్రులు, వర్ణాశ్రమంబులు ♦ వదల రెపుడు
మదమత్సరాదులు♦మాని వర్తింపుచు, పుణ్యులై యుందురీ♦భూమిజనులు

గీ. సుతులు లేకను చింతించు ♦ సతులు లేరు, పతుల నెడఁబాసి వర్తించు ♦ సతులులేరు
మగువలను బాసి చరియించు♦మగలు లేరు, లేమిచేఁ గుందువారలు ♦ లేరు లేరు.

సౌగంధికప్రసూనసంగ్రహము, అ. 2.

అనాగతమన్వంతరములు

సీ. యుగచతుష్టయమును ♦ నొక్కటిగా యేక, సప్తతివారముల్ ♦ సనియె నేని
మన్వంతరంబగు ♦ మన్వంతరంబున, సలిలప్లవంబగు ♦ సలిలసంప్ల
వావసానము సృష్టి♦యంచితచరితయా, సరణిని యుగసహ♦స్రంబు దెగిన
నబ్జాసనునకు ది♦నాత్యయంబొందున, త్తఱి సర్వభూతబృం♦దముల నొక్క

గీ. పెట్టయాదిత్యరశ్ములు ♦ పేర్చి పేర్చు, నట్టి బెడిదంబునకు నోర్వ♦కమరవరులు
మునులు నజుఁడు మున్నుగ మహా♦మూర్తివిష్ణు, నుదరదేశంబు సొత్తురు♦బ్రదుకఁగోరి.

హరివంశము, ఆ 1.

సత్యము

చ. నుతజలపూరితంబు లగు ♦ నూతులు నూఱిటికంటె సూనృత
వ్రత యొకబావిమేలు మఱి ♦ బావులు నూఱిటికంటె నొక్క స
త్క్రతు వది మేలు తత్క్రతుశ ♦ తంబునకంటె సుతుండు మేలు త
త్సుతశతకంబుకంటె నొక ♦ సూనృతవాక్యము మేలు సూడఁగన్.

క. వెలయంగ నశ్వమేధం,బులు వేలును నొక్క సత్య ♦ మును నిరుగడలం
దుల నిడి తూఁపఁగ సత్యముఁ,వలనన ములుసూపు గౌర ♦ వంబున పేర్మిన్. 1166

క. సర్వతీర్థాభిగమనంబు ♦ సర్వవేద, సమధిగమము సత్యంబుతో ♦ సరియుఁ గావు
యెఱుఁగు మెల్లధర్మంబుల ♦ కెందుఁ బెద్ద, యండ్రు సత్యంబు ధర్మజ్ఞు ♦ లైనమునులు
భారతము, ఆది. ఆ 4 పద్య 93,95.

క. సమతయు దమముఁ దితిక్షయు, నమత్సరము హ్రీయు ధృతియు ♦ ననసూయాఽగ్య
త్వములు నహింసా దానక్షమాత్యజనసూనృతములు ♦ సత్యముమూర్తుల్.

క. సత్యాకృతు లగుగుణములు, నిత్యానుష్ఠితసమగ్ర ♦ నిర్మలయోగ
స్థిత్యభిముఖునకు సులభము, లత్యంతసుఖప్రదంబు ♦ లవి కార్యంబుల్.

చ. కుదురు సమస్తధర్మముల ♦ కున్ విను సత్యము యోగమోక్షస
త్పదములు సత్యకార్యములు ♦ పాప మసత్యముకంటె నొండు లే
దు దలఁప నశ్వమేధములు ♦ దొమ్మిదినూఱులు వెండి నూఱు సై
యొదవిన నీడు గావు భర ♦ తోత్తమ సత్యముతోడ సారయన్. 1170

క. సత్యమ బ్రహ్మము దపమును, సత్యమ ప్రజలను సృజించు ♦ సత్యము లోక
స్థిత్యాధానముఁ జేయును, సత్యం బనృతంబుచేత ♦ సంపిహిత మగున్.

క. సత్యమ తపమును యజ్ఞము, సత్యమ వేదంబు దాంతి ♦ శాంతులు నగుటన్
సత్యము దొఱఁగుట నిర్మల, నిత్యానుష్ఠానములును ♦ నిష్ఫలము లగున్. 1172

భారతము, శాంతి. ఆ 3 ప 417-419 ఆ 4 ప 100, 151.

సీ. చిరభక్తిఁ దీర్థముల్ ♦ సేవించుపుణ్యంబు, సత్యవాక్యమునకు ♦ సవతు రాదు
ఘనతులాపురుషంబు ♦ గావించుపుణ్యంబు, సత్యవాక్యమునకు ♦ సవతు రాదు
కలకాలమును దపం ♦ బులు సేయుపుణ్యంబు, సత్యవాక్యమునకు ♦ సవతు రాదు
ధృతిశతక్రతువు ల ♦ ర్థి నొనర్చు పుణ్యంబు, సత్యవాక్యమునకు ♦ సవతు రాదు

గీ. దేవతాపూజలును భూమి ♦ దేవపాద, పూజలును సేయు నతిశయ ♦ పుణ్యఫలము
సత్యవాక్యమునకు నెన్న ♦ సవతు రాదు, మనుజుఁడనువాఁడు సత్యుఁ ♦ మ[illegible]

ఉ. సత్యముఁబోలు ధర్మమును ♦ శాంతముఁబోలుఁ దపంబు సౌఖ్యసం
గత్యముఁబోలు లాభము స♦గర్వముఁబోలు గుణంబు సన్నుతా
పత్యముఁబోలు మోదముఁ గృ♦పామతిఁబోలఁగఁ దీర్ఘమున్ బుధ
స్తుత్యముఁబోలు భాగ్యము వ♦సుంధరఁ గల్గునె రాజశేఖరా. 1174

శా. శ్రీలన్ మించు సమస్తరాజ్యసుఖమున్ ♦ జిత్రంబుగా డించి యి
ల్లాలిం బిడ్డని నమ్మి మాలనికి బం♦ట్టై మున్ హరిశ్చంద్రభూ
పాలగ్రామణి యెల్లలోకములకున్ ♦ బ్రఖ్యాతిగా సత్యమున్
బాలింపండె నిలింపవర్గము నుతిం♦పన్ రాజచూడామణీ. 1175

క. పాటకు సత్యము శ్రుతి గడి, కోటకు సత్వంబు సమతఁ ♦ గొల్చెడి సైన్యం
బాటకు సత్వము తాళము, మాటకు సత్యంబు నిజము ♦ మనుజాధీశా.

ఆ. శమములేనితపము ♦ సతిలేనిసౌఖ్యంబు, పతిహితంబులేని ♦ భటునిసేవ
పాత్రి మెఱుఁగనీవి♦పగపేర్వఁగాలేని, బలిమి నిజములేని♦పలుకు లేల. 1177

క. కులసతికి వన్నె మానము, కలిమికి వితరణము వన్నె ♦ కదనంబునకున్
తలఁకమియె వన్నె భటునకుఁ, బలుకునకు నిజంబువన్నె ♦ పార్థివముఖ్యా.

క. అకలంక "నానృతాత్పా,తకంపరం" బనుచు నూన్న♦తం జెప్పుడు ద
ప్పక నిర్వహించుఁగావునఁ, బ్రకటింపుము నీవు సత్య♦ఫణితి నరేంద్రా.

రుక్మాంగదచరిత్రము, ఆ 5 ప 97, 103.

క. సత్యమున నున్నదీధర, సత్యమున వెలుంగుఁ దరణి ♦ సత్యముననె తా
నిత్యమయి స్వర్గ మమరును, సత్యము ధర్మములలోఁ బ్ర♦శస్తం బనఘా. 1180

గీ. వినుము తులనిడియెత్తుచో♦వేయుఁదురగ,మేధములకంటె సత్యంబు♦మిగులఁగూఁగఁ
గాన సత్యయుక్తుండవు♦గమ్ము సొమ్ము, దెమ్ము యమ్ము రమ్మనకు నీ♦వెసకునింక.

మార్కండేయపురాణము, ఆ 1 ప 253, 254.

శా. కూపంబుల్ తగుతోఁటలుం జెఱువులుం ♦ గుళ్లున్ ధర న్నిల్పఁగా
నేపుణ్యం బొనఁగూడు మర్త్యులకు ధా♦త్రీశాన్వయగ్రామణీ
యాపుణ్యంబు రయంబ ప్రాప్తమగు ని♦త్యస్ఫూర్తియై సత్యభా
షాపారీణులకున్ వివేకము మదిన్ ♦ సంధిల్ల నూహించినన్. 1182

హరిశ్చంద్రోపాఖ్యానము, ఆ 4 ప 43.

సీ. బొంకెడుపురుషునిఁ♦బొందవ నొల్లదు లక్ష్మి, తొల్లింటి సిరియును ♦ దొలఁగిపోవు
బ్రహ్మహత్యాదిపా♦పము లెన్నియైనను, నిల నసత్యంబుతో ♦ నెత్తుగావు
మద్యపానము చేయు ♦ మరఁగి నాతనికంటెఁ, గీడను నృతంబు♦లాడువాఁడు

యూర్ధ్వలోకముతోఁ ద్రికా◆యముగ డించి యాధమలోకప్రాప్తిఁ గావింపుమాఁ ◆ సత్యనిష్ఠ
ఆ. కాననాంతమునండి◆మానవేశ్వర నీవు, నిత్యసత్యనిష్ఠ ◆ నెఱపు మయ్య
సత్యమందె నిలుచు ◆ సర్వలోకములు సుత్యవ్రతంబు కంటెఁ ◆ దపము లేదు.
బసవరాజీయము, ఆ 2 ప 216.

సీ. వేలంబులైన కూ◆పములు నూఱిటికంటెఁ, బరికింప నొకసడ◆బావి మేలు
కావించే నడబావు◆లరయ నూఱిటికంటె, గణుతింప నొక్క స◆త్క్రతువు మేలు
గావమై క్రతుయా◆గములు నూఱిటికంటె, సుగుణాఢ్యుఁ డగు నొక్క◆ సుతుఁడు మేలు
సుగుణాఢ్యులగు నట్టి◆సుతులు నూఱ్వురకంటె, సరి నొక్క సత్యవా◆క్యంబు మేలు
గీ. యనృతాత్మకంపర◆మనుచు వినుచు, వేదవాదుల వచనంబు ◆ వినవొ యెన్న
వినవొ మఱచితివో కాక ◆ వేదబము, నేఁచుదలఁచితివో ◆ భూపాల ◆ నీకు
శకుంతలాపరిణయము, కృష్ణ ఆ 3 ప 137.

అసత్యము

క. విమ మిచ్చెద నని యీయమియుఁ, గొనియెద నని పలికి పిదపఁ◆గొననినుడులు న
నృతంబులు సత్యవ్రతమునకుం దొలఁగంగ మనకు ◆ భూవర ధగుసే.
భారతము, శాంతి. ఆ 4 పద్య 156.

సీ. పరనారీఁ బొంకిరఁ ◆ బంచమహాపాతకుండు, గోహత్యాత్ముఁడు దశ◆గోప్రమాణ
స్త్రీహత్యకుండు శ◆తాశ్వహింసకదోషి, పురుషానృతి సహస్ర◆పురుషహంతుండు
కనకార్థి బొంకిన◆వాఁడు సర్వధ్వంసి, కనకంబుకొఱకు బొం◆కినఖలుండు
సకలజాతాజాత◆జనులఁ ద్రుంచినవాఁడు, తనపల్కు మిథ్యచే◆సినయాతండు
ఆ. దమ్ము నాప్తజనులఁ◆దా వధించినపాపి, భువిఁ గృతఘ్నుఁ డఖిల◆భూతఘాతి
యావికృతఘ్నుఁ గూర్చి ◆ యఖిలలోకేశుండు, పరగఁ బల్కినట్టి ◆ పలుకిది వినుము.
భాస్కరరామాయణము, కిష్కిం. పద్య 473.

ద్విపద. బొంకిన మొగసిరి ◆ వోలియునాయువ్వు, మింకుఁ దేకువదప్పు◆నెడలుగీర్తి
నమ్మికపోలు మా◆నము దూలపోవు, వమ్మగుఁ బుణ్యంబు◆వచ్చు నాపదలు
ధర ననృతాద్ధుష్కృ◆తం పరమనుచు, మఱువడి మ్రోయుచు◆నుండు వేదములు.
హరిశ్చంద్రోపాఖ్యానము, గౌరన. ఆ 2.

ఉ. బొంకినఁ బాతకం బొలయు ◆ బొంకిన నాశము నొందుఁ బుణ్యముల్
బొంకిన భోగముల్ వొడము ◆ బొంకిన నిర్మలకీర్తిహీనతా
బొంకిన లక్ష్మి వాసిచను ◆ బొంకిన నాయువణంగుఁ గావునన్
బొంకరు కీ మహాత్ములు ప్ర◆భుత్వముదప్పి నరేంద్రశేఖరా. 1189

సీ. అంత్యజన్మునితోడ • నన్నృతంబు లాడినఁ, జరియించుఁ బదియేండ్లు • జమునిపీట
శూద్రుతో మిథ్యలు • పోఁక నాడిన నల్వ,దేఁడులు నివసించు • నినజుపీట
వైశ్యుతోడ నన్నృత • వాక్కు లాడిన దండ,ధరుప్రోల నూఱేండ్లు • దాఁక నిలుచు
క్షత్రియాన్వయునితోఁ • గల్ల లాడిన దక్షి,ణేశలోకమున వే • యేఁడు లుండు
గీ. నవని నిర్జరుతో మృష • లాడెనేని, నరకముల నొందు లక్షజ • న్మముల నరుఁడు
పుణ్యసతితోడ బొంకులు • బొంకి యగణి,తాబ్దములు రౌరవంబుల • యందుఁ బడును
రుక్మాంగదచరిత్రము, ఆ 5 ప 95, 96.

చ. సిరులు దొలంగు శోభనము • సేరదు రాదు యశంబు గౌరవ
స్ఫురణ మడంగుఁ బుణ్య ముడి • వోవు విపద్దశ లొందుఁ బాపముల్
ధరణిధరంబులై పెరుఁగు • లాఘవ మబ్బు జనాపవాదముల్
వొరయు రుజాభరం బొదవు • భూవర సత్యములేనిపట్టునన్. 1190
శకుంతలాపరిణయము, ఆ 3 వ 239.

క. భూవరవివరింపఁగ భ్రూ,ణ్యాదిక్రియపాతకంబు • లైనను బాయం
గావచ్చుఁగాని యిటి మి,థ్యావాగ్దోషంబుఁ బాయుఁ • దర మెవ్వరికిన్.
గీ. అనృతభాషణుకంటె దో • షాధికుండు, సత్యవాచాన్వితునికంటె • నిత్యసుకృతి
వెతకి చూచినఁ బొడఁగనఁడు • క్షితితలేశ, పవనభుక్పన్నగాసుర • భువనములను.
హరిశ్చంద్రోపాఖ్యానము, శంక. ఆ ప 52, 53.

సజ్జనపద్ధతి

సీ. చలిచీమ నేనియుఁ • జాఁ గ్రొక్కఁ శంకించుఁ, బలుకఁ డెన్నఁడు మృషా • భాషణములు
కలుషవర్తను లున్న • పాలుపోఁ డెంతేఁ జనంబు, కలిమి కుబ్బఁడు లేమి • కలఁగఁ డాత్మఁ
దలయెత్తి చూడఁ డె • వ్వలనఁ బరస్త్రీల, ధైర్యంబు విడఁ డెట్టి • యిద్దఱుటల
పొరులసంపదకునై • యుపతపింపఁడు లోన, నిందింపఁ డెంతటి • నీచునైన
గీ. మిన్నకయ మాడఁ డాకలి • కన్నకడుపు, సర్వభూతదయోదయో • త్సవ మొనర్చు
నిగమఘంటాపథైకాధ్వ • నీనబుద్ధి, బ్రహ్మవిద్యానవద్యుండు • బ్రాహ్మణుండు.
పాండురంగమాహాత్మ్యము, ఆ 2 పద్య 6.

మ. దమసంపత్తి మహేశభక్తి నిజకాం • తాసక్తి విద్యాసుర
క్తి మహత్సంగమవాంఛ దేశికపరాఁ • ఘ్రిప్రీతి దుస్సంగమో
కచనిందామయబుద్ధి యన్యగుణహా • ర్షం బేరియందుండు వా
రపరన్ భూమికలంకృతుల్ సుఖిమ • ల్లా నీతివాచస్పతీ. 1194

శా. ఆసక్తిన్ ధృతి సంపదన్ క్షమ శ్రుతి♦వ్యాసక్తి సద్గోష్ఠి వా
చాపాండిత్యము పౌరవిక్రమము భా♦స్వత్కీర్తిపైవాంఛయున్
గూపింప న్మహనీయులౌ జనులకెం♦దున్ లక్షణంబుల్ సుమీ
యాపూర్ణప్రతిభానిధీ సురభిమ♦ల్లావీతివాచస్పతీ.

భర్తృహరిసుభాషితము, ఏ. బా. ప 51, 52.

చ. పరకృప భృత్యులందు నిజ♦వర్గమునం దనుకూలవృత్తి కా
పురుషులయందు శౌర్యము సు♦బుద్ధులయం దనురక్తి దాల్మి స
ద్గురువులయందు గౌరవము ♦ కోవిదులందు నయంబు రాజులన్
పరుసఁ గళాప్రవీణులగు♦వారలయందు వసించు లోకముల్. 1197

ఉ. ఆపదలందు ధైర్యగుణ♦మంచితసంపదలందుఁ దాల్మియున్
భూపసభాంతరాళమునఁ ♦ బుష్కలవాక్చతురత్వ మాజిబా
హాపటుశక్తియున్ యశము♦నం దనురక్తియు విద్యయందు వాం
ఛాపరివృద్ధియున్ బ్రకృతి♦సిద్ధగుణంబులు సజ్జనాళికిన్.

చ. పరహింసాపరకీయవిత్తహరణా♦భావంబు సత్యవ్రతా
దరముం దానపరత్వ మన్యవనితో♦వంతోక్తి మూకత్వముం
బరతృష్ణాస్రవభంజనంబు గురుప♦ప్రత్వంబునుం బ్రాణిష్వ
త్కరుణాశాస్త్రసమత్వసద్విధులు భ♦ద్రప్రాప్తికిన్ మార్గముల్. 1199

భర్తృహరిసుభాషితము, ఏ. ల. నీతి పద్య 19, 53, 55.

చ. పరగుణరీతిఁ బ్రీతి గురు♦పట్ల వినీతి బుధాప్తి వాంఛయున్
దఱచుగ విద్య నాస్థయు స♦ధర్మిణిపై రతి లోకనిందలన్
వెఱపు శివార్చ భక్తి మతి♦విగ్రహశక్తియు దుష్టసంగమం
దరతియుఁ గూర్చి యొప్పెడు మ♦హాత్ములఁ గూర్చి నమస్కరించెదన్. 1200

భర్తృహరిసుభాషితము, పుష్ప. తి. ప 51.

క. దుర్జనసహవాసంబును, దుర్జనసంభాషణంబు ♦ దుర్జనతలఁపున్
వర్జింపవలయు నెప్పుడు, నూర్జితపుణ్యాత్ములకు నెల్ల ♦ నుత్పలనయనా.

సీ. మానసందు శ్రీమనో♦హరుసందు నవిభేద, భక్తిసారాగంబునఁ ♦ బరగువాఁడు
నిగమోదితంబైన ♦ నిత్యకర్మంబుని,ర్వ్యాసపూర్వకముగా ♦ జరుపువాఁడు
సార్వభూదేవతా♦చార్యమాతాపితృ,సేవ లశ్రాంతంబుఁ ♦ జేయువాఁడు
సత్యభాషణమును ♦ సర్వభూషణమును, నెపుడు నాలుకనోఁక ♦ నీనివాఁడు
గీ. మాయయును నమాయ గర్వంబు ♦ మత్సరంబు, సర్వధనవంచనంబును ♦ నాదిగాఁగ

నవగుణము లాత్మఁ జేరనీని ♦ యట్టివాఁడు, సజ్జనుం డనంబరఁగు ని♦జ్జగతియందు.

తే. పరధనార్థంబు లోష్టంబు ♦ పగిదిగాఁగఁ, బరకళత్రంబు జనయిత్రి ♦ భాతిగాఁగ
బరుని కళ్యాణ మాత్మసు♦ఖంబుగాఁగ, సమ్మతివహించు సుజనుండు♦ చంచలాక్షి.

ఉ. చిత్తము చాలనిర్మలము ♦ చెయ్వులు ధర్మనివాసభాసనా
యత్తము లుత్తమంబు విన♦యంబు నయం బనయంబు మూలపున్
విత్తము నిత్యము న్నిగమ♦విత్తము లెన్నఁగ నిష్టదేవతల్
మత్తగజేంద్రయాన వినుమా భువి సజ్జనుఁడైనవానికిన్. 1204

ఉ. ఉత్తముఁడైనవాఁడు విభ♦వోన్నతి గల్గిన నంత కంత క
త్యుత్తమవృత్తిచే వెలయు♦ మండెపుఁగాని యఖర్వగర్వదు
ర్వృత్తికి నేల వచ్చు రజ♦నీశునకున్ గళ లెక్కువైన లో
కోత్తరరీతిచే నమృత♦మూరక వేఁబోక వారి గల్గునే. 1205

సీ. కామంబు కామారి ♦ కారుణ్యరూపమిం, తారత్నలాభయ♦త్నంబు నొంద
క్రోధంబు బోధాత♦బోధకరాక్షసం, తానవిజ్ఞానము♦వ్యసనము నంద
లోభంబు సురలోక ♦ వైభవప్రియకారి, ఘనపుణ్యవిత్తసం♦గ్రహము నంద
మోహంబు యోగిసం♦దోహమోహనశక్తి, కాంతానితాంతసం♦గమము నంద

గీ. మదము చిదపేయహృదయాస♦ స్మదము నంద, ప్రకటమాత్సర్యము గ్రహ♦ తకము లంద
కాని చేఁబోక చోటఁ జాఁ♦ గంగనీని, యతఁడు సజ్జనుఁ డొకఁడు ప♦ద్మాయతాక్షి.

సీమంతినీకళ్యాణము, ఆ 2.

దుర్జనపద్ధతి

మ. కరుణాలేశములేద కారణమె యు♦గ్రంబైనకోపం బిడున్
బరనారీపరవిత్తవాంఛితము లా♦త్మన్ నిత్యమున్ జేయు వే
మఱు విద్వజ్జనబంధుబృందము నలం♦పన్ జూచు నిప్పాటఁ గ
ల్లరియౌ వానిగుణంబగున్ సురభిమ♦ల్లా నీతివాచస్పతీ. 1207

మ. బహువిద్యానిధుఁడయ్యు దుష్టజనుఁ డా♦చ్ఛాటన్ విసర్జ్యుండుగా
ని హితుం జేసికొనం దగండు ఫణమా♦ణిక్యోజ్జ్వలంబయ్యు న
య్యహి సంత్యాజ్యమె కాని చేకొనఁగ న♦ర్హంబే విభాస్వద్దయా
లహరీనిర్ఝరిణీశ్వరా సురభిమ♦ల్లా నీతివాచస్పతీ.

భర్తృహరిసుభాషితము, ఏ. బా. 41, 42.

తే. విద్యచే భూషితుండయి ♦ వెలయుచున్నఁ, దొడరి వర్జింపఁదగుఁ బాపి ♦ దుర్జనుండు
చారుమాణిక్యభూషిత ♦ శస్తమస్తకంబుగల పన్నగము భయం ♦ కరముగాదె.

శా. హ్రీరమ్యుం జడుఁ గాఁగ సువ్రతుని మా ♦ యింగా శుచిం దంభిఁగా
శూరున్ నిర్దయుఁగా మునిన్ విమతిఁగా ♦ శ్రోత్రప్రియాలాపు ని
స్సారుంగా బలవంతు గర్వితునిగా ♦ సద్వక్త వాచాలుఁగాఁ
గ్రూరుం డెన్ని సుధీగుణంబు దురితా ♦ రూఢంబుఁ జేయుం గదా. 1210

చ. దినమలినాంగుఁడైన హిమ ♦ దీప్తియుఁ బ్రాయముదప్పు నాతియున్
వనరుహశూన్యమౌ కొలను ♦ వర్ణితరూపు నిరక్షరాస్యమున్
ధనపరుఁడైనరాజు సత ♦ తంబును లేమిని గుందు సాధువున్
జనపతిచెంతదుర్జనుఁడు ♦ శల్యము లేడివి నామనంబునన్. 1211

భర్తృహరిసుభాషితము, ఏ. ల. నీతి. పద్య 43, 45.

ఉ. కారణ మింతలేకొకరిఁ ♦ గాంచినఁ గిన్క వహించు టాత్మని
ష్కారణికత్వ మొందు టొరు ♦ కాంతలఁ దలంచుట లన్యవిత్తముల్
గోరుట బంధులన్ సుజను ♦ లన్ గనుమేలు సహింపకుండుటల్
గ్రూరవిచారులౌ నరుల ♦ కున్ మృష గాదు స్వభావసిద్ధముల్. 1212

చ. లలితకళావిలాససమ ♦ లంకృతుఁడైనను దుర్జనుండు చెం
తల వసియింపఁగాఁ దగఁడ ♦ వర్జ్యుఁడు వానిఁ ద్యజింపనే తగున్
గలిత నవారుణారుణ ధ ♦ గద్ధగితోరుఫణామణిప్రభల్
గలవని చెంతనున్నభయ ♦ కంప మొనర్చదె సర్ప మేరికిన్. 1213

చ. పగలిటఁ గాంతిలేనిశశి ♦ ప్రాయము దీఱినభామ పద్మినిం
దగులమి రిత్తయౌ కొలన ♦ నక్షరరూపవదాస్యమున్ ధనా
శగలప్రభుండు లేమి ననిశంబుఁ ♦ గృశించుబుధుండు భర్తయో
లగమునందు సూచకుఁ డి ♦ లన్ విడఁగూడనిసప్తశల్యముల్. 1214

భర్తృహరిసుభాషితము, పుష్ప. తి. ప 41, 42, 45.

ఉ. కోపమువానిసొమ్ము ఘనఁ ♦ గొంచెము సేయుట వానివిద్య చూ
పోపమి వానివృత్తి పరు ♦ షోక్తియె వానిగుణంబు సాధుసం
తాపము వానిసంతసము ♦ దంభము వానికి గన్నతల్లి యా
పాపపు దుర్జనుం దలఁచు ♦ పాపము వాయ నుపాయ మున్నదే. 1215

గీ. పరధనముకన్న రుచియైన ♦ భక్ష్య మేది, సూచకునికన్న ననువైన ♦ చుట్ట మేఁడి
సాధుజనబాధకన్న న ♦ త్సాహ మేది, దుష్టజనులకు నెన్నంగ ♦ దోయజాక్షి.

ఆ. వె. పసని సద్గుణంబుఁ◆ బరమాణువుగఁ జూచు, దొడ్డ కొండ సేయు◆దుర్గుణంబు
నాత్మవినుతియందు◆నత్యంతరసికుండు, దుర్జనుండు వికట◆తోయజాక్షి. 1216

సీమంతినీకళ్యాణము, ఆ 2.

మూర్ఖపద్ధతి

క. తెలియనినరుఁ దెలుపఁగనగుఁ, దెలిసినమానవుని వలదు ◆ తెలుపఁగ మదిలోఁ
దెలిసియుఁ దెలియనికఱటికిఁ, గలితన మెఱిఁగింపఁ గమల◆గర్భునివశమే. 1217

పంచతంత్రము, వేంక. ఆ 1.

శా. కాలాహిం దలఁదాల్పవచ్చు విరిపొం◆కానందరంగప్రవా
ళాలంబైనపయోధిఁ జేతులనెయీఁ◆దన్ వచ్చు నక్రోగ్రదం
ష్ట్రాలగ్నంబగుమానికంబు హరియిం◆పన్ వచ్చు నెట్లైన మూ
ర్ఖాళిం దెల్పఁగరాదు శ్రీసురభిమ◆ల్లా నీతివాచస్పతీ. 1218

మ. వసుధం గుండెటికొమ్ము తెచ్చుకొనఁగా◆వచ్చుం బ్రయత్నంబునన్
వెసఁ ద్రావన్ జల మెండమావులనెయే◆నిం గాంచవచ్చున్ నిజం
బిసుక న్నూనియుఁ బిండవచ్చుఁ బ్రతిభా◆హీనాత్ముఁడౌ మూర్ఖుఁ దె
ల్ప సమర్థత్వము లేదిలన్ సురభిమ◆ల్లా నీతివాచస్పతీ. 1219

మ. దిరిసెంపున్ విరిచేత వజ్రమణిభే◆దింపందలంచున్ మద
ద్విరదేంద్రంబు మృణాళతంతువున బం◆ధింపంగ నూహించు మా
ధురి నింపంజనుఁ దేనెచే లవణపాథో◆రాశికిన్ మూర్ఖుఁ దె
ల్ప బుజాక్తిం బిడువాఁడు శ్రీసురభిమ◆ల్లా నీతివాచస్పతీ.

భర్తృహరిసుభాషితము, ఎ. బా. ప 4-6.

ఉ. అజ్ఞుఁడు సజ్జనోక్తు లెటు◆లైన వినున్ సులభంబుగా విశే
షజ్ఞుఁడు దెల్పినంత సర◆సస్థితి నూఁకొను జ్ఞానలేశదు
ష్ప్రజ్ఞుల దుర్విదగ్ధుఁడగు ◆ పామరుఁ డేగతిఁ దెల్పఁబోయినన్
బ్రాజ్ఞతఁ జెందఁ డజ్ఞుఁడని ◆ బ్రహ్మయు రంజిలఁజేయ నోపునే. 1221

చ. మకరముకోఱనున్న పెను◆మానికమైన హరింపవచ్చు దు
ష్కరచలదూర్మిఘోషమగు◆సాగరమైనఁ దరింపవచ్చుఁ దు
ష్ప్రకుపితభోగినైనఁ బువు◆దండవలెన్ దలఁ దాల్పవచ్చుఁ బా
యక ప్రతికూలమూర్ఖహృద◆యంబది త్రిప్పఁగరాదొకప్పుడున్. 1222

చ. ఇసుకఁ బ్రయత్నతన్ బిడిచి ♦ హెచ్చుగఁ దైలముఁ గ్రాఁచవచ్చుఁ దె
ల్లసఁగడు దప్పిఁ జిక్కి మృగ♦తృష్ణజలంబులు గ్రోలవచ్చు నెల్
దెసలఁ జరించి యెక్కడనొ ♦ దేవరకున్ శశపున్విషాణమున్
బొసఁగదు దుర్వివేకియగు♦మూర్ఖునిచిత్తము ద్రిప్ప నేరికిన్.

క. తెలియనిమనుజుని సుఖముగఁ, దెలుపందగు సుఖతరముగఁ ♦ దెలుపఁగవచ్చున్
దెలిసినవానిం దెలిసియుఁ, దెలియనినరుఁ దెల్ప బ్రహ్మ♦దేవునివశమే.

చ. మకరముఖాంతరస్థమగు ♦ మానికముం బెకలింపవచ్చుఁ బా
యకచలదూర్మికానికర♦మైన మహోదధి దాఁటవచ్చు మ
స్తకమునఁ బూలదండవలె ♦ సర్పమునైన ధరింపవచ్చు మ
చ్చిక ఘటియించి మూర్ఖజన♦చిత్తముఁ దెల్ప నసాధ్య మేరికిన్. 1225

గీ. తివిరి యిసుమునఁ దైలంబుఁ♦దీయవచ్చుఁ, దవిలి మృగతృష్ణలో నీరుఁ♦ద్రాగవచ్చుఁ
దిరిగి కుందేటికొమ్ము సా♦ధింపవచ్చుఁ, జేరి మూర్ఖులమనసు రం♦జింపరాదు.

మ. కరిరాజున్ బిసతంతుసంతతులచేఁ ♦ గట్టన్ విజృంభించువాఁ
డురువజ్రంబు శిరీషపుష్పములచే ♦ నూహించు భేదింపఁ దీ
ప రచింపన్ లవణాబ్ధికిన్ మధుకణ♦ప్రాప్తిం బ్రవర్తించు ని
ద్ధరణిన్ మూర్ఖులఁ దెల్పునెవ్వఁడు సుధా♦ధారానుకారోక్తులన్. 1227

గీ. స్వవశము హితంబు మూఢతా♦చ్ఛాదనంబు, గాఁగ నీగతి నిర్మించెఁ♦గమలభవుఁడు
సర్వవిదులగు సుజనుల♦సభలలోన, మౌనమె విభూషణము మూఢ♦మానవులకు.

చ. జలముల నగ్ని ఛత్రమునఁ ♦ జండమయూఖుని దండతాడనం
బుల వృషగార్దభంబులను ♦ బొల్పగుమత్తకరీంద్రమున్ సృణిన్
దొలఁగెడు రోగమౌషధము♦చే విషముం దగుమంత్రయుక్తి ని
మ్ములఁ దగఁ జక్కఁజేయనగు ♦ మూర్ఖునిమూర్ఖత మాన్పవచ్చునే. భర్తృ. ఏ. ల. 3-11.

—♦ దుర్జనసజ్జనమైత్రి ♦—

ఆ. మంటికడవఁబోలె ♦ మతిదుర్జనస్నేహ, మధికశీఘ్రమునను ♦ హత్తు విరియుఁ
గనకకలశభాతిఁ♦గల సజ్జనస్నేహ, మొదవుఁ బగులఁబడక ♦ పదిలమగును. 1230
పంచతంత్రము, నా. రా. సుహృ. ప 57.

గీ. మొదలఁ జూచినఁ గడుగొప్ప♦పిదపఁ గురుచ, యాదిఁ గొంచెము తర్వాత♦నధికమగుచుఁ
దనరుదినపూర్వపరభాగ♦జనితమైన, ఛాయపోలికఁ గుజనస♦జ్జనులమైత్రి. 1231
భర్తృహరిసుభాషితము, ఏ. ల. ప 50.

— ♦ మూర్ఖసహవాసము ♦ —

గీ. ఎఱుకగలవానిపొందైన ♦ నెందు నమృతుఁడు కపటాత్ముఁడయ్యె నే ♦ నదియుఁ గాదు
మూర్ఖుతోఁ గూడి దొలఁగెడు ♦ మూర్ఖశకుని, సఖ్యమెన్నఁడుఁ గొలఁదిగాదు ♦ సజ్జనులకు.
పంచతంత్రము, నారా. మిత్ర. ప 516.

సజ్జనసాంగత్యము

గీ. అన్యధనములు దగినప్ర ♦ యత్నములను, మించుగా మానవులకు ల ♦ భించుఁ గాని
యనఘ సజ్జనసాంగత్య ♦ మనుమహాధనంబు గాంచుటయది దుర్ల ♦ భంబు గాదె. 1232

క. మునివరసంసారులకును, ఘనతరభయనాశనములు ♦ కలుషచయవినా
శనములు నిరతము శుభసూచనములు గద సాధుజనుల ♦ సందర్శనముల్. 1233
కుబ్జాకృష్ణవిలాసము, ఆ 4.

సీ. అభినవాగణ్యపు ♦ ణ్యాపాదకంబులు, నఖిలాఘజలధిదా ♦ వానలములు
అలఘుచేతస్సంశ ♦ యచ్ఛేదకంబులు, సఫలకర్ణపుటీర ♦ సాయనములు
అత్యంతసంస్తుత్య ♦ సత్త్వాశ్రయంబులు, నమితశాస్త్రార్థ ♦ వ్యంజకములు
నంగీకృతస్వయా ♦ పాంతరామ్నాయముల్, నిఖిలధర్మాధర్మ ♦ నిర్ణయములు
గీ. వర్ణ్యవైభవభవదీయ ♦ వదనకమల, గలితపూర్వకథాసుధా ♦ కల్పకలితు
లనఘ మీవంటి పుణ్యవ ♦ ర్తనులతో సమాగమముకన్న మిగుల భా ♦ గ్యంబు గలదె.
నారాయణాచలమాహాత్మ్యము, ఆ 1 ప 121.

చ. కరఁగిన నెల్లలోహములు ♦ గ్రక్కునఁ గూడు నిమిత్తమాత్రమై
జరగుటఁ జేసి పక్షిమృగ ♦ సంతతి గూడు భయంబు లోభమున్
బరగుటఁ జేసి మూర్ఖులు ♦ భయంబునఁ గూడు గుణాఢ్యులైన స
త్పురుషులు చూచినంతటనె ♦ పొందొనరింతు రసూహిరణ్యకా. 1235
పంచతంత్రము, నారా. సుహృ. ప 57.

మ. మతిజాడ్యం బడఁచున్ నిజంబు గఱపున్ ♦ మానోన్నతిన్ నించు దు
ష్కృతముల్ ద్రుంచు మనఃప్రసాదమిడుఁ గీ ♦ ర్తిస్ఫూర్తి గావించు నీ
క్షితి నార్యుండు తదీయసంగతి మెయిన్ ♦ సిద్ధించు సర్వార్థముల్
ప్రతిభానూత్నఫణీశ్వరా సుశోభి ♦ చల్లా నీతివాచస్పతీ.

మ. ఘనులన్ గూడిన నీళ్ళవన్ నిజగుణంబుల్ ♦ పొలియున్ బాలుగ్రాఁ
గునెడన్ నాని నటించి యజ్ఞులును గ్రాఁ ♦ గున్ దానె తన్మాత్రనా

శవమున్ గన్గొని వహ్నిఁగూలఁజనుఁ బాల్ ♦ శాంతం బొనర్చున్ జలం
బనయం బిట్టివి సఖ్యముల్ సురభిమ♦ల్లా నీతివాచస్పతీ. 1437

భర్తృహరిసుభాషితము, ఎ. బా. ప 19, 66.

గీ. సత్యసూక్తిఘటించు ధీ♦జడిమ మాన్చు, గౌరవమొసంగుజనులకుఁ♦గలుషముడఁచుఁ
గీర్తిఁ బ్రకటించుఁ జిత్తవి♦స్ఫూర్తిఁ జేయు, సాధుసంగంబు సకలార్థ♦సాధనంబు.

ఉ. క్షీరము మున్ను నీటి కొసఁ♦గెన్ స్వగుణంబును దన్నుఁ జేరుటన్
క్షీరము దప్తమౌట గని ♦ చిచ్చుటికెన్ వెతచే జలంబు దు
ర్వారసుహృద్విపత్తిఁ గని ♦ వహ్నిఁ జొరంజనె దుగ్ధ మంతలో
నీరముఁగూడి శాంతమగు ♦ నిల్చు మహాత్ములమైత్త్రి యీగతిన్.

భర్తృహరిసుభాషితము, ఏ. ల. నీతి. ప 20, 67.

చ. వినయమునేర్పుఁ బాతకపు♦వృత్తికిఁ జిత్తము వత్తనీదు పా
వనత ఘటించుఁ గ్రుంచుబల♦వంతపువంత పురాణధర్మవ
ర్తనము తెఱం గెఱుంగనివి♦ధంబు నడంచి ముదంబు గూర్చుఁ స
జ్జనుని సమాగమంబునకుఁ ♦ జంద్రముఖీ సమమేది మేదినిన్. 1240

సీమంతినీకళ్యాణము, ఆ 2.

గీ. సజ్జనసమాగమంబుతో ♦ సాటిసేయఁ, దగవు జగములలోపల♦దానధర్మ
సత్యవచనతపోయాగ♦శతములైన, నదియ నిశ్శ్రేయసనిదాన♦మగుటఁ జేసి.

మార్త్రిత్రయోపాఖ్యానము, ఆ 1.

శా. సత్సంగంబునఁ జేయుచుందురు జనుల్ ♦ సత్కర్మముల్ సంతతా
త్యుత్సాహంబునఁ బుణ్యకర్మఫలసం♦యోగంబునన్ శాంతులై
సత్సంతానపరంపరానుగతులై ♦ సౌజన్యసంవేద్యులై
సత్సంజ్ఞానవివేకులై నియతులై ♦ సర్వజ్ఞులై ముక్తులై. 1242

సీ. సత్సంగవశమున ♦ చర్చచేసినయట్టి, బుద్ధియుక్తంబైన ♦ బోధచేత
కడఁగి భక్తిజ్ఞాన♦కర్మముల్ దెలిసిన, యతనికిఁ దెలియు దే♦హంబుకోలఁది
దేహసంస్థానంబు ♦ దెలిసినయతనికి, ధర్మార్థకామముల్ ♦ దనరుచుండు
ధర్మార్థకామముల్ ♦ దనరినయాతనికి, మోక్షంబుపైబుద్ధి ♦ మొనసియుండు

ఆ. మోక్షబుద్ధిగలము♦ముక్షువులకు నెల్లఁ, దత్త్వభేదమందుఁ ♦ దలఁపు గలదు
తత్త్వభేద మెఱుఁగఁ♦దలఁచినయతని కా, నందమయప్రశాంతి♦నందఁగలుగు.

విజ్ఞానప్రదీపిక, ఆ 1.

దుర్జనసజ్జనతారతమ్యము

గీ. తనకు మేలొనరించు బాం♦ధవున కైనఁ, దోడనే కీడు చింతించు ♦ దుర్జనుండు
తనకుఁ గీడొనరించు శా♦త్రవున కైనఁ, జాలమేలు విచారించు ♦ సజ్జనుండు.

ఉ. కారణమేమిలేక యప♦కారము సేయు దురాత్ముపోలికన్
గారణ మేమిలేక యుప♦కారము సేయు మహాత్ముఁ డెంతయున్
గారణ మేమిగల్గెఁ శిఖి♦కానన మంతయు నీరుసేయఁగాఁ
గారణ మేమి గల్గె శశి♦కైరవముల్ వికసింపఁ జేయఁగన్ 1245

గీ. దుర్జనునికల్మి దురితంపుఁ♦ద్రోవ కగును, సజ్జనునికల్మి పుణ్యంపు♦సరణి కగును
పాముబలిసినగరళంబు ♦ ప్రబల మగును, గోవు బలిసిన దుగ్ధంబుఁ♦గురియుచుండు.

ఉ. పైకొని దుర్జనుండు కడు♦బాంధవమందు దురాత్ముతోడనే
కైకొని సజ్జనుండు చెలి♦కార మొనర్చు మహాత్ముతోడనే
ఘూకము లంధకారమునఁ ♦ గూడి చెలంగవా! చక్రవాకముల్
లోకవిలోచనంబుఁ దమ♦లో విమలోన్నతిమైత్రిఁ బూనవా!

చ. ఒరునకు నెద్దియేని ప్రణ♦యమ్మున విశాలము సేయు హీనుఁడో
నరుఁ డది గప్పు సజ్జనుఁడు ♦ న్యాయమునన్ బరికింపనీఁగతో
సరియగువాఁడు వాఁడు బలు♦సత్త్వము మీఱినయౌషధంబుతోఁ
దరమగువాఁ డితండు వసు♦ధాతలనాథకుమారికామణీ. 1248

గీ. కలుగకుండిననీఁజాలు♦ఘనుఁడు గాకండు, కలిగియుండియు నీలేని ♦ ఖలుఁడు గాకండు
నుత్తమాధమగణనకు♦ద్యుక్తుఁడైన, యజునియాయాస మణఁగించు♦నట్టివారు.

సీమంతినీకళ్యాణము, ఆ 2.

ధనప్రాముఖ్యము

క. ధనమూలము జగ మంతయు, ధనవంతుని కిష్టమగుప♦దార్థము లెల్లన్
దనచేతిలోనివగుటను, ధనమార్జింపంగ నెవ్వి♦ధంబున వలయున్.

క. శ్రీమంతుఁడె కులవంతుఁడు, శ్రీమంతుఁడె సుభగరూప♦జితకంతుఁడునున్
శ్రీమంతుఁడె గుణవంతుఁడు, శ్రీమంతుఁడె సిద్ధశేము♦షీమంతుండున్. 1251

సీ. సంరక్ష సేయని ♦ స్వర్ణమప్పుడె చెడు, వృద్ధిఁ బొందింపని ♦ విత్తమెడయు
ననుభవలేకురాని ♦ యర్థంబు గల్గియు, లేనిఫలమె గాని♦ లేదు సుఖము
తగనుపార్జించియు ♦ ధనము పాత్ర మెఱిఁగి, యొసఁగని సం♦రక్ష యదియు

నిండిన చెఱువున ♦ నేరయవాటముగాఁగ, నలువులు పెక్కిన ♦ యట్లకాన
గీ. ధనము లార్జించి సంరక్ష ♦ తగ నొనర్చి, వృద్ధిఁ బొందించి యనువుగా ♦ వెచ్చపఱిచి
నడవనేర్చినవానికి ♦ జన్మంబు సఫలమున్న వారలజీవన ♦ మొప్పు నేల. 1252
క. కలవాఁడె చెలులు చుట్టలు, కలవాఁడగు నతఁడు బుద్ధి ♦ గలవాఁడునగున్.
లలి నతఁడె లోకపూజ్యుఁడు, బలవంతుఁడు నతఁడె వంశ ♦ పావనుఁ డెందున్.
క. పరదేశమె నిజదేశము, పరులే బాంధవులు ద్రవ్య ♦ పరిపాలునకున్
ధరణి నసాధ్యం బెయ్యది, పరమార్థము ధనము నూపె ♦ ప్రజలకు నెల్లన్. 1254
సీ. ఒకవేళ దాత యా ♦ చకవృత్తి నొందుచు, యాచకుం డొకవేళ ♦ నగును దాత
యొకవేళ శాత్రవ ♦ నికరంబు భంజించు, నొకవేళ నిలువక ♦ యోడిపోవు
నొకవేళ సంపద ♦ నుప్పొంగుఁ బైపయి, నొకవేళఁ గడులేమి ♦ నొందియుండు
నొకవేళఁ బుత్త్రమి ♦ త్త్రకళత్రయుతుఁడగు, నొకవేళ నొక్కరుఁడు ♦ నొదిఁగియుండు
గీ. సౌఖ్యదుఃఖంబులు తఱుచుగా ♦ నెల్లయెడల, నెవ్వరికినైనఁ గలుగు నో ♦ నిర్విధమున
భాగ్యవంతుఁడు కొనసాగి ♦ బ్రతికియుండు, ధాత్రి యదిగాన భాగ్యప్ర ♦ ధానము జగము.

పంచతంత్రము, నారా. మిత్ర. ప 70. సుహృ. ప 104, 133.

క. అర్థమునఁ బండితుండగు, నర్థమునం బలసమగ్రుఁ ♦ డగు నర్థమునన్
బార్థివుఁ డగుఁ బుణ్యుండగు, నర్థమునను భువనపూజ్యుఁ ♦ డగు నరుఁ డెందున్.
ఆ. అర్థార్జనవృద్ధు ♦ లాచారవృద్ధులు, శౌర్యవృద్ధు లిద్ధ ♦ సత్యవృద్ధు
లాగమార్థవృద్ధు ♦ లఖిలార్థవృద్ధులు, కొలుతు రర్థవృద్ధుఁ ♦ గోరి వేఁడి.
చ. కనకముఁగూర్చి యెన్నఁబడుఁ ♦ గాదె సమస్తగుణంబు లర్థమె
వ్వనికి వసుంధరం గలదు ♦ వాఁడె కులీనుఁడు వాఁడె పండితుం
డనఘుఁడు వాఁడె వాఁడె సక ♦ లార్థవిధిజ్ఞుఁడు వాఁడె వక్త వాఁ
డె నయపరుండు వాఁడె ప్రక ♦ టప్రియభాషణుఁడుం బ్రసిద్ధిగన్. 1258
క. కలవారికిఁ జుట్టములుం, గలరు మిత్త్రులు గలరు హితులు ♦ గల రఖిలంబున్
గలదు మఱి లేనివానికిఁ, గలవానికి నీఁడుజోడు ♦ కలరా జగతిన్.

పంచతంత్రము, వేంక. ఆ 4.

శా. పోవున్ జాతి యధోగతంబయి కడున్ ♦ బోవున్ సదాచారస
ద్భావం బన్వయశుద్ధి నిష్ఫలమగున్ ♦ బాహాబలశ్రీ వృథా
భావం బొందు గుణానుభావము తృణ ♦ ప్రాయంబగున్ నిర్ధనుం
డౌ వాఁడెన్నిట ముఖ్యుఁడా సురభిసం ♦ ల్లా నీతివాచస్పతి.

మ. ఘని యెవ్వాఁడగువాఁడె సత్కులుఁడు పే♦ధాశాలి సర్వార్థవి
ద్వనుఁ డత్యుజ్జ్వలమూర్తి యుత్ప్రతిభవా♦గ్విజ్ఞుండు సర్వజ్ఞుఁడౌ
ననఁగా శోభిలు నెల్లసద్గుణము ల♦ర్థైకాశ్రయంబుల్ సుమీ
యనిశశ్రీజిత వాసవా సురభి మ♦ల్లా నీతివాచస్పతీ. 1261

భర్తృహరిసుభాషితము, ఎ. బా. ప 32, 33.

ఉ. జాతి వొలంగుఁ గాత గుణ♦శక్తి రసాతలసీమకుం జనుం
గాత కులంబు బూదియగుఁ ♦ గాత నగంబున నుండి శీలమున్
బాతముఁ జెందుఁగాత బహు♦ఖంగుల విశ్మె మూఁప మేలు వి
ఖ్యాతగుణంబు లెల్లఁ దృణ♦కల్పము లొక్క ధనంబు లేవడిన్.

క. ఏనరునకు విత్తముగల, దానరుఁడు కులీనుఁ డధికుఁ ♦ డార్యుఁ డతండే
ధీనిధి ధన్యుఁడు నేర్పరి, నానాగుణగణము కాంచ♦నంబున నిలుచున్.

భర్తృహరిసుభాషితము, ఏ. ల. నీతి. 32, 33.

చ. కులము రసాతలస్థలికి♦గూలిన పుంపితు.ఐం (నగా [illegible]
బొలసిన శీల ముగ్రిశిఖ♦భూమిని జాతి విదగ్ధమైన ద్వి
ట్కులహరశౌర్యమందు పిడు♦గుల్ పడినన్ గడి పోల్ ధనంబె కా
వలె నది లేనిచోఁ దృణల♦వంబులుగా గుణకోటు లెన్నియున్. 1264

ఉ. వాఁడె కులీనుఁ డుత్తముఁడు ♦ వాఁడె రసజ్ఞుఁడు వాఁడె యార్యుఁడున్
వాఁడె బహుశ్రుతుండు మఱి♦వాఁడె గుణాఢ్యుఁడు వాఁడె వక్తయున్
వాఁడె సురూపియంచు ధన♦వంతుని సందఱు నెంతు రెంతయున్
బోఁడిమిగాన సర్వగుణ♦ముల్ కనకాశ్రితభూతముల్గదా.

భర్తృహరిసుభాషితము, పుష్ప. తి. ప 31, 32

ధ న ని ర స న ము

సీ. జలములందు మత్స్యంబులు ♦ చపలఁ బక్షు, లామిషముఁ బెట్లు భక్షించు♦నట్లు దివిరి
యెల్లవారును జేరి య♦నేకవిధుల, ననుదినంబును భక్షించు♦నర్థవంతు.

క. అర్థ మనర్థమూలం, బర్థము మాయావిమోహ♦నావహము నసుం
డర్థార్జనదుఃఖమున నపార్థీకృతజన్ముఁ డగుచు ♦ పరమార్థ మిలన్. 1267

భారతము, ఆరణ్య. ఆ 1 పద్య 27, 28.

క. ధనము కలిమియు లేమియుఁ♦ గ్రాసునందు, నితిపి గమొత్తంగ ములు నూఱె♦నిర్ధనత్వ
మెక్కుడై దానిదిక్కున♦నెట్లు లక్ష. నిగను గుణదోషములు గాంచి♦విస్తరింతు.

క. ధనము గలవాఁడు మృత్యువ, దనమున నున్నట్లు భయము ♦ దనచిత్తమునం
దనుకఁగ నుల్లుల నుసుపను, విను శిఖిచోరాదిముఖ్య ♦ విషయాపదకున్.

క. కోపంబును లోభంబును, నేపారి మనంబు గలఁప ♦ నెప్పుడుఁ జింతా
తాపంబు నొందు సధనుం,డాపదగా కవ్విధము సు♦ఖావహ మగునే. 1270

క. ఎచ్చోటనైన నధనుఁడు, విచ్చలవిడి నుండు లేదు ♦ వెఱపించుకయుం
బొచ్చెపుఁ జందం బొల్లఁడు, మెచ్చరె సురలైనఁ బలుకు♦ మృదువై యుండున్.

క. లోకము చందము గనికొని, యీకానఁగ నగుధనాదు♦లెల్లను గాల
వ్యాకులతఁ బొందఁ గలయవి♦గా కుండమి యెఱిఁగి విడుపు♦గడుఁ జదు రెందున్.

క. ధనవత్త్వము దుఃఖకరం,బని కని తత్కాంక్ష విడుచు♦నతని కధనతా
జనితాత్మాధీనత్వం, బనుపమసౌఖ్యంబు సేయు♦నక్షీణముగన్.

భారతము, శాంతి. ఆ 4 పద్య 33-38.

సీ. కాలోచితాన్నపా♦నదోష్యస్పృతంబులు, మెసఁగ మేనునఁ గండ♦మెండు గలిగి
రక్త మాంస ప్రపూ♦ర్ణత నింద్రియంబులు, ప్రబల మోహంబు లో♦భంబు నిగుడ
దార సుతుల యందుఁ ♦ దనివి చాలక బహు,ద్రవ్యమందు నపేక్ష ♦ దారసిల్లు
మున్నె "యర్థాతురా♦ణాన్న గురుర్న బంధు" వనెడి వాక్యంబు♦తోడుఁ గాఁగ
గీ. పేదలకు బాంధవులకును ♦ బెట్టులుడిగి, పరమ నాస్తికులై జనుల్ ♦ బ్రదుకు నాస
పడి చెడుదు రంతమున జను♦వారిఁ బ్రేల్లి, జీవులకు దొడ్డ సంపదల్ ♦ చేటుగావె.

ఆ. ధనముఁ గూర్చె నరుఁడు♦తస్కరుల్ క్షత్రియు,లపహరింతు రొక్క♦యనిక్రుశించు
స్త్రీల నేలు వాంఛ్ర♦చిత్తంబు లేనివై, బాణునో యటంచుఁ ♦ బరితపించు.

ఆ. పేర్మి నడుచు గుండె ♦ పిక్క చెదరు లేక, యుండవచ్చుఁ బేద♦యులుకుఁ దక్క
రయుఁడ "గోచిపాఁత♦రాయఁడు దొంగల, మిండఁ" డనెడు మాట♦మేలు దెలిసి.

కుచేలోపాఖ్యానము, ఆ 3 పద్య 43, 44, 47.

ఉ. కన్నులఁ జూపు గల్గినను ♦ గాంచఁగ సీ దెదురైన వీనులన్
బన్నగ విన్కి గల్గిన ద♦వన్విన నీ దిఁక నోరు పల్కఁగా
నున్నను బల్క నీదు మఱి♦యున్నను జేతులు మ్రొక్క నీదు సం
పన్నని గర్వ మత్తెవులఁ ♦ బాపెడి లేవడి యేన్విరక్తుఁ డేన్. 1277

క. కలిమిని గలిగెడు గరువము, ఒలు దయ్యము దానిఁ దోఁ♦చఁతి విరాగుం
డలుక విడు శాప మవు మ్మను, చల గామెడలెడును మేల♦యవుఁ గాదె కనన్.

విశ్వేశ్వరీయము, ఓంబ. ఆ 3. పద్య 15, 16.

సీ. కామరోగాది దు♦ష్కర శత్రు వర్గ ప్రతాప ప్రధాన సా♦ధనము ధనము
జన్మ పరంపరా♦సంపాదితానేక, ఘన కర్మ జాల వ♦ర్ధనము ధనము
కైవల్య సంప్రాప్తి♦కారణ వైరాగ్య, ధర్మమార్గావరో♦ధనము ధనము
సకల లావ గుణ పుంజ♦సంశ్రయాశా రూప, గాయణ నిగళ బం♦ధనము ధనము
గీ. గలిగి గర్వంబు దొట్టి దుః♦ఖంబు మదికిఁ, బెనుచు నజ్ఞాన పావకేం♦ధనము ధనము
స్వప్న లబ్ధ పదార్థంబు ♦ చందమునను, దలఁచి చూడంగ వట్టి దం♦ధనము ధనము.
కవిరాజమనోరంజనము ఆ 1.

ఉ. లజ్జకుఁ బాపు శీలముఁ గు♦లంబు వడి న్విడిపించు సూనృతం
బుజ్జనసేయుఁ జేయు మొగ♦మోటమిఁ దూలుచుఁ బాతకంబులన్
మజ్జన మార్చునార్చు నభి♦మానము రోఁతల కియ్యకొల్పు నీ
ముజ్జగమైనఁ ద్రిప్పుఁ దుది♦ముట్టును దా ధనకాంక్ష యేరికిన్. 1279
కవికర్ణరసాయనము, ఆ 5 ప 121.

సీ. నెమ్మనితిమిరంబు ♦ నేత్రగోళంబుల, పర కర్ణపుటముల ♦ ప్రత్తి నోరి
వాకట్టుమందు గ♦ర్వలతాలవాలంబు, వినయకృత్యంబుల ♦ వేరువిత్తు
కరుణారసంబుతెం♦క్కలికాఁడు మదిచొక్కు, పాతకంబులపాలి♦పట్టుగొమ్మ
మొగమాటు కుడుగని♦పగ రాజసంబుల, యిక్కువ గురుసేవ♦కెదురుచుక్క
గీ. పరువవర్తన కునికి లో♦భంబు టెంకి, బాంధవస్నేహసిందూర♦పాలకంబు
కలశపాథోధిపుత్త్రికేఁ♦గంటిచూడ్కి, గాని రాజుల నేరమి♦ కాదు సువ్వె.
రాజశేఖరచరిత్రము, ఆ 2 ప 21.

క. ధనమున రిపుషడ్వర్గము, జనియించును గర్వ మెచ్చు ♦ సద్బుద్ధి చెడున్
ఘనరాజచోరభయములు, ననిశము ఘటియించుఁ బ్రాణ♦హానియుఁ గల్గున్.
కుబ్జాకృష్ణవిలాసము, ఆ 4 పే 95.

దారిద్ర్యము

క. కులసతి రోయును చుట్టంబులు వాయుదు రొరులు గష్ట♦పుంబలుకుల ని
మ్ముల నాడఁ దొడఁగుచుందురు, కలియుగమున ద్రవ్యహీనుఁ♦గలకాలంబున్.
క. మృతిజెందిన జనునైనను, హితులెల్లను డాయుదురు మ♦హీస్థలి లోనన్
మతిఁ దలఁపఁ బేదఁ జేరరు, బతిమాలిన నైన సఖులు ♦ బంధులు నెపుడున్. 1283
సీ. వఱలు దారిద్ర్యంబు♦వలన సిగ్గు జనించు, సిగ్గున సత్త్వంబు ♦ శిథిల మగును
సత్త్వహీనుఁడు తిర♦స్కారదూషితుఁ డగుఁ, బరిభవయుక్తి స♦న్నరుఁడు బెగడు

చెడిన వాఁడు నెవ్వ♦గలచే దుచటిల్లు, నధిక దుఃఖితు బుద్ధి♦యడఁగి పోవు
బుద్ధిహీనుండైనఁ♦ బోడవడంగును వేగ, పొడ వడంగినఁ గీర్తి♦యుడుఁగు ధాత్రి
గీ. నల్లు గావున నిర్ధనుఁ♦డైనవాఁడు, బహువిధంబుల నీచెప్పఁ♦బడినయట్టి
యాపదల కెల్ల మూలమై♦ యార్తిఁ బొందు, నెవ్విధంబుననతఁడెన్న♦నేఁడుగాఁడు.

పంచతంత్రము, పూ. నా. ఆ 2 పద్య 104, 116.

క. ధనహీనుఁ డధముఁ డల్పుఁడు, ధనహీనుఁడ మూఢుఁ డప్ర♦ధానుఁడు ధర న
ద్ధనహీనుఁడు తలపెట్టిన, పని గ్రీష్మసరిజ్జలంబు♦పగిది నడంగున్. 1285

పంచతంత్రము, వేంక. ఆ 3.

సీ. కులచుహీరుహమహా♦కూరిరకుతారంబు, కోపాగ్నివృద్ధికృ♦ద్ఘోరనాడి
సంసారసుఖశైల♦శతకోటిపతనంబు, దేహవ్యథాలతా♦దోహదంబు
శశిముఖీదృక్పాత♦సంగోధిజంబీర, ఫలరసం బతిధైర్య♦ధర్మకవచము
ప్రతిభాంబుహృద్గ్రీష్మ♦పవనంబు నిజవధూ,రచితనిందాపార♦నిచయభాజనము
గీ. సంతతాహారసంపాది♦సంభ్రమప్రయత్నవిఘ్నదమతను క్షుత్♦ధాత్రిదాయి
యమితఘుతాశ్రయస్థాన♦మై కడంగు, భూరిదారిద్ర్యదోషంబు♦పాపలేనపుడు'

హంసవింశతి, ఆ 2 ప 150.

సీ. రూపింపనిర్మల♦రూపంబు లెడలించు, రక్తమాంసములభా♦రము లడంచు
నుద్యోగములకునై♦యూహఁ జేరఁగనీదు, మగల కింతులకును♦ బగలు సేయు
బహుళంబులైన లో♦భంబు లుత్పాదించు, సూనృతవాక్యంబుఁ♦ జూఱవుచ్చుఁ
జాల దురాశావి♦చారంబుఁ గల్పించు, మానంబు చెడ బతి♦మాలిపించు
గీ. నసదృశానందవనమున♦కగ్నికీల, యతిశయాక్రాంతచింతావి♦హారణభూమి
భూరిదుఃఖములకు నెల్లఁ♦బుట్టినిల్లు, ప్రజలకును లేమికంటెఁ బా♦పంబు గలదె.

కుచేలోపాఖ్యానము, ఆ 1 పద్య 50.

లక్ష్మీకటాక్షస్థలు

సీ. నిత్యసత్యులు శౌచ♦నిరతులు గురుభక్తు, లప్రమత్తులు దక్షు♦లమలమతులు
సత్కర్మపరులు వి♦జ్ఞానముఁ దపము దా,నము బ్రహ్మచర్యంబు♦ శమముఁ గల్గు
వారలు ప్రీతినా♦వసియించునిక్కలు, క్రూరు, నాస్తికుఁ గృత♦ఘ్నునిఁ గుబుద్ధి
వర్జింతు నెంగిలి♦వర్జించి యలువడి, ఘుటశుద్ధి గలిగిన♦కాంతలందు
గీ. నిల్తు నల్లక ప్రతికూల♦ నిష్ఠురాత్మ, నన్యమందిరగామిని♦ నధికనిద్ర
లైనమానినిఁ బొడఁగను♦ నర్జినీత్ర, టాకతరుపండపుష్పనా♦టముల నిల్తును. 1288

సీ. ప్రసూనిపదములఁ బొంది యిందిర శుభ, మందిరస్థితి కటిఁ బొందెఁ బిదప
నుండి మాణిక్యవస్త్రాన్నతత్త్వము గుహ్యమునఁ జెంది భార్యాప్తి మోదలీల
క్రోడాంగమున నెలకొని సుతబహూత్పత్తి, హృదయంబునొంది యభీష్టసిద్ధి
గళమునవసియించి కంఠభూషణలబ్ధి, వదనాబ్జమున నిల్చి మృదుతరాన్న
గీ. మంజువాక్యకవిత్వసమగ్రకాంతి మహిమ గలుగంగఁ జేయుఁ దా మస్తకమున
కరిగనేని రయంబున నతని విడిచి, యతిముదంబున నన్యుని నాశ్రయించు.
మార్కండేయపురాణము, ఆ 2 ప 236, 238.

ఉ. తాలిమిఁ గల్గి తాఁ బరుల దైన్యము వాపుచు శాంతిఁ గల్గి సం
తోషితచిత్తుఁడయ్యుఁ దగ సాహసకార్యము సేయ మైకొనం
జాలి పరోపకారియయి సంపద కుబ్బనియాతఁ డెప్పుడున్ 1292
శ్రీలలనాకటాక్షసరసీరుహధాముఁడు మంత్రిశేఖరా.
చారుచర్య, ప 67.

సీ. కలిమి దాఁపక పైత్రికంబుఁ జేసినవాఁడు, పుణ్యతీర్థము లాడఁబోవువాఁడు
వితరణశీలుండు వినయంబు గలవాఁడు, పరకాంతలకు నాసపడనివాఁడు
శూరత మెఱసి ప్రస్తుతికి నోర్వనివాఁడు, సత్యశౌచంబులు సల్పువాఁడు
బాంధవపితృమాతృభక్తి జెందినవాఁడు, కిల్బిషంబులకు శంకించువాఁడు
గీ. సప్తసంతానవిఖ్యాతి జరగువాఁడు, నిఖిలభూతదయాసక్తి నెగడువాఁడు
మేలు మఱవనివాఁడు లక్ష్మికిఁ బ్రియుండు, వానియొద్దనె హరిణియును వదలకుండు
జైమినిభారతము, ఆ 3 పద్య 40.

లక్ష్మీకటాక్షానర్హులు

క. వ్యవసాయరహితు సాహస, వివర్జితుని నుచితయత్నవిముఖుని నలసున్
దివిరి సిరి గవయ నొల్లదు, యువతీరత్నంబు వృద్ధు నొల్లనిభంగిన్. చారుచర్య, ప65.
ఉ. జూదరి దుష్టు దుర్వ్యసనుఁ జోరుని సజ్జనదూషకున్ మృషా
వాదిఁ గృపావిహీను గృహవహ్నివిఘాతకు లోభి సంతత
స్వోదరపూరకున్ బిశును నుద్ధతునిం బెడఁబాయు లక్ష్మి వే
దాదిసమస్తవిద్యలు పరాన్నపరాయణుఁ బాయుకైవడిన్. 1294
క. వ్యతిపాతయోగమున వైధృతి సంక్రాంతులను బర్వదినములఁ దీర్థ
వ్రతచర్యలఁ బైతృకములు, సతివలఁ గామించువాఁడ నర్హుఁడు సిరికిన్. 1295
[illegible] 3 పద్య 40, 44.

సీ. కుటిలులు పిశునులు ♦ గురుభక్తిశూన్యులు, కరుణావిరహితులు ♦ పరధనపర
దారాభిలాషులు ♦ ధర్మహీనులు కృతఘ్నులు దరిద్రులు నిత్య♦కలుషమతులు
కలహప్రియులు హరి♦కథలనువిననట్టివారు నిజాన్వయ♦దూరులైన
ఖలులు కామాంధపం♦కులు బధిరులు నాత్మనుతి జేసుకొనువారు ♦ సతతముపగ
గీ. నిందఁ జేయుచు నున్నట్టి ♦ నీతిబాహ్యు, లాత్మజాయావిదూరు లా♦త్మఘ్నులు నసు
ఉపవిఘాతకులు లోభ♦పరులు నీదు, కంటఁబడనట్టివార లో ♦ కమలపాణి.
భార్గవపురాణము, ఆ 4.

ఆయుర్వృద్ధిక్షయకారణములు

సీ. దమయు సత్యంబుఁ గృపయు శౌచమును గురుల, వలన భక్తియు నాయువు పొలుపునిచ్చు
నలుక బొంకు క్రూరత శుచి♦తాపగమము, గురువిరోధమా యువుఁ గడుఁ♦ గుందఁ జేయు.
గీ. తపమునను బ్రహ్మచర్యవ్ర♦తమున హితమి, తాశనమున రసాయనా♦భ్యాసమునను
బెరుఁగు నాయువు క్రియల పైనరుఁడు ప్రీతి, గలుగుటయుఁ బూర్వభవకృత కర్మఫలము.
క. లావున కధికము యిన్నుపనిసేయుటయుక్తమును న♦పథ్యమునగు భో
జనములు హరించు నాయువు, వనిత యవియుఁ బూర్వకర్మ♦వశతన కలుగుసీ.
ఆ. సుకృతు లమరలోక♦సుచిరవాసులు నిట్టిదిగి చిరాయువులును ♦ నగుదు రితరు
లతి...ముగ నరక♦గతు లయి తుది నాయు, వల్ప మగుమనుష్యు♦లగుట గలుగు.
భారతము, అను. ఆ 5 పద్య 130, 34.
ఆ. ఆవులింత నోర♦నాఁచి ముక్కునఁ బుచ్చి, వెలయఁ దుమ్ము నట్లు ♦ వీడుకొలిపి
చరమధాతురక్ష ♦ సమ్మతి నొనరించు, సజ్జనుండు వర్ష♦శతము బ్రదుకు. 1301
చారుచర్య, ప 63.

అనావృష్టి

సీ. ఏకొండ చూచిన ♦ నెరగలిపడిఁ జర్విపాగలేనియనలంబు ♦ లెగయుచుండ
నేచెట్టు చూచిన ♦ నెలమిఁ బచ్చనియాకు, వెదక మందునకైనఁ ♦ జిదుమలేక
యేనది చూచిన ♦ నెల్లెడ జలమింక, విసరెడిగాలిలో ♦ నిసుము చల్ల
నేదిక్కు చూచిన ♦ నెండమావుల పజ్జ మృగములుఁ జలమంచుఁ♦ దగిలి పఱవ
గీ. జలచరంబులు వనరుహా♦సనుఁడు మాన్పఁ, బోలునో కాక యింతలోఁ♦ బాడువడఁగ
గలదె సకలజంతుభయావ♦హంబుగాఁగ, దూషితముగ ననావృష్టి♦దోష మయ్యె.
పంచతంత్రము, నారా. సంధి. ప 78.

సీ. ఒండొంటితోఁ గాలి♦నొరసి రాజిక మండి, భూతిగా సులకీతిఁ ♦ బొల్చె వనము
లిట్టింపు లింకి బా♦వు లెండచిన్నవౌటికల్, గాతంబులై తటా♦కములు బలసె
తాళప్రమాణభే♦దము లైన, జొడిజొడి, యిసుకదిక్కుల నదు♦లెల్ల నింకె
కాఁగినయట్టి మం♦గళము లైవడి, సహ్య, విరహితధరణిగా ♦ విరులు గప్పె
గీ. విత్తన మొదలుకూరూరు ♦ వెదకనేని, కుడ్యములు కాని మనుజసం♦కులముమాని
దోషమున రాజనావృష్టి♦దోషమేమి, సేయ నేరదు తాఁ బ్రవే♦శించెనేని.
శ్రీరంగమాహాత్మ్యము, క. వ. ఆ 4.

క్షామము

క. రోషముతో నిజమహిమో, న్మేషము చూపంగ వలసి ♦ మీనంబునకున్
బూషాత్మజుండు వచ్చిన, దోషంబునఁ జేసి కఱవు♦తోడఁ దెరాగన్. 1304
లయవిభాతి. విసరెఁ బెనుగాడుపులు ♦ మసలె జలదాగమము
పసిమి చెడె సస్యములు ♦ కసవుఁ దిన లేమిం
బసరములు వ్రస్సె నదు♦ లిసుకలునుఁ జిప్పలును
మిసమిసమసన్ విగత♦రసగరిమ నింకెన్
వసుమతి పడన్ దిబిరెఁ ♦ గుసుమఫలపత్రముల
పస దఱిగ భూరుహము ♦ లుసురుడిగెఁ బ్రాంతి
ప్రిసరములు నొండొకటి ♦ మెసఁగఁదొడఁగెన్ గఱవు
గసిమసఁగ విశ్వమున ♦ వెస లయవిభాతిన్. 1305
సీ. మిగులభీకరవృత్తి ♦ మిన్నుముట్టి ధూమ, కేతువె బిరుదుటె♦క్కెంబు గాఁగ
నోరంత ప్రొద్దును ♦ హోరని విసరుచుఁ, గరలుకరువలి న♦కీబు గాఁగ
చెట్టుచేమలు గారు ♦ చిమ్ముచుఁ గమరిన, మన్ని గిరులె యే♦నుఁగులు గాఁగ
నిప్పులు గ్రిక్కుచు ♦ నెప్పుడుఁ గాయుని,బ్బరపుటెండలె ప్రతా♦పంబు గాఁగ
గీ. అనశనప్రాప్తి మృతమను♦ష్యప్రతాన, మాంసభక్షణదృప్తగో♦మాయుకాక
ఘూకబహుజంతువులు బంట్లు♦గుంపు గాఁగ, రాజసంబున దుర్భిక్ష♦రాజు వెలసె
వరాహపురాణము, సం. ను. ఆ 10 ప 27-80.
సీ. వనుదెంచె శని మీన♦మునకుఁ దూర్పున, ధూమ, కేతువు తోఁచె ల♦యూతదండం
రం జేసె సుభ్యది♦నంబుల రేపాడి, చినికెఁ దుషారంబు ♦ దినదినంబు
రాత్రుల మిన్ను ని♦ర్మలభావమును బొందె, వెలియెండఁ గాసె గ♦ర్వతి దారుణ
వర్షగర్భము నడ♦నక పోయె విడియలఁ, గుముదాప్తధారణ♦కొమ్ము దఱిగె
గీ. కన్య భిన్నంగ దయ్యె హ♦స్తాప్రివేశ, కాలమున నమాదయ్యె న♦ఖండగర్జ

లెచ్చఁగ జముదెసఁ దోలకరి♦ నేమి సెప్ప, నెల్లజనముల మనములు ♦ దల్లడిల్ల.

గీ. కుసుప లూడగ్ల బరపటల్ ♦ గోళ్ల గుంపు, లల్లిబియ్యంబు వెదురుబి♦య్యంబు గొల్లె
చెట్లు నింజెట్లు తుంగ ము♦ స్తెయుల నీత, గుంజు మొదలుగఁ దినదొర♦కొనియె జనము.

ఉ. తోలును నెమ్ములు న్మిగిలి ♦ ద్రోసినఁ దొంబది పోట్లఁ గూలువా
రాలిని బిడ్డల న్విడిచి ♦ యాఁకటిచిచ్చున వెచ్చ పోవువా
రేలికబంటు నాసియొక ♦ యించుక లేకఁ గృశించువారు నై
తూలె జనంబు మానశశి♦ దోషము దాఁకి నికృష్టసస్యమై. 1309

క. సమయము నుండియు కొక్కొ్కక, దివసంబున నశన మబ్బఁ దినిదగమి కులన్
భువి నొరగి లేవ నోపక, శివశివజనకోటి విడుచు ♦ జీవానిలముల్.

క. కటు వంతుతను నొత్తఁగఁ, గరవెసకతినంగనోపఁ ♦ గలుగక మనుజుల్
సురసుర స్రుక్కిరి కొందఱు, పరదేశంబులకుఁ జనిరి ♦ బ్రతుకుకులకొఱకున్. 1311

కాళహస్తిమాహాత్మ్యము, ఆ 3 పద్య 149, 151, 153, 154, 155.

శుభశకునములు

తే. సీతకప్పుడు మంగళ♦ చిహ్నలొదవె, నెడమదెసఁ జన్నఁగన్ను ను♦ బొడము భుజము
మొగినదరఁ జొచ్చెరాహువి♦ ముక్తుఁడైన, చందురుగతి వెల్గు నాననమును♦ దంద్రుఁడొప్పె.

రామాయణము, సుంద. ప 261.

సీ. గంధవాహుండు మంద♦ గతి ననుకూలుఁడై, వీచె నల్దిక్కులు ♦ విశద మయ్యె
నఖిలలోకంబులు ♦ నానందమును బొందెఁ, దుముల మై దేవదుం♦దుభులు మ్రోసెఁ
గర మొప్పు జలధులు ♦ కలఁక లడంగెను, మించిన గతిఁ బ్రవ♦హించె నదులు
గంధర్వకిన్నర♦ గానముల్ వీతెంచె, నప్సరోజనములా♦స్యములు సెలఁగె

గీ. సురలు గురియించి రందంద ♦ విరులవాన, మునిజనంబులు సంతోష♦ మునఁ జెలంగి
వినుతు లొనరించి రవ్వేళ♦ విశ్వ మెల్లఁ, బరమమంగళ మై యొప్పె♦ భవ్యచరిత.

భాగవతము, స్కం. 4 పద్య 29.

సీ. నానుకళ్లను నెపొ♦ మునిమానసము పీర్చెఁ, దలి దక్షిణమున ♦ గాలి పనికెఁ
బూర్ణకుంభియుఁ గుంభ ♦ పాడంబై ముందటు, సద్దులు బ్రాహ్మణు ♦ లెదిరి రంటు
సకిలించె నుత్తమా♦శ్వము సమీపంబున, వైనతేయుఁడు కేక♦ వైచి యాడెఁ
గుడినుండి యలపాల♦ యొడపుపఁ జనుదెంచె, వలపెక్కఁ జూపుము♦ మెలఁగెఁ జపుడు

గీ. ప్రజ్వరిల్లెను గనుపట్టెఁ ♦ బావకుండు, దధి ఫలంబులు సుమములు ♦ దారసిల్లె
ముదమున చుచు వెచు వెంట♦ నధిపుననుసు, హితవు మొఱంగ నిజరాజపురో♦హితుఁడుదెలిపె.

పద్మపురాణము, ఆ 6 పద్య 83.

సీ. వేదనాదముతోడ ♦ విప్రయుగ్మము నిల్చె, నుతినిల్చెఁ బూర్ణకుం ♦ భద్వయంబు
పాలకుండలును ద♦ర్పణమును గనుపించెఁ, గన్యక యాభిము♦ఖ్యముగ నిల్చెఁ
బువ్వదండలు ఫల♦ములు నెదుటఁ జెలంగె, శంఖభేరీసున♦స్వనము మ్రోసె
వృషభఘోటకమద♦ద్విరదరావము మించె, దీప్యమానాగ్ని ప♦ర్విల్లె శిఖల
గీ. దివ్యధవళాతపత్రముల్ ♦ దీప్తిఁ దోఁచెఁ, జేరువను దీర్చెఁ బాలతో♦ క్షేమకారి
యిట్టికళ్యాణశకునంబు♦లెన్నియేని, సుకరముగ నయ్యె శోభన♦సూచకములు. 1315

నాగరఖండము, ఆ 5 పద్య 97 సంపుటు 2.

గీ. కాకి కట్టెసెఁ దోఁచనె ♦ గౌళి పలికెఁ, బొలిచె నట్టింటఁ గుమ్మరి♦పురువు మెలఁగి
యున్నియును గల్లగాకుండ♦ నేఁగుదెంచె, హృదయనాయకుఁడో మన్న♦యుదియె చాటు.

శుకసప్తతి, ఆ 2.

ఆ. ధూసురద్వయంబు ♦ పుష్పముల్ ఫలములు, మాంసఖండమును♦ మధుఘటంబు
నెదుటఁ జేర్చె వాజి♦హేషారవంబులు, దగతిఁ దనర్చెఁ బక్షి♦గతులు దీర్చె.

నృసింహవిలాసము, అ 3.

సీ. మును క్షేమకారి యా♦డినపాలకుడినుండి, యెడపకే తెంచినఁ ♦ గుడిభుజ మద
రిన వాయసంబు ద♦ర్చిన పైఁడికంటె వేకలయఁ బలికెనుబం♦గారుకలశ
మెదురైనఁ గుడిపల్కె ♦ వెనసిన గాడిద, లెలుఁగిడ వేశ్యల ♦ నెలమిఁ గన్న
కలకలదక్షిణ ♦ గౌళి పల్కిన మేఁకఁ, జల్లని గాడ్పువి♦సరినఁ గవగ
గీ. బ్రాహ్మణు లెదిర్చినను ఘంట♦రవళి వినిన, నైదువలు పాటఁ బాడిన ♦ నశ్వహేష
వినఁబడినఁ బండ్లుగానవ♦చ్చినవి మొదలు, మేలుశకునంబు లెఱిఁగి య♦వ్వేళలందు.

ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము, పద్య 761.

సీ. హర్మ్యంబు వెడల వా♦యసము చేరువఁ దీర్చె, వృషభం బెదుగ అంకె♦వేసి నిలిచె
వాడలో శునకంబు♦ వచ్చెను దక్షిణాంబుద పూర్ణకుంభంబు ♦ లెదురుపడియె
గవని వెల్పటు బెరి♦కయుఁ బోతు నలగొనె, వల వెక్కసాపెఁ జే♦పలతిఁ జెమరు
పసువు సెలనువచ్చెఁ ♦ బాలపయ్యెదవంక, కుడినుండి రొదమరు ♦ గుడిచె నక్క
గీ. నీవు వేఁటకు విచ్చేయు♦నెడ నృపాల, పంచి పెండ్లికి నగుశకు♦నంబు లయ్యె
నేఁడు గొల్లలమాట మ♦న్నించి నిలిచి, స్వామి కరుగుట మిక్కిలి♦ మేలు జెప్పు.

శకుంతలాపరిణయము, ఆ 1.

గీ. పురుషులకుఁ గుడిపార్శ్వంబు పొలఁతులకును, వామపార్శ్వంబు నదరిన ♦ వాంఛ కొలఁది
శుభము చేకూరుననిబు♦ధోక్తి తెలిమిఁ, గలవు గావున శుభముగాఁ♦ గలదు నీకు.

కుబ్జాకృష్ణవిలాసము, అ 3.

తాపము జగడముకలిగెన, శ్రీపతి సైనంబు దగదు ♦ శిఖినరసింహా.

క. తలపట్టుబెట్టుతలయును, దలనూనెయు నెత్తుజడల ♦ తల విరిపలయున్
నిలగని పసుసముబోయినఁ, జెలువము నెడబాసిచనును ♦ శిఖిన సింహా. 136

శిఖినరసింహాశతకము, ప 8 11.

మహోత్పాతములు

మ. కులశైలంబులు గ్రక్కదంగదలె ది ♦ క్కుల్ ప్రయ్యలయ్యెన్ మహీ
వలయం బంతయు జిల్లునం దిరిగె దే ♦ వవ్రాతముల్ సాధ్వసా
కులతం బొందెఁ బయోధు లన్నియును సం ♦ క్షోభించె సప్తాశ్వస
త్తులు ఓట్టులిగ్ర రథంబు నల్ దెసలకుం ♦ బో వీడ్చె నుద్భ్రాంతిమైన్.

భారతము, అర. ఆ 5 పద్య 208.

క. ఉర్వీవలయము వడఁకెను, బర్వము గాకయును రాహు ♦ భానునిఁ బట్టెం
బర్వతము లురలె వఱళులు, సర్వదిశల నఱచె నభము ♦ శర్కర గురిసెన్.

భారతము, శల్య. ఆ 2 ప 240.

సీ. చిలుకలు గూబల ♦ యెలుఁగులచందంబు, దోఁపంగ నఱచు రా ♦ త్రులను దివసు
లందును నక్కల ♦ యట్లు మేఁకలు గూయు, మొదవుపిండునకు గా ♦ డిదలు వుట్టు
ముంగుల కుదయించు ♦ మూషికంబులు గుక్క, లెల్లను బిల్లుల ♦ నీను బలుఁదు
హరియును దక్కఁగ ♦ యాదవనివహంబు, బ్రాహ్మణప్రతతికి ♦ బాధ సేయు
గీ. గురుల కవమాన మొనరించుఁ ♦ దిరుగు లజ్జ, విడిచియఖిలామముల వెంట ♦ విభులపంపు
సేయ కున్మార్గములఁ బవ ♦ చిత్తములకు, వచ్చినట్లు వర్తింతురు ♦ వనిత లధిప.
క. అనలములు హోమకాలంబున నానాభూతవర్ణ ♦ ములతోడ శిఖల్
మనుజేశ్వర వామావర్తన మొందఁగ నుగ్రగంధ ♦ రౌద్రంబు లగున్.
క. విను కూడగూర పాకము, గనుఁగొని ప్రాయి వాపి డింపఁ ♦ గానప్పుడ సం
జనితము లై ప్రువ్వులు గల, గొవ మిలమిల మెదలు నందుఁ ♦ గురుకులముఖ్యా.

భారతము, మౌస. ఆ 1 పద్య 18—21.

సీ. జంతువు లొండొండు ♦ జాతుల నీనుట, పెల్లునర్జిల్లుచుఁ ♦ బెను మెయిళ్లు
నెత్తురుగురియుట ♦ నిష్ఠురంబుగ శారి, కలుఱొద సేయుట ♦ గములుగట్టి
నక్కలు సెలవుల ♦ నగరవీథులఁ బట్ట్రపగలు వాపోవుట ♦ బలులు గాకు
లంటుకుండుట గూబ ♦ లంతఃపురంబులు, సొచ్చుట సేనలు ♦ సొంపు వదలుట 134
గీ. గతిగినయున్నది పతిముసు ♦ గ్మైలి యొకర్తు, ఘాతకక్షరిణి గన్నకే ♦ శసమూహ ...

జేహాముల నట్టహాసప్ర♦దీప్తముఖుఁడగుచు లంకలోఁ దిరిగెను♦దుర్గ్రహుండు.

భాస్కరరామాయణము, యుద్ధ. పద్య 423.

మ. వసుధామండలి సంచలించెఁ గలయ♦న్వారాశి ఘూర్ణిల్లె నా
కస మెల్లం బొరిఁ గప్పెఁ జీకటులు ది♦క్చక్రంబు గంపించె న
శ్వసమూహంబులు క్రుంగె మత్తకరటి♦వ్రాతంబు దూలెన్ రథా
త్తసమస్తాంగము భగ్నమై పడియె ను♦త్పాతప్రవేశంబునన్. 1344

మ. కురిసెన్ నెత్తురువాన మేఘగణముల్ ♦ క్రూరాశనిస్తోమముల్
దొరఁగె న్నిర్నిక జంబుకవ్రజములుం ♦ దోడ్తోన వాపోయె ని
ష్ఠురభంగిం బడియెన్మహోల్కలుపరి♦క్షోభంబుగా గాలియుం
బరుషప్రక్రియ వీచె శర్కరిలమై ♦ ప్రత్యంతదేశంబునన్.

భాస్కరరామాయణము, యుద్ధ ప 1484, 1485.

క. మార్జాలంబులు చెలఁగుచు, గర్జించెను గొబలనుండి♦ కంపించె బహు
స్ఫూర్జితనినదముతో ధర, నిర్జితపర్వుఁడయి రాహు ♦ వడిఁ బట్టె రవిన్

గీ. విడువకెప్పుడు పెనుగాలి ♦ వీవఁదొడఁగెఁ, దోఁచె దక్షిణదిక్కున ♦ ధూమకేతు
వసురకన్యలు పూజింప ♦ నరుఁగుతోడ, నున్నతంబైన రచ్చమా♦నొలిగికడసె

గీ. కృత్తికలయందు వక్రించి♦కీడుసూపె, మంగళుండు దివాకర♦మండలంబు
క్రచ్చికొనెఁ జుక్క వడి యెల్ల♦వారిఁ గలఁచెఁ, గ్రూరగనిర్ఘాతపాతంబు♦గుండెదిగులు

గీ. రచ్చమాకులనెల్లను ♦ రక్తధారలుద్భవించెఁ బ్రభాకరుం♦డుక్కుమడుపఁ
గడఁగి భానునిజన్మన♦క్షత్రమైన, భరణి వీక్షించె నది దన♦పక్షమైన.

గీ. తెలుపుఁగెంపునుపక్కల♦ వెలయనలుపు, మెడబెడంగుగఁ గొత్తంపు♦ మెఱుఁగువోలె
మూఁడువన్నెలతోనొక♦ మొండెమెగసి, సాంధ్యసమయంబునందు భా♦స్కరునిఁ గప్పె.

ఉత్తరహరివంశము, ఆ 5 ప 35-40.

సీ. ఓడకనాముంద♦లోకసారమేయంబు, మొఱుఁగుచున్నది ♦ మోర యెత్తి
యాదిత్యుఁ డుదయింప ♦ నభిముఖం బై నక్క,వాపోవు మంటలు ♦ వాతఁ గలుగ
మిక్కిలి చున్నవి ♦ మెఱసి గృధ్రాదులు, గర్దభాదులు దీర్చి ♦ క్రిందుకొనియె
నుత్తమాశ్వంబుల♦కుదయించెఁ గన్నీరు, మత్తగజంబుల ♦ మదము లుడిగెఁ

ఆ. గాలుమాతభంగిఁ ♦ గదిసెఁ గపోతము, మండ దగ్ని హోమ♦మందిరములఁ
జుట్టుఁబొగలు దిశల♦ నాక్రమించె, నాచ్ఛాదించెఁ, దరణి మాసెఁ జూడు♦ ధరణిగదలె.

క. వాతములు విసరి రేణు, వ్రాతము లాకసముఁ గప్పె♦ వడి సుడిగొని ని
ర్ఘాతములు వడియె ఘనసంఘాతంబులు రక్తవర్ష♦ కలితములయ్యెన్. 185

క. గ్రహములు పోరాడెడి నా, గ్రహముల వినఁబడియె భూత కలకలములం దు
స్సహము లగుచు శిఖికీలా, వహముల గ్రీడాఁ దోఁచె గగన వసుధాంతరగములన్.

క. మూఁడలు గుడువవు చన్నులు, దూడలకున్ గోవు లీవు దుగ్ధము లాహా పలం
జీఁపలు మాఁనవు పశువులఁ, గూడవు వృషభములు దఱిపి కుత్తుల నెక్కన్.

క. కదలెడు వేల్పులరూపులు, వదలెడుఁ గన్నీరు వాని వలనం జెమటల్
పొదలెడిఁ బ్రతిమలు వెలిఁ జని, మెదలెడి నొక్కొక్కగుడిని మేదినిపముకున్.

క. కాకంబులు వాపోయెడి, ఘూకంబులు నగరఁ బగలు గూండ్రుచు గోలిసెను
లోకంబులు విభ్రష్ట, శ్రీకంబులగతి నశించి శిథిలము లయ్యెన్. 1866

భాగవతము, స్కం 1 పద్య 337-342.

సీ. కాకఘూకంబులు కనకసౌధములలోఁ, బగలు వాపోయెడి బహువిధములు
నశ్వవాటములందు ననల ముద్భవ మయ్యె, నన్నంబు మొలిచె మహాద్భుతముగ
శుకశారికలు రాత్రి సొగసె విస్వనముల, జంతువు వే ఱొక్క జంతువునుఁ గని
నోగెఁ జౌరగృహముల మత్స్యల ఉదయించెఁ బెరసెఁగావిరి రవిబింబ మనుష్యము

గీ. నాక నుత్పాతములు చాలఁ గానఁ బడియె, నరయ నిందుండ వలవదు మనము నింక
తడయ కిపుడ ప్రభాసతీర్థమునకు నరుగుఁ, డనుచు శ్రీకృష్ణుఁ డెంతయు నానతిచ్చె

భాగవతము, స్కం. 11 పద్య 86.

ద్విపద. పన్నగేంద్రుని శేయు పడగలు గుంగ్రె, మిన్ను బిట్టదరె నిమ్ముగాని గలగ
లఱపులు గలఁగె నక్షత్రముల్ రాలెఁ, గులగిరు లగలె దిక్కులు ప్రక్కలయ్యె
నెల్లనాఁ గావిరి నెరసి యద్దంపు, బిళ్లపోలికి రవిబింబంబు దోఁచె
గంఁడె జల్లనఁ జేతికులిశంబు వైచి, పండెఁ బొమ్మని దేవపతి కొల్వు విచ్చె.

హరిశ్చంద్రోపాఖ్యానము, గౌరన. ఆ 1.

క. సుడిగాలి యెదురువీఁచెను, వఱ డొక్కటుఁ గూఁక వెట్టె వసుమతి వణఁకెన్
ఉరగంబులు పొడచూపెను, హరిణసమూహంబు త్రోవ కడ్డము దాఁటెన్.

గీ. ఎడమమండిపాల కుడికి నేతెంచెను, బసిఁడికంటివీఁచె బయలు రోయ్యె
విటీగిపడిమోఁ దనువు దొరలుచు ధరమీఁద, గుండెలవియమింటఁ గొండముదోఁచె

మైరావణచరిత్రము, ఆ 2 పద్య 3-4.

ద్విపద. నేల గాలంగఁ జొచ్చె వాగివడ్డట్లు, చాలిమేఘంబు లాసన్నమై బర్వ
పవలు మక్కలుగానఁబడియె ధూమ్రంబు, గవిసె నెల్లెడవంటకంబులు పుచ్చె
ధూపంపరాక మఱ్ఱుతమయ్యె రాత్రి, కాకకౌశికజంబుకములార్వఁ దొడఁగ
గాఢహారీయుఁ బర్వఁ గడు మోర లెత్తి, తూలుచుఁ బశువులు నోగలంగఁ జొచ్చె

నింద్రచాపములు ఖం♦డేందుచాపములు, చంద్రార్క-పరివేష♦జాలము ల్వొడిచె.
పండితారాధ్యచరిత్ర, మహి. ప్రక.

సీ. ఆవేళఁ గంకగృ♦ధ్రావళి పురివిచ్చి, యూడఁగాఁ దొడఁగె శ♦తాస్యుమీఁదఁ
గరము నెత్తురువాన♦గురిసె సేనలమీఁదఁ, బిడుగులు వడఁజొచ్చెఁ♦బుడమి పణఁకె
పటిడు లంతంతకు ♦ వాపోయెఁ దలలెత్తి, వెసఁ గొన్ని గొడుగులు ♦ విఱిగిపడియె
నెదురుగా నేతెంచె♦ నేపుమైఁ బెనుగాలి, మెఱుఁగేది తురగముల్ ♦ మేఁతలుడిగెఁ
గీ. గడు విలాపించి యొఱలె నా♦కాశవాణి, చెలఁగి యుద్ధంబుగా వచ్చెఁ♦ జెవులపోతు
మఱియు ముందట నొక మహా♦మలినమైన, విధవరాలేఁడ్చెఁ బోయిన♦విభునిఁ దలఁచి.
సీతావిజయము, ఆ 3 పద్య 124.

దంతధావనపద్ధతి

క. రేపకడ మేలుకొని యా, సాపకమతి దంతధావ♦నమ్ము విధిజ్ఞుం
డై పుణ్యకాష్ఠమున నా,నోపేతుం డగుచు వలయు ♦ నాచరింపంగన్. 1363
ఆ. ఖదిరమును వటమును ♦ గానుగు జిల్లేడు, వేము మద్ది జువ్వి ♦ వీనియందు
నొగరు చేదు కార ♦ మొనరిన చెక్కలం, దడిపి తోమ వలయు ♦ దంతములను.

సీ. ఆయురారోగ్యంబు♦లగు మద్దిమామిడి, కణమున శ్రీలక్ష్మి ♦ గలుగు మిగులఁ
బీడ తెల్లను బాయు ♦ బీజపూరంబున, రణజయం బొదవుఁ గ♦రంజకమున
విత్తలాభము సంభ♦వించు మారేడున, నొదవు ఘనప్రజ ♦ యుత్తరేన
నరుచిహరము జాడ్య♦హరము నగును జండ్రి, సిద్ధించు కతులవా♦క్సిద్ధి జువ్వి
గీ. జాజి దాడింబమున దరి♦శమున గొడిసె, మొదల నంకోలమునఁ గల్గు ♦ మోక్షలక్ష్మి
సిందువారంబునను రావు ♦ చెడ్డ కలలు, దంతధావన కష్ఠంబు ♦ లింతవట్టు.
క. ప్రియరుచ్యము కఫపైత్య, క్షయకారి మనఃప్రసాద♦కారణము శ్రుతి
ద్వయనాడీశుద్ధికరము, నయసహితము దంతధావ♦నము మనుజులకున్.
చారుచర్య, ప 4-7.

క. పాలొండె ముండు లొండెన్, జాలఁ గలిగి తొలుకలుగు ♦ సరసపుఁ బుడకన్
శీలోత్కృష్టుఁడు ప్రాతః, కాలమునన్ వలయు దండ♦కాష్ఠము చేయన్.
గీ. పంచపర్వంబులందును ♦ బాడ్యములను, జన్మదినములన్వ్యతీపాత ♦ షష్ఠినవమి
శ్రాద్ధకాలంబులను వ్రతా♦చర్యలందు, దంతకాష్ఠంబు గొఱుకుట ♦ తగవుగాదు.
విజ్ఞానేశ్వరము, ఆచా. వ 44, 46.

భూషణధారణపద్ధతి

చ. కెంపులు సెంప కోడునఘి • దేవత లిత్తురు మెచ్చి సంతతో
న్నరములు కన్నె భూషణాళి • తానముఁ దాల్చఁగ నట్లు లేనినాఁ
డనఘుఁడకు ద్రై హేమరుచి • నాభరణంబులు దాల్పఁగాఁ దగున్
దినము పొందె లక్కయును • రాగియు నిడ్డవి గావు దాల్పఁగన్. 1368

చారుచర్య ప 29.

వస్త్రధారణపద్ధతి

శా. శీతం గంమువఁబట్టుచీరలును చూం • జీర్ణంబులున్ దోఁపులున్
నాతిశ్లేష్మనివృత్తిహేతువులు దు • ర్వ్యాగోష్ణకాలంబునన్
జేతఃప్రీతియుఁ జైత్యహానియుఁ గడుం • జేకూరుఁ జెంగావులన్
శ్వేతచ్ఛాయపటంబు లభ్రపటలీ • వేళన్ త్రిదోషఘ్నముల్.

ఆ. నలిన మైన యదియు • మగువ గట్టినయది, యితరజనులు గూడియును • నెలుకకొట్టి
బంచ మైనయదియుఁ • గాలినయదియు వర్జింప వలయుఁ జూచ్చు • టగలందు.

ఉ. మాసిన దానఁ దీటయు న • మంగళభావము నొందు నంగనా
నాసముఁ గట్టి భాగ్యము న • వారితశౌర్యముఁ దప్పుఁ బుణ్యముల్
చేసినఁ గోలుపోవు నారు • చీర ధరించిన నెల్లపోటు సం
త్రాసముఁ జేయు ఖండపరి • ధానము జ్యేష్ఠకుఁ బట్టు మేదినిన్.

క. నాలిఁ చీర ధరించిన, మేలు దొలంగుటయె కాదు • మిక్కిలి కీడై
కాలని వశపడుఁ గావున, వాలాయము దానిఁ బాఱ • వైవఁగ వలయున్. 1373

చారుచర్య, ప 25—28.

పుష్పధారణపద్ధతి

క. పరిమళము గలుగు పువ్వులు, ధరియింపఁగ దానఁ జెందు • తలఁబట్టను చె
చ్చెరఁ జెమటుకంపు దొలఁగును, నరులకు రతిదెలియుననువు • నయనముల కగున్.

ఉ. గేదఁగిపువ్వుఁ దాలిచి సు • ఖించును మేలు జవాది పూని హృ
న్మోదముగాఁగఁ గన్నెరలు • మొల్లలతో వకుళప్రసూనముల్
గాదిలి పాటలంబులును • సంపెఁగలున్ శతపత్రకంబులున్
శ్రీదవరాను ధారుణిఁ ధ • రించుచు నిస్తురెఁ గూర్చి వేడుకన్.

క. గోరంటపువ్వు మరువముఁ, జేరిచి విరజాజివిరులు ♦ చెంగలువలుఁ గ
ర్పూరమునఁ గూర్చి ముడుతురు, నారీజనపంచబాణ♦ నాగసమాహ్వా.
ఉ. మొల్లలు జాజి క్రొవ్విరులు♦ మొత్తములుం గరవీరరాజియున్
వెల్లి గొలంకుపువ్వు కుసు♦మేరు త్రిదోషహరంబు లానయన్
చల్లఁదనంబు వీని సహ♦జంబగు గొజ్జఁగినీరు గొంత పైఁ
జల్లి ధరింతు రవ్వి మెయి♦జాణలు వేసవిరాత్రు లెప్పుడున్.
క. గురువిందలు గన్నేరులు, పరుపప్రసవమాలికలును ♦ బాటలములు వి
స్ఫురశీతోష్ణంబులుగా, వరయఁగ నవి మేలు ముడువ♦నంబుదవేళన్. 1378
క. పొన్నలు చేమంతులు సుర,పొన్నలు సంపెఁగలు మొగలి♦పువ్వులు పాండల్
పన్నుగ హిమమున ముడుతుర, యిన్నియు నుష్ణంబు లగుట ♦ నెఱిఁగినభోగుల్
సీ. ఘటికాద్వయము దాఁకఁ ♦ గంపు జాజులనుండు, విరజాజిమొల్లల ♦ వీనిరెట్టి
పొన్నలయందుండుఁ ♦ బొలుపార నొకజాము, మల్లెలనా యను♦మాలు దడవు
కరవీరములయందు ♦ గురువిందపువ్వుల, బొండల నంతియు ♦ ప్రొద్దు నిలుచు
నొకపగల్ రేయియు♦నుండు సంపెంగల, వెలయుఁ జేమంతి త♦ద్ద్విగుణ ముండు
గీ. దాని యొవర్తు చెంగల్వ♦దాని యునికి, నయిదు రాత్రులు గేదంగి♦యందు వలపు
పుడమి గలుగొట్టు సురపొన్న♦పువ్వులందు,నాన బెట్టుటు గంధంబు♦సంత్రిమాప్పు.
క. విరవాదులు మొల్లలు క్రొ,వ్విరిజాజులు ముడువ మేలు♦వెంద్రుకలు గడున్
గరగరనై యుండుటకిన్, శిరమున నెప్పుడైన ముడువఁ ♦ జెంగలువ దగున్.
క. ధర నుష్ణవస్తువులలో, నిరతంబును నుష్ణకరము ♦ నేత్రములకు దు
స్తరబాధకమగు మతిహిత,కరమును గాదనిరి మల్లి♦ కాకుసుమంబున్.
ఆ. మైదపువ్వుకంటె ♦ మల్లియ కంటెను, బుడమిలోనఁ గేఁదు ♦ పువ్వు లేదు
మొగలిపువ్వుకంటె ♦ మొగిఁ జెంగలువకంటె, పాలిపువ్వు పుడమి♦మీఁద లేదు.
క. తల మాసినపుడు మల్లెలు, వలయున్ ముడువంగఁ దొంటి♦వారలు కేశం
బుల నూనియ విడువనితతిఁ, గలుగు హితం బంద్ర నేత♦కంబులు ముడువన్.

చారుచర్య ప 12-22.

చందనచర్యాపద్ధతి

మ. అగరుం గుంకుమపువ్వుఁ గూర్చి శిశిర♦వ్యాసంగికాలంబునన్
మృగులం గొజ్జఁగినీరు కప్పురమునన్ ♦ వేదించి ఘర్మంబునన్

మృగనాభిన్ ఘుసృణంబునం గలిపి య♦మ్మేఘావళీవేళలన్
దగు సుద్వర్తనపూర్వకంబుగ సలం♦దన్ జందనం బిమ్ములన్. 1385

చారుచర్య, ప 23.

ప్రాతఃస్నానాదులు

క. తొలిమిడిచిల్లులబొందిన్, గ్రమ్మెడు మలములును గీడు ♦ కంపులుఁ జెడుఁ బు
ణ్యమ్ములు గలుగుఁ బ్రాతస్నానమ్మెప్పుడుఁజేయు బుధజ♦నంబుల కెల్లన్.
సీ. పాఁతనీళులకంటె ♦ భూమిస్థములు మేలు, వానికంటెను గూప♦వారి మేలు
కొలనిజలంబు త♦జ్జలమునకంటె మే,లేటినీళులు వాని♦కన్న మేలు
పుణ్యతీర్థోదకం♦బులు వానికిని మేలు, గంగాజలము లధి♦కముగ మేలు
తొలివానఁగల్గిన ♦ జలములనదులలో, ముట్టునీళులయట్లు ♦ ముట్టఁ జనదు.
ఆ. సంగనీ రదెంత ♦ కలఁకను బడసిన, బ్రాఁచిపడిన కడవఁ ♦ బట్టియున్న
స్నానయోగ్య పుత్త్ర♦నదులజలంబుల, కంటెనగ్రము ధర్మ♦కర్మవిధులు.
సీ. తెలియఁ బ్రజాపతి♦తీర్థంబు చిటికెన, వ్రేలిమొదలు జుట్టు♦వ్రేలిమొదలు
పిత్రుతీర్థమనఁ జెల్లుఁ ♦ జెనువ్రేలిమొదలితీ,ర్థంబునా బ్రాహ్మతీ♦ర్థమనఁ బరగు
నన్నివ్రేళులకును ♦ నగ్రంబు దేవతా,తీర్థం బనంగ వ♦ర్తిలు మనుండు
నయ్యయివారల ♦ కయ్యయితీర్థంబు, లందిచ్చు జలముల♦యందుఁ దృప్తి
గీ. బ్రహ్మతీర్థజలంబులు♦ బ్రాహ్మణుండు, వెలయ ముచ్చోట్లు చరిచుట♦విహితవృత్తి
తొడలు చేతులు మోకాళ్లు♦నడుమునుండ,నొనరఁగూర్చుండి వార్చుట♦యుత్తమంబు.
సీ. పూర్వాభిముఖుఁడౌచుఁ ♦ బోలనుత్తరముండె, నొనరఁ గూర్చుండి శు♦ద్ధోదకముల
వరుస బ్రాహ్మక్షత్త్ర♦వైశ్యులు హృత్కంఠ,తాలుదేశంబుల♦నొలి నిలిపి
ముమ్మాఱు ప్రాశించి ♦ మూతి యఱ్ఱమునిచ్చ,నొకమాటు ముమ్మాటు♦నొనరఁదుడిచి
నాసికాపుటములు ♦ నయనముల్ శ్రోత్రముల్, బొడ్డును వక్షంబు ♦ భుజములంను
ఆ. వలపలాదిగాఁగ ♦ జలములఁ దడియఁగ, ముట్టి వార్చవలయు ♦ ముదముతోడ
నివ్విధమున వార్చి ♦ యెల్లకృత్యములును, నుజియొనర్చు టుచిత♦మార్గ మంత్రము.
గీ. పీఁట మంచముపైనుండి ♦ పీఁటనుండి, చెప్పుసోఁకలు దొడి తల ♦ చీరచుట్టి
నవ్వుచును మాటలాడుచు ♦ నడిచినడిచి, వంగి శయనించి నిలుచుండి♦ వార్వఁ జనదు
గీ. అనుపనీతద్విజుండును♦ నాఁడుదియును, శూద్రుఁడును నీళులొకమాటు♦ సోఁకఁ జేసి
యంతమునఁ గాని శుద్ధాత్ము♦లగుట నిక్క,మనిరి ధర్మజ్ఞులైన మ♦హాత్ములెల్ల. 1391
ఆ. శ్రాద్ధపూర్వ గ్రహణ♦సంక్రాంతి మృతజాత,సూతకముల నంత్య♦జాతముట్టి

నపుడు పుణ్యాహముల♦ సందునుదకి గ్రాగా, స్నాన ముష్ణవారిఁ♦జన దోషగ్న.

ఆ. అంటరానివారి ♦ నంటిరేనియును నే, కాసనమున నునికి ♦ యట్లె యపుడ
స్నానమాచరింప ♦ సంశుద్ధి యగుఁ గాన, మట్లనను మనునికి ♦ మూర్ఖతనము.

గీ. కుక్క నక్కఁ బందిఁ ♦ గోడిగాడిదె వాయసంబు నంటెనేని ♦ శౌచమునకు
జలము లేని యెడల ♦ మలమూత్రములు సేయు, నేని ద్విజుండు వలయు♦ నీట మునుఁగ.

గీ. చాకి బోయవాఁడు ♦ జలగరి గొడగరి, కుక్కమాంసగాఁడు ♦ కోడి పంది
బొడ్డు క్రిందియంగ♦ములు విప్రుఁ సోఁకిన, నచట గడుగవలయు♦ నండ్రు బుధులు.

క. పీనుఁగు మాలని సూతకి, నూఁకరి బ్రహ్మంతకారి♦ సోఁక సచేల
స్నానము నగ్నిస్పర్శయు, మౌనమునను జేసి ఘృతము ♦ మఱి నాకఁదగున్.

క. సూతకిఁ బీనుఁగు మాలను, నాతతముగ నంటునతని ♦ నంటునతఁడు సు
స్నాతుఁడగునేని శుద్ధుం, డాతని నంటుటయు శుద్ధి♦ యగు మున్పట్లన్. 1399

క. స్నానమున భోజనంబున, దానమునఁ బ్రతిగ్రహమున ♦ దైవతపితృపూ
జానియమంబులయందును, దా నిసుమడి నార్ద్రవలయుఁ ♦ దగ విప్రుఁ డెటన్.

విజ్ఞానేశ్వరము, ఆచా. ప 49-61.

క. ప్రాతస్స్నాయికి లోవెలి, పాతకములు డుగుదివిసుఖ♦పడు మధ్యాహ్న
స్నాతుఁడు స్నానవిహీనుం, డై తినువాఁ డామిషాశి ♦ యనఁబడు నధిపా.

ఉ. స్నాన మొనర్చి భక్తిగొను♦సాధులు భక్తులు నాకు గావునన్
స్నాన మొనర్చి రేపకడ ♦ నాదగు నామవిధిం జపించువాఁ
డై నవశుభ్రవస్త్రధరుఁ♦డై పితృతర్పణ మర్ఘ్యమున్ దృఢ
ధ్యానము సల్పెనేని సక♦లామరులు న్నుతియింతు రాతనిన్.

శివధర్మములు, అ. సు. ఆ 2 పే 45.

భోజననియమములు

క. పెక్కిండ్ల భిక్షఁ గుడుచుట, చక్కని ధర్మంబు బ్రహ్మ♦చారికి నది దా
నొక్కింటి యన్నమైనను, నక్కఱపడి కుడువఁజెల్ల♦దని రాచార్యుల్.

క. అంగనసంగతి గురువుల, యెంగిలి మధుమాంససేవ♦యేరిఁ బలుకులన్
భంగముపఱుచుట తాములము, శృంగారము వడుగునకు ని♦షిద్ధములు మహిన్.

క. నలుమూలలయు ముమ్మూలలయు, వలయముఁ బ్రోక్షణముచేసి ♦ వర్ణులయినయా
నలువురకుఁ గుడుపవోట్లుం, జెలువొందక మున్నె శుద్ధి♦ చేయఁగవలయున్.

గీ. చరణములు కేలు గడిగి ము♦చ్చట్లు చఱచి, పీఠమున నుండి కాళ్లు దాఁ♦ బృథివి మోపి
యాత్రి నాపోశనమున బ్రా♦ణాహుతులును, గొని గృహస్థుండు మౌనియై♦ కుడువవలయు

సీ. పాఁడియన్నంబులోఁ గొన్ని ♦ మెతుకు లెత్తి ధర్మరాజాయ విప్రగ ♦ స్తాయనుచును
[illegible] పిదప నా ♦ పోశనంబు గొనుట ధర్మంబు విప్రుంక ♦ గుడుచునపుడు
[illegible] గొని క్రోంటి, మానము గాల్పం వలయు ♦ మానిసనాంతరా
[illegible] మౌనవ్రతము విడువఁదగదు ♦ మతిమంతులకును. 1408

క. [illegible] తులసిన్, ఓతలకును వేల్పులకును ♦ బెట్టిన శేషం
బతిశుద్ధ మట్టియన్నము, సతతముఁ గుడుచుట గృహస్థ ♦ సద్ధర్మ మిలన్.

క. ఇనుమును బొడిగినపీఁటను, మును గాలినయట్టిపీఁట ♦ మోడుగుపీటన్
జెఱఁటిగఁ బగిలినపీఁటను, గొనకొని విప్రుండు గుడువఁ ♦ గూర్చుండఁ డిలన్.

క. ఇసపతెలె స్మంటి తెలెన్, బెనుచేతుల నాకుపెణకఁ ♦ బీఁటఁ బయిన్ భో
జన మొనరించుట తగదని, మును చెప్పిరి జనుల కాది ♦ మునివరు లెల్లన్.

క. పెక్కండ్రు చూచుచుండఁగ, నొక్కఁడుఁ దాఁ గుడువఁగఁ జన ♦ దొక్క [illegible]
పెక్కండ్రు గుడువఁ జనదని, తక్కక చెప్పుదురు ధర్మ ♦ తత్త్వవిధజ్ఞుల్.

క. నెలనాళ్లు నియతుండై, పలాశపత్రములపులియఁ ♦ బాయక ద్విజుఁ డే
మ్మ్రలభోజనంబు చేసిన, ఫల మిలఁ జాంద్రాయణంబు ♦ ఫలముం గలుగున్.

క. ఒకఁ డుదకంబులు ద్రావఁగ, నొకరునికంచంబులోని ♦ యుచ్ఛిష్ట [illegible]
గుకణం [illegible] త్రికయన్న మభోజ్య మండ్రు ♦ ద్విజవరు లెల్లన్. 1414

క. ఘనితఁపాత్రయన్నము, ప్రాణాహుతి గొనినపిదపఁ ♦ బాత్రిక యుచ్ఛి
ష్టానమున నునిచి కుడుచుట, తానుత్తమసరణి యండ్రు ♦ ధర్మవిధిజ్ఞుల్.

క. మెండియపుడ్రేల వెండియు, మెండనికిఁ బొరుగుఁ ద్రేల ♦ హేలిమిపసిఁడిం
గొండొకద్రేల జలంబును, నుండంగావలయు బ్రాహ్మ ♦ ణోత్తముచేతన్.

క. వడ్డింపఁగ సెంగిలి దోడిఁ, బడ్డవెసల వంటకంబు ♦ పాయ నిడఁదగున్
వడ్డించునతని సోఁకిన, వడ్డింపక డించి వార్చి ♦ వడ్డింపఁదగున్. 1417

క. కూటిముడి మోచునాతఁడు, పాటించక వేసెనని ♦ ప్రస్థానంబా
కూటిముడియు డించక మూఁచ్చాటులు చఱవంగవలయు ♦ సద్ధర్మగతిన్.

క. కుడిచినతుదిఁ గొట్టము గొని, పుడిసెటిలోసగము నీళ్లు ♦ భూతలముపయిన్
విడిచినఁ బాతాళంబున, నొడఁగూడిననారకులకు ♦ నుత్సవమందున్.

క. కుడిచినయెంగిలిచేతను, దడయక గొట్టంబు గొనుట ♦ తగు సెంగిలివోఁ
[illegible]డిగినతుదిఁ గొనెనేనియుఁ, గడుసల్లు సమస్తదేవ ♦ గణ పితృగణముల్.

క. [illegible] లాస్త్ర్యులు, కుడిచినకుడు పలుగఁజేసి ♦ కుశల ప్రసుదుల
[illegible] వలచేఁ, గడుపు నిమిరి చదువఁగట్టి ♦ కండ్లం [illegible].

క. ప్రాణాపానవ్యానో, దానసమానములు తృప్తిఁ ♦ దలకొని మఱి దే
హానందం బిడుఁగాకని, జానుగఁ దనకడుపు నిమిరి ♦ చదువఁగ వలయున్. 1422

విజ్ఞానేశ్వరము, ఆచా. ప 64–83.

చ. మనమున నన్ దలంపుచును ♦ మౌనియు సంస్కృతవాణియయ్యు భో
జన మొనరించువాఁడు దివి ♦ జత్వము నొందు మదీయనామము
ల్దనరఁ బఠింపుచున్న కబ ♦ ళంబులు ముప్పదిరెండుగా భుజిం
చినసరుఁడుండు నాకమున ♦ సిద్ధులు కిన్నరులు న్నుతింపఁగన్. 1423

క. మితభోజి నిరామయుఁడై, యతిసుకృతము నొందుఁ గువలయ ♦ మూరికిఁ గాల
త్రితయమునం దర్ఘ్యస్తుతి, నతు లిడునయుఁ డాతని భువ ♦ నంబున నిలుమన్.

క. గృంజనలశునద్వయములు, నంజాడులోను గభుజించి ♦ నన్ నిరయము నన్
నెంజలి జెందును బహువా, క్పుంజము వలుక నఘు మగును ♦ భోజనవేళన్.

శివధర్మము, అ. సు. ఆ 2 పే 46, ఆ 3 పే 51.

గీ. పతిత సూతక దేవల ♦ యతి రజస్వ,ములు భుజించిన నెంగిలి ♦ ముట్టుకొనుచు
నైన ఋతుమతివాక్యంబు ♦ లాలకించి,యైన నశనంబుఁ గొన సురా ♦ పానసమము.

శివధర్మము, ఆ 3.

గీ. ద్విజుఁడు భుజియించుతఱి బహు ♦ దేశభాష,ణములు పలికిన లశునద్వ ♦ యముసు గృంజ
నంబు నింద్యము సూతకా ♦ న్నంబుఁ గొనిన, ఘోరనరకంబు పాలయి ♦ కుందుచుండు.

గీ. తల్లిదండ్రులు కొడుకులు ♦ తాతమనుమ, లాఁడుబిడ్డయుఁ దోఁబుట్టు ♦ వత్తమామ
లైనఁ బొత్తున భుజియింప ♦ నధికపాప,మనినసురవకువదుగైన ♦ యంతఁ బోఁడ. 1428

ఉడయనంబివిలాసము, ఆ 5.

అష్టవిధవివాహములు

క. కమలదళనయన వినుమార్షము బ్రాహ్మ్యము నాసురము వె ♦ సన్ బ్రాజాప
త్యము పైశాచ్యము గాంధర్వము దైవము రాక్షసము వి ♦ వాహాష్టకమౌ.

శకుంతలాపరిణయము, ఫ. పేం. ఆ 3.

—♦ బ్రాహ్మ్యవివాహము. ♦—

క. తగువరుని బిలిచి కన్యకఁ, దగినయలంకార మిచ్చి ♦ ధారాపూర్వం
బుగఁ బెండ్లి సేయుట యను నది, వగవక బ్రాహ్మ్యంబనెడి వి ♦ వాహం బరయన్.

—♦ దైవవివాహము. ♦—

క. క్రతువున కుఋత్విజుండై, సతతంబును మంత్రవిధులు ♦ సల్పినతనికిన్

సుతఁ బెండ్లిసేయుటయు సీ,క్షితి దైవవివాహ మనఁగఁ ♦ గీర్తిత మయ్యెన్.

ఆర్షవివాహము.

క. మొదవులు రెండుంకుడవగా, ముద మారఁగ నిచ్చి గుణస♦ముత్సుకుఁడై యిం
పొదవంగఁ బెండ్లి యాడిన, నది యార్ష మనెడు వివాహ♦మయ్యె ధరిత్రిన్. 1433

ప్రాజాపత్యాసురవివాహములు.

క. అర్థంబుఁ గొనక వరునకు, బ్రార్థనతో నిచ్చుటయును ♦ బ్రాజాపత్యం
బర్థించి వరునకును సుత, నర్థముఁ గొని యిచ్చుటయును ♦ నాసుర మయ్యెన్.

గాంధర్వవివాహము.

క. రమణియు రమణుఁడు నొడఁబడి, తమలోపలఁ గూడి తల్లి♦దండ్రులు వెలిగా
సమయముఁ జైకొనియున్నను, గ్రమమున నా పెండ్లిపేరు ♦ గాంధర్వ మగున్.

రాక్షసవివాహము.

క. కయ్యమున నడిగిపుచ్చుట, యియ్యకొనక యర్థమీక ♦ యీర్ష్యాపరుఁడై
కయ్యమున గెలిచి కన్యకఁ, గ్రయ్యంబడిచేసికొనిన ♦ రాక్షస మయ్యెన్.

పైశాచవివాహము.

క. గురుజను లెఱుఁగకయుండను, వెరవిడియై మినుకుగట్టి ♦ పెళ్లిచనువునన్
వరియింపఁదగినపురుషుఁడు, పరిణయ మగునేని యదియ ♦ పైశాచ మగున్.

విజ్ఞానేశ్వరము, ఆచా. ప 95-101.

వివాహపద్ధతులు

క. కులమును శీలము విద్యయుఁ, గలవానిం బిలిచి ప్రీతిఁ♦గన్నియ నీఁగా
వలయు నుదకప్రదానా, కలితంబుగ బ్రాహ్మకర్మ♦గతి యిది యధిపా.

ఆ. శాస్త్ర మంత్రము బుధులు ♦ గన్య పురుషుఁగోర, నతఁడు గన్యమీఁద ♦ నాసచేయు
వచల మగుపరస్ప♦రానురాగము గని, ప్రమద మెసఁగఁ జేయు ♦ పరిణయంబు.

క. కన్యా ధనంబును దనిసినఁ, గన్నియ యెవ్వానిఁ గోరు♦గాంధర్వం బా
యన్యా నతని కిచ్చుట వెల్లువన్నట యాసురము నావె ♦ పౌరవముఖ్యా.

క. బలిమి మెయి వరుఁడు గన్నెకుఁ, గలవారిం బొడిచి కరము ♦ క్రౌర్యంబున న
చ్చోలఁ దుక దుఃఖింపఁగ వారల వోగులఁగఁ దెచ్చికొనుట ♦ రాక్షసము నృపా.

ఆ. అయిదు వెలఁగులందు ♦ నారయ మూఁడువిధములు ధర్మకృతులు ♦ ధర్మపుత్త్రి
యాసుకంబు రాక్ష♦సాహ్వయంబును ధర్మ,మూరసంవిధాన ♦ దూషితములు. 1441

గీ. మాతృపితృహీన యైనను ♦ భ్రాతృరహిత,భావ మొందిన నబ్జాల♦పరిణయార్థ
వరణమున కర్హ గాదని ♦ కురుకులాగ్రగణ్య చెప్పుదురు పరిణయ♦కల్పవిదులు.
ఆ. ఆత్మజాతియందు ♦ నవులజాతులు రెంటఁ, గ్రమవివాహ మొప్పు♦బ్రాహ్మణునకు
ననఘ శూద్రవనిత♦యందు నాతని కపత్యంబు గలిమి పాప♦మనియుఁ గలదు.
గీ. రాజునకు రాజవంశజ♦రమణి యైన, వెనుక వైశ్య వరించుట ♦ విహితవిధము
వైశ్యునకు శూద్రినకుఁ దమ♦వంశములన, పరిణయంబుగాఁ దగు నర♦పాలవర్య.
ఆ. అనఘ విషము మైన ♦ యట్టికార్యంబు వ్రాఁటిలినఁ జూచి పెద్ద♦వలచి యైన
లోభమునను శూద్రఁ ♦ దాభార్యఁగాఁ గొను, విప్రుఁ డధికపాప♦వృత్తిగామి.
క. విను హవ్యకవ్యములు మృజ్జనభోజనములును విప్ర♦జాతివనిత దాఁ
బని సేయ నడపునది య,ప్పనులకుఁ బెఱసతులు గామి♦బ్రాహ్మణుఁడు నృపా.

భారతము, అను. ఆ 2 పద్య 221_229, 240.

క. కులమున నధికుం డొండెను, గులమున సరిపురుషుఁ డొండె ♦ గుణయుతలగు క
న్యలఁ బెండ్లియాడు టుచితము, కులహీనుఁడు కులజఁ జేసి♦కొనఁ జనఁ డెందున్.
క. కులమొక్కటియై గోత్రము, కలయక శుభలక్షణములు ♦ గలిగి ప్రియంబున్
గలకన్నియలను విప్రులు, వలయు సమంత్రకముగా వి♦వాహం బాడన్.
ఉ. శూద్రియ శూద్రభార్యయగు ♦శూద్రియు వైశ్యయు వైశ్యభార్య లా
శూద్రియు వైశ్యయున్ నృపతి♦సూతియు రాజతనూజభార్య లా
శూద్రియు వైశ్యయున్ నృపతి♦సూతియు విశ్రుతవిప్రకన్యయుం
భద్రగుణప్రసిద్ధుఁడగు ♦ బ్రాహ్మణభార్య లనుక్రమంబుగన్.
క. మేలగు విప్రుఁడు శూద్రిని, నాలిం గాఁ జేసికొనుట ♦ యన్యాయ్యంబా
యాలి యుదరమున విప్రుఁడు, పోలంగా, దానె పుట్టి♦ పుత్త్రుం డగుటన్. 1450
క. జనకుఁడు తాతయు భ్రాతయుఁ, దనకులజుఁడు తల్లియును య♦థాక్రమమున నీ
జనవములగుదురు కన్యకు, మనమున దోషంబు లేక ♦ మనువారైనన్.
క. కన్నియఁ దగువరునకు నీ, కున్నను నది యెన్నిమట్టు♦లొనరఁగనగుఁ దా
నన్నింట భ్రూణహత్యలు, పన్నగఁ బ్రాపించునంత♦పాపము వచ్చున్.
క. జనకుఁడు మొదలుగ నేవురుఁ, దగువరునకు నిచ్చువారు ♦ దగ లేకున్నం
దనకును దగిరెుడువరునిం, దన యంతన చేసికొనుట ♦ తగుఁ గన్నియకున్. 1453
క. ఇచ్చినకన్యక మగుడం, బుచ్చుకొనుట చాలతప్పు ♦ పురుషునకును దాఁ
బుచ్చుకొనునేని నాతఁడు, మచ్చ్రియన్ దఁడ్యఁ డండ్రు ♦ మునిపతు లెల్లన్.

చ. ఒకనికిఁ గూఁతు నిచ్చి తగ◆నంతువ గైకొని పెండ్లిసేయ ను
త్సుకమతినున్నచోట గుణ◆శోభితుఁ డొక్కఁడు వచ్చెనేనియుం
బ్రకటితదోషముల్ మొదలి ◆ భర్తపయిం గలవేని తండ్రి క
న్యక గుణవంతుఁడైనపతి ◆ కచ్చుగ నిచ్చుట ధర్మ మెమ్మెయిన్. 1455

సీ. ఒక్కఁ కన్నియకును ◆ నంతువెల్లను బెట్టి, వడిమూఁడుముళ్లను ◆ బడకమున్న
యంత కాలయమున ◆ కరిగినవాతని, తమ్మునికక్కన్యఁ ◆ దగవుదోఁప
వరియింపనీఁదగు ◆ వానికిఁ బ్రాయంబు, చాలదేనియుఁ దగ◆వాలిఁగాఁగఁ
జెలియలి నీఁదగుఁ◆జెలియలిఁ బెండ్లాడ, నతనికి నిచ్చరే◆దన్యు నేని

ఆ. పెద్ద లెఱిఁగి మున్ను◆పెట్టినయుంకువ, యొనయఁ గ్రమ్మఱంగ ◆ నీఁగిపాడి
యంద్రు సమ్మనీంద్రు◆లరయంగ నయ్యాజ్ఞ, వల్క్యయోగియట్లె◆పలికియుంట.

క. చెప్పక చూపక కలిగిన, యొప్పనిదోషములు కన్య◆యొడలఁ గలుగఁగాఁ
జెప్పక యిచ్చుట జనకుని, తప్పుత్తమసాహసంబు ◆ దండుగ దగులున్.

క. దోషరహితకన్యకపై, దోషంబులు గట్టి రిత్త ◆ దూషించినయా
దూషకుని నూఱుపడుఁగులు, దోషానుగుణముగ భూప◆తులు గొనవలయున్.

క. పరపూర్వలయినకాంతల, వరియింపఁగఁ దగదు దానఁ ◆ బాపము దగులుం
బరపూర్వ రెండుదెఱఁగులఁ, జరియించుఁ బునర్భు వనఁగ ◆ స్వైరిణి యనఁగన్.

క. మగఁ డీల్గఁ గన్య పెండ్లిలి, యగు నేనియు నది పునర్భు◆వగు స్వైరిణిసాఁ
దగు మగనివిడిచివేఱొక, మగనిఁ దగిలి లజ్జలేక ◆ మనియెడునేనిన్.

చ. పెదలఁగనీక గొంది నిడి ◆ వేయువిధంబుల భంగపెట్టుచుం
జెడకలుగట్టనిచ్చి నిజ◆సంపదకుం జొరనీక నిచ్చలుం
గడియెడుకూడుపెట్టుచును◆గాసి యొనర్చుచు నేలతెంకిపై
నిడుగడసేయఁగావలయు ◆ నీలువుమాలినయంటకాండ్రకున్.

క. ఉత్తమసతి యన్యాక్రాంతోఁ, జిత్తసుఖకేళివాంఛఁ ◆ జేసినఁ బ్రాయ
శ్చిత్తమునఁ శుద్ధిఁబొందును, నత్తెఱపురుషునకుఁబాయు◆గర్భం బైనన్.

మ. సురసేవించిన జాతిహీనుఁడయినన్ ◆ సొమ్మెల్లఁ బోనాడినం
బురుషద్వేషిణియైన గొడ్డయిన నం◆ప్తుం గూఁతులం గన్న మైఁ
బరపాఁరోగములున్న ధూర్తయయినన్ ◆ భార్యంబెడం బాసి య
న్యపురుషుం బొండొకపెండ్లియాడినను నొ◆ప్పుం దప్పు లేదేమియున్. 1463

క. పంచినపని వెరపునఁ గావింపుమట సత్పుత్త్రిఁ గనుట ◆ వికసుపు ... భా

షించుట గలిగినసతివర్జించి పయిం బెండ్లి యాడఁ ♦ జెల్లను పతికిన్.

క. పతియున్నను పతిచచ్చిన, నితరులఁ దాఁ బొందకున్న ♦ యాలువుడాలీ
క్షితిఁ గీర్తియుఁ బిమ్మటఁ బాత్యతితోడ సఖిత్వమును ధ్రు♦వంబుగఁ బడయున్.

క. పతిపంచినంతసేయుచు, పతిపతితుఁడైనఁ బాసి ♦ ప్రాయశ్చిత్తం
బతఁ డొనరించినఁ గ్రమ్మఱఁ, బతిఁ గూడుట ధర్మమండ్రు ♦ పత్నులకెల్లన్.

క. చాలం బుత్త్రిలు గల్గిన, యాలిపయిం బెండ్లి యాడు♦నప్పుడు దాఁ బె
ద్దాలికినిధనము మూడవ, పాలిచ్చుట ధర్మమండ్రు ♦ భర్తల కెల్లన్.

క. మున్ను వివాహము సేయని, కన్నియ యొరుఁ గలిసెనేని ♦ కృతయుగు మగపాం
డెన్నఁడు లేక విధవయగు, కన్నియ యక్షతసమాఖ్య♦ఁ గలిగి చరించున్. 1468

విజ్ఞానేశ్వరము, ఆచా. ప 91-109.

చ. వరుసను బ్రాహ్మణోత్తముఁడు ♦ వర్ణచతుష్టయజాతకన్యలన్
బరిణయమౌట ధర్మమని ♦ పల్కిరి దు రాదిమునీంద్రముఖ్యు ల
వ్వేర వొడఁగూడు నేనిఁ బృథి♦వీవర యావదవర్ణినియుఁజిన్
గరమనురాగలీలఁ బ్రియ♦ కామినిగాఁగఁ బరిగ్రహించెదన్.

విక్రమార్క చరిత్రము, ఆ 1 ప 155.

ఉ. ఈగతిఁ జెప్పితిన్ వసుమ♦తీశ చతుర్యుగవర్తనంబగ
న్యాగమనంబునందుఁ బరి♦హారము చెప్పెద నింక బ్రాహ్మణ
స్త్రీగమియింప రాజునకుఁ ♦ జెల్లదు కోమటిరాకుమారిసం
యోగము చేయరాదు కడు♦నొప్పదు శూద్రుఁడు వైశ్యఁ బొందఁగన్.

గీ. బ్రాహ్మణుఁడు నాల్గుజాతుల♦ రాజు మూఁడు, జాతుల వణిక్వరుఁడు రెండు♦ జాతులను జ
తుర్థుఁ డొకజాతిఁ బెండ్లాడి♦ తొయ్యలుల ర, మింపఁదగునట్లు గాక ర♦మింపరాదు.

సీ. నాల్గుజాతులకును♦ నలువునఁగాని తక్కిన హీనజాతికా♦మినులఁ బెండ్లి
యాడి కూడంగ భా♦వ్యము గాదు విప్రున, కజ్ఞానమున నగ♦మ్యాగమనము
ప్రాపించెనేని స♦ప్రణవగాయత్రిఁ బ్రాణాయామశతము చే♦యంగవలయు
సంకరాన్వయవధూ♦సంగతిఁ బెక్కేండ్లు, నడచెనేనియును ద♦న్మంత్రమునన

గీ. వలయు మున్నూఱుమాఱులు ♦ వరుసవాయు, ధారణముచేయ నేవాయు♦ ధారణమున
బ్రహ్మహత్యాదిపాతక♦ ప్రకరమైనఁ, దప్పు నుపపాతకంబులు ♦ చెప్పనేల.

వరాహపురాణము, నం. మ. ఆ 9 ప 127-129.

మ. స్తుతిపాత్రింబగు నీకు విప్రకులబం♦ధుత్వంబు దూష్యంబు తే
దలిక్షత్త్రింబతిగాఁగ్రశాంతగనె శాం♦తావాసువైభండకిన్

పతిగాఁ గోరె స్వతుధర్మజాత్మజ జగ♦త్ప్రఖ్యాతిగా గౌతమున్
మతి నర్చింపదె గాశిరాజసుత ధ♦ర్మావాసకున్ గౌశికున్.

చ. వలపగుమూపురేఖగల♦వానిగఁ గోరును కన్నె ద్రవ్య స
ల్లలితునిఁ గోరు తల్లి శ్రుతి♦లక్ష్యరసజ్ఞునిఁ గోరుఁ దండ్రి స
త్కులజునిఁ గోరు బంధుతతి♦తూరిమిశోభనకార్యవేళ లో
కులు సరసాన్నభుక్తి♦మదిఁ గోరుదు రీధరలోన నెల్లెడన్.

యామినీపూర్ణతిలకావిలాసము, ఆ 6.

— ♦ వివాహమాడఁదగుకన్యలు. ♦ —

తే. అనఘ! తనవయసునఁ దృతీ♦యాంశమైన, ప్రాయమునఁగలకన్నియఁ♦బరమసాధ్వి
నుభయకులములఁ దనయట్ల♦యొప్పుదానిఁ, బెండ్లియాడంగ వలయు సం♦ప్రీతితోడ.

ఆ. తల్లివంక నైదుతరముల విడిచి, తండ్రివంక నేడు♦తరము లరసి
వారివారి గోత్ర♦వంశసంకరము గా, నియతి యతివఁ బెండ్లి♦యయిన మేలు. 1476

విష్ణుపురాణము, ఆ 4 ప 182, 184.

— ♦ వివాహమాడఁదగనికన్యలు. ♦ —

సీ. నైసర్గికాంగహీ♦నను శోభి నతికేశఁ, గేశహీన నతివఁ♦గృష్ణవర్త్మ
రోమాంగిఁ గులటను♦రోగి దుష్టాత్మను, దుష్టవాత్సల్య ని♦ష్ఠురప్రవృత్తి
నధికపింగళ వినయా♦చారహీన మాతాపితృప్రతికూలఁ♦బాపహృదయ
శ్మశ్రుముఖిని పుర♦మస్వరగూఢాక్షి, ఖర్వరూక్షహీన♦కంఠనాద.

ఆ. హస్తపాదహీన♦ నతిదీర్ఘవామన, క్లిన్నరక్త నతివి♦కీర్ణకేశఁ
గపటహృదయఁ బంగు♦గమనఁ బాణిగ్రహ, ణంబు గాఁగఁ దగదు♦నగవరేణ్య.

విష్ణుపురాణము, ఆ 4 ప 184.

మేనరికము

చ. కొమరగు మేనమామకును♦గూతురు పుట్టినయేని నాటనే
నమరఁగ మేనయల్లుని కు♦లాంగనయా సుముహూర్త మప్పుడే
ప్రియదముతోడఁ జేయఁగ శు♦భంబగు దక్షకునంబు దుర్నిమి
త్తములు తలంప కిచ్చుటది♦ధర్మువు వైశ్యుల కెల్లకాలమున్. 1478

క. మేనల్లుఁడు తప్పక, పూని యొసర్చినయతండు♦పుణ్యుండగు నా
మేనరి[illegible]ఁ ద్రోచిన, హీనుఁడు కులబాహ్యుఁ డగుచు♦నిలమీఁదఁ జెడున్.

క. తొలుత వివాహంబైనను, వలనుగ నది తప్పెనను♦వచ్చినయేనిన్

సలలితముగ నీవలయును, యిలనలువదియేండ్లదాఁక ♦ నెన్నికమీఁరన్. 1480

మ. కులహీనుండు నపుంసకుండు ముసలిన్ ♦ కుబ్జుండు జాత్యంధకున్
బలురోగిన్ సతికంటె చిన్నయయినన్ ♦ భార్యాసమేతుండు క్రో
ధ్యులరన్ వెఱ్ఱియు సంగహీనుఁడు విహీ♦నాంశుండు శాస్త్రోక్తమై
యిలలో నర్హులుగారు బాలికలఁ దా♦నీకున్నఁ బుణ్యంబగున్.

సీ. తలిదండ్రిలేకున్న ♦ దగ నొంటిగాఁడైన, నల్పరోగైనఁ గృ♦శాంగుఁడైన
మూగైనఁ జెవుడైన ♦ మూర్ఖుఁడైనను పాపరతుఁడైన బాంధవ♦రహితుఁడైన
మతిహీనుఁడైనను ♦ మతిపొట్టివాఁడైనఁ, బీనశైనను గడుఁ ♦ బేదవైనఁ
జూదరిగాఁడైన ♦ జునుగరివాఁడైన, రాజులకోల్చిన ♦ రట్టుఁడైన

గీ. ననువు దప్పినవాఁడైన ♦ నవలుఁడైన, దిటము లేకున్న నత్యంత♦కుటిలుఁడైన
మేనవానికి నెటువంటి♦వానికైనఁ, గన్య నీవలెఁ దద్వర♦క్రమ మెఱింగి. 1482

వైశ్యపురాణము, ఆ 8.

ఔరసాదిపుత్త్రభేదాదులు

గీ. పరమసంస్కృతయగు నాత్మ ♦ భార్యయందు, ధర్మవిధిఁ గలిగించిన♦తనయుఁ డనఁగఁ
దాన యౌరసుఁడనఁ నభి♦దాన మొప్పఁ, బరఁగు నుత్తముఁ డాతఁడు♦ప్రథముఁడధిప

గీ. తగినవరునకు నిచ్చిన ♦ తనదుదుహిత, గనిన పుత్త్రి నయ్యైరువురు ♦ వినఁగ నియ్య
కొనఁగ వీఁడు నాకొడుకనఁ ♦ గొడుకు వాని, పేరు పుత్త్రికాపుత్త్రుండు♦పౌరవేంద్ర.

గీ. ధర్మపథమునఁ బనిచిన ♦ దనదుపత్ని, యన్యపురుషసంగతిఁ గన్న♦యాత్మజుండు
క్షేత్రజుం డనఁగా నిజ♦పుత్త్రభావ, మొందు ధర్మప్రపంచాభి♦నందితాత్మ.

క. జననీజనకులుదకదాననిగూఢము గాఁగ నిచ్చి♦నం బడసిన నం
దను పేరు దత్త్రిముం డని, మునిజనములు సెప్పుదురు వి♦మోహవిదూరా.

ఆ. తల్లిఁ దండ్రిఁ బాసి♦తనయంత నెచ్చట, నేనిఁ దిరుఁగునట్టి♦వానిఁ జూచి
యాత్మసదృశుఁడైన♦యాత్మజుఁ జేసికొ, నంగఁ గృత్త్రిముం డ♦నంగఁ బరగు.

గీ. ఎవ్వనికిఁ బుట్టెనేనియు ♦ నెఱుఁగకుండ, నొక్కనికిఁ బరభార్యయం♦దుదయమైన
సూనుఁ డాభార్యగలవాని♦సుతుఁడు వాని, పేరు గూఢజుఁ డనఁబడుఁ♦గౌరవేంద్ర.

క. విను తల్లిదండ్రు లొల్లక, తనయుని విడిచిన నొరుండు♦దనకుఁ దనయుఁగాఁ
గొని పెంచ నడప నపవిద్ధనాముఁ డగు వాఁడు విమల♦ధర్మప్రవణా.

ఆ. పెండ్లి గాకమున్న ♦ పితృగృహంబునఁ గన్యసూనుఁ గనిన వినుము♦దానిఁ జేసి

కొనినయతని కతఁడు ◆ కొడుకగుఁ గానీన, నామకమునఁ బరగు ◆ నరవరేణ్య.

క. విను గర్భిణి యగు టెఱుఁగక, యును నెఱిఁగియుఁ బెండ్లి యైన ◆ నుదయించిననం
దనుఁ డా వరునకుఁ గొడుకగు, జననాథ సహోఢుఁడనఁగ ◆ జను నండ్రు బుధుల్

గీ. విభునిఁ దాను బొఱఁగిన ◆ వెలఁది విభుఁడు, విడిచినట్టి సుమధ్యయు ◆ విధవ యత్తు
తాత్వదశ నెవ్వనికిఁ గనుఁ ◆ దనయుఁ డాతఁ, డతనికొడుక పౌనర్భవుండనఁగఁ బరగు.

క. జననీజనకులు లేకున్నను వారలు దన్ను విడిచినం దాన తగున్
దనయుఁడుగ నొరుల కిచ్చిన, ననఘా యాతండు సను స్వ◆యందత్తుఁ డనన్.

ఆ. తల్లిదండ్రు లమ్మఁ ◆ దనయుఁ గా నొక్కరుఁ, డాత్మసదృశజన్ముఁ ◆ డైనవాని
విలిచికొనినఁ బొండె ◆ వేయుమహాత్మక, యస్కృమారుఁ గ్రీతుఁ ◆ డండ్రు బుధులు.

క. అని భీష్ముఁడు వెండియు నిట్లను నాపన్నరవ్రమను ధ◆రాధిప యోగ్య
త్వనిరూఢు లెల్లకర్మం,బున కౌరసుఁ డందులోన ◆ ముఖ్యుం డరయన్.

ఉ. కానిన పోలు నండ్రు బుధ◆వర్యులు కౌరవనాథ! పుత్త్రికా
సూనునిఁ దక్క నీవిని◆సూనులు యోగ్యత గాంతు రుత్తమం
బైనకులద్వయంబును స◆మాగత మై విధివత్ప్రయోగతా
నూనత గల్గెనేని నిగ◆మోదితకర్మకలాపయుక్తికిన్. 1496

భారతము, అను. ఆ 2 పద్య 242-256.

క. ధరణీసురరాజవణిక్తరుణులకును విప్రవలనఁ ◆ గల్గినతనయుల్
గురునాథా! ద్విజు లనఁగాఁ, బరఁగుదు రది లేదు శూద్ర◆భామసుతులకున్.

సీ. విను జనమేజయ◆మనుజేంద్ర యమ్మేది, నీశ్వరుతో భీష్ముఁ◆డిట్టు లనియెను
బ్రాహ్మణు సర్వంబు ◆ పదిపాళ్లుగాఁ జేయ, నాలుగు బ్రాహ్మణీ◆నందనుండు
క్షత్త్రియాత్మజుఁడు భా◆గములుమూఁడును వైశ్య,తనయుండు రెండుశూ◆ద్రాతనూజుఁ
డొకపాలు గొనుటకు ◆ నొడయలు గుడివాఁడు, వలచిపెట్టఁగఁ గొను◆వాఁడు గాని

ఆ. తండ్రితోడఁ ద్రివిధ◆తనయులతోడను, దనదుభాగమువకుఁ ◆ బెనఁగి కొనఁగఁ
దగదు వారలకును ◆ దగదు నిర్దయతఁ ద,ద్దశమభాగమీక ◆ తార కుడువ.

సీ. క్షత్త్రియుధనము భా◆గము లెనిమిది సేయ, భూపాల వైశ్యల◆పుత్త్రికలకు
శూద్రపుత్త్రికకును ◆ సుతు లైనయట్టివా,రోలి నాలుగు మూఁడు◆నొక్కటియును
గొనవాయు పాళ్లులు ◆ కురుముఖ్య వైశ్యుని,సొమ్మున వైశ్యకు◆సూనుఁ డైన
యతఁడు నాలుగునుశూ◆ద్రాత్మజుఁడొకటియుఁ,గాఁగ నైదుగనంశ◆కములు గొండ్రు

ఆ. పెనఁగి కొనఁగఁ దగమి◆విను శూద్రకొడుకున, కొందుఁ గలదు వాని◆కీక కుడుపఁ
గామి యును సమంబ◆యేమిజాతులవారి,కైన నిట్లు దెలియు ◆ మంశకృషులు. 14[illegible]

గీ. ఆలు నిజజాతి యందు శూ◆ద్రాలి కెల్లఁ బసువులుగఁ బంచికొందు రా◆గమునఁ జూడ
తనయు లెందఱు గల్గినఁ ◆ దండ్రిధనము, ధర్మసంగ్రహతత్పర ◆ ధర్మతనయ.

క. వినుభక్తియు వెఱపుఁ గలిగి, యనుజన్ములు పెద్దవాని◆ నారాధింపన్
జనవర యతండుఁ దమ్ములఁ, గొనియాడన్ సిరికిఁ బట్టు◆గుదు రుజ్జ్వలు లై. 1501

క. అనుజుఁ డొకఁడు వెంగలి యైనను దప్పెడుఁ గాని పెద్ద◆నకుఁ గార్యజ్ఞా
ననియాధిలేక తక్కిన, ననుజన్ములు సిస్కవదుదు ◆ రవనీనాథా. 1502

చ. జనవర యన్నదమ్ములు ప్ర◆సన్నమతిం గలకల్మి పంచి కు
డ్చిన వినుతించు లోకమును ◆ శ్రీయుఁ బొరిం బొరిఁ బెంపు నొందు లో
భనిరతిఁ బెద్ద కాసపడి ◆ పాడి దొఱంగినఁ బ్రాణగొడ్డపుం
బను లగు నవ్విధంబున న◆పద్ధతి గాదె జగం బెఱుంగఁగన్.

భారతము, అను. ఆ 2 వ 230-233.

క. చూలై యుండఁగ నొకరుం, డాలింగా నేలుకొనిన ◆ యాగర్భమునం
బాలలనగన్న పుత్త్రుఁడు, పోలంగ సహోఢనాను ◆ పుత్త్రుం డయ్యెన్.

క. తల్లియుఁ దండ్రియుఁ బుత్త్రుని, నొల్లక పుత్త్రెంచుటయును ◆ నుచితస్థితిమై
నుల్లం బలరఁగఁ జొచ్చినఁ, దెల్లం బపవిద్ధనామ◆ధేయసుతుఁ డగున్.

క. క్షేత్త్రజుఁ డాదిగఁ గలిగిన, పుత్త్రులు గ్రహములను బోలెఁ ◆ బొనుపడుదురు స్వ
క్షేత్రమున నౌరసుండును, పుత్త్రుఁడు గ్రహరాజుఁ బోలెఁ ◆ బొడచూపుటయున్.

క. గోమేధము సేయుటయును, రామాజనములకు దేవ◆రన్యాయంబున్
భామకు రెండవపెండ్లియు, నీమహిలోఁ గలియుగమున ◆ నెగ్గని రార్యుల్.

క. ఒకతల్లిగన్నసుతులం, దొకనికి సుతుఁడుదయమైన ◆ నోలినిమతి వా
రికి నెల్ల వాఁడె సుతుఁడని, యకుటిలుఁడగు నలమునీంద్రుఁ◆డానతి యిచ్చెన్. 1503

క. మునువిప్రునకును క్షత్త్రియ, వనితకు నుదయించినతఁడు ◆ వైశ్యుఁడు వైశ్యాం
గనకును విప్రోత్తమునకు, ననువాలతఁ బుట్టునాతఁ ◆ డంబష్ఠుఁ డగున్.

క. భూదేవుఁడు శూద్రస్త్రీ, నాదరమునఁ బెండ్లియాడి ◆ యాసతియందు
త్పాదించినపుత్త్రుండు ని, షాదుండనఁ బరగుచుండు ◆ సమ్మదలీలన్.

క. రాజన్యువలన వైశ్యస్త్రీ, జుఁడు మాహిష్యుఁ డనఁగఁ ◆ జెల్లుచు శూద్ర
స్త్రీజాతుఁ డుగ్రుఁ డనఁ జను, ధీజనమతకీర్తిపూర ◆ ధీరవిచారా.

క. కోమటికి శూద్రభామిని, కామినియై కన్నసుతుఁడు ◆ కరణుండను నీ
నామమునఁ బరఁగుననియును, ధీమంతులు తేటపడఁగ ◆ దెలిపిరి జగతిన్.

క. రాజితవిప్రాంగనయును, రాజునకుం బుట్టినతఁడు ♦ రథసూతుండౌ వి 1
ప్రాజితవిప్రాంగనకును, వైజాతికిఁ బుట్టినతఁడు ♦ వ్యవహారి యగున్.

క. గొల్లకై బ్రాహ్మణకన్యక, దొలసినశూద్రుండుఁ బ్రీతి♦తో నొక్కటిగా
నెనసి పుట్టించినయా, జతికిఁ బుట్టినయాతండు ♦ చండాలుఁ డగున్.

క. కోమటికిని శూద్రునకును, భూమీశ్వరపుత్త్రియందుఁ ♦ బుట్టుదు రోరిం
చామాగధుండునాద్య, గ్రామాధ్యక్షుండునైన ♦ క్షత్తయునఁగన్.

క. సాపునిజవంశంబునఁ, జేరి వివాహంబు తనకుఁ ♦ జేసినపతియుం
దానఁగఁబుట్టిన పుత్త్రిం, డౌనుఁ దనఁ బరగు నాతఁ ♦ డధమం డెంచన్.

ఉ. పుత్త్రులు లేరు నాకు నిది ♦ పుత్త్రిక దీనినలంకరించి నీ
క్షేత్రముగాఁగ నిచ్చెద న♦కిల్బిషమానసనీవు దీనికిం
బుత్త్రుఁడు పుట్టఁగానతఁడు ♦ పుత్త్రుఁడునాకనిపల్కి కొన్న యా
పుత్త్రుఁడు నౌరసుండు సరి♦పుత్త్రుల కెల్లను ♦ బెద్ద బిడ్డఁడున్.

క. తనగోత్రము నతఁ డొందెను, దనవంశము నాతఁ డొందెఁ ♦ దగ ని [illegible]
తనపత్నికిఁ బుట్టించిన, తనయుఁడు క్షేత్రజుఁ డనఁగ ♦ ధరణిం బరగున్.

క. తనకును గలదు పుత్త్రులు లేరని యాసనుజూపి యొరుని ♦ యాత్మజుఁ [illegible]
తన్నెవ పెద్దు పెట్టి తనఁజే, కొనె నేనియుఁ గృత్రిమంపుఁ ♦ గొడు కాతని కన్.

క. కానీనుండనఁగ కన్యా, సూనుఁడు మాతామహునకు ♦ సుతుఁడం ద్రౌఢలిన్
నానినని యొరునకు నాలైనను వాఁడతనిపుత్త్రుఁ♦డగు నిక్కమున్. 1520

క. [illegible] ని యొండెను, మఱిఁ డీర్ఘినొండె పెఱు♦మగనికినాలై
తొఁగవిన సుతుఁడు రెండవ, మగనికిఁ బౌనర్భవాఖ్య ♦ మహిఁ బుత్త్రుఁ డగున్.

క. పుత్త్రార్థముగా నడిగినఁ, బుత్త్రులుగలయాతఁడాత్మ♦పుత్త్రునిఁ దనకుం
బుత్త్రునిఁగా నిచ్చినయా, పుత్త్రుఁడు దనకెందు దత్త ♦ పుత్త్రుం డయ్యెన్.

క. జననియు జనకుఁడు తనకును, ధన మొడఁబడి యడిగి కొనిన ♦ తనయుఁడు కొన్నా
తనికిఁ గృతకృత్యుఁడనియెడు, తనయుండగునంద్రు ధర్మ♦తత్త్వజ్ఞు లిలన్.

క. నాకొడు లేరు లేరే, నీకొడుకై యుండువాఁడ ♦ నిజముగ నన్నుం
జేకొనుమని చనఁ దొచ్చిన, యాకొడుకాతనికిఁ దా స్వ♦యం దత్తుఁడగున్.

క. తనపుట్టింపమియోజుఁగును, జనకునిఁ దెలియండు గూఢ ♦ సంగతిగఁ గులాం
గనకును జన్మించినయా, తనయుఁడు గూఢజుఁడు ధర్మ ♦ తత్త్వం బరయన్.

క. ప్రతిలోమజాతుఁ డధముఁడు, సతతము ననులోమజుండు ♦ సజ్జనుఁ డని వి

శ్రుతధర్మవిధులు చెప్పిరి, నుతశతవందితగుణాఢ్య • నూతనదండీ.

జ్ఞానేశ్వరము, ఆచా. ప 120-141.

గీ. తండ్రిపిమ్మట నన్నయ • తండ్రి పిన్న, వారలకు నెల్ల నాతని • వనిత దల్లి
దల్లిగడ దన్న; నని చెప్పి • తాత మఱియు, మనువునికి నిట్టులను నభి • మన్యుపౌత్త్రి.

క. మానవనాయక యగ్రజుఁ, డైనను ననుజన్ముఁ డేని • నన్యాయంబుం
బూని సహోదరులకుఁ గీ,డైన నతఁడు దండ్యు డండు • రవనీపతికిన్.

క. విను మప్పఁ దల్లియట్లుగఁ, గొని నడపఁగ వలయుఁ జన్ను • గుడిపి పెనిచె నె
వ్వనిత యదియు నాతనికిని, జననీసమ యండ్రు బుధులు • సౌజన్యనిధీ.

భారతము, అను. ఆ 4 ప 132-138.

వేశ్యాధర్మములు

క. కళలును బరిమాణంబులుఁ జూ,పులు జాతులు గతులు బంధ • ములుఁ బరిరంభం
బులు సత్వంబు లవస్థలుఁ, దెలిసి విటులఁ గలసి సుఖముఁ • దెలుపఁగవలదే. 1530

గీ. జడ్డునాలుక జలముగా • జీవదళము, నడుము గుమ్మరిపురువు రే • పాఁబు ద్రిప్ప
కాయ బూడిదపాగయని • కరణి విటులఁ, గలసియుఁ గలియకుండుఁ • పలయు లలన.

చ. జిగురునఁబడ్డ రాచిలుక • చెల్వున సంపెఁగపువ్వు తావికిం
దగిలినమిండతుమ్మెదవి • ధంబునఁ దేనియఁ జిక్కినట్టి యీఁ
గగతి విటుండు కూర్మిఁ దన • కౌఁగిటిపొందునఁ జిక్కియున్న న
మ్మగువకు నేల యిచ్చు నస • మానధనంబులు రిత్తమాటలన్.

సీ. మణిమంత్రతంత్రముల్ • మందులుమాయలు, సరసభావములు వృథా • సంభ్రమములుఁ
దెచ్చుకో లేడ్పులు • నిచ్చకంబులు వట్టి,యానలు దక్కులు • నలసగతులు
నలుకలుఁ దరితీపు • లాసలుఁ బ్రియములు, నగవులు దెగువులు • నయము భయము
బలిమియుఁ జెలిమియుఁ • బాసలు ననుపులుఁ, దిట్టులుఁ గొట్టులు • దిట్టతనము

గీ. బూటకపుపాటలు నన్నులు • గాయకములు, మెచ్చులునుదచ్చనలుఁ బొరఁ • పొచ్చెములును
దగవులును వారకాంతావి • తానములకు, జలజలోచనలార సై • సర్గికములు.

క. ననుపువిటునిఁ దక్కుచు నా,తనిచెలికానికిఁ బ్రియంబుఁ • దగఁ జెప్పిన న
వ్వనితపయి న్వాలుగదు మన, మనుమానము లేదు ధనము • ననుపుగఁ జేరున్. 1534

గీ. వేకువలయందు విటునిచే • వీడియంబుఁ, బుచ్చుకొనఁ దగ దింటికిఁ • బుచ్చుకొన్న
నూరనూరంగఁ దరిద్రం • బుమియవలయు, వెలఁదులకు మందుఁ బెట్టెడు • వేళగాన.

కాళహస్తిమాహాత్మ్యము, ఆ 4 పద్య 27-32.

ఉ. ఒక్కని డాయ రమ్మని మ♦ఱొక్కనిఁ గన్గొనిఁ ముచ్చటించి వే
ఱొక్కనిఁ బొంది రొక్కము మ♦ఱొక్కనిఁ జూచుచు వేడ్క వారికిన్
జెక్కు డుఁ బ్రేమ లుండ వల♦పించుట ధర్మము గాక యయ్యయో
యొక్కనియందె తా వలచి ♦ యుంచుట న్యాయమె వారకాంతకున్.

ఒడయనంబివిలాసము, ఆ 4.

క. సజ్జలు పెరిఁగిన సెట్లు, నొజ్జల్లు నుదడిక ద్రోపు ♦ లొంటరికాండ్రున్
లజ్జయె యిఱుంగనివిటులును, సజ్జకముగ వారసతుల ♦ జన్మఫలంబుల్. 1537

క. చక్కనివారలు జారులు, కక్కసమగువారు వన్నె♦కాండ్రన్ రసికుల్
నొక్కమగు రాకుమారులు, మిక్కిలియుఁ గురూపులైన ♦ మెచ్చఁగవలయున్

క. రొక్కము తన మీఁగలిగిన, మిక్కిలియుఁ గురూపియైన ♦ మెచ్చఁగవలయున్
తెక్కలియై తనమీయని, యక్కాంతుఁ డైనఁ గదియ ♦ నర్హం బగునే.

క. సెంద్రం బేరికి నీయక, యందఱిఁ దనయాత్మలోన ♦ నడపుచు నయానా
నందంబుగ మెఱయఁగవలె, నందంబున వారకాంత ♦ లద్దుముఖంగన్. 1540

చ. జలపము లేఁతనవ్వు నునుఁ♦బయ్యెద సన్నపుఁగావిచీర పిం
చుల గొనుజల్లఁ జంపునను ♦ జూడ్కిరెయి కన్నపుఁగత్తి మోవితే
నలవతేఁ జొప్పమున్ దగ వి♦టావలి డెందముఁ గన్నవెట్టి యిం
పుల ధనమెల్లఁ దీసికొని ♦ పోవలెఁ గామిని గండిదొంగయై.

క. మగవానిచిత్తవృత్తియు, నిగు రొత్తఁగఁ జేసి వేఁట ♦ యిత్తియు పోలెన్
దగిలింపకఁ దాఁ దగిలిన, మగు వెంతయు సొంపుచెడి య♦మాన్యత నొందున్.

క. వలచుట కష్టము వనితల్, వలచుట పురుషునికిఁ గాక ♦ వారాంగనకున్
వలపు దగ దెన్నిభంగుల, వలచినయెడ విఱుగఁ జేప్పవలెఁ దరుణులకున్.

సీ. పురుషుని వెంటదేఁ ♦ బోవంగ నీయక, వింతచేఁ దలఁగుచు ♦ వేయవలయు
నచనతనుకతితోఁ ♦ బవసౌఖ్యవార్ధిలో, ముంచి యింపులఁ బొడ ♦ లించవలయుఁ
గలసినయప్పుడు ♦ వలచునయట్లుండ్, యొనసి వేడుకఁ జిత్త ♦ మెఱుఁగవలయు
మందుమంత్రంబులు ♦ మాయలు ప్రతివన్ని, తెగువమై నవలీలఁ ♦ దిరుగవలయుఁ

గీ. గలసినప్పుడు చన విచ్చి ♦ కలయవలయుఁ, బాయునప్పుడు నిచ్చయి ♦ సేయవలయు
నయముఁ బ్రియమును దప్పక ♦ నడవవలయు; నమ్మికలు గాఁ గదగవులు ♦ నడపవలయు.

శృంగారపల్లాణచరిత్ర, ఆ 2.

వేశ్యామాతృధర్మములు

క. తనయఁ గని గారవంబున, ననుదినమును సావధాన ◆ యై యొడికమునం
బెనిచి పదంపడి యెలజవ్వనమున నటనము పెద్దలతోడ ◆ వారిజముఖికిన్.

క. ధనవంతుఁడైనవానిం, దనయిచ్చనతిరుగువాని ◆ దానగుణమునం
బనుపడువానిం గైకొని, యనుపంగా వలయుఁ గూఁతు ◆ నాతనికడకున్. 1546

క. మగలం బలువురఁ దన్నిం, దగులింపఁగ నొక్కప్పుడును ◆ దా నొక్కనిపైఁ
దగులము చేసిన నొకమెయి, మగిడింపుచుఁ గూఁతుఁ దల్లి ◆ మరపఁగ వలయున్.

సీ. ఒరుఁ డొసంగినయీఁగి, పురుషుఁ జూపుచు లోభి, చే సన్నమొయ్యనఁ ◆ జేఁదికొనుచుఁ
బురుషుఁ జూపిన నైనఁ ◆ బుడుక నేరనివాని, సంగడిఁ బొచ్చెపో ◆ నాఁగికొనుచు
నాఁగిన సరకు సే ◆ యనివాని ధనము భూ, తలనాథునకుఁ జెప్పి ◆ బలిమిఁ గొనుచు
ధనమెల్ల నిచ్చి పే ◆ దటిక మొందినవాని, కీఁగిగా ధనమిచ్చి ◆ యేదికొనుచుఁ

గీ. బంధువులు శోభనంబులు ◆ బహువిధంబు లైన నోములు సమకట్టి ◆ జానుమీఱి
యల్లుతండంబుచే ధన ◆ మెల్లఁ గొనుచు, మెలఁగుటలు వారసతుల త ◆ ల్లులకుఁ బనులు

దశకుమారచరిత్రము, ఆ 5 పద్య 13–17.

వేశ్యాప్రాముఖ్యము

క. శ్వేతాదులు కైవల్యం, బాతతమతిఁ గనిరి వేశ్య ◆ లందునఁ గాదా
జాతియు నీతియుఁ గలిగిన, యాతెఱవలపొందువలన ◆ హానియుఁ గలదే.

క. కులసతిసంతానార్థము, నిల దాఁపెసంగనుంబు ◆ హేయము పరకాం
తలు హానియనుచుఁ గాదే, వెలయాండ్రఁ సృజించె నజుఁడు ◆ విశ్వములోనన్.

శృంగారమల్హణచరిత్రము, ఆ 2.

వేశ్యాగర్హణము

ఆ. మాంసవిక్రియంబు ◆ మనుగడగా నున్న, కటికవాఁడు చూపు ◆ కమ్మఁ దనని
సంచికంటెఁ బాప ◆ మాత్మసౌఖ్యం బొసఁ, గమ్ముకొనినదాని ◆ సంగమలకు.

ఆ. పుష్పపూత యాఁడు ◆ పోఁక చీరలు సొమ్ము, లొసఁగ బూనమెల్ల ◆ నొకనికొఱకుఁ
గాని యాత్మసుఖము ◆ మాని భోగింప లే, దరయఁ బడసి కుడుము ◆ సంగమలకు. 1552

పద్మపురాణము, ఉ. ఆ 2 ప 222, 236.

ద్విపద. కలసిరి సతు లని ◆ తలపోయరాదు, పలి నూనియయు రెండు ◆ గలసినయట్లు

పట్టెఁ జన్మని ♦ భావింపరాదు, పట్టుగా జెలఁగలు ♦ బట్టినయట్లు
నానవతా ఋాపని ♦ చర్చింపరాదు, వారపాచ్చెముగడ నా♦సరపెల్లులట్లు
మెలఁపున లెఱుఁగుమ♦రిల నాఁగరాదు, జొచ్చికట్టుడు గల్ల ♦ జూదరులట్లు
ఐదవాపఁ గుంపింప♦గా మున్న లేదు, విడచినఁ బాయమ♦ర్వడి జేగలట్లు
పట్టింప వెంబడి ♦ బసరింపరాదు, పట్టి కట్టాడు దు♦గ్వడిఁ దిగెలట్లు
జేలన్గ్గఁబిచ్చి♦తిమి నాఁగరాదు, వ్రాలుదుర తులలట్లు ♦ వరిగింజఁ జూపఁ
గావుఁ బెట్టి వే♦శ్యావిడంబనము, లావనితలమాటు♦లాటులు దుష్ట
భావముల్ పనసులు ♦ పరకించి మాడ, సేవము ల్గాక నం♦దెంతసుఖంబు. 1553

పండితారాధ్యచరిత్ర, పురా. పరి.

సీ. కర్త్రుకర్ణోత్ప్రేక్షలు ♦ వక్రోటుపన్నులు వింత,నయగారములు బహు♦నాటకములు
కింకుపిచ్చవిద్యలు ♦ పీకవన్నియలును, బెలుచఁదనంబులు ♦ ప్రేలుడములు
పక్షపాతంబులు ♦ వంకారిపోకలు, వలచిపొల్లములును ♦ పట్టిపనులు
కేవడంబులు సాళ్ళ♦గింపులు కిల్బిష,క్రీడనంబులు నడ♦కించుపనులు
గీ. కానుకోనకములు విడం♦బములుభ్రమలు, తేనిపచ్చిక లివిఁగూడి♦గ్గియుండిరి దుష్టగుణంబులప్రోవులు ♦ ద్రోహమతులు, వారకాంతలఁ దడవిన ♦ వచ్చుఁ గీడు.

పాండురంగమాహాత్మ్యము, ఆ 3 పద్య 45.

క. లంకెయును బీరకాయయు, ముంజెయు బాల్యమునఁ జాల♦ మోహముఁ గొలుపున్
మంజులగతి నుడిపినవెను, కం జూడరు ముట్టఁబోర♦గద నరు లెందున్.

సీ. పనఘనాకర్ష ♦ప్రాంతంబు స్వాంతంబు, వ్యర్థమాయామయవ♦వ్యసనరసన
శతపత్రసన్నిభ♦సదనంబు వదనంబు, పలుబోజుఁగులచొంగ ♦ బావిమోవి
పల్లవశ్రేయాదన్య♦హాణులు పాణులు, కుటిలాభావితతుల♦కొప్పు గొప్పు
కృత్రిమగుణాగ♦గేహంబు దేహంబు, స్నిగ్ధసంఘంబుల ♦ సజ్జబొజ్జ
గీ. పంచపాయకఘోర♦పంచరోగ, యాతనాభూతమాయా ప్ర♦యాసపథిక
.... ముకుపాని ♦ ...., గనుఁగొనఁగ వేశ్య హేయభా♦జనము గాదె.

సీ. లక్షుణ్ణగుణవిన్న♦లక్షణం బరయక, సరసపదార్థముల్ ♦ సంగ్రహించి
స్ఫూర్తినం ముకవ ♦ వెఱ పింతయును లేక, గుణనిర్ణయ నిరూఢి ♦ గనుఁగొనక
యవిస్పష్టములకు నో♦ చుక సంధి విగ్రహ, ప్రాణహాని విచార ♦ పదతఁదక్క
భావం బెఱుంగకఁ ♦ బండితోత్తములతోఁ, గలయ నొల్లక మహా♦కవిత నాని
సీ. యతులఁ బోనాడి మూర్ఖసం♦తి వహించి, తినుగు వెలభామజీవన♦స్థితి గలఁపఁ

శుకవికృతకావ్యరూపానుగుణము పూను, నరసిచూచిన నిస్సారమగును పిదప.

చంద్రరేఖావిలాపము, ఆ 2.

మ. ఒకనిని విన్నదాఁక మదినొక్కరుపైఁ దలఁపైనదాఁక వే
ఱొకనిఁ గన్నదాఁకఁ దమ నొక్కఁడు పైకొని పోవుదాఁక నొం
డొకనిఁ దప్పఁజూపి తగులూడ్చుకొనంతటిదాఁక మిండచే
రొకము చెల్లుదాఁకనె సరోరుహలోచనలందుఁ గూరుముల్. 1558

క. మధురము లూనెడు నాలుక, విధురమతిం బులుసుగోనఁగ వేడుకపడున
ట్లధిపుఁడగు విటునిఁ గూడియు, నధముని మదిఁ గోరకుండ దంగన యెట్లున్.

తే. కువిటుఁదగిలినది చాటుగానదుగాని, వెలసతికిఁ గూర్మి రసికుపై విలుగుఁదలఁచు
హేయమగుచుద్ది మెక్కఁ దిందుఁగాక, యెందుశునకంబు నవనెయ్యి యిందు నెట్లు.

తే. విటుఁడు రోయిచ్చి వేశ్యని లుప్పటయె కాని, యొరులఁగోరదు గుణమెట్లు నుదుపలేఁదు
డొల్లుగీరంబు నాకట్టఁ జెల్లుఁగాక, డొల్లుగుణశుద్ధి మాన్పంగఁ జెల్లునెట్లు.

సీ. ధనమాస వేఱొండు దలఁపదయేనది, జలజలోచనకు నాపదపుఁగూర్మి
ఘనునొద్దనుండియుఁ దనకాసపడియె నేఁ, బోలఁతుకకదియె యూర్పైకఁకూర్మి
తగిలినచో నెల్లఁ దహతమానొందెనేఁ, బోటికి నదియాలనాటుఁగూర్మి
తనకట్లు కెలనికిఁ దనమేలు మాపునేఁ, జేడియ కదియు వైశికపుఁగూర్మి

తే. తనదు పైత్యభ్రమంబున ధరయుఁదిరిగి, నట్లు యగు నంగి విటుని మోహమునఁదోఁచు
గాన నిక్కంపుఁగూరిమి గణికయందుఁ, బొరయ దిలఁ బొచ్చెనేసది తెరువు పెసర.

కవికర్ణరసాయనము, ఆ 4 ప 114-121.

సీ. అర్థప్రమోషణాయత్తంబు చిత్తంబు, బహువృషాభాషణాభ్యసనరసన
యాజన్మపశ్యతోహారములు కరములు, ప్రచురహేయాశనభక్షికుక్షి
సంతతాన్యాయప్రచార మాచారంబు, మతకంపుమాయల మనువుతనువు
సకలవర్ణోచ్ఛిష్టసదనంబు వదనంబు, వితతకుతర్కాభివృద్ధిబుద్ధి

తే. అంగజవ్యాధిఁ గడు పుచ్చి నట్టివిటుల, యాత్మజలపూరముల తెట్టువల్లపుట్టు
హేయభాజన మెన్నిట నెన్ని చూడ, వేశ్యజన్మంబు జన్మమే విప్రవర్య.

ఉ. కాకులు రావిపండ్లు దిని క్రక్కఁ శిలామయదేవమందిరా
నీకములందు రావులు జనించును సజ్జనచిత్తవృత్తి య
వ్యాకులలీల తాలిగుండి వంటిది లోకములోన వేశ్యలుం
గాకులవంటివార లటు గావఁ బ్రమాదము చేరనిచ్చినన్. 1564

క. లతకూనల జవ్వనమున, వితతంబుగ వార్ధకప్రవేశంబైనన్

శితకంచుకంబు లూడ్చిన, కృతకకుచముల్ వారసతులు ♦ కేవల మగుదుర్.

వైజయంతీవిలాసము, ఆ 2 ప 75, 83, ఆ 3 ప 124.

సీ. పడఁపుఁబూఁబోఁడికి ♦ బత్తి యొదుపుచుక్క, పణ్యాబ్జపాణికి ♦ భాస దవ్వు
వెలవెలందికి విట ♦ వీథిపై దయసున్న, వారవామాక్షికి ♦ వావి తవళి
వెల్లాటకత్తియ ♦ కెల్ల నంటు హుళిక్కి, గణికామతల్లికిఁ ♦ గానివావి
లంజకుమర్యాద ♦ లాగు దుత్తూరంబు, వేశ్యకు సత్యంబు ♦ వీఁక దుద్దు
గీ. నాగవాసంబునకు వర్త♦నంబు టుస్కి, సూళియకుఁ బ్రేమబద్ధు భో♦గాల[illegible]
కిని కృతజ్ఞత యట్టిట్టుఁ♦ గనుక వెనుక, వెనకవలదు రూపాజీవ♦ విశ్వసనము.

బహులాశ్వచరిత్రము, ఆ 5.

క. ఏరీతివారు చెందిన, నారీతిఁ దవీయరాగ ♦ మందెడి నారా
వారాంగనయది సాక్షా, త్కారపుఁ బటికంపుబొమ్మ ♦ గాఁబోలుఁ జుమీ.

కావ్యాలంకారసంగ్రహము, ఆ 2 పద్య 22.

మ. సకలోచ్ఛిష్టము మోవి వావియన లే♦శంబైన కారాదు మ
చ్చికచే నెల్లపదార్థముల్ గొనుటయే ♦ చిత్రవ్రతం బెన్న మా
రకథాలాపములే సువిద్య బహుజా♦రశ్రేణితోఁ గూడ వా
రకథాధామము జీవనమ్ములకు వి♦ప్రశ్రేష్ఠ యేవేళలన్. 1568

భార్గవపురాణము, ఆ 5.

మ. అవివేకైనన్ జడుఁడైనఁ బంగయినఁ జీ♦కైనన్ మహారోగియై
న విమూఢాత్మకుఁడైన రోయక పది♦న్మాకల్పలాభస్పృహన్
సువిలాసంబగు మేనొసంగు వెలయిం♦తుల్లోభ్యతే జ్ఞానక
ల్పకనీవల్లికుఠారము ల్సురభిమ♦ల్లా మానినీమన్మథా. 1569
మ. అలరు న్నాక మనోహరంబులయి వే♦శ్యావక్త్రము ల్దుర్విటా
దు లనేకుల్పవిగోష్ఠిశ్రోణి విషవ♦న్మాష్యంబులై నట్టి యెం
గిలిమూకు ల్గనియేల ముద్దుగొనఁ ద♦ర్కించు న్గుణస్థానముల్
గలచారిత్రఘనుండు శ్రీసురభిమ♦ల్లామానినీమన్మథా. 1570

భర్తృహరిసుభాషితము, ఎ. బా. ప 58, 60.

ఉ. విడువక పుట్టుగ్రుడ్డునకు ♦ వృద్ధశరీరికిఁ గుష్ఠరోగికిన్
జడునకు జాతిహీనునకుఁ ♦ జారునిజాంగము లొక్కరూపకై
కడునడి నిచ్చు వారిభుణ ♦ కల్పలతల్ విదళించుకత్తులం
బడుపులుగంతులం దనదు ♦ భావముఁ జేర్చునె యెవ్వఁ డేనియున్. 1571

క. జాగరభటచోరచేటక, చారనటప్రభృతినీచ♦జననిష్ఠీవా
ధారశరావము వార, స్త్రీరమ్యాధరము సంస్పృ♦శింతురె కులజుల్. 1572
భర్తృహరిసుభాషితము, ఏ. ఎ. నీతి. పద్య 57, 60.

క. తొలినెలదొరగాఁ జూతురు, మలినెల చనవునను మగని ♦ మాఱుగ నామై
గలనెల సేవకుక్రియఁగాఁ, జులకన సేయుదురు జార♦సుదతులు విటులన్.
నీలకుంతలీవిలాసము, ఆ 1.

క. ఉల్లిపలెఁ బెక్కుపొరలై, సల్లివలెన్ నిద్రచెఱచి ♦ సమ్మినదాఁకన్
బిల్లివలెఁ గాళ్లఁ బెనఁగుచు, వెల్లివలెన్ గడవఁ బాఱు ♦ వేశ్య ధరిత్రిన్. 1574
శృంగారమల్హణచరిత్ర, ఆ 2.

సీ. భోగినుల్ కపటాసు ♦ రాగసంపాదిత, జీవనల్, ఘోరదు♦శ్శీలఖనులు
వైభవ్య మెన్నఁడు ♦ బాధింపకుండవ, ర్తింపవిలాసినుల్ ♦ క్రూరహితలు
దుష్టచేష్టితములు ♦ దోషంబులేదంద్రు, దుర్నయనిర్ణయ ♦ దుర్నివార
లతులలుహామోహాయ ♦ లభిమానశూన్యలు, కరుణావిహీనదు♦ష్కామమతులు
గీ. బాలఖేయమిందుకయుతేని ♦ రాజవదన, లట్టివారలఁ గామించి ♦ యాటపాటు
లనుదు నామోదముంబొంది ♦ స్వార్జితమును, జిల్లివ్వగనెంచి వెచ్చింపఁ దగునె.
హేమసుందరోపాఖ్యానము.

క. కొంకక పల్లఁ జదివినఁ, జక్కనివాఁడైన రాజ♦చంద్రుండైనన్
మిక్కిలిరొక్కము లియ్యక, చిక్కదురా వారకాంత ♦ సిద్ధము సుమతీ.
క. పులిపాలుదెచ్చియిచ్చిన, నలవడఁగా గుండెగోసి ♦ యరచే నిడినం
దలపొడుగుధనముఁ బోసిన, వెలయాలికిఁ గూర్మిలేదు ♦ వినరా సుమతీ.
క. వెలయాలివలనఁ గూరిమి, గలుగదు మఱిగలిగెనేని ♦ కడతేఱదు గాఁ
బలువురు నడచెడుతెరువునఁ, బులుమొలవదు మొలిచెనేని ♦ పొదలదు సుమతీ.
సుమతిశతకము, ప 40, 55, 83, 100.

స్త్రీపురుషజాతులలక్షణాదులు

సీ. తనువుపూర్దవమును ♦ మనసుచాంచల్యంబు, తనివిదీఱమియుఁ జి♦త్తినికి నమరు
ఘనుస ... ద్వంద్వంబు ♦ కఠినాంగకములును, దృఢమగు ... హ♦స్తినికి నమరు
ఇట్టి ... ♦ నిరుపేదకామును, గినుకయు నరయశం♦ఖినికిఁ దొరయు
సగసంపుఁజేఁతలు ♦ చతురసంభావణల్, మృదువర్తనములు బ♦ద్మినికి మెఱయు
గీ. పద్మవువాసనయును ... ముదముకంపు, నింపుగంధంబు ... కచప♦ద్మంపుఁ దావి

వలమవలరసములకు ♦ ల్వమసతోడ, సంద్రము కామకళావేశ ♦ ముగ్ధ యనంబడు. 1579

సీ. కన్నులు త్రిప్పుచు ♦ వన్నెలు పచరించు, రూపుఁ జూపుచును ఘ ♦ ద్రుండు నగుచు
నెనరించిపెట్టఁగక ♦ యీవిరోంతేనిచ్చి, తనయిచ్చ నెపుడు ద ♦ త్తకుఁడు గొనుచు
మందుమంత్రంబులు ♦ మాయలు పచరించి, ఖంతించి కూచిమా ♦ రుండు తగుచు
మనసులు కరఁగించి ♦ మర్మజ్ఞుఁడై ప్రేమఁ, జేలించు సతులఁ బాం ♦ చాలుఁ డెపుడు
గీ. భద్రకుఁడు కూవెచిత్తిని ♦ ప్రాణవిభుఁడు,హస్తినికిద త్తకుఁడుమని ♦ పాదుఁడుమిగాఁ
కూచిమారుండు శంఖిని ♦ కూర్చుప్రియుఁడు,జాలఁబద్మిని మెచ్చుఁబాం ♦ చాలుఁ డెపుడు
క. లోలల భద్రకువిధమున, బాలలఁ బాంచాలురీతిఁ ♦ ప్రౌఢల నెల్లన్
జాలఁగ దత్తకుగతి జవరాలిం దగఁ గూచిమార ♦ రమణుఁడుగవయున్. 1581

సీ. పరకాంతఁగూడని ♦ పతి యనుకూలుండు, తరుణికి మెలఁగు నేఁ ♦ బోరిలోనుండు
దక్షిణుం డాత్మనం ♦ దజెసరిగాఁ జూచు, నపరాధియయ్యుఁ గీ ♦ డాడు ధృష్టు
విటుఁడు వేశ్యలయిండ్లు ♦ వెదకి త్రుమ్మరుచుండు, మతసేవకుఁడు పీఠ ♦ మర్దకుండు
నాగరకుఁడు పర ♦ స్త్రీ రమణాపేక్షి, కుల విహావకుఁ డప ♦ హాస్యకారి
గీ. అరయ పారికపతికెన ♦ యైనబోటి, చతురభావలఁ జతురిక ♦ చాలప్రౌఢ
సతులఁ బతులను గూర్పసం ♦ చారనిపుణ, తిరుగు నేపనులకు నుదూ ♦ తిక ధరిత్రి. 1582

సీ. బాలయయ్యును కళా ♦ ప్రౌఢిఁ జూపు విదగ్ధ, యొకపాటి యొఱుక నైనై ♦ నుండు మధ్య
యౌవనంబునవుండి ♦ యతిమూఢయగు ముగ్ధ, పరుషంబు లాడెడు ♦ పడఁతి పరుష
అలుకైన కరఁగెడు ♦ నంగనామణి శ్లథ,ఘనయను సతి యతి ♦ కఠినగాత్రి
యలిగి కీర్పడకుండు ♦ నట్టికోమలి ధీర, పతిభక్తి గలిగిన ♦ సతి స్వకీయ
గీ. జాగ పరకీయ యనియెడు ♦ చపలనేత్రి, విత్తమంతయు లోఁగొని ♦ వెడలఁద్రోయు
... ... వారకాంతలలామసా ♦ ధారణాఖ్య.

సీ. ఆచారధీసుగు ♦ ణాన్వితమునిసత్వ, నలినద్విరయొకోరు ♦ నాగసత్వ
భూతసత్వయు నెంచఁ ♦ బొందదు సంతుష్టి, జడమలినాంగిపి ♦ శాచసత్వ
గంధర్వసత్వ ♦ కన్యానిధి పాడఁగ నేర్చుఁ, దలఁక దేవసులకు ♦ దైత్యసత్వ
శృంగారవతి కోమ ♦ లాంగి కిన్నరసత్వ, యాధిపుఁ బోషించును ♦ యక్షసత్వ
గీ. జపతతో మందు సతి విప్ర ♦ జాతి దరయ, నధిక రాజస నృపజాతి ♦ యగు లతాంగి
విమలగుణ వైశ్యజాతిసా ♦ ధ్వీలలామ, చతురయగు నన్నిటను శూద్ర ♦ జాతిలలన.
సీ. స్వాధీనపతిక ని ♦ జాధీనపతునిగా, మెలుపంగ నేర్చిన ♦ మీననయన
వాసకసజ్జిక ♦ వరుని రాకకు నేను, నిల్లుశృంగారించు ♦ నిందువదన
... గలసిన ♦ పతి చిహ్నములు జూచి, వగచుఖండితయను ♦ వనజగంధి

రమణుండు వేళకు ♦ రాకున్నఁ బొగిలెడు, నది విరహోత్కంఠిత ♦ యనఁగఁ దాంగి

గీ. పోరలుఁ బ్రోషితభర్తృక యెడ ♦ యున్న పతికి, వలరుఁ గలహాంతరిత నాథు ♦ నలిగి త్రోచి
ప్రేఁగుఁ బతినిచ్చఁగానక ♦ విప్రలబ్ధ, మఱవ కభిసారికాఖ్య గ్రు ♦ మ్మరును నిచ్చ.

శృంగారమల్హణచరిత్ర, ఆ 2.

సీ. పూర్వయామమునందు ♦ పొలుపొందఁ జిత్తిని, మనసిచ్చి యాకూచి ♦ మారుతోడ
హస్తిని రెండవ ♦ యామంబునను బ్రేమ, దళుకొత్తగాను ద ♦ త్తకునితోడ
మురనిమూడవయామ ♦ మున శంఖినీభామ, యలరుచు భద్రనా ♦ యకునితోడ
నాలవయామంబు ♦ నను పద్మినీకాంత, చతురతదనరఁ బాం ♦ చాలుతోడఁ

గీ. గలయువిధమున నాల్గుజా ♦ ములకు నాల్గు, జాతులేర్పడఁదదనువే ♦ షములభావ
ములను దద్ధర్మములఁగుణాం ♦ బులవహించి, శౌరితోఁ గుబ్జ క్రీడించు ♦ జాణయగుచు.

కుబ్జాకృష్ణవిలాసము, ఆ 2.

సీ. మగపోఁడుములు గల్గు ♦ మానినీరత్నంబు, కెడవునుండిన మద ♦ కీరవాణి
వ్రతమధ్యమందున్న ♦ వనితాశిరోమణి, పగలు తాఁజూడని ♦ పద్మగంధి
తనకన్న నిడుమూ ♦ త్రినముద్దువగలాఁడి, జవ్వనం బెడలిన ♦ రవ్వలాఁడి
పూపప్రాపులచిన్ని ♦ రూపంబుకన్నియ, కులధర్మ మెడలిన ♦ కోమలాంగి

గీ. వేఁడిచే మాఱుపడియున్న ♦ విద్రుమోష్ఠి, దుఃఖసంతాపమొదవిన ♦ తోయజాస్య
మదిని బగగల్గువగలాడి ♦ ... కెళిఁ, గాని విసేపథ్యయగుదానిఁ ♦ గూడరాదు.

యామినీపూర్ణతిలకావిలాసము, ఆ 5.

సీ. కలుద్రావి యరచొక్కు ♦ గవిసినకమలాక్షి, దూరంబునడచిన ♦ తోయజాస్య
యొకనాటివేఁకిమై ♦ నొదవినయంగన, నాట్యమాడలసిన ♦ నాగయాన
నాల్గెల్లు గడచిన ♦ నారీశిరోమణి, గర్భమై యార్నెల్లు ♦ గలుగుకాంత
కోపంబుమగవిపైఁ ♦ గొన్నలతాతన్వి, విరహాంతమునఁగూడు ♦ విద్రుమోష్ఠి

గీ. బిడ్డగన్నట్టి నెలనాళ్ల ♦ భీరుమధ్య, మొదలబాలిపొకనుండిన ♦ ముద్దరాలిఁ
జేరునప్పటిసౌఖ్యంబుఁ ♦ జెప్పఁటకుమ, నించువిల్తుండు నింద్రుండుఁ ♦ నెఱుఁగలేరు.

కొక్కొకము, ఆ 1.

సీ. గండోపలంబున ♦ కంటె నొక్కొకవేళఁ, గాఠిన్యగుణమును ♦ గలిగియుండుఁ
దులలేని మేఘకాం ♦ తులకంటె నొకవేళ, నానావిధావృతుల్ ♦ పూనియుండు
శంపాలతికకంటె ♦ సగవి నొక్కొకవేళఁ, గడఁగి దృశ్యాదృశ్య ♦ గతులనుండు
నవ్యశిరీషసూ ♦ నముకంటె నొకవేళఁ, ఘనమార్దవంబును ♦ గలిగియుండు

గీ. గాని ప్రీడాభరంబులు ♦ గలవొ లేవొ, నళినగంధులచిత్తముల్ ♦ తెలియ వశమె
... ... మహాలక్ష్మీపరిణయము, ఆ ౬, పే 149.

తురగజాతిపురుషలక్షణములు

సీ. శిరము సరిగనుండి యొయారి ◆ చెవులును ముఖమును, గడుపును బండ్లును ◆ గన్నులు సన్న
ములు నాభికరకక్ష ◆ ములు సమభుజములు, బొండైనక చభరం ◆ బును గలాండు
శోపవక్రిము లెన్న ◆ చూపులు పిక్కలు, నిడువాలు గన్నులు ◆ నిడుపు గోళ్లు
గంభీరమధురవా ◆ క్యములు తిన్ననినడ, లాంగలి పెద్దని ◆ ద్రాలగుండు
ఆ. క్రోధసత్యవాది ◆ బహుభోగనిరతుండు, మెఱపుమేను తృష్ణ ◆ మిగుల గలదు
చలువలుగు నొడలు ◆ చపలచిత్తుండు, ... ◆ హయసముండు.

వృషజాతిపురుషలక్షణములు

సీ. అతివిశాలోన్నత ◆ మగు మస్తకము మెడ, వలము వక్త్రాలకం ◆ బులు ఘనములు
చెవులు చక్కని నిడుద ◆ చేతులు కూర్మోదరముక రాంగుళులు న ◆ ఖములు తెలుపు
లోహితాస్యక్షేత్రము ◆ లలసయానము మంజు, భాషలు త్యాగియా ◆ పదలకోర్పు
వాకలి పెద్దని ◆ ద్రాసక్తుడును సత్త్వ, శాలి శ్లేష్మకుడుల ◆ జ్జావిహీని
గీ. క్రోధవయము సమధిరుధి ◆ రంబు గలుగు, శేను కారంబు వలపగు ◆ మానినుల గని
కరగువాడగు వాడు ... ..., అతడు వృషజాతిపురుషుండ ◆ ...

శశిజాతిపురుషలక్షణములు

ఉ. కోమలకాంతి పల్లవమ ◆ యంబు శరీరము సుందరంబు వ
క్షఃస్థలి మూర్తి యల్పసమ ◆ దంతము లింపగు వాక్కు పూర్ణసం
వేదనకోకశాస్త్రచర ◆ ణంబులు హాసములన్నమించు లో
... మెయి ◆ తామరకంపు శశంపుజాతికిన్. 1792

కళలు

... పాద్యమి ◆ యంగుష్ఠమునందు, విదియపాదంబుల ◆ వెలసియుండు
... గుల్ఫమునందు ◆ దగు చవితి వోడను, పంచమి కటియందు ◆ బరగియుండు
... నాభియందు ◆ సప్తమి నురమున సప్తమి ... ◆ నవమియందు
... ◆ నయు నొప్పదశమిని, కంఠమూలములందు ◆ గలిగియుండు
... ◆ బదిరెంట నధరంబు, పదియమూండు కనులు ◆ బదియు ...
... ◆ దివిజప్రస్తమునాడు, తలను నెప్పుడు ◆ కళలుండ్రు.

కొక్కోకము, ఆ 1.

చతుష్షష్టికళలు

చ. తలఁపనియోపరిష్టమును ♦ దంతనఖక్షతసంప్రవేశనం
బులును గళస్వనంబులును ♦ బూరుషలీలయుఁ జుంబనంబు గాఁ
గిలియును నాఁగ నెన్మిదిటి ♦ కింగలదొక్కటి కన్ని సేసిరై
యాలవదుచిత్తజాతికళ ♦ లర్వదినాలుగు లెక్కఁ జూచినన్. 1594

షోడశకలాస్థానములు

సీ. తల యురస్స్థలి వామ ♦ దక్షిణకరములు, పలి...లూరు లా ♦ వర్తనాభి
ఫాల మధర నితం ♦ బస్థలంబులు వీఁపు, చంకలు ... ♦ జరణతలము
లాదిగాఁ గలపది ♦ యారుస్థానములను, బ్రతిదినంబునఁ బంచ ♦ బాణుఁ డుండుఁ
గాపున స్త్రీలయం ♦ గంబుల శుక్లపక్షము లెక్క కృష్ణప ♦ క్షములఁ దిగుచు
గీ. మిటులు తలములు పదియారు ♦ విస్ఫులింగ, ఘానములుగాఁ గఁ జూచియ ♦ స్పష్టిఁ దలఁచి
పొందవేర్చిన మోహంబు ♦ బాడముచుండు, తయణివలపించుమందులు ♦ దలఁప నేల.

స్త్రీపురుషకలాస్థానములు

సీ. అంగుష్ఠముఖమున ♦ నఱకాలియందున, మడిమను మోకాలి ♦ ముదముసందు
... ... నాభిని ♦ యురమునఁ ......, గక్షభాగంబున ♦ గండమునను
జెక్కున నధరానఁ ♦ జెలువార జొప్పను, నుదుట శిరంబున ♦ మదనుఁ డెలమి
శుక్లపక్షమునందు ♦ సుదతుల కెల్లను, బాద్యమిాతిథులను ♦ బలము కెక్కు-
గీ. వామభాగంబునందుండి ♦ వలపటికిని, బోవు బహుళంబునందునఁ ♦ బురుషులకును
వామభాగంబునకు డిగ్గు ♦ వగుసనోఁడ, ...

స్త్రీకలాస్థానములు

మ. పెనుబ్రేలన్ పదగుల్భజానుకటినా ♦ భీభాగభాగాంతర
....కకుంబులఁ గర్ణగండరదనా ♦ సానేత్రనాళోత్తమాం
గనిరూపంబుల నెక్కు డిగ్గుఁ గలయాఁ ♦ గా శుక్లకృష్ణంబులన్
దినమున్ మన్మథుఁ డంగనాజనములన్ ♦ దేలించువాఁ డాదరై. కొక్కో, ఆ I.
గీ. నఖిమయమంగుష్ఠపదగుల్భ ♦ జానుజఘన, నాభ్యురస్స్తనకక్షకఁ ♦ రసుకపోల
దంత ల్లాక్షిఫాలమ ♦ స్తకశిరోజ,ములు ప్రతిపదాదిగలకళా ♦ స్థలములంటి.

హంసవింశతి, ఆ 5 ప 147.

విరక్తస్త్రీలక్షణము

ఉ. చూడదు వాని వెచ్చెలిని ♦ జూపానరింపదు పిల్చి రేని మా-
ట్లాడదు పాన్పియందు తను ♦ నంటక బాసిన సంతసిల్లుఁ దాఁ
నూడినఁ గంటకించు తను♦ గూలతలేక విరక్తి కాంత మో-
మోడదు చుంబనంబునకు ♦ నోర్వదు నిద్దురవోవు పాన్పునన్. 1599

స్త్రీలవలపునెఱిఁగెడిలక్షణములు

చ. పెదవిఁ గదల్చుఁ గన్నుఁ గవ ♦ పెంపెసలారఁ బిఱుందుఁ జూచుఁ బ-
య్యెదవిదలించుఁ ... జ♦యల్పడఁ గొప్పునను న్రొవ్విరుల్
చెదరినఁ బల్మఱున్ దుఱుముఁ ♦ జెక్కునఁ జెన్మటనించుఁ జీరకొ-
ల్లెదరినఁ జక్కఁగట్టుఁ జప♦లాక్షి మనోహరమూర్తిఁ జూచినన్. 1600

పరవశత్వలక్షణము

క. కొసరన్ బల్కులు బల్కుచు, విసువక తహతహపాటించు ♦ విహ్వలతగు మది
రస మొలుకన్ గనుమూయుచు, నసురై పరవశతనొందు ♦ సంగమ ....

వయోలక్షణము

క. పదియాఱు బాలయను ముప్పదియగు పెలజవ్వనికిని ♦ ప్రౌఢయగు నైదున్
బదియేఁడను నటమీఁదటఁ, దుదియేఁడులు లోలకయ్యెఁ ♦ బోడ్తోవగుసన్. 1602

కాకోల్కికము, ఆ 1.

దుష్టస్త్రీ

సీ. అత్తమామల కెను♦రాడు దుశ్చారిణి, పాతివ్రత్యము లేని ♦ వాడుపడిన
గొండెలుగొంపులు ♦ గూర్చు పాతకురాలు, బలిభిక్షు మిడని ని♦ర్భాగ్యురాలు
మగనితో సేవేళ ♦ జగడించు జగజంత, పసిబిడ్డలను దిట్టు♦ పాపజాతి
దీనికై దాసులు ♦ తెగసేయు నట్టి గొట్టిళ్ళకమ్మలు తెచ్చు ♦ ముల్లమారి
గీ. కాముఁ బ్రాణంబుగాఁ జూచు ♦ కష్టురాలు, బరవగూయలుకూయుద♦బ్బరలజాని
కెలని వేఁడు సహింపని ♦ గిల్బిషంబు, దీనికై నీవు కనికర♦మూనఁ దగునె.

శ్రీరంగమాహాత్మ్యము, క. ప. అ 5.

ఋతుమతి

చ. ఋతుమతియైనకాంత మది • నెమ్మియుఁ గోపము లేక శాంతయై
కుతుకముతోడ నేమియును • గోరక నాథుని మీఁది కూర్మిచే
సతతము భోజనాదులను • సంతసమందుచు నిర్మలాత్మయై
యతిముద మొప్పఁగా దగు ర • హస్యనివాసమునందు నెయ్యెడన్.

క. బాలిక ఋతువగు తిథికిని, నాలవదివసమున మజ్జ • నముగాఁగఁ దగున్
బాలిమిమీఱఁగ నత్తఱి, వాలుఁగ నభ్యంజనాది • వైభవలీలన్. 1605

ఉ. ఆలలితాంగి యత్తఱి స • మంచితనవ్యతరాంబరావళుల్
తాలిమితోడఁ గట్టుకొని • ధన్యత మేలివిభూషణావళుల్
చాల ధరించి నాథునిద • సం దగ నిల్చి మనోనురాగియై
మేలి... ప్రసంగముల • మేలములాడుచునొప్ప నయ్యెడన్. విజ్ఞానప్రదీపిక, ఆ 2.

సీ. మనుదానుకడకుఁ బో • యినదినం బాదిగా, దెచ్చుకదినమును • దినము లెన్న
మధురముల్ ప్రియమైన • నూని భోజనవేళ, సారెకు, నావమ • చ్చెల్లు మెసవు
దురమున నొకపువ్వు • దురమునెచ్చెలి నెన్నొత్తు, తెరవ పుష్పవతివై • తవనభ్రమయు

....

గీ. వెలిసి కానున్న వనచు న • వ్వనరుహాక్షి, యంతనెలవైన ఋతువైన • యాత్మజయును
తాను మహాన్నాళ్లనూఁడేండ్లు • గానగడఁపి, నాలవదినంబునందు స్నా • నములుఁ జేసి
దశావతారచరిత్ర, ఆ 6.

స్త్రీవశ్యౌషధములు

సీ. నల్లేరుకణికకం • దము తేనె వసనూరి, లేపించికూడిన • లేమవలచు
కరకకాడి యుసిరి • కలుకోష్టుపాలచే, నూరిపట్టించిన • వారిచేరు
తెలిగారమును నెత్తి • విసెన్నాలు నిజతనూ, జలముల నూరిడ్డఁ • జెలియ కలియుఁ
గలుగొట్టునీరావు • కాల్మడిచే నూరి, విడెములోఁ దగిలింప • వెలఁది చిక్కుఁ

గీ. గూర్మిజిల్లేడు నూరిని • గోళఫలగ,సమునను మెదించి వత్తిగాఁ • జక్కఁజేసి
కుసుమనూనెను దీపంబు • బోసఁగఁబెట్టి,చూప లోనౌదు లేటువంటి • సుదతులైన.
హంసవింశతి, ఆ 5 ప 132.

పురుషవశ్యౌషధములు

సీ. గంబూరమును జాజి • కాయ లుమ్మెత్తవిత్తులు మర్లమాతంగి • కలువగడ్డ
పచ్చచిన్నులు కోష్టు • పచ్చికమంచెనుఁ, గమదము గుల్లసు • న్నమును రుద్ర

జడ వేసి వస ఖురా♦సాని వాసము ప్రదు,కడకోలుఁ గాడ నై ♦ గాయు చేయుట
నీరావు రజ్జు ♦ చేరి వమస్త్రుదు, గాల్మిడి గాతంటు♦ గాను నారి
గీ. కలియ గురుగింజలం జేసి ♦ గుళిక లమరఁ, జేసి నీడ నెయూరించి ♦ తీసి దాచి
యున్న యుండంత మదుపుతో♦ నొసఁగ నతని, కధికతరమోహమూనసా ♦ హంసయాన.

హంసవింశతి, ఆ 5 ప 152.

సీ. ఈజారశీలుని ♦ నేజారవనితయొ, వలపుమందు ఘటించి ♦ తలకుఁ బ్రామి
కుక్క పాలును నత్తి♦ గుల్ల బూడిద తొండ, మాంసంబు యుట్టిన♦ చుర్చు ద్రాటి
బూడిద జిల్లేడు ♦ పువ్వు తామరదుంప, లోనఁగూర్చి బెల్లము ♦ లోనఁగూర్చి
కలిపి రంభఫలంబు ♦ గదియించి తినిపించి, మఱపించె ముందుండు ♦ మంచిగుణము
గీ. గాకయుండిన నిట్టివి♦ కల్పగుణము, లంటియుండును రొట్టిచె♦ నంటి కైన
నతని జన్మంబు తలిదండ్రి♦ యతుక మడఁచెఁ, గులమునెడు వృక్షువాటికి♦ గొడ్డలయ్యె.

నీలకంఠలీవిలాసము, ఆ 1.

నఖక్షతములు

క. శుకతుండంబులఁ గింశుక, ముకుళంబులఁ గేరువాఁడి ♦ మొనలై నఖ
ప్రకరము వఁ జిమ్మ నచ్చెలి, చికిలద్దముఁ బోలు మిసిమి ♦ చెక్కులఁ బొఁదన్.

సురాభాండేశ్వరము, ప 118.

క. చంద్రార్ధరేఖ లిరుగడ, సాంద్రతఁ గొని కొనలువరుస ♦ సంగతి జేరన్
చంద్రాస్య కలర నిడె కవి, చంద్రుం డివి మండలప్ర♦ చారము లనుచున్.
ఆ. నాల్గు మూడు రెండు ♦ నఖరేఖ లంగన, ఘననితంబజఘన♦ కటుమగాంల
ముల లిఖించి లక్ష్య♦ ముల జూడుఁ మనెఁ బద్మపత్ర నేత్రినుముద♦ పత్రములకు.

యామినీపూర్ణతిలకావిలాసము, ఆ 5.

దంతక్షతములు

చ. పలుమొన లంటనీక మను♦ పారఁగ వాతెఱఁ గ్రొవ్విరి మూషకం
బలవడెనంచుఁ గెంబెదవి♦ నంటుఁగఁ జల్మాన తేర్పరించి సాం
పలరఁగ సత్ప్రవాళమణి♦ యంచు రదాంశుకమూలమందు గుం
పెల నొక గంటిపంటనిడి ♦ బిందుక మంచు వచించె నెంతయున్.
క. మాపుగ నధరము బల్మిన, లానుచుఁ దగఁ బిల్చి చూడు ♦ మప్పొగడ
మ్మాపకమిగి యనుచుఁ బలికెను, మానక జిల్హాణుఁడు నృపకు♦ మారికతోడన. 1615

యామినీపూర్ణతిలకావిలాసము, ఆ 5.

చుంబనములు

మొగమునముద్దు కెంబెదవి ◆ ముద్దు కనుంగవముద్దు లేఁజెతే
నగవునముద్దు పుంజూరద ◆ నంబులముద్దలికాళిముద్దు జల్
జిగిచనుదోయిముద్దు చెలి ◆ చేతులముద్దు నఖాళిముద్దగా
మగనికిమూతిముక్కుటిరొ ◆ మానినికిన్ గనుఁగొన్నముద్దులో! 1616

ముగ్ధాశృంగారము, పే 10 ప 31

తనమోవి ముదిత సిగ్గునఁ జుంబనము సేయ, దానిపై పెదవిఁ దా ◆ నానుకొనుచు
సుదతి నెమ్మోమున ◆ కెదిరించి తొలుతఁ గ్రమ్మఱి పానక మాని ◆ ముద్దు గొనుచు
కరములఁ గనుదోయి ◆ గప్పఁగఁ దనమోవి, దానినాలుక కొన ◆ నానని డుచు
వెనుక నిల్చి కరంబు ◆ లను బుగ్గలంటి సె, మ్మొగ మెద్ది చెలియుని ◆ ముద్దుగొనుచు
ముదిత సద్దము నిల్పి కె ◆ మ్మోవిఁ గొనుచు, భ్రాంతితీవ్యము గలవెంట ◆ బహుళరసాప్తి
చుంబనము నంటి స్ఫురితాభి ◆ తంబులును ఘటితంబు భ్రాంతితిర్యక్పీడి ◆ తంబులనియె.
ముదిత కెమ్మోవి యంగుష్ఠ ◆ ములను దిగిచి, పట్టి నాలుక బిగపి చుం ◆ బనముఁ జేసి
వినుతికెతాఖ్యపలక్ష్యంబు ◆ విద్యమోష్ఠి, తెలియుమనిపల్కెఁ గవిరాజు ◆ తేటపడఁగ.

• పలుమొన లంటక నాలుక, నలముచుఁ గెమ్మోవియధర ◆ నామక మనియొన్
లలి నిటుల నుత్తరోష్ఠము, నలముచుఁ జెలియుత్తరాఖ్య ◆ మనునని పల్కెన్.

• తనగదనష్పదనయుగంబును వనితాధరయుగంబు ◆ పుటము నిడి చుం
బన మొనరింపుదము సంపుటమని లక్ష్యముఁ జూపె బిల్హ ◆ ణాహ్వయుఁ డెలమిన్.

• అటులఁ జుంబించువేళ జి ◆ హ్వాంచలంబు, మోపెనను వదనంబని ◆ తెలియఁ బల్కె
కపటనిద్రయోనర్చి కాం ◆ తనపుడు వచ్చి, నటులఁ జుంబించె నిటప్రేమా ◆ ఖ్యమనుచు.
దర్పణంబులఁ దమనీడ ◆ తేర్పరించి, నదిసి చుంబించె ఛాయికం ◆ బిది యటంచు
దానిపోలికనున్న చి ◆ త్తరువుబొమ్మ, నొనరఁ జుంబించి క్రాంతికం ◆ బనుచుఁ బలికె.

• కనుదెరవాతెరకుత్తుక, ... చెక్కులను ముక్కు ◆ పక్కనిఘాలం
బనువుగఁ జుంబించుచు నివి, వనితామోహాన్వితము ◆ లైఖకు లనిరొమెన్.

యామినీపూర్ణతిలకావిలాసము, ఆ 5.

ఆలింగనములు

• **ఎదురుగను నిల్చి** నునుకోడల్ ◆ గదియ నీమ, జానువులఁ జుట్టిపట్టిస్పృ ◆ ష్టమునఁ బ్రాకు
తీగపోలిక కెమ్మోవి ◆ తేనెఁ ద్రాగి, వెలది భావింపు మిది లతా ◆ వేష్టితంబు.

చ. ఉవిదరో నాదుపాదమున ◆ నొక్క పదం బిడి యూరులందు రెం
డవపదముంచి ముంగుపున ద ◆ డంబడనిక భుజంబు లాని చ

స్తనగదియించి కౌఁగిలిడి ♦ కమ్మని వాతెఱఁ గ్రోలి చూడు మిం
పప్రోద బాల నీకుజకి ♦ నారయ వ్యక్తనిరూఢభావముల్.

క. విరిపాన్పునఁ దరుణీనిరాకరణాద్యవయవములఁ దాను ♦ గౌఁగిట నిడి బి
గ్గగముడుచుచు పిడచుచుఁ గవిసి,వసఁ దాని తిలతండులాఖ్య ♦ వైఖరి దెలియన్.

యామినీపూర్ణతిలకావిలాసము, ఆ 6.

బంధనామములు

క. ఆనతము నాభి నతమున, నానతతీరస్థితావ్యా ♦ యాత్తానితముల్
గా నైకవిధములని సన్మానముతోఁ దెల్పె బంధ ♦ మర్మము లెల్లన్.

సీ. ప్రేమాభిరామంబు ♦ గోముఖాంగోద్వేగ, పాదఘట్టనచక్ర ♦ పాదతురళి
మండలభ్రమణ నాగ ♦ సుకరసంపుటపద్మ, కార్ధపద్మక సమి ♦ తాంగకరణ
చంద్రార్ధవేణుక ♦ సర్వతోభద్ర సిం, హావలోకన ఘన ♦ హస్తలాఘ
వస్యందయుగ సాను ♦ వాతియంబరహాభా, రచరణ తుంగచ ♦ క్రభ్రమణము

గీ. లొప్ప బంధానుశాగముల్ ♦ మెప్పుగాఁగ, యోగములఁ జూపెఁ గృష్ణుఁడ ♦ త్యుత్క-
టముగ.

సత్యభామాపరిణయము, ఆ 3.

పురుషులుబూటకపుశపథములు

సీ. ధరణీతలవ్యోమ ♦ దశదిశల్ సాక్షులు, కలనైన నినా యఁ ♦ గంబుకంఠి
తరణిసుధాకర ♦ తారలు సాక్షులు, నీమాట గడువనే ♦ కోమలాంగి
పవమానవహ్నులై ♦ వస్వతుల్ సాక్షులు, పగనైన నినుదూరఁ ♦ బద్మగంధి
ఘోరాప్సరస్త్రీ ♦ మూతముల్ సాక్షులు, నిమిషంబు నినువిడ ♦ నీలవేణి

గీ. శాఖిసందోహములు సప్త ♦ సాగరములు, స్వాంతగంగానదీముఖ్య ♦ సకలనదులు
సాక్షిగా దెల్పుచుంటిని ♦ సౌఖ్యభావ, మొంది మనసిచ్చి పలుకవే ♦ కుందరదన.

చిత్రవతీపరిణయము, ఆ 1 పే 40.

క. కరముపయిన్ శిరముపయిన్, గురు...యుగ్మంబుపయిని ♦ గొబ్బున వేడ్కన్
గరము నిడి వట్టు బెట్టినఁ, బురుషుల నమ్మంగ వలదు ♦ భువి నెవకైనన్. 1630

సీ. కడుముదంబున వడ ♦ గండ్లు గట్టినమాట, వసుధలోపల మగ ♦ వారిమాట
యింపుమీఱఁగనుండు ♦ నేడుమూకులపాట, వసుధలోపల మగ ♦ వారిమాట
యెుకపథంబునఁ గడు ♦ నడురుపువ్వులతోఁట, వసుధలోపల మగ ♦ వారిమాట
జిగిగాజుగంధర్వ ♦ నగరమంచెలికోట, వసుధలోపల మగ ♦ వారిమాట

గీ. నైవలిని మస్యనుండెడి ♦ సైకతమును, జూచి వేషో పునీటిలోఁ ♦ జొచ్చినట్లు

గావున బహుపుత్రసమ్మిశ్ర♦ కాంతలకును, హాని ఘటియించు సమరతి♦ పల్కఁదగదె.

చిత్రవతీపరిణయము, ఆ 1 పే 18, 38.

బహుపత్నీకుఁడు

మ. ఒక కాంతన్ గొనువాఁడు యోగ్యుఁ డనఁగా♦నుర్విన్ వెలుంగొందు వే
ఱొక కాంతన్ గొనువాఁడు మధ్యముఁడునా♦నూహింపఁ జెన్నొందు నిం
కొక కాంతన్ గొనువాఁడు బానధముఁడై ♦ వ్యాసక్తిస్థితిన్ గాంచు నిం
కొకరీతిన్ బహుకాంతలన్ గొనినవాఁ♦ డున్మత్తుఁడై ద్రిమ్మరున్. 1683

చిత్రవతీపరిణయము, ఆ 1 పే 39.

గర్భాధానపద్ధతి

క. ఇకఁబుట గర్భాధానం, బాదిగ సంస్కారములు వ♦రాఖ్యను గనుచున్
భూదేవవంశజులు స్వస్మార్తముతో మంత్రపూత♦ముగఁ జేయఁ దగున్.

గీ. చాయ తగలిల్లనపై ఋతు♦స్నాతయైన, భామ రతి నెంతయు వేడుకఁ♦ బురుషుఁ డొంద
నందు సమతిథి నుదయించు ♦ నందనుండు, విషమదివసంబునందైన ♦ వెలఁది పుట్టు.

విజ్ఞానేశ్వరము, ఆ. బా. ప 12.

క. క్షితిపై నెలనెల కొక్కొక, ఋతువు గదా గర్భ మొదవ♦ స్త్రీలకు నదియే
మితమగు ఋతువు దప్పించిన, నతఁడు గదా పొందు భ్రూణ♦హత్య ధరిత్రిన్.

క. మూనాళ్లలోనుగా నే♦మానినితోఁ గూడినట్టి ♦ మనుజుం డెప్పుడున్
గా నరకకూపమునఁబడు, నానాళ్లకు నంటఁదగును ♦ నళినదళాక్షిన్.

క. మొదలగుపక్షము నన్మతి, యొదవగు నృతిమీఁదఁ బ్రేమ ♦ యుపిదల కెల్లన్
దుదిసకుంబున నించుక, యొదవగ నృతిమీఁద ప్రేమ ♦ యుర్వీస్థలిపై.

క. పడఁతికి నొకపక్షములోఁ, బొడమును గర్భంబు నటులఁ ♦ బొడమక యున్నన్
బొడమది యింతయనఁగాఁ, బొడమున్ దరువాతపక్ష♦మున ధరణీంద్రా.

సీ. నానాళ్లు చనినవా♦నాఁటిఁ గవగూడఁ, బుట్టును సుజ్ఞాని ♦ భూమిమీఁద
నైదవనాఁడు పు♦ణ్యాత్ముండు జనియించు, నాఱవనాఁడు పా♦పాత్ముఁ డగును
ఏడవదినమునం ♦ దింతికి నీశ్వర, వరసమానుఁడు పుట్టు ♦ వరుసతోడ
నెనిమిదియగునాఁడు ♦ హీనమానసుఁడైన, వాఁడు రోగిగఁ బుట్టు ♦ వనితయందుఁ

గీ. తొమ్మిదవనాఁడు మహాపవి♦ దూరుఁడొదవుఁ, బదిటఁ బుట్టును శాంతుండు♦ బంధుహితుఁడు
పదినొకండున భోగియై ♦ యుదయ మొందు, పదియు రెండింటఁ గూడిన♦ రోగియగును

క. పదునాఱవదినమున సతి, నుదయించున్ మిగుల నుత్త♦మోత్తముఁ డగుచున్
బదునాలవ దివసంబున, సుదతియుఁ బురుషుండు జార♦చోరులు ధరణిన్. 164

ఆ. పదునయిదవనాఁడు ♦ పరమపవిత్రుండు, పుట్టు లోకమంత ♦ బొగడుచుండ
షోడశంబగు దివ♦సోద్భవంబగువాఁడు, జ్ఞానియగును మిగుల ♦ దానియగును.

మ. అది యట్లుండ నృపాల యింకొక రహ♦స్యంబున్ వినన్ జెప్పెదన్
ముదితల్ స్నానము లనేకచిత్తముల నిం♦పుల్గా శుచిర్భూతులై
యదనంగూడినఁ బుట్టు నుత్తముఁడు ధ♦ర్మాత్ముండు సుజ్ఞానియై
ముద మొప్ప న్మలినుండు పుట్టు మలినం♦బుల్ తగన్ జెందినన్.

క. పరులవి యెఱుఁగక నెతేఁగియు, వెలుపున ... గూడు♦వేళల మిగలన్
ధర మానంబున నుండిన, వరనిమ్మన్ బుట్టు మూగ♦వాఁడు ధరిత్రిన్.

ఆ. కన్నులపుడు మూసు♦కొన్న కన్యనుగూడ, నంధకుండు బుట్టు ♦ నవనిలోన
బంధభేదములను ♦ బలిసి మిక్కిలి క్రుంగి, కూడిరేని పొట్టి♦వాఁడు బుట్టు.

ఆ. మంచివారమునను ♦ మంచిలగ్నంబున, మంచివేళలందు ♦ మంచితిథిని
సకలసుఁడైనవాఁడు ♦ తరుణిని గూడినఁ, బుడమి శుచిత నొంది ♦ పుట్టు నరుఁడు.

క. పరచిత్తయైనతరుణిన్, ... గూడఁబుట్టు ♦ మఱియొకరివలెన్
పురుషుం డాగతినుండిన, నరవిందాక్షికి జనించు ♦ నాకాంతవలెన్.

క. ఒద్దిక పరచిత్తంబున, నిద్దఱుఁ గూడుండిరేని ♦ నెడబడవాడమున్
పద్దెంచి మాతృబద్ధుఁడు, ముద్దియఁగలసినను శుద్ధ♦మూఢుఁడుఁ బుట్టున్.

క. ఆహారనియమములచే, దేహంబులకాంతివలనఁ ♦ దేజోపరుఁడై
రోహిణివిభురూపకుడై, మోహోన్నతుఁడైనవాఁడు ♦ ముదితకు బుట్టున్.

విశ్వకర్మపురాణము, ఆ 10 పే 82.

గీ. కులసతిని బుతువేళలఁ ♦ గూడకున్న, నరుఁడు బ్రహ్మహత్యాసదృశుఁడై ♦ నరక మొందు
బూతుసమయమేని వ్రతపర్వ♦పిత్రుతిథులను బగటుసంధ్యలసతిఁగూడఁ♦ దగదు చెపటి.

గీ. ఋతువేళల నొల్లఁ బా♦కతివతోడ, మోహమునఁగూడెనేని వి♦మూఢమఁదు
వ్యాధితుఁడుఁ గృతఘ్నుఁడ♦ల్పాయువమిత, దుర్గుణో పేతుఁడైనపు♦త్రుఁడుబుట్టు.

శైవధర్మము, ఆ. సు. ఆ 3 పే 54.

గీ. నాకనను మున్ను హరియించి♦నావు నీవు, నీకునసువాసు నీకున్న ♦ నీతి గాదు
మనలయిద్దఱనడుమ ధ♦ర్మంబు నెఱపఁ, బంచశిఖుఁ డున్నవాఁడుగా ♦ పద్మగంధి.

సీమంతినీకళ్యాణము, ఆ 3 పే 95.

సీ. కలికి కప్పురపుబాగా లొసంగినయట్లు, వేడుకతో ముచ్చటాడితేని
నగవు యోతెలియాకు మడుపు లిచ్చినయట్లు, రమెలమిఁ జెక్కిలిగిఁటు నిచ్చితేని
చెలి పాదములఁగేలఁ జిగురు లుంచినయట్లు, చిగురుఁబాతెల దయ సేసితేని
కొమ్మపీజనము చేకొని విసరినయట్లు, కమ్మయూర్పులయఁ బైగ్రమ్మితేని
గీ. వెలఁది తగుసేవ నీవు గావించినటుల, గోర్కి మీఱంగ నన్నేలు కొంటివేని
నేల యాలస్య మీవేళఁ జాళ నీయఁ, డించువిల్తుండు కౌఁగిలీవే లతాంగి.

ఉత్తరరామాయణము, ఆ 7 ప 474.

సీ. కలికిమిటారి చిక్కనిచొకాటపు..., లెజకు నాటకమున్న నెదకు నాట
నగుపబిసాళిసో యగపుతీయనిమోవి, రుచుల నందకమున్న రుచుల నందఁ
జెలువమేల్ కళలూరు మొలకనవ్వులమోము, ముద్దుజూపకమున్న ముద్దుజూప
వెలఁదిబిల్కు టొయారి జెపుకువాల్జూపులు, కలియికియ్యకమున్నఁ గలియికీయఁ
గీ. దమిబెనుచ చూచి చెలువుఁడా తరుణిఁదిగిచి, కుర్చిచి కౌఁగిటఁ జేర్పనా కొలఁదులెంచఁ
బరవశంబులఁ దముదామె యెఱుఁగరైరి, యొరులెటులఁ దెల్పనవ్వధూ వరులసుఖము

ముకుందవిలాసము, ఆ 3 ప 279.

గీ. కప్పురముగుల్కు కమ్మబాగాలు మడుపు, లతివచేనిడి తానవి యందుకొనియెఁ
జిట్టుకంపుఁదనాలఁ జేయిచాఁచి, విడెము పెట్టు నసంగ నవ్వేళ విభుఁడు.
క. రతిపతివాశాహాళిందన, యతిధైర్యధనంబుకొల్లలాడు నటంచున్
గతమిచ్చుకరణి విచ్చుక్, బతి యొకతెలనాకుమడుపు ప్రాణేశ్వరికిన్.
గీ. కుంతలంబులవాలారు నోర్లఁ దువ్వి, యాభిముఖ్యంబునకుఁ దెచ్చి యానఁగి పెనఁగి
విడెము చవిగొల్పనపు డహో విమమశరుఁడు విభునధైర్యపరిపాటి వీటిఁబుచ్చె.

రామాభ్యుదయము, ఆ 4 ప 161-171.

సీ. పతికప్పురపుతావి బాగాలు గైకొన్న, మదిరాక్షి సగమాకు మడుపు లొసఁగ
నాసరతోఁ గాంతుఁజో య్యానఁ గౌఁగిలించినఁ, గొమ్మ .... గ్రుమ్మిగ్రమ్మెఁ
బొఁబాధుఁడు మోవి పై గంటుచేసిన, చలివేణి పారవశ్యమునఁ జొక్కె
విభుఁడు నిల్కడో కేకివిధమున రొదగుల్క, లోలాక్షి చెవి యొగ్గి యాలకించె
గీ. మోహాంగుఁడు ననూ... ముడి సడల్పఁ, ద్రుమిరి చికయఁరొయ్యఁ ....
....

ఉ. రమ్మని రామచంద్రుఁ డం రాగము మీఱ [illegible]
కమ్మన నుంచ సిగ్గునను గ్రొక్కన డగ్గనఁడున్నసిక హ

స్తనముల్ బట్టి మూర్కొనుచును ♦ నక్కఁగ దువ్వుచుఁ దక్కుచెక్కుపై
నొక్కుచు గోటిచాటి వలి♦సిబ్బెపు ..సరుల్ దెమల్చుచున్.

సీ. ఇటు చూడవేయనే ♦ చంద్రబింబాస్య నీ, ఖండచక్కెరమోవి ♦ గఱచిపోదు
పలుకవేమనే ♦ కలికి నీవనియెద కొమ్మ, వలి .... ♦ వాడిపోదు
కౌఁగిలింపనియ్యవె బాల, జాబిలి నెమ్మోము ♦ సమసిపోదు
కెంపుతో ముద్దీవె ♦ నియ్యవే కామినీ, చనుచెక్కుటద్దము♦లొత్తిపోవు

గీ. తెలివ తల యెత్తి చూడవే ♦ దృష్టి సోఁక, దిందుముఖి పల్కవే తేనె ♦ చిందిపోవ
నవిద నవ్వవె క్రొవ్విరు ♦ లుడిగిపోవ, వంచు వేడుచు రఘుభర్త ♦ మించు ప్రేమిని.

సీ. ఈదుటు .... మే ♦ నొరయ దగ్గర నిల్చుఁ, గౌఁగిలించినఁ జేరి పఁ ♦ కౌఁగిలించు
మోహాయుదిక సె ♦ మ్మొగము నెక్కిలి కేర్చు, ముద్దొన్నను వేడ్క ♦ ముద్దుగొనును
తావిచేఁగాసికె ♦ మ్మోవి మోవిని గూర్చు, గంటిచేసనఁ దమి ♦ గంటిసేయు
....

గీ. జిలుగుపయ్యెద సురటిచే ♦ సేవ దేర్చి, వేడ్కమీఱఁ గపురంపు ♦ విడెము నొసంగు
రమణుఁ డెటువమ్మనిన .... నొగ్గు, కాంతిహారిమధ్యమధ్యశ్ళఁ ♦ గారములను.
దశావతారచరిత్రము, ఆ 7, 9.

క. గోఅతిని పలుకుగ్న్నెను, గాఢతరం బెఱుఁగ నింతె ♦ కానిపతి నేను నీ
పాలైవకామినె కేలి ♦ మేలిమిగను నిద్దుకొమ్మ ♦ మేలిది సుమ్మా. 1661

గీ. కన్నెలాడితో నీకుచ ♦ వచ్చినటుల, వెలయసుఖముగ నినుగార ♦ వింతుఁ గళలఁ
దీర్పఁగొని నన్ను గాలిచిన ♦ నేర్పుతోడఁ, దాల్మి విడజూతు నేనవ్వ ♦ తాలకైన.

సీ. కన్నియాపు రాణి యుబలపై ♦ ఖురుల వలసినట్లు బలికెద విడి మన ♦ యూత్మలందు
గలుకుచుకుంబు తెప్పఁగా ♦ దెలిపినట్లు, మెలఁగుదుమె యంచునగుచుఁ ♦ మ్మలిదలిగ్వ.
యామినీపూర్ణతిలకావిలాసము, ఆ 5.

సీ. ఎలనాగ పూని చెంత ♦ నిలిచినవేళను, బన్నీరు .... ♦ సైనిజల్లు
చల్లినప్పుడె ♦ పక్షి యావలికిఁ జన, గొబ్బునఁజని పైఁట ♦ కొంగు బట్టు
పట్టిఁ దివలించి ♦ పసపువ పెదలంగఁ, గ్రిక్కున గదియించి ♦ కౌఁగిలించుఁ
గౌఁగిలించినయంతఁ ♦ గరములఁ బెనగంగ, బలిమిచే నదలించి ♦ పట్టి తెచ్చి

గీ. పాంపుగాఁ బాన్పుపైనిగా ♦ న్పఁడఁబెట్టి, బోటి నీవిటు బెనఁగ నా ♦ తోటి యింత
వంతమా యని చెక్కిలి ♦ నింతఁబెట్టి, కొసరి నవ్వించు హరి యొక ♦ కొంత సేపు.
వజ్రాకృష్ణవిలాసము, ఆ 4 పే 80.

సీ. మానవేంద్రా మమున ♦ కేవ్వకల్ప గుని శాసనమయంబు న ♦ మాయమమున

నేకతృటిమాత్రమయ్యె న◆స్తోకసౌఖ్య, శేవధి నిక్కమగ్నులగుసభా◆సదుల కప్పుడు.

సుదర్శనాభిరంజనము, ౨ ప ఆ 73.

సీ. చేర్చుక్రొరాయుడి◆జెడకు నీ బొట్టుంచు, గోటదిద్దుచును ము◆గురులు దువ్వి
చిలికెనిమకరికల్ ◆ చిత్రసౌరభమంచు, మూర్కొంచుఁ జెక్కిలి◆ముద్దులాడి
హృదయంబునదనాగ్ని ◆ నెంతగాగునో యంచు, నెదను జెయ్యిడుచుఁ,... నొక్కి
యొదిగ నీకుచ్చిళ్ళ ◆ నొడ్డాణపుంగంటులని క్రిందుగొనుచు .... పడవచ్చి
గీ. నాదు కౌస్తుభమణియు నీ ◆ నవ్యరత్న, మాలికానాయకంబు సమానంబు లగునో
కావో యనియురముఉరమున◆గడియఁగూర్చి,కలికిసెమ్మెనుఁ జెలువుఁడు ◆ గౌఁగిలించె

కృష్ణకళ్యాణము, ఆ 3.

సీ. మల్లికారసముల ◆ మాటికి దురముచోఁ, జక్కనికీల్జడఁ◆జమిరి చమిరి
లలితగంధాయమల ◆ మలయజం బలఁదుచోఁ, ... కరములఁ ◆ బట్టి పట్టి
చెక్కుటద్దంబులఁ◆జేరి ముద్దాడుచో, నధరామృతాస్వాద◆మాని యాని
సడలినకాంచిక ◆ సవరింపఁబోవుచోఁ, బొక్కిలి వ్రేల్లిచేఁ ◆ బొడివి పొడివి
గీ. మాటి కవ్వోటి చెంగులు ◆ మాటిపట్టఁ, గేల మల్లన .... ◆ సిగ్గువట్టు
దెలిసినంతనె నునుసిగ్గు ◆ దొలఁగి పోనె, నెలవుపను లాక్రమించిన◆నిలువవశమె.

కాళిందీపరిణయము, ఆ ౨ ప 168.

క. బిగిగోరుచిక్కు లొడులు, దిగునొక్కులు నొచ్చి కసరి ◆ తిట్టెడుదిట్టుల్
సాగ సలరఁ గొట్టుగొట్టులు, నొగి నయ్యిద్దఱికి పొలి◆నొనఁగూర్చె రతిన్.

శుద్ధాంధ్రనిరోష్ఠ్యనిర్వచనకుశచరిత్ర, ఆ ౩ ప 126.

గర్భోత్పత్తిక్రమము

ఉ. మగవానిశుక్ల మధికంబుగఁగూడిన గర్భమందు ◆ బురుషుఁడు పుట్టున్
మగువరుధిరంబు హెచ్చిన, మగువై జనియించు శాస్త్ర◆సంతము నృపాలా.

చ. పతిసతినంటువేళ నల ◆ పద్మము గీతిని గర్భకోశ, మా
యతనుని కేళిఁజెంది తన◆చెంత వికాసము గాంచి వీర్యమున్
దతముననొందుశుక్లఁ బతి◆తంబగు బిందువుమాడ్కిఁ గాంతరుం
గుతుకములేకయుండినను ◆ గూడదు గర్భము సిద్ధ మిద్ధరన్. 1670

క. రమణీగర్భమ్మున వీర్యము పద్మములోన గిరగి◆రం దిరుగుచుఁ బా
గ నుసరన్ మూనాళ్లకు నది, కొమరుగఁజేకొన్న యంతఁ ◆ గొక్కెఱలంగున్.

క. మూనాళ్ళవిదాఁపుఁ దేహంబై నవ్యస్ఫురణమై బ◆లాంతరయుక్తం

బై నాటికినాటికి హెచ్చి నళినములోనఁ బిండ♦మై వెలసిల్లున్.

క. క్రమ్మఱ నేడవదినమునఁ, గ్రిమ్మరుచు న్బురుగుగాదు ♦ గూరిచినట్లౌ
తొమ్మిదవదినమునాఁడా, పిమ్మట నదియుండుదోస ♦ పిండైపిండమునన్.

క. తోడంటు వెట్టినటులన్, గూడుక నెలలోన శిరము♦గాడు నురమ్మున్
గూడును రెంటనకరములు, గూడున్ మూనెల్లతనువు ♦ గుబ్బెతయందున్.

ఉ. నాలవమాసమందు నయ♦నంబులు శ్రోత్రకరాంగుళంబులున్
ఫాలము రోమము ల్చరణ♦పద్మములున్ రదనచ్ఛదంబులున్
బాలునకుం జెలంగు మతి ♦ ప్రాణముతీర్పడునంతనింకఁ దనీ
బాలుఁ డనింద్రియస్ఫురణ♦జాల వహించు మనంబులోపలన్.

ఉ. ఇమ్ముగ గర్భమందు శిశు♦వీగతి దేహవికారభావముల్
గ్రమ్మఁగ నేరికిం దెలియ♦రానివిధంబున నావహించుచున్
దుమ్మెచు దగ్గుచుండి సుఖ♦దుఃఖము లందుచునుండి యాత్మలో
హమ్మనచింతఁబల్కె నిటు♦నల్కను బూర్వము నూచి నవ్వుచున్.

విశ్వకర్మపురాణము, ఆ 10 ప 326.

క. నెలనాళ్ళకు శిరమేర్పడు, నలవణ రెణ్ణెల్ల బాహు♦లగు మూణ్ణెల్లన్
చెలువమగు నుదరమేర్పడు, సలలితముగ నాల్గునెల ♦ జరణము లమరున్.

క. ఎనిమిదవనెలను జీవుఁడు, తననిజమెఱుంగంగనేర్చి ♦ తత్త్వజ్ఞుండై
మునుపటిజననమునందలి, యనుభవసుఖదుఃఖములకు ♦ నాపదనొందున్. 1678

విజ్ఞానప్రదీపిక, ఆ 2.

సీ. ఆఁడుగర్భంబు♦లం బ్రవేశించుచో, వీర్యంబు తోడసం♦వేష్టితమయి
పురుషజీవాంశంబు ♦ తరుణులశోణితం,బునుగూడి యభివృద్ధి♦బొందుఁ బిదప
నొకనెలమిగిలిన♦చుండుఁ బిండముభంగి, మాసద్వయంబున ♦ మత్స్యరీతి
నెగడుమూడవనెల ♦ నిండినం గరచరణంబు లేర్పడియుండు ♦ నాలవనెల

గీ. గళశిరంబులు నైదవ♦నెలను సకలమగు నవయవంబులు దనర్చు♦నాఱవనెలఁ
బ్రాణధారణమగును స♦ప్తమమున నెఱులొదవు నష్టమమునవృద్ధి♦నొందుచుండు.

శేషధర్మములు, ఆ. సు. ఆ 3 ప 60.

గీ. పొలఁతికిని గర్భ మేర్పడఁ ♦ బుంసవనము, మానుగా నాఱునెలలపై♦ సుంతసీమంతము
చేయఁదగుఁ దమ్మినేని ద♦చ్ఛిశుప్రతల్లి, యేనిజేయంగవలయు ని♦షిద్ధఫలేని.

విజ్ఞానేశ్వరము, ఆచా. ప 14.

పరస్త్రీగమనము

గీ. ఆయు వైశ్వర్యకీర్తుల ♦ నపహరించుఁ, బరసతీసంగమము ధర్మ♦పథమునందుఁ
బరగువారలు పరిహరిం♦పంగఁ గనియు, ననియుఁ దెలియవె యిది దుర్వి♦వేక మగుట.

భారతము, విరాట. ప 20.

క. దురితముఁ దలఁపరు గానరు, జరుగుదు రెట్లైన నిమిష ♦ సౌఖ్యంబునకై
పరవనితాసక్తులకును, బరధనరక్తులకు నిహముఁ ♦ బరముం గలదే. 1682

భాగవతము, ఆ 9 ప 310.

గీ. తొల్లి చేసిన సుకృతంబు♦లెల్లఁ బొలియు, శ్రీయు నాయువు నశియించుఁ♦జేటువచ్చు
గానఁ బరదారసుఖవాంఛఁ♦బూన నొల్ల, రాత్మసుఖులైన పుణ్యవృత్తు♦లనుదినంబు.

పద్మపురాణము, ఆ 6 ప 44.

మ. నరకద్వారకవాటభేది యవమా♦నప్రాప్తిజాలంబు దుః
ఖరుజాపథ్యము పుణ్యలోకగమన♦ఘ్నం బస్ఖలత్కీర్తిసా
గరమంథాద్రి జనాపవాదహుతభు♦క్శాస్త్రంబు సత్యాగసం
హారణోజ్జృంభము గీడుగాదె పరభా♦మాసంగ మెవ్వానికిన్.

పంచతంత్రము, వేంక. ఆ 4 పే 163.

సీ. మొదల నర్థవ్యయం♦బునకు సుత్తిగఁ బెట్టుఁ, బెట్టి జీవనముపైఁ ♦ బ్రీతి విడుచు
విడిచి యసన్మార్గ♦వృత్తికిఁ జేచాఁచుఁ, జాఁచి యాచారంబుఁ ♦ జౌకసేయు
చేసి దుర్జనులగో♦ష్ఠికి మానసముఁ దూర్చుఁ, దూర్చి ప్రాభవలక్ష్మిఁ ♦ దోలఁగఁ దోలు
దోలి దూరస్థితి ♦ మేలుగాఁ దలపోయుఁ, బోసి యన్యాయంబు ♦ పొత్తు గుడుచు
గీ. గుడిచి బంధుల కెడయగుఁ ♦ గులమువాయు, బైసివో కార్చుకొనుఁ బాప♦పంకనిహతి
గూలుఁ గాల్జాతి నారక♦కూపమునను, సంతతస్త్రీరతుండు దు♦ష్వ్యంతతనయ.

శకుంతలాపరిణయము, ఆ 4.

క. పరదారాపేక్షకులగు, పురుషుల కాయువు నశించుఁ ♦ బుణ్యము సెడు స
త్పురుషులు దూషింపఁగఁ దుది, నరకంబునఁ బడుదు రనెడి ♦ న్యాయము వినవే.

మొల్లరామాయణము, సుంద. ప 48.

క. సోదరి కోడలు కూతురు, సోదరుసతి తుల్యలందు ♦ సోదరపత్నిం
గాదనక కూడినాఁడవు, నీఁ దెలుఁగక యిట్టిపాప ♦ మెందునుఁ గలదే.

నరసభూపాలరాజీయము, ఆ 3.

క. పరవనితలఁ గూడుట యతి, దురితావహ మన్యసతుల ♦ తోడుసునఁ గాదే

హరుఁడు వశాంగచ్యుతుఁడై, పరిపరిగతుల నవమాన◆పడె నృపతనయా.

క. పరవర్ణినియైన జలంధరుసతి బృంద నెనసి హరి ◆ నానాకృతులన్
ధరణిస్థలిఁ గష్టపడియె, నరులను వనచరులఁ గూడి ◆ నరనాథసుతా.

క. సరసీరుహసంభూతుఁడు, ధరాధరతనూజఁ గాంచి◆తమిఁ గొనుటఁగదా
శిరమొకటి గోలుపోయెను, సుర లెల్లరు చీయనంగ ◆ క్షోణీశసుతా.

క. సురలోకేశుఁడు గౌతమ, తరుణీమణిఁ గలసి కాదె ◆ తన దేహరుచిన్
దరుణాలు రోయఁగఁ బాసెం, బరభామినిపొందు పొందె ◆ పార్థివతిలకా.

క. శీతమయూఖుఁడు గీష్పతి, నాతిని బైకొనుటఁగాదె ◆ నయమగు కళలన్
నేతిని బాసి చరించుట, భూతలపతితనయా సతుల ◆ పొందు చెడు పిడుగ్.

క. భూకాంతసుతా భృగుముని, లోకేశుసుతనురుచరిత ◆ లోలాత్మకుఁడై
పోకారసకబలాత్కృతిఁ, బైకొని యిక్ష్వాకుసుతుఁడు ◆ భస్మముగాఁడే.

క. వేదవతీనిపుత్త్రికయగు, వేదవతిని రావణుండు ◆ వేధించి కటా
సోదరబంధుయుతంబుగ, మేదినిఁగూలుటయు వినవె ◆ మితవాగ్వ్యాపా.

క. పతిఁబాసి ఘోరవనమున, సతిచింతను బ్రిమ్మరు దమ◆యంతిన్ జెరచన్
సతిఁగోరి శబరుఁడు చనఁడె, హితవాక్యము లొకింత వినుమ ◆ నృపవరతనయా.

క. సైంధవుఁడు కటకటా మోహాంధుండై కృష్ణనీడ్చి ◆ యాపదఁగనఁడే
సంధివహానలానుచేతను, బంధురగుణభూషితాంగ ◆ పలుకులు వినుమా.

లలితాలతావిలాసము, ప 356-364.

ఆ. భ్రాతృభార్యఁ బుత్త్రి ◆ భార్య రజస్వల, భగిని హీనవనితఁ◆బతివిహీనఁ
బిల్లఁ ద్రావు వెలఁదిఁ ◆ గలయువాఁడిలగురు, తల్పగతసముండు ◆ తపసులార. 1697

శివధర్మము, ఆ 2.

గీ. జ్యేష్ఠమాతయు భ్రాతృయా◆జనిగమజ్ఞ, మాతులశ్వశురాచార్య◆మహీపులు తలి
దండ్రులసహోదరులు వీరు ◆ దల్లులనఁద,గుదురు గురు తల్పగులు వీరిఁ◆గూడువారు

గీ. మఱియు శూద్రకిరాతాది ◆ మానినీగ,మనుఁ డధోభాగనిక్షిప్త ◆ మస్తకుఁడయి
భపకపిశితంబు గుడిచి యేఁ◆బదియుగంబు,లనలమునఁ గ్రాఁగిపుల్కసుఁ◆డై జనించు

క. నమ్మినవాని నెలంతను, నెమ్మిని గూడిననరుండు ◆ నిరతము పాపా
త్మమ్ములహతుఁడై స్వాంగపులమ్మఁ గుడిచి కీటకాది ◆ లఘుజన్మఁ దగున్.

క. వెలవెలఁదులఁ గలసినవాఁ, డలఘుతరతప్తజకూప◆మందు మునిఁగి దా
నిలుచునొకయుగము పిదపం, బలుజాగిలమై జనించు ◆ బహుకాల మిలన్.

క. [illegible] సేవిన నృపతరుణిం, గలసినవాఁడు గురుతల్ప◆గ సమానుఁ డగున్

[illegible] [illegible] దొరలఁ జెఱఁగొను, ఖలుని నిరయబాధ లెన్న • గాదర మగువే.

శేషధర్మము, ఆ. సు. ఆ 3 పే 50.

క. తా వలచి [illegible] సౌఖ్యం, బేవలనను లేదు వలచె • నే దుఃఖంబౌ
గావున [illegible] స్త్రీరతి, యీవసుమతిఁ గూడ దందు • రెఱిఁగినజాణల్.

సీ. పరకాంత [illegible] రతిఁ • బాయకుండుటఁ జేసి, మధుపానగోష్ఠికి • మనసు పెట్టు
మద్యపాన [illegible] ముచే • మరఁగి మాంసమునకై, వేఁటపైఁ జిత్తంబు • విడియఁ జేయు
వేఁటపై [illegible] చిత్తంబు • విడియు ధూర్తులతోడ, నర్థాశ జూదంబు • లాడఁ జొచ్చు
ననిశంబు [illegible] దంబు • లాడుచుఁ దనయిచ్చఁ, దోడ్తోన చేయును • దుర్వ్యయంబు
గీ. దుర్వ్యయ [illegible] యపయశంబుఁ • బొసఁగఁ బలుకు, పలికియంతటఁ బరదండ • [illegible] జొచ్చు
గాన [illegible] బునకు నాది • కారణంబు, తలఁచి చూడంగ వారకాంతారతంబు.

క. సురపతి [illegible] జంగుసుఁడును, బరకాంతలఁ గోరికాదె • పనిచెడి దోషా
కరుఁ [illegible] పక్కెఁ బడి, వయసులు చెడి రందు రెల్ల • వారలు నవ్వన్.

చ. అనఘ [illegible] మానహాని ధన • హాని సమంచితకీర్తిహానియున్
జన [illegible] వేశ్య హానియును • బాంధవహానియుఁ బ్రాణహానియున్
సుర [illegible] హానియునుఁ • జొప్పడు నెప్పుడుఁ దప్పకుండఁ గాఁ
బరసతిఁ గోరువారలకుఁ • బల్కులు నెంతటివారికేనియున్.

క. పరనారీసంగమసుఖ, మరనిమిసము పరధనాప • హారణమున నిహో
దర [illegible] గొన్నిదినములు, నరునకుఁ గల్పోపభోగ • నరకము పీనన్. 1707

శృంగారమల్హణచరిత్ర, ఆ 2.

భార్యాభర్తల ధర్మములు

సీ. పతి ప్రయత్నంబుతో • భార్యభరించుచుఁ, గీడొందకుండ ర • క్షింపవలయు
[illegible] ధర్మార్థకామములు భార్యానుకూలతఁ బతి • [illegible]
నేనకున కాయు రారో♦గ్య ధీవివేక,భాగ్యసౌభాగ్య వైభవప్రాభవములు. 2140

కాశీఖండము, ఆ 3 ప 185.

—♦ గాయత్రి ♦—

సీ. గాయత్రి విష్ణుండు ♦ గాయత్రి శంభుండు, గాయత్రి పరమేష్ఠి♦ కర్మనిష్ఠ
గాయత్రి విధివిష్ణు ♦ కమలసంభవమూర్తి,యైన మార్తాండుండు ♦ మానిశర్వ

గాయత్రి జపియించి ♦ గాయత్రిఁ గొనియాడి, కాంచు విప్రుఁడు ముక్తి ♦ కలితపుణ్య
గాయత్రి సేవించు ♦ కాలంబు గాలంబు, మంత్రతంత్రములు ని ♦ మ్నలవి వేక
గీ. యనఘ! సావిత్రి యనఁగ గా ♦ యత్రి యనఁగ, విశ్వజననియితి యనఁ జను ♦ వేదమాత
యనఁ బరాపరబ్రహ్మద్వ ♦ యం బనంగ, నమ్మహాదేవి కె సమాహ్వ ♦ యాంతరములు.
సీ. మేలైన రెండుతో ♦ మ్మిదులు విద్యలలోన, మహనీయ మగుచు మీ ♦ మాంస వెలయు
మీమాంసకంటెను ♦ మేలు ప్రాభవమునఁ, దర్కశాస్త్రము శుభో ♦ దర్కగరిమ
తర్కశాస్త్రముకంటెఁ ♦ దాసమభ్యధికంబు, వివరించి చూడంగ ♦ వేదరాశి
యామ్నాయములకంటె ♦ నభ్యర్హితంబులు, చర్చింప నుపనిష ♦ త్సముదయములు
గీ. నుపనిషత్తులకంటెను ♦ నూర్ధ్వపదవి, మంత్రరాజంబు గాయత్రి ♦ మహిమఁ గాంచు
బ్రణవమును వ్యాహృతులతోఁ గూడి ♦ పొండి విముక్త, నవనిసురులకు గాయత్రి ♦ యనెడు సురభి.
కాశీఖండము, ఆ 3 ప 181, 191.

సీ. నిన్నుండి సంధ్యాది ♦ నిత్యకృత్యంబుల, బ్రాహ్మణ్యకర్మములెల్ల ♦ పడఁగఁ గలిగె
నిన్నుండి వేదముల్ ♦ నిగమముల్ ప్రభవించి, సకలధర్మంబులు ♦ చాఁగఁ గలిగె
నిన్నుండి బ్రహ్మర్షి ♦ నిర్జరులకు ధర్మఁ, దీర్చుఁడని ధాత్రి ♦ నెఱుక గలిగె
నిన్నుండి దివమున ♦ నీరజమిత్రుండు, మందేహులను మట్టు ♦ మాడఁ గలిగె
గీ. రమణ నోంకారదివ్యాక్ష ♦ రంబు నమను, సెరయ నిన్నుండి నిలువంగ ♦ నీడ గలిగె
జనని గాయత్రి నీకును ♦ సతులుసాటి, యనెడు మాటలు విజుగుప్స ♦ కాస్పదములు.
యాజ్ఞవల్క్యచరిత్రము, ఆ 2.

క. గాయత్రీమంత్రజపముఁ, బాయక ప్రతివాసరంబు ♦ భక్తిదలిర్పం
జేయుమహాత్ములు దధులుఁ, బాయంగా నడఁచి బ్రహ్మ ♦ పదమున నిలుదురు.
శా. గాయత్రీజపమాచరింప శుభసా ♦ కల్యంబు సిద్ధించు వా
క్కాయాదిప్రభవోగ్రపాపమడఁగుం ♦ గైవల్యమున్ వచ్చు దీ
ర్ఘాయుష్యంబు లభించు రోగములు మం ♦ చై పోవు నేమంత్రముల్
గాయత్రీప్రతసామ్యతాంశసమముల్ ♦ గావేవుధీరోత్తమా. 2145
జాహ్నవీమాహాత్మ్యము, ఆ 3 ప 58, 59.

♦ గాయత్రీస్వరూపము ♦

సీ. ఉపతరోంకారసం ♦ యోజితదివ్యాక్ష, రానుగుణ్యస్వ ♦ రాభిధాన
తారకనీలము ♦ క్తావిద్రుమసువర్ణ, ఘనతిరకాంతిప్ర ♦ కాశితాంగ
కైరవబాంధవ ♦ ఖండమండలబద్ధ, మాణిక్యకాంచన ♦ మయకిరీట

వరశంతో [illegible] పటు గదాక్షేటక, పాశాంకుశాభయ [illegible]

సీ. ఘనుఁడు పరంజ్యోతి పట్టెడు త్రైగుణ్యములు, మూఁడు పాదంబులు [illegible]
ప్రత్యగ్గాయత్రి ప్రతులకు బుట్టినిల్లు, యాజ్ఞవల్క్యకి [illegible]

యాజ్ఞవల్క్య [illegible]

బ్రహ్మయజ్ఞము

గీ. [illegible] బ్రహ్మయజ్ఞ, మెలుఁగు [illegible]
పాదపాదంబు గాయత్రి పలికె వరుస, [illegible]

[illegible]

సూర్యనమస్కారము

ఉ. దినకరునిన్ సభక్తిగ నుతించి జపించి నమస్కరించినన్
జనునకు దుష్కృతవ్రజము జారును వత్సరమాత్ర [illegible]
[illegible] రత్నధాన్యవసుధోజ్జ్వలభూషణమందిరాదులౌ
భూతసంపదల్ గలుగుఁ గావున ముఖ్యము (సూర్యసంస్తుతుల్)

శేషధర్మము, ఆ. ను. [illegible]

వసంతతిలకవృత్తములు.

గాఢాంధకారహరణాయ జగద్ధితాయ
జ్యోతిర్మయాయ పరమేశ్వరలోచనాయ
మందేహదైత్యభుజగర్వవిభంజనాయ
సూర్యాయ తీవ్రకిరణాయ నమో నమస్తే.
ఛాయాప్రియాయ మణికుండలమండితాయ
సూరోత్తమాయ సరసీరుహబాంధవాయ
సౌవర్ణరత్నమకుటాయ వికర్తనాయ
సూర్యాయ తీవ్రకిరణాయ నమో నమస్తే.
సంజ్ఞావధూహృదయపంకజషట్పదాయ
గౌరీశపంకజభవాచ్యుతవిగ్రహాయ
లోకేక్షణాయ తపనాయ దివాకరాయ
సూర్యాయ తీవ్రకిరణాయ నమో నమస్తే.
సప్తాశ్వబద్ధశకటాయ గ్రహాధిపాయ
రక్తాంబరాయ శరణాగతవత్సలాయ

జాంబూనదాంబుజకరాయ దినేశ్వరాయ
సూర్యాయ తీవ్రకిరణాయ నమో నమస్తే
ఆమ్నాయభారభరణాయ జలప్రదాయ
తోయాపహాయ కరుణామృతసాగరాయ
నారాయణాయ వివిధామరవందితాయ
సూర్యాయ తీవ్రకిరణాయ నమో నమస్తే.

యాజ్ఞవల్క్యచరిత్రము, ఆ 2.

♦ మంత్రిములు ♦

సీ. వైష్ణవి కౌమారి ♦ వారాహి చాముండ, బ్రాహ్మి మహేశ్వరి ♦ బగళలలిత
కాత్యాయనీంద్రాణి ♦ కాళరాత్రి భువనేశ్వరి మహామాయ ♦ షం♦చదశళమూర్తి
భగవతి మాతంగి ♦ బాల మహాకాళి, కామేశ్వరియు భద్ర♦కాళి శక్తి
మలహారి కృష్ణాక్షి ♦ మాధవి శాంభవి, శాకంభరియు లఘు♦శ్యామలాంగి
గీ. మోహినీ కామరాజాఖ్య♦ముఖ్యదేవి, రాజరాజేశ్వరియు మంత్ర♦రాజరాజ
ముఖి వశూపిణి భైరవి ♦ ముఖ్యమాల, మంత్రిణులలోన మోహినీ♦మంత్ర సుగసి.

హంసవింశతి, ఆ 4 ప 95.

♦ పంచాక్షరీమంత్రము ♦

శా. శ్రీనంతంబు శివస్వరూపమును దూ♦రీభూతతాపత్రయం
బామోదప్రద మార్యసమ్మతము త♦త్త్వార్థప్రదీపంబు శ్రీ
రామాగస్త్యమహర్షిలోకభజనా♦త్యంతైన పంచాక్షర 2151
శ్రీమంత్రంబు నమశ్శివాయయనుచున్ ♦ జింతింపు దశ్రాంతమున్.
సీ. రమణీయతరమంత్ర ♦ రాజంబు లందెల్ల, నధికమై యొప్పు పం♦చాక్షరంబు
ఆగామిసంచిత ♦ ప్రారబ్ధపాతక, హరణకారణము పం♦చాక్షరంబు
గణుతింప ధర్మార్థ ♦ కామమోక్షము లతి,తకుత నిచ్చు పం♦చాక్షరంబు
కౌశికాగస్త్యాది ♦ ఘనముని దెల్పని?, చక్షణం బరయ బం♦చాక్షరంబు
గీ. జపపరాయణులకు సాధు♦జనుల కెల్ల, నక్షయఫలప్రదంబు పం♦చాక్షరంబు
పూర్వజన్మకృతానేక♦పుణ్యసాధ్య, మాగమోక్తంబు శైవపం♦చాక్షరంబు. 2152

బ్రహ్మోత్తరఖండము, ఆ 1.

సీ. పంచాక్షరీమంత్రి ♦ పంచాననము గాక, తఱుమునే పాపదం♦తావళముల
పంచాక్షరీమంత్ర ♦ బడబానలము గాక, హరియించునే పాత♦కాంబునిధుల
పంచాక్షరీమంత్ర ♦ పవమానపథము గాక, యణంచునే ఘనదుష్కృ♦తాభ్రపఙ్క్తుల

పంచాక్షరీమంత్ర ♦ పవనవేగముగాక, కలఁచు నే వృజినోగ్ర ♦ [illegible]
గీ. గుగువపంచాక్షరీమహా ♦ మంత్రరాజ, మాగుడ క్షేంద్రనగరానాడు ♦ [illegible]
గాక చీకాకుసేయు నే ♦ లోకభీక, రాతికల్మషభూరుహా ♦ [illegible] [illegible]
క. ఇమ్మంత్రము ప్రణవసహా, యమ్ముగ జపియింప నదిసు ♦ [illegible]
రెమ్మెయి భజియించిన నది, సమ్మతమగు శంకరునకు ♦ [illegible]

సీమంతినీ [illegible], ఆ 2.

—♦ షడక్షరీమంత్రము ♦—

మ. కలుషధ్వాంతదివాకరం బమృతమా ♦ ర్గస్వచ్ఛ [illegible] ని
ర్మలతాపత్రయదావపావకము సం ♦ సారాబ్ధిపోతంబు ని
ర్మలకల్యాణఫలప్రదంబు విలస ♦ న్మంత్రాధిరాజంబునై
యలరున్ శైవషడక్షరంబు నిఖిలా ♦ గ్యస్తుత్యమై నిత్యమున్. [illegible]
ఆ. తారకలయందు శశియును ♦ తరువులందు, కల్పకము శైలములయందు ♦ [illegible]
నరయ మంత్రంబులందు ష ♦ డక్షరంబు, శ్రీనిధి యనంగఁదగు ముని ♦ [illegible].

బ్రహ్మోత్తరఖండము, ఆ 1.

—♦ అష్టాక్షరీమంత్రము ♦—

క. శ్రీమహితాష్టాక్షరియను, నామంత్రము నభ్యసింప ♦ నగు విప్రున కీ
మ్మే మంత్రమష్టవర్ణా, త్మకమై ప్రణవపూర్వ ♦ మై విలసిల్లున్. [illegible]
సీ. ప్రణవనైసర్గిక ♦ పరమార్థవిమామంత్ర, మని చెప్పుదురు బుధు ♦ లన్యమంత్ర
ములకుఁ దత్ఫలపూర్తి ♦ బొంది చెప్పఁగ శుభ, దంబును సుస్వర ♦ [illegible]
ప్రణవంబు సర్వమం ♦ త్రములకు నాయకం, బగు నాదిఁ గుబ్రహ్మ ♦ [illegible]
యొకటి రెండును నేను ♦ నొనరింప వర్ణము, లష్టాక్షరాఖ్యమై ♦ [illegible]
గీ. నదియునారాయణాహ్వయ ♦ మాఱు ప్రణవ, మిడినమస్కృతితోఁ గూడ ♦ [illegible]
సర్వశుభదంబు సర్వార్థ ♦ సాధనంబు, సర్వదుఃఖాపహారణంబు ♦ [illegible].

పద్మపురాణము, ఆ 5 ప 105.

క. ప్రణవాదిచేసి నారా, యణనామచతుర్థితుదిఁగ ♦ నటు మధ్యమునన్
బ్రణతిప్రకాశకంబగు, మణిమయశబ్దంబు జొనుప ♦ మంత్రము ప్రజా ! 2116
క. ఈయష్టాక్షరిమంత్రము, ధీయుతులై పఠనసేయు ♦ ధృతిమంతులు సు
శ్రేయుఃశ్రేయమూర్తిఁ బొందుదు, రాయాసవిహీను లగుచు ♦ [illegible]. 2117

మత్స్యపురాణము, ఆ 1 ప 120, 121.

తారకమంత్రము

క. తారకమంత్రం బెవ్వఁడు, పారెడు నొకనియమపరుఁడై జప మొనరించున్
గోరిక మత్సన్నిధి నిం, పార మహాయుగసహస్రమతఁడు వసించున్. 2160

సీ. దుర్గమపంకాబ్ధి నిర్గమింపఁగ ధాత్రి, తారకనామంబు తరణియెన్న
ఘోరసంసారాఘగుల్మినుల్ తెగఁగోయ, నలతారకము నిశితాసియెన్న
దారుణకరదురితగహనంబుల కెల్ల, తారకనామంబు దావవహ్ని
ఘనకిల్బిషాద్రిసంఘంబుల కవనిలో, తారకం బొగి వజ్రధారయెన్న

గీ. సహహ తారకమంత్రరాజాఖ్యమెపుఁడు, గోరిజపియించువాఁడుసత్కోటులెన్న
మత్పదముఁ జెంది విబుధసన్మాన్యుఁ డగుచు,దివ్యవర్షాయుతంబుండుభవ్యసరణి.

కవిచకోరచంద్రోదయము, ఆ 4.

శంఖచక్రాంకితములు

సీ. అగ్నిసన్నిధినుండి యాచార్యుఁ డాజ్యంబు, వోయుచుఁ దన్మంత్రమునను వేయు
నెనిమిది యొండెను నూటెనిమిది యొండెను, వేల్చి తక్కినవెల్ల విష్ణుమంత్ర
తతిచేతఁ బురుషసూక్తముచేతఁ బాయసస్రుత్తులఁ గొన్ని యాహుతులు వేల్చి
యయ్యగ్నిలోపల నయ్యనఁ జక్రశంఖములు నిక్షేపించి క్రమముతోడ

గీ. మహితుఁడతనికి నిరువది మార్లు వేల్చి, తప్తచక్రంబు మంత్రపూతముగ శిష్యు
కుడిభుజంబునఁ జక్రము ద్యోడమవలన,శంఖమును గాఁగ గురుఁడు గూర్చంగవలయు

క. ధరణీదేవుఁడు దగ సంస్కరణానలతప్తశంఖ చక్రాంకములం
గరమూలంబుల భక్తిని, ధరియించినయేని హరిపదంబునఁ జెందున్ 2163

ఆ. చక్రమైన శంఖచక్రంబులైనఁ బంచాయుధంబులైన నగ్నితప్త
ముగ భుజంబులందు మొగిఁబూని బ్రాహ్మణుఁ, డాచరింపవలయు సర్వవిధుల.

క. చక్రాంకరహితుఁ డగుచుఁ ద్విజక్రియుఁ బూజించునట్టి విప్రుని జపదా
నక్రతుపూజాధ్యయనాదిక్రియలవి నిష్ఫలములు ధీవర తలఁపన్. 2165

క. ఉపనయనవేళఁ జాప,వ్యపగతహోమాగ్నిఁ గాఁచి యాతనిఁ జక్రాం
కపునీతుఁ జేసి పిమ్మట,నపరిమితబ్రహ్మకర్మమగుఁ జేయింపన్. 2166

క. శ్రీకరచక్రాంకితులగు, లోకులు శుద్ధులు మహాత్ములును నగుదురు వా
రికిక్రియలు లేకయుండినఁ,బ్రాకృతు లన ధాత్రి నెన్నఁబడుదురు మనుజుల్.

క. ఏయాశ్రమస్థుఁ డైనను, బాయక విప్రుండు విష్ణుపరుఁడై చక్రాం
కాయతనభుజుఁడు గాఁదగు,నీయర్థము శ్రుతులఁ జెప్పు నిందునిభాస్యా. 2168

పద్మపురాణము, ఆ 5 ప 34, 58–69.

—• బ్రాహ్మణప్రభావము. •—

సీ. అనలంబు కరముల • నశ్వినీదేవతల్, నయనయుగ్మంబున • నలరు భానుఁడు
మూర్ధభాగంబున • మునుకొని నదు లెల్లఁ, బాదంబులందును • బవనుఁ డాత్మఁ
బరమాత్మ హృత్పుష్కర•పద్మమధ్యమమున, వరుణుం డురంబున • వాసవుండు
కంఠనాళంబునఁ • గంజాప్తుఁడును గుక్షి, నమరవర్యులు భుజా•గ్రములయందు
గీ. సాధ్యు లాధారజలరుహా•స్థలమునందు, వనధు లెల్లను మోహనా•వర్తములను
నుండు రీతిఁ దద్భూసు•రోత్తమాంగ, మందులను దేవసంఘముల్ • సంచరించు.
సీ. ఆదిశాక విమ భూసు•రాధిపదర్శనం, బతిసంభవపాప•శితుకంబు
సర్వేసు రేశ్వరా•శీర్వాదములు వాంఛి, తార్థప్రదంబులై • యలరుచుండుఁ
జల్లనైనసుధా ని•లింపవందనముచేఁ, దనుకల్మషము లెల్లఁ • దఱిఁగిపోవు
నిట్టిద్విజకంబు•లెల్లఁ బావనములు, గావించుచుందురు • ధీవరేణ్య
గీ. కోటిజన్మములకుఁగాని • నూటిపడదు, విప్రజన్మంబు వసుధను • విప్రుఁ డయ్యు
విష్ణుపాదాంబురుహభక్తి • విడిచె నేని, యతనికన్నను శ్వపచుఁ డ•త్యధికుఁ డగును.
మత్స్యపురాణము, ఆ 2 స 126-131.
క. దైవాధీనము త్రిజగము, దైవము తన్మంత్రవశము • తన్మంత్రము భూ
దేవతలచేతివగుటను, దైవములకు దైవతములు • ధరణీదివిజుల్. 3171
సీ. రాజద్వివేకమ•హాజసాళికి నెల్లఁ, బుణ్యచరిత్రుండు • భూసురుండు
అతులితాగామిసం•చిత నటత్ప్రారబ్ధ, భూతసంవేద్యుండు • భూసురుండు
యజనాధ్యయనసుక•ర్మాచరణాతి వి,లాసవిశ్రాంతుండు • భూసురుండు
సకలసౌశీల్యకో•శత్పరగృహీతాంచితో,ల్లాసమానధనుఁడు • భూసురుండు
గీ. భూరికరుణాసముద్రుండు • భూసురుండు, భోగశక్రసమానుండు • భూసురుండు
భూమిభృద్వరసేవ్యుండు • భూసురుండు, భాసురాంబురుహాప్తుండు • భూసురుండు
సత్యభామాపరిణయము, ఆ 1.
సీ. ఆకొన్నసురలెల్ల • ననుదినం బెవ్వరి, క్రతుశాలపంచలఁ • గాచియుండ్రు
భజియింతు రెవ్వాని • భవనముల్ ప్రతిమాస,మును పితృదేవతల్ • భుక్తిగోరి
సకలభూతంబులు • సంతృప్తిఁ జెందు నెవ్వరు సేయఁదగు బలి•హారగరిష్ఠ
సర్వావతారంబు • లక్షాంతమును బూజ,లందు నెవ్వ రొసర్చు • రర్ఘ్యగతి
గీ. వేదశాస్త్రంబు లెరిచే • వెలయుచుండు, నెంచు నెవ్వరిదినచర్య • స్మృతినయంబు
లక్కజము మిచ్చు నెవ్వరి • యర్ఘ్యతోయ,మట్టి విప్రుల కెన రెవ్వ•రఖిలమునను
దశావతారచరిత్రము, ఆ 6.

—◆ బ్రాహ్మణపూజాఫలము. ◆—

సీ. బ్రాహ్మణులకుఁ బదా◆భ్యంగముఁ జేసిన, బహుళతీర్థస్నాన◆ఫలము దొరకు
ధరణిదేవతలకుఁ ◆ దలయంటి నూనెండ్లు, గంగ నాడినయట్టి ◆ ఘనత యబ్బు
నర్ఘ్యసు రేశుల◆కుష్ణోదకము వోయు, వంశంబునకు బ్రహ్మ◆వసతి గలుగు
విప్రుల కామితా◆విసరంబు మాన్పిన, దివిజనాయకుఁ గూడి ◆ తిరుగవచ్చు
గీ. పుడమివేల్పుల కిండ్లిచ్చు ◆ పుణ్యశాలి, కశ్వమేధంబు చేసిన◆యట్టి సుకృత
మొదవుఁ బాఁపలకును బాఁడి◆ మొదవు లిచ్చు, సత్యలోకంబు గలుగు ని◆శ్చయము గాఁగ.
శేషధర్మము, ఆ 2.

—◆ బ్రాహ్మణతిరస్కారదోషము. ◆—

సీ. జన్మాతిశయదుఃఖ◆జలచంద్రయోగంబు, వంశసస్యక్షేత్ర◆వగ్రహంబు
దారిద్ర్యలతికావి◆తానదోహదకేళి, ఘనకష్టజీవన◆కారణంబు
దురితోపదేశ స◆ద్గురుమంత్రపాఠంబు, మిథ్యాపవాద స◆మృద్ధికారి
దైన్యగుణాభీష్ట ◆ దైవసాక్షాత్కార, మజ్ఞానదీపతై◆లాభివృద్ధి
గీ. శోకభయతాపదైన్యఘం◆టాపథంబు, పరమకారుణ్యకీర్తి శాం◆భవిపదంబు
ప్రాణహరణంబు బ్రాహ్మణ◆పరిభవంబు, నంగ విప్రాపకార మె◆న్నంగ నేల.
గీ. సగర దశరథ పాండు త్రి◆శంకు నహుష,నృగ విషయు పౌత్రి కర్ణాది◆నిపుణమతుల
కథలు చంద్రేంద్రమూర్తుల◆కథలు వినఁడొ, తెలిసి విప్రాపకృతి కెట్లు◆ తెగువఁ జేసెం.
యామినీపూర్ణతిలకావిలాసము, ఆ 5.

—◆ బ్రాహ్మణవిత్తాపహరణము. ◆—

క. దురితము లనేకములు గల,వరయఁగ లోకమున వాని ◆ యన్నిటికంటెన్
ధరణిసురధనము పాపపుఁ, దెరువునఁ గొను టధిక మగ్రదు◆ర్నయవిచారా. 2177
క. భూసురధనాపహరణము, సేసినఁ గులనాశ మగుట ◆ సిద్ధము దానం
జేసి యగును జండాలత్వాసంగము నపరభవము◆నందు నరేంద్రా. 2178
భారతము, అను. ఆ 4 పద్య 43, 44.

సీ. నరనాథకులకాన◆నము దహించుటకును, నవనీసురులవిత్త ◆ మగ్నికీల
జననాయకుల నిజై◆శ్వర్యాబ్ధి నింకింప, బ్రాహ్మణక్షేత్రంబు ◆ బాడబంబు
పార్థివోత్తముల సం◆పచ్ఛైలములఁ గూల్ప, భూసురధనము దం◆భోళిధార
జగతీవరులకీర్తి ◆ చంద్రికమాప విప్రోత్తముల ధనము నా◆ర్కోదయంబు
తే. విప్రతతిసొమ్ము కంటెను ◆ విషము మేలు, గరళమునకును బ్రతిక్రియ ◆ గలదుగాని
దాని మాన్పంగ భువి నౌష◆ధములు లేవు, గాన బ్రాహ్మణస్వము నంట◆ గాదు పతికి

క. ఎఱుఁగమినైనను భూసుర, గురుధనం బపహరింప♦ గలుగు [illegible]
మఱుపురస జాలము పుట్టిన, దరికొని వెసఁ బాల్పడున్నె ♦ [illegible] 2180
భాగవతము, స 10 ఆ [illegible]

——♦ గోప్రభావము. ♦——

క. అరుణ [illegible] మేచక ధూ, సరవర్ణాకలితగోవి♦పయదానంబుల్
ఖర [illegible] పవన, వరలోకసుఖముల నిచ్చు ♦ వసుధాధిపా. 2181
క. [illegible] యగు తిల, ధేనువు నిచ్చినసరుండు ♦ [illegible] దగుఁ బ్ర
[illegible] లోకసంవా, సానందోన్నతిఁ జరించు ♦ నప్రతిహతుఁడై. 2182
క. విను గోవులను ప్రభాతం, బునఁ దలఁచుట తద్గుణములు ♦ పొగడుట [illegible]
[illegible] యధికపుణ్యము, లని యెఱిఁగింతు జనములకు ♦ [illegible]
ఆ. [illegible] గోశ♦కృన్మూత్రములు [illegible] సకలమాంస♦ [illegible]
[illegible] మంద్రుడు ♦ గోమాంసభక్షుఁడు, మజ్జసంభవాదు♦లైన సురలు. 2184
క. జనములు దుస్స్వప్నంబులు, గని గోకీర్తనము సేయఁ♦ గాఁ దద్దురితం
బునఁ బోరయరు గోమయయుత, వినుతాంబుస్నాన మతిప♦విత్రం [illegible] 2185
చ. [illegible] మఱి [illegible] యజ్ఞ♦భోజనముల్ దము విన్నఁ [illegible]
[illegible] దొలఁగఁ♦ ద్రోవఁగఁ జాలుఁ బ్రదానకర్తకు
[illegible] వైభవము ♦ తంగెటిజున్ను గఁజేయు గోవు లె
[illegible] గొల్వ దవి♦వారణఁ జొత్తురు వారు నాకముక్. 2186
సీ. ఆననంబునను జ♦వ్వాడు శృంగముల బల, వైరి రంధ్రంబుల ♦ [illegible]
[illegible] శ్రీ♦కంఠుండు పదముల, యందు మరుద్గణ ♦ మనఘ [illegible]
[illegible] చన్నుల సర♦స్వతి పేడఁ బంచిత, మునలక్ష్మియును గిరి♦ [illegible]
[illegible] జం♦ద్రుఁడు హృదయంబున, భగుఁ దనుసేవత ♦ [illegible]
గీ. [illegible] దనుస్థా♦నిశతి దోఁక, ధర్ముఁ డక్షుల సూర్యుండు ♦ [illegible]
పంబు పిత్త తేజము సంక్ర♦మట్టి సిద్ధులునికి గల దటె గోవు [illegible]
భారతము, అను. ఆ ౩ పద్య 61-60

——♦ కపిలగోలక్షణాదులు. ♦——

[illegible] కపిల [illegible] ♦ కాదు నిజము, [illegible] వానిని బ్రాహ్మణోత్త♦ముఁడు [illegible]
[illegible] కపిలాపయ [illegible] ♦ నిరతమాన, సుండ వగు [illegible] ♦ [illegible]
[illegible] ♦ కాపుట ములు, గపిలములు గుత్తుకయును ము♦ [illegible]
[illegible] ♦ పట్టు కపిల [illegible] కపిలా [illegible] ♦ [illegible]

క. ఏ యెల్లఁ గపిల యైనను, దానిం జెప్పంగ నేల ◆ తగదు కపిలలన్
మానితగుణ పిదికి గుడువఁగా నేపనికైనఁ గాడి◆గట్టన్ జెడికన్. 2190
ఆ. కాలఁ గేలఁ గోలఁ ◆ గపిల దండించిన, నరకవాసమునకు ◆ నరుఁగవలయుఁ
బూని నీరు లెస్స ◆ యారసి యగ్గోవు, సత్కరింప సుగతి ◆ సంభవించు. 2191
క. అనఘ కపిలాప్రదానం, బునకు ఫలం బిట్టి దనఁగఁ ◆ బోలునె కమలా
సనుఁడు మహానందప్రద, మని వెలయుమఁ జెప్పె గాని◆నట యే మందున్. 2192

భారతము, అను. ఆ 3 పద్య 103-108

—◆ గోలోకము. ◆—

సీ. ప్రవహించు నెచ్చోటఁ ◆ బరిపూర్ణసంపదఁ, దోలుకాడుచు నపార◆దుగ్ధనదులు
సవరిల్లు నెచ్చోట ◆ జర దగ్గఱఁగనీక, సంతతయౌవన◆సౌష్ఠవంబు
లబరొందు నెచ్చోట ◆ నాజ్యాబ్ధిఘ్నరులతో, బహుసంఖ్యఁ బాయస◆పర్వతములు
బెడఁగొందు నెచ్చోటఁ ◆ గడమయెంతయు లేమి, సామగ్రిశుభవస్తు◆సంచయంబు
గీ. నట్టి గోలోకమునయందు ◆ నధివసింతు, రభవుచేఁ బ్రొద్దుప్రొద్దునె◆య్యంబుఁగనుచు
నలఘుమూర్తులు గోమాత్రు◆కలు సుశీల, యాదిగాఁగల పరమక◆ల్యాణనిధులు.

కాశీఖండము, ఆ 2 ప 28.

—◆ విఘ్నేశ్వరపూజ. ◆—

సీ. ఉండ్రాలునూఁబిండి◆పుండ్రేక్షులుం దేనె, యనఁటిపండ్లుం బూరి◆యలు ఘృతంబు
పెసరుఁబప్పును బాలుఁ◆ బెరుఁగు గోగిరంబులు, బాయసాన్నంబులుఁ ◆ బానకములు
నారికేళంపుబొం◆డాలు మీఁగడయును, నవదధిపిండఖం◆డాల్ గుడుములు
లడ్డువంబులు చక్కి◆లాలు మోదండలు, ఖండంబు చలిమిడి ◆ పండపప్పు
గీ. లాదిగా భక్ష్యచోష్య లే◆హ్యాదులైన, బహుపదార్థంబు లర్పించి ◆ ప్రీతులైరి
(వేలుపులు రాక్షసులును గా◆విఘ్నపతికి, దుగ్ధపాథోధిమంథనో◆ద్యోగవేళ.)

హరవిలాసము, ఆ 6 ప 55.

—◆ శనివారవ్రతము. ◆—

మ. శనివారోత్సవ మాచరించె ముని శి◆ష్యవ్రాతముం దామఁ గ
మ్మని పణ్యారముతోడఁ బూరెగమితో ◆ మండెంగలండంబుతో
ననుఁగుంబాసెముతోడఁ బండుకలమా◆హారంబుతో నేతితో
ఘనరంభాఫలఖండశర్కరలతోఁ ◆ గారుణ్యపాథోధికిన్. 2195

భీమేశ్వరపురాణము, ఆ 2 పద్య 67.

ఆదివారవ్రతము.

క. నరుఁడు రవివాసరంబున, నిరమాలు భుజించెనేని ♦ విఖ్యాతపుణ్యుఁడై
నిరయస్థితుఁ డగుచు వ్యాధా,పరిగతుఁడగు బ్రహ్మకల్ప ♦ పర్యంతంబున్. 2196

క. దినకరుఁ డుదయింపకమును, జనుఁ డినవాసరమునందు ♦ స్నానముఁ గావిం
చిన నడఁగుఁ దొంటిరెండిమిది, దినములఁ జేసిన యఘంబు ♦ ధీరవరేణ్యా. 2197

గీ. భానువారవ్యతీపాత♦పర్వసంక్రమణములందేకభుక్త♦సమాచరణము
వెలయు గంగానదీస్నాన♦ఫలదమగును, నిరయమిదమాలుఁ గుడిచిన♦నరుఁ డవంగు.

గీ. రవిదినంబున నాదినా♦రాయణుండు, సర్వగతుఁడై వినిర్మల♦స్వాంతుఁ డగుచు
నుండుఁ గావున నేతద్వ్ర♦తోత్తమమున,నతని నర్చింప శుభఫలో♦న్నతులు గలుగు.

శైవధర్మములు, అ. సు. ఆ 6 పే 141.

సోమవారవ్రతము.

గీ. అష్టమీకరువాసరము నప♦రాహ్ణవేళ, హరునిఁ బూజించి భోజనం♦బాచరించి
మాపు భుజియింపకుండిన ♦ మానవులార, సద్వ్రతమె యందు శస్యప♦ఫలంబునందు.

గీ. ఇందువాసరమునను రా♦త్రిదివసంబు,భోజనము మాని మఱుపదా♦భోజపూజ
చేసి మఱునాఁడు పారణ♦జేసెనేని,నుత్తమోత్తమమంద్రుపే♦లోకమహిమను.

సీమంతినీకల్యాణము, ఆ 1.

సీ. సోమవారవ్రత♦స్ఫుటభానుబింబంబు, పుణ్యవారిజనము♦ద్బోధకంబు
సోమవారవ్రత ♦ భీమజీమూతంబు, పాపదావానల ♦ భంజనంబు
సోమవారవ్రత ♦ సురభూజరాజంబు, కామితఫలదాన ♦ కారణంబు
సోమవారవ్రతా♦శుగ మహావేగంబు, దారిద్ర్యజలదవి ♦ ద్రావకంబు.

గీ. సోమవారమహావ్రత♦కామవిశిఖ, సముదయంబు ననర్గళ♦గర్వమదాప
వర్గలక్ష్మీఘనామనో♦వారిరుహ వ,శీకరణకారణంబు రా♦జీవగంధి. 2222

సీ. ఉర్వీసుపర్వుఁడ♦ఖర్వగీర్వైశ్వర్య, విద్యానవద్యుఁడై ♦ వెలయుచుండు
రాజనందనుఁ డన్య♦రాజపూజితపదాం,భోజవిభ్రాజిత♦స్ఫురణఁ గాంచు
నారుసంభవుఁడు వి♦త్తోర్యహమేరుసమాన,చారుకాంచనరాశి ♦ సంగ్రహించు
శూద్రుండు సద్విజో♦న్నిద్రసేవారూప, భద్రపదవ్యుఁడై♦భవముఁ గాంచు

గీ. సతులు పతివల్లభత్వంబు ♦ సంగ్రహింతు,రతివ యతివాంఛితార్థంబు ♦ లందుచుండు
జనములెల్ల సౌఖ్యభా♦జనములగును, దథ్యముగ సోమవారవ్ర♦తంబుచేత. 2223

సీమంతినీకల్యాణము, ఆ 2.

సీ. సోమవారమున వి♦శుద్ధమనస్కుఁడై, దివసం బుపవసించి ♦ శివుని సోమ
ఖండావతంసు శం♦కరు మహాదేవుని, గౌరీశు రుద్రసూ♦క్తముల నొండె
వాముదేవాదిమ♦హామంత్రముల నొండె, నభిషిక్తుఁ జేసి పు♦ష్పాక్షతముల
నర్చించి గీతనృ♦త్యపురాణగోష్ఠుల, సేవింప సంతుష్టిఁ ♦ జెందియతఁడు
గీ. వాంఛితార్థము లొసఁగుని♦వ్రతముసర్వ, కామదము దోషహరమున♦క్తముఁగు దీని
నుపవసించిన శంభుసా♦యుజ్య మబ్బు, నవనిపవరేణ్య పాండవే♦యాగ్రగణ్య.
శైవధర్మములు అ. సు. ఆ 6 శ్లో 140.

— ♦ ఏకాదశీవ్రతము. ♦ —

సీ. గురుల నిందింపక ♦ పాషండజనగోష్ఠి, సలుపక యనృతభా♦షణము లాడ
కాగ్రహింపక శూద్రు♦నంటు కింటనెయుండి, లలనతోఁ గలయ క♦న్యలకు [illegible]
సేయక దుర్జన♦శ్రేణిసంగతిఁబోక, క్రయవిక్రయాదుల ♦ కసనిపడక
కోర్కులు మదిఁబుట్ట♦కుండ నిద్రింపక, యనుచితకర్మము♦లాచరింప
గీ. కమలహాసుఁడై యచ్యు♦తావతార,కథలు సద్భక్తి వినుచు భా♦గవతజనులు
సంగడంబునఁ గాలంబు ♦ జరుపవలయు, హరిదినంబున నుపవాసి♦యైనయతఁడు.
శ్రీరంగమహాత్మ్యము, ఆ 5 ప 180.

సీ. దశమినాఁ డేకభు♦క్తముచేసి దేవగృ,హమున నధశ్శాయి ♦ యగుచు వేద్ర
నిద్రించి మఱునాఁడు ♦ నియతుఁడై యేకాద,శీదినంబునను రా♦జీవనేత్రుఁ
దలఁచుచు నిమ్నగా ♦ జలకృతస్నానుఁడై, విమలుఁడై సంధ్యాది♦విధులఁ దీర్చి
లీలతో గోమయ♦లిప్తస్థలంబునఁ, బద్మనాభాకృతి♦ప్రతిమ నిలిపి
గీ. యందు భావించి లక్ష్మీశు ♦ నావహించి, పుష్పచందనములచేతఁ ♦ బూజ చేసి
భక్తి నైవేద్య మర్పించి ♦ ప్రస్తుతించి, యతిముదంబునఁ దా నమ♦స్కృతు లొనర్చి
ఆ. విష్ణుకథలచేత ♦ వితతవర్తనవాద్య, గీతనుతులు సెలఁగఁ ♦ బ్రీతితోడ
జాగరంబుచేసి ♦ చతురత నా రాత్రి, గడపవలయు నిట్లు ♦ గరిమ మెఱయ. 2227
క. హరివాసరమున నన్నము, పరితృప్తి భుజించువెల్లఁ ♦ బానగృహమునన్
సురతోడుత గోమాంసము, వెఱవక భుజియించునట్లు ♦ వీక్షింపంగన్. 2228
ఆ. అనుపనీతులగుచు ♦ నష్టులై తిరిగెదు, పంచవత్సరముల ♦ బాలకులకు
వృద్ధరోగులకును ♦ వీక్షింపఁ జెందదు, విష్ణువాసరాన్న ♦ వృజిన మరయ. 2229
సీ. భూదేవగురువిత్త♦ములు హరించిననైన, సంతతానాచార ♦ సహితుఁడైన
బ్రహ్మహత్యాదిపా♦పములఁ జెందిననైన, గురుభామినీబాల♦ఘోఘ్నుఁడైనఁ

జంబాలకామినీ ♦ సంగతుండైనను, దఱచుగమధుపాన♦నిరతుఁడైనఁ
దల్లిని దండ్రిని ♦ ద్యజించువాఁడైనఁ, బాషండమార్గసం♦చరితుఁడైన
గీ. నఖిలదోషాశ్రయుండైన ♦ యట్టినరుఁడు, సుస్థిరంబగుబుద్ధిచే ♦ సొంపు మిగిలి
యొక్కహరివాసరంబున ♦ నుపవసింప, గలుగు నతనికి లక్ష్మీశ ♦ నిలయ మనఘ.

క. పతియనుమతిగలిగినచో, వ్రతములు సతి గాచరింప ♦ వచ్చును లక్ష్మీ
పతివాసరోపవాస,వ్రతమునకుం బతియనుజ్ఞ ♦ వలవదు తలఁపన్. 223

క. పరమంబగుసద్భక్తిని, బురుషుం డొకదూరయాత్ర ♦ పోయిననైనన్
హరిపూజయు నుపవాసము, హరిదినముఁ జేయవలయు ♦ సతివల నెల్లన్. 224

మత్స్యపురాణము, ఆ 4 ప 156-169, ఆ 5 23-26.

సీ. తల్లివంకను పది ♦ తరములవారును, తండ్రివంకను పది ♦ తరము లాలి
దెసఁ బదితరము ల ♦ ర్థిం దనతోడ రా,నోలి నేకాదశి ♦ నుపవసించు
పుణ్యశీలుఁడు దేవ ♦ పూజితుఁడై విష్ణు,ధామంబునకు నేఁగి ♦ తనరఁగలఁడు
బాలవయోవృద్ధ ♦ భావంబులను నెప్పు,డైన నేకాదశి ♦ యందు నొక్క
గీ. సారి యుపవాస మొనరించు ♦ జనుఁడు పాప,మాచరించియు నిశ్చల ♦ హరిపదంబు
జేరు నేకాదశేంద్రియా ♦ ర్జితమహాఘ,తతులఁ దొలఁగు నేకాదశీ ♦ వ్రతముకతన.

జాహ్నవీమాహాత్మ్యము, ఆ 3 ప 94.

సీ. అమితపాపౌఘవం ♦ శాటవీఘనదావ,శిఖికీల యేకాద ♦ శీవ్రతంబు
దర్పితాహితచైత్య ♦ దళనోగ్రవిష్ణుకా,ర్ష్ణేయకం బేకాద ♦ శీవ్రతంబు
కఠినపాతకసము ♦ త్కరభేకలోకభు,గ్జిహ్మగం బేకాద ♦ శీవ్రతంబు
సంసారసంతాప ♦ సంతప్తమానసో,జ్జీవనం బేకాద ♦ శీవ్రతంబు
గీ. సువ్రతాకల్ప మేకాద ♦ శీవ్రతంబు, చిరశుభాకార మేకాద ♦ శీవ్రతంబు
చిన్మయానంద మేకాద ♦ శీవ్రతంబు, శ్రీసమంచిత మేకాద ♦ శీవ్రతంబు. 2

సీ. పతికార్యభారసం ♦ భ్రమవశంబుననైన, వాఁకలి లేకైన ♦ నరుచి నైన
భామినీపరిహాసం ♦ ప్రాప్తి నొందుటనైన, నళన మబ్బకయైన ♦ నలుక నైన
మృగయావినోదని ♦ మిత్తము లందైన, వ్యసనంబు నందైన ♦ వసట నైన
దారుణజ్వరపీడఁ ♦ దగులుట నైన సం,గర మొనర్చుటనైన ♦ గఱువునందు
గీ. నైన హరివాసరమునాఁడ ♦ హర్నిశంబుఁ, జాల శుష్కోపవాసంబు ♦ సంభవించె
నేని వారిజనయనుఁ గల్గు ♦ నెప్డు సిరి దనర్చు శ్రీహరి వైకుంఠ ♦ నగరసుఖము. 2

క. శ్వానామిషభక్షకునకు, నైనను నిష్కృతులు గలుగు ♦ హరిదివసమునన్
మానక భుజించుదోషికి, నేనిష్కృతి గలుగ నేర ♦ దినవంశనిధీ. 2236

సీ. రాజదారాదిసం ♦ త్రాసితులందైన, మగువ యేకాదశి ♦ మానరాదు
కళ్యాణకమనీయ ♦ కాలంబులందైన, వనిత యేకాదశి ♦ వదలరాదు
పితృదేవతాసమం ♦ చితపూజలందైన, వెలఁది యేకాదశి ♦ విడువరాదు
జాతసూతకమృత ♦ సూతకంబులనైన, సువిద యేకాదశి ♦ నుడుగరాదు

గీ. బాలురకు వృద్ధులకు గర్భ ♦ భారవాహ, తరుణులకు రోగులకు నాప ♦ త్క్రియాది
విరతులకునైన వర్జింప ♦ నీతిగాదు, సితకరానన యేకాద ♦ శీవ్రతంబు. 2237

రుక్మాంగదచరిత్రము, ఆ 1, 5.

ఆ. ఎనయు నేరికైన ♦ నేకాదశీతిథి, మిగిలి తల్లిదండ్రి ♦ మృతదినంబు
వచ్చెనేని వారు ♦ వలవదాద్వాదశిఁ, జేయు టర్హ మండ్రు ♦ శిష్టజనులు.

ఆ. దశమి కలయకుండఁ ♦ దనరు నేకాదశి, నుపవసింపవలయు ♦ నుదయవేళ
దశమికలిగెనేని ♦ ద్వాదశియందైన, నుపవసించుటయును ♦ నుత్తమంబు. 2238

పద్మపురాణము, ఉ. ఆ 6 ప 143-147.

♦ ద్వాదశీవ్రతము. ♦

ఆ. ద్వాదశిని రమేశుఁ ♦ దగుభక్తి నెప్పుడుఁ, బూజ సేయునట్టి ♦ పుణ్యమతుల
సప్తజన్మదోష ♦ సంచయం బంతయు, నణఁగుఁ దక్షణంబ ♦ యంబుజాక్షి.

క. తులశీసమ్మిశ్రితమగు, జలమున మజ్జనము చేసి ♦ సమ్యగ్విధి ని 2239
శ్చలమతితోఁ బితృతర్పణ,ములు సేసియుఁ బిదప హరినిఁ ♦ బూజింపఁ దగున్.

పద్మపురాణము, ఉ. ఆ 6 ప 142, 149.

గీ. భాగవతసంగమునకు న ♦ పారమైన, వత్సరంబున గంధమా ♦ ల్యోపచార
విధుల భుజియింపఁజేసి య ♦ వ్వెనుక నున్న, శేష మిల్లాలు దాను భు ♦ జింపవలయు

శ్రీరంగమాహాత్మ్యము, ఆ 3.

♦ శనిత్రయోదశీవ్రతము. ♦

ఉ. ప్రవిమలకృష్ణపక్షమున ♦ భద్రకరంబు శనిత్రయోదశీ
దివసముగాన నందు సుమ ♦ తిన్ శివపూజన మాచరించు మా
నవులు మహేశుసత్కరుణ ♦ నాగతురంగరథాధిరాజ్యవై
భవములఁ జెందియుందురు నృ ♦ పాలకులార భజింపుఁ డీశ్వరున్. 2242

బ్రహ్మోత్తరఖండము, ఆ 2.

ఉ. కోటిమహావ్రతంబులును ♦ గోటిశతంబు విశిష్టదానముల్
కోటిసహస్రయాగములు ♦ కోటిశతాయుతతీర్థసేవలున్
పాటలగంధి పంకరుహ♦బాంధవసూను దినత్రయోదశిన్
హాటకశైలచాపధరు ♦ నర్చన సేయుట కోటిసాటియే. 2244

సీమంతినీకల్యాణము, ఆ ౫.

——♦ సప్తమీవ్రతము. ♦——

ఆ. షష్ఠి నుపవసించి ♦ సప్తమీతిథి వేకు-, వెలుఁగు వినుము బిల్వ♦తరువు మొదట
పాకమైనయరుఁగు ♦ సవరించి లక్ష్మీసమేతు శౌరినందు ♦ నిడ నునిచి. 2245

క. తూమెఁడుజలములు నించిన, హైమంబగుపాత్రియందు ♦ నలరు లునిచి ది
గ్భాగముల నాలుగు కలశము, లామేత యమర్చి యంబు ♦ లనురించి తగన్.

క. బడి నువ్వు తిలలు బసుపుం, బొడిధాన్యములుంచి మట్టి♦మూఁకుడులందున్
గుడమును దేనియ పాలున్, బొడిశర్కర యునిచి విప్ర♦పూర్ణాంగనలన్. 2247

క. ఎనిమిది వాయనముల నొక, తెనమంత్రము సమర్చి పూజ♦లిచ్చి తొలుసఁగి భో
జన మిడి కలశప్రతిమల, నెనయ రమన్ శౌరి నావ♦హింపఁగవలయున్. 2248

క. పూజించి పెక్కులగు నీ, రాజనములు వారతులును ♦ రమణులు పాటల్
శ్రీజానిఁ దశాష్టాక్షర, పూజారాధనలఁ బ్రీతిఁ ♦ బొదలింపఁదగున్. 2249

గీ. ఉవిదతో నాఁటి దినమెల్ల ♦ నుపవసించి,దక్షిణ లొసంగి మంగళ♦దాయకంబు
సప్తమీవ్రత మీరీతి ♦ జరుపవలయుఁ, జేసి మఱునాఁడు పారణ ♦ సేయవలయు.

శ్రీరంగమాహాత్మ్యము, ఆ 8.

——♦ అష్టమీవ్రతము. ♦——

గీ. అష్టమీవ్రత మెట్లన్న ♦ నష్టదళము, లలరఁ బద్మంబు తండులం♦బుల సమర్చి
పూజ లొనరించి మెట్టుల♦పొడువు సొంపుఁ,దనర నొక హోమకుండమ♦త్తఱి సమర్చి

క. దుత్తరపప్రసవముగతి, నత్తగడన్ హేమనాళ♦మలరించి కడున్
జిత్తులు దర్భలు సమరిచి, యత్తఱి జెడిదముగ జ్వాల ♦ లల్లాడుతఱిన్. 2252

క. జ్వాలామధ్యంబున లక్ష్మీలోలుని యుగ్రనార♦సింహుని గలుగన్
మేలెంచి తలఁపునిలిపి దయాళుని బ్రణవోక్తి వహ్ని♦నట నిల్పనగున్. 2253

గీ. అగ్నిప్రతిష్ఠఁ జేసి పూ♦ర్వాగ్రములుగ, దర్భ లమరించి తత్క్రియా♦ద్రవ్య మెల్ల
యొద్దమకడనుంచి వేలిచి ♦ యిధ్మమాజ్యమున హవిస్సునహోమంబు ♦ దనరఁజేసి.

గీ. ఇంద్రియ వర్తించి కలికితో ♦ యర్థ్యులు వేఁడి, బిల్వదళముల సజలుపో♦పెట్టి నుత్త

లేనిష్ఫ్రుతమున తిలలుఁ జంబూని తిప్పి తీగ నపమృత్యువు వర్తిల్ల వేల్వ. 2255

క. సంపదలు వేఁడువారును, సంపెఁగపువ్వులను వేల్వఁ జను వైరుల ని
ర్జించుటకు నెత్తిఁగన్నేరు, లింపున హోమంబు సేయ నెసఁగు మునీంద్రా. 2256

క. మారణహోమంబునకున్, గారణ మావాలు వేప కాయలజిగురున్
దూరిచ మూష్మ నెముకయు, గాతంబులు తవుదు మొదలు గా వేల్వనగున్. 2257

క. చిత్తభ్రమ వొందఁగ నున్మత్తులుఁ గామతలచేత మెలఁతలవలపున్
బత్తియు స్తంభవమోహన, వృత్తాదులకొఱకు నిటుల వేలుపఁగఁదగున్. 2258

క. కదళీఫలములు వేల్చిన, యది నృపవశ్యనుగు నేతి యాహుతు లిరువేల్
పదివేలు నైదువేలున్, గుదురుగఁ జేయవలెఁ దోరి కోరిక కొలఁదిన్. 2259

క. ఆకలశోదకములచే, శ్రీకరముగ స్నాన మపుడు చేసి నివాళుల్
గైకొని వ్రతము సమాప్తిగ, నేకడ సంకల్పసిద్ధి నెసఁగుచునుండున్. 2260

శ్రీరంగమాహాత్మ్యము, ఆ 8.

నవమీవ్రతము.

ఉ. నేయును బాలునుం బెరుఁగు నించినపాత్రిలు వాయసంబుగాఁ
జేయుచు దాన మీవలయుఁ జేకొని యేవురు పేరఁటాండ్రికిన్
బాయక వారివల్లభుల పంక్తిని భోజన మాచరింపఁగాఁ
జేయుట యొయ్యెడన్ నవమి సిద్ధము లిట్టివ్రతప్రకారముల్. 2261

శ్రీరంగమాహాత్మ్యము, ఆ 8.

దశమీవ్రతము.

చ. దశమిని దండ్రిసోదరియుఁ దల్లియు నున్నకువారిలోపలన్
గుశలముఁ గోరి కన్యకలకున్ వ్రతముల్ నడిపింప నొప్పుఁ దా
రశనము మాని యానవమియం దుపవాసముఁ జేసి యిందిరా
వశునిఁ దలంచి కుంభము నవారిగ నుంచఁ దగున్ యథస్థలిన్. 2262

గీ. హృద్యమైనగుడాన్నమై వేద్య మిచ్చి, తిలలు మండలముగ నుంచి తల సితాక్ష
దళసరోజంబు వ్రాసి యంతకుని గమల, భద్రికర్ణిక నావహించి సంగివలయు.

క. మొదలన్ గలశముపై శ్రీసదనుని బంచాయుధము లెసంగించి ముదం
బొదవ నియగడలఁ బూజలు, సదమలమతిఁ జేయవలయుఁ జక్రానివిధులన్.

గీ. తనమనోబుద్ధ్యహంకార తతులఁ గూర్చి, కాలమూర్తిని లక్ష్మీశుఁ గాఁ దలంచి
కలశనిహితాయుధాంచితుఁ గాఁగ నాత్మ, భావనముఁ జేసి [illegible]

క. వేదవిదు విప్రకుటుంబి సమాదరమునఁ బిల్చి యధిక♦మగుదక్షిణతో
శ్రీదంబగు కాలప్రతిమాదాన మొనర్చి విప్ర♦మండలి కెల్లన్. 2267
గీ. కామితాన్నంబు లిడి యందు ♦ కలశవారిచేత నభిషిక్తుఁడై యన్న ♦ శేష మపుడు
బాంధవులఁగూడి భుజియింపఁ♦ బాయు నఘము, నాయువభివృద్ధి యగు సిరు♦లతిశయిల్లు.
శ్రీరంగమాహాత్మ్యము, ఆ 8.

—♦ చైత్రమాసవ్రతము. ♦—

మ. మధుమాసంబున రేపు శుద్ధమతితో ♦ మర్త్యుండు సుస్నాతుఁడై
మధువైరిం గల హారపంచకమున ♦ న్మాంగల్యలీలన్ యథా
విధిఁ బూజించి గుడాన్నపాయసము నై♦వేద్యంబు గావించి యి
ట్లధికంబైన వ్రతంబు సల్పి మఱి యి♦ష్టాన్నంబు విప్రాళికిన్. 2268
పద్మపురాణము, ఆ 11 ప 43.

—♦ వైశాఖమాసవ్రతము. ♦—

తే. కోరి వైశాఖమున నవ♦వారిజముల, విష్ణుఁ బూజించి యుపచార♦విధు లొనర్చి
పానకంబును దధ్యన్న♦బహుపదార్థతతియు నుపహార మిచ్చి వ్ర♦తంబు సలిపి.
పద్మపురాణము, ఆ 11 ప 45.
క. మాసాంతంబున విష్ణూపాసన మొనరించి పరమ♦భాగవతుల కు
ల్లాసమున భోజన మిడుము, నా సుకృతికిఁ గలుగు మీఁద♦నక్షయఫలముల్.
పద్మపురాణము, ఆ 11 ప 46.

—♦ జ్యేష్ఠమాసవ్రతము. ♦—

సీ. జ్యేష్ఠమాసమున సు♦స్నాతుఁడై విప్రుఁడు, పాటలసౌగంధి♦పద్మములను
నీలోత్పలంబుల ♦ నీలవర్ణునిఁ గృష్ణు, నర్చించి యతిభక్తి ♦ ననుదినంబుఁ
బానకసహకార♦ఫలసమేతంబగు, నుపహార మర్పించి ♦ యొగిన యిట్లు
మాసంబు కడపట ♦ మఱి విప్రసమితికి, మిష్టభోజన మర్థి♦ నిడెడు సతఁడు
గీ. కోటిగోవుల ద్విజులకుఁ ♦ గోరి యిచ్చు, నట్టి ఫలమును బొంది దే♦హాంతరమున
నశుభవాహదవరులకు ♦ నందరాని, హరిపదప్రాప్తుఁడై యొప్పు ♦ నద్రితనయ.
పద్మపురాణము, ఆ 11 ప 47.

—♦ శ్రావణమాసవ్రతము. ♦—

సీ. శ్రావణంబునయందు ♦ శనివాసరంబునఁ, గొమరారు నుభయపూ♦ర్ణిమలయందు
గ్రహణంబులందు సం♦క్రాంతులయందును, హరికిఁ బ్రీతిగ విశే♦షార్చనములు

సేయంగవలయు వి♦శేషించి గురుమృత్తాహంబున విష్ణుయా♦గంబుఁ జేసి
వేదమంత్రమ్ములఁ ♦ వెలయంగఁ బుష్పాంజ, లిచ్చి పాయసమున ♦ నెసఁగ వేల్చి
ఆ. విష్ణుభక్తులైన ♦ విప్రుల కిష్టాన్న, భోజనంబు లిడిన ♦ పుణ్యనరుఁడు
కులమువారు దాను ♦ గోటియుగంబులు, విష్ణులోక మొంది ♦ వెలయు నగజ.

పద్మపురాణము, అ 11, ప 53.

——♦ శ్రావణశుద్ధదశమి. ♦——

సీ. శుభమైన శ్రావణ♦శుద్ధదశమి నింతి, వనజాప్తు రాకకు ♦ మునుపు లేచి
జలకంబు లాడి ని♦జనికేతనము గంధ, పుష్పాక్షతాదులఁ ♦ బూజజేసి
పతియాజ్ఞఁ గైకొని ♦ పంకజాక్షునిముందు, చేకూర్పు మీకార్య♦సిద్ధి యనుచుఁ
బ్రార్థించి యారాత్రి ♦ భద్రదీపము వెట్టి, యొంటిపూఁట భుజించి♦యుదయమైన
గీ. నెలమి నేకాదశీవ్రత ♦ మలవరించి, ద్వాదశిని యజమానుండు ♦ ద్వాదశాక్ష
రాదిమంత్రంబులను హరి ♦ కర్పణంబు, సడవఁ దానును వందన ♦ మిడఁగవలయు.

శివధర్మము, అ 5.

——♦ భాద్రపదశుక్లచతుర్థి. ♦——

ఆ. సొగసి భాద్రపదపు♦శుద్ధచతుర్థిఁ జంద్రమునిఁ జూచినట్టి ♦ దోష మొదవి
హరియు నిందఁ బొందె♦నటు గాన నారేయి, వలదు చంద్రుఁ జూడ♦వనరుహాక్షి.

పద్మపురాణము, అ 10 ప 72.

——♦ నరకచతుర్దశి. ♦——

సీ. సరవి నాశ్వయుజకృ♦ష్ణత్రయోదశి రేయి, నరుణోదయంబున ♦ నతిథిబంధు
జనులతో నభ్యంగ♦మొనరించి తత్కాల, విధు లనుష్ఠించి శ్రీ♦విభు ననంతు
నాద్యంతరహితు ని♦ష్ప్రార్థసంధాయకు, నఖిలలోకశరణ్యు ♦ నాదిపురుషు
హరిని ధ్యానావాహ♦నార్ఘ్యపాద్యాదులఁ, బూజించి నైవేద్య♦ముల నొసంగి
గీ. స్తోత్రసంకీర్తనముల సం♦తుష్టు జేసె, నేని హయమేధశతఫల♦మూను నెవఁడు
హరిగృహంబునఁ గార్తిక♦మందు దీప, మర్పణము జేయునతఁడొందు ♦ హరిపదంబు
ఉ. శ్రీయదువీరబాణహతి♦చే నరకాసురుఁ డీచతుర్దశిన్
గాయము దుస్సి నేల కొఱఁ♦గంబడి యవ్విభు నాత్మ నాదినా
రాయణమూర్తిగా నెఱిఁగి ♦ రమ్యతదీయపదాంబుజద్వయిం
బాయనిభక్తి మ్రొక్కు లిడి ♦ ప్రస్తుతి సేయుచుఁ బల్కె నీక్రియన్. 2277
సీ. దివ్యరూపధరుండ♦వన్యయుండవగు నీ, చేత శాశ్వతసుఖ♦స్థితి వడసిన

నాఁడు పేరిటనిది ♦ నరకచతుర్దశి, యనఁగఁ బ్రసిద్ధమై ♦ తనరవలయు
నభ్యంజనం బిందు ♦ నాచరించిన నిన్ను, సంస్మరించినఁ బూజ ♦ సలిపిన ని[illegible]
మానవు లఖిలకా ♦ మ్యఫలసంయుతులు గా, వలయు మాధవుఁడు విని ♦ [illegible]
గీ. దట్లఁ గాక యీదివం ♦ బందు నన్నుఁ, గొలిచినఁ దలంచిన నభీష్ట ♦ మ[illegible]
ఘనసుకృతమబ్బ నభ్యంగ ♦ మునను భోజన మొక విప్రున కిడ సవ ♦ న[illegible]

శేషధర్మములు, ఆ. సు. ఆ 6

—♦ ఆశ్వయుజశుద్ధనవమి. ♦—

సీ. అరయుఁగ ధరణి మ ♦ హానవమి యనంగ, సొబగొందు నాశ్వీన ♦ శుద్ధనవమి
యందుఁ బ్రొద్దున లేచి ♦ యత్యంతభక్తితో, భారతీదేవిని ♦ బ్రస్తుతించి
ధ్యానంబు జేసి పు ♦ స్తకనికరంబుఁ బూజించి నైవేద్య మ ♦ ర్పించి వేడ్క
ధనధాన్యవస్త్రవా ♦ హనభూషణాంబర, తాంబూలముఖ్యదా ♦ నంబు లొసఁగి
గీ. భోజనంబులు వెట్టి వి ♦ ప్రులను దనుప, నిష్టితార్థంబు లెల్ల నీ ♦ డేఱుచుండు
గాన నవమీవ్రతమహత్త్వ ♦ గరిమ నెన్నఁ, బద్మజునకైన సాధ్యమే ♦ పా[illegible]

శేషధర్మము,

—♦ కార్తికమాసవ్రతము. ♦—

సీ. కార్తికమాసమా ♦ ఘస్నానమునఁ బాయు, బహుజన్మజనితపా ♦ పవ్రజంబు
కార్తికమాసవి ♦ కాసదీపమునందు, భస్మంబులౌ నఘ ♦ వ్రతతు లెల్ల
కార్తికమాసభా ♦ స్కరనమస్కారంబు, లను మహాదురితజా ♦ లంబు లణఁగు
కార్తికమాసగో ♦ గణపూజఁ దాపత్రయా నేకదోషంబు ♦ లడఁగఁజేయుఁ
గీ. కార్తికమునందు శుక్లప ♦ క్షమున ద్వాదశీదినంబున శ్రీమూర్తి ♦ వేఁదినీసు
వర్ష్యనకు దానమిచ్చిన ♦ భవ్యుఁ డొందు, దివ్యకైవల్యపట్టణ ♦ భవ్యసుఖ[illegible]

రుక్మాంగదచరిత్రము, ఆ 2 [illegible]

—♦ ఫాల్గునమాసవ్రతము. ♦—

ఆ. పరఁగ ఫాల్గునమున ♦ నరుఁడు సుస్నాతుఁడై, యుదయవేళ విష్ణు ♦ పదయు[illegible]
గోమయమిగులఁ గ్రొత్త ♦ గురువిందపువ్వులఁ, బూజచేసి భక్తి ♦ పూర్వకముగ—

పద్మపురాణము, ఆ 11 ప 41.

—♦ శివరాత్రివ్రతము. ♦—

గీ. బ్రహ్మవధయును గోవధ ♦ బాలవధయు, ఘనసురాపానచండాల ♦ గమనము[illegible]
మూర్తిగతిఁ గోటిజేసిన దురితమయినఁ, జేరి శివరాత్రిమహిమవీ ♦ క్షింపఁదొలఁ[illegible]

సీ. [illegible]

క. [illegible]
[illegible] ౨.

గీ. [illegible]

క. [illegible]
[illegible] ౬.

[illegible]

సీ. [illegible]

గీ. [illegible]

క. [illegible] 2890

సీ. [illegible]

గీ. [illegible]

క. [illegible]
[illegible]

—♦ జయంతీవ్రతము. ♦—

క. భూమియు ధాన్యము రాజ్యముఁ, దనయులు మొదలైన సంప♦దలు మఱిఁ దలఁపన్
దెచ్చుపొందు జయంతివ్రత, మొనరించిన నంతకంటె ♦ నూర్జితము లగున్. 2893

ఆ. పుణ్యబుద్ధిగలుగు ♦ పురుషులకు జయంతి, నన్న మాచరించు♦టనుచితంబ
యాచరించనేని ♦ యధికపాపంబుల, నిరయములను వెదక♦ వేరశాపుడు. 2894

సీ. కాకుత్స్థవిభుండు వా♦గధిఁ గూడి యొనరించి, రాజవల్లభుఁడైన ♦ రఘువుఁ గాంచె
దండకాటవిని సీ♦తాయుక్తుఁడై చేసి, రామచంద్రుఁడు కుశ♦లవులఁ గాంచెఁ
నాకలోకమియాన దాను ♦ బలభేది గావించి, యధికసౌందర్యజ♦యంతుఁ గాంచె
గిరిజాసమేతుఁడై ♦ హరుఁ డాచరించి నిర్జరచమూపతి శర♦జన్ముఁ గాంచెఁ

ఆ. కుంతి మాద్రిఁ గూడి ♦ కౌమరోప్పఁగా నోమి, పాండురాజు దివ్య♦బలుల మిమ్ముఁ
గాంచె నాజయంతి ♦ గాంచెమే తగురాజ్యవిభవ మొసఁగు సలుపు ♦ వెలఁదిలోన

శేషధర్మము, అ 4.

—♦ శాంతివ్రతము. ♦—

క. క్షితినాయక విను శాంతివ్రత మిఁకఁ గార్తికము మొదలు ♦ వర్షావధిగాఁ
బ్రతిశుక్లపక్షపంచమి, నతి నియమముతోడ రాత్రి ♦ హరి నహిశయనున్. 2896

సీ. భక్తి నారాధించి ♦ పదము లనంతాయ, యంచు వాసుకికని య♦టంచుఁ బిఱుఁదు
తక్షకాయ యటంచుఁ ♦ గుక్షిభాగంబు వక్షస్థలి కర్కోట♦కాయయంచు
పద్మాయయని గ్రీవ♦బాహుశాఖలు మహాపద్మాయ యని శంఖ♦పాలకాయ
యని మోము గుళికాయ ♦ యని మస్తకంబును బూజించ వ్రతకర్త ♦ పులుసు నొగిన్

గీ. యొంటి నక్తంబుచేసి పం♦డ్రెండునెలలు, నిండనోపినపాటి ప♦సిండిచేత
నాగములఁ జేసి విప్రుల♦కొసఁగ మాను, సర్వభయము లనుంబులు ♦ శాంతిఁ బొందు.

వరాహపురాణము, నం. మ. ఆ 9 ప 67.

—♦ బిల్వపంచమీవ్రతము. ♦—

గీ. దంపతులు బిల్వవృక్షంబు♦ దరిని నీడ, త్రొక్కక ప్రదక్షిణముగ మా♦లూరపంచ
నాడు పిండెలఁ గోరక ♦ క్రముల పత్రి, రింత గైకొని శిరసావ♦హింపవలయు.

క. ఫలపుష్పములు నర్పించిన, ఫలములను ప్రసాదములును ♦ పత్రిరిఁ బూజన్
గలయఁగఁ గైకొని దానంబులు చేసినవెనుక తమరు ♦ భుజియింపఁదగున్.

గీ. వసుధ నీబిల్వపంచమీ♦ వ్రతము తెలిచి, సేయఁ గల్పోక్తముగ లక్ష్మి♦ నాయకుండు
గొడుకు నాఁకయ గౌరవ♦కూపములకు, నేఁగుదురు తీనసందేహ ♦ మింతవలదు.

శ్రీరంగమాహాత్మ్యము, అ 7.

—♦ పాంచరాత్రిమతము. ♦—

సీ. నారాయణా నిన్ను ♦ నానాజాతులవారు, నేరీతి భజియింతు ♦ రెఱుఁగ నాన
తిమ్మన్న నను గృపాస♦మేతుఁడై దేవుండు, ద్విజులకుఁ బురుషసూ♦క్తజపనిరతి
భజియింపఁదగుఁ దజ్జ♦పం బలభ్యం బైనఁ, బంచరాత్రిమతప్ర♦పంచమున భ
జింపఁ దగుం జెవిఁ♦జేర్పఁగాఁ గాదు శూ, ద్రజనంబునకుఁ బాంచ♦రాత్రమతము
గీ. నూటవేయింట నొకఁడు పు♦ణ్యుండు గలిగె, నేని వానికి సిద్ధించు♦ నీమతంబు
వానిహృదయంబులోనుండు ♦ వనధికన్య, చన్నుఁ గవనుండు కంటెను♦ సమ్మదమున.

వరాహపురాణము, సం. మ. ఆ 9 ప 116.

—♦ ఇంద్రోత్సవఫలము. ♦—

సీ. దేవతాధీశచో♦దితములై మేఘముల్, వసుమతీతలమున ♦ వానఁ గురియు
వానఁ గల్గిన మహీ♦వలయంబు సస్యసం, వృద్ధమై ధాన్యంబు ♦ మిగులఁ గల్గు
ధాన్యంబు గలిగిన ♦ ధరణిప్రజలకెల్ల, సంతసానందంబు ♦ సలుపుచుండుఁ
బ్రజలకానందంబు ♦ పాటిల్లినను దేవ, సంతర్పణంబులు ♦ సాగివచ్చు
గీ. నావు లెల్లను బ్రతుకు సు♦గంబువలసె, నటులఁ బిడుగును మొదవులు ♦ పుష్టినొంది
యెల్లప్రజలకు మనకు న♦వ్విధము లేక, యుండఁ గలుగును సుఖసుఖంబు ♦ లుల్లసిల్ల.

విష్ణుపురాణము, ఆ 7 ప 228.

—♦ సంతానవ్రతములు. ♦—

సీ. సగరుండు పుత్రసం♦జననంబు కొఱకునై, తరుణేందుధరుఁ గూర్చి ♦ తపము సేసె
తనర దిలీపుండు ♦ తనయుల కొఱకునై, కామధేనువుసేవ ♦ కడఁకఁ జేసె
దశరథేశ్వరుఁడు సం♦తానంబు కొఱకునై, పుత్రకామేష్టి పొ♦ల్పుగ నొనర్చె
పాండుమహారా♦జపత్యంబు కొఱకునై, యారాధనము చేసె ♦ నఖిలసురల
గీ. మందపాలు జరత్కారు♦ డాని వగులు, సుతులు వెలిగాఁగఁ బుణ్యసం♦గతులు వదలు
డసమ భావరించి కాదె యా♦ధరణిలోన, నెన్ని పాటులఁ బడిర ధా♦త్రీశచంద్ర

రుక్మాంగదచరిత్ర, ఆ 5 ప 147.

సీ. ప్రాత్మప్రొద్దున లేచి ♦ పుణ్యహ్రదంబుల, పాలతో జలకంబు ♦ లాడి యాడి
మంత్రముఖ్యులఁ బ్రియం♦బునఁ బూజగావించి, నవనవఫలసాయ♦సము లొసంగి
క్షితిసురోత్తములకుఁ ♦ బ్రతిదినంబు నపూపఘృతపాయసాదులఁ ♦ దృప్తి సలిపి
గృహదైవతముల మి♦క్కిలి భక్తిఁ బ్రార్థించి, నానావిధాభ్యర్చ♦నముల నొసంగి

గీ. వ్రతములాచరించి శైవసం♦గతులు వెట్టి, సిద్ధమునిబృందములను సం♦సేవించి ప్రాజ్ఞ
సతులు గావించు యత్నముల్♦ల్లలువుచుండె, నమ్మృగేక్షణ సంతాన♦మాత్మఁగోరి.

వాసవదత్తాపరిణయము, ఆ 2 ప 48.

ద్వి. సంతానమేలేక ♦ చాలకష్టించి, యవనిలోఁగల నోము♦లన్నియు నోఁచి
తపములాఁ జేసితి ♦ దానధర్మములు, దక్షిణతాంబూల♦తతులు సద్భక్తిఁ
గూర్చి చూఱవిడిచి ♦ కుమ్మరావముల, నాడెంకుఁగానుగు ♦ లవికొల్లపెట్టి
పెండ్లిండ్లు చేసితిఁ ♦ వేదవిప్రులకుఁ, జాడైనజేసత♦ధనంబులందుఁ
బొందించి నైవేద్య♦పూజలభక్తి, నామడామడమీఁద ♦ నన్నసత్రములు
వెలయంగఁ జేసితి ♦ విస్తారమైన, వనములలోఁ జలి♦పందిళ్లు నుంచి
శ్రీగిరి కేఁగెడు ♦ శివభక్తతతికి, నిచ్చితి రాగిచే ♦ నిర్మితంబైన
ఘనకమండలువులు ♦ గన్నెరచనము, శ్రీధ్రిసనాంబకు ♦ శ్రీశైలపతికి
రజతకాంచనముల ♦ రంజిల్లఁగట్టి, కూష్మాండఫలములఁ ♦ గూర్చి దక్షిణలు
కానుక లిచ్చితిఁ ♦ గడుభక్తితోడ, గౌరీమహాస్వర్గ♦ఘనదానములను
నెక్కుడైయి నోమితి ♦ నేలేశ్వరంబు, దినివచ్చి నోఁచితిఁ ♦ దివ్యపర్వతములను
మొగి విష్ణుకాంతనో♦మును సలిపితిని, వారక యామసంగ్ర♦సర్తి నోమితిని
దప్పక నోమితిఁ ♦ దగుజాజ్యోతిఁ, నేగురు వనితల ♦ నింపుగఁ గూర్చి
యేకవాణఫునోము ♦ నెలమి నోఁచితిని, బదుగురువనితల ♦ బాగుగఁ గూర్చి
పద్మిలిస్త్రీనోము♦ బట్టినోమితిని, నందికిఁ బులగంబు ♦ నయాత నిచ్చితిని
శ్రీశైలపథమునఁ ♦ జెలువంబు మీఱ, నశ్వత్థపంక్తుల ♦ నభివృద్ధి జేసి
రమణీయకాంచన♦రజతతంతువుల, నశ్వత్థతరువుల ♦ కలరఁ జుట్టించి
పెంటిపోతులకును ♦ పెండ్లిచేసితిని, జీకటింటను నోము♦ సేసితి భక్తి
వినుతిఁ గేదారేశు♦నిల్పి నోమితిని, నొనకొని కనుఁగొన్న♦గుంటికి నెల్లఁ
జేరొత్తి మ్రొక్కితి ♦ జెప్పనేటికిఁక, నిత్యము మ్రొక్కితి ♦ శాస్త్రోక్తవిధిని. 3004

పలనాటివీరచరిత్ర.

—♦ మాఘస్నానము. ♦—

క. మాఘము యోగము కంటెను, మాఘము యజ్ఞములకంటె ♦ మతి. బరికింపన్
మాఘం బశేషధర్మ♦మోక్షఫలప్రదము గాదె ♦ ముల్లోకములన్. 3005

క. మాఘస్నానం బెవ్వఁడు, మోఘంబుగఁ జేయ నొల్లఁ♦ డనుకొని యతని పా
పౌఘములు గంపమొందును, లాఘవమునఁ దొంటి యపవ్ర♦తం గలుగునదె. ...

క. కమలంగొనియు నరక మెన్నఁడు, మనుజాలు పుణ్యప్రియాగ♦మాఘసుస్నానం
బనయంబు మూడు దివసము, లాచరించినవారు ధాత్రి♦ నుత్తమపురుషుల్.
సీ. పవమానపానీయ♦పత్రభోజనముల, దేహంబు శోషిల్ల♦ గినముదినము
యోగంబు సాధించు♦చున్నవారలు ప్రియాగస్నాతుఁ డగు నరుఁ♦ డతికిఁ బోవ
రందు మాఘములోన♦ నవగాహ మొనరించు, నట్టిపావనుల గే♦హాంగణములఁ
గంధమదామోద♦కలితమత్పదగాన, సౌఖ్యంబులై యొప్పు♦ సాలుజములఁ
గీ. దురగముల గొల్లబ్రిద్దుచు♦ గరము మిగుల, నశ్వమేధాదికృత్యంబు♦లాచరించి
సర్వదానంబులును జేయు♦సత్ఫలంబు, లప్పుడే సిద్ధించు నరులకు♦ ననఘచరిత.
పద్మపురాణము, ఆ 1 ప 66, 178 ఉత్త. ఆ 3 ప 208, 210.

ఆదివారస్నానము.

క. ఇనుఁ డుదయింపకముందఱ, నినవారమునందు స్నాన♦మెలమిన్ జేయన్
మునుపటి యెనిమిదిదినములఁ, గనుకట్టిన పాప మణఁగుఁ♦ గళ్యాణ మగున్.
శైవధర్మము, ఆ 5.

ద్వాదశీస్నానము.

క. ద్వాదశి నభ్యంగనము ప్ర♦సాదికమున సంఘటించె♦ మనుజపతి కమ
లాక్షాప్తి వచ్చుఁ గాదె ప్ర♦మాదం బాతనికి బుద్ధి♦ మంతుఁడు నయినన్. 3010
ఉ. ఆమరితెంబుచే నృపతి♦ యాననసీమవికారభావ ము
ద్వాదశమైన నాప్తులకు♦ బ్రాహ్మణముఖ్యులతోడఁ దెల్పినన్
ద్వాదశిపుణ్యకాలమునఁ♦ దైలమునన్ దలయంటికొంట దో
షోదయమయ్యెఁ గానఁ గల♦వాక్యమ యుపాయము దీనిమాన్పఁగన్. 3011
కవిరాజమనోరంజనము, ఆ 4.

గురువారము.

సీ. వారములన్ గురు♦వారమునకు నె లక్ష్మివారమని పేరు♦ చెల్లు జగతిఁ
గారణమారయఁ♦ గానంబడుం బర్వ, శేఖర లక్ష్మియన్♦ సతిపలుకు నె
యట్టి లక్ష్మీనృసిం♦హావతారము గురు, వారంబునం గాన♦ వార మదియె
లక్ష్మీనృసింహవా♦రమనియై పిమ్మట, నయ్యె లక్ష్మీవార♦మని వ్యవహృతి
గీ. బ్రికృతిలక్ష్మీనృసింహవా♦రంబు లేదు, గద హరాద్రినృసింహాంక♦కలితముగను
కుతిఁ గుమారనృసింహాఖ్య♦కృతియిదౌద వె, జయానుసైజయ మొనయని♦ జయము గాదె.
కుమారనృసింహము, ఆ 4.

—♦ అతిథిసత్కారము. ♦—

సీ. సన్న్యాసులును బ్రహ్మ♦చారులు వేదవి,ద్యార్థులుఁ దీర్థయా♦త్రాభిముఖులుఁ
బరదేశులై భూమిఁ♦దిరిగెడువారును, గతిలేక యాఁకటఁ♦గ్రాఁగువారు
దూరంబు నడచి ప్రొ♦ద్దునఁబోకవచ్చిన, తెరువరులును మఱి♦దిక్కులేని
వేదబ్రాహ్మణులు వి♦నోదంబులకుఁ దమ్ముఁ బొడఁగనవచ్చిన♦భూమిసురులు
గీ. మొదలుగ నతిథులయి తమ♦సదనములకు, నేఁగుదెంచిన భక్తితో♦నెదురువోయి
తోడుకొనివచ్చి తనయింట♦దొరకినట్టి, యన్నపానంబులను సమా♦యంబు సేయఁ
గలుగు గృహమేధి పుణ్యలో♦కముల కరుగు.
ఆ. ఇంటఁగల పదార్థ♦మేమియు దాఁపక, లేకయున్న ఋణము♦చేసి యతిథి
కధికభక్తితోడ♦నన్నపానాదులఁ, దృప్తి సేయవలయు♦దినదినంబు.
తే. అతిథి యాఁకటఁ గొని యింటి♦కరుదెంచి, కడు నుదాసీనతను బొంది♦వెడలఁ జని
తనకుఁగల పాప మాగృహ♦స్థునకు నిచ్చి, వాని పుణ్యంబుఁ గొనిపోవు♦వసుమతీశ.
ఆ. కాన నతిథియందు♦గర్వంబు మదమును,బరుసఁదనము సేయకుఁ♦బ్రల్లదంబుఁ
బాడవలదు జేసి♦భోజనశయ్యాసనములఁ బ్రీతుఁ జేయుం♦డుమయ గృహి.

విష్ణుపురాణము, ఆ 4 ప 151-157.

సీ. ఎదురేఁగి సాష్టాంగ♦మెరఁగి పాద్యం బిచ్చి, నారికేళకటాహ♦నమున నునిచి
మంచితోయపాత్రిఁ గూర్చిన దొప్పగమితోడ, రంభావిశాలప♦ర్ణములు పఱచి
కాలశాకసూపాజ్య♦కుల్యాబహువ్యంజనతతిగదము లర్ప♦ణంబుఁ జేసి
వార్చినపిదప సం♦వాహనముం బ్రఘుల, కొనరించి తాంబూల♦మొసఁగి కడకు
గీ. మడిగిపోయెద నన్న ద♦వ్వనిచి సిరికిఁ, దగినసత్కృతిఁ జేసి ఖే♦దమున మగిడి
యర్చఁగావింతు రెపుడు ని♦ష్ఠ్లతిథులైన, భాగవతులకు నప్పురి♦భాగవతులు.

ఆముక్తమాల్యద, ఆ 1 ప 76.

క. జలమొండె తక్రిమొండెను, ఫలమొండెను శాకమొండె♦భయభక్తి నిడక
వలెఁ గాని యతిథిహూతకై, నిలయము వెడలింపరాదు♦నిర్దయుఁడగుచున్. 3018
క. ఏపటి యతిథిం దపిన, పాపమునకు మితములేదు♦భానుజ! యతనిం
గోపింపక భోజనశయ్యాసనోపేతముగాఁగఁ♦బూజ యొనరింపనగున్. 3019

రుక్మాంగదచరిత్రము, ఆ 2 ప 69-73.

—♦ ఉపవాసములు. ♦—

క. భూసురులకు వ్రతులకు నుపవాసము దగుఁ గాని యన్య♦వర్ణులకుఁ దదీ
యాసక్తి గలిమి పెద్దయు, దోషం బని యిందు ధర్మ♦సర్వస్వాంతా. 3020

క. రాత్రిత్రయంబు బ్రహ్మక్షత్రియులకు నుపవసింపఁ♦ జనుఁ దదధికముల్
గాత్రస్థితిఁ దప్పింపని, మాత్ర నయిన మేలు పలుక♦ నూజవరేణ్యా. 3021

క. విను వైశ్యులకును శూద్రుల,కును నాలుగు గుడుపు లుడుగ♦ కొలఁదికి మిగులం
జన దుపవసింప నుపవా,సనిరూఢత పెంపు కల్మి♦షము వారలకున్. 3022

ఆ. పౌర్ణమాసిఁ బూర్వ♦పక్షాష్టమీచతు,ర్దశుల నుభయపక్ష♦వశత వచ్చు
నష్టిఁ బంచమిని సు♦నిష్ఠమై నుపవాస,మున్న వివిధశుభము ♦ లొలయు నండ్రు.

సీ. ఏకభుక్తవ్రత♦ మెంతయు నిష్ఠ మాసం బెల్ల నడపిన ♦ సద్ద్విజుండు
సుభగాకృతియు రూప♦శోభితాంగనయు సత్సుతులును ధనధాన్య♦తతులు భోగ
ములు సద్గుణంబులు ♦ భూరియశంబును, పెంపైన బహుశుభం♦బులును బొంది
మగు వేఁడుగాల మ♦య్యతులవ్రతము సల్పి యఖిలభూలోకసౌ♦ఖ్యములఁ బ్రబలు

గీ. మొదమును గంద్రు రెండును♦ మూఁడు నాల్గు, నాక్రమంబున నొక♦ నెక్కనట్టి
దినము లెడపెట్టి కుడుచుచు♦ ధృతివహించు, నడపువారల తెఱఁగులే♦ ర్పడఁగ వినుము.

క. ఎక్కుడు దినముల శుభములు, నెక్కు నఖిలవైభవములు ♦ నెక్కు ననుముం
దక్కక యుండెడు కాలము, నెక్కు మహాత్మతయు నెక్కు♦ నిధిపుర నాథా.

గీ. వత్సరం బెల్లఁ బక్షోప♦వాసనిష్ఠఁ, గడపి నతనికిఁ బుణ్యలో♦కంబు లెల్ల
వాసభూములు మాసోప♦వాసవృత్తిఁ, దైన బ్రహ్మలోకంబు సౌ♦ఖ్యంబు గలుగు.

ఆ. ఎంతనిష్ఠ గలిగె♦ నేనియు మాసంబు, లోనియుంద నొక్క♦ డైనదినము
లధిప యుపవసింప♦ నగుఁగాని మాసార్ధ,కోపవాసవృత్తి ♦ పాప మండ్రు. 3027

గీ. మాతకును వేదమునకు ధ♦ర్మంబులకును, బరము లగుగురుశాస్త్రలా♦భములు లేవు
తపము లే దుపవాసవ్ర♦తంబుకంటె, నధిక మైనది దానంబు నమ♦హాత్మ లనఘ.

గీ. పావనంబులలో నెల్ల ♦ బ్రాహ్మణుండు, పరమపావన మను శ్రుతి♦ పౌరవేంద్ర
యట్లు గావున భూదేవ♦తార్చనంబు, భక్తిసంభృతముగ నడ♦పంగ వలయు.

చ. అనశననిష్ఠఁ జేసి సుర♦లాదిమునుల్ మహితానుభావులై
రనఘ సహస్రవర్షసము♦నంతరకల్పిత మైనయేకభు
క్తనియమతంత్రమున్ నడపి ♦ గాధితనూజుఁడు బ్రాహ్మణత్వముం
గనియెం మహోపవాసములఁ ♦ గానిఫలంబులు లేవు భూవరా. 3030

క. కావున నుపవాసవ్రత, సేవనము శరీరమునకుఁ ♦ జిత్తంబునకుం
బావన మైహికమహిమయు, జీవనిబంధసుఖము నివ్వ♦కిన్ సమకూరున్.

క. పన మగునీవ్రతమున కంగిరసుఁడు దర్శకుఁడు దత్సం♦గీతవిధమునన్
నను తెన్నడు దన్నకు లస్యదురు వారిం బొరయ వేమి ♦ దుఃఖములు నృపా.

క. శ్రుతతంత్రంబు పఠించినఁ, బ్రీతి వినినఁ బాయు బహు దు◆రితములు దివ్య
స్థానములఁ బొంది సౌఖ్యంబు, నాతెలివగు నపరభవము◆నందు నరుండున్. 3083

భారతము, అను. ఆ 4 పద్య 158 159.

క. ఇతిహాసం బొనరించి యసత్యము భుజియించి నరుండు◆ మును గూను నరకం
బున దారుణసంకల్పము, దనుకను నొకపాటుదయౌనఁ ◆ దనయుసుఖంబుల్. 3084

గీ. పర్వసంక్రమణవ్యతీ◆పాతములను, వాసరంబుల రాతిరి ◆ వలదు భోజ
నంబుఁ గావింపఁ జేసిన◆ నరుఁడు ఘోర, నిరయములనుండు యుగశతంబ ◆ ...

శేషధర్మము, ఆ 5.

—◆ వివిధవ్రతములు. ◆—

సీ. ఇష్టభోజ్యము విడుచుచు ◆ నేతినెడఁ గుడువక, యుండెడు నాతండు సు◆దృఢ వ్రతి
యుపవాసము నాత్మ◆సతియందు రతి సల్పు, బ్రహ్మచారియు నగు సదా◆ వ్రతుండు
దేవపితృఅతిథిపూ◆జాదికులందు దిడి, మతి యజ్ఞపురుషుఁ డ◆మాంసభోజి
యనాయిల్లు పంక్తి వా◆రలకు భుజింప భుజించు, నంచితాత్ముఁడు విఘ◆సాశనుండు.

గీ. కృత్యకర్మంబు గుడిచిన◆ పిదపఁ గుడుచు, నాతఁ డమృతాశి దినసంబు◆ ...
వారు ప్రథమాశ్రమధర్మవ్రతములెఱుఁగు ◆ ...

భారతము, శాంతి. ఆ 4 పద్య 366, 367.

—◆ ఋషిశుశ్రూష. ◆—

సీ. స్నానంబు గావించి ◆ చనుదెంచునంతలో, జపవేదిఁ దగునీతిఁ ◆ జక్కఁ ...
జపవిస్తరము గోరి ◆ చాలించునంతలోఁ, జక్కఁగా దేవపూ◆జకును సమర్చ
దేవపూజ మొనర్చి ◆ తిలకించునంతలో, మద్రసాపూర్ణభో◆జనము వెట్టి
చోదనకై కడ◆ములు నిద్దునంతలోఁ, బర్ణాజినములచేఁ ◆ బాన్పొనర్పఁ

తే. బాన్పుపైఁ గూర్చుండలో ◆ బడలిరని మానసంబునఁ దలఁచి తాలవృం◆తములఁ విసరి
తొడలపైఁ బాదంబులుంచియొ◆త్తుచు ననేక, సేవ లొనరించుఁ దపసిక◆చ్చి గురుఁడు భోజ

ఉత్తరరామాయణము, ఆ 1 ప 89.

—◆ ఆచార్యసేవ. ◆—

సీ. విద్యాదానాఖ్య◆నికి నేఁగువారికిఁ, జక్కనితోవ యా◆చార్యసేవ
విజ్ఞానదీపము◆ వ్రజముంకు మనోజ్ఞవమైననావ యా◆చార్యసేవ
త్రిజగజ్జనులకు సం◆తతపతివ్యాసమై, చాగినట్టావ యా◆చార్యసేవ
అజ్ఞానహతులను ◆ విజ్ఞానులను జేయు, సంజీవితీవ యా◆చార్యసేవ

తే. యాశ్రయించినవారల ♦ కర్థినిచ్చు, విష్ణుసాలోక్యసారూప్య ♦ వివిధదివ్య
భోగసామ్రాజ్యవైభవా ♦ భోగమహిమ, శాశ్వతంబైనదేవ యా ♦ చార్యసేవ.
తే. అనిశ మాచార్యసేవ గ ♦ ల్గినజనులకు, దేవభూదేవతీర్థసం ♦ సేవ లేల
అనిశ మాచార్యసేవగ ♦ ల్గని జనులకు, దేవభూదేవతీర్థసం ♦ సేవ లేల. 3039

వైజయంతీవిలాసము, ఆ 2 ప 112. 113.

—♦ దేవపితృసమారాధనము. —

క. నృపవర పూర్వాహ్ణంబును, నపరాహ్ణము దేవపితృస ♦ మారాధన వి
ధ్యుపదిష్టకాలములు మ,ధ్యపుసమయము మానుషార్చ ♦ నార్హం బనియన్.
సీ. నరనాథ కాలహీ ♦ నంబును నశుచి సం,స్పృష్టంబుఁ బరిభుక్త ♦ శేషమును స
మంత్రికంబును వీత ♦ తంత్రంబుఁ గీటకే,శపరిదుష్టంబు రా ♦ క్షసులు గొండ్రు
మాననీయద్రవ్య ♦ మెనియు సురపితృ,క్రియాల దురాత్మకు ♦ లైనవారు
గుడిచిన నట్ల య ♦ పక్ష్మడుపులఁ జోనుపక, మత్తుని జడుని ను ♦ న్మత్తుఁ బతితుఁ
గీ. గ్లీబుఁ గుష్ఠి దేవలకుఁ జి ♦ కిత్సకునిని, వీతనియము నపస్మారి ♦ శ్విత్రి రాజ
యక్ష్మయుతుని నర్తకుని గా ♦ యకుని సోమ,విక్రయుని వేదవిక్రయు ♦ విడువవలయు
ఆ. వడ్డి కిచ్చికుడుచు ♦ వాఁడు సన్నియుఁ, బ్రాణివిక్రయమున ♦ బ్రదుకునతఁడు
దైవపిత్ర్యములకుఁ ♦ దగరు సంధ్యోపాసనములు లేనివారు ♦ నరవరేణ్య. 3042

భారతము, అను. ఆ 2 పద్య 54-57.

—♦ ధూపదీపనైవేద్యాదులు. ♦—

గీ. సల్లకీజాతనిర్యాస ♦ మెల్లదేవతలకు మే లంతకంటె గు ♦ గ్గిలము లెస్స
యగలు గంధర్వయక్షోర ♦ గాదులకుఁ బ్రియంబు ధూపదానము సెడ ♦ నధిపవర్య.
గీ. తగినయట్టిధూపము దేవ ♦ తలకునిచ్చి, పరమపుష్టియు నాయువుఁ ♦ బడయుఁ గర్త
యక్షగంధర్వపన్నగ ♦ రాక్షసులును, ధూపమున మెచ్చి కోర్కు లి ♦ త్తురు కుమార.
ఆ. దైవతార్చ లపుడు ♦ తామసభూత రక్షో ముఖంబు లైన ♦ కుత్సితంపు
జాతు లెల్ల దీప ♦ సన్నిధి నడఁగునట్లగుట దీపదాన ♦ మధిక ఫలము.
గీ. ఆలసేయి ముఖ్యము మహి ♦ షాదిమేషజనితఘృతములుఁ దైలంబు ♦ మనుజనాథ
మధ్యమము లగు మేదోస్థి ♦ మాంసరసము,లరయ నింద్యములో దీపస ♦ మర్పణమున.
క. దేవతలకు నగ్రపుసం,భావన నుపహార మిచ్చి ♦ పదపడి కుడువం
గా నలయము నట్లు సేయని, ధీవిరహితుఁ డసుర యగుట ♦ దెల్లం బధిపా.
క. తనయింటఁ గలుగునన్నము, మును దేవతలకు నివేద్య ♦ ముగఁ జేసి ప్రణా
మనివాపముసహితసముద్రా, స్రముసఁ గృతకృత్యుఁడగు నలయముఁ ♦ బుణ్యంబు దనకధిపా.

క. తిలమిశ్రము దధిమధ్వంబులు మఱియును ధూపములును బున్నాగపరిమళోం
బులు నాగుపదార్థములు విబుధులకుం బ్రియ మొసంగు బలిభక్తులం గనుమునుకోరా.

భారతము, అను. అ 4 ప 12.

—◆ ఉపహారాదులు. ◆—

క. ఉపహారసమన్వితుఁ డగు, నుపురుషుగృహదైవతములు శుభములఁ గూర్చున్
నృపవర తత్కర్మరహితుఁ, గృప లేక నితాంతవిఫలకృత్యుం జేయున్.

ఆ. రక్తమాంససహితభక్తపిండముల నుల్లసితలోహితాక్తలాజములను 3050
మనను బలి యొనర్ప మరగయక్షాసుర, ప్రముఖభూతములు శుభంబు లొసఁగు

క. సౌమ్యాసౌమ్యబలులు విను, సౌమ్యాసౌమ్యప్రకారజనకృత్యంబుల్ [illegible]
సౌమ్యప్రపోత్తమ యర్ప్య, కామ్యముఁ దత్తత్ప్రపూజ్యకరణిం జేయున్.

భారతము, అను. అ 4 పద్య 5-7.

—◆ యజ్ఞము. ◆—

ఆ. శ్రద్ధ వలయు మిథ్యచనదు వేదంబులఁ, బరిభవింపఁ దగదు భవ్యయజ్ఞ
కర్త కెపుడు నదియుఁ గాక దక్షిణలు మంత్రార్థపోషకంబులందు రగిప.

క. ఈనీతి నొంతింగి చేసిన, యాగము సోమాప్తిఁ జేయు నప్పురుషునిఁ ద
ద్యోగ మొనర్పు మహాసుఖ,యోగము సోమాధిరాజ్యయుక్తము శ్రుతులన్.

భారతము, శాంతి. అ 2 ప 345, 346.

చ. పగలును రేయుఁ గుడ్చి జలపానము లోమగఁ గుడ్చునట్ట తు
ష్టిగ నొనరించి మర్త్యుఁ డొకటిన్ నడుమన్ మఱియొక్క నంటు రే
మిఁతని బాపము బొరయమిం దలకొల్పుచు హోమకార్యముం
దగుమెయిఁ జేయుచున్న విను తంగటిజున్నగు నూర్ధ్వలోకముల్. [illegible]

సీ. విను మింతి దైవికంబును లౌకికంబును, నన రెండు దెఱఁగులు యజ్ఞవిధులు
స్వాహా గావ్యర్షవర్ధనాంచితధన,ధాన్యముల్ గొని దేవతలకుఁ దృప్తి
యగునట్లుగా ఋత్విగర్పునఁ మొప్పఁగాఁ, గావించునది వైదికంబు దేవ
తలకు మహోత్సవంబులు సేయుటయు చేత,వాద్యనృత్తము లనవద్యములుగ

ఆ. సంఘటించుటయును గంధమాల్యధూ,పప్రదీపభోజ్యభక్ష్యములు స
మాదరంబుతో నివేదించుటయు లౌకికంబు రెండు నమరగణహితములు.

క. ధర్మములు దానములును సద్వ్రతచయంబు, సదృశములు గావు వినుము యజ్ఞమునకు గాను
యాజ్ఞకర్త లోకోత్తరుండతని కిచ్చుటతనిచేఁ గొను టధిక పుణ్యము నలుప.

భారతము, అను. ఆ 5 పద్య 198, 199.

క. తనయాగమునకు శూద్రుని, ధన మడిగి యొనర్చెనేని ♦ తత్ఫలము శూ
ద్రునిఁ జేరు నట్టియాగము, చనఁ జేసినయతఁడు చచ్చి ♦ చండాలుఁ డగున్.

క. యాగార్థ మడిగి నర్థము, యాగమునకుఁ బెట్టవలయు ♦ నదియట్లైన తా
భోగార్థముగాఁ దాఁచిన, యాగమబాహ్యుండు కాకి ♦ యై జన్మించున్. 3059

విజ్ఞానేశ్వరము, ఆచా. ప 86-87.

సీ. అమృతోపమానంబు ♦ లైనయన్నంబులు, కడిమాడ సేయంగఁ ♦ గుడుచువారు
బహుధనధాన్యసం ♦ పదలసొంపు వహించి, పేదక్కికిని బొమ్మ ♦ పెట్టువారు
నవరత్నభూషణాం ♦ బరసమగ్రిత మించి, ప్రీతిఁ జిద్దాకవస్త్ర ♦ పెట్టువారు
నాచంద్రతారార్క ♦ మైననిర్వాహముల్, గాంచి యుల్లము పల్ల ♦ వించువారుఁ

గీ. గోరికలకంటె సాహస్ర ♦ గుణితఫలముఁ, బొరసియవ్విధ మెయినోళ్లఁ ♦ బొగడువారుఁ
గాని మిన్నక యుండెడు ♦ మానవుండు, మందునకునైన లేఁడు త ♦ న్ముఖమునందు.

విక్రమార్కచరిత్రము, ఆ 5 ప 124.

సీ. నిఖిలదేశాయాత ♦ నృపతిభూషాకర్ష, రేణుసంపోషిత ♦ శ్రోణికంబు
మహితావభృథలాభ ♦ మహిమ ధన్యత్వబా, ష్పలదర్శితాపూర్వ ♦ సౌష్ఠవంబు
వరమంత్రతంత్రహ ♦ వ్యద్రవ్యషాడ్గుణ్య, సంభృతానల నవో ♦ జ్జ్వల్యకంబు
సన్నుతసామ్నాయ్య ♦ సౌరభ్యసంపదా, ఢ్యంభవిష్ణుప్రపూ ♦ తానిలంబు

గీ. హోమసుధూమానురంజిత ♦ ద్యోతలంబు, నగుచు వసుదేవుఁ డధ్వర ♦ మతిశయిల్లె
భవ్యలీలామహాభూతి ♦ పంచకమున, లోకైకవిశేష మొసఁగుచు ♦ నొప్పుమీఱి.

ప్రభావతీప్రద్యుమ్నము, ఆ 1 ప 99.

సీ. స్థండిలస్థితయూప ♦ సద్యశ్శకప్రోక్త, నాట్మీజతంత్ర యో ♦ గ్యాజకంబు
హోతృహస్తపవిత్ర ♦ జాతవాద ప్రిజ్య, లితకీలికీలికా ♦ వృతనభంబు
పరమాన్నపృషదాజ్య ♦ చరువపామిక్షాది, హోమజస్వాహాకా ♦ రోల్లసితము
దత్తత్క్రియావ్యాప్త ♦ తరసభాస్తారలో, క మహుర్మహుశ్శిర ♦ కంపనంబుఁ

గీ. జంచదుద్గాతృసామగా ♦ నాంచితంబు, విశ్రుతాధ్వర్యుబుధయాజు ♦ ర్వేదమంత్ర
నికర మకలుషహవిరర్థ ♦ నిర్జరప్ర, సాదితకరాబ్జ మగుచు నా ♦ జన్న మమరె.

ఉత్తరరామాయణము, ఆ 8 పద్య 81.

శా. నానానూనసుగంధబంధురలతాం ♦ తశ్శ్రేణిచే దివ్యసం
ధానానంతమహోపచారముల శ్రో ♦ త్రప్రీతి కృద్వేదమం
త్రానీకంబుల గీతవాద్యనటనా ♦ న్యధ్యానమానంబులన్

సహా ఖర్వాంబుధియానమున్ సలిపి విష్ణుప్రీతిఁ గావింపుమున్. 3088

వేంకటాచలమాహాత్మ్యము, దా॥ పిం॥ ఆ 2 ప 248.

——♦ యజ్ఞశాల. ♦——

సీ. హోమకుండము నాభికా♦సూమరేఖ, పాలుపున్మాఁగాదు తగుకుగాఁ ♦ బూర్ణకలశ
కలశయుగళంబుఁ జాలిండ్లు♦గాఁగ యాగశాల మేలగు జవరాలి♦లీలఁ దాల్చె.

రామవిలాసము, ఆ 2.

చ. పనిచిన నాతఁ డేఁగి కన♦ద్రంజితనీలతోరణరాజితాయ సం
జనితకరోటికాటముమ♦ రాసఘుతప్లుతసచ్చలాశయాం
సనికరవర్ధమానవిల♦సత్పాంసువహ్నిశిఖాప్రభాసమ
త్యనుపమమంత్రతంత్రకర♦యాజకఘాటము యజ్ఞవాటమున్. 3066

చంద్రికాపరిణయము, ఆ 3.

గీ. వ్యంజనవిభక్తి నాతుర♦నంద మొందె, కర్మకారకగుణవృద్ధి ♦ గరిమ నొందె
యుత్తమాకపపురుషా♦మాత్తమగుచుఁ, గ్రమభుజక్రియ మించె వ్యా♦కరణ [illegible]

గీ. ఆత్తసోమంబు సజహ్యావన్ప్ర♦ గాజినంబు, ఖచిచితశుభ్రితిపపను [illegible]
హవ్యవాహనరథము నై ♦ హరునివిగ్రహంబుఁ దలపించె నలాద్య♦ [illegible]

రామాభ్యుదయము, ఆ 3 పద్య 26 20.

సీ. మాళవ నేపాళ ♦ మగధాంధ్ర పాంచాల, భోజ కాంభోజాది♦ భూమిపతులఁ
గనకధాన్యక్షేత్ర ♦ ఘనసమిత్కుశముల, జీమూతసమహోమ♦ధూమతతుల
దర్భాసనంబులఁ ♦ దగఁ బీఠంబులఁ, బంక్తులై కూర్చున్న ♦ పరమమునుల
సరసస్వరోదార♦సామఘోషంబుల, సురుచిరయాగోప♦కరణతతుల

గీ. భూరిదధిపృతక్షీరసం♦పూర్ణకుంభ, కనకమయవేదికాసము♦త్కరములమరి
పసుపుపంచితయూపాళిఁ ♦ బరగుజనకు, యజ్ఞవాటము సొత్తైన ♦ [illegible]

భాస్కరరామాయణము, బాల. ప 518.

——♦ యాగభాగానర్హులు. ♦——

సీ. స్నానసంధ్యాద్యవ♦శ్యకకృత్యంబుల, సమకాలములయందు ♦ జరుప కునికిఁ
బటులోభమూలదు♦ర్భరతరాశాపాశ, బంధనయునకు లోఁ♦బడుట వలన
రసవిషగంధక♦ప్రభృతవస్తుగణైక, పాకనిరూఢి చే♦ప్పడుటఁ జేసి
సంకీర్ణవర్ణసం♦స్పర్శాద్యనాచార, కలనంబు గలిగి వ♦ర్తిలుటఁ బట్టి

గీ. యొక్క వైద్యాగ్రగణ్యులు ♦ కెప్పుడైన, యాగభాగోచితత్వయో♦గానురూ[illegible]

తేపటించుము [illegible]
[illegible] 11.

—♦ రాజసూయము. ♦—

క. [illegible]
[illegible] 5070

సీ. [illegible]
[illegible]
[illegible]
[illegible]

ఆ. [illegible]
([illegible])
[illegible] 1 [illegible] 232, 233.

సీ. [illegible]
[illegible]
[illegible]
[illegible]

గీ. [illegible]
[illegible]
[illegible] 181.

—♦ [illegible] ♦—

క. [illegible]
[illegible]

సీ. [illegible]
[illegible]
[illegible]
[illegible]

గీ. [illegible]
[illegible]

క. [illegible]
[illegible]

క. వరయూపసుహేమాజిత వరగు, తురంగమముచుట్టుఁ బసుత◆తుల నిల్పినఁగుం
దరశోభమున దక్షసఖ,స్ఫురణం బట్టి దని చూపు◆పోలిక మెఱసెన్. 3076

ఆ. అశ్వమేధమునకు◆ నార్యులు దక్షిణ, ధరణి యంద్రమ గాన◆ నరునిచేత
విజితమైన ధరణి◆ పరిజనితప్రీతిమై, ఋత్విగర్చనముగ◆ నిచ్చినాడు. 3077

తే. కోటికోటులు మాడలు◆ గుప్పవోసి, ధరణి వెల యని చెప్పి య◆ప్పరమసంయ
మాధిపతికి సమర్పించె◆ నతఁడు ఋత్వి, గావలికిఁ బంచిపెట్టె న◆య్యతులధనము.

గీ. అతులకనకమయము లైన◆ యజ్ఞవాటు, వేదికాయూపతోరణ◆ వివిధభాండ
దండశయ్యాసనాదుల◆ ధరణినాథుఁ, డొసఁగె విప్రచయంబుల◆ కుల్ల మలర.

గీ. అట్లు విప్రుల కిచ్చి య◆నంతరంబ, రాజులకు వైశ్యులకు శూద్ర◆రాజి కన్య
జాతులకుఁ ప్లేచ్ఛులకును బ్ర◆భూతధనము, ద్రవ్యితండంబు లిచ్చె నా◆ధరణివిభుఁడు.

భారతము, అశ్వ. ఆ 4 పద్య 190-200.

క. పాటీరహారవర్ణము, హాటకపుచ్ఛమును నల్ల◆నగు చెవులు నిరా
ఘాటజవంబును నధ్వర, ఘోటకలక్షణము లివియ◆ గోచరమైనన్. 3081

ఉ. కాయము చిత్రవర్ణములఁ◆ గల్గి మనోజవమైనయశ్వమే
ధీయహయంబు నాగమవి◆ధిన్ విడువందగుఁ జైత్రపూర్ణిమన్
రాయుడు సైన్యముల్ గొలిచి◆ రాసుతులైనను దమ్ములైన న
త్యాగసమర్థతఁ గావ నొక◆హాయన ముర్విఁ బరిభ్రమింపఁగన్. 3082

క. హాయిలు వ్రాల్గిఁ బట్టుఁడు, ధీరతఁ ని హయము నిటల◆దేశంబున బం
గారపుఁబట్టమునై బతి,వీరాంకము వ్రాసి కట్టి◆ విడువఁగవలయున్. 3083

సీ. వివిధాస్త్రములు నప్పి◆విడిచినతావుల, నెల్లహోమంబు సే◆యించి యుచిత
గోసహస్రంబు ధా◆త్రీసుపర్వుల కాఁగ, మోక్తదక్షిణలతో◆ నొసఁగవలయుం
దీక్షితుండు హయంబు◆ తిరిగివచ్చెడుదాఁక, నియతభోగంబు ల◆న్నియును మాని
భార్యతోడుత నసి◆పత్రవ్రతముఁ బూని, బ్రహ్మచర్యంబు న◆ల్పంగవలయుం

గీ. నమగపతి నూఱుతురగమే◆ధములు చేసెఁ, గాని యీనిష్ఠఁ జరియింపఁ◆గానఁడయ్యె
వ్రతయుతంబుగఁ జేయువా◆క్రతువు నీవు, పాండునందన సకలసా◆మమున ధనుఁడ.

సీ. పాతకథావిముఖుని◆ నన్యాయవర్తనుఁ, బురుషార్థరహితుఁ ద◆పోవిహీను
మిత్రవంచకుని స్వా◆మిద్రోహిఁ బతితుని, యుద్ధభీరువు నన్య◆యోనిరతుని
మాతృవిత్తభ◆క్షకు ధర్మబాహ్యుని, శ్రుతి విదూషకుని దు◆ర్వ్యసనశీలు
బహుభాషి విశ్వాస◆ఘాతకు ఋతుకాల,కర్మపరిత్యాగిఁ◆ నష్టులాభి

గీ. ఖలు వికత్థను బహువాదకరుఁ గృతఘ్ను, నాత్మభృత్యప్రతారణు నాతతాయిఁ
దగదు గొనిపోవఁగా నెంత ధనికుఁడైన, నధ్వరాలోక నానర్హు లగుటఁ జేసి

సీ. ఆపుణ్యదివసంబునందు ధర్మసుతుండు, ద్రుపదపుత్త్రియుఁ దానునుపవసించి
జపహోమదానసంస్కారపూర్వకముగా, నధ్వరవ్రతదీక్ష నలవరించి
తురగరత్నంబుఁ గౌతూహలంబున గంధ, పుష్పాక్షతాదులఁ బూజచేసి
నిజబిరుదాక్షరాన్విత హేమపట్టిక, ఫాలభాగంబునఁ బదిలపఱచి

గీ. చిత్రపటురత్నఖచితమంజీరకనక, కింకిణీచామరముల సలంకరించి
మ్రొక్కి వలగొనబహువాద్యములు చెలంగఁ, గదలె నశ్వంబు మధ్యాహ్నకాలమునను

సీ. జననాథ బహుదుఃఖసాధ్య మీయశ్వమేధంబు తత్క్రతువిధానంబు వినుము
గోక్షీరతనువుఁ గుంకుమశిరోధియుఁ బీత, వాలంబు నసితశ్రవంబు నైన
వాజి నర్చనచేసి విడిచి తద్రక్షకై, యతిశౌర్యధనులఁ దోడెనుపవలయు
దేవు రుత్తములు ద్విజులు ఋత్విజులుగా, వలయు వేర్వేఱ వారలకు నొక్క

గీ. గజము నరదంబు భటచతుష్కమును బూజ్య, గోశతంబును నన్నియ ఘోటకములఁ
వేయిబారువు లగ్రంబు విశదమౌక్తి, కములు నట్టము వలయు దానముగ నొసఁగ.

క. మహినసిపత్త్రం బీవ్రత, మహిమాంశుకులేంద్ర దీనికరయఁగ భార్యా
సహితుఁడు గావలెఁ బత్నీ, రహితునకు నుపక్రమింపరాదనిపలుకన్. 3088

జైమినిభారతము, ఆ 1 ప 75-78 ఆ 6 ప 101, 102.

తల్లిదండ్రులు

సీ. జఠరంబు మిగుల మాసములు దొమ్మిది యుదరంబునం గరము భరంబుతోడ
ధరియించి పదపడి ప్రాణసంశయదశ, నొంది పుత్త్రునిఁ గాంచు నొనరఁ దల్లి
తపములు యజ్ఞముల్ దానముల్ వ్రతములు, దేవతాసజ్జనసేవనములుఁ
గావించుఁ బుత్త్రునిఁ గామించి జనకుఁ డిట్లిరువురపాటును సరియె తలఁపఁ

గీ. తనయుఁగని తల్లిదండ్రులు తమకు నతఁడు, భక్తుఁ డగుటకు ధర్మార్థసక్తుఁ డగుట
కాసపడుదురు విను మట్టియాస సిద్ధిఁ, బొందఁ జేయునతఁడె చుమ్మె నందనుండు.

క. జనకుం డధికుఁ డుపాధ్యా, యునకుఁ బదిమడుంగు లెక్కుడుర్వీనాథా
జనకునకు దశగుణంబులు, జనని గురుత్వమున నిది ప్రశస్తము శ్రుతులన్. 3090

భారతము, అర. ఆ 5 ప 5 అను. ఆ 4 ప 139.

—♦ పితృభక్తి. ♦—

సీ. సకలశాస్త్రజ్ఞుఁడౌ • టకు నేమిఫలమున్నఁ, బితృభక్తియే కాదె • సుతవరులకు
ఘనవిక్రమక్రీడ • కలిమి కేఫలమున్న, జనకుఁ గొల్చుట గాదె • తనయులకును
బహుతరద్రవ్యలా • భమున కేఫలమున్నఁ, దండ్రిసేవయె కాదె • తనయులకును
సరియైశ్వర్యసా • మగ్రి కేఫలమున్న, నయ్యఁ గొల్చుట కాదె • యాత్మజులకుఁ
గీ. గానఁ బితృభక్తి గలయట్టి • మానవులకు, నఖిలధర్మంబు నెకూరు • నతఁడు సేయు
పనులు కల్యాణయుతములై • పరగుచుండు, నమరపదసౌఖ్య మతనికి • హస్తగతము.

మూర్తిత్రయోపాఖ్యానము, అ 2.

—♦ మాతృభక్తి. ♦—

సీ. నవదరింపఁగ యెట్లు • జఠరగోళంబున, నవమమాసావసా • నంబు దాఁక
క్రేఁకనైఁ ప్రసూతి • వేళాసముద్భూత, సంకటం బోర్వంగఁ • జాలు నెట్లు
ఉత్సంగమునఁ బెట్టి • యుత్సర్గవిణ్మూత్ర, లాలాద్రవశ్లేష్మ • జాలమునకు
నందంద నక్షోభ • హాములు దింపులు వోపఁ, బొదుకనిచ్చుట యెట్లు • దుగ్ధరసము
గీ. పంచకరపాట్లువడి తన్నుఁ • బెంచి పెనిచి, యాపదలఁ బాపి రక్షించి • నట్టి తల్లి
దేవతాబుద్ధి భావించి • తెలియవలయుఁ, గొడుకు వంశాభిసంవృద్ధి • గోరువాఁడు.
క. శ్రీపాదుఁ గొడుకు జననీ, శ్రీపాదములకు నమస్క • రింపఁగఁ దగుఁ ద
త్ప్రాపక్షాళనసలిలం, బాపాదన మెపుడు సుతుల • కాయుష్య మగున్. 3098
గీ. సర్వతీర్థాంబువులకంటె • సమధికంబు, పావనంబైన జనయిత్రి • పాదజలము
సకలదేవతల కఖిలదే • వతలకంటె, జనని యెక్కుడు సన్ముతా • చారనిరతు.

కాశీఖండము, ఆ 4 ప 18-20.

—♦ పితృకర్మ. ♦—

క. అమవస నమవసఁ బితృయజ్ఞముఁ దగఁ బిండప్రదాన • సహితముగా భ
క్తి మెయిం జేయునతఁడు నిత్యముఁ జేసినవాఁడ యగు స • మంచితచరితా.
సీ. పాడ్యమిఁ బితృయజ్ఞ • పరుఁడైనఁ జారుకాం, తాపతి విదియఁ గాంతలకుఁ దండ్రి
దదియను జవితిని • దా వాజిధనుఁడు, పశుభాగి పంచమి • బహుసుతుండు
షష్ఠి నానాత్ముండు • సప్తమిఁ గృషిభాగి, యష్టమి వాణిజ్య • పుష్టుఁడు నవమి
నేకశఫపుష్టి • జతిఖులం బేక, శఫజంతువులును గో • చయముఁ గుప్ప
లును దగ బ్రహ్మవర్చస్వి • పుత్త్రపౌత్రులును, ధనము గలవాఁడు విను చతు • ర్దశి దైత్య
శస్త్రమ నమవస • సర్వసర్వకామ్యఫలభాగి యగుఁ జుమ్ము • కౌరవేంద్ర.

౬. పర్వంబగు పక్షంబును, నపరాహ్ణంబు వేలు పిత్రుసమర్చనమున కా
నొప్పు తిథి దశమి చతుర్దశి, ప్రపవర యప్పక్షమునను నిందితంబు లారయున్. 3097
౭. తిలమాషసప్రుతములు పిత్రుకలనములకు నత్తమములు గవ్యంబు మహా
ఫల మెద్దియైన మత్స్యంబులు మాంసము విహితవిధిం బ్రభూతఫలంబుల్.
౮. గోజీయసంజాడుఖడ్గంబు నెఱచి గండ, వృగముందలిపలలంబు వేకమాంస
ముంక యొకటికి ఫలమున నిక్కు దండుతి పిత్రుసమర్చనవిదులైన పెద్దలధిప.
౯. కార్తెం జైత్రుక మగుకర్మ మొనర్ప నిశ్చితు రోహిణిం బుత్రసిద్ధి
తేజోవర్ధకమున నోజఃప్రాప్తి యార్ద్రం గ్రూరగపుపర్వనము పుణ్యసువుంపందుం
గృషి పుష్యోదయ మని మిసుగురుతార సుపుష్టి యాశ్లేష నుతిపూర్వఫల్గుని
కు ఘ సౌభాగ్యము మఖం దనకులమున పెంపు, పుబ్బ సౌభాగ్యమునుత్తరాషాఢసిద్ధి
• సమాహ్యముని తారం బెకు పుత్రులపుట్టు, హస్తమునం గర్మసఫలత జనుల తార
గూ విద్యాకారయుతు లగుసుతుల కనుట, యనిల తారవాణిజ్యసిద్ధిము గలుగు.
౧౦. విశాఖనక్షత్రమయ బహుత్వ మనూరాధ రాజాధికారమైంద
రూప జ్యేష్ఠ భృత్యము పెంపు మూలం బూర్వాషాఢ, నారోగ్యమునుత్తరాషాఢ
నుత్తమౌషాఢ శోకోదయరహితత్వ, మభిజిత్తునందు విద్యాభియుక్తి
శ్రవణకాలమునం బరమగతిసిద్ధి ధనిష్ఠ రాజ్యము జలనిధిపతార
బలములుగాం దారకంబులు మూటను నగద, కార్యఫలములు సదజాదికములు గోవు
లశ్వముల మూటను గుప్యకుప్యధనశ్రేణాయు వృలు ఫలం శ్రాద్ధకర్తకుం గలుగు నధిప.
• దైవికకృత్యంబులకును, భూవర భూసురుల నూర్మ్యమును శోధింపం
గా వలదు గాని పిత్రుపూజావిధికిం బరీక్ష వలయు సమ్యగ్భంగిన్. 3102
౧౧. గుణములు గనియు మిత్రజనము, శ్రాద్ధపాత్రంబుం జేయంగంజన దమిత్ర
జనత్వమైనది ధనంబు హుంబుం జౌటు నిడినం దనుబోలె నై చెడు నృపాల.
ముట్టు సెటింగి శ్రాద్ధంబునందు గైకొనుట వేలు భూసురునింగై
కొని యవసి కాం దనివ నాలనియుమృలికంబు సెలుచు ధార్మికుడైనన్.
పిండ సంబంధమునం బాయుం బ్రేతభావమది సుతి నివ్వ గయం బిండమట్లు గాన
పుత్రులో గయ కొకండైన నరికదాయ, నేక పుత్రులం గోరు దుర్విద్ధచరిత.
(...) లనేగు లవికల, గాత్రులు పాత్రులు వైత్రు నములకు సచ్ఛా
స్త్ర విద్యము ముఖ్యంబు స్వగోత్రుమ్మతకళత్రు నన్యకులం గొనకతివా. 30105
యుల్లి యాదినముననదుర్భాగ్యము, లాగనమ్ము హరిమైనయాప్ప
గతి నాటిలకత్తి గరివేయు గుపుం యుం, పవ పవిత్రనియతకోటియగుట. 3106

ఆ. పూసపంటపాత్రిలు సారుబిసర్వంబు, జంబువు ఫలంబు శ్రాద్ధకృతికిఁ
గావు తమ్మ సేయఁగాను శాస్త్రక్రియా[illegible]సమయములఁ [illegible]
భారతము, అను. ఆ 3 ప 159-183,200 ఆ 5 ప 208, 204.

క. వసుగుణకు శ్రాద్ధభోజన, మొనర్పఁబడఁదగు నడిగినఁగాని నొడఁబడెడి [illegible]
గుడుచునెడ మధువు మాంసం, బుడిగి కుడువవలయునంచు [illegible] చెల్లన్.

క. వసుగుణనుద్వ్యాహక్రియ, నొడయండును సోమయాజి [illegible] బలు [illegible]
గుడిచినఁ జను నొక్కండుగాఁ, గుడిచినఁ దగు దీని [illegible] గొన [illegible].
విజ్ఞానేశ్వరము, ఆచా. ప 27, 28.

క. ఆహూతపతితముల గృహస్థుని గృహమునకు తెంచి వాంఛతోఁ [illegible]
వసుదెంచు నివాసస్థలముఁ [illegible] జనుదెంచు గోసమూహముల క్రియను. (1)

క. తరుణవయస్సున సమసిన, పురుషులకును శస్త్రనిహతిఁ బొరసి [illegible]
స్నేహులకుఁ గర్తవ్యము పితృపరిచరణము భూతతిథిఁ [illegible]. (2)

తే. ఆమ పితృసమారాధనం బాచరించు, నపుడు తత్ప్రియ [illegible] ధ్యానంబు [illegible]
లంచి [illegible]తో దేవతా [illegible] పితృ[illegible] జపియించు [illegible]

క. విను [illegible] నసమయంబునయందును భక్తిఁ [illegible] దీనిఁ [illegible]
చిన [illegible] బహుతము, నెనయుఁ దురగమేధఫలము నిచ్చుఁ [illegible].
హరివంశము, ఆ 2.

సీ. [illegible] సుతుఁ డతి భక్తితోఁ బ్రతిమాసమును విధ[illegible]
[illegible] శ్రాద్ధం బొనరింపుచు, నబ్దంబు పరిపూర్ణ మైనఁ జేయు
[illegible] సపిండీకరణాహ్వయ శ్రాద్ధంబు, ప్రేతత్వమును బాసి పితృ[illegible]
[illegible] ప్రతిదినంబు శ్రాద్ధ మొనరింపవలయు [illegible]

గీ. [illegible] యేకోద్దిష్ట [illegible], విను సపిండీకరణము [illegible] దినములు లేని
యతివలకుఁ గాచు [illegible] ప్రతిదినంబు, నందు వారి కేకోద్దిష్ట [illegible]

క. శ్రాద్ధమునందు వినువవి త్రయములు మూఁడు, కుతపకాలంబు తిలలు [illegible]
[illegible] దాతృభోక్తలకు [illegible] మూఁడు, తెగవు [illegible] కినుక [illegible]

ఆ. రజతపాత్రిచయము రజతకీర్తనమును, రజతదర్శనంబు రజత[illegible]
[illegible] రజతదానమును పితృకోటికి, శ్రాద్ధవేళఁ గడుఁ బ్రశస్త [illegible].

క. [illegible]గుణ [illegible] నొక నెల మత్స్యమాంసమున రెండు నెలల్
[illegible]మాంసమునఁ [illegible] తృప్తిఁ బొంద [illegible].

గీ. కలను పిశితంబు పక్షిమాంసంబు పంది, దూమితనుఁ బేలుపలలంబు నశిక మైన
తృప్తి యొసఁగించు నొగిఁ బిత్రు దేవతలకు, సెలలు నాలుగు నెనిమి దేడుగాలంబు
గీ. శ్రాద్ధకర్మంబునందు వర్జ్యములు వినుము, సెందలంబును దోస పాలాండు పుల్ల
యానుగ మ్ముంగు వలసంది యాలు విచార, సార శ్రేష్ఠ్యములవణమ కూరములును.
క. కన్నియు కుంతిపవకును జే, కొన్న ధనము పతితువలనఁ గొన్న ధనము ద
రోన్నతి నాదజయమునం, గొన్న ధనము శ్రాద్ధమునకుఁ గుత్సితము లిలన్.
గీ. రాత్రిఁ దెచ్చిన నీరు దుర్గంధఫేన, పూరితంబగు నీరును బొక్కనీరు
నూయిఁ దంతుని కూపంబు నీరు ననఘ, గోవు తృప్తిఁ బొందని నీరు కుత్సితములు
ఆ. కోడి యూరపంది కుక్క నపుంసకుఁ, డసుర గణము శ్రాద్ధహాని సేయుఁ
గాన యిలువునందుఁ గావించునదిరత్న, గాఁగఁ దిలలు ధరణిఁ గలయఁ జల్లి.
క. పతితులు సూతకులు రుజాన్వితులు మలినులంటి చేసిన ద్రవ్యము వ
ర్జిత్రత నొందు రజస్వలమా, నతిరించ్యను శ్రాద్ధవేళ నందుఁ గుమారా. 3128

మార్కండేయ పురాణము, ఆ 3 ప 180-213.

సీ. శ్వేతస్వాముఁడు యోగి నమ్మునను సోదరి సూనుండను శ్రీధువు సోమయాజి
మాతామహుండు తిరుపాలు నృపుఁడు త్రిణాచికేతుండు త్రిసుపర్ణుండు మహీలసుతుఁడు
జామాత యతి మేనమామ మామ పిత్రు, భక్తుండు విద్యాంసు భార్యపోండ్రి
బుత్వుండు పతిథి పైతృకకర్మయోగ్యులు, క్వాపదంతుఁడు నపుంసకుఁడు కుసఖి
గీ. దేహారమువాఁడు దొంగ నిందితుఁడు రోగి, సోమవిక్రయి కొండీఁడు గ్రామయాచ
కుండు పరపూర్వపెనిమిటి హాలి చవుఁడు, చెప్పవాఁడును శ్రాద్ధవర్జితులు సుమ్ము

వరాహపురాణము, వం. ను. అ 5 ప 55.

తే. పెద్దనిదురకు మాఁగన్ను పెట్టుచున్న, మానవుని దెచ్చి దక్షిణ మస్తకంబు
గామహీశయ్యనునిచి యుత్క్రాంతి వాన, మవని దేవోత్తమునకొక్క యావునిచ్చి
తే. అచ్యుతానంద గోవింద యనుచుఁ బద్మ, నాభ నామత్రయోచ్చారణంబు జేసి
ప్రాణవాయువు దొలఁగనంతమీఁద, విధియుతంబుగఁ దత్క్రియ విధులుదీర్చి
తే. అగ్నిసంస్కారకర్మంబులాదిగా సమస్తవిధులను వేదోక్తమార్గములను
నెరయఁ జేసి తిలోదకపిండదానములు యథావిధిఁ గావింపఁ గలయు నెఱిఁగి.
ఆ. యోగ్యులైన బ్రాహ్మణోత్తములను దోలుసాటిరి త్రి భోజనంబు పిడపఁ
బైతృకార్థము గను బ్రాహ్మణార్థము చెప్పవలయు వినయగౌరవముతోడ.
క. కావునఁ గర్తయు భోక్తయు, భావపరిజ్ఞానశుద్ధిఁ బాటించి ధరి
త్రీవర సుస్నానాదుల, గరఁగించిపెడఁ గరఁగ కాలము నదేమన్. 3129

క. తనయింటికి విప్రులఁ దోడ్కొని, చని శాస్త్రోక్తంబుగాఁగ • సంకల్పముతో
నొనరఁగ క్షణాదికృత్యము, లొనరించి పాదములు గడిగి • యుచితక్రియలన్.

తే. విశ్వేదేవార్థ మిరువురు • విప్రవరుల, బ్రాఙ్ముఖంబుగ నొనరించి • పైతృకార్థ
మనఘ ద్విజుల మువ్వురఁ • గ్రమమున నుత్తరాభిముఖులుగ • నర్చించి పెట్టి.

తే. భోజనము సేయఁ బెట్టి • భూమిపతి, పైతృకం బొసఁగి సర్వసు • సన్న యాగము
నతిథి యాప్రకు తనసంతృప్తుఁ • డయ్యె నని, పైతృక క్రియ వృత్తమాని • సవిస్తరముగ.

తే. పైతృకశ్రాద్ధ మొనరింపఁ • బరమభక్తి, యుక్తి లేక దురాత్ముఁడై • యుండెనేని
వాఁడు పడిపోవుఁ గోటిజ • న్మములయందు, నని యఁ బలుకుదు రార్యులు • మనుజనాథ.

ఆ. యవలు వడ్లు చామ • లావాలు మినుములు, తిలలు పెసలు గోధు • మలు ప్రియంగు
వులు వనంబులందుఁ • గలయోషధులు మేలు, శ్రాద్ధకర్మములకు • సంతరింప.

క. కాలవలు కందులు కోద్రవములు కంబులు రాజమాష • ములు సనుములు చో
ళ్లులు తమిదలు నూదలును, గలవని యిడఁ జనదు పైతృ • కర్మకు నధిపా.

ఆ. మునగకాయ యుల్లి • ముల్లంగి గుమ్మడి,కాయ సతిబీర • కాయ వంగ
కాయ నక్కదోస • కాయ వత్రువసార, కాడ గాదు శ్రాద్ధ • కర్మములకు. 3136

ఆ. సొరుగుకూర యాల • కూర చెంచలికూర, తుంటికూర పొన్న • గంటికూర
నల్లతోటకూర • పల్లబచ్చలికూర, శ్రాద్ధములకుఁ గాదు • సంతరింప. 3137

ఆ. గొఱియ మేఁక కడితి • గోడిగ యెనుఁబోతు, గార్దభముల పాలు • గావు ఘ్రాణ
గంధఫేనిలములఁ • గలిగిన జలములు, గావు శ్రాద్ధములకు • భూవరేణ్య. 3138

ఆ. పాపకర్మ వేద • బాహ్యుని నతఁ బోగెఁ, గుక్క నక్కఁ బిల్లిఁ • గ్రోఁతిఁ గోడి
గ్రామసూకరంబు • గార్దభంబును నక్కుఁ, గాను చూడఁ బైతృ • కంబు నాఁడు.

విష్ణుపురాణము, ఆ 4 ప 251-278.

క. పితరులదినమునను నిమంత్రితుఁడై భుజియించు ధరణి • దేవుని పితరుల్
హతపుణ్యులౌదు నమరావతినున్నను నరకమునను • బ్రాలుదు రధిపా. 3140

శైవధర్మము, ఆ 3.

క. వపవాక్యంజనతాంబూలపునర్భోజనములు మహి • శాగోష్ఠియుసుం
గపుటాచారంబును శ్రాద్ధపుదినమునఁ గర్తభోక్త • వదు మానంగన్. 3141

సీ. పతితు నిర్మర్యాదు • శ్రుతిశాస్త్రహీనుని, సంత్యక్తజపతప • స్నానకర్ముఁ
గర్షకు మూర్ఖు రోగి • నగ్రజు వైద్య వైశ్యపరివర్తనుని ద • క్రాదు లమ్ము
వాని గాయకు మూఁగ • వాని మాతకుఁ గృషు, వృషలీపతిని నటు • విటుని గుంటిలుల
పితృమాతృవర్జితు • వృషుని బహుయాజ్యకు, నరసహారుని • గ్రామయాజకుని

గీ. గ్రామణిని జూదరిని గొండె♦గాని మత్తుఁ గుందనకుఁ జేతు మానిసి♦కునిఁ జోరు
వాదనిఁ జతుఁ గృతఘ్ను గురు♦ద్రోహినుఁ బాసవునిఁ బక్వభక్తికిఁ♦ జీరఁ దగదు
కం. శ్రోత్రియు బ్రహ్మజ్ఞు శ్రోత్రియుఁ, బాత్రముపాధ్యాయుఁ బంచ♦యజ్ఞపరుఁ దపో
న్వితుని శుచి నధికశాంతుని, బితృకర్మములందుఁ గుడువఁ♦బిలుచుట యొప్పున్.
శ్రేష్ఠధర్మములు, అ. సు. ఆ 3 పే ౬౬.

—♦ జాతకర్మాదులు. ♦—

ఉ. సుతుఁ డుదయించు నప్పుడ సచే♦లముగా సుసమంచితశీతలోదక
ప్లుతసకలాంగుఁడై జనకుఁ♦ బొల్పుగ జాతకము న్నభక్తితోఁ
బితరుల కామవస్తువుల♦ బ్రీతిగ దానము చేసి శ్రాద్ధముల్
వితతముగాఁగఁ జేయఁదగు♦ వేడుక నన్నము దక్క సన్నియున్. 3144
విజ్ఞానేశ్వరము, ఆచా. ప 15.

సీ. తలయంటి రతిపుణ్య♦తాపసాంగనలు వెంతయు నింగుదీఫల♦తైలముననె
నటజాంగణమునఁ గా♦పునిచిరి బిడ్డతో, వెల్లుల్లి పొగయిచ్చి♦ విభవముగ్రుంగఁ
జాగించి రంచిలో♦ స్నానము మున్ను ఘటాభవైభవంబు తృతీయ♦వాసరమున
నాఱవదినసంబు♦నం దాచరించిరి. పహాదేవోగినీగణ♦ప్రార్థనములు
గీ. కొలనుగుడిచేరి దినముల♦ గోలఁ దెయిమిటిరి, యఖిలమునిధర్మపత్నుల♦ నామతించి
విన్నఁబోకుండఁ గ్రియ లెల్ల♦ విస్తరిల్లఁ, దగ నొనర్చిరి పురటాలి♦ తగవు లెల్లఁ.
శకుంతలాపరిణయము, ఆ 4.

ఆ. తనకుఁ బెద్దలైన♦ తాతతండ్రులపేరు, లొండె గురులపేరు♦లొండె మఱియుఁ
దగినయిష్టదేవ♦తలపేరు లొండెను, దండ్రి నామమిడఁగ♦ దగు సుతునకు
సీ. అర్థహీనంబులు♦ నపశబ్దములు నప్రశస్తంబులును జుగు♦ప్సాసమేత
ములు నమంగలవర్ణ♦ములు నతిదీర్ఘాక్షరంబులు గోపాత్మ♦కములు సర్వ
గురువులు సర్వల♦ఘువులు నతి ప్రసిద్ధములుగాక యెల్లవా♦రలకుఁ బ్రియము
నతిసువంబును జేయు♦ నట్టిసమాత్మగ, యుక్తంబుగా నా♦మొసఁగవలయు
గీ. ధారుణీసురు లాగవిం♦ధ్యానశబ్ద, వాచకాంతంబులను శర్మ♦ వర్మ గుప్త,
దాసులను బ్రత్యయంబుల♦ దనరొనర్పవలయునని వేదములయందుఁ♦ బలికెనజుఁడు.
విష్ణుపురాణము, ఆ 4 ప 171-177.

సీ. స్వహానిమ్రోగ్రంయుసాంగించిరి వాల్లవమాసంబునందుఁ గ♦నాయనకను
పత్సరార్థమునందు♦ నాయమాసంగు కేశిన్నసంప్రాశనం♦ బవ్వనినదు

నంతఁ బూర్వాకల్ప ♦ మాచరించిరి శిష్టనికి గృహ్యసంప్రోక్త ♦ నియమసమేత
వతితోడఁ గర్ణవే ♦ ధంబు సల్పించిరి, శ్రీవర్షమున నాత్మ ♦ సంభవునకు
గీ. బ్రహ్మతేజోభివృద్ధికై ♦ పంచవర్షవేళ సల్పి రుపాకర్మ ♦ విధి సుతునకుఁ
జదువఁబెట్టిరి వేదంబు ♦ పదముఁ గ్రమము,సాంగముగ బాలకుని నుపా ♦ ధ్యాయునొద్ద

కాశీఖండము, ఆ 3.

—♦ ఉపనయనపద్ధతి. ♦—

సీ. గర్భాష్టమాదిగాఁ ♦ గను షోడశాబ్దాంత, ముపనయనము బ్రాహ్మ ♦ ణోత్తములకుఁ
బదునొకం డాది యి ♦ ర్వదిరెండు తుదగాఁగ, నుపనయనము క్షత్రి ♦ యులకు నొప్పుఁ
బండ్రెండు మొదలు ని ♦ ర్వదినాల్గు తుదగాఁగ, వడుగు చేయఁగఁ దగు ♦ వైశ్యులకును
నంతలో వడుగుచే ♦ యక తక్కెరేనియుఁ, బతితుఁడౌ నటుమీఁద ♦ బ్రాహ్మణుండు
గీ. అష్టమైకాదశద్వాద ♦ శాబ్దములకు, నుపనయనములు చేయుట ♦ యుత్తమంబు
చేయఁ జొప్పడకుండెనే ♦ నెన్మిదేండ్లు మానుగాఁ జేయుటది కొంత ♦ మధ్యమంబు.
క. మారేడు మోదుగ విప్రుఁడు, భూరమణుఁడు వటము ఖదిర ♦ మును వైశ్యుఁడు నెం
బారఁగ రావియు మేడియు, గానమున దండములుగఁ ♦ గైకొనవలయున్.
క. చిక్కని నెక్కని మన్నని, సుక్కినితో లూడ్వఁబడని ♦ ఘల్లిసెగలచే
నొక్కఁబడని దండంబులు, తక్కక యుపనయనవేళఁ ♦ దాల్పఁగవలయున్.
క. తల నుదురు ముక్కు తుదయగు, కొలదిం గాళ్ళకును నిల్పి ♦ కొల్చినదండం
బులు విప్రరాజవైశ్యులు, తలకొని వర్ణాశ్రమమున ♦ ధరియింపఁదగున్. 3152

విజ్ఞానేశ్వరము, ఆచా. ప 18, 21-23.

—♦ ఆశ్రమధర్మములు. ♦—

సీ. గురునకు భక్తుఁడై ♦ పరమాదరమున వే, దాభ్యాస మెప్పుడు ♦ నాచరించు
చును శౌచశీలత ♦ వినయంబు త్రిషవణ,స్నానంబు భాస్కరా ♦ నలసపర్య
పాటించుచుండుట ♦ బ్రహ్మచారికవృత్తి, ధనధాన్యములు గర్హి ♦ తంబు గాని
తెరువునఁ బడసి య ♦ తిథిపూజమున్నగా, నన్నపానాది భో ♦ గానుభవముఁ
తే. పొందువాఁడు గృహస్థుండు ♦ కందమూల, శాకఫలము లాహారంబు ♦ శయ్య భూమి
వనినివాసికి నిస్సంగ ♦ వర్తనమున, భిక్షు బ్రదుకుగ యతి శాంతిఁ ♦ జెర్చియుండు.

భారతము, శాంతి. ఆ 4. ప 107.

—♦ బ్రహ్మచర్యాశ్రమము. ♦—

సీ. గురునకుఁ బ్రియహిత ♦ కరుఁడయి వేదాధ్య, యన మొనరించుచు ♦ నశన మగుచు
భిక్ష నొనర్చుచు ♦ బిల్వపలాశదండములలో నొకటి ధ ♦ ర్మమునఁ జేసి

స్వాధ్యాయశీలుండు బ్రహ్మచారి యగువాఁడు నియమితేంద్రియుండై యు [illegible] విత్యనియము
[illegible] తము ♦ నబహుభాషియును [illegible] నై [illegible] ♦ [illegible]

గీ. ధారణాయుక్తములు సముచితా ♦ చరితములును, సత్యధర్మపరాయణుం డై ♦ [illegible] లిగి
చెల్మి యొనరు [illegible] ♦ గల్మషంపు జనుల కెలనికి జర్గండు ♦ బ్రహ్మచారి.

భార. అశ్వ. ఆ 2 పద్య 168.

క. పరిహాసభాషణంబులు, పరనిందాభాషణములు ♦ బహుభాషణముల్
పరుషార్థసూక్తిం జేసిన, సరసిజముఖి వలదు బ్రహ్మ♦చారికి జెప్పుడున్. 3155

గీ. ఎప్పుడేమి ప్రియమాడకో ♦ యెక్కుఁగడాడు, మనసు గలిచిత నసుచు [illegible]
[illegible] గానంబు శృంగార♦ కథలు వినుట, వటువున [illegible] టము గాదు ♦ [illegible].

సీమంతినీ [illegible], ఆ 2.

—♦ గృహస్థాశ్రమము. ♦—

సీ. ఆగ్రహప్రకారస♦ మార్గమునం దయి, నిజదారనిరతుండ ♦ నిత్యప్ర
[illegible] బంచయజ్ఞపరుండు నతిథిపూజయు భక్తి ♦ స్తోత్రనిరతుఁడు
[illegible] ♦ [illegible] నిపతేంద్రియుండను శుచియును మైత్రిపరుండును
స్వాధ్యాయశీలుండు ♦ సర్వవ్రతస్థుండు నై [illegible] ♦ ధ్యానరతుండు

తే. శక్య మైనంత జల్పి ♦ తేను గల్గి సత్ప్రితి [illegible] మిత్రు ♦ [illegible]
మాటకార్యమునను ♦ సాధ్వృత్తు డై గృహస్థుండు వడసు గతి ♦ [illegible] దగుదాం.

ఆ. పంచపర్వసుగత ♦ పరిస్ఫూర్తితో నిజదారతృప్తుఁ డగుచు ♦ ధార్యకోటి
పటిరోలుక దినవ ♦ బ్రిదుకుఁ గాక నుగృహపతికి నశ్వమేధ ♦ ఫలము లగు.

భారతము, అశ్వ ఆ 2 ప 169 అను. అ 5 పద్య 41.

చ. శిరమున మేన సంస్కృతులు ♦ సేయక చందనభూషణాద్యలం
కరణము లెల్ల నూని బుతు ♦ కాలములన్ నిజభార్యఁ బొందుచుం
దరుణులఁ [illegible] బాలిక ♦ తృప్తత్రయను డై మధుమాంసవర్జి యై
గురుతరవృత్తితో మెలఁగు ♦ [illegible] గృహస్థు భూవరా. 3159

భాగవతము, స్క 7 పద్య 424.

సీ. కలఁబడియున్న తం♦ గటిజొన్న గృహసీమ, [illegible] దంక ♦ తార్థపేటి
పండినపొలకటిక ♦ [illegible] [illegible] [illegible]
[illegible] ♦ [illegible] ♦ [illegible] భర్త
[illegible] ♦ [illegible], [illegible] ♦ [illegible] యుండి

గీ. బధిరపంగ్వంధపక్షిప్రాణి♦బహిష్కృతాన్న, యతివరవ్రాజకాతిథి♦ముపట కావ
ధూత కాపాలికాద్యనే♦కులకుఁ గాన, భూసురోత్తమ గార్హస్థ్య♦మునకు సాటి

మనుచరిత్రము, ఆ 2 పద్య 27.

సీ. పరిణతయాగునింతి♦ప్రతికూలగాఁ జేని, తనయుండు తనయాజ్ఞ♦దాటఁడేని
నిజసహోదరులు వి♦నీతులై యునికేని, కోడలు లోఁబడు♦దక్కఁగొనఁగదేని
కూఁతు రీలువుఁగదుఁ♦గొదవ చూపదయేని, ఋణమను పాతకం♦బెనయదేని
తేజోహరిపు పరా♦ధీనతఁ జెడదేని, నింద్యాంధకారంబు♦నెఱియదేని

గీ. స్నాయమున మొల్లముల పెల్లు♦డాయదేని, యతిథిసంతర్పణం బిటు♦సమరుదేని
సముచితాచారములు గొను♦సాగుదేని, కలదె గృహమేధిధర్మంబు♦కంటె మేలు.

పాండురంగమాహాత్మ్యము, ఆ 5 పద్య 166.

—♦ వానప్రస్థాశ్రమము. ♦—

సీ. గ్రామంబు వెడలి యా♦రణ్యస్థలంబునఁ, బర్ణశాలావాస♦పరత నొంది
స్నానత్రయము రెండు♦సంధ్యల నడపుచు, బ్రహ్మచర్యవ్రతా♦భ్యాసి యగుచుఁ
బూరిపంటలు పలం♦బులు మూలములు శాక, సముదయంబును నశ♦నములుఁ గొనుచు
నజినంబు వల్కలం♦బంబరంబులుఁ గొని, శయనక్రియంబు భూ♦స్థలిని నొనర్చి

గీ. యతిథులకు నెడ మిచ్చి యా♦హారములను, నక్కి నాత్మీయములలోనఁ♦బంచి పెట్టి
యధ్యయనహోమశీలుఁడై♦యన్నియింద్రియముల గెలిచి వానప్రస్థ♦పతి వెలుంగు.

శా. తానున్ భార్యయు నేఁగుఁ బేరడవికిం♦దానొక్కఁడైనం జనున్
మానాహంకృతు లూడ్చి యింద్రియములన్♦మర్దించి నన్నోచ్చి జడల్
ధ్యానం బాపనశాస్త్రముల్ సదువుఁ జ♦ల్పున్ గోష్ఠి విజ్ఞాళితో
వానప్రస్థవిధాప్రవిష్టుఁడు ప్రశాం♦తాత్మస్ఫురన్నిష్ఠాత్మతన్. 3163

భారతము, ఆశ్వ అ 2 ప 170. శాంతి. ఆ 2 పద్య 232.

చ. వరమగృహస్థధర్మపరి♦పాలనశీలవృత్తి ధన్యుఁడై
పురుషుఁడు వార్ధకంబు తనుఁ♦బొందినఁ బుత్రులపై దదాశ్రమా
కరులఁగఁ జేసి తానుఁ దన♦కాంతయుఁ గానకుఁ జేఁగి సత్తప
శ్చరణవిధంబు లేమిక♦సంతతమున్ దపమాచరించుమన్. 3164

విష్ణుపురాణము, ఆ 4 ప 159.

—♦ సన్న్యాసాశ్రమము. ♦—

క. పుత్రకళత్రస్వర్ణక్షేత్రారామముల వాస♦న విడి మోహోత్సుకన్
మైత్రి యొనర్చక బ్రహ్మైకపుత్రమునవైర్యాక్రియలు విడ్వడించి ఖ్యాతిన్. 3165

క. సౌహార్దవచనరచనా, బాహుళ్యతవలన నెల్ల ♦ ప్రాణుల నధిక
స్నేహమున బుజ్జగించుచు, నైహికములు విడుచు నుచిత ♦ మగు భిక్షునకున్.

ఉ. ఏకదినంబు గ్రామమున ♦ నేనుదినంబులు పట్టణంబునం
దేకమతంబుతోడ వసి ♦ యింపక ద్రివర్గగృహంబులందు న
స్తోకతభిక్ష మెత్తి పరి ♦ తోషమునన్ భుజియించి దేహయా
త్రాకుశలంబుఁ గైకొనుట ♦ ధర్మము భిక్షునకున్ నరేశ్వరా. 3167

విష్ణుపురాణము, ఆ 4 ప 162-166.

క. వ్యామోహంబును లోభము, కామక్రోధములు మదవి ♦ కారము దర్పో
ద్దామమును లేక యాత్మారాముండై భిక్షుఁ డున్న ♦ రంజిల్లుఁ జుమీ. 3168

క. భిక్షాకదంబకంబున, నక్షయశారీరవహ్ని ♦ నందును దినమున్
లక్షించి వేల్వఁ గల్గిన, సాక్షాదీశ్వరుఁడు గాడె ♦ సన్న్యాసి నృపా. 3169

విష్ణుపురాణము, ఆ 4 ప 168.

—♦ యతిధర్మములు. ♦—

సీ. సర్వభూతదయాను ♦ షంగంబు గలిగి యఖిలవస్తువులఁ జిం ♦ తింప కెపన
నాగితంబులమీఁద ♦ నాస సేయక వర్తమానలబ్ధము లుపే ♦ క్షానిరూఢిఁ
గూర్చు చంగంబులఁ ♦ గూర్మ మట్లట్ల యింద్రియముల లోనికిఁ ♦ దిగిచికొనుచు
సముచితకాలభి ♦ క్షాచర్య దొరకొన్న యంతన నిజదేహ ♦ యాత్ర నడపి

గీ. గ్రాస మాచ్ఛాదనంబు ద ♦ క్కంగ నివ్వఁ దర్కి నెయ్యది యిచ్చిన ♦ నందలేక
వారభోజి యగుచు నమ ♦ స్కారసఖ్యనుతి నిరాకృతిరహితుఁడై ♦ యతి వెలుంగు.

క. అనసూయయు నక్రోధం,బును దమమును బ్రహ్మచర్య ♦ మును ఋజుభావం
బును సత్యంబు నపైశునము నహింసయుఁ జూవె యతికి ♦ ముఖ్యవ్రతముల్.

గీ. వృక్షమూల నవప్రేర ♦ విజననిలయ, విపినగిరిగుహానిత్యవి ♦ విక్తదేవ
సదనవాసి యై కౌటిల్య ♦ సాహ్యవస్తుసంచయనము లుడిగి యతి ♦ సంచరించు.

క. తన మేలు ప్రకాశింపక, తనుఁ గనుఁగొనునట్టిజను లు ♦ దాసీనతమై
నునికికిఁ దగిమోషుచందంబున వర్తించుయతి సర్వ ♦ ముక్తత నొందున్. 3173

ఉ. ఏచ్చోనైనను నిల్చి నాఁకటికి నే ♦ మేనిం గొనుం రాత్రియై
నచ్చో నెమ్మిఁ శయించు నగ్నిపరిచ ♦ ర్యం బాసి వర్తించుఁ దా
నిచ్చం గోరఁ డొకండు నింద్రియజయం ♦ బేపార భోగంబులన్
మెచ్చన్ ప్రేముగ్రాచు నొల్ల డొండు యతి పే ♦ ర్మిన్ నిర్మలుండై నృపా. 3174

చ. కటువచనమ్ము సంగవర్జన మ•కించనభావము దాల్మి విప్రివా
సము ప్రశాంతి యార్జవము • శౌచము సర్వప్రియనిత్య శైక్షభో
జన మిల నిద్ర సేఁత కృప•సంతతతత్త్వవిచింతనంబు మా
నిని యతిధర్మముల్ ప్రీతిగ•ణించినభంగిన యోను చెప్పితిన్. 3176

భారతము, అశ్వ. ఆ 2 ప 172-175. శాంతి. ఆ 2, 5 ప 283, 16.

—• యోగిధర్మములు. •—

చ. అలసతయున్ విచిత్తతయు • నత్యశనాదరణంబు భోగమున్
గలపయును లోభమున్ భయము • గామము క్రోధము లౌల్యమున్ విరో
ధులు విను యోగసేవకు స•మస్తతఁ జేర్చిన యోగ మిచ్చునే
ద్ధు తెలిసి యింతు సప్రీతిహా•తుం డయి యోగి చరించు నెల్లెడన్. 3177

ఆ. నిద్ర పెంపు నిద్ర•నిగ్రహించుటయును, గొలఁది మీఱుటుడు పుఁ•గుడువమియును
యోగి కొప్ప నతఁడు • యుక్తవర్తనుఁ డైన, నవిదదుఃఖహారి • యోగ మొందు.

భారతము, అను. ఆ 5 పద్య 262, 265.

క. మానము నవమానంబును, మానవులఁ బ్రమోదఖేద • మగ్నులఁ జేయున్
మానము యోగికి విష మవ,మానం బమృతంబుసుమ్ము • మహితవిచారా. 3178

గీ. త్రావుమదకంబు వస్త్రపూ•తంబు నడుగు, పెట్టు నెడ దృష్టిపూతంబు•ప్రీతి తోడ
బలుకఁ సత్యపూతంబును • బరమమైన, తలఁపు బుద్ధిపూతంబుగా•వలయు యతికి.

గీ. సిద్ధిఁ గోరు యోగికి విను • శ్రాద్ధమునకు, దైవయాత్రామహాజన•స్నానమునకు
సర్వరాతిథ్యపూజల • కతులితోత్సవముల కెప్పుడుఁ జనఁగఁ•జనదు దనఘ.

చ. మనుజులు దన్నుఁ జూచి యవ•మానపరాభవముల్ పొనర్చు వ
ర్తనము ననట్టి వేషమును • దాల్చి సమస్తజనమ్ములున్ భుజిం
చినమతి యోగి భొగ్గు పొగ • చీఁకిలి ముంగల లేని యిండ్లకున్
జనువది భిక్షకు ప్పు మును•ఁ జన్నగృహంబుల కేఁగరా దొగిన్. 3181

సీ. వేదవేదాంగపారగ • విప్రగృహము, లందు సంపాదితంబైన • యన్నభిక్ష
పంచప్రాణాన్నహోత్రంబు•పాత్రముగ నొనర్చి యోగి నియమించు • యోగి

క. విశ్వకరచరణకంధరు, విశ్వానన నయనకర్ణు•విశ్వాకారున్,
విశ్వాత్ముఁ బొందుటకు యో,గీశ్వరుఁడు జపింపవలయు • నెప్పుడు ప్రణవమున్.

మార్కండేయపురాణము, ఆ 3 ప 334, 336-341.

చాతుర్వర్ణ్యధర్మములు.

సీ. అతిశీలుఁడును జప•యజ్ఞుఁ డధ్యయనోప,జీవి తపశ్శోభి • భూసురుండు
ప్రారంభయజ్ఞుండు • పరమదండోపజీ,వనుఁడు పాలనశోభి • వైశ్యుఁ డమల
పాశ్యయజ్ఞుఁడు విక్ర•యాజీవి యాతిథ్య,పరిశోభి శూద్రుండు • పరిచరత్వ
యజ్ఞుండు శుశ్రూష•ణాజీవి దక్షత్వ,శోభి యట్టులు గాని•చెప్ప నఖిల
ఆ. వర్ణ జాతులకు న•వశ్యంబు నాలవ,వాని కెమ్మెయిం ద్వి•వర్ణభక్తి
వలయుఁ బడప యాతుల•వలన విశేషించి, నిత్యనిజజనపరత•ప్రత్య మఱియు. 3184

భారతము, అను. ఆ 3 పద్య 290.

బ్రాహ్మణధర్మము.

సీ. ఎవ్వఁడు సత్యంబు•నెన్నఁడుఁ బల్కు హిం,సావిదూరుఁడు గుణ•జనహితార్థి
యింద్రియంబుల నోర్చి • యెల్లవారలఁ దన,యట్ల కాఁ జూచు ధ•ర్మాభిరతుఁడు
గామంబు దగులండు • కర్మంబు లాఱును, సముచితసంప్రయో•గ్యత నొనర్చు
శక్తిప్రశాన్తాత్ముఁడని • ననఘు బ్రాహ్మణుఁ డని, యనిశంబుఁ గీర్తింతు•రమరవర్యు
ఆ. లార్జవంబు శమము • నధ్యయనంబును, బరమధనము సువ్వ • బ్రాహ్మణునకు
ధర్మగతికి నవిరా•తసుసాధనంబులు, వేదవిహితముఖ్య•విధులు వేఱయి.

చ. మనఁజను నువ్వు నువ్వులును • మాంసము గోవు ప్రసూఁబుఁ గూడుఁ గ
ల్లును ఘృతతైలమాక్షికము•లున్ ధృతకేసర మైనజంతువున్
ధన మధికంబు గాఁ బడయు•జానికి నేనియు విక్రయింపఁ గా
దనుమతి యూఁది వైశ్యకృతి•నైనను విప్రున కాపదాగతిన్. 3185

భారతము, అర. ఆ 5 ప 24. శాంతి, ఆ 2 ప 344.

గీ. అవనిసురునకు యజనంబు • యాజనంబు, నంచితాధ్యయనంబు న•ధ్యాపనంబు
దానము ప్రతిగ్రహం బనఁ • దనరునైన,యారు కర్మంబు లగుచుఁ జె•న్నారుచుండు

సీమంతినీకళ్యాణము, ఆ 2.

క్షత్త్రియధర్మము.

ఉ. శత్రుల నాజి నోర్చుటయు • సర్వభయంబులఁ బొందకుండఁ గా
ధాత్రి బరిగ్రహించి యుచి•తస్థితిఁ గాచుటయుం బ్రియంబుతోఁ
బాత్రుల కర్థ మీఁగియును • బ్రాహ్మణపూజయుఁ జూప్య యుత్తమ
క్షత్త్రియధర్మముల్ సుగతి•కారణముల్ విపులార్థమూలముల్. 3186

చ. యజనము దానకర్మమును నధ్యయనంబును దస్యువిహింసయుం
బ్రజ కనురాగ మొందఁ బరిపాలన సేఁతయు సంగరంబునన్
విజితవిభీతినై నురవఁ జించుటయున్ నృపధర్మముల్ గురు
ప్రజతిలకాయమానసనురంబు సుధర్మవు వీనిలోపలన్. 3189

ఆ. క్షత్రియులకు విప్రసంరక్షముఖ్యధర్మంబు ధరణి వారి గడుణముగఁ
గాని బ్రదుక దమ్మహానుభావులపాలనంబు సేయ శోభనంబు నొందు. 3190

క. రమణీ యధ్యయనము యజనము దానము సాధుపోషణము దుర్జనులన్
దమియించుటయు సముత్సాహము కల్మియు ధృతియు నృపులకగుధర్మంబుల్.

గీ. శస్త్రజీవకయును నరిసస్యభాగ మాహరించుటయును భృత్యభరయుటయును
బ్రజవివాదంబువినుటయుఁ బరపాత్రగామియును రాజులకుఁ గృత్యకర్మకోటి.

ఆరణ్య. ఆ 2 ప 247. శాంతి. ఆ 2 ప 224. అను. ఆ 5 ప 9_11.

వైశ్యధర్మము.

గీ. అధ్యయన దానయజ్ఞంబు లధిప వైశ్యునకును గృత్యముల్ శుద్ధార్జనమున ధనము
సంచితవ్యంబు పసుల రక్షించువాఁడు దండ్రి వానికి నిది సుహధర్మ మనఘ.

సీ. వసుధాల లోకప్రవర్తనంబుల కెల్ల నుపకారకులు కృషియును నరేశ
భంగి బేహారంబుఁ బసులఁ బెంచుటయుఁ గృత్యంబులు వారలకధ్యయనము
యజనంబు దానంబు సత్కర్మంబులు, వైశ్యకద్విజత్వమ్ముకతన
నాతిథ్యములు విధేయములు వారికిఁ దిల, గంధరసముల విక్రయము దగదు.

గీ. మూఁడుజాతులశుశ్రూష మూలకార్యగతి దదుపయుక్తి శూద్రులక విధి నడపు
వారు శుశ్రూషకులు విప్రసంపదనంబు, వినయ మక్రూరులగుట తద్విహితకృత్యములు.

భారతము. అను. ఆ 5 ప 11, 12.

శూద్రధర్మము.

సీ. ప్రియవాదితయును శాంతియును దాంతియు నవాలస్యంబు నతులశీలంబుఁ గలిగి
వాకిది వలయు దీన సుదుస్తరంబుమ్మ ఘోరంబు నైనసంసారజలధిఁ
గడతు వేనవి భిక్షుకజనంబులకు నెవ్వి హితము లప్పనులు సంతతమ్ము జేయు
చడుగు లొత్తుచు నిష్ఠమడుగుచు సేచ్ఛత నను స్మరింపుమి ధర్మమున్న మహాత్మ

ఆ. తంబు లైశ్వర్యసిద్ధి దలివ్యసంచయమ్ములఁ దృప్తి నేసి దేవభక్తి నడచి
పగలు రేయి వాక్పరిగ్రహుల్ లోఁగొరించి, శూద్రుఁ డిహపరములసుఖములు సనరు.

క. జపహోమోపవాసముల స్వర్గానితగతి లేదు శూద్రున కెటు యతిథిసన
మ్మానసమునఁ దత్పూజాధీనతం గాని యుర్వి నెవ్వరికైనన్. 3196

గీ. తెలుపుచుఁ దప్పి కూర్చుఁగావుచు నెనుఁగుడెంచు, యతిఁ గనుంగొని మునీముని సడలు వోడమ
నెమరు కొనిడప్పి కెర్చుపు స్మరసము సేత, శూద్రునకు ధర్మవిధియని శాస్త్రములు సెప్పు.

భారతము, అను. ఆ 3 పద్య 291-298.

ఉ. స్త్రీయము తేనివృత్తియు శుచిత్వము సన్నుతియును నిజేశుఁడన్
మాయలు లేక డాయుటయు మంత్రము సెప్పక పంచయజ్ఞముల్
సేయుటయున్ ధరామరుల సేవయు గోవులరక్షణంబు న-
న్యాయము లేమియున్ మనుజనాథ యెఱుంగుము శూద్రధర్మముల్. 3198

భాగవతము, స్కం. 7 ప 415.

సీ. స్వామిహితమును దానంబు శౌర్యసహితము, భూసురోత్తమసాధ్వజ్ఞపూర్ణసేవ
...దపదాంబుజసద్భక్తి యనఁగ నివియెం, శూద్రునకు ముఖ్యధర్మముల్ శుభచరిత్ర.

మత్స్యపురాణము, ఆ 2 ప 125.

క. నాలుగవజాతివారికి, వాలాయముఁ జేయుఁగలయు వర్ణత్రయసే
వాలక్షణవిధ్యులధర్మాలంబన మదియ యొసఁగు నఖిల శుభంబుల్. 3200

సీమంతినీకల్యాణము ఆ 2.

కులాచారధర్మము.

క. ఒప్పెడునది యైనను గడునొప్పనియది యైన నిజకులోచితపథముం
దప్పఁ దగ దండ్రు ధార్మికు లప్పని నిజభాగ్యవిహితమని యుండఁదగున్.

భారతము, అర. ఆ. 5 పద్య. 64.

తే. ఎంతదురవస్థ వచ్చిన నెంతగీడు గల్గినను గుంది నెన్ని విఘ్నంబులైనఁ
దనకులాచారమార్గముల్ దప్పఁదగదు, టనుచితంబని చెప్పెఁ బద్మాసనుండు.

విష్ణుపురాణము, ఆ 3 ప 143.

వృత్తులు.

సీ. విమలకర్షణాదికవృత్తి కంటెను మేలు, యాచింపనొల్లని యాచవృత్తి
ప్రాశస్త్యముం గైకొని బ్రదుకుకంటెను లెస్స, యనుదినంబును ధాన్యమడిగికొనుట
యాచనావాసముకంటె నధికకల్యాణంబు, పరిగయేఱ్ఱల ధాన్యభక్షణంబు-
శిలవృత్తికంటెను శ్రేయ మాపణములఁ, బడ్డగింజలు దిని బ్రదుకుటగనుట

ఆ. రాజునకుఁ జోటి నృపతికి నాల్గువృత్తులుఁ దగుఁ, బ్రతిగ్రహంబు ♦ దగదు దలఁప
నాపదవసరముల ♦ నధముఁ డెవ్వఁడు జాతి, వృత్తినున్న దోష ♦ విధము గాదు.
భాగవతము, స్కం. 7 పద్య 410.

—♦ దశావస్థలు. ♦—

ద్వి. సొగయంగ నొక్కట ♦ చూడ్కికి రెంట,దగ మాట నూర్పులు ♦ నిగుడ మూఁడింటఁ
దాప మైదింటను ♦ దక్కు నాఱింట, నేపారఁ గుదువమి ♦ యేడింట మఱలు
నొక్కఁడుఁ బల్కమి ♦ యొగి నెన్మిదింట,నిక్క మూర్పులు లేమి ♦ సరిదొమ్మిదింటఁ
జావు పదింటఁ గ్రి♦చ్చరవికృతములను, భావింప నివియ ద♦శావస్థలంద్రు. 3204
పండితారాధ్యచరిత్రము, దీక్షాప్రకరణ. పుట. 79.

—♦ పరితాపవాక్యములు. ♦—

సీ. మన్నామ మంత్రంబు♦మానుగా యమదూత, చటుల భూత గ్రహో♦చ్చాటనములు
మత్పరితాపప్రాప్తి ♦ మహిమ గంధర్వ యక్షాసుర గహన బా♦ణాసనంబు
మద్భుజాననములు ♦ మహనీయ జయలక్ష్మి, విహరించు నుద్యాన ♦ విపుల భూమి
మత్కోప వేగంబు ♦ మత్తారి కుల శైల, పక్షపాతనిశాత ♦ పవి పటంబు
గీ. అట్టి నాలావుఁ దలపోయ ♦ కసువు లేక, నిఖిల రక్షణ పర యోగ♦నిరతి లేక
ఘనతరంబగు సద్వివే♦కంబు లేక, పోరొనర్పంగ వచ్చితే ♦ బుద్ధిలేక. 3205
భాస్కరరామాయణము, యుద్ధ పద్య 1946.

సీ. అస్మదీయంబగు ♦ నాదేశమునఁగాని, మిక్కిలి రవిమింట ♦ మెఱయ వెఱచు
నన్ని కాలములందు ♦ ననుకూలుఁడై కాని, విశ్వవ్యాపియై గాలి ♦ వీవ వెఱచు
మత్పరితాపాన♦లమందీకృతార్చియై, విచ్చలవిడి నగ్ని ♦ వెలుఁగ వెఱచు
నతితీక్ష్ణమైన నా♦యాజ్ఞ నుల్లంఘించి, శమనుండు ప్రాణులఁ ♦ జంప వెఱచు
గీ. నింద్రుఁ డొందల నామ్రోలఁ♦ నెత్త వెఱచు, నమర కిన్నర గంధర్వ ♦ యాతుధాన
నాగ విద్యాధరావలి ♦ నన్ను వెఱచు, నేల వెఱవవు పలుక నీ♦కేది దిక్కు. 3206
భాగవతము, స్కం 7 ప 226.

సీ. దిక్పాలకులఁ బట్టి ♦ తెత్తునా క్షణములో, వ్రక్కలు సేతునా ♦ వసుధ దొల్లు
చుక్కలు రాల్తునా ♦ సూర్య చంద్రులఁ బట్టి, మోదుదునా భూమి♦ మీఁద వ్రాల
దిగ్గజంబుల నొక్క♦దిక్కుకు దెత్తునా, చిదుపలుగ్ఁ జేతునా ♦ శేషుతలలు
కులపర్వతంబులు ♦ గూల్తునా కూర్మంబు, నెదచేత వ్రేతునా ♦ పీఁచ మణఁగ

సీ. గరుడ గంధర్వ యక్ష♦కిన్నరులఁ బట్టి, చెఱలు బెట్టింతునా లేక ♦ సురవరేంద్రు
బలముతోఁ గూడఁ ద్రుంతునా♦పట్టి తెచ్చి, పాదములకూఁద వ్రేతునా ♦ సవనతపము
సౌగంధికప్రసూనసంగ్రహము, ఆ 1.

సీ. ఏకన్నుచూచిన ♦ నినుఁడు పుట్టినదుగాఁ, బూని కొండలు గాయఁ♦బోదల వెలచు
వలసినప్పుడెకాని ♦ మలసి యుచ్చటనైనఁ, జెలరేఁగి యనలంబు ♦ మెలఁగ వెఱచు
నాపు భృత్యులగతి ♦ నాపలందఱుఁ గను, సన్నలఁ బను లెల్లఁ ♦ జరుపుచుండు
దళిలజీవుల సొప్పు ♦ యముఁడు నాముంపఱఁ, గోలకాఁడై యుండు ♦ వేళ గొలిచేఁగి
గీ. మృత్యువునకేను మృత్యువై మెలఁగుచుండు నట్టి యుగ్రాయతుఁగలనునాకు మహిమ
కైనఁ జొప్పడ దట్టి న♦రాధముండు నతివయును గెల్వఁగలరె? యో♦నడఁతుఁగాక
శతకంఠరామాయణము, ఆ 4 ప 112.

—♦ రౌద్రవాక్యములు.

ఉ. ఎక్కడఁ గంటి సీతఁ బ్రియ♦నెక్కడికిం గొనిపోయె రక్కసుం
డెక్కడ నుండు వాఁడు ప్లవ♦గేశ్వర చెప్పుము నాకు నా ఖలున్
వ్రక్కలు సేసెదం దనువు ♦ వ్రచ్చెద నమ్ములఁ ద్రుచ్చెదం దఱల్
చెక్కెద నుక్కడంచి పిడి♦చెంచెద నొంచెద సంహరించెదన్. 3209
శా. అస్త్ర చ్చాప విముక్త బాణముల ను♦ద్యద్భూతలం బంతయున్
భస్మీభూతము సేసి యింద్ర భగణ♦ప్రద్యోతనాకాశమున్
విస్మిత్యన్విత బాహుశౌర్యమున నా♦ర్విం గూర్చి కల్పాంత కో
గ్రస్మర్త్యమహోద్ధతిన్ సకలలో♦కప్రాణులన్ ద్రుంచెదన్. 3210
మ. ధరణీనందనఁ జూప కుండిన సము♦ద్యత్ప్రశ్రేణి బాధించెదన్
వరుసన్ యక్ష పిశాచ రాక్షస చమూ♦వర్గంబు నుగ్గాడెదం
బొరి గంధర్వుల సంహరించెద మహా♦భూతంబులం ద్రుంచెదన్
సురులం జంపెదఁ గిన్కఁ గిన్నరులఁ జం♦డక్రీడఁ జెండాడెదన్. 3211
భాస్కరరామాయణము, కిష్కిం. ప 67. అర. పద్య 330, 332.

—♦ రోదనము. ♦—

సీ. ప్రవిమలాక్షి నభోన♦భస్యాంబుదములకు, నవ వృష్టి ధారలై ♦ యవతరిల్లి
యాకర్ణ దీర్ఘ నే♦త్రాంభోరుహములకుఁ, గమనీయ నాళభా♦వము భజించి
కలిత కజ్జలత ము♦క్తాహార లతలతో, హరి నీల రత్న నా♦యకతఁ దాల్చి
లలిత వక్షోజ కుం♦భమ్ముల చుంబనంబున, మధుప దంపతుల సా♦మ్యంబు వడసి

గీ. వేఁడి యశ్రులు నిగుడంగ వెక్కివెక్కి యేడ్వఁ దొడఁగెల తాంగి పృథ్వీశు మౌళి
వృద్ధుల పదవేద నాకులోన్మత్త మధుర కంఠ కాకలి కారక కలిక యలర.

శృంగారనైషధము, ఆ 4 ప 87.

చ. కొసరి వసంతకాలమునఁ గోయిల కొల్చిన భంగి నేడ్చె న
వ్వసవసహోదరిత్రి కొంద చతేఁ బెద్ద యెలుంగున వెక్కి వెక్కి వె
క్కసముగ మన్యువేమునఁ గాటుక కన్నుల నీరు సోనలై
యసితక కాయ లంతలు పయోధరముల్ దిగఁ బాఱుచుండఁగన్. 3213

కాశీఖండము, ఆ 5 పద్య 167.

ఉ. పాటున కింతు లోర్తురె కృపా రహితాత్మక! నీవు త్రోవ ని
చ్చోట భవన్నఖాంకురము సోఁకెఁ గనుంగొను మంచుఁ జూపి య
ప్పాటలగంధి వేదన నెపంబిడి యేడ్చెఁ గలస్వనంబుతో
మీటిన విచ్చు గుబ్బచను మిట్టల నశ్రులు చిందు వందగన్. 3214

మనుచరిత్రము, ఆ 1 పద్య 70.

ఉ. ఈసునఁ బుట్టి డెందమున హెచ్చిన శోక దవానలంబుచేఁ
గాసిలి యేడ్చెఁ బ్రాణవిభుఁ గన్గొనుటన్ లలితాంగి పంకజ
శ్రీసఖమైన మోము పయిఁ జేలచెఱంగిడి బాలపల్లవ
గ్రాసకషాయకంఠకలకంఠవధూకలకాకలీధ్వనిన్. 3215

పారిజాతాపహరణము, ఆ 1 ప 133.

శా. ఆ జాబిల్లి వెలుంగు వెల్లికల డాయన్ లేక రాకానిశా
రాజశ్రీసఖమైన మోమునఁ బటాగ్రం బొత్తి యొల్లెత్తి యా
రాజీవానన యేడ్చెఁ గిన్నరవధూరాజత్కరాంభోజ కాం
భోజీ మేళ విపంచికా రవ సుధాపూరంబు తోరంబుగాన్. 3216

వసుచరిత్రము, ఆ 4 పద్య 52.

శా. వేణీ వేష్టిత కంఠయై తరళ భావీభూత చైతన్యయై
ప్రాణాలంబిత విహ్వల స్మరణయై బాణింపు పై నెత్తి యా
వీణా లాపిని యేడ్చె నిర్జరవధూవిన్యస్తహస్తాబ్జ క
ల్యాణీరాగ విపంచికాశ్రుతి నొయారంబు జా సుతారంబుగన్. 3217

యామినీపూర్ణతిలకావిలాసము, ఆ 6.

మ. అకటా! చేరెడు నేలకుం దగఁడె సప్తాంభోధివేష్టితభూ
త్సకలక్ష్మాపకలాపభూపమకుటాంచద్రత్నరాగోజ్జ్వల

ప్రకటానర్గళ నిర్గళ త్కరుణ శుం♦భత్స్వాదుఁ డైనట్టి రా
జుమమారుం డని యేడ్చెఁ గన్నుఁగవ న♦శ్రుల్ కాల్వలై పాఱఁగన్. 3218

హరిశ్చంద్రోపాఖ్యానము, శంకర. ఆ 5 పద్య 96.

చ. నరవర యేమిచెప్పుదు వి♦వంగడు నద్భుతమప్పుడత్తలో
దరి యెడ తెంపిలేని సము♦ద్రగరవంబున నేడ్వఁ జొచ్చె లోఁ
గరుణ దలిర్పఁ బక్షులు మృ♦గంబులు మేఁతకు మాని కన్నులన్
దొరఁగెడు బాష్పపూరముల♦తోఁ దగుచుట్టలఁ జూచుచుండఁగన్.

నాసికేతోపాఖ్యానము, ఆ 1 పద్య 210.

మ. బలవద్దర్పక శస్త్రికా హతులు సై♦పన్ లేక యవ్వేళ న
య్యలినీలాలక యంబ రాంతపరిణీ♦తాత్మీయ ఖిన్నాననో
త్పలినీ బాంధవ యోగము నేడ్చెఁ గడు భూ♦పాలైక రాగంబునన్
గలకంఠీకుల కంఠ కోమల కుహూ♦కారంబు తోరంబుగాన్.

సంవరణచరిత్రము.

ఉ. పాటలగంధి యేడ్చె ఘన♦భాసుర పంకజ లోచనంబులన్
నీటు చెలంగ పొంగి నవ♦లీలసరంబులభంగి నద్భుతో
త్పాటన మొప్ప నుప్పతిలి♦ పయ్యెద సయ్యెన నయ్యెడన్ పడన్
మీటెడు నీటుగుబ్బచను♦మిట్టలపైఁ బడి జార నీరముల్.

చంద్రదేవోపాఖ్యానము, ఆ I.

—♦ ప్రజ్ఞ. ♦—

క. ప్రజ్ఞయ ప్రతిష్ఠలాభము, ప్రజ్ఞయ నాకం బనంగఁ♦ బ్రజ్ఞయ మవ్వే
ప్రజ్ఞయ కైవల్యంబును, బ్రజ్ఞాసాధ్యములు గాని♦ పనులుం గలవే.

భారతము, శాంతి. ఆ 4 పద్య 68.

—♦ క్షమ. ♦—

క. క్షమగలవానికిఁ బృథ్వీ,సమునకు నిత్యంబు విజయ♦సంసిద్ధి యగున్
క్షమ యైనవానిభుజవి,క్రమము గడున్ వెలయు సర్వ♦కార్యక్షమ మై. 3228

భారతము, ఆర. ఆ I పద్య 223.

గీ. క్షమయజనులకాభరణము♦క్షమయ కీర్తి,క్షమయ ధర్మంబు క్షమయస♦జ్జనగుణంబు
క్షమయయజ్ఞంబుక్షమయమో♦క్షంబుక్షమయ,సకలదానంబుక్షమయండె♦జగమునిలుచు

భాస్కరరామాయణము.

క. క్షమ గలిగిన సిరిగలుగును, క్షమగలిగిన వాణిగలుగు ♦ సౌరప్రభయున్
క్షమగలుగఁ దోన కలుగును, క్షమగలిగిన మెచ్చు శౌరి ♦ సదయుండు తండ్రీ.
భాగవతము, స్కం. 9 పద్య 463.

—♦ పగ. ♦—

ఆ. పగయ కలిగెనేనిఁ ♦ బాముున్న యింటిలో, నున్నయట్లు కాక ♦ యూఱడిల్లి
యుండు నెట్లు చిత్త ♦ మొకమాటుఁ గావున, వలవ దధికదీర్ఘ ♦ వైరవృత్తి.
చ. పగ యడఁగించు టెంతయు శు♦భం బది లెస్సయడంగునే పగం
బగపగఁ గొన్న మార్కొనక ♦ పల్కకయుండఁగ వచ్చునే కడుం
దెగ మొదలెత్తి పోవఁ బగ ♦ దీర్పఁగ వచ్చినఁ గ్రౌర్య మొందునే
మిగతఁ దలంచినం బగకు ♦ మేలిమి లేదు ధ్రువంబు కేశవా.
భారతము, ఉద్యో. ఆ 3 ప 53, 54.

—♦ ఉత్సాహము. ♦—

మ. అసిఁ జెండాడి విపక్ష వృక్షములు శౌ♦ర్యాగ్నిచ్ఛటం బేల్చి శ
స్త్రసరత్సైరితులన్ రణోర్వితలముల్ ♦ సంక్షుణ్ణముం జేసి వై
ర్యసృగార్ద్రం బొనరించి ప్రోది గొన కు♦ద్యత్కీర్తి సస్యౌఘము
ల్వెస సిద్ధించు నటంచుఁ బల్కు నరసో♦ర్వీనాథు సైరాధావళుల్.

—♦ హాస్యము. ♦—

ఉ. అదె యిదె వచ్చె వచ్చె నర♦సాధిపు దాడి యటంచుఁ బాశ్వము
ల్పెవరి ఖరీదుఁ జేఁగు నెడఁ ♦ బెంపఱి ఖానులు వెన్క ముందుగాఁ
గదిసి హయాళి నెక్క హయ♦కంధరము ల్పొడగాన కప్పుడే
చదిపిరి వాజి హస్తముల ♦ శత్రులటంచు భ్రమింతు రెంతయున్. 3227
నరసభూపాలీయము. ఆ 3 పద్య 12, 13.

—♦ చింత. ♦—

సీ. భేషజం బెద్దాని ♦ ఖేదింపఁ జాలదు, లంఘనంబున నెద్ది ♦ లావు చెడదు
తలఁగించుబుద్ధిని ♦ బ్రాహ్మహోత్సాహము, ధాకార తేజోబ♦లాది నెద్ది
నాసత్యచరకధ♦న్వంతరిప్రభృతివై♦ద్యులకు నసాధ్యమై ♦ యుండు నెద్ది
దివసంబు లారేడ ♦ తిక్రమించినయప్డు, జీర్ణత్వదశ నధి♦ష్ఠింప దెద్ది
గీ. ప్రీత్యహంబు నవత్వంబు ♦ వడయు నెద్ది, యట్టి చింతాజ్వరంబు న♦న్నలముకొనియె.

సేవింప నెవరుండు నింక శై ♦ నెచటఁ జొత్తు, నెట్లు నిర్గింతు మేరుమ♦హీధరంబు.

కాశీఖండము, ఆ 1 ప 111.

—♦ మూర్ఛ. ♦—

చ. పవనతనూజుచేత విను♦బడ్డ విభాకరసూనుతోడి బాం
ధవము నిజంబు విక్కమొకొ ♦ దైవమ యీచెడువార్తయంచు బి
ట్టవిసిన యుల్లముం దొరఁగు ♦ నశ్రులునై యటులుండి పోలన
య్యవనిజ మోచి రాముశిర♦మానని మూర్ఛిలి వ్రాలె భూస్థలిన్.

క. సలకిన యా దశకంఠము, తెలఁగున నటు వ్రాలి తెలిసి ♦ తెప్పిరి మినుపై
విలిగిపడినట్లు కడు ని,వ్వెఱపడి మఱియు నటు సూచి ♦ విహ్వల యగుచున్.

చ. విని విని యంతకంతకును తన♦మీనులు వ్రియ్యఁగ మేనుదుస్సహం
బునఁ జరిపిలినైనక్రియఁ ♦ బొల్పగలం బ్రళయాపతన్మహా
శనిహతిఁ గొండ చొప్పున ని ♦ శాతతరక్రకచంబు కోఁతలం
దునిసి సహంగి నెమ్మనము ♦ దూలఁగ వ్రాలె నతండు భూస్థలిన్.

భాస్కరరామాయణము, యుద్ధ. పద్య 385, 386, 1384.

మ. బలితత్పత్త్రిన బాణసంగ వేదనలచేఁ ♦ బల్మొలు నిల్వోపలే
కలిసీలాలక వ్రాణము లేదటి శే♦త్రాంభోజమార్గంబునం
గలయం బ్రాణము వచ్చి యున్నలవునం♦గన్నీటియేఱెద్దమై
నిలుప న్నిల్చె న్నృసింహభూరమణ మ♦న్నింపంగఁ బాడింటటన్. 3234

కావ్యాలంకారచూడామణి, ఆ 3 పద్య 134.

—♦ ధైర్యము. ♦—

సీ. బుద్ధిందరిద్రయుక్త ♦ మూలముఁ జెట్టనికోట, విపదంబురాశికు♦ వ్యాకృతికోడ
ఖలదుర్లాలాపమా♦ర్గణవజ్రకవచంబు, రణమహీస్థలికి శ్రీ♦ రామరక్ష
శాత్రవదుర్గర్వ♦ సంస్తంభనౌషధి, మొనయు చింతాశ్రేణి ♦ మూఁకవిప్ప
రోగాదిసంసక్త♦లానఁగూర్చు పెన్నిధి, తూలిం నేకాకుల ♦ తోడునీడ

గీ. సకలసుగుణప్రధానంబు ♦ సకలశౌర్య,జాలసాఫల్యకరణైక ♦సాధనంబు
ధైర్యగుణ మట్టి ధైర్యంబు♦ దక్కి పోర, దత్తరింతురె యకట విచా♦రతరమువారు.

వసుచరిత్రము, ఆ 4 పద్య 108.

—♦ శ మ ము. ♦—

క. మే లర్థింపను గీడును, జాలింబడి తొలఁగఁ ద్రోయఁ జనఁ దూష్ణీభా
వాలంబిమనస్కుఁడునై, యాలంబుగఁ జేసి నడతు నయ్యురువెలుఁగున్.

క. సరసాన్నముఁ బిణ్యాకము, సరిగాఁ గ భుజించు మృదులశయ్యాతలమున్
ధరణియు శయనరుచికిఁ జా, కరయంగా నొక్కరూప యసురప్రవరా.

ఆ. నారచీరయైనఁ జారుచీనాంబరం, బైనఁ గట్టికొనిన యాతఁడు హృదయ
మొప్ప నొప్పు గనక యుండు రూపాదుల, నలమికొనవు చక్షురాదికములు.

భారతము, శాంతి. ఆ 4 పద్య 58-60

—♦ ద మ ము. ♦—

సీ. శౌచ మక్రోధంబు సంతోష మార్జవ, మనసూయ విగతదైన్యత్వవృత్తి
యప్రమాదంబు దంభాభిమానరాహిత్య, మతివాదవర్జన మఖిలభూత
దయ గురుపూజనం బాస్తిక్యపరిణతా, త్యాగం బపైశునత్వంబు సాధు
జనసంగమం బస్పృహాభావణంబు నిస్పృహత యహింస సుశీలభావ

గీ. మింద్రియగ్రామజయమివి యెల్లదమము, నాకృతులు వీనిఁ గలపుణ్యులఁ దగ భయముఁ దైహి
కములవలనను నాముష్మికములవలన, శాంతిమంగళనిధి బోధసౌమ్యమూర్తి.

భారతము, శాంతి, ఆ 4 పద్య 164.

—♦ సత్త్వరజస్తమోగుణములు. ♦—

క. అతినిందితము దమోగుణ, మతిమోహమయంబు సత్త్వమనయుఁడుఁ బ్రకా
శత నొప్పు నుభయగుణమిశ్రితఁ బరఁగు రజోగుణంబు సన్నుతచరితా.

మ. అసుఖాకారతనిద్రదైన్యము విమోహం బక్షమత్వంబుఁ దా
మసభావంబులు రాజలోభజడతామానంబు లూహింప రా
జసవృత్తంబులు ధైర్యశాంతికరుణాసంతోషవిద్యాదులం
బెసఁగన్ సాత్త్వికచేష్టితంబులు నిజంబిట్లాత్మఁ గన్గొన్నియున్.

భారతము, అర. ఆ 5 ప 96, 97.

—♦ ఉ చ్ఛి ష్ట ము. ♦—

క. తలిదండ్రులతోడను బుత్రులతోనైనను సహోదరులతోనైనన్
బలి నుచ్ఛిష్టము దినువారలకుఁ బునరుపనయనంబుఁ బ్రాపింపఁదగున్. 324

శైవధర్మము, అ. ఖ. ఆ 3 పే 52.

పరాన్నభుక్తదోషము.

క. పరపాక పరాన్నంబులు, పరిహరణీయంబులగుటఁ బరభోజన మె
ప్పుడునుఁ జనదద్రవ్యము లిరవుగఁ దా ధారఁగొని భుజించుట యొప్పన్.
ఆ. ఎవ్వనింట నశన మెవ్వఁడు భుజియించు, వానిపాప మెల్ల వాఁడు నొందు
నటులఁ గాన ధరఁ బరాన్నము వర్జింప, వలయు సుగతిఁగోరువారి కెల్ల.
పద్మపురాణము, ఉత్తర. ఆ 2 ప 93, 94.

పంక్తిదూషకులు.

సీ. జూదరి గరదుండు వేదంబు సదువని,వాఁడు వడ్డికి నిచ్చువాఁడు గాయ
కుండు గ్రామము పనిఁగుడుచువాఁతఁడు గృహదాహి కుష్ఠము గలతనువువాఁతఁ
డుఁడెవుల్ గొన్నాతఁ డఖిలవస్తువులును, నమ్మెడునతఁడు సోమమ్ము విక్ర
యించినయతఁ డబ్ధిసంచారలాభోప, జీవకుం డుర్వీశసేవకుండు
గీ. భార్యమును దాను బుత్త్రులఁ బంచికొన్న,వాఁడు పసులఁ బెక్కులైడువాఁడు కపట
కృత్యములఁ ద్రుచ్చి మునిశిల్పి కృతుల బ్రతుకు,వారు పంక్తిదూషకులండ్రు పౌరసేంద్ర.
భారతము, అను. ఆ 3 పద్య 175.

అపేయంబులు, నభోజ్యంబులు.

క. తురగియు నుష్ట్రియు ఖరియును, గురిసినదుగ్ధములు నింద్యకోటిగణితముల్
ధరణీసురాదిజను లప్పారువునఁ బోయిన నఘంబుఁ బొందుదు రధిపా.
సీ. మానుషిక్షీరంబు నీనినపదివాళ్ల,లోని ధేనువులపాలును నపేయ
ములు ప్రేతవిషయాన్నమును సూతకాన్నంబుఁ, దలవరియన్నంబుఁ గులటయన్న
మును వనితోపజీవనశీలునన్నంబు, వాడెడు పాడెడు నట్టివాని
యన్నంబు జూదరియన్నంబు సూనరియన్నంబు బహివెట్టి నతనియన్న
ఆ. మును విడాగ్రమానను మును వెండ్లియాడిన, పురుషునన్నమును నభోజ్య మండ్రు
వంటియన్న మధిక నిందాస్పదంబు పర్యుషితశుష్కములును నాఁడుగవలయు.
క. విసం సురతోఁగూడఁగఁదెచ్చినయట్టిది యొద్దియును భుజింప రభోజ్య
త్వనిరూపణనిపుణతగల, మనుజోత్తము లఖిలలోక మాన్యచరిత్రా.
క. పులగముఁ బాయస మట్టులుఁ, బలలము నర్చనకుఁ గాక పక్వములయి శం
గలుగు నభోజ్యత్వము విచ్చలవిడి వంటకము సేసి చనదు భుజింపన్. 3249
భారతము, శాంతి. ఆ 1 పద్య 321-25.

పాత్రాదిశుద్ధి.

సీ. ఘృతయుక్తిఁ జిరపర్యుషిత మయ్యు భోజ్యమౌ, నన్నంబు గోధూమ యవములు నేయి
పొసఁజేయఁబడినవి విమథ్యుతాక్తమ్ములు, గాకున్న నవి పాసి గావు మత్స్య
కూర్మశల్యకశక గోధావరాహంబులు, భక్షణార్హములు లూరఁబంది కోడి
యనుపభోగ్యములౌ ధార్మికై సేవింపఁ, నగుఁ బ్రోక్షితంబైన యామిషంబు
గీ. పసిఁడి వెండి రాగి పవడంబు శంఖంబు, నీరు పాలు పెరుఁగు కూర గాయ
మౌక్తికంబు మణులు మనుజానిమొదలంబు, సేచనమున శుద్ధిఁ జెందు ననఘ.
గీ. అరయ నుపహతి వాటిల్లినట్టిచోట, నాజ్యతైలాభ్యుపేతభాండావలులకు
వేఁడినీళుల నొండె వేనీళ్లనొండెఁ, గడుపఁజాతఁదోమిన నొండెఁ గలుగుశుద్ధి.
క. వినుమ శూర్పధాన్యకృష్ణాజినముసలోలూఖలములు చీరలపెను బ్రో
వును శుద్ధిఁబొందుఁ బ్రోక్షణమున నిట్టుల యుష్ణతోయముల వల్కలముల్.
సీ. భసితోదకముల గార్పాసోద్భవంబులు, దారుశృంగాస్థిదంతములు శుద్ధిఁ
బొందు మృద్భాండము ల్పునరగ్నిసంస్కృతి, నతిశుద్ధిదాల్చుఁ బణ్యాంబు భైక్ష
మును గారుహస్తంబు వనితాముఖమువిజ, స్త్ర్యపానాసక్త తనయవతియు
దుర్గంధబుద్బుద మూర్ధ్వతఁ బొరయని, యూటనీరును శుచు లుర్విదహన
గీ. మార్జనంబులఁ గాలక్రమమున గోచ, యంబు ద్రొక్కనవినుమ గృహంబు మున్న
గలయఁ బ్రోక్కనఁ బూసిన నలికినను స్వలంకరించిన శుద్ధినుల్లాస మొందు.
గీ. మనుజకృతతటాకాదుల మన్ను మద్ద, లైదుపుచ్చక సుస్నాన మాచరింపఁ
జనదు దేవఖాతములగు సరసులందు, బావులందును నదులందు వలదుపత్న.
సీ. అన్నంబు గోవు మూర్కొన్న కీటక మీఁగ, కేంద్రుకలందున్న విమలభూతి
యుతజలప్రోక్షణ నతిశుద్ధమగు భసితమునఁ గాంస్యంబు వామ్లమునఁ దామ్ర
మును క్షారమున సీసమును దగరంబు పై, పైవారిచల్లన్ ద్రవవిచయములు
శుద్ధి వహించు రశ్మ్యులు రజోగోవహ్ని, లశ్వంబుమారుత మవనినీళ్లు
గీ. బిందువులు మక్షికలు నీడఁజెందియును బవిత్రత నెపొందు నెప్పుడు వినుమ జాశ్వ
వదనములు పక్షులముఖ విదళితంబు, లై పడిన ఫలములు శుచులండ్రు బుధులు.
క. ఇన శశి కర పవనస్పర్శనముల నతి శుద్ధిఁ బొందు శయ్యాయానా,
సనయానపాత్రమార్గములును దృణమును బణ్యములును లోకస్తుత్యా. 3256

మార్కండేయపురాణము, ఆ 3 ప 252-258.

—• ఆచారపద్ధతి •—

మ. అమశాగం బొదవన్ గృహాధిపతి బ్రాహ్మంబౌ ముహూర్తంబునం
దొనరన్ మేల్కని సావధానమతితో • నుద్యద్వికాసంబునన్
దనయాచార్యుని నిష్టదైవచరణ • ధ్యానంబుఁ గావించి ధ
ర్మవిరోధంబులు గానియర్థమును గా • మంబున్ విచారించుచున్.

తే.గీ. ప్రకటధర్మార్థకామంబు • లకుఁ బరస్పరానుకూలంబుగలయుపా • యములుదలఁచి
యతిసుఖోదర్కమును జగ • దభిమతంబు, నైనధర్మంబు వదలని • మానసమున.

సీ. బుద్బుదవిరహితం • బుగ వారిఁ గరమున, గొనకొని పారి డెంద • మునకుఁ జేరు
నట్లుగ నిశ్శబ్ద • మై యుండ ముమ్మాఱు, ద్రావి యిమ్మాఱు తి • ర్యగ్విధమున
నాస్యంబు దొడసి నీ • రంధ్రముల శిరమునఁ, బ్రోక్షించి రోష్ఠసం • పుటము ముట్టి
నాసికాపుటములు • నయనముల్ పెవులుమూఁపులు హృదయమునాభి • తలము మఱి

ఆ. ముట్టవలయు హస్త • ములు పాదయుగమధ్య, గతములుగ నుదఙ్ము • ఖత్వ మొండెఁ
బ్రాఙ్ముఖత్వ మొండెఁ • బ్రాపించి యిమ్మెయి, నాచమనము సేయు • టార్యమతము.

సీ. ముమ్మాటిజలపాన • మున నోలి ఋగ్యజు, స్సామవేదంబులు • సంతసిల్లుఁ
దొలితొలి వక్త్రింబు • దొడయ నథర్వణంబును రెండవు • సారి ధర్మ
శాస్త్రతో షేతిహా • స ప్రమోదపురాణ, సంప్రీతులును గల్గుఁ • జరణయుగముఁ
బ్రోక్షింపఁ బుండరీ • కాక్షుండు ప్రియ మందు, నయనంబులంటిన • నలినహితుఁడు

గీ. సమ్మదంబునఁ దేలు నా • చమనసంప్రయోగ మిట్టిది వస్త్రయ • జ్ఞోపవీత
ధరణముల నన్నపానతం • త్రముల మున్ను, సేసి పిదపను విధి యను • ష్ఠింపవలయు.

గీ. ఆస్యశుద్ధి యొనర్చిన • యపుడు నోట, భక్ష్యభోజ్యలవంబులు • పండ్లనడుమ
నిలిచి పదపడి పోవుట • గలిగెనేని, నాచమన మాత్రుణంబ చే • యంగ వలయు.

అను. ఆ 3 పద్య 285-87.

క. వలచెవి జన్నిద మిడి దివ,ముల సంధ్యల నుత్తరాభి • ముఖుఁడై తా రా
త్రుల దక్షిణాభిముఖుఁడై, మలమూత్రోత్సర్జనంబు • మతిచేయఁ దగున్. 3363

సీ. పండినచేనిలో • పల దానిచేరువ, రాజమార్గంబుల • రచ్చలందుఁ
బుట్టలో వేడిపై • బొక్కలో బూదిపై, మసనంబులో వాల • మందలోన
జీవరాసులమీఁద • దేవాలయముపొంతఁ, జౌట బాటులఁ దరు • చ్ఛాయలందు
నడుచుచు నిలుచుండి • నరు లేఁగుతెరువున, మలము వీక్షించుచుఁ • జలికి పతికి

గీ. యాగశాలను గట్టిన • యట్టియెడల, ననలవిప్రానిలంబుల • కభిముఖముగ

ముసుఁగు పెట్టక చేయుచు ♦ మూపికొనక, మలము విడుచుట శిష్టధ♦ర్మంబు గాదు.

సీ. గనులలోపలఁ దటా♦కములలో గట్టుపైఁ, గోటకెలంకులఁ ♦ గొలిమిగూటఁ
బరిఖలోపలఁ జలి♦పందిళ్లలోపలఁ, బాఁతలలో గాడి♦పట్టునందు
సత్తరువులలోనఁ ♦ జాకిరేవుల సర్వ,వరసమీపంబుల ♦ వాపితటులఁ
గూపంబుదరిఁ దోఁట♦లోపలఁ దోఁపుల, మఠములప్రాంత గో♦మయమునొద్దఁ

ఆ. బలుదెఱఁగుల జనులు ♦ పను లాచరించుచోఁ, గరితురంగవితతిఁ ♦ గదను వేడ్క
యొసఁగ భూతలేశు♦లెక్కి వినోదించు, నచట మలము విడుచు♦టనుచితంబు.

క. డాచే లింగముఁ గైకొని, లేచి మృదంబువుల గంధ♦లేపములఁ దగన్
శౌచము చేసి పిదపఁ దన, యాచారము లెల్ల నియతుఁ♦డై చేయఁ దగున్.

ఆ. పౌటినేలమన్ను ♦ శవశేషపుమన్నుఁ, బుట్టమన్ను నెలుక ♦ బొక్కమన్నుఁ
దక్క నొండుచోటఁ ♦ దా మన్ను గొని శౌచ, మాచరింపవలయు ♦ నంద్రు బుధులు.

గీ. గుదమునం దేనుమాఱులుఁ ♦ గోలనొక్క, మాఱు డాపలిచేఁ బది♦మార్లు రెండు
చేతులను నేడుమాఱులుఁ ♦ ద్రిప్పియున్న, చమరి శౌచంబు చేయుట ♦ చదురుఁదనము.

క. తనమనములోన నెంతటు, ననుమానము తీఱ శుద్ధి♦యగునందాఁకన్
పనుశౌచముచేయుటతగు, నెనికయుఁ గొలఁదియును లేద♦రెన్నఁడుఁ జెప్పల్.

క. కాలములు మూఁడుఁ దప్పక, పోలఁగ సత్కర్మవిధులు ♦ భూసురు లెప్పుడుం
జాలించఁ దీర్పవలయును, జాలక దిగవిడిచెనేని ♦ సద్విజుఁ డగునే.

ఆ. సెనడు మెదడు మలము ♦ నెత్తురు శుక్లంబు, మూత్రమ నెడునివియు ♦ మొదలుగాఁగ
గుబిలి చెమట పుసుఁ♦గోరు శ్లేష్మం బశ్రు, జలము లివి శరీర♦మలము లయ్యె.

క. మొదలిటియాఱును సోఁకిన, మృదుదకములఁ గడుగశుద్ధి ♦ మీఁదటియాఱుం
గదిసిన నీరునఁ గడిగిన, విదితంబుగ శుద్ధి యండ్రు ♦ విద్వజ్జనముల్.

విజ్ఞానేశ్వరము, ఆచా. ప 34—48.

గీ. పగటిశౌచంబులోన సాఁ♦బాలు రేయి, రాత్రిశౌచంబులోన న♦ర్థము రుగార్తి
జోరబాధాదిదుష్టకాం♦తారమార్గ,మునఁ దదర్ధంబు శౌచంబు ♦ మునివరేణ్య!

క. పురుషులశౌచములోనం, దరుణుల కర్థంబుశౌచ♦తంత్రంబు మునీ
శ్వర! నిష్కారణ మింతికిఁ, బురుషునకుం దగదు శౌచ♦ముం దలఁగంగన్.

గీ. ధరణిధరమంతపాడవు మృ♦ద్రాశియైన, నంబునిధియంతజలమైన ♦ ననఘచరిత
భావశౌచంబుఁ బోలదు ♦ బాహ్యశౌచ, మనిరి శౌచక్రియావేదు♦లయినమునులు.

గీ. అగ్నిహోత్రాహుతులకుఁ జాం♦ద్రాయణాన్న,పిండమునకును శౌచమృ♦త్పిండమునకుఁ
గలశసంభవ! యామలక♦కాయయంత, మానమని చెప్పుదురు కర్మ♦మర్మవిధులు. 3276

క. కృష్ణ దనుపున్నద్ధతములభూ ◆ సురుదుస్త్రీ, శకములభూమి [illegible] ◆ [illegible]
హాస్యగంబుల కూరుచు ◆ నాంటుదియు, నా [illegible] ◆ [illegible]

క. ముక్త కేశుండు సంస్కృత ◆ మూర్ధగర్భుండు, నా [illegible] ◆ [illegible]
విమలజలముల నాచాంత ◆ విధి యొనర్చు నర్ఘ్యము విం [illegible] ◆ [illegible]

ఉ. తమ్మిగనయుప్పుడుం బుగను ◆ తోయ్రవం జబ [illegible] పురివా
నమస్కరించినప్పుడు కే ◆ నంబు ధరించినప్పు నన్నవ
స్త్రంబు ధరించినప్పు దురి ◆ తంబులు మాచినప్పు [illegible]
గర్యము ల్లొయుప్పు [illegible] ◆ వంటినయుప్పుడు వానినం తగన్.

కాశీఖండము. అ. 5 ప. 197 [illegible]

ఆ. అంటరాని దాని ◆ నంటియుండ బతిను [illegible] ◆ [illegible]
[illegible] నధర్మ ◆ గతుడు [illegible] ◆ [illegible]

ఆ. [illegible] ◆ [illegible] ◆ [illegible]
నవాళు ! పిల్లి [illegible] ◆ [illegible] ◆ [illegible]

మార్కండేయపురాణము. అ. 8 ప. 258, 260.

సీ. [illegible] ◆ [illegible] ◆ [illegible]
[illegible] ◆ శ్రీ [illegible] ◆ [illegible]
[illegible] ◆ దుర్గనాగమసంక [illegible] ◆ [illegible]
[illegible] ◆ [illegible] ◆ [illegible]

క. తొలి పదువులపారిజాత ◆ ములను జేసి, [illegible] ◆ [illegible]
యుంటు [illegible] ◆ మింటిలోన, నంటు [illegible] ◆ [illegible]

శ్రీరామాశ్వమేధము. ఆ. 2.

——◆ ఆశౌచము, తద్విధి. ◆——

క. పదిదినములు [illegible], బదియును మఱి [illegible] ◆ [illegible]
బదునేను [illegible] ◆ [illegible]

సీ. ప్రథమ [illegible] ◆ [illegible]
[illegible] ◆ [illegible] ◆ [illegible]
[illegible] ◆ [illegible] ◆ [illegible]
[illegible] ◆ [illegible] ◆ [illegible]

ఆ. [illegible] ◆ [illegible] ◆ [illegible]

నెన్ని నెలలబాలుఁ ◆ డీగ్గె నన్నిదినంబు, లశుచిభావ మొందు ◆ విశదకీర్తి!
మార్కండేయపురాణము. ఆ 3 ప 263—265.

—◆ ప్రాయశ్చిత్తపద్ధతి. ◆—

తే. అనఘ మూఁడుసెలలనొండె ◆ నాలుగునెలల, నొండె నేమి ప్రాయశ్చిత్త ◆ మొనరఁజేని
జనములకు వాఙ్మనఃకాయ ◆ జంబులైన, యఘములడఁగును యమపురి ◆ కరుగఁ డతఁడు.

సీ. వినుము కర్మము దెల్పు ◆ చును గపాలంబున, నెత్తినభైక్షాన్న ◆ మేకకాల
మశనంబు గొనుచు ఖ ◆ ట్వాంగచిహ్నము బ్రహ్మ, చర్యంబునై యధః ◆ శయ్యయన మాచ
రించుచు నిల్లు పం ◆ డ్రెండువర్షంబులు, వ్రతవృత్తి నడపంగ ◆ బ్రహ్మహత్య
కిల్బిషంబు దొలఁగుఁ ◆ గృచ్ఛ్రముల్ నడపిన, నాలువత్సరముల ◆ నడఁగు మూఁడు

గీ. హాయనంబులు నడపఁ జాం ◆ ద్రాయణములఁ, బోవు నిష్ఠానిరతి మాస ◆ భోజియైన
నబ్దమునఁ బాయు నటుగాక ◆ యశ్వమేధ, యాజి యగునేని వఱదు కి ◆ ల్బిషము లధిప!

గీ. పుష్పగోలకు యొండెఁ గాం ◆ భోజవాజి, శతక మొండెను భూసుర ◆ తతికి నొసఁగఁ
బాయు బ్రాహ్మణార్థాహవ ◆ ప్రాణహాని, యైన నొండెను జెడు బ్రహ్మ ◆ హత్యకేశ.

సీ. కల్లుఁద్రావినపాత ◆ కం బడ యగ్నివర్ణము గాఁగఁ గాఁచి పా ◆ నంబు సేయఁ
గను మారి యుఱుకంగ ◆ ననలంబుఁ జొరమహా, ప్రస్థానమాచరిం ◆ పంగఁ బాయు
నట్లునుగాక బృ ◆ హస్పతిసవన మ, స్క్రతు వొనరించిన ◆ నతివిశిష్ట
భూమిదానమునను ◆ బోవు నక్కీడు గురు, తల్పగుం డనలప్ర ◆ తప్తమైన

ఆ. యాయసాంగనాంగ ◆ మాలింగనము సేసి, యైనఁ గోసి కరము ◆ నందు మేహ
నము ధరించి యంబ ◆ రముఁ జూచు చరిగియో, నియమన జచ్చి యనసనము ◆ నిస్తరించు.

క. గురుతల్పగుండు రణమున, గురునకునై చచ్చియేనిఁ ◆ గురువర ధరణీ
సురులకు సర్వధనము భ, క్తిరతి నొసఁగి యేనిఁ బాత ◆ కిత్వముఁ దొలఁగున్.

క. ధరణీసురుస్వర్ణము నప, హరించినతఁ డంతకనక ◆ మట్టిద విప్రో
త్తమునకునై మఱుడఁగ నిచ్చినఁ, బరిహృతమగుఁ గల్మషంబు ◆ పౌరవముఖ్యా.

క. అన్యత్రోపచారకలనంబునఁ బుట్టినపాతకంబు ◆ వోవుం దానె
న్నాని నపహరించి దగ నా, తనిఁ బ్రీతుం జేయ ధర్మతత్త్వప్రవణా.

క. గురువునకు మాఱు పల్కుటఁ, బొరసినకల్మషము వాసి ◆ పోవు నతనికిం
బరితోషముగా వినయపు, వెరవున నుపహార మిచ్చి ◆ వినతుం డయినన్.

క. పరదారగమనదోషము, పరిహృతమగు నొక్కయేఁడు ◆ పరమనియతుఁడై
చరియించినఁ గృచ్ఛ్రంబులు, గురుకులజలనిధిశశాంక ◆ గుణమణినికరా. 3293

ఆ. వావి గానియట్టి♦వనితఁ బొందినపాప, మాఱునెలలఁ బాయు ♦ వాగ్నివ్రత
ధరణభస్మశయన♦పరతఁ బాటించుచు, నియతి నుండెనేని ♦ నృపవరేణ్య.

క. పరపురుషసంగమంబునఁ, బరిహృత యై యున్నయట్టి♦భామిని శుద్ధిం
బొరయు రజస్వల యై కం, చరయఁగ భస్మమున శుద్ధ♦మైనవిధంబునన్.

ఆ. నలుకఁదగనిబ్రాహ్మ ♦ నతికిన దిర్యగ్వధంబుఁ జేసినను న♦ఘంబుఁ బావి
కొనునరుండు మూఁడు♦దినములు దనచేఁత, పలుకుచును సమీర♦భక్షుఁ డగుచు.

క. మితభోజి యై వివిక్త,క్షితి సావిత్రీజపంబు♦సేయు నది యహ
స్థితియు నిశాసీనత్వము, చుతి నేమఱ కట్టు లైన ♦ మాను నఘంబుల్.

గీ. పుణ్యకర్మముల్ సేయుచు♦ భూసురులకు, వివిధధనములు ప్రీతితో♦నిచ్చుచున్న
నొసగుచుండెడువాడు పూ♦ర్వోపచితము, లైన కిల్బిషములఁ బాయు ♦ నవనినాథ.

క. విను మాస్తికతా శ్రద్ధాదినయంబులు గలుగువారు ♦ వీనికి నెల్లన్
జననాథ యర్హు లవి లే,నినరులు పాపములఁ ద్రోలఁగ♦ నేర్తురె యెట్లున్.

భారతము. శాంతి. ఆ. పద్య 304-319.

సీ. అరయక విల్చిన♦నరకు మొన్నకయున్న, నాఁడ కరిమ్మ్రాల నీగి♦ శాస్త్రమానద్ధము
పరదినంబున నైనఁ♦బలికిన వెలలోన, వెలయఁ ద్రింశాంశంబు♦విధానమయ్యుఁ
నరకు మూఁడవనాఁడు♦నగల నీఁదలఁచిన్న, వెల పదేఁవపాలు♦విధానమలయుఁ
బదినాళ్ళబీజముల్♦పదియేనుదినముల, ఒట్టుల నెలనాళ్ళ♦బానిసయును

ఆ. నేనుదినములందు♦నెద్దును దురగంబు, మూఁడు దినములందు ♦ మొదవు నెనుము
నేడునాళ్లరత్న♦మిదు మొకనాఁటను, మగల నీగి ధర్మ♦మార్గ మండ్రు. 3300

ఉ. అంగవిహీనునైన వికలాంగునినైనఁ బ్రసిద్ధరోగదు
ష్టాంగునినైనఁ జూచి చెడ♦నాడుట యొప్పనివానిఁ జూచి సా
మ్యాంగుఁ డితండు వీని కెన♦యన్యులు లేరని గేలికొంటు త
ప్పంగటు మూఁడురూకలును♦నడ్డుగ దండుగ వానిపైఁ బడున్.

క. గురుఁ దల్లిని దండ్రిని సో,దరుని నకారణము ప్రల్ల♦దముఁ బల్కినను
వ్వరుచేత నూఱుపణములు, ధరణీశుఁడు గొనుట నీతి ♦ దండువుపేరన్.

గీ. వానితల్లితోఁ బుట్టును♦వానియాలు, వానిలంజెలు వారికిఁ♦దాను మగఁడ
ననుచు నీకిర్యఁబాటతాట♦మాడి తిట్టునతని గొనఁదగుఁ బంచవిం♦శతిపణములు.

క. తనకంటె నధికుఁ బరసతి, నెనిక మిగులఁ దిట్టెనేని ♦ నేఁబదిపణముల్
తనకంటె హీనుఁ దిట్టినఁ, దనరఁగఁ బండ్రెండునరయ ♦ దండుగ గలుగున్.

క. క్రియమతి శూద్రుఁడు విప్రో,త్తముపైనిం దప్పులేక ♦ నా ద్వితుఁడై
యుమిసినఁ బెదవులు గోయుట, యుమికొలఁదిని పంచుట యుచిత ♦ ముర్వీశులకున్.

క. ఏకాంగము గొని శూద్రుఁడు, పాయక విప్రునకుఁ దాను ♦ బాధకుఁడగువాఁ
డాయంగము గోఁతపడక, పోయెదననరాదు తనకు ♦ భూపతిచేతన్.

క. క్రీతిఁ గులశ్రేష్ఠునిపై, పాతకముగలేని బ్రహ్మ ♦ హత్యాదిమహా
పాతకముపెట్టి తిట్టిన, యాతం డేనూటనాలు ♦ గచ్చుఁ బణంబుల్.

క. భూవల్లభ వేదవిదుని, వైవతమును దిట్టినతఁడు ♦ దండువు పేరం
దేవణముల నెనిమిదిటిని, వేవేగమె యఱువవలయు ♦ విధివంతముగన్.

క. అడిచెదనని యూఁకించుట, యాడుచుట మెయి తట్టుగట్టు ♦ నడుచుట నెత్తు
ర్వెడలఁగ నడుచుట విఱుగఁగ, నడుచుట యొండొంటికంటె ♦ నధికపుఁదప్పుల్.

క. హీనునినడిచిన సర్థము, హీనుఁ డధికు నడిచెనేని ♦ నిమనుడి సరివాఁ
డైనఁ బడిపణము లచ్చుట, తానుచితము తప్పుకొలఁదిఁ ♦ దగు రెట్టింపన్.

క. మెడ చెయ్యి కన్ను పాదము, తొడ నాలుక ముక్కు చెవులు ♦ తునియలుగాఁ దా
నడిచెనని యొరుఁ బరుసము, నొడివినతఁడు దండు గచ్చు ♦ నూఱుపణంబుల్.

క. ఒక్కనిఁ బెక్కండ్రడిచినఁ, దక్కక వేర్వేఱ రెట్టి ♦ దండువు గొని తా
నక్కజముగ దండించుట, నిక్కపుధర్మంబు మేది ♦ నీనాథునకున్.

ఆ. ముటికినాటివారు ♦ మొఱకులు పెనుపయు, లఱువవారు ద్విజుల ♦ కాసపెద్ద
యనుమ దేశభాష ♦ లను గులంబును దిట్టు,నతఁడు దండువచ్చు ♦ శతపణములు.

సీ. ఖలులతో నెమ్మెయిఁ ♦ గలిసిన విప్రుండు, మొఱయిడి నచటికిఁ ♦ బఱవకున్న
రిత్తనె యుత్తము ♦ మెత్తినఁ జండాలు, నంటిన భ్రష్టశూ ♦ ద్రాదులకును
బిత్రుదేవభుజ్యముల్ ♦ పెట్టినఁ దల్లిఁ గో,బుట్టువు పేరఁ దా ♦ నొట్టుగొన్న
వేదాదివిద్య శూ ♦ ద్రాదికిఁ జెప్పినఁ, బొరిఁ బెద్దలిచ్చిన ♦ పాత్రధనముఁ

గీ. బొడిచి తానీక కుడిచిన ♦ విడిచి తండ్రిఁ, గొడుకు నన్నలఁ దమ్ములఁ ♦ గురుని పత్ని
వెలయఁగాఁ దప్పులేకయే ♦ విడిచెనేని, యతఁడు తానిచ్చు నృపతికి ♦ శతపణములు.

క. మడివాలోఁడు యనివస్త్రము, తడఁబడిచిన నమ్మికొనినఁ ♦ దా గోయిడినం
బడిదియవెట్టినఁ గట్టిన, నడయఁ బణత్రయము దండు ♦ వఱుపఁగవలయున్.

క. వెలయోనిమిదియగుపాలును, వెలనాలవపాలు గోలి ♦ విడువఁగవలయున్
తొలురేవున మఱిరేవునఁ, జెలు వేదఁగఁ జాకిచీర ♦ చెటిచినచోటన్. 3316

క. నరకానలశస్త్రాదులఁ, బరహింస యొనర్చెనేని ♦ బండ్రెండును పై

నరసూడ యరువవలయును, సరిచావఁగవలయు నెదిరిఁ♦జంపినచోటన్.

చంపినవానిని సరిగాఁ, జంపుటతగు విప్రుఁడైనఁ♦జంపక పతి త
త్సంపదఁ గొని తలగొరిగి ప్రదంపడి కుక్కచ్చుద్రాసి♦దండింపఁ దగున్.

ఉత్తమపురుషుని♦యుత్తమరత్నంబుఁ, జనమ్రుచ్చిలినవానిఁ♦జంపవలయు
నన్యులెవ్వరిధన♦మైనను గొనఁజేయ, నినిమిదిపణములు♦గొనఁగవలయుఁ
బరసతీహారకుఁ♦బట్టించి సర్వస్వహరణంబు నృపతి చే♦యంగవలయుఁ
గన్నియనే చెఱ♦గొన్నట్టిదుర్జనుఁ, జిత్రవధంబుగాఁ♦జేయవలయుఁ

· కన్న మిడఁగ రాత్రిఁ♦గన్నచో మ్రుచ్చులఁ, దోడితెచ్చి కేలు♦త్రుంచివైచి
వాఁడికొఱలదిగిచి♦వారిఁ జంపుట రాజధర్మ మనుచు నూత్న♦వండి చెప్పె.

· ఇరులున నొంటిఁబోఁ♦బరసతి నెట్టుట, యది తన్ను నంటుట♦కాస వడుట
నలువురముందఱఁ♦దలచీరపట్టుట, చేరి యేకాసనా♦సీనుఁ డగుట
పువ్వులుపూఁతత♦మ్ములమర్థిఁబుచ్చుట, ముచ్చటలాడుట♦మూలయునికి
సరసకళాప్రౌఢి♦సరిలేరెయెల్ల, మగనియాలికి నిచ్చ♦మాటలాడు

౨. టేనువొల్లియిట్లు♦యాలువు చెఱిచితి, నని యహంకరించి♦యాలిఁ గొనుట
సజ్జనుండుగాని♦జనుఁడు చేసినఁ బరదారగామియట్లు♦దండ్యుఁ డతఁడు.

౩. తల్లితోఁబుట్టువు♦తండ్రితోఁబుట్టువు, తల్లిదండ్రుల సహో♦దరులసుతలు
తనతోడఁబుట్టువు♦తనతోడఁబుట్టినవారలసుతలు భూ♦వరులసుతలు
తనయునికాంతయుఁ♦దనకన్నకూఁతును, గోడలు నత్తయు♦గోత్రజలును
బతిహితవ్రతయైన♦బ్రాహ్మణభార్యయుఁ, జెలికానిసతియును♦శిష్యసతియు

౪. గురునిసతి దాదియు ననంగ♦బరగువారిఁ, గవయుకష్టుండు గురుతల్ప♦గామి వాఁడు
ఉత్తమబ్రాహ్మణుఁడుగాక♦యుండెనేని, చంపకాతనికోరును♦ద్రెంపవలయు.

౫. హీనుం డుత్తమకన్యకఁ, దానుగఁ దాఁ గలిసెనేనిఁ♦జంపుట తగు న
న్యూనుఁడగునేనిఁ గన్నియ, వానివలచునేనిఁ దగు వి♦వాహము సేయన్.

౬. మును దాఁదిట్టిన దండ్యుఁ డతనికిఁ బిదపఁ దిట్టినతఁడు♦దండ్యుఁడైనన్
మును దిట్టినతఁడు దండ్యుఁడు ధన మినుమడి యరావవలయు♦ధరణీశునకున్.

౭. ఉద్దులపు పెనఁకువ యం, బిద్దఱు సరియైనచోట♦నెవ్వఁడు పైపై
గద్దించి యరుగునాతఁడు, పెద్దయు దండ్యుండు చలము♦పెక్కువకతమిన్.

౮. సరిగా నొండొరువులతోఁ, బరుసపుఁబెనఁకువలు పెనఁగి♦పాడికి ధరణీ
శ్వరుసభకు వచ్చెనేనియు, సరిసరిదండంబు గొనుట♦సద్ధర్మ మగున్. 3325

క. తోయక విప్రుఁడు మాలెతఁ, గాయజసుఖకేళిఁ గదిసి♦కష్టాత్ముఁ డగున్
ప్రాయశ్చిత్తముఁ జేయక, పోయినఁ జండాలజాతిఁ♦బొందు నిజముగన్.
క. చండాలితోఁ ద్విజుం డొగి, గం గాడిన పక్షమున భ♦గము వ్రాసి తగన్
దండువు గొని దేశంబున, నుండక యుండంగ నడుచు♦టుచితము పతికిన్.
గీ. కపటకర్ణగజతురగ♦కనకములను, గపటమాంసంబు నమ్మెడి♦కష్టుఁ బట్టి
పణసహస్రంబు దండువు♦గొనఁగవలయు, నాసిక చెవులుఁ జేతులు♦నఱుకవలయు.
క. భూనాథుఁ దిట్టినవానిన్, భూపతిమంత్రంబు బయలు♦పుచ్చినవానిన్
జేపడ జిహ్వాచ్ఛేదము, నాపోవక చేసి పాఱ♦నడువఁగవలయున్.
క. భూనాథునియందలమున, నేనుఁగుఁ దురగంబు నాతఁ♦డెక్కు-మనక యు
జ్ఞానమున నెక్కినాతఁడు, దా నచ్చం బణసహస్ర♦దండము పతికిన్.
గీ. రాజుగాకుండ నీడఁ బుట్టినఁ♦రాజ్యమడఁగు, ననుచు నెఱుక చెప్పెడు జ్యోతి♦పాఠములను
గుణఁపుకొఱకు విప్రక్రీతిఁ♦గొన్న శూద్రుఁ, బణసహస్రదండము గొనఁ♦బాడి గలదు.
విజ్ఞానేశ్వరము. ప్రాయ. ప 17-139.

—♦ బ్రహ్మచారి. ♦—

సీ. మెఱుఁగారు మౌంజియు♦మేఖలికంబుఁ, గడుదిట్టగుణము గు♦ల్కెడు మొగంబు
పసపుగోచులయొప్పు♦బ్రహ్మతేజంబును, జాయకృష్ణాజిన♦ధారణంబు
తళుకుజన్నిదము వే♦ధావిబొట్టును జిన్ని, పట్టువర్ధనమును♦జిట్టితడవు
మొలవంక యుంగరం♦బులసొంపుఁ దండపుఁ, గోలయు సన్న పు♦వ్రేలిసిగయు
ఆ. నొప్ప బ్రహ్మచారి♦యొకఁ డేఁగుదెంచెఁ బుస్తకముఁ గొంచు మిగుల♦సంభ్రమమున
(నొజ్జయతనిఁ జూచి♦యోరి యేమిర కడు, సాలసించి తనియు ♦ ననిన నతఁడు.)
కళాపూర్ణోదయము. ఆ 4 పద్య 44.

—♦ అవధూత. ♦—

సీ. ప్రీతిని వేషముఁ బర♦బ్రహ్మంబు నీక్షించి, మదిఁ జొక్కి వెలుపల♦మఱచువాఁడు
కమలంబు మీఁది భృం♦గముల కైవడి మోముపై నెఱసిన కేశ♦పటలివాఁడు
నాసిక వ్రాసి శయన♦గీకరించిన భంగి, వసనంబుఁ గట్టక♦వచ్చువాఁడు
సంగి గాఁడని వెంటఁ♦జాటుభూతములు నా, బాలురహాసశ♦బ్దములవాఁడు
గీ. మహితపదజానుజంఘోరు♦మధ్యహస్త, బాహువక్షోగళానన♦ఫాలకర్ణ
నాసికాగండమస్తక♦నయనయుగళుఁ, డైన యవధూతమూర్తి వాఁ♦డరుగుదెంచె. 2333
భాగవతము. స్కం. 1 ప 516.

—♦ ముని, యోగి, సిద్ధుఁడు. ♦—

సీ. కనకవల్లిమతల్లి♦కలశెంపు జడగుంపు, పుష్పపరాగసం♦భూతి భూతి
కమనీయశాఖాగ్ర♦కాండంబు దండంబు, తరుణపల్లవకోటి♦ధాతుశాటి
వల్కలధట్టంబు♦వరయోగపట్టంబు, శాకవిసరంబు♦జపసరంబు
ఫలరసాసారంబు♦పాత్రాంబుపూరంబు, కింజల్కములచాలు♦వకాంజినాలు
తే. సేయఁజాలినయమ్మహా♦శిఖరిశిఖర, రుచిరసురభూజరాజిచే♦నుచితవేష
మెనసి నరపాలనిరపాయ♦హితవిహార, హరి గడిదేటి యొకజడ♦ధారి యయ్యె.
వసుచరిత్రము. ఆ 2 ప 79.

సీ. పటుజటాజూటంబు♦భసితత్రిపుండ్రంబు, గండలంబితతామ్ర♦కుండలములు
ధవళయజ్ఞోపవీ♦తంబులుఁ గాంచన, కౌపీనపట్టికయు శా♦తోదరంబు
దీర్ఘకూర్చం బనిం♦దితతనూవిభవంబుఁ, బదముల మణిమయ♦పాదుకలును
గరమున జలకుండి♦కయు వాగబెత్తంబు, శ్రుతితతులద్విగుణాక్ష♦సూత్రకంబుఁ
గీ. గలిగి యదుగిడి యడుగిడి♦నలిననాభ, చక్రహస్త మురాంతక♦శ్యామలాంగ
కృష్ణ కేశవ పాహి లక్ష్మీశ యనుచు, నమ్మునీంద్రుండు వనికి డా♦యంగ వచ్చె.
వాసవదత్తాపరిణయము. ఆ 4 పద్య 97.

ద్వి. మడచినసునుపుగం♦జడముడినడుము, మృదునిచందంబుల♦వెడవెడఁ దోఁప
కట్టినవెలిపాత్తి♦కచ్చడం బెందు, బుట్టురుద్రాక్ష♦భూషణంబులును
రాగికుండలమును♦రత్నకంబళము, యోగదండంబును♦నొకచేత గొడుగు
బూదబొక్కసమును♦బొలుపారుమేన, బూదిపై నొప్పు త్రి♦పుండ్రరేఖలును
తళతళయను నును♦బలువరుసయును, కలయనొత్తినవాల♦గడ్డంబుఁ దనర.
బసవపురాణము. పా. సో. ఆ 1.

సీ చింతఁగుందక వేడ్క♦చే నింత యుబ్బక, యర్థికై వడినుండు♦నతఁడె యోగి
మునుకొన్నబుద్ధితో♦మోగుణం బెడబాసి, యారవివలెనుండు♦నతఁడె యోగి
సకలధర్మప్రవే♦శముగల్గియుండియు, ననిలునివలెనుండు♦నతఁడె యోగి
యింతింతయని దన♦హృదయ మన్యుల కీక, యంబరంబటులుండు♦నతఁడె యోగి
గీ. సర్వసముఁడయ్యు వెల్లర♦జాడ నడచు, క్షితిని చంద్రునిగతి నుండు♦నతఁడె యోగి
యపని యెవ్వరి కెయ్యది♦యట్లు నడచి, యద్దమున్ వలెఁ గనుపించు♦నతఁడె యోగి.
విశ్వకర్మపురాణము. ఆ 9 ప 309.

సీ. ముడిచినయొంటికెం♦జడమూయ మువ్వన్నె,మొగముతోలు కిరీట♦ముగ ధరించి
కకపాలకేదార♦కటకముద్రితపాణిఁ, గుఱుచలాతాముతోఁ♦గూర్చిపట్టి
రైణేయహైనయో♦డ్డాంబు లవణిచే, నక్కళించినపొట్ట♦మక్కళింప
యారకూటచ్ఛాయ♦నవఘళింపఁగఁజాలు, బడుగుదేహంబునఁ♦భస్మ మలఁది
గీ. మిట్టయూరమున నిడుయోగ♦పట్టె మెఱయఁ, జెవుల రుద్రాక్షకుపోగులు♦చవుకళింపఁ
గావికుబుసంబు జలకుండి♦కయునుబూని, చేరెఁ దద్గేహ వరాపథ♦సిద్ధుఁ డొకఁడు.
చ. లలితపుబూదిపూఁతయును♦లాతపుఁగోలయుఁ గక్షపాలయున్
మలకొనుచిన్న కెంజెడలు♦మందులపాత్రము వాఁగబెత్తమున్
లలిఁ గనుపట్టుకిన్నెరయు♦లాహిరిమోదము శృంగినాదముం
జెలు వలరంగనొప్పు నొక♦సిద్ధుఁడు సింగపువారువంబుతోన్. 3337

కళాపూర్ణోదయము. ఆ 2 పద్య 48.

—♦ బ్రహ్మవిజ్ఞానులు. ♦—

క. ఇది నగర మిది యరణ్యం, బిది సౌఖ్యం బిది యసౌఖ్య♦మీతఁడు పురుషుం
డిది సతి యని తోఁపద యె,య్యదిచూచిన బ్రహ్మమయమ♦యారూఢునకున్.
తే. సంగములు సర్వమును గల్గి♦సంగి కాఁడు, భోగములు సర్వమును జెంది♦భోక్త గాఁడు
కార్యములు సర్వమును జేసి♦కర్త గాఁడు, విగతసంకల్పుఁడగు బ్రహ్మ♦వేత్త యధిప.
ఉ. చేయఁడు సత్క్రియల్ బయలఁ♦జేసినయట్లు సుఖించు లోపలన్
జేయును గార్యముల్ బయలఁ♦జేయనియట్లు సుఖించు లోపలం
జేయఁడు కృత్యమంచు మతి♦చేసె నకృత్య మటంచు నెంచరా
కేయెడ బ్రహ్మవిద్య తుద♦కెక్కినయట్టిమహానుభావునిన్.
చ. అమితములై ఘటించువిష♦యానుభవంబుల భోగియయ్యు న
త్తముఁడగు యోగి బ్రహ్మమయ♦తన్ మది రంజిలుచుండు గీతనృ
త్యములను దాళమానవశుఁ♦డయ్యు శిరస్స్థితపూర్ణకుంభమున్
సమధికయుక్తి నిల్పికొనఁ♦జాలినవాట్యధురీణుకైవడిన్. 3343

కవిరాజమనోరంజనము. ఆ 1.

సీ. పుత్త్రమిత్త్రకళత్త్ర♦మైత్త్రివర్తిల్లువ,సిష్ఠసంయమిబ్రహ్మ♦నిష్ఠ వినమె
కర్మఠుండయి రాజ♦ధర్మ మూని చరించు, జనకుని విజ్ఞాన♦చర్య వినమె
వాణిజ్యవృత్తి జీ♦వనుఁడైన యల తులా,ధారుని పూర్ణబో♦ధంబు వినమె
కటికగాయకముచేఁ♦గాలంబుఁ గడపుధ,ర్మవ్యాధు విజ్ఞాన♦మహిమ వినమె

గీ. హరిప్రారబ్ధమున నుండ ♦ వలసి జ్ఞాను, లెట్టి వ్యవహారముల నున్న ♦ నేమి కొదవ
జ్ఞానవైరాగ్యనిశ్చలానందపూర్ణు, లయినవారు జీవన్ముక్తు ♦ లగుట నిజము.
కవిరాజమనోరంజనము, ఆ 1.

—♦ పాషండులు. ♦—

సీ. హరికంటె నొకదైవ ♦ మన్యంబు గలదను, వారలు హరిభక్తి ♦ దూరమతులు
బహుళకపాలాస్థి ♦ భస్మలింగాంకులు, వైదికవిరహిత ♦ వర్తనులును
ఘనవనప్రస్థితుల్ ♦ గాక జటావల్క, ధారులై చరియించు ♦ తాపసులును
బొరిం జక్రశంఖోర్ధ్వ ♦ పుండ్రాంకములులేక, హరికథావిముఖాత్మ ♦ లైనవారు
గీ. దైవముల విష్ణుసరిగాంగ ♦ దలంచువారు, విష్ణుధర్మంబు గాదని ♦ విడుచువారు
నఖిలధర్మంబులును హరి ♦ యందుం జేర్పకుండువారలుం జువ్వె పా ♦ షండు లగజ.
పద్మపురాణము, ఉ ఆ 6 ప 153, 155.

—♦ దొంగసన్న్యాసి. ♦—

సీ. ఇంటిలోనైనను ♦ లిల్లానితోనైన, నగరికప్పులనైనం ♦ బెగువంజేసి
కావికోకలుగట్టి ♦ కచ్చులు బిగియించి, బోడితలయి మెడ ♦ పోచదీసి
కుండకోలయుంబట్టి ♦ నిండబూడిదెంబూసి, పూసలు మెడంగొన్ని ♦ వేసి చేత
జపమాలధరియించి ♦ జనులుగన్గొనుచోట, హరిహరియనుకొంచు ♦ నాడుకొంచు
గీ. వేష మమరంగ భిక్షుకు ♦ వెంట వెడలి, తిరిగి యమరికగలచోట ♦ తినంగమరి
విషయసంగత్రయంబులు ♦ వీగువాని, కేడ సన్న్యాస మదివాని ♦ కేడగతులు.
శ్రీరామస్తవరాజము, ఆ 2.

—♦ శ్రోత్రియుడు. ♦—

ఉ. జ్ఞాని పురాణవక్తయును ♦ శాస్త్రవిదుండు బ్రశాంతచిత్తుడున్
మానితసత్క్రియారతుండు ♦ మామకభక్తియుతాత్ముండైన స
న్మానవుం డొప్పు శ్రోత్రియుండ ♦ నన్మతి యాతండు సంహృతాఖిలాం
హోనివహుండునై దివము ♦ నొంది సుఖించు సముంచితస్థితిన్.
గీ. అట్టి శ్రోత్రియుం డింటను ♦ వెట్టినట్టి, యన్నము భుజించునరుండు జ ♦ న్మాంతరముల
యందు బ్రాహ్మణుండై చెలు ♦ వొందుచుభువిని శ్రోత్రియాన్నంబుకన్నం బ ♦ విత్ర మెద్ది.
శేషధర్మము, అ. సు. ఆ 2 పే 47.

—♦ వృద్ధబ్రాహ్మణుఁడు. ♦—

సీ. తెల్లనిగడ్డంబు ♦ తెల్లనిమీసముల్, నరసినరోమపాఁ♦డురశిరంబు
మేఖపావిబొట్టును ♦ మెఱుఁగుజన్నిదములు, భూతిలలాటత్రి♦పుండ్రకంబుఁ
గావిదోవతియును ♦ గంతోత్తరీయంబు, నిష్టికోలయుఁ జంక♦నిక్కితోలుఁ
బంచాంగముష్టియుఁ ♦ బాణిఁ బవిత్రంబు, నొక్కవ్రేలికి వెండి♦యుంగరంబు
గీ. బాహుబొజ్జయు నునుదబ్బ♦సంబెలయును, జెత్తగొడుగును జక్కఁదా♦ [illegible]
దనరు సజ్ఞాతిగా నొక్క♦తపసివృద్ధ, బ్రాహ్మణుఁడు వచ్చె నొయ్యొయ్యఁ♦ [illegible]

హరవిలాసము, ఆ 7 ప 12.

—♦ వృద్ధముని. ♦—

ఉ. ఊసరవెల్లి చందమున ♦ నొక్కట బిఱుసరాలు దేఱఁగా
మీసలు గడ్డముం జడలు ♦ మే నుదరంబును వీనులున్ జరా
ధూసరమైన రోమతతి♦తోఁ బెనఁగంబడి దూది రాశిగాఁ
జేసినరీతి నున్నయొక♦జీర్ణమునిం గని కౌతుకంబునన్.

మనుచరిత్రము, ఆ 4 పద్య 79.

సీ. కెమ్మీసెమ్మెంబులై ♦ తిరిగట్టిముడతలు, గడచి తూలాడు కెం♦జడలతోడ
పింజామరము పిచ్చి ♦ వ్రేలవైచినమాడ్కి, డాలొందు నరపగ♦డ్డంబుతోడ
ఫాలబాహాహృదయ♦పార్శ్వదేశంబులఁ, గొమరారు భూతిపుం♦డ్రములతోడఁ
బుచ్చంబు విడిచి క♦ట్టుకొని వచ్చిన క్రొత్త, మడుఁగుఁ జమూరుచ♦ర్మంబుతోడ
గీ. బ్రహ్మతేజోధికుండైన ♦ బ్రహ్మచారి, లిద్ద ఱిరువంక నలమిరా ♦ [illegible]
[illegible] కాంతి, యదర నొకవృద్ధముని వచ్చె ♦ నధిపు కడకు.

శకుంతలాపరిణయము, పి॥ పి॥ ఆ 2.

—♦ యోగిని. ♦—

సీ. అలికంబునందు రక్త♦తిలకంబు తెలిగన్నుఁ, గవయందుఁ గాటుక♦కర్ణపాశ
ములఁ బటికంపుఁ గుండ♦లములు గళమునఁ, సంకుఁబూసలకంఠ♦సరులు గుబ్బ
చనుదోయి సన్నెక♦చ్చెలి యంతె డాపలికరమునందు విభూతి♦కక్షపాల
వాణిపద్మంబున♦మాణిక్యమయవీణ, పదయుగంబునఁ బైఁడి♦పాదుకలును
గీ. మకరబంధంబు లాతంబు♦యోగపట్టె, సింగినాదంబు బెత్తంబు♦చెన్ను మెఱయ
నట్టిపడ్డట్టి యోగిని♦యొకర్తు వచ్చి, లీల నారాజశేఖరు♦మ్రోల నిలిచె.

రాజశేఖరచరిత్రము. ఆ 2 ప 94.

—◆ మునికన్యకలు. ◆—

సీ. సెలయేటి తెలినీటఁ◆జలుబంతి పసపాడి, సేసఁగ్రొమ్ముత్తెల్లిఁ జ◆ల్లి ముత్యాలు తనరఁగ
గురువింద పేరులు◆గుబ్బచన్నులఁ దాల్చి, సెమిలిపించంపుఁబా◆ష్పములు గట్టి
పయ్యెదమాలుగాఁ◆బాలుటాకు లమర్చి, చాఁదునఁ దిలకంబు◆ నందగించి
కంకేళిచిగురాకు◆కర్ణపూరముఁ జేసి, కుసుమపూవులధూళిఁ◆గుచములఁ దాల్చి
గీ. చెంచుఁజిగురాకుఁబోణుల◆చేత లెల్ల, నభినయింతురు పర్ణశాలాంతరములఁ
దంద్రుడు లెండేనిఁ జనుఁపప్రౌ◆తల్లు లెదుర, గారవము సేయ మునికన్య◆కాజనంబు.
హంసవిలాసము. ఆ 5 ప 37.

సీ. అజిరతోరణముల◆కై యుంచితిని జుమా, యతివ నీవిచిగు◆ళ్ళలునఁ బోకు
మగ్రవేదార్చన◆కై యుంచితిని జుమా, యబల నీవిమొగ్గ◆లంటఁ బోకు
మబ్జనాభసపర్య◆కై యుంచితిని జుమా, కొమ్మ నీవివిరు◆లెంత్రఁబోకు
మతిథిసంతర్పణ◆కై యుంచితిని జుమా, తరుణి నీవిపండ్లు◆వడవఁ బోకు
గీ. మనుచునొండొరుఁబలుకుచు◆నలసగతులఁ, గొనలనీయాడఁగుచములు◆గదలఁగురులు
చెదరఁ బనఁటులుం మూఁపునఁ◆జేర్చి లతల, కర్థి నీరాన్పుచునికి◆న్యకలఁ గంటె.
చంద్రభాను చరిత్రము. ఆ 1 ప 127.

—◆ యోగపద్ధతి. ◆—

సీ. విను దూరవార్తలు◆వీక్షించు దవ్వుగా, నడుచును శతయోజ◆నములు గడియ
నశ్రితంబగుశాస్త్ర◆మైన వక్కాణించు, గౌరవం బొందు లా◆ఘవముఁ గొంచుఁ
బరకాయములఁ జొచ్చుఁ◆బక్షికీటమృగాది,బహుజీవజాతుల◆భాష లెఱుఁగు
దివ్యగంధంబును◆దివ్యతేజము దివ్య,కర్మంబులును దివ్య◆కళయుఁ దాల్చు
గీ. మోక్షనగరీమహాద్వార◆ముఖకవాట,విఘటనాలోహకుంచికా◆విభ్రమమున
నుల్లసిల్లెడును షడంగ◆యోగవిద్య, నభ్యసించినసాధకుం◆డద్రిదమన.
కాశీఖండము. ఆ 5 ప 45.

సీ. వితతమై విజనమై◆విమలమై సుఖమై ప్ర,సంగు వివిక్తదే◆శమ్మునందు
సమభూమియందు ని◆శ్చలముగా మిట్టుపల్లములు గాకుండఁ బే◆లపముగాఁగ
వరుసఁ గుశాజిన◆వస్త్రంబు లనువుగాఁ, బఱచి యొప్పుగ వాని◆పైఁ దిగముగ
బూని పద్మాసనా◆సీనుఁడై యామీఁదఁ, గాయమధ్యమమును◆గళము శిరము
తే. జక్కఁగానిక్కి దృక్కులు◆ముక్కుచక్కిఁ, జిక్కఁదక్కించి తక్కిన◆దిక్కుఁగనక

మిక్కిలి దశేంద్రియంబుల♦ స్రుక్కఁజేసి, ఫలితముగ గాఁగ మభ్యసిం♦పంగవలయు.

సీతారామాంజనేయసంవాదము. ఆ 1 పద్య 99.

సీ. అంత సుషుమ్నయా♦ నావరోహణము మెల్లనఁ జేసి ప్రాణంబు♦లను దవియు
నిలయంబులను బూర్వ♦విలసనంబుల నిల్పి, యీ రీతి దినమున♦ యోగివరుఁడు
సంధ్యల మధ్యని♦శాసమయంబుల, సలుపంగఁదగు యోగ♦సరణి వేడ్క-
వాయుధారణసేయ♦వలదు కరంబుచే, నభ్యాసమున వాయు♦వాగవలయు
గీ. నీకరణిఁజేయ వజ్రమ♦యాకృతియును, కాలమృత్యుజయంబును♦ గలిగి యతఁడు
బ్రతుకు నాచంద్రతారక♦మితఁడనర్చు, కాల మమరౌఘములు నుతు♦ల్గడలుకొలుప.

సీ. మంత్రయోగంబుచే♦ మారుతసంసార, దేహమర్మంబులు♦ దెలియవచ్చు
లయముచేఁ దనలోని♦లలితప్రణవనాద, సూత్రంబు మది నూని♦ చొక్కవచ్చు
హఠముచే జరను రో♦గాళిని మృత్యువున్, ఖేదించి ధీరుఁడై♦ నిలువవచ్చు
సాంఖ్యయోగంబుచే♦సకలేంద్రియవ్యాప్తు, లరయుచుఁ దన్నుదా♦ నరయవచ్చుఁ
గీ. దారకముచేతఁ దనువులోఁ♦దాను వెలుఁగు, చున్న రీతిని గనవచ్చు♦ నుచితమయిన
రాజయోగంబుచేఁ బర♦బ్రహ్మమందు, బొందియుండఁగవచ్చు సం♦పూర్ణుఁడగుము.

వేంకటాచలమాహాత్మ్యము. దా॥చిన॥ ఆ 3 ప 235, 236.

సీ. విను మంత్రయోగిక♦న్నను గొప్ప లయయోగి, లయయోగి కధికుఁడౌ♦ లానిరైన
హఠయోగియగుచుండు♦ హఠయోగికన్నను, సరసమానసుఁడైన♦ సాంఖ్యయోగి
యధికుఁడయగు వాని♦కన్నఁ దారకయోగి, యధికుం డగుచునుండు♦ నతనికన్న
సాంఖ్యతారకముల♦ సంగ్రహించుకొని వైరాగ్యభావన నొప్పు♦ రాజయోగి
గీ. యుత్తమోత్తముఁడని చెప్ప♦నొప్పు నతని, కన్న గొప్పైనయోగి లేఁ♦డవనిమీఁద
నతఁడు సంసారమందున్న♦నడవినున్న, సకలనిర్లేపుఁ డగుచుండు♦ శాంతుఁడగుచు.

వేంకటాచలమాహాత్మ్యము, ఆ 3.

—♦ హఠయోగి. ♦—

సీ. హఠయోగసిద్ధుఁడై ♦ యమరినపుణ్యుండు, మిగుల విఖ్యాతిచే ♦ మెలఁగుచుండి
క్రమమున నణిమాది♦కంబులై తనరెడు, నైశ్వర్యములతను ♦ నాశ్రయింప
మరి దేవతలయందు ♦ మహిమ బెంపొందుచు, సకలలోకములందు♦ సంచరించు
నతఁడు వసించిన♦యట్టిస్థలంబులు, పుణ్యతీర్థములౌచుఁ ♦ బొలుపుమీఱు
గీ. నతఁడు పుణ్యుఁడగణ్యుండు♦ నమితయశుఁడు, నతఁడు భవ్యుండు దివ్యుండు♦ ననఘచరితుఁ

డతఁడు సిద్ధుండు బుద్ధుండు ♦ నతులితుండు, నగుచు విహరింపుచుండు మ ♦ హాత్ముఁ డెలమి.

విజ్ఞానప్రదీపిక, ఆ 3.

——♦ సాంఖ్యయోగము. ♦——

సీ. పంచతన్మాత్రలు ♦ పంచభూతంబులు, పంచీకృతంబులై ♦ ప్రబలుచున్న
సకలేంద్రియంబులు ♦ సర్వవిషయజాలములు గుణత్రయకామ ♦ ముఖవికార
ములు గాను దనువులు ♦ మూడును గా నవస్థలు గాను దగనవ్వ ♦ దలఁచి యోజుఁగా
నటువంటియోజక నే ♦ నని నిశ్చయించి విక్షేపావరణములఁ ♦ జిదిమి వైచి
గీ. తాను దనలోనె తనుదాను ♦ దరిచి తరిచి, యన్నిటికి మీఁద శోషించి ♦ యచలవృత్తి
నుండుటది సాంఖ్యయోగమై ♦ యొప్పుచుండు, గురుముఖంబున నియ్యోగ ♦ మరయవలయు.

——♦ తారకయోగము. ♦——

తే. చంద్రసూర్యాంతరములందు ♦ సహజముగను, వెలుఁగు తారకములయందు ♦ విపులబిందు
వమరఁ గూర్పఁగ నది తార ♦ కాఖ్యయోగ, మై ప్రకాశించు లక్ష్యత్రి ♦ యంబునగుచు.

——♦ ధ్యానయోగము. ♦——

చ. అపురుపసంహరించి గురుఁ ♦ డానతియిచ్చిన శిక్ష్యముద్రలం
బుపముగ మానసంబు నిడి ♦ యొండొకచింతయు లేక చిత్తమున్
జపలతఁ బొందనీయ్యకను ♦ షడ్వసజంబుల మాని లోనఁగా
నెపుడు జలింపకున్న మతి ♦ కింపొనరించెడి ధ్యానయోగమై.

——♦ ధారణాయోగము. ♦——

తే. ధ్యాన మభ్యాసమొనరింపఁ ♦ దలగ కపుడు, మానసము నిల్చు పదినూని ♦ మతియు నిల్చు
బుద్ధి నిలిచిన నానంద ♦ పూర్తి గలుగు, నదియె ధారణయందురు యో ♦ గాఢ్యులవని

వేంకటాచలమాహాత్మ్యము, ఆ 3.

——♦ లయయోగము-ఘటికాక్రమము. ♦——

సీ. ఆధారమున హంస ♦ లాఱు నూఱిర్వితంబగు వేళ నొకటి య ♦ గునైన గడియ
పదివినాడులునగు ♦ బరగ స్వాధిష్ఠానమందాఱు వేలైన ♦ హంస లానర
నర్పితంబగు వేళ ♦ కగును షోడశఘటికలు నర్ధఘటికవి ♦ గడియలు బది
క్రమముగా మణిపూర ♦ కమున కాఱ్వేలైన, హంస లర్పితమగు ♦ నపుడు పదియును
గీ. నాఱు నరగడియ విగడి ♦ యలును బదియు, నగు ననాహతమున హంస ♦ లాఱు వేలు
నర్పితంబగు మతిబడి ♦ నాఱు నరయ, గడియ లొకపదమైన వి ♦ గడియ లగును.

సీ. ప్రకటవిశుద్ధంబు లగుట వేయుహంసలు, నర్పితంబగువేళ కగును రెండు
గడియలు సమమైన గడియపదాఱు విగడియలు హంసల కొక్కడికి నాల్గ
నాళ్లియందు సహస్రహంస లర్పితమగు, నప్పుడు రెండరగడియలు విగడియ
లును బదాఱును హంసలును నాలుగును సహస్రారంబునందు సహస్రహంస
గీ. లక్షణముగాగ రెండున్నరగడియ లునువిగడియలు పదియాఱు హంస లొక్క-
ఱాలుగుచుండు నీరీతి ననుదినంబు, జరుగు నఱువదిగడియలై జనుల కెల్ల.

వేంకటాచలమాహాత్మ్యము, ఆ 3.

రాజయోగము.

సీ. పరమహంసంబు రేపగలు చింతింపంగ, బిందు లిందందుఁ గన్పింపనుండ
దశవిధప్రణవనాదము లాలకింపంగఁ దదనుఘంటానాద మొదవి మ్రోయు
బహులక్షలక్ష్యముల్ పరికించి చూడంగ, సుస్థిరంబై స్వయంజ్యోతి యొప్ప
యామనస్కయంబు యోగారూఢుఁడై వాని, ధ్యానింపఁ దన్మయత్వంబు గలుగు
తే. నట్టి యున్మనియందు మనోవిలయములు, వివిధవిషయేంద్రియములతో విలయమొందు
నిదియెసూ సర్వవేదాంతవిదితపరము, రాజయోగంబు దేవతారాజివినుత.

సీతారామాంజనేయసంవాదము, ఆ 1 వ 187.

మంత్రయోగము.

ఆ. ఏకవర్ణమైన నెలమి ద్వివర్ణంబు,లైన వర్ణషట్కమైన నెనిమి
దక్షరంబులైన నాత్మసిద్ధ్యర్థమై, జపము చేయవలయు జనుల కెల్ల.

విజ్ఞానప్రదీపిక. ఆ 3.

యోగాసనలక్షణములు

వీరాసనము.

క. ఒకతొడపై నొకపాదము, నొకపాదముమీఁదఁ దొడయు నునిచి శరీరం
బకుటిలగతి నిల్పినఁ దక్కక యది వీరాసనంబు కైవడి యయ్యెన్.

స్వస్తికాసనము.

క. పిక్కల తొడల నడుములఁ, దొక్కటఁ బదతలము నిడి సమున్నతి నొడలిన్
నిక్కించిన నీయాసన, మక్కజముగ స్వస్తికాహ్వయంబగు జగతిన్.

పద్మాసనము.

శా. వామాంకంబున దక్షిణాంఘ్రియును దద్వామేతరాంకంబునన్

వామాంఘ్రిన్ ఘటియించి పశ్చిమదిశా♦వ్యాప్తంబులౌ చేతులన్
సేమం బౌరఁగఁ గాళ్ళయంగుళములం♦జేకొన్న పద్మాసనం
బౌ ముక్కుం గొనఁజూపునుం జుబుకహృ♦న్న్యాసంగముం గల్గినన్.

సీ. అది పద్మబంధంబె♦యగునైన నుత్తాన,చరణంబు లూరుసం♦స్థములు గాఁగ
నూరుమధ్యంబున♦నుత్తానకరతల,ద్వయమును రాజదం♦తముల మొదట
హత్తియుండెడిరస♦నాగ్రింబుఁ దొంటిభా,తిన యున్నచుబుకంబు♦దృష్టి గలిగి
మారుతం బల్లనఁ♦బూరించుచుండిన, నది పద్మమగు మతాం♦తరమునందు

తే. మఱియు నిదిమత్స్యమతము పద్మమునఁబూర్వ,మట్లయుండు మసంస్పుటహస్తయుగ్మ
మున గుదాకుంచనముఁ జల♦దనిలపూరి,తము విసర్జనవిధియు ధ్యా♦నమునువలయు.

—♦ యోగాసనము. ♦—

క. యోగవటుజానుయుగసం,యోగంబునఁ బదతలంబు♦లుర్వి నిలిపి లో
నీగినకరముల నుండిన, యోగాసన మండ్రు దీని♦యోగవిధిజ్ఞుల్.

—♦ కూర్మాసనము. ♦—

క. వీడఁబడినగుల్ఫంబులఁ, గూడక సంధించిపట్టి♦గుదమలపడఁ గాఁ
బీడించినఁ గూర్మాసన, మీడితమతి నెఱుఁగుదురు య♦మీంద్రులు దీనిన్.

—♦ ఉత్తానకూర్మాసనము. ♦—

తే. కుక్కుటాసనబంధంబుఁ♦గూర్చినట్టి, కరయుగంబుల మెల్లనఁ♦గంధరంబు
బంధనముఁ జేసి వెలికిలఁ♦బడిన కూర్మ,మట్లి పడఁగ నుత్తానకూ♦ర్మాసనంబు.

—♦ భద్రాసనము. ♦—

గీ. అండములక్రింద నెలవుల♦యందుముభయ,పార్శ్వములరాయ రెండుగు♦ల్ఫములఁ బెట్టి
పార్ష్ణిపదములఁ గరములఁ♦బట్టి నిశ్చ,లాత్ముఁడైయుండెనేని భ♦ద్రాసనంబు.

—♦ సిద్ధాసనము. ♦—

శా. యోనిస్థానముఁ బార్ష్ణిభాగఘటనా♦యుక్తిన్ని బంధించుచున్
దాన న్మేఢ్రముమీఁద నొండొక పా♦దం బూన సిద్ధాసనం
బౌ నం దింద్రియనిగ్రహంబును సుదే♦వస్థాణుభావంబు యో
గానందైకమనంబు భ్రూయుగళమ♦ధ్యాలోకముం గల్గినన్

క. వెండియును సవ్యగుల్ఫము, దండముపైఁ బెట్టి మీఁద♦దక్షిణగుల్ఫం

బుండఁగ నవక్రముగఁ గూర్చుండిన సిద్ధాసనంబ యౌఁ బత్కుమునన్.

సింహాసనము.

శా. ఆండాధస్థ్సలి నూరుపార్శ్వముల సవ్యాసవ్యగుల్ఫద్వయం
బొండొంటిం గ్రమహీనభంగి నిడి దోర్యుగ్మాంగుళుల్ జానులం
దుండ న్వే ప్రసరించి నిక్కి విప్వృతాస్యుండైన సింహాసనం
బొండేమిం గనఁబోక నాసికముఁ దానోలిం బరీక్షింపఁగన్.

కుక్కుటాసనము.

క. జలజాసనంబునం గరములు జానూరువులమధ్యమునఁ జొనిపి ధరన్
నిలిపి గగనమున నంగం బలవడ నిలుపంగఁ గుక్కుటాసన మయ్యెన్.

గోముఖాసనము.

క. వామదిశ పృష్ఠపార్శ్వము, ధామముగా దక్షగుల్ఫతలమును నట్లే
వ్యామపుగుల్ఫము వలనిడ, గోముఖ మీయాసనంబు గోముఖభాతిన్.

ధనురాసనము.

క. మునుపాదాంగుష్ఠంబులు, దనచేతులు చెవులు దాక ధనువు దివియున
య్యనువున నెడమఁ గుడిఁ దివియ, ధనురాసన మందురి యోగతత్త్వవిధిజ్ఞుల్.

మయూరాసనము.

మహాస్రగ్ధర. ధరణిన్ హస్తస్థలంబుల్ దగులనిలుపుచుం దండముం బోలెఁ దత్కూ
ర్పరయుగ్మన్యస్తనాభీభవనతలయుగోద్భాసియై యున్నతాస్య
స్థిరుఁడై యాకాశదేశస్థితి నిలిచినఁ దా శ్రీమయూరాసనం బా
హరియించున్ రోగదోషాయతన విషసమూహంబులన్ రంహమాయుక్తిన్.

కపాలాసనము.

సీ. ఊర్ధ్వసంస్థితనాభి యగును నధస్తాలువు, నూర్ధ్వభానుఁడు నధోయుక్తశశియు
నూర్ధ్వపాదంబులు నౌగి నధశ్శిరమును, గలయది విపరీతకరణసంజ్ఞ
గలకపాలాసనక్రమ మయ్యె గురువాక్యమున నది సిద్ధించు జనుల కెలమి
నిత్యంబు నభ్యాసనిరతుఁడై కపాలాసనం బఖిలగోత్రాళిఁ జెలఁగుచు
తే. జఠరవహ్ని వర్ధిలఁజేయు జగతినట్టి, సాధకునకు నాహారంబు సంగ్రహింపఁ
జను బహుళముగ నల్పభోజనము చేత, ననిలవేగంబు విడిపించు నతని నువు. [illegible]

ముక్తాసనము.

క. పదయుగ్మంబున గుదమును, గదియుండగా నిల్పి నడుమ • గట్టిగ నిలిపెం
బదయుగ్మ కటిసంఘటించిన, నది ముక్తాసనమనంగ • నగు మునివరా.

టిట్టిభాసనము.

క. వెలికేలం జానుతలంబులు, దలమీదం జేర్చి నిలుపు • నిలుపును నిలువం
గలిగిడినట్టుగఁ గరములు, నలపట్టిన యట్లుండఁ టిట్టి • భాసనము వ్యగ్రా.

పశ్చిమతానాసనము.

చ. పదములు భూమిదండమున • భాతిగఁ జాచి కరాంగుళంబులన్
బదయుగళాగ్రము ల్విగియఁ • బట్టి లలాటము జానుయుగ్మమున్
బదిలముగా ఘటింప నిది • పశ్చిమతానము దీని యోగులున్
గదియఁగ పశ్చిమంబునను • గాలి చనుగనే జఠరాగ్ని కార్శ్యములు.

పూర్వోత్తానాసనము.

తే. పదము నిటలాగ్రతలమూని • పంచి సుదతి, పదములను నిలుపుదురు గుల్ఫ • సన్నిధి పడుచు
నడుమునఁగరపాద్పదంబుల • నదిమి మోపి, నడుమొగయునిన్న పూర్వోత్తా • నంబుటండ్రు.

అగ్నికాసనము.

మ. పదతలముల్ ధరాతలము • నొప్పంగ నడు వగ్గలి నిల్పి లాతొడల్
గదిసిన జంఘలు నమ్రతి ల • లాటము మోపిన జానుయుగ్మమున్
దిరిగుల కయ్యుందు హస్త పర • పీడిత జానువు లగ్గియుండ న
నిదియగు నగ్నికాసనమ • హీనసుఖాస్పద మందురీ సంయములే.

కామదహనాసనము.

చ. అవనితలంబుఁబొందఁగఁ బ • దాంగుళమూలములోన నిల్పి జా
నువులు నభస్థలంబునన • నూల్కొనఁ బార్ష్ణి యుగంబు పాయువున్
దవులఁగ దోర్గదండఘట • నాస్థితిహస్తతలంబు లుండ నీ
నవిరళమైన కామదహ • నాసనమంద్రు మహాగమజ్ఞులో. 388

—♦ పంచముద్రలు. ♦—

క. వరుసన్ ఖేచరి యన భూ, చరి యన మధ్యమ యనంగ ♦ షణ్ముఖి యనఁగా
వరశాంభవి యనఁ గలవీ, ధరలోపల ముద్ర లైదు ♦ తారకమునకున్.

—♦ ఖేచరీముద్ర. ♦—

ఆ. కనులు మూసి యైనఁ ♦ గనువిచ్చి యైన భ్రూ, మధ్యమమునఁ జూపు ♦ ముంచి నిలిపి
యూర్ధ్వముఖముగాఁగ ♦ నొనరఁ జూచిన నది, ఖేచరియను ముద్ర ♦ కీశవర్య.

—♦ భూచరీముద్ర. ♦—

క. లోచనములు గదలింపక, యాచార్యోక్తస్వనాసి ♦ కాగ్రిం జెవుదున్
గోచరముగఁ జూచిన నది, భూచరియనుముద్రయగును ♦ బోధశరణ్యా.

—♦ మధ్యమముద్ర. ♦—

ఆ. కనులు సగము మూసి ♦ ఘననాసికామధ్య, సీమయందుఁ జూపుఁ ♦ జెదరనీక
నిలిపి మీఁద నున్న ♦ చిత్కళలంబుఁ గాంచిన, మధ్యలక్ష్యమగుఁ గు ♦ మారతిలక.

—♦ షణ్ముఖీముద్ర ♦—

తే. కర్ణలోచననాసాస్య ♦ కంబు మూసి, మలఁచి భ్రూమధ్యమమునఁ జూ ♦ పులను మనము
నిలిపి వరనాదబిందుచి ♦ త్కళలఁ గనుట, షణ్ముఖీముద్ర యందురు స ♦ జ్జనులు నవి,

—♦ శాంభవీముద్ర. ♦—

క. అంతర్లక్ష్యము బహిర, త్యంతవినిశ్చలసుదృష్టి ♦ యపగతపవన
స్వాంతవికారము గలయది, వింతయగుచు నొప్పు శాంభ ♦ వీముద్ర యనన్.

—♦ ప్రణవము. ♦—

తే. సద్గురుప్రోక్తముద్రచే ♦ శ్రవణయుగము, మూసి యాలింపఁ బ్రణవంబు మ్రోయుచుఁ గింకి
ణీయనుచు సంతతమ్మును జిణి ♦ చిణి యటంచు, మించి తండవమాలు ఘో ♦ షించు ననఘ

సీతారామాంజనేయసంవాదము, ఆ 1 ప 102. 109, 118.

—♦ సూర్యభేదనకుంభకము. ♦—

సీ. వరయోగి యగువాఁడు ♦ వజ్రాసనమునుండి, నయ మొప్పఁగా వామ ♦ నాడిచేత
తాలోన కుంభించి ♦ నట్టి మారుతమును, మెల్లన విడిచి యా ♦ మీఁద మరల
దక్షిణనాడిచే ♦ తను వెలుపలి వాయు, వును మెల్లనే లోని ♦ కొనరఁ దీసి
యప్పుడు కేశన ♦ ఖాగ్రపర్యంతంబు, నరికట్టి కుంభకం ♦ బచట జేసి

గీ. వామనాడిని విడువ నవ్వలఁ గపాల, శోధనంబగు క్రిమివాత బాధ లడఁగుఁ
గొమ్మ యిది సూర్యభేదన కుంభకంబు, కోరి విను మింక నుజ్జాయి కుంభకంబు.

— ఉజ్జాయికుంభకము. —

సీ. తగ నోరు బంధించి తనముక్కుగోవుల, నుండి వాయువును బూరించి కంఠ
మున ధ్వని బుట్టించి మొనసి హృదబ్జంబు, దాఁకలోనికిఁ దీసి తనువునందు
బ్రాణుని కుంభించి పరగ నిడానాడి, చేతను విడుము గా శ్లేష్మహరము
ననుజఠరాగ్ని మహావృద్ధియగు ధాతు, గతరోగములు నేఁడు క్రిములు గాను

గీ. నడచుచుండినఁ గూర్చుండి యనుదినంబు, గోప్యముగ నిట్టి యుజ్జాయి కుంభకంబు
క్రమముగాఁ జేయఁదగును సీత్కారమనెడి కుంభకంబును జెప్పెదఁ గొమ్మ వినుము

— సీతళీకుంభకము. —

తే. యోగి రసనంబుచేత వాయువును మెల్లఁగాను జూరించి పూర్వప్రకారముగను
కుంభకంబును జేసి కాగోళములను, విడువ బహురోగబాధలు వీడిపోవు. ౪౦౦

— భ్రమరికాకుంభకము. —

క. పురుషమిళిందధ్వనివలె, నతిముదిఁ బూరించి భృంగియానందముతో
నరుదుగఁ జేసిననాదము, కరణిని రేచింపవలయుఁ గ్రమముగ నెపుడున్.

క. ఈరీతి నభ్యసించిన, వారల కానందమూర్ఛ వరచిత్తమునం
దారూఢిగ జనియించును, గౌరవమగు నిదియె భ్రమరికాకుంభకమౌ.

వేంకటాచలమాహాత్మ్యము, ఆ ౩.

— లక్ష్యములు. —

సీ. యమమార్గములు పదియంబుజపత్రాక్షి, నియమమార్గంబులు నెలఁత పదియు
నాసనమార్గంబులతివ లో పది యెంచ, నందులో నుత్తమం బరయ నాల్గు
మగువ ప్రాణాయామమార్గముల్ త్రివిధంబు, లింతి ప్రత్యాహార మెంచ నాల్గు
ధారణ మార్గముల్ తగ నైదు కలకంఠి, ధ్యానమార్గము లాఱు తలిరుఁబోఁడి

గీ. తెలియ విను మెంతయును సమాధిప్రకార, మరసి వివరించి చూచిన ననేకగతు
లనుచుఁ దనసుందరాంగికి లక్ష్యములను, దెలిపి తత్క్రియములు వేడ్క బలుకఁదొడఁగె.

చ. సరవి నహింస సత్యమును చౌర్యవిహీనత బ్రహ్మచర్యము
న్నరి చెలువొందు క్షాంతియును ధైర్యము సద్దయ యార్జవంబు భా
సురమితభుక్ప్రవర్తకము సొంపుగ వెలుంగు శుచిప్రభావమున్

గరమరుదార వెయ్యము ♦ ముఖంబున నిల్చె దశప్రకారముల్. 3404

ఒడయనంబివిలాసము, ఆ 5.

—♦ ప్రత్యాహారము. ♦—

సీ. ఇంద్రియార్థములందు ♦ నింద్రియంబులఁ బ్రవృత్తులనీక కుదియించి ♦ త్రిప్పుటొకటి
సవియందుఁ జరియించె ♦ నది సమస్తంబు నాత్మయ కాఁగ మనసులోఁ ♦ దలఁచుటొకటి
నిత్యకర్మంబుల ♦ న్నియు నాత్మయందు సంతతము చిత్తముచే నొ ♦ నర్చుటొకటి
తనువునఁ గలపదు ♦ నెనిమిది మర్మసీమలఁ గ్రమంబున గాఢ్వ ♦ నిలుపుటొకటి
ఆ. యోగశాస్త్రశీల ♦ యుతులు ప్రత్యాహార, భేదరీతు లనుచు ♦ నాదరమున
సాంద్రదాయకముగ ♦ సలుపుచునుండుదు, రోవసుంధరాసు ♦ రావతంస.

—♦ ప్రాణాయామము. ♦—

సీ. పాదాదిగాజాను ♦ పర్యంతముర్వియు, జాన్వాదిగాఁ బాయుప ♦ ర్యంత ముదక
ముదకాదిగా మణి ♦ హృదయాబ్జపర్యంత, మగ్నియగ్న్యాదిగా ♦ నంసపాండ
భ్రూమధ్యపర్యంత ♦ ము మరుత్తు మరుదాది, గా మూర్ధపర్యంత ♦ మోమహాత్మ
నభము వర్తిల్లుఁ దా ♦ నకమదిర్యైదు భావింపఁగా వేర్వేఱ ♦ విహితగతిని
గీ. ధాతృ విష్ణు రుద్రేశ స ♦ దాశివాఖ్య, దైవతములఁ బృథివ్యాది ♦ తత్త్వపంచ
కమున ధారణ మొనరింపఁ ♦ గావలయును, బ్రణవమునను బ్రాణాయామ ♦ భంగులను.

కళాపూర్ణోదయము, ఆ 5 ప 166, 167.

—♦ యమనియమములు. ♦—

క. ఏచిననియతియుఁ దపమును, శౌచము వేదము గలిగి ♦ సంతోషముతో
వాచవులు విడిచి బ్రహ్మముఁ, జూచుట యమయోగ్య మంద్రఁ ♦ సుజనులు మొదలన్
క. సకలాసనములలోపల, నొక భద్రాసనము పూని ♦ యోగియుఁ గుణపం
చకయుతముగఁ దనచిత్తముఁ, బ్రకటబ్రహ్మమునఁ గూర్పఁబడ నియామ మగున్.

విష్ణుపురాణము, ఆ 8 ప 438, 440.

—♦ నాడులు. ♦—

తే. ఉండుఁ దనువున డెబ్బది ♦ రెండువేలు, నాడులొకటియు నూఱు ♦ గణ్యంబులందు
నందుఁ బదునాల్గు శ్రేష్ఠంబు ♦ లందులోన, మూడు నతికెక్కు నందున ♦ ముఖ్యమొకటి

కళాపూర్ణోదయము, ఆ 5 పద్య 164.

క. ఇడవామనాడి పింగళ, కుడినాడి సుషుమ్న మధ్య ♦ గోచనము గుని

కుడియెడమమధ్యనాడుల, కుముదరాజానన! త్రిమూర్తు♦లౌగి దైవంబుల్.

క. హరియిడయౌ నలువపింగళ, కరవిందదళాయతాక్షి! యమృతాంశుకళా
ధరుఁడు సుషుమ్నానాడికిఁ, బరిపాటి నధీశు లనుమఁ ♦ బలుకుదు రార్యుల్.

కాశీఖండము, ఆ 2 ప 122, 123.

మ. వినుమా పింగళనాడి రెండునెలలున్ ♦ విస్తీర్ణమై యాడినన్
యనుమానంబును లేక నారునెలలుం♦డాపై మృతుండౌఁగదా
వనిలో మాసము పక్షమున్ విడువ కా♦వశ్యంబు యీనాడినన్
తనువర్షాంతము మృత్యు వందును సుమా♦ తథ్యంబువో పార్వతీ.

క. పక్షంబు పింగళాడిన, రక్షణ లేకుండు మృతికి ♦ రారాజునుమా
తక్షణము స్తంభమైనను, అక్షీణంబైనరోగ ♦ మానరుఁ డందున్.

సీ. పదదినంబులు యాడ♦పట్టుగా నడిచిన, మూడుమాసములలో♦ మృత్యువఁ డగును
మాడుమాసములీడ♦నాడుచున్న నరుఁడు, యేడాదిలో దేహ♦బాధనందును
సంవత్సరంబునీ♦చంద్ర మాడకయున్న, హానిని రెండు మ♦హామృతముగ
అష్టమిదినవార ♦ మిష్టనాడియులేక, కష్టసాధ్యైతుది ♦ నష్టగుండు

గీ. విదియలో నాడి వెనకైన♦ వెడలు ధనము, తదియదిన మీద లేకున్నతట్టు భయము
నాలుగవనాఁడు వారంబు ♦ నడువకున్న, బంధువైరంబుచే మహి♦బాధ గలుగు.

క. పంచమివారస్వరమును, చంచలమై లేకయున్న ♦ చపలత్వంబున్
మించినరాజుతో వైరము, యెంచును ధననష్టమౌను ♦ యింతీ వినుమా.

గీ. షష్టివారములేకున్న ♦ కష్టతరము అటులసప్తమివారంబు ♦ నంటలేక
నాడిపరమైన దేశాల♦నంటితిరుగు, యీడపింగళనాళులీ ♦ బాడనుండు.

గీ భాను మంగళ గురుస్థిరత్ ♦ భాస్కరునివి,తక్కినవిచంద్రవారముల్ ♦ తలపు నెఱఁగు
వారములయందు నాడులు ♦ వరుసలేక, మారు నడచినవారికి ♦ మారుతత్వ.

సీ. జలమానుమార్యప్ర♦సాదబింబముగన, నిండైనయారోగ్య♦ముండు తనువు
పూర్వాదినలుదిశల్ ♦ పూర్ణంబు గాకున్న, నారుమాసైరెండు♦నటుల నెలను
కన్నాలుబడురీతి♦గాబింబముండిన, పదిదినంబుల మృతి♦ప్రాప్తుఁ డగును
ధూమాకృతిఁ గనుల♦దోఁచ నిర్వదిదినాల్ మంటగానగదిన♦నుండెబోవు

గీ. ధృవుడ నేమున్కచివరయు ♦ దోపకున్న, నటు లరుంధతిబాలుక ♦ యానకున్న
ఇంద్రబింబము శూకమై♦సాగుచున్న వారునెలలకు యమలోక♦ మంటియుండు(?)

సనారీవిశ్వేశ్వరసంవాదము, ఆ 1 ప 166–172.

—♦ సంచారములు. ♦—

సీ. వ్రీడావహిత్థప్ర♦ వేగోన్మదోగ్రతా,మపస్మారమతివితర్క♦ చపలదైన్య
పటుమసూయాశంక♦ పరమలీలాపని,ర్వేదనాశూలాయావి♦ షాదగర్వ
మోహాంచితాస్మృతి♦ మోహానమాధుర్య,జడగుప్తిధృత్యుప♦ స్మారహైన్య
హర్షకష్టాంశకా♦ కాలస్యసుఖనామ,ధేయముల్ గల్గి ప♦ ర్గిల్లుచుట్టి
తే. ముప్పదియుమూఁడు సంచార♦ ములను మగ్గి, స్వేదవైవర్ణ్యరోమాంచ♦ విభ్రమాశ్రు
కంపముల్ ప్రళయస్తంభ♦ కము లనఁ జను, సాత్త్వికప్రభావములచే తి♦ జనిసి తెలిసి.
హంసవింశతి. ఆ 4 ప 87.

—♦ చక్రములు. ♦—

క. రెండు బహులును పదిపై, రెండును పదియూరు నాల్గు♦ రేకుల దిరమై
యుండును షట్చక్రంబులు, దండిగ జంతువుల కెల్లఁ♦ దలక్రిందగు మన్.
సీ. తెలకష్టాలవక్రంబు♦ పళియుగ్మమునరూఢి, హంసలుండెడును టీ♦ ఖాతగములు
కంఠచక్రంబుగ♦ కలపదాఱుదళంబు,లందు సుస్వరము లిం♦ సొంపియుండు
హృదయచక్రంబునఁ♦ బదిరెండుదళముల, కరమద్యవర్ణముల్ ♦ గలిగియుండు
పటువాభిచక్రంబు♦ పైని గల్గుదశపా,ద్యంతాక్షరంబులు♦ దవిలియుండు
గీ. లింగచక్రంబు దళము లా♦ఱింటియందు, బాలమధ్యాక్షరంబులు♦ ప్రబలియుండు
లాలితాధారచక్రద♦ళములు నాల్గింట వాసాంతవర్ణంబు♦ లంటియుండు. (?)
ఒడయనంబివిలాసము. ఆ 5.

తే. ఘనపులిందకల్లాఘ్రాణ♦ వెనకపటుక,కాలరేఖమహామాళి♦ కానిరామ
యాఖ్య లలరారుచక్రము♦లందు బీజ,పంక్తి లిఖియించి తత్ఫలా♦ ఫలము లరసి.
హంసవింశతి. ఆ 4 ప 58.

—♦ మనస్సు. ♦—

గీ. కళకుఁజిక్కనివిద్యార్థ్యంబు♦ కరణిఁ గడిఁది, యంకుశముమీఱితిరుగుని♦ శ్శంకగజము
మంత్రముమీఱి క్రమించని♦ మత్తఫణియు, నెటియన్నను హృదయంబు♦ గాదె చెలియ.
క. సాధన మొక్కటి గల్గఁగ, సాధింపఁగవచ్చు నెట్టి♦ సాధ్యము దానే
సాధనసాధ్యము లెటువు, సాధింపఁగరాదు మనము♦ సన్మునికైనన్, 3424
సీమంతినీకల్యాణము. ఆ 2.

—♦ బొట్టు—ముఖచిహ్నము. ♦—

గీ. మృగమదాదులఁ జుక్కబొ♦ట్టుగని యాకు, బొట్టు పూర్ణచంద్రతిలకం♦బు సెలఁగ
విధము నామము గుమ్మడి♦పత్తునామ, మొకటిగాదని యొకటి యా♦ముని దాల్చె.

ప్రభావతీప్రద్యుమ్నము, ఆ 4 పద్య 187.

సీ. పుణ్యవృత్తికనూర్ధ్వపుండ్రంబు ద్విజునకుఁ, గస్తూరికాతిల♦కంబు రాజ
తతికి వైశ్యులకు గం♦ధమున బొట్టే కాల, మపరజాతికి భూతి♦నడ్డ మిడుట
యగు నెల్లజనులకు ♦ హరిభక్తి గలిగిన, నూర్ధ్వపుండ్రము దాల్చు♦టుత్తమంబు
హరికంటె నన్యదే♦వార్చనంబులును ద్రి, పుండ్రంబు మొదలైన ♦ పుండ్రములును
గీ. నర్హములు కావు విప్రున కాతఁ డెట్టి, కులజుఁ డైనను బుధుఁడైన ♦ నలికమునను
భస్మ మిడుచేని సత్క్రియా♦బాహ్యుఁ డండ్రు, సకలవేదార్థవిదులు మ♦ శైలతనయ.

పద్మపురాణము, ఆ 5 ప 79.

—♦ ఊర్ధ్వపుండ్రధారణము. ♦—

క. వినుమూర్ధ్వపుండ్రధారణ, మొనరించినయట్టిభూసు♦రోత్తముఁడు జగం
బున నెల్లఁ బూజ్యుఁడై తుది, ననుపమసురయాన మెక్కి ♦ హరిపురి కరుగున్.
క. తిరుమణి వెట్టిన సద్విజ, వరుఁ జూచిన నణఁగుఁ బాప♦వర్గం బెల్లం
గరమర్థిఁ జేరి మ్రొక్కినఁ, బరికింపఁగ సకలదాన♦ఫలముఁ బొందున్.
ఆ. ఊర్ధ్వపుండ్రహీనుఁ♦ డొగిఁ జేయు సంధ్యాది, కర్మమెల్ల నసుర♦గణముపాలఁ
బడుట నిక్క మతఁడు ♦ పటుతరరౌరవ, నరకకష్టములను ♦ నలిననేత్రి.
క. నడుమ నెడ మీక యెవ్వఁడు, గడువేడుక నూర్ధ్వపుండ్ర♦కం బిడెనే న
య్యెడమున హరివసియింపక, కడువేగఁ దొలంగిపోవుఁ ♦ గమలయుఁ దానున్.
చ. అలికము కుక్షి వక్షమున ♦ నట్టున దక్షిణకుక్షినిన్ భుజ
స్థలమున మూఁపుమీఁద మఱి ♦ దాపలిప్రక్కను బాహుమూలమం
దలవడ మూఁపు వీఁపు కకు♦దంబుల నొప్పుగఁ గేశవాదులై
చెలువగు నామముల్ దలఁచి ♦ చెచ్చెరఁ బెట్టఁగ నొప్పుఁ బుండ్రముల్.
ఆ. హరిపదాకృతియును ♦ నలరుచండాకార, మునుఁగ దాల్చు టధిక♦మోక్షదంబు
పద్మతులసిబోధి♦పత్రవంశచ్ఛదా, కారములును వశ్య♦కరము లబల. 3482
మ. కరమూలంబులఁ జక్రచిహ్నితములన్ ♦ గండప్రదేశంబులన్
వరపద్మాత్తువిశాలమాలికలు శ్రీ♦వత్సాంకనామంబులం
గర మొప్పారెడు నూర్ధ్వపుండ్రకములుం ♦ గాత్రంబునం బొల్పన

ప్పురుషుల్ సర్వజగంబుఁ బుణ్యగతులం ♦ బొందింతు రబ్జాననా.

పద్మపురాణము, ఆ 6.

క. ఏజాతివారలైనను, భూజనములు నుదుటభూతిఁ ♦ బూసినమాత్రిం
దేజమున సర్వమానవపూజితులై శివపదంబుఁ ♦ బొందుదు రనఘా.

బ్రహ్మోత్తరఖండము, ఆ 5.

—♦ విభూతిధారణము. ♦—

సీ. భసితంబు సకలపా♦పాంబుదవాతంబు, భసితంబు దారిద్ర్య♦ఫణిసుపర్ణి
భసితంబు దుశ్చింత♦కుశలతతిగావంబు, భసితంబు దుఃఖాబ్ధి♦బాడబంబు
భసితంబు సంసార♦పర్వతదంభోళి, భసితంబు గర్వస♦త్పద్మదంతి
భసితంబు యజ్ఞాన♦పటలకాననవహ్ని, భసితంబు మృతభయా♦పహాసుధంబు
గీ. గాన భసితంబు లక్షగం♦గావగాహ, నములఫల మిచ్చు సద్విధి ♦ ననుదినంబు
ధారణముఁ జేయునతని పా♦దమున నున్న, రేణుపటలంబు సాటిగా♦రితరజనులు.

నీలకంఠలీవిలాసము, ఆ 2.

—♦ రుద్రాక్షధారణము. ♦—

క. రుద్రుఁడు పురములఁ గూలిచి, భద్రంబుగ నున్నతఱి శు♦భావహ మగుచున్
దద్రుద్రు నేత్రజలమున, రుద్రాక్షలు వొడమె దేవ♦ఋషులకు హితమై.
క. ఏకముఖాక్షము శిరమునఁ, బ్రాకటముగఁ దాల్చెనేని ♦ పరశివుఁడై ము
ల్లోకములయందుఁ బూజ్యుఁడు, గాకుండునె దానిమహిమఁ ♦ గనఁగాఁ దరమే.
చ. ఇరుతిగయుండమోరగతి ♦ రెన్నికయూరుదురాక్షపేరుల
చ్చెరువుగ బోరయంవిడినఁ ♦ జెన్నలరారఁగ వీనులందు సొం
పరయఁగ దండలందు నిరు♦పక్కల గుత్తులయందు గుత్తుకన్
శిరమునఁ దాల్చుయోగి పర♦సిద్ధినిఁ జెందుఁజుమీ కుమారకా.
క. పంచముఖంబుల నొప్పెడు, మించినరుద్రాక్షలెవరు ♦ మెయిఁ దాలిచినన్
బంచముఖుఁడైనయీశ్వరుఁ, డంచితముగ భక్తకోటి ♦ కధికుని జేయున్. 3440
సీ. శిరమునధరియింపఁ ♦ జెప్పె ముప్పదియారు, ఘనత ముప్పదిరెండు ♦ కంఠమునకు
వీనుల మూడేసి ♦ బూనవచ్చు నటంద్రు, మణిబంధములకు స♦మ్మతముగాను
పదిరెండు పదిరెండు ♦ బాహుదండలయందు, బదియారుబదియారు♦బరగుచుండు
నురమున నెనఁబదెందు♦నరువదినాల్గేసి, ధరియింపవచ్చు న♦దంబుగాను

గీ. నూటెనిమిది గాయత్రి • వాట మగును, పరగ నొప్పెడు జపమాల • పదియు నేడు
గాక యుండిన నక్షత్ర • కలితసంఖ్య, గాఁగ ధరియింప భక్తాగ్రి • గణ్యు లయ్యు.
క. స్నానంబుఁ జేయువేళల, మానుగ రుద్రాక్షజలము • మౌళిని జెందం
బానెంత దుష్టుఁ డైనను, బూనికచే శివుఁడు వానిఁ • బోషించుఁ జుమీ. 3442

నీలకంఠలీలావిలాసము, ఆ 2.

—• యజ్ఞోపవీతధారణము. •—

క. జన్నిదము శిఖయు వెలిగా, నెన్నిసుకర్మములు చేసి • నేనియు విప్రుం
డున్నతి కెక్కఁడు గావున, జన్నిదముల తెఱఁగు వినుఁడు • సవిశేషముగన్.
సీ. గోష్ఠంబు నదియును • గుడియును వాటిగా, శుచియైన దేశంబు • చూచి యచట
వలచేత వరుసతోఁ • బదియాఱు మాఱులు, చుట్టిన సూత్రంబు • సొబఁగుతోడ
గాయత్రి చదువుచుఁ • గడఁగి మున్నూలొడ్డి, వలచేయి యొక్కంగ • వలను దాల్చి
మున్ముడుం గఁగఁ దాల్చి • క్రమ్మఱ దిగఁ దాల్చి, ముక్కులు పుచ్చి ము • చ్చుట్లు చుట్టి
ఆ. ముడిచి మంత్రపూర్వ • ముగ వడు నొకటి సన్యాసి యొకటి మతిగృ • హస్థు రెండుఁ
దాల్పవలయు జన్ని • దంబులు ప్రీతితో, నెన్ని దాల్చి రేని • నెగ్గు గాదు. 3444
క. చివికినయజినము దండముఁ, జివికినజన్నిదముఁ దీసి • శీఘ్రము క్రొత్తల్
సవరించి పెట్టుకొని యా, చివికినయవి జలము పాలు • చేయఁగవలయున్. 3445

విజ్ఞానేశ్వరము, ఆచా. ప 24-26.

—• మృత్తికాధారణము. •—

ఆ. రమ్యపీతనీల • రక్తపాండురలగు, మృత్తికలు ధరించు • నుత్తములకుఁ
గడఁగి యర్థధర్మ • కామమోక్షంబులు, వరుసఁ గల్గు నంద్రు • పరమమునులు.

పద్మపురాణము, ఆ 5 ప 92.

—• తులసీమాహాత్మ్యము. •—

సీ. శ్రీతులసీవన • శ్రీవీక్షణము తులా, పురుష దానసమగ్ర • పుణ్య మొసఁగు
శ్రీతులసీప్రద • క్షిణ మశ్వమేధాధ్వ, రానేకఫల మిచ్చు • నతిశయముగ
శ్రీతులసీతీర్థ • సేవ గంగాతీర్థ, శతగుణంబుల నిచ్చు • సంతతంబు
శ్రీతులసీదళాం • చితధారణము నిఖి, లావనీదత్తసౌ • ఖ్యంబు సేయు
గీ. తులసిపూసల జపమాలి • కల జపంబు, లొకటి కోటిమణుంగులై • యొనరుచుండుఁ
దులసికిని మ్రొక్కు పెట్టిన • జలజముఖులు, కింపిరాదేవి సామీప్య • మందఁగలుగు. 3447

శుకాంగదచరిత్రము, ఆ 2 ప 64.

సాలగ్రామమహిమ.

క. భగసాలగ్రామశిలా,హరిపూజలు సేయునతని ♦ బ్రాపించునవా
పరిపూర్ణరాజసూయ,ధ్వరహయమేధముల ఫలము ♦ లెద్దియుఁ గడఁకన్. 3448
ఆ. గాఁటి స్వశక్తి ♦ హీనుఁడైయుండియు, నరుఁడు ముక్తి నొందుఁ ♦ బరమభక్తి
నియమనిత్యలీల ♦ నెంతే సాలగ్రామశిలల విష్ణుపూజ ♦ సేయుచుసేని. 3449
క. విను సాలగ్రామశిలా,వినుతజలం బానునతఁడు ♦ వెండియు జననీ
స్తన్యపానము సేయఁడు, ఘనముగ వైకుంఠమునను ♦ గాఁపురముండున్. 3450
పద్మపురాణము, ఉ. అ 2 ప 115, 117, 122.

దర్భ.

క. తా సోమయాగ సంధ్యోపాసన జప హోమ వహ్ని ♦ పరిచర్యాదుల్
భూసురుఁడు దర్భ వెలిగాఁ, జేసిన ఫల మల్పమైన ♦ సిద్ధింప దిలన్. 3451
గీ. పవిత్రీకృతి కోశాలముల్ ♦ నాస వాచ్య, తేజోగుణముల [illegible] మ♦హిమలగుట
దర్భ సర్వార్థసిద్ధిప్ర♦దంబు గాన, బ్రాహ్మణుఁడు దర్భ విడుమట♦పాడిగాదు.
క. దర్భ యవశ్యము వలయును, దర్భ చతుర్గణము భూతి♦దానదివలయున్
దర్భయు భూతియు వెలిగా, నిర్భాగ్యుఁడు చేయునియతి ♦ నిష్ఫల మొందున్.
విజ్ఞానేశ్వరము, ఆచా ప 46, 48.

జపము.

సీ. వేదాంతవిదు లను♦మోదించునట్టిది, జపకర్మ మత్యంత ♦ శౌచశాంతి
యై యుపాస్తిరతస♦మావనీతలమునఁ, గుశముష్టి సేకొని ♦ విశదచిత్త
వృత్తి నింద్రియములు ♦ విషయసక్తంబులు, గాకుండ నిలిపి త♦త్పరత
మత్సరాహంకార♦మానదంభాపహ,మంబును [illegible]♦ర్యంబుఁ గలిగి
గీ. జపము సల్లించుపురుషుండు ♦ సర్వలోక,విజయి నిస్పృహ మగు జప♦విధి విశేష
హార్ష రాగాదికంబును ♦ నశ్యమంబు, నైనపదముఁ బొందించు స్పృ♦హాగ్రగణ్య.
క. శౌచాదిగుణము లెడలుట, నీవర్త్మము వాటిలంగ ♦ నిర్భలమతి దు
ష్టాచరితమైన జపవిధి, నాచెప్పిన సుగతి లేదు ♦ నరకము దెచ్చున్. 3455
భారతము, శాంతి, ఆ 4 పద్య 130, 131.
సీ. సరసిజాకరముల♦నరసి పద్మాక్షుముల్, పరిపక్వముగ నే♦ర్పఱిచి తెచ్చి
పురుషసౌభాగ్యములైన ♦ పూసలు పరికించి, ముఖములు ముఖముల ♦ మొనయఁ జేసి

పరభాగములతో నా♦పరభాగముల నుంచి, నడుమ పేరుపుగ కెం♦గెడి నాసాగ్ర
యంతరంబున గ్రంథు♦లమర నూత్రించున, నాంటుయెన్మిదియుఁ బొం♦గు పదగ్రంథి
గీ. యట్టి యతుసరంబుఁ జే♦పట్టి తనకు, మూను లిచ్చిన యడిగాగ ♦ మూనసమున
దలఁచి యంగుష్ఠి కాద్యంగు♦ళులను పెరుపదము దాఁటక లిప్పి జ♦పంబుఁ జేసి

వాశిష్ఠకపదగ్రాము, ఆ 2.

ఆ. శాతకుంభపీఠ♦సజ్జీకృతాసన, ఒసితచిత్రకంబ♦ళంబుమీఁద
హర్ష మొదవ నప్పు♦డాసీనుఁడై నిత్య,కర్మవిధుల లొన♦ర్చెఁ గంగ్రామై. 3457
సీ. స్వస్తికాసనయుక్తి♦సమకూర్చి యామీఁద, భుజము లూరమ్ములను ♦ గోడపు జేసి
కరము లూరువులందు ♦ ఘటియించి పొంగుగా, నాసాగ్రమున దృష్టి♦నాటఁజేసి
పవనకుంభకవృత్తి♦బంధించి భువనకర్ణిక నిద్రపే లొత్తునా♦ట్లెనర్చి
గ్రంథులు సడలించు ♦ కమలముల్ ఛేదించి, వేయిరేకులతమ్మి ♦ మిస్తునొలిపి
గీ. యందుఁ బ్రకృతిపురుషులకుఁ♦బొందుగలుగఁ, జేసి లిదనప్పబిసంపాత్మిస్మి♦ జెందియుండఁ
మీఁదఁ బాదాత్మ్యసంపత్తి♦మెఱసి యుప్పు, జపవిధానంబు సల్పెను♦ జక్రధనుండు

భోజసుతాపరిణయము, ఆ 1 ప 64, 65.

♦ తపము. ♦

క. నాలుకలు గ్రోయుము కపన్నులు, నాలుగుదిక్కుల నగ్నులు ♦ నడుమ నిలిచి సూ
ర్యాలోకనపరుఁడై మును, గాలొక్కటి మోపి నిలిచె ♦ సుగ్నపుసెళన.
సీ. ఏపాటుతుమ్మెద ♦ నెఱమంట లొండొండ, వ్రేసిన తిమిరము♦వెగడు పడక
వడిగాలిసురిగిన ♦ మిడుఁగుడు లంపంపఁ, బొదివినఁ జాలిముఁ♦బొడ్డుల సిక
పాంగాంచిదట్టంపుఁ♦బొగలుకూడుకొనంగఁ, బర్విన పెంత్రము♦ బ్రమసి పడక
యతిముతినల్లప♦నదరి పెన్నాఁవులు, పైఁ బడ్డ గడలకుఁ♦బాసి చనక
ఆ. దిట్టతనముపేర్మి♦దేహాభిమానంబు, విడిచి నిష్ఠయెడు♦గదయుగాఁగ 3460
పరమతప మొనర్చెఁ ♦ బంచతపస్సుల, కితఁడె యొక్కఁడనఁగ ♦ దితిసుతుండు.

నృసింహపురాణము, ఆ 2 ప 13, 14.

సీ. సంచార మాచెంత♦నించుకంతయులేమిఁ, జెనలుఁబుట్టిప్పలు సేల♦మొదలఁదొడఁగెఁ
జెదలుఁ బ్రువ్వ లతని♦బొదుగఁ బుట్టలు వెట్టెఁ, బుట్టకొమ్ములలోనఁ♦బుట్టెఁ జెట్లు
చెట్లయుందేపట్టే♦శించి శాల్మలు గ్రోయు, పెనుబాములను దీఁగె♦లును జెనంగెఁ
దీఁగెలంతంతట♦దిరిగి గూడులు గట్టె, గూడులలోనఁ బ♦క్షులు సెలంగె
గీ. నంతరాంతరములయందు ♦ దంతిసింహ,శరభశార్దూలసింహంబు ♦ లిరవుకొనియె

బాధ్వవకళేబరంబులో • పల వెలుంగు, నంతరాత్మయుఁ బలె నతఁ • డుండు నండె.

వాల్మీకిచరిత్రము, ఆ 3.

—• ధ్యానము. •—

క. అప్రీతిమయముగ విజాతీ, య ప్రత్యయవాసనాసి • కాసంవిచ్ఛి
న్నప్రవహాదుయసజాతీ, యప్రత్యయరూపమగుచు • ధ్యానము వెలయున్. 3462

క. అది సగుణధ్యాన మనవ్, సదమలగుణవినుము నిర్గు • ణధ్యాన మనన్
విదితముగ నిరుతెఱంగుల, మొదలిటియది చేయ నితర • మును సిద్ధించున్. 3463

చ. సగుణ మనంగ నింక విను • శంఖసుదర్శనముఖ్యచిహ్నితం
బగు పురుషోత్తమాకృతిఁ ద • దన్యము నిర్మలనిత్యచిన్మయం
బగుపరమాత్మరూపమది • యబ్బుటు దుర్గమ మెట్టివారికిన్
సగుణవిలాసచింతనము • సల్పఁగ సల్పఁగఁ గాని భూసురా. 3464

కళాపూర్ణోదయము, ఆ 5 పద్య 170-172.

—• కాయసిద్ధి. •—

ఉ. ఎండల గాలివానలను • నెంతయుఁ దూలక నగ్నిలోపలన్
మండక రొంతయున్ బిడుగు • మార్కొని మొత్తినఁ జావులేక రొు
క్కొండొక వేళ రోగములఁ • గూడక ముష్టనఁ బోక పెంపుతో
నుండుట కాయసిద్ధి యిది • యొప్పకయున్నను రొండు గల్గునే. 3465

ఉ. కాయముసిద్ధిరైన గమ • కంబగు మాయయు గట్టిదై మనున్
కాయము మాయయున్ మనుస • గట్టిగ నిల్వఁ బ్రపంచవాసనల్
పాయక నిల్చు నందుబహు • ఖంగుల నీ త్రివిధంబు ద్రోసిసన్
శ్రీయుతదివ్యదేహమున • సిద్ధులు గాంచునతండు పుత్త్రికా. 3466

ప్రభులింగలీల, పి॥ బ॥ ఆ 4.

—• లయము. •—

సీ. అర్థఘోషము మీఱి • యాత్త్రిరేరుచు, నళులమ్రోతలు మించి • యనువుపఱుచు
వీణారవముకంటె • విన నింపు గులుకుచు, వేణుస్వనముకంటె • విమలమగుచు
శంఖవాదముభంగి • సడలించి పొంగుచు, మతిపెక్కువిధముల • మరులుగొనుచు
నంతర్నినాద మి • ట్లతిశయంబై యుండుఁ, బరమాద్భుతం బౌచు • బయలుపడఁగ
ఆ. నట్టినిత్యనాద • ఘనామృతం బాని, సోలి చెందమందు • సాక్షి సాక్షి

దాని తీన మఱచి ♦ తన్మయంబౌటయు, లయ మనంగఁ బరగు ♦ బ్రియసమేత.

జ్ఞానప్రదీపిక, ఆ ౬.

—♦ సమాధి. ♦—

క. మానసము విష్ణునందున్, లీన మగుచు నించుకయుఁ జ♦లింపక యుండన్
బూనుట సమాధియగు వి♦ద్యానిరతా యక్షరూప♦మది భావింపన్.

కళాపూర్ణోదయము, ఆ 5 పద్య 173.

—♦ ధౌతికర్మము. ♦—

తే. వినుము మృదువస్త్ర మొక నాల్గు♦వ్రేళ్ల వెడలుపు;పానగఁ బదిహేను చేతుల♦పొడవు గలిగి
నట్టివస్త్రంబు తేటనీ♦ళ్లందు దడిపి, మెల్లమెల్లగ లోనికై♦మ్రింగవలయు.
సీ. అటుమ్రింగి యావల♦నతివేగమునఁ దీసి, యటుమీఁద వింశతి♦హస్తసంఖ్య
గలవస్త్రమును మెల్ల♦గా దిగమ్రింగుచు, దీయుచునుండగా♦దీపనంబు
వెలుగు నపానమ్మ♦గండనాళముగుండ, వెడలింపఁ జైత్యంబు♦వెడలిపోవు
నది యభ్యసింపఁగా♦నక్షిరోగములు కా, సశ్వాసముఖరోగ♦చయము లడఁగు
గీ. గురుముఖంబుగ నీమర్మ♦మరసి ధౌతి,గజకరణి యన నొప్పు నీ♦కర్మ మొనర
నభ్యసింపఁగ వాయువు♦లన్ని తనకు, వశములై నిల్చుచుండుఁబో♦వారిజాక్షి.

వేంకటాచలమాహాత్మ్యము. ఆ ౬.

—♦ నిర్గుణము. ♦—

క. తాను పరధ్యానంబున, బూనుకయున్నపుడు మొదుటఁ♦బొడమిన దెల్లన్
గానవి తెలిఁగున విశ్వము, గానక మఱి విస్తరింపఁ♦గా నిర్గుణమౌ.
క. మది నిల్పి శోధఁజేసిన, తుది శబ్దముపైని వెలుఁగు♦దోఁచినయపుడే
యదిజొచ్చి యెఱుఁగఁడేమియు, నదియే నిర్గుణము పిదప♦నానంద మగున్.
క. లోకములో ముక్తికిఁ దా, నాకలములఁ దినఁగ నేల♦నన్నియు విడి ప్ర
త్యేకంబు నూరకుండిన, నాకాశాంతరమె నిర్గు♦ణార్థం బరయన్.

బృందావనవిహారము, ఆ 3.

—♦ కర్మము. ♦—

క. కర్మమునఁ బుట్టు జంతువు, కర్మముననె వృద్ధిఁబొందుఁ♦గర్మమునఁ జెడుం
గర్మమె జనులకు దేవత, కర్మమె సుఖదుఃఖములకుఁ♦గారణ మధిపా. 3474

భాగవతము, స్కం. 10 ప 856.

సీ. కర్మవశంబునఁ గామితార్థము గల్గుఁ, గర్మవశంబునఁ గలుగు శుభము
కర్మవశంబునఁ గలుగు సద్భావంబు, కర్మవశంబునఁ గలుగు జయము
కర్మవశంబునఁ గలుగు భోగంబులు, కర్మవశంబునఁ గలుగు భక్తి
కర్మవశంబునఁ గలుగు సుజ్ఞానంబు, కర్మవశంబునఁ గలుగు ముక్తి
గీ. కడఁగి కర్మవశంబునఁ గలుగు నియతి, గరిమ కర్మవశంబునఁ గలుగు బుద్ధి
ఘనత కర్మవశంబునఁ గలుగు విజయము, గలుగుఁ గర్మవశంబునఁ గార్యసిద్ధి.

విజ్ఞానప్రదీపిక, ఆ 1.

ఉ. కలువపులాలభంగి నలినప్రభవాండమునందు నెవనిచే
నిలిచె దశావతారవశనిష్ఠితుఁ డయ్యె మురారి యెవనిచేఁ
జెలువఁగ కపాలపాణుఁడయి భిక్షువుఁ డయ్యెఁ బురారి యెవనిచే
నల రవి యెవనిచేఁ దిరుగు నా ఘనకర్మము వంద్యమౌ కదా.

మ. ఖలునిన్ సజ్జనుఁగాఁగ మూర్ఖజను సంఖ్యావంతునింగాఁగ దా
యల సన్మిత్రులఁగా నగోచరము బ్రత్యక్షంబుగాఁ బ్రాణహా
లాహలంబైన మహావిషం బమృతముం గాఁ జేయు సత్పుణ్యము
జ్జ్వలనిష్ఠాధికివై భజింపుము వయస్యా వాంఛితార్థాప్తికిన్.

భర్తృహరిసుభాషితము, నీతి 93-94.

క. విను ప్రాక్తనకర్మఫలములు, దనకు వశము గాక పొందుఁ దఱితో వానిం
గనికొని తెరక మూఢుఁడు, దన కాపద యైనచోట దైవము దూఱున్.
గీ. కార్యఫలములయెడఁ దాను కర్తననుట, కడు నెఱుఁగమిఁ జూడ్వ తాను కర్త గాని
తనకు లోనైన కార్యజాతంబు నెల్లఁ జెడక ఫలియించునట్లుగాఁ జేయరాదె.
సీ. నీతిమంతులు ధర్మనిరతులు దక్షులు, నగువారు సేయు కార్యములు గొన్ని
సిద్ధిఁ బొందవు దుష్టచిత్తులు గ్రూరులై, చేయఁ గొన్ని విశేషసిద్ధిఁ బొందు
నూరక యుండంగ నొందుఁ గొందఱు విపులార్థముల్ గొంద ఱాయాసపడియు
నిష్ఫలారంభులై నిలుతురు గొందఱు, పేదవారికిఁ బ్రబలెల్లు వాదము
గీ. నర్థవంతులు కొందఱు నర్థి నధిక, దానములు ధర్మములు సుప్రీతములుఁ జేయఁ
బ్రజలు వృత్తికై విను పక్షిభంగి నున్న, కర్మఫల మాత్మతంత్రంబు గాక యుండు
క. పురుషునకు కర్మాధీనత, కలుగక తనవశము యైన నాపదలు రుజల్
మరణంబును నివి యేమియు, బొరయక యుండంగ బ్రదుకఁ బోలదె చెప్పుమా. [illegible]
ఆ. కర్మవశతఁ బ్రాణిగలుగు దేహము దేహ వర్తనంబు కర్మవశతఁ బుట్టు

దేహపాత మైన ♦ దేహస్థుఁ డగుజీవుఁ, డనుగుఁ గర్మవిహిత♦ మైనయొడలు.

భాగవతము, అగ. ఆ 5 పద్య 65, 67.

క. మొదలం బెట్టినయట్టిది, మొదలుచునె తొలుమేని కాల♦ముల నానార్థం
బులు సిద్ధించుఁ బ్రయత్నం♦బులు లేకయు నింత నిజము ♦ భూపవరేణ్యా.

గీ. అలఘుతపములు దొలుమేనఁ ♦ గలిగెనేని, వెదకికొని వచ్చు సన్నుదు♦విపులభోగ
ములు పురాకృతవృద్ధసే♦వల ఫలించు, బుద్ధికలిమియు విద్యలఁ♦బొలుచుటయును.

క. తొలుమేన నహింసాయుచు, గలిగిన దీర్ఘాయు వొందుఁ ♦ గారణఘాతం
బులు భూవర యివి యాపుణ్యములు లేమియు కీటులకును ♦ మూలం బగయున్.

భారతము, అను. అ 5. ప 430-433.

సీ. నలువకా శనిచేత ♦ యల్లఁత హరిశ్చంద్రు, మహిపాలమౌళికా♦మాలకొల్వ
రోహిణిభర్తకా♦రాహుచేఁబడుపాటు, పంచసాయకునకా♦భస్మమగుట
వనజసంభవునంత♦వానికా తలపోక, పాకశాసనునికా ♦ బ్రహ్మహత్య
యరవిందనేత్రుని♦కా బోయచేఁ జావు, వారునకా భిక్షాట♦నావసక్తి

గీ. ఘనుఁడు సామాన్యపాలుఁ♦డా తలంప, నుత్కటంబైన పత్నివి♦యోగదుఃఖ
మెంతవారికిఁగాని మ♦హీసురేంద్ర, కర్మ మనుభవనీయంబు♦గాకపోదు.

నిరంకుశోపాఖ్యానము, ఆ 4 ప 97.

♦ ఓంకారము. ♦

శా. కంటే న్నెమ్మదిఁ గంటి సద్గురుని నిం♦కన్ మేనిలోఁ బువ్వులా
టింటన్ బూజలొనర్తు నంచుఁ గర మ♦ర్థిన్ దేహి దా మున్నగా
ఘంటానాదముఁ జేసెనో యనఁగ నోం♦కారంబు హృద్వీథిమన్
మింటన్ మ్రోయుచుఁ దదారవంబు గతి యా♦మోదన్ విజృంభించుమన్.

సీతారామాంజనేయసంవాదము. ఆ 1 ప 119.

♦ ఆధ్యాత్మికాదులు. ♦

తే. అనఘ యాధ్యాత్మికంబును♦నాధిభౌతికంబు నాధిదైవికమునాఁ♦గలుగునట్టి
వ్యథలు తాపత్రయాఖ్యంబులై♦యఖిలజంతువులమహాదుఃఖములఁ బెట్టి♦యెల్లప్పు డుండు.

క. శారీరమానసము లన, నారయ నిరువెఱఁగులందు♦నాధ్యాత్మికమా
శారీరము రోగములౌ మ,హాశోకక్రోధమదము♦లగు మానసముల్.

క. ఇలఁ బశులవలనఁ బ్రాణికిఁ, గలదుఃఖము లాధిభౌతి♦కము లన వాత,
జ్వలనాదుల పీడల నొప్పలవడి యుండుటయె యాధి♦భౌతిక మయ్యెన్.

విష్ణుపురాణము, ఆ 8 ప 352-354.

—◆ పంచభూతములు. ◆—

గీ. అంబరము వాయువహ్ని దో◆యమ్ము ధరణి, భూతపంచకమిది క్రమం◆బున సహోత్థ
శబ్దసంస్పర్శరూపర◆సములు గంధ, సంయుతంబుగ భూతపం◆చకగుణములు. 3491

క. ఒనరఁగ నాకస మాదిగ, ననులోమముతోడ నిమ్మ◆హాభూతము లే
నును బుట్టి యొకటికొక్కటి, యనయముఁ బ్రతిలోమగతి ల◆యంబునఁ బొందున్.

భారతము, ఆర. ఆ ౪ పద్య 88-94.

—◆ అహింసాస్వరూపము. ◆—

మ. హరిక్కుం డెంతయు నోజతో దునఁగ సీ◆తాగ్రంబునం జోఁకి ప్రా
ణు లనేకంబులు సచ్చు హింస యది యా◆నో కాదో వేయేల మ
ర్త్యులు నేలం జరియించువోఁ బదములం◆ద్రొక్కంబడుం జెక్కజం
తులు హింసావిధి గాదనంగ వశమే◆దోషజ్ఞ యూహింపుమా. 3493

చ. సలిలము నుర్వి యాకసము◆సర్వము జంతుమయంబు గావునం
గలుగు నవశ్యమున్ సకల◆కర్మములందును హింస హింసనుం
దొలఁగిన దేహయాత్రయును◆దుర్ఘటమైనటు లుండు నింతయుం
దలఁపక హింస సేయ మని◆తారం చరింతురు కొంద రిమ్మహిన్. 3494

క. పనివడి యహింసవ్రతముగఁ, గొని వనమున నున్న మునుల◆కుం దొడరదె హిం
సనము తరుమూలఫలశా, కనిపీడన మదియు హింస◆గా దొకొ తలఁపన్.

క. హింస సేయనివాఁడు లేఁ◆డిజ్జగమున, నొక్కఁడైనను దనుతమ◆రోపినట్లు
హింసతెరవుల కెడగల్గి◆యేఁగవలయు, నదియ చూవె యహింస వా◆సత్తు లెల్ల

భారతము, ఆర. ఆ 5 పద్య 52–60.

చ. ఫలము దళంబునుం దొడిమఁ◆బాయుట రాలిన వానిఁ గొంచు నాఁ
కలి కెరసేసి గోరసము◆కార్యము నట్టుల నిర్వహించి బు
ద్ధులు వెలి లేక నిశ్చలతఁ◆దోయజపత్త్రనిభాక్షి చిత్రరూ
పులొకొ యనంగ నుందు రమ◆పూజ్యులు సూవె యహింసనాత్మకుల్. 3497

గీ. విధివశంబున మృతిఁ బొందు◆వివిధజంతు, నిచయ మం దనహంకార◆నిస్పృహుఁడైనఁ
బురుషుఁ గల్మష మేమియుఁ◆బొంద నేర, దెట్టు లంటేని విను మది◆యోర్పరింతు.

సీ. దివియులోఁ బడుఁ బ్రువ్వు◆దివియ యెత్తినవారిఁ, బాపంబు వొందునే◆చూపిదున్న
నాఁగేటిమొనఁ జచ్చు◆నానావిధప్రాణు, లన్నరుఁ బొందునే◆యఘము వారు

దపపనుల్ సేయ వి♦ధాతృవశమున న్రాయువు దెగినట్టిజం♦తువులు సద్భ
నేము సంపితి మని ♦ యించు కేనియు నహం,కారంబు వారికిఁగలుగ దట్లు
ఆ. గాన చూచె వారిఁ♦గల్మష మొందదు, పుణ్యపాపములకు ♦ బుద్ధిమూల
మని శివుండు మతియు♦నను హింసవోలె నై, యధికధర్మమైన♦విధము వినుము.

భారతము, అను. ఆ 5 పద్య 55, 58, 65.

ఉత్సాహ. ఈరు పేను నల్లి చీమ ♦ యీఁగ మొదలు జంతులన్
ఘోరసర్ప వృశ్చికాది♦ఘనవిషప్రదావళిన్
ఘోరమృగములన్ వధింపఁ♦గోరకునికి నాగమో
క్తోరుహింస సేయ రెండు♦నొప్పు నా యహింసరున్. 3501

సీతారామాంజనేయసంవాదము, ఆ 1.

ఆ. మానసంబుచేత ♦ మాటలచేతఁ గర్మంబుచేత నెపుడు♦ ప్రాణిహింస
సేయఁబూనువాఁడు ♦ చేరు దుర్గతులకుఁ, దగ నహింసపరమ♦ధర్మ మనఘ.
సీ. మశకకీటకదంశ♦మత్కుణప్రభృతిదు,ర్బలజంతుకులములఁ♦బరమకరుణ
రక్షించుసుకృతులు ♦ వీక్షింపరు దురంత,నరకముల్ తనుపాట్ల♦కొలఁకుఁ గవిసి
జలచరస్థలచరం♦బుల వధియించువా,రలు కాలసూత్రిసం♦ప్రాప్తులై ని
జాంగమాంసాశను♦లగుచు రక్తంబు ద్రా,గుచు మొత్తివెట్టుచు ♦ ఘోరనరక
గీ. నిలయములఁ బెద్దగాలంబు♦నిలిచి యడలి, స్థావరత్వము నొంది య♦త్యంతమూఢ
భావకలితతిర్యగ్యోని ♦ బహుశతముల, మొనసి జన్మించి కష్టంబు♦లనుభవించి.

జాహ్నవీమాహాత్మ్యము, ఆ 3. ప 26, 28.

—♦ మాంసభక్షణము. ♦—

గీ. వాజిమేధంబుకంటెను ♦ బూజనీయ,కర్మమందురు మాంసభ♦క్షణము విడుపు
వినుము చంపుటయును జంపఁ♦బనుచుటయును,గల్మషంబుల కెల్ల న♦గ్గలము లధిప.
క. పితృకార్యయజ్ఞముఖముల, శ్రుతిచోదితహింసఁ గీడు♦సొర సేరదు వి
ప్రహితగుణ మాంసముచవి గోరి తినం బ్రాణిఁ దెగటార్చు♦క్రియఁబాప మగున్.
క. తిను నమలినవాని నమలు, నని మాంసము తెలియఁగ జెప్పు♦నాగమములు గా
వున దద్భక్షణ ముడిగిన, ననఘ తపంబునకుఁ బోలు♦నది యొక్కండున్.
క. జనవర మాంసము చవిఁ గడ,చినచవు లరయంగ లేమిఁ ♦ జేసి చవి యెఱిం
గినవాఁ డది యుడిగిన నా,తని దేవసమానుఁ డండ్రు ♦ ధర్మవిధిజ్ఞుల్.
ఉ. మానను తాఁ దినుం గలదె ♦ మాంసము ప్రాణులచేతఁ గాక యా
త్మోన్నతుల నొందుచున్న దమ♦ మేనులు సోఁకినమాత్ర నెట్టుగున

గాని దలంపఁగా వలదె ♦ తా నది మానిన హింస లన్నియున్
మానవె యంచు నుత్తముఁడు ♦ మాంసము మాను దయార్ద్రచిత్తుఁడై. 3508

ఆ. మాంస మాను నతనికి ♦ మనుజేశ ప్రాణిసంఘాభిరతి దొఱంగు♦టగుటఁ జేసి
యట్టివాని కభయ♦మఖిలభూతంబులవలన నెపుడు నెందుఁ♦గలిమి నిజము.

క. స్వాయంభువుఁ డనుమనువును, నీయర్థము సెప్పె లోక♦హితముగ మార్కం
డేయాదులు మాంస ముడుగు,టాయుశ్శ్రీరూపకారి♦యగు నని రథిపా.

క విను మాంసము గోరునరుఁడు, దనుజుఁడ చూవె మును దేవ♦తలు మాంసంబుం
దిను టుడిగి కాదె దానవ,జనితభయముఁ బోవఁ ద్రోవఁ♦జాలిరి వత్సా.

క. తపముల దానంబుల బ్రహ్మపురనివాసంబు దప్ప♦దన రాదు జనా
ధిప మాంసము నములని పుణ్యపురుషునకు సులభ మందు♦రాసెల వార్యుల్.

గీ. అధిప యాషాఢముఖ్యంబు♦లైన నెలలు, నాలుగింటను మాంసంబు♦నమల కుడుగు
టాయురారోగ్యబలకీర్తు♦లనుఫలములు, నాలుగింటిని నిచ్చు న♦న్నరున కండ్రు.

ఆ. సగర నల దిలీప♦నృగ భగీరథ ముఖ్యనృపులు వార్షికంపు♦నెలలు నాల్గు
మాంసభక్షణంబు♦మానుట నుభయలోకంబులందుఁ బెంపు♦గాంచి రండ్రు.

భారతము, అను. ఆ 4 ప 293-302.

—♦ దైవపౌరుషంబుల తెఱఁగు. ♦—

క. విను పురుషుఁడు గావింపని, పనులకు దైవ మది యెట్లు♦ఫల మొసరించున్
జనములు గార్యము నడపఁగ, ననుకూలత నిచ్చుఁ గాక ♦ యర్థ్యఫలముల్.

గీ. పౌరుషమ్ము దైవంబుతో♦డ్పాటు లేక, ఫలము బొందంగ నేరదు♦ప్రాగ్వినిర్మి
తము సహకారి గాకున్న ♦ రిత్త నెల, వంధ్య మగుఁ గాక తా ఫల♦వంత మగునె

గీ. మేలు రెండులోకంబుల ♦ మేల తెచ్చుఁ, గీడు సేసినఁ దప్పదు ♦ కీడయగును
గాన పురుషవర్తనమున ♦ కానుకూల్యశీల మగు దైవ మది ఫల♦సిద్ధిఁ జేయు.

సీ. తాపసవేషంబు♦ధరియించె రాముఁడు, బంధనప్రాప్తుఁడై ♦ బలి యడంగె
వనవాసగతులైరి ♦ వరఁ బాండుతనయులు, యాదవు లన్యోన్య♦హతులఁ జనిరి
ఘోరదుర్దశఁ బొంది ♦ కుందె నైషధరాజు, శరతల్పగతుఁ డయ్యె ♦ శాంతనవుఁడు
వామనరూపంబు ♦ వాసుదేవుఁడు దాల్చె, దశకంఠుఁ డర్జును♦ధృతికి నోడె

గీ. సర్వమును దైవవశమున♦జరుగు జగము, గాన నేరక తాఁ గర్త♦గాఁ దలంచు
మూఢచిత్తుఁడు సుజ్ఞాన♦మూర్తియైన, పురుషుఁ డిన్నియు నెఱిఁగి సు♦స్థిరత నుండు.

పంచతంత్రము, నా. రా. సంధి. ప ౮౮౪.

చ. గగనమునన్ జరించు పత♦గంబు లగాధసముద్రవారిలోఁ
దగ విహరించుమీలు వల♦తండములంబడి చచ్చు నవ్విధిన్
దెగిచన స్థానశక్తి గల♦దే వల దేర్పడఁ జింత దీనికై
తెగుసెడ కొంతదవ్వయినఁ♦దెచ్చుఁగదా విధి దేహధారులన్. 3519

పంచతంత్రము, వేంక. ఆ 2.

గీ. దైవమునకంటె మనుజయ♦త్నంబె మిగుల, నధిక మటువలె గాకున్న♦నభిలషించి
దర్పకగురుండు మూఁడవ♦తారములను, వెలసి మానవుఁడై పుట్టి♦వేడ్క పడునె.

క. తానె స్వతంత్రుండైనను, మానవుఁ డిల నేలఁజచ్చు ♦ మసలక దైవా
ధీనము మృత్యువుపాశము, పోవనసాధ్యంబె కాల♦పూర్ణంబైనన్.

సీ. ఐశ్వర్యములు పెక్కు♦లనుభవింపఁగఁగోరు, బ్రహ్మకల్పంబులు♦బ్రతుకఁగోరు
సర్వసర్వంసహా♦స్థలము నేలఁగఁగోరు, చంచలాక్షుల సంత♦రించఁగోరు
గుఱుతుమీఱిధనంబుఁ ♦ గూడఁబెట్టఁగఁగోరు, కడు బుత్రపౌత్రులఁ♦గనఁగఁగోరు
కదలేనిగృహములు ♦ గట్టింపఁగాఁగోరు, గురుసరసాన్నంబు ♦ గుడువఁగోరు

ఆ. కట్టఁగోరు మేలు♦గడితంపుఁగోకలు, నలఁదఁగోరు మంచి♦కలపడములు
తాను దలఁచినట్లు ♦ దైవంబు సేయునే, మనుజయత్న మేడ♦ మంతు కెక్క.

క. తానతి విద్యామాన్యుఁడఁ, దానె సమర్థుండఁ బెక్కు♦ధనధాన్యంబుల్
తానె గణించితి ననుకొను, మానవుఁ డఖిలంబునకును ♦ మాధవుఁ డుండన్.

క. తనపదములు తనకరములు, తనమోహము తనమనంబు ♦ తనదైవముండన్
తన కింపగు పను లొనరుపఁ, దనకును శక్యములు గావు ♦ దైవకృతంబుల్.

యాజ్ఞవల్క్యచరిత్రము, ఆ ౬.

——♦ గ్రహాచారము. ♦——

గీ. వాతి విను గ్రహచారంబు♦హేతువులుగ, నశుభములు శుభములు నరుఁ♦డాచరించు
గ్రహము సేయించునే తాన♦ కాక చేఁత, కొడయుఁ డటు గాన ఫలములు♦ గుడువవలయు.

భారతము, అను. ఆ 5 పద్య 123.

——♦ మనోవాక్కాయకర్మలు. ♦——

సీ. పూనిని త్రివిధముల్ ♦ మానసవాచిక, కాయికంబులఁ బాత♦కంబు. లందుఁ
బరధనాపేక్షణ ♦ పాపానుమోదధర్మద్వేషదుఃఖములు ♦ మానసంబు
లనృతదారుణభాష♦ణాదులు వాచికములు వధంబును బంధ♦మును నభక్ష్య
భక్షణంబును నన్య♦భామారతము మద్యపానంబు మొదలైన♦పాపకృతులు

గీ. గాయకంబులు విను మధికం బసేయు, సాన చని దుష్కృతంబుల లోన నెల్లఁ
బానమున నిందతో వచ్చుఁ బ్రాణగోష్ఠములును జేటులు నరకాబ్ధి మునుఁగుచుండు

భారతము, అను. ఆ 5 పద్య 174.

—♦ పరోపకారము. ♦—

సీ. అమరేంద్రసంకటం బపార్థమై యొసఁగఁడే, యలయక తోలెమ్ము నాదధీచి
ప్రాణంబు లీఁడె తప్పక భోగిసుతునకై, యూహించి జీమూతవాహనుండు
నర్పింపఁడే కృతిమాంద జన్నిర్ఘుఁడై, చెక్కి మాంసం బెల్ల శిబివిభుండు
తివుఁ ద్రిలోకముల్ ధారగాఁ జేయండె, బలివామనుం డైన బల్లిదునకు
గీ. నోపి సత్కీర్తి కొఱకుఁ బరోపకారపరుల కొదవింపరానిది యెక్కుడు గలదె
తనువు పని యెంత ధర యెంత తనయుఁ డెంత, ప్రవరుకోర్కి గావింపు విఫుల వేణి.

సుదక్షిణాపరిణయము, ఆ 2 పద్య 62.

మ. చెవికిం గుండల మొప్పగాదు శ్రుతమే చేదమ్మికిన్ గంకణం
బు విభూషాఖ్యము గాదు దానమె మహిన్ బుణ్యాత్మునెమ్మేనికిన్
జవిలేపంబులు గావు సౌమ్యు లుపకారప్రౌఢియే నిక్కమౌ
లవితేజ ప్రాతిభ వైభవా సురభిమల్లా నీతివాచస్పతీ.

మ. జలజాతంబులు వేఁడెనే రవివికాసం బొందఁగాఁ జేయుఁ గ
ల్వలు ప్రార్థించెనె చందమామయను వేలం బొప్పరంజించు లో
కులు లంచం బిడిరే తటిన్ జలము మేఘుం డిచ్చుఁ బుణ్యాత్మకుల్
దలఁపన్ విశ్వహితక్రముల్ సురభిమల్లా నీతివాచస్పతీ.

మ. తమ కార్యంబు త్యజించి కూర్తురు పదార్థం బుత్తముల్ మధ్యముల్
తమయర్థం బెడఁబాయకుండఁ గూర్తురు పదార్థంబుల్ పరార్థంబు స్వా
ర్థముకై త్రుంతురు మర్త్యరాక్షసులు వ్యర్థం బన్ని యనార్థముల్
సమయం జేయు మనుష్యులే సురభిమల్లా నీతివాచస్పతీ. 8580

భర్తృహరిసుభాషితము, ఏ॥ ల॥ ప 62-64.

—♦ స్థానబలము. ♦—

క. వెలవెలఁబడఁ దప్పిన మిగులన్, బలుచన నఖదంత కేశమానవులపనుల్
దలపోసి చక్కిపంక్తులు, దొలఁగరు తమతావు లెంత దుర్దశలైనన్.

క. తనయున్న చోటనుండఁగ, ననుకూలతఁ గార్యసిద్ధు◆లగుఁ దగిన క్రియన్
వినుమేఁక పాదుగుచన్నుల, జనితంబగుపాలు గళము◆చన్నులఁ గలవే.
పంచతంత్రము, నా. సుహృ. ప 138, 139.

—◆ ఆశ. ◆—

క. ఆశయ యింద్రియజయము వి,నాశముఁ బొందించుఁ గావు◆నం దొఱఁగద తే
నాశను సౌఖ్యము నిచ్చు ని,రాశయ యని పలికి యట్టి◆దై విదిరించెన్.
భారతము, శాంతి ఆ 4 పద్య 19.

చ. పిసికితి దుగ్ధదుర్విషయ◆పిభ్రమయుక్తిఁ గులాభిమానమున్
బసచెడ సేవఁ జేసితి వి◆పన్నుఁడనై పరగేహసీమ వా
యసమువలెన్ భుజించితిఁ బ్ర◆యత్నము నిష్ఫలమై నశించె సం
తసపడ వుగ్రకర్మపిశు◆నత్వముఁ జూపెద వాశ యేటికిన్.
చ. నిధియనుశంక భూతలము ◆ నిచ్చలుఁ ద్రవ్వితి వావచే మహో
దధిఁ దరియించితిన్ శిఖరి◆ధాతువులూఁదితి గాఢుఁ గొల్చితిన్
వ్యథఁగొని ఘోరమంత్రజప◆మర్థి నొనర్చితి గవ్వయైన నే
విధమునఁ బొందనైతిఁ గద◆వే ముదమందఁగదే దురాశరో.
చ. పలుకులు పల్కుమాట లో◆కభంగి సహించితి చావ్వవారి లో
పలనె వారించి శూన్యమగు◆భావముఁ బెడఁబవ్వు నవ్వితిన్
బొలుపఱి విత్తజాడ్యహత◆బుద్ధుల కంజలిఁ జేసితిం గటా
తలఁకక యింక నేపనికిఁ◆దార్చెదు నన్ను మరాశ నీవిటుల్. 3586
భర్తృహరిసుభాషితము, ఏ॥ ల॥ తృష్ణా పద్య 2-4.

—◆ మాయాప్రభావము. ◆—

సీ. ఉన్నది లేదని ◆ యూహింపఁగా నేర్చు, లేనిది కలదని◆లెస్స నేర్చు
నజడంబు జడమని◆యరగడింపఁగ నేర్చు, జడ మజడంబని◆చాట నేర్చు
సుఖము దుఃఖంబుగాఁ◆జూపి చెప్పఁగ నేర్చు, దుఃఖంబు సుఖ మనఁ◆బోలుత నేర్చు
నిది యది గాదని ◆ యింపుగా నన నేర్చు, నిది యిది గాదని ◆ యనఁగ నేర్చుఁ
తే. బిదపఁ గలదియుఁ గలదు లే◆నిదియు లేదు, కదగియజడంబె యజడము◆జడ మజడమ
సుఖమె సుఖముతలంపన◆సుఖమసుఖము, అదిరొ యిదియిది యదియని◆యాడ నేర్చు
సీతారామాంజనేయసంవాదము, ఆ 8 ప 81.

—♦ వేదాంతము. ♦—

సీ. తనువను కానలో • దావలంబై యుండు, నరయ నహంకార • మను మృగంబు
పరగ వామ్యగములో • పల నాల్గు శునకముల్, కరణంబు లను వాని • గట్టిద్ద?
గొలుసుచునసు బాణ • కురియించి బిగబట్టి, వాయునిరోధంబు • వలలలోను
జేసి జ్ఞానమును సు • స్థిరదృష్టిఁ గీలించి, సరగసోహంభావ • శరము దీటి
గీ. కలితసద్ధైర్యమను కార్ముకంబు దొడిగి, వేద్యవేద్యవివేకంబు • వేఁటకాఁడు
నవసరిగోలవేసి జ్ఞా • నాగ్ని పండు, భక్తి భక్షింప బోయకు • ప్రభువు సేర్పె.?

ప్రభులింగలీల, పి. బస. ఆ 4.

—♦ వైరాగ్యము. ♦—

సీ. అనఘుకుసుమగుణం • బునకు బెట్టునికోటు, యీమణత్రయమున • కెదురుఁ జుక్క
చింతామహాంబురా • శికిని జెల్లెలికట్ట, రాగంబునకుఁ జేర • రానిచేటు
బలవదంతర్వైరి • ధులకును వేప్పత్తు, శ్రేయోవధూటికి • జీవగఱ్ఱ
చిత్తనైర్మల్యసం • స్థితికిని విడిచుట్టు, ప్రహ్లాదమునకును • బట్టుఁగొమ్మ
గీ. మాకు గుణరత్నములకు వి • హారభూమి, శమదమాదికములకును • సంశ్రయంబు
దైన్యగసమున కెడదవ్వు • హైన్యమునకు, నప్రదేశంబు వైరాగ్య • మతనిచూడ.

విప్రనారాయణచరిత్రము, ఆ 1 పద్య 84.

—♦ అద్వైతమతము. ♦—

క. సత్యము సత్యము సత్యము, నిత్యము యద్వైతమతము • నిరుపమసుఖరా
హిత్యము మోక్షశ్రీసాహిత్యము మీకెల్లసంద • యింపకుఁ డిఁకన్.

శంకరవిజయము, ఆ 2.

—♦ ఆత్మబుద్ధి. ♦—

గీ. ఆత్మబుద్ధి సుఖంబిచ్చు • నంతకన్న, గురువుసెప్పినసద్బుద్ధి • పరులబుద్ధి
కొదవ దెచ్చును స్త్రీబుద్ధి • కులముఁ జెఱుచుఁ, గాన నాబుద్ధివిని సిరుల • గనుము నీవు

దశావతారచరిత్రము, ఆ 4.

—♦ ఆత్మశక్తి. ♦—

క. చెడు నాత్మశక్తి యెఱుఁగక, కడు గర్వముతోడఁ గడిఁది • కార్యము సేయన్
దొడరి యవిచారమూఢుం, డడవిన్ గూపమునఁ బడిన • యంధుఁడుఁ బోలెన్.

క. విను శక్యమైనకార్యము, చనఁ జేయ నశక్యమైనఁ ♦ జనునే చేయన్
వననిధిపై శకటంబును, నొనరంగా మిట్టనేల♦నోడయుఁ జనునే. 3513

పంచతంత్రము, దూ॥ నారా.

—♦ ఎఱుక. ♦—

సీ. రాజేంద్ర విను మనః♦ప్రాణంబు లాత్మగా, దిన్నిటి నెఱిఁగెడి♦యెఱుక యాత్మ
పుత్త్రమిత్త్రకళత్త్ర♦భూముఖ్యాదు లాత్మగా,దిన్నిటి నెఱిఁగెడి♦యెఱుక యాత్మ
తాపత్రయంబులు ♦ తలఁపులు నాత్మగా,దిన్నిటి నెఱిఁగెడి♦యెఱుక యాత్మ
యష్టాంగయోగాది♦నిష్ఠలు నాత్మగా,దిన్నిటి నెఱిఁగెడి♦యెఱుక యాత్మ
ఆ. యట్టి యాత్మ నీవు♦యఖిలంబులును నీవు, నీవు నే నటన్న♦భావ మీవు
గాన నేర లేదు ♦ కైవల్యపదమార్గ, మేనటంచుఁ దలఁచు ♦ నెఱుక నీవు.

శ్రీరామస్తవరాజము, ఆ 3.

—♦ నియమము. ♦—

సీ. నియమంబు వాఙ్మనో♦నియమంబు శారీర,నియమంబు నింద్రియ♦నియమ మగుచు
నియమంబు గురుభక్తి♦నియమంబు సత్కర్మ,నియమంబు నాచార♦నియమ మగుచు
నియమ మాత్మజ్ఞాన♦నియమంబు నధ్యాత్మ,నియమంబు సంతుష్టి♦నియమ మగుచు
నియమంబు సద్గోష్ఠి♦నియమంబు దైవిక,నియమంబు నాత్మైక♦నియమ మగుచు
గీ. నియమమతులితసద్భావ♦నియమ మగుచు, నియమమసదృశమోక్షార్థ♦నియమ మగుచు
నియమమనుపమచిద్ధ్యాన♦నియమ మగుచు,నియమమాత్మానురాగస♦న్నియమమయ్యె.

విజ్ఞానప్రదీపిక, ఆ 2.

సాముద్రికము

గీ. తిర్యగూర్ధ్వంబు గొలువంగ♦దేహయష్టి, యెవ్వనికి వ్రేళ్లు నూఱును నెనిమిదియగు
మానమున వాఁడు ధరణిసా♦మ్రాజ్యపట్ట,బంధయోగ్యుఁడు భాగ్యవై♦భవముకలిమి
గీ. ముక్కు భుజములు లోచనం♦బులును జాను,హనువులును నైదుదీర్ఘంబు♦లగుట మేలు
మెడయు జంఘాయుగంబును ♦ మేహనంబు,హ్రస్వములు గాఁగవలయు భా♦గ్యాన్వితునకు
గీ. నాభిరంధ్రంబు సత్త్వకం♦ఠస్వరములు, మూఁడు నత్యంతగంభీర♦ములుగవలయు
నంగుళీదేశజత్రుత్వ♦గంఘ్రిగుల్ఫ,పంచకము సూక్ష్మమైయుండు♦భాగ్యనిధికి.
గీ. కరములును గుక్షియును గటి♦స్కంధములును,ఫాలమును మోము నున్నతి♦వడయవలయు
హస్తరేఖాద్యగంతజి♦హ్వాధరోష్ఠ,తాలునఖములు గెంపైన♦ధన్యుఁడతఁడు.

గీ. కటియు వక్షస్థలంబును♦నిటలతటము, విస్తృతము లెవ్వనికి వాఁడు♦విభుతఁ గాంచుఁ
బదము గోమల మయ్యును♦బాణికరిశ, మయ్యు నైశ్వర్య మొసఁగు మ♦హానుభావ.

గీ. తొల్చు నెవ్వఁడు భ్రూలతాం♦తరమునందు, వర్తులంబైన దక్షిణా♦వర్త రేఖ
యాతఁ డేకాతపత్త్రమా♦నట్లు గాఁగ, ధరణిరాజ్యంబుఁ బాలించు♦ధన్యచరిత.

క. కమలోదరారుణములై, సమగుల్ఫములై మృదుత్వ♦సంయుక్తములై
విమలారుణనఖరములై, చెమరింపనియడుగులొసఁగు♦సిరి మనుజులకున్.

సీ. లింగంబు కృశమైన♦లెస్స మూత్రము దక్షి, ణావర్తనిస్సృతం♦బైన మేలు
మధుగంధమైనను ♦ మత్స్యగంధంబైన, నింద్రియంబు శుభంబు♦నీనఁ జాలు
గంతనిర్హ్రాదంబు ♦ క్రౌంచదుందుభిఘోష, గంభీరమగుట సౌ♦ఖ్యప్రదంబు
చతుష్క నీనిక♦సరఘామధుచ్ఛాయఁ, బింగళంబై యిచ్చు♦మంగళంబు

గీ. హస్తమిరియించిపట్టిన♦యప్పుడు కదిసి, యంగుళులు రంధ్రహీనంబు♦లయ్యెనేని
నతనిఁ గల్యాణలక్షణా♦న్వితునిఁగాఁగఁ, జెప్పు సాముద్రికజ్ఞాన♦సిద్ధబుద్ధి

కాశీఖండము, ఆ 4 ప 24-32.

—♦ స్వప్నఫలములు. ♦—

ఆ. స్వప్న మనఁగ సుప్త♦జనముమనశ్చేష్ట. యదియుఁ గాంచునొగిన♦నాగతములఁ
గాన కలలు సూచ♦కము లగు భావిశు, భాశుభోదయముల♦కనుచుఁ జెన్న.

భారతము, అను. ఆ 5 పద్య 154.

క. మనమున విషయేంద్రియముల, పనులూహంజేసి కర్మ♦ఫలములచేతన్
దనివొందక నానావిధ, జనితములగుచున్న యదియ ♦ స్వప్నం బరయన్.

విజ్ఞానప్రదీపిక, ఆ 2.

క. పాయసముం గలలో భూ, నాయక భోజనముసేయు♦నరులకు నంతే
శ్రేయస్కరమని స్వప్నా, ధ్యాయంబునఁ జెప్ప విందుఁ♦దజ్ఞులచేతన్.

శకుంతలాపరిణయము, ఆ 1.

సీ. బూకువానరముల♦నెక్కి పాడుచుఁ దాన, కాలునిదెసకేగఁ♦గంటి ననియుఁ
దనమూలమున బొగ్గు♦లును శిరోజంబులు, నుముకయు భక్షించు♦చుంటి ననియు
నగ్నుఁడై జైనస♦న్న్యాసి నవ్వుచు మ్రోల, గంతులు వేయంగఁ♦గంటి ననియుఁ
దైల మాపాదమ♦స్తమునందు వడియంగ, నుర్విపై నిద్రించు♦చుంటి ననియు

గీ. నతిభయంకరమూర్తులై♦యస్త్రధరులు, జాలఁగొని రువ్విరనియును ♦ నీలిచీర
కాంతబడిదక్షిణమువోవఁ♦గంటి ననియు, స్వప్నమునఁ గన్నవారికిఁజావు ధ్రువము.

జైమినిభారతము, ఆ 8 పద్య 103.

——♦ మరణచిహ్నములు. ♦——

సీ. పురుషు హిరణ్మయుఁ♦ డరుఁ డెవ్వఁ డుత్తరమునఁ గాంచు దక్షిణ♦ముఖత నుండ
నతనికి వర్షత్రి♦యమున మృత్యువు వచ్చు, రవిమండలంబుని♦ష్ప్రభము గాఁగఁ
గనిన రెండేఁడులఁ ♦ గౌముదిఁ దననీడఁ, దూఁటు సూచిన నొక్క♦రూఁటు నది వి
హాళి నైయున్న షణ్మా♦సమాత్రంబునఁ, గర్ణముల్ గరములఁ ♦ గదియ మూసి
ఆ. కొనినయపుడు మ్రోఁత♦ వినకున్న నెలనాళ్లఁ, గర్ణములును నాసి♦కయును జిహ్వ
గదల వికృతవర్ణ♦కత పండ్లఁ గన్నులఁ, గలుగ నాఁడ మరణ♦ మొదవు నండ్రు.

భారతము, అను. ఆ 3 పద్య 204.

సీ. ధ్రువమండలమున న♦రుంధతిఁ గనుశక్తి, గంటికిఁ గలుగంగఁ ♦ గానకున్న
ముక్కున వలపటఁ ♦ జెక్కువాసినయట్లు, దోఁచినఁ బూర్ణచం♦ద్రుండు తుటినుఁ
డై కాన వచ్చిన ♦ నాయువు సంవత్సరంబుఁ గడచను♦ రాజముఖ్య
కాంతి దొల్లిటియట్లు♦గాక యంతయు నెక్కుడైనను గడుఁ జెడ్డ♦నట్లు ప్రజ్ఞ
గీ. క్రొత్త గాఁబెద్దదైనను♦ గొంచెమైన, నాలునెలల మరణదశ♦యగుట గలుగు
నిందుమండలమున రవి♦యందు నడుమఁ, దెఱపి గాంచినఁ దెగు నేడు♦దివసములకు.
క. విను గుడిలో నున్నసమయమున సురభిద్రవ్యములను♦బోల వల్చుట గ
ల్గిన నాలుదివసములఁ గల్గును మృత్యుసమాగమంబు ♦ గుణరత్ననిధీ.
గీ. ముక్కు వ్రాలుట కర్ణముల్♦ మ్రొగ్గఁబడుట, రదనవైవర్ణ్య మక్షివి♦రాగభావ
మంగమతికృష్ణమగుటుల్ల♦ మదరఁ జెడుట, సూచకములు సద్యోమృత్యు♦గోచరతకు.
గీ. కారణము లేక దాపలి♦ కను ద్రవించు, నెత్తిచక్కటి ధూమంబు♦ నెగయు నప్డ
మరణదశ యావహిల్లెడు♦ మానవునకు, జనకనృప యివి బ్రహ్మ సె♦ప్పినవిధములు.

భారతము, శాంతి. ఆ 6 పద్య 126-129.

సీ. పలుకులు దొట్రిలు ♦ నెలుఁగు సన్నంబగు, నలత దేహంబున♦ నగ్గలించుఁ
గంపించు సకలాంగ♦కములు నాఁకలి చెడు, దాహంబు పొడముస♦త్వంబు పొలియుఁ
బరవశత్వం బంతఁ♦ బొడిల్లుఁ జచ్చిన, వారితో భాషించు♦ నోరలాల
దొరుగుఁ విషర్ణంబు♦ దోఁచుఁ జేతులు కాళ్లు, మిగుల శైత్యములగు ♦ మీఁదుచూచు
గీ. ముక్కు గర్ణయుగంబును♦ ముణిఁగివచ్చు, మర్మముల్ చించు నింద్రియా♦మయము పెరిగి
అంపములచందముల విదా♦రింపుచుండు, మరణ మాసన్నమైనను♦ మానవునకు. 3563
సీ. ధ్రువవసిష్ఠారుంధ♦తులఁ దనుచ్ఛాయయుఁ, గానని వాఁ డేఁట♦లోనఁ గడచు
గిరజాన్వితాగ్ని ని♦ష్కిరణాక్కఁగను వాఁడు, మడియుఁ నేకాదశ♦ మాసములకు

బనిలేనిపనిబక్క ♦ బలిసినబొసుకఁ జిక్కినవాఁడు దెగు నెల ♦ కెనిమిదింట
నడుగుచొప్పనఁ బార్ష్ణి ♦ యొంటఁ బ్రేళ్లయినఖం, డితమైనవాఁ డేడు ♦ నెలలఁ దప్పఁ

గీ. గాత్రియైన గ్రీవైన నం ♦ లూక మైనఁ, నెత్తి సోకినవాఁ డాఱు ♦ నెలలఁ గడయు
స్నానమర్దనవేళల ♦ మేనిచర్మ, ముదరువాఁ డైదునెలలకు ♦ నంతరించు.

క. తననీడ వేఱె యొకలాగున నుండినవాఁడు నాల్గు ♦ నెలలకు నీల్గున్
ఘనరహితమైనమెఱపు జ, మునిదెసఁ గనువాఁడు నాలు ♦ నెలలకు నీల్గున్.

క. తనబింబ మద్దమునఁ జూ, చినఁ దల లేకున్న వాఁడు ♦ చెల్లును రెన్నె
ల్లను తనతనువు గమరువల, చినపక్షములోన వాఁడు ♦ జీవముఁ దొఱఁగున్.

గీ. జలకమాడినయవయవ ♦ ములకు మించి, హృదయమధ్యంబు జివ్వని ♦ యుండెనేని
నీరుఁ గ్రోలినదాహంబు ♦ నిలువదేని, వాఁడు వేంచేయు నీరైదు ♦ వాసరములు.

క. మనుజులతోఁ జనములలోఁ, దనరూపముఁ గానకున్నఁ ♦ దన వీనులలో
నను వ్రేళ్లువెట్టిమూచిన, ధ్వని వినఁబడకున్న వాఁడు ♦ తడయక పొలియున్.

జైమినిభారతము, ఆ 8 ప 98-105.

—♦ గ్రహములు. ♦—

సీ. నిద్రించుతఱినొండె ♦ నెఱయ మేల్కనియున్న, తఱినొండె సురసము ♦ దయముఁ గాంచి
బ్రమసినపలుకులు ♦ వలుకుమానవుఁ బొందు, నదియ దేవగ్రహ ♦ మని యెఱుంగు
నదిశయానుం డయ్యు ♦ నాసీనుఁ డయ్యుఁ బి, తృశ్రేణిఁ గని యున్మ ♦ దించెనేని
నది పితృగ్రహము భ్రాం ♦ తాత్ముఁ డైనరుఁడు గం, ధర్వులఁ గని వగాం ♦ ధర్వమనియుఁ

గీ. బరఁగు గ్రహము సోఁకదికాల ♦ పర్యయమునఁ, గదిరి భ్రమియించెనేనియు ♦ తుగ్రహంబు
వాతపైత్త్యాదివికృతుల ♦ వలన బుద్ధి, దప్పుటయు నొక్క గ్రహవైకృ ♦ తంబ యందురు.

క. విను డెబ్బదియేండ్లగుదాఁ, కను మానవులకు గ్రహోప ♦ ఘాతంబులు గ
ల్గు ననంతరంబ గ్రహముల, పని వలవదు ముదిమి యెల్ల ♦ పనులకుఁ జాలున్.

క. నియతి గలిగి యింద్రియముల, జయించి శుచులైనశాంతి ♦ సంపన్నులకున్
భయ మొనరింపఁగ లే వ, వ్యయపుణ్యగ్రహము లేయ ♦ వస్థలయందున్.

ఆ. ఆదిదేవుఁ డగుమ ♦ హాదేవుమీఁద నె, వ్వానిమనసు భక్తి ♦ వైభవమున
నల్లుకొన్న నతని ♦ నెల్లకార్యముల డ, గ్గఱవు సూవె గ్రహవి ♦ కారకృతులు. 3572

భారతము, ఆర. ఆ 5 పద్య 253-257.

పక్షిశకునలక్షణములు.

సీ. మనుజుండు పక్షికి♦నర్చనఁ జేసియున్నచో, నొప్పుగా నది పేర్చి♦తోఁ బ్రాగ్గేని
కుజశాఖ దిగివచ్చి♦కూర్చున్నయామ్రాని, వలపలదిక్కున♦నిలిచెనేని
మూత్రంబు విడిచిన ♦ ముదముతో శాంతపు,దిక్కునన్న యా♦దిశను విడిచి
యన్యదిక్కున కేఁగి ♦ యటులుబ్బియాడిన, క్షితిజంబునకుఁ బ్రద♦క్షిణము గాఁగ
తే. వచ్చెనేనియు వర్షం బ♦వశ్యముగను, వచ్చు మఱియును దలఁచిన♦వాంఛితంబు
లెల్లఁ జేకూఱు నిది తథ్య♦మెంచి చూడ, కలితకీర్తి ప్రకాశ వేం♦కటమహీశ.
గీ. పక్షి మొఱలించుచోటను ♦ బైకి కంటె, కంటిపై తాలిపై నీరు♦వెంట నిడిన
వానియండంబు లాగి చేసి♦యైనఁ జాల,వాన గలదని చెప్పుఁడు♦భూమి పతికి.
చ. పనివడి వానకై నరుఁడు ♦ ప్రశ్న మొనర్పఁగఁ బక్షియుండునో
చనునో యటుంచు మున్న తరు♦శాఖను నిల్చిన వామభాగమం
దెనయఁగఁ జేష్టఁ జేసినను♦హీజము దాపటి కేఁగినం గనుం
గొనమతిశుద్ధనైన మతి♦కుంభిని చెప్పుఁడు వాన లేదనన్. 3573

శెట్టుపతశాస్త్రము, ఆ 1 ప 68-75.

గోశకునలక్షణములు.

సీ. భక్తితో నాషాఢ♦బహుళనవమినాఁడు, మొదలింటి జామున♦మొదవుగముల
నర్చించి రెండవ♦యామంబున నరుండు, తనకోర్కె ఫలియించు♦ననఁగ నవ్రతే
పాడియావైనను బలుమూపురముగల్గు, వృషభమైనను ముంద♦వడరెనేని
వానలు గురియు న♦వారిగాఁ గడు లెస్సఁ, బండు సస్యంబులు ♦ బహువిధముల
తే. మేదినీస్థలి నర్థస♦మృద్ధి గలుగు, నఖిలజనులకు నారోగ్య♦మతిశయిల్లు
వాంఛితార్థంబు లీడేరు♦వరుస మఱియు,నృపుల కాహవ మసెఁ జాల♦చెప్పఁ డిలను
ఉ. ఆల గమి న్నరుండు తగ♦నర్చనఁ జేసినవేళ నెల్లనై
చాలఁగఁ గుంటి గ్రుడ్డియును ♦ జాపిరిబొందినబక్కయాత్మకే
దాలసవృత్తి నెద్దయిన ♦ నావయినన్ గమిబాసి వచ్చినన్
గూలుఁ దెవుళ్లచేతఁ బ్రజ♦క్షుభిని వానలు లేవు తన్మహీ
పాలుఁడు హానిఁ జెందు నని ♦ భాగుగ చెప్పుఁడు మేదినీస్థలిన్. 3578
గీ. వేడ్క నావుల నర్చించు♦వేళ నలుపు, నెఱుపు గల గొడ్డుటావు దా♦నెసఁగ ముంద
నడరెనేనియుఁ గొద్దిగా♦వృష్టి గురియు, రచితసంస్కృతవేంకట♦రాజచంద్ర.

శెట్టుమతశాస్త్రము, ఆ 1 ప 65-67.

వృక్షపుష్పఫలలక్షణములు.

గీ. అపవిత్రంగాదు కేలయు♦వనము కుసుమ,పూచెనేనియుం ముద మగు భూమిప్రజకు
నలిని బూచినద్విజులకు♦త్పలముపూయ,క్షత్రియులకంద్రుజయము వేం♦కటనరేంద్ర.
గీ. జమ్మి చంద్రులు గాచినఁ♦ జాలపంట,గలుగు వేములు లెస్సగాఁ♦గాచెనేని
రోగములు లేవు ప్రజలకు♦భోగ మమరు, మిహిరసంకాశ వేంకట♦మేదినీశ.
సీ. కమగొన మోదుగు♦ కాయలో గింజలు, గట్టిగా మూడు జూ♦పట్టెనేనిఁ
క్రమముగా వార్ద్రాది♦ కార్తులు పదువాల్గు, నన్నియు వర్షించు♦ నదియె గాక
మొదటిగింజయయున్న♦మొదటికార్తులయందు, నడిమిగింజయయున్న♦ననువుమీఱ
నడిమికార్తులయందుఁ♦ గడగింజ యుండినఁ, గడకార్తులందును♦గలుగు వాన
తే. అందు నేగింజ కడుకొంచె♦మయ్యెనేని, తబకమై యుండెనేని త♦త్కార్తులందు
నల్పవర్షంబు గురియునం♦డ్రార్యజనులు, కాంతినిర్జితచంద్ర వేం♦కటనరేంద్ర.
సీ. మఱ్ఱి యొద్దియు నిప్ప♦ మారేడు నేరేడు, మెంతి గోధుమలును♦ మినుము యవలు
కవిరియు నడవిలోఁ♦ గలచెట్లు గాచిన, రెట్టిఁ డల్పమసెను♦ బృథివిఁ బంట
కొడిసె బూచిన రుజ♦బొడము భూజనులకు, కడిమి గాచిన వాన♦కడచు యగును
జీడి గాచిన భీతి♦ సిద్ధించు నాగకేసరులు గాచిన వాంతి♦ సంభవించు
బిల్లు గాచిన నగ్ని♦భీతి సంధిల్లును, వెలగ గాచిన గాలి♦ గలిగియుండు
బుడమలు గాచిన♦ భూమిపాలపులకు, దళవాయులకును ప్ర♦ధానులకును
తే. దళములకుఁ జాల నన్యోన్య♦ కలహ మొదవు, నేచి బొద్దుగ దిరిసెన♦ పూచెనేని
పంట లల్పంబు లనిరెమెన♦ బ్రాజ్ఞుఁ డగుచు, నేర్పుమీఱఁగ రెట్టకం♦దర్పుఁడిలను.

రెట్టమతశాస్త్రము. ఆ 1 ప 59-64.

మేఘవిషయము.

క. తరులవలె మేఘ మున్నను, విరివిగఁ దళుకెచ్చి తెల్ల♦విధముగ నున్నన్
ధరవర్షప్రదమగునని, గురుతరముగఁ బల్కె నయ్య♦ క్రూరవిదారా.
సీ. మఱియు మేఘము జూడ♦ మంచంబువలె కుంభి, కుంభంబురీతి సిం♦గంబుకరణి
చామరంబులతీరు♦ చంద్రబింబముసౌరు, గోపురంబులు వెండి♦కొండలగతి
కొలనులు చెఱువులు♦ గొడుగులు మకరముల్, దేవవిమానముల్♦దీటుగాను
శృంగారవనములు♦ చెలువమౌ కృత్తుల, విధము శంఖచయంబు♦ వృషభములుగఁ
ఆ. గడిమి రాక్షసాళి♦గతిఁ గానుపించిన, వర్షమునకు హేతు♦వగుచునుండు
గానఁ దెలియుమిటులఁ♦గడుఁ బ్రేమననిపల్కె, సుఖమొసంగు మయ్య♦నుబ్బరాయ.

సీ. అరుణమేఘంబునం ♦ దల్పవర్షానయు, మేఘంబు గిరులందు ♦ మేయుచున్న
మెఱుపు గాన్పించిన ♦ ధరను వాయవ్యమం, దీశాన్యమందున ♦ దిటవుగల్గి
మెఱుపుతోఁ గూడియు ♦ మతిభానుఁ దుండఁగఁ, బూర్వపశ్చిమదిశల ♦ పూర్తి విరాఱ
మెఱుపు గలిగి హోమ ♦ మేఘంబు గానున్నఁ, దటతటగతిమబ్బు ♦ పరగదానిఁ
ఆ. గాంచ దానిపైనఁ ♦ గాంచనవర్ణమై, మేఘ మున్న వర్ష ♦ శ్లాఘనీయ
మైనహేతువనుచు ♦ వైరంబుగాఁ బల్కె, సుఖ మొసంగు మయ్య ♦ సుబ్బరాయ.

రెట్టమతశాస్త్రము. ఆ 5 ప 39_41.

—♦ ఉఱుము విషయము ♦—

ఆ. బండి శాయ విధము ♦ దండి పందులు రొప్ప, కరణి ఘంటరథము ♦ ఖరముల ధ్వని
గాను నుఱిమెనేని ♦ వాన శూన్యంబని, పలికె గురువరుండు ♦ పవనభక్ష. 3582

రెట్టమతశాస్త్రము. ఆ 5 ప 42.

—♦ మెఱుము విషయము ♦—

సీ. వన్నెపరిత్యక్తమై ♦ వడిమీఱ మెఱసిన, వాయువు ప్రబలును ♦ వాన యొసఁగ
నెఱుపుగా మెఱువంగ ♦ వర్షంబు దనరారు, కలహము లొనఁగూడు ♦ గలవుమిగుల
విరువున నారుద్రి ♦ వరుపుఁగాఁ దోఁచిన, వర్షంబు మించునీ ♦ వసుధలోన
దిరిసెన ములకపూ ♦ తెఱఁగున రాకేంచు, విధము మెర్వఁగ వాన ♦ విస్తరించు
ఆ. పొంగుతవుడు భసిత ♦ పోలిక మెఱసిన, వెనుకఁ జిక్కె వర్ష ♦ మనువుపడును
యిట్లు దెలియఁ దనుచు ♦ యిలలోన వినఁబల్కెఁ, జూడు మయ్య కరుణ ♦ సుబ్బరాయ

—♦ విత్తనములు చల్లుట ♦—

గీ. హస్త మృగశీర్ష మఖలయం ♦ దాధనిష్ఠ, రేవతీ తార నుత్తరా ♦ త్రితయమునను
ధరణి విత్తిన ధాన్యముల్ ♦ తగ ఫలించు, నిశ్చయం బిది వేంకట ♦ నృపవరేణ్య.
గీ. రూఢి పుష్య పునర్వసు ♦ రోహిణులను, మహిని విత్తిన వరియుఁ జా ♦ మయును సెనఁగు
నరయ మూలన్ధమున విత్తి ♦ నట్టిపైరు లన్నియు ఫలించునని రెట్టఁ ♦ డధికముగను.
గీ. సరగ పుబ్బను విత్తిన ♦ సమసిపోవు, హార్ద్ర విత్తఁ దెవులుచే ♦ నణఁగిపోవు
చిత్త విత్తిన వేవేగఁ ♦ జెరుచ ముడుత, లనియె రెట్టఁడు సకలవి ♦ ద్యావిదుండు.
గీ. హస్తనక్షత్రమున పెస ♦ లార్ద్ర నువ్వు, లచర నలమూలతారక ♦ యందు కంది
యును ననూరాధ నూలు వి ♦ త్తిన ఫలించు, వినుము వేంకటనృపవర్య ♦ వినుతశౌర్య.
క. అల యశ్వినంను సెనగలు, నల పూర్వాషాఢలోన ♦ నలచందలు డా
దలపొసఁగూడఁగ విత్తిన, ఫలియించును వేంకటాద్రి ♦ పార్థివతిలకా. 3588

క. కోరినయుత్తరయందున,నూరాధను మూల రోహి♦ణుల రేవతిలోఁ
బైరులు బెట్టుట యుత్తమ,మారసి చూడంగ వేంక♦టాద్రినృపాలా.

క. మఱియుత్తరయునురోహిణి, వరుస ననూరాధనంత్య♦ వరబుధులునన్
ధర జొన్నపైరుఁ బెట్టుట, వర ముత్తమ మనెను శెట్టి♦కవివరుఁ డధిపా.

గీ. అశ్విని ధనిష్ఠ శతతార♦ యాశ్రవణము, మఱి పునర్వసు లెంచంగ♦ మధ్యమమును
బృగ్విలోపలఁ బైరులు♦ పెట్టఁగును, నిజము కొండ్రాజువేంకట♦ నృపవరేణ్య.

గీ. జ్యేష్ఠయు విశాఖ కృత్తిక♦ చిత్త యార్ద్ర,భరణి పూర్వత్రయంబునఁ♦ బైరు లిడుట
నరసిచూడంగ విఫలంబ♦నఁగఁబరగు,వితతనయసాంద్ర కొండ్రాజు♦వేంకటేంద్ర.

సీ. తొలుతగంధాక్షతల్♦ ధూపోపహారముల్, గొబ్బుజడ్డిగమున♦ గొనఁగవలయు
వర్షంబుతో జొన్న♦లాదిగా ధాన్యముల్, విత్తిన ఫలియించు♦ వెలితిలేక
విత్తుచుండెడివేళ♦ వేగపగ్గంబైన, మోకువైనను వెస♦ముఱిగెనేని
యెద్దులు రొప్పగ♦ నెద్దులు పడెనేని, యలపంటరాచకా♦ర్యములచేత

తే. జెడును మునుయెద్దు పడినదో♦షంబుచేత, చోరులకు నైన యనువునఁ♦ జేరుగాని
తగులునా కాపుతమ్మున♦ దళము మీఁదఁ, గల్గుహానియనెను శెట్టి♦ఘనుఁడు మహిని.

సీ. విత్తుచుండెడివేళ♦ వినువైడికంటెదా, పలరొప్పి నిలిచిన♦ వలపటికిని
గాడిదముంగిస♦ కాకంబు వోయిన, శునకంబు వామది♦క్కునకుఁ జనినఁ
జెలఁగి పుణ్యాంగనల్♦ సేసలుచల్లిన,ముదమున వేదముల్♦ చదువుచున్న
విత్తైనునప్పుడు♦ వృషభంబు లెడముగా, జాలువాటిన మఱి♦ చాలు దరిగి
వచ్చునో నెద్దులు♦ వలపల దిరిగియు, వచ్చిగీములుజేర♦వచ్చుతతిని
ధాన్యంబుఁబొప్ప నవ్వారిగాఁ జై రవ,శ్యంబును ఫలియించు♦ చక్కఁగాను

తే. శెట్టి కవివర్యుఁ డీరీతి♦ మట్టుదెలిసి, గట్టిగాఁ బల్కె నిలలోన♦ దిట్టుఁ డగుచు
సరసు లెల్లను విని చాల♦ సంతసింప,నర్థికల్పకవరవేంక♦టాద్రివర్య.

——♦ వరిచేనుకోత ♦——

సీ. కోరిపండినపంటఁ♦ గోయఁ బోయెడువేళ, వలపటఁ గాకంబు♦వచ్చి మఱియు
బత్తుపత్తున యమ♦భాగంబునందునఁ, జేష్టలు గావింపఁ♦ జేనికట్లు
మేటియేనుంగులు♦ మించుటద్దంబులు, ననఁటికంబంబులు♦ నట్లు పూర్ణ
కలశంబులును వన్నె♦గట్టినకోకలు, వీక్షింప ధాన్యసు♦వృద్ధి మఱియు

తే. నట్టి ధాన్యంబు లలయుట♦లంతలేక, యిల్లు చేరును గాఁపుల♦ కింపు మీఱ
రసికమందార పెదతిమ్మ♦ రాజుమార, వేంకటక్ష్మాప సర్వది♦గ్విదితభూప. ౧౮౯౯

గీ. సైరఁ గోయు, బోవ ♦ శాటింప విధవ కుం,దేలు నగ్ని కసవు ♦ తెలికజాతి
వారిఁ జూచి రేని ♦ వారికి నాపంటు, దక్క దనిరె రెట్టఁ ♦ ముక్క విూఱ.
రెట్టమతశాస్త్రము. ఆ 3 ప 2-28.

—♦ గ్రహణము ♦—

సీ. ఫణిరాజు తల్పంబు పైఁ బద్మనాభుండు, తిన్నగా శయనించు ♦ వన్నెఁ దెగడి
తనరు శ్వేతద్వీప ♦ మున గాఢతమి నొక్క, దెసనుండి పర్వేడు ♦ పస హసించి
క్రమమునఁ బుష్పగు ♦ చ్ఛము మీఁద మగతేటి, మొత్తంబు వ్రాలెడు ♦ వత్తు మీఱి
హిమశైలతుంగశృం ♦ గమున నీలాభ్రంబు, పర్యాయమునఁ గప్పు ♦ భాతి మెఱసి
గీ. సారకర్పూరడిండీర ♦ హారహీర, తారకోదారధవళాంశు ♦ వారకలిత
నీరజారాతిబింబము ♦ న్నదరిరాద్ర,గతి గ్రసించెను రాహు వ ♦ క్కాలమునను.
హంసవింశతి. ఆ 5 పద్య 313.

సీ. ఉత్తరాషాఢయు ♦ నుత్తరాభాద్రయు, హస్త పునర్వసు ♦ లశ్వినియును
చిత్త నుత్తరయును ♦ జెలఁగు నీయేను తా,రల నాయందిశనుండి ♦ గ్రహణమైన
నరులకుఁ జిన్నవాం ♦ ద్రకు వ్యాధి గల్గును, ధాన్యంబు దఱుగు యు ♦ ద్ధంబు లగును
కోపంబు బహుళంబు ♦ కొంచెమౌ వానయుఁ దర్కించి చూడంగ ♦ ధరణియందు
తే. నరవి నీచెప్పినట్టిదో ♦ షములలోన, నొక్కటైనను గల్గిన ♦ నుర్వియందు
నత్యుదగ్రతఁ బతుత్రి ♦ యంబులోన, ననిరె రెట్టఁడు సకలవి ♦ ద్యావిదుండు.
రెట్టమతశాస్త్రము. ఆ 3 ప 44.

—♦ అశ్వలక్షణాదులు. ♦—

క. పెట్టిన మొదవిరదంబులు, బుట్టిననొకయేడు నడిమి ♦ పళ్లను నొనరం
బుట్టిన రెండేడులు తుద,బుట్టిన మూడేళ్లు నిట్టి ♦ పనువడి నడచున్.
గీ. ఈనవవ్యంజనంబులు ♦ యిట్లు నడువ, నెలమి యిరువదియేడేండ్లు ♦ యింతలోనఁ
దొలుత నైదేండ్లు గూడగ తురగమునకు,నరయ ముప్పదిరెండేండ్లు ♦ యాయువయ్యె
క. ధురివులు పది యశ్వజాతికి, నవితక్కువయైనతురగ ♦ మల్పాయు వగున్
సవరించుబతి కరిష్టము, సవరించరు గానబుధులు ♦ సహియించరుగా. 3601
క. బాహులను సుళ్లుగలిగిన, బాహావర్తంబులంద్రు ♦ ప్రభులకు నెపుడున్
బాహులను దొడుగ తొడవులు, ఆహవమున జయము నొసఁగు ♦ నరిబలభేదీ.

క. పరగిన మొగమును నాలుగు, చరణంబులు తెలుపు గలుగ ♦ జయ మొసగు నరే
శ్వరునకు నత్తురగం బిల, ఖరకరనిభతేజ పంచ♦కల్యాణి యగున్.

క. నాలుగుకాళ్లుం గొనచెవి, వాలము వదనము విశాల♦వక్షము తెలుపై
క్రాలునది యష్టమంగళి, నేలినపతి యేలు ధరణి♦నేలినపతులన్.

క. పట్టముక్రియ ఫాలంబున, నెట్టణమున సుళ్లు మూడు♦నేర్పడియున్నన్
గట్టుము హయమును శాలను, సృష్టికి బతి యతఁడు సువ్యో♦ష్ఠిగమతిఁ దలఁపన్.

క. కుత్తుకసుడిగలతురగము, చిత్తజనిభుడైననేమి ♦ సిద్ధము దలఁపన్
ఉత్తమపురుషులు విలువరు, నిత్యంబును జూడ జముని ♦ నిలయము కేఁగున్.

క. పట్టగు గోడిగ నేక్రియ, సృష్టీశ్వర వెనుకపదము ♦ సితమై యున్నన్
నెట్టనమూత్రము విడినను, బుట్టువుదోషఁబులందుఁ ♦ బొల్లరి లేమిన్.

క. వెన్నున సుడిగల తురగము, కన్నంతనె విడక యెక్క♦గడగుట యొల్లన్
మున్నుగొని బ్రహ్మరాక్షసుఁ, డున్న మహీజంబు నెక్క♦నుబ్బుట తలఁపన్.

క. మునుచెంపలరోమజములు, గనుపట్టుహయంబు నెక్కఁ♦గడఁగుట యనిలోఁ
దనభటులఁ దాను తథ్యము, నెనుబోతును ప్రియముతోడ♦నెక్కుట కృష్ణా.

సీ. అశ్వంబునకుఁ బర♦మాయుఃప్రమాణము, పదులు ముప్పది రెండు♦వత్సరములు
పరమాయువందులోఁ♦బదియవభాగంబు, తనరారు నొకదశ♦యనఁగఁబరగు
మూడేళ్లు శైశాళ్లు♦మూన్నాళ్లుదివసంబు, లొకదశకలదిరై♦యొప్పుచుండు
నత్తెఱంగునదశ♦లయిదును రెండును చెవులుండినన్నియ♦క్షేత్రములను
గీ. పదిలమైదశాక్షేత్రంపుబద్ధతులను లావణంబులునున్నట్టి♦లాగెరింగి
చెప్పఁగాఁదగుశత్ఫలమొప్పగాగ, రాజదేవేంద్రయాభళిరాజచంద్ర. 3610

సీ. గార్ధభంబు కోతి♦కరణిని మతిసల్ల, కాకిపగిది జంబు♦కంబుజాడ
నూరఁబందిభాతి ♦ నుష్ట్రంబువిధమునఁ, గడఁగి రవము సేయఁ ♦ గాంతిఁ జెఱచు.

అశ్వశాస్త్రము.

వాస్తులక్షణాదులు.

సీ. ఊసరభూముల♦నూరికి నడుమను, గోణదేశంబుల ♦ గుంటపట్ల
నీళ్లుపారెడుచోట ♦ నిందితంబగుతావు, పరగంగ గుడినీడ ♦ బాడునేలఁ
జుట్టశెట్టెడుచోటఁ♦జిట్టుబొందెడుచోట, గోగణంబులు మంద♦గూడుచోటఁ
దగ్గెనఘనకార్య♦తనయులదెసలను, బిలసమీపమునందుఁ ♦ ప్రేతభూమిఁ

ఆ. దేశ నెయ్యి పెరుగు ♦ మీను రక్తంబును, శపము పిట్టకంపు ♦ లవణరసము
తనరు యిండ్లఁగట్టఁ దర్హ్యంబు నరులకు, వాస్తుశాస్త్రమతము ♦ వారిజాక్ష.

—♦ మాసఫలలక్షణములు. ♦—

సీ. చైత్రంబు ధనహాని ♦ జయము వైశాఖంబు, జ్యేష్ఠంబు మృతభీతిఁ ♦ జేయు నిజము
ఆషాఢమునఁ బశు ♦ హారణంబు శ్రావణంబున భృత్యసంతతి ♦ మొనయఁ జేయు
భాద్రపదంబున ♦ బహురోగములు నొందుఁ, గలహ మాశ్వీజఁ జేయుఁ ♦ గార్తికంబు
శ్రీపదంబగు మార్గ ♦ శీర్షంబు భయమగు, నల పుష్యమునఁ జెందు ♦ నగ్నిభయము
గీ. భాగ్యకరమగుమాఘంబు ♦ ఫాల్గునమున, రత్ననాశంబుఁ జేయు ప్ర ♦ పత్నమునను
అధిక మాసము క్షయమాస ♦ మశుభదంబు, లనుచుఁ జెప్పిరి మునివరు ♦ లబ్జనాభ.

—♦ శంకుస్థాపనలక్షణములు. ♦—

గీ. శంకుసంస్థాపనంబును ♦ జేయుటకును, శుక్లపక్షంబులో నెన్న ♦ శోభనంబు
సంపరిక్తలుదర్శయు ♦ నష్టకారి, సౌమ్యగురుశుక్రవారముల్ ♦ సౌఖ్యదములు
గీ. శతభిష శ్రవణోత్తరా ♦ షాఢహస్త, రేవతి స్వాతి రోహిణి ♦ మృగశిరాశ్వ
యుత్తర పునర్వసు ధనిష్ఠ ♦ చిత్త పుష్య, లలను నిశ్వేషలై శంకు ♦ నిలుపుతరని.
గీ. శంకుస్థాపనసంభవ ♦ సంగతులకు, మొదటిజాముత్తమము రెంట ♦ మధ్యమమూఁట
నధమమగు నాల్గిటను సంధ్య ♦ లందు రాత్రి, లందు నింద్యము వాస్తుసి ♦ ద్ధాంతసుభవ.

—♦ మాసక్రమవాస్తుపురుషస్థితి. ♦—

సీ. ఊర్వి భాద్రపదాశ్వ ♦ యుజకార్తికంబుల, నల వాస్తుప్రాగ్దిశ ♦ తలగ డౌను
మార్గశీర్షము పుష్య ♦ మాఘమాసంబులు, దక్షిణశిరసుఁడై ♦ తనరియుండు
వరుసఫాల్గుణచైత్ర ♦ వైశాఖములయందు, బడమటితలగడై ♦ పవ్వళించు
సగవి జ్యేష్ఠాషాఢ ♦ శ్రావణంబులయందు, నుత్తరశిరసుఁడై ♦ యుండునెపుడు
ఆ. వామశాయి యగుచు ♦ వర్తించు నిరతంబు, నతని దృష్టి పథము ♦ నందు నిండ్లు
గట్టిరేని మృత్యు ♦ సునరోగములఁ జెందు, శిరమునందు వెనుక ♦ సిరులు కృష్ణ.

—♦ పక్షఫలము. ♦—

ఆ. శుక్లపక్షమునను ♦ శుభములు చేకూరుఁ, గృష్ణపక్షమైనఁ ♦ గీడుఁ జేయుఁ
బక్షములను రెంటిఁ ♦ బరికించి గృహములు, గట్టిరేని సుఖము ♦ గలుగుఁ గృష్ణ.

— తిథిఫలనిర్ణయము. ♦—

ఆ. నందతిథులయం ద ♦ నర్థమా నర్థంబు, భద్రతిథులయందు ♦ బంధనంబు
దర్శరిక్తలందు ♦ దప్పదు మృత్యువు, పూర్ణజయలశుభముఁ ♦ బొందుఁ గృష్ణ. ౩౬౧౯

ఆ. శుద్ధపాడ్యమైనఁ♦శోకంబు సంధిల్లు, రిక్తదినములందు♦రిత్తఁజేయు
దర్శయందుబతికి♦దప్పదు మృత్యువు, కడమదినములందు♦గలుగు శుభము.

——♦ వారఫలము. ♦——

గీ. అర్కకుజవాసరంబుల♦నగ్నిబాధ, సారిది సోమవారంబునం♦దౌరప్రగలుగు
సౌమ్యగురు శుక్రవారముల్♦సౌఖ్యదములు, శనిదినముతస్కరభయంబు♦సరసిజాక్ష.

గీ. శుక్రసోముని వారముల్♦శుభకరములు, బుధబృహస్పతివారముల్♦పొసఁగుధనము
సూర్యభౌములవారముల్♦శోకకరము, శనిదినము తస్కరభయంబు♦జలజనాభ.

——♦ నక్షత్రఫలము. ♦——

గీ. శతభిష ధనిష్ఠ పుష్యమి♦స్వాతిహస్త, చిత్తమృగశిరహరియుత్త♦రాత్రయంబు
మైత్రరేవతిరోహిణుల్♦ధాత్రిశుభము, తిండ్ల కారంభతారక♦లివియుదుండ.

సీ. రూపింపనశ్విని♦రోహిణి మృగశీర్ష, లలపుష్య హస్త చి♦త్తానూరాధ
లాఘూఢిమైనుత్త♦రాషాఢ విష్ణువు, ల్సరవి ధనిష్ఠయు♦శతభిషంబు
లనఁదగు నీతార♦లత్యుత్తమంబులు, యుర్వి నార్ద్ర పునర్వ♦సూత్తరములు
పరగజ్యేష్ఠోత్తర♦భాద్రరేవతులవి, మధ్యమతారలు♦మఱియు భరణి

గీ. వహ్నియాశ్లేషమఖలుపూ♦ర్వత్రయంబు, తెలమి స్వాతివిశాఖమూ♦లలనుబదియును
నధమతారలు నిత్యంబు♦లనఁగఁబడును, వాస్తుసిద్ధాంతమార్గము♦ల్వారిజాక్ష.

——♦ లగ్నఫలము. ♦——

క. స్థిరలగ్నము లుత్తమములు, చరములు వెస మధ్యమములు♦వర్జింపంగా
ధరయందు ద్విస్వభావము, లరయ నిషేధంబు లండ్రు♦నార్యులు కృష్ణా.

——♦ శల్యపరీక్ష. ♦——

క. కలహమగుఁ బెంకు లుండిన, వెలిమిడిరోగంబు బుట్టు♦పేదతికము బొ
గ్గులు మృతిని కట్టెలున్న, జ్వలితము కులనాశనంబు♦శల్యము లభవా. 3626

సీ. భూశోధనములేక♦పూని గృహమ్ములు, గట్టియుండినఁ జెందు♦నట్టిఫలముఁ
దెలిపెదఁ బశువులు♦గలిగియుండియు నింటఁ, బాడిలేకుండిన♦బాలశల్య
ములు దూర్పుదెసనుండు♦నిలపతి శేషాద్రి, కోపంబుఁ జేసిన♦కుక్కుటముక
లాగ్నేయమునునుండు♦నహరహంబుజ్వాల, తాపముల్గల్గిన♦దంతిశల్య
ములు నుండు దక్షిణం♦బున ఋణంబులచేత, నుడిబడియుండిన♦సుకరశల్య

ముఖమునందు రాక్షసు♦లను నెప్పుడు నశ్వ, మృత్యుదోషమ్ములు ♦ మించు జేసి
వృషభశల్యములుండ♦ వెసఁ బశ్చిమంబున, గ్రామంబులో ఖర్జు♦ల్కాలహానుండి
యూరు వెడలు మంచుఁ♦బోరిన గార్దభ, శల్యములమ్మరుత♦స్థలిని నుండు
నర్థనాశనము పరి♦శ్రమము గల్గిన మేష, శల్యము లుండు వై♦శ్రవణు దెసను
బోరుగు లెప్పుడు చాల♦బోవుచుండిన గాని, ఈశాన్యమున శ్వాన♦ మెమ్ములుండు
నింటిలోఁ గలహంబు♦ యేపార్చుఁ గలిగిన, నట్టింటు నుండు మ♦నుజ శిరము
గీ. ఇది విచారింపవలసిన♦ నిట్టిచోట్ల, నాలుకేనలు వెడలు ఘృతంతలోతు
త్రవ్వి యడితీసిపేయఁ గ♦ర్తయు లభించు, నాయురారోగ్యభాగ్యంబు♦లంబుజాక్ష.

♦ జలగతిలక్షణము. ♦

సీ. అన్యగేహజలంబు♦ లాత్మగేహంబున, నత్యన్తమై వచ్చినఁ♦ గలహ మొదవుఁ
దనయింటిలో నీళ్లు♦ దగఁ దూర్పుదెస నేగఁ, బుత్రలాభం బొప్పు♦ బోసగఁ జేయు
నాగ్నేయమున నర్థ♦హాని సంపాదించు, మెఱసి దక్షిణమున♦ మృత్యుభయము
రాక్షసేశుని దెస♦ రాజభయంబగుఁ, బశ్చిమంబునఁ గిడు♦ పత్ని కొదవుఁ
గీ. పవనుని దెసనష్టి♦ పశువుల కెప్పుడు, ధనదుని దెసఁ గల్గు♦ ధనసమృద్ధి
శివుని కోణమునుండ♦ శివకరంబగు నింట, నింక నేని బోసఁగ♦దిందరేశ.

♦ గ్రాహ్యాగ్రాహ్యవృక్షములు. ♦

ఆ. చందనంబు బట్టగణము♦ చందనం బినుమద్ది, పనస వేప టేకు ♦ వడిశ వెగడు
శాస్త్రసద్రగణము♦ కడిమి మొక్కము బిల్లు, నిట్టి నాయసమితి♦ యిండ్లకలరు.
ఉ. తేనెలు బెట్టు మ్రాఁకులును♦ దేవర మ్రాఁకులు రచ్చ మ్రాఁకులున్
వానలు నిల్చు మ్రాఁకు లొర♦ మ్రాఁకులు మూలికలున్న మ్రాఁకులున్
నేనుఁగుగట్టు మ్రాఁకులును♦ నెక్కుడు తీగెలు జుట్టు మ్రాఁకులున్
మానుగ విగ్ల మ్రాఁకులును♦ మంచివి కావు గృహంబుఁ గట్టఁగన్. 8630
సీ. తాండ్రగుంపెనచిల్ల♦ తపసి బూరుగు వెక్క, జీడి పాలిలి ముష్టి♦ పేడితాడి
ఆగిశ నౌరగండంబు♦ ఆరెపచ్చారి యేరు, రేలపాలి కపట్వా♦ చేను చిగిరె
మఱ్ఱి మోదుగు జువ్వి♦ మామిడి జెమ్ము డిప్ప, చెన్నంగి యుసిరికె♦ చింత వెలగ
యూడుగ సోమింద♦ యుప్పితింగెడు కలి, మద్ది గావియు పెద్ద♦మ్రాను వేము
ఆ. అన్యఖండితంబు♦ లారయ శల్యంబు, తెలమి మూలములను♦ గలపవలదు
ఖదిర మొకటి దక్క♦ గంటకద్రుమములు, నిందితములు శాస్త్ర♦నియతి కృష్ణ.

గీ. మాశుకాటుపెట్టి ♦ పంజిష్టకలరప, తైలగుడపిశంగ ♦ నింకపిల
కాంకులున్నగస్న ♦ గౌళితేలుచురాయి, యుడుముపాముపిల్ల ♦ దగదుకృష్ణా.

క. ఘనాజనములనలుపతతీవి, భ్రాజితముగ దక్షిణమున ♦ బశ్చిమమున బల్
రాజుచుఁ బడిన నిడిను, రాజితముగ మాన్పుచుత్త ♦ రముల శుభంబుల్. 3638

—♦ మాసద్వారనిర్ణయము. ♦—

మ. మున చా శ్రావణికంబునందు భవనం ♦ బుల్ గట్టిం పూర్వది
క్కాయిన వ్వాకిలినిల్పి కార్తికమునం ♦ దింపొందదక్షిణం
బున నహ్మార్గమునందు బశ్చిమదిశన్ ♦ బొందింప యుక్తంబగున్
జను వైశాఖమునందు నుత్తరదిశన్ ♦ శాస్త్రోక్తి సర్వేశ్వరా.

—♦ చోరాదిఖండిక ♦—

ఆ. వైరిచోరరాజ ♦ వహ్ని భయంబుల, వలన బయలు కేసు ♦ వెలయుగండి
కెలమి లక్షణంబు ♦ వలదు గుహ్యంబుగా, వలయుచోటు నిలుప ♦ వచ్చుఁగృష్ణ.

—♦ ద్వారబంధలక్షణాదులు. ♦—

గీ. సప్తతాలోన్నతంబునె ♦ దంగఁదిరితాళ, మాయతముద్వారబంధంబు ♦ లందుఁదగును
నిడుపుతొమ్మిదిపాళ్లుప ♦ వెడలు పైదు, పాళ్లతోనైనఁ దగు ద్వార ♦ బంధమభవ.

గీ. జాపవ్రులు రెంట ద్వారబం ♦ ధంబు తగదు, మంచమునమూఁడుజాతు ల ♦ మర్వగాదు
తలుపుసరిపల్కలయియున్న ♦ దగదటండ్రు, తొడరిమూలమునడుముగా ♦ నడువరాదు

గీ. బయటివాకిలి కెదురుగాఁ ♦ బరునియింట, వాకిలియు గోడమూలయు ♦ వైర మొదవు
యింటిలోనైన వాకిలి ♦ కెదురుగాను, గోడమూలయు గంబముల్ ♦ జూడరాదు.

క. బట్టుకలన్ ద్వారంబును, పట్టంతగ్గయినచోట ♦ నిలయంబు చెసన్
గట్టిన మేలుదొలంగును, కొట్టును పెరుగాడివిడివి ♦ గూడదు నడవన్. 3639

గీ. మూలతలవాకిలైయున్న ♦ మేలు దొలఁగు, కొంచమైయున్న బాడవైన ♦ గూడదండ్రు
యెదురుగా వాకిటను బరు ♦ నింటిదీప, కాంతి లోఁగిటు వెలుఁగ రో ♦ గప్రదంబు.

—♦ దూలములు ♦—

సీ. తనరుమాశ్వాదిప్ర ♦ దక్షిణంబుగ దూలములు చౌకములుగూర్చ ♦ నలయునపుడు
ఆగ్నేయమునను మూ ♦ లాగ్రిసంయోగంబు, మూలంబు మూలంబు ♦ మొనయునైరృత్య
దిక్కునఁ బవమాన ♦ దిశి యగ్రమూలసంఘటనంబు నీశాను ♦ కడను బొల్చు
నగ్రమగ్రముదీని ♦ కభిధానములు తూన్పు, గజమైనభోతుభా ♦ నుజునిక డను

గీ. వృషముపడమటనుత్తరం♦బెనయునజము, గజముపై పోతు పోతుపై♦ కడగువృషము
వృషభగజములపైనజం♦బెసఁగు వరుస, తెలిసిద్వారములనెత్త♦వలయుఁ గృష్ణ.

—♦ గోడలపరిమాణము. ♦—

మ. పది జేనల్ పొడవైనగోడ ద్విజభూ♦పాలప్రశస్తంబు తొ
మ్మిదిజేనల్ మఱి వైశ్యశూద్రులకు నెం♦మ్మిఁ సంకరశ్రేణి కె
న్నిదిజేనల్ మఱిపిట్టికద్భు♦వయిగన్ ♦ పేలొందు లోభంబు చె
ల్లను మందంబిడ మూర డాది తగు సిం♦హాస్తాంతపర్యంతమున్.

—♦ గోడపెట్టెడులక్షణము. ♦—

క. మొదటను గోడ పెట్టఁగ, నెనయఁగమృత్తిక గ్రహింప♦నీశాన్యమునన్
దనరఁగ మూరడు లోతును, నొనరించి పటి గోడ పెట్టు♦నుచితము కృష్ణా.

—♦ గోడవిరిగినచిహ్నము. ♦—

క. పేలినగ గోడ పెట్టఁగ, క్రీలిన దస్యుగభయంబు ♦ వెలినిగినచో
వాలములో విరిగిన నిల్లాలికి భయమగు నటందు ♦ రార్యులు కృష్ణా.

—♦ కిటికీలు. ♦—

క. నానావిధహర్మ్యములకుఁ, బూనఁగఁదగు చిత్రకములు ♦ పొలుపుగఁబెట్టన్
మానుగ గృహస్థులిండ్లకు, భానుజదిశఁబశ్చిమమునఁ ♦ బరగు గవాక్షుల్.

—♦ గృహోన్నతిసూత్రము. ♦—

గీ. మూలమునకును భూమిక ♦ నూలు పట్టి, ఎన్ని యంగుళులగునవి ♦ చెయినిమిడింట
పాలుగొని శేష మాయము♦ల్వగునందు, బేసులు శుభంబు సములందు♦ బెరయు గీడు

గీ. తల్లి దండ్రియు నన్నలు ♦ దక్షిణమునఁ, బశ్చిమంబుననుండిన ♦ భద్ర మగును
ఉత్తరము తూర్పు జరుపంగ ♦ నుత్తమంబు, దక్షిణంబునుపడమట♦ తగదుజగుప.

—♦ అష్టభాగగృహలక్షణము. ♦—

మ. అరయన్ మజ్జనశాల తూర్పుదెసఁ బా♦కాగారమాగ్నేయమా
యరుతన్ సుప్తగృహంబు యామ్యమున న♦స్త్రాగారమా నైఋతిన్
గురియాభోజనశాల పశ్చిమమునన్ ♦ గోశాల వాయువ్యము
త్తరమందున్ ధనశాల శంకరుదెసన్ ♦ దేవాలయంబున్ దగున్. 4648

——♦ వివాహవేదిక. ♦——

గీ. వెలయు విమలపు వాస్తుదే♦వులను నొకటి, పాదవు వేదిక యింటికి♦మొదమదిశను
చవికె యొనరించి సోపా♦నరణిఁ బూర్వ,విధనము జొనసంగు వైవాహ♦వేదియందు.

——♦ వివాహవేదికాస్తంభలక్షణము. ♦——

సీ. మృగపతిత్రయమున ♦ మిహిరుఁడు నెలకొన్న, హరుని కోణంబున ♦ నమరవలయు
నళికత్రయంబున ♦ హరిదశ్వుఁ డుండిన, ననిలకోణమునందు♦ ననుపవలయుఁ
గలశత్రయంబునఁ ♦ గమలాప్తుఁ డుండిన, దైత్యకోణాదిగాఁ ♦ దలఁపవలయు
వృషభత్రయంబున ♦ నుష్ణదీధితియున్న, జ్వలనదిశాదిగా♦ దెలుపవలయు
గీ. ధరణి పరిణయవేదికా♦స్తంభసమితి, నిలుపుటకు వాస్తుశాస్త్రోక్త♦నిర్ణయంబు
గాక వేరొక్కవిధమునఁ ♦ ఘాతమయిన, సంపదలు లేక హానియౌ♦దంపతులకు.

——♦ నుయ్యిత్రవ్వుట. ♦——

సీ. ఈశాన్యమునఁ వృద్ధి ♦ యేప్రొద్దు నపుడును, పొలుపొందు తూర్పునఁ♦గలిమిఁ జెందు
ఆగ్నేయమునఁ బుత్త్ర♦హరణంబు గావించు, శమనుదిక్కునను న్న♦సతికి నష్టి
నిసుతిదిశయందు ♦ గొనయు మృత్యుభయంబు, పశ్చిమంబునఁ గల్గు♦ భాగ్యమొప్పడు
వాయువ్యమునవచ్చు ♦ వైరులచేబాధ, యతురాడ్దిశయందు ♦ నల్పసుఖము
గీ. మధ్యమంబున ద్రవ్యంబు ♦ మడిసిపోవు, నవని నీరీతి దిక్కుల♦నరసి త్రవ్వ
వలయు బావుల నిలయందు♦ నెళవు దెలిసి, సుగుణములైనట్టి మానవుల్ ♦విగమ వేద్య.

——♦ హోమ్యాని వేయులక్షణము. ♦——

గీ. వహ్ని నక్షత్రమునఁ గుజ♦వాసరమున, లగ్నమున నైనసప్తన♦రాశినయిన
గుజుఁడు వసియించుతఱి హోమ♦గుండములను, బ్రాయిలు పొందింప♦ భాగ్యముల్
పొదలుఁ గృష్ణ.

——♦ మంచములకు, పీఁటలకు. ♦——

క. శయ్యాసనయత్నంబులు, చయ్యన రచియింపధ్వజవృ♦షభసింహములన్
నెయ్యంబగునితరక్రియ, లొయ్యన రచియింపధ్వజమో♦యుత్తమమువారి. 3653

——♦ కంచములు తొలిచి నీళ్లను చల్లుదిశలకు ఫలము. ♦——

గీ. ఎలమిభుజియించుకంచముల్ ♦తొలిచి చల్లు,దిశలఫలమెత్తు సురపతి♦దిక్కుమొదలు
గాఁగఁగల్మియు మానభం♦గమును మృతియు, తెవులుఁ సిరిపగ ధనముఁ భూ♦తియును గృష్ణ
శ్రీకృష్ణవాస్తుశాస్త్రము.

కృష్ణబలరాముల బాల్యక్రీడలు.

సీ. జానుభాగముల హ◆స్తమ్ముల వీడ్వడ, నిడుచు డగ్గఱఁ బోదు◆రింతనంత
నవ్వుల పయ్యెద◆లంది జవ్వాడుదు, రాలక్రేపులతోఁక ◆ లలమిపట్టి
విడువ నేరక వాని◆ వెనువెంట జరగుదు, రప్పంకములఁ దుడు◆కఁదరఁ జొత్తు
రెత్తి చన్నిచ్చుచో ◆ నెదురేఁగ బాలిండ్లు, చేతులఁ బుడుకుచుఁ ◆ జేఁపుఁగలుగ
గీ. దూఁటుదురు గుక్కగుక్కకుఁ గుంద్రోవమగుచు, నాడుదురు ముద్దుపలుకుల వ్యక్తములుగ
గరములంఘ్రులు నల్లార్చి◆ కదలుపుదురు, రామకృష్ణులు శైశవ◆చేతలఁ దగిలి.

సీ. గోవల్లభుఁడ నేను ◆ గోవులు మీ రని, వడి ఱంకె వైచుచు ◆ వంకయాడు
రాజు నే భటులు మీ◆రలు రండు రం డని, ప్రాభవంబునఁ బెక్కు◆పనులు వనుచు
నేఁ దస్కరుండ మీ◆రింటివా రని నిద్ర, వుచ్చి సొమ్ములుగొని◆పోయి డాఁగు
నే సూత్రధారి మీ◆రిందఱు బహురూపు,లని చెలంగుచు నాట◆లాడఁ బెట్టు
గీ. మూలలను ఱుకును డాఁగిలి◆మూఁతలాడు, నుయ్యెలల నూఁగుఁ జేబంతు◆లోనరవైచు
జారచోరుల జాడలఁ ◆ జాల నిగుడు, శౌరి బాలురతో నాడు ◆ సమయమందు.

భాగవతము, స్కం. 10. పూర్వ. పద్య 289-305.

—◆ కృష్ణలీలలు. ◆—

సీ. కడవలపాలు స◆గము గలయం బ్రావి, నీళులు దెచ్చి య◆న్నిటను నినుచుఁ
బెరుగంతయును గ్రోలి ◆ పిదప బానలయందు, సరిపూర్ణముగఁ ద్రావి◆ చల్లలు నటు
నేతులు గొనిపోయి◆ నెఱయ నిప్పులఁ బోసి, పెనుమంటలొండొండఁ◆ దనరఁ జేయుఁ
బెరుగులోఁ బాలును ◆ బెరుగు వెన్నను వెన్న, చల్లను జల్ల యా◆జ్యమునఁ గలుపుఁ
గీ. దలుగు లూడ్చి పెయ్యలనెల్లఁ◆ దల్లిచన్న, గుడువవిడుచుఁ గొన్ని టినలు◆ గడలఁ దోలు
మఱక దామెనకొయ్యలు ◆ పెఱికి పాఱ, వైచుఁ గావళ్లయుట్లను ◆ ద్రవ్వి త్రెంచు.

చ. కలయఁగఁ బాలు పిండి పుల◆కండము వెన్నయుఁ బెట్టి యట్టు తే
నలవడ వండితిం బఱియు◆నాత్మజులుం బ్రియపడ్డ నాఁటనే
నలకులదొంతి డించి యవి◆యన్నియు నుగ్గులి నీతనూజుఁ డో
వ్వాలు పడ మ్రింగెఁ జోద్యమిది ◆ భూతము లున్నవిగాక కద్దువనన్. 3658

క. మగఁడింక నన్ను నైచునె, దిగవిడుమం జంపుఁ గాక ◆ తెల్లము మదిన
మ్మఁగ పుట్టునె యిది చెప్పిన, మొగమాటనమనుపుచుండి ◆ మూసితి నబలా.

తే. అనఁగ వేతొక్క గొల్లత • యమ్మ వినుము, బాలలోపల యవపిండి • పంచదార
యొదవఁగలపిమూలను డాఁచి • యుండ వచ్చి తినియుసంత్రముఁగృష్ణుఁడు • సేవరాగ.

హరివంశము, ఆ 5.

క. బాలురకుఁ బాలు లే వని, బాలెంతలు మొఱలు వెట్టఁ • బకపక నగి యీ
బాలుం డాలము సేయుచు, నాలకుఁ గ్రేపులను విడచె • నంభోజాక్షీ.

క. పడతీ నీబిడ్డఁడు మాకడవలలో నున్న మంచి • కాఁగినపా లా
పడుచులకుఁ బోసి చిక్కనకడవలఁ బో నడిచె నాజ్ఞ • గలదో లేదో.

క. మాపాపఁడు మాగృహముల, నాపోవఁగఁ బాలు ద్రావ • నగపడకున్నం
గోపించి పిన్నపడుచులు, వాపోవఁగఁ జిమ్మికొనుచు • వచ్చెం దల్లీ.

మత్తకోకిల. పుట్టి పుట్టఁడు నేఁడు దొంగిలఁ • బోయి మాయలు పొచ్చి తా
నట్టి యందక యోలుఁ బీఁటలు • నొక్కప్రో విడి యెక్కి చే
వెట్టఁ జాలక కుండకిం దొక • పెద్దతూఁటొనరించి మీ
పట్టి మీగడ పాలుఁ జేకలఁ • బట్టి త్రావెఁ దలోదరీ.

క. ఆపం జని పీఁటలపైఁ, గోడక నీసుతుఁడు దావి • యొకయింటిక తాఁ
గోడలిమూఁతిం జరిమెఁ, గోడలు త్రుచ్చనుచు నత్త • గొట్టె లతాంగీ.

క. వారిల్లు పొచ్చి కడవలఁ, దోరం బగు నెయ్యి ద్రావి • తుది నాకడవల్
వీరింట నేసుతుం డిడ, వారికి వీరికిని దొడ్డ • వాదయ్యె సతీ.

క. వేలుపులకె నాకం బెను, వేలుపు మతి యెవ్వఁ డనుచు • వికవిక నగి యా
వేలుపులగోడపై నో, హేలావతి నీతనూజుఁ • డెంగిలిఁ జేసెన్.

క. వెన్నఁ దినఁగఁ జోడగని మా, పిన్నది యడ్డంబు వచ్చి • పిఱిఁదికిఁ దివియం
జన్నొడిసిపట్టి చీరెను, జిన్నికుమారుండె యితఁడు • శీతాంశుముఖీ.

క. ఇమ్మగువ దన్ను వాకిటఁ గ్రుమ్మరుచోఁ జీరి నిల్పి • కొని పేరడుగం
గెమ్మోవిఁ గఱచి వడిఁ జనె, నమ్మా యీముద్దుఁగుఱ్ఱఁ • డల్పుఁడె చెప్పుమా.

క. చేబంతి దప్పి పడె నని, ప్రాబల్యముతోడ వచ్చి • భవనము వెనుకన్
మాబిడ్డ జలక మాడఁగ, నీబిడ్డఁడు వలువ దెచ్చె • నెలఁతుక తగునే.

క. ఇచ్చెలువఁ జూచి మ్రిచ్చిలి, యచ్చుగ నుతికించుకొనుచు • నరిగెద నాతో
వచ్చెదవా యని యన్నాఁడిచ్చిలుతఁడు సుదతి చిత్ర • మిట్టిది గలదే.

క. కొడుకులు లే రని యొకసతి, కడు వగవఁగఁ దన్ను నగవిఁ • గాఁ జైకొనినం
గొడుకులు గలిగెద రని పైఁబడినాఁడిది వినుము శిశువు • పనులే కల్లీ. 3672

క. తలఁగినదానఁ దలమునఁ, దలఁగక యాచెలికి నాన♦తల రెత్తఁగ నీ
తలఁగినచో నెయ్యది యని, తల యూఁచెన్ నీసుతుండు ♦ దగవె చపలాక్షీ.

క. వ్రాలఁగ వచ్చిననీసతి, చూలాలం దలఁగు మనుడుఁ ♦ జూలాలగుటకు నే
మూలంబు సెప్పు మనె నీ, బాలుఁడు సెప్పదురె సతులు ♦ పర్వేందుముఖీ. 3674

క. మగువా నీకొమరుఁడు మా, మగవా రటుపోవఁ జూచి ♦ మంతనమునకుం
దగఁ జీరి పొందు నడిగెను, జగముల మున్నిట్టి శిశువు ♦ సదువంబడెనే.

ఆ. నమ్మి నిదురవోవ ♦ నాపట్టిమంచము, తేఁకతోఁకతోడ ♦ లీలఁ గట్టి
వీథులందుఁ దోలె ♦ వెలఁది నీకొమరుండు, రాచబిడ్డఁ డైన ♦ నవ్వ మేలె.

క. నాపట్టిపొట్టిరిండఁగఁ, బైపడ నీపట్టి పెన్న♦బానెం డిడినాఁ
డూపిరి వెడలదు వానిం, జూపెద నేమైన నీవ♦చుమ్ము లతాంగీ.

క. తెఱవయొకతె నిద్రింపఁగ, నెఱిఁ గట్టినవలువ వీడ్చి ♦ నీటుగుతేలుం
గఱపించి నీకుమారుఁడు, వెఱచుచు నది పఱువ నగియె ♦ విహితమె సాధ్వీ.

క. నాకొడుకును నాకోడలు, నేకతమునఁ బెనఁగఁ బాము ♦ నీతఁడు వైచెం
గోక లెఱుంగక పాఱినఁ, గూఁక లిడెన్ నీసుతుండు ♦ గుణమె గుణాఢ్యా.

ఆ. తరుణియొకతె పెరుఁగు♦ద్రచ్చుచోఁ దుదివంగి, వెన్న దీయ నొదిఁగి♦వెనుకఁ జదిసి
మగువ నీసుతుండు ♦ మగపోఁడుములు సేయ, సాగినాఁడు తగవె♦చక్కఁ జేయ.

సీ. కలకంఠి మావాడ♦గరితల మొల్ల నీ, పట్టి రాఁగలఁడని ♦ పాలు పెరుఁగు
లిండ్లలోపల నిడి ♦ యే మొల్లఁ దనతోవఁ, జూచుచో నెప్పుడు♦సొచ్చినాఁడొ
తలుపులముద్రలుఁ ♦ దాళంబులును బెట్టి, యున్నచందంబున♦నున్న వరయ
నొకయింటిలో వాఁడు♦నొకయింటిలోఁ జాడు, నొకయింటిలో నవ్వు♦నొకటఁ దిట్టు

ఆ. నొకట వెక్కిరించు ♦ నొక్కకచో మృగ, పక్షిఘోషణములు ♦ పరఁగఁ జేయు
నిట్లు సేసి వెనుక♦ నెక్కడఁ బోవునో, కానరాఁడు రిత్త♦కడవ లుండు.

క. కడు లచ్చి గలిగె నేనిం, గుడుతురు గట్టుదురు గాక ♦ కొడుకుల నగుచున్
బడుగులవాడలపైఁ బడ, విడుతురె రాకాంత లెందు ♦ విమలేందుముఖీ.

క ఓయమ్మ నీకుమారుఁడు, మాయిండ్లను బాలుఁ బెరుఁగు ♦ మననీఁ డమ్మా
పోయెద మెక్కడికైనను, మాయన్నల సురభులాన ♦ మంజులవాణీ. 3683

భాగవతము, స్కం. 10 పూర్వ. పద్య 307-329.

సీ. ఒకచోట నవనీత♦నికరంబు భుజియించుఁ, ద్రాఁగిచే నొకచోటఁ ♦ బాలు ద్రావు
దధిభాండ మొకచోట ♦ దళితంబుఁ గావించు, మీఁగడ లొకచోట♦ మెక్కుచుండు

దొంగలబాలు రొక్కచోట నొక్కింత పరికించు, నొకచోట మిట్టిపడి నట్టి రొక్క
కటిసీమ రొక్కచోట మహాశ్వభుజంబుఁ గావించు, నొకచోట మారయూపి నిరాజపదిగుడు
సీ. నొదుగున నొకచోటఁ గిసరించు నొక్కచోటఁ జికఁ నొక్కచోటఁ బత్రిచేయు నొక్కచోటఁ
తెప్పూడ మెప్పులాడు నొక్కచోట, కల్లవాగ్భకమాళి వ్రేపల్లెయందు
మూర్తి త్రిసాంకృతాఖ్యానము, ఆ 4.

—◆ కృష్ణుండు చల్దులారగించుట. ◆—

శా. ఎండన్ మ్రగ్గితి రాఁకటం బడితి రీ◆కేలా విలంబింపఁగా
రం డో బాలకులార చల్ది గుడువన్ ◆ రమ్యస్థలం బిక్కడే
దండన్ లేఁగలు నీరు ద్రావి యిర వం◆దం బచ్చికల్ మేయుచుం
దండంబై విహరించు చుండఁగ నమం◆త్ర క్రీతి భక్షింతమే.

మ. జలజాంతస్థిత కర్ణికం బరిగి రా◆సంఘంబులై యున్నచో
కలచందంబునఁ గృష్ణునిం దిరిగి రాఁ ◆ గూర్చుండి వీక్షించుచున్
శిలలున్ బల్లవముల్ దృణంబులు లతల్ ◆ చిక్కంబులుం బుష్పము లా
కులు కంచంబులుం గా భుజించి రచటన్ ◆ గోపార్భకుల్ భూవరా.

సీ. మాటిమాటికి వ్రేలు◆మడిచి యూరించుచు, నూరుగాయలు దిను◆చుండు నొక్కఁ
డొకని కంచములోని◆దొడిసి చయ్యన మ్రింగి, చూడు లేదని నోరు◆సూపు నొక్కఁ
డేను రాగ్గుకచల్ది◆తెలమిఁ బన్నిద మాడి, కూరొక్కనికిఁ గార్చ్యాని◆ కుడుచు నొక్కఁ
డున్న యొకఁ డెంగిలించి◆యిడుటు చెచ్చెలితనమున బంతెన గుడుచు◆లాడు నొకఁడు

ఆ. కృష్ణుఁ జూడు మనుచుఁ◆గిసరించి వడి వ్రేలు, సేవి భక్ష్యరాశి◆ మెసఁగు నొకఁడు
నవ్వు నొకఁడు సఖుల◆నవ్వించు నొక్కఁడు, ముచ్చటాడు నొకఁడు◆ మురియు నొకఁడు.

సీ. కడుపున దిండుగాఁ ◆ గట్టిన వలువలో, లాలిత వంశనా◆ళంబుఁ జొనిపి
విమలశృంగంబును ◆ వేత్రదండంబును, జాఱి రానీక డా◆ చంక నిఱికి
మీఁగడ పెరుఁగుతో ◆ మేళవించిన చల్ది, ముద్ద డాపలిచేత◆ మొనయ నునిచి
చెలఁగి కొసరి తె◆చ్చిన యూరుగాయలు, వ్రేళ్లసందుల యందు ◆ వెలయ నిఱికి

ఆ. సంగడీలనడుమఁ ◆ జక్కఁగఁ గూర్చుండి, నర్మభాషణముల ◆ నగవు నెఱపి
యాగభోక్త కృష్ణు. ◆ డమరులు వెఱఁగంద, శైశవంబు మెఱసి◆ చల్ది గుడిచె.
భాగవతము, స్కం. 10 పూర్వ. పద్య 493-498.

—◆ మృద్భక్షణము—విశ్వరూపప్రదర్శనము. ◆—

క. మన్నేటికి భక్షించెదు, మన్నియమము లేల నీవు ◆ మన్నింపవు మీ
యన్నయు సఖులును జెప్పెద, రన్నా మన్నేల మఱి ప◆దార్థము లేదే. 2689

శా. అమ్మా మన్ను దినంగ నేఁ శిశువనో ♦ యాఁకొంటినో వెఱ్ఱినో
నమ్మం జూడకు వీరి మాటలు మదిన్ ♦ నన్నీవు కొట్టంగ వీ
రిమ్మార్గంబు ఘటించి చెప్పెదరు కా♦దేనిన్ మదీయాస్యగం
ధమ్మాఘ్రాణము సేసి నా వచనముల్ ♦ దప్పైన దండింపవే.

క. అలతి తొంగి నమ్ముం గొనె, బాలుని ముఖమందు జలధి♦పర్వత వన భూ
గోళ శిఖి తరణి శశి దిక్పాలాదిక దంబ మైన ♦ బ్రహ్మాండంబున్.

మ. కలయో వైష్ణవమాయయో యితరసంక♦ల్పార్థమో సత్యమో
తలపన్ నేరక యున్నదాననొ యశో♦దాదేవిఁ గానో పర
స్థలమో బాలకుఁ డెంత యీతని ముఖ♦స్థంబై యజాండంబు ప్ర
జ్వల మై యుండుట కేమి హేతువొ మహా♦శ్చర్యంబు చింతింపఁగన్.

ఆ. బాలమాత్రుఁ డనుచు, లీలఁ గుక్షియందు, విశ్వ మెల్ల నెల్ల ♦ నుంచి యుంచుకు
బాలుభంగి నిలిచెఁ డు ♦ భావిల్లుఁ గాని సర్వాత్ముఁ డావిష్ణుఁ ♦ డగుట నిజము.

ఆ. ఏ మహాత్మువలన ♦ నీ విశ్వరూపంబు, గానఁ బడిన బుద్ధి ♦ కంప మొందె
నా మహాత్ము విష్ణు ♦ నఖిలలోకాధారు, నాత్మ తెల్లఁ బాయ ♦ నాశ్రయింతు.

క. నా మగఁడు నేను గోవులు, నీ మందయు గోపజనులు ♦ నిబ్బాలుని నే
మా మమత నున్న విధము గని, యేమఱితిమి గాని యెఱుఁగ ♦ డీతఁ డనూనున్.

క. జననీపతి దయఁ గడిసిన యా, పడఁతుక సర్వాత్ముఁ డను మఱ♦ బలుకక తనకొ
గొడు కని తొడపై నిడుకొని, కడువేడుకతోడ మమత ♦ గావించె స్పృహన్.

భాగవతము, స్కం 10 పూర్వ పద్య 335-348.

♦ ఉలూఖలబంధనము—యమళార్జునభంజనము. ♦

క. చిక్కఁడు సిరికౌఁగిటిలోఁ, జిక్కఁడు సనకాదియోగి ♦ చిత్తాబ్జములం
జిక్కఁడు శ్రుతిలతికావళిఁ, జిక్కె నతఁడు లీలఁ దల్లి♦ చేతన్ ఱోలన్.

క. తజ్జననిలోఁగిటం గల, రజ్జుపరంపరలఁ గ్రమ్మ♦ఱ జన్ సుతుఁ గట్టన్
బొజ్జ సిరిగి రా దయ్యె జగజ్జాలము లున్న బొజ్జఁ ♦ గట్టన్ వశమే.

ఆ. ఒడలఁ జెమట తొరఁగ ♦ నుత్తరీయము జాఱ, బడి యున్న కుసుమములు♦ విరుల రాలఁ
గట్టరాని తన్నుఁ ♦ గట్టెద నని చింతఁ, గట్టుకొనిన తల్లిఁ ♦ గరుణఁ జూచి.

క. బంధవిమోచనుఁ డీశుఁడు, బంధింపఁ జెనకు జనని ♦ పాటోర్చు సుహృ
ద్బంధుఁడు గావున జననీ,బంధంబునఁ గట్టువడియెఁ ♦ బాటించి స్పృహన్ 8700

క. బాలుఁడు ఱో లడ్డము దివ్యాలంబుల వెకలి విటపు లిఱుగ విఱిగి మహా
భీలధ్వనిఁ గూలెను శాపాలస్యవివర్జనములు ♦ యమళార్జునముల్
క. ఆపాదపములు గూలఁగ, నీపాపఁ డులూఖలమున ♦ నిటు బద్ధుం డై
యేపగిది బ్రదికెఁ గంటిరె, వాపోవఁడు వెఱవఁ డెట్టి♦వాఁడో యితఁడున్.
ఆ. పిడుగు వడదు గాక ♦ పెనుగాలి విసరదు, ఖండితంబు లగుట ♦ గానరాదు
బాలుఁ డితఁడు వట్టి ♦ పడఁద్రోయఁ జాలఁడు, తరువు లేల కూలె ♦ ధరణిమీఁద
క. నందునికొమరుఁడు వినుఁడీ, నందున మును దూఱి ఱోలు ♦ సరి యడ్డముగా
ముందటి కీడ్చినమద్దులు, గ్రిందుకొనం గూలె జనులఁ ♦ గంటి మిసువుగన్.

భాగవతము, స్కం. 10 పూర్వ పద్య 379-416.

——♦ వేణుగానము. ♦——

సీ. కర్ణావతంసిత ♦ కర్ణికారప్రభ, గండభాగద్యుతిఁ ♦ గడలుకొలుప
భువనమోహన మైన ♦ భ్రూవిలాసంబుతో, వామభాగానత ♦ వదన మొప్ప
నవసవ్యకరమృదు ♦ లాంగుళిచాతురి, మధ్యస్వనికి మర్మ ♦ సరణిఁ జూప
దాకాలుమీఁద న♦డ్డము సాఁచి నిల్పిన, పదనఖద్యుతిభూమిఁ ♦ బల్లవింపఁగ
గీ. వహాళిపింఛముఁ గంఠదా♦మమును మెఱయ, విలసితగాత్రినముఁ గనొక్క ♦ వేణువుఁ దము
బ్రహ్మగాంధర్వగీతంబు ♦ పరఁగఁ జేసెఁ, జతురనటమూర్తి గోపాల♦ చక్రవర్తి.
క. గిరు లెల్ల జలము లయ్యెం, దరు లెల్లను బల్లవించె ♦ ధరణీగగనభూ
చరు లెల్లను జొక్కిరి హరి, మురళీరవామృతము సోఁక ♦ ముద్దియ కంటే.

భాగవతము, స్కం. 10 పూర్వ పద్య 767-794.

సీ. ప్రాణేశ్వరునిశయ్య♦పైనుండి యొకయింతి, కృష్ణలీలలను సా♦గించి పాడె
నత్తమామలు చూడ♦నలివేణి యొక్కతె, తతకారములు చేసి ♦ తాళి మొత్తెఁ
దల్లిదండ్రులమ్రోలఁ ♦ దమకించి యొకలేమ, లీలాగతుల సుమా♦ళించి పాడెఁ
జుట్టంబు లెల్లను ♦ జూడ నొక్క మృగాక్షి, మెల్లనఁ దల యూఁచి♦మెచ్చె నతని
ఆ. వనజనయనుమీఁది ♦ వలపున నొకకొమ్మ, యిల్లు వెడలివచ్చి ♦ యెదురుకట్ల
పెద్దవారలున్నఁ ♦ బెద్దయు శంకించి మమతతోడ మేను ♦ మఱచియుండె.
చ. వలపలిపాద మడ్డ మిడి ♦ వామపదంబు ధరిత్రి మోపి మై
మలఁచి త్రిభంగియై నిలిచి ♦ మానుగ వర్ణనిమీలితాక్షుఁడై
యలసతపోఁష సంగుళము♦లార్చుచు నిం పెసలార వేణువున్
బలయఁగ నొత్తెఁ గృష్ణుఁ డర♦విందదళాక్షుఁడు సౌమ్యమూర్తియై. 3708

ఉ. మూతులు సాచి కన్నుఁగవ ♦ మోడ్చి చెవుల్ వెస నిక్కఁజాచి యెం
తో తల నొండొకంటఁబడ ♦ నొత్తుచుఁ గ్రొవ్వులకూడనిచ్చునా
బ్రాంతిదగిలంగ మైమఱచి ♦ వ్రాసినచిత్రపురూపులట్టివై
మేఁతలు మాని గోవులు ర♦మించె ముకుందుఁడు వేణు వొత్తఁగన్.

విష్ణుపురాణము, ఆ ౯.

మ. ఒకచో గానలు మీటు వీణియలకున్ ♦ యుక్తంబుగా వాదు వే
ఱొకచో వీణెకు వియ్యమై యొనరఁజే♦యుం గింకిణీనాదమొం
డొకచో వీణియతోడఁ బాడు జతగా ♦ నుత్సాహియై యాత్రిసం
ధ్యసమారాగశ్రీని వేణునాద మొనగన్ ♦ నర్తిల్లె నల్లారియై.

ఉ. గోపులుగోపదంపతులుఁ ♦ గేవలభక్తి భజింప నవ్వనో
పాంతములం గ్లుపేరితలు మ♦హల్లోని క్రీడ యొనర్చ సంభృతా
స్థానదభూపతాపెలులు ♦ సౌధములం దిలకించిచూడఁగా
గోపకుమారుఁ డొప్పె రస♦గుంభితవేణునినాదలోలుఁడై.

కృష్ణకర్ణామృతము, ఆ ♦ ప 37, 38.

♦ కాళీయమర్దనము. ♦

సీ. మానవేశ్వర యొక్క ♦ మడుఁగు కాళిందిలోఁ, గల దది యొప్పదుఁ ♦ గాళియాహి
విషవహ్నిశిఖలచే ♦ వేఁచుచుండును మీఁదఁ, బఱతెంచినంతనే ♦ పక్షులైన
బడి మగ్గు నందుఁ ద♦ద్భంగశీకరయుక్తపవనంబు సోఁకినఁ ♦ బ్రాణి తెవ్వ
రైన నప్పుడ వచ్చు ♦ నట్టియామడుఁగులో, నుదకంబు పొంగుచు ♦ నుడుకుచుండఁ

గీ. జూచి వెఱఁగంది కుజనుల ♦ సురిక్కఁజేయ, నవతరించినబలువీఁకఁ ♦ డాగ్రహించి
భుజగవిషవహ్నిదోషంబు ♦ వోలియఁజేసి సుజలఁ గావించి యానదిఁ ♦ జూతు ననుచు.

మ. కటిచేలంబు బిగించి పింఛమునఁ జ♦క్కం గొప్పు బంధించి దో
స్తటసంస్ఫాలన మాచరించి చరణ♦ద్వంద్వంబుఁ గీలించి తత్
తుకటిశాఖాగ్రము మీఁద నుండి యుఱికెన్ ♦ గోపాలసింహంబు ది
క్తటముల్ బ్రోయ హ్రదంబులో గుభగుభ♦ధ్వానం బనూనంబుగన్. 3713

శా. పాతీవాకృతిఁ దోయరాశినిభమున్ ♦ భాసిల్లి ము న్నాక్షుఁ డై
క్రాతిన్యక్రియ నీఁదు నేర్పు దనరం ♦ గల్మిన్ భుజంగేంద్రహృ

త్పన్నాగ్రంబుఁ గోనసర్పమ్ము లెసఁగన్ ♦ భీమంబుగా నీఁడె న
ల్లుత్రోత్తుఁ గరగర్గనమై సుసుఁగు గు♦ర్లోక్యంబుగా బాహులన్. 3714

శా. కాలుం డొక్కఁడు వీఁడు నామడుఁగు వి♦భ్రాంతిలోచ్చలత్పుష్కర
ల్లోలంబై కలఁగం జరించె నిటు నే♦డాలో నంటఁ జూడండు మ
త్క్ష్వేళాఘీలవిశాలదుస్సహవిషా♦గ్నిజ్వాలలన్ భస్మమై
కూలం జేసెద నేఁడు లోకులకు నా♦కోపంబు దీపింపఁగన్.

ఉ. ఘోరవిషానలప్రభలు ♦ గొబ్బునఁ గ్రమ్మఁగ సొమ్మసిల్లవి
స్ఫారుఁడు గాలికొమారుఁడు ♦ వాజి వడిం గెలిచెం బయోధరా
కారుఁ బయోవిహారు భయ♦కంపవిదూరు మహాగభీరు నా
భీరకుమారు వీరు నవ♦కేతకుభాంబరధారు ధీరునిన్.

క. కలఁచి విలుతిరక మతిమును, వెలవక నిజవదనజనిత ♦ విషదహనశిఖల్
కొలయఁ దన నిడుదమొదలిని, సొలసి హరిం బెనఁగొనియె భుజగ♦విషమాపతి పడఁప.

సీ. ఘనయమునానదీ♦కల్లోలఘోషంబు, సరససృదంగఘో♦షంబుగాఁగ
సాధుబృందావన♦చరదంచరీకగా,నంబు గాయకసుగా♦నంబుగాఁగ
గలహంససారస♦కమనీయ మంజుశబ్దంబులు తాళశ♦బ్దములు గాఁగ
దివినుండి వీక్షించు ♦ దివిజగంధర్వాది, జనులు సభాసీన♦జనులు గాఁగ

గీ. బద్మరాగాదిరత్నప్ర♦భాసమాన, మస్తకస్థితకాళియఫణిఫణా♦మండపమున
నళినలోచనవిఖ్యాత♦నర్తకుండు, నిత్యనైపుణ్యమునఁ జేర్చి ♦ నృత్యమాడె.
భాగవతము, స్కం 10 పూర్వ ప 634-645, 668.

సీ. తనఫణావలిగలం♦తయు విచ్చి యెత్తిన, గగనంబు సర్వంబు♦ గబళితముగఁ
దనమిక్కుటపుఁగోఱ♦దాడలు దెఱచిన, విసపుచిచ్చింబ్రహ్మాండ♦దెసలు పేల్వఁ
దనచూడ్కులు గ్రొంపుఁ ♦ గినుకతోఁ బర్విన, నంబరచరకోటి♦యార్తి నొందఁగఁ
దనవేఁడుములు లోకలై ♦ తనరారి నిగిడిన, యమున యంతయుఁ దన్మ♦యత్వ మొందఁ

గీ. బొదలు తన పుత్త్రపౌత్త్రుల నెల్ల♦భోగలిఁగవిసి, యబ్జజాండము దగ వెట్టినట్లు గాఁగఁ
గాలకల్పాంతకాయుండు ♦ కాళియుండు, కవిసె గోపాలబాలునై♦ సింహసంగి. 3719
హరివంశము, ఆ 7.

ఉ. ఫణివిభుపుచ్ఛమున్ మలఁచి♦ పట్టి భయంకరవేషతోడఁ ద
త్ఫణములు ద్రొక్కి నిక్కి ఘన♦పాదహతిన్ గటిసూత్రకింకిణీకా

ఘనఘనాఘనారవముల్ మొరయ ♦ గా వెస నృత్త్యము చేసి కల్లపా
గ్రణి మధుసూదనుండు బల♦రాముఁడు గోపులుఁ జూచి యూర్వ్యుఁడున్. 3720
పద్మపురాణము, ఆ 9 ప 171.

క. నీవింక నిందు నుండక, నావచనముఁ బూని యంగ♦నామిత్రసుపు
త్త్రావళితో జలరాశికి ♦ వేవేగమకదలిపొమ్ము ♦ విషధరముఖ్యా.

క. నీపడగమీఁదనుండెడు, నాపదచిహ్నములు చూచి♦నను గరుడుఁడు ని
న్నేపున భక్షింపఁడు నా, పాపన్నగవరుల నట్లు♦ అను మనతంబున్.

క. మడుఁగు వెడలి హరి వచ్చినఁ, గడుమోదముతోడ గోపి♦కలు గోపకులున్
వడిగ్రుచ్చికౌఁగిలించిరి, కొడుకుం దలిదండ్రు లెత్తి♦కొనిరి ముదమునన్.
విష్ణుపురాణము, ఆ 7 ప 161-190.

♦ గోవర్ధనోద్ధారణము ♦

సీ. కదలి డొల్లెడుమహా♦గండశైలములతోఁ, నిలపూఁకిసలును ఎల్ల♦గిలిపడంగ
వడిఁ దూలి చెదరెడు ♦ వారివాహములతోఁ, ఘనమృగవ్రజములుఁ ♦ గలఁగి పొలి
యదరి క్రేళ్ళుతికెడు ♦ నుగ్రకేసరులతోఁ, బిలగతాహులుఁ గింక ♦ వెలికి నెగయ
వెసఁ బాసిపోయెడు ♦ విద్యాధరులతోడ, నియమస్థ మునిజనా♦లియుఁ దొలంగ
గీ. నొత్తువడి కాంచనాదిధా♦తూచ్చయములు,రసము జొబ్బిల ఖనిరత్న♦రాసు లొలుక
నదరి సానుసంధులు వ్రయ్య♦నమ్మహాద్రి, గలయ నాభీల మయ్యెఁ ద♦చ్ఛైలవేళ.
హరివంశము, ఆ 7.

క. కిరియై ధర యెత్తినహరి, కరినసనిజముకుళ మెత్తు♦గతిఁ ద్రిభువనశం
కరకరుఁడై గోవర్ధనగిరి యెత్తెం జక్కనొక్క♦ కేలన్ లీలన్.

క. దండిని బ్రహ్మాండంబులు, చెండులక్రియఁ బట్టి యెగుర♦జిమ్మెడు హరికిన్
గొండఁ బెకలించి యెత్తుట, కొండొకపనిగాక యొక్క♦కొంచా తలఁపన్.

శా. బాలుం డాడుచు నాతపత్త్రమని సం♦భావించి పూనెత్తి కెం
గేలం దాల్చె నలీల లేనగవుతోఁ ♦ గృష్ణుండు డా సమ్మహా
శైలంబున్ వలకేలఁ దాల్చి విపుల♦చ్ఛత్త్రంబుగాఁ బట్టె నా
భీలాభ్రచ్యుతదుశ్శిలాచకితగో♦పీగోపగోపంక్తికిన్. 3727

క. వడిఁగాని బలరిపువనువున, నడుగక జడిగురిసె నేడ♦హోరాత్త్రముల
య్యెడ గోపజనులు బ్రతికిరి, జడిఁ దడియక కొండగొడుగు♦చాటున నధిపా.

క. ఉడిగెను వానయు గాలియు, వడిసెడి నదు లెల్లఁ బొలిచె ♦ వఱద దిగెఁ గొం
డడుగున నుండక వెడలుఁడు, కొడుకులుఁ గోడండ్రు సతులు ♦ గోవులు వారున్.

భాగవతము, స్కం. 10 పూర్వ ప 918.

—♦ మందరగిరిధారణము. ♦—

సీ. అంగదాభరణంబు♦లందుఁ గీలించిన, వజ్రాలకీలన ♦ వదలకుండ
వక్షస్స్థలంబున♦వైచిన నవకంపుఁ, దులసిదండకు వాడు♦దోఁపకుండఁ
గడునొప్పఁ దీర్చిన♦కస్తూరితిలకంబు, చెమటబిందులచేతఁ ♦ జెదరకుండ
నెత్తెంబు సుట్టిన ♦ నెమ్మిపింఛముదండ, కొనరేక యొక్కింత ♦ గుదియకుండ
గీ. శ్రవణకల్హారముకుళంబు ♦ జాఱకుండ, నిరులకీల్కొప్పువదలి పై♦ కెక్కకుండ
నెత్తె శృంగారకంతుకం♦బెత్తినట్లు, కైటభారాతి మందర♦క్ష్మాధరంబు.

హరవిలాసము, ఆ 6 ప 34-45.

—♦ గోపికావస్త్రాపహరణము ♦—

ఉత్సా. కదలకుం డని తోడివారలఁ ♦ గన్నుసన్నల నిల్పుచుం
బదము లొయ్యన నేలఁ బెట్టుచుఁ ♦ బద్మనేత్రుఁడు మౌనియై
పొదలమాటున నల్లనల్లన ♦ పొంచిపొంచి నతాంగుఁడై
యదను గోరుచు డాసి వేత్రతల♦యంబరంబులు దొంగిలెన్.

శా. ఉద్యద్గంధగజేంద్రగౌరవముతో ♦ యోషాంబరంబుల్ విభుం
డాద్యుం డర్భకుభంగి నర్భకులతో ♦ హాసార్థియై కొంచుఁ ద
న్నద్యంభఃకణశీతవాతజనితా♦నందంబుతో నెక్కెఁ దా
సద్యోముక్తదురంతపాపజను♦స్సంతాపమున్ నీపమున్.

క. మామావలువలు ముట్టకు, మామా కొనిపోకుపోకు ♦ మన్నింపు తగన్
మామాన మేల కొనియెదు, మామానసహరణ మేల ♦ మానుము కృష్ణా.

సీ. బహుజీవనముతోడ ♦ భాసిల్లియుండుటో, గోత్రంబు నిల్పుటో ♦ కూర్మితోడ
మహినుద్ధరించుటో ♦ మనుజసింహంబ వై, ప్రజలఁ గాచుటొ కాక ♦ బలిఁ దెరల్చి
పిన్నవై యుండియుఁ ♦ జెంపువహించుటో, రాజుల గెల్చుటో ♦ రణములందు
గురునాజ్ఞ సేయుటో ♦ గుణనిధి వై బల♦ప్రఖ్యాతిఁ జూపుచో ♦ భద్రలీల
ఆ. బుధులు మెచ్చ భువిఁ బ్ర♦బుద్ధత మెఱయుటో, కల్కితనము సేయ ♦ ఘనత గలదె
వావి లేదు వారి♦ వారు నావా రను, నెఱుక వలదె వలువ♦లిమ్ము కృష్ణ. 3784

సీ. శృంగారవతులార ♦ సిగ్గేల మిముఁ గూడి, పిన్నవాఁటను గోలెఁ ♦ బెరిఁగినాఁడ
నెఱుఁగనే మీలోన ♦ నెప్పుడునున్నాఁడ, నేను జూడనిమర్మ♦మెద్ది గలదు
వ్రతనిష్ఠలై యుండి ♦ వలువలు గట్టక, నీరు సొత్తురె మీరు ♦ నియతి దప్పి
కాత్యాయనీదేవిఁ ♦ గల్లసేయుట గాక, యీరీతి నోఁచువా ♦ రెందుఁ గలరు
ఆ. వ్రతఫలంబు మీకు ♦ నలభింపఁ జక్కఁగ, నింతు లెల్లఁ జేతు ♦ లెత్తి మ్రొక్కి
చేరి పుచ్చుకొనుఁడు ♦ చీరలు సిగ్గు పో, నాడఁ దేల యొగ్గు♦లాడ నేల. 3736

మ. వ్రతముల్ సేయుచు నొక్కమాటయిన సే♦వ్యానిన్ విచారించినన్
వ్రతభంగంబులు మాను నట్టివరదున్ ♦ వాఙ్మాత్రు శిక్షించియున్
గతచేలాప్లవనంబు నేఁడు వ్రతభం♦గం బంచు శంకించి ఫా
లతటన్యస్తకరాబ్జలై సరసి♦ఖన్ మ్రొక్కి రట్లందఱున్.

క. బాలలకు హాస్యకలిత, ఫాలలకు నితాంతశీత♦పవనాగమనా
లోలలకు నంబరములు కృపాలుఁడు హరి యిచ్చె భక్త♦పాలకుఁ డగుటన్.

ఆ. చీర లపహరించి ♦ సిగ్గులు విడిపించి, పరిహసించి యైనఁ ♦ బరఁగ మనకు
ఘనుఁడు నోముకొలఁత ♦ గాకుండ మ్రొక్కించె, ననుచు హరినుతించి ♦ రబల లెల్ల.

క. ఉల్లములు నొవ్వ నాడినఁ, గల్లలు సేసినను నగినఁ ♦ గలఁచిన నైనన్
వల్లభులు సేయుకృత్యము, వల్లభలకు నెగ్గు గాదు ♦ వల్లభ మధిపా.

సీ. లక్షణవతులార ♦ లజ్జించి చెప్పరు, గాని మీ మర్మముల్ ♦ గానఁ బడియె
ననుఁ గొల్వఁ జింతించి ♦ వారు నాచేతను, సత్యంబు మీనోము ♦ సఫలమగును
గామితార్థంబుల ♦ కలిమి చెప్పఁగ నేల, ననుఁ గొల్వ ముక్తికి ♦ నడవవచ్చుఁ
గడను చూడఁగ నంబి ♦ కాదేవి నోఁచంగ, నటమీఁద రాత్రుల ♦ యందు మీకు
ఆ. నన్నుఁ బొందఁ గల్గు ♦ నమ్మి పొం డని హరి, వల్కె నింతు లెల్ల ♦ భ్రాంతిఁ జనిరి
తపము పండె ననుచుఁ ♦ దత్పదాంభోజముల్, మానసించుకొనుచు ♦ మందకడకు.

భాగవతము, స్కం 10. పూర్వ పద్య 815-847.

ఉ. కోకలు ముచ్చిలించి తట♦కుంజగృహంబున నిల్వ సిగ్గునన్
భ్రూకుటియున్ దరస్మితని♦రూఢియుఁ బ్రేమముఁ దోఁపఁగట్టుకున్
రాకయిదేమిరా తగదు♦రా యని ముగ్ధవధూటి నీటిలోఁ
జేకొనఁబూనె నీడయగు ♦ చిన్నిముకుందుని చేతిచేలముల్. 3741

శ్రీకృష్ణకర్ణామృతము: ఆ 2 ప 8.

—♦ ద్రౌపదీవస్త్రాపహరణము. ♦—

ఉ. అనఘబాసనం బుపసు♦లాపకుఁ డొండు గడంగి రాజసూ
యావభృథంబునందు వసు♦ధాధిపమంత్రపవిత్రవారిధా
రావళిఁ జేసి పావనము♦లైనశిరోజములం దెమల్చి పా
పావహుఁ డీడ్చి తెచ్చె సభ♦కుం దఱు సంభ్రమ మంది చూడఁగన్.

సీ. ఇది సేయఁ గా దని ♦ మఱి విచారింపక, సగ్గలితుండు దు♦శ్శాసనుండు
పట్టిన ద్రౌపది ♦ గట్టినపుట్టంబు, సభలోన నొల్చె వా ♦ శంక లేక
యాసుగత యొలువంగఁ ♦ బడియు మ న్నపసీత,మైనతద్వస్త్రంబు♦ నట్టివలువ
లలితాంగి జఘనమం♦డలమునఁ బాయక, యొప్పుచు నున్న న♦య్యువిదఁ జూచి

ఆ. సభ్యు లెల్ల మదిల♦సమ్మదు లయిరి దుశ్శాసనుండు వస్త్ర♦చయము పర్వ
తోపమాన మయిన ♦ నొలువంగ నోపక, యుడిగె లజ్జఁ బొంది ♦ యుక్కుదక్కి.

సభాపర్వము, ఆ 2 పద్య 206-231.

—♦ కృష్ణుఁడు—గోపికలు. ♦—

సీ. అమ్మ నేజెల్లె మా♦యత్తఁ జూచినఁ గొట్టుఁ, బయ్యెద విడర గో♦పాలరాయ
ఓరి నా......♦గోర జీరకు పోర, నీకు ప్రేంకెక్కెద యశో♦దాకుమార
అవ్వ తేర మంచివాఁ♦డవు గంటి సేతురా, వాతెఱపై నవ♦నీతచోర
చెల్లబో నడివీథి ♦ నెల్లవారును జూడ, ముద్దాడ వత్తురా ♦ ముద్దుకృష్ణ

గీ. యంచుఁ బక్కునపవళించు ♦ మించుబోండ్లు, నిదురమబ్బున వగ లిట్టు♦ చదురు లెల్ల,
గలవరించిన యాసంచు♦ తెలియలేరు, పసులఁ గాచిరొ కాని త♦త్ప్రాణవిభులు.

చ. కడివెడు వేడినీళ్ల జల♦కంబయి కమ్మనిపాలు వంటకం
బిడిన భుజించి నాథుఁడు శ♦యించిన వీడెము వేసుకోక య
ప్పుడె నిదురా యటంచు నొక♦బోటి హసింపుచుఁ దల్పమూసి పె
ల్వడిరు మకుందుఁడున్నడకు ♦ బంచశిలీముఖచంచలాత్మయై. 3746

సీ. మొగములో తేట తే♦నగవువీడెము కెంపు, పెంపునింప సరుర్త♦ పెండ్లికూతు
లనువంప నీమన♦ట్టినపునితళీతళీల్, దిలకింపఁ బొలిచూలు ♦ తలిరుబోండ్లు
పసదేరుపసపునూ♦త్నలువ కాటుకబొట్టు, వింత చెలువ్వానఁ బూ♦లింత రాండ్రు
గమకపుగుబ్బలఁ♦గములలో నుదుటు ని,చ్చలు ప్రేమగల నిండు♦జవ్వనులును

గీ. మఱియు వ్రేపల్లెలో నున్న ♦ మందమంద,గామినులు కామినులు కీర♦కాండకాండ
కుసుమవోద్ధూయమానమా♦నసము తోన, తోనదన్నందపుత్త్రుండు ♦ తోన నగుచు.

సీ. అతివేళ నీవెకా ♦ నా గుబ్బపయి చెయి, వేసిన చెయినట్టి ♦ వేసి దనుట
వనజాక్షి నీవెకా ♦ నా మోవి యానవచ్చిన నెమ్మొగం బోర ♦ జేసుకొనుట
అంగన నీవెకా ♦ నా వేనిపట్టిన, పెనగి నా చెయి విడి ♦ పించుకొనుట
అబ్జాస్య నీవెకా ♦ నా వెన్క కేగి నే, కన్నులు మూసినఁ ♦ గనుగొనుట
గీ. వలపు తేటేమొ కల్లని ♦ వారడ నగుట, యిట్టులేల బతిమ్రతి ♦ లగుదు రింతె
యదియె నంచిది సౌఖ్యంబు ♦ లందువిందు, జెందుటకు మంచికార్యంబు ♦ చేసినారు.
ఉ. చిత్తమెలర్పఁగా నస ♦ లనేన లోనర్పకయుట్టివేళలన్
వత్తురె సొత్తురే నయము ♦ వంచియు నాసికఁ గాసఁ దెత్తురే
చొత్తురె జారవిద్యలను ♦ చూపఁ నెద్దలు హానినిత్తురే
యుత్తమశీలలార ననునూరక నిందలంబు లొందఁగన్.

దశావతారచరిత్రము, ఆ 9.

—♦ విష్ణుపట్టాభిషేకము. ♦—

సీ. మండువేసవినాఁటి ♦ మార్తాండబింబంబు, గోడగిఁచుఁబసండి ♦ గుబ్బతోడఁ
వేలు కాలుఁ బ్రాక్కులం ♦ గులధౌతధళ్యంబు, తపనీయ రత్నదం ♦ డంబుతోడ
నచ్చవెన్నెలచాయ ♦ హెచ్చుచుండాడుచు, వలిపట్టు టగజంపు ♦ వలుచతోడఁ
గదలియంచెరోద ♦ కముమెలఁ బుట్టిన, పనడఁ పూఁదీగల ♦ పంజుతోడ
గీ. వేఁ వేలోక్తజనంబు ♦ విరివినొప్ప, లక్షకోటిశిలా ♦ కాంచనవ్రతంబు
దారనాస్త్రాలనాక్షి ♦ స్థాపితంబు, విష్ణునకుఁ బట్టె నేఁకముత్య ♦ వెల్లనేడుగు.
గీ. పార్వతీదేవి నైకనేసె ♦ బహువిధముల, బలుకుఁబోయ్యలిగెత్నద ♦ మ్నేఱను చూచె
శచి నివాళించె మణిదీప ♦ సంచయమున, శేషశీయనుని పట్టాభి ♦ షేకవేళ. 3760
సీ. చాముండి రొదరించు ♦ జంపెతాళమునకు, భృంగీశ్వరుం డాడెఁ ♦ బేరణంబు
వెనుకదిక్కునుండి ♦ కనకభూవలుమ్రోయ, నాగ్యందు శనియుఁ పే ♦ చో ప్రలిడె
వెండికట్టుఁతోడి ♦ వేత్రదండము పూని, సందడిసెడఁగల్గ ♦ జడిసె యముఁడు
నాలోచితంబుగాఁ ♦ నైవార మొనరించె, బలుకుఁదొయ్యలి గద్య ♦ పద్య సరణి
గీ. నఖిలలోకములకును బ్రహ్మ ♦ హ్మాండములకు, నాధపత్యంబు పూని సిం ♦ హాసనమున
మునులచే వేలుపులచేత ♦ మ్రొక్కుగొనుచు, నచ్యుతుండోలగింబున్న ♦ యవసరమున.

కాశీఖండము, ఆ 4 ప 294-296.

—♦ రామపట్టాభిషేకము. ♦—

సీ. శృంగార మేపార ♦ సీతాంగనామణి, మును నిజ వామాంక ♦ మున వసింపఁ
దనపాదుకంబు శరం ♦ బును మోచి ముందఱ, హనుమంతుఁ డతిభక్తి ♦ ననుసరింప

ధవళాతపత్ర మా♦తతధనుర్బాణముల్, వాల్చి లక్ష్మణుఁడు కై♦దండ నలర
సరి నిరుగడల విం♦జామరంబులు పూని, భరతశత్రుఘ్నులు ♦ పరిఢవింప
తే. ననుపమోజ్జ్వలరత్నసిం♦హాసనమున, నమరఁ గూర్చుండి కోటిసూ♦ర్యప్రకాశుఁ
డై వసిష్ఠాదిమునిసమూ♦హములచేతఁ, జెలఁగి రాముండు పట్టాభి♦షిక్తుఁ డయ్యె.

సీతారామాంజనేయసంవాదము, ఆ 1 ప 72.

—♦ రామకృష్ణపట్టాభిషేకము. ♦—

సీ. భానుండు గురుఁడుగాఁ బరగ ♦ నెయ్యమున ముష్టి యూపాపని ♦ యగ్రదిశను
శోభనాకృతి లక్ష్మ♦ణాభిఖ్య నొప్పు సు,నీతివిందు సహజ♦నియె వెనుకను
అలసత్క్షమామహా♦ర్యబ్జాపరావతా,రములే మహితతఁ జే♦రఁ గుడి నెడమఁ
దారాజహారాంకి♦తసువత్ససుగ్రీవ,భద్రసద్ధృతి మహి♦మాద్రికలుప
గీ. భావహృద్విభీషణసుదం♦తావళశుభ,కరలసద్బాహాంగదభల్లు♦కవరజాత
నాథులయ్యనిలాదికో♦ణముల వెలయ, నడుమ సముచితనయత సు♦స్నవిభుఁ గొల్తు

లంకావిజయము, ఆ 2.

—♦ లంకాదహనము. ♦—

మ. అనరేంద్రారియుధ సన్నిభంబులయి ఫు♦ల్లాశోకకాలాయసా
భములై కింశుకలోహితప్రకరరో♦చిస్స్ఫూర్తులై హేమవి
భ్రమధూమప్రతిమంబులై వివిధవ♦ర్ణశ్రేణులై వీతిధూ
మములై యొక్కొకయింటిపై నెగసెఁ బె♦న్మంటలు మహోగ్రధ్వనిన్.
చ. పదములు పట్టుచుం దొడలు ♦ ప్రాఁకుచు నేచి కుచంబు లంటుచుం
బెదవులు చీఁకుచుం గరము♦ పేర్చి కచగ్రహణంబు సేయుచున్
సుదతులయందు రాగములు ♦ నూపుచుఁ బావకుఁ డొప్పె నెంతయున్
మదనసుఖోచితక్రియలు ♦ మక్కువసల్పెడు కామికైవడిన్.

భాస్కరరామాయణము, సుంద. 478, 488.

సీ. పాకాసురాంతక♦ప్రాసాదభిత్తులఁ, బోలుపాయగన్నాఱి ♦ ధూమ్రతయయ్యె
మహిమవాహస్థాన♦మంటపస్థలియందు, నానీలచేలవి♦తానమయ్యె
వరుణమహాపురీ♦వరహర్మ్యరాజుల, గమనీయ హరినీల♦కాంతి యయ్యె
రాజరాజాంతఃపు♦రస్త్రీశిరోజవ్ర,జంబుల నగరుధూ♦పంబులయ్యె
గీ. నక్షతైలేయముఖమహా♦రాక్షసేంద్ర,సదనవిచక్షణదక్షిణా♦నామతనయ
వాలగతభాసురానల♦కీలదగ్ధ,భూరిలంకాపురీధూమ♦పుంజ మప్పుడు. 3756

రామచంద్రోపాధ్యాయము, సుంద. ఆ 5. మి॥మ॥

సీ. కోలుపుకూటములకుఁ ♦ గుప్పించి గజవాజి,శాలలమీఁదికిఁ ♦ జౌకళించి
భాండాగారగృహముల ♦ పైకిని లంఘించి, మెఱుఁగారుమేడల♦మీఁది కుటికి
చప్పరంబులమీఁది ♦ కుప్పరంబునదాఁటి, యంతఃపురములకా♦నంతు వైచి
చవికలమీఁదను ♦ సాహసంబున ద్రాఁటి, గరిడికూటంబుల ♦ సొరిది సెక్కె
గీ. వాడవాడల వీథుల ♦ వన్నె మెఱసి, హరుఁడు త్రిపురంబు వేల్చిన♦యట్టిలీల
నొక్కగృహమైన లెక్కకు♦దక్కనీక, దానవేశ్వరుపురము దగ్ధంబు జేసె.

మొల్లరామాయణము, సుంద. ప 221.

—♦ ఖాండవదహనము. ♦—

చ. సెడిలి సువర్ణపర్వతము ♦ పెక్కుదెఱంగుల వ్రయ్యునట్టు ల
స్ఫూతము వివిధప్రకారముల ♦ భూరిశిఖావలిఖాండవంబున
న్బ్రిదఁ గడుఁ బర్వఁగాఁ బెరిగి ♦ కాల్పఁ దొడంగె హుతాశనుండు సే
న్వదఁగ వనంబులోని మృగ♦పక్షిభుజంగచు భూతసంఘముల్.
చ. అమితకృశానుదగ్ధ మగు♦ నయ్యమరేంద్రువనంబులోని యు
త్తమసలిలాశయావళుల♦తప్తజలంబులయందు పేతజీ
వము లయి తేలుచుండె వగ♦వారిచరంబులు వారిపక్షులుం
గమరె నశేషశోకనద♦కైరవపంక్తులు శైవలంబులున్.
క. అలుగులవడి ఖాండవమునఁ, గలయాశీవిషమహోరగము లెల్ల విషా
గ్నులు గ్రక్కుచు నత్యుగ్రా,నలబహుళజ్వాల లందు ♦ నాశము వొందెన్.
క. ఉఱుముచు మెఱుముచుఁ బిడుగులు, వఱలఁగ నలుగడలఁ బడ న♦వారితవృష్టుల్
నుఱుకొని కురియఁగఁ బంచెను, మఱియును నయ్యనలుమీఁద♦మఘవుం డలుకన్.
క. పాండుసుతుఁ డంతనానా,కాండసహస్రముల నేసి ♦ ఘనముగఁ జేసెన్
ఖాండవగృహము నఖండా,ఖండలధారలకుఁ దూఱఁ ♦ గాకుండంగన్.
గీ. దాని వెల్వడ నేరక ♦ తద్వనంబు, జీవు లెల్లను బావక♦శిఖలఁ జేసి
దగ్ధు లగుచున్నఁ దక్షక♦తనయుఁ డశ్వ,సేనుఁ డనుభుజంగమ మగ్ని♦శిఖల కప్పుడు
ఆ. వెఱచి తల్లిఁ దోఁకఁ ♦ గఱపించుకొని దివిఁ, బఱచువానిఁ జూచి♦పార్థుఁ డలిగి
వానితల్లిశిరము♦తోన తత్పుచ్ఛంబు, దునిసి యగ్నిశిఖలఁ ♦ దొరఁగ నేసె. 8764
సీ. ఈదలేనిమిణుఁగురు♦గములు బక్కాడి రేగి, చమరమృగంబుల ♦ సౌరడంపఁ
బొటులై రోగయుధూమ♦పటలిగ్రిక్కిఁ గ్రిమ్మి,మృగపక్షికులముల♦ బెగడుపఱుప
మేఘమండలమును ♦ మించి వెల్గెడు శిఖల్, పుష్పఫలావళిఁ ♦ బొలియఁ జేయఁ
బెల్లుగా భుగుభుగు♦ల్లన బలుసెకల్ ; పంకజాకరముల ♦ నింకఁ జేయఁ

గీ. ఇటుపటుధ్వనితో నృక♦పతులి దెసెల్లఁ, గావుకావనిజంతుసం♦ఘంబు లిడఁగ
మిన్ను మన్నును బాఁ దైమ♦యు నైనట్టి, గాఢ్వానేసుండు వనమెల్లఁ♦గాల్చె తఱిని.
కాళిందీపరిణయము, ఆ 3 ప 37.

♦ క్షీరసాగరము. ♦

సీ. శకునవాలోత్క్షిప్త♦జలశీకరంబులఁ [illegible] సుమనోభ్యనూజ్యేసు♦లఱపరాదు
కలికిరాయంచ చొక్కులమిఁ [illegible] తెలినావ, తెరలు తేలంపయు గుఱుఱ♦ తెలుఁగరాదు
జలవాలికాపాలి♦కలహాక్కిఘులఁ ద్రుబాపర్తములఁ [illegible] ♦ మరలుపరాదు
తఱచుగా గిఱిక్రొన్న♦మానుఁగులమస్నల, సుకతిప్పల నిగ్గ♦యిఱుపరాదు
గీ. కనుఁగొనఁ దుదాత్తదాత్మ్యత్వ♦జనితకీర్తి, ముందుకొనెనఁ సహాజమ్మైన మెంచుధవళ
కాంతి దిక్కులనెల్లఁ బి♦క్కటిల వెలయు, పాలమున్నీరుకన్నుల♦ పండువయ్యె.
ఉత్తరరామాయణము, ఆ 5 ప 207.

సీ. ఘనులేఁగుదెంచిన♦ తఁ వారిలోనెంచి, జీవనంబిచ్చి రక్షించుదాత
భువననిదానమై♦ కువలయప్రియముగాఁ, గళలకిమ్మగు పుత్త్రుఁ♦ గనిన యోగము
క్షితిజనర్గాని తూఁడ♦ సితికిఁబుట్టినయిల్లు, పురుషోత్తమస్థితిఁ♦ బొసఁగుఘనత
బలవైరిఘనమునఁ♦ బరఁగుభూభృత్తుల, మనుపవాసీనాలసే♦విసమపోత్ర
గీ. శోభితానంతరత్న ధా♦మాఖిలాముఁ, గంకణాకలాపలసదూర్మి♦కాపరంప
రావిరాజితవిభ్రాంబ♦రపరిధేశు, భూరిసత్త్వసమారం♦భీరుఁ గనిరి. 2767
రామచంద్రోపాఖ్యానము, వా. వేం. ఆ 1 ప 99.

♦ క్షీరసాగరమథనము. ♦

సీ. కపటకచ్ఛపమైన♦ కైటభాంతకు వీఁపు, కొమరుమీఱినమట్టు♦కుదురు గాఁగ
నారసాతలమూల♦మైనమందరమహా, ధరణీధరంబు మం♦థానకము గ
దందశూకాన్వయా♦ధ్యక్షుండు వాసుకి, తతపరిగ్రహణసూ♦త్రంబు గాఁగ
పావహాప్రవహోదు♦లగుమారుతంబులు, తగులఁగట్టిన యూక♦త్రాళ్లు గాఁగ
తే. బలిపురోగములగు దైత్య♦పరివృఢులును, దివిజనాయకుఁ డాదిగా♦ దేవతలును
దరిచి రంభోధిఘుమఘుమ♦ధ్వానరవము, భువనగోళంబు దిక్కులు♦ చెవుడు పడఁగ
భీమేశ్వరపురాణము, ఆ 4 ప 58.

సీ. పాలమున్నీటిలో♦పల సర్వత్ప్రణలతో, మథములు దెక్కించి♦ నాలవైచి
మందరశైలంబు♦ మంథానముగఁ జేసి, తనరి వాసుకిఁ దరి♦త్రాడు సేసి

వాసుకిహోయుతచేత ♦ నలి నందఱును మీఱు, దరువ్వఁడు చేసెను ♦ తం(డ్రులగొని
ఫలముఁ బొందరయ్యెడు ♦ బహుళఖేదుఖంబులఁ, బడుదురు దైత్యులు ♦ పాపమతులు
ఆ. అలసటేమిలేక ♦ యఖిలార్థములుఁ గల్గు, విమధిలోన నొక్క ♦ విసము పుట్టుఁ
గలఁగి వెఱవవలదు ♦ కామరోషంబులు, వస్తుచయమునందు ♦ వలదు చేయ.
సీ. వాసవవర్ధకి ♦ వాఁడిగాఁ జఱిచిన, కుద్దాలముఖములఁ ♦ గొంతద్రవ్వి
ముసలాగ్రములఁ బొడ్చి ♦ మొక్కలి సాంతఁ గలించి, ఛిన్నపాశంబులఁ ♦ జిక్కఁ జుట్టి
పెకలించి బాహులఁ ♦ బీడించి కదలించి, పెల్లార్చి యెత్తుచు ♦ పేరువాఁడి
పెటికి మీఁదికి నెత్తి ♦ పృథులహస్తంబులఁ, దలల భుజంబుల ♦ దరలకుండ
గీ. వాని మెల్లన కుఱుత్వ ♦ డుఁగులిడుచు, భోగమధికఁ జెయి సడలక ♦ నెత్తుకొనుచు
మందరనగంబుఁ దెచ్చిరి ♦ మందగతిని, దేవదైత్యులు జలరాశి ♦ తెరువుపట్టి 3770
క. మందరము మోపనోపమి, నందఱుఁ బైఁ బడిన సదియు ♦ నతిచోద్యముగాఁ
గొందఱు నేలం గలిసిరి, గొందఱు నుగ్గయిరి చనిరి ♦ గొందఱు భీతిన్.
క. హరియును దేవానీకము, సురగేంద్రుని తలలు పట్టు ♦ నుద్యోగింపన్
హరిమాయాపరవశులై, సురపుత్రులు గూడి పలుకఁ ♦ జొచ్చిరి కడిమిన్.
మత్తకోకిలము. స్వచ్ఛమైన ఫణంబు మీఁదలు ♦ సక్కఁ బట్టి మధింపఁగాఁ
బుచ్ఛపేటికి మాకుఁ బట్టఁగఁ ♦ బూరుషత్వము గల్గి మే
మచ్ఛమైన తపోబలాఢ్యయ ♦ నాన్వయంబుల వారమై
యిచ్ఛయింతుమె తుచ్ఛవృత్తికి ♦ నిందు మాకు ఫణాగ్రముల్.
క. విస్మయముఁ బొంది దానవ, ఘస్మరుఁ డహిఫణము విడువఁ ♦ గైకొని యసురుల్
విస్మితముఖులై యార్చి య, విస్మితముఁ గొనిరి సురలు ♦ పీఁకన్ దోఁకన్.
క. విడుపడుఁదని ఫణిపలుకఁగఁ, గడుభరమున మొదలఁ గుదురు ♦ [illegible]
బుడబుడరవమున నఖిలము, వడఁకఁ దడవడఁకఁగ మహాద్రి ♦ వనధిమునింగెన్.
ఉ. గౌరవమైన భారమునఁ ♦ గవ్వపుఁ గొండ ధరింపలేక దో
స్సారవిహీనులై యుభయ ♦ సైనికులుం గడు సిగ్గుతోనకూ
పారతటంబునం బడిరి ♦ పాపము నంజెడి పాంపువేయ రొ
వ్వారికి చేరఁబోలు బల ♦ వంతిపుదైవము నాక్రమింపఁగన్. 3776

భాగవతము, స్కం 8 ప 175, 183, 184, 194-200.

— ♦ ఈశ్వరుఁడు హాలాహలమును మ్రింగుట. ♦ —

క. కటుకమగు విసము విషధర, కటుకంబగు కేలఁ బూని ♦ కౌతూహలియై
ఘుటికాసంసిద్ధుఁడు రసఘుటికయునుంబోలె మృడుఁడు ♦ గుటుకున మ్రింగెన్.

గీ. కంఠకాళీలకల్మంబు ♦ కరణి నొప్పె, లలితమృగనాభిపంకంబు ♦ చెలువు దాల్చెఁ
గాలకూటవిషంబు త ♦ త్కంఠమునకు, నాభరణ మయ్యె బ్రహ్మాదు ♦ లభినుతింప.

హరవిలాసము, ఆ 6 ప 69, 70.

సీ. కాలాంతకాలోల ♦ ఫాలానలోజ్జ్వల, జ్వాలావళీకతా ♦ భీల మొక్క
కల్పావసానప్ర ♦ కల్పోష్ణకరశిఖా, నల్పాశ్రియాంకస ♦ హస్ర మొక్క
యక్షీణతరుదుర్ని ♦ రీక్షణక్షయకాల, రాత్రసప్తతురంగ ♦ లక్ష మొక్క
దుర్వారభయదోగ్ర ♦ సర్వాయువిషయుతా, ఖర్వాగ్నికోటిప్ర ♦ కాశ మొక్క

గీ. యనుచుఁ జూపరు లతిభయం ♦ బంది పరువ, మొదల నల్లన నల్లనై ♦ యొదవి యెఱుపు
పచ్చనై యంతఁ బొగరాజి ♦ ప్రబలెనపుడు, ఘోరతరమైన యాకాల ♦ కూటవిషము.

సీ. భుగభుగమనిలోనఁ ♦ బొగలుచు గ్రక్కున, రవరవమనిపొగ ♦ రాజి కనలి
భగభగమనిచాల ♦ ప్రజ్వలంబై మండి, చిటచిటమిణుఁగురుల్ ♦ చెదరమించి
ధగధగమెఱుముంటు ♦ లెగయ నల్గడ కేఁగి, చిరచిరజలధులు ♦ తిరుగఁబారి
పటపటదిగిభకుం ♦ భస్థలంబులగల్చి, పెటపెటబ్రాణులఁ ♦ బేల్చి యుఱికి

గీ. యడుగునకు జారి పాతాళ ♦ మాదిగాఁగ, గ్రిందిలోకంబులేడును ♦ నంది కాల్చి
మొనసి యామీఁదిలోకంబు ♦ లేడునంటి, దరికొనుచునిండె నెల్లచో ♦ దద్విషంబు.

లక్ష్మీనారాయణపరిణయము, ఆ 3.

చ. శిరమున వేల్పుటేటిచెలి ♦ చెక్కుచెమర్పదు శైలకన్యతోం
దరపడ దర్ధదేహమునఁ ♦ దాల్చిన పాపసరుల్ జవాడుచుం
బొరలవు మాళినున్న శశి ♦ పువ్వు రవంతయుఁ గందకుండు చే
మెఱసెడి జింక తూల్పడదు ♦ మేచెయు టెక్కుదు శంభుమూర్తికిన్.

చ. కలఁగదు నెమ్మనంబు కసుఁ ♦ గందదు క్రొందలపువ్వు కాఁక చి
ట్లిలమదు కోమలాంగము జ ♦ వాడదు బింకెము వీడ దూహ డి
ల్లపడదు నిజప్రకాశము త ♦ లంగ దొకింత జటాభరంబునన్
హాలహలమాత్మకంఠమున ♦ కాహుతిఁ జేసిన శూలపాణికిన్. 3782

మహాలక్ష్మీపరిణయము, ఆ 2 పే 47.

—♦ భూగోళము. ♦—

సీ. వెలయు భూగోళంబు ♦ వెలగపండువలె నం, చందు సిద్ధాంతు ♦ లనసి యద్ది
కొండలపిండుతోఁ ♦ గూడియుండుటచేతఁ, బనసపండువలెనఁ ♦ చనఁగను జను
బహునదీనదములఁ ♦ బరఁగుచుండుటచేత, గుమ్మడిపండుపో ♦ ల్కి మ్మనఁ దగుఁ
బహుసంద్రములతోడ ♦ నలరుచుండుటచేతఁ, బండిపండని దబ్బ ♦ పండన నగుఁ

గీ. చూడఁగ పతికింప హరిపదో♦ంబరమున, నొక్కచినపంకగందోఁచు♦నక్కజముగ
మఱియుం దారయఁబరమాణు♦మాత్రమనియు, నెన్న గారాముహాతిశక్తి♦నెన్నఁదగమె.
కుమారసంభవము, ఆ 2.

సీ. భూమిమధ్యంబునఁ ♦ దాఁబరవలెనుండు, మేరువు జగతికి ♦ మేర యగుచు
మీఁదిభాగం బెని♦మిదికోటులగు యోజ,నంబులు తద్ద్విగు♦ణంబు మొదల
తన్మధ్యనస్థలి ♦ దగుయోజనంబు లి,రువదికోటులు దాని♦మూఢిగాను
దానిక్రిందగా గ్రంబు ♦ దా నెన్న నిరువది,నాల్గులక్షలయోజ♦నంబు లగుచు
గీ. వరుణముచు భ్రమదము ♦ శీత మనవవతే, పునఃగ నగములు నలుదిక్కు♦లందు లక్ష
యోజనంబులపొడవున ♦ యొప్పుచుండ, పురనగరీతి నీరీతి♦మించె ధరణి.
నాగరఖండము, ఆ 8 ప 76.

—♦ ఉత్తరాయణదక్షిణాయనములు. ♦—

చ. ఇనుఁడనిశంబు బ్రహ్మసభ♦కెల్లఁ బ్రదక్షిణ మాచరింపఁగా
ననుపమదేవలీలఁ బిత్రు♦యానములం జరియింప నుత్తరా
యణమును దక్షిణాయనము♦నై కడు నున్నతనిమ్నవృత్తులన్
దవరుచునుండు నంబరప♦థంబునఁ గాలగతిన్ మునీశ్వరా.
తే. మకరమాసంబుమొదలు యుు♦గ్మంబుతుదిగ,నాఱు నెల లుత్తరాయణ♦మద్యోగవికి
నందురాత్రులుపలుచనై♦యహము లెక్కు, డగు మనడుచునుగాలప♦ర్యాయమునను.
కుమారసంభవము, ఆ 2.

—♦ భూలోకవర్ణనము. ♦—

మ. జననంబున్ మరణంబు రోగవిధముల్ ♦ సర్వత్ర బొవింపఁ బూ
విన దుఃఖాతురులున్ శుభేతరులునౌ ♦ నిర్భాగ్యు లీభూజనుల్
ఆనయంబ్ శుద్రులు దుర్మదాంధులును రం♦ధ్రాన్వేషు లీరాజులీ
జననాథక్షితినొందు నీక్షితిని సే♦సభ్యం దపేక్షించెడిన్.
మ. తరుణత్వంబున బాల్యకాలమున వృ♦ద్ధత్వపరికర్షంబునన్
మరణం బబ్బినఘోరయామ్యభటస♦న్మర్దార్తులీభూజనుల్
పరిమాణాతిగదుర్భరార్తులగునీ♦పాపిణుల్ సుఖం బందు టెం
చిరవో నెట్టులదుక్కికష్ట మిలలో ♦ సేయూరలేదారయన్. 3788
సీ. రావణదర్పవి♦రాముఁడు రాముఁడు, మానవుఁడై ధర ♦ మనఁపలేదో
అసురామరులపోర♦నమరసహాయుఁడో, నతనితండ్రి సుసుప్వు♦డగునో కాఁడో

వృష్ణిసేనాగ్రణి ♦ కృష్ణుఁ డెన్నఁ దతండు, మనుజేంద్రుఁ డనఁ నీవు ♦ వినఁగలేదొ
ధరణీతలం బెల్లఁ దడవ పృథ రించిన, భరతుఁ డెన్నఁ దతండు ♦ వరుఁడు గాఁడొ

గీ. పటుతరంబైన దివ్యప్రభావకలన, నిపుడు చెప్పినవారిలో ♦ నెవఁ డతిశయుఁ
డెనఁడు దేవత యనఁగ నిం ♦ దెన్నఁబడియె, దానవుండన యెవ్వఁడు ♦ ధాత్రి నెసఁగె

సీ. మహిమాతిశయుఁడైన ♦ మాంధాత యను రాజు, కేవలధనుఁడు భ ♦ గీరథుండు
సత్యోత్తముండైన ♦ సగరమహారాజు, గుణఖనియైన క ♦ కుత్థ్స నృపతి
పురుహూతిసముఁడనఁ ♦ బరఁగు పురూరవుం, డింగు భానుఁడు శశి ♦ బిందునృపుఁడు

గీ. నలి వదాన్యుఁడు శిబియు రు ♦ క్మాంగదుండు, జనక నహుషులు హైహయ ♦ జనవిభుండు
పార్థివులు యయాతి నాఁ ♦ బరఁగు నృపతి, యిందుఁ బ్రభవించి ప్రబలత ♦ నెసఁగలేదె.

విశ్వగుణాదర్శము.

—♦ చోళదేశవర్ణనము. ♦—

సీ. వారకాంతాకుచా ♦ పారమృగ్దనకళా, శారీణతను సదా ♦ పరిఘవిల్లు
శరములనర్ఘ్యాది ♦ కంబులు విడుతురు, తక్వ్రాటికారసో ♦ ద్వాసితంబు
లగువోళ్లచేతనే ♦ నిగమార్చనామంత్రముల నుచ్చరింతురా ♦ యూధపతులు
నిర్భయంబున దేవు ♦ నికిఁ గల విత్తముల్, ధీగతిఁ గొందురా ♦ దేవలకులు

గీ. ఇట్టి దుర్మార్గవర్తులై ♦ నట్టివారి, పూజలే వేళలను బొంది ♦ పాదలునట్టి
విగ్రహంబులయందు నే ♦ విధమున హరి, యెంచి చూడంగ సాక్షాత్క ♦ రించియుండు

ఆ. హంత చోళవాస ♦ మందతి స్థైర్యము, చిరము గల్గి యున్న ♦ చేడియలకు
విగతచోళబంధ ♦ విదులుగోజంబుల, కనుటయే విరుద్ధ ♦ మై లభించె.

తే. బుధజనంబులు నిజగృహ ♦ ముల ననేక, రుచులఁ జేసినయన్న మ ♦ యుచ్యమగును
దిందువుహారిస్థలంబుల ♦ యందు నెట్టి, యన్నమైనను భవహర ♦ మనుచుఁ దలఁచి.

తే. ఆహితాగ్నులు నే గృహ ♦ మందుఁ గనిన, హృద్యశాస్త్రామదోల్లాస ♦ హృదయులధిక
పుణ్యశాలులు పండితుల్, పుండరీక, లనఘులను జేతు రీప్రజ ♦ నఖిలవిధుల.

చ. అనఘపతివ్రతాత్వముల ♦ నద్భుతశీలములన్ విశుద్ధలై
తనరెడి చోళికాతతికిఁ ♦ దద్దయుఁ గంచెలలేమి దూష్యమా,
ఘ్రణుతరతోపభాగ్యవయ ♦ వంబు బయల్పడియున్కి దూష్యమం
చనినను మోవియింతులకు ♦ నావృతిఁ గాంచెనె వస్త్రసంతతిన్. 3795

విశ్వగుణాదర్శము.

——♦ భరతుని బాల్యక్రీడలు. ♦——

సీ. ముంజేతఁ గరకాండ♦ములు చుట్టుకొనివన,ద్విరదరాజంబులఁ ♦ దిగిచి తెచ్చి
కొనవెండ్రుకలు పట్టు♦కొని పంచరించిన, పంచాననంబులఁ ♦ బట్టి తెచ్చి
వాలాగ్రముల ముళ్లు♦వైచి లంకెలుగ శార్దూలపోతకములఁ ♦ దోలి తెచ్చి
దొడ్డికట్టుగ నాఁగి ♦ దొలఁగిపోవఁగనీక, యచ్ఛభల్లములఁ ♦ జేళ్లార్చి తెచ్చి
గీ. కర్ణమూలంబు లురిమి తేఁ♦గలను బోలె, నేకలంబుల నొండొంటి ♦ నడ్చి తెచ్చి
దామెనలుగట్టి యాశ్రమ♦స్థలమునందు, శైశవక్రీడ లాడు న♦వ్యయచనూతి.

శకుంతలాపరిణయము, ఆ 4.

——♦ రామానుజమతవర్ణనము. ♦——

సీ. శుద్ధరామానుజ♦సిద్ధాంతరక్షకులౌ, శిష్టాగ్రగణ్యులు♦తిర్వృవమాలగు
గుణములఁ బూర్ణులు ♦ గురువేదవేదాంగ, పారీణులగు నుగ్ర♦ప్రబలులైన
విసుతస్థలేనియా♦విబుధులసత్పుత్రుని, భజియింపఁ దప్పైనఁ ♦ బాతిప్పత్రిఁ
దొరలోకమునందుఁ♦ తినువేళ నాపరి,శుద్ధాన్న మితరులు ♦ చూచి రేని
గీ. విడుతు రది యట్టులుండఁగాఁ ♦ గడఁగి నైజమతము గలిగిన వైష్ణవ♦తతులకట్టి
నైన భజియింప రొకవేళ♦నైనవారు, చూడ నీక్లైనఁ ద్రావరి♦చోద్యమేమొ.

చ. అనయాత నన్ను నీటినుఁ♦గంచవి యంబుధిలో మునుంగఁగా
జనములు పంచగవ్యము ని♦సమ్యాతచేఁ ఒకుమూత్రిపిష్టలం
చనిగణించుతురా శివుజ♦టాగ్రసరంబని జాహ్నవీజలం
బును హసించుతు రిఖిలుల ♦ భూరియశంబు లగణ్యముల్గదా.

సీ. హరి కర్చనము సేయు ♦ నవసరంబులయందు, నఖిలలోకశ్లాఘ్య♦మైతనర్చు
ఘంటారవంబును ♦ గైకొని సేయరు, జగదేకమాతయై ♦ తగినలక్ష్మి
వివిధవేదాదుల♦వివిధవిధంబుల, విధియయ్యునన్నట్టి ♦ విభవములను
ఖండించిపైపురు ♦ గణనసేయక నైజ,సాంకేతికశ్రద్ధ ♦ సరణిఁ దవిలి
గీ. స్వీయగోష్ఠిని నిజపాద♦సేవకముల, జలములను ద్రావుదురు తామె ♦ సాధువులని
భూరివిశ్వంభరుని దోష♦భోగ్యుఁ డనుచుఁ, బల్కుదురు కొందఱీమత♦ప్రతిభవారు

సీ. బ్రాహ్మణాదిసమస్త♦వర్ణసంభవులను, బధయులందరికట్టి ♦ షట్టికొట్టి
సంచితధనముల ♦ సర్వంబును హరించి, దుర్మదప్రభృతుల♦తో రమించి
వివిధదుర్వర్తనా♦విధముల వర్తించి, దొంగతనంబుల ♦ దొంగిలించి
వనముల గిరులను ♦ వర్తించి కడుఁ గ్రొవ్వు, పీఁకనీచతలచే ♦ విస్తరించి

గీ. నట్టిఖిలులకుఁ జక్రాంక♦నాదికములు, చేసి తద్దత్తవిత్తము♦ల్వ్యాసినిగొని
వసుధ వంశపరంపరా♦ప్రాప్తముగను, దేహభరణముఁ జేతు రు♦దీర్ణగతుల. ౩౮౦౦
సీ. కడుఁబవిత్రములైన♦కళలనొప్పుటచేతఁ, జేవంగనీయ రు♦చ్ఛిష్టములను
సజ్ఞానసంబంధ♦సంభావితులుగాన, సలుపఁగాబో రస♦త్సంగతులను
బాహ్యశాపదలనైన ♦ బాంధవేతరులతో, వీరలు త్రావరు ♦ నీరమైన
గామ్యకర్మలఁ జేయఁ♦గాఁబోరు హితమైనఁ, బారమార్థికముల ♦ వద్దు లగుట
గీ. రతుల నేవేళ భగవదా♦రాధనంబె, కాని యితరాన్నవలసేయఁ♦బూన రెపుడు
శమదమాదులు చాలుటే♦జనులకిట్టి, వీరవైష్ణవధర్మంబు ♦ వెలయుఁగాత.
తే. బాంధవేతరదర్శనా♦భావమైన, యన్నమును వైష్ణవులు తిందు♦రనెడిమాట
పాటిఁజూడమి పాపము ♦ పాపహరము, తెలిసికొమ్మది♦యెఱిఁగిన ధీరజనుల.
విశ్వగుణాదర్శము.

—♦ జ్యోతిషవర్ణనము. ♦—

ఉ. మానక మోదఖేదములు ♦ మర్త్యుల కెయ్యదియైనఁ గల్గినా
దానిని మున్నె తెల్పితని ♦ దథ్యమె కాయని మిథ్య లాడుచున్
దినతి గల్గదింకనని ♦ తేఁకువ మెపన్నసాదిసంఖ్యలం
గానివారి మోహితులు♦గా నొనరింతురు దైవవిత్తముల్.
తే. వసుధ సుఖదుఃఖములు కర్మ♦పాకవేళ, నిలిచి కుడుచుట దేహికి♦నియతియగుచో
వానిమౌహూర్తికులు ముందు♦గానె తెలుపు, దానలభియింపు ఫలమే మె♦గాని తెలుపు.
శా. జ్యోతిశ్శాస్త్ర మెఱింగినట్టి బుధు లెం♦చో నుందురో యాస్థలిన్
వీతత్రైవత్సక దేవయజ్ఞనిచయా♦హీనవ్రతాచారసం
ఘాతంబుల్ గ్రహచారవారతిథిన♦క్షత్రప్రమేయాదుతే
రీతిం జేటలఁ జేయునా నెటుప్రవ♦ర్తించున్ సమస్తక్రియల్. ౩౮౦౫
ఉ. భానునకున్ శశాంకునకు ♦ భావిభుజంగభయంబు తెల్పుటన్
మానవకోట్లకున్ జలని♦మజ్జన మబ్బ నఘార్తి పాసను
త్తానశుభేష్టముల్ దెలుప♦ధైర్యముఁ దుష్టియుఁ గల్గఁ గష్టసం
తానమదంబు మంత్రజప♦ధాటికినై తగ మూలహేతువై.
సీ. కుముదినీనాథుఁడై ♦ కొమరొప్పువిధునకు, వృద్ధిక్షయంబుల ♦ విధము లమరి
బలియుండౌ పుష్పవంతులకు పరాగముల్, సంభవించుచునుండు ♦ సంగతులను
భార్గవాదిగ్రహ♦పటలికి మాటికి, విలయోదయంబులు ♦ గలుగుటయును
ఇత్యాదివైఖరు♦లెల్ల దైవజ్ఞులు, యక్షిలోక్ష్మలకు దెల్ల♦మైనవి కద

గీ. ...ంక నివిధమెల్లఁ గుంభిపు♦లాకరూప,మైన వ్యాయాన దైవజ్ఞు♦లైనవారి
...కర్మనిశ్చయవాక్యభా♦వాస్తుతులను, నెల్లెఱుంగఁగవలయును ♦ హృద్యనుతుల

విశ్వగుణాదర్శము.

—♦ వైద్యవర్ణనము. ♦—

తే. అమితమిథ్యాకషాయపా♦నములచేత, మృషయెయో తైలలేహ్యస♦మృద్ధిచేత
లోకవంచనలను వైద్య♦యోగులిట్లు, కుక్షిభటములఁ బూరించు♦కొందు రెపుడు.

ఉ. ధాతుపరీక్షఁగానరు ని♦దానమెఱుంగరు వైద్యశాస్త్రవి
జ్ఞాతపదార్థతత్త్వవిదు♦లైనను గారటు లయ్యు రోగులన్
ఘాతుకులై జేసి మృత్యువుల ♦ వీకను బ్రాణములట్టివిత్తముల్
చేతురు వీరు వైద్యులని ♦ ధీరతఁ బిల్చు పామరాళిచోన్.

తే. ఘనకషాయోపవాసాది♦కములఁ బ్రజల, కైన నారోగ్యములు తన♦యౌషధముల
నె యొసఁగునని భేషజులు మృష♦లాడి మిగుల, విత్తములఁ దీతు రిది వీరి♦వృత్తమరయ.

సీ. ఘనపథవేదనా♦పాటవంబున నత్త్రమాంగఁబు గబళిత♦మగుచునుండ
శ్వాసబైలువెళ్లక ♦ తనవైగళములోనె, మిక్కిలి బద్ధమై ♦ మెలఁగుచుండ
నాపాదమస్తక♦మైనదేహము మహో.జ్జ్వలవహ్నిశిఖలచే ♦ బడలియుండ
విషయేంద్రియంబులు ♦ వివశభావము నొంది, విహితస్పృహలు గ్లి♦వేఁగుచుండ
గీ. నెల్లబంధులు దూరాన♦నేడ్చుచుండ, నార్తులగువారి కెల్ల ధై♦ర్యములు దెలిపి
మందులను బోసి రుజలను♦మాన్పనిందు, వైద్యులను దప్ప దక్షులె♦వ్వారుగలరు.

మత్త. భూరివైద్య మెఱుంగకున్న న♦భాగ్యరోగవిపత్తిచో
నేరివైద్యులు గొప్పవారని ♦ యిచ్చకంబున వారినే
కోరి యీవులు చెప్పి తీసుక♦పోదురీ ప్రజలెల్ల నా
తీరు వైద్యుల నిందచేసినఁ ♦ దీఱునా వెతరోగికిన్. 3812

సీ. సవనకర్మల యథా♦శాస్త్రంబుగాఁ దీర్చి, యడరు ఋత్విక్కులఁ ♦ యాజియఁగడు
దాఁటశక్యముగాని ♦ గాటంపుధాటియౌ, నదిని దాఁటినవాఁడు ♦ నావికులను
విజయంబుఁగైకొన్న♦వెనుకను వాస్థలి, వెనుకద్రొక్కకయున్న ♦ వీరభటుని
నుల్లముచేరినమీఁద ♦ నెలమితో విలసిల్లు, నాహనాతూధుఁడు ♦ వాహకులను
గీ. దనదు వునిర్విఘ్నతద్వ్యాప♦నుఁడు కితవుఁడు, వృద్ధనారాంగనను రోగ♦పీడచనిన
పిదప వైద్యుని నారోగి ♦ వివిధగతుల, నీవికై శ్వేషినిఁగఁజూచు ♦ నిజనిజంబు.

విశ్వగుణాదర్శము.

ఉ. ధాతుపరీక్ష, దేహముల తత్త్వము, వస్తుగుణంబు, శాస్త్రని
ర్ణీతపథంబు, నౌషధుల సేవము, సర్వరుజానిదానమున్
బ్రీతిగ నేర్చి పైనను భిషక్కులఁ బెద్దల నాశ్రయించి య
జ్ఞాతరహస్యయోగముల సార మెఱింగిన వైద్యుఁ డెవ్వఁడో. 381

హేమసుందరోపాఖ్యానము.

—◆ రోగి. ◆—

సీ. వేదాంతదేశిక విబుధచోదితమహా,సాధుజనోచిత సరణి విడిచి
యన్యాపథంబుల నరుగుచో దేహులు, చపలత నరికట్టి చనుదు రింత
నిష్టవస్తువుల నిహీనంబుగాఁ దిను, మిష్టాంగనారతి నెలమి సేయు
మని ప్రియోక్తులు చెప్పునట్టి వైద్యునిఁ గడుఁ, జపలరోగార్తుఁడు సన్నుతించుఁ
గీ. గాని పథ్యము సేయింపఁ గడఁగునట్టి, కట్టివైద్యుని నైనను ఘనుఁ డటంచుఁ
దథ్యముగ సన్నుతింపఁ డపథ్యకాంక్షి, యైన రోగిజనంబు మర్యాద యిదియె.

విశ్వగుణాదర్శము.

—◆ నేత్రరోగము-తచ్చికిత్స. ◆—

సీ. తోలుకొల్లు మారానఁ గలదాని నిదియది, యని నిరూపించు దార్ఢ్యంబు
తెంపేసినట్టులే తెల్లబాఁ జూడ్కి కటుమీఁద, నావంతకొఱఁతసఁ బ్రాప్త
ముఖమౌని పబ్బిన మిన్నసమాడ్కిఁ బిదపవస్తువుల నొక్కటిఁ దెలియ నుపటత
కదపడి యతిసమీపములోని దేనియు, విస్పష్టలీలఁ గానంపకునికి
గీ. కంటి కడ్డంబుగా నిల్చి కలయ దిరిగి పుడు సంగళులసంఖ్య తెలియంగ నలవి గామి
యాననవ్షలఁ బొరయక యంతలోన, హీనదశఁ గాంచె నొక్కటి మానిదృష్టి.

నయనోల్లాసము, ఆ 2 ప 6.

సీ. కోకపాళ్లంబావిఁ గొనసూఁది యొత్తుచుఁ, గమణోష్ణకరభభాగమునఁ గాఁచి
నెత్తితంగేడాకు మెత్తి రేచకనిమ్మ, పంటిపుల్లున్న నూటి పట్టువెట్టి
తెల్లగింజేనపువ్వుఁ దెచ్చి తద్రస మిడి, కలివెపువ్వులు గోసి నిలిచి పిడిచి
పేరిననెయి వట్టి నెరుగుపత్తులు వైచి, చనుఁబాలతో రాచి సంపు చమిరి
గీ. విన్న మందులు తా నయి కన్నచుందు, లడిగి తెచ్చిన మందులు నడవిమందు
లెన్ని చేసిన మానకయుండు మాలి, కన్ను తోడిబడి నెత్తురు గాఱుచుండెను.

కాళహస్తిమాహాత్మ్యము, ఆ 3 ప 110.

శ్లేష్మాదిరోగములు.

క. వినుము తెలియంగ శ్లేష్మపిత్తానిలదోషంబు బారఁ బరఁగి ♦ యాపవనములు వా
ద్యనిరోధంబులుగాఁ జేయును లోపలిబయలు నెల్ల ♦ నొయ్యన కప్పున్.

క. కుత్తుకకు నడ్డపడు న్నాస్రోత్త్రిలి పోనీక యాఁగు ♦ నూర్ధ్వశ్వాసం
బెత్తఁగఁ జేయును జీవుం, డత్తనువున నుండ నేర ♦ కంతట వెడలున్.

క. స్రోతోమార్గంబులఁ జూ,పే తను కర్మంబు లైన ♦ విషయంబులఁ బ్ర
స్ఫీతమతిం జాతుర్యో,పేతము లై యింద్రియంబు ♦ లేసును బుట్టిన్.

క. స్రోతోమార్గములు గఫము,చేత నిరుద్ధంబు లైనఁ ♦ జెడు నింద్రియజా
తాతతశక్తులు దానను, వీతము లగుఁ జేష్టితములు ♦ విను మనుజులకున్.

గీ. వాయువంశంబులందుఁ ♦ ర్వ్యాప్తిఁ గదిరి,నొవ్వఁ దెవులు మబుట్టించుఁ ♦ గ్రొవ్వు సెఱిమ
సంధు వెడలించుఁ గ్రమమునఁ ♦ నెందుఁ బరఁగి,తనువు ప్రాణుగఁ జేసి జీవుని వెలార్చు

క. వాలుక యాడుట కేలుం,గాలు ముడుఁపఁ జాఁప నగుట ♦ కాయంబునయం
దీలీలలు వాయుగతుల్, మే తే నివి గలుగుఁ దక్క ♦ పే లమలాత్మా

క. ఎక్కటి యిట్టివి దోషము, లొక్కొకమరి రెండుమూఁడు ♦ నొదవి పెరయుఁ దా
నక్కడు సన్నిపాతం, బక్కజముగఁ దనువుఁ బాపు ♦ నది జీవాత్మన్. 3824

భారతము, అశ్వ. ఆ 1 ప 171-177.

——♦ స్త్రీహితోపదేశము. ♦——

చ. అలయక మంత్రతంత్రవివి ♦ ధౌషధభంగులఁ జేసి యెంతయున్
వలతురు నాథు లంటు మగు ♦ హా! కడు బేలతనంబు దాన మున్
గలిగిన ప్రేమయుం బొలియుఁ ♦ గాని యొకండును సిద్ధిఁ బొంద ద
వ్వాలఁతులతోడి మన్కి యహి ♦ పొత్తుగఁ జూచు విభుం డెఱింగినన్.

చ. మగువ యొనర్చువశ్యవిధి ♦ మందులు మాయలు నొందుచంద మై
మగనికిఁ దెచ్చు రోగములు ♦ మానక మూకజడాదిభావముల్
మొగి నొనరించు నద్దురిత ♦ ముల్ దనచేసినచేత లై తుదిన్. 3826
జగమున కెక్కు నిందయును ♦ సద్గతిహానియు వచ్చు నింతికిన్.

త. కావునఁ బతులకు నెప్పుడుఁ, గావింపం దగదు కపట ♦ కర్మంబులు ద
ద్భావ మెఱిఁగి యనువర్తిని, యై వనిత చరింప నదియ ♦ యగు నెల్లవియున్.

భారతము ఆర. ఆ 5 ప 95-97.

—♦ అర్థార్థులు ♦—

సీ. దినవాథనందను ♦ డిత్తొల్చి విడిచిరి, కరుణతే కైముకశే♦కిరి దధీచిఁ
బాతాళబిలమున ♦ బలిఁ గట్టివైచిరి, జీమూతవాహను ♦ జీవివాపి
రెత్తి పాల్గొనిరి శి♦బిం దుర్చింతటివానిఁ, గలగుండు వెట్టిరి ♦ కలశవార్థిఁ
దిపుటఁ జుక్కలరేనిఁ ♦ దిసఁగోరు మెసఁగిరి, పండ్లు డుల్చిరి కల్ప ♦ పాదపంబు
గీ. నయ్య లెంతకు నేర ర♦ర్థార్థిజనులు, వీరి మనసులు పట్టు నె♦వ్వారితరము 3928
కీర్తియాబు లుండె విడుఁడు దా♦క్షిణ్య మింకఁ, దాయఁగల్గిరఁ బరివేలు♦ తమకుఁ గలవు.

శృంగారనైషధము. ఆ 7 ప 8.

—♦ విప్రకుమారుఁడు ♦—

సీ. వెన్నెలఁ జరియిడ్డ ♦ వెండితీఁగెలఁ బోలు, యజ్ఞోపవీతంబు ♦ లలిఁ ఱంత నమరఁ
గన్నె చెంగల్వపూ ♦ వన్నె మించిననీరు, కావిదోవతికట్టు ♦ కటిఁ దలిర్ప
వెలిదమ్మివిరిమీఁటి ♦ యెలదేఁటిగతి గంగ, మట్టిపై వేలిమి ♦ బొట్టు దనర
నీలికందుకము పైఁ ♦ గీలించుముత్యాల, విధమున సిగఁ గమ్మ ♦ వీనుల మెఱయ
గీ. లలితనవయౌవనారంభ♦కలితమైనఁ, మేనిమెఱుఁగులు మెఱుఁగుల♦ మొఱుఁగు దెగడఁ
జంద్రధరుకృప బ్రహ్మవ♦ర్చసముఁ గన్న, మారుఁ డన నొప్పు విప్రకు♦మారుఁ గాంచె.

విక్రమార్కచరిత్రము. ఆ 7 ప 14 3

—♦ వైఖానసులు ♦—

సీ. వైఖానసులు ఖర♦వ్రతు లెట్టు లంటేని, శిలఁ దృణధాన్యముల్ ♦ సిదుక నడిచి
కొందఱు పండులఁ♦ గొఱికి కొందఱు గన్న, గుఱుముల గువ్వల ♦ తెఱఁగు దోఁప
నప్పటి కప్పటి ♦ కాననంబున వైచి, కొని కొంద ఱాకు లెం♦డినవి యేటి
కొని కొంద ఱంబువుల్ ♦ గొని కొంద ఱనిలంబు, గొంద ఱాహారంబు♦ గొందు రట్లుఁ
గీ. గాక యాహారపరులును ♦ గలరు వార, లింద్రునకుఁ బూజనీయులై ♦ యెక్కుడైన
పదవిఁ జిరకాలబహుసౌఖ్య♦భాగులగుదు, రనిమహేశ్వరుఁ డుమకుని♦ట్లనియె మఱియు

భారతము. అను. ఆ 5.

—♦ శివాలయము ♦—

సీ. రూఢిగా బహువిధ♦రుద్రసూక్తంబుల, శివు నభిషేకంబు♦ సేయువారు
గంధపుష్పాక్షతా♦గరుధూపదీపమై, వేద్యంబు లిచ్చి సే♦వించువారు

శివుని సన్నిధిఁ బ్రద♦క్షిణపూర్వకంబుగా, ముకుకొని పలుమాఱు♦ మ్రొక్కువారు
స్కాందపురాణాది ♦ శైవాగమములెల్ల, వీనుల కింపుగా ♦ వినెడువారు
గీ. నీలగళుపాట వినుచు మై♦సోలువారు, శంఖమర్దళధ్వానముల్ ♦సలుపువారు
నగుచుఁ గని చోరుఁ డలరుల♦ కరుగుతఱిని, లలితమైనట్టి యాశివా♦లయమునందు.

శివరాత్రిమాహాత్మ్యము, ఆ 4.

——♦ వేదోత్పత్తిక్రమము. ♦——

సీ. నలువతొలిమోమున ♦ నవజపాచ్ఛవి రజోన్వితమునై వెడలె ఋ♦గ్వేద మనఘ
దక్షిణాస్యమున ర♦క్తద్యుతిసత్త్వసముద్రిక్తమై యజు♦వుద్భవించెఁ
జరమముఖంబున ♦ సామంబు తెలుపయి, పుట్టెఁ దమోగుణ♦స్ఫూర్తి మెఱయ
నుత్తరాననమున ♦ నుద్భవించె నథర్వ, మసితమై సత్త్వత ♦ మోతిశయత
గీ. నమరు నీనాల్గు శ్రుతులకు ♦ నాద్యమైన, యట్టి ప్రణవంబు తేజోమహత్త్వమునను
ఋగ్యజుస్సామతేజంబు ♦ లేకభావ, మొందె త్రిగుణమయస్థితి ♦ నల్లసిల్లు.

——♦ దేవమనుజాద్యుత్పత్తిక్రమము ♦——

చ. వెరవగునీశ్వరాజ్ఞఁ బ్రభ♦వించిరి బ్రహ్మయు విష్ణుదేవుఁడున్
హరుఁడు చరాచరాత్మకచ♦యంబుల కుద్భవరక్షణక్రియా
హరణగరిష్ఠులై తన య♦హంకృతి మించి ♦ విరించి లోకముల్
పరగ సృజింపగా దృఢత♦పంబుమహత్త్వముజూపునయ్యెడన్.
చ. శిరమున నంబరస్థలము ♦ చిత్తమునన్ విధుఁ డాననంబునన్
సురపతి వహ్నివిప్రులును ♦ సూర్యుఁడు కన్నుల సర్వదిక్కులున్
బరవడిఁ గర్ణరంధ్రములఁ ♦ బ్రాణములన్ పవనుండు బాహుల
న్నరయఁగ రాజరాజియును ♦ సంచితనాభిమహాంతరిక్షమున్
క. ఊరుతలంబున వైశ్యులు, చారణమతినొప్పు చరణ♦సరసీజములన్
భూరమణియు సచ్ఛూద్రులు, గారవమునఁ బుట్టిరట్టి♦ఘనతరమహిమన్. ౩౮౩౪

వైశ్యపురాణము. ఆ 1

——♦ ఎఱుకచెప్పుట ♦——

సీ. సరసవతీదేవి ♦ సదువులదొర రేణు కాపరంజ్యోతి, యా♦కాసవాణి
వేఁడివెల్లులసామి ♦ వెన్నెలరాజము, కన్నులసేవర ♦ కాశినాథ
సికొండమల్లేశ ♦ శ్రీకూర్మనాయక, మాపాలింగ హ♦నుమంతరాయ
శ్రీరామదేవతా ♦ శ్రీవెంకటేశ్వర, ముల్లోకమాత మ♦మ్మాలసత్తి

గీ. సీతమాదేవి మాపాలి ♦ సిరులతల్లి,యమ్మ కొల్లాపురీదేవి ♦ యాదిలచ్మి
వీరలందఱుఁ దోడయి ♦ మించిమంచి, వాసిదయసేయుఁడిపుడు భా♦వమున నుండి

గీ. సకలభాగ్యశాలివై నీవు ♦ సన్నుతాంగి, కరిమ నీసాటి సకలలో♦కములయందు
చూడఁగా లేదు నినుఁ గొల్వఁ ♦ బాడి పంట,సొమ్ము సోబనములుఁగల్గు సుమ్ము తల్లి

వేంకటేశ్వరవిలాసము.

తెలుఁగుభాష

ఆ. తెలుఁగదేల యన్న ♦ దేశంబు దెలుఁగేను, దెలుఁగువల్లభుండఁ ♦ దెలుఁగొకండ
యెల్లనృపులుగొలువ ♦ నెఱుఁగవే బాసాడి, దేశభాషలందుఁ ♦ దెలుఁగు లెస్స.

ఆముక్తమాల్యద. పీఠిక ప 15.

—♦ కవితాప్రశంస ♦—

చ. కవితయనంగఁ బద్యములు ♦ గద్యములున్ రచియించుటౌనె భా
వవిలసనంబు, లోకహిత♦వర్తనముం బచరింపఁజేసి, క
స్తవకును సద్దమెట్లగుల ♦ గ్రంథచమత్కృతి నేర్పుపెంపునన్
బ్రవిమలవస్తుతత్వమును ♦ భాసిలఁజేయుటగాక యారయన్.

చాటువు.

శా. సౌరభ్యంబును బంధచాతురితగన్ ♦ శయ్యాచమత్కారశృం
గారంబున్ వివిధార్థముల్ సరససాం♦గత్యంబు నానాకళా
పారీణత్వము మంజువాగ్విభవమున్ ♦ పాంచాలరీతిం దగన్
వారస్త్రీయునుబోలె నొప్పవలదా ♦ వర్ణింపఁ గావ్యం బిలన్.

క. నానుడులును శృంగారము, నానావిధవృత్తవర్ణ♦నలు సంపూర్ణం
బై నిల్చిన కృతి సత్కృతిఁ, గా మతియింతురు గదా సు♦కవు లెయ్యెడలన్.

క. జాజులపోట్లనువిప్పిన, యోజఁ గవిత్వంబు వెలయ♦నుండిన సభలన్
బూజింతురె యాకృతిబుధ,రాజులు రాజులును సుకవి♦రాజులు గరిమన్.

చ. వడియును బ్రాసమున్ గణము ♦ వర్ణన లర్థము శబ్దమొప్పునే
కడమయులేదు మత్కృతికిఁ ♦ గైకొని చూడుఁడు సత్కవీంద్రు లె
య్యెడ నెది యొక్కపద్యమున ♦ నిందులసత్త్వము పద్మలోచనల్
కడివెఁడుకూటిలో మెదుకుఁ ♦ గైకొని పాక మెఱుంగుకైవడిన్. 3843

రుక్మాంగదచరిత్రము. ఆ 1 ప 24-27.

సీ. శబ్దార్థయుక్తి ర♦సస్థితి బహువిధ,వ్యంగ్యభేదములు భా♦వములు గతులు
శయ్య లలంకార ♦ సరణులురీతులుఁ, బరిపాకములు దశ♦ప్రాణములును
వృత్తులు వస్తువి♦వేకంబు గుణములుఁ, గవిసమయముఁ జమ♦త్కారములును
వర్ణనంబులు గణ♦వర్ణఫలంబులుఁ, దత్కాలంబులు సధి♦దైవతములు
గీ. గ్రహములును శత్రుమిత్రయో♦గములు దశలు, నంశవేధయు భూతబీ♦జాక్షరముల
పొత్తువులుఁ దెల్ప శాంతవి♦స్ఫురణఁ దనర, సత్కవీంద్రుని కృతి బుధ♦సభల వెలయు
క. లోకోత్తరగుణపుణ్యా, శ్లోకకథామధురసుధుర ♦ శుభవాఙ్మధుర
త్వాకల్పంబగు కావ్యం, బాకల్పంబగుఁ గృతార్థుఁ♦డగుఁ గవివరుఁడున్.

శ్రీరంగమాహాత్మ్యము. ఆ 1 ప 12-13.

ఉ. తప్పును నొప్పు లేని కృతి ♦ జాగరూలంబుగ వింటేఁ గొంత త
ప్పొప్పులు రెండు గల్గు కృతి♦యొప్పనిజాతులతోంగి తప్ప తే
కొప్పులు గల్గు సత్కృతి గు♦ణోన్నతివంశవిలాసరేఖలం
జెప్పఁగ సాటిలేని సర♦సీరుహలోచనగాదె చూడఁగన్.

వరాహపురాణము, సం. మ. ఆ 1 ప 16.

సీ. ఒకఁ డలంకారంబు♦నకు వేడుక వహించు, నొకఁడు వార్తాసమృ♦ద్ధికిఁ జెలంగు
నొకఁడు శబ్దసౌష్ఠ♦వకు మాయురే యను, నొకఁ డర్థపుష్టికి ♦ నుత్సహించు
నొకఁడు రసస్ఫూర్తి♦కకు మస్తముఁగదల్చు, నొకఁ డుపమానచ♦ర్చకకు నలరు
నొకఁడు పదప్రౌఢి♦మకు నిచ్ఛలో మెచ్చు, నొకఁడు జాతిశ్లాఘ♦కుబ్బుచుండుఁ
గీ. గామిచందానఁ దలవరి♦కరణి బధిరు, వలె దరిద్రునిగతి నాది♦పగిదిఁ గనక
కారుచాడ్పునఁ బంగువై♦ఖరిఁ గుజాతి, జాడ నిందఱి మదలింపఁ♦జాలు పెట్లు.
క. ఒప్పులు గల కృతిలో నొక, తప్పున్నను గడమ గాదు♦దానికిఁ గళలం
జొప్పడు శశికిఁ గళంకము, గప్పొప్పడి యేమినిందఁ ♦ గావించెనొకో.
చ. ఘనతరఘూర్జరీకుచయు♦గశ్రియ గూఢము గాక ద్రావిడీ
స్తనగతిఁ జేటుగాక యర♦చాటుగ నాంధ్రవధూటిచొక్కపుం
జనుఁగవఁబోలి గూఢమును♦జాటుదనంబును గాకయుండఁ జె
ప్పిన యదియొ కవిత్వమని♦పించు నశించెటుగాకయుండినన్. 3848
చ. ఎడపక తారు దారె లిఖి♦యించి పఠించి కృతుల్ ప్రతుల్ జగం
బడిగిన నిచ్చి హెచ్చి సభ♦లావసథంబులఁ దాగ దైన దిశల్

గడచి ఘటించు కావ్యములు ♦ కావ్యములాహరణాఘుశాంతికై
విడువక కూలిఁ బెట్టి చది♦వించుకృతుల్ గృతులే వసుంధరన్. 3849

పంచతంత్రము, వేంక. ఆ 1.

క. నిగుడునవరసములోలుకఁగ, ద్విగుణంబగువర్ణములును ♦ దీపింపఁగఁ ద
ద్విగుణాలంకృతులును దద్విగుణములగు నర్థభావ♦విధములు గలుగున్.

క. తెనుఁగైన నేమి కవితా, జనితాలంకారచిత్ర♦సంగతపదవ
ర్ణన వచనరచనచతురత, వినయోగ్యంబయిన కృతియ♦వింద్రు మహాత్ముల్.

ఉ. దోషసమేతమెంతయును ♦ దొడ్డది యైనను నిందితంబు ని
ర్దోషము గొంచమైన జగ♦దున్నతి వొందుఁ గళంకహీనసం
వేషశశాంకఖండమును ♦ విశ్వవిభుండు కిరీటకోటిపై
భూషణలీలఁ దాల్చె నల ♦ పూర్ణశశాంకు ధరింపఁ గోరునే.

క. భూషణతతులల దేశవి,భాషలదత్తత్ప్రదేశ♦భాషణములగున్
భూషించునట్లు సు,భాషితమై సంస్కృతంబు ♦ బహుదేశములన్.

చ. జనని సమస్తభాషలకు ♦ సంస్కృతభాష ధరాతలంబునన్
ఘనలలితార్థగౌరవవి♦కాసి తెనుం గభీరమ్యమంతకున్
గనుఁగొనఁజాతబీజమున ♦ కంటెను కోమలపత్రపుష్పశో
భనమ్మగుపల్లవాభిన♦వజాలగసాలము సొంపు నింపదే.

ఉ. జల్లియునక్రమంబు నప♦శబ్దము వైరిపదంబు జడ్డునుం
బొల్లయు గ్రాబకంటకము ♦ బూరకమున్ విరసంబు లాదిగా
గల్లికలల్లు కబ్బములు ♦ నాదరణీయమె వాక్యచాతురీ
సల్లలితార్థసృష్టిగల♦సత్కృతి సేవ్యము గొందుకైవడిన్.

మ. సరసాలంకరణోపమానకవితా♦సంధిక్రియాచాతురీ
భరితప్రౌఢిరచించుసత్కవిజగ♦త్ప్రఖ్యాతివర్తింపఁగా
గరిమంబేర్చుచు దుస్సమాననిపుణుల్ ♦ గర్వింతు రల్పజ్ఞులై
వారియుండన్ హరినామభేకతతులై ♦ యబ్ధింబ్రలాపింపవే. 3856

గీ. కావ్య ముత్పాద్యమైన స♦త్కావ్య మింక, నక్తకావ్యంబయే పున♦రుక్తిఁ దెచ్చుఁ
గాన కవితాభిముఖుఁడైన♦కవివరునకు, మిశ్రకావ్యంబె కావ్యమై♦ మెఱుఁగుదెచ్చు

గీ. నరగుణాంకితమయ్యె నే♦నసగసకృతియు, దూష్యమగు శునిధృతగత♦దుగ్ధమట్లు
హరిగుణాంకితమయ్యెనే ♦ నసమకృతియు,హారనూత్రింబుగతి హృద♦యంగమంబు

కవికర్ణరసాయనము, పీఠిక. ప 10, 24, 26.

సీ. నవపుష్పములుగ మాల•కరి పెక్కుతెఱంగుల, విరులనెత్తులుగఁ గా•వించునట్లు
కర్పూరకస్తూరి•కావస్తువితతిచే, శ్రీఖండచర్చ వా•సించునట్లు
ఒడికంబుగా గంధ•వొడికి నానాసూన, పరిమళంబులు గూడఁ • బఱచినట్లు
సరఘులు వివిధపు•ష్పమరందలవములు, గొనివచ్చి తేనియఁ • గూర్చునట్లు
గీ. భారతప్రోక్తకథ మూల•కారణముగఁ, గాళిదాసుని నాటక•క్రమము కొంత
తావకోక్తికి నభినవ•శ్రీవహింపఁ, గూర్మిఁ గృతిసేయు నాకు శా•కుంతలంబు.

శకుంతలాపరిణయము, ఆ 1.

సీ. శబ్దాపశబ్దవి•చారదైనట్టివ్యా, కరణజ్ఞు జనకుని•గాఁ దలంచు
యుక్తివాదములచే • నొప్పారు తార్కికు, భ్రాతగాబుద్ధి నే•ర్పడఁ దలంచుఁ
జతురుఁడౌ మీమాంస•శాస్త్రపారీణుని, గదియఁగ మండుని•గాఁ దలంచు
నాదిగి వైదికనిష్ఠ•నుఁడు నధ్యాపకుఁ, గనలి చండాలుని•గాఁ దలంచు
తే. వివిధముగ నిట్టు లధిప క•విత్వకన్య, కావ్యనాటకలసదలం•కారభావ
నవరసాభిజ్ఞు మది నిజ•నాయకునిఁగఁ, దలఁచి వరియించుఁ దనుఁదానె•వలపుమించి

బిల్హణీయము, ఆ 1 ప 73.

ఉ. వేదమగచాతుర్యమృదుల•మిశ్రవిచిత్రకవిత్వతత్త్వసం
మోదనసజ్జనాభిరతి•మూర్తుఁ దెఱుంగునె ప్రాజ్ఞుఁడైనఁడిన్
మీఁదటి యూపలన్ మెసఁగు • మేష మెఱుంగునె యిక్షుఖండికా
స్వాదరసానుభావ మతి • సారమదేభ మెఱుంగుకైవడిన్.
ఉ. వారిజగర్భపత్నికర•వారిజసన్మధుమాధురీధురీ
సారకవిత్వతత్త్వమును • ప్రాజ్ఞునికైనఁడిఁ గూళ మెచ్చునే
సారపయోధిశీతి సగ•సత్వవికస్వరచంద్రచంద్రికా
పారమయూఖశేఖలకు•నైఁబడి యుబ్బునె యల్పకూపముల్.

పర్వతపురాణము, అ 1.

మ. వినులంబై విన సౌఖ్యమై విశదమై • వింతై విశేషంబునై
సుసుధారామధురంబునై సరసమై • చాతుర్యవంతంబునై
యమరం జంద్రుఁడు చిల్కు వెన్నెలగతిన్ • హర్షప్రదంబై సుగం
ధసురత్నోద్ధతములీలఁ జా కవిత యి•ద్ధాత్రిం జరింపందగున్. 3863

విశ్వకర్మపురాణము, ఆ 1 పే 7.

గీ. మాఱుమూలలఁ గలుగు క•ఠోరశబ్ద, కలితపాషాణపాకముల్ • గడలుకొలిపి
కష్టనటులు సెప్పి యరసిక•గ్రామణులకుఁ, గృతులిడుదురవివాంఛితో•న్నతులు గాన

సీ. మత్తేభగామిని ♦ మత్తకోకిలకంఠి, శ్రీకర్ణవరసర♦సిజహావదన
స్తుతిపీతశతనితంబ ♦ బింబచంపక నాస, లలితపదాలాప♦జలదవేణి
యుత్పలగంధి వి♦ద్యున్మాలికాంగి శ్రీ, ఫలవృత్తవక్షోజ♦పాళి తరళ
నయనమదనదర్ప♦ణాకపోలతలశంఖ, గళభుజంగోరువి♦గ్రహమహాళి
గీ. యగుమవిలనిల్లు కావ్యక♦న్యకను సుకవి, లసదలంకారశయ్యార్థ♦లలితహర్ష
కలనఁ దేలుసరసున కీ♦చలయుఁ గానఁ, గృతిపతిని జేతు నీమహో♦న్నతిసుకృతిని.
క. కృతఁ మెఱుఁగని కుటిలునకున్, గృతి యిచ్చుటకంటెఁ గలదె♦కిల్బిష మవనిన్
గృతమెఱిఁగి సంతసిల్లెడు, మతిమంతుఁడధీశుఁడైన ♦ మహిఁ గృతి వెలయున్.
క. ధరణిన్ రసహీనుఁ గృతీశ్వరుఁ జేసిన నదియు రూప♦వతియగుకన్యన్
బరికింపక షండున కిడు, తెరువౌ కవిపాత్రగరిమఁ ♦ దెలియఁగవలయున్.

ఓఘవతీపరిణయము, ఆ 1 ప 29, 71, 78.

♦ తార్కికవర్ణనము. ♦

సీ. భోగాపవర్గని♦ర్భూతిప్రదము లైన, సాధుకర్మబ్రహ్మ♦సద్విచార
పథములనెల్లను ♦ గిరసుబినర్జించి, కంఠశోషఫలంబు♦గర్జినట్టి
వ్యర్థభాషణమున ♦ హాంబుగాఁ జేతు, రీతార్కికజనంబు♦లేది వేళఁ
బాపసంఘంబులఁ ♦ బాపఁగాఁజాలవు, ప్రత్యక్షములు పవి♦త్రములఁ జేయ
గీ. లేదుపీలుప్రభృతుల్ వ్యాప్తి ♦ లేశమైన, నేలఁగాఁజాలదనుమితి ♦ యెటుకొనదు
రక్షణము సేయఁగాలేదు ♦ పక్షతయును, పద్ధతిట్టిది తార్కిక ♦ వైభవంబు.
సీ. అలవిశిష్టజ్ఞాన ♦ మాహేతువేశాని, యలఘువౌననిమితి ♦ యందుఁదలఁపు
గాజ్ఞానయుగ్మమే ♦ కలుగదందురుగాని, త్యాగము గాదని ♦ తగననిశము
బుధజనులెల్లను ♦ మోహవాదంబుల, ముఖరులై కేసియు ♦ ముఖ్యఫలము
లిలను మేపాండంబు♦లీప్రమాణములని, కాకదంతంబులీ ♦ బోకవేని
గీ. సంతతంబునునీచర్చ ♦ సలుపువారి, పద్ధతులు కావె యీతర్క ♦ పండితజన
వైఖరు లటుంమఁ బల్క యా♦వలను శుష్క, తార్కికులరీతు లెల్లను ♦ దలచిచూడ.
మ. వివరామ్నాయములందదంగములసే♦వేళన్ స్పృశింపంగ రా
రసహృద్యత్వస్మృతులం బురాణములనీ♦హం గన్నులం జూడఁగాఁ
జనరే వేళను శుష్కతర్కపరతా♦సక్తిన్ సుధీకోట్లుచం
చనలన్ గెల్వఁ బరంబెఱుంగక ధనే♦చ్ఛం బ్రోతు రాయుష్యమున్. 3878

చ. విమలముచేయుబుద్ధి, రతి ♦ వేగము మోహమునడ్డగించు న
క్రమముగ సంస్కృతోక్తులవి ♦ శంకటలీలవచింపఁజేయు ను
త్తమముగ నన్యశాస్త్రముల ♦ ధాటిగ నభ్యసనంబుఁజేయు ను
ద్యమమునొసంగు దర్కజమ ♦ హాశ్రమమె ట్లుపకారికాదొ. 3871

—♦ మీమాంసకవర్ణనము ♦—

మ. పటుమీమాంసకు లెందుఁ గొందఱు శ్రుతి ♦ ప్రామాణ్యసంస్థాపనా
పటిమన్ భాసితులైన నీయుపనిష ♦ త్సాభ్యాదుశేవేళ ను
ద్భటఘోషంబులనేమహాత్ముఁ బరమున్ ♦ వర్ణించు నాబ్రహ్మ నే
పటిమన్ మెచ్చరు దాన వీరు వినుతిం ♦ పం గారు పాత్రుల్ కడున్.

తే. శుద్ధమీమాంసలోకప్ర ♦ సిద్ధులు కడు, సర్వబుధసత్తమ సహింపఁ ♦ జాల రమర
చేతనత్వాద్యపహ్నవ ♦ స్థితిని వీరు, విశ్వమును నీశ్వరంబుగ ♦ వేసఁదలతురు.

సీ. ఆదిని ధర్మము ♦ దతుల ప్రమాణము, నావలవిశదము ♦ నాపిదపను
భేదంబును విశేష ♦ విధిని నాతరువాత, వేఁకబ్రియుక్తి వి ♦ వేక విధిని
నవలఁ బూర్వాపర ♦ త్వాధికారంబుల నవలను బహువిధం ♦ బైనయాతి
దేశము నావల ♦ వాసినంగంబును, బాదతంత్రంబును ♦ బటుప్రసంగ

గీ. సంగతియు నీతి యను శేత్ర ♦ శతముచేత, మిగుల నాలోచనలు సేయఁ ♦ దగియొసంగు
నట్టిమీమాంసకులు దప్ప ♦ నన్యు లెవరు, సాదరంబుగ వేదర ♦ క్షణ మొనర్ప.

—♦ వైయాకరణవర్ణనము. ♦—

ఉ. పాణినిచేఁ గృతంబులన ♦ భాసిలు సూత్రములన్ బహూర్థులన్
మానక నిర్ణయించి పర ♦ మాత్ము నుతింపఁగలేక కష్టస
న్మానితులైరి శాబ్దికు ల ♦ నంతరసంబులఁ బిండివంటలన్
మానితమైనయన్నరుచి ♦ మందరుచిన్ మది మెచ్చఁ జేయునే.

క. దురితహరమైనయీవ్యా, కరణముఁ జదివినసుకృతులు ♦ కడు బుధగణనా
సరణులఁ గనిష్ఠికాంగుళిఁ, బరమోన్నతి నొందఁజేసి ♦ భాసిలుదు రిలన్.

—♦ అధ్యాపకవర్ణనము. ♦—

తే. మాసమాసంబులను జీత ♦ మాసలఁ గొని, శిష్టులైయర్థచాపలా ♦ విష్టు లగుచు
వీరు చదివెడువారికి ♦ వేదములను, హ్రస్వమునఁ జెప్పుచుందుర ♦ హర్నిశంబు. 3877

తే. తగ నుపాధ్యాయజనులు వే♦దములు శిష్య,జనములకుఁ గష్టపడి చెప్ప♦ మొదము రేని
యుర్వి నిర్వేదవాదము ♦ నిర్వితాన, మప్పుడే కాద తలపోయ♦నద్భుతముగ.

విశ్వగుణాదర్శము.

బంధకవిత్వము

—♦ శంఖబంధము ♦—

క. మరకతమణినయమహితమత, కరమలునతనుకళకలిమి ♦ కలికిసతమ్మా
యురముచు భుజగవరధరా, ధరమును నమరు హరి మదన♦దమన నుత పదా.

—♦ రథబంధము ♦—

క. శ్రీ మీ వెంట న్గామక, రా మకరిని వెక్కడించి ♦ రమ్యగజేశ
గ్రామణి గావన్ లేదా, నీమాయాలీల నూవె ♦ నీలనగపతీ.

—♦ చక్రబంధము ♦—

శా. సత్యాకల్పక ప్రస్ఫుటాశరభిదా♦చారావిశంక క్రమా
మత్యావిష్కృతబంధురాదరణభూ♦మా జంతుకూటా శ్రితా
విత్యావేంధనధర్మసారరతమూ♦ర్తీ ముక్తరాద్రికుమా?
మాత్యుల్లాసపదామహావిదితధా♦మా సాధుతారకుమా.

—♦ నాగబంధము ♦—

చ. కరివరబానశూరసుర♦గౌరవసజ్జితపాదసారసా
ధరధరధారిసూరినర♦తారకనిత్యనశోకదాసభా
స్వరమదకౌశలారహిత ♦ సారసుభృద్వరధీరమానిభా
సురశుకగీతమారనిభ♦శోభనరమ్యశరీరసంభృతా

ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము. పద్య 853-862.

—♦ కంకణబంధము ♦—

ఉ. నారదసుందరాంగ ఖగ♦నాథయధర్మహరాహరార్చనా
నారకలోకదూరవర ♦ నందప్రదత్తసుతాసురస్తుతా
తారప్రియా ప్రియాకనక♦ధామపవిత్రపరాపదపద్రిదా
దారుణకోణపావళివ♦ధపవిత్రవజ్యనసూవివర్ధనా. 3883

——♦ చాపబంధము ♦——

ఉ. సారవిమత్త పుణ్యజన♦ సార్థపరిష్టుత ధాతిసాహసా
సారసలోచనాలసిత ♦ సాగరకన్యరతీపరిలాలసా
సారసనూన్యనేత్ర బుధ♦ సంఘనుతాకరుణార్ద్రమానసా
సారవిమత్త పుణ్యజన♦ సార్థపరిష్టుత ధాతిసాహసా. ౩౮౮౪

కవిజనచకోరచంద్రోదయము. 1 3 ప 167-158.

——♦ ఖడ్గబంధము ♦——

సుగం. భీమనామసోమదైత్య ♦ భేదనాథయోదయా
యామవత్యధీశకల్ప♦ తాభిరామశేఖరా
రామపూజ్యపాదభక్త ♦ రక్షణాదికప్రియా
యామరేంద్రవాళిఘృష్ట♦ తాంఘ్రిపద్మశంకరా !

సీమంతినీకళ్యాణము, ఆ 5.

——♦ పద్మబంధము ♦——

చ. కనుఁగొన రేకు లెన్మిదియుఁ♦ గర్ణిక చుట్టిడి సంధ్రగాంధ్రములన్
మునుపటిరేఁడువర్ణములు♦నుం గడయేఁడుఁ బ్రవేశనిర్గతు
ల్వనుపడ నాల్గుదిగ్దళము♦లన్ లిఖియించి విదిగ్దళంబులం
దెనయఁగఁ బాదమధ్యగము♦లేడును వ్రాయఁగఁ బద్మబంధమా.

నరసభూపాలీయము. ఆ 4 ప 85.

——♦ ఛత్రబంధము ♦——

క. సారసభూనుతపవనలమ, సారసభవభయభ కాభ♦సరమారామా
మారామారహరాధా, ధారాహరసామలనవ♦ తనుభూసరసా.

——♦ మర్దలబంధము ♦——

చిత్రపదవృత్తము. భూరిదయావలదక్షా, సూరిభవాపహదక్షా
వారిదకోమలగాత్రా, వైరిభయావహగాత్రా. ౩౮౮౫

సుమనోమనోభిరంజనము. ఆ 2 199, ప 197.

—♦ గోమూత్రికాబంధము —♦

క. హరిపదసరసిజమధుకర, మురభిదసితమూర్తి రామ ♦ భోగసురామా
కరిరదసురకుజవిధుకర, శరదుదసితకీర్తి ధామ ♦ త్యాగయరామా.

శ్రీరంగమహాత్మ్యము. ఆ 5 ప 1292.

—♦ శుద్ధాంధ్రగోమూత్రికాబంధము ♦—

క. పులితోలుం బలుమేలుం, దలపై విన్నేటిజాలు♦దగునలవేల్పా
తెలిదాలుం నలుగేలుం, దలమా విల్మేటివాలు♦దగు నెలదాల్పా.

శివధర్మము. ఆ సు ఆ 5.

—♦ అష్టదళపద్మబంధము ♦—

చ. జలనిధికన్యకాంతకల♦సారసనేత హిమాంశులోచనా
సలలితవ్యాసమౌనినుత♦సామజవైరిశిరఃప్రలుంఠనా
సలిలజపత్రనాభసర♦సాఘనమాధవశౌరిగోపికా
జలజనిభాస్యపోషరభ♦సా రిపుదూషవిరించివందితా.

కవిజనచకోరచంద్రోదయము. ఆ 2 ప 158.

—♦ చిత్రబంధవిచిత్రకందము ♦

క. దారవతనువభజయజయ, సారశమసమగ్రమహిమ ♦ శరహాసరసా
పారసహారసుకరభా, భాకరసురసాయజయజ ♦ భవమతవరదా.

ముకుందవిలాసము. ఆ 2 ప 259.

—♦ పుష్పమాలికాబంధము ♦—

చ. శమదమధామమానసల♦సద్వసవావృతనూతవాతసీ
సుమసమకోమలాంగ శుచి♦శుభ్రిశుభాకరధీరసారకీ
ర్తి మహిమసామగేయకృతే♦కృత్యకృపానిధిరాధికాధిపా
సమదమహామరారిదః♦చక్రచరాచరవారణారణా. 3893

కవిరాజమనోరంజనము, ఆ 4.

—♦ పుష్పగుచ్ఛబంధము. ♦—

స్రగ్ధర. క్ష్మావారీనాథనాళీ♦కనయనకవదా♦కారధీరస్ఫురద్ధ్వ
ధ్వాపాధీనాత్మనారా♦యణగుణగణపూ♦ర్ణావిధూవిఘ్నవిష్వ

శ్రీనాథీనాపనాసు♦స్థితరవరదా ♦ శ్రీపతీపక్షిపత్రా
నానాలీనాసునాశా♦సరసురవరవ♦ర్ణ్యానవానల్పవర్యా.

లంకావిజయము, ఆ 2.

—♦ పుష్పబంధము. ♦—

చ. సరసిరుఁజేరిరంగాసఁగు ♦ సన్నసముల్లసనీక లోఁగజం
కరిగురిగోరివేలగని ♦ గట్టిగఁ దిట్టెఁ దోస నాఁకఁ జె
చ్చెర నెరసీర తియ్య జిగి♦జిల్కఁ జిరాకున లోనలోనఁ దా
గరుగును తూరునీలగడి♦గల్గఁగఁ గూడెను నీడు నేఁడుగా.

శుద్ధాంధ్రనిరోష్ఠ్యనిర్వచనకుశచరిత్రము, ఆ 1 ప 115.

—♦ ఆశ్వాసపూర్ణనియతశైలబంధచిత్రకందము. ♦—

క. శ్రీశా గరుడాంచద్వాహా శివసఖ లలితశీల♦యాదవ్రాకేళి
దాశరథి కనకరశేనద,యాశరధి శ్రితాంబుజభవ♦యంచితవిభవా.

"ఈపద్యమునందు శ్రీగద్వాలయకేశవ అని యున్నది."

ముకుందవిలాసము, ఆ 1 ప 282.

—♦ ఏకాక్షరనామకందము. ♦—

క. లోలాళిల్గావితీలా,లీలాలీలాలలేల♦లీలలలలులే
లోలోల్లైలాలలల,ల్లీలైలలలాలలోల♦లేలోలేలా.

ప్రిబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము, పద్య 228.

—♦ ఏకాక్షరకందము. ♦—

నానానునినవనూనన,నేనునినునమున్న నెన్న♦నీనీననిను
న్నానౌనననౌన్ని నానా, ననీననునన్యనాన♦ నేననునన్నన్.

వరాహపురాణము, నం. పు. ఆ 10. ప 90.

నానాననేననిన్నే
నేనెన్ననెన్ననున్న ♦ నేనానైనా
నానౌ నాననసేనను
నాననినీనాననన్నిన♦నానున్నే నీ. 3899

వాసవదత్తాపరిణయము, ఆ 4 ప 78.

నా శా హూ మునినవిన, స్నే వననవనిన్ను నన్ను ♦ నేనననినస్
నేనను నేనన్నా నా, నేనను నన్నె న్నె నన్ను ♦ నిను నేననినా. 3900

సీతారామాంజనేయసంవాదము, ఆ 2 ప 88.

—♦ ద్వ్యక్షరికందము. ♦—

నా నెమ్మనము నుమానీ, మానిని మానమున నున ♦ మన్న ననన్నో
మానిని నీమనమునననుమానము మానమును మాని ♦ మనమును నెమ్మిన్. 3901

కళాపూర్ణోదయము, ఆ 7 పద్య 219.

కాకలి కాకల కలకల, కోకిలకులలీల కలులకుల ♦ కులుకులకలు కే
కై కోకకేలి కోలంకుల, కో కాలీ కేలికులికి ♦ కొంకకుకలికీ.

వరాహపురాణము, సం. మ. ఆ 11 ప 69.

నిను నెమ్మనమున నమ్మిన, ననుమానము మానమాన ♦ నినేమమునన్
మననీ నామమునూనె, న్ననుమానిననిన్ను మాన ♦ నా నేమేనా.

ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము, పద్య 222.

వేదవదావద వాదవి
వేత్తే సేవాది దేవ ♦ విద్వద్వేకీ
వాకీ దేవీ దేవవి
వేదే వేదుద్దు దిద్ద ♦ వేవేదా వే.

వాసవదత్తాపరిణయము, ఆ 4 ప 79.

మేను మనమున మానమును, నేననుమానమ్ము మాని ♦ నేమమ్ము నన
న్నే నేనని నమ్మి ననీ, మానమనూనా నుమాన ♦ మైమను నెమ్మిన్.

సీతారామాంజనేయసంవాదము, ఆ 2 ప 89.

కోకిలకలకలలీలల, కేకులకేకలకులాళి ♦ కిలకిలలకళా
కాకలి కేళ్యాకూళుల, లోకాళులు కేళికళికె ♦ లోలాకులతై.

ముకుందవిలాసము. ఆ 1 ప 241.

మిమ్మే మేమారేమా, మమ్మోమ్ముము రేమిమర్మ ♦ మామమ్మోరా
మ్మామ్మ స్వరమా రామా, రమ్మరమర మేరమీరి ♦ రామమురారీ. 3907

మనమున నీవామన్మథ, ననుమానము మాని నేను♦మానిని నన్నె
మ్మని నమ్మి ననన్నోముము, మనుమను నీమనన మేను ♦ మాననుమేణా. 3908

శేషధర్మము. అ సు ఆ 5 పే 99.

—♦ సర్వతోభద్రశ్లోకము ♦—

రమావాససవామార
మావతారరతావమా
వాతాదసాసాదతావా
సరసానససారస.

ఈశ్లోకమునకు అర్థరూపముగా మత్తేభవృత్తము.

మ. సిరికావాసము ధారుణీసహితుఁడా ♦ శీఘ్రుంబ సర్వావతా
రరతా ప్రోవుననున్ మరుద్ద్రసనద♦స్వఘ్నాయనల్పత్వగ
స్వగహీన్ వేదగగీతవాచ్యసరసా♦స్యాంభోజయంచున్ రమా
పరమిమ్మొంచితి శ్లోకరూపముగ దేవన్ సర్వతోభద్రలోన్.

ముకుందవిలాసము. ఆ 3 ప 289-303.

—♦ తలకట్టుకందము ♦—

హారభవహరధరధరశర
వరపర్వతసదనపరచ♦వదనఘనమరు
ద్వరదదరముడుగదయాదగ
సరసతమమమనుపవయ్య ♦ సతతమ గడఁకన్.

—♦ గుడికందము ♦—

గిరిగిరిఁ దిరిగితి విసికితి
విరిగితివిడిచితినిరికితి ♦ విధికిరికిరిమి
విరివివినివిగిడినిశిచితి
సిరియిడినిల్పితివినిల్పి ♦ క్షితిమితిఃమ్రి. 3912

—♦ ఏత్వములకందము ♦—

కేవే వేదేశేఁడే
దేవే శేయెమ్మెహెచ్చె ♦ దేదేహే తే

తేనేనేనే నేనే

నేనేనేనేదె దేసె ♦ జేజేజేజే.

షట్చక్రవర్తిచరిత్రము. ఆ 3 ప 105-114

—♦ సర్వలఘుసీసము ♦—

నవవికచసరసిరుహ ♦ నయనయుగనిజచరణ, గగనచరనదిజనిత ♦ నిగమవినుత
జలధిసుతకుచకలశ ♦ లలితమృగమదరుచిర, పరిమళితనిజహృదయ ♦ ధరణిభరణ
ద్రుహిణముఖసురనికర ♦ విహితనుతికలితగుణ, కటిఘటితరుచిరతర ♦ కనకవసన
భుజగరిపువరగమన ♦ రజతగిరిపతివినుత, సతతజపరతనియమ ♦ సరణిచరిత
తే. తిమికమఠకిటినృహరిము ♦ దితబలినిహి, తపదపరశుధరదశవ ♦ దనవిదళన
మురదమనకలికలుషసు ♦ ముదపహరణ, కరివరదమునిసురసుర ♦ గరుడవినుత.

భాగవతము. స్క-౦॥ప 72.

—♦ సర్వలఘుసీససమసీసము ♦—

నిఖిలసురదనుజ ♦ నికరమథితజల, నిధిభవఘుమఘుమ ♦ నినద మనఁగ
నభినవఘనసరు ♦ యసముదయదళని, లసదమితపెళపె ♦ ళరవ మనఁగ
సహాంపగమనటు ♦ దభవకరధృతప, రథపరూథమథమ ♦ రణిత మనఁగ
ఖలకనకకసిపు ♦ దళనవిహరణనృ, హరిభయదకహక ♦ హారుత మనఁగ
గీ. దతతుహినమహీనమహీధరతటి ♦ పతపతుత, గగనసరిదుదితబహుళ ♦ ఘుళుఘుళు మహి-
మయనఁగ దివిభువి నెనయు ♦ నయము మెఱయ, రహి నెనకొని నిజపటహ ♦ రభటి నిగుడ

ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము. పద్య 75.

—♦ ముక్తపదగ్రస్తము. ♦—

సీ. శ్రీమత్కిరీటాంతర ♦ క్షితవసద్విపరాజ, రాజవిభూషణ ♦ ప్రణుతపాత
పాతంగరూపరా ♦ కుసదానచణబాణ, బాణరాత్రించర ♦ ప్రాణహరణ
రణభోజనాత్రిమా ♦ ర్కండేయనుతిబృంద, బృందావనాంతర ♦ ప్రియవిహార
హారకోటీరకే ♦ యూరముఖ్యాకల్ప, కల్పాగసుమధరా ♦ నల్పమహిమ
గీ. హిమమయూఖాబ్జబాంధవ ♦ కమలనేత్ర, గోత్రవల్కలధారణ ♦ స్వపతిధామ
ధామవిదళితరావణ ♦ దస్యుసార, సారఘననామవేంకట ♦ శైలధామ. 3916

ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము, పద్య 387.

మ. దయసంకాశయశోవిభాసురసుర♦త్రాణైకదీక్షాపరా
పరమోదగ్రతమోహరాహరధను♦ర్జ్యాంగక్రియాసంగసం
గరశంగాహితలోకసైనికపరా♦గస్తోమధారాధరా
ధరణీజామలమానసాంబురుహమి♦త్రామిత్రవర్గాదరా.

నయనోల్లాసము, ఆ 2 ప 149.

మ. ధరణీపల్లవపల్లవాధరధరా♦ద్యవ్యూహహావ్యూహహా
మరపేదావహదావహప్రభప్రభాం♦భస్సూర్యగాసూర్యగా
దరకృష్ణాత్మధవమాధవాహ్వయవయః♦స్త్ర్యగ్ర్యప్రియాయాప్రియా
శరభిత్సాయకసాయకాయితయితా♦జశ్రీధరాశ్రీధరా.

యాదవరాఘవపాండవీయము, ఆ 4.

♦ { పాదాంతోదసపాదాద్యంతయమకసింహావలోకన ముక్తపదగ్రస్తము. } ♦

క. రామాజనవరకామా, కామాదివిరోధివర్గ♦గర్వవిరామా
రామాభిధానసీమా, సీమాంతాగమవిహార♦స్థిత్యభిరామా.

యాదవరాఘవపాండవీయము, ఆ 4.

♦ ముక్తపదగ్రస్తవిశేషాక్కలివడిసీసము. ♦

సీ. ఘనకీర్తిజితశర♦ద్ఘనసార ఘనసార, సారకుమారకా♦సారసార
సారభల్యుద్ధతా♦శరవారశరవార, వారణార్తిప్రీతి♦కారకార
కారారిదళితశే♦ఖరధీరఖరధీర, ధీరభక్తశుభదో♦దారదార
దారదాతికహ్రీర♦దవచారదవచార, చారచరాపదు♦ద్ధారధార
గీ. ధారణీధారధారరా♦డ్ధైర్యహార, హారనుతిపారపారమ్య♦దారితార
తారకాకారకారణా♦త్మకవిహార, హారమతమారమారశ్రీ♦గారగార.

ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము, పద్య 314.

♦ సింహావలోకనముక్తపదగ్రస్తము. ♦

క. మన వేటికి నూతనమా, తన మాయెడఁ బ్రేమఁ దనకుఁ ♦ దక్కెఁటె ననుమా
ననుమానక దయ దనరం, దవరంతులు మాని నరస♦ధవు రమ్మనవే. 3921

నరసభూపాలీయము, ఆ 6 ప 84.

—♦ పాదాంతపాదాదిముక్తపదగ్రస్తము. ♦—

క. సుదతీనూతనమదనా, మదనాగతురంగపూర్ణ♦మణిమయసదనా
సదనామయగజరదనా,రదనాగేంద్రనిభకీర్తి♦రసనరసింహా. 3922

నరసభూపాలీయము, ఆ 4 ప 83.

—♦ యతిభేదకందము ♦—

క. వలసినమేవులుగొని క్రాళ్లులావులునునిక్కలించి ♦ డుక్కగరిపయిన్
బులుగులుచట్టుప లార్చుచుఁ, గొలకొలమనికూఁతలిడుచు ♦ గూడులు సేరన్.

ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము. పద్య 6.1

—♦ ఏకప్రాసీసములు ♦—

సీ. డెందంబునింద్రియ♦బృందంబు నొకటిని, మ్పందంబుఁ గావించి ♦ క్రిందుపఱిచి
యందంబుగ మనోర♦విందంబునకు మూల, కందంబునౌ చిదా♦నందజలధి
నందంబు చిందువ♦మందంబుగానొందు, చందంబునం బొంద♦మందు నెల్ల
నిందించినను నభి♦నందించినను మేలుఁ, జెందించినను గీడుఁ ♦ జెందుసవ్వ
తే. డెందుఁ దగులుక విందుగా ♦ నందుకొనుచు, సందియంబులసందడి ♦ నిందఁజేసి
కందువేనిమనీషిస♦నందనాది, వందనీయుండనైనవా ♦ యందుఁ గలదు. 3924

సీతారామాంజనేయసంవాదము. ఆ 2 ప 150.

సీ. ఔరగంధపుమెట్టు ♦ దారిఁదారెడుపాఁప, కోరసోఁకినసెక ♦ యూరుటకును
తీరైనపాండ్యరా♦ణ్ణారీకుచోదార, హారావళీయుక్త ♦ చారుగంధ
సారపంకవిహార♦హారియై నిబిడశృం,గారవనంబులఁ ♦ జేరిమీఱి
సారససారస ♦ పారసౌరభములు, చూరలుగొనుచుఁ గ♦ర్పూరముల కు
గీ. మారములు దోఁటి హిమవారి♦పూర మాని, పేరెములు చాటి మిగుల గం♦భీరముగను
సారె పురవీథి గడిదేటి ♦ స్వారి దిరుగు, మేర నందంద మందస♦మీరణంబు.

ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము. పద్య 17.

సీ. వనజాక్షి యాఁడుబో♦యినతీగ్గ మెదురయ్యె, ననురీతి నిటుఁ గనుఁ గొనఁగ నయ్యె
వనజాతమిత్రుని ♦ తనయ యిక్కన్నియ, నిను భర్తగాఁ గోరి ♦ తనదు తండ్రి
యనుమతిఁ గొని సఖీ♦జనములతో నిన్న, దినశక్తికృతగేహ♦మున వసించి
నినుగురించిసపర్య♦లెనలేని భక్తిచే, నొనరించుచుండెను ♦ దినదినంబు

గీ. కనికరంబున నను హరిఁ ♦ గనికరంబు, మనుచునో వేఱు సేయునో ♦ యనుచుఁ గాను
మనెడు కడలేనికడలని ♦ మునుఁగుచు దరిఁ, గనక కనకాభగాత్రి యుం ♦ డెను రమేశ
కాళిందీపరిణయము. ఆ 2 ప 122.

—♦ ద్విప్రాసము ♦—

క. వనము నిఖిలజనసంజీవనము సత్పద్గర్భనాభి ♦ వర్ధితపుణ్యా
వనము నిరంతరమునిసే, వనము ప్రతిజీవనము సుఖ♦వనపావనమై. 3927
ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము. ప 41

క. మోమోటము లే కింద్రుం, డామాటం బలుక నలుక ♦ ననిమిషవైద్యుల్
దామేటికిఁ దగ మని జే, జేమేటిం గారణంబుఁ ♦ జెప్పు మటన్నన్.
నయనోల్లాసము. ఆ 3 ప 10

క. ఆపురమవనిగమణిమణి, నూపురమై ఖేచరీవి♦నోదకరమహా
గోపురమై నృపకోటికిఁ, గాఁపురమై తనరు యజ్వ ♦ కమలాకరమై.
వల్లవీపల్లవోల్లాసము. ఆ 1 ప 13.

—♦ త్రిప్రాసము ♦—

క. చిందమ్ముల చందమ్ముల, కెందమ్ముల జిగి దెగడు సఁ♦కియమెద కేళీ మా
రందమ్ముల చెందమ్ముల, యందమ్ములగు మహిళాధ♦రాస్యేక్షణముల్.
ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము. పద్య 309.

క. హితులార యశ్వినీప్రియ, సుతులార యకారణంబ ♦ చొప్పడుఁ గడునీ
గతిమీర నిచ్చటికి స, న్మతిమీఱఁగ వచ్చు టెన్న ♦ మాభాగ్యమెకా.
నయనోల్లాసము. ఆ 3 ప 62.

—♦ లాటానుప్రాసము ♦—

చ. ఘనతనృసింహుఁజూడఁ గల♦ కన్నులు కన్నులు వాని కౌఁగిటం
జనువున నేపు చూపఁగల ♦ చన్నులు చన్నులు వానిమోవికిం
జొనిపినపాటలాధరము ♦ జున్నులు జున్నులు వానిమేనఁ జే
ర్చినసరసాంగవల్లికల ♦ చెన్నులు చెన్నులు వో తలోదరీ. 3932
నరసభూపాలీయము. ఆ 4 ప 78,

—♦ వృత్త్యనుప్రాసము ♦—

చ. సమదవిపక్షశిక్షణవి♦చక్షణదక్షిణదోరనుక్షణ
భ్రమదసిదుర్నిరీక్షసమ♦రక్షపితక్షితిపక్షతక్షర

త్సాహధికశోణితమురక్ష్య ♦ శత్రుణరక్షితపక్షిలోకనిన్
గహులదళాక్షుఁ జేలు బల ♦ గౌరవసింహనృసింహభూవరా.

నరసభూపాలీయము. ఆ 4 ప 77.

— ♦ కకారాద్యక్షరకందము ♦ —

క. కలకంఠము కరపులుగును, కలవింకము కంకణంబు ♦ కహ్వాము కరుడున్
కలతపము కనకభుక్కును, కఘుకును కంకముసుగాకి ♦ కక్కొరక్కైదున్

ప్రపంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము. పద్య 230

— ♦ ద్విరుక్తికందము ♦ —

క. నకనకనినడుమునక్కలు, చకచకలపెలాప్పుతొడలు ♦ జక్కనితోఁ గలన్
వికవికనగు తెలిగన్నులు, వికచకమలవదనకోనరె ♦ వేడుకమీఱన్.

ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము. రద్య 460

— ♦ పాదభ్రమకకందము ♦ —

క. దానవజతేజవనదా, భానుతతవిభాకరైక ♦ భావితనూభా
మానాథవివిధనామా, యానసరసహారహీర ♦ హాసరసనయా.

కవిరాజమనోరంజనము. ఆ 4.

— ♦ పాదయమకము ♦ —

క. ధీరా యోజనృపాలక, మారా మనుమదనసమర ♦ మాధుర్యుఁడవై
ధీరా నృసింహకూడితి, మారామనుమదనసమత ♦ మాధుర్యుఁడవై.

నరసభూపాలీయము. ఆ 4581.

— ♦ ఉభయభాషాకందము ♦ —

క. రామను దేవర కావవ, యామాజేజేయనరుమ ♦ యామున్నలజే
జేమదినివారదేహయి, తేముద్దామోదరయది ♦ తేలందానిన్.

లంకావిజయము. ఆ 2.

— ♦ ఆంధ్రగీర్వాణభాషాశ్లేషము ♦ —

క. దేవరమే లారసికా, యేవరసన్మానకమది ♦ వే ననయము నీ
కావవునన్నాకదనం, దావాలాయమనుమాట ♦ దప్పవినశయా. 3939

కవిరాజమనోరంజనము. ఆ 4.

ఉభయభాషాస్థానులోమవిలోమకందము

క. మానుగరవజేనమవర, గానుసనీతేరిలనవ ◆ గానివిడినురా
రానుడివినిగావనలరి, తేనీనసుగారవమన ◆ జేవరగనుమా.

భద్రాద్రిపరిణయము. ఆ 4 ప 20.

ఓష్ఠ్యము.

క. పాలోమీవిభవవపా, లోలుపగురుయశోపటామ ◆ లూరూద్భవవా
క్ష్మాత్రిలోపశోభివైభవ, లోలోర్మిపయోంభివార్ధి ◆ లోప్యనుభావా.

చంద్రాంగదచరిత్రము, ఆ 1.

క. భూమిసుమనోమరద్రుమ, వామాప్రద్యుమ్నభాను ◆ వంశోద్భవపా
లోమీవిభుశుభవైభవ, భీమోపమభీమభీమ ◆ పృథుపార్శ్వభవా.

నరసభూపాలీయము, ఆ ప 175

నిరోష్ఠ్యము.

జయ దశరథరాజ ◆ జఠరసాగరచంద్ర, జయ తాటకాకరం ◆ జకకరీంద్ర
జయ ధరాదికజగ ◆ జ్జాలరక్షాదక్ష, జయ దయారసనిరం ◆ జనకటాక్ష
జయ సనాహల్యాఘ ◆ లయదాంఘ్రిసరసీజ, జయ సహస్రాదిత్య ◆ సదృశతేజ
జయ చంద్రధరశరా ◆ సన ధరాధరశక్ర, జయ విరీక్షాసక్త ◆ జటిలచక్ర
తే. జయ ఖరాదినిశాటని ◆ శానిధాన, జయకిరాతికృతార్చన ◆ సన్నిధాన
జయ నిశాతశరాహత ◆ జలనిధాన, జయ జనకకన్యకాధీన ◆ జయనిధాన

ఉత్తరరామాయణము, ఆ 5 ప 238.

జయ జయ నగజానాయక
జయ జయ ఘనశైవహార ◆ జగదాధారా
జయ జయ శైలశరాసన
జయ జయ కాశీనిశాంత ◆ శాంతస్వాంతా. 8944

వాసవదత్తాపరిణయము, ఆ 4 ప 77.

కలితజటాచ్ఛట ◆ ఘటితకలానిధి, కలికాకతచ్ఛన్న ◆ గ్రహానదేశ
కరకంకణీకృత ◆ స్థిరహారినశిరఃక, నద్రత్నకిరణస ◆ నాథదిక్క
సంతతసకలని ◆ ర్జరరక్షణాధీన, గీతతతలస ◆ త్సారలీల
సరసిజహితసిత ◆ కరనిరంతరనయ్య, సనిరంతరాయతా ◆ ఘనఘృణిగణ

గీ. నారదశరజ్జలదకాశ ♦ శారదాభ్ర, తతనయ ధరాజచందన ♦ త్రిదశకీర్తి
కాలహరిచంద్రసచ్ఛాయ ♦ కజని గేయ, రైన నీలకశాకృతి ♦ కానసయ్యొ. 3945

సర్వకామదాపరిణయము, ఆ 2.

♦ ఓష్ఠ్యనిరోష్ఠ్యసంకరము. ♦

శా. భూనాథోత్తమ జంభభంజనమహా ♦ భోగాభిరామక్రియా
దానోజ్జృంభితవారిపూరభరితో ♦ ద్యద్వార్ధిపీచిస్ఫురా
మానామేయసుధాబ్ధినిర్మలగుణా ♦ మాద్యన్మహాయూథప
శ్రీయాత్న పరిధమానభాగ్యకరవై ♦ రివ్రాతభేదివ్రతా.

నరసభూపాలీయము, ఆ 4 ప 90.

♦ అచలజిహ్వము. ♦

మాపై పాపము మున్నే
బాపము నై మొనప్పపమ్మ ♦ ప్రభమింపుంబే
మాపై ప్రేమంబేపై
పాపై పెంపొప్ప మమ్ముఁ ♦ బంపుము భీమా.

వాసవదత్తాపరిణయము, ఆ 4 ప 80.

కం. భోగాంబువాహవాహవి, భాగేహోభావ్రకాంగ ♦ భావభవకుహూ
భాగమహీభాగమహా, భోగావహ బాహుభోగి ♦ పుంగవభోగా.

నరసభూపాలీయము, ఆ 3 ప 159.

♦ ప్రాసభేదము ♦

కం. పక్షీశ్వరతురఖ్యారథ, వక్షోమంకరగభీర ♦ పాథోధిమహా
క్షాక్షీణధ్వజనుతదయ, రక్షింపుము వలదుపేక్ష ♦ రాజీవాక్షా.

క. అనిసంశయంబుతోఁదన, మనమునఁ జర్చింపఁగనక ♦ మాలికనియొనే
నినుఁగని దెల్పినవాఁడా, యనుఁ డితఁడే జక్కఁజూడ ♦ వమ్మామ్మా.

క. మిత్రుని తేజము విశ్వా, మిత్రునిశక్తి గలదంచు ♦ మెండుగ మిధ్యా
మిత్రస్తోత్రము వినను వి, ధాత్రుఁడు నీరీతి నీదు ♦ తలవ్రాసెనో కో.

క. నేతును మంత్రములందఱు, నేతును దద్రిశుల పేర్వ ♦ లీగణమునకున్
నేతులిరియంపడ వాలుపుగ, నేత్రవిధమ్మలను మీఱ ♦ లేరే తనకున్. 3952

ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము

—• భంగ్యంతరకల్పన. •—

క. మిన్నఁగుమొగమున నెలకలి, మిన్నఁగురాదానికౌను • మెఱుఁగణువునలెన్
మిన్ననసామిన్ననవా, మిన్నఁగగాఁ జాలవేమి • మెప్పొనె ధరన్.

వల్లవీపల్లవోల్లాసము, ఆ 2 ప 194.

—• అనులోమము. •—

క. సారసనయనావనచర, సారవరాహాకనకద • శవితతరానా
మా రాతతవిశదకనక, హారావరసారచనవ • నాయనసరసా.

కవిజనచకోరచంద్రోదయము, ఆ 4 ప 212.

—• సంస్కృతచతుర్థ్యంతములపద్యము. •—

సీ. మాధవాయ నమదు • మాధవాయ సమస్త, సాధుయూథారామ • మాధవాయ
శ్రీకరాయ దయార • సాకరాయ రుచిప్ర, భాకరాయ విపక్ష • భీకరాయ
వ్యాపకాయ జగత్స్వ • రూపకాయ నిగమ, స్థాపకాయ మతిప్ర • దీపకాయ
కారణాయ భువన • కార్యస్యదురితాబ్జ, వారణాయ నతార్తి • వారణాయ
తే. నారదాదిభక్తహృదయవి • హారిణే ఘ, హారిణే నంతవేదాంశ • ధారిణే వి
చారిణే పోషితానంత • చారిణే నిరంతరం తే నమోస్తు మాం • త్రాహి కృష్ణ.

సుమనోమనోభిరంజనము, ఆ 2 ప 11.

—• అర్థయమకగీతము. •—

అమృతగోరాజకుండలీ • శాభ్రిహంస
కళుచిమూర్తితనూకృత • కామదేహ
అమృతగోరాజకుండలీ • శాభ్రిహంస
కళుచిమూర్తితనూకృత • కామదేహ. 3956

షట్చక్రవర్తిచరిత్రము, ఆ 3.

—• అచ్చతెనుఁగుసీసము. •—

సీ. గుడుగుపాల్ మబ్బుటా • పిడుగువానకుగట్టు, గొడుగువాటము దాల్చు • పడుగువాఁడ
నుడుగువాల్ గమిమైల • గడుగువారిమెఱుంగు, లుడుగువాగనివ్రేలి • పుడుఁగువాఁడ
పడుగువాలిక నని • చెడుగువారిని చెండ, పొడుగువానగు కత్తి • దొడుగువాఁడ
వడుగువాఁడగబలి • నడుగువాకుపఁ జేరి, యడుగువాలఁగఁ ద్రొక్కు • నడుగువాఁడ
గీ. నడుగు వదలనిజగజెట్టి • ముడుఁగుటఁ కునుఁ, బిడుఁగుడునఁగరిడ్డినడచె • కప్పుదగువాఁడ
పొగను కాటుకఁ బ్రేఁగినొం • డగవిదారి, నోమిసెకొల్చినన్న నలుగూర్పు • సామి మిన్న.

— సంవత్సరయుక్తసీసము. —

శ్రీముఖ ప్రభవ సు•స్మేరాభ కౌస్తుభ, సర్వజి ద్విక్రమ•చక్రిహస్త
సౌమ్య భావమునింద్రి•సన్మనోంబుజభృంగ, యువ్వయానందహా•ద్భవ్యరూప
ధాత్ర సాధారణ•స్తవనీయ నిజచర్య, విభవ ప్రమోదాప్త•విబుధనాథ
జయ దుందుభిధ్వాన•చకితాసురాధ్యక్ష, దుర్మతి రాక్షస•శర్మహరణ
చిత్రభాను స్వభావజి•త్సిద్ధతేజ, విజయ నందన ఖరనూత•విధివినోద
మన్మథ క్రోధి ధర్మని•ర్మథనసాత్వవృషగిరీశ్వరసంకాశ•వేంకటేశ. 3958

— ఏకద్విత్రిచతుఃపంచషట్సప్తాక్షర క్రమపాదనియమసీసము. —

సీ. రారాతరారర•రూరూరరేరార, రేరరరీరర•రూరరార
భాభీరుభీభర•భారభేరీభేరి, భూరిభాభా భిభూ•భూభరాభ
నిలిలీనిలీనైక•లలనాకళానూన, లాలనలోలాక•లంకలీల
దరహారిదరధర•కరదదాదోదర, దారదాదరకరో•దారవరద
గీ. గోపబాలక పాలక•పాపలోప, పాలకవిలాసవేంకట•శైలవాస
భవ్యభావభవాకార•దివ్యరూప, రాధికాస్ఫుటదిక్కరి•కాధరాంగ.

— { నవగ్రహ, నవరత్న, నవనిధి, నవరస ప్రతిపాదకప్రతాపసత్కీర్తిసీసము. } —

పద్మాప్తవిస్ఫురి•ప్రభఁ గరుణగనిహి, మకరతశృంగార•సుహిమవెలసి
ఘననీలగురుమణి•ఖగరౌద్రతమగేడి, శంఖజకవులవా•స్యంబుజేసి
క్ష్మాజవిమూరకౌ•ఘముకుందభయమిడి, కృతవజ్రివరతమ•స్థితిశమమయి
బుధపుష్యరాగసా•ద్భుతకచ్ఛఁ బరగించి, భానీలకుందభీ•భత్సహుండఁ
గీ. దగి మహాపద్మగోమేధి•కగరిమహార, వీరకేతుద్యుతిజయించి•వేలువేల
నీప్రతాపంబు సత్కీర్తి•నెగడెనౌర, యప్పయామాత్యకవివేక•టార్యపర్వ్య-
ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము.

— నవగ్రహరత్నరసనిధానసీసము —

పద్మరాగార్కప్ర•భాభయానకమయి, హిమకరశౌరాద్భు•తము ఘటించి
నీలాప్తగురుచక్రి•విధరౌద్రగతిమించి, శంఖచంద్రోత్తమో•జ్జ్వలతవివ్వి
విద్రుమకాళిముకుంద•వీరకేతువు మీతి, కుందతారామంద•కోప మూని
రక్తాంగవరపుష్య•రాగ ఖీభత్సమై, సవివిదూరజమూత్ర•కచ్ఛపాని

ప్రక్త్రసుమములను గరుణించి ♦ వసుధ పెలయు, తన ప్రతాప మహశంబులఁ ♦ దనరు భిబ్బధ
నుత మహాపద్మగోమేధి ♦ కతరళ శ్రస, గంగ శృంగారుఁడగు వేంక ♦ టాద్రి విభుఁడు.

బహులాశ్వచరిత్రము. ఆ 1 ప 44

—♦ నవరసయుక్తసీసము ♦—

సీ. నిలువెల్ల శృంగార ♦ నిధి మవ్వ చ్చుదులాంగి, చంద్రుహాస్యను సేయు ♦ సఖముఖంబు
కరుణించు చెలికనుల్ ♦ కల్లోత్పలములపై, చివురస్త్ర రౌద్రింబు ♦ జిందునడుగు
వెనువీరమున కొండ ♦ పిండి సేయును చనుల్, మృగదృగ్భయానక ♦ ము గురు చూపు
పాణి లంబోజభీ ♦ భత్స ప్రవీణముల్, ప్రత్యంగ మద్భుత ♦ ప్రక్రమంబు
గీ. ఇతరవిశ్వేద మొనరించు ♦ నతివమూర్తి, నవరసావేశ పూర్తి వి ♦ న్యాసమింతె
గాన నింకొక్క చో నిట్లు ♦ గానఁబడదు, వారిజగన్మోహినీరూప ♦ మందుదక్క.

అంగశృంగారము, ప 34.

—♦ సమశ్శివాయపంచాక్షరీసీసము ♦—

యమనియమాయామ ♦ శమని వేళన మనో, మానివశ్యాయ న ♦ మశ్శివాయ
యానాయమానవా ♦ నాయనన వనవా, మ్నాయమయాయ న ♦ మశ్శివాయ
తనయోనియామినీ ♦ నామేశశశ్యంశు, మన్నయనాయ న ♦ మశ్శివాయ
వ్యోమకానుయామా ♦ యామాన వాశన, మానవాకాయన ♦ మశ్శివాయ
యని వినయమున మునిజన ♦ మనుసవిశ్వ, మనువనమ్మన నెమ్మినై ♦ మన్ననన్న
నెమ్మ నమ్మన నమ్మిన నెమ్మి నేను, నోముసీశానయిమ్మన ♦ నేమియనిన.

వరాహపురాణము. సం. మ. ఆ 10 ప 56.

* ఈపద్యము చివరనుండి చదివిన సంస్కృతమును మొదటినుండి చదివినఁ దెనుఁగునగును.

* క. తావినువారికి సరవిగ, భావనతో నానుసతివి ♦ భావిను తేజా
తేవరగౌరవమహిమన, మావలసిన కవితమరిగి ♦ మాకు నధీశా. 3964

కళాపూర్ణోదయము. ఆ 6 పద్య 172.

—♦ శబ్దచిత్రసీసము ♦—

సీ. తనసుదర్శనలీల ♦ తనసుదర్శనలీల, కరణి పుణ్యజనవ ♦ ర్గంబుఁ దెంపఁ
దనవిగ్రహోన్నతి ♦ దనవిగ్రహోన్నతి, వలె వసుమాయుధ ♦ పటిమ దెలుఁగఁ
దనదుశ్రీవత్సంబు ♦ తనదుశ్రీవత్సమట్లు ఘనమాసంగతి ♦ బలిఁ దవిర్పఁ
దనసుపరస్ఫూర్తి ♦ తనదుపరస్ఫూర్తి, గతిశరజాతాచ్ఛ ♦ కాంతు లెసఁగఁ

గీ. బలిభవిలుసిద్ధసాధ్యసు♦పర్వశర్వ, విధివిధుబ్రధ్నసాధోధి♦విబుధసాధ
భూతనుతిసూడిగూఢపా♦త్పరిబృఢాఖ్య, భూరిభగణీధరవిహార ♦ హారిశౌరి.

—ఏకసమాససీసము.—

కలిగొనగా నిప్పు డెప్డు♦దళ త్కమ్రకరంవ, రమణీయుండిలమిళింద♦కులనినాద
జడిడితుమంజలి♦ధిమిధిమిరిఘ్నోఘ, విలసితశోణ ♦వలయముకుళ
కైతవదినకృత్♦కాశ్రేణి కొద్యుతి,జాతవాతాహత♦చరితతుంగ
రసత్తరంగస్ఫు♦రచ్చామరాదిమ,మంగళబిరుదాంక ♦ మహిమకలిత

గీ. వర్ణనీయాపగాఢ్యసా♦త్త్వప్రభావ,ధుర్యగంగాగ్రజన్మహే♦తుపరిశస్త
హాలకులిశమత్స్యపద్మాంకు♦శాతపత్త్ర,భవ్యమహనీయతావక♦పాదసేవ.

ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము.

—♦ ప్రాకృతసీసము ♦—

లచ్ఛిధణాహేయ ♦ లలితవాధ్యపయోయ, భోమ్మలోయజలోయ ♦ పూ మణిజ్జ
ఖయవతాయాణేయ ♦ గయతాయరఖయఖి,యరఖిందసిఖయర ♦ గయిణిగాస
యాసకజణయమ ♦ హేసగభయణిజ్జ, దిక్కమజాహతె ♦ ల్లోకకణావ
పుణ్ణమయంకశా♦వణ్ణస్సనుందర, ఖేమద్ధరాధార ♦ కిసనవణ్ణ

గీ. ఛత్తకామియిపళవాణ♦పారియాయ,యాయయాయజణఝియయాయాయరూ♦ఆ
వాసుదేయణయాణంద♦వణయణాహ,కిత్తిణీజణయప్పిర♦ఖేహిదేయ.

దశావతారచరిత్ర. ఆ 5.

—లాలిపద్యములు.—

క. మూడవనెలనుయ్యేలలోఁ, జేడెలు బందుకొనఁజేసి♦జిలిబిలిపాటల్
పాడుచు నూచుచునుండిరి, వేడుకతో రామరాయ♦విభుపౌత్త్రుమణిన్.

సీ. లాలి మహారాజ♦లాలి నూతనభోజ,లాలి రావన్వయ♦రాజ లాలి
లాలి సద్గుణసాంద్ర♦లాలి సన్ముఖచంద్ర,లాలిమహిమహేంద్ర♦లాలి లాలి
లాలి పద్మదళాక్ష♦లాలి బాంధవపక్ష, లాలి యాశ్రితరక్ష♦లాలి లాలి
లాలి రమ్యాకార♦లాలి రాజకుమార, లాలి వాగ్జితవీర♦లాలి లాలి

గీ. భళిర శ్రీసూర్యరాయపౌ♦త్త్ర లాలి, లాలి శ్రీరామరాట్పౌత్త్ర♦లాలి లాలి
లాలి శ్రీసూర్యరాట్పుత్త్ర లాలిలాలి, లాలి శ్రీరామరాణ్మహా♦రాజ లాలి.

క. లాలీ దివ్యలతాంగా, లాలీ సుకుమారనైజ♦లాలిత మహరాజా
లాలీ ముఖజితరాజా,లాలీ శ్రీరామరాయ♦రాజా లాలీ.

క. లాలీ రాజకుమారా, లాలీ మాణిక్యహార • లాలి గభీరా
లాలి హిమాచలధీరా, లాలీ శ్రీరామరామ • రాజా లాలీ. 3971

వాసవదత్తాపరిణయము. వ. పీ. యా. ల.

—• జోలలు •—

క. జోజో కమలదళేక్షణ, జోజో మృగరాజమధ్య • జోజో కృష్ణా
జోజో పల్లవకరపద, జోజో పూర్ణేందువదన • జోజో యనుచున్.

భాగవతము. స్కం॥ 10 పూర్వ పద్య 190.

శా. కేలం బట్టినకెంపుటాగొలుసులం • గించిన్నినాదోజ్జ్వల
ద్వాలవ్యాసములు మందనంపురవగుం • పుల్నింప బాలు న్వచో
లాలిత్యంబున నిద్రపొమ్మనుచుఁ దొ • ట్లం బెట్టి జోకొట్టుచున్
లాలో లాలి యటంచు నూఁపుదురు జో • లల్పాడి లీలావతుల్.

చంద్రభానుచరిత్రము. ఆ 1 పద్య 106.

ఉ. బాలుని దొట్టిలో నునిచి • పంకజనేత్రలు జోలపాడిరో
బాలశశాంకశేఖరుని • భక్తశిఖామణి యో మహాత్మ యో
పాలితకీర్తి యో విమల • భానుసముజ్జ్వలదివ్యమూర్తి జో
జో లలితేక్షణా యనుచు • సొంపుజనింపఁగఁ గీరవాణులై.

ఒడయనంబివిలాసము. ఆ 3.

సీ. జోజో మహారాజ • రాజశకుంతలా, ప్రాక్తనపుణ్యత • పఃఫలంబ
జోజో సుభగతామ • సోజ రాజాన్వయా, మృతపయోరాశిరా • కేందుబింబ
జోజో విభాకర • తేజ నిజాప్తవ, నీపకనీపవ • నీపయోద
జోజో నుతసుధీస • మాజ సాగరమేఖ, లాభారభరణ క • శావినోద.

గీ. యనుచు జోకొట్టుదురు జవ • రాండ్రుఁగూడి, జోల పాడుచు రాచూలి • సోలి బాల
కిసలయగ్రాసముదితకో • కిలకదంబ, కంఠకలనాదసమధుర • గానఫణితి.

శకుంతలాపరిణయము. పె. నా. ఆ 3 పద్య 85.

క. జోజో సువర్ణవల్లీ, జోజో బాలామతల్లి • జోజో తల్లీ
జోజో కీర్తులవల్లీ, జోజో శ్రీకుముదవల్లి • జోజో తల్లీ. 3978

శ్రీరంగమాహాత్మ్యము. క. వ. ఆ 6.

—• మేలుకొలుపులు. •—

ఉ. నిద్దుర మేలుకొమ్ము రజ • నీకర వంశ వతంస కుంకుమం
బద్దిన భంగి మింట నదె • యామిని చెల్లెలు రాల్య సంధ్య వా

నద్దిన సేయుచున్నయది♦యుష్ణ మయూఖసుత ప్రసూతికిం
బ్రొద్దులు సొచ్చి యున్న యవి ♦ పూర్వ దిశా సరసీరుహాక్షికిన్.
శా. వైదర్భీ హృదయేశ మేలుకొని ని♦ర్వర్తింపు సంధ్యా నవ
ప్రాదుర్భావ విధేయమున్ విధికలా♦పంబున్ ముహూర్తంబులో
నాదిత్యుం డిటు దోడు సూపుం బలుర♦హఃప్రమష్టీకృత
క్ష్మాదిగ్వ్యోమమహాతమోఘ్నమున మో♦ఘంబున్ మయూఖౌఘమున్.
కం. మేల్కొనుము దేవ యివె రాచిల్కలు గను మొగిచి యున్న♦చెలువల దమకుం
బల్కులు నేర్పంగ ముద్దులు, గుల్కెడు పల్కులను మేలు♦కొలిపెదుఁ గృష్ణా.

పారిజాతాపహరణము, ఆ 2 పద్య 58.

సీ. మీనవై వారాశిఁ♦దూఱి చోరుని జీరి, మీఱుచారువిహార♦మేలుకొనుము
మేటితాఁబేటివై♦మెలు పూని మంథాన, శైల మెత్తిన ధీర♦మేలుకొనుము
ఘోణివై సంభృత♦క్షోణివై రిపుయుద్ధ, కేళిఁ గూల్చినశూర♦మేలుకొనుము
భక్తుమాటలఁ బట్టి♦బలుకంబమునఁ బుట్టి, మెఱసిన నరసింహ♦మేలుకొనుము
గీ. లీల వటువృత్తిఁ గనుధన్య ♦ మేలుకొనుము, మేదినీశప్రవర్ధన♦ మేలుకొనుము
శూలికోదండఖండన ♦ మేలుకొనుము, నీలనీలాంబుదశ్యామ♦మేలుకొనుము.

ఉత్తరరామాయణము, ఆ 5 ప 242.

—♦ నివాళులు. ♦—

సీ. పద్మరాగనవీన♦పాత్రికాప్రభలకుఁ, గరనఖద్యుతులు శృం♦గార మొసఁగఁ
దిన్నసై విలసిల్లు♦దీపదీప్తులకును, కలికికన్నులడాలు ♦ జెలు వొనర్ప
ఘనసారవర్తికా♦కలితగంధమునకు, తనుసౌరభంబు మో♦దంబు సేయ
మధురమంగళగీత♦మహితనాదములకుఁ, గరకంకణధ్వనుల్ ♦గరిమ యిడఁగ
గీ. మెఱుఁగుఁ జెక్కులకాంతులు♦నెఱయఁ బర్వ, వజ్రతాటంకరుచులకు♦వన్నె వెట్ట
వారిజానన లపుడు ని♦వాళు లొసఁగి, రమ్మహీపాలునకుఁ బ్రియ♦త్నమ్ములలర,

రుక్మాంగదచరిత్రము, ఆ 4 ప 11.

—♦ శోభనగీతము. ♦—

శోభనమే విష్ణునకున్, శోభనమే భక్తభవ♦సుచరిష్ణునకున్
శోభనమే జిష్ణునకును, శోభనమే కృష్ణునకును♦శోభన మనుచున్. 3982

ముకుందవిలాసము, ఆ 3 ప 305.

— వరూథినీప్రవరాఖ్యలు —

ఉ. ఇంతలు కన్నులుండఁ దెరు ♦ వెవ్వరి వేఁడెదు భూసురేంద్ర యే
కాంతమునందు నున్న జవ♦రాండ్ర నెపం బిడి పల్కరించు లా
గింతియ కాక నీ వెఱుఁగ♦వే మును వచ్చినత్రోవ చొప్పు నీ
కింత భయంబు లేకడుగ ♦ నెట్టిద మైతిమి మాట లేటికిన్.

సీ. చిన్ని వెన్నెలకందు ♦ వెన్ను దన్ని సుధాబ్ధిఁ, బొడమిన చెలువ తోఁ♦బుట్టు మాకు
రహి పుట్టు జంత్రగా♦త్రముల రాల్ గరఁగించు, విమలగాంధర్వంబు ♦ విద్య మాకు
ననవిల్తుశాస్త్రంపు♦ మినుకు లావర్తించు, పని వెన్నతోఁ బెట్టి♦నవిద్య మాకు
హయమేధ రాజసూ♦యము లనఁ బేర్వడ్డ, సవనతంత్రంబు లుం♦కువలు మాకుఁ

గీ. కనకనగసీమఁ గల్పవృ♦క్షముల నీడఁ, బచ్చరాచట్టుగమి రచ్చ♦పట్టు మాకుఁ
బద్మసంభవ వైకుంఠ♦ భర్గసభలు, సాముగరిడీలు మాకు గో♦త్రాసురేంద్ర. 3983

క. నేను వరూథిని విప్రకు, మార ఘృతాచీ తిలోత్త♦మా హరిణీ హే
మా రంభా శశిరేఖ లు, దారగుణాఢ్యలు మదీయ ♦ లగుప్రాణసఖుల్.

మ. బహురత్నద్యుతిమేదురోదగదరీ♦భాగంబులం బొల్చు ని
మ్మహిమాహార్యమునం జరింతు మెపుడుం ♦ బ్రేమన్ నభోవాహినీ
లహరీశీతలగంధవాహపరిఖే♦లన్మంజరీసౌరభ
గ్రహణేందిందిరతుందిలంబు లివి మ♦త్కాంతారసంతానముల్.

క. భూసుర కైతవకుసుమశ, రాసన మాయింటి విందవై ♦ తివి నాకో
మ్మా సముదంచన్మణిభవ, నాసీనత సేదదేఱి ♦ యాతిథ్యంబున్.

తే. కుందనమువంటి మేను మ♦ధ్యందినాత, పోష్మహతిఁ గందెపడ దాఁకె♦నొప్పులాలుక
వదన మస్మద్గృహంబు పా♦వనము సేసి, బడలికలు వాసి చను మన్న♦బ్రాహ్మణుండు.

ఉ. అండజయాన నీ వొసఁగు♦నట్టిసపర్యలు మాకు వచ్చె నిం
దుండఁగ రాదు పోవలయు♦ నూరికి నింటికి నిప్పుడేను రా
కుండ నొకండు వచ్చి మతి♦యొండును భక్తియు శాలు సత్క్రియా
కాండముఁ దీర్ప నేర చను♦గా వలయుం గరుణింపు నాపయిన్.

ఉ. ఏ నిఁక నిల్లు సేరుటకు♦ నెద్దియుపాయము మీమహత్త్వముల్
మానిని దివ్యముల్ మదిఁ ద♦లంచిన నందున మీ కసాధ్యముల్
గానము గాన దల్లి ప్రజ♦లన్ ననుఁ గూర్పు మటన్న లేఁతన
వ్వాననసీమఁ దోఁప ధవ♦ళాయతలోచన వాని కిట్లనున్. 3989

ఉ. ఎక్కడియూరు కాల్ నిలువ♦కింటికిఁ బోయెద నంచుఁ బల్కె దీ
వక్కట మీకటీరనిల♦యంబులకున్ సరిరాక పోయె నే
యిక్కడిరత్నకంబళము ♦ లిక్కడిసందనచందనోత్కరం
బిక్కడిగాంగసైకతము ♦ లిక్కడియాలవలీనికుంజముల్.

ఉ. వేలిమియున్ సురార్చనయు ♦ విప్రసపర్యయుఁ జిక్కె భుక్తికిన్
వేళ యతిక్రమించె జన♦నీజనకుల్ కడు వృద్ధు లౌఁకటన్
సోలుచుఁ జింతతో నెదురు♦సూచుచు నుండుదు రాహితాగ్ని నేఁ
దూలుసమస్తధర్మములుఁ ♦ దొయ్యలి నేఁ డిలు సేగకుండినన్.

ఉ. నిక్కము దాఁప నేల ధర♦ణీసురనందన యింక నీపయిం
జిక్కె మనంబు నాకు నను♦జిత్తజుబారికి నప్పగించెదో
చొక్కి మరందమద్యముల ♦ చూఱలఁ బాటలు వాడు తేంట్ల సొం
పెక్కినయట్టిపూవుఁబొద♦రిండ్లను గౌఁగిట గారవించెదో.

వసుచరిత్రము, ఆ 2 పద్య 41-53.

— చెంచులక్ష్మీనృసింహమూర్తులు. —

సీ. వెరవునిస్పృహా♦ల్వేమరుబియ్యమ్మును, నెర నేర్తువె ఘన♦నింపు మీఱి
నిసుకపాకుండ్లపై♦ వెసవండఁగలవే యు, సిరికకాయలదొంతి♦ జేర్పఁగలవె
వటుబీజసంతతి♦ వలనపరివీణత, మొలకలెత్తించెడి♦బల్మి లదె
మధుమక్షికలదోలి♦ మధుకోశములతేనె, గుదురుగా వడపోసి♦ కూర్పఁగలవె
తే. యచ్చమౌ హరణ్యముల నొంటి♦ నరుగుదెంచి, క్షుత్పిపాసల కోరువ♦ నూటి గలదె
పారుటాకులు దెచ్చియిఁక♦ పారమ్పదుల, వస్త్రములు గూర్పఁగలవెయో♦ వన్నెకాఁడ.

చిత్రవతీపరిణయము, ఆ 1.

సీ. పవిబాలరైయుండఁ ♦ దప్పనిబుద్ధి గలదను, మాతల్లి వినినఁ బల్లాఱుఁ గసరు
కులగోత్రములవన్నె♦ గొనియున్న మాతండ్రి, విన్నంత మిక్కిలి♦ వెఱపుఁజూపు
మాయత్త తెలిసిన♦ మాటికి మర్మంబు, బయటఁబెట్టుచు అవ్వ♦ పొఁల సేయు
గుణవంతురాలు మా♦కోడ లంచు నగించు, మామ మాసాంచిన♦ మాట వచ్చు
గీ. బావ వినినంత దెబ్బలే♦ ర్పాటు సేయు, మఱఁది గనుఁగొన్న నిలు వెళ్లు♦ మనుచుఁ దఱుము
ధవుఁడెఱింగిన నాపొందుఁ♦ దలఁపఁ డింక, సామి! యేనింద కెట్లోర్వఁ♦ జాలియుందు

సీసమాలిక. ఇవ్విరిదోఁటలో♦ నేటికి మెలఁగెద, వింతి నీమగని పే♦రెవరు చెపుమ
ఎవ్వరైతే నేమి♦ యేకార్యమున్నది, యెందుకేంచేయుదు♦వంద్రుఁ జనుము

సుదతిరో నీమోముఁ జూచినవారికి, దలఁగిపోవఁగ మది తాళునటవె
తలఁగక మాయొద్ద నిలిచిన నీకేమి, గలదు మాయింటికిఁ గ్రమ్మఱఁజను
మొంటిమెలఁగెద వీవు పువిదరో నీవెంట, పొందుగా జోడు నే నుందు నటవె
బంటుతనం బెల్ల బాగాయె మాచేతఁ, బట్టినవిండ్లు నిశ్చయతఁ దెలుపు
తీక్ష్ణనము తెంపు టారమిచ్చెద నొక్క, మాటు ముద్దిడి జాలి మాన్పఁ గదవె
మాటిగా దౌర యీలాటిమాటలు పల్కఁ, గడనబోటి గఁ జూచి నుడువఁ
దగునె

యలరుబూఁబొదలలో నాలలఁ బాడుచు, గొంత ప్రొద్దిట్లు గ్రీడింత మటవె
మేలాయె నీతోడ నాలలుపాడ నా, మేనమఱందివా మేర లగునె

గీ. కలికిరో నిన్ను మదిలోనఁ గలయఁ గోరు, చిలువమలరాయఁడ నెకొమ్మ చెలిమిఁ గనవె
ఎలమితోడుత నాసామి వైతి నేమి! బల్మిఁ బట్టఁగఁ జూచు టే పాటివలపు.

మ. కలలో నిన్నటిరేయి వెన్నఁ డొకసిం గారంబు గన్పట్టి...
......ధట్టించెఁ గవుఁగిలించెఁ దమిదే న్పన్ ముద్దు లంకించెఁ జె
న్నొల్లఁ గోరుల్ జిలికించె మోవిఁ బలునో న్నొల్ల్ నించె నాయూఁదివే
డ్కల్ వేమో పచరించె నంతటను మేల్కంటిన్ నిజం బంతియున్.

సీ. కలికి నీముఖచంద్రకళలు చూడక యున్న, మోహాంధకారమ్ము ముగియు టెట్లు
తరుణి నీయధరామృతంబుఁ గ్రోలక యున్న, వలరాచబలుదూప వోలఁగు టెట్లు
భామ నీ...దర్గసీమఁ జేరక యున్నఁ, గమ్మ కిల్తునిదాడిఁ గడచు టెట్లు
పొలఁతి నీ నెనరుఁ జూపులవృష్టి గురియక, కోరికపైరులే కొలఁదిఁ బండు

గీ. వెలఁది నను గౌఁగిటను జేర్చి వెఱపు మాన్చి, ...సామ్రాజ్య మేలించి మనుపు పేర్మి
మనవిఁ గొనవిందు నీపొందు మనమునందు, మఱువఁ గలనైన నీయాన మందయాన.

గీ. చానకెమ్మోవిపానకఁ బానరున్న, విమలజలపూరపున్నసామముల చేత
దప్పి తీఱునె యీలాటి మెప్పువేళ, సుదతి సమయోచితములు సస్తుతులనుచులు.

గీ. అన్యకాంతాధరామృతం బానసేయు, టంకరాత్రిమాత్రని పండ్లగును విన్ను
నాత్మసతిగాఁగఁ గోరి నీయధరమధుర, మధురసం బానచేయుట మధురవాణి.

సీ. తమిపెంచి నిద్రింపు తటిని సారపు మోవి, నంటు దేఱఁగ ముని పంట నొక్కి
యిరుజొబ్బుకౌఁగిల్ల నెనసి లోఁదొడ లిరు, గడల బంధించి పట్టెడలకుండ
నిద్దర మొక్కలై నిద్దురఁ జెందుచో, నన్నుఁ గన్నొమ్మెఱఁగియ వన్నెలాడి
యేమ మున్నిటు రీతి నిట్టు లుండఁగఁ దాను, గౌఁగిలి వదలుట కలుగు టెట్లు

గీ. పూని యిట్టు వంటివింత లే పూవుబోణి, నేర్చు బళిబళి జాగేల నీలవేణి

మఱువఁజాలను నీపొందు ♦ మధురవాణి, మోహవారిధిఁ దరిఁజేర్చు ♦ ముద్దుహరిణి.

చ. పలుమొనవాఁడి నొక్కినను ♦ బల్మిఱుఁ దేనియ చిందునంచు గో
రులు జిగి.....లంటినఁ జు ♦ ఱుకు్కన చిక్కటిలున్నటంచుఁ గే
ల్బలిమిని గౌఁగిలించినను ♦ బంగరుమై కసుఁగందునంచుఁ గా
వలసినయట్లు బల్...... ♦ వన్నెలదీఱక మోసపోయితిన్.

సీ. పరిపక్వసురసాల ♦ ఫలరసంబులు గ్రోలు, కీరంబు చనునె దు ♦ త్తూరములకు
తెలిగంటిమానిపూఁ ♦ దేనె లానెడితేఁటి, చేరునే చెనటిబ ♦ ర్బూరములకు
కలమాళితలిరువిం ♦ దులగందుఁగోయిల, చొచ్చునే యలవేము ♦ జొంపములకు
మినువాఁకతరఁగచా ♦ లున నూఁగు రాయంచ, డాయఁ గోరునె జల ♦ ప్రాయములకు

గీ. వేంకటాచలనాథుఁడై ♦ వెలయువాఁడు, మదికి హితమౌనె యొకరాక ♦ మానఁగదియ
బోటి నీవెంతి తానవీ ♦ లాటిమాటలింక విసఁజాల మదిలోన ♦ శంక లేల.

వెంకటేశ్వరవిలాసము, ఆ 3.

— లక్ష్మీనారాయణులు —

సీ. మంజులాంగసుధా ♦ మాధుర్య మానుచుఁ, గలశాబ్ధికన్యతోఁ ♦ గలయవలయుఁ
జాళిత.. ♦ చతురతల్ నెఱపుచు, మీనాంకజననితో ♦ మెలఁగవలయు
చక్కఁదుద్దులుగారు ♦ చెక్కిళ్లు నొక్కుచు, శ్రీదేవిఁ గౌఁగిటఁ ♦ జేర్పవలయు
...సామ్రాజ్యసౌ ♦ ఖ్యాబ్ధి నోలాడుచు, వనజగేహినితోడఁ ♦ బెనఁగవలయుఁ

గీ. గమలఁ జిరకాలమెడబాసి ♦ గఱువుదీఱఁ, గోర్కు లీడేరఁగాఁ గేళిఁ ♦ గూడవలయు
ననుచు నిమిషంబు యుగశతం ♦ బగుచుఁ దోఁప, నెదురుచూచుచునుండెఁ బ ♦ ద్మేక్షణుండు

సీ. మృగనాభితిలకంబు ♦ నొగి దిద్దు నెపమున, మెఱుఁగుచెక్కులపైన ♦ మీటుచుండు
మణిసరంబులచిక్కు ♦ మలపించు నెపమున, మలసి చక్కిలిగింత ♦ గొలుపుచుండు
నుపగూహన మొనర్చు ♦ నెపమున నధరాధ, రామృతపానంబు ♦ నాచరించుఁ
జెలఁగి చూర్ణాలకం ♦ బులచిక్కు వదలించు, నెపమునఁ గీల్జడ ♦ నివురుచుండు

ఆ. నిట్లు కొంత సేపు ♦ విద్దతి..., మమితకంపమాన ♦ మమితఘర్మ
మమితచిత్తవేగ ♦ మమితసుఖానంద, మమితకుతుకమయ్యె ♦ నంతనంత. 4014

సీ. కొలుకులు చదలి చి ♦ క్కులు వడ్డహారముల్, సడలినరత్నభూ ♦ షాచయములు
గొప్పల్లఁ జెనఁగొన్న ♦ కరసరోజంబులు, సుడివడ్డమందార ♦ సుమసరములు
ఘర్మిల్లఁ జెందుతాం ♦ బూలరసంబులు, చిందరవందరైవిడు ♦ చిన్నికురులు
శ్రమబిందు సంకీర్ణ ♦ చందనలేపముల్, కడనిద్రఁ జొక్కిన ♦ కన్నుఁగవలు

గీ. కటులదిగజారుదివ్యాంశు◆కములు కలిగి, వేడ్కఁ జిగురొత్తఁగా నిశా◆వేళలందు
జలధిరాజన్యకన్యకా ◆ చక్రివరులు, చిగురుసెజ్జను సుఖనిద్రఁ◆జెంది రపుడు.
మహాలక్ష్మీపరిణయము. ఆ 5 ప 149

సీ. కలికిచే నొకవేళ ◆ గానంబు చేయించి, యతివేడ్కతోడఁ దా◆నాలకించు
పణతిచే నొకవేళ ◆ పద్యముల్ జదివించి, తేటగా నర్థముల్◆దెలుపుచుండు
మగువచే నొకవేళ ◆ మడుపులు జుట్టించి, మించుగా జేతి కి◆ప్పించుకొనుచుఁ
బద్మాక్షినొకవేళఁ ◆ బాన్పుపై నిడికొని, వేడుక సరసంబు ◆ లాడుచుండు
గీ. చేరిమచిరంగ నాచెలి ◆ మోము తనదు, మోముపై నంటగా వంచి ◆ ముద్దుగొనుచు
గ్రక్కునమురక్కునను మోవి◆నొక్కి కౌఁగి,లించునొకవేళమిగులలా◆లించుకొనుచు
క. పొలతుక తనపై నెయ్యపు, టలుకన్ బవళించియుండు ◆ నత్తఱి మగపూ
ములికి కలికీ చిలుకల, కొలికీ లెమ్మనుచు ముద్దు◆గొని లాలించున్.
సీ. వలపించు నొకవేళ ◆ వనితపై మోహంబు, దగిలి యొక్కొకవేళ ◆ దాను వలచు
పల్కరించఁగ జేయు ◆ పణతినొక్కొకవేళ, భ్రమనుచా నొకవేళఁ ◆ బల్కరించు
నవ్వించు నొకవేళ ◆ నాతి ముచ్చట విని, తలయూచి యొకవేళఁ ◆ దాను నవ్వు
నోడించు నొకవేళ ◆ నువిదనాటలయందు, దడబడి యొకవేళఁ ◆ దానెయోడు
గీ. మురసి యొకవేళ సఖికి తా◆ముద్దు బెట్టు, నతివనొకవేళ దాను ము◆ద్దాడుచుండు
...దేలు మాధవుఁ◆డొక్కవేళ, రమణి నొకవేళఁదా......దేల్చు.
కుబ్జాకృష్ణవిలాసము. ఆ 4 ప 81-85.

— యామినీపూర్ణతిలకాబిమ్మాణులు —

క. మధురాధరమధురసుధా, మధురాలాపములఁ బ్రేమ ◆ మన్నింపఁగ దే
మధురాజితనవకుంజము, మధురాజితదంతకాంతి ◆ మహిమ జెలంగన్.
క. హారిణీకృతాధరస్మిక, భరణీవరణీయచిత్త◆భవవనభరణీ
హారణీసుఖకరణీవర,తరుణీయధరామృతంబు ◆ దయసేయఁగదే.
క. బిగిమాటల మరుఁ డొగి జిగి, బిగిమాటలరించి పొంచె ◆ బిగికౌఁగిటఁ దే
ఱఁగఁజేరిచి వగ గూరిచి,దగపేరిచి మనుపవేలఁ ◆ దగునటె బాలా.
క. మనవే నెవరుగవేగము, గొనవేననవిలుతు బారి ◆ గొనబెనగొనవే
వినవే నిను వేడెద నెద, నను వేడ్కను మనుప వేల ◆ నవ్యేందుముఖీ.
క. ఇంతయు దయ జూడఁగ నను, జింతలవంతలను జివక◆జేయుట దగునే
యింతీ విరిబంతీ మను, దంతీ మురిపెములదొంతి ◆ తరుణిసుదాంతీ.

క. అలికీరకేకికోకిల, ములవేలలమోసములకు ♦ నలికితి నహహా
కలికీ ముసుగులికీ మసు, ములికీ వలపేటిపట్టి ♦ ములకాయొ గదే.

క. కొమ్మా నెమ్మది గోకలి, కిమ్మా యిమ్మాటలంగు ♦ లిమ్మాటలు నై
కొమ్మా యిటె రమ్మా పది, ముమ్మాటికి నమ్మకొమ్మ ♦ ముద్దులగుమ్మా. 4027

సీ. వలకాక దీరగాఁ ♦ గిలనింపకున్నర, వ్వలకాక దీరదో ♦ కలువకంటి
తెరగుపాటునదీసి ♦ జేరకున్న మానదే, తెరవు బాటించునో ♦ తెరవమిన్న
కులుకుగుబ్బలరొమ్ము ♦ గుదియింపకున్ననో, కులుకుగుబ్బలరునో ♦ తలిరుబోడి
తళుకు జెక్కులముద్దు ♦ తమిదీరకున్నఁ గ్రొ, త్తళుకు జెక్కులమునో ♦ జలజగంధి
గీ. మేల నన్నేలవేల యీ ♦ వేళఁ జాల, జాలిపాలైతి నిఁక జల ♦ మేలఁ దాళఁ
జాల నీలావిశాలక ♦ పోలఫాల, ఫాలలితమృగమదపుంజ ♦ బాలబాల.

ఉ. వాగురులయ్యెనే మరుని ♦ వార్తలు హా మిదేమొ చూడఁగా
సాగరమయ్యెనే వలపు ♦ జాడలివేమొ దలంప రేబగల్
జాగరమయ్యెనే మధుర ♦ సంబులు నాచవిజూడ చేదుబా
ట్లోగరమయ్యెనే యిఁక నె ♦ ట్లోగదె నీవిఁక బాగుచేసినన్.

సీ. అతివ నీకెమ్మోవి ♦ యరుణబింబబలంబు, సఖియ నీనెమ్మోము ♦ చంద్రబలము
చామ నీమెయిగోము ♦ సర్వమంగళబలం, బబల నీచూపుసౌ ♦ మాఖ్యబలము
కొమ్మ నీచనుదోయి ♦ గురుబలం బలరుల, బొమ్మ నీపలుకులు ♦ కార్యబలము
కలికి నీమురిపెంపు ♦ గతులు మందబలంబు, ముదిత నీవేణిత ♦ మోబలంబు
గీ. అతనుకేతుబలంబు చే ♦ లాంఛలంబు, రమణి నీనఖపాళి తా ♦ రాబలంబు
లలన నీవబ్బుటే మంచి ♦ లగ్నబలము, గాక యున్నదె శుభము లోకములయందు.

యామినీపూర్ణతిలకావిలాసము. ఆ. రా.

శా. అంధుం డెక్కడ చంద్రుఁ డెక్కడ తదీ ♦ యంబైన యావర్ణనా
బంధం బెక్కడ నిట్టి వింత గలదే ♦ భావింప నెచ్చోటనై
నం ధాత్రీందుఁడు మాకు నిర్వరకు నం ♦ దం బొప్ప నన్యోన్యహృ
త్సంధానంబగునంచుఁ జేసె నిటులం ♦ జర్చింప వేఱున్నదే.
క. వ్రతభంగ మయినఁ గానీ, మతిమంతు నుదాత్తవేషు ♦ మానితవిద్యా
న్వితునిం గాంచెదఁ గన్నుల, కతులమహోత్సవముగాఁగ ♦ యని చెలి ప్రీతిన్.
ఉ. తామరసాక్షి నీనిశిత ♦ దారుణవీక్షణతీక్ష్ణబాణముల్
వేమఱు నాటి నాహృదయ ♦ వీథి వ్రణం బొనరించెఁ జూడుమా

నీ మెయి సౌరభద్వితయ♦మియ్యవె త్రావెదఁ జూతపూసెదన్
నీ మధురాధరామృతము♦నీ...కుంకుమపంక మేర్పడన్.

సీ. సరవి నెన్నఁడును భో♦జనము సేయఁగలేదు, నీమీఁది ప్రీతిచే♦నీరజాక్షి
యొలమిగా నెన్నఁ డిం♦తులను గూడఁగలేదు, నీమీఁది ప్రేమచే♦నీరజాక్షి
యరయ నెన్నఁడు చంద♦నాదిచర్చయు లేదు, నీమీఁది ప్రీతిచే♦నీరజాక్షి
చెలఁగి యెన్నఁడు మాల్య♦ములు ధరింపఁగలేదు, నీమీఁది ప్రీతిచే♦నీరజాక్షి

తే. గాన భవదీయవిరహామో♦గమున నాకుఁ, గలవరింతల మనసల్లు♦గాఁద నన్నుఁ
గాంచి నమ్రుఁడనైన స♦ఖ్యవిని నన్ను, రాగమిటనూని బ్రోవవే♦రాజపుత్రి.

సీ. శృంగారమూర్తివై ♦ చెలువొందు నినుఁ జూడ, వలెఁ గాక కన్నులు♦గలఫలంబు
చక్కనైనట్టినీ♦చెక్కులు ముద్దాడ, వలెఁ గాక కెమ్మోవి♦గలఫలంబు
మది కింపు సేయు నీ♦యెద కొమ్మి వెస గుబ్బిమ్మన, వలెఁ గాక......♦గలఫలంబు
నేర్పుమీరినయట్టి♦నీతోడ మాటాడ, వలెఁ గాక నాలుక♦గలఫలంబు

గీ. సేవ సేయంగవలెఁ గాక♦చెలువరాయ, యవయవముల గేహ చేదోయి♦గలఫలంబు
కలసి... మెలఁగుటవలనఁగాక, కవిశిఖామణి చెలిమిచే♦గలఫలంబు.

చ. సమయము మెఱింగి నేఁదలుపు♦చాటున నుండఁగఁ గేలుదమ్మిమో
హమున మొగంబునం దిడి మ♦నాగమనంబుఁ దలంచి చూచుచుం
గ్రమమున నక్కలాంకపద♦కాండములన్ మృదుగీతిఁ బాడుచున్
రమణిమనోవికారయయి♦రాజిలు దాని మదిన్ భజించెదన్.

బిల్హణీయము, ఆ 5.

—♦ రాధాకృష్ణులు ♦—

క. ఆహాహా సరిదెల్పను, సాహసమున రాధకృష్ణు♦జనకిన వేళన్
యూహింపఁడు నీవంబని, బాహాటముగాగ రాధ♦పదములుబట్టున్. 4031

సీ. పిరుద దగ్గరిమొగ్గి ♦ బిగి........,నొత్తుచు నెఱికురుల్♦నునుపుదీర్చు
యొడికట్టుపైదోడ♦లూని తిల్కము దిద్ది, గద్దించి బుగ్గలు ♦ గంటుసేయు
బలుజరీబుస్తులు♦పైని శృంగారించి, బిగికౌఁగిట ను జేర్చి ♦ పెదవి నొక్కు
అదరిపాటునవచ్చి ♦ యదిమి పుద్దికుమని, వదలక ముద్దుల♦గుదులు గుచ్చు

గీ. మరలివేగిరరమ్మని ♦ మనవి వ్రాయు, బాసి నిముసంబు యుగమని ♦ పలువరించు
నిమిషమైనను నెడబాసి♦నిలువగలదె, యోహహో హో కృష్ణునకు దగి♦యుండె రాధ.

సీ. ఏమిరా కృష్ణ నా♦సామి రారాయని, వద్దిక దండముల్ ♦ వంగిరొమ్ముసోఁక
నాముద్దు లల్లుఁడా ♦ నమ్మితిరారాయని, మోము తప్పక చూచి ♦ ముచ్చటించు
నేమోయి మాధవా ♦ యెంచటి కేఁగితివని, పనిలేని నెపములఁ ♦ బన్నుచుండు
అకనయ్యావయ్యార ♦ మత్తకు జూపకు, దగదు నీకని గుట్టు ♦ మిగులఁ బల్కు
ఆ. మోహవార్ధిలోన ♦ మునుఁగుచుఁ దేలుచు, సాహసంబుఁ జేయఁ♦జాలలేక
గదియుమాను మటల ♦ కౌఁగలించుమను రాధ,...ఓనమాలు ♦ నభ్యసింప.

బృందావనవిహారము.

సీ. తొడలపైనుంచి యు♦గ్గిడువేళ చికిలి పెం,దొడలసందొయ్యన♦బుడికి జూచు
వేడుకవిందుల♦విందులంచును బిల్వఁ,గదిసి పయ్యెద జార్చి ♦ కౌఁగిలించు
ననుముద్దుబెట్టుమం♦చును వేడుకొన గోటి,కొనజెక్కుమీటి చుం♦బన మొనర్చు
ముదముతో నెత్తుక♦మోవిముద్దాడినఁ, జక్కెరకెమ్మోవి♦ చప్పరించు
గీ. పట్టుకొనిలేచు గతిసీడ్చు♦కట్టుకొంగు, తొలఁగి జఘనంబు గనుపింప♦గలసి నవ్వు
నెన్ని మాయలు నేర్చె నీ♦చిన్నికృష్ణుఁ, డనుచుఁ దనుబెంచు రాధ ము♦ద్దాడ శౌరి.
సీ. ఫలపుష్పములు దెచ్చి♦పట్టుమంచును జేతు,లించుచో........దా♦కించు దేల
నిట్టట్టు త్రోవల♦యెదురైన నెదురుగ, నొయ్యారిమేనుమే♦నొరయ వేఁగుఁ
జీకటిలోఁ గన్నుఁ♦జెలియ నాపైవయ్య,లేదటే యని కౌఁగి♦లింపఁ దివురు
సఖులతో ...రహ♦స్యములు ప్రసంగించు, నెలనాగ వినఁగ తా♦నెలుఁగనట్లు
గీ. చిలుకసాంబ్రాణి తేజివ♦జీరు గెరు, కమ్మనెమ్మేన వగవగ♦సొమ్ము లూను
మెమ్మె మెరయించు శ్రీకృష్ణుఁ♦డెల్లవేళ, రాధతిలకించు కొనెడియా♦రాటమునను.
సీ. పనిలేనిపనిబూని♦పైఁడియందియ ఘల్లు,ఘల్లనఁ గృష్ణుచెం♦గట వసించుఁ
దనపైఁట యతనిదా♦కిన గిరుక్కున మొగం,బోరగా జూచు సి♦గ్గొలయుచూడ్కి
నేజెల్లనమ్మవా♦నికి నెట్లు దోఁచునో, చెఱఁగుదాకినటంచుఁ♦జెవికి దెలుపు
నెటుల దోఁచినమంచి♦దేయన్న మఱిచాలు, శౌమ్మంచుఁ గెంగేల♦తమ్మిపైచు
గీ. వాననము వంచు బొటనవ్రే♦లవనివ్రాయు, వేడినిట్టూర్పులుంచు నా♦వెతయెఱుంగ
వింతకదెయంచునను బ్రొక♦వంతలోన, గుఱ్ఱుమఱ్ఱువచొక్కుయ♦కొఱ్ఱుమలంగి.
చ. నిరతము నాపయిన్ జలము♦నిక్కము బూనినదానవైనచో
ఖరతరమౌనఖంబులను♦గంటు లొనర్పుము పంటికాటులున్
నెరపుము బాహువల్లులను♦నేర్పున నొర్వఁ బట్టి కట్టు మీ
తరమగునీదుకోపమును ♦ దీరను హాయియు మీఱు రాధికా. 4043

రాధామాధవవిలాసము.

సీ. ఒంటిపాటునఁ గౌఁగి♦లొసఁగు దత్తరముతో, నంతలోపల వార్త♦నలుకదైన
నేమైనఁ జూచుచు♦నెలుఁగనిరీతిని, మారుమోమునఁ జేత♦జేరి నిలుచుఁ
గట్టుకొం గెడలించి♦గట్టు నల్లల్లన, గంభీరనాభి క్రే♦గంటఁ జూడఁ
జెలియ రావేయని♦చెయివేయఁ జీకటి, గాంచి నీవాయంచు♦గడకుఁ బోవు
తే. నెదురెదురెచూచు మందల♦కేఁగియున్న, నేల రావైతివని మారు♦నలిఁ జూచి
యూతనిపలుకులె చెవియొగ్గి♦యాలకించు, వలపునను రాధ కృష్ణుని♦వలపుదగిలి.
సీ. మారిఁజేరవచ్చుచో♦నప్పుడె నేఁ జూచిన, పడఁతులకనుఁగిటి♦కడకుఁ బోవు
నందుడ జేతున్న♦నవ్వుచు మీకేల, పొమ్మంచు నొకవేళ♦పులిమిపుచ్చు
నెయుంటిగానున్నచో♦నొక్కతేనిపనిచెప్పి, కమలలోచనుని చెం♦గటికిఁ బంపు
వనితనీచేగాని♦వల్లదుమీకృష్ణుఁడని నన్ను బనుపు భో♦జనము వెట్టు
తే. గంధమైనను విరులైన♦గాని విడియమైనఁ బండ్లైననాచేతఁ♦గానివేరె
యొకరిచే నంపదేయంత♦యొద్దికొనిన, ప్రేమ నేఁడు యశోద నా♦పైని యుంచుఁగ.
సీ. బారికిన్నెరకాయ ♦ బటువు......మీఁద, గోరుంచ నియ్యవే♦కీరవేణి
తళుకుబంగారుని♦ద్దాచెక్కుటద్దాలు, ముద్దాడ నియ్యవే♦ముద్దుగుమ్మ
కండచక్కెరపాన♦కము గుల్కు కెమ్మోవి, గంటిసేయఁగనీవె♦కలువకంటి
తొలిగారుమెఱుఁగుతోఁ ♦ దులదూగునెమ్మేను, గౌఁగిలింపఁగనీవె♦కమలవదన
గీ. మొఱఁటువానాటలఁ జేసితే♦పద్మగంధి, మోము ద్రిప్పెదవేలనే♦మోహనాంగి
సారె ఝంకించె దేటికే♦సారసాక్షి, యేలమేనోసరించెదే♦యిగురుఁబోణి.

దశావతారచరిత్రము, ఆ 9.

—♦ ఊర్వశీపురూరవులు ♦—

సీ. ఉచ్ఛిష్టమున కోర్చి ♦ యుండుమన్నను నాత్మ, దాసైనఁజేసంటు ♦ దానఁ గాను
పంచబాణునికేళిఁ ♦ బగలు గాంక్షించుచుఁ, దమకింప నరుదెంచు ♦ దానఁ గాను
బహుమాన మెనయంగఁ ♦ బల్కి పిల్పింపక, కానియే నరుదెంచు ♦ దానఁ గాను
నగ్నుండ వగుచు ముం♦దఱవచ్చి నిల్చిన, దర్శించియుండెడి ♦ దానఁ గాను
గీ. కన్నబిడ్డలవలెఁ బెంచు♦కొన్నయట్టి, తగరు లెడఁబాయ నోర్చెడు ♦ దానఁ గాను
గాన నీవేర నిలువంగఁ ♦ గలిగితేని, నీకు లోనయ్యెదను ధారు♦ణీతలేశ.

షట్చక్రవర్తిచరిత్ర. పురూ. ఆ 6 పద్య 124.

—♦ మేనకావిశ్వామిత్రులు ♦—

క. మేనకయని పిలుతురు నను, మానినులగ్రణి తిలోత్త♦మాహేమాదుల్
నానెచ్చెలులు తమన్నర, చానల మెండేని వేడ్క ♦ సలుపుదుము రహిన్. 4048

క. ఎక్కడిదిమీ రెక్కడి నే, నెక్కడి... పరమమునుల ♦ కిపియుం గలవే
ప్రముక్కడిదీవించుటకై, యెక్కటి రా నిట్లు పలుక ♦ నెల్లిద మైతిన్.
క. సామాన్యలఁగా మమ్మిం, గామింపకుఁ డేము నాఁడు ♦ క్రతువులవానిం
గామోపభోగములకుం, గామింతుమనా నిజంబుఁ ♦ గనుఁగొను మనఘా.
క. పావనభవపదంఘ్రిద్వయ, సేవనమును విమలకమల ♦ శిశిరనభస్వ
త్సేవనమున్ దొరఁకొనునిటు, నీవనమున మెలఁగువార ♦ మీరలుగకుఁడీ.
తే. అనుచుఁ బ్రతికూలవాక్యంబు ♦ లతివపలుకఁ, జిలుకబాబావజీయుండు ♦ బిలుకుములుకు
లలరుటంపఱతాఁకున ♦ నలసి సొలసి, ధీరవర్తన మెదలి ప్రా ♦ ర్థింపఁ దొడఁగె.
సీ. తెలిపివెన్నెలవేఁడి ♦ తలఁకించెఁ గలికి నీ, యధరాధరామృతం ♦ బానిమ్ము
పలుపుఁదెమ్మెరకూన ♦ నడఁకించె మగువ నీ, కఠుకపైఁటుచేఱంగుఁ ♦ గప్పనిమ్ము
విరకటారపుజోదు ♦ వెఱపించె వెలఁది నీ,.....దుర్గముల హత్తు ♦ కొనఁగనిమ్ము
పికశుకనికరమ్ము ♦ జెవరించె నతివ నీ, సాహాయ్యముఁ గేలి ♦ సలుపనిమ్ము
గీ. జలదశిఖలానిలాహార ♦ సదుపవాస, చిరతరవ్రతదీక్షావి ♦ శేషశుష్క
దవథువాయాసము నభావ ♦ ములస మయ్యె, బాల నీప్రేమాల శుశ్రూష ♦ బడయనిమ్ము
క. మెలఁగున్ దలఁగున్ భయమునఁ, గలఁగున్ మలఁగున్ లతాంగి ♦ కపటారభటిన్
జెలఁగున్ వలనొనునెనరున, నలగున్ దొలఁగున్ నగున్ వ ♦ యారము మీఱన్.
కవిరాజ. కలఁకలు సేయకువే కలికీ మది ♦ నైకొనవే మరపూములికీ
కొలఁకులఁ గుల్కకువే యబలా మదిఁ ♦ గొంకకువే భృతకామబలా
కెలఁకుల డాఁగకువేలలనా వెద ♦ కింపకువే కనుఁగోఁగలనా
సిలుకులఁ బెట్టకువే రమణీ నను ♦ జేకొనవే గుణహీరమణీ.
తే. అనుచుఁ బ్రార్థించి దౌహృదం ♦ బవధిగాఁగఁ, గూడియుండుట కోడఁబడి ♦ కుసుమగంధి
సంయమీంద్రునితో వచ్చె ♦ సహచరిసు, కల్పితంబైన కిసలయ ♦ తల్పమునకు.

—— శకుంతలాదుష్యంతులు. ——

సీ. జలజాక్షి నీతను ♦ శ్రీమవారిపూరమ్ము. పాద్యోదకమ్ముగాఁ ♦ బరిణమింతు
భద్రేభగమన నీ ♦ ప్రమదాశ్రుకణజాల, మర్ఘ్యతోయమ్ముగా ♦ నవధరింతు
గలికి నీకడగంటి ♦ గరువంపులేఁజూడ్కు, లలరులపోఁగా ♦ నందగింతు
నతివ నీ యధరాధ ♦ రామృతాస్వాదంబు, సురసంపువిందుగా ♦ సమ్మతింతు
గీ. ......చమత్కార ♦ భరిత......మానితాయాసనిశ్శ్వాస ♦ మారుతమ్ము
హితజలార్ద్రాలిలమ్ముగా ♦ నిచ్చగింతుఁ, గనికరమ్మున బంగారు ♦ కనిక రమ్మ. 4057

సీ. పరుషవల్కలచీర◆పరిధాన మెట్లోర్చె, నీమేనునవనీత◆కోమలంబు
మృగలూనకుశశిఖా◆మిళిన మెట్లు సహించె, నీయంఘ్రు లశోకకి◆సలయములు
బాలపాదపసేక◆పాత్ర మెట్లు వహించె, నీకేలు పల్లవ◆శ్రీకరంబు
ప్రసవరేణుకరాళి◆పవన మెట్లు భరించె, నీమోము దర్పణ◆నిర్మలంబు
గీ. శీతలజలావగాహసు◆స్నేహతుషార,కందమూలఫలాశాది◆కవళనంబు
సేయుటకు నెట్లు దసరె శ◆చీవిలాస, మెన్నఁ దొరకొన్న నీచిన్న◆ముఖపుముబోటి.

మ. ఘనరంభోనిధిమధ్యభూవలయపూ◆జ్యప్రాజ్యసామ్రాజ్యశా
శ్వతదివ్యావ్యయసవ్యభవ్యముల స◆శ్రాంతంబు విశ్రాంతుఁడన్
ఘనుఁగా నన్ను వరించి యంచితమహా◆భాగ్యమ్ముఁ గైకొమ్ము శ
మ్మతివా నామతి వాంఛఁ దీర్తు వది వే◆లాలించి లాలించవే.

శకుంతలాపరిణయము, కృష్ణ. ఆ 2.

—౯ కైకాదశరథులు. ౯—

ఉ. ఎందుకు బల్కవే తరుణి◆యేమిటి కల్గితివే మిఠారి నా
యందలి నేరమేమె చెలి◆యేమిరయేఉంగనె కొమ్మ కొండెముల్
విందురె ముద్దుగుమ్మ వెడ◆గుంటవజీరున కొప్పగించకే
యిందుముఖీ యరయో........◆నేలఁగదే జగదేకసుందరీ.

సీ. తరుణి నీయధరామృ◆తం బొసంగఁగఁ గాదె, యవనిలో నాకు దీ◆ర్ఘాయు వొదవె
రమణి నీదుముఖాంత◆రమున గాదెయ శేష,రాజమండలము గ◆ర్వం బడంగె
లలన నీశ్రోణీఫ◆లక జితమైగదే, ధరణీచక్రంబు నా◆దియుఁగుఁ జొచ్చె
లోలాక్షి నీదయా◆లోకంబున నెగాదె, పాలించె నాదుశేం◆ బరజయంబు
గీ. నిట్టి నినుఁ బాయజాల నీ◆కేల యలుక, యనుచుఁ గైకను దశరథుఁ◆డనునయించి.
ముదిసి ముప్పునఁ దనకేల◆మోహ మనుచు,మరుఁడు రతిచేతిలోఁ జెయి◆సరచె నవ్వఁగ.

దశావతారచరిత్ర ఆ 8.

—౯ అహల్యాదూతికలు. ౯—

ఉ. ఇంతిరొ నీదుభాగ్య మిపు◆డెంతని సన్నుతి సేయుదాన వి
క్రాంతదిగంతకాంతలు శి◆ఖామణికాంతులు గూడ మోడ్పకే
లెంతయుఁ బొల్తు రెవ్వని క◆టాక్షకటాక్షము గోరి యాశచీ
కాంతుఁడు గాచినాఁడు కుతు◆కంబున నీదు కటాక్ష వీక్షకున్. 4062

శా. ఔనౌనే వెలయాలవా యిటుల నీ♦వాడన్ బళా చాలు పో
పోనెవ్వారెపరైన విన్న నిట నే♦ర్పుల్ నూపఁగా వచ్చితో
నానాథుం డిది విన్నయంతఁ దనకున్ ♦ నాకున్ మహాహానిరా
దా నావంటికులాంగనామణికి న్యా♦యంబౌనె యీమార్గముల్.

మ. తగ వౌనే తనవంటివాఁడు పరకాం♦తం గోర సామాన్యుఁడే
మగువా తాను శతాశ్వమేధి త్రిజగ♦న్మాన్యుండు నేఁజెల్ల యీ
వగవర్తిం దన యాగభాగములఁ బి♦ల్వం జూతురే బ్రాహ్మణుల్
నగరే తోడిసురల్ మహాఋషులచెం♦తన్ గౌరవం బబ్బునే.

సీ. మంచిపున్నమచంద♦మామ చూడనె కాని, వేడుకతోడ ము♦ద్దాడ వశమె
యూరక చూచి నో♦రూరు టింతియె కాని, యందని మ్రానిపం♦డ్లంద వశమె
తళుకుతళ్కు నిమించు♦తొలుకారిమెఱుము గాంచనెగాని కౌఁగిలిం♦చంగ వశమె
కనకాద్రిశృంగముల్ ♦ గనుఁగొననేకాని, సులభంబుగాఁ బట్టి ♦ చూడ వశమె

గీ. నాటులఁ బరకాంతనగు మొగం♦బధరబింబ, మంగవల్లియు జనుదోయి♦యులరుఁ బోఁడి
కోయటయె కాక యేలఁ జే♦కూరుఁ దనకు, వలవని దురాశ యేటికి♦ వలదు పొమ్మ.

దశావతారచరిత్ర. ఆ 7.

— అహల్యాసంక్రందనులు. —

చ. నిలుపునకుం జెమర్చె రమ♦ణీమణి మోహమొ కాక భీతియో
తెలియఁగఁ గూడ దప్పు డల ♦ దేవవిభుండును గంప మొందె మి
క్కిలి యొడబాటులేనిపర♦కీయకరంబు దెమల్పఁ గౌఁగిటం
గలయఁగ దొడ్డసాహసము♦గాదె బలారికిఁ జెల్లె నయ్యెడన్.

ఉ. నీపయి నాకు నాపయిని♦నీకును గూరిమి గల్గఁ జూచియున్
బాపపుదైవ మిట్లు లెడ♦బాయఁగఁ జేసెను దొంటిపుట్టువం
దేవగఁ జేసినామొ విధి♦ కేమన నేర్తుము తోయబంధముల్
నాపయిఁ జేర్చి మట్టుంచు సుర♦నాయక మర్వకు నన్నెకప్పుడున్. 4067

సీ. మానినీమణి బల్మి ♦ మరిపట్టఁబోదునో, పట్టఁ బోయిన నెంత ♦ పరిభవ మగునో
అతివ నే నిందుఁ గీడ ♦ నని మందలింతునో, మందలించిన నెంత ♦ మండిపడునో
వెలఁది నీకపురంపు ♦ విడెము నిమ్మందునో, విడె మిమ్మనిన నెంత♦ వికట మగునో
కమ్మవిల్తుని కేళి ♦ గలయ నిమ్మందునో, కలయ నిమ్మనిన నెంత ♦ కలహ మగునో

గీ. కోరి కెఱిగింప నీకఁ కెంత • కుటిల మగునొ, రాక తెలిపిన నీకఁ కెంత • కట్టుపడునొ
తరుణిహృదయము దెలియక • దత్తరింప, దీర దీఁక నవ్వఁ దెలుఁగునః • స్త్రీలగుణము

సీ. అల్పుడా నన్నిట్లు • లందువే నీవడు, నల్పంబు కాదటే • హరిణనయన
చపల నన్నిటు చేర • సరలియే నీమేను, చపలంబు కాదటే • చంద్రవదన
కఠిన నీకిది వస్నె • గాదు నీ......, కఠినము గ్గావటే • కంబుకంఠి
కుటిల యీతలఁపులు • కాదా నానీకురుల్, కుటిలము గ్గావటే • కుందరదన

గీ. యింత గర్వింప నేలరా • యిందరీడు, వెలఁది నీకొల్వ గల్ల గ • ర్వింపఁ దగదె
చాలు చాలించరా యింత • పేరిల నేల, చాలదే నాకు నీదయ • పారసాక్షి

సీ. ఈరూపమున వచ్చె • టే హెచ్చు యీరూప, మున వచ్చెటే హెచ్చు • వనితతనకు
వితరాంగనాసక్తి • యేకీర్తి యితరాంగ, నాసక్తి యేకీర్తి • యతివతనకు
వింతులనలయించు • టేవన్నె యింతుల, నలయించుటే వన్నె • చెలియతనకు
నిట్టి నేర్పులు నేర్చు • టే నేర్పరా యిట్టి, నేర్పులు నేర్చుటే • నేర్పుతనకు

గీ. ననుచు రోషంబు పుట్టఁ బ • ద్మాక్షి పల్కు, నుత్తరంబుల కెల్లఁ బ్ర • త్యుత్తరంబు
లిచ్చి యాకాంత మర్మ మొ • క్కింతయైనఁ దెలియఁజాలక వగచి యా • దివిజభర్త.

విశ్వకర్మపురాణము. ఆ 5 పే 251, 252.

—• సుభద్రార్జునులు •—

క. హారిందప్రస్థముఁ గని, నారా పాండవులఁ జూచి • నారా సుఖులై
వారందఱు నొకచో నున్నారా వీరాగ్రగణ్య • నరు నెఱుఁగుదురా.

క. నీకై తపంబుఁ జేసెద, నీకై వడి దాఁపనేల • యే నర్జునుఁడన్
లోకోత్తరశుభలగ్నం, బోకోమలి నేఁడు కోర్కు • లూడఁ గూర్పగదే.

గీ. మేరలా యివి మీయంత • వారలకును, బెద్ద లున్నారు వారెర్గి • పెండ్లి సేయఁ
గలరు వేగిరపాటింత • వలదటంచు, విన్నపము సేయరాదె యో • చిన్నచిలుక.

క. మీవారెఱుఁగుట యెన్నఁడు, కావించుట యెన్నఁడింకఁ • గళ్యాణంబున్
నీవేలఁ జుపునడపెదు, రావే మాటాడ కింక • రాకేందుముఖీ. 407*

సీ. కలకంఠి నీకటా • క్షము గల్గ నిన్నాళ్లు, మరుశిలీముఖముల • సరకు సేయఁ
గనకాంగి నీసమ్ము • ఖము గల్గ నిన్నాళ్లు, చందమామ నొకింత • సడ్డసేయ
రమణి నీప్రియవచ • నము గల్గ నిన్నాళ్లు, గలికిరాచిలుక ల • క్ష్యంబు సేయ
కోమ నీకరావలం • బము గల్గ నిన్నాళ్లు, తేమావి చిగురాకు • లెక్క సేయఁ

గీ. జూడక మొగంబు ద్రిప్పి మా♦టాడ కిపుడు, వేసిగిచిపట్టుక పరాకు ♦ చెప్పె నపుడె
యేమి పుట్టునో కైలాట ♦ మింకమీఁద, తరుణి దయలేక విడనాడఁ ♦ దగునె నీకు.

సీ. అర్జునుఁడను నేనె♦ యని తెల్పినంతనే, మిట్టిపాటైపడె ♦, మెలఁతచూపు
గాంధర్వమునఁ బెండ్లి♦గమ్మనునంతనే, పచ్చికప్పురమాయె ♦ భామపల్కు
బలిమిమైఁ బట్టంగఁ ♦ దలకొనునంతనే, యొఃబండికల్లయ్యె ♦ నువిదపిఱుఁదు
పొలపుబయ్యెదఁ జేటి♦ చూతునన్నంతనే, పచ్చపూసాయెఁ బో♦ పడతియాస.

గీ. పేరు వివరించి నేనేల ♦ వేల్పైతి, కోరికెటిగించి నేనేల ♦ గోల్పైతి
బలిమిఁ బైబడి నేనేలఁ ♦ బయటఁబడితి, బత్తిఁ గనిపించి నేనేలఁ ♦ బలుచనైతి.

విజయవిలాసము. ఆ ౦.

—♦ హిరణ్యకశిపువరములు. ♦—

సీ. దేవకులంబుచే♦ దేవయోనులచేతఁ, బితృకోటిచే దైత్య♦వితతిచేత
గ్రహములచేఁ దార♦కములచే మునులచే, ననలసమీరతో♦యములచేత
నరులచే గిరులచేఁ♦ దరులచేఁ బశుమృగ,పక్షిదంశకకీట♦పంక్తిచేత
నశికుంతశరపరి♦ఘాద్యాయుధములచేఁ, గాష్ఠపాషాణసం♦ఘములచేత

గీ. నవని నంతరిక్షంబున♦ దివమునందు, వాసరంబులయందు శ♦ర్వరులయందు
వా కపాయంబు లేకుండ♦ లోకవంద్య, యిమ్ము మఱియెవ్వియును నొల్ల♦ నింత నిజము

నృసింహపురాణము, ఆ 2 ప 98.

— యక్షప్రశ్నములు. —

క. దినకరు నెయ్యది నడపును, దినకరు నెవ్వారు గొలిచి ♦ తిరుగుదు రస్తే
మునియ స్తమించు టేమిటి, ననఘ తదాధారభూత♦మది యెయ్యదియో.

గీ. అనిన ధర్మజుఁ డిట్లను♦ నబ్జహితుని, నడపు బ్రహ్మంబు సురకోటి♦ నడచుఁ గొలిచి
ధర్మచే నస్తమితుఁ డగుఁ♦ దపనుఁ డమ్మ,హాత్మునకు సత్యమాధార♦ మంద్రు బుధులు

క. ఏమిట శ్రోత్రియుఁ డనఁ జను, నేమిటఁ గడు మహిమ వడయు♦ నిమ్మగఁ బురుషుం
డేమిట సహాయయుతుఁ డగు, నేమిట నగు బుద్ధిమంతుఁ♦ డేర్పడఁ జెపుమా.

క. శ్రుతమువలన శ్రోత్రియుఁ డగు, నతులతపోయుక్తిఁ గడుమ♦హత్త్వముఁ బడయున్
ధృతిచే సహాయయుతుఁ డగు, నతిశయముగ బుద్ధిమంతుఁ♦ డగు బుధసేవన్. 4081

గీ. ఏమికతమున భూదేవుఁ♦ డెసఁగు దేవ, భావమున నాతనికి సాధు♦భావ మెవ్వి
ధమున నగు నసాధుత్వ మె♦ద్దానఁ జెందు, మానుషుం డగు నాతఁడే♦ దానఁ జెపుము.

చ. అనవుడు ధర్మజుం డనియె ♦ నధ్యయనంబున దేవభావముం
గను నవనీసురుండు దప ♦ కవ్రితశీలత సాధుభావ మా
తనికి విశిష్టవృత్తి దిగఁ ♦ ద్రావి యసాధు వసంగ ముండు శౌ
చనియతి లేక మృత్యుభయ ♦ సంగతి నాతఁడు మానుషుం డగున్.

క. నా విని యతఁ డాతనితో, జీవన్మృతుఁ డెట్టివాఁడు ♦ చెప్పు మనుటయున్
దేవాతిథిపితృభృత్యజనావళులకు నిడక తా దినుచ ♦ నతఁ డని చెప్పెన్.

చ. విని మఱియుం గ వాఁడు పృథి ♦ వీపతిఁ జూచి ధరిత్రికంటెఁ బెం
కన యగువాని నాకసము ♦ కంటెఁ గడుం బొడవైనవాని గా
డ్పునకును నెక్కుడై జవము ♦ పొంపిరి పోయెడుదానిఁ బూరికం
టెను దఱచైనదానిని ఘ ♦ టింపఁగఁ జెప్పుము నాకు నావుడున్.

ఆ. తల్లి పేరుఁగు సుర్వి ♦ ధరణికంటెను నాక ♦ సంబుకంటెఁ బొడవ ♦ జనకుఁ డరయ
గాడ్పుకంటె మనసు ♦ గడు శీఘ్రగతి తృణో,త్కరముకంటెఁ జింత ♦ ఘనము తెలియ

గీ. మొనసి నిద్రించియును గన్ను ♦ మూయ దెద్ది, పుట్టియును జేతనత్వంబుఁ ♦ బొందయ దెద్ది
యరయ రూపు గల్గియు హృద ♦ యంబు లేని, దెద్ది వేగంబుకతమున ♦ నెద్ది వొలుచు

గీ. అనినఁ గన్ను మూయదు సుప్త ♦ మగు మత్స్యమానుఁ, బుట్టియుఁ గ్రుడ్డు చేతనం ♦ బొందకుండు
హృదయరహితంబు రాయి ♦ పేరుటఱియము, కలనవర్తించునని చెప్పెఁ ♦ గౌంతేయుండు

క. ఎయ్యది ధర్మమునకుఁ గుదు, రెయ్యది యశ్శ్రియము గీర్తి ♦ కిమ్మగుమార్గం
బెయ్యది సురలోకమునకు, నెయ్యది సుఖములకు నిక్క ♦ మేర్పడఁ జెపుమా.

క. అమరఁగ దాక్షిణ్యము ధర్మమునకుఁ గుదు రండ్రు కీర్తి ♦ మహిమ నెలవు దా
నము సత్యము సురపురిమార్గము శీలము సంశ్రయము సు ♦ ఖంబుల కెల్లన్.

చ. నరునకు నాత్మ యెవ్వఁడు ఘ ♦ నంబుగ దైవిక మైనచుట్ట మె
వ్వ రతనికిం దవీయ మగు ♦ వర్తన మేమిటు నిర్వహించుభూ
వర యతఁ డేమి వూని యన ♦ పధ్యతఁ బొందు నెఱుంగఁ జెప్పుమీ
వరుడుగ నన్న నక్కురుకులాగ్రణి యాతనితోడ నిట్లనున్.

గీ. ఆత్మజుఁడు సుమ్మె పురుషున ♦ కాత్మ యయ్యె, నాతనికిభార్య దైవిక ♦ మైనచుట్ట
మతనిజీవిక పర్జన్య ♦ కతనఁ జెల్లు, నతఁడు దానము గొనియాడి ♦ యతిశయిల్లు.

చ. అన విని మేటిధర్మ మగు ♦ నట్టిది యెయ్యది యెట్టి దెప్పుడుం
గనియుఁగఁ బండియుండు నెల ♦ కంబుగ నెయ్యది నిగ్రహించినం
దనరుఁ బ్రమోదసిద్ధినియ ♦ తంబుగ నెవ్వరితోడి సంధి యెం
దును వికలంబు గాదు పరి ♦ తోష మెఱర్ప నుపన్యసింపవే.

ఆ. విను మహింస మేటి • యనఁ జను ధర్మంబు, యోగకర్మ మెపుడు • నొనరఁ బండి
యుండు మనసు ద్రొక్కి • ఖండింపఁగా మోక్ష, మెసఁగు సుజనసంధి • యెడల చెడదు

గీ. అనిన నతఁడు లోకమున కె • య్యదియు దిక్కు, జలము నన్నము నెద్దాని • సంభవించు
విష మనంగ నెయ్యది శ్రాద్ధ • విధికి నెద్ది, సమయ మనిన నిట్లని చెప్పె • జనవిభుండు

గీ. సజ్జనులు దిక్కు నూవెయి • సర్వమునకు, నభము ధరణియు జలము న • న్నముస్థ నుద్భ
వించు నెలవులు విష మగు • విప్రధనము, లఘు శ్రాద్ధకాలము బ్రాహ్మ • ణాగమంబు

గీ. సర్వజనసమ్మతుం డగు • గర్వ ముడిగి, క్రోధ మడఁచి శోకమునకుఁ • గొలువుగాఁడు
విడచె యర్థాఢ్యుఁ డగు లోభ • మొనర విడిచి, తృష్ణ వర్జించి సౌఖ్యంబు • తెరువుఁ గాంచు

క. దివి ముట్టి ధరణి యంతటు, నివిడి మొఱయుచుండు నెవ్వ • ని యశోరవ మ
ట్టి విశిష్టచరిత్రుఁడు యక్షవరా పురుషుండు నాఁ బ్రి • కాశిత పొందున్.

ఆ. ప్రియము నప్రియంబుఁ • బెల్లగు సౌఖ్యదుఃఖములుఁ భూతభావి • కార్యములును
నెవ్వనికి సమంబు • లివి సర్వధని యనఁ, బరఁగుఁ జువ్వె యట్టి • భవ్యుఁ డనఘ.

భారతము, అర. ఆ 7 పద్య 422-454.

—• ప్రహ్లాదచరిత్ర •—

సీ. శ్రీవల్లభుఁడు దన్నుఁ • జేరినయట్లైనఁ, జెలికాండ్ర నెవ్వరిఁ • జేర మఱచు
నసురారి దన ముందు • నాడినయట్లైన, నసురబాలురతోడ • నాడ మఱచు
భక్తవత్సలుఁడు సం • భాషించినట్లైనఁ, బరభాషలకు మాఱు • పలుక మఱచు
సురవంద్యుఁ దనలోనఁ • జూచినయట్లైనఁ, జొక్కి సమస్తంబుఁ • జూడ మఱచు

గీ. హరిపదాంభోజయుగచింత • నామృతమున, నంతరంగంబు నిండిన • ట్లైన నతఁడు
నిత్యపరిపూర్ణుఁ డగుచు న • న్నియును మఱచి, జడతలేకయు నుండును • జడునిభంగి.

శా. పానీయంబులు ద్రావుచుం గుడుచుచున్ • భాషించుచున్ హాసలీ
లానిద్రాదులు సేయుచుం దిరుగుచున్ • లక్షించుచున్ సంతత
శ్రీనారాయణపాదయుగ్మయుగళీ • చింతామృతాస్వాదసం
ధానుండై మఱచెన్ సురారిసుతుఁ డే • తద్విశ్వమున్ భూవరా.

సీ. వైకుంఠచింతావి • వర్జితచేష్టుఁడై, యొక్కఁడు నేడుచు • నొక్కచోట
నశ్రాంతహరిభావ • నారూఢచిత్తుఁడై, యుద్ధతుఁడై పాడు • నొక్కచోట

విష్ణుఁ డింతియగాని ♦ వేఱొండు లేదని, యొత్తిలి నగు చుండు ♦ నొక్కచోట
నళినాక్షుఁడను నిధా ♦ నముఁ గంటి నే నని, యుబ్బి గంతులు వైచు ♦ నొక్కచోటఁ

ఆ. బలుకు నొక్కచోటఁ ♦ బరమేశుఁ గేశవుఁ, బ్రణయహర్షజనిత ♦ బాష్పసలిల
మిళితపులకుఁడై ని ♦ మీలితనేత్రుఁడై, యొక్కచోట నిలిచి ♦ యూరకుండు.

సీ. మందారమకరంద ♦ మాధుర్యమునఁ దేలు, మధుపంబు వోవునే ♦ మదనములకు
నిర్మలమందాకి ♦ నీవీచికలఁ దూఁగు, రాయంచ సనునె త ♦ రంగిణులకు
లలితరసాలప ♦ ల్లవఖాది యై చొక్కు, కోయిల సేరునే ♦ కుటజములకుఁ
బూర్ణేందుచంద్రికా ♦ స్ఫురితచకోరక, మరుగునే సాంద్రనీ ♦ హారములకు

గీ. నంబుజోదరదివ్యపా ♦ దారవింద, చింతనామృతపానవి ♦ శేషమత్త
చిత్త మేరీతి నితరంబుఁ ♦ జేర నేర్చు, వినుతగుణశీల మాటలు ♦ వేయు నేల.

సీ. కమలాక్షు నర్చించు ♦ కరములు కరములు, శ్రీనాథు వర్ణించు ♦ జిహ్వ జిహ్వ
సురరక్షకునిఁ జూచు ♦ చూడ్కులు చూడ్కులు, శేషశాయికి మ్రొక్కు ♦ శిరము శిరము
విష్ణు నాకర్ణించు ♦ వీనులు వీనులు, మధువైరిఁ దవిలిన ♦ మనము మనము
భగవంతు వలగొను ♦ పదములు పదములు, పురుషోత్తమునిమీఁది ♦ బుద్ధి బుద్ధి

గీ. దేవదేవునిఁ జింతించు ♦ దినము దినము, చక్రహస్తునిఁ బ్రకటించు ♦ చదువు చదువు
కుంభినీధవుఁ జెప్పెడి ♦ గురుఁడు గురుఁడు, తండ్రి హరిఁ జేరుమనియెడి ♦ తండ్రి తండ్రి.

సీ. కంజాక్షునకుఁ గాని ♦ కాయంబు కాయమే, పవనగుంఫితచర్మ ♦ భస్త్రి గాక
వైకుంఠుఁ బొగడని ♦ వక్త్రంబు వక్త్రమే, ఢమఢమధ్వనితోడి ♦ ఢక్క గాక
హరిపూజనము లేని ♦ హస్తంబు హస్తమే, తరుశాఖనిర్మిత ♦ దర్వి గాక
కమలేశుఁ జూడని ♦ కన్నులు కన్నులే, తనుకుడ్యజాలరం ♦ ధ్రములు గాక

ఆ. చక్రిచింత లేని ♦ జన్మంబు జన్మమే, తరళసలిలబుద్బు ♦ దంబు గాక
విష్ణుభక్తి లేని ♦ విబుధుండు విబుధుఁడే, పాదయుగముతోడి ♦ పశువు గాక. 410

సీ. సంసారజీమూత ♦ సంఘంబు విచ్చునే, చక్రిదాస్యప్రభం ♦ జనము లేక
తాపత్రయాభీల ♦ దావాగ్ను లాఱునే, విష్ణుసేవామృత ♦ వృష్టి లేక
సర్వంకషాఘౌఘ ♦ జలరాశు లింకునే, హరిమనీషాబడ ♦ బాగ్ని లేక
ఘనవిపద్గాఢాంధ ♦ కారంబు లడఁగునే, పద్మాక్షునుతిరవి ♦ ప్రభలు లేక

గీ. నిరుపమాపునరావృత్తి ♦ నిష్కళంక, ముక్తినిధిఁ గానవచ్చునే, ♦ ముఖ్యమైన
శార్ఙ్గకోదండచింతనాం ♦ జనము లేక, తామరసగర్భునకు నైన ♦ దానవేంద్ర.

సీ. ఒకమాటు దిక్కుంభి ♦ యూథంబుఁ జొప్పించి, కొలి డింభకుని ద్రొ ♦ క్కింపఁ బంపు
నొకమాటు విషభీక ♦ రోరగశ్రేణులఁ, గడువడి నిప్పుకుఁ ♦ గఱవ బంపు
నొకమాటు హేతిసం ♦ ఘోగ్రానలములోన, నసురకుమారుని ♦ వ్రేయఁ బంపు
నొకమాటు గూలంక ♦ షోల్లోలజలధిలో, మొత్తించి శాబకు ♦ ముంపఁ బంపు
ఆ. విషముఁ బెట్టఁ బంపు ♦ విదళింపఁగాఁ బంపు, దొడ్డకొండ చఱులఁ ♦ ద్రోయఁ బంపుఁ
బట్టికట్టఁ బంపు ♦ బాధింపఁగాఁ బంపు, బాలుఁ గినిసి దనుజ ♦ పాలుఁ డధిపుఁ.

ఉ. ముంచితి వార్ధులన్ గదల ♦ మొత్తితి శైలతటంబులందు ద్రొ
బ్బించితి శస్త్రరాజిఁ బొడి ♦ పించితి మీఁద నిభేంద్రపంక్తి ద్రొ
ప్పించితి ధిక్కరించితి శ ♦ పించితి ఘోరదవాగ్నులందుఁ ద్రో
యించితిఁ జిక్కుపాట్ల నల ♦ యించితిఁ జావఁ డిదేమి చిత్రమో. 4109

శా. నాతో నెందుఁ బ్రతిభాష లాడెదు జగ ♦ న్నాథుండ నాకంటె నీ
భూతశ్రేణికి రాజు లేఁ డొకఁడు సం ♦ భగ్నప్రతాపుండు మ
ద్భ్రాతం జంపిన యన్న నే వెదకితిన్ ♦ బల్మారు నారాయణుం
డే తద్విశ్వములోన లేఁడు నటె వాఁ ♦ డెందుండురా దుర్మతీ.

క. ఎక్కడఁ గలఁ డే క్రియ నే, చక్కటి వర్తించు నెట్టి ♦ జాడను వచ్చుం
జక్కడుతు నిన్ను విష్ణుఁ, జెక్కులు వ్రేలెదవు వాని ♦ భృత్యునిపగిదిన్.

మ. కలఁ డంభోధిఁ గలండు గాలిఁ గలఁ డా ♦ కాశంబునం గుంభినిం
గలఁ డగ్నిన్ దిశలం బగళ్ల నిశలన్ ♦ ఖద్యోతచంద్రాత్మలం
గలఁ డోంకారమునం ద్రిమూర్తులఁ ద్రిలిం ♦ గవ్యక్తులం దంతటం
గలఁ డీశుండు గలండు తండ్రి వెదకం ♦ గా నేల నీ యాయెడన్.

క. ఇందుఁ గలఁ డందు లేఁ డని, సందేహము వలదు చక్రి ♦ సర్వోపగతుం
డెం దెందు వెదకి చూచిన, నందందే కలఁడు దాన ♦ వాగ్రణి వింటే.

క. డింభక సర్వస్థలముల, నంభోరుహనేత్రుఁ డుండు ♦ ననుచు మిగుల సం
రంభంబునఁ బలికెద వీ:స్తంభంబునఁ జూపఁ గలవె ♦ చక్రిన్ గ్రక్కన్.

మ. విహగేంద్రుం డహి వ్రచ్చుకైవడి మహో ♦ ద్వృత్తిన్ నృసింహుండు సా
గ్రహుఁడై యూరువులందుఁ జేర్చి నఖసం ♦ ఘాతంబులన్ వ్రచ్చె దు
స్సహదంభోళికఠోరదేహు నచలో ♦ త్సాహున్ మహాబాహు నిం
ద్రహుతాశాంతకభీకరున్ ఘనకరున్ ♦ దైత్యాన్వయశ్రీకరున్. 4115

భాగవతము సప్తమస్కంధము,

—♦ గజేంద్రమోక్షము ♦—

క. అలయక సొలయక వేసట, నొలయక కరి మకరితోడ ♦ నుద్దండత రా
త్రులు సంధ్యలు దివసంబులు, సలిపెం బో రొక్కవేయి ♦ సంవత్సరముల్.

శా. ఏరూపంబున దీని గెల్తు నిట మీఁ ♦ దేవేల్పుఁ జింతింతు నె
వ్వారిం జీరుదు నెవ్వ రడ్డ మిఁక ని ♦ వ్వారిప్రచారోత్తమున్
నారింపం బడువార లెవ్వ రఖిల ♦ వ్యాపారపారాయణుల్
లేరే మ్రొక్కెద దిక్కుమాలినమొ యా ♦ లింపం బ్రపుణ్యాత్మకుల్.

శా. నానానేకపయూథముల్ వనములో ♦ నం బెద్దకాలంబు స
న్మానింపన్ దశలక్షకోటికరిణీ ♦ నాథుండనై యుండి మ
ద్దానాంభః పరిపూర్ణ చందనలతాం ♦ తచ్ఛాయలం దుండ నే
డీనీరాసని చేటు వచ్చితి భయం ♦ బెట్లో కదే యీశ్వరా.

ఉ. ఎవ్వనిచే జనించు జగ ♦ మెవ్వనిలోపల నుండు లీనమై
యెవ్వనియందు డిందుఁ బర ♦ మేశ్వరుఁ డెవ్వఁడు మూలకారణం
బెవ్వఁ డనాదిమధ్యలయుఁ ♦ డెవ్వఁడు సర్వముఁ దాన యైనవాఁ
డెవ్వఁడు వాని నాత్మభవు ♦ నీశ్వరు నే శరణంబు వేఁడెదన్.

క. ఒకపరి జగములు వెలి నిడి, యొకపరి లోపలికిఁ గొనుచు ♦ నుభయముఁ దానై
సకలార్థసాక్షి యగున, య్యకలంకుని నాత్మమూలు ♦ నర్థిఁ దలంతున్.

క. లోకంబులు లోకేశులు, లోకస్థులుఁ దెగినఁ దుది న ♦ లోకం బగు పెం
జీకటి కవ్వల నెవ్వం, డేకాకృతి వెలుఁగు నతని ♦ నే సేవింతున్.

క. కలఁ డందురు దీనులయెడఁ, గలఁ డందురు పరమయోగి ♦ గణములపాలం
గలఁ డందు రన్నిదిశలను, గలఁడు కలం డనెడువాఁడు ♦ గలఁడో లేఁడో.

సీ. కలుగఁడే నాపాలి ♦ కలిమిసందేహింపఁ, గలిమిలేములు లేక ♦ కలుగువాఁడు
నాకడ్డపడరాఁడె ♦ నలినసాధువులచేఁ, బడినసాధుల కడ్డ ♦ పడెడువాఁడు
చూడఁడే నాపాటుఁ ♦ జూపులఁ జూడక, చూచువారలఁ గృపఁ ♦ జూచువాఁడు
లీలతో నా మొఱా లింపఁడే మొఱఁగుల, మొఱ లెఱుంగుచుఁ దన్ను ♦ మొఱఁగువాఁడ

తే. అఖిలరూపముల్ దనరూప ♦ మైనవాఁడు, ఆదిమధ్యాంతములు లేక ♦ యడరువాఁడు
భక్తజనములదీనుల ♦ పాలివాఁడు, వినఁడె చూడఁడె తలఁపఁడె ♦ వేగరాఁడె.

క. విశ్వకరు విశ్వదూరుని, విశ్వాత్ముని విశ్వవేద్యు ♦ విశ్వు నవిశ్వున్
శాశ్వతు నజు బ్రహ్మప్రభు, నీశ్వరునిం బరమపురుషు ♦ నేఁ భజియింతున్.

శా. లా వొక్కింతయు లేదు ధైర్యము విలో♦లం బయ్యెఁ బ్రాణంబులున్
ఠావుల్ దప్పెను మూర్ఛ వచ్చెఁ దనువున్♦డస్సెన్ శ్రమం బయ్యెడిన్
నీవే తప్ప నితఃపరం బెఱుఁగ మ♦న్నింపం దగున్ దీనునిన్
రావే యీశ్వర కావవే వరద సం♦రక్షించు భద్రాత్మకా.

క. విను దఁట జీవులమాటలు, చను దఁట చనరానిచోట్ల ♦ శరణార్థులకో
యను దఁట పిలిచిన సర్వముఁ, గను దఁట సందేహ మయ్యెఁ♦ గరుణావార్ధీ.

ఉ. ఓకమలాప్త యోవరద ♦ యోప్రతిపక్షవిపక్షదూర కు
య్యోకవియోగివంద్య సుగు♦ణోత్తమ యోశరణాగతామరా
నోకహ యోమునీశ్వరమ♦నోహర యోవిమలప్రభావ రా
వే కరుణింపవే తలఁప♦వే శరణార్థిని నన్నుఁ గావవే.

ఆ. విశ్వమయత లేమి♦ వినియు నూరక యుండి, రంబుజాసనాదు♦లడ్డపడక
విశ్వమయుఁడు విభుఁడు♦ విష్ణుండు జిష్ణుండు, భక్తియుతున కడ్డ♦పడఁదలంచె. 4126

మ. అలవైకుంఠపురంబులో నగరిలో ♦ నామూలసౌధంబు దా
పల మందారవనాంతరామృతసరః♦ ప్రాంతేందుకాంతోపలో
త్పలపర్యంకరమావినోది యగు నా♦పన్నప్రసన్నుండు వి
హ్వలనాగేంద్రము పాహి పాహి యనఁ గు♦య్యాలించి సంరంభియై.

మ. సిరికిం జెప్పఁడు శంఖచక్రయుగముం ♦ జేదోయి సంధింపఁ డే
పరివారంబును జీరఁ డభ్రగపతిం♦ బన్నింపఁ డాకర్ణికాం
తరధమ్మిల్లముఁ జక్కనొత్తఁడు వివా♦దప్రోత్థితశ్రీకుచో
పరిచేలాంచలమైన వీడఁడు గజ♦ప్రాణావనోత్సాహియై.

మ. తనవెంటన్ సిరి లచ్చివెంట నవరో♦ధవ్రాతమున్ దాని వె
న్కను బక్షీంద్రుఁడు వానిపొంత ధనుః♦కౌమోదకీశంఖచ
క్రనికాయంబును నారదుండు ధ్వజినీ♦కాంతుండు రా వచ్చి రో
య్యన వైకుంఠపురంబునం గలుగువా♦రాబాలగోపాలమున్.

మ. తనవేంచేయుపదంబుఁ బేర్కొనఁడనా♦థస్త్రీజనాలాపముల్
వినెనో ముమ్ములు మ్రుచ్చిలించిరొ ఖలుల్ ♦ వేదప్రపంచంబులన్
దనుజానీకము దేవతానగరిపై ♦ దండెత్తెనో భక్తులం
గని చక్రాయుధుఁ డేఁడి చూపుఁ డని ధి♦క్కారించిరో దుర్జనుల్.

మ. కరుణాసింధుఁడు శౌరి వారిచరమున్ ♦ఖండింపఁగాఁ బంపె స
త్వరితాకంపితభూరిచక్రము మహో♦ద్యద్విస్ఫులింగచ్ఛటా

పరిభూతాంబరశుక్రమున్ బహువిధ♦బ్రహ్మాండభాండచ్ఛటాం
తరనిర్వక్రముఁ బాలితాఖిలసుధాం♦ధశ్చక్రముం జక్రమున్.

శా. పూరించెన్ హరి పాంచజన్యముఁ గృపాం♦భోరాశిసౌజన్యమున్
భూరిధ్వానచలాచలీకృతమహా♦భూతప్రచైతన్యమున్
సారోదారశితప్రభాచకితప♦ర్జన్యాదిరాజన్యమున్
దూరీభూతవిపన్నదైన్యమును ని♦ర్ధూతద్విషత్సైన్యమున్.

మ. మొరసెన్ నిర్జరదుందుభుల్ జలరుహా♦మోదంబులై వాయువుల్
దిరిగెం బుష్పలవానజల్లు గురిసెన్ ♦ దేవాంగనాలాస్యముల్
పరఁగెన్ దిక్కులయందు జీవచయఘో♦షధ్వానముల్ నిండె సా
గర ముప్పొంగెఁ దరంగచుంబితనభో♦గంగాముఖాంభోజ మై.

క. విడుదయగుకేల గజమును, మడువున వెడలంగఁ దిగిచి ♦ మదజలరేఖల్
దుడుచుచు మెల్లన పుడుకుచు, నుడిపెన్ విష్ణుండు దుఃఖ♦ముర్వీనాథా.

క. శ్రీహరికరసంస్పర్శను, దేహము దాహంబు మాని♦ధృతిఁ గరణీసం
దోహంబుఁ దాను గజపతి, మోహనఘీంకారశబ్ద♦ములతో నొప్పెన్. 4136

క. కరమున మెల్లన నివురుచుఁ, గర మనురాగమున మరసి♦కలయంబడుచున్
గరి హరికతమున బ్రదుకుచుఁ, గరపీడన మాచరించెఁ♦గరిణుల మరలన్.

సీ. నరనాథ నీకును ♦ నాచేత వివరింపఁబడినయీకృష్ణాను♦భావమైన
గజరాజమోక్షణ♦కథ వినువారికి, యశము లిచ్చును గల్మ♦షాపహంబు
దుస్స్వప్ననాశంబు♦దుఃఖసంహారంబుఁ, బొద్దున మేల్కాంచి♦పూతవృత్తి
నిత్యంబుఁ బఠియించు♦నిర్మలాత్మకులైన, విప్రులకును బహు♦విభవ మమరు

గీ. సంపదలు గల్గు బీడలు♦శాంతిఁ బొందు, సుఖము సిద్ధించు వర్ధిల్లు♦శోభనములు
మోక్ష మఱచేతిదై యుండు♦ముదము సేరు,ననుచు విష్ణుండు ప్రీతుఁడై♦యానతిచ్చె.

క. గజరాజమోక్షణంబును, నిజముగఁ బఠియించునట్టి♦నియతాత్ములకున్
గజరాజవరదుఁ డిచ్చును, గజతురగస్యందనములుఁ ♦ గైవల్యంబున్.

భాగవతము, అష్టమస్కంధము.

— ♦ వామనచరిత్రము ♦ —

మ. వటుఁడా యెవ్వరివాఁడ వెవ్వఁడవు సం♦వాసస్థలం బెయ్యది
చెప్పఁగదే నీవరుదెంచుటన్ సఫలమ♦య్యెన్ వంశమున్ జన్మముం

కడు ధన్యాత్ముఁడ నైతి నీమఖము యో♦గ్యంబయ్యె నాకోరికన్
గడతేఱెన్ సుహుతంబులయ్యె శిఖులుం♦గల్యాణ మిష్టార్థముల్.

మ. వరచేలంబులొ మాడలో ఫలములో ♦ వన్యంబులో గోవులో
హరులో రత్నములో రథంబులొ విశి♦ష్టాన్నంబులో కన్యలో
కరులో కాంచనమో నికేతనములో ♦ గ్రామంబులో భూములో
ధరణీఖండమొ కాక యే మడిగెదో ♦ ధాత్రీసురేంద్రోత్తమా.

సీ. ఇది నాకు నెలవని♦యేమని పలుకుదు, నొకచో టనక యెందు♦నుండ నేర్తు
నెవ్వని వాఁడ నం♦చేమని పలుకుదు, నా యంతవాఁడనై ♦ నడవ నేర్తు
నీ నడవడి యని♦యెట్లు వక్కాణింతుఁ, బూని ముప్పోకలఁ ♦ బోవ నేర్తు
నది నేర్తు నిది నేర్తు ♦ నని యేల చెప్పంగ, నేరుపు లన్నియు ♦ నేన నేర్తు

ఆ. నొరులు గారు నాకు ♦ నొరులకు నే నౌదు, నొంటివాఁడఁ జుట్ట♦మొకఁడు లేఁడు
సిరియుఁ దొల్లి గలదు ♦ చెప్పెద నా టెంకి, సుజనులందుఁ దఱచు ♦ సొచ్చియుందు

ఆ. ఉన్నమాట లెల్ల♦నొప్పును విప్రేంద్ర, సత్యగతులు వృద్ధ♦సమ్మతంబు
లడుగఁ దలఁచి కొంచె♦మడిగితివో చెల్ల, దాత పెంపుసొంపుఁ దలఁప వలదె.

ఆ. ఒంటివాఁడ నాకు♦నొకటి రెండడుగుల, మేర యిమ్ము సొమ్ము♦మేర యుల్లఁ
గోర్కి దీర బ్రహ్మ♦కూఁకటి ముడిచెద, దానకుతుకసాంద్ర♦దానవేంద్ర.

మ. వసుధాఖండము వేఁడితో గజములన్ ♦ వాంఛించితో వాజులన్
వెస నూహించితొ కోరితో యువతులన్ ♦ వీక్షించి కాంక్షించితో
పసిబాలుండవు నేర వీ వడుగ నీ♦ భాగ్యంబు లీపాటిగా
కసు రేందున్ బదత్రయం బడుగ నీ♦యల్పంబు నీ నేర్పు నే.

మ. గొడుగో జన్నిదమో కమండలువొ నా♦కున్ ముంజియో దండమో
వడుగే నెక్కడ భూము లెక్కడ కరుల్ ♦ వామాక్షు లశ్వంబు లె
క్కడ నిత్యోచితకర్మ మెక్కడ మదా♦కాంక్షామితంబైన మూఁ
డడుగుల్ మేరయ త్రోవ కిచ్చుటది బ్ర♦హ్మాండంబు నా పాలికిన్. 4154

సీ. సంతుష్టుఁ డీ మూఁడు♦జగములఁ బూజ్యుండు, సంతోషి కెప్పుడు ♦ జరగు సుఖము
సంతోషి గాకుంట ♦ సంసారహేతువు, సంతసంబున ముక్తి♦సతియు దొరకుఁ
బూఁటపూఁటకు జగం♦బుల యదృచ్ఛాలాభ, తుష్టిని దేజంబు ♦ తోన పెరుఁగు
బరితోషహీనతఁ♦బ్రభ సెడిపోవును, జలధార ననలంబు ♦ సమయునట్లు

ఆ. నీవు రాజ వనుచు ♦ నిఖిలంబు నడుగుట, దగవు గాదు నాకుఁ ♦ దగినకొలఁది
యేను వేఁడికొనిన ♦ యీ పదత్రయమును, జాల దనక యిమ్ము ♦ చాలుఁ జాలు

సీ. దనుజేంద్ర యీతఁడు ♦ ధరణీసురుఁడు గాఁడు, దేవకార్యంబు సా♦ధింపఁ గోరి
హరివిష్ణుఁ డవ్యయుం ♦ డదితిగర్భంబునఁ, గశ్యపసూనుఁడై♦ కలిగె నకట
నెఱుఁగ కీతని కోర్కి ♦ నిచ్చెద నంటివి, దైత్యసంతతి కుప♦ద్రవము వచ్చు
సిలక్ష్మిఁ దేజంబు ♦ నెలవు నైశ్వర్యంబు, వంచించి యిచ్చుఁ దా♦ వాసవునకు
ఆ. మొనసి జగము లెల్ల ♦ మూఁడు పాదంబుల, నఖిలకాయుఁ డగుచు ♦ నాక్రమించు
సర్వధనము విష్ణు♦ సంతర్పణము సేసి, బడుగు పగిది నెట్లు ♦ బ్రదికె దీవు. 4156
క. ఒక్క పదంబున భూమియు; నొక్కటఁ ద్రిదివంబుఁ ద్రొక్కి ♦ యున్నతమూర్తిన్.
దిక్కులు గగనముఁ దానై, పెక్కసమై యున్న నెందు ♦ వెదలెదు చెప్పుమా.
ఆ. సర్వమయినచోటు, సర్వధనంబులు, నడుగ లే దటంచు♦ నన్నృతమాడు
చెనఁటిపంద నేమి♦ సెప్పఁ బ్రాణముతోడ, శవము వాఁడు వాని♦ జన్మ మేల.
ఆ. వారిజాక్షులందు ♦ వైవాహికములందుఁ, బ్రాణవిత్తమాన♦భంగములను
జకితగోకులాగ్ర♦జన్మరక్షణమందు, బొంకవచ్చు నఘము♦ వొందఁ డధిప.
మ. కులమున్ రాజ్యముఁ దేజమున్ నిలుపు మీ♦ కుబ్జుండు విశ్వంభరుం
డలఁతిం బోఁడు త్రివిక్రమస్ఫురణవాఁ♦డై నిండు బ్రహ్మాండముం
గలఁడే మాన్ప నొకండు వాపలుఁ లా♦కర్షింపు కర్మంబులన్
వల దీ దానము గీనముం బనుపుమా♦ వర్ణిన్ వదాన్యోత్తమా.
సీ. నిజ మాన తిచ్చితి♦ నీవు మహాత్మక, మహిని గృహస్థధ♦ర్మంబు నిదియు
యర్థంబుఁ గామంబు యశమును వృత్తియు, నెయ్యది బ్రార్థింప♦ నిత్తు ననియు
నర్థలోభంబున ♦ నర్థిఁ బొమ్మను బెట్టు, వలికి లేదనుకంటెఁ ♦ బాప మెద్ది
యెట్టిదుష్కర్ముని♦ నే భరించెదఁ గాని, సత్యహీనుని మోవఁ♦ జాల ననుచుఁ
తే. బలుకదే తొల్లి భూదేవి♦ బ్రహ్మతోడ, సమరమున నుండి తిరుగక♦ చచ్చుకంటె
బలికి బొంకక నిజమునఁ ♦ బరఁగుకంటె, మానధనులకు భద్రంబు♦ మఱియుఁ గలదె
క. ధాత్రిని హలికునకును, క్షేత్రము బీజములుఁ నొకటఁ ♦ జేకుఱు భంగిం
జిత్రముగ దాత కీవియుఁ, బాత్రము సమకూర్చునట్టి ♦ భాగ్యము గలదే.
శా. కారే రాజులు రాజ్యముల్ గలుగవే ♦ గర్వోన్నతిం బొందరే
వా రేరీ సిరి మూటఁగట్టుకొని పో♦వం జాలిరే భూమిపైఁ
బేరైనం గలదే శిబిప్రముఖులుం ♦ బ్రీతిన్ యశఃకాములై
యీరే కోర్కులు వారలన్ మఱచిరే ♦ యిక్కాలమున్ భార్గవా. 4163
శా. ఆదిన్ శ్రీసతికొప్పుపైఁ దనువుపై ♦ నంసోత్తరీయంబుపైఁ
బాదాబ్జంబులపైఁ గపోలతటిపైఁ ♦ బాలిండ్లపై నూత్నమ

ర్యాదం జెందు కరంబు గ్రిందగుట మీ◆దై నాకరం బుంట మేల్
గాదే రాజ్యము గీజ్యమున్ సతతమే ◆ కాయంబు నాపాయమే.

మ. నిరయంబైన నిబంధమైన ధరణీ◆నిర్మూలనంబైన దు
ర్మరణంబైనఁ గులాంతమైన నిజమున్ ◆ రానిమ్ము కానిమ్ము పో
హరుఁడైనన్ హరియైన నీరజభవుం◆డభ్యాగతుండైన నౌఁ
దిరుగన్ నేరదు నాదు జిహ్వ వినుమా◆ధీవర్య వేయేటికిన్.

ఉత్త. ఎన్నడుం బర వేడఁ బోఁడట ◆ యేకలుం డట కన్నవా
రన్నదమ్ములు నైన లేరట ◆ యున్న విద్యలమూలగో
ష్ఠిన్నటించిన ప్రోడగుజ్జట ◆ చేతు లొగ్గి వసింపనీ
చిన్ని పాపనిఁ ద్రోసి పుచ్చఁగఁ ◆ జిత్త మొల్లదు సత్తమా.

ఆ. బ్రదుకవచ్చుఁ గాక ◆ బహుబంధనములైన, వచ్చుఁగాక లేమి ◆ వచ్చుఁ గాక
జీవధనములైనఁ ◆ జెడుఁ గాక పడుఁ గాక, మాటఁ దిరుగలేరు ◆ మానధనులు.

క. సురలోకసముద్ధరణము, నిరతశ్రీకరణమఖిల ◆ నిగమాంతాలం
కరణము భవసంహరణము, హరిచరణము నీటఁ గడిగె ◆ నసురోత్తముఁడున్

శా. విప్రాయ ప్రకటవ్రతాయ భవతే ◆ విష్ణుస్వరూపాయ వే
దప్రామాణ్యవిదే త్రిపాదధరణిం ◆ దాస్యామి యంచుం బ్రియా
క్షిప్రుండై దనుజేశ్వరుండు వడుగుం ◆ జేసాఁచి పూజించి బ్ర
హ్మప్రీతమ్మని ధారవోసె భువనం ◆ బాశ్చర్యముం బొందఁగన్.

ఆ. కమలనాభు నెఱిఁగి ◆ కాలంబు దేశంబు, నెఱిఁగి శుక్రుమాట ◆ నెఱిఁగి నాశ
మెఱిఁగి పాత్రమనుచు ◆ నిచ్చె దానము బలి, మహిని దాన్యుఁ డొకఁడు ◆ మఱియుఁ గలఁడె

క. బలి చేసిన దానమునకు, నలినాక్షుఁడు నిఖిలభూత ◆ నాయకుఁ డగుటం
గలకల మని దశదిక్కులు, బలిబలి యని పొగడె భూత ◆ పంచక మనఘా.

శా. ఇంతింతై వటుఁ డింతయై మఱియుఁ దా ◆ నింతై నభోవీథిపై
నంతై తోయదమండలాగ్రమున న◆ల్లంతై ప్రభారాశిపై
నంతై చంద్రుని కంతయై ధ్రువునిపై ◆ నంతై మహర్వాటిపై
నంతై సత్యపదోన్నతుం డగుచు బ్ర◆హ్మాండాంతసంవర్ధియై. 4172

సీ. దానవ త్రిపదభూ◆తల మిత్తు నంటివి, ధరణిఁ జంద్రార్కులు◆ దాక నందు
రంతభూమియు నొక్క◆యడుగయ్యె నాకును, స్వర్లోకమును నొక్క◆చరణమయ్యె
నీసొమ్ము సకలంబు ◆ నేఁడు రెండడుగులు, గడమపాదమునకుఁ ◆ గలదె భూమి
యిచ్చెదనన్నర్థ◆మీనిదుర్మార్గంబు, నిరయంబుఁ బొందుట ◆ నిజము గాదె

తే. కాన దుర్గతికిని నే గొంతకాల మరుగు, గాక యిచ్చెదనని పేర్కొంట నాకు
నిపుడు మూఁడవపదమున కిమ్ము జూపు బ్రాహ్మణాధీనములు దోఁచి బల్కి శరము

ఆ. సూనృతంబు గాని సుడియదు నాజిహ్వ, బొంకఁ జాల నాకు బొంకు లేదు
నీతృతీయపదము నిజము నాశిరమున, నెలవు సేసి పెట్టు నిక్కమాత్మ.

ఆ. నిరయమునకుఁ బ్రాప్తినిగ్రహంబునకును, బదవిహీనతకును బంధనమున
కర్థభంగమునకు నఖిలదుఃఖమునకు, వెఱవ దేను బొంక వెఱచినట్లు.

మ. చెలియే మృత్యువు చుట్టమే యముఁడు సంసేవాఢ్యులే కింకరుల్
శిలలం జేసెనె బ్రహ్మ దస్యు దృఢమే జీవంబునో చెల్లరే
చలితం బౌట యెఱుంగ కీకపటసంసారంబు నిక్కంబుగాఁ
దలఁచున్ మూఢుఁడు సత్యనాశకరుఁడై ధర్మాదినిర్ముక్తుఁడై.

సీ. చుట్టాలు దొంగలు సుతులు ఋణస్థులు, కాంతలు సంసారకారణములు
ధనము లస్థిరములు తనువతిచలనంబు, గార్హస్థ్య లన్యాలు నరయుఁ గాల
మాయువ్య మైశ్వర్య మతిశీఘ్ర మని కాదె, యనఘుండు తమతండ్రి ననతకరించి
మాతాతసాధుసమ్మతుఁడు ప్రహ్లాదుండు, నీపాదకమలంబు నియతిఁ జేరె

తే. భద్రుఁ డతనికి మృతిలేని బ్రదుకు గలిగె, వైరులై కాని తొల్లి నావారు గాన
దర్పివై వచ్చి నీవు సన్నద్ధుఁడగుట యెల్లఁ, బద్మలోచన నాపుణ్యఫలము గాదె.

మ. తతమత్తద్విపయానలై కుచనిరంధచ్ఛాతిసంవ్యానలై
ధృతబాష్పాంబువిలోచనలై కరయుగాధీనాలికస్థానలై
పతిభిక్షాం మమ దేహి కోమలమతే పద్మాపతే యంచుఁ ద
త్సతి వింధ్యావళి చేర వచ్చెఁ ద్రిజగద్రక్షామనున్ వామనున్.

క. కా దనఁడు పొమ్మనేఁడు, రా దనఁడు జగత్ప్రియుఁడైన రాజ్యము నిచ్చెన్
నాదయితుఁ గట్టనేటికి, శ్రీదయితాచిత్తచోర శ్రితమందారా.

సీ. సేనంబు నీకింద్రసేనమహారాజ, వెఱవకు మేలు నీవితరణంబు
వేలుపులందుండ వేడుకపడుదురు, దుఃఖంబు లిడుములు దుర్మరణము
లాతురతలు నొప్పులం దుండువారికి, నొందవు సుతలమం దుండు నీవు
నీపంపు సేయని నిర్జరారాతుల, నాచక్ర మేతెంచి నఱకుచుండు

ఆ. లోకపాలకులకు లోనుగా నక్కడ, నన్ను నెంతవార లచట నిన్ను
నెల్లప్రొద్దు వచ్చి యేను రక్షించెదఁ, గరుణతోడ నీకుఁ గాన వత్తు. ౪౧౬౦

భాగవతము, అష్టమస్కంధము.

—◆ భ్రమరగీతలు. ◆—

మ. ఒకపుష్పందలితేనె ద్రావి మధుపా◆నోత్సాహివై నీవు వే
ఱొకటిం బొందెడు భంగి మమ్మధురసా◆యూపంబునం దేల్చి మా
యకలంకోజ్జ్వలయౌవనంబు గొని య◆న్యాసక్తుఁ డయ్యెన్ విభుం
డకటా యాతని కెట్లు దక్కె సిరిమ◆ధ్యాకీర్తి నమ్మెంజుమీ. 4181

శా. భృంగా కృష్ణుఁడు మంచివాఁడనుచు సం◆కీర్తిం బ్రశంసించెదే
సంగీతంబున నేము సొక్కెదము మా త◆చ్చారిత్రముల్ వింతలే
యంగీకారము గావు మాకుఁ బురకాం◆తాగ్రప్రదేశంబులన్
సంగీతం బొనరింపువా రిడుదురో◆జ న్నీకు నిష్టార్థముల్

సీ. కాంచనరత్నసం◆ఘటితసౌధంబులే, మా కుటీరంబులు ◆ మాధవునకు
వివిధనరేంద్ర సే◆వితరాజధానియే, మా పల్లె యాదువం◆శమండనునకు
సురభిపాదపలతా◆శోభితారామమే, మా యరణ్యము సిం[illegible]◆నుధ్యమునకు
గమనీయలక్షణ◆గజతురంగంబులే, మా ధేనువులు కంస◆మర్దనునకు

గీ. రూపవిభ్రమనైపుణ◆రూఢలైన, మగువలమె మేము [illegible]
నేలచింతించుమము కృష్ణుఁ◆డేల తలఁచుఁ బృథివి నధిపులు నాతని◆ప్రియులు గారె.

భాగవతము, దశమస్కంధము.

—◆ అన్యాపదేశము ◆—

ఉ. మాయురె భృంగమా వికచ◆మల్లికల న్విడనాడి తమ్మిలో
నీయెడఁ బూవుఁదేనియల ◆ నింపుజనింపఁగఁ గ్రోలి సొక్కియుం
బోయెద వన్నభ్రాంతి నిన◆బొందదు రా జుదయించె నిప్పు డీ
తోయజపత్రముల్ వరుస◆తో ముకుళించెఁ జలింప కుండుమా.

చ. అళికులవర్య పద్మముకు◆ళాంతరమందున నిద్ర చాలకే
చలనము నందె దేల సహ◆సారసమిత్రుఁడు రాక యుండునా
తొలఁగక యందె యుండుము మిఁకఁ ◆ దోయజవైరి తిరంబె రాత్రి యీ
కలవర మేల తమ్మితుదఁ ◆ గానక ఘూఱక యూరకుండుమా.

మ. అళి నీకత్తర మేల నీడ నిదె నీ◆యాత్మేశుఁ డాభృంగుఁ డీ
జలజాతస్థమరందపానవశతన్ ◆ సానందుఁడై యున్నవాఁ
డలికిం దేనియ లేక నీ వరుగుమీ ◆ యొప్పారఁగా వేడ్క నీ
చెలువుం డుంబటు తెంచు వేకువను రా◆జీవంబు పుష్పించినన్. 4186

మ. సతమా రాతిరి తెల్లవాఱఁగను నచ్చెం జెందఱి యీ కేళికా
యతనంబందు రతిరాజసన్నిభుఁడు నిద్రాసక్తుఁడైనాఁడు ని
శతపత్రేక్షణ మోము వాంచినది నీ చాతుర్యముం జూప నీ
పతివేగంబున నేఁగుమా తొలఁగి మాయాత్మల్ సుఖం బందెడిన్.

చమత్కారకథాకల్లోలిని.

—— నారాయణకవచము ——

క. నానారాయణకవచము, నరిభీకరవజ్రకవచ సంశ్రితసంప
త్కారణామకర్మకవచము, పురుహూతున కెల్లు మౌని బోధించెఁ దగన్.

చ. గరుడునిమూఁపుపై బదయుగంబు ఘటిల్లఁగ శంఖచక్రవ
[illegible]
[illegible]
[illegible]

ఆ. సరికటుమకరవరుణపాశంబులందుల, బలములందు నెంగుఁ బొలియకుండఁ
గాదుఁ గాక నన్నుఁ గరుణఁ జొక్కఁడైనట్టి, మత్స్యమూర్తి విద్యమానకీర్తి.

క. వటుఁడు సమాశ్రితమాయా, వటుఁడు బలిప్రబలశోష నప్రతిఘటనో
ద్భటుఁడు త్రివిక్రమదేవుఁడు, చటులస్థలమందు నన్ను సంరక్షించున్.

చ. అడవుల సంకటస్థలుల నాజిముఖంబుల నగ్నికీలలం
బెదరుల నెల్ల వాయు నతి కెక్కుడఁగ డక్కఁగుఁగాక శ్రీనృసిం
హుఁడు సురశత్రుయూథపవిధోగ్రుఁడు విస్ఫురితాట్టహాసచ
[illegible]

చ. అరయఁగ నెల్లలోకముల నంకిలి నొంద మహార్ణవంబులో
నొరగి నిమగ్నమైనధర నుద్ధతిఁ గొమ్మున నెత్తికట్టి యా
కిరిపతి యగ్నికల్పుఁ డుగ్రఘోషుఁడు నాశ్రితమేదినీపతి
[illegible]

క. రాముఁడు రాజకులైకవిరాముఁడు [illegible]
[illegible] 4194

సీ. తాటక మర్దించి తపసిజన్నముఁ గాచి, హరువిల్లువిఱిచి ధైర్యమున మెఱసి
ప్రబలుడైనట్టి విరాధ కబంధోగ్ర, ఖరదూషణాదిరాక్షసులఁ దునిమి
వానరవిభు నేలి వాలిఁ గూలఁగ నేసి, జలరాశిగర్వంబుఁ జక్కఁ జేసి
సేతువు బంధించి చేరి రావణకుంభ, కర్ణాదివీరులఁ గడిమిఁ ద్రుంచి

గీ. యాల విభీషణు లంకకు ♦ నధిపుఁ జేసి, భూమిసుతఁ గూడి సాకేత ♦ పురమునందు
రాజ్యసుఖములు గైకొని ♦ రామవిభుఁడు, వసుధ సమగ్రఁ బ్రోచుచుండెఁ బ్రి ♦ యాసగతుల
భాగవతము. వస్తుప్రబంధము.

♦ శివకవచము ♦

క. శివనామాహ్వయుఁడైనసదా, శివునకు వందన మొనర్చి ♦ సేమము వెలయన్
శివభక్తుఁడనగు నిమ్ము, శివకవచ మువన్యసింతుఁ ♦ జిత్తం బలరన్

సీ. భూస్వరూపమున నే ♦ పురుషుండు సకలప్రపంచంబు దాన ధ ♦ రించు నెప్పుడు
జలరూపుఁడగుచు నే ♦ సర్వజ్ఞుఁ డిలఁ గల్గు, నరులకు సంజీవ ♦ నం బొనర్చుఁ
గాలాగ్నిరూపుఁడై ♦ కల్పాంతమునఁ ద్రిలోకముల్లెల్లఁ దెసవఁడు ద ♦ గ్ధము చేయు
వాయురూపమున ప ♦ ర్వవ్యాపియై యుండు, గగనాకృతిని బూర్ణుఁ ♦ డగుచు వెలయు
గీ. నట్టి లోకైకనాయకుఁ ♦ డష్టమూర్తి, సచ్చిదానందుఁడయ్యుఁడు స్వ ♦ ప్రభుండు
సలిలవాతాగ్ని బాధలఁ బొరయకుండఁ, జిరకృపాదృష్టి నన్ను ర ♦ క్షించుఁ గాత.

క. శూలాయుధుఁడు గిరీశుఁడు, కాలాంతకుఁడైన నీల ♦ కంఠుఁడు పగలున్
రేలును నను రక్షించును, లాలితకరుణాకటాక్షు ♦ లక్షితముఖుఁడై.

క. చింతితఫలదుఁడు గౌరీ, కాంతుఁడు పరమేశ్వరుండ ♦ నఘ్యుఁడు బాహ్యా
భ్యంతరదేశంబులను న్నంతట రక్షించుఁ గాత ♦ ననవరతంబున్.

గీ. నిగిడి కూర్చుండి శయనించి ♦ నిద్ర జెంది, మేల్కనిన వేళలను గాల ♦ మృత్యుహరణుఁ
డెదిరి కాచవలయుండు ద్రి ♦ యంబకుండు, ఖండపరశుండు నను వేడ్కఁ ♦ గాచుఁ గాత

సీ. అపనీతసకలవిప ♦ త్తిరహస్యంబైన, కవచంబు నాచేతఁ ♦ గథితమయ్యె
నదియును దాపత్రయ ♦ ధ్వాంతమిహిరంబు, ధారణాపద్వ్యని ♦ వారణంబు
సకలసౌభాగ్యైక ♦ సామ్రాజ్యసదనంబు, పశుపతికారుణ్య ♦ భాజనంబు
నీశైవకవచంబు ♦ నేకాగ్రచిత్తులై, హితమతిఁ బఠియింతు ♦ రెవ్వరేని
గీ. వారు శ్రీసాంబశివునిక్ర ♦ పారసమున, నతిశయవ్యాధిమృత్యుభ ♦ యంబులుడిగి
చిరతరాయుష్కులగుచుఁ ♦ జిత్తకటాక్షపాత్రులై బహుసౌఖ్యముల్ ♦ బడయఁగలరు
బ్రహ్మోత్తరఖండము. ఆ 4.

రాజనీతి

క. రాజునకుఁ బ్రజలశరీరము, రాజు ప్రజకు నాత్మ గాన ♦ రాజుం బ్రజయున్
రాజోత్తమ యన్యోన్యముల, రాజితులై యుండవలయు ♦ రక్షాస్పదులన్. 4202
శాంతి. ఆ 2 పద్య 274.

మ. పరనారీగమనాదిదోషములు భూ♦పాలుండు సేయంగ ద
ద్ధరణిన్ వర్షము లేక యుండుఁ బ్రజకున్ ♦ దైన్యంబు వాటిల్లఁ జె
క్కురుజల్ పైకొను నెందునుం గలయు న♦క్కుం దేజముం దక్కు ను
ద్ధురసైన్యంబుల శత్రులాత్తుదయు బం♦ధుశ్రేణికిం జేటగున్.

క. మృదుమధురవాక్యముల నింపొదవెడు చెలువునకు వ్యక్తమోద ♦ నార్వీశుఁడు స
మ్మదము సఖులకుఁ బ్రజలకు నొదవింపఁగ వలయునది మ♦హోన్నతిఁ జేయున్

గీ. ఈగియును బ్రియవచనసం♦భాషణమున నకాని జనులకు సంతోష ♦ కారి కాదు
పృచ్ఛితో నష్ట పలుకుల♦పొందుకలిమి మొదిరిపుకుఁ గండ నీదింత♦మొలఁగు నధిపు.

క. తనయుల నైనను నమ్మఁగ, జనపతి సిరి గోలుపోవుఁ ♦ జనుఁడతఁడై న
మ్మినవాఁడపోలె నమ్మక, యునికి సకలజనులయెడల♦ నెఱవై యుండున్.

ఉ. ఒక్కటి యేను జెప్పెద మ♦హోగ్రపుఁ గేసరి కైనఁ దోడుగా
నుక్కును లావునుం గలుగు ♦ నుజ్జ్వలసత్త్వచయంబుఁ గొన్నఁగా
కెక్కుడుకృత్యముల్ నడప♦నెట్లగు నిట్టివి పాలు నంచుఁ దాఁ
గుక్కలఁ గూర్చి చేయఁ దన♦యంబు దలఁపుల్ దలకూడ నేర్చునే.

క. వికచముఖుఁడగుచు శాత్రవు, లకు హితు లగునట్టివార♦లం గని భూపా
లకుఁ డెడ్డ కత్తెరయు నా, లుక బెల్లము నైన మనంబు♦లుం గన వలయున్.

క. పానము జూదము వేఁటయు, మానినియును భూపతులకు ♦ మధురవినోద
స్థానము లగు నైనను దగ, నైనవిధము దక్కఁ దగుల♦ మాపద దెచ్చున్.

క. విని విననివాఁడుఁబోలెం, గని కాననివాఁడపోలెఁ ♦ గావలయు విభుం
డౌ నరింపఁ దలంచినపని, కనుగొనునంతకు నభేద్యుఁ♦డై జనులయెడన్.

క. ఒల్లని కార్యంబా సల, నల్లన కాలగతి, గడుపు♦నది కాలముచేఁ
బెల్లోదవు విఘ్నములు భూవల్లభునకు నెపము వెట్ట♦వచ్చుం బిదపన్.

క. తెగఁ దీర్పక తగ నార్పక, తెగటార్పక కడమ కొంత ♦ ద్రిక్కఁగ మన్నన్
జగతీశ యప్పు నగ్నియుఁ, బగయును గడుఁ బెరుఁగుఁ గీడు♦ వాటిల్లుఁ దుదిన్.

ఉ. క్రూరుఁడు లోభియున్ శఠుఁడుఁ ♦ గొండియుఁడున్ జడుఁడుం గృతఘ్నుఁడున్
నేరనివాఁడు బొంకరియు ♦ నిందకు నోర్చునతండుఁ బందయున్
ధీరత లేమి దుర్నయ మ♦తివ్యసనత్వము గల్గువారలుం
జేరువ నున్కి భూపతికిఁ ♦ జెట్ట యొనర్చు నరేశ్వరోత్తమా. 4213

భారతము. శాంతి.

ఉ. కొందఱి మేలమాడుటలుఁ ♦ గొందఱి వావులు దీర్చి పిల్చుటల్
కొందఱి ముద్దుచేయుటయుఁ గొందఱి నెయ్యపుఁజూపు చూచుటల్
కొందఱి నాత్మభావమునఁ ♦ గొందఱి మన్ననభృత్యులందు ని
ట్లొందఱ నన్నిభంగుల నృ♦పాగ్రణి వశ్యులఁ జేయఁగాఁ దగున్.

నీతిసారము. ఆ 8.

క. వివిధాన్నము లారు లంపిన, నవవినియోగుఁ గుఱువఁ బెట్టి ♦ యతనికి జీర్ణం
బవు టెఱిఁగి భక్తిఁ గొనఁదగుఁ, బ్రవిమలమతి భక్ష్యభోజ్య ♦ పానీయాదుల్.

క. జనపతి యన్యన్నపాలుడు, పనిచిన భూషణసుగంధ ♦ పరిధానంబుల్
మునుమున్న పూనఁగాఁ దగ, దెనయఁగ విషయంత్రభంగు ♦ లెఱిఁగినదాఁకన్. 4216

క. పతియు నమాత్యుఁడు దుర్గము, క్షితియును మిత్రుండు ధనము ♦ సేనయు ననఁగా
నతికెక్కును సప్తాంగము, లతులితగతి రక్ష సేయ ♦ నగు నరపతికిన్.

క. అక్కఱ కలదని ప్రజపతి, యెక్కువగా ధనముఁ గొనుట ♦ యిలపై జెఱువుల్
ప్రక్కలుగఁ ద్రవ్వి మూలను, గ్రక్కునఁ బట్టుకొని తింట ♦ గణుతింపంగన్.

క. తనభూమిప్రజల నిరతము, జననాయకుఁ డరయకుండి ♦ సచివుని నిలుపన్
ధనహానియె కాదామీఁదను రాజ్యము చెడు ప్రధాని ♦ డా స్వామి యగున్.

క. కానిక్రియ పెన్నఁడును నొక, కానియుఁ జేయంగఁ దగదు ♦ కార్యము గలచో
మానకధనము తృణంబుగ, మానవపతి సేయ నగు స♦మగ్రవిభూతిన్.

క. కృతు లిచ్చిన సుకవుల నాశ్రితుల ధరాప్రజలభటులఁ ♦ బ్రియబంధుల భూ
పతి యవసరమున నమసిన, హితులకుటుంబములఁ బ్రోవ ♦ నిలపతివలయున్. 4222

రుక్మాంగదచరిత్రము. ఆ 3 ప 60-66.

సీ. పార్థివోత్తములకుఁ ♦ బ్రజల రక్షించుట, పరమధర్మంబగు ♦ నరవరేణ్య
ధరణీశులకుఁ బ్రజా ♦ పరిపాలనంబునఁ, బూని లోకులు సేయు ♦ పుణ్యమందు
షష్ఠాంశ మర్థిని ♦ సంప్రాప్తమగునట్లు, ప్రజలఁ బ్రోవనిరాజు ♦ ప్రజలచేత
నపహృతసత్పుణ్యుఁ ♦ డై వారు గావించు, ఘనపాపఫలముఁ దా ♦ ననుభవించు

గీ. గాన నీవును విప్రవ ♦ రాను మతము, సాంప్రదాయకవిధమునై ♦ జరగుధర్మ
మహిమఁ జేపట్టి యర్థకా ♦ మములయందు, సమత నమ్మాటియందు నా ♦ సక్తి లేక.

భాగవతము, స్కం. 4 పద్య 541.

సీ. శక్తిత్రయంబునఁ ♦ జతురుఁడై చతురుపా, యంబులకును సమ ♦ యం బెఱింగి
పంచేంద్రియముల ని♦ర్జించి స్వాయత్తుఁడై, షడ్గుణీకరిమఁ బ్ర♦శక్తిఁ గాంచి

వ్యసనంబు లేదును ◆ వర్జించి రాజద్రోహములు పద్మాళ్ళ జి◆త్తమునఁ దెలిసి
సాక్షిమాత్రంబుగా ◆ సచివుఁ బ్రతిష్ఠించి, యాత్మయత్నము తేళ◆మంతరైన
గీ. నింగితాకారచేష్టల◆నెఱుఁగనీక, పరుల నెవ్వరి విశ్వసిం◆పక మనమున
సంతతంబు శరీరర◆క్షాక్రమంబు, లేమఱక యుండవలయు మ◆హీవిభుండు. 4224
సీ. తతితోడ జీతంబు◆కొఱఁత గాకుండ రొక్కంబు భండారమున◆నుంచ యిచ్చి
బంటుఁ దొలంగించి ◆ ప్రతియు వెట్టకయుండఁ, గమిలెక్క తప్పక◆గాకయుండఁ
గడఁగి వేశ్యాగామి◆గాకుండఁ బరికించి, ప్రతిభానువారంబు◆భటులతోడఁ
జూచుచుఁ దనవస్తు◆జోకరై యుండిన, వాని మన్నించుచు ◆ లేనివాని
గీ. వాజ్ఞ సేయుమ జీవిక◆నప్పు వడక, యుండఁబరికించికొనుచు నా◆యోధనమున
నైనుపదిసేయ నుత్సాహ◆యైనయాప్త, బలము నేలఁగ వలయు భూ◆పాలుఁడుండు.
శకుంతలాపరిణయము, ఆ 4.
క. నీతియు హితమును ధర్మముఁ, బాతుర్యముఁ గలుగునట్టి ◆ సచివుఁడు చెప్పన్
బ్రీతి విన నొల్లకుండిన, భూతలనాయకుఁడు తాను ◆ వొలియుం బిదపన్. 4226
ఆ. కాలకూటవిషము◆కడువాఁడిశరమును, గొనియుతేఁడు చచ్చు ◆ నేతను వాఁకి?
దుష్టమంత్రిమంత్రి◆దోషంబు దాఁకినఁ, బుడమిజనముఁ బతియుఁ ◆ బొలిసిపోవు.
పద్మపురాణము, ఆ 8 ప 56, 57.
ఆ. అరులవద్దనుండి◆యరుదెంచి కొల్చిన, భటుఁడుఁ బాము నొక్క◆భంగి గాన
మోసపుచ్చి చెఱుచు◆నాసన్నుఁడౌ వాని, నమ్మికట్లనుండి ◆ నమ్మఁ దగదు.
పంచతంత్రము, నారా. మిత్ర. ప 309.
క. సకలవ్యసనికిఁ జుట్టము, నకు మంత్రికి నిష్టభృత్యు◆నకు నజ్ఞకు నొ
జ్జకు బోటుకానీ కర్త్రాధిక మిచ్చుట చనదు నయగ◆తిన్ బద్దిన్నృపా.
ఉ. వెరవరి గానివానికడు◆వేసరుచుండెడువాని మాటలన్
సరసుఁడు గానివాని మతి◆చాలవానిని లంచ మిచ్చినన్
బొరసినవానిఁ బోవ్రునెడఁ ◆ బొద్దులు పుచ్చినవాని భీతునిన్
బరుసనివాని రాజు పని◆పంపుట కీడు వివేకభూషణా.
క. నాయకవిరహితమును బహు, నాయకముఖ్యమును బాల◆నాయకమును స్త్రీ
నాయకమై చెడు సిరి నర, నాయకులకు నందు కీర్తి◆నారాయణుఁడా.
బద్దినీతులు, ఆ 2.
క. తనువు భరంబని వీడ్కొని, తనలోఁ దలపోయుమూఢ◆తకు చందమునన్
జెంటిపతిచోదకోర్వక, గని రాజ్యము మంత్రికయిప◆సముఁ గావించున్. 4232

క. పంజరగౌరవము ధరాధవునకు నత్యంతగౌర♦వము వెండియు న
న్యపరిజనలాఘవము ధరాధవునకు నత్యంత లాఘ♦వము సుమ్మెందున్.

పంచతంత్రము.

క. నుకువులన బహులుపందిలి, యిడి హస్తము బలుసుముంటి♦కేసరైు దినయుల్
గడుపుచుఁ బొమ్మనుదయ్యా, గడపుస్పృఘుంబాయుఁ జేప♦గలసైన్యంబుల్.
చ. అవనునజీవితంబిడమి ♦ యారజ మాడుట లేని పేరము
త్వైదనుట నిచ్చలుక్ బరిభ♦వించుట కింకరసంకులంబునె
మ్మదికి ననహ్యమాట దయ♦మానుట పిమ్మట నాడికో ల్మహా
పదవికిఁ బాసి యొంటిపడి♦పాటులఁ బొందు నృపాలు చిహ్నముల్.
క. హితుఁ డని యొకనికిఁ జెప్పిన, నతఁడును దన కార్యసఖుని♦కది దెలుపు నర
క్షితమై నృపమంత్రిం, బ్రకటిఁ బలువురు వినుటచే వి♦ఘాతత నొందున్.

పంచతంత్రము, వేంక. ఆ 1, 2, 3.

సీ. సౌఖశాయనికభి♦వకర్మపూర్వకము కాల్య, వేళఁ గార్తాంతిక♦ద్విజులగోష్ఠి
యామువోవ నమాత్య♦సామంతపూర్వకం, బర్థార్జనస్థకా♦యస్థగోష్ఠి
దినమధ్యమమున మ♦ర్దన మల్లపూర్వకం, బగుసూనసూపకృ♦న్మృగయుగోష్ఠి
యపరాహ్ణమున దేవ♦తార్చనాపూర్వకం, బార్యధర్మాధికృ♦ద్యతులగోష్ఠి
తే. భుక్తిమీఁద విదూషక♦పూర్వకము పు, రాణకవిగోష్ఠి చారపూ♦ర్వకము సంజ
జాము గాయకగోష్ఠి ని♦శను సుషుప్తి, పూర్వకము ప్రేయసీగోష్ఠి♦పాసఁగు బతికి.

ఆముక్తమాల్యద, ప 282.

క. మన సిచ్చినఁ దన కోడరు, చన విచ్చినఁ బ్రజలు వెక్క♦సము సేయుదురౌ
టన్నృపతిమనసీయక గడుఁ, జను వీకయ మెలఁపవలయు ♦ సమ్ముఖ నయలన్.
ఆ. ఎంతబలియురకుఁ ద♦నంతగా సామంత, గణముఁ బెనుప కేల♦కలుగు జయము
శేషువంతవాఁడు ♦ శిరములు వెయి పూని, కాక మహి వహింపఁ♦గలిగెనెట్లు.
క. పతికి ననుకూలసేనాపతు లనఁగా నెంద అన్ని♦పటుతరభుజముల్
పతికిఁ బ్రతికూలసేనాపతు లనఁగా నెంద అన్ని♦పటుతరభుజముల్. 4211

కవికర్ణరసాయనము, ఆ 2.

సీ. సరిగాఁగఁ బదవు లొం♦డొరులకు నడవఁగా, సమవివత్తునియందు ♦ సామవిధియు
మూలబలంబు పెం♦పునదుర్గయుండయి, పేర్చు శాత్రవునందు♦ భేదవిధియు
నెందును సంధిని ♦ హితులబలంగంబు, చేకొన్న రిపునందు ♦ దానవిధియు
సాధునిశ్చితపరా♦జయుఁడై పిహీనబ, లుండైన యరియందు ♦ దండవిధియు

తే. సలుపవలయు భూపాలలోక•శ్రేష్ఠ వరేణ్య, బుద్ధియందు మయస్థాన•వృద్ధులను దెలి
వర్గము నెఱింగి పంచాంగ•వర్తనములఁ, దెలిసి శక్తిత్రయంబుఁ•దెలియవలయు.

సీ. మంత్రగోపనము నే•మఱుటయు దీర్ఘచింతయు నిరర్థకపుఁ జింతయుఁ బ్రసాద
విరహితత్వము బుధా•విజ్ఞానము శుభాప్తియోగంబు విషయాను•రాగరతము
నస్ఫుటంబు నాలస్య•మును నాస్తికత్వంబు, నర్థంబులందు న•నర్థమతియు
దీర్ఘసూత్రత్వంబు • దీర్ఘరోషంబు నిర్ణీతకార్యములాచ•రింపమియును

ఆ. భూమిపతికి దోష•ములు నివి పదునాల్గు, వీనిఁ దెలిసి నెఱయ•విడువవలయుఁ
గామరోషజంబు•లైనట్టి సప్తవ్యసనములందుఁ • దగుల దగదు.

క. కొలిచిన వారల జీతంబులు వేళలు దప్పకుండఁ • బూర్ణముగా నీ
వలయును వారల ప్రేమము, బలము న్నృపాలునకు నెల్ల•పట్లను మిగులన్.

క. దండార్హుల దండింపమి, దండానర్హులగు వారి • దండించుటయున్
రెండును నకీర్తిదములు భూమండలనాయకులకిరవు•మగ్నుల జేయున్.

కళాపూర్ణోదయము, ఆ 7 పద్య 251-255.

క. జలజాసనలిఖితము బలె, ఫలకాలము నందకాని • బడఁజేయఁ దగున్
దలఁచినతలఁపంతయును, వెలిపడకుండంగ మనుజ•విభుఁ డో ప్రాజ్ఞా.

క. కొండీని మాట నిజమని, దండింపఁగఁ దగదు రాజ•ధరణిజనులన్
నిండుమదిఁ గల్ల నిజములు, రెండును సద్బుద్ధి శోధించక మొదలన్.

క. ధన మిచ్చిన నీని కడు, చన వీనమచితము క్రూర•చరితుల కవనీ
జనులు తదాచరణంబున, మనసెడసిన భద్రదంబె • మనుజేంద్రునకున్.

సుదక్షిణా, ఆ 2 ప 152-156.

క. తనుఁ గొలిచి పోయి పగరను, గనికొలిచిన భటుఁడు మళ్లి•గా వచ్చిన వా
నిని నేరఁ దగదు నరపతి, యను వెఱుఁగక యేలెనేని • హాని బొందున్.

గీ. వైరి చుట్టంబు గొలువంగ•వచ్చెనేని, వాని నేలంగఁ దగదు భూ•వల్లభునకు
శరణుఁ జొచ్చినయట్టువంటి•శత్రునైనఁ, గాచు టుచితంబు మేదినీ•కాంతునకును.

షట్చక్రవర్తి చరిత్ర, ఆ 6 పద్య 69-70.

క. చారులు కన్నులు నిజపతి, వారము ప్రాణంబు మంత్రి•వరతతి హృదయం
బారయ భూమిపతికిని, యై రంజిల మనెను నృపతి•కగు విశదంబుల్.

మిత్రవిందాపరిణయము. కుం..., ఆ 1 ప 41.

క. దగ్గఱఁ గొండెము చెప్పెడు, పెగ్గడ పలుకులకు రాజు • ప్రియుఁడై వడి తా
నెగ్గు ప్రజకాచరించుట, బొగ్గులకై కల్పతరువుఁ • బొడచుట సుమతీ. 4262

క. మే లెంచని మాలిన్యుని, మాలను నగసాలవాని ♦ మంగలి కోమటిన్ గా,
నేలిననరపతి రాజ్యము, నేలఁ గలసిపోవుఁ గాని ♦ నెగడదు సుమతీ.

సుమతిశతకము. ప 58-104.

క. విశ్వాసపరుల నెఱిఁగి న, రేశ్వరుఁ డధికార మిచ్చు ♦ టెంతయు నుచితం
బైశ్వర్యయుతులు గాఁగ న, విశ్వాసులఁ జేయఁ దగదు ♦ విమలవిచారా.

తే. కరణ తన కెంత గలిగినఁ ♦ గనకవస్తు, వాహనాదులు చాల నీ ♦ వలయుఁ గాని
భూతలేశ్వరుఁ డెంత యా ♦ ప్తులకు నైన, నాజ్ఞ ద్రోవంగ నిచ్చుట ♦ యనుచితంబు.

క. తా నెంత యధికుఁ డైనం, గానీ మనుజేశ్వరుండు కార్యాకార్య
జ్ఞానము నిజపరిధానులతో నాలోచించి యుక్తి ♦ తో నెఱుఁగఁ దగున్.

కవిరాజమనోరంజనము, ఆ 1.

గీ. సత్య మనృతంబు పరుషోక్తి ♦ సరసభాష, ప్రాణిహింసయు దయయు లో ♦ భంబునీగి
కనకసంగ్రహవ్యయములు ♦ గలుగువార, వనితకైవడి బహురీతి ♦ రాజనీతి.

భర్తృహరిసుభాషితము. ఏ॥ల ప 39

గీ. కులము నాకలు తన కను ♦ కూలు రైన, తన ప్రయోజనములమాఁదు ♦ మనసు నిల్పి
తనువు చిచ్చిద రటౌట ♦ ధరణివిభుఁడు, ఘూర్జితము బ్రా స్వజాతినిఁ ♦ బోషవలయు

దిలీపచరిత్రము ఆ 4. పద్య 278.

సీ. అన్యరాజన్యరా ♦ జ్యస్థితుం డగువేళ, సరిదొరల్ సంధింప ♦ దొరయువేళ,
బాగలు తన బహు ♦ ళ్ళవరింపఁ జనువేళ, నారామములఁ గేళి ♦ నలరువేళ,
సనగున దుర్గముల్ ♦ సాధింపఁ జనువేళ, వైరిభూభుజు లెత్తి ♦ వచ్చువేళ,
గుఱుతెఱుఁగని జనుల్ ♦ గొల్వవచ్చినవేళ, మృగయావినోదాప్తి ♦ మెలఁగువేళ

గీ. మండలేశ్వరుఁ డుద్దండ ♦ దండనాథ, చండభటవీరసామంత ♦ మండలంబు
లండ నుండక వైన నొంటి ♦ నుండెనేని, గొదవ యగు సంద్రము నీతికో ♦ విదులు తలఁప

శుకసప్తతి. ఆ 1.

క. తనతరము నాటికిఁ గోత్రుల, న్నరపతి విడవాడి యుంచక ♦ నమ్మి యితరులం
బరివారముగా నేలిన, విరవిరగా కేల గాంచు ♦ విజయశ్రీలన్.

నారసింహపురాణము. ఆ ౬ ప ౩

సీ. పిపాహిద్దు నాహ్యాళి కేతెంచునే యోఁగి, పరిజ తెల్పికొనువిన్న ♦ పముల వినున్నె
వినిని లెస్సగా విమ ♦ ర్శన మొనరించునే, యొనరించి పాడిఁ ద ♦ ప్పనివిధంబు
జ్ఞాః గర్జములతీర్పుఁ ♦ గావించునే స్వామి, కరుఁ గనినాఁడు కో ♦ ల్వైనఁ దీర్చి
మనవులాలించునే ♦ జనము లాలించునే, భార ముద్యోగులఁ ♦ బైని జేర్చి

గీ. యూరకుండక యాలస్య ♦ ముజ్జగించి, చారదృష్టులఁ బ్రచ్ఛన్న♦సరణిఁ దెలిసి
కొనుచుఁ దప్పున్నఁ దొలఁగించి♦గుణులనందు, నిలుపుచుండునె యీ ధారుణీ♦శ్వరుండు
రామరాజువిలాసము. ఆ 3 పద్య 54.

క. కాఁపుల నొప్పింపక తా, నేపట్టున రక్షపడక ♦ యెల్లను మెచ్చం 4263
గాఁపులవలనను బన్నుల, నోపికతోఁ గొనఁగవలయు ♦ నొడయం డెపుడున్.
శుద్ధాంధ్రభారతసంగ్రహము. ఆ 3 ప 42

—♦ రాజసేవకులు ♦—

సీ. అవికలంబైనసం♦ధ్యావిధివీరికి, లేశమాత్రంబైన♦లేదు మిగుల
నచ్యుతసంగంబు♦నైన లేదు క్షణంబు, స్వస్వకాలము నందు ♦ సవననియమ
ములనొనర్చుటలేదు ♦ తలఁప నొకప్పుడు, వేదాధ్యయనచింత♦లేదు చూడ
నన్నపానాదులు ♦ నాఁకటిసమయాన, నవకాశమేచాల ♦ దాహరింప
గీ. నిలిచి సుఖనిద్రఁ గావింప ♦ నిమిషమైన, సమయమే కల్గకుండు నే♦సమయమునను
కష్టులనుజూచి బాపించు♦టేఱుపడదు, మహిపతులసేవఁ గావించు ♦ మానవులకు.
చ. అలఘుతరాఘదోగ్రకలి♦యందునునైజపుధర్మపద్ధతిన్
నిలిచి ప్రమత్తతన్ వదలి ♦ నిశ్చలబుద్ధిఁ బరోపకారులై
చెలిమిబహుప్రజావనము♦సేయుటయందునె బద్ధదీక్షులై
కొలుతురు వీరు రాజుల న♦కుంఠితసౌఖ్యనిరాసభావులై.
విశ్వగుణాదర్శము.

—♦ రాజసేవాధర్మములు. ♦—

క. నరనాథుఁ గొలిచి యలవడఁ, దిరిగితి నా కేమి యనుచుఁ ♦ దేఁకువ లేమిన్
మరియాద దప్ప మెలఁగినఁ, బురుషార్థంబునకు హాని♦పుట్టకయున్నె.
ఉ. రాజగృహంబుకంటె నభి♦రామముగా నిలు గట్టఁ గూడ దే
రాజ నృపాలుఁ డాకృతికి ♦ నొప్పగువేషము లాచరించు నే
రాజ విహారముల్ సలుప♦నల్లమునం గడు వేడ్క సేయు నే
రాజ విరక్తుఁడై పలుకు♦నొద్దుఁ గుమం దగ దట్లు సేయఁగన్.
ఆ. రాజునొద్దఁ బలుపు♦రకు సంకటము గాఁగఁ, జిరుగుపనుల కెంత♦తేజమయిన
వాని బుద్ధిగలుగు♦వారొల్ల రది మీఁదఁ, జేటు దెచ్చు బెట్లు ♦ సిద్ధమగుటఁ.
క. ఊరక యుండక పలువురతో రవ మెసగంగఁ బలుకఁ ♦ దొడరుపక మదిం
జేరువ గలనాగరకులఁ, జారుఁగలఁతి పలుక వలయు ♦ ధరణీశ్వరు డన్. 4268

చ. ధరణిపు వక్కణం బెఱిఁగి దక్కఁగఁ బిల్చుచు గాని యుబ్బుగా
నియమాలఁగం దగం గొలిచి ♦ యే మననో యెటు నూమనొక్కొ యెా
వ్వరిదెస నెప్పు దేతలఁ(ఫ)♦ఇచ్చునో యాతని కంచుఁ జూడ్కి సు
స్థిరముగఁ దన్ముఖంబునఁ ♦ జేర్చుచు నుండుట నీతి గొల్చువాఁడౌ.

క. వగభులలోఁ బలినూటలు, దగు నెపెలి వాగ్గడింపఁ ♦ దన కేన్పడ నొం
డుగ దొం బట్టిఁ జలి విన, నగుపని సెప్పెడిది గాక ♦ యాతనితోడన్.

క. అంతిపురముచుట్టలికం, బెంతయుఁ గీడంతకంటె ♦ నెగ్గు తకదెనా
పొంతి చరకోబ్జనాసువఁ, గొంతాదులతోడి పొందు ♦ కలిమిఁ దటుఁ గడున్.

ఆ. ఉత్తమాసనములు ♦ నుత్కృష్టవాహనంబులును గరుణఁ దమకు ♦ భూమిపాలుఁ
డీఁ దొరఁ గెమె... ♦ మెంతటిచున్నఁ గలుగువారి కైనఁ ♦ గార్య మగునె.

క. గన్నన నిచ్చిన సూనసాలి, ధనాన్నం దిని ప్రసక్తిఁ బడక ♦ ధరణీశుకడన్
ము న్నన్నెల్లఁ బిలఁగ, యన్నరునకు శుభము లొదవు ♦ నాపద లడఁగున్.

క. జనపతి యెుగ్గలి సైన్యము, మనుపఁ జెలువఁ బూని యునికి ♦ మదిఁ దెలియ నెటిం
గిఁ దయేనిఁ దాని వెలిపుచ్చినె మనుజుఁడు నృపతికి ప్రియుండు నుండును దానిన్.

ఉ. ఎండను వాన కోర్చి తగ ♦ యిల్లు పరిత్యాసపు(ర్లోట)బు వాక యూ
కొంను సలుపుడున్ నిదుర ♦ యుండక తేదస్సెను జప్పి వృత్తినో
ర్చుందనం రొట్టోకో యునకి ♦ కార్యము మట్టించోటు నెలిపా
[illegible] తం జిక్కాని చూపినను ♦ వత్సలతం బని సేయు టొప్పగున్.

క. తా నెంతదాపురఁ గైకవఁ, బీనాయక సామ్మ్య పొమ్ము ♦ నెమ్మిలఁగా లో
నూనినభయమునఁ బొరయక, పూనినఁగా కేల కలుగు ♦ మానము ప్రజమునన్.

ఆ. అవ్వలింత తుమ్ము ♦ హాసంబు నిష్ఠీవనంబు గుప్తవర్త ♦ నములు గాఁగఁ
జలుపవలయు నృపతి ♦ గొలువున్నయెడల బాహిరము లైనఁ గాలని ♦ కెగ్గులగుట.

ఆ. వసుమతీశుపాల ♦ వర్తించుసేనుంగుతోడ నైన దోమతోడ నైన
వైరి మనుటెలుంగు ♦ వలవదు తా నెంత, పూజ్యు లైనజనుల ♦ పొందు లెస్స.

క. కలిమికి భోగములకఁ దా, ఫల మని తను మెజపి బయలు ♦ పడఁ జెల్లుగ వి
చ్చలవిడి భోగింపక వేడ్కలు సలుపఁగ వలయు నెటుఁ ద ♦ దంకుకతోడన్.

భారతము. విరా. ఆ 1. పద్య 121-140.

సీ. ఆఁకొని భుజియింప ♦ నవుగువేళ నొకింత, మొదలికి నుపఘాత ♦ మొదవినపుడు
భూరిశిరాభరణ ♦ మున స్నొలు నెవఁ గులస్త్రీలతో నలిగి క ♦ ర్చేసినతెతి 4260

రతికి మూర్ఛిల్లునతి◆ శ్రాంతుఁడైన, యావసథంబున వేఁట◆లాడి యలసి
ధరణీరుహచ్ఛాయ ◆ బగలుమాపోటఁ దిరోగ, సలిలము ద్రావించు◆ సమయమునను
గీ. మజ్జనంబు బాహుపట్టుఁ ◆ మౌనివృత్తి, నర్థవిత్తార్జనంబు ◆ నైత పురాణ
పురుష ధ్యానంచు నకాలముల ◆ మున్నప్పాలుఁ, జేర రాదన్న్రభు లదెజ్ఞులఁ ◆ సేవకులకు.
పంచతంత్రము, దూ. వెం. ఆ 1 ప 178.

సీ. రాయబారానిని రుదిత◆తంబుఁ జేసినయట్లు చేసి శవంబుఁ గై◆చేసినట్లు
నిర్జలంబైనచో ◆ నీరజం బిడినట్లు, వట్టిచోటను బీజ◆ మెట్టినట్లు
సారమేయముతోడ ◆ జక్కులట్టినయట్లు, చెవిటి కేకాంతంబు ◆ చెప్పినట్లు
తపరఁ జీమనసు◆ద్దంబుఁ జూపినయట్లు, వెలమిడిలో నెయ్యి◆ వేల్చినట్లు
గీ. చాల నవివేకియైనట్టి ◆ జనవరేణ్యుఁ, దగిలి కొలుచుట నిష్ఫల◆త్వంబు సేయు
సేవకుల కెల్లభంగి వి◆శేషబుద్ధి, నిల వివేకంబు గలరాజుఁ ◆ గొలుచవలయు.
ఉ. ఏపని చేయుమంచుఁ దన◆ యేలిక సేవకుఁ బంచెఁ బొందుగా
నాపని దీర్చి వచ్చుటయ ◆ యాతనికిం దగు భక్తి మిట్టిచో
బాపము పుణ్యమున్ విభుని◆ పాలగు భృత్యుని కేమిగారణం
బేపున మేషువర్జునకు ◆ నీసుమయాం బెఱఁగింపఁ బొందగున్. 4283
పంచతంత్రము, నారా. మిత్ర. ప 395. సంధి. ప 284.

◆ రాజపరదేశగమనము ◆

క. స్థానంబు సకలఫలసం,ధానం బొనరించుఁ బతికిఁ◆ దగ నజ కరి
స్థానస్థన మిడుసె యథా, స్థానస్థనభంగి మధుర◆తరదుగ్ధంబుల్.
క. చేవఁగలభూమిపతులటు, గావునఁ గోరదు విదేశ◆గమనము దేవా
నీ వెఱుఁగని కార్యములుం, బ్రోవలు మతి యొవ్వ రెఱుఁగు◆దురు లోకమునన్.
పంచతంత్రము. వెంక. ఆ 3.

సీ. ధీయుండును వివేక◆దీక్షితుండును నైన, ప్రభునకుఁ బరదేశ◆భయము లేమ
నిజభుజవిక్రమో◆న్నిద్రప్రతాపంబు, నాత్మీయులును దాను ◆ ననుభవించు
నెట్లన్న విను సింహ◆ మేప్రొద్దు వనియందు, నసహాయుఁ గాకొండ దొక ◆ మహావనమున
నల్పజంతువులందు ◆ నాత్మీయసాహసో,ద్యక్తికి సమ నాని ◆ యునికి నొందు
గీ. కులిశసన్నిభనఖముఖా◆ కలితవిభిన్న, మదభరాఖిలకుంభికుం◆ భప్రకీర్ణ 4286
మాంసరక్తానుభవమోద◆మానసమునఁ, బొదలుచుండును నెంతయుఁ ◆ బ్రీతి ముదముగాఁగ.
పంచతంత్రము. నారా. సుహృ. ప 141.

—♦ రాజదర్శనార్థులు ♦—

సీ. మెడపట్టివెడలనూఁ♦కెడి ద్వారపాలుర, కేమైన లంచంబు♦లిచ్చి యిచ్చి
మాపని కొకమంచి♦మాటాడుమని తదా,శ్రితులకుఁ బ్రియములు♦చెప్పిచెప్పి
విభునితో మారాక♦వినుపింపుఁడని సేవ,కులకు నిచ్చకములు♦పలికిపలికి
మఱవకుండఁ జాటు మా♦మాటని మంత్రులఁ,జేరి విన్నపములు♦చేసిచేసి
గీ. యయ్య యొకమాట యేకాంత♦మైనఁ దెలుపు,మనుచు చేరినవానికి♦మనవిఁ జెప్ప
వలసి తగునూడిగంపుతొ♦య్యలుల కెల్ల,నింపుమీఱినకట్నంబు♦లంపి యంపి. 4288
సీ. ఏలిక యీవేళ♦నేకాంతమున నున్న,వాఁడటుండుఁడను సే♦వకులపలుకు
రాజుతోఁ బట్టపు♦రాణి చెప్పిన నొప్పి,నాఁ డుండుఁడని యింతు♦లాడుపలుకు
ప్రభుసమీపమున మీ♦పలుకులు సెప్పినా,మేమనియెడువురో♦హితులపలుకు
అయ్య మాపటికిఁ గొ♦ల్వైన మీరును బొడ♦గన్గొనుఁడను మంత్రిశే♦ఖరులపలుకు
గీ. తమకు శుభసూచకంబులై ♦ తనరుచుండ, నా బలీంద్రుని మొగసాల♦నమరులెల్లఁ
గలయఁగాఁ గాచియుండిరి♦యలుగువారి,కొంగలనఁ జేరుకొని గుంపు♦గుంపులగుచు.
లక్ష్మీనారాయణపరిణయము. ఆ 3.

—♦ మంత్రిధర్మము. ♦—

ఆ. చేతిగూన ప్రూని ♦ నిచ్చెన యెక్కుడు, నరుని యట్లు రాజ్య♦భరము ప్రూని
పతికి దుర్యశంబుఁ బాపంబు రాకుండఁ, బదిలపఱిచి మంత్రి♦మెదలవలయు.
పద్మపురాణము, ఆ 3. ప 58.

—♦ సేనాపతిధర్మములు. ♦—

క. మొనదీర్చు వెరవు యంత్రము, లనేకము లొనర్చునేర్పు ♦ నాయుధములఁ బ
న్ననువును బోటులకర్ణంబును సేనాపతికి నైజ♦ములు గావలయున్.
భారతము, శాంతి. ద్వితీ. ప 87.

—♦ సూతధర్మము. ♦—

చ. వెఱచినయట్టివేళ మఱి♦వింతగఁ గైదువు చక్కఁ జూపఁగా
మఱచినయట్టివేళఁ బలు♦మాఱు నరాతికి వెన్నుఁ జూపుచుం
బఱచినయట్టివేళ నగుఁ♦బాటు ఘటింపఁగఁ జేరి ప్రూరిఁ దాఁ
గఱచినవేళలందు నెడ♦గల్గ రథంబు మఱల్చి కాపగున్. 4291
సీతావిజయము, ఆ 4 ప 96.

చమత్కారచాటుపద్యములు

చ. సరసులుగానివారియెడఁ ♦ జాలఁ గవిత్వరసప్రసంగముల్
కఱచుచుఁ గంఠశోషణమె ♦ కాక రసజ్ఞతకల్గనేర్చునే
స్మరశరజాలవేదనకుఁ ♦ జాలక భ్రాంతిని ఱాతిబొమ్మతో
మరఁగిరమింపఁగాఁదివిరి ♦ మానవుఁ డేమిసుఖింపఁగల్గెడిన్.

మ. రసవాదంబులు పెక్కు నేర్చిన మహా ♦ రాజేంద్రులం గెల్చినన్
బసగా మేరువుచుట్టునుం దిరిగినన్ ♦ బంగారుకొం డెక్కినన్
యసహాయంబగు శూరతం గనినఁదా ♦ నంభోధిలంఘించిన
న్నొసటన్ వ్రాసినవ్రాలకన్నఁ గలదా ♦ నూఱేండ్లు చింతించినన్.

చ. నిరుపహతిస్థలంబు రమ ♦ ణీప్రియదూతిక తెచ్చియిచ్చు క
ప్పురవిడె మాత్మ కింపయిన ♦ భోజన ముయ్యెలమంచ మొప్పు త
ప్పరయురసజ్ఞు లూహ తెలి ♦ యం గల లేఖకపాఠకోత్తముల్
దొరకినఁగాక యూరక కృ ♦ తుల్ రచియింపుమనంగ శక్యమే.

ఆ. అల్లసాని పెదన ♦ యల్లికజిగిబిగి, ముక్కుతిమ్మనార్యు ♦ ముద్దుపలుకు
పాండురంగవిభుని ♦ పదగుంభనంబును, కాకమానిరాయ ♦ నీకె తగుర.

క. వాకిటికావలితిమ్మా, ప్రాకటముగసుకవివరుల ♦ పాలిటిసొమ్మా
నీకిదె పద్యముఁగొమ్మా, నాకీపచ్చడమె చాలు ♦ నయముగనిమ్మా.

క. ప్రాకృతసంస్కృతఘుర్జర,మాకీకృతసుకవితుంగ ♦ ముస్తాతతికిన్
వాకిటికావలితిమ్మని, వాకిటికవికోటిమాథ ♦ వాకిటికోటే.

మ. కులుకుంగుబ్బలు సోగకన్నుగవత ♦ ళ్కుం జెక్కులున్ మోవిసొం
పులుఁజూపింపక వేగ మవ్వలికిమో ♦ మున్ ద్రిప్ప నేమాయె ని
వ్వల లేవే నెఱిగుంపులుం బిఱుఁదులున్ ♦ వామాక్షి చాల్ మాకు రో
సైలకున్ శేవునుస్నకున్ మొదలుగం ♦ టే వింటివే? యెచ్చటన్.

మ. వరబింబాధరమున్ బయోధరములున్ ♦ వక్రాలకంబుల్ మనో
హరలోలాక్షులు జూప కవ్వలిమొగం ♦ బైనంత నేమాయె నీ
గురుభాస్వజ్జఘనంబు నొప్పిమ్మడియు మా ♦ ఱుం జాఱవే గంగక
ద్దరిమే లిద్దరికీడునుం గలదె! యు ♦ ద్యద్రాజబింబాననా. 4299

ఉ. ఖాసరకహాస్యరై బెడద ♦ గందరగోళమునై వెసన్ రసా
భాసవు మూలలై వికట ♦ పద్ధతియై సిగపట్లగోత్రమై
దాసరిపాటియై వికట ♦ ధార్మికజిహ్వానిరాచకార్యమా
కాశముముట్టి తోఁక తెగి ♦ గాడిదవాలక మయ్యె భూచరా.

క. నరసింహకృష్ణరాయల, కరమరుదగుకీర్తి వెలసె ♦ కరిభిద్గిరిభి
త్కరికరిభిద్గిరిభి,త్కరిభిద్గిరిభిత్తురంగ ♦ కమనీయంబై.

క. కలనాఁటిధనము లక్కఱ, గలనాఁటికిదాఁచఁగవల ♦ గర్బనివశమా
నెలనడిమినాఁటివెన్నెల, లలవడునా గాదెపోయ ♦ ♦ నమవసనిశికిన్.

క. ఉమితక్కయదిని సెపితో, పమితబ్బనుచేతఁ జెపితొ ♦ పరికింపఁగ నీ
వెమిదిని సెపితో కపితము, నమవసనిశి యనుచుఁ బలుక ♦ నలసనిపెదనా.

చ. స్తుతమతియైనయాంధ్రకవి ♦ ధూర్జటిపల్కుల కేల గల్గెనో
యతులితమాధురీమహిమ ♦ హా తెలిసెన్ భువనైకమోహనో
ద్ధతసుకుమారవారవని ♦ తాజనతాఘనతాపహారిసం
తతమధురాధరోదితసు ♦ ధారసధారలఁ గ్రోలుటం జుమీ.

క. దంతపుపనిమంచమునైఁ, గాంతా కూర్చున్నవాఁడు ♦ కంతుఁడు గాఁడా
కంతుఁ డనంగుఁడు;-నీ తెలి,వింతేనా విజయరాఘ ♦ వేంద్రుఁడె చెలియా.

ఉ. రాజనిభాననా సరసు ♦ రాలవె జబ్బుగ నల్లినావటే
నాజడ ? యింతకన్నచలె ♦ నా ? లలనా !; బిగియించి యల్లవే
యోజవరాల ? వేఱె పని ♦ యున్నది; దోసమె దోసమే మహా
రాజగునట్టి యావిజయ ♦ రాఘవుమేన్ చిగురాకె మానినీ.

క. చిన్నయ్య ద్విపద కెరఁగును, పన్నగఁ బెదతిరుమలయ్య ♦ పదముల కెరఁగున్
మిన్నందిమొరసె నరసిం,గన్నకవిత్వంబు పద్య ♦ గద్యశ్రేణిన్.

ఉ. రాజు కళంకమూర్తి రతి ♦ రాజు శరీరవిహీనుఁ డంబికా
రాజు దిగంబరుండు మృగ ♦ రాజు గుహాంతరసీమవర్తి వి
భ్రాజితపూసపాడ్విజయ ♦ రామనృపాలుఁడు రాజుగాక యీ
రాజులు రాజులా పెను త ♦ రాజులు గాక ధరాతలంబునన్.

శా. తాజాగా సిరు లుండి యొర్లకిడకం ♦ దా మెక్కలేనట్టియా
ఫాజీలోభులఁ బట్టి లోపలికి నీ ♦ పాదోదకం బిచ్చితే
తాజా మిచ్చునుగర్ణుఁడైన యహ మేల్ ♦ దాతృత్వ మీక్షించితే
రాజా ! తిమ్మజగత్పతీ నరపతీ ♦ రక్షించు నీవే గతీ.

మ. ఇతఁడా రంగదభంగసంగరచమూ♦హేతిచ్ఛటాపావకో
ద్ధతకీలాశలభాయమానరిపురా♦డ్దావాశ్రుధారానదీ
నతరంగిణ్యబలాసమాగమసమా♦నందత్వయోదస్తుతా
యతశౌర్యోజ్జ్వలుఁడైనవత్సవయరా♦యక్ష్మాతలాధీశ్వరా.

చ. విలసితకావ్యకల్పనల ♦ విశ్వపతీ నినుఁ బోలు సత్కవుల్
గలరె వసుంధరాస్థలి న♦ఖండితతాండవకేళికాఘుళం
గళరవసింధుశేఖరశ ♦ ఖాలసదభ్రితరంగిణీవిశ్రం
ఖలరవనిస్వనశ్రితిసు♦ఖంబులు నీమధురోక్తిగుంభనల్.

క. మీఁగాళ్లబంటినీళ్లకు, వీఁగుదు రమ్మకవు లనుచు ♦ వెరపున ననితల్
దేఁగి పయోధులు దాఁటెను, తాఁగా నీ కీర్తికాంత♦రామనిబాచా.

చ. వెలమకులంబునందునిలు♦వెల్లను కాంత లటంచు వింద మ
ప్పలుకు లబద్ధమయ్యె గుణ♦భవ్యుఁడు ధన్యుఁడు నప్పరాయరా
ట్కులభమకీర్తికాంత కృతి♦కాంత మహీజయకాంత ముప్పురున్
గలసి జగంబులన్ దిరుగఁ♦గాఁగనుఁగొంటిమి చిత్రి మెన్నఁగన్.

ఆ. దేవునాన తొల్లి♦దేశానకొకకవి, యిప్పు డూరనూర ♦ నింట నింట
నేవు రార్వు రేడ్వు ♦ రెనమండ్రు తొమ్మండ్రు,పదుగు రేసి కవులు♦పద్మనాభ.

క. అలిని హయమును గజమును, బాలుని బాలార్కమునను♦బలిగొన కున్నన్
బాలుఁడు బడుగైపోవును, అలివిసదు గజము చంపు ♦ నశ్వము గఱచున్.

చ. పరమవివేకి రామమహి♦పాలకచంద్రతటాకమందునన్
విరివిగనున్న భేకముల ♦ వేమని నిత్యము మ్రోయుచుండె మ
త్కరరరమత్రిబత్కరర♦గత్రిబగత్రబగత్రిగత్రగత్
నెరనెరనీట్టునీట్టునెర♦నీట్టని మాటి కనేకభంగులన్.

క. అల్లుఁడు బహుమానస్థుఁడు, అల్లునికొకపనియుఁ జెప్ప♦నయినంగానీ
చెల్లునుమాఁడుపనలకై, యిల్లలుకను పేడజేసి ♦ యెంగిళ్లెత్తున్.

ఉ. ఆయతవత్సవాయసుకు♦లాంబుధిపూర్ణనిశాపతిజగ
ద్గేయ శుభాకృతీ విజిత♦కీర్తిసతీకమనీయయౌవన
ప్రాయనలాకృతీ సతత♦వైభవ నిర్జితపూర్వదిక్పతీ
ధీయుతవాక్పతీ జపతీ నృపతీ సుకృతీ మహోన్నతీ. 4319

ఉ. తేజము పెంపులేనికడు ♦ దీనునిహీనుని వేఁడఁబోయితే
నాజికినిట్లనునొక్కరుని ♦ యాలికినిట్లనునొక్కరిట్లనున్

రాజితక్షేత్రశాలినగు ♦ రాయని భావని వేడఁబోయితే
నా జికినిట్లనుకొన్నరని ♦ యాలికినిట్లనఁ గ్రిట్లనున్. 431

ఉ. మాకలికిండి బాపయను ♦ మారుఁడు రంగయ, తండ్రి పోలికే
-క గుణాఢ్యుఁడేలయగు ♦ గాడిదకుండు రంగంబు పుట్టునే
శ్రీకొండ కొంకనక్కకును ♦ సింగము పుట్టునె నత్తకొట్టుకుం
గోకిలపుట్టునే చిలుత ♦ కుక్కకు మత్తగజంబు పుట్టునే.

ఉ. గండరగండఁడిమ్మహిని ♦ కట్టిడిరంగఁడు, జాణుఁడెంతయుం
దండగఁ బెట్ట నేర్చుఁ దుది ♦ దారుణకర్మలు సేయ నేర్చుఁ బె
ద్దొండలనుండు ముండలను ♦ గోరికతో ...యింప నేర్చుఁ గో
దండముఁ జేతఁ బూని రణ ♦ ధర్మముఁ జూపనిదోస మొక్కటే.

క. కలికిండికంగరాజా, కులవృద్ధులు నిన్ను జూచి ♦ గుద్దనుచుఁ గరా
వెలచులకుఁ బుట్టినావా, పలుబీజము కాన రావు ♦ సద్దోషికిరా.

శా. రెండానాల్గు లుసాంప్రదాయకునకున్ ♦ లెక్కింపఁగా నొక్కఁడే
గండా గొండిశిఖండి బండనికితె ♦ క్కాల్ లేని నాల్కల్గదా
చండారాతికులాటవీదహనతే ♦ జస్సాంగఘాటీలస
త్కూండా రాయనిమంత్రి భాస్కరునికిం ♦ దాదండనాథాగ్రిణీ.

ఉ. ఆగవిసీరభ్రచర ♦ ణాహతి దంతము లూడి బోసియై
నేరఁడు రామలింగకవి ♦ నేరిచెఁబో మన ముక్కుతిమ్మన
కూరపదాహతిం దెగిన ♦ కొక్కిరపంటికి దుప్పికొమ్ముఁ బ
ల్గారచియించ నేర్చె రవి ♦ గానని చోఁ గవిగాంచునెయ్యెడన్.

ఉ. బూడిదబుంగవై యొడలు ♦ బోఁడిమి దప్పి మొగంబు వెల్లనై
వాడలవాడలం దిరిగి ♦ వారును వీరును ఛీయనంగ నా
గోడలగొందులం బెనచి ♦ కోయని యూర్చెదు కొండవీటిలో
గాడిద, నీవు నుంగవివి ♦ కావు గదా యనుమానమయ్యెడిన్.

క. వలరాచపనికిఁ గాదా, వెలవెలఁదుక పొన్నసెక్క ♦ విటుఁడు సంహించునో
జల మేల కార్యవాడికి, విలసద్గుణహస్తపాటి ♦ వేంకటమంత్రీ.

క. శిలిబిలి పలుకుల వెలఁదీ, పలుగాకి నకారగుళ్లు ♦ పాలయితిగ దే
యిలలో వైదికవిద్వత్తిలకంబుల కేదిదిక్కు ♦ దెలుపఁగదమ్మా.

క. అన్నాతిఁ గూడవారుఁడవె. యన్నాతినిఁ గూడదనప్పు ♦ దసుగగురుఁడవే
యన్నాతిని పలవారూ, కన్నెక్కటినిబెగాక ♦ కావవపతివే. 43

క. పదివేలమాడలిచ్చినఁ యిదెగొమ్మనియగ్రహార ♦ మిచ్చినఁగానీ
తుదఁబ్రియముఁ జెప్పకుండిన, ముదుగుసుమీగుంటుపల్లి ♦ ముత్తయమంత్రీ.

గీ. ఏమిసేయుదుఁ బెండ్లాము ♦ యేభ్యరాశి, పెత్తితలమండతల్లి వి♦వేకి కాదు
అందుపై నిది నాకాలు ♦ నవిటికాలు, రామకవిగానిబ్రదుకు శ్రీ♦రామరామ.

శా. భూపాలత్వము పక్షిరాడ్ధ్వజమునున్ ♦ భోగీంద్రతల్పంబునున్
గోపాలావళి నెల్లఁ గామకేళికై♦గోవర్ధనం బెత్తు టీ
వ్యాపారంబులు లేవు గాని యిలమా ♦ కూరెళ్లగంగయ్యకున్?
గోపాలత్వము వస్త్రస్ఫురణమున్ ♦ గోపాంగనాకేళియున్
దాపైయున్నవి యెంచిచూడ నితఁడున్ ♦ దైత్యారియంశం బగున్.

మ. అల కైలాసము నందివాహనము కా♦మారిత్వసంపత్తి మి
క్కిలి కన్నుం దలయందుచందురుఁడు కెం♦గేలం ద్రిశూలంబు భో
గులహారంబులు లేవు గాని యిలమా ♦ కూరెల్లగంగయ్యకున్
దేఁ యేరుం గజచర్మమున్ గలిగె నీ♦తండీశ్వరాంశంబగున్.

ఉ. పోఁడిమిమీఱఁ బిన్నప్పుడు ♦ బొల్పుగ మాతపిదండ్రు లిద్దఱున్
వేడుకమీఱ రామకవి ♦ వేదపరుండని పేరు బెట్టఁగా
వాడుక పేరుపోవిడిచి ♦ వాడలవాడలవారు నవ్వఁగా
గాడిదెగుడ్డురాయఁడని ♦ గద్దరి పేరు వహించితిస్థలిన్.

గీ. ఒకటికల్గినవానికిం♦కొకటి లేదు, రెండుగల్గినవానికి ♦ దిండిలేదు
యివియుఁగల్గెనబో నటు ♦ యీవి లేదు, కవులకును గాయకులకేటి♦గౌరవంబు.

ఉ. భూపతిఁ జంపితిన్ మగఁడు ♦ భూరిభుజంగముచేతఁ జచ్చెఁ దా
నాపద నొందినొంది యుద♦యార్కునిపట్టముఁ జేరి వేశ్యనై
పాపముఁగట్టుకొంటిఁ దన♦పట్టివిటుండని చెట్టపట్టి సం
తాపము నొంది యగ్నిఁబడి ♦ దగ్ధము గాకిటు గొల్లభామనై
యీపని కొప్పుకొంటి నృప♦తీ వగ పేటికిఁ జల్లచిందెనన్.

ఉ. ఇంచుక నూడిపోటు సహి♦యించినమాత్రన నంగనాకుచో
దంచితసౌఖ్యకేళి సత♦తంబును గంచుళిగాంచె నాజిని
ర్వంచితతీవ్రబాణనిక♦రక్షతదేహుల కబ్బవే మరు
చ్చంచలలోచనాచకిత♦చారుకుచద్వయసంగసౌఖ్యముల్

క. శీతజలస్నానంబును, భూతలశయనంబు నొంటి♦పూటశనంబున్
నాతిగల బ్రహ్మచర్యము, నాతనిమా పూట గడప ♦ నాశయభూపా. 4348

మ. ధర సింహాసనమై నభంబు గొడుగై ♦ తద్దేవతల్ భృత్యులై
పరమామ్నాయము లెల్ల వందిగణమై ♦ బ్రహ్మాండ మాకారమై
సిరి భార్యామణియై విరించి కొడుకై ♦ శ్రీగంగ సత్పుత్రియై
వరుసన్నీ ఘనరాజసంబు నిజమై ♦ వర్ధిల్లు నారాయణా.

క. బాచీబూచులలోపల, బాచయ్యే పెద్దబూచి ♦ పండ్లుం బానుం
బూచంటె రాత్రివెఱతురు, బాచయ్యను జూచి పట్ట ♦ పగలే వెరతుర్.

క. పిండెంతో నిప్పనంతే, మండలపతియెంతో నాని ♦ మంత్రియు నంతే
గుండెంతో తూనికంతే, మిండనియెంతో వేశ్య ♦ మెలపు నంతే

గీ. వేణికాభారమందుండు ♦ వెఱుకుటాకు, కలికికోడల యెబ్బంగిఁ ♦ గలిగెఁ జెపుమ
పలికి పలికించుకొనుటయే ♦ ప్రాభవంబొ, అత్త నీవిపు వెలిమిడి ♦ యంటు వేమి ?

క. ఆవులవెన్నయు ధరణీ, దేవులపాదములు యతుల ♦ స్పృక్కులు గవివా
చాన్పత్తి వహ్నివాజియు, స్త్రీవదనంబులు గడున్ శు ♦ చిత్వపదంబుల్.

క. తమలము సేయనినోరును, రమణులచను మొనలమీద ♦ తాయని మేనున్
గమలములు లేనికొలనును, హిమధాముఁడు లేనిరాత్రి ♦ హీనము సుమతీ.

ఉ. అంగన లేనియిల్లు చతు ♦ రంగబలంబులు లేనిరాజు ని
స్సంగుఁడు గానిమౌని జన ♦ సమ్మతిలేని ప్రధాని కామినీ
సంగము లేనియౌవనము ♦ శాంతము లేనితపంబు స్త్రీలకున్
ముంగర లేనిభూషణము ♦ మోదమటే మదహంసగామినీ.

ఆ. పసపుచాయ చెడును ♦ బానిసచేతను, విడెము చెడును ధరణి ♦ విప్రుచేత
విషయభోగ మెల్ల ♦ వెలమలచేఁ జెడు, జడుపు చెడును వైశ్య ♦ జాతిచేత.

క. గూఢార్థము ఘనుఁ డెఱుఁగును, మూఢుండే మెఱుఁగు రతికి ♦ మొనసిన వేళన్
గాఢాలింగన సౌఖ్యము, ప్రౌఢాంగన యెఱుఁగుఁగాని ♦ బాలే మెఱుఁగున్.

క. మూఢుం డెఱుఁగునె సత్కవి, గూఢోక్తుల సారమెల్లఁ ♦ గోవిదుని వలెన్
గాఢాలింగన సౌఖ్యము, ప్రౌఢాంగన యెఱుఁగుఁగాక ♦ బాలే మెఱుఁగున్.

ఉ. కోతియునై శివంబెసఁగి ♦ గుండములోఁబడి నిప్పుద్రొక్కి త
ర్వాతను పచ్చికందదని ♦ వారుణిఁద్రాగి యుమాద మెత్తి పెన్
భూతము సోఁకి తామసము ♦ బుట్టి చిటుక్కునఁ దేలుకుట్టితే
యేతెఱఁగౌనో యట్లు గుణ ♦ హీనుని వీనుఁడు వేఁడఁబోయినన్.

చ. తెలియనివన్ని తప్పులని ♦ దిట్టతనాన సభాస్థలంబునన్ 4349
బలుకఁగ రాదుకోరి పలు ♦ మాఱుపిశాచపుపాడుగట్టు నీ

పలికిననోటఁ గుమ్మరపుఁ ♦ బావ్వ మెఱుంగక పెద్దలైనవా
రల నిరసింతురా వినుమ ♦ రా సరసా విరసా తుసా భుసా. 4850

ఉ. నాకు గుణంబు లేకను మ ♦ నంబునఁ దైవముఁ గొల్వలేక నే
లోకులవారిచింతలకు ♦ లోలుఁడనై కులకాంతమానియున్
జేకొనివారకామినుల ♦ చెంతనుఁ జేరి ఫకీరునైతి నే
డీకలిసానిపొందు లిఁక ♦ నెన్నటి కొందఁగనీకు దైవమా.

క. జగములు వణఁకు నొకతెకు, నగణితముగ నిద్ధమైన ♦ నంబుధులింకున్
ముగురాడువాండ్రు గూడిన, సుగుణాకర పట్టపగలు ♦ చుక్కలు పొడుచున్.

ఉ. కోమటి కొక్కటిచ్చి పది ♦ గొన్నను దోసము లేద యింటికిన్
నేమమెఱింగి చిచ్చిడినఁ ♦ జెందదపాపము వాని నెప్పుడే
నేమఱుపాటునన్ మఱియు ♦ నేమి యొనర్చిన నెగ్గు లే దిలన్
వేములవాడభీమకవి ♦ వేదవరుండనుమాట నమ్మఁడీ.

చ. గొనకొనిమర్త్యలోకమున, గోమటిపుట్టఁగఁదోడఁబుట్టెబొం
కును గపటంబు లాలనయుఁ ♦ గుత్సితబుద్ధియు రిక్తభక్తియున్
జనిమిరిమాటలున్ బరధ ♦ నంబును గ్రక్కున మెక్కఁజూచుటల్
గొనుటయు నమ్మటల్ మిగులఁ ♦ గొంటుతనంబును మూర్ఖవాదముల్.

క. రతిలేకయె చెడు నంగన, రతిగల్గినఁ జెడును వాజి ♦ రత్నము ధరలో
నతిరతులఁ జెడును పురుషుఁడు, గతియురతియు లేక చెడును ♦ గజము ధరిత్రిన్.

క. కవితాకన్యరసజ్ఞత, కవికన్న రసజ్ఞుఁ డెఱుఁగుఁ ♦ గవి యే మెఱుఁగున్
నవలాసురతోత్సవపసు, ధవుఁ డెఱుఁగును గాక కన్న ♦ తండ్రి మెఱుఁగున్.

గీ. వ్యాసనారదు లొక్కొక్క ♦ వాసియందు, పాండుపుత్త్రులొక్కొక్క ♦ పట్టియందు
చంద్రదేవేంద్రు లొక్కొక్క ♦ చర్యలందు, వాలిసుగ్రీవు లొక్కొక్క ♦ వావియందు
దిగువతిరుపతికోనేటి ♦ తీరమునను, కాంపురంబుండు వైష్ణవా ♦ గ్రిణులుమణులు.

చ. సరసుఁడు గాఁడొ? జాణ! రతి ♦ సంపద లేదొ? సమృద్ధి! రూపమో
మునిజయించు మోహ? మన ♦ మానమె! యిన్నియుఁ గల్గ జారవై
తిరిగెద వేల జాల? ఘృత ♦ ధీరవు ప్రౌఢవు నీవెఱుంగవే
నెరగృహమేధియన్ పలుకు ♦ నీచము దోఁచెఁ గొఱంత దే సుమీ.

ఉ. కోపము నాపయిం గలిగెఁ ♦ గోమలి నేనిఁక నేమి సేయుదున్
బ్రాపగుఁగాక నీకదియుఁ ♦ బల్మఱు నేనిడినట్టిముద్దులున్

గోపము లేనివేళ నొనఁగూర్చినవాడుక వుంగిలింతలున్
నాపయిఁ బ్రాఁకువేయు మిఁక నాకును నీకును జెల్లె నేటితోన్. 4356

చ. చతురులలోన నీవు గడుజాణ వటంచును నేను గౌఁగిలిం
చితి నిటు మాఱుమోమిడఁగఁ జెల్లునె యో రసికాగ్రగణ్య యు
ద్ధృతమగునట్టిబంగరపు బొంగరపుం గవఁ బోలు నీ కుచ
ద్వితయము గొమ్మనాటి యల వీఁపున దూసె నటంచుఁ జూచితిన్.

ఉ. సానికిఁ దల్లియున్నఁ గలశంబునకుం బెనుచిల్లియున్న మం
చానకునల్లియున్నఁ గడు జారశరీరికిఁ బొల్లియుండినన్
మానక శ్రాసనవ్యథలఁ జొక్కెడువానికిఁ ద్రాగువానికిన్
బూనిపఠుండు వానికిఁ గనుంగొనువానికి సౌఖ్యమున్నదే.

ఉ. నల్లని దేమది ? చెరి ! 'మృగనాభిర గొల్లడ !' 'దాన్ని దిందురా ?'
'అల్లటుగాదు, స్త్రీలు చనులందునఁ బూతురు !' 'పూసినంతనే
జల్లనఁ జేపువచ్చెఁ దెగజాఱునఁ ! కాదు సుగంధమబ్బ' 'మా
పిల్లకు కాస్తపెట్టు' మన బేరియుఁ గస్తురి మూసెఁ గ్రిక్కునన్.

గీ. కాలకంధర విశ్వేశ గరళకంఠ, గరళమును దిన్న నీనోరు కనరుదీర
వేములూరిచకోరాక్షి వెలమయువతి, పనసతొనవంటిమోవిఁ జుంబనము జేయుఁ

చ. గొరిజల మేఁకపోతులను గొఱ్ఱెపొట్టేళ్లను గోడిపుంజులన్
బరిపరివిధులం దిరిగి భక్షణ జేసెద వింతెగాని నీ
చరణములంటరానియల చాకలదాని...రోమముల్
బెఱుకఁగలేవు నీవునొక భీకరమూర్తివె కాళికేశ్వరీ.

ఉ. భూతలమందు బ్రహ్మకు నపూజ్యత గల్గెను రెంటమాఁట భా
గోతులబుచ్చిగానికి ... .నేయఁగ నేరనందుకున్
శీతకరంగ నేత్రియగు పెండెలనాగి......సం
ఘాతముజేసినందుకును గంగిని వల్వొనరించినందుకున్.

గీ. విజయరామమహారాజ వీరుఁ డేల్పు,పట్టణము లిఖించె రాజుభూపాలరాజు
కనమమాట లిఁకేమి యా కాలమునను, పుత్తెనవ్వెను పులిగుడ్డ గొత్తెకటచె.

మ. సమరక్షోణిని కృష్ణరాయలభుజాశాతాసిచేఁబడ్డదు
ర్మదదోర్దండపుళిందకోటియవనవ్రాతంబు నస్త్రాన్వమా
ర్గమునన్ గాంచి శరాసహో హరిహరంగాఖ్యాబుభుఘోడాకితే
తుమికీబాయిలబాయిగేమలికియుం మర్ మింటికిం బోవుచున్. 4367

క. సర్వజ్ఞనామధేయము, శర్వునకే రావుసింగ ♦ జనపాలునకే
యుర్విం జెల్లును దక్కొరు, సర్వజ్ఞుండనుట కుక్క ♦ సామజ మనుటే.

క. ఆనాఁటియగ్రహారము, లీనాఁటికి గండ్రెడి కాయె ♦ మీపని వేరన్
మానాఁడు మాన్యమాయెను, నానాటికి శిఖలు ♦ నాగంబోట్లూ.

క. తింగాలగుర్విసెట్టికి, గంగాధరు డేమి వ్యాప్తి ♦ గల్పించెనతా
బంగారువంటికోమటి, సంగీతముచేత బేగ ♦ సారము లుడిగెన్.

క. అంగీలుపచ్చడంబులు, చంగావిమెఱుంగుసేలు ♦ సరిగంచులమేల్
రంగులముప్పటులైనయు, గొంగడిసరిఁ బోలవన్న ♦ గువ్వలచెన్నా.

క. వెలయాలు సుతుఁడు నల్లుఁడు, నిలపతియును యాచకుండు ♦ నేవురు ధరలోఁ
గలిమియు లేమియు నెఱుఁగరు, కులపావనమూర్తివన్న ♦ గువ్వలచెన్నా.

చ. గుఱువులరాక దాసిప్రసూతి ♦ గట్టిపుఁదాడియావుపాలవెల్లువల్
పొరుగున నప్పుబాధ చెవి ♦ పోటును దొమ్మరులాట తింటిలో
వరసతిగర్భవేదన వి ♦ వాహము పితృల యల్లునల్కయున్
గఱవు దరిద్ర మార్దికము ♦ గద్దె నొకప్పుడు కృష్ణభూవరా.

క. దేవాసురులబ్ధిఁదరువ, నావిర్భూతమయి హాల ♦ హాల మపుడు మహా
దేవునకున్ భీతిలి కాక్రావులపతి నూతులందు ♦ డాఁగెను జుండీ.

క. వగ మాన్పి యర్థి కీయని, మగముండకు మీసమేల ♦ మఱి మూతిపయిన్
తెగగొఱుగఁజూతు మంగలి, రగడొందగఁ గీర్తికాంత ♦ రాయనిబావా.

చ. ఈలిమిరిచెక్కయున్ మిగుల ♦ నుక్కయుఁ జప్పనిరొట్టెముక్కయున్
మలినపుగుడ్డయున్ నులక ♦ మంచపుఁగుక్కియుఁ జీకటింటిలోఁ
దలఁచినరోతవచ్చు నొక ♦ నాఁటిసుఖంబొకయేటిదుఃఖమా
పలివెలవారకామిమల ♦ పంచలకుం బడివేలదండముల్.

ఉ. మొల్లసుగంధికూఁతురది ♦ ముంగిటనున్నది దానిఁజూడు నే
నెల్లవిధంబులన్ రతుల ♦ నేలెడుదానను ననుఁజూడు ము
త్ఫుల్లసరోజనేత్రివర ♦ పుత్రికపుత్రికదానిఁజూడు నా
కల్లుఁడ వయ్యెదో? మగఁడ ♦ వయ్యెదవో? మనుమండవయ్యెదో.

ఉ. మొల్లసుగంధికూఁతురది ♦ ముంగిటఁ గంటిని దానిమాన; నీ
వెల్లవిధంబులన్ రతుల ♦ నేలెడుదానవు నిన్నుమాన; ను
త్ఫుల్లసరోజనేత్రివర ♦ పుత్రిపుత్రికదానిమాన నే
నల్లుఁడనయ్యెదన్ మగఁడ ♦ నయ్యెద నీమనుమండనయ్యెదన్. 4378

క. పదివేలు సంపెకిచ్చియుఁ, దని నొక్కని కీయమన్న ♦ దొరకవు కీర్తుల్
పది వేలునోములనోఁప, వదలదె యొకరంకువంక ♦ వన్నియ సుంకా.

క. పెక్కువు లిమ్ముచో నొక, బక్కవిసుండె నేని ♦ శాఁడికిఁ గలవా
పెక్కుడొర లిమ్ముచో నొక, కుక్కలకొడుకీయకున్నఁ ♦ గూటికిఁ గలవా.

మ. కొలిచేటిక వగఁ దేక నే యడిగితే ♦ కోపించుటే తేక నే
చెలులన్ మెచ్చుటకోక నే విభవముల్ ♦ చేకూర్చుటల్ రాక నే
బలవంతుండ్లనుఖాక నే సతి నైచెమన్ ♦ బ్రాణేశుఁ డైకోక నే
జలదశ్యామల శంఖచక్రధర కృ ♦ ష్ణా యాపదుద్ధారకా.

ఉ. అన్నటు తీయఁడేని సభ ♦ నాతఁడెపో పెనులోభి యన్న యా
మున్నొకరెండు కొమ్మలును ♦ దోఁకయు లేమిని మొండియున్న యా
మున్నతొ మున్న రెన్నరను ♦ మున్నదు గాముఁ గంగలమ్మకో
మున్నెడు వారియిండ్లఁ జెడ ♦ మున్నెడు మున్నర యెంచి చూడఁగన్.

ఉ. ఊరక నల్లిగడ్డలకు ♦ గుమ్మడి పిండెకుఁ జల్లనీళ్లకున్
నాలుకఁ గట్టెపుల్లల క ♦ నాథలకుం గృతులీయ రోసి యా
భారతి పోయి లక్ష్మికి ను ♦ పాయము జెప్పెను కైతకూటికిన్
జేరక యమ్మ నేఁ బడిన ♦ చిక్కులు పెక్కులు నిక్క మిక్కుతల్.

ఆ. కవులు పొగడు వేళఁ ♦ గాంతలు రతి వేళ, సుతులు ముద్దు వేళ ♦ శూరవరులు
రణము సేయు వేళ ♦ రాకొట్టి పిలుతురు, పాడి యదియె మిగుల ♦ భజన కెక్కు.

క. ఏపొరసనఁ జాబేలన, నాముఁగిటి కేలరాడు ♦ శరహరి పిన్నా
రాముని ముమ్మారంపితిఁ, బ్రేముంబున బుద్ధిఁ జెప్పి ♦ పిలువ వెకలికి.

క. నక్కలు బొక్కలు వెతకును, నక్కఱతో నూరఁ బంది ♦ యగడిత వెతకున్
గుక్కలు చెప్పులు వెతకును, తక్కిడి వాలంజెకొడుకు ♦ తప్పే వెతకున్.

సీ. తలిరాకుడాలు కఁ ♦ దర్పణాశ్వస్యముల్, డాలుచు పాలు జెం ♦ డాలు గాఁగ
తేఁటిఝుంకారముల్ ♦ తోఁట వేలుపుబోండ్లు, వాయించు వీణార ♦ వములు గాఁగ
వనదీ గబారులఁ ♦ తను కేళిఁ దేలు చేల్పుల తొంగులూగున ♦ యొయ్యాలలు గాఁగ
చలితప్రసూనముల్ ♦ ఛత్ర కాంతులు వీచు, మేలైన పూసుర ♦ టీలు గాఁగ

గీ. చెలఁగు చేఁబోలు తాణాక ♦ చేరిలోని, పూలతోఁటలఁ గని వీనిఁ ♦ బోలుతరులు
పందనము నందు వేయుఁబు ♦ రందరుండు, కల్పనము సేయ నవికల్ప ♦ కంబులయ్యె.

ఉ. పెండెలనాగి చెక్కెటును ♦ బెద్దకటిస్థలి గంగి గుబ్బచ
న్గొండలనుండు రామకవి ♦ కుంజరుహస్తముఁ గ్రిందు సేసెగా

పండక బంటుమిల్లియది ♦ బాగుగఁబండినరావుధారుణీ
మండలనాథువంటికసు♦మాలపుదాతలవేడనిచ్చునే.

ఉ. రొక్కములేకఁగాదు మది♦గోపియుఁగాదు మహోగ్ర కాంతకుం
దక్కియుఁగాదుచెప్పెద య♦థార్థపుసంగతిఁజిత్తకార్తిలోఁ
గుక్కలరీతి నొక్కవెల♦కోమలికై పదిమందిచేరినన్
జిక్కులనేకముల్ గలిగి ♦ సీయనిపింప విరక్తిఁ జెందితిన్.

క. శివుఁడద్రిని శయనించుట, రవిచంద్రులు మింట నుంట ♦ రాజీవాక్షుం
డవిరళముగ శేషునిపై, బవళించుట నల్లిబాధ♦పడలేక సుమీ.

క. క్షురకర్మం బాయుష్కర్మము,బరబగతుని గిరుననుచు ♦ బ్రాహ్మలుతమలో
గొరిగికొనితీర్థమాడుట, మఱచిరి మంగలులనోట ♦ మట్టినిగొట్టన్.

క. తనయూరలిచక్కఁదనమును, తనతప్పును పరునితప్పు ♦ తనయుని దుడుకున్
దనసానికవితగుణమును, గనఁజాలినవాని భువినిఁ ♦ గనఁజాలుదుమే.

క. వంకాయవంటికూరయు, లంకాధిపువైరివంటి ♦ రాజుం గలఁడే
శంకరునివంటిదైవము, పంకజముఖి సీతవంటి♦పణతులు గలరే.

సీ. భావింపదేవకీ♦దేవి మాయత్తమ్మ, మామామ వసుదేవ♦మాన్యుఁ డమ్మ
బలభద్రమూర్తి మా♦బావగావలెనమ్మ, కొమ్మ రేవతి తోడి♦కోడలమ్మ
సకియరుక్మిణి మాకు♦సవతి యేర్పడెనమ్మ, తగఁ బంచశరుఁడె మా♦తనయుఁ డమ్మ
గురువరోసాత్యకి ♦ మఱఁదిగావలెనమ్మ, యలసుభద్రిము మాకు ♦ నాఁడుబిడ్డ

గీ. ఇందఱున్నారు నున్నందు♦కేమిఫలము, కలిమిబలఁగము సకలభో♦గ్యములు గలవు
ఎన్నియున్నను నింతుల ♦ కెందుకమ్మ, ప్రాణనాథుండు తన్నాదఁ♦బాయుచున్న

క. చీఁపరపాఁపరతీగల్క, జేఁపలబుట్టల్లినట్లు ♦ చెప్పెడునీయా
కాఁపుకవిత్వపుమాటలు,బోఁపనక వినరుని చెవికి ♦ బ్రిమదం బిడునే.

క. తువ్వాఁట బాబాతలపై, పువ్వాఁట జాబిల్లివల్వ ♦ బూదఁట చేదే
బువ్వాఁట చూడఁగను హుళ్ళిక్కవ్వాఁట యరయంగనట్టి ♦ హరునకు జేజే.

ఆ. నాఁకివానితోడ ♦ జగడాలు పడలేక, సిరిగలాఁడు పట్టు ♦ చీరగట్టె
శివుఁడు తోలు గప్పె ♦ సీ యని మదిరోసి, భైరవుండు చీర ♦ పాఱవైచె.

సీ. కెమ్మోవిపానకఁ♦బిమ్ముగావలెఁగాని, తాఁబూలమున నేమి ♦ తనివిదీరు
మిడి...... ♦ముడిసడల్చినఁగానియుత్తరాల్ విడవేయ ♦ నుడుగునెతమి
మేనినెత్తావిగ్రో♦మ్మినపోయియగుఁగాని, పెనులవందరుఁబూయఁ ♦ బ్రీతియగునె
వలరాచకేళిలో ♦ పలిమాటలేగాని, ముద్దుమాటలు మోహ ♦ ముడుపఁగలవె.

గీ. కాయఖర్జూరఫలరక్తి సఖ్యపాయిఁగను నేఁ వాంఛయుండిన మనసు దా♦పంగ నగునె
యింతయలుకాని...... జే♦రించువేగ, సూనశరకార్ముకోద్భ్రగంత ♦ సుగుణకాంత.

ఉ. లింగనిషిద్ధుఁ గల్వలచె♦లింగని మేచకకంధరుం ద్రిశూ
లింగని, స్ఫంగతాళిలవ♦లింగని, కర్దమదూషితస్మృణా
లింగని, కృష్ణచేలుని, హ♦లింగని, నీలకచన్ విధాతృ నా
లింగని, రామలింగకవి♦లింగని కీర్తి హసించు దిక్కులన్ 4398

క. పుండాకోరులవిత్తము, దండుగ లమ్ముఁ దస్కరులకుఁ ♦ దద్దయు వేశ్యా
రండలకు శాకఁ జూడఁగఁ, బండితులకు సత్కవులకుఁ ♦ బ్రాప్తి యొకప్పుడున్.

ఉ. బంగరుబొంగరాలు కుచ♦భారము తెన్నుఁగ భీతచిత్తసా
రంగము వంటి నేత్రములు ♦ రాకసుధాంశునిఁ బోలు మోముతో
నంగజకేళికిన్ జరుప♦లాంగన యుండఁగ జారచోరవా
రాంగనలందు బుద్ధి కమ♦లాసనుఁ డిచ్చుట కేమి హేతువో.

ఉ. బంగరుబొంగరాలు కుచ♦భారము తెన్నుఁగ భీతచిత్తసా
రంగము వంటి నేత్రములు ♦ రాకసుధాంశునిఁ బోలు మోముతో
నంగజకేళికిన్ జరుప♦లాంగన నాథునిఁ గూడుచోట సి
గ్గొంగఁ దభీతి తత్ఫలముఁ గలుగఁ ♦ గోరిక దీరదు జారకాంత యు
ప్పొంగుచు మర్మ మిచ్చి రతి♦భోగము సల్పును దావఁ జేసి యా
య్యంగనఁ బొందుఁ గోరి విటు♦లై చరియింతురు పూరుషుల్ ధరన్.

— విచిత్రవివాహము. —

సీ. పెండ్లిపేరంటాండ్రు ♦ పెనుకానుకల కేడ్వఁ, బాజాభజంత్రీలు ♦ పస్తు కేడ్వ
రాజబంధువు లంత ♦ రంకు ముండల కేడ్వ, బాజాలు వెలఁదులు ♦ పసుపు కేడ్వ
వచ్చిపోయెడువారు ♦ పక్కలాకుల కేడ్వఁ, గుగ్గిళ్ళకై పెండ్లి♦గుజ్జు మేడ్వఁ
బల్లకీబోయలు ♦ భత్త్యాలకై రేడ్వఁ, బలుపురోహితుఁడు నే♦బులకు నేడ్వ
పోకతిరూకల ♦ కాడుబిడ్డలు నేడ్వఁ, గుజ్జువాండ్రిందఱుఁ ♦ గూటి కేడ్వ
అల్లుఁ డనాథయం♦చత్తమామలు నేడ్వ, నట్టింబుకై గారి♦కరణ మేడ్వ
పెద్దమగండని ♦ పెండ్లికూఁతురు నేడ్వ, పిల్లచిన్నదటంచుఁ ♦ జనిమి యేడ్వ

గీ. చాల్పుగా నిన్ని యేడ్పుల♦సాగెఁ బెండ్లి, సంసతాఖ్యాతి లోపల♦విరసముగను
నల్లి వేగయ్యొచేసెయా♦నాటి కహహ, కర్మ నులము జన్మించి ♦ గుములు నవ్వ. 4402

వైదికులు.

ఉ. నీళ్లకు నిత్తురోళ్లకును • నేతికరుళ్లకు దొడ్డయుత్తరేన్
వేళ్లకు దర్భముళ్లకును • వేదపునోళ్లకు సన్నకుట్టువి
స్తళ్లకు రావిపేళ్ల కని • శంబును మళ్లకు పప్పుగూరప
చ్చళ్లకు రాగిబిళ్లకును • సంతస మందుదు రాంధ్రవైదికుల్.

ఉ. లేచెను రెండు రెండనిన • లేచినవారయినం దటాలునన్
పోవరు పోవుమన్ నిలిచి • పోదుము పోదుము త్రోయకుండటం
చీవరు సంగ్రహాన్నకలయింతురు బెండిలిలో సదస్యసం
భావనవాఁడు చూడవలె • బాపనసాముల సాము లన్నియున్.

నియోగులు.

సీ. మెళిపెట్టివిడిచిన • మీసాలపై గొప్ప, నిమ్మకాయలు రెండు • నిలుపవచ్చు
చేటగాఁ దెల్లఁగా • దెగగాలులం కాకు, పొగచుట్టజుంజురు • బోల్పవచ్చు
నదుట్ఫిరెడ్డిగా • లిడి రచ్చదీప్చుచో, సివిలుజడ్జిలని • చెప్పవచ్చు
సమగాఁ బోసఁగించి • నొసటఁబెట్టినబొట్టు, లాక్షా ఊప్పని • యూదవచ్చు.
గీ. నడినడిగఁ జిన్నవాడైన • వడుగువాఁడు, తడబడుచుఁ జెప్పుకొన్నట్టి • తప్పుసంధ్య
ముక్క నాలుగునిముషాల • ముగియవచ్చు, ఖలిగయునవచ్చు లౌకిక • బ్రాహ్మణులను.

పొగాకు.

క. ఖగపతి యమృతము తేగా, భుగభుగమని పొంగి పొరలి • భూస్థలిఁ బడఁగాఁ
బొగచెట్టై జన్మించెను, పొగఁద్రావనివాఁడు దున్నపోతై పుట్టున్.

క. మీరున్ బొగఁద్రాగుదురా, వారిజభవవామదేవ • వైకుంఠపతీ
మోరీ నారద వినరా, యీరేడుజగంబులకును • నిది ముఖ్యమురా.

క. పొగఁద్రాగి తొల్లిభీముఁడు, పొగ రణచెన్ గురుబలంబు • భుజశక్తి మెయిన్
బొగద్రాగక దుర్యోధనుఁ డిగిలెఁ జెను రణమునందు • నీహా యనాచన్.

క. రావణయుద్ధములోపలఁ, బావనుఁడై లక్ష్మణుండు • పడి మూర్ఛిల్లన్
ఈవలఁ బొగచెట్టుండఁగ, నావల సంజీవి కేల • నరిగిరి చెప్పుమా ?

చ. ధరణితలంబునందుఁ బొగఁ • ద్రాగరు వైష్ణవులెల్లఁ ద్రాగిరో
తిరువణిపెట్టెలోపలను • దేవునిసన్నిధినుండుఁ గట్టిగా
కురుచపొగాకు దీసికొని • గ్రుక్కెడు గ్రుక్కెడు మెల్ల మెల్లనే
మరుగుననుండి త్రాగెదరు • మాన్యులు గానిజీయరెల్లన్.

క. పొగఁ ద్రాగుచు ముక్కుబ్రదుకును, బొగ్గుండంగా నీవితేని ♦ భూపతి బ్రదుకున్
వగ లేని వేశ్య బ్రదుకును, తగులాటము దాని బ్రదుకు ♦ దండుగ సుమ్మీ.
తే. పొగచుట్టను సతి మోవికి, నగణితముగ నీళ్ల బావి ♦ కమృతంబు నమం
దగని చిత్తము లేదని, ఖగవాహనుతోఁడు గాఁగ ♦ కంఠుఁడు వలికెన్.
క. పీకపొగ యమృతసారము, చేకొని పొక్కిట్టి ముక్కలే ♦ చెప్పం దరమా
వాకొను వ్రబ్చరాదు ధుడుగుడి, యూతున బొగ ద్రాగువాఁడు ♦ యజుండో హరుఁ
క. రావాఁపఁ బొగ ద్రాగినఁ, గోపలవైకుంఠ మనుచుఁ ♦ గృష్ణుఁడు పలికెన్
ఆవేళ బ్రహ్మ యూరక, నేతేగము శంకరుండు ♦ విహితము జేసెన్.
చ. పదపడి ధూమ్రపానమున ♦ ప్రాప్తము లౌఁ బదుమూఁడు చేటులున్
మొదటను ధనంబు పోవుట న ♦ పుంసకుఁ డౌట విదాహ మౌటయున్
పెదవులు జాతిహీనులనా ♦ వేడుట తిక్కెటి చొక్కటుల్ కుచేల్
సోదలుట కంపు వేయుట క ♦ శిల్ దొలఁగింపుట తిమ్మ పట్టుటల్
పెదవులు నల్లనై చెడుట ♦ పెద్దవు లోఁగుట బట్ట కాలుటల్.

నస్యము.

చ. బలువగు శీర్ష వాతమును ♦ బాపఁగఁ జాలెడు పొడ్మ నందు భూ
తలమున నౌత్తి వాతలను ♦ దద్దయు యాచన స్నేహ మొట్టిదియౌ
పలుకఁగ సర్వలోకజు ♦ లక్ష్యము సంజీతమానసీయమై
చెల్వగఁ గఁ ధూమ్రపత్రములఁ ♦ జేసెడి చూర్ణము వర్ణనార్హమౌ.
ఉ. నస్యము శీతమత్తగజ ♦ నాశన హేతు విచారధీరపం
చాస్యము సుప్తతోగనిజ ♦ దాంధతమఃపటు లాక్షబింబ సా
దృశ్యము వేదశాస్త్రపఠి ♦ తోత్తమ ఖండిత వాగ్విలాస సా
రస్యము సర్వలోకజన ♦ రంజన దాస్యము రాజవశ్యమున్.

సీ. ఎకువైన చోఁ దన ♦ ముదకరీంద్రము డిగ్గి, స్నేలూత మొసఁగి యొ ♦ క్కింత గొనియె
మనుచరిత్రంబందు ♦ కొను వేళఁ బురమేఁగఁ, బల్లకి తన కేలఁ ♦ బట్టి యెత్తె
బిరుదైన కవి గండ ♦ పెండేరమున కీవె, తగుదని తానె పా ♦ దమునఁ దొడిగె
గోకట గ్రామాద్య ♦ నేకాగ్రహారము, లడిగిన సీమల ♦ యందు నిచ్చె
గీ. నాంధ్రకవితాపితామహ ♦ యల్లసాని, పెద్దనకవీంద్రయని నన్నుఁ ♦ బిలుచునట్టి
కృష్ణరాయలతోఁ దివి ♦ కేఁగలేక, బ్రదికియున్నాఁడ జీవచ్ఛ ♦ వంబ నగుచు.
సీ. కాశికా విశ్వేశుఁ ♦ గలిసె వీరారెడ్డి, రత్నాంబరంబులే ♦ రాయఁ డిచ్చుఁ
గైలాసగిరిఁ బండె ♦ మైలారువిభుఁ డేగె, దినవెచ్చ మేరాజు ♦ దీర్పఁ గలఁడు

రంభాకీ గూడెఁ దెనుంగు♦రాయరాహుత్తుండు, కస్తూరి రంగ జూఁ ♦ బరిస్తుతింతు
స్వర్గస్థుఁ డయ్యెనిఁ♦సన్నుతుం శ్రీపతి పేరు, పాత్రాన్న మెవ్వాని♦పంక్తిఁ గలదు

గీ. భాస్కరుండు మున్నె దేవుని♦పాలి కతిథి, సాయంగంబున నింక సుంతయుఁ♦గన్నమను చు
దివిజకవివరుగుండె యదల్ ♦ దిగ్గురనఁగ, నరుఁగుచున్నాఁడు శ్రీనాథుఁ♦డమరపురికి.

సీ. గడియలోపలఁ దాడి♦కడఁగి ముత్తువిలాగాఁ, దిట్టినమేధావి ♦ భట్టుకంటె
రెండు గడెలఁ బ్రహ్మ♦దండిముండ్లన్నియు, దుల్లఁ దిట్టిన కవి♦ తుమ్మకంటె
మూఁడు గడెలఁ గూఁదా♦ మొనసి యెత్తిన గండి, పగులఁ దిట్టిన కవి♦ భానుకవికంటె
అఱజాములోపలఁ ♦ జెఱువు నీ కింకంగఁ, దిట్టిన బడబాగ్ని♦భట్టుకంటె

ఆ. నూఱు గోడి శేష ♦ నోప్పదు శేపితిలుంపఁ, గ్రమ్మరింపశక్తి♦గలుగు నాకు
వట్టి ప్రూనఁ జిగురుఁ ♦ బుట్టింపఁగిట్టింప, విరుద వేములాడ♦భీమకవిని.

క. దూరానఁ శతురుఁ డుండిన, వేతాళవిమాతురంబు ♦ వెదుకఁగ సేలా
ధ్యాతింటను తాఁ పెట్టిన, పేరణగును వాని యింటఁ ♦ బీనుఁగు వెళ్లన్.

క. అకచటతపయశవర్గులు, ప్రకటితముగ బలుతలగిరుల♦పదకొండింటన్
వికటించక కవి చెప్పిన, నకటా పడి జావకుండ ♦ నజుఁడో హరుఁడో.

చ. హయమది సీత పోతనను♦ధాధిపుఁ డారయ రావణుండు ని
శ్చయముగ సేమ రాఘవుఁడ ♦ జాహ్నవి వారధి మాయఁ దంటవా
ప్రియుతనయుండు సింగన వి♦భీషణుఁ డాగుడిమెట్టులంక నా
జయమును పోతరక్కసుని♦చావును నేఁడవనాఁడు చూడుఁడీ.

క. కాటికి గట్టెలు జేరెను, యేటావలనక్కలెల్ల ♦ నేమవదోదఁ గన్
కూటికి కాకులు జేరెను, లేటవరపుపోతరాజు ♦ లేడా! లేడా? 4426

క. నాఁటి రఘురాముతమ్ముఁడుం, పాటిగ సంజీవిచేత ♦ బ్రదికెసరీతిన్
గాటికిఁ బోనీ కేటికి, లేటవరపుపోతరాజ ♦ లెమ్మా లెమ్మా.

క. సాళువ పెదతిమ్మమహీ, పాలుండిదె వచ్చె నిటఁకు ♦ బద్యము వ్రాయన్
గేలను లేదా కొక్కటి, తాలము మత్తునియశాచు ♦ ధరమైఁ బుత్రమా.

ఆ. పూతపాటి వెంక ♦ పుక్కలుదినుకంక, తేనిపోని శంక♦మానుపింక
ముఖముఁ జూడఁగుంక ♦ ముండవనెడుశంక, నాకుఁ దోచెఁ జంక♦ వాతపింక.

సీ. ఊరుపేరు మరేని ♦ యుత్తరంబుల నుత్తమముల పేర వ్రాసెడు♦ఖలగుణుండు
కనికరంబున సదా ♦ తన మేలె కోరు సజ్జనుల దూషించుమ♦జ్జనవతుంతు
అన్నవస్త్రము లిడి ♦ తన్నుఁ బెంచినవారి, కపకృతిఁ జింతించు ♦ నధముతముఁడు
అనువు కాండ్రసమాపు♦నాలోచనంబున, నిరతంబు జరియించు ♦ దుర్విశీలుఁడు

గీ. ఢక్కసెల్లెండ్రఁగొట్టెను ♦ మొక్కలీఁడు, తమ్ములకుఁ గీడొసర్పంగఁ ♦ దలఁచున
తిన్నయింటను వాసాల ♦ నెన్నుమనుఁడు, కల్గఁడు మాపట్టణంబున ♦ ఖలుఁడొక

గీ. న్యాయమదిసున్న గౌరవం ♦ బసలె సున్న, వితరణయుసున్న సద్విద్య ♦ పెద్దసున్న
సుకృతగుణములు మతియును ♦ సున్న వీని, కాయు వెంతయుఁ సున్న గా ♦ నధికమ

క. పొట్టకు నొక కడి యన్నము, గట్టఁగ నొక బట్టయైనఁ ♦ గనఁజాలక దా
నెట్టిమహాధ్వంసమఁ డిల, గిట్టును కొన్నాళ్లలోనఁ ♦ గ్రిమిభక్షకుఁడై.

క. ఆరింటిలోన "తా" యిడి, వారక పద్యంబుఁ జెప్పి ♦ పాపాత్ముని యా
క్రూరుని గాఁటికిఁ బంపెద, ధారుణిఁ బ్రజ లెల్లఁ గడు ము ♦ దంబును జెందన్.

చ. ఒకనికవిత్వమం దెసయు ♦ నొప్పులు తప్పులు నాకవిత్వమం
దొకనికిఁ దప్పుపట్టఁ బని ♦ యుండదు కాదని తప్పు పట్టినన్
మొకమటు క్రిందుగాఁ దివిచి ♦ ముక్కలు వోవ నిసుంపకత్తితో
సికమొదలంటఁ గోయుదును ♦ జెప్పునఁ గొట్టుదు మోము దన్నుదున్.

సీ. కాఁగటఁగదియుచోఁ ♦ గాయపరిభ్రాజిత, కంపగాదిది ముండ్ల ♦ కంపగాని
కావిచక్కెరమోవి ♦ గడుమువేళల లత, కూనగాదిది యేపి ♦ కూనగాని
స్తనసఖక్షతములు ♦ సల్పువేళల, గల్వఁ, కంటిగాదిది యొక్కు ♦ బంటిగాని
ఘనమూగాసుఖకేళిఁ ♦ గలయువేళల వెల, యాలుగాదిది యొజ్జ ♦ తేలుగాని

గీ. దీనితోడను......గూడు...కోత, కుండుగానిమహారసి ♦ కుండు గాఁడ
టంచు విఖ్యాతిఁగాంచె నీ ♦ యతివమిగుల, రసికజనులార సద్గుణా ♦ రాధ్యులార

సీ. రాజనందనరాజ ♦ రాజాత్మజులు సాటి, తలఁపనన్నయవేమ ♦ ధరణిపతికి
రాజనందనరాజ ♦ రాజాత్మజులు సాటి, తలఁపనన్నయవేమ ♦ ధరణిపతికి
రాజనందనరాజ ♦ రాజాత్మజులు సాటి, తలఁపనన్నయవేమ ♦ ధరణిపతికి
రాజనందనరాజ ♦ రాజాత్మజులు సాటి, తలఁపనన్నయవేమ ♦ ధరణిపతికి

గీ. భావభవభోగసత్కళా ♦ భావములను, భావభవభోగసత్కళా ♦ భావములను
భావభవభోగసత్కళా ♦ భావములను, భావభవభోగసత్కళా ♦ భావములను.

సీ. మేఁకతోఁకకుతోఁక ♦ తోఁకమేఁకకుమేఁక, మేఁకతోఁకకుతోఁక ♦ తోఁకమేఁ
మేఁకతోఁకకుతోఁక ♦ తోఁకమేఁకకుమేఁక, మేఁకతోఁకకుతోఁక ♦ తోఁకమేఁ
మేఁకతోఁకకుతోఁక ♦ తోఁకమేఁకకుమేఁక, మేఁకతోఁకకుతోఁక ♦ తోఁకమేఁ
మేఁకతోఁకకుతోఁక ♦ తోఁకమేఁకకుమేఁక, మేఁకతోఁకకుతోఁక ♦ తోఁకమేఁ
మేఁకతోకతోఁకతోకతోఁకతోఁకమేఁక, మేఁకతోకతోఁకతోకతోఁక తోఁకకొ
మేఁకతోకతోఁకతోకతోఁకతోఁకమేఁక, మేఁకతోఁకతోఁకతోకతోకతోఁకమే

—♦ మాణిక్యము—గుణవంతుఁడు ♦—

గీ. ఘనమణీ నీను సద్గుణ ♦ గౌరవముల, నంపుడగువాఁడు నిరసించు ♦ నంతమాత్రఁ
(బ్రాజ్ఞులగువారిచే మెప్పు ♦ బడయకుండె, నారుణేంద్రులు శిరములఁ ♦ దాల్పకుండె?

—♦ గుడ్డికొంగ—కుకవి ♦—

గీ. రమ్యతరమూర్తులగు సర్వ ♦ రత్నములను, దంబుధిరాజు రత్నాక ♦ రంబులోన
నత్తగుల్లల సేరున ♦ సత్తమునను, గోరె దేమందు నిను గుడ్డి ♦ కొక్కిరాయ.

—♦ కాగితపుబుట్ట—దుర్మార్గగామి ♦—

గీ. సత్పథము నొంది తిన్నగాఁ ♦ జనెదు నీవు, వక్రగతియును జంచల ♦ త్వంబు నిపుడు
గలుగఁ జేయుట కేతట్టు ♦ గాలి వచ్చె, (బ్రభుల కపకీర్తి వుట్ట ♦ కాగితపుబుట్ట.

—♦ తోఁకబుట్ట—లంచముగొను కూటసాక్షి ♦—

గీ. పచ్చనగు మంచి మామిడి ♦ పండ్లు దెచ్చి, కడుపు నిండింతు రని యెంతు ♦ గౌరవముగఁ
బిదప నినోట గడ్డిని ♦ బెట్టుదుండ్రు, నీకు సిగ్గింత లేదటే ♦ తోఁకబుట్ట.

—♦ గాలిపడగ—ధనగర్వముగలవాఁడు ♦—

గీ. ఘనమహోన్నతపదవిని ♦ గంటి నను చు, నెగిరిపడుచుంటి వయ్యయో ♦ బిగువుఁ జూపి
కలితసద్గుణభంగంబు ♦ గలుగునపుడు, కాంచెద వధోగతి వడిగ ♦ గాలిపడగ.

—♦ చెప్పులజోడు—స్నేహముగొను పరోపకారి ♦—

ఉ. ఘాతిగ ముండ్లతో వెలయు ♦ బాటలఁ బాదము లంటి దంటవై
రాతిరియున్ బవల్ జనుల ♦ రక్షణఁ జేసెదు మేరమీఱి బల్
పాతకవృత్తి పైకొనెడు ♦ వారల గర్వ మణంతు మేల్ బళీ
భూతలమందు స్నేహమును ♦ బొంది చరింతువు పాదరక్షకా.

—♦ అగ్గిపుల్ల—మంచిపరోపకారి ♦—

చ. అలపరదేశముల్ దిరుగు ♦ నందఱు నిన్ దరిఁజేర్చు కొందురే చు
ట్టలు గొని కాల్చువారలు చె ♦ టాలున నిన్ గ్రహియించికొందురే పి
ల్లలుగల తల్లు లెల్ల నిను ♦ లక్ష్మి యొనర్తురే పరోపకారివై
విలయము నీవు జెందుచు నె ♦ వెల్గొనరించెద వగ్నికాండమా.

—♦ టెలిగ్రాంతీగె—దేశవార్తలు తెలుపువాఁడు ♦—

చ. చుతిచుతివై విదేశగుల ♦ హూటలు ఏనికి వీరివార్త లం
చలిగతి నారకన్ మితిగ ♦ శీఘ్రముగాఁ జెవినించి తెంపమా

యతహితమొందఁ జేసె దహా♦హా మహిమోన్నతి గాంచు నీదు సం
గతి శ్రుతిసమ్మతంబగు జ♦గంబున లోహలతామతల్లికా.

—♦ సులుక్కా—నిరతానందకారి ♦—

మ. జల మనలంబునుం బొగయుఁ ♦ జాల సువాసనలీను గాలియుం
గలిగి ధ్వనిం జెలఁగి కడు♦గర్జిలుటన్ ఘనసామ్య మొందియుం
గలితవిచిత్రలీలఁ గల♦కాలము మోదరసం బొసంగదా
వలనుగ నీదు సేవ గొను♦వారికి వారక ధూమనాళికా.

గీ. పక్షివర్యంబు పరగుఁ బం♦చాక్షరముల, వాని తల దీయ క్షుద్రదే♦వత జనించు
దానితలఁదీయఁ దక్కెడ♦జానుమీఱు, దానితలదీసిచూడఁగా ♦ దనరు నృపతి.
(క, పో, త, రాజు.)

గీ. చనినవెనుకను రాకుండు♦జంట లెవియొ, వచ్చినను పోవకుండు వ్య♦వస్థ లెవియొ
మరల వచ్చుచుఁ బోవునా♦మహిమ లెవియొ, తెలియఁజెప్పుము తేటగఁ ♦ దెలియభువిని.
(కీర్తి, అపకీర్తి, పుణ్యము, పాపము, కలిమి, లేమి.)

గీ. ఇంట నుండును నెప్పుడు♦ నెవ్వి యెవియొ, వెంట నుండును నెవ్వియో♦ వేఱుగాక
తప్పకను జెప్పవలయును ♦ తత్క్షణంబ, విమలమతులార విజ్ఞాన♦విబుధులార.
(కలిమి, లేమి, పుణ్యము, పాపము.)

క. భావయు మఱఁదింగని యీ, యావులలో నొకటితెమ్మ ♦ యనఁగా నపుడే
యావని యడిగినవాక్యము, గావలయున్ భాషలైదు♦గా నొకపదమున్.

ఏ	రమ్మ	మహారాష్ట్రభాషలో
ఆవు	రమ్మ	తురకభాషలో
రా	రమ్మ	తెనుఁగుభాషలో
బా	రమ్మ	కన్నడభాషలో
వా	రమ్మ	అరవభాషలో

(ఏఆవురాబావా.)

ఆ. మామిడేల పూచు♦ మందు వేసంగిని, బాలుఁ డేలఁ బోయెఁ ♦ బసులవెంట
వకనికింద నొకరు ♦ వంగినపనియేమి, మూటి కొక్క మాట ♦ ముద్దుకృష్ణ.
(కాయకే)

క. వృక్షము మూఁడక్షరములు, తక్షణమున మధ్య గురువు ♦ తగ్గించినచో
నక్షయము వర్తమానము, నీక్షించుము దీనిక్కొఱకు ♦ నెద్దియొ చెప్పుమా. (నేరేడు)

ఆ. [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible] ♦ [illegible].

([illegible])

క. [illegible] ♦ [illegible]
[illegible] ♦ వరసనసు లిలన్.

క. [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible] గలరే.

(తాంబూలము)

మ. [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]! [illegible] స్మటన్.

మ. [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible].

మ. [illegible] ♦ గండిల్లు ప్రవాళి స
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible], సంపఁగిన్,
[illegible] ♦ [illegible] రట్టింపఁగాన్.

ఉ. [illegible] ♦ [illegible] సల్పఁగా
[illegible] ♦ [illegible] చేయుచుండఁగా
[illegible] ♦ [illegible] సింహపుఁగిల్ల తేనుఁగున్
[illegible] ♦ [illegible] మెచ్చె నంతటన్.

ఉ. [illegible] ♦ [illegible] మేయఁగా
[illegible] ♦ నల్లన వెన్నెల గాయుచుండఁగాఁ
[illegible] ♦ [illegible] గూడుచుండఁగా
[illegible] ♦ [illegible] సింహము వేఁట లాడఁగన్. 4572

చ. సమరతినేయుసేళఁ బతి ♦ సంభ్రమ మంతయుఁ జూపి నిగ్రహం
గొనుచు ననంబులోని తన ♦ కొక్కొ బయల్పడఁ జెప్ప లేకఁ దాఁ
గనులకళంబులో నిడిన ♦ కస్తురిచే లిఖియించి చూపు నా
నమణి ఘనంబు మీఁద నొక ♦ అంపము, కత్తిని, రాజహంసికన్.

— ♦ హింధుస్థాని సంస్కృతం తెనుఁగుపద్య శ్లోకములు ♦ —

ఆమహారాజవానుల్ హమారే గహారే, కజా సీహదం గాన జానే చుకున్ నుక్
హుకుం దేయతా న్నో హకాం చాపిదద్యా, త్లో దాత్రేము జేస్తాం త్వరాజంగితీ నా.
నలం లేదు బిల్యా లక్లం బంద్ హాల్ సాల్. అలం మోసు గాటల్ క్ష్వదిగోసమాకుల్
అపుర్ కో యుక్త్ంపల్ మకీమాలక్ంపల్, హయేముల్లి కంపల్ హంసాను ఏనిద్రితే.

శా. అంతా తిన్నాలయాత్రకంచు జనడం ♦ యాళ్వాయకో నేటిలో
సెంతో వేడుక పంగలిన్ బిలువడం ♦ నెత్తింత దిగ్గోగడం
అంతం బోడగవేగనచ్చిటికిజి ♦ వ్యాంగారు వేఁచేయడం
సంతంబొప్ప భుజాలు గాల్చి చనడం ♦ బాగాయె సన్మంగళం.

శా. అప్పంభొ ల్లుకయాన మేలుకొనడం ♦ యందర్ని తాఁబిల్వడం
పక్వాన్నానికి బోదమంచు జనడం ♦ పల్గోసులూరుండడం
తిప్పల్ సందున దొంగలడ్డపడడం ♦ దిట్టంగ జోడించడం
చెప్పల్ గుడ్డలు చెంబు పోకెలివడం ♦ చీవాట్లు సన్మంగళం.

స మ స్య లు

సమస్య:— ఎలుకలు తమ కలుగులోని కేనుఁగు నీడ్చెన్.

క. ఇలలో నిద్దఱు రాజులు, మలయుచుఁ జతురంగమాడి ♦ మాపటివేళం
బలమెత్త మఱచిపోయిన, నెలుకలు తమకలుగులోని ♦ కేనుఁగు నీడ్చెన్.

సమస్య:— కుంజరయూధంబు దోమ కుత్తుకఁ జొచ్చెన్.

క. గంజాయి త్రాగి తురకల, సంజాతులఁ గూడి కల్లు ♦ చవిగొన్నావా
లంజలకొడకా! యొక్కఁడే, కుంజరయూధంబు దోమ ♦ కుత్తుకఁ జొచ్చెన్.

క. రంజనచెడి పాండవు లరి, భంజనులై విరటుఁ గొల్వఁ ♦ బాల్పడరి కటా
సంజయ! విధి నేమందును, కుంజరయూధంబు దోమ ♦ కుత్తుకఁ జొచ్చెన్.

సమస్య:— కాకికి శునకంబు కళ్లెఁ గాటుకఁ దీర్చెన్.

క. ప్రాకటవికారముగ నొక, కోకన నితిలకమిడిచెం ♦ గుంకుమబొట్టుదనన్
ఛీకరతనముఖమున నో, కాకికి శునకంబు కళ్లె ♦ కాటుకఁ దీర్చెన్. ౪౬౮౦

సమస్య:—కప్పను సంపెంగనూనె కావలె వేగన్.

క. ఇప్పాగమేలెను పార్థివుఁ, డిప్పుడు నీతావు కని చె♦ప్పిదిగో నర్త్యా
తెప్పున నంగడి తెలుపులు, కప్పను సంపెంగనూనె కావలె వేగన్.

సమస్య:—వైదికుని చేతి విడె మాయె వనిత బ్రాగుడు.

గీ. పదును మించనమునఁ బెనిమిటి♦పసలఁ గూడి, నారకాంతలతోఁ గూడి♦పేరుకున్న
ముచ్చటల చేతలవితాంగి ♦ మూర్ఛఁజెందె, వైదికుని చేతి విడె మాయె♦వనిత బ్రాగుడు.

సమస్య:—సగసము లామనుచుండునది చక్కని వీరపతివ్రతే కదా.

చ. పగనరి నిద్రపుచ్చి సరి♦ప్రొద్దున లేని స్వకాంబు వెల్లనం
బరుగునఁబోయి పాడుగుడి♦పంచలలో విటకానితో డుంతిన్
స్థిరమతిలేకఁ గూడి యతి♦శీఘ్రమె యింటికి వచ్చి భర్తతో
సగసములామనుచుండునది ♦ చక్కని వీరపతివ్రతే కదా.

సమస్య:—ఇంకన్ గస్తురిబొట్టు పెట్టుకుము తన్వీ ఫాలభాగంబునన్.

శా. సంకేశాసన నేటిరేయి వినుమా ♦ ప్రాచీనభాగంబునం
శంకాతంకములేక షోడశకళా♦సంపూర్ణుఁడౌ చందురుని
బొంకంబౌర్వెదనంచు రాహు వెలమిన్ ♦ బొందుండి యున్నాఁడు నీ
వింకన్ గస్తురిబొట్టు పెట్టుకుము త♦న్వీ! ఫాలభాగంబునన్.

సమస్య:— గాడిద యేడిచెఁ గదన్న ఘనసంపన్నా.

క. ఆడినమాటను దప్పిన, గాడిద కొడుకంచుఁ దిట్టఁ♦గా విని యచ్చో
వీఁడా నాకొక కొడుకని, గాడిద యేడిచెఁ గదన్న ♦ ఘనసంపన్నా.

సమస్య:—చెలువుగ రామలక్ష్మణులు సీతకుఁ దమ్ములు శంభుఁ డన్నయున్.

చ. అలర గణింపఁ బంక్తిరథు♦నాత్మజు లెవ్వరు? మైథిలింపు నె
లలనకుఁ దండ్రి వన్మఘుని♦లావు శరంబులు సేవి, యంబికా
చెలువుని నాదు మెద్ది మతి♦సీరికి శౌరియు నేమి కావలెన్
చెలువుగ రామలక్ష్మణులు ♦ సీతకు దమ్ములు శంభుఁ డన్నయున్.

సమస్య:—కుందేటిని కోడిపిల్ల గుటుకున మింగెన్.

క. చందనగంధులు ముప్పురు, మందారపు దోఁటలోన ♦ మాపటి సుప్రసం
దందంద ప్రూలు గోయా, కుందేటిని కోడిపిల్ల ♦ గుటుకున మింగెన్.

సమస్య:—నిప్పున నొక చేపవంత నెత్తురు గారెన్.

క. కుప్పించి వెలుఁగు దూఁకిన, గొప్పగు ములు నాటె నాదు ♦ కోమలి వేగన్
ఉప్పొంగొనిరావె కాంతము, నిప్పున నొక చేపవంతి ♦ నెత్తురు గారెన్.

సమస్య:—ఉత్తరమున భానుబింబ ముదయం బయ్యెన్.

క. అత్తఁగ దూరపు పడమరఁ, జిత్తరువు లిఖించి నిదురఁ ♦ జెంచితి నారా
చిత్తరువు వ్రాయఁ బోవలె, నుత్తరమున భానుబింబ ♦ ముదయం బయ్యెన్.

సమస్య:—గుండ్రాతికి కాళ్లు వచ్చి గునగున నడచెన్.

క. ఉండ్రాని యడవిలోపల, గుండ్రాయై యున్న యట్టి ♦ కోమలి పైఁ గో
దండ్రాము పదము సోఁకిన, గుండ్రాతికి కాళ్లు వచ్చి ♦ గునగున నడచెన్.

సమస్య:—కమ్మలు మోకాళ్లు దాకి ఘలుఘల్లు మనెన్.

క. కొమ్మను మదనుం డపుడు జ, వమ్మున నీలోత్పలముల ♦ వడి నేయంగా
సొమ్మసిలి మోము వంచిన, కమ్మలు మోకాళ్లు దాకి ♦ ఘలుఘల్లు మనెన్.

సమస్య:—చట్రాతిని నార దీయ చయ్యన వచ్చెన్.

క. ఇట్రా రయయుక్తి చెప్పెద, పట్రా యిది తాటిపట్టు ♦ పదిలముతోడన్
కొట్రా నీభుజశక్తిని, చట్రాతిని నార దీయ ♦ చయ్యన వచ్చెన్.

సమస్య:—భల్లూకముకడుపులోన భానుఁడు గ్రుంకెన్.

క. అల్లంత పొద్దుకాడను, విల్లందుక వేఁటకాడు ♦ వేయఁ దొడంగన్
జిల్లంపకోల దిక్కును, భల్లూకముకడుపులోన ♦ భానుఁడు గ్రుంకెన్.

సమస్య:—చుక్కలలో నొక్క నక్క సుడివడఁ దిరిగెన్.

క. చక్కఁగ గోవర్ధనగిరి, నక్కజముగఁ గృష్ణుఁ డెత్త ♦ నావులకొఱకుం
గ్రిక్కున గిరి మిన్నందినఁ, జుక్కలలో నొక్క నక్క ♦ సుడివడఁ దిరిగెన్.

సమస్య:—చందురులో నిట్టి నేలచంగలి మేసెన్.

క. కందర్పహరుఁడు నరుఁడును, బందికినై పోరిపోరి ♦ పరిపరిగతులన్
గ్రిందైన హరుని జూటపుఁ, జందురులో నిట్టి నేల ♦ చంగలి మేసెన్.

సమస్య:—కప్పను జూడంగఁ బాము గడగడ వణఁకెన్.

క. కుప్పకు గావలి గాయఁగఁ, జెప్పులు గట్టియును బూని ♦ శీఘ్రముతోడన్
జప్పుడుఁ జేయుచుఁ జను వెం, కప్పను జూడంగఁ బాము ♦ గడగడ వణఁకెన్.

సమస్య:—విపరీతపు పులుసుకూర విస్తరి మ్రింగెన్.

క. అపహాసపు బేతాళుల, విపరీతపు బ్రాహ్మణుండు ♦ విస్తరి గుట్టెం
జపలాక్షి వండిపెట్టెను, విపరీతపు పులుసుకూర ♦ విస్తరి మ్రింగెన్.

సమస్య:—చూతుమె లవుడా యటంచు సుందరి పలికెన్.

క. ఖ్యాతిగల రామచంద్రుఁడు, చేతోమోదంబుతోడఁ ♦ జెలఁగుచు నెంతేఁ
బ్రీతిగ నిటుఁ జనుదెంచినఁ, జూతుమె లవుడా యటంచు ♦ సుందరి పలికెన్.

సమస్య:—నిను నిను నిన్ను నిన్ను మఱి నిన్నను నిన్నను నిన్ను నిన్ననున్.

సీ. అనిలజ! కాంచనశైల! కపి•లోకనాయక! వాయుపుత్త్ర! పవ
మానస! సుమేరు! నీల! సల•క్షణాంచితులందఱు రామచంద్రుఁ డ
ద్దనుజపురంబు వే గెలువ • ద్రవ్యములం బంపఁగ వేఁగ రమ్మనెన్
నిను నిను నిన్ను నిన్ను మఱి•నిన్నను నిన్నను నిన్ను నిన్ననున్.

చ. అనఘ సురాపగాతనయ • యగ్రజతనూజ! విచిత్రవీర్యనం
దన! గురుపుత్త్ర! ద్రోణ! కృప•నాగపురీశ్వర! దుస్ససేన! ర
మ్మనుమని రాజసూయము యమ•సూతి మఖంబు చేయఁ బూని తా
నిను నిను నిన్ను నిన్ను మఱి•నిన్నను నిన్నను నిన్ను నిన్ననున్. 46600

చ. అనఘ సురేశ! వాయుసఖ • యగ్న్యుదనందన! రాక్షసేంద్ర! పవ
మానవిభునాథ! గంధవహ • వైశ్రవణా! నిటలాక్ష! తాను ర
మ్మనుమని చెప్పె మాఘవుఁడు • మానిని పెండ్లికి మిమ్ము నందఱిన్
నిను నిను నిన్ను నిన్ను మఱి • నిన్నను నిన్నను నిన్ను నిన్ననున్.

సమస్య:—విధవాగమనంబు మిగుల వేడుక సేసెన్.

క. అధికారి దగ్ధ సౌధా, గ్రధతుఁడనై సుకవనంబుఁ • గాంక్షించఁగ నా
కధిక ఫలప్రద యగుచును, విధవాగమనంబు మిగుల• వేడుక సేసెన్.

సమస్య:—కన్నకుమారుండు మగఁడు గాఁగ వరించెన్.

క. అన్నన్న రాధ సొగసున, కన్నికయగు మగఁడులేమి • హేలాగతిచే
కన్నయగు నందగోపుఁడు, కన్నకుమారుండు మగఁడు• గాఁగ వరించెన్.

సమస్య:—గతిరాజగృహంబుమీఁద రవి యుదయించెన్.

క. అతివల మిగుల మెఱుఁగుగ యగ్ర,గతి సతి గతి వాంఛ దగిలి • గన్నసుఖములన్
మతిఁ దలఁపవు నీ లెమ్మిక, గతిరాజగృహంబుమీఁద •రవి యుదయించెన్.

సమస్య:—భూమండలంబు భస్మంబాయెన్.

క. కామారి నిల్లు జంగము, సోమంబున భూతి నలఁది • ప్రియ మలగంగాఁ
గాముని కాఁగిలించిన, భూమాతమండలంబు • భస్మం బాయెన్.

సమస్య:—ఆణిముత్యంబు మీసమం దమరియుండె.

గీ. చంద్రశేఖరుఁ డొక నాఁడు • శైలపుత్త్రి, యధరబింబముఁ జుంబించు•నవసరమున
గిరిజ నాసాగ్రమందున• మెఱయుచున్న, యాణిముత్యంబు మీసమం•దమరియుండె.

సమస్య:—కన్నులలోఁ జన్ను లమరెఁ గాంతామణికిన్.

క. చిన్నవి పుస్తకంబులుఁ గొని, చెన్నలరఁగ బెస్తవారి♦ చిన్నది రాఁగాఁ
బన్నగబొమ్మనఁగల వల, కన్నులలోఁ జన్ను లమరెఁ ♦ గాంతామణికిన్.

సమస్య:—కన్నెఱికము చెడక మున్నె గర్భం బాయెన్.

క. చిన్నది పన్నిం డేండ్లది, యెన్నఁడు రతికేళిసుఖము ♦ నెఱుఁగక మునుపే
వెన్నున తామర పుట్టెను, కన్నెఱికము చెడక మున్నె ♦ గర్భం బాయెన్.

సమస్య:— కామినికుచమధ్యమందు గరుడుం డాడెన్.

క. చేమంతిచెట్టుక్రిందను, భామామణి నిదుర బోవఁ ♦ బయ్యెదజాఱన్
రోమావళి పామో యని, కామినికుచమధ్యమందు ♦ గరుడుం డాడెన్.

సమస్య:—గుఱ్ఱానికి రెండు కాళ్లు కోడికివలెనే.

క. మఱ్ఱాకుఁ బాన్పుగాఁ గొని, బొజ్జను బ్రహ్మాండపంక్తిఁ♦ బూనిన ముద్దుం
గుఱ్ఱఁడ విను వన్నెల గుహు, గుఱ్ఱానికి రెండుకాళ్లు ♦ కోడికివలెనే.

సమస్య:—భార్య లిద్దఱు శ్రీరామభద్రునకును.

గీ. రావణుని సంహరించియు ♦ రాజ్యమునకు, సంగనను గూడి యభిషిక్తుఁ♦ డై వెలుంగ
హార తిచ్చిరి ప్రేమతో ♦ హారునిముద్దు, భార్య లిద్దఱు శ్రీరామ♦భద్రునకును.

సమస్య:—గుత్తపుతాపుతారవికకుట్టు పటుక్కున వీడె నింతికిన్.

ఉ. అత్తఱిఁ జిత్తజుండు విర♦హాంగనలం గనలింప నిక్షువి
ల్లెత్తి ధనుర్గుణంబు మెఱ♦యించి నిశాతవినూత్నప్రసూ
నోత్తమబాణపఙ్క్తిఁ గుచ♦యుగ్మ మభాఁటున దాఁక నేసినన్
గుత్తపుతాపుతారవిక♦కుట్టు పటుక్కున వీడె నింతికిన్.

సమస్య:—మార్తాండుం డపరాద్రిఁ గ్రుంకె నదిగో మధ్యాహ్నకాలంబునన్.

శా. కీర్తింపందగు రామసాయకమహా♦గ్నిజ్వాల శుంభన్నిశా
వర్తి న్రావణుఁ గాంచి నారదుఁడు దే♦వాధ్యక్షుతోఁ బల్కె నీ
కార్తిం జెందమిమంచు జయించెఁగద ము♦న్నత్యుగ్రుఁడై దైత్యరా
ణ్మార్తాండుం? డపరాద్రిఁ గ్రుంకె నదిగో ♦ మధ్యాహ్నకాలంబునన్. 461

సమస్య:—అక్కా రమ్మనుచు మగఁడు నాలిం బిలిచెన్.

క. రక్కసివలె నేప్రొద్దును, మెక్కుచుఁ దిరిగెదవు కాలి♦మెట్టున నిన్నుం
గుక్కక మానను దసినీ, యక్కా రమ్మనుచు మగఁడు ♦ నాలిం బిలిచెన్. 461

సమస్య:—రారా తమ్ముఁడ రార యన్న యనె నా రాజాస్య ప్రాణేశ్వరున్

శా. గారాబమ్మున నర్జునుండు శ్వశురా♦గారంబునం దుండఁగా
నీరేజాస్య సుభద్ర వచ్చి యతని♦న్వీక్షించి పెన్సిగ్గునన్
బాలం జొచ్చెను సత్య వట్టుకొని యిం♦పారంగ నయ్యర్జునున్
రారా తమ్ముఁడ రార యన్న యనె నా♦రాజాస్య ప్రాణేశ్వరున్. 4614

సమస్య:—తోఁచు నడంగు వెండియును దోఁచు నడంగు మెఱుంగుచాడ్పునన్

ఉ. తోఁచక పట్టి తెమ్మనుచుఁ ♦ దొయ్యలి వేఁడిన వెంట నంటి చేఁ
జాఁచుచు మెల్లమెల్లఁగను ♦ జాడల జాడల నాశ లాశలన్
నాఁచుక వచ్చు రామరఘు♦నాయకు ముందట మాయలేడి తాఁ
దోఁచు నడంగు వెండియును ♦ దోఁచు నడంగు మెఱుంగుచాడ్పునన్.

ఉ. పేఁచమడంచి రాఘవ క♦పిప్రవరాదులు వాల్మగంటిమ
న్నేఁచఁగఁ మిన్ను మన్ను దిశ♦లెచ్చటి వచ్చటఁ గాలఁగా రవిన్
గాఁచు శరాగ్నికీలల జ♦గంబులు ఘూర్ణిల నింద్రజిత్తు తాఁ
దోఁచు నడంగు వెండియును ♦ దోఁచు నడంగు మెఱుంగుచాడ్పునన్.

ఉ. పూఁచినమాటపట్లఁ దల♦పోయఁగలేక మనోభవుండు ప్రే
రేఁచ గణాలు వాలుఁగను♦ రెప్పల నార్పక చూడఁగా మనం
బాఁపఁగలేని యట్టి త్రిపు♦రారిపురస్థలి శౌరి నారియై
తోఁచు నడంగు వెండియును♦దోఁచు నడంగు మెఱుంగుచాడ్పునన్.

సమస్య:—కుటిలాలక యెడమకన్ను కుడికన్నాయెన్

క. నిటలమున నీవు దాల్చిన, పటుతరకస్తూరిరేఖ ♦ బహుగతి రతిచే
నటునిటు జాఱిన చెమటకుఁ, గుటిలాలక! యెడమకన్ను♦కుడికన్నాయెన్.

సమస్య:—ప్రాఁతరలో సూర్యుఁ డుదయ పర్వత మెక్కెన్

క. ఈతతిఁ గాపులఁ బిలువుఁడి, రాతిరి ప్రొద్దెల్ల జాత♦రాయెను ధాన్యం
బాతురముగఁ బోయింతము, ప్రాతరలో సూర్యుఁ డుదయ♦పర్వత మెక్కెన్.

సమస్య:—బడబానలపంక్తి మీఁదఁ బచ్చిక మొలిచెన్

క. పడఁతిరో నవమేఘంబులు, విడిఁబడి జడిముసురుఁబట్టి ♦ విలయపువానల్
కడుఁగొట్టి కురియఁ గోడలుఁ, బడబానలపంక్తి మీఁదఁ♦బచ్చిక మొలిచెన్. 4620

సమస్య:—వర్షాకాలము వచ్చె గ్రీష్మమువలెన్ వైశాఖమాసంబునన్.

శా. హర్షం బెట్లగు? కృష్ణదేవుఁ డటకై యజ్ఞాక్షి! రాఁగాదొ సా
మర్షాహంకృతిఁ బంగ్రుఁ జేచుతఱి భీ◆మజ్వాలచామోగ్రదు
ర్ధర్ష క్రూరనిశాతఘాతనవఘూ◆తవ్రాతబాణావళీ
వర్షాకాలము వచ్చె గ్రీష్మమువలెన్ ◆ వైశాఖమాసంబునన్.

సమస్య:—వక్త్రింబుల్ పది కన్నులైదు కరముల్ వర్ణింపఁగా వే యగున్!

శా. ఈక్రూరప్రాసము కష్టమౌననుచు మీ◆రింతేసివా రాడఁగా
వాక్ప్రౌఢిం బటి సత్కవీశ్వరులతో◆పల్ గావు నేఁ జెప్పెదన్
దిక్ప్రారాతికిఁ బార్వతీశ్వరులకుం ◆ దిగ్మప్రభారాశికిన్
వక్త్రింబుల్ పది కన్నులైదు కరముల్ ◆ వర్ణింపఁగా వే యగున్.

సమస్య:—రండాగమనంబుఁ జేయ రమ్యంబ యగున్.

క. కుండినపురమున రుక్మిణి, చండికకుం బూజ సలుప◆సమయంబున కా
యండజవాహను దోడ్కొని, రండాగమనంబుఁ జేయ ◆ రమ్యంబ యగున్.

సమస్య:—సుగ్రీవుని యెడమకాలు శునకము గఱచెన్:—

క. అగ్రపురవీథిని, నిగ్రహముగ బొమ్మలాట ◆ నేర్పుగ నాడెన్
విగ్రహము లెత్త మఱచెను, సుగ్రీవుని యెడమకాలు ◆ శునకము గఱచెన్.

సమస్య:—మతిలేనినరుండు మిగుల మన్నన నొందున్:—

క. హిత మాచరించువారికి, హిత మొనరించుచును సుజన◆హితుఁ డగుచును దు
ష్కృత మెప్పుడుఁ జేయనుస,న్మతిలేనినరుండు మిగుల◆ మన్నన నొందున్.

సమస్య:—అస్ఖలితబ్రహ్మచారి కార్గుడు పుత్రుల్.

క. ఈక్షాప్రాసము దుష్కర, మస్ఖలనత నీయఁ దగునె ◆ యది సుకవులకున్
నస్ఖలితులై గుహుంగని, రస్ఖలితబ్రహ్మచారి ◆ కార్గుడు పుత్రుల్.

సమస్య:—భూమీశా నరులకాళ్లు భోజన మయ్యెన్.

క. చీమలకాళ్లేలావున, సామజములకాళ్లు చాల ◆ సన్నం బయ్యెన్
భామలకాళ్లేమల్కెన, భూమీశా నరులకాళ్లు ◆ భోజన మయ్యెన్.

సమస్య:—మాసానకు మూఁడుకాళ్లు మానవనాథా.

క. ఏసీమ వెదకి చూచిన, నేసానకు నైన గాళ్లు ◆ యెక్కువ గలవా
మీసాన కెన్ని కాళ్లో, మాసానకు మూఁడు కాళ్లు ◆ మానవనాథా.

సమస్య:—పట్టాపున విడెము సేయ మన సామెం గదే.

క. కొట్టిన్నాను ఘృతసూపము, బట్టెపెసలు నూనెఁగాయ ♦ పచ్చడితో నే
జెట్టున భుజియింపంగా, పట్టాపున విడెము సేయ ♦ మన సామెం గదే.

సమస్య:— కామిగాఁడు మోక్షకామి గాఁడు.

సీ. నిపుణత్వమున రాజ ♦ నీతియెఱుంగక, నేలనేలెడువాఁడు ♦ నేలగాని
సంగీతసాహిత్య ♦ సరసత నెఱుఁగక, కృతిఁజెప్పువాఁడు దు ♦ ష్కృతుఁడు గాని
కుశలుఁడై యింతుల ♦ కోరికల్ దీర్పని, విషయాతురుండు దు ♦ ర్విటుఁడు గాని
మాధవశ్రీపాద ♦ మగ్నతఁ జెందక, ముక్తిఁ గోరెడువాఁడు ♦ రక్తిగాని

ఆ. అతిదయాభిషక్తి ♦ యాతులిత పగుయుక్తి, యంగనానురక్తి ♦ యాచలభక్తి
పరతఁ గాంచకున్నఁ ♦ బతి గాఁడు, కవి గాఁడు, కామిగాఁడు మోక్ష ♦ కామి గాఁడు.

సమస్య:—అందటి కందఱె పతియు నందటి కందఱె యందఱందఱే.

ఉ. కొందఱు పార్థుపెక్కుముఖు ♦ కొందఱు కాలునివాహనంబులుం
గొందఱు భైరవేశ్వరుని ♦ కట్టము లీశ్వరవాహనంబులున్
గొందఱు కృష్ణజన్మమున ♦ గూసిన ధన్యులు గావ నిందలో
నందటి కంద పేరపతియు ♦ నందటి కందఱె యందఱందఱే.

సమస్య:—కుక్కవో! నక్కవో! ఫణివో! క్రోతివో! పిల్లివో! భూతపిల్లివో!

ఉ. తక్కక రాఘుసింగవసు ♦ ధాధిపుఁ డర్థుల కిచ్చుచున్నచో
దిక్కులలేనికర్ణుని ద ♦ ధీచిని ఖేచరు వేల్పుమ్రాను పెం
పెక్కినకామధేనువు శి ♦ బీంద్రుల నెన్నెద నేమి యాచకా
కుక్కవో! నక్కవో! ఫణివో ♦ క్రోతివో! పిల్లివో! భూతపిల్లివో.

సమస్య:—గోలకొండ, మాలముండ, పూలదండ, కొత్తకుండ.

గీ. ఓయిధృతరాష్ట్ర నీకొడు ♦ కుత్తగోల, కొండవిధ మాలముండఁ గృ ♦ ష్ణుండు గాంచి
పాండుసూనుల గెల్పించు ♦ నండ యగుచు, నుదరమునఁ బూలదండ చే ♦ కొత్తకుండ.

సమస్య:—గుమ్ము, బుస్సు, ఝంగు, బోణుఁగు. (మొల్ల)

సీ. అనిలాభిహతి దక్షి ♦ ణావర్తశంఖంబు, గుంభితంబై కేల ♦ గుమ్మురనఁగ
గాడుగయితఱచుగాఁ ♦ బడగలొక్కెడఁ దట్టి, భుజగాధిపతి మీఁద ♦ బుస్సురనఁగ
చఱచి నిబ్బరముగాఁ ♦ బఱతెంచు ఖగరాజు, ఱెక్కగాడ్పులు మింట ♦ ఝంగురనఁగ
దొంతిబ్రహ్మాండపం ♦ క్తులు బొజ్జలోనుండి, ఢీకొనియొక్కమాఱు ♦ బోణుఁగురనఁగ

గీ. కూకకనుచూపుమేరకుఁ ♦ గోకవిసరి, వెఱకు వెఱవకు వెఱవకు ♦ వెఱవకనుచు
నడ్డపడి వచ్చి గజరాజు ♦ నొద్ద వ్రాలె, నార్తరక్షాచణుండు నా ♦ రాయణుండు.

వ్యవహారపద్ధతి.

క. ఇరువదియేడులు దనపా, లొరుఁడు గుడుచుచునికిఁ దెలిసి♦యున్ననియుఁ దా
నోరలక యున్ననియుఁ దత్పరిభోగము కుడిచినతని♦పాలై పోవున్. 46

క. పదియేఁడులు తనధన మొరుఁ, డెదురం గుడువంగఁ జూచి ♦ యెన్నండైనన్
ఇది నాధన మనఁ డేనియుఁ, బదఁపడి తాఁ దొడఁగుసేని ♦ ఫలహానియగున్.

ఆ. తండ్రితోడఁ గొడుకు ♦ ధరణీశుతో బంటు, పురుషుతోడ భార్య ♦ గురునితో
శిష్యుఁ డోటలేక ♦ చెనసి పైఁబడి సభఁ, బాడి నూడఁ జనుట♦ పాడి గాదు

సీ. తనదండమున వ్రేయఁ ♦ దగదని యెఱిఁగియు, నన్యాయమున గురుఁ♦డడచెనేని
తనతాతవృత్తులు ♦ తనతండ్రియన్యాయ, మున నాక్రమింపంగఁ ♦ బూనెనేని
యాలియాభరణంబు♦లన్యాయమునఁ గొని, తులువయై మగఁ డీక♦ త్రోచెనేని
తన్నుఁ గొల్చినదాసు♦దాస్యం బెఱుంగక, యొడయండు కారించు♦చుండెనేని

ఆ. వాడి కరిగి గురుని♦తోడ శిష్యుఁడు తండ్రి, తోడఁ గొడుకు మగని♦తోడ నా
స్వామితోడ బంటు ♦ సభఁ జెప్పఁ జనునైన, నందు నిహపరముల♦నిందవచ్చు

ఆ. నిచ్చనిచ్చవడ్డి ♦ నెలనెలవడ్డొడఁ, జాటువడ్డి వడ్డి♦ పైనివడ్డి
యనఁగ నాల్గుదెఱఁగు♦లయ్యె వాకడ్డిపాఁ, దగవుతోడ చెప్పఁ♦దరతరంబ.

క. పది పదునొకంటి వడ్డి, న్వదలక యానడిమివడ్డి ♦ వలయు నిజముగన్
గుదిగొన బేహారులకును, బదిపండ్రెం డుచిత మధిక♦పథగాములకున్.

క. తనచేసన్నము వడ్డికిఁ, గొని నతఁడీవచ్చినపుడు ♦ గొన వొల్లక త్రో
చిన మధ్యస్థులచేతను, మనిచిన నటమీఁద వడ్డి ♦ యుడుగు ధరిత్రిన్.

క. పానస్త్రీద్యూతాదుల, నైనఋణము తల్లిదండ్రు♦లరువరు సుతుడుం
దా నరుపఁడు వారిఋణము, మానుగ నా లరువ దెందు♦ మగనిఋణంబున్.

క. గొల్లఁడు వ్యాధుఁడు రజకుఁడు, కల్లమ్మెడువాఁడు లోను♦గాఁ గొందఱు ద
ట్టిల్లా లప్పరువందగు, నిల్లువడష్టునవు దాని♦కిచ్చినకతనన్.

క. పతి తనకొన్న ఋణంబును, బతి యిచ్చెనని నిశ్చితముగఁ ♦ బనిచిన ఋణమున్
బతి యియ్యకోలు ఋణమును, వితతంబుగ నిచ్చుగాని ♦ సతియరువ దిలన్.

క. జనకుఁడు పరదేశమునకుఁ, జనినను జచ్చినను రోగ♦జడుఁడై యున్నన్
దనయులు ఋణ మరువందగుఁ, దనయులు లేరేని నరువఁ♦దగు మనుమలకున్

క. ఎనిమిదియేఁడులకొలఁదిని, యెనిమిదియేండ్లకును బాలుఁ♦డెడ యెఱుఁగఁడు గా
వున బాలుఁ డెన్నినంగుల, జనకునఋణమరువఁ జనదు ♦ తాను నటుమీఁదన్.

క. జనకుఁడు గొన్నఋణము దత్తనయుఁడు వడ్డియును మొదలుఁ ♦ దా నరువఁదగున్
మనుమఁడు మొదలరువం దగు, మునుమలపుత్త్రులకు నరువ ♦ ముసిమి లే దెందున్.

ఆ. అన్నదమ్ము లైన ♦ నాలుగు గండ్లైనఁ, గొడుకు తండ్రి యైనఁ ♦ గూడియుండి
పొత్తుధనమునందుఁ ♦ బూఁటుపాటును నష్ట, సాత్క్యమున వహింపఁ ♦ జనదు జగతి.

క. అనువంగఁ బూఁటుపడినతఁ, డరువక తాఁ జచ్చెనేని ♦ నాతని పుత్త్రిం
డరువఁదగు మొదటి తత్సుతుఁ, డనువం బనిలేదు ధర్మ ♦ మారసి చూడన్.

గీ. తనపడసినసొమ్మయినను, దనకలసినయట్లు పంచి ♦ దగుఁ బుత్త్రులకున్
దనతండ్రిపడపు సుతులకు, జనకుఁడు పంచంగవలయు ♦ సరిపాళులుగన్.

గీ. జనకునితో రెండైనను, జననికి బుతుసంభవంబు ♦ సచుసినఁ బుత్త్రుల్
ముసుకొని తమతమపాళ్లను, జనకునితోఁ బంచుకొంట ♦ సద్ధర్మ మగున్.

క. పలువురయువతులఁ బుత్త్రులు, పలువురుఁ గలయతఁడు వేఱు ♦ వాయఁ దలంచినన్
లబనలుఁ బుత్త్రులుఁ దాను, తలఁగొని మెయిపాలు గొనుట ♦ ధర్మం బెందున్.

క. నాయంతబ్రతుక నేర్తుం, బోయొదవవు సుతుని తత్తఁ ♦ బున్నె కతనికిన్
వేయింటికిఁ బదియైనను, దాయము గానిచ్చి పుచ్చఁ ♦ దగు జనకునకున్.

క. ఉత్తమునకు ద్రవ్యంబును, విత్తంబును నగ్రజునికి ♦ వింశాంశంబున్
బొత్తున నిచ్చి సహోదరు, లత్తి సమాంశంబు గొనుట ♦ యాహ్లాం బెందున్.

క. పెండ్లిచేసిన నిలుచెడి పేదలైన, కూఁతులకుఁ దల్లిధనమైనఁ ♦ గొనుట యుచిత
మందఱు నొక్కభంగి వా ♦ రగుదురేనిఁ, దారు మెయిపాలు గొనుటయు ♦ ధర్మ మెందు.

క. జనకునిధనమును బోరయక, కనినధనముఁ జెలిమి వేఱె ♦ కనినధనంబుం
దనయత్తవారు పెట్టిన, ధనముం దనధనమయఁ దురు ♦ తత్త్వవిధజ్ఞుల్.

క. జనకుఁడు తనుఁ జదివింపక, జనకునిధనమైనఁ గుడిచి ♦ చదువక తనయం
తనపుడిచి చదివి పడసిన, ధనముం బాలడుగలేదు ♦ దాయాదులకున్.

క. పిత్రృధన మితరులచే నపహృతమై చెడియుండి పిదప ♦ నెవ్వనిచే సు
స్థితమగు నది సాధించిన, యతనిధనము సోదరులకు ♦ నతఁడీఁ గలుగున్.

క. నాలుగువర్ణములందును, నోలిని విప్రునకుఁ బుట్టి ♦ యున్న తనూజుల్
నాలుగు మూఁడును రెండును, బోలఁగ నొక్కటియు నంశ ♦ ములు గొనవలయున్.

సీ. పొత్తున జనకుండు ♦ పుత్త్రుండు నున్ననాఁ, డేర్పడఁ దమలోన ♦ నెవ్వఁడేని
గట్టించి చీరలుఁ ♦ బెట్టిన తొడవులు, నెక్కుడి వాహంబు ♦ లింటిలోనఁ
బాయని కొలుచును ♦ బానిసలోనుగా, నవరుద్ధలై యున్న ♦ యంగనలును
మంచంబు పీఠంబు ♦ కంచంబు చాపలు, చెప్పులు గొడుగులు ♦ చేత తెడ్డు

గీ. పాయ కెప్పుడుఁ జెల్లుసం ♦ పదలవరుసఁ, దొల్లి చెల్లినభంగిని ♦ జెల్లనిచ్చి
పెలుఘనంబులు తమలోన ♦ వేఱువేఱ, నొక్కభంగినఁ బాల్గొన ♦ నుత్తమంబు.

క. జనకునివస్త్రంబులు వాహనములు శయ్యలును దొడవు♦లతఁ డీల్గిన నా
తనిశ్రాద్ధంబునఁ గుడిచిన, తనికిం దగుఁ బుచ్చుకొనఁగఁ ♦ దగదు సుతులకున్

క. మనుమలు తాత ధనము పాల్గొన నయోగ్యత గల్గించు♦కొనుచోఁ దమకుం
జనకులు పెక్కండ్రైనను, జనకులయంశములు గొనుట ♦ సద్ధర్మ మిలన్.

క. కొడుకులు వేఱైన తుదిం, గొడు కుదయింపైనఁ దండ్రి♦ కొని వంశం బా
కొడుకుధనము మును పాసిన, కొడుకులకుం దండ్రిధనము ♦ గొనరే దెందున్.

క. వనిత పతిచేతఁ బడసిన, ధనము తగినవారి కియ్యఁ♦దగు క్షేత్రము దా
ననుభవము కొనక యొరులకుఁ, దనచనవున నీగి యనుచి♦తం బండ్రు బుధుల్.

క. స్త్రీధనంబు పేరఁ ♦ జెల్లినధన మెల్లఁ, గూఁతుఁ జేరుఁ గూఁతుఁ♦గూఁతుఁ జేరుఁ
గూఁతుఁ గాకున్నఁ ♦ గొడుకుపాలగుఁ గాని, పేరుపాలివారు ♦ వెదకలేరు.

క. కొడుకులుగలశూద్రులకుం, బొడమిన దాసీసుతుండు ♦ పుత్త్రులతోఁ దా
నొడఁబడి యాపాల్గొనఁదగుఁ, గొడుకులు లేకున్నఁ దానె ♦ కొను ధన మెల్లన్.

క. ముందర వేఱై పిదపం, బొందిన సోదరుఁ డొకండె ♦ పుత్రిండైపో
వం దదవనావియర్థముఁ, బొందినవారలకఁ బోవుఁ♦బో దితరులకున్.

ఆ. జను లెఱుంగఁ బాడి ♦ సవతులకొడుకులు, కలసి రేని యొకఁడు ♦ పొలిసెనేని
వానిపాలిధనము ♦ వానిసోదరుఁడును, వానిఁగలసినతఁడు♦ వరుసఁ గొండ్రు.

క. ఆదట మును వాసినభిన్నోదరులును సోదరులును ♦ నొక్కటియైనన్
సోదరులకు వచ్చును భిన్నోదరులకు రాదు పుత్త్రు ♦ నొడమి ధరిత్రిన్.

ఉ. ఆలును దండ్రియున్ సుతసు♦తాలియు సోదరులుం గృహస్థులుం
బోలఁగ సద్గుణుండు తనుఁ ♦ బొందినశిష్యుఁడు పుత్త్రహీనస
మ్మోత్రలిన క్రైకొనంజను మ♦ఱొక్కనికిం బనిలేదు భూవిభుం
డేలినవాఁడుఁ గానఁ గొను♦ నెవ్వఁడు లేనిధనంబు లిమ్ముగన్.

క. గాలిని దెవులున నాపు, త్త్రాలంబున మేటిరాజ♦ కార్యంబున ని
ల్లాలిధనము పతిగొనఁదగుఁ, బోలదు పెఱపట్లయందుఁ ♦ బుచ్చుకొనంగన్.

క. చీకం బిచ్చకయుంటును, మూఁకు శిఖండియును నిక్క♦ముగఁ దమపాళ్లం
జేకొనఁ జాలరు వారిం, జేకొనఁగా వలయు ధనముఁ♦ జేకొన్న జనుల్.

క. తనయవిహీనుఁడు చచ్చిన, ధనముం గొని ఋణము నరువఁ♦దగు దాయాదుల్
ధనపుత్రహీను పిమ్మటఁ, బనిలేదు ఋణంబు దీర్పఁ ♦ బత్న్యాదులకున్.

ఆ. ఒకనిపాలములోన ♦ నొకఁడు ధర్మార్థంబు, కొలను బావి నుయ్యి♦ నొనర్చుచోట
నడిగి చేయవలయు ♦ నొడయఁడు చేనికి, హాని కల్గనేని ♦ నాఁగఁ దగును.

క. దున నియ్యకొన్న కృషికుఁడు, దునకయయున్నని యొకని♦ దున్నింపఁ దగున్
దునక దునీకయాఁగినఁ, గొననగుఁ జేనియరిదానిఁ♦ గోరునతని చేన్. 4675

విజ్ఞానేశ్వరము, వ్యవ. ప 46-15.

చతుర్థభాగము

లోకనీతులు

ఉ. మాటలచేత దేవతలు♦ మన్ననఁజేసి వరంబు లిచ్చెదర్
మాటలచేత భూపతులు♦ మన్ననఁజేసి పురంబు లిచ్చెదర్
మాటలచేతఁ గామినులు♦ మన్ననఁజేసి మనంబు లిచ్చెదర్
మాటలు నేరకున్న నవ♦మానము న్యూనము మానభంగమున్.

చ. పసువుసతోడ నిగ్రహము ♦ బాంధవవర్గముతోడ వైరమున్
గులసతితోడఁ బోరుకడు ♦ గూర్చునితోడ సఖిత్వమున్ మహా
బలయుతుతోడ రాపు పర♦భామినితోడ రహస్యభాషణల్
తలఁపఁగఁ బ్రాణహానియిది ♦ తథ్యముసుమ్ము వివేకభూషణా.

ఉ. ఇచ్చెడుదాత యొక్కఁడె య♦నేకులు నిమ్మనువారు గాన ద
బ్బిచ్చుట కష్ట మేరికిని ♦ నిమ్మనిగోరుట కేమి సూక్ష్మమే
యచ్చుగ నిత్తుఖండము♦కంతయుఁ దీపి యటంచు మిక్కిలిన్
హెచ్చుగఁ బీఁకుచుండినఁగ ♦ నేమనవచ్చును బాధకంబగున్.

చ. దొరతన కెంతియిచ్చినను ♦ దుఃఖము దీరక చాలవంచుఁ దా
బిరబిరవచ్చి చెప్పుకొని ♦ భేలవ మంతయు వెల్లడింపఁగా
సరసము దప్పి యంత విర♦సం బుదయింపకమాన దేచటన్
జెఱకు నదేపనిన్ నమలఁ♦జిందునె పానక మంతకంతకున్.

ఉ. పద్దెములోభికేలమటి♦పందికిజాఫరుగంధమేల దు
క్కెద్దుకు పంచదారటుకు♦లేల నపుంసకుఁడైనవానికిన్
ముద్దులగుమ్మయేలనెటి♦ముక్కరయేలవితంతురాలికిన్
గద్దకుస్నానమేమిటికిఁ ♦ గావలె బెమ్మయసింగధీమణీ.

ఉ. పండితులైనవారలు స♦భాస్థలి నుండఁగ నల్పుఁ డొక్కఁడు
ద్దండతఁబీఠ మెక్కిన బు♦ధప్రకరంబుల కేమిలోటగున్
గొండొకకోఁతి చెట్టుకొన♦కొమ్మను నెక్కినఁ గ్రింద మత్తవే
దండమహోగ్రసింహములు ♦ దాలిమి నందవె రాజచంద్రమా.

క. సామర్థ్య మున్నవేళల, నేమనుజునకేని నింద♦యెట్లొదవుఁ గుసుం
బామేల్మిచీరఁదాల్చిన, భామ చెఱఁగుమాయుఁగాక ♦ బయలంబడునే.

క. చేఁతనగువాఁడు కార్యము, కైతగ్గునువంగుఁగాక ♦ యల్పుండగునా
ధోతముపడిఁదావంగును, బాతాళమునీరుదెచ్చి ♦ బయలన్ జల్లున్.

ఉ. ఇల్లు భుజంగమైనఁ దన♦యిష్టుఁడు వైరికి మర్మ మిచ్చినన్
గల్లనిజంబు నేర్పఱుపఁ♦గాక భూపతి చంపవచ్చినన్
దల్లి విషంబుఁ బెట్టినను ♦ తండ్రి ధనాఢ్యుల కమ్మఁ జూపినన్
వల్లభుఁ డొల్లకున్న నిఁక♦వారల కేగతి తిమ్మభూపతీ.

క. బకుఁడేకచక్రపురమునఁ, బ్రకటితముగ నింటనొకని♦భక్షింపంగా
నొకఁడైనవిడువఁజాలఁడు, సుకరంబుగజన్మభూమి ♦ సుఖమెట్టిదియో.

ఉ. ఆయువునూఱువత్సరము ♦ లందు సగంబు నశించె నిద్రచే
నాయరలోసగంబుగత♦మయ్యెను బాల్యజరాప్రసక్తిచేఁ
బాయకతక్కినట్టిసగ♦పాలుగతించుఁ బ్రయాసవృత్తిచే
నాయువుచంచలంబగుటఁ ♦ బ్రాణులకెట్లుసుఖంబుచేకుఱున్

మ. మడతల్ పల్కు నృపాలుతోఁ బలుకుఱు ♦ న్మాఱాడు పెండ్లాముతోఁ
జెనుజాడ న్విహరించు నాత్మజునితోఁ ♦ జేదాటు గోష్ఠింకతోఁ
బాడవం దన్నఁగవచ్చు కార్మికవుతోఁ ♦ బోరాడు చుట్టంబులోఁ
గడతేరం దరమా! గృహస్థుఁడు భ♦ర్గా! పార్వతీవల్లభా.

చ. చెఱకురసంబుకన్న నునుఁ ♦ జేదెలకన్నను దేనెకన్న భా
సురసుధకన్న దివ్యరసు ♦ చూతఫలంబునకన్నఁ బాండుశ
ర్కరరుచికన్న ధాత్రి మధు♦రంబయి తోఁచు వివేకియౌమహా
సరసునితోడిముచ్చటలు ♦ సారసు సల్పుచునున్న భైరవా.

మ. అధికారంబుననుండువేళలమహా♦హంకారులై క్రూరులై
బుధులేమాటలు చెప్పినం జెవులకుం ♦ బోనీక యున్మత్తులై
బధిరం బెక్కువ చూపుతక్కువ మహా♦భావల్ ప్రసంగింతు ర
య్యధికారాంతమునందుఁ జూడవలెఁగా ♦ నాయయ్యసౌభాగ్యముల్.

చ. పిలువనికూటికిన్ వెతలఁ♦బెట్టుమహీధవుఁడుండువీటికిం
జలములులేనియేటికిని ♦ సారసజన్ముఁడులేనినూటికిం
బలువురులేనిచోటికిన్♦పాలురసాటికిఁబోవరాదయా
బలవదరిదరీకుహర♦భాస్వదరీయదరీదరీహరీ.

చ. కటి నెఱుకేసెఁ బామతనిఁ♦గర్వఁగ వింటను మోదె నప్పుడా
కరి నర పన్నగంబుల నృ♦గాలము జూచి కరొక్కమాసము
న్నరుఁడు దినాష్టకంబు నహి♦నాల్గుదినంబులు చాలు నేఁటికీ
నరములఁదిందునంచు నది♦నాశముఁ జెందెను లుబ్ధుకైవడిన్.

మ. “ తన పుత్రుల్ స్వతకేతరమ్ములను వి♦ద్యల్ చెప్ప పోషింతు ” రం
చు మతభ్రష్టులఁ జేయు పండితులు నీ♦ మల్ గారె? పితెంకద్రి
స్వమ్ముకై కాంతులతో వెలందులనఁ జే♦యన్ లేరె? యివ్వారిటు
లా మఠేవడోఁ గలికాలపుమ్మహిమ వా♦ర్యంబౌనె? కామేశ్వరి. 4972

మ. మునుపున్యాసులులేరొ? వారలు ధన♦మ్ముంగూర్పరో? పూర్వవ
ర్తనలన్ మానిరి? పూనిరే మలినమౌ♦ ధర్మమ్ము వారిట్లు? లే
మనవచ్చున్ బ్రకృత ప్రపంచగతి వ♦ర్ణాచారముల్ మారె నె
వ్వరి నెవ్వండని నిశ్చయింపఁదగు? నో♦ వామాక్షి! కామేశ్వరి.

మ. సకలమ్ముం గొఱిగించుకొందురకటా! ♦ సన్న్యాసులా? కాదు బో
ట్లాకయింతేనియు ఫాలమందిడరదే♦మో! ముండలా? కాదు వి
ప్రకులోత్తంసులకట్టిపాటు కలిగెన్ ♦ బైవారిమాటేల? యెం
ముకులోకంబిటు మారె? నీకెఱుఁగరా♦దో? దేవి! కామేశ్వరీ.

మ. ఘనమూర్ఖింపడె? వేశ్యయంతకును నిం♦ద్యంబౌనసత్యప్రవ
ర్తనయున్ సేవయు విప్రజాతులకుఁ జెం♦రా “ సత్యాత్యకహా
చన ” యంచున్ మను వాడఁడా? “ యిదియు మా♦ ర్యంబెట్టి కాలమ్మునం ”
దనవర్ణాశ్రమపద్ధతుల్ విడుట యు♦న్యాయంబె కామేశ్వరీ.

సీ. పుచ్చిపోకైన ♦ వెచ్చింపఁ బనిలేదు, వాకిలి దాఁటెడు ♦ పనియు లేదు
కదలక కూర్చుండు ♦ కష్టంబునున్ లేదు, శ్వాసంబు బిగబట్టు ♦ చావు లేదు
బుడికోళ్లవలె నీట ♦ మునుఁగు కార్యము లేదు, నోరెండ వల్లించు ♦ తీరు లేదు
పొగదాకి కన్నులు ♦ పోయెడు పనిలేదు, కడుపుగాల్చి శ్రమంబు ♦ పడఁగలేదు

గీ. పరులసొమ్మును గోరుచు ♦ వారివెక్కుఁ, బరువు పాడుంగఁ బనిలేదు ♦ భ్రాతలార
చాల్కు మీసొత్తు లెందువ ♦ ర్ణములు పలుక, ముక్తికన్యక మీసొత్తు ♦ పూజ్యులార.

ఆ. నీవు బనికిరాని ♦ యే కార్యమును గూర్చి, యైనఁ బోవు మొదవు ♦ నధిక బాధ
'ఱాయి గుద్ద వేలు ♦ చేయి నొవ్వఁగ నేల,' యనెడు పలుకు ♦ పెద్దలనఁగ వినవె.

గీ. చెడు గుణపని జేయ మొదలిడి ♦ నడుమ వగవ, ఫలిత మేమాదినే మాన ♦ వలయుఁ గాని
'యడుసుఁ దొక్కనేఁటికిఁ గాలు ♦ గడుగనేఁటి,' కనెడులోకోక్తి నెప్పుడైన ♦ వినుట లేదె.

గీ. ఎవరితోడను గలహింప ♦ కెల్లవారితోడ స్నేహంబునే చేయఁ ♦ జూడు లాభ
'మొందనోఁ బోదు నష్టంబు ♦ పొందు లాభ,' మనెడిలోకోక్తి బుధులాడు ♦ కొనఁగ వినవె.

గీ. పరుల నీ వెంత గౌరవ ♦ భావమునను జూచెదవొ వారు నిన్నట్లు ♦ నూమచుందు
రవని 'నిందచ్చు యనిన నం♦దమ్ము' యనుచుఁ జెప్పు నామెత వినలేదె ♦ యెప్పుడైన.

చ. అవనిప్రభుఁ డాదరించినభ♦ట్టాళిభటత్వము వైద్యు వైద్యమున్
గవి కవితామహత్త్వమును ♦ గాయకు గానము కోటిసేయు న
య్యవనిపుఁ డాదరింపని భ♦ట్టాళిభటత్వము వైద్యువైద్యమున్
గవి కవితామహత్త్వమును ♦ గాయకు గానము గవ్వ సేయు నే. 49

ఉ. తల్లికి భారమా శిశువు ♦ తామరతూఁటికి పువ్వు భారమా
విల్లొకభారమా కడిఁది♦వీరున కొంటెకు గూను భారమా
వల్లికి భారమా ఫలము ♦ బట్టెపుఁ గొమ్ములు భారమా నుతుల్
చెల్లును లింగధారులకు ♦ లింగపుఁగాయలు భారమా మహిన్.

సీ. దానంబు సేయఁగ ♦ ధనములు లేవని, వెతనొందఁబోకుఁడీ ♦ వెఱ్ఱులార
మనను నిల్వదు యోగ♦మును సాధనము సేయ, మని దుఃఖపడకుఁడీ♦ మూర్ఖులార
దేహ మస్వస్థంబు ♦ తీర్థయాత్రలకని, మదిఁ గుందఁబోకుఁడీ ♦ మందులార
అధ్యయనము సేయ ♦ నధికారిఁగానని, యంగ లార్చకుఁడు మూ♦ఢాత్ములార
గీ. జపము లేఁటికి నో యథా♦జాతులార, చేయ నేటికిఁదపము వై♦ధేయులార
రామకృష్ణాయటంచుఁ గీ♦ర్తనము సేయ, నన్ని సేసినఫల మబ్బు ♦ నన్నలార.

—♦ కాయిదా వర్తకము. ♦—

సీ. కాయిదాకొట్టుకై♦గడు సుందరంబైన, మేడగైకొను వంద♦ బాడు గిచ్చి
యెన్నిక కలిగిన♦యినుపపెట్టె యొకండు, తెప్పించి కొట్టులో♦గొప్పజేసి
నిలువుటద్దంబులు ♦ బలువైనబెస్తును, గడియారములు డాబు♦గలుగఁ బెట్టి
రతనకంబడి దిండ్లు ♦ రహిమీదిపరుపులు, కోటీశ్వరులకైవి ♦ కూడఁజొన్పి
గీ. డబ్బు లేకున్న బేరంపు♦డంబ మలర, నెవనికొంపయొ గూల్ప వాఁ♦డేడ్చుచుండ
నెలకు మూఁడు దివాలాలు♦సలుపునట్టి, వారిభాగ్యంబు కాయిదా♦వర్తకంబు.

—— ♦ అత్తకోడండ్రజగడము ♦ ——

సీ. పాచిపెంటను ద్రోసి ♦ బాగుచేసిన నేల, పాడుచేసితి వేమి ♦ పాప మమ్మ
నాపాడుకాదు పో♦నీపాడె యిది నీదు, తాతసొమ్మాయేమి ♦ ధర్మ మమ్మ
ఆకొంపయేమి నీ♦యబ్బ కట్టించెనా, నాసొమ్ము కాదటే ♦ నంగనాచి
నాకొంపయో లేక ♦ నీకొంపయో రేపు, కల్గు నీపాట్లుకు♦క్కలు కటంచు
నోకటఁ దప్పులె యుండిన ♦ నుండకున్న, గోకి పోరాడు నత్తయు ♦ గోడ లున్న
కాఁపురం బెల్ల రుద్రగాఁ♦గలదు గాన, నాఁడువాండ్రకు విద్దెయ♦త్యవసరంబు.

సీ. తాఁ జేయు పనులను ♦ తానె చేయక మఱి, యొకని పైనుంచి తా ♦ నోసలు వాఁడు
గ్రామాంతరంబేఁగు ♦ కాలమందు ధనంబు, తనయొద్దనుంచక ♦ చనెడు వాఁడు
ఆలిని పుట్టింటి ♦ కంపించి చిరకాల, మునుంచి తీసుకరాక ♦ యుండువాఁడు
ఆఁడుదానికి దాన ♦ యత్యంతముగ లొంగి, చెప్పినపనులెల్లఁ ♦ జేయువాఁడు
గీ. గుడ్డిగవ్వకు మారఁడు ♦ గొప్పవారు, గణన సేయరు గావున ♦ ఘనము లేదు
సద్గుణస్తోమ భూషిత ♦ సార్వభౌమ, రాజశేఖరజగదీశ ♦ రమ్యచరిత.
చ. ఫలితతరుల్ ద్విజాతులకు ♦ భక్తి నొసంగుటయుం గతోదక
స్థలములఁ బ్రాణిలోకము హి ♦ తంబునకై సరసీతటాకముల్
నిలుపుటయుక్ మహాత్ములకు ♦ నెంజిలి పెట్టుటయుం దలంప నీ
యలఘుసుకర్మపంక్తులు త ♦ రవ్యయమార్గసుఖైకహేతువుల్.
సీ. భూసుర ద్రవ్యంబు ♦ భూమీసురుల పాలు, రాజధనము నంది ♦ రముల పాలు
వైశ్యులధనము వి ♦ వాహోత్సవము పాలు, కాపులధన మధి ♦ కారి పాలు
మద్యపాయుల సొమ్ము ♦ మహి నీడిగెల పాలు, జారులధనము త ♦ లారి పాలు
గురువుల ద్రవ్యంబు ♦ కూలిజనుల పాలు, సంసారి సొమ్ము వై ♦ ద్యముల పాలు
గీ. వ్యాధిజను సొమ్ము హరుగూరి ♦ వైద్యు పాలు, లుబ్ధుని ధనంబు బలిమిదం ♦ డుగుల పాలు
మాధనము గోడమెరకక కొ ♦ మ్మెట్టి పాలు; కొమరపురపాల శ్రీవేణు ♦ గోపబాల.
సీ. కర్పూరంబును బోలు ♦ కమ్మని నేతలో, గొడ్డుక్రొవ్వును దెచ్చి ♦ కూర్చుటయును
తెల్లతైలమున వేరు ♦ దినుసు నూనెను గల్పి, వంచించి యది వి ♦ క్రయించుటయును
పైరు దినుసులను ♦ బాగు సేయక కొన్ని, చిలుచెట్లు గూడను ♦ జేర్చుటయును
దొంగతూనికె కడి ♦ తోడుగా బూడిదె, నాసిదమ్మునఁ గల్పి ♦ యమ్ముటయును
గీ. చింతపండున జలములఁ ♦ జిల్కరించి, నల్లమందున గూటిమై ♦ నంబు గూర్చి
యమ్ముచుండుట లెన్న ధ ♦ నమ్ము కొఱకె, ప్రకటధనమది లేకున్న ♦ సుకము సున్న.
సీ. గైరికంబును దెచ్చి ♦ కలబందతో నూరి, మకరధ్వజంబని ♦ మాయఁ జేసి
యినుపచట్రము దెచ్చి ♦ యెఱ్ఱ కాలుపు గాల్చి, కాంతం బటంచు నే ♦ కాంత మూతి
రంగు గల్పించి పు ♦ రాహేష్టికోచూర్ణ, మును జూపి ♦ బోంకి
ప్రాఁజిల్లపెంకులే ♦ పసరుతో డను నూరి, ఖడ్గలోహంబని ♦ కన్ను గప్పి
గీ. అందమగునట్టి సీసాల ♦ మందు బెట్టి, మందు లమ్ముచు జీవింత్రు ♦ కొంద ఱీను
నెట్టులైనను ధనము గ ♦ డించుచుంద్రు, ప్రకటధనమది లేకున్న ♦ సుకము సున్న. ౪౯౯౦
సీ. తండ్రి సంపాదించి ♦ దాచియుంచిన డబ్బు, తనచేతి కబ్బిన ♦ దత్క్షణంబ
జూదంబు పందెంబు ♦ చుట్టలు సిగరెట్లు, పెసరట్లు వడలు కా ♦ ఫీలు టీలు

తిండికిన్ ముండకున్ ◆ మింటిగాంచెడు పెల్ల, పండుగ లకు పిల్ల ◆ పండుగలకు
రొట్టెలకును నీటి ◆ తొట్టెలకును తోలు, పెట్టెలకును రంగు ◆ బట్టలకును
గీ. సెలవు గావించి క్రాపింగు ◆ శిరముతోడ, సెంటు నూనె భూషాని ◆ హీనమైన
వస్తువులుఁ గల్గనే భుక్తి ◆ ముస్తలకట, ప్రకటనల మది లేకున్న ◆ సుకము సున్న
సీ. ఏనాఁడు నెఱుఁగని ◆ యీనాటి కిటు గల్గె, శ్లీపర్లవాదముల్ ◆ సకర్ములగుచు
నేనాఁడు నెఱుగని ◆ నీనాటికిటు గల్గె, కోరుటఁ తీరుపుల్ ◆ కొల్లలగుచు
నేనాఁడు నెఱుగని ◆ నీనాటికిటు గల్గె, కూటసాక్ష్యంబులు ◆ కొల్లలగుచు
నేనాఁడు నెఱుగని ◆ నీనాటికిటు గల్గె. సద్గురిజన్స్టరుల్ ◆ ప్రకటనగుచు
గీ. చట్టములు కోర్టు మఱియు ని◆ ష్టాస్మృతులును, పోస్టుకార్డులు బంగ్లాలు ◆ పుస్తకములు
మంచు పేపర్లు దగు ధన ◆ మొందుటకును, ప్రకటనల మది లేకున్న ◆ సుకము సున్న.
సీ. విలయాలిఁ గూడంగఁ ◆ బలుదోషమను గాని, విడనాడఁ ద్రుమ్మరుఁడై ◆ కర్మమనుతేఁడు
విధవముండల పెండ్లి ◆ వెలయింతు మనుగాని, పుత్రికఁ జేసి పా ◆ పొందఁ జేయఁడు
ధర్మంబు సేయ ని◆ తరులకు బోధించుఁ, గాని చేసెడినాఁ ◆ డొకండు లేఁడు
పరకాంతలను గూడఁ ◆ బాతకంబను గాని, యది మానువాఁ డొక్కఁ ◆ డైన లేఁడు
గీ. ఇట్లు పైపైకె నుద్యోగ ◆ మెల్ల మెచ్చునట్లు పల్కుచు నుందురు గాని ◆ యరసి చూడఁ
బట్టుపలతోడఁ ◆ బనిసేయువాఁడు లేఁడు, నూటికొకఁడైన నిక్కంబు ◆ బోటివినము.
ఉ. జారసఖిన్ ధవాంగనను ◆ జారుని జోరుని దాఁగు బోతు నె
వ్వారును కీర్తి కాసపడు ◆ వారలు కొంపకు జేర్పరాదు త
ద్వారము గార్యముండినను ◆ దాము నడ్రొక్కరాదు నిక్కమిా
తీరు నెఱుంగకున్న కొని ◆ తేవలెనే యపకీర్తి యేరికిన్.
సీ. చీఫులో సాక్షికి ◆ చెప్పి చెప్పనియట్లు, తన కేసు రుజువంత ◆ దనరవలయు
క్రాసులో సాక్షిని ◆ గడు హీనుగాఁ జేసి, యెదిరివాదము నేలఁ ◆ బదరవలయు
తనలోట్లు రీయందు ◆ దగఁ గూడనీయుదు, నధికారిదయఁ జాల ◆ నందవలయు
కేసు గెల్చినయెడ ◆ గేకలు వేయుచు, బహుమానముల నేలఁ ◆ బడయవలయు
గీ. నోడిపోయిన జడ్జికి ◆ యూహ లేదటంచు నప్పీలు నరువేగ ◆ నంప వలయు
జడ్జి దూషింప భూషించె ◆ జయము నదె, యనుచు పార్టీల నమ్మించి ◆ యనుపవలయు
సీ. ప్రియముతో నిజమాత్రు ◆ పితృభక్తి యొనరించు, ధర్మాత్ములకు వేఱె ◆ దైవ మేల
మమతమై సర్వభూ ◆ తములందు దయగల్గు, ధన్యులకును వేఱె ◆ తపము లేల
సరసపత్కవికావ్య ◆ సరణి వినోదించు, నతిపుణ్యులకు వేఱె ◆ సువ్రత మేల
కుశలంబు సత్యభా ◆ షానిష్ఠ నదలని, కృతకృత్యులకు వేఱె ◆ క్రతువులేల

గీ. ప్రాణపదమైన లలితాంగిఁ బాయకుండు, పురుషులకు వేఱె దేవేంద్ర పురసుఖేల
రాకుచావాప్తమల ధరావరాహా! గుండభూపాలునరసింహ మండలేంద్ర. 499

సీ. రామునా యేఁ జేఁతు రామలీల లోనర్తు, మావీటు పేకాట మాన్పలేవె
శ్రీరంగనాథునిన్ సేవింతు నేప్రొద్దు, మాపురవ్యభిచార మాపలేవె
సోమశేఖర నిన్ను సోమనంబులఁ గొల్తు, మధుపాన మిచ్చోట మాన్పలేవె
వేంకటరమణునిన్ వేఁడెద నెప్పుడు దుర్వ్యసనంబు లీయూర నాపలేవె

గీ. యనుచు నెందఱో దైవాల నాశ్రయించి, వేడికొని ఫలముగనక విసుఁగు గలిగె
గావబుధులార లోకవిజ్ఞానులార, పారదోలరె యీదురాచారములను.

సీ. బాల్యవివాహముల్ పనికిరావని తెల్పి, పెండ్లాడు మూఁడేండ్ల పిల్ల నొకఁడు
సానిమేళంబుల సభలలో దూషించి, కన్నెటికమునర్చు ఘనుఁడొకండు
విధవలపెండ్లిండ్ల వేచోట్ల బోధించి, తనయింటిమాటను దలఁపఁడొకఁడు
వృద్ధవివాహముల్ వృద్ధి కావనిపోరి, యఱువదేండ్లప్పుడు పెండ్లాడు నొకఁడు

గీ. కటకటా వీరు సంఘసంస్కర్తలైరఁ, దేశ మేరీతి నింక దుఃస్థితిని బాయుఁ
గావ బుధులార లోకవిజ్ఞానులార, పారదోలరె యీదురాచారములను.

సీ. శాస్త్రిగ నీఘులవెంట శ్లోగ యూఁగుచుఁ బోవ, పనులు నవ్వుదురంచు నెఱుఁగరయ్య
దైలుస్త్రీజనుల కీక్రమ మెంతు సౌదినిఁ మీ, విలువ తగ్గు నటంచు దలఁపరయ్య
పేకాటలను నగల్ తాకట్టు పెట్టిన, నిల్లాలు దిట్టుంచు నెఱుఁగరయ్య
పరకాంతలకుమూఁగు పరువులెత్తిన స్వాంత, కాంత మాటేమి కానెంతురయ్య

గీ. పిన్నలకు బుద్ధిఁ జెప్పక పెద్దపెద్ద, పశువులందున్న పిరగలే పరువు విడిచి
నడచుచుండిన దేశంబు చెడదటయ్య, ఆఁపగదరయ్య వేగదుర్వ్యసనములను.

సీ. స్వర్గమా మోక్షమా సంకటంబులె కాని, సానిపాపలపొత్తు మానరయ్య
శుచితరంబా లేక శుభకరంబా గొడ్డు, మాంసభక్షణమింక మానరయ్య
ఆరోగ్య మిచ్చునా యప్పు హెచ్చునుగాని, వైను బ్రాందీలను వదలరయ్య
జనతీర్ణనూ మాన ధనసష్టమె గాని, పేకాట లిఁకఁ గట్టిపెట్టరయ్య

గీ. జ్ఞానవంతులె కానిపోకడలఁ బోవఁ, బరుల నిందింపఁగా నేమి ఫలము గలదు
కాన బుధులార లోకవిజ్ఞానులార, పారదోలరె యీదురాచారములను. 5000

నీతిపద్యములలోఁ బ్రస్తుతలోకమున కుపకరించు నాధునికకవుల పద్యములుగూడ కొన్ని చేర్పఁబడినవి.

ఫలశ్రుతి

సీ. పుత్రహీనులకును ♦ పుత్రలాభము గల్గు, ధనహీనులకు నెల్ల ♦ ధనము గల్గు
సువ్యాహారహీనుల ♦ కుద్వాహములు గల్గు, స్థితిహీనులకు నెల్ల ♦ స్థితులు గల్గు
మోక్షార్థులకు నెల్ల ♦ మోక్షమార్గము గల్గు, యాత్రాపరుల కెల్ల ♦ యాత్ర గల్గుఁ
విద్యార్థులకు బ్రహ్మ ♦ విద్యలన్నియుఁ గల్గు, జయకాంక్షులకు మహా ♦ జయము గల్గు
గీ. కీర్తికాముల కెల్ల స ♦ త్కీర్తి గల్గు, నీతిహీనుల కెల్ల సు ♦ నీతి గల్గు
విష్ణుకథాగ్రంథరాజమ్ము ♦ నెమ్మి మీఱ, వినినఁ బఠియించినను బృథ్వి ♦ జనులకు

భరతవాక్యము

సీ. ప్రజలెల్ల శుభముల ♦ బడయుచుందురు ధర్మ, నిరతి నేలుదురల ♦ నృపతులెల్ల
గోబ్రాహ్మణాలకు ♦ గురుతరక్షేమంబు, జనులెల్ల సౌఖ్యముల్ ♦ గాంచుచునుండ
కాలానుగుణముగా ♦ ఘనములు వర్షించు, సర్వసస్యాఢ్యయై ♦ యుర్వర దగు
సంక్షోభరహితమై ♦ జగ మెన్న్యెడ రహించుఁ, గడుఁ బుత్రపౌత్రుల ♦ గాంత్రు జనుల
గీ. సంపదలసొంపు విత్తంబు ♦ పెంపు మీఱ, నాయురారోగ్యములు మోద ♦ మధిక సుఖవ
సత్యశౌచదయాక్షాంతి ♦ శాంతిదాంతి, వెలయ శతవత్సరములు జీ ♦ వింత్రు ప్రజలు

మంగళము

సీ. మంగళం బఖిలభూ ♦ మండలాధిపునకు, మంగళం శ్రీ భద్ర ♦ మహిపసుతకు
మంగళం బఖిలస ♦ న్మానిసన్నుతునకు, మంగళం బంగనా ♦ మణికి నిపుడు
మంగళం బఖిలాభి ♦ మానభీమునకును, మంగళం బతిమాన ♦ మానవతికి
మంగళంబు భుజంగ ♦ మండనప్రియునకు, మంగళంబీగుణో ♦ త్తుంగమణికి
గీ. మంగళం బసదృశముక్తి ♦ మందిరునకు, మంగళం బిందుబింబాస ♦ మానముఖికి
మంగళం బచలనిభవిభా ♦ మహిమునకును, మంగళం బీ రతిప్రతి ♦ మానినికిని. 5103

—♦ గద్య ♦—

శ్రీ పరమేశ్వర కరుణాకటాక్షలబ్ధ సుకవితావిలసిత చరణజకులసంజనిత
దాసరి కొండయాఖ్యసుజనసుత, పీఠికాపురప్రభుపోషిత, సకల
జనవిధేయ, లక్ష్మణ నామధేయ సంకలితంబైన
వర్ణనరత్నాకరమునందు చతుర్థభాగము

సంపూర్ణము.

A. C. V 1/6

అనుబంధము

ఆంగ్లేయులు

౧

ఉ. న్యాయముఁదప్పి యన్యులధ♦నంబులఁ గైకొని రక్తకాంక్ష న
న్యాయపుమాటలాడరు మ♦హాద్భుతవస్తువులన్ రచింతు ర
న్యాయపుదండనంబుల మ♦హాగసినైనను జేయరేమియున్
న్యాయముగా గ్రహింపుమి గు♦ణాఢ్యత నే కడు హూణకోట్లపోన్.

ఏసుక్రీస్తు స్తుతి

సీ. వందారుబృందదీ♦నవరాశిపూర్ణాబ్జ, శంకాకళంక భు♦జంగనకుల
భూరిసంసారకాం♦తారశాతకుఠార, కామమోహవికార♦ఘనసమీర
దారిద్ర్యదుఃఖాంధ♦కార బాలపతంగ, నరపాపతూలగ♦ణస్ఫులింగ
సురుచిరకల్యాణసుగుణరత్నకదంబ, మరియాజఠరశుక్తి♦మౌక్తికంబ
తే. యగణితజ్ఞానకరుణాన♦యప్రభావ, భవ్యసుమమాలతావాల ♦ పరమపురుష
(యనుచు నిస్తారకస్తుత♦నభినుతించి, తల్లి మరియాంబ నీక్షించి♦యుల్లసిలుచు)
ఉ. ఈతఁడు దివ్యగాత్రుఁడు స♦మిద్ధబలుండు సులక్షణక్షమా
శీలి కళాదయానయుఁ డ♦నింద్యచరిత్రుఁడు భక్తపూజ్యుఁ డు
ర్వీతలమర్త్యపాపము భ♦రింపఁ ద్వదీయపిచండశుక్తిము
క్తాతిలకంబునాఁ బొడమెఁ♦గా సుతుఁడై జగదేకమాతృకా.

మాలఁడు

ఉ. మాలఁడు వీఁడటంచు నవ♦మానము జేతురుమూఢమానవుల్
మాలని దేది? నూలయుల♦మాంసమొ రక్తమొ శల్యజాలమో
మేలుగ వానిలోఁ మెలఁగు♦మేటిపదార్థమొ యీవితర్కమున్
మేలుగఁ జేయరీధరణి♦మించిన వెఱ్ఱిని జానకీవరా.
చ. వలవనికాంతపైఁగవయు♦వాఁడొకమాల ధనంబు గల్గియున్
వలసినసౌఖ్యమున్ గొనని♦వాఁడొకమాల సభాంతరంబునన్
వలుచనితప్పులన్ వెదకు♦వాఁడొకమాలఁడు గాక యూరికిన్
వెలుపలనిల్లుగట్టుకొని♦వేడ్కనటించినవాఁడు మాలఁడో.
శా. ‘‘ మాలల్దువ్వన మండఁగావలెనె? యా♦మ్నాయమ్ములంఘింపరా
దే? లండన్ జన నేమగున్? మడికి ని♦స్త్రీఁట్టునింద్యంబె ! ’’ యం
చాలోచింతురు పూర్వమెవ్వరును లే♦రా? యింతవారక్కటా!
పాలంబోలుకొలమ్ము వార్తలకు నీ♦పాల్పేఁ? కావేశ్వరీ

ఏడ్వర్డుపట్టాభిషేకము.

సీ. ఎవనివిభుత్వమం ♦ దెల్లదేశంబులు, నరయ సౌఖ్యంబుగా ♦ నమగవచ్చు
నెవ్వానియధికృతి ♦ నెచటివార్తలనైన, సులభంబుగా వేగ ♦ దెలియవచ్చు
నేవానియేల్బడి ♦ నెందుఁజూచినఁగాని, కడు నక్రమగుపనుల్ ♦ గనఁగవచ్చు
నేనిపాలనమునం ♦ దెట్టి[illegible], [illegible] నైనఁ బడయువచ్చు
గీ. నట్టి నీపైఁ[illegible] ♦ [illegible], [illegible]ప్రసిద్ధిచే ♦ వెలయఁ గాంచు
బూర్వరాజన్యులను [illegible] ♦ బోలఁ గలరె, సద్గుణస్ఫూర్తి యెడ్వర్డు ♦ చక్రవర్తి
సీ. సౌజన్యనిధియైన ♦ [illegible] ♦ [illegible]
మానితప్రాభవ ♦ [illegible]కెంటు ప్రభు [illegible] ♦ [illegible]
ప్రాంచద్వ్యశుండైన ♦ యాల్బర్టునామక, ప్రభువులమౌళి యె♦వ్వానితండ్రి
విమలగుణశ్రేణి ♦ విక్టోరియారాజ్ఞి, దినకల్పకవల్లి ♦ యేనితల్లి
గీ. యట్టి సీకిట్టి భువనవి♦ఖ్యాతమైన, ప్రాజ్యతరపూజ్యసామ్రాజ్య ♦ వైభవంబు
గలుగు టెంతయు నుచితంబు♦ గాదె తలఁప, సద్గుణస్ఫూర్తి యెడ్వర్డు ♦ చక్రవర్తి
సీ. అర్ధాంగలక్ష్మియై ♦ యనుగతిమెలఁగునీ, పట్టంపుదేవి పా♦ర్శ్వమున నిలువ
నాత్మస్వరూపుఁడై ♦ యలరునీకొమరుండు, తనరాణితోడఁ జెం♦తను వసింపఁ
గొమవసంతులితోడఁ ♦ గుడిభుజంబగుముఖ్య, మంత్రి కట్టెదుట నె♦[illegible]వహింప
నాజ్ఞాకరుల్ బహి ♦ ప్రాణంబులగుసైన్య, నాయకుల్ వలగొని ♦ పాయకుండ
గీ. మూర్తులైనసమాగుణా♦బులనఁ బెక్కు, దీవులందలి నృపులు సే♦వావసరము
గోరకొలుచున్న మీ♦సొంపుఁ జూడఁ, సంతసమెసంగు నెడ్వర్డు ♦ చక్రవర్తి.

జార్జిచక్రవర్తి

సీ. మీకాలమునఁగాక ♦ యేకాలమున నెక్కఁ, గలిగినారము రెయిల్ ♦ గాడిమీఁద
మీతరంబునఁగాక ♦ యేతరంబునఁ గాంచఁ, గల్గినారము పాటా♦గ్రాఫుసొంపు
మీరాజ్యమునఁగాక ♦ యేరాజ్యమునఁ జూడఁ, గల్గినారము టెలి ♦ గ్రాఫుఠీవి
మీహయామునఁగాక ♦ యేహయామునఁ బొడఁ, గల్గినారము ఫోనో♦గ్రాఫుమీఁదఁ
గీ. స్వర్లోకసుఖముల ♦ కన్న జనుల, కధికసౌఖ్యమ్ములనొసంగు ♦ నట్టిమీదు
రాజ్యమ్ము సతతవ♦ర్ధమునను వృద్ధినొందెడుఁగాత జా♦ర్జి క్షితీ. ద్ర. 5013